భాగవతము

శ్రీమద్భాగవతము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని ద్వారకాదీష్ వాస్తు వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ద్వారకాదీష్ వాస్తు వారి వెబ్ సైట్: http://dwarkadheeshvastu.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో ద్వారకాదీష్ వాస్తు వారి వెబ్ సైట్ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

ఆమోదం

ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావు

''భాగవతము దెలిసి పలుకుట చిత్రంబు
శూలికైన చమ్మిచూలికైన
విబుధజనుల వలన విస్మంత కన్మంత
దెలియవచ్చినంత దేటపటుతు''.

అన్నాడు మహాకవి, మహాభక్తుడు, సహజ పాండిత్యుడు బమ్మెర పోతనామాత్యుడు. తన పురాకృత శుభాధిక్యం చేతనే ఈ అవకాశభాగ్యం తనకు లభించిందనీ ఇంచుచేతనే సన్నుతి లిక్కినాదికవులు శ్రీమద్భాగవతాన్ని తెలుగు చేయలేదనీ దీన్ని తెలిగించి తన జననాన్ని సఫలం చేసుకొని పునర్జన్మ లేకుండా చేసుకొంటానని ఆయన ఆనందించాడు. దీనికి తగినట్లుగానే, తాను మహేశ్వరధ్యానంలో ఉండగా సాక్షాత్కరించి ''మన్నామాంకితంబుగా శ్రీమహాభాగవతంబు దెనుంగు సేయుము నీకు భవబంధంబులు దెగునని'' రామభద్రుడు ఆనతి ఇయ్యడం జరిగింది.

అయితే, భాగవతం తెలిసి పలకడం సామాన్య విషయం కాదు. అది — హరునకు, బ్రహ్మకు కూడా అలవికాని పని! కనుకనే ఇక్కడ పోతన ''చిత్రంబు'' అని ప్రయోగించడం జరిగింది. కేవలం పాండిత్య విషయం అయితే ''కష్టంబు'' అనే వాడేమో! కాని, ఇది పాండిత్య విషయం కాదు. తెలుసుకోవలసిన వస్తువు సర్వాంతర్యామియై, తెలుసుకొనేవాడు, పలికేవాడు దానిలో భాగాలే అయినప్పుడు — తెలియడం, పలకడం చిత్రమైన విషయాలేగదా! దైవానుగ్రహం వల్లనే జరిగేవని ఇది అని అంతరార్థం! దీన్ని సూచించడానికే — ''పలికెడిది భాగవతమట'' అన్నాడు! అంటే, భాగవతమే — పోతనద్వారా పలుకుతోంది గాని ఆయన పలకడం లేదు! శ్రీరాము నారాయణుడే భాగవతమందలి అంతర్యామి అని తెలియజేయడానికే ''పలికించెడివాడు రామభద్రుండట'' అంటాడు వెంటనే! తనసోట వెంట వెలువడుతోంది గనుక ''నే బలికిన భవహరమగునట!'' అని చేర్చాడు. ఈ పవిత్రకార్యంలో తన పురుష ప్రయత్నం నిమిత్త మాత్రం అని పోతన సూచించాడు. ఈ విధంగా వ్యక్తం చేసి తన రచన ''అపౌరుషేయం'' అని ధ్వనింపజేసినంత దూరం పోయాడు సహజకవి భక్తపోతన!

తనకు కొంత అయినా భాగవత సంబంధమైన జ్ఞానం కలగడానికి ''విబుధజనుల'' ప్రవచనాదులు వినడం ఒక కారణంగా పేర్కొన్నాడు. శ్రీమద్భాగవతం — సంస్కృత భాగవతమే అనాటికి — చాలా కష్టమైన గ్రంథం, దీన్ని గురించి ''భాగవతశాస్త్రం'' అని వ్యాఖ్యాత చక్రవర్తి శ్రీధరస్వామి అన్నాడు. పండితలోకంలో ''విద్వత్తాం భాగవతే పరీక్షా''

కూడా అంత సులభమైనది కాదను కోవడానికి వీలుగా, ''భాగవతాన్ని తెలుసుకొన్న వారెవరు?'' అనే ప్రశ్నకు పండితలోకంలో ప్రసిద్ధంగా ఈ శ్లోకం ఉంది.

''వ్యాసోవేత్తి శుకోవేత్తి రాజావేత్తిన వేత్తివా ।
శ్రీధరః సకలం వేత్తి శ్రీ నృసింహ ప్రసాదతః ॥''

వ్యాసునకు తెలుసును, శుకునకు తెలుసును, రాజైన పరీక్షిత్తునకు తెలుసునో తెలియదో! శ్రీ నృసింహప్రసాదం వల్ల శ్రీధరునకు సకలం తెలుసును. శ్రీమద్భాగవతానికి అద్వైతపరంగా వ్యాఖ్యానం వ్రాసిన శ్రీధరస్వామి నృసింహోపాసకుడు గనుక ఆయనకు అంతా తెలుసునన్న మాట! ''విబుధజనుల వల్ల విన్నంత'' దాని నుండి తాను తెలుసుకొన్నంత వ్రాశాడు. ఇంక తాను ''కన్నంత'' దాని నుండి తెలుసుకొన్నంత కూడా వ్రాశాడు. సచ్చిదానంద రూపమైన నిర్గుణ పరబ్రహ్మం, సత్త్వరజస్తమో గుణాల నంది సగుణమై త్రిమూర్తులుగా సృష్టి స్థితిలయా లను నిర్వహిస్తుందని వేదాంత దర్శనం తెలుపుతుంది. భాగవతంలో సగుణ బ్రహ్మ అయిన శ్రీ విష్ణువి అవతారలీలలు తద్భక్తి మార్గాలు విపులంగా వర్ణితాలయ్యాయి. వీటి మూలంగా విశుద్ధ మనస్కులైన భక్తులకు, నిర్గుణ పరబ్రహ్మ జ్ఞానం అనుభూతమై కైవల్యం ప్రాప్తిస్తుంది. మూర్తిత్రయం వెనుకగాని, రామకృష్ణాద్యవతారాల వెనుకగాని నిలిచి ఉన్న అంతశ్చైతన్యయుత మైన పరతత్త్వం ఒక్కటే అనే జ్ఞానం వారికి కలుగుతుంది. నామరూపాదికం, ఉపాధ్యాశ్రయం అని అనుభూతమై తదతీతమైన పరతత్త్వం గోచరిస్తుంది. ఈ పరమసత్యాన్ని విబుధజనుల వల్ల ''విన్న'' పోతన, తన పురాకృత పుణ్యవిశేషం చేత సిద్ధించిన కవితాసమాధిలో ''కన్న'' పరమసత్యంతో జోడించి ''తెలియవచ్చినంత'' తేటబరిచాడు. ఇది ఆయన విసయానికి ప్రతీక!

ఈ అంతర్దర్శనం — ఈ ''కనడం'' — ప్రతి మహాకవికి సహజం. శ్రీమద్రామాయణ రచనకు ముందుగా మహర్షి వాల్మీకి ధర్మతత్త్వాన్ని ''కన్నాడు'' — దర్శించాడు:

''తతఃపశ్యతి ధర్మాత్మాతత్సర్వం యోగమాస్థితః ।
పురాయత్తత్తథానిర్వృత్తం పాణావామలకం యథా ॥ ''

సర్వాన్ని కరతలామలకంగా దర్శించాడు వాల్మీకి. ఇదే విధంగా మహాభారత రచనకు ముందు వ్యాసమహర్షి ఇదే విధంగా సర్వాన్ని దర్శించాడు:

''శుచిః సనియమో వ్యాసః శాంతాత్మాతపసి స్థితః
భారతస్యేతిహా సస్య ధర్మేణాన్వీక్షితాం గతిం
ప్రవిశ్యయోగం జ్ఞానేన సోపశ్యత్సర్వసుంతతః''

ఇందువల్లనే పెద్దలు ''వాగ్రుషిః కురుతేకావ్యమ్'' అన్నారు.

శ్రీమద్భాగవతం బయలుదేరిన తరువాతనే గదా దాని వైశిష్ట్యాన్ని గురించి చెప్పుకోవడం జరుగుతుంది! దాన్ని అనువదిస్తున్నప్పుడు గాని, అనుసరించి కథాకథనం చేస్తున్నప్పుడుగాని రచయిత ఎదుర్కొనే సమస్యలను కష్టాలను గూర్చి చెప్పడం కూడా అప్పుడే గదా! ఈ విధంగా చెప్పిన మొదటి తెలుగు మహాకవి పోతన. ఇందువల్లనే భాగవతం విషయంలో ఆయనకున్న అభిప్రాయాల వివరణలో ఈ ''ఆమోదం'' ప్రారంభమయింది. మహాకవి పోతనకే శ్రీమద్భాగవతం అలా కనబడితే ఇంక సామాన్యుల విషయంలో చెప్పేదేముంది? అయితే, సామాన్యులు రసిక భావవిదులు ''వేద కల్పవృక్షవిగళితమై, శుకముఖసుధా ద్రవమున మొనసియున్న భాగవతపురాణ ఫలరసాస్వాదన'' చేయడం ఎలాగ? దానికి మార్గంలేదా? ఉంది! అది భక్తిమార్గం! దీన్ని అనుసరిస్తే ''శ్రీమద్భాగవత పరమార్థం'' కరతలామలకం అవుతుంది. పెద్దలు చెప్పనే చెప్పారు, ''భక్త్యాభాగవతం జ్ఞేయం'' అని. ఈ భక్తి పుష్కలంగా ఉంటే — శ్రీమద్భాగవత పరమార్థాన్ని ఆకలింపునకు తెచ్చుకొనే విషయంలోగాని, తెచ్చు కొన్న విషయాన్ని పదిమందికి తెలియజెప్పే విషయంలోగాని అడ్డంకులుండవు. ఈ భక్తి కలగడం — పూర్వజన్మ సుకృతం మీద, జన్మించిన వంశాదికం మీద, ఈ జన్మలో చేసిన సత్కృషిమీద — చాలావరకు ఆధారపడి ఉంటుంది. అన్నింటికి మైని ఆ భగవంతుని అనుగ్రహం ఉండవలసి ఉండడం ఉండనే ఉంది!

శ్రీమద్భాగవత కథను తేటతెలుగు వచనంలో వివరించిన ఈ గ్రంథకర్త శ్రీ ఖరిడేపోల్ వేంకటరావునకు భగవదనుగ్రహం ఉందనే అనాలి. లేకపోతే దీన్ని తలపెట్టి ఇంత బృహద్గ్రంథాన్ని (293 అధ్యాయాలు) రసవంతంగా పూర్తిచేయడం అనేది జరిగేదేకాదు. ఈయన్ని నేను విజయనగరం మహారాజావారి కళాశాలలో విద్యార్థి దశ నుండి ఎరుగుదును. అప్పటికే ఆ కళాశాలలో ఉద్యోగిస్తున్న (1942-1959) నాకు తరువాత సహాధ్యాపకుడు కూడా అయ్యారు. ఈయన చదువంతా వాణిజ్య శాస్త్రానికి సంబంధించినది. అయినా, ఆనాటికి భవిష్యమైన ఈనాటి ఆధ్యాత్మిక చింతనకు, రచనాపాటవానికి బీజావాపం ఆనాడే జరిగింద నాలి. సరస్వతీనదిలా అంతర్వాహినిగా ఉన్న ఆధ్యాత్మిక సరస్వతి ఈనాటికి బహిర్గతమై ఈయనచేత — భీష్మగీత (విష్ణుసహస్ర నామటీక — జూలై 1991), Sri Sathya Sai Baba — The Omni All (July 1992), ఆత్మబోధ (రాజా — లక్ష్మీ ఫౌండేషన్ ప్రచురణ, నవంబరు 1992) మొదలైన వాటిని వ్రాయించింది. 1993-1994లో బృహద్గ్రంథమైన శ్రీమద్భాగవతం తెలుగువచన రూపంలో వెలువడుతోంది! విజయనగరం, జమ్‌షెడ్‌పూర్, హైదరాబాద్, సింగపూర్, పుట్టపర్తి మొదలైన చోట్ల లౌకిక విద్యా విషయాన్ని బోధిస్తూ జీవితం గడిపినా, అంతర్గతంగా జన్మసిద్ధమైన ఆధ్యాత్మికాగ్ని జ్వలిస్తూనే ఉంది. లేకపోతే, వాణిజ్య శాస్త్రవేత్త నోటి వెంట వేదాంత విచారం వెలువడుతుందా? పురాకృత సుకృతంవల్ల భగవద్భక్తి భాగవతసేవ ఉన్న సద్వంశంలో జన్మించారు. భక్తికి విశేష ప్రాముఖ్యాన్ని ఇచ్చిన వారు, పూర్ణ ప్రజ్ఞదర్శన ప్రవర్తకులైన శ్రీమధ్వాచార్యుల వారు. అనంతర కాలంలో వేరి ద్వైతసిద్ధాంతం, గౌడీయవైష్ణవాది ప్రముఖ భాగవతభక్తిసంప్రదాయాలకు తాత్త్విక నేపథ్యాన్ని

ప్రసాదించిందంటే ఈ ''బ్రహ్మ'' సంప్రదాయ వైశిష్ట్యం తెలుస్తుంది. వీరి సిద్ధాంతానుయాయులైన వారి కుటుంబంలో పుట్టిన ఈయనకు వినయ విధేయతలు, భక్తిప్రపత్తులు ఆజన్మసిద్ధాలు. ఈయన జనకులు కీ.శే. ఖరిడేహాల్ వేంకటనరసిగరావు పంతులుగారిని నేనెరుగుదును. ఆయన తమ తండ్రిగారైన కీ.శే. ఖరిడేహాల్ శ్రీనివాసరావు పంతులుగారు 1915లో స్థాపించి తమకు పైత్యకంగా అప్పజెప్పిన శ్రీవేద వ్యాస ముద్రాలయ (విజయనగరం) నిర్వాహకులుగా చిరకాలం వ్యవహరించి ఎన్నో సద్గ్రంథాలను ప్రచురించారు. వాటిలో శ్రీమద్బ్రహ్మసూత్ర భాష్యాదులు ఎన్నో ఉన్నాయి. శ్రీవేదవ్యాస ముద్రాలయ రజతోత్సవ సందర్భంగా 1940లో శ్రీవేదవ్యాస సంఘటితాలైన శ్రీమద్ భగవద్గీతా విష్ణు సహస్ర నామాలను నిత్యానుష్ఠాన పఠనయోగ్యంగా ఏక సంపుటిగా ప్రచురించి భక్తులకు ఉచితంగా అర్పించారు. తమ పితృపితామహుల సత్ప్రవర్తనాదులవల్ల, ఆశీర్వాద బలం వల్ల, తమ పూర్వపుణ్య విశేషం చేత శ్రీ వేంకటరావునకు భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి సేవా భాగ్యం దొరికింది. తత్ఫలితంగా, ఈ గద్య భాగవతాన్ని భగవాన్ కరకమలాలలో సమర్పించే సదవకాశం లభించింది.

శ్రీమద్భాగవతం సామాన్యపురాణం కాదు. శ్రీవిష్ణు స్వరూపులైన శ్రీకృష్ణ ద్వైపాయనులు చిత్తశాంతి కోసం రచించినది. వేదాది విభాగం చేసినా, అనేక పురాణాలు కూర్చినా శ్రీ వ్యాసమహర్షికి మనశ్శాంతి కలుగలేదట! కాతరహృదయుడైన ఆ మహర్షికి చిత్తశాంతిని పరితుష్టిని కలిగించింది భాగవతగ్రథనమని సంప్రదాయ విదుల వాక్కు. ఆయన ద్వారా ఆయన పుత్రుడైన శ్రీ శుకమహర్షికి ఈ మహాపురాణం లభించింది. శాపోపహతుడై ఆసన్నమరణుడైన పరీక్షిన్నృపాలునకు శ్రీ శుకయోగి దీన్ని వినిపించాడు. అక్కడ ఉండి దీన్ని విన్న శ్రీ సూతుడు శౌనకాది మహామునులకు దీన్ని ప్రవచించడం, ఆమునుల పరంపరగా ఇది లోకంలో ప్రసిద్ధికి రావడం జరిగిందని సంప్రదాయజ్ఞుల కథనం. నాటి నుండి నేటి దాకా శ్రీమద్భాగవత పురాణం భక్తజనహృత్తాపహారి. శ్రీమద్రామాయణ మహాభారతాలతోబాటు శ్రీ మద్భాగవతానికి కూడా ఆసేతుశీతనగ వ్యాప్తి ఉంది. కొన్ని సంప్రదాయాలలో దీని కున్న ప్రశస్తి ఇంక దేనికీ లేదు. వీటిలో శ్రీ మధ్వాచార్యులవారి బ్రహ్మ సంప్రదాయాన్ని, శ్రీనింబార్కాచార్యులవారి హంస సంప్రదాయాన్ని, శ్రీవల్లభాచార్యులవారి రుద్రసంప్రదాయాన్ని, శ్రీహితహరి వంశచంద్రాచార్యులవారి రాధావల్లభ సంప్రదాయాన్ని, శ్రీ చైతన్య మహాప్రభువుల అచింత్యభేదాభేద సంప్రదాయాన్ని — ప్రధానంగా పేర్కొనవచ్చును. శ్రీ వల్లభాచార్యులు శ్రీమద్భాగవతాన్ని — ప్రస్థానత్రయంతో బాటు పేర్కొంటూ అది శ్రీవ్యాసుల వారి ''సమాధిభాషా'' అన్నారు:

''వేదాః శ్రీకృష్ణ వాక్యాని వ్యాస సూత్రాణి చైవహి।
సమాధి భాషా వ్యాసస్య ప్రమాణం తత్ చతుష్టయమ్'' ॥

శ్రీమద్భాగవతానికి ''పారమహంసీ సంహితా'' అనే వ్యవహారం ఉంది. అధ్యాయాల చివర ''ఇతి పారమహంస్యాం సంహితాయాం'' అని ప్రామాణికమై ఉంది. అంటే పరమహంసల లో(కు) సంబంధించినది అన్నమాట (పరమహంసానాం ఇయం పారమహంసీ). శ్రీమద్భాగ

వత పురాణవక్త జీవన్ముక్తుడు పరమయోగి అయిన శ్రీ శుకదేవుడు. శ్రోతలు — పరీక్షిన్మహారాజు, అసంఖ్యాక పరమహంస శ్రేణులైన ముని పుంగవులు. ఇంక పరీక్షిత్తు గేవల గృహస్థుడు కాడు. విప్రశాపదగ్ధుడై ఏడునాళ్ళలో మృత్యువును ప్రతీక్షిస్తూ విరక్తుడై ఉన్నాడు. ఇంక శుకుడో పరమ విరాగి. ఈ విరక్తిమూర్తి తండ్రి వ్యాసుడంతటివాడు ''పుత్రా! పుత్రా!'' అని ఘోషిస్తూ అడవిని పడ్డాడు! శ్రీమద్భాగవత ఆవిర్భావ నేపథ్యం ఇది!

ఇంక ''భాగవత'' శబ్దానికి పండితులు వివిధ రీతులలో అర్థవివరణ చేశారు. ''భగవతః ఇదమ్ — భాగవతమ్'': భగవంతుని కథలను చెప్పేది భాగవతం. భగవంతుని ఏక వింశత్యవతారాలు — ప్రథమస్కంధంలో; శ్రీమన్నారాయణుని లీలావతారవర్ణన — ద్వితీయ స్కంధంలో; శ్రీయజ్ఞవరాహావతార వర్ణన — తృతీయ స్కంధంలో; ఋషభావతారవర్ణన — పంచమస్కంధంలో; శ్రీ నృసింహావతార వర్ణన — సప్తమస్కంధంలో; శ్రీ కూర్మావతార వర్ణన, వామనావతార వర్ణన, మత్స్యావతార వర్ణన — అష్టమస్కంధంలో; శ్రీరాము, పరశురామావతారాల వర్ణన — నవమస్కంధంలో; శ్రీ కృష్ణావతార వైభవ వర్ణన — దశమ స్కంధంలో — ఇతర కథలతో ప్రసంగవశాన కలిసి, కనబడతాయి. ఈ విధంగా ధర్మగ్లాని కలిగినప్పుడు తనకుతానుగా భగవానుడు అవతరించి ధర్మరక్షణ, దుష్టశిక్షణ చేస్తాడు. ధర్మరక్షణతో శిష్టరక్షణ కూడా జరుగుతుంది.

''భాగవతానామ్ ఇదమ్ భాగవతమ్'' అని చెప్పినప్పుడు, భాగవతులైన భగవద్భక్తుల కథలు చెప్పేది భాగవతం. పరమభాగవతోత్తములైన ప్రహ్లాద, నారదాదుల కథలు — జగత్ప్రసిద్ధ కథలు — దీనిలో ఉన్నాయి. అవి తెలియని వారు భారవతావనియందు లేరుగదా! భగవత్స్వరూపమే జగత్తంతా. భాగవతమైన జగద్విషయాలను ఈ గ్రంథం వివరిస్తుంది గనుక ఇది భాగవతం. సనాతన సంప్రదాయానుసారం భారతీయ విజ్ఞానాన్ని భాగవతం ప్రదర్శిస్తుంది. శ్రీ శుకయోగి పరీక్షిన్మహారాజునకు విరాట్ స్వరూపం వివరించడం, నారదునకు బ్రహ్మ ప్రపంచ ప్రకారం చెప్పడం — ద్వితీయ స్కంధంలో కనబడుతుంది. పంచమస్కంధంలో శ్రీ శుకులు చేసిన భూగోళవర్ణన ఉంది. నవమస్కంధంలో భవిష్యద్రాజవంశాల, చంద్రవంశరాజుల వివరణ ఉంది. ద్వాదశ స్కంధంలో శ్రీ శుకయోగి చెప్పిన భావికాలగతులు, యుగధర్మాలు, ప్రాకృతాది ప్రళయ విషయాలు ఉన్నాయి. ధ్రువచరిత్రలో ధ్రువస్థితిని వివరించేటప్పుడు శ్రీ భగవానుడు పలికిన పలుకులు మన పూర్వుల జ్యోతిషజ్ఞానాన్ని తెలిపేవిగా ఉన్నాయి. ఈ సందర్భంలో పోతన ఇలా వ్రాశాడు: ''అట్టి దురావంబును, ననన్యాధిష్ఠితంబును, లోకత్రయ ప్రళయ కాలంబునందు నశ్వరంబుగాక ప్రకాశమానంబునునైన ధ్రువపదియను పదంబు ముందట నిరువదియాఱు వేలేండ్లు నన బ్రాపింతువు..'' దీనివెనుక ''భూ అక్షచలనం'' (Precession of the Earth's axis) అనే ఖగోళ సత్యం ఇమిడి ఉంది! ఈ విధంగా శ్రీమద్భాగవతం భారతీయ విజ్ఞాన సర్వస్వంగాను, భక్తిరసాయన సింధువుగాను, తత్త్వ జిజ్ఞాసాకోశంగాను దర్శనమిస్తుంది.

సంస్కృతంలో దేవీభాగవతం కూడా ఉండడం వల్ల, ''భాగవతం'' అన్నప్పుడు, విష్ణుమూర్తివారి అవతార విశేషాదులను వర్ణించిన భాగవతాన్ని గ్రహించాలా? లేదా దేవ్యవతార విశేషాలను అభివర్ణించిన దేవీ భాగవతాన్ని గ్రహించాలా? అనే ప్రశ్న పండితలోకంలో ఉదయించింది. అష్టాదశపురాణాలను పేర్కొనేటప్పుడు — ''మద్వయం భద్వయం చైవ బ్ర త్రయం వ చతుష్టయమ్ । అ, నా, ప, లిం, గ కూ, స్కా ని పురాణాని పృథక్ పృథక్'' — అనే శ్లోకం దేవీ భాగవతం లోనిది గుర్తుగా గ్రహించడం ఉంది. దీన్ని బట్టి — మత్స్య, మార్కండేయ — భవిష్య, భాగవత — బ్రహ్మ, బ్రహ్మాండ, బ్రహ్మవైవర్త — వరాహ, వామన, వాయు, విష్ణు — అగ్ని, నారద, పద్మ, లింగ, గరుడ, కూర్మ, స్కాంద — పురాణాలు లెక్కకి వస్తాయి. అష్టాదశోప పురాణాలు కూడా ఉన్నాయి. ఇంకా వీటిలో వేటిలోను చేరని చాలా పురాణాలు కాలక్రమంగా బయలుదేరాయి. పంచలక్షణ లక్షితమైనది ''పురాణం'' అన్నారు; కాని, ఆ నిర్వచనం చాలక దశలక్షణాలను క్రమంగా పేర్కొన్నారు. ''పురాణం పంచలక్షణమ్'' అని, తాను పరీక్షించిన పురాణాల విషయాన్ని విశ్లేషించి చూచి అమరసింహుడు ఒక నిర్వచనం ఇలా ఇచ్చాడు.

''సర్గశ్చ ప్రతిసర్గశ్చవంశోమన్వన్తరాణిచ ।
వంశానుచరితం చేతి లక్షణావాంతు పంచకమ్ ॥ ''

స్థూలంగా చెప్పాలంటే — సర్గంలో ఆది సృష్టి విషయం; ప్రతి సర్గంలో (దీనికి విసర్గం అని కూడా పేరుంది) కల్పాంతంలో జరిగే పునస్సృష్టి విషయాలు; వంశంలో — దేవతల, దేవర్షి బ్రహ్మర్షుల గోత్రానుక్రమం; మన్వంతరంలో — ధర్మశాస్త్ర ప్రవర్తకులైన చతుర్దశమనువుల చరిత్రాదికం; వంశానుచరితంలో — సూర్యచంద్ర వంశాలలో ఆవిర్భవించిన మహారాజుల చరిత్రలు; ఉంటాయన్నమాట. సామాన్యంగా పురాణాలలో — జగదుత్పత్తి వికాస క్రమం; వేదాదుల నమసరించిన ధర్మానుష్ఠానాలు, వివిధ కాలాలలో వాటి నమష్ఠించి, అనుష్ఠింపజేసిన మహాపురుషుల జీవిత చిత్రణలు; దుష్టశిక్షణ, శిష్టరక్షణ కర్తవ్యంగా భువినవతరించిన భగవంతుని అవతార విశేషాలు — కనబడతాయి. ఈ పంచలక్షణాల నిర్వచనం అవ్యాప్తి దుష్టమైనట్లుగా భావించి కాబోలు శ్రీమద్భాగవతం, పురాణం దశలక్షణ లక్షితమై ఉండాలనీ, పంచలక్షణాలు అల్పపురాణాల (ఉపపురాణాల) విషయమని చెప్పింది :

''పురాణ లక్షణం బ్రహ్మన్ బ్రహ్మర్షి భిర్నిరూపితమ్ ।
శ్రుణుష్వబుద్ధి మాశ్రిత్య వేదశాస్త్రాను సారతః ॥
సర్గోస్యాథవిసర్గశ్చ వృత్తిరక్షాన్తరాణిచ ।
వంశోవంశాను చరితం సంస్థాహేతురపాశ్రయః ॥
దశభిర్లక్షణైర్యుక్తం పురాణం తద్విదోవిదుః ।
కేవిత్పంచవిధం బ్రహ్మన్ మహాల్పవ్యవస్థయా ॥
(శ్రీమద్భాగవతమ్ XII, అధ్యా: 7; శ్లో — 8, 9, 10)

పంచలక్షణాలకు — వృత్తి, రక్షి, సంస్థ, హేతువు, అపాశ్రయం అనే అయిదింటిని చేర్చింది శ్రీమద్భాగవతం. వివిధ జీవుల జీవకల్పనవర్ణన — వృత్తి ; శ్రీహరి ప్రతియుగంలోను వేద ధర్మోద్ధరణకై ఎత్తే — దేవర్షి నరతిర్యగవతారాల వర్ణన — రక్షణ; వివిధ ప్రళయాల — నిత్యనైమిత్తిక ప్రాకృతికాత్యంతిక ప్రళయాల — నిరూపణ వర్ణన — సంస్థ; అవిద్య చేత కర్మకు కర్తయై సర్గాది విషయాలకు నిమిత్తుడైన జీవుని వర్ణన — హేతువు; సాక్షిరూపంగా అన్వితుడు, సమాధ్యాదులందు వ్యతిరిక్తుడు అయిన పరమాత్ముని వర్ణన — అపాశ్రయం. తాను స్వీకరించిన విషయాలకు అనుగుణంగా శ్రీమద్భాగవతం ఈ నిర్వచనం చేసినట్లు కనబడుతుంది. ఈ నిర్వచనం అన్వయించని పురాణాలు ఉన్నాయి. ఈ నిర్వచనం వ్యాప్తి చాలినట్లులేక, బ్రహ్మవైవర్తపురాణం ''దశాధిక లక్షణం'' చెప్పింది.

''సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణిచ।
వంశానుచరితం విప్ర! పురాణం పంచలక్షణమ్॥
ఏతదుపపురాణానాం లక్షణం చ విదుర్బుధా
మహతాంచపురాణానాం లక్షణం కథయామితే
సృష్టిశ్చాపి విసృష్టిశ్చస్థితిస్తేషంచ పాలనమ్
కర్మణాంవాసనావార్తా మనూనాంచ క్రమేణచ
వర్ణనం ప్రలయానాంచమోక్షస్యచ నిరూపణమ్
ఉత్కీర్తనం హరే రేవ దేవానాం చ పృథక్ పృథక్
దశాధికలక్షణం చ మహతాం పరికీర్తి తమ్ ॥''

(బ్రహ్మవైవర్తపురాణమ్ — శ్రీకృష్ణజన్మఖండం)

దీనిలో చెప్పిన — సృష్టి, విసృష్టి, మను ప్రకాశ క్రమాలు పంచలక్షణాలలోని సర్గ, ప్రతిసర్గ మన్వంతరాల వంటివే! స్థితి, పాలనలు వంశవంశానుచరితాలను పోలినవే! భాగవతం చెప్పిన ''సంస్థ''లో చేరిపోతుంది ప్రళయ వర్ణన. హరికీర్తనం, ఇతర దేవతల గుణవర్ణన మొదలైనవి బ్రహ్మవైవర్తపురాణానికి సంబంధించిన విశిష్ట విషయాలేగాని పురాణ సామాన్యానికి అన్వయించవు. మత్స్యపురాణంలో కూడా పురాణ నిర్వచనం కనబడుతోంది. ఇవన్నీ, తమలో విశిష్టంగా ఉన్నవాటిని పంచలక్షణోక్త విషయాలతో కలిపి చెప్పి పురాణ సామాన్యలక్షణాలుగా చెప్పాలని ప్రయత్నించాయి.

పూర్వమీమాంసకుడు కుమారిలభట్టు కూడా పురాణ ప్రసక్తిని తన తంత్రవార్తికంలో తప్ప — అవి చతుర్విధపురుషార్థసాధనకు సాధకాలనీ, స్మృతులకు పురాణాల వల్లనే ప్రామాణికత్వం సిద్ధిస్తుందనీ, వాటిలో వేదంలోని విషయాలే సోదాహరణంగా నిరూపితాలనీ, వాటిలో లౌకిక మైనవీ అలౌకికమైనవి అనేకం ఉంటాయనీ — విపులంగా వివరించాడు. ఈ విపుల వ్యాఖ్యానం చూస్తే, పురాణాలలో లేనిదేదీ ఉండదనిపిస్తోంది (''తేన సర్వ స్మృతీనాం ప్రయోజనవతీ ప్రామాణ్యసిద్ధిः। తత్రయావద్ధర్మమోక్ష సంబంధితద్వేద ప్రభవం। యత్స్వర్గ

సుఖ విషయం తల్లోకవ్యవహార పూర్వకమితి వివేక్తవ్యం। ఏషైవేతిహాసపురాణ యోరవ్యుపదేశ వాక్యానాంగతిః। ఉపాఖ్యానానిత్వర్థ వాదేషు వ్యాఖ్యాతాని। యత్తు పృథివీవ్యాపార కథనం తద్ధర్మాధర్మ స్మరణమూలం। దేశకాల పరిమాణమపిలోక జ్యోతిః శాస్త్ర వ్యవహార సిద్ధ్యర్థం దర్శనగణిత సంప్రదాయానుమాన పూర్వకమ్। భావి కథనమపి త్వనాదికాల ప్రవృత్తయుగస్వ భావ ధర్మాధర్మానుష్ఠానఫల విపాకవై చిత్ర్య జ్ఞాన ద్వారేణ వేదమూలమ్....॥ '')

ఇంత విస్తృత పరిధిలో విషయ వివరణ చేసే స్వభావమున్న పురాణాలను పరిమిత సూత్రబద్ధం చేసి నిర్వచించడం అనూహ్యం అనవచ్చును. వాటి విషయం — కేవలం శ్రుతిస్మృతులకు మాత్రమే సంబంధించినది కాదు. వాటికి అవిరోధమైన సమస్త విషయాలు పురాణానికి ఉపాదేయాలే! ఇది గుర్తించిన నారదీయ పురాణం — పురాణాన్ని గురించి ఇలా అంది:

''యన్నదృష్టం హి వేదేషు తత్స్మర్యం లక్ష్యతేస్మృతౌ।
ఉభయోర్యన్నదృష్టం హి తత్పురాణైః ప్రణీయతే॥ ''

శ్రుతిస్మృతులలో దృష్టం కాని అనేక విషయాలు పురాణాలలో కనబడతాయి. దేశకాల పాత్రానుసారంగా వివిధ విషయాల వివరణ పురాణాలలో ఉంటుంది. అన్నీ అన్ని పురాణాలలో ఉండాలి అనే నియమం లేదు. అన్ని లక్షణాలు అన్ని పురాణాలకు పట్టాలి అని లేదు. ఇట్టి పరిస్థితులలో ఏ నిర్వచనం చేసినా దానికి అవ్యాప్తి దోషం గాని, అతి వ్యాప్తి దోషం గాని పట్టవచ్చును. కాబట్టి నిర్వచనాలను కొండ గురుతులుగానే గ్రహించవలసి ఉంటుంది.

ఇంక పురాణాన్ని సరిగా అర్థం చేసుకొనే విషయంలో వాడిన భాషకు విశేష ప్రాముఖ్యం ఉంది. ఈ భాషను గూర్చి ''పురాణ సంహిత'' ఇలా అంటోంది:

''సమాధిభాషా ప్రథమా, లౌకికీతితథా పరా।
తృతీయాపరకీయేతి, శాస్త్రభాషా త్రిధాస్మృతా॥''

విషయగాంభీర్యాన్ని పురస్కరించుకొని ప్రయోగించిన భాషనిట్లు వింగడించారు పెద్దలు. సమాధి గమ్యాలైన గహనగంభీర తాత్త్విక విషయాల నిరూపణ జరిగిన భాష — సమాధి భాష. ఈ విషయాలనే సులభంగా గ్రహించడానికి వీలుగా లౌకిక విషయాల పోలికతో రూపకాద్యలంకారాలతో వివరించి చెప్పిన భాష — లౌకికి లేదా లౌకిక భాష. కథేతిహాసాల తోడ్పాటుతో ఉదాహరణలను జోడించి గంభీర విషయాలను, ధార్మిక విషయాలను సోపపత్తికంగా వివరణాత్మకంగా చెప్పడం — పరకీయభాష. వేదోపనిషత్తులు మొదలుకొని పురాణాదుల వరకు గల సమస్త వాఙ్మయ ప్రపంచంలో ఈ త్రిభాషలు గోచరిస్తాయి. అధికారుల తారతమ్యాన్ని బట్టి ఈ భాషా ప్రయోగం ఉంటుంది. ఈ మూడింటి ప్రయోగ బాహుళ్యంలో తరతమ భావం ఉండవచ్చును. ఒక విధంగా ఇవి సత్త్వరజస్తమోగుణాల హెచ్చు తగ్గుల

వలె భాసిస్తాయి. విషయానుకూలంగా ఒకే గ్రంథంలో ఈ మూడూ చోటు చేసుకోవచ్చును. ధార్మికనైతిక తాత్త్విక విషయాల ప్రబోధం ఏ భాషలో లేదా ఏ భాషలలో చేస్తే బహుజనహితం జరుగుతుందో ఆ భాషను లేదా ఆ భాషలను మహర్షికల్పులైన ప్రాచీనకవులు తమ రచనలలో ప్రయోగించారు. శ్రీమద్భాగవతాన్ని గురించి వ్రాస్తూ శ్రీవల్లభాచార్యులు, అది — ''సమాధి భాషా వ్యాసస్య'' అన్నప్పుడు దాని వైశిష్ట్యం చెప్పడం ఆయన దృష్టి.

పురాణం దశ లక్షణ లక్షితమై ఉండాలని చెప్పిన శ్రీమద్భాగవతమే ''అష్టాదశ పురాణాల''ను పేర్కొంది కూడా :

> ''బ్రాహ్మం పాద్మం వైష్ణవం చ శైవం లైంగం చ గారుడమ్ ।
> నారదీయం భాగవత మాగ్నేయం స్కాంద సంజ్ఞితమ్ ॥
> భవిష్యద్బ్రహ్మ వైవర్తం మార్కండేయం స వామనమ్ ।
> వారాహమాత్స్య కౌర్మాణి బ్రహ్మాండాఖ్యమితి త్రిషట్ ॥''
>
> (శ్రీమద్భాగవతమ్ XII అధ్యా: 7; శ్లో - 23,24)

చెప్పిన వరుసలో కొంత భేదం ఉన్నా పరంపరయా వ్యాప్తిలో ఉన్న అష్టాదశ పురాణాలే ఇంచుమించును ఉన్నాయి.

ప్రాచీన పురాణాలు — అష్టాదశ పురాణాల పేర్లను చెప్పడంతో తృప్తిపడక వాటిని — సత్త్వరజస్తమో గుణాత్మకంగా విభజించాయి కూడాను. పద్మపురాణంలోని గుణత్రయ విభాగం ఈ విధంగా ఉంది: సాత్త్విక పురాణాలు — శ్రీమన్నారాయణ పారమ్యాన్ని వ్యక్తీకరిస్తాయి. ఇవి మోక్ష ప్రదాలు. వీటిలో — వైష్ణవ, నారదీయ, భాగవత, గారుడ, పాద్మ, వారాహ పురాణాలు గణనకు వస్తాయి. రాజస పురాణాలు — స్వర్గప్రదాలు. వీటిలో ప్రధానంగా — సరస్వతీ చతుర్ముఖుల, అగ్నిదేవతాస్తుతులుంటాయి. వీటిలో — బ్రహ్మాండ, బ్రహ్మవైవర్త, మార్కండేయ, భవిష్య, వామన, బ్రాహ్మ పురాణాలు చేరతాయి. తామసపురాణాలు పతన యోగ్యాలు కావనడం ఉంది. వీటిలో — మాత్స్య, కౌర్మ, లైంగ, శైవ, స్కాంద, ఆగ్నేయ పురాణాలున్నాయి. ఈ పేర్లే చెప్పేటట్లు ఆయా పురాణాలలో ఆయా దేవతల ప్రాముఖ్యం అభివర్ణితమైనది.

ఈ విభజనను స్కాందపురాణం అంగీకరించక శివపారమ్యాన్ని తెలియజేయాలా అన్నట్లు — శివపారమ్యాన్ని తెలియజేసేవి పది ఉన్నాయనీ; బ్రహ్మను గూర్చి చెప్పేవి వాలుగున్నాయనీ; హరిని గురించి, దేవిని గురించి చెప్పేవి చెరి రెండూ అని తన పక్షపాత బుద్ధిని ప్రదర్శించింది:

> ''అష్టాదశ పురాణేషు దశ భిర్గీయతే శివ: ।
> చతుర్భిర్భగవాన్ బ్రహ్మా ద్వాభ్యాం దేవీ తథాహరి: ॥''

స్కాంద పురాణం వ్యక్తం చేసిన అభిప్రాయంతో ఏకీభవించేవారు అత్యంతాల్ప సంఖ్యాకులు

అవడంలో సంశయం లేదు. ఏవి సాత్త్విక పురాణాలు, ఏవి రాజసిక తామసికాలు అనే వాటి విషయంలోను అభిప్రాయభేదాలున్నాయి. ఈ విషయమై ప్రాచీన పురాణమైన మత్స్యపురాణం ఇలా అంది :

సాత్త్వికేషు పురాణేషు మాహాత్మ్య మధికం హరేః ।
రాజసేషు చ మాహాత్మ్య మధికం బ్రహ్మణోవిదుః ॥
తదన్వగ్నేశ్చ మాహాత్మ్యం తామసేషు శివస్యచ ।
సంకీర్ణేషు సరస్వత్యాః పిత్ర్యా ణాం చ నిగద్యతే ॥

ఈ పురాణం — సాత్త్విక, రాజసిక, తామసిక విభజనతో త్ర్యుత్తరమైన 'సంకీర్ణ' అనే నాల్గవ విభాగాన్ని తెచ్చి దానిలో సరస్వతి, పిత్ర్యదేవతల మహిమలను చేర్చింది.

ఆధునికులలో శ్రీహర ప్రసాదశాస్త్రి పురాణ వాఙ్మయాన్ని తులనాత్మకంగా పరిశీలించి, విషయాన్ని అనుసరించి ఆ వాఙ్మయాన్ని ఆరు విభాగాలుగా వర్గీకరించారు. ఈనాడు విద్వాంసులందరు ఈ విభజనను అంగీకరిస్తున్నారు. దీని ప్రకారం విజ్ఞాన సర్వస్వాలనదగిన పురాణాలు — గారుడ, ఆగ్నేయ, నారదీయ పురాణాలు; తీర్థవ్రత మాహాత్మ్య వర్ణనాత్మక పురాణాలు — పద్మ, స్కాంద, భవిష్య పురాణాలు; విశేషంగా పూర్వోత్తర భాగాలలో ప్రక్షిప్తాలున్న పురాణాలు — బ్రాహ్మ, భాగవత, బ్రహ్మ వైవర్త పురాణాలు; ఇతిహాసిక ప్రసంగ బాహుళ్యమున్న పురాణాలు — బ్రహ్మాండ, వాయు పురాణాలు; మతశాఖా ప్రాధాన్యమున్న పురాణాలు — వైష్ణవ సంబంధి వైంగం, వామనం — శాక్తేయ విషయాత్మకమైన మార్కండేయ పురాణం; విష్ణ్వవతార నామాత్మక పురాణాలు — మాత్స్య, కౌర్మ, వారాహ పురాణాలు.

ఏ అంశాన్ని మానదండంగా గ్రహించి విభజన చేసినా కొంత అవ్యాప్తి, కొంత అతి వ్యాప్తి తప్పదనిపిస్తోంది. దీనికి ముఖ్య కారణం — పురాణాలలోని సంకీర్ణ విషయ సామగ్రి — అని చెప్పాలి. అచ్చులేని ఆ దినాలలో — పాఠభేదాలు, ప్రక్షిప్తాలు, చేర్పులు, మార్పులు, ప్రాంతీయ ఆలోచనా విధానాల ననుసరించి సవరింపులు — ప్రతి పురాణంలోను చేటుచేసుకొన్నాయి అనాలి. ఇవిగాక, వివిధ ధార్మిక శాఖలుద్భవించి పురాణాలను ఆధారంగా చేసుకొని తమతమ సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవడం ప్రారంభించడంతో; ఏ పురాణంలోను — అంగాంగి సామరస్యం, ఐక్యలక్షణం, ఆఖ్యానాల పూర్వాపర సంబంధం — నిష్కర్షగా కనబడడంపోయింది. పురాణాలు బృహత్కాయాలయ్యాయి. పాఠకోక్తులు — మేలు కలయికగా కాకపోయినా — కలిసిపోయాయి. ఈ పరిస్థితులలో పురాణాలు ''కలగూరగంపలు'' కాక తప్పదు గదా! అయినా, ఆధునిక విద్వాంసుల దృష్టిలో — వాయు, బ్రహ్మాండ, మత్స్య, విష్ణుపురాణాలు — మిగిలిన పురాణాల కంటె ప్రాచీనమైనవని. ప్రక్షిప్తాలు తక్కువగా ఉన్న పురాణాలు — విభిన్న విషయ బాహుళ్యంలో ఉన్న పురాణాల కంటె

— ప్రాచీనమైనవని ఈ విద్వాంసులు నిర్ణయించుకొన్నారన్న మాట!

అష్టాదశ పురాణాల పట్టికల నిచ్చిన అన్ని పురాణ పట్టికలలోను — శ్రీమద్భాగవతం ఇచ్చిన పట్టికలో కూడా — ''భాగవతం'' అనే ఉంది గాని, దాని విషయాన్ని తెలియజేసే విధంగా ఏ విశేషణం కనబడదు. ఇలాంటి అనిశ్చిత స్థితిలో ఆ పట్టికలలోని ''భాగవతం'', విష్ణుపారమ్యాన్ని బోధించే ''శ్రీమద్భాగవతమా'' లేదా ''శ్రీదేవీభాగవతమా''? అనే సంశయం కొందరిని బాధించినా, శతాబ్దులుగా శ్రీమద్భాగవతానికి వచ్చిన ప్రచారం, దాత్తరాహ వైష్ణవ సంప్రదాయాలన్నీ ఏక కంఠంతో తమ పరమ పవిత్ర గ్రంథం, విష్ణు పారమ్యాన్ని ప్రవచించే శ్రీమద్భావతమే అష్టాదశ పుహాపురాణాలలో పేర్కొనబడిన ''భాగవతం'' అని విశ్వసించడంతో, ఈ ప్రశ్నకు శాశ్వతమైన సమాధానం లభించింది అనాలి. శ్రీమత్ అనే దానితో కలిపి భాగవతాన్ని వ్యవహరించడం ఆచారమయింది.

''కృష్ణస్తు భగవాన్ స్వయమ్'' అని విశ్వసించే భాగవత సంప్రదాయానుయాయులకు — హరి, విష్ణువు, నారాయణుడు — అనే పేర్ల కంటె ''కృష్ణ'' నామమే మధురం. శ్రీ, లక్ష్మీ, రుక్మిణీ, సత్యభామాది నామాలకంటె రాధా నామమే ఎక్కువ ప్రీతికరం. రోచకం. బ్రహ్మ సూత్రాలకు వేరే భాష్యం అక్కరలేదనీ, శ్రీ మద్భావతమే భాష్యమని పేరి దృఢ విశ్వాసం. అవతారాలన్నీ శ్రీ కృష్ణుడే ఎత్తాడని వారి నమ్మకం. శ్రీ మద్భాగవతమే వ్యాస సూత్రాలకు భాష్యంగా గ్రహించడం వల్లనే ''అచింత్య భేదాభేదం'' అనే శ్రీ చైతన్య సంప్రదాయం వారికి 18వ శతాబ్దిలో బలదేవ విద్యాభూషణుడు ''గోవిందభాష్యం'' వ్రాసేవరకు దాని ఆవశ్యకం కనబడలేదు. గౌడీయ వైష్ణవులకు సంప్రదాయ భాష్యం ఇదే అయింది. అంతకు పూర్వం షడ్గోస్వాములు ఆ సంప్రదాయంలో ఉన్నవారే! భాష్యం వ్రాయగలిగిన వారే! అనావశ్యకమని మానుకొన్నారు! రాజపుత్ర స్థానంలోని జయపూరు రాజసభలో అక్కడి గోవింద విగ్రహానికి సేవాధికారం ఎవరికి ఉంది అనే వివాదం వచ్చినప్పుడు, గౌడీయులకు సంప్రదాయ భాష్యం లేదు గనుక అర్హత లేదనే నిర్ణయం తీసుకోబడుతూ ఉన్న క్లిష్ట సమయంలో, శ్రీ గోవిందుని అనుగ్రహం వల్ల ఒక నెలరోజులలోనే ''గోవింద భాష్యం'' వ్రాసి ఆ సంప్రదాయ ప్రతిష్ఠను ఈయన కాపాడాడు! ఆయన గోవిందానుగ్రహాన్ని గురించి ఇలా అన్నాడు : ''విద్యారూపం భూషణం మే ప్రదాయ, ఖ్యాతిం నిన్యే తేనయోమామురారిః, శ్రీ గోవింద స్వప్న నిర్దిష్ట భాష్యో రాధాబంధుర్బంధురాంగః స జీయాత్''. శ్రీ కృష్ణుడే అవతారాలన్నీ ఎత్తినాడనే సమ్మకాన్ని శ్రీ జయదేవుడు గీత గోవిందంలో ''దశాకృతి కృతే కృష్ణాయ తుభ్యం నమః'' అని దశావతార స్తోత్ర శ్లోకాన్ని ముగించడం తెలియజేస్తోంది!

ఏ విషయాలు విశిష్టంగా వర్ణితాలయితే ''భాగవతం'' అనే పేరు సముచితం అనే ప్రశ్న ఉదయించినప్పుడు సమాధానంగా మత్స్యపురాణం ''పురాణ దాన ప్రస్తావన''లో ఇలా చెప్పింది :

''యత్రాధి కృత్యగాయత్రీం వర్ణ్యతే ధర్మ విస్తరః
వృత్రాసుర వధోపేతం తద్భాగవత మిష్యతే''.

గాయత్రీ వర్ణన, ధర్మ వివరణ, వృత్రాసుర వధ దీనిలోని ముఖ్య విషయాలు. వృత్రాసురుడు గొప్ప భక్తుడు; భాగవతుడు. శ్రీ పార్వతీ శాపం వల్ల రాక్షసుడై ఇంద్రుని చేతిలో మరణించి తిరిగి పూర్వమున్న స్థితిని పొందినవాడు. స్కాంద పురాణంలో ఇంకా కొంత వివరణ కూడా ఉంది : ''గ్రంథోష్టాదశ సాహస్రో ద్వాదశస్కంధ సంయుతః, హయగ్రీవ బ్రహ్మవిద్యా యత్ర వృత్రవధస్తథా గాయత్ర్యాశ్చ సమారంభః తద్వై భాగవతం విదుః'' వద్దైనిమిది వేల శ్లోకాలు, పండ్రెండు స్కంధాలు, హయగ్రీవ బ్రహ్మ విద్య, వృత్రాసుర వధ, గాయత్రీ సమారంభం — అనేవి భాగవత ప్రధాన లక్షణాలు. ఇవన్నీ శ్రీమద్భాగవతంలో చోటుచేసుకొన్నాయి. సంస్కృత భాగవతంలోని ప్రథమ శ్లోకం ఇది :

''జన్మాద్యస్య యతోన్వయాదితరతశ్చార్థే ష్వభిజ్ఞ స్స్వరాట్
తేనే బ్రహ్మహృదాయ ఆది కవయే ముహ్యంతియత్సూరయః
తేజోవారి మృదాం యథావినిమయో యత్ర త్రిసర్గోమృషా
ధామ్నా స్వేనతదా నిరస్తకుహకం సత్యం పరం ధీమహి''

దీనికి, దీని వనుసరించిన ఇతర శ్లోకాలకు పోతన తెలుగులో ఇలా అనువాదం చేశాడు. ఇష్ట దేవతా ప్రార్థనాదికం, స్వవంశ వర్ణనాదికం, శ్రీరామచంద్ర సాక్షాత్కారం మొదలైనవి తెలుగు భాగవతంలో ఉన్నా, కథా ప్రారంభం ఈ శ్లోకానువాదంతో మత్స్యపురాణం చెప్పిన లక్షణ నిర్దేశాలతో అవుతుంది. ఇదిగాక, ఈ పురాణమే భాగవతమని పోతన కంఠోక్తిగా చెప్పాడు:

సీ. ''విశ్వ జన్మస్థితి విలయంబులెవ్వని
వలన నేర్పడు ననువర్తనమున
వ్యావర్తనమున, గార్యములందభిజ్ఞు డై
తాన రాజగుచు జిత్తమున జేసి
వేదంబులజునకు విదితముల్ గావించె
నెవ్వడు, బుధులు మోహింతు రెవ్వ
నికి, నెండమావుల నీళ్ల గావాడులు
నవ్యోన్య బుద్ధి దానడరునట్లు
త్రిగుణ సృష్టి యెండు దీపించి సత్యము
భంగి దోచు, స్వప్రభానిరస్త
కుహకుడెవ్వ డతని గోరి చింతించెద
నఘము సత్యు బరుని ననుదినంబు.

వచనము — ఇట్లు ''సత్యం పరం ధీమహి'' యను గాయత్రి ప్రారంభంబున గాయత్రీ నాము

బ్రహ్మస్వరూపంబై మత్స్యపురాణంబులోన గాయత్రినధికరించి ధర్మ విస్తరంబును వృత్రాసుర వధంబును వెండు జెప్పంబడునదియ భాగవతంబని పలుకుటం జేసి యీ పురాణంబు శ్రీ మహాభాగవతంబన నొప్పుచుండు''.

సంస్కృత శ్లోకంలోని ''సత్యం'' అనే మాట, గాయత్రీ మంత్రంలోని ''తత్'' శబ్దానికి; ''జన్మాదస్యయతః'' అనేది ''సవితుః'' శబ్దానికి; ''స్వరాట్'' అనేదానికి ''దేవస్య'' అని. ''వరేణ్యం భర్గః'' అనేదానికి ''పరం, ధామ్నాస్వేన నిరస్త కుహకం'' అనేదనీ; ''ధియోయోనః'' అనేదానికి ''తేనేబ్రహ్మహృదా'' అనేదనీ; ''ధీమహి'' అనేదానికి ''ధీమహి'' అని అన్వయం చూపిస్తారు. కొందరు కొంచెం మార్పుతో — సవితుర్దేవస్య = జన్మాద్యస్యయతః; అభిజ్ఞం స్వరాట్ = భర్గః; తేనే బ్రహ్మహృదాయ ఆదికవయే = ధియోయోనః ప్రచోదయాత్; వరేణ్యం = పరం; సత్యం = తత్; ధీమహి = ధీమహి — అని అర్థం చెప్పుతారు. పిండితార్థం అంతా పరబ్రహ్మలో పర్యవసించవలసినదే! శ్రీధరస్వామి తన వ్యాఖ్యలో ''గాయత్ర్యాఖ్య శ్రీపర బ్రహ్మరూప మేతత్పురాణ మితిసిద్ధం అత ఏవ భాగవతం నామ అన్యదితి నశంకనీయమ్'' గాయత్రి ద్వారా స్తుతింపబడిన దేవుడు — సవిత్మమండలవర్తి శ్రీమన్నారాయణుడే అని శిష్ట సంప్రదాయం :

''ధ్యేయః సదాసవిత్ మండల మధ్యవర్తీ
నారాయణః సరసిజాసన సన్నివిష్టః
కేయూరవాన్ మకరకుండలవాన్ కిరీటి
హారీహిరణ్మయ వపుః ధృతశంఖ చక్రః'' ॥

అష్టాదశ పురాణాలలోని భాగవతం, శ్రీమద్భాగవతమే అని నిర్వ్యంద్వంగా, గారుడ పురాణం ప్రకటించింది :

''అర్థోయం బ్రహ్మసూత్రాణాం భారతార్థ వినిర్ణయః
గాయత్రీ భాష్య రూపోసౌవేదార్థ పరిబృంహితః
పురాణానాం సామరూపః సాక్షాద్భాగవతో దితః
ద్వాదశస్కంధయుక్తోయం శత విచ్ఛేద సంయుతః
గ్రంథోష్టాదశ సాహస్రః శ్రీమద్భాగవతాభిధః ॥''

ఈ శ్లోకాలు శ్రీ మద్భాగవత వైశిష్ట్యాన్ని సంపూర్ణంగా చెప్పాయి.

ఇక్కడ చెప్పబడిన హయగ్రీవ బ్రహ్మ విద్య దధీచి చేత ప్రవర్తితమైన ''నారాయణ కవచం'' వృత్రాసుర వధ సాహచర్యంతో హయగ్రీవ బ్రహ్మవిద్య అన్నప్పుడు అది శ్రీ నారాయణ కవచమే. దధీచి హయగ్రీవత్వం షష్ఠస్కంధంలో ''యద్వా అశ్వ శిరోనామ'' అని సూచింపబడింది.

శ్రీమద్భాగవత ప్రారంభంలో ''సత్యం పరం ధీమహి'' శ్లోకాంతంలో వచ్చినట్లే, ద్వాదశ స్కంధం చివర కూడా (XII. 13 అధ్యాయం; 18 శ్లోకం) ''సత్యం పరంధీమహి'' వచ్చే శ్లోకం ఉంది :

''కస్మైయేన విభాసితోయమతులో జ్ఞానప్రదీపః పురా
తద్రూపేణ చ నారదాయ మునయే కృష్ణాయతద్రూపిణా
యోగీంద్రాయతదాత్మనావ భగవద్రాతాయ కారుణ్యతః
తచ్ఛుద్ధం విమలం విశోక మమృతం సత్యం పరం ధీమహి'' ॥

ఈ విధంగా శ్రీమద్భాగవతాన్ని గాయత్రీ మంత్ర సంపుటితమైన దానినిగా గ్రహించాలి.

అనంతర కాలంలో వైష్ణవ సంప్రదాయాలలో దీనికున్న ప్రాముఖ్యాన్ని బట్టి దీని కనేక వ్యాఖ్యలు బయలుదేరినా మొట్టమొదట వచ్చిన అద్వైతపరమైన శ్రీధరస్వామి వ్యాఖ్య చాలా పేరు పొందింది. శ్రీ చైతన్య మహాప్రభువు సంప్రదాయం దీనికి భిన్నమైనదైనా, ఆయన ఇతరులొకరు వ్రాసిన వ్యాఖ్యను గూర్చి ''నీ వ్యాఖ్య స్వామిగామిని కాదు; కనుక వ్యభిచారిణి'' అని అన్నట్లుగా నానుడి ఉన్నది. ఈ వ్యాఖ్య కింతకంటె ''బిరుదు'' ఏమికావాలి. శ్రీమద్భాగవ తార్థం, ఈయనకే తెలుసునన్న విశ్వాసాన్ని గురించి ముందే చెప్పుకొన్నాము.

శ్రీమద్భాగవతానికి వంటకంటె ఎక్కువగానే వ్యాఖ్యలున్నట్లు చెప్పుతారు. మొదటి శ్లోకానికి ''నూరు'' అర్థాలు చెప్పాడు వంశీధరుడు. ఈయన శ్రీధరస్వామి వ్యాఖ్యానికి వ్యాఖ్య వ్రాసినవాడు. ఇది చాలక ఆయన ''లీలాకల్పద్రుమం'' అనే గ్రంథంలో ఇంకో ఇరవై అయిదు అర్థాలు చేర్చాడంటారు. భక్తిరసపూరిత సింధువైన భాగవతానికి, ద్వైతమతానుయాయులు చాలా వ్యాఖ్యానాలు వ్రాశారు. శ్రీమధ్వాచార్యులు వారే భాగవత తాత్పర్య నిర్ణయం అనే ఉపగ్రంథాన్ని వ్రాశారు. సత్యధర్మతీర్థులు టీక వ్రాశారు. ఉత్తరాది మఠ స్వాములు. శ్రీ యాదవార్యులు 1,5,7 స్కంధాలకు టిప్పణి వ్రాశారు. శ్రీనివాస తీర్థులు భాగవతంలోని ఏకాదశ స్కంధానికి వ్యాఖ్య వ్రాశారు. విజయధ్వజ తీర్థులు పూర్ణంగా వ్యాఖ్య వ్రాశారు. సత్యాభినవ తీర్థులు పరోక్షోద్ధార మనే పేరుతో 367 శ్లోకాలకు — పూర్వాపర సంబంధం కల్పించుకొని వ్యాఖ్య వ్రాశారు. శ్రీ విశిష్టాద్వైత సంప్రదాయానికి చెందిన సుదర్శన సూరి ఆనువారు శుక వక్షీయము, వీరరాఘవాచార్యులు భాగవత సంప్ర చంద్రిక వ్రాశారు. నింబార్క సంప్రదాయానికి చెందిన శుకదేవాచార్యులు సిద్ధాంత ప్రదీపము వ్రాశారు. శ్రీవల్లభాచార్య సంప్రదాయానికి చెందిన గిరిధరాచార్యులు ఆధ్యాత్మిక టీక వ్రాశారు. శ్రీవల్లభులే సుబోధినీ టీక రచించారు. శ్రీ చైతన్య సంప్రదాయానికి చెందిన సనాతన గోస్వామి బృహద్వైష్ణవతోషిణి (దశమ స్కంధం), జీవగోస్వామి క్రమ సందర్భం రచించారు. విశ్వనాథ చక్రవర్తిసారార్థదర్శిని వ్రాశారు. ఇన్ని వ్యాఖ్యలున్నా భాగవత సారాన్ని శ్రీరామకృష్ణ పరమహంస చెప్పినట్లుగా "The Bhagavata is fried in the butter of Jnana and soaked in the syrup of Bhakti"

(వారి వంగ మూలానికి మతం వారి ఆంగ్ల గ్రంథంలోని అనువాదం) ఎవరూ చెప్పలేదనాలి.

ప్రముఖులైన త్రిమతాచార్యులు ప్రస్థాన త్రయానికి వారివారి సంప్రదాయాలకు అనుకూలంగా మూలసూత్రాలు, వాక్యాలు మొదలైన వాటికి అన్వయాదులు చెప్పి — అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత సిద్ధాంతాలను ప్రతిపాదించినట్లే, శ్రీమద్భాగవతానికి వ్యాఖ్యలు వ్రాసిన వారందరు తమతమ సిద్ధాంతాలకు అనుకూలంగా శ్రీమద్భాగవతం ఉందని స్థాపించడానికి ప్రయత్నం చేశారు. అన్ని సంప్రదాయాలకు అనుకూలంగా ఉన్నవి, లేనివి కూడా ప్రస్థాన త్రయంలో ఉన్నట్లే శ్రీమద్భాగవతంలోను ఉన్నాయి. శ్రీమద్భాగవతాన్ని చతుర్థ ప్రస్థానం అన్నవారున్నారు. వీటిని సమన్వయించడం ఆయా వ్యాఖ్యాతలకు కష్టమైనట్లు స్పష్టమయ్యే భాగాలు మనకు కనబడతాయి. అయితే భక్తికి ప్రాధాన్యం గ్రంథంలో — ఖంచుమించుగా — సర్వే సర్వత్ర కనబడుతూ ఉండడం వల్ల సిద్ధాంత రీత్యా అద్వైతులైనవారు కూడా, శ్రీ శంకరాచార్యుల వారు వివేక చూడామణిలో చెప్పినట్లు "మోక్ష సాధన సామగ్ర్యాం భక్తిరేవ గరీయసీ" అనేదాన్ని అనుసరించినట్లు భక్తిని కూడా ప్రకటిస్తూ రచనలు చేశారు. వీరిలో శ్రీ మధుసూదన సరస్వతులు — భక్తిరసాయన రచయితలు — ప్రముఖులు. వీరు "జ్ఞానాదేవకైవల్యమ్" అని విశ్వసించడంలోను, భక్తిని కలిగి ఉండడంలోను వైరుధ్యం చూడలేదు. సిద్ధాంతాలను స్థాపించవలసిన ఆవశ్యకం లేని భక్తులకు ఈ మార్గం అధికంగా ఆమోదయోగ్యం అనడం అసహజం కాదు.

మా వంశంలో కూడా మా మాతామహులు స్వర్గీయ విష్ణువర్ధుల రామకృష్ణశాస్త్రిగారు, కడచిన శతాబ్ది చివరి దశాబ్దులలో పిఠాపురం మహారాజా వారైన రావు గంగాధర రామారావు గారి ఆస్థానంలో సంవత్సరానికొకసారి శ్రీమద్భాగవతం పురాణం చెప్పి వార్షికం అందుకొనే వారని తెలుస్తోంది. ఆ సంప్రదాయమే శ్రీమద్భాగవతం మీద నాకు భక్తిశ్రద్ధలను కలిగించాయి. దానికి ఫలితంగా ఈ "ఆమోదం" వ్రాసే భాగ్యం కలిగింది. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి గళసీమ నలంకరించే ఈ గద్యాంధ్ర భాగవత మందార దామంలో దారంగా నైనా నేనుండే ఈ అవకాశం మిత్రులు శ్రీ ఖరిడేహాల్ వేంకటరావుగారు కల్పించారు. వారికి కృతజ్ఞతాపూర్వక వందనాలు. శ్రీ భగవాన్‌నకు ప్రణామాలు.

"వంశీ విభూషిత కరాన్నవనీరదాభాత్
పీతాంబరాదరుణ బింబఫలాధరోష్ఠాత్
పూర్ణేందు సుందర ముఖాదరవిందనేత్రాత్
కృష్ణాత్పరంకిమపి తత్త్వమహం నజానే!"

— శ్రీ మధుసూదన సరస్వతి

మనవి

శ్రీమద్భాగవతము తెలుగువారందరకు సుపరిచితమైన పురాణ గ్రంథము. భాగవతము పేరు వినగానే పోతనగారు జ్ఞప్తికి వచ్చెదరు. వ్యాసుడు రచించిన సంస్కృత భాగవతముకన్న శ్రీ బమ్మెర పోతన గారి భాగవతమే తెలుగువారి మనస్సులలో యెక్కువగా నాటుకున్నది. చాలమంది తెలుగువారికి పోతన గారి భాగవతములోని కొన్ని పద్యములు చెరగని ముద్ర వేసినవి. ఉదాహరణకు గజేంద్ర మోక్షములోని ''ఎవ్వనిచే జనించు జగ మెవ్వని లోపల...'', ''లావొక్కింతయు లేదు, ధైర్యము విలోబంబయ్యె...'', ''అల వైకుంఠ పురంబులో నగరిలో నా మూల సౌధంబు...'', ''సిరికిం జెప్పడు శంఖ చక్ర యుగముం జేదోయి సంధింపడే....'', యనునవి; ప్రహ్లాద చరిత్రలోని ''కంజాక్షునకు గాని కాయంబు కాయమే? పనగ గుంభిత చర్మ భస్త్రి గాక...'', ''తన్ను నిశాచరుల్ వొడువ దైత్య కుమారుడు మాటి మాటికో పన్నగశాయి!...'', ''ఇందుగల డందులేడని, సందేహము వలదు...'' మున్నగునవి అత్యంత ప్రాముఖ్యము వహించినవి. తేట తెనుగు పదములతో కూడిన పోతనగారి శైలి యిందుకు ప్రధాన కారణము.

భాగవతములోని కథ లన్నియు భగవంతునికి భక్తులపై గల అమిత ప్రేమను వెల్లడించుచున్నవి. అనన్య భక్తితో నారాయణుని శరణు జొచ్చిన వారందరు యెట్లు రక్షణ పొంది మోక్షము నంది యున్నారో భాగవతము ప్రకటించుచున్నది. భక్తులను రక్షించి ఉద్ధరించుటే గాక దుష్టులను శిక్షించుట కూడ భాగవతము నందలి అనేక కథలలో వెల్లడి యగుచున్నది. శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ ప్రతి అవతారము యొక్క ప్రధాన ధ్యేయమని భాగవతములోని కథలు స్పష్టపరచుచున్నవి. మరియు, అహంకారము గర్వము తలయెత్తినపుడు, వారు యింద్రాది దేవతలైనను, వారి అహంకారము గర్వము అణగిన సందర్భములు, వారి తప్పును వారు తెలునుకుని సరిదిద్దుకొనుట, భాగవతము నందలి కథలలో విస్పష్టముగా గోచరించును. అంతేకాక అసురులుగ జన్మించినప్పటికిని దివ్య భావములు కలిగినట్టి ప్రహ్లాదుడు, బలి చక్రవర్తి బాణాసురుడు మున్నగువారు నారాయణుని అనుగ్రహము పొంది ఉత్తమస్థితిని చేరుకోగలిగిరి. నారాయణుని అనుగ్రహము పొందుటకు వయస్సు, జాతి, లింగ భేదములు లేవని భాగవతము నిరూపించుచున్నది. ప్రహ్లాదుడు, ధ్రువుడు అతి పిన్న వయసులోనే నారాయణానుగ్రహమునకు పాత్రులైరి. అసుర జాతిలో జన్మించినను వృత్రుడు, బలి, బాణుడు నారాయణుని అనుగ్రహము పొంది ధన్యులైరి.

'భాగవతము' నందు అయిదు అక్షరములు గలవు. మొదటి అక్షరము 'భా' భక్తికి, రెండవ అక్షరము 'గ' జ్ఞానమునకు, మూడవ అక్షరము 'వ' వివేక వైరాగ్యములకు, నాలుగవ అక్షరము 'త' తపస్సుకు, ఆఖరిది అయిదవ అక్షరము 'ము' ముక్తికి సంకేతములు. అనగా భక్తి జ్ఞాన

నైరాగ్యములు పెంచుకుని తపస్సు చేసి ముక్తి నందవలెనని భాగవతము సూచించుచున్నది. అందుచేతనే భాగవతము ప్రశస్తమైన పురాణ గ్రంథమని పోతనగారు యెలుగెత్తి చాటినారు.

స్వార్థ పరత్వము, ప్రపంచిక విషయ భోగలాలసత, దేహ మనోబుద్ధులే తాను అనెడి భ్రాంతి, యీనాటి మానవులలోనే కాదు, ఆనాటి మానవులలో కూడ ప్రబలముగా యుండెడి వను విషయము భాగవతములో అనేక చోట్ల మనకు గోచరమగుచున్నది. అరిషడ్వర్గ ప్రభావము మిక్కుటముగా కనుపిస్తుంది. ధనమదము, విద్యామదము, కులమదము మానవుని యెంతగా దిగజార్చునో భాగవతము నందలి కథలు స్పష్టముగా తెలియజెప్పుచున్నవి. అందులకే మానవులు పురోగమించుటకు, ఆంతర్య కల్మషములను తొలగించుకొనుటకు భాగవతములోని కథలు తోడ్పడగలవని విజ్ఞులు విశ్వసించెదరు.

సత్పురుషులతోడి సత్సాంగత్యము, భాగవత పురాణ పఠనము లేక శ్రవణము వలన మానవులు తమలోని దుశ్చింతనలను వీడి, సచ్చింతనలను పెంపొందించుకుని ఉత్తమస్థితిని చేరగలరు. హృదయావేదనతో సతమతమగుచున్న వ్యానమహర్షి, నారద మహర్షినే ప్రేరేపితుడై, భాగవత పురాణ కావ్యము రచించి, వేదనకు దూరుడై, మహదానందము పొందెను. వ్యాస మహర్షి పుత్రుడైన శుకబ్రహ్మ గళము నుండి వెలువడిన భాగవత పురాణ కథలను పరీక్షిత్తు మహారాజు అత్యంత శ్రద్ధతో విని తరించెను.

భాగవతము కేవలము పురాణ కథా స్రవంతి మాత్రమే గాదు, అది యొక అగాధమైన ఆధ్యాత్మిక విజ్ఞాన సర్వస్వము. కపిలునిగా అవతరించిన నారాయణుడు, మాతృమూర్తి దేవహూతికి చేసిన బోధలందును, ఉద్ధవుడు గోపికలకు చేసిన ఉపదేశము లందును, విదుర-మైత్రేయ సంవాదము నందును, ఉద్ధవ గీత, అవధూత గీత లందును, ఆధ్మాతిక విషయముల ప్రస్తావన విశేషముగా గోచరించును. ఈ విషయములు అన్ని కాలములకు, అన్ని దేశములకు, అందరు మానవులకు వర్తించును. ఆదర్శ జీవిత మార్గము నభిలషించుగోరు వారికందరకు అత్యుత్తమమైన సందేశమును భాగవతము అందించుచున్నది.

ఈనాడు భగవదవతారముగా వెలసిన శ్రీ సత్యసాయి బాబా వారు అనేక పర్యాయములు తమ ఆధ్యాత్మిక ప్రసంగములలో భాగవతము యొక్క ఉత్కృష్టతను తెలుపుచు, 'భాగవతము' అను పదమును పలుసార్లు ఉచ్చరించినచో, ఆ ఉచ్చారణ వేగమునకు 'బాగవుతాము' యని వినిపించగలదని పెలవిచ్చిరి. భాగవతమును పఠించినను, లేక మరొకరు పఠించగా దానిని వినినను, మానవులు భవరోగమను వ్యాధి నుండి విముక్తులగుట నిస్సంశయము. ఏది మంచో, యేది చెడో తెలియక అభాగ్యుల వలె సంచరించుచున్న మానవాళికి భాగవతము కాంతి దీపమై, జ్ఞాన మార్గములో నడయించుటకు తోడ్పడగలదు.

ఆనాడు శ్రీ బమ్మెర పోతన గారు, విష్ణు అవతారముగా వెలసిన శ్రీరామభద్రుడే తనచేత భాగవతమును వ్రాయించినారని తెలిపినారు. ''పలికెడిది భాగవతమట, పలికించునిభుడు రామభద్రుండట నే బలికిన భవహరమగునట, పలికెద వేఱొండు గాథ బలుకగ నేలా'' యని తాను కేవలము నిమిత్తమాత్రుడనని అత్యంత వినయముతో విన్నవించుకున్నారు. దైవ ప్రేరణ లేనిదే యిట్టి మహత్తరమైన పురాణ గ్రంథములను రచించుట యెవ్వరికిని అలవికాదు. సంస్కృత భాషతో పరిచయము లేకుండుట చేత వ్యాస విరచిత భాగవత కార్యమును పఠించు భాగ్యము నాకు కలుగలేదు. పోతన గారి తెలుగు భాగవతము చదివితిని. మరియు, యిటీవల భారతీయ విద్యాభవన్ వారు శ్రీమతి కమలా సుబ్రహ్మణ్యం గారు అంగ్లములో రచించిన భాగవతమును ప్రచురించినారు. ఆ పుస్తకము చదువుచున్నపుడు, మనసులో తెలుగు వాక్యములు స్ఫురింపజొచ్చినవి. వాటికొక రూపమును కల్పించవలెనను సంకల్పము కలిగినది. పోతనగారిచే పలికించిన ఆ రామభద్రుడే యీనాడు సాయిరామునిగా అవతరించి నాలోని యీ సంకల్పమునకు అంకురార్పణ గావించినాడని దృఢముగా విశ్వసించుచున్నాను. దాని పరిణామమే యీ భాగవత పురాణ కథా స్రవంతి.

భాగవతమును అనేకులు వచన శైలిలో అందించియున్నారు. అయితే యీ భాగవత పురాణ కథా స్రవంతి రచనకు శ్రీమతి కమలా సుబ్రహ్మణ్యంగారు ఆంగ్లములో వ్రాసిన భాగవతమును చదివి ప్రభావితుడ నగుటయే ప్రధాన కారణము. భాగవతము చదివినను నిననను 'బాగవుతాము'' అని శ్రీ సత్యసాయి బాబా గారు చెప్పినట్లు యింతకు ముందు తెలిపియున్నాను. దానిని వ్రాయుటచేత కూడ బాగవుతామను భావన కలిగి అందుకు పూనుకున్నాను. కనీసం నేను 'బాగవుతా'నను నమ్మకముతో యీ రచనను చేపట్టినాను. ఈ పుస్తకము వ్రాయునపుడు, ప్రూఫులు దిద్దుచున్నపుడు పదే పదే భగవంతుని అవతార గాథలను, లీలలను చింతించుట జరిగినది. నిత్యమూ భగవచ్చింతన గలిగి యుండుటే ప్రధానమని భాగవతములో మొదటి నుండి చివర వరకు గోచరించు భావము నాకు యీ అనుభవము ద్వారా సిద్ధించినది. అది యొక మహద్భాగ్యముగా భావించుచున్నాను.

వ్రాత ప్రతిని ఆమూలాగ్రము చదివి, దానిని పరిష్కరించి యెన్నో మెరుగులు దిద్దిన శ్రీమద్భీరంగం నల్లాన్ చక్రవర్తి రామానుజాచార్యుల అయ్యవార్ల గారికి మిక్కిలి కృతజ్ఞుడను. శ్రీ రామానుజాచార్యులు గారు పెక్కు సూచనలు చేసినారు. వారి సూచనల ప్రకారము వ్రాతప్రతిని సవరించుట జరిగినది. అత్యంత శ్రద్ధతో అతి తక్కువ కాలములో సుమారు 850 పుటల వ్రాతప్రతిని సవరించి సూచన లిచ్చుట సామాన్యమైన కార్యము గాదు. ఈ గ్రంథమున కొక రూపము కల్పించుటలో వారి సహాయ సంపత్తులు అమూల్యము, వారికి నేనెంతో ఋణపడి యున్నాను.

శ్రీమతి కమలా సుబ్రహ్మణ్యంగారు ఆంగ్లములో రచించిన శ్రీమద్భాగవతమును తెలుగులో వ్రాయుటకు భారతీయ విద్యాభవన్ నిర్వాహకులు అంగీకారము నొసగిరి వారికి నేను కృతజ్ఞుడను.

ఆంధ్ర సాహితీ ప్రపంచములో ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావు గారు ప్రముఖ పరిశోధకులుగా విమర్శకులుగా ప్రసిద్ధి గాంచినవారు. మహారాజ కళాశాలలో వారు నాకు గురువులు అదే కళాశాలలో తరువాత వారితో కలసి ఉపన్యాసకునిగా పనిచేయు భాగ్యము కలిగినది అతి పిన్నవయసులోనే విజయనగర మహారాజు కళాశాలలో ప్రధానోపన్యాసకులుగా ప్రారంభించి. తదుపరి ఢిల్లీ విశ్వవిద్యాలయము, అమెరికాలోని విస్కాన్సిన్ విశ్వవిద్యాలయము, తెలుగు విశ్వవిద్యాలయము, హైదరాబాదులోని కేంద్రీయ విశ్వవిద్యాలయములలో ఆచార్య పదవులు నిర్వహించారు. కొంతకాలము తెలుగు అకాడమిలోను, ఆంధ్రప్రభుత్వ అధికార భాషా సంఘ అధ్యక్షులుగను పనిచేసిరి. సి పి. బ్రౌన్ ఆంధ్ర భాషకు చేసిన సేవ గురించి ఆచార్య వీరభద్రరావుగారు సలిపిన పరిశోధన మిక్కిలి ప్రసిద్ధి పొందినది. శ్రీ వీరభద్రరావుగారు శిష్య వాత్సల్యముతో నేను కోరిన వెంటనే యీ పుస్తకమునకు 'ఆమోదం' అను పేరుతో తొలిపలుకు వ్రాయుల కంగీకరించి యిచ్చినారు. వారికి నా కృతజ్ఞతా పూర్వక వందనములు

ఈ పుస్తకమునకు ముఖచిత్రమును అందముగా తీర్చిదిద్దిన శ్రీ కె వి భీమారావుగారు భారతప్రభుత్వ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో సాంకేతిక నిపుణులు చిత్రకళలో మిక్కిలి అభిరుచి గలవారు. పరిశ్రమల యాజమాన్యము, నిర్వహణ, ఉత్పాదకత మున్నగు అంశములపై శ్రీ భీమారావుగారు వేసిన కార్టూనులు బహుముఖ ప్రశంసల నందుకున్నవి. నా కోరిక మేరకు ముఖచిత్రము వేసిన శ్రీ భీమారావుగారికి కృతజ్ఞుడను

ఈ పుస్తకము వ్రాయ సంకల్పించి నప్పటినుండి విశేషమైన ఉత్సాహ। త్సాహము నందించిన మిత్రులలో ముఖ్యులు శ్రీ వై.బి తాతారావుగారు. శ్రీ తాతారావుగారు ఆం। విశ్వవిద్యాలయములో నాకు సహాధ్యాయులు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రముఖ న్యాయవా . శ్రీ తాతారావుగారు ఆస్తికులు, భక్తిపరులు. మన ప్రాచీన సనాతన ధర్మముపై వారికి విశేషమైన గౌరవము, విశ్వాసము కలవు. వేనింతకు పూర్వము రచించి చురించిన భీష్మగీత, ఆత్మబోధలను చదివి మెచ్చుకుని, ప్రస్తుతం యీ భాగవత పురాణ కథా । వంటి ప్రచురణకు సహాయ సహకారము నందించుటకు ముందుకు వచ్చిన శ్రీ తాతారావుగా కి కృతజ్ఞుడను.

భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి అనుగ్రహబలము చేత 1991 లో భీష్మగీత, 1992 లో Sri Sathya Sai Baba —The Omni All, ఆత్మబోధ అను పుస్తకములను రచించి ప్రచురించడమైనది. వారియొక్క అనుగ్రహము చేతనే యీ భాగవత పురాణ కథాప్రవంతిని వ్రాయుట కుపక్రమించి పూర్తి చేయగలిగితిని. ఈ పుస్తక రచనకు స్ఫూర్తిని శక్తిని ప్రసాదించిన శ్రీ సత్యసాయి బాబా వారి పాదపద్మములకు దీనిని సమర్పించుచున్నాను ఇంతకు పూర్వము రచించి ప్రచురించిన పుస్తకముల నాదరించిన తీరులోనే పాఠకులు యీ భాగవత పురాణ కథాప్రవంతిని ఆదరించగలరని ఆశిస్తున్నాను.

ఫాల్గుణము, శ్రీముఖ

మార్చి, 1994

బిరుదేపాల్ వేంకటరావు

విఘ్నేశ్వర ప్రార్థన

శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే.

సరస్వతీ ప్రార్థన

అమ్మల గన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ చాలపె
ద్దమ్మ సురారులమ్మ కడు పాటడి పుచ్చినయమ్మ తన్ను లో
నమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల ; మ్మ దుర్గ మా
యమ్మ కృపాబ్ధి యీవుత మహత్త్వ కవిత్వ పటుత్వ సంపదల్.

(పోతన భాగవతము, ప్రథము స్కంధము, పద్యము 8)

ప్రథమ స్కంధము

1 నైమిశారణ్యము

హిమవత్పార్శ్వత దక్షిణ దిక్కునైపు తొందరగా అతడు అడుగులు వేయుచూ యేకాకిగా నడచుచుండెను ఆకాశముపై కెగుయుచున్న పొగలను చూసి ఆ ప్రదేశము యెంత దూరమో అంచనా వేయజొచ్చెను అది యెక్కువ దూరములో లేదని గ్రహించి, తొందర తొందరగా అడుగులు వేయుచు, ఆ ప్రదేశము చేరుకొనెను అచట అనేక ఆశ్రమములు కలవు అది నైమిశారణ్యము అతనిని చూచి అచ్చటి ఋషులు లేచి విలబడి సంతోషముగా స్వాగతము పలికిరి అతనికి అర్ఘ్య పాద్యములు సమర్పించి, అతడు పేదదేరిన పిమ్మట అత్యంత వినయముగా అతని కుశల మడిగి తెలిసికొనిరి అచ్చట చేరిన ఋషులందరిలో పెద్దవాడైన శౌనకుడు లేచి నమస్కరించి అతనితో నిట్లనెను ''సూ ఆశ్రమములు రోమహర్షణుని కుమారుడైన ఉగ్రశ్రవుని రాకచేత పావనమైనవి మహర్షి వ్యాసులవారు మీ తండ్రిగారికి గురువులు. వ్యాసుని దగ్గిర మీ తండ్రిగారు పకిల పురాణములు నేర్చినారు మీరు సూత పౌరాణికులుగా మిక్కిలి ప్రఖ్యాతి గాంచి యున్నారు మీ పాదముల చెంత కూర్చుని మీరు ప్రవచించు అనేక పురాణ గాధలను వినుటకు మేమెంతో ఆత్రముతో యెదురు చూచుచున్నాము వాటిని మాకు వివరంగా చెప్పవలసినదిగా వేడుకొనుచున్నాము '' సూతుడు విని చిరునవ్వుతో యిట్లు చెప్పదొడంగెను ''మీరు బ్రహ్మ సత్రమను యజ్ఞమును నిర్వహించుటకు సన్నద్ధులుగా నున్నట్లు వినియున్నాను ఇది వేయి సంవత్సరములు జరుగగలదని తెలియవచ్చినది ద్వాపర యుగము అంతమై కలియుగము ప్రారంభము కానున్నది కలియుగమందు యీ భూమిపై అధర్మము, అన్యాయము విచ్చలవిడిగా నాట్యము చేయును కాని యీ పవిత్ర ప్రదేశముపై కలి ప్రభావము ఉండబోదు అందుకే నేనిక్కడకు వచ్చితిని మీకు నేను యే విధముగా సహాయపడగలనో సెలవివ్వండి నా శక్తి మేరకు మీకు సంతోషము కల్గించుటకు ప్రయత్నించెదను''

''కలియుగమందు యీ భూలోకపు దారుణస్థితి మాహించుకుని భయము చెందుచున్నాము'' అని శౌనకుడు పలికెను ''మానవులు మూరు సంవత్సరములకి నిండు జీవితము జీవింపలేరు రోగముల చేత యౌవనము తీరకమునుపే అనేకులు మృతి చెందగలరు అనేక యాతి బాధలచేత ప్రజలు వ్యధ చెందుదురు కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములవే అరిషడ్వర్గము చేత మానవుల మనస్సులు కలుషితమగును వీటి మూలముగా అనేక దుష్ట ప్రభావములకు లోనగుదురు అజ్ఞానముచేత బుద్ధిహీనులై ప్రవర్తించెదరు. ఈ అజ్ఞానము (మాయ) నుండి తేరుకుని, పాప రహితమైన జీవితము గడపగలెవన్నచో, వేదములు పురాణములు ధర్మశాస్త్రములను అధ్యయనము చేయవలసి యున్నది కాని యీనాటి మానవులకు తగిన సమయముగాని పరనాసక్తిగాని లేవు అందుచేత, యే గొప్ప కావ్యమును అధ్యయనము చేసిన మానవులు పరిశుద్ధులై కర్మబంధ విముక్తులగుదురో కరుణించి తెలియజేయ గోరెదము

''సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు అవతారమైన శ్రీకృష్ణుడు ద్వాపర యుగమందు యీ భూమిపై ఆవిర్భవించి వాడు. శ్రీకృష్ణుడు అవతారము చాలించి తిరిగి వెళ్ళిపోయినాడు అతడు యీ భూమి మండి నిష్క్రమించుటతో డనే ధర్మము అడుగంటినది ప్రజలు అజ్ఞానమనే అంధకారములో చిక్కుకుని యున్నారు ఓ మహర్షీ! శ్రీకృష్ణుని

అనంతరము ధర్మము యెచ్చట కేగినది? ఈ విషయము వివరముగా మాకు తెలియజెప్ప గోరెదము''

ఉగ్రశ్రవుడు, శౌనకుని ప్రశ్నలు శ్రద్ధగా విని, చిరునవ్వుతో యిట్లనెను ''శ్రీకృష్ణుని నిర్యాణానంతరము ధర్మము యెచ్చట ఆశ్రయము పొందినదో మీకు వివరించెదను ఈ కలియుగమున మానవుని మనస్సునందుండే అంధకారమును పోగొ ఆ సూర్యుడే భాగవత పురాణముగా వెలసినాడు ఈ భాగవత పురాణమును మహర్షి వేదవ్యాసుడు రచించినాడు భగవంతుడు యీ భూమిపై ధర్మము స్థాపించుటకు పెక్కు అవతారములు ధరించినాడు ఆ అవతార గాథలే భాగవతముగా రూపొందెను భగవంతుడు అనంతుడు, అగ్రాహ్యుడు. కార్య కారణముల కతీతుడు సామాన్య మానవులవలె సంసార బంధమునకు కట్టుబడక, జనన మరణములు లేనివాడు అతడు సర్వాతీతుడు భగవంతుని అఖండ వైభవమును సామాన్యులు గుర్తించలేరు మానవుని దృష్టి పరిమితము, బుద్ధి పరిమితము, ఇంద్రియ శక్తులు పరిమితము. తన పరిమిత శక్తులతో భగవంతుని వైభవమును మానవుడు తనకు గల గుణములు, బుద్ధి మేరకు మాత్రమే ఊహించ గలుగును మానవుల పరిమితత్వమును గుర్తించి, కరుణా స్వరూపుడైన భగవంతుడు యిదివరలో మానవులు చూచుటకనువుగా అనేక అవతారము లెత్తినాడు పెక్కుమారులు యీ భూమిపై అవతరించి పదే పదే మానవుడు మాధవుడుగా మారుటకు సహాయపడుతూ వచ్చెను ధర్మమునకు హాని సంభవించినపుడు యీ భూమిపై అవతరించి తిరిగి ధర్మమును పునరుద్ధరించెను

''పాప పంకిలమైన జీవితము గడిపే యీనాటి మానవులకు భగవంతుని ధ్యానించుట అసాధ్యమగుచున్నది అయితే మిక్కిలి పాపి కూడను భగవదవతార కథలను వినినచో తరింపగలడు భగవదవతార కథల సంకలనమే భాగవతము భక్తియే భగవంతుని చేరుటకు అతి సులభ మార్గము అన్ని అవతారములందు భక్తి ప్రధాన మార్గమని స్పష్టముగా తెలియ వచ్చినది భాగవతము ఒక జపమాల వంటిది ఒక్కొక్కపూస ఒక్కొక్క అవతార గాథను వివరిస్తున్నది దీని నాధారముగా చేసికొని భగవంతుని చేరవచ్చును వ్యాసులవారు మానవ శ్రేయస్సు ప్రధానముగా దృష్టి యందుంచుకుని యీ భాగవత పురాణమును సమకూర్చినారు అది యేవిధంగా వచ్చినదీ నేను మీకు వివరించెదను''

2 నారదాగమనము

సరస్వతీ నది మెల్లగా ప్రవహిస్తున్నది ఆ నది ఒడ్డున శ్రీ వ్యాస మహర్షి ఆశ్రమమున్నది. అది సాయం సమయం నదీ తీరపు ఇసుక తిన్నెలపై వ్యాసుడు కూర్చుని నదిలోని అలలను రెప్పవాల్చక చూచుచుండెను అతని కనులు విచారమును, ముఖము యేదో కీడును సూచిస్తున్నది అతని కనులలో యేదో అగాధమైన బాధ ప్రతిబింబిస్తున్నది అతడక్కడ అట్లే చాలసేపు కూర్చుని యుండెను

అంతవరకు అతని చుట్టూ ఆవరించియున్న నిశ్శబ్దము పటాపంచలయ్యెను మధుర వీణానాదము వ్యాసుని చెవులను సోకెను. వీణానాదముతోపాటు నారాయణుని కీర్తనము అతని చెవుల పడెను. వ్యాసుడు మధుర గానము వినిపిస్తున్న దిక్కుగాపై ఆశ్చర్యముగా చూచెను. నారద మహర్షి తనవైపుగా వచ్చుట గమనించెను. వ్యాసుడు సంభ్రమముతో లేచి నిల్చుని, నారద మహర్షిని సాదరముగా ఆహ్వానించి, ఉచితాసనముపై

కూర్చుండబెట్టెను బ్రహ్మ మానసపుత్రుడైన నారదుని పాదముం చెంత వ్యాసుడు కూర్చుండెను.

నారదుడు వ్యాసునివైపు చూచి చిరునవ్వు నవ్వి యిట్లు పలుకరించెను ''నీకు కుశలమే గదా! ఎట్టి అనారోగ్యము లేక నీవు క్షేమముగా ఉంటివ్నావు గదా! ప్రశాంత పరస్సువలె మండే నీ మనస్సుకు యెటువంటి అలజడులు కలుగట లేదు కదా! మహాభారత రచన పూర్తిచేసి మిక్కిలి సంతోషముగా నున్నావని భావించెదను. మహాభారత గ్రంధము నిజముగా ఒక విజ్ఞాన సర్వస్వము దీని మూలముగా ఒక గొప్ప ప్రయోజనము వెరవేరినది భావిపౌరులకు దీనివంన యెంతో మేలు చేకూరగలదు అదియుగాక నీవు బ్రహ్మ విద్యను సంపూర్ణముగా యెఱిగినవాడవు నీ కెట్టి విచారము ఉండుటకు తావులేదు'' నారదుడు పలికిన పలుకులు విని వ్యాసుడు నిశ్శబ్దముగా ఊరకొని యుండెను తిరిగి నారదుడు యిట్లు పలికెను. ''నీవు యేదో విచారముతో నున్నట్లు తోచుచున్నది సాధించవలసినదేదో సాధింపలేని వానివలె నీవు నా కగపడుచున్నావు. ఎంతో సాధించినప్పటికీ, యింకా యేదో కొరత యున్నట్లు నీవు బాధపడుచున్నావని తెలియుచున్నది నిన్ను బాధించుచున్న విషయమేమిటి? విచారముగా నుండుటకు కారణమేమి?'' అంతట వ్యాసుడు, ''మీరన్నది అక్షరాలా నిజము నాకు గల సందేహములను మీరు మాత్రమే తీర్చగలరు తమరు మిక్కిలి బుద్ధిశాలురు, మరియు బ్రహ్మ మానసపుత్రులు నిత్యము ఆ శ్రీమన్నారాయణుని కీర్తించు మీ బుద్ధికి అతీతమైనది ఏదియులేదు సూర్యునివలె ముల్లోకములను చూడగలరు. యోగశక్తిచేత, వాయువువలె, మానవులందు ప్రవేశించి వారి మనస్సులో యేమున్నదో తెలుసుకొనగలరు నేను విచారముగా మండుటకుగల కారణము మీకు తెలిసియే యుండును'', అని పలికెను

వ్యాసుడు మరల యిట్లనెను. ''చాలాకాలము క్రితము నేను ధ్యానములో నిమగ్నమైయున్నాను వా మనో నేత్రముతో భవిష్యత్తులో ప్రపంచపు తీరును పరికించాను. ధర్మము క్షీణించుటయు, మానవులు పతనము చెందుటయు చూచినాను కలి ప్రభావముచేత యీ భూమిపై పాపము విస్తరించుట చూచియున్నాను గత వైభవము, సాంప్రదాయము క్రమేపి దిగజారుట కాంచియున్నాను కలియుగములో జన్మించే మానవుల దుస్థితి ్యంత విచారము కలుగుచున్నది వారిని ఉద్ధరించుటకు తోడుపడవలెనని నిశ్చయించుకున్నాను. వేదములను పరిష్కరించి, నాలుగు భాగములుగ విభజించి వాటిని నా శిష్యులకు బోధించినాను పైల మహర్షి ఋగ్వేదమును, జైమిని సామవేదమును అభ్యసించిరి వైశంపాయనుడొక్కడు మాత్రమే యజుర్వేదమును సంపూర్ణముగా నేర్చి ప్రావీణ్యము గడించెను. అధర్వ వేదమును సుమంతుడు నేర్చెను రోమహర్షణునికి పరిహాడు పురాణములు, ఇతిహాసములును బోధించితిని నేను బోధించిన వేదములను నా శిష్యులు తిరిగి వాటిని విభజించి వారి శిష్యులకు బోధించగా వారు మరల వారి శిష్యులకు బోధింపదొడగిరి

''నేను యింతవరకు సాధించినది చాల తక్కువ వేదములను అధ్యయనము చేయలేనివారు, అధ్యయనము చేయుటకసర్థులైన వారు కూడ రక్షణ పొందవలెను కదా! అందుచేత వేదములు ఘోషించిన ధర్మమును మహాభారత కధయందు జొప్పించి రచించితిని ఈ విధముగా మానవాళిని ఉద్ధరింప బూనుకున్నాను

''అయినప్పటికీ, ఓ నారదా! ఇది నాకు సంతృప్తి నిచ్చుట లేదు నేను చేసినది సరియైనదగుచో నాకు మనశ్శాంతి కలుగవలెను కదా! కావి నాకు మనశ్శాంతి కలుగుట లేదు. నా కర్తవ్యమేదో సెలవియ్యండి ఏది చేసిన నాకు మనశ్శాంతి లభించగలదు? కృపతో చెప్పండి మనశ్శాంతి లేకుండుటచేత నాకు మిక్కిలి విచారము కలుగుచున్నది''

నారదుని మోము దరహాసముతో ప్రకాశించెను. చిరునవ్వు నవ్వి, నారదుడు ''నాకు తెలుసును నీవు సాధించినది అతి స్వల్పము'' అనెను

ఆశ్చర్యముతో వ్యాసుడు, ''అతి స్వల్పమా! నా శక్తి మేరకు ప్రయత్నించి చేయగల్గినది చేసినాను నేను చక్కగా ఆలోచించి మానవుల శ్రేయస్సుకు అవసరమైన ధర్మ మార్గమును వివరించినాను ఇంకను మిగిలినదే మిటో దయచేసి తెలియచెప్పు''డని ప్రార్థించెను.

''నీవు సాధించినది అతి స్వల్పము'' అని నారదుడు మరొకసారి స్పష్టముగా తెలిపి, మరల యిట్లు చెప్ప వారభించెను. ''నీవు సాధించవలసినది మరికొంత యున్నది. ఆ పిమ్మటనే నీకు శాంతి చేకూరకలదు మహాభారతము రచించి మానవాళికి యెంతో సేవచేసినావు. అందులో యెటువంటి సంశయము లేదు అయితే ఆ మహా కావ్యములో ఒక లోపమున్నది ''

గురువు చెప్పునది శిష్యుడు శ్రద్ధగా యెట్లు వినునో, అదే రీతిగా వ్యాసుడు నారదుని పలుకులను వినుచుండెను మహాభారతమందు లోపమా! అది యేమిటో తెలుసుకొనవలెనని వ్యాసుడు కుతూహలపడుచున్నాడు వ్యాసుడు యేమీ పలుకలేదు కాని అతని కనులు మాత్రము యీ విధముగా ప్రశ్నించుచున్నట్లు ఉండెను. ''కరుణించి వివరించండి. ఆ లోపమెట్టిదో దానిని యే విధముగా సరిదిద్దగలనో సెలవీయండి అది తెలుసుకొ మన్నది''

నారదుడు యీ విధముగా చెప్ప మొదలిడెను. ''ప్రపంచ శ్రేయస్సును కోరి, పాండవులు యే విధముగా ధర్మవర్తులై చరించినదీ, చివరకు ధర్మము జయించిన తీరును మహాభారత కథయందు వివరించినావు అంతేకాక యెచ్చట కృష్ణుడు ఉండునో అచ్చట ధర్మము విలసిల్లగలదని తెలిపినావు ఈ ముఖ్య విషయము ప్రజలు గ్రహించగలరు. మొదటి నుండి చివరవరకు మహాభారతములో మానవుని విధ్యుక్త ధర్మములు, విస్పష్టముగా వాటిని నిర్వర్తించ వలసిన విధము తెలియచరిచినావు భగవద్గీత, యితర ప్రవచనములు ధర్మ, కర్మముల ప్రాముఖ్యమును క్ష లేదు భగవంతుని చేరుటకు భక్తిమార్గము అతి సులభమైనదని నీకు తెలియనిది కాదు ఇతర మార్గములు అతిక్లిష్టమైనవి.

''నారాయణుని కీ లేకున్నప్పటికీ, లేక సున్నరముతో గానము చేయలేకున్నప్పటికీ, భగవదనుగ్రహము మానవులకు కలుగుననుటలో యెట్టి సంశయము లేదు కదా! అరణిని చిలుకగా మొదట పొగవచ్చి తర్వాత మంటపుట్టి ఆ మంటచే కట్టె దగ్ధమైన రీతిగా, నిరంతరము నారాయణ కీర్తన గానము చేయుట వలన మానవుని మనస్సులోని దుష్టబుద్ధులు వెలుపలికి వచ్చును సహజమైన సాత్త్విక స్వభావము అగ్నివలె ప్రజ్వలించి, కర్మ బంధము వశింపజేసి, విముక్తిని కలిగించును

''మహాభారతము నొక నాటకముగా చిత్రించినావు ప్రతి పాత్రయందు నీవు ప్రవేశించినావు ఆ పాత్రలను చిత్రించినపుడు, నీ సత్సంకల్పములు, దుష్టసంకల్పములు వాటియందు ప్రతిబింబింపజేసినావు సందర్భోచితముగా భగవంతుని కీర్తించినావు కాని భగవంతుని కీర్తించునపుడు, అనన్యమైన భక్తి భగవంతుని యెడల నీవు ప్రదర్శించలేదు ఈ లోపమును నీవు సరిదిద్దుకోవలెను నారాయణుని కీర్తించి గానము చేయుము ప్రపంచములోని మానవాళికి భగవంతుని విశ్వరూపమును విరాట్ రూపమును, అతని అవతార విశేషములను తెలియజెప్పుము దీనివలన నీకు నిస్సంశయముగా శాంతి చేకూరగలదని అభయమిస్తున్నాను అవతార

రహస్యములను ప్రజలకు తెలియజెప్పుము

''భగవంతుడు యెట్లు ద్వంద్వాతీతుడో, అనంతుడో, పరమపురుషుడో, సర్వ జీవులకు ప్రాణాధారముగా నున్నాడో ప్రజలకు వివరించుము ఏ రూప వామముంతో యీ భూమిపై జన్మించి మనందరివలె సంచరించుచున్నాడో, త్రిగుణములతో సామాన్య మానవులవలె వర్తించుచున్నాడో విశదముగా తెలియజెప్పుము ప్రతి అవతార వైభవమును కీర్తించుము శ్రీమన్నారాయణుని వైభవమును కీర్తించు పదములు తప్ప యితరమైన దేదియు నీ పెదవుల నుండి రాకూడదు దీనివి నీవు సాధించినచో శాంతి తప్పక చేకూరుము

''ఈ లోకమందలి ప్రజలకు నారాయణ కీర్తన ప్రాముఖ్యమును సుస్పష్టముగా వివరింపుము. మానవులు తమ విధులను నిర్వర్తించుటలో విఫలమైనప్పటికీ, వేదములు నిర్దేశించిన కర్మలను ఆచరింపకున్నప్పటికీ, అధర్మవర్తనులై సంచరించినప్పటికీ, వారి హృదయమందు భగవంతునిపై భక్తి ప్రేమలు కలిగియున్నచో, వారి పాపములన్నీ ప్రక్షాళితములై, భగవంతుని అనుగ్రహము పొందగలరు నీవు నారాయణుని అవతారమన్న విషయము జ్ఞప్తియందుంచుకొనవలెను. మానవోద్ధరణకై నీవు జన్మించినావు. అయినప్పటికీ, నీవు అందరివలె భావోద్రేకములకు వశుడవై మాయలో పడుచున్నావు. నీవెవరో గుర్తించుకొనవలెను నీ నిజ స్వభావమును మరిచి నిద్రలో నున్నావు. ఈ నిద్ర నుండి తేరుకుని నారాయణుని వివిధ అవతార విశేషములను ప్రతి ఒక్కరికి తెలియజెప్పుము. అంతేకాక భగవంతు డవతరించుటకు గల కారణములను విశద పరుపుము పదే పదే నారాయణుని కీర్తింపుము ఆ విధముగా చేసినచో నీ లక్ష్యమును, అనగా శాంతిని సాధించగలవు''

3 నారదుని పూర్వ జన్మ వృత్తాంతము

కొంతసేపు యిద్దరూ మౌనముగా కూర్చుని యుండిరి ప్రక్కనే ప్రవహిస్తున్న సరస్వతీ నది అలలు వెలయించే సంగీతపు ధ్వని తప్ప యింకే యితర శబ్దములు వినిపించుటలేదు మధ్య మధ్య నారదుడు వీణ తీగెలను మీటగా వచ్చు నాదము నిశ్శబ్దమును భంగపరచుచున్నది ఉన్నట్లుండి వ్యాసునివైపు తిరిగి నారదుడు చిరునవ్వుతో యిట్లనెను. ''నేను యే విధముగా శ్రీమన్నారాయణునిచే కర్మబంధ విముక్తుడనైతినో తెలుసుకొనుటకు నీవు కుతూహలముతో నున్నావని భావించెదను నా పూర్వ జన్మ వృత్తాంతము నీవు యెఱుగక పోవచ్చు''

వ్యాసుని ముఖమందు ఒక విధమైన ఆశ్చర్యము ప్రస్ఫుటముగా గోచరించెను ''ఏమిటి మీకు పూర్వ జన్మయా? మీరు బ్రహ్మ కుమారులు గదా! ఇంతకు ముందు మీకు ఒక జన్మ యెట్లు కలిగెను? నాలో కుతూహలము రగిలించినారు ఆ విషయమేదో పూర్తిగా యెఱిగింపుడు'' అని వ్యాస మహర్షి పలికెను.

''వెనకటి కల్పము గురించి నేను చెప్పుచున్నాను'' అని నారదుడు పలికెను అతని కనులలో వెనకటి జ్ఞాపకములు గోచరిస్తున్నవి ''ఒక శూద్ర వనిత ఋషుల ఆశ్రమములలో పనిచేయుచుండెడిది. నేను ఆమె యేకైక పుత్రుడను. ఒక పర్యాయము వర్ష కాలములో కొంతమంది ఋషులు సమూహంగా నా తల్లి పనిచేయుచున్న ఆశ్రమమునకు వచ్చిరి. అచ్చట నాలుగు మాసములుండుటకు వారు వచ్చిరి అప్పుడు

వాకు ఆయిదేండ్ల వయస్సు వచ్చిన అతిథుల అవసరములను కనుగొనుటకై వా తల్లి నమ్ను నియమించినది. రోజంతయు నేను వారికి అందరి బాలురవలె గాక నేను విద్యుక్తమైన బాలుడుగా నుండెడివాడను. నేను యెక్కువగా మాట్లాడక, ఆట పాటలపై మక్కువ లేక యుండెడివాడను అప్పుడప్పుడు నేను మాట్లాడే మాటలు కూడా స్పష్టముగా నుండెడివికావు అతిథులుగా వచ్చిన ఋషులు వన్నెంతో ముద్దుగా చూచెడివారు వారు నాపై జాలి చూపి యెల్లప్పుడూ వారితో నుండుటకు అనుమతించినారు నా స్థితిని చూచి విచారించి వారితోనే యుండుటకు యిష్టపడినారనుకొందును

''ఒక పర్యాయము వంటపాత్రలు కడిగి శుద్ధిచేయునపుడు, ఒక పాత్రలో వారు తినగా మిగిలిన అన్నము నేను భుజించినాను ఆ వెంటనే నా మనస్సు పరిశుద్ధమైనది వాలోని పాపమంతయు పటాపంచలైనది భగవంతుని ఏ మహత్తరశక్తి యున్నది

''ఆ భక్తులు కీర్తించి గానము చేయుటకే వినియోగించెడివారు వారు చెప్పిన కథలను విని నేను తన్మయత్వము చెందేవాడను ఆ విధముగా నారాయణుడంటే వెర్రి వ్యామోహము వన్నావరించెను నారాయణుని గొప్పతనము చాటే ఆ కీర్తనలు నమ్ను నారాయణుని గురించి ఆలోచించునట్లు చేసినవి ఇంకే యితర ఆలోచనలు కలిగేవి కావు రాత్రింబగళ్ళు నారాయణ చింత తప్ప మరియొకటి లేదు నేను మాయకతీతుడనని, యీ శరీరము నిత్యము కాదని త్వరలోనే గ్రహించగలిగాను నిత్యము హరి కీర్తనలను తెలుసుకోగలిగాను వాలోని రజస్తమో గుణములు పూర్తిగా తొలగిపోయినవి ఇంతలో చాతుర్మాస్యము పూర్తి కాగా, వచ్చిన ఋషులు తిరిగి వెళ్ళుటకు సన్నద్ధులైనారు

''నా కనుల వెంట కారే కన్నీటిని వారు చూచినారు నేనొక ఆదర్శ శిష్యుడనని తెలుసుకుని, వారు తమకు ఉన్నటువంటి అనంతమైన కరుణా వాత్సల్యములతో వాకు సత్యమును తెలుసుకొను రహస్యమును బోధించిరి సమస్త కర్మలను బ్రహ్మార్పణము గావించిన, ఆధ్యాత్మిక, ఆధిదైవిక, ఆధిభౌతికమనే తాపత్రయము నుండి ముక్తి బోధించిరి ఈ లోకములో ఫలము నాశించి చేయు కర్మలు మానవులను మాయాజాలములో చిక్కుకొనునట్లు చేయును ఇవే కర్మలను యెట్టి ఫలాపేక్ష లేక, చిత్తశుద్ధితో చేసినచో, తొందరలోనే యీ మాయను ఛేదించి బయటపడవచ్చును బ్రహ్మ జ్ఞానము నంది భక్తిమార్గము నవలంబించి నచో, సమస్త కర్మలను భగవదర్పణ భావముతో చేయుట సులభ సాధ్యమగును అప్పుడు ఆత్మ, ఉపాధుల నుండి విముక్తిపొంది అవంతాత్మలో లీనమగును ఈ విషయములను ఆ మహర్షులు నాకు బోధించిరి

''ఈ ప్రక్రియ చాలా సులభము ఏ పని చేయుచున్నను నారాయణుని చింతించుట వలన, వాని మనసు యెల్లప్పుడూ నారాయణుని యందే లగ్నమైయుండును కర్మ నాచరించుచున్నపుడు, 'ఓ ప్రభూ! నమస్కారము వాసుదేవ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, సంకర్షణ అను నామములతో నిన్నే భజించుచున్నాను' అని తలంచవలెను ఆ విధముగా కర్మలు నాచరించినచో కర్మ బంధముల నుండి విముక్తిపొంది మోక్ష మార్గమున పయనించుటకు వీలగును ఇటువంటి మహత్తర విషయములను వారు వాకు నేర్పినారు అనంత కరుణా సముద్రుడైన భగవంతుడు, నా మనస్సునందు భగవంతుడొక్కడే సత్యము, తదితరమైనది మాయ అను బీజము దృఢముగా నాటినాడు''

4 సత్యాన్వేషణ

''ఋషులు వెళ్ళిపోగా నేనొక్కడనే యున్నాను. నా తల్లి ఆశ్రమములో పనిచేయుచున్నదని యింతకు ముందు చెప్పినాను ఆమె పనికత్తె అపాయకురాలు. ఆమె యేకైక పుత్రుడనగుటచే ఆమెకు నాపై యెంతో మక్కువ అట్టి తెలివి తక్కువో నేనెఱుగుదును కాని ఆమెను విడిచి వెళ్ళుటకు నాకు సాధ్యము కాలేదు ఆమె పనిచేయుచున్న ఆశ్రమములోనే ఉంటూ భగవంతుని అనుగ్రహమునకై వేచి యున్నాను ఈ యావత్ప్రపంచము భగవంతుని అధీనములో నున్నది ఆయన అవలంబించు మార్గములు మన అవగాహన కతీతములు నిత్యము జరిగే సంఘటనలను చూచుచున్నప్పటికీ, వాటికి యింకేదో కారణముందని ఊహించుకుని యదార్థమును విస్మరిస్తున్నాము

''మానవుని చేతలు తోలు బొమ్మలాట వంటివి తమ తమ యిచ్ఛాపూర్వకంగా చేయుచున్నట్లు కనబడును. కాని అది సరికాదు తోలు బొమ్మలను ఆడించువాడు దారములను లాగి ఆ బొమ్మలను యే విధముగా ఆడించుచున్నాడో, అదే విధముగా మానవులను అతి నైపుణ్యంతో ఆడించేవాడు వేరొకడున్నాడు. అయితే అతడు అగోచరుడు

''ఒకనాడు నా తల్లి ఆశ్రమములోని గోవు పాలు పిదుకుటకై పశువులశాలకు వెళ్ళుచుండెను అది సంధ్యాసమయము ఉన్న కొద్దిపాటి వెలుగు తొందరగా అంతరించుచున్నది ఇంతలో పశువులశాలకు వెళ్ళే మార్గములో మున్న పాము నా తల్లిని కరచినది ఆ వెంటనే నా తల్లి మరణించెను ఈ సంఘటనకు నేను యెక్కువగా విచారించలేదు ఇది భగవంతుని యేర్పాటు అని నాకు తెలుసును ఇంతవరకు నా తల్లి ఒక బంధముగా నుండెను ఈనాడు ఆ బంధ విముక్తికలిగినది నేను ఆశ్రమము విడిచి ఉత్తర అనేక ప్రదేశములు, అరణ్యములు దాటి ప్రయాణము చేసినాను కసించిన పువ్వులతోనున్న చెట్లను, అడవి యేనుగులు విరిచివేసిన వృక్షములను అరణ్యములలో చూచినాను బంగారు వెండి మెరుగులతో ప్రకాశించే పర్వత పంక్తులను చూడగలిగినాను తేనెటీగలు ఝుమ్మని శబ్దము చేసే అనేక సరస్సులను తిలకించినాను అనేక భయంకరమైన అరణ్యములుగుండా ప్రయాణించినాను క్రూర మృగముల అరుపులు, నక్కల కూతలు, రాత్రి గుడ్లగూబలు చేసే హూంకార ధ్వనులు నా చెవులను సోకినవి

''పోయి, పోయి, అలసిపోయి, కాళ్ళు వాపులు ప్రారంభమైనవి గొంతు యెండిపోయినది ఆకలి వేయుచున్నది నదీ తీరమునకు వెళ్ళి, ముఖము, శరీరము శుభ్రపరుచుకుని, ఆ నదిలో ప్రవహించే తియ్యని నీటిని కడుపు నిండుగా త్రాగినాను ఆ తర్వాత అచ్చట మున్న ఒక మహావృక్షపు నీడలో కూర్చుంటిని. ఋషుల వద్ద నేర్చుకున్న విధంగా పద్మాసనము వేసి కూర్చుని, భగవంతునిపై నా మనసును లగ్నము చేసితిని. ఆ రీతిగా నేను ధ్యానమందు నిమగ్నుడనైతిని.

''నా మనో నేత్రము ద్వారా నారాయణుని స్వరూపమును క్రమముగా చూడగలిగినాను నారాయణ దర్శనముతో నా శరీరము సంతోషముతో పులకరించెను కనుల నుండి ఆనందాశ్రువులు ఏకధారగా కాలువారినవి నా సర్వస్వము ఆనందములో మునిగెను. ఒక క్షణకాలము తర్వాత యీ ఆనందానుభూతి నారాయణుని స్వరూపముతోబాటు అదృశ్యమయ్యెను తిరిగి నేను బాహ్య స్మృతిలోపడి ధ్యానము నుండి

తేరుకున్నాను తిరిగి ధ్యానములో నిమగ్నమగుటకు ప్రయత్నించినాను కాని మనస్సును లగ్నము చేయలేకపో తిని. నారాయణుని రూపము తిరిగి నా మనస్సునందు కనరాలేదు మతిచెడిన వానివలె నుంటిని

''ఇంతలో ఆకస్మాత్తుగా నాతో యెవరో మాట్లాడుచున్నట్లనిపించినది అతడు నన్ను పిలుచుచున్నాడు అతని కంఠస్వరము అతి ఆప్యాయంగా, మధురంగా, ప్రేమపూర్వకముగా నున్నది అతని కంఠము నాకిట్లు వినిపించెను 'ఓ బాలుడా! ఈ జన్మలో తిరిగి నీవు నన్ను చూడలేవు కామముతో నిండిన నీ యీ రూపమున్నంతవరకు నీవు నన్ను చేరలేవు కాని తుదకు నీవు నన్ను చేరగలవని అభయమిచ్చుచున్నాను. అందుకు విదర్శనముగా నా దర్శనము నీవు క్షణకాలము అనుభవించగలవు ఒకసారి నన్ను చూచిన తర్వాత, యెవ్వరును యితరమైనదేదియు చూచుటగాని, వాంఛించుట గాని జరుగదు ఇంత చిన్న వయసులోనే ఋషుల సాంగత్యము చేత, కేవలము నన్ను భక్తితో ప్రేమించుట నేర్చినావు నాపై ప్రేమయున్నచో నీ మనస్సునందు యింకెట్టి రాగములకు తావుండదు ఈ శరీరము వదలి నా చెంతకు రమ్ము ఎల్లప్పుడూ నా చెంతనే యుండెదవు నీకు నాయందు గల ప్రేమ ప్రళయము సంభవించినప్పటికీ చెక్కుచెదరక స్థిరముగా నుండగలదు నీవు నాకు అత్యంత ప్రీతిపాత్రుడవు' అటు తర్వాత ఆ దివ్యవాణి వినిపించలేదు

''అప్పటి నుండి నారాయణుని కీర్తించుచు, గానము చేయుచూ ఒక ప్రదేశము నుండి మరొక ప్రదేశమునకు వెళ్ళుచు కాలము వెళ్ళబుచ్చుచుంటిని ఎటువంటి కోరికలు లేక సంతృప్తితో జీవించుచుంటిని నన్ను ఖైదీగా బంధించి యున్న యీ శరీరమును విసర్జించుటకు తగిన సమయము కొరకు వేచియుంటిని

''రోజులు, వెలలు, సంవత్సరములు గడచినవి. ఇంతలో మృత్యువు సమీపించినది అది ఒక మెరుపువలె వెలుగు తోరణముగా నున్నది పంచభూతములతో కూడిన యీ శరీరము భూమిపై వ్రాలినది సముద్రమందు శ్రీమన్నారాయణుడు పవ్వళించిన దిక్కుగా నేను ప్రయాణించినాను నిమ్మట బ్రహ్మ శ్వాసతో బాటు నేను అతని యందు ప్రవేశించినాను. నాలుగు యుగములు గడచినవి. బ్రహ్మ తిరిగి సృష్టి ప్రారంభించెను నేను మరీచి మున్నగు వారితో బ్రహ్మకు పుత్రుడుగా జన్మించితివి నారాయణా నుగ్రహముచేత భగవంతుని విభూతులను కీర్తించుచు అన్ని లోకములు సంచరించుచున్నాను. దేవతలు మహతి యనే యీ వీణను నాకు ప్రసాదించినారు. ఈ వీణను మీటి గానము చేయుచు భగవత్ప్రేమను ప్రపంచమంతటా ప్రచారము గావించుచు న్నాను

''నారాయణ కీర్తన గానము చేయునపుడు అతని రూపము కనుల యెదుట ప్రత్యక్షమగును పిలిచిన వెంటనే ప్రత్యక్షమగుచున్నాడను భావము కలుగుచున్నది అతని రూపమును యెల్లప్పుడూ చూచుచు యెంతో హాయి నమభవించుచున్నాను.

''ఇంతకు పూర్వము చెప్పిన విషయములు తిరిగి ప్రస్తావించుచున్నాను మహాభారతములో కర్మయోగ మును బోధించినావు ఉపనిషత్తుల ద్వారా జ్ఞాన యోగమును, వేదముల ద్వారా కర్మకాండను బోధించినావు. కాని యివేవియు మానవునకు కావలసిన శాంతిని అంత సులభముగా అందివ్వలేవు. కేవలం భక్తి యోగము మాత్రమే సులభంగా శాంతినివ్వగలదు ఓ మిత్రమా! దాహ విన్నపంతో నిండిన యీ భవసముద్రము నుండి మానవాళినిరక్షించి ఒడ్డున జేర్చుటకు అనువైన భక్తికావ్యమును పడవనొక దానిని నీవు సమకూర్చవలెను''

అనంతరము నారదుడు నిష్క్రమించెను చాలాసేపటి వరకు నారదుని వీణానాదము వ్యాసునికి వినిపించుచునే యున్నది నారదుని పలుకులను మనసము గావించుకొనుచు చాలాసేపు వ్యాసుడు అట్లే కూర్చుని యుండెను

వ్యాసుడు కనులు మూసుకుని సమాధిలోనికి వెళ్ళెను. మనో నేత్రము ద్వారా భూత కాలములోని అనేక గొప్ప సంఘటనలను కాంచెను నారాయణుడు అనంతునిపై నివ్వళించిన దృశ్యము చూచెను. సృష్టి ఆరంభము — విరాట్‌పురుషుని నాభి నుండి పద్మము ఆవిర్భవించి దాని నుండి బ్రహ్మ పుట్టుక — తిలకించెను మరియు లోకములు జనించుట, నారాయణుని విభూతులు, అనేక కల్పములలో జరిగిన సంఘటనలు చూచెను

తర్వాత వ్యాసుడు మహాభాగవత పురాణమును రచించెను దీనిని తన — బోధించగా, శుకుడు మానవ ప్రపంచమందు ప్రచారము గావించెను

5 ముగింపు - ప్రారంభము

కురుక్షేత్ర సంగ్రామమున ఆది ఆఖరిరోజు సూర్యుడు అస్తమించి చాల సేపయినది కురుసార్వభౌముడు దుర్యోధనుడు శమంతపంచకము వద్ద పడియున్నాడు అతని తొడను భీముడు విరుగగొట్టినాడు మరణించబోవుచున్న సమయములో ఆచార్య పుత్రుడు అశ్వత్థామ దుర్యోధనుని వద్దకు వచ్చెను కురుసార్వభౌమునకు జరిగిన అన్యాయమునకు అశ్వత్థామ ఆగ్రహము కట్టలు తెంచుకున్నది దుర్యోధనుని హతమార్చినందుకు ప్రతిచర్యగా పాండవుల నందరనూ రూపుమాపెదనని అశ్వత్థామ ప్రతిజ్ఞ పూనెను

కౌరవ సైన్యము సంపూర్ణముగా నాశనమైనది. మరణించుచున్న దుర్యోధనుడు కాక మరి ముగ్గురు — కృపాచార్యుడు, కృతవర్మ (హార్దికుని కుమారుడు), అశ్వత్థామ — మిగిలినారు ఆ రాత్రి అందరూ నిద్రించుచున్న సమయములో పాండవులున్న శిబిరములనైపు అశ్వత్థామ తొందరగా వెళ్లెను అచ్చట పాండవులు కావరాలేదు పాండవుల పుత్రులు నిద్రపోవుచున్నారు దృష్టద్యుమ్నుడు అతని సోదరులు కూడా ఆ శిబిరములలో ఉన్నారు క్రోధముతోనున్న అశ్వత్థామ ద్రౌపది అయిదుగురు పుత్రులను, ఆమె సోదరులను సంహరించెను తర్వాత శిబిరములకు నిప్పు అంటించి తిరిగి వెళ్ళిపోయెను. ఈ విషయము కురుసార్వభౌమునకు తెలియజేయగా, తన మిత్రుడు చేసిన అత్యాచారమునకు ఖిన్నుడయ్యెను.

మరునాడుదయము యీ వార్త పాండవులకు తెలిసెను ద్రౌపది యీ ఘోరవార్తను తట్టుకొనలేకపోయెను ఒక్కరాత్రిలో ఆమె కుమారులు, సోదరులు హతులైనారు. వారి మృతదేహములను చూచినది. బాధతో ఆమె గొంతు గద్గమై కఠోరమైనది ఆమె కన్నీళ్ళను చూచి, అర్జునుడామెనిట్లు సముదాయించెను "ఓ దేవీ! నీవు విచారింపకుము. పాండవ పుత్రులను చంపినందుకు ప్రతిచర్య గావించెదను వీరిని చంపిన పాపాత్ముని వధించి అతని శిరస్సును నీ పాదముల చెంత ఉంచెదను నా గాండీవము నుండి వెలువడే బాణముల నుండి అతడు తప్పించుకొనలేడు అతడిని పట్టుకుని హతమార్చెదను"

అర్జునుడు తొందరగా వెళ్ళి తన రథము నధిరోహించెను. ఎప్పటివలె శ్రీకృష్ణుడు రథసారథిగా నుండెను. అర్జునుని కంటబడకుండా తప్పించుకొనుటకై అశ్వత్థామ అతి తొందరగా పారిపోవుట కృష్ణార్జునులు చూచినారు. క్రోధముతో నిండిన అర్జునుని కనురెప్పలను గాంచి, ఆచార్య పుత్రుడైన అశ్వత్థామ తన శక్తిమేరకు పారిపోవుచుండెను. అయితే అర్జునుని తీవ్ర ప్రతీకారకాంక్ష ముందు అశ్వత్థామ విస్సపోయుడయ్యెను. అతని గుర్రములు తొందరగా పరుగెత్తలేక పోవుటచేత అచ్చట నుండి తప్పించుకొన వీలుకాకపోయెను.

ఇక చేయునదిలేక బ్రహ్మశీర్షాస్త్రమును ప్రయోగించి తన ప్రాణమును కాపాడుకొనవలెనని అశ్వత్థామ యోచించెను. అతడు కొంచెము జంకు చేకొని ''ఈ ప్రపంచము అపాండవమగుగాక'' అని పలికి అస్త్రమును అర్జునునిపై ప్రయోగించెను.

అస్త్రతాపమునకు ఆకాశము యెర్రగా ప్రకాశించెను. అర్జునుడు తన్ను భయమావహించగా శ్రీకృష్ణునితో యిట్లనెను. ''కృష్ణా! కృష్ణా! ఏమి జరుగుచున్నది? నా శరీరము విపరీతముగా మండుచున్నది? నన్ను భయంకరమైన అగ్ని వెంబడించుచున్నట్లున్నది. అది యేమిటో నాకు తెలియకున్నది. ఈ భయంకరాగ్ని నుండి యెట్లు తప్పించుకొనవలెనో కూడా తెలియకున్నది. నేనేమి చెయ్యవలెనో తొందరగా చెప్పుము''.

విచార ముఖముతో కృష్ణుడిట్లు పలికెను. ''అర్జునా! వీ గురుపుత్రుడు వీపై బ్రహ్మశీర్షాస్త్రమును ప్రయోగించివాడు. భయపడకు. ఈ అస్త్రము యెంతటి దారుణమైనదో ద్రోణుడు నీకు బోధించియుండును. తన పుత్రుడైన అశ్వత్థామకు కూడా బోధించి యున్నాడని నాకృఢ నమ్మకము. అయితే, దీని పర్యవసానము యెంత దారుణముగా ఉండగందో అశ్వత్థామ యోచించినట్లు కానరాదు. బహుశః యీ ప్రపంచమును సర్వనాశనము గావించవలెనని కోరుకుండవచ్చును. అర్జునా! అదే అస్త్రమును నీవు కూడ ప్రయోగించు. వీపై రానున్న దారుణాస్త్రమును ఛేదించుటకు యిది ఒక్కటే మార్గము''. అర్జునుడు అస్త్రాధిదేవతను స్మరించి అస్త్రమును ప్రయోగించెను. రెండు అస్త్రములు పరస్పరము అభిముఖముగా ప్రయోగించుట చూచినవారికి యీప్రపంచము త్వరలోనే అంతము కానున్నట్లు గోచరించెను. ఊర్ధ్వలోకముల నుండి ఋషులు దిగివచ్చి, ''మీరిద్దరూ మీమీ అస్త్రములను తొందరగా ఉపసంహరించుకొనండి, లేకున్నచో యీ ప్రపంచ వినాశము తప్పదు. ఈ రెండు అస్త్రములు ఒకదానినొకటి తాకరాదు. వెంటనే యీ ప్రళయము నివారించండి'' అని పలికిరి.

వారి హితబోధ శిరసావహించి అర్జునుడు వెంటనే తన అస్త్రమును ఉపసంహరించెను. అశ్వత్థామ ఉపసంహరించ లేకుండెను. తన తండ్రి వద్ద అస్త్రప్రయోగము నేర్చినపుడు, దాని విధ్వంసకశక్తి యెంత తీవ్రమైనదో తన తండ్రి తెలియజెప్పినప్పటికీ, దానిని ఉపసంహరణ చేయక అర్జునునిపై ప్రయోగించెను. తాను చేసిన పాపకర్మలు తన బ్రహ్మ తేజస్సును హరింపజేసినవి. దాని మూలముగా అతడు ప్రయోగించిన అస్త్రము ముందు శక్తిహీనుడయ్యెను. తనను పట్టబెట్టుకొనబోయే ముందు, దానిని పుట్టబోయే పాండవశిశువులపైకు మళ్లించి ముస్మందు యీ ప్రపంచములో పాండవవంశము లేకుండ చేయుటకు నిశ్చయించెను.

అస్త్రము ఉపసంహరించిన తర్వాత అర్జునుడు అశ్వత్థామ వద్దకు వడివడిగా వెళ్ళెను. అశ్వత్థామను ఒక త్రాడుతో కట్టివేసి బలి పశువును ఈడ్చినట్లుగా అతడిని ఈడ్చుకొని వచ్చెను. శ్రీకృష్ణుని నేత్రములు యెర్రనై అగ్నిని కురిపిస్తున్నట్లుండెను. ''అర్జునా! నిద్రలో నున్న పాండవపుత్రులను చంపినది యితడే. నీవు యితడిని క్షమించరాదు. ఎట్టి సంకోచము లేక యితడిని మృత్యు వధింపుము. యుద్ధములో పాటించవలసిన ధర్మ

మాత్రమును నీకు నేను జ్ఞప్తి చేయవలసిన పనిలేదు ఈ మాత్రములు బాగా యెఱింగిన వాడు శత్రువు త్రాగి మత్తులోనున్నపుడుగాని, తనను తాను రక్షించుకొనుటలో అజాగ్రత్తగా నున్నపుడుగాని, నిద్రపోవుచున్న పుడుగాని, పారముంపైబడి క్షమాపణ కోరునపుడుగాని, తిరిగి పోరు సలుపుటకు వెనకాడునపుడుగాని, ఓడిపోయి భయపడునపుడుగాని, వధింపడు కాని యీ పాపాత్ముడు తనను తాను రక్షించుకొనుటకై అనేకమందిని నిర్దాక్షిణ్యముగా హతమార్చినాడు. ఇట్టివానికి మరణమే శిక్ష అర్జునా! నీవు యిచ్చిన మాట యింత తొందరగా మరచినావా? నీవు ద్రౌపదితో 'నీపుత్రులను చంపినవాని శిరస్సును నీపాదముం చెంత పడవేయుదు' నని పలికిన మాటలు నేను విన్నాను. నీవు ప్రతిజ్ఞ పట్టినావు ఇంక అలస్యమెందుకు? అశ్వత్థామను వధించు'' అని కృష్ణుడు పలికెను. కాని అర్జునుడు వధింపకుండెను అంతటి ఉద్రేకములో కూడ, అశ్వత్థామ తన గురుపుత్రుడనియు, సహోధ్యాయియనియు గుర్తుకు వచ్చెను. గురుపుత్రుని చంపుటకు అర్జునుని మనస్సు ఒప్పకుండెను అశ్వత్థామను సోదరునిగా యెంచెను అశ్వత్థామను తీసుకుని ద్రౌపదివద్దకు తక్కినపాండవుల వద్దకు వెళ్ళెను. ''దేవీ! ఈ పాపి నీ యెదురుగా ఉన్నాడు తల యెత్తి నిన్ను చూచు ధైర్యము లేక కనులు దించుకుని యున్నాడు. ఇతనిని యేమి చేయమందువో చెప్పుము ఆ విధముగా చేసెదను'' అని అర్జునుడు ద్రౌపదితో పలికెను

పుత్రశోకము ఆమె మనస్సునుండి చెదరలేదు. అశ్వత్థామ వారిని హతమార్చినాడన్న విషయము కూడ ఆమె మరువలేదు కాని ఆమె కోపము అణగారినది అశ్వత్థామను చూచి జాలిపడి అర్జునునితో యిట్లనెను ''అర్జునా! ఇతనికి కట్టినకట్టను వెంటనే విప్పివేయుము నీ గురుపుత్రుడు యీ విధముగా బంధాలపాలై యుండుట నేను చూచి సహించలేకున్నాను ద్రోణాచార్యులవారు నీకు అస్త్రవిద్యను నేర్పిన గురువు. గురుపుత్రుడు నీకు సోదరుని వంటివాడు. ఆ మహాసాధ్వి కృపి తన యేకైక పుత్రుడు ప్రతికీయున్నందువల్ల తన భర్తతో సహగమనము చేయలేదు ఇతనిని నువ్వు చంపినచో, ఆమె తన యేకైక పుత్రుని పోగొట్టుకున్న బాధకు గురియగును ఆమె ఆ విధముగా బాధపడుట నా అభీష్టముకాదు అతని యిష్టము వచ్చిన చోటికి పోనిమ్ము అతనిని విడిచివేయుము''

యుధిష్ఠిరుడు, అర్జునుడు, నకులసహదేవులు ద్రౌపది నిర్ణయమునకు హర్షము వెలిబుచ్చినారు భీముడు మాత్రము కోపముతో మండిపడుచుండెను అశ్వత్థామను విడిచి పెట్టక హతమార్చవలెనని భీముని అభిప్రాయము. కృష్ణుడు చిరునవ్వు నవ్వి అర్జునునితో యిట్లనెను. ''అర్జునా! ఇప్పుడు నీవు సందిగ్ధములో పడినావు, అశ్వత్థామను వధింపకున్నట్లయితే భీముని ఆగ్రహమునకు గురికాక తప్పదు వధించినట్లయితే ద్రౌపది, యితర పాండవుల అసంతృప్తికి కారకుడవవుతావు. ఈ పరిస్థితులలో యేది ఉచితమని నీవు తలంచితే ఆ విధముగా చేయుము. అందరినీ సంతృప్తి పరచుటకు నీ ప్రయత్నము నీవు చేయుము''

అర్జునుడు ఒకసారి అందరివైపు తేరిపార చూచెను కృష్ణుడు చేతులు కట్టుకుని నిలబడియున్నాడు అతని ముఖములో యెట్టి భావము స్పష్టముగా కానవచ్చుటలేదు. యుధిష్ఠిరుడు, ున్నారు. వారి ముఖములందు ఒక విధమైన అప్రసన్నత కన్పడుచున్నది భీముడు అశ్వత్థామవైపు క్రోధముతో వీక్షించుచున్నాడు కొద్ది క్షణముల తర్వాత అర్జునుడు శ్రీకృష్ణుడు చెప్పినది అర్థమయినట్లు భావించి, తన ఒర నుండి కత్తిని తీసి అశ్వత్థామ శిరస్సునై నున్న మణిని ఛేదించెను

తన శరీరములో భాగముగా నున్న మణిపోయినది శిశుహత్యా పాపము సర్వ బ్రహ్మతేజస్సు అంతరించినది

ఈ రెండింటివి పోగొట్టుకున్న అశ్వత్థామ వారి మధ్య నిలిచియుండగా, అర్జునుడు అతనికి కట్టిన కట్లను విప్పి ''ఇక నీవు పొమ్ము'' అని పలికెను

బ్రాహ్మణుని ధన వెంట్రుకలు తీసివేయుట, అతని సంపదము తీసుకొని, వెళ్ళిపొమ్మని ఆజ్ఞాపించుట — యివి బ్రహ్మ హత్యకు సమానము. అర్జునుడు సరిగా యిదే నెరవేర్చినాడు అర్జునుని చేతిలో జరిగిన యీ పరాభవము, అశ్వత్థామ మరణమునకన్న మిక్కిలి బాధ కలిగించినది

చూపులు దించుకుని మెల్లగా అడుగులు వేయుచూ పాండవుల సమక్షము నుండి వెడలిపోయెను.

6 ఉత్తరాయణము

యుధిష్ఠిరునకు మనశ్శాంతి లేకుండెను శత్రువులందరను జయించి తిరిగి దుర్యోధనుని నుండి రాజ్యమును వేబట్టెను. కాని అతనిలో రాజ్యపాలనా కాంక్షలేదు చాల నిరుత్సాహముతో నుండెను. కౌరవపాండవ యుద్ధ కారణముగా తన సోదరులు, ఎంతోమంది గొప్ప గొప్పరాజులు మరణించవలసి వచ్చినదను ఆలోచన చాలా దుర్భరముగా ఉండెను అనలు యుద్ధమే జరగకుండా ఉండవలసినదని తలపోసెను ''కేవలం నాకు గల పదవీకాంక్ష, రాజ్యలోభము యీ యుద్ధానికి కారణ''మని యుధిష్ఠిరుడు పదేపదే తలపోసెను. అతనిని [illegible] ప్రయత్నించెను. ఎన్నో పదోపదులు చేసెను. యుధిష్ఠిరునిలో హార్దికుండుట జూచి కృష్ణుడిట్లనెను ''విధిని యెవ్వరుమా తప్పించలేరు జరిగినదంతయు విధి కృతము దీనికి నీ బాధ్యత యెంతమాత్రము లేదు వారి అధర్మ కృత్యముం చేతనే ధృతరాష్ట్రుని పుత్రులందరూ మరణించినారు. వారు నీ యెడం చేసిన ఘోరకృత్యములను జ్ఞప్తికి తెచ్చుకొమము ఎందుసభలో జుట్టుపట్టుకుని ద్రౌపదిని యీడ్చుకొని వచ్చిన సంగతి మరచిపోతివా? అది గుర్తుకువచ్చినపుడు నీ శరీరంలోని రక్తము ఉరకలు వేయుటలేదా? ఆ ఒక్కపాపమునకే వారందరూ మరణించవలసి వచ్చెను ఓ రాజా! విచారింపకుము. నిన్నెవరుమా నిందించలేరు. వారి దుర్గుణములే వారిని నాశనము గావించినవి ఈ శోకమును విడిచిపెట్టి నీ అన్నదమ్ములకు ద్రౌపదికి ఆనందమును కల్గింపుము. మీరైదుగురు కలిసి తరతరాలుగా సంక్రమించిన రాజ్యమును పరిపాలింపగా నేను చూడదలంచితిని. ఇదియే - నిమ్ము యీ సింహాసనముపై కూర్చుండబెట్టుట - నా జీవితమున ప్రధాన లక్ష్యము. ఇది నేను సాధించినాను నీ సంతోషమే నీవు నాకివ్వగల్గిన ప్రతిఫలము''.

వ్యాసుడు వారుడు కూడ కృష్ణుని పలుకులను సమర్థించుచు పలికిరి కాని యెట్టి ప్రయోజనము లేకపోయినది రాధేయుని మరణము యుధిష్ఠిరుని యెక్కువగా బాధించెను రాత్రింబవళ్ళు యిదే తలపోయుచూ విచారించసాగెను. యుధిష్ఠిరుడు విచారముగా మండుటచేత విచారముగా నుండెను.

ఒకరోజున అందరి సమక్షములో నుండగా కృష్ణుడు అకస్మాత్తుగా దీర్ఘాలోచనలో పడెను అది గమనించి యుధిష్ఠిరుడు దానికి కారణమేమని కృష్ణునడిగెను అంతట కృష్ణుడు యిట్లు చెప్పెను. ''అంపశయ్యపై నున్న భీష్ముడు నన్ను తలచుకొని తన పక్కనే యుండవలసినదని కోరుచున్నాడు యుధిష్ఠిరా! అతి త్వరలోనే

భీష్ముడు మరణించనున్నాడు. అతనితోబాటు, యిన్ని యేండ్లుగా అతడు సంపాదించిన జ్ఞానము కూడ వెళ్ళిపోవును సీవు వెళ్ళి రాజ్యము యేవిధముగా పాలించవలెనో, అంతకన్న క్లిష్టమైనది నీ మిగిలిన జీవితము సార్థకము గావించుటకు యేమి చేయవలసి యున్నదో, భీష్ముడివి అడిగి తెలుసుకొనుము. ఉత్తరాయణము త్వరలోనే ప్రవేశించనున్నది కాబట్టి నీవు త్వరగా వెళ్ళవలెను''

మరునాటి ఉదయ వేళలో అందరూ కలిసి కురుక్షేత్రమున అంపశయ్యపై పరుండి మరణమువ కెదురు చూచుచున్న భీష్ముని వద్దకు వెళ్ళిరి భీష్ముడు కూలిపోయిన వేలుపువలె నుండెను యుధిష్ఠిరాదులు నమస్కారము చేసి భీష్ముని పక్కనే నిలుచుండిరి యుధిష్ఠిరుని కంటి నుండి కన్నీళ్లు కారుచుండెను భీష్మపితామహునికి దగ్గరగా జరిగి యుధిష్ఠిరుడిట్లనెను ''నీ మరణమునకు, నీ మనుమలందరి మరణమునకు కారణభూతుడను నేనే మిక్కిలి పాపాత్ముడను నాకు యెటువంటి నరకము ప్రాప్తించునోగదా!'' వృద్ధుడైన భీష్ముడు ఒడిలిపోయిన తన చేతులను యుధిష్ఠిరుని తలపై ఉంచి సముదాయించెను. విచారిస్తున్న యుధిష్ఠిరు నకు యుద్ధము అనివార్యమైనదని వచ్చజెప్పి, మరియు యిట్లనెను ''కుమారా! నన్ను చంపి నావన్న భావము రావీయకు ఈ జీవితబంధము నుండి నాకు విముక్తిని కలిగించినావు కురుసింహాసనాన్ని స్థిరముగా ప్రతిష్ఠింపజేసిన పిమ్మటనే నేను మరణించెదనని నాతల్లి సత్యవతికి చాలకాలముక్రిందట మాట యిచ్చితివి నా తల్లికిచ్చిన మాటను నేను నిలుపుకోగల్గినందుకు నీకు నా ధన్యవాదములు అంతేకాక నేను నీకు కృతజ్ఞుడను నేను యీ జీవితములో యెంతగా అలసిపోయినానో యెరుగుదువా! నువ్వు దుఃఖించవలసిన పనిలేదు ఇది నీకు తగదు నీవు మహారాజువు. మహారాజుకు స్వీయ భావన లేవియూ ఉండతగదు మహారాజుకు ప్రజల సమస్యలు, వారి శ్రేయస్సు తప్ప యింకెట్టి ఆలోచనలు ఉండరాదు.''

ఇంతలో శ్రీకృష్ణుడు ''ఓ కురుపితామహా! యుధిష్ఠిరుని యెంతగానో ఓదార్చుటకు ప్రయత్నించి విఫలుడనయాను నారద వ్యాసులు కూడ విచారము తగదని యెంతగానో నచ్చచెప్పుటకు ప్రయత్నించి విఫలులైరి యుధిష్ఠిరుని ఓదార్చి విచారము తగదని మీరు నచ్చచెప్పి, మేము చేయలేని కార్యమును నెరవేర్చి సఫలత్వ మొందగలరని ఆశిస్తున్నాను'' అని పలికెను

భీష్ముని కనులు చెమర్చెను ''కుమారులారా! మీ యందరి విషాదము చూడగా నాకు విచారము కల్గుచున్నది. మీరు పుట్టిన దగ్గర నుండి యెన్నియో బాధలకు గురి అయినారు పాండు మహారాజు చనిపోయిన తర్వాత, మీ తల్లి కుంతీదేవి యెన్నో బాధలు పడి మిమ్మల్ని పెంచి పెద్దవారిని జేసినది. ఆకాశములో మబ్బులు గాలిచేత చెల్లాచెదరయినట్లు, విధి చేతిలో మీరు ఆటబొమ్మలయ్యారు కాకపోతే, సాక్షాత్తు ధర్మమూర్తి పుత్రుడవైన నీవు, మిక్కిలి బలసంపన్నులైన తమ్ముల సహాయముండగా, యింతకాలము రాజ్యమును పరిపాలింపలేకుండుటకు కారణమేమి? విధి వ్రాత యెవ్వరు యెఱుగలేరు. మనకెవ్వరికీ తెలియదు కాని తెలిసినవాడు ఒకే ఒకడున్నాడు. అతడే కృష్ణుడు. అతడు సర్వజ్ఞుడు ఇంతకు పూర్వమే అతనికన్నియు తెలియును. వసుదేవుని కుమారుడు, యాదవ వంశమందు జన్మించినవాడు, మీకు మేనబావ, మిత్రుడు, హితుడు, రాయబారి, రథసారథి అయిన యీ కృష్ణుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే చాల కొద్దిమంది మాత్రమే శ్రీకృష్ణుని వైభవము నెఱుగుదురు ఒకరు నారదమహర్షి, రెండవవారు కపిలమహర్షి.

''ఈ కృష్ణుడే యింతవరకు అన్ని సంఘటనలను జరుగనిచ్చినాడు. అతని కార్యములలోని ఔచిత్యమును నీవు యింకను శంకించుచున్నావా? అతడు ఈశ్వరుడు. అతనికెట్టి కోరికలు లేవు మనవలె రాగద్వేషములు,

అహంకార ఉద్రేకములు లేవు మిమ్మల్ని రక్షించి యీ యుద్ధములో విజయులయేటట్లు తనకు తానుగా బాధ్యత వహించినాడు ఎందుకని యిట్లు చేసినాడు? అతనియందు మీకున్న భక్తిచేతనే మిమ్మల్ని రక్షించుటకు పూనుకున్నాడు మీకు కృష్ణునిపై అపారమైన భక్తికలదు నన్ను చూడండి ప్రస్తుతము మరణశయ్యపై నున్న నా ఆలోచనలన్నీ కృష్ణుని మీదనేయున్నవి. కృష్ణుని కీ సంగతి తెలియును నాకోరిక తీర్చుటకే యిక్కడకు వచ్చినాడు భక్తియను త్రాళ్ళచేత భగవంతుడు భక్తులకు కట్టుబడిపోతాడు''

కృష్ణుడు అడ్డుపడి, ''ఓ భీష్మా! నీవు నాకొక సహాయము చేయవలసి యున్నది'' అని పలికెను

''ఆజ్ఞాపించండి ప్రభూ!'' అని రెండు చేతులు జోడించి భీష్ముడు పలికెను భీష్ముని చేతులను తన చేతిలోనికి తీసుకుని కృష్ణుడు యిట్లనెను ''ఓ భీష్మా! నీవు గంగా పుత్రుడవు నీవు ఆదర్శనీయుడవైన మహారాజువు కావలెనని, నీకు శాస్త్రములు, రాజ్యపరిపాలనా విధానము, రాజధర్మములు, యింకా యితర ధర్మములను దైవగురువులైన శుక్ర, బృహస్పతులవద్ద నేర్చుకొనుటకు నీ తల్లి యేర్పాటు చేసెను నీవు శరీరమును త్వరలో త్యజించనున్నావు నీ మనుమడైన యుధిష్ఠిరునకు రాజ్యమును పరిపాలించు తీరుతెన్నులను విశదముగా బోధించగలవా? నీకు తెలిసినదంతయు అతనికి బోధింపుము నీకున్న జ్ఞానమును పొందుటకు అతనికొక్కనికే అర్హత కలదు. నీ జ్ఞానమంతయు నీతో అంతము కారాదు''

''అటులనే కానిండు'' అని భీష్ముడు పలికెను అటుతర్వాత వరుసగా ఏబదినాలుగు రోజులు తాను సంపాదించిన జ్ఞానమును యుధిష్ఠిరునకు బోధించెను

ఎన్నిరోజులుగానో భీష్ముడు మిక్కిలి ఓర్పుతో యెదురు చూచిన ఉత్తరాయణము ప్రవేశించెను. తన శరీరమును వదలుటకు భీష్ముడు సంసిద్ధుడుగా నుండెను భారత మహాసంగ్రామములో పదిరోజులు కౌరవసైన్యమునకు సేనాధిపతిగా నుండి, పదవరోజు సాయంకాలము అంపశయ్యపై వ్రాలెను

అది దక్షిణాయనమగుటచే ఆరోజునే శరీరమును విడుచుటకు యిచ్ఛగించకుండెను దక్షిణాయనములో మరణించువారికి తిరిగి పునర్జన్మ యుండునని చెప్పుదురు పౌరవవంశములో ప్రముఖుడైన భీష్ముడు స్వర్గము చేరుటకు సిద్ధముగా నుండెను. కృష్ణునివైపు చూచి యిట్లనెను ''ఓ ప్రభూ! తుది శ్వాస విడిచేముందు కళ్ళుమూసుకుని మనస్సున భగవంతుని రూపము చిత్రించుకుని ధ్యానించవలెనని చెప్పుదురు. ఆ భగవంతుడు నా పక్కనే యుండుట నా మహాభాగ్యము ఇంతకుమించిన వైభవము వేరేదైన నుండునా?''

భీష్ముడు పులకాంకితుడై కృష్ణుని పూజించెను విశ్వాసభక్తి వహించెను కృష్ణుని గురించిన ఆలోచనలు ప్రవాహమువలె వచ్చుచుండెను ప్రయాణము చివర అలసిపోయిన బాటసారి నిట్టూర్పు విడచినట్లుగా, భీష్ముడు తుది శ్వాస విడిచి, స్వర్గములోని పుణ్యాత్ములలో ఒకడాయెను

7 అభిమన్యుని కుమారుడు

యుధిష్ఠిరుడు మహారాజుగా పట్టాభిషిక్తుడయ్యెను కృష్ణుడు యుధిష్ఠిరునితో నిట్లనెను ''నేను కన్న కలలు నిజమైనవి నేను సంకల్పించిన కార్యము పూర్తి అయినది తిరిగి ద్వారకకు వెళ్ళవలెనని కొనుచున్నాను ఇల్లు విడిచి చాలా యేండ్లు గడచినది సాత్యకి, నేను ద్వారకానగరము యేట్లున్నదో పూర్తిగా మరచినాము కనీసం కొంతకాలముపాటు మమ్మలను వెళ్ళనిమ్ము వృద్ధులైన నాతల్లిదండ్రులను, బంధువులను, ప్రజలను చూడవలెను ''

కృష్ణుడు వెళ్ళనున్నాడన్న వార్తవిని అభిమన్యుని భార్య ఉత్తర హుటాహుటిగా కృష్ణుని వద్దకు వచ్చెను కృష్ణుని పాదములపైబడి యేడ్చుచూ యిట్లనెను ''కృష్ణా! కృష్ణా! నీవు జగత్తునకంతకూ ప్రభువువని అవ్వ చెప్పినది నీవు ఒక్కడివే నాకు సహాయము చేయగలవు. గొప్ప ఆపదలో చిక్కుకుని ఉన్నాను ఏదో బలీయమైనది నన్ను వేధిస్తున్నది దానివలన కలిగే మంట భరించరానిదిగా ఉంటున్నది నా భర్త యుద్ధములో

. నా జీవితము శూన్యమైనది అర్థములేని యీ జీవితముపై నాకు విరక్తికలుగుచున్నది కృష్ణా! అభిమన్యుని బిడ్డ నా గర్భములో పెరుగుచున్నాడు ఈ బిడ్డ మాత్రమే పాండవుల ప్రసాదము, ముమ్మందు పొరప సింహాసనము సధిరోహించగలవాడు నన్ను వేధిస్తున్న తాపాగ్ని చేత యీ బిడ్డ నశించునని భయము కలుగుచున్నది కృష్ణా! యీ బిడ్డను నీవు రక్షించాలి''

కృష్ణుడు కనులు మూసుకొనెను ఆయన మనస్సులో అశ్వత్థామ బ్రహ్మశీర్షాస్త్రము ప్రయోగించిన విషయము మెదలెను మొదట ''ఈ ప్రపంచము అపాండవమగుగాక'' యని అస్త్రమును విడిచెను అటు తర్వాత అస్త్రము నుపసంహరింపకొనలేక, అశ్వత్థామ దానిని పుట్టబోవు పాండవ శిశువులపైకు మరల్చెను ఉత్తరను లేవదీసి కృష్ణుడామెతో యిట్లనెను ''నీవు విచారించనవద్దు ఇది నామాటగా విశ్వసింపుము నీ బిడ్డ అభిమన్యువివలె జీవించును నీ బిడ్డ జన్మించువరకు నేనిక్కడనే యుండెదను నేను నిన్ను రక్షించగలను నిన్ను, నీ బిడ్డను వేధిస్తున్న మంటను గురించి ఆందోళనపడక నిశ్చింతగా నుండుము దాని విషయము నేను చూచుకొందును'' మాయాశక్తిచే ఉత్తర గర్భములో శ్రీకృష్ణుడు ప్రవేశించెను అస్త్రము ఆమెలో ప్రవేశించి ఆమె శిశువును నశింపచేయబూను సమయమున కృష్ణుడక్కడ నుండెను తన దివ్యశక్తిచే అస్త్రముతో పోరాడి చివరకు అది నిరర్థకమగునట్లు చేసెను

ఉత్తర గర్భములో నున్న శిశువు అస్త్రమునుండి వెలివచ్చుచున్న ప్రకాశవంతమైన రూపమును కాంచెను అది తనను చుట్టుముట్టి దహించుచున్నట్లు భావించెను ఇంతలో ఆ శిశువు మరియొక రూపమును జూచెను బొటనవ్రేలు పరిమాణములో ఆ రూపము అత్యంత సుందరముగ నుండెను అతని తలపై బంగారు కిరీటము ఉండెను అతని శరీరము మేఘమువలె నీలివర్ణముతో, మెరుపువంటి వస్త్రమును ధరించి యుండెను అతని నాలుగు భుజములు భుజకీర్తులను ధరించి యుండెను. అతని చెవులకున్న కుండలములు బంగారువన్నెతో మెరయగా, అతని కనులు క్రోధముతో యెర్రగా మండెను అతడు తనచేతిలోని గదను అటునిటు సారించగా, అందునుండి, విప్పులు వచ్చుచుండెను అతడు శిశువు చుట్టూ తిరుగుచూ, అస్త్రతాపము శిశువు నంటకుండ దూరముగా మంచెను ఆ విధముగా కొన్నినెలలు శిశువుతోబాటు ఉత్తర గర్భములో నుండి బ్రహ్మశీర్షాస్త్ర శక్తిని పూర్తిగ అణచివేసెను ఇంతలో యెదిగిన శిశువు చూచుచుండగనే కృష్ణుడు అదృశ్యుడయ్యెను.

అభిమన్యుని కుమారుడు జన్మించెను హస్తినాపురవాసులందరూ యెంతో ఆనందించిరి. సాక్షాత్తు భగవంతుడే ఆ శిశువును రక్షించి పౌరవ సింహాసనమునకు వరముగా ప్రసాదించుటచేత, ఆ బిడ్డకు విష్ణురతుడని నామకరణము చేసిరి ఆ బాలుని కృష్ణుడు పరీక్షిత్తు అని పిలుచుచుండెను ఎందుకనగా గర్భములో నుండగనే ఆ బాలుడు విష్ణు స్వరూపుడైన కృష్ణుని జూసి, తవలో తానిట్లనుకొనెను. ''పచ్చని పీతాంబరములు, మెడలో రమ్యమైన వనమాల, చేతిలో గద ధరించి నన్ను సదా రక్షించుచున్న యీ విచిత్రవ్యక్తి యెవరు? ఎవరై యుందురు?'' పుట్టక పూర్వమే భగవంతుని రూపమును గురించి ప్రశ్నించుకొనుట మొదలిడెను

ద్వితీయ స్కంధము

8. శ్రీకృష్ణుని ప్రయాణము

అభిమన్యుని కుమారుడు జన్మించిన అనంతరము యేర్పడిన ఆనంద కోలాహలము క్రమముగా సద్దుమణిగి నది. హస్తినాపురములో జీవనము పూర్వమువలె మామూలుగా నుండెను. యుధిష్ఠిరుని రాజభవనములో కూడ సామాన్య పరిస్థితులు నెలకొనెను తన ప్రయాణము అందరికీ అసంతృప్తిని కల్గించునని కృష్ణుడు ముందుగానే ఊహించెను ద్వారకాపురికి తిరిగి వెళ్ళనున్నట్లు వారితో చెప్పబూనెను. హస్తినాపురవాసులు కృష్ణుని యెంతగానో ప్రేమించినారు. కృష్ణుని ప్రయాణమునకు వారంగీకరించరు. కృష్ణుడు కూడా వారినెంత గానో ప్రేమించెను కాని వెళ్ళక తప్పదు

కృష్ణుడు ప్రతి ఒక్కరికీ - చెల్లెలు సుభద్రకు, ద్రౌపదికి, వయోవృద్ధులైన గాంధారీ ధృతరాష్ట్రులకు, పాండవులకు - వీడ్కోలు చెప్పెను ప్రతి ఒక్కరి ముఖమునందు కృష్ణుడు వెళ్ళుట యిష్టములేదను సూచనలు కన్పించెను తప్పనిసరిగా, కృష్ణుడు వెళ్ళుటకు యుధిష్ఠిరుడు అంగీకరించెను కుంతి గృహమునకు వెళ్ళి, ఆమె పాదములపైబడి కృష్ణుడిట్లనెను ''నేను ద్వారకకు వెళ్ళుచున్నాను నాశ్రేయస్సుకోరి ఆశీర్వదింపుము''

విచారముతో నవ్వి కుంతి కృష్ణునితో యిట్లనెను ''ఇంకా నువ్వు నా మేనల్లుడవైన కృష్ణుడుగా నటిస్తున్నావు కృష్ణా! నేను అమాయకురాలిని వేదములుగాని బ్రహ్మవిద్యనుగాని నేను నేర్వలేదు. కాని ఒక సత్యము మాత్రము తెలుసును. అదేమనగా, నీవు ప్రభువులకు ప్రభువైన ఈశ్వరుడవు ఎల్లపుడు ఉండు సత్యమే నీవు, సృష్టికర్తవు, ఆదిపురుషుడవు నీ శక్తిచేతనే యీ ప్రకృతి ఉర్వించినది పంచభూతములతో నిండివ యీ ప్రపంచమంతటా నీవు వ్యాపించి యున్నావు ఎవ్వరూ ఛేదించలేని మాయ అనే తెర నిన్ను మా అందరినుండి మరుగుపరచుచున్నది ప్రతి జీవ జడవస్తువునందు నీ ఉనికిని సామాన్య ము నీవే యీ పంచజ్ఞానేంద్రియములైనమా వాటి శక్తికి అతీతమైన వాడవు ఎందుకనగా వాటి వెనుక నున్న సత్యమే నీవు నాకు తెలిసినది అతి తక్కువ కాని నీవు ఏకైక సత్యమని యెఱుగుదును నీకు నమస్కరించుట తప్ప యింకేమీ చేయజాలను అమాయకురాలనైన నేను, నిన్ను సరియైన పద్ధతిలో ప్రార్థించు విధము కూడ తెలియనిదానను సవినయముగా నీ పాదములకు నమస్కరించుచున్నాను

''రంగస్థలముపై తన పాత్రను చక్కగా పోషించిన నటుడు ప్రేక్షకులకు ఆ పాత్రయే తానను భావమును కల్గించును కృష్ణుని పాత్రను అతి చక్కగా నటించి పోషించినావు నీ నిజస్వభావము అందరకూ తెలియదు 'నేను' 'నాది' అనే రెండింటి చేత భ్రమకులోనైన ప్రజలకు నీవు అదృశ్యుడవు స్వార్థము విడిచి యోగాభ్యాసము చేసి, బ్రహ్మత్వమును పొందుటకు తీవ్రముగా ప్రయత్నించి, ఇంద్రియ శక్తులను పూర్తిగ నిగ్రహించిన ఋషులు సైతము నిన్ను దర్శించలేకున్నారు అటువంటప్పుడు, నావంటి అమాయకస్త్రీలు, 'యోగము' 'భక్తి' అనే పదములకు అర్థము తెలియనివారు నిన్నెట్లు తెలియగిలరు? నాకు నీవు దేవకీ వసుదేవుల, నందయశోదల కుమారుడివి బృందావనములో గోవులను పాలించిన గోపబాలకుడివి కాని నాకు తెలుసు, నాభియందు కమలము ఉన్న శ్రీమన్నారాయణుడవే నీవని చాలకాలము క్రిందట కంసుని చంపి, నీ తల్లి దేవకిని

కారాగారము నుండి విడిపించినావు. అయినప్పటికీ, నేను అనేక పర్యాయములు నీచే దుర్భర పరిస్థితుల నుండి రక్షణ పొందినాను. నీవల్లనే నాకుమారులు తిరిగి రాజ్యమును పొందగలిగినారు. వారిని ఉద్ధరించినవాడవు నీవు. మాకు కష్టములు సంభవించినపుడు నీవు రక్షించితివి. నీవు బుద్ధికి అందనివాడవు. నీవు రూపనామములతో మావవునివలె మాకు తోడుగా నుండి యెంతో సహాయము చేసినావు. ఇది మా అదృష్టము. దురదృష్టకర పరిస్థితులు యెదురైనపుడు, నీవు మా చెంతకు వచ్చి రక్షించినావు. మమ్ము యెంతగానో ప్రేమతో చూచినావు.

''కృష్ణా! నేను నిన్ను కోరే వరము ఒక్కటే. అదేమనగా మాకు పదేపదే కష్టములు కలిగించు. ఆ విధముగా నీవు యెల్లపుడూ మాతో ఉండుటకు వీలగును. ఉత్తమ కుటుంబములో జన్మించినవారు, యెక్కువ సంపదగల్గినవారు, బాగా చదువుకున్నవారు, సంపదమూలముగా అధికారము చేజిక్కించుకుని అహంకార ముతో వర్తించేవారు, నీ నామమును యెట్లు ఉచ్చరించగలరు? అయినప్పటికీ, నీవు నీకు గల అపారమైన కరుణచేత అటువంటి అనర్హులను కూడా అనుగ్రహించుచున్నావు.

''ప్రభువులకు ప్రభువైన నీకు నమస్కారము. ఈ సృష్టి కారణమైన నీకు కారణము లేదుగదా! నీవే కాలము, ఆది అంతములు లేక నిరంతరము సాగుచునే యుందువు. ఈ మావవ ప్రపంచములో జన్మించుటకు యేల నిశ్చయించుకున్నావు? మలయపర్వత సానువులలో పెరిగే మంచి గంధపు వృక్షము సువాసనను వెదజల్లున ట్లుగా, యుధిష్ఠిరుని వైభవమును నలుదిశల ప్రసరింపజేయుటకు నీవు యదువంశములో జన్మించినావని కొందరందురు. సూతప సృష్ణిలకు యిచ్చిన మాటను నిలబెట్టుకొనుటకై నీవు దేవకీ వసుదేవులకు జన్మించినా వని మరికొందరందురు. ఈ భూమిపై బరువు తగ్గించమని బ్రహ్మాది దేవతలు నిన్ను వేడగా, నీవు అవతరించినావని మరికొందరు చెప్పుదురు. అయితే రూపనామములతో అనంత పరబ్రహ్మము యెందుకవత రించెనో నాకు తెలియదు. సామాన్య మానవులు లోనయ్యే ద్వంద్వములకు అతీతుడవని నేనెఱుగుదును. నీకు యిష్టానిష్టములు లేవు. నీకు యెవరియందు రాగముగాని ద్వేషముగాని లేదు. ఇష్టానిష్టములతో సతమత మయ్యే సామాన్యులు, నీవు యేప్రయోజనము ఆశించి కార్యకలాపములను సాగించుచున్నావో యెఱుగలేరు.

''కృష్ణా! నీవు వెళ్ళిన తర్వాత మేమెట్లు ఉండగలము? ప్రాణము పోయిన పిదప, ఇంద్రియములు పనిచేయగలవా? ఎల్లప్పుడూ వీగురించే ఆలోచించుట కంటాటు పడిన మనస్సు యేవిధముగా యితరమైన వాటిని గురించి ఆలోచించగలదు? కృష్ణా! గంగానది యెన్ని అడ్డంకుల నెదుర్కొన్నప్పటికీ సముద్రమువైపు యే విధముగా ప్రవహించుచున్నదో, అదే రీతిగా నామనస్సు యెల్లప్పుడూ నీయందే లగ్నమై, నిన్ను గురించిన ఆలోచనలతోనే నిండి యుండేటట్లు అనుగ్రహించు''.

తన అనంత మధురమైన మందహాసముతో కుంతీదేవి కప్పిళ్లను తుడిచి, ''అట్లే కానిమ్ము'' అని పలికెను.

ఆ తర్వాత రాజసభకు వెళ్ళి అచ్చట యుధిష్ఠిరుడు, అతని సోదరులు, తాను ద్వారకకు వెళ్ళనున్న కారణంగా విచారముతో నుండుట గమనించెను. ఇంతలో రథము వచ్చి సౌధద్వారము వద్ద నిలిచి యుండెను. అర్జునుడు రథముపై నిలిచి, తెల్లని గొడుగును కృష్ణుని తలపై యెత్తి పట్టుకొనెను. ఉద్ధవుడు, సాత్యకి చామరములను పట్టుకొనిరి, యుధిష్ఠిర, భీమ, నకుల సహదేవులు రథమున కిరుపైపుల నడవసాగిరి. పురములోని ప్రజలు బయటికి వచ్చి వీధి కిరుపైపుల నిలిచి, తమకు అత్యంత ప్రేమపాత్రుడైన కృష్ణునకు వీడ్కోలు చెప్పిరి. రథము వగరపు సరిహద్దులు దాటి రాగా, అతికష్టముతో కృష్ణుడు తన మిత్రులకు సర్దిజెప్పి వారివారి యిండ్లవైపు వారిని మరల్చెను. దారుకుడు గుర్రములను అరిలించగా రథము వేగము పుంజుకొని, కనుమరుగయ్యెను.

పాండవ సోదరులైరుగురు అచ్చటనే నిల్చువి, రథము అదృశ్యమైన దిక్కువైపు రెప్పవేయక చూచుచుండిరి

9 అశ్వమేధ యాగము

కొన్నిమాసములు గడచినవి మనస్థైర్యమును పొందుటలో యుధిష్ఠిరుడు కొంతవరకు కృతకృత్యుడ య్యెను రాజ్యపరిపాలన విషయములందు తన మనస్సును లగ్నము చేయుటచేత యిది సాధ్యమయ్యెను కాని అతని మనస్సులో ఒకమూల అశాంతి మెరలుచునే యుండెను తన కౌరవసోదరులు యితర బంధువులు తన మూలముగనే మరణించినారను విషయమును మరువలేకుండెను

వ్యాసమహర్షి యుధిష్ఠిరుని పద్ధకేతెంచి అశ్వమేధయాగము నిర్వర్తించినచో పాపపరిహారము కాగలదని చెప్పెను ఈ సూచనను అందరూ ఆమోదించిరి యుధిష్ఠిరుడు పిలుపనంపగా కృష్ణుడు వచ్చి వ్యాసుని సూచనను బలపరిచెను

యుధిష్ఠిరుడు జరుపబోవు కార్యమున కందరూ సంతోషించిరి ఈ విధముగానైనా యుధిష్ఠిరుని మనస్సు జరిగిన వాటి గురించి ఆలోచించుచు బాధపడక యుండునని అందరూ తలచిరి ముఖ్యముగా అర్జునుడు చాలా ఉత్సాహభరితుడయ్యెను గాండీవము చేతబట్టి అనేక సంవత్సరములు గడచినట్లు అనిపించెను అతని శక్తివంతమైన బాహువులు పోరు సలుపుటకు యిచ్ఛగించుచున్నవి కాని యుధిష్ఠిరుడు అధర్మ యుద్ధమునకు వ్యతిరేకముగా నుండెను సాహాయ్యముగా సామంతరాజులు చక్రవర్తికి సమర్పించే సుంకములు స్వీకరించుటకు కూడ యుధిష్ఠి ''కృష్ణా! ధనము సంపాదించుటకు నేరేదైన మార్గమును సూచింపుము నీ సూచనల నమసరింతును'' అని యుధిష్ఠిరుడు పలికెను నిదానముగా ఆలోచించి, కృష్ణుడు పాండవసోదరు లను ఉత్తరదిశగా నున్న ఒక ప్రదేశమునకు పంపెను ఆ ప్రదే , రాజు యజ్ఞము చేసి ఆ యజ్ఞమునకు వినియోగించిన బంగారు పాత్రలను, యితర వస్తువులను అక్కడనే విడిచిపోయెను కృష్ణుని సూచన ననుసరించి, పాండవ సోదరులు ఆ ప్రదేశమందు విడిచిన విశేషమైన సంపదను గైకొని తిరిగి వచ్చిరి యుధిష్ఠిరుడు మూడు పర్యాయములు యజ్ఞము జరిపెను వ్యాసుడు యజ్ఞమునకు అధ్వర్యము వహించెను పాండవ సాంప్రదాయము ప్రకారము కృష్ణుడు అర్ఘ్యాది పూజలందెను

యజ్ఞము పూర్తి అయిన తర్వాత కొన్నిరోజులు పాండవులతో గడిపి, తిరిగి కృష్ణుడు ద్వారకకు ప్రయాణమయ్యెను తనతో అర్జునుని తీసుకుని ద్వారకకు వెళ్ళెను.

10 విదురుడు ధనుర్బాణములు దిగవిడుచుట

పాండవుల అరణ్యవాసము పదమూడవ సంవత్సరము దాటినది దుర్యోధనుని నుండి అర్ధరాజ్యమును రాబట్టుటకు ప్రయత్నములు జరిగెను ధృతరాష్ట్రుని సభ అంతయు కుటిలముగా కుత్సితముగా నుండెను

పాండవులతో సమస్యను శాంతి యుతముగా పరిష్కరించుకొనవలసినదని భీష్ముడు దుర్యోధనునికి నలహా యిచ్చెను. ద్రోణుడు కూడ అదే విధముగా దుర్యోధనునికి నచ్చజెప్పుటకు ప్రయత్నించెను కాని ప్రయోజనము లేకపోయెను దుర్యోధనుడు యుద్ధమునకు కృతనిశ్చయుడయ్యెను యుద్ధమో లేక తిరిగి అరణ్యానమో, యీరెండింటిలో యేదో ఒకటి జరుగవలెనని దుర్యోధనుడు తలచెను ఇది దృష్టిలో నుంచుకుని ధృతరాష్ట్రుడు సంజయుని, ఉపప్లావ్యమును ప్రదేశములో నున్న పాండవుల వద్దకు యుద్ధము నివారించవలసినదని కోరుచూ, రాయబారిగా పంపెను మంచి హృదయము ఉదారస్వభావముకల యుధిష్ఠిరుని రాజ్యకాంక్షను వీడి తిరిగి అరణ్యవాసము చేయమని కోరవలసినదిగా సంజయుని ప్రత్యేకముగా పంపెను. సంజయుడు హస్తినాపురము తిరిగివచ్చి ముసలిరాజు ధృతరాష్ట్రునితో అతని దురాశను విందించుచు పరుషముగా మాట్లాడెను.

ఆరోజు రాత్రి ధృతరాష్ట్రునికి యెంతప్రయత్నించినను నిద్రరాకుండెను అతని సోదరుడైన విదురునికి కబురంపెను. గుడ్డిరాజైన ధృతరాష్ట్రునిపై విదురునకు విపరీతమైన జాగుప్స మరొకపక్క గుడ్డిరాజుపై జాలి విచారము ధృతరాష్ట్రునితో విదురుడిట్లనెను. ''ప్రియసోదరుడా! నీకు నిద్రవచ్చుటలేదను చున్నావు. ఎందుకు వచ్చుటలేదో నాకు తెలియుము మరణించిన నీ సోదరుని కుమారులయెడ నీవు అన్యాయముగా వ్యవహరించు చుంటివి. నీ పాపస్వభావమే నీకు నిద్రరాకుండ చేయుచున్నది నామాట వినుము మన సోదరుడైన పాండురాజు మృతిచెందిన తర్వాత రోజులు గుర్తుకు తెచ్చుకొనుము కుంతి తన అయిదుగురు పుత్రులంతో మన వద్దకు వచ్చిన ఆరోజు నీకు జ్ఞాపకమున్నదా? ఆరోజునుండే ఆ యువకులను నీవు అవహ్యించుకొనుట ప్రారంభించినావు నాకు తెలుసుమ. నీవు నీపుత్రుడు దుర్యోధనుడు కలిసి, శకుని సలహాపై, వారణావతమందు వారిని నాశనము చేయుటకు వేసిన పన్నాగము నాకు తెలియుము ఆ పురమునకు వారిని పంపి లక్క-యింటికి విప్పంటించిన, వారు నాశనమగుదురని తలపోసినావు నీ దురాలోచనము ముందుగానే యెఱిగి నా సోదరుని పుత్రులను రక్షించినాను అందుకు నీవు నన్ను క్షమించలేదని కూడ నాకు తెలియును నీకు మరొక అవకాశము కలిగినది నీవు దానిని సరిగా వినియోగించుకొన్నావా? లేదు ఖాండవప్రస్థమునే యెడారివంటి మరు భూమిని యుధిష్ఠిరుని కిచ్చినావు

''అయితే యుధిష్ఠిరుడు అతని సోదరులంతో కలిసి ఆ ప్రదేశమును అతిసుందరముగా తీర్చిదిద్ది భారత వర్షములోని సామంతరాజులందరి మన్ననలు చూరగొని, రాజసూయ యాగమును విజయవంతముగా జరిపెను. నీ కుమారుడైన దుర్యోధనుడు ఈర్ష్య చెంది, దానిని చేజిక్కించుకొనవలెనని యోచించెను అతని ఆలోచనము నీవు బలపరిచినావు ద్యూతగృహమును నీవు నిర్మించి, అందు నీ తమ్ముని కుమారులను మోసగించినావు. వారు వారితోబాటు రాజ్యముమ పోగొట్టుకొనిరి అభాగ్యురాలైన ద్రౌపదిని జుట్టుపట్టుకుని సభలోనికి యీడ్చుకొని వచ్చినపుడు, ఆమె తనకు జరిగిన పరాభవము నుండి కాపాడి న్యాయము చేకూర్చమని నిన్ను ప్రార్థించినది ఆమె మాటలను నీవు లెక్కచేయలేదు వారు పండ్రెండు సంవత్సరములు అరణ్యములోనూ, ఒక్క సంవత్సరము అజ్ఞాతముగను గడుపునట్లు చేసినావు అది తప్పుకాదా? ఇప్పుడు యేమి జరిగినది? అప్పుడు విధించిన షరతులు — పండ్రెండేళ్లు అరణ్యవాసము, ఒక సంవత్సరము అజ్ఞాతవాసము, మొత్తము పదమూడు సంవత్సరములు బహిష్కరణ — అన్నియు నెరవేర్చి వచ్చినారు. ఇప్పుడు వారు నిన్ను న్యాయము చేకూర్చమని అడుగుచున్నారు వారు కోరుచున్నది రాజ్యములో వారి భాగము. కాని నీవు, నీ పుత్రులు దురాశతో అక్రమముగా గడించినది దక్కించుకోవలెనని చూచుచున్నారు.

వారు కోరినదానిని నీవు వినుటలేదు. వారివి తిరిగి అరణ్యమునకు పొమ్మని రాయబారము పంపితివి. ఇది అన్యాయము కాదా? ఇప్పటికైనా మించిపోయినదిలేదు వారి దగ్గర నుండి కృష్ణుడు శాంతి సందేశము తీసుకుని రానున్నాడు కృష్ణుని మాటలు వినినట్లయిన యీ వృద్ధాప్యములో నీకు కొంత శాంతి లభించుమ'' అధర్మవర్తనుడైన గుడ్డిరాజుకు విదురుడు ధర్మమును బోధింప యత్నించెను మరికొన్ని రోజుల తర్వాత కృష్ణుడు హస్తినాపురమునకు వచ్చెను సభలో కృష్ణుడు దుర్యోధన ధృతరాష్ట్రులకు వారి అనుచిత ప్రవర్తనను ఎత్తిచూపి గర్హించెను పెద్దలైన భీష్మద్రోణులు కూడ పాండవులకు న్యాయము చేకూర్చమని నచ్చజెప్పబోడగిరి కాని అవి నిష్ఫలమయ్యెను తదుపరి విదురుడు మాట్లాడెను

విదురుడిట్లు పలికెను ''ప్రియసోదరా! నీకు, నీ పుత్రులకు వాటిల్లనున్న ఘోర ప్రమాదమును నీవు ఊహించలేకున్నావు. నీ తెలివితక్కువతనము చేత, భీముని కఠోర ప్రతిజ్ఞలను మరచినావు కాబోలు భీముడు అతనిసోదరులు, నాగుపాములవలె బుసలు కొట్టుచు, నీ పుత్రులవందరినీ కాటువేయుటకు సిద్ధముగా నున్నారు. యుధిష్ఠిరున కతని రాజ్యభాగము నిచ్చివేయుము పూనవరూపములో నున్న భగవంతుడు యీ కృష్ణుడు, పాండవులు తనకు అత్యంత ప్రీతిపాత్రులని ప్రకటించెను అందుచే, దేవతలందరూ పాండవుల పక్షమునందే యుందురు. భగవంతుడు యెక్కడ ఉండునో అక్కడ లక్ష్మీదేవి (అనగా సంపద) ఉండునని నీవు యెఱుగవా? నీపాపమునంతా మూర్తీభవించి నీపుత్రుడు దుర్యోధనుడుగా రూపొందెను కుటుంబక్షేమము కొరకై వ్యక్తిని, గ్రామక్షేమము కొరకై కుటుంబమును, సంఘ క్షేమముకొరకై గ్రామమును, చివరకు జీవ క్షేమమునకై యీ భూమిని వదలుట శ్రేయస్కరమని కోవిదులందురు దుర్యోధనుని విడిచిపెట్టుము నా సలహా వినుము నీ శ్రేయస్సును కోరి చెప్పుచున్నాను''.

విదురుడు మాట్లాడుట ముగించిన తర్వాత సభ ఒక క్షణకాలము నిశ్శబ్దమయ్యెను ఒక్క క్షణకాలము దుర్యోధనుడు తాను కూర్చున్న చోటునుండి దిగి వచ్చెను అతనితో రాధేయుడు, దుశ్శాసనుడు, శకుని కూడ వచ్చిరి దుర్యోధనుడు పినతండ్రి విదురుని ప్రక్కనే నిలుచుండెను అతని కండ్లు యెర్రనయ్యెను. పెదవులు కోపముతో కంపించుచుండెను విదురునితో నూటిగా మాట్లాడకుండ, దుర్యోధనుడు యిట్లనెను ''అధమ జాతితో జన్మించిన యీతనిని యీ సభకు రానిచ్చిన దెవరు? ఇతడు దేశద్రోహి. మహారాజైన నా తండ్రి ఉప్పుతినుచు, సిగ్గువిడచి మా శత్రుపక్షము వహించుచున్నాడు. ఇతడు వెంటనే హస్తినాపురము విడచి వెళ్ళవలెనని మా అభిమతము అతడిక్కడ ఉండుట మాకు నమ్మతముకాదు. పూజ్యులైన మా తండ్రిగారికి సోదరుడగుటచేత, ప్రాణములతో విడిచిపుచ్చుచున్నాము''

విదురుడు అందరినీ ఒకసారి పరిశీలించి, అన్నయైన ధృతరాష్ట్రుని వంకకు దృక్కులు మరల్చెను. సభలో యెవరూ నోరువిప్పి పలుకలేదు. విదురుని ముఖము వివర్ణమై ప్రశాంతముగా నుండెను. అతని పెదవుల నుండి కేవలము నన్నని నిట్టూర్పు మాత్రము వెడలెను. భగవంతుని తలచుకొనగా, అతని మనసు భ్రమ, అనురాగము, బాధ, విచారము — వీని నుండి విముక్తిపొందెను. అతడు తన శక్తివంతమైన ధనుర్బాణములను తీసి సభాద్వారము వద్ద నుంచెను. ''ఈ ధనుస్సుతో బాటు మాయావృతమైన నా దృష్టిని యీ ద్వారమున వదలుచున్నాను; నా సోదరుడు, అతని పుత్రులయెడగల అనురాగము, వారి నిజస్వభావమును మరుగుపరిచి, నన్ను గుడ్డివానిని జేసినది. ఈ అనురాగమనే మాయ యింతకాలము నన్ను యిక్కడ బంధించినది. ఈనాడు ఆ మాయ నుండి బయటపడ గలుగుతున్నాను'' అను సందేశము నందించుచున్నట్లున్నది విదురుని ధనుర్బాణ విసర్జన.

విదురుడు సభనుండి లేచి, వెనుకకు తిరిగి చూడక, వెడలిపోయెను

11 యుద్ధానంతరము విదురుని పునరాగమనము

హస్తినాపురము వదలి విదురుడు భారతవర్షములోని పవిత్ర నదీతీరములను దర్శించుచు తీర్థయాత్రలు చేసెను. త్రిమూర్తులంగు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులంచే పావనమైన తీర్థములన్నిటిని సందర్శించవలెనని సంకల్పించెను మొరట బృందావనము వెళ్ళి అచట గోవర్ధన పర్వతము దిగువ కొంతకాలము గడిపెను అచ్చటనుండి నర్మదా నదీతీరమునకు వెళ్ళి, నిత్యమూ నిర్మలముగా నుండు నర్మదా జలములో స్నానసూచరిం

యాగము జరిగిన తర్వాత యుధిష్ఠిరునకు మనశ్శాంతి కలిగెను. అన్ని పక్కలను సముద్రము ఆవరించిన యీ భూమిని పాలించుచుండెను ఇంద్రుడు స్వర్గమును పరిపాలించురీతిగా నుండెను. యుధిష్ఠిరుని పాలనలో అందరూ సుఖసంతోషములతో నుండిరి పంటలు బాగా పండి, ప్రజలు సంతృప్తితో జీవించుచుండిరి ఆయా ఋతువులలో వర్షములు సక్రమంగా పడి, భూమి సస్యశ్యామలముగా నుండెను గోవులు అమృతము వంటి పాలను విరివిగా యిచ్చుచుండెను. దొంగతనములులేక, రాజ్యమునందు ప్రజలందరూ సద్బుద్ధితో ఆనందముతో జీవించుచుండిరి

అకస్మాత్తుగా యుధిష్ఠిరుడు అశుభ శకునములను గాంచెను. ఇదివరలో ఒకసారి యుద్ధమునకు పూర్వము యిటువంటి దుశ్శకునములను చూచెను అప్పటివలెనే గ్రహములు ఆయా రాశులయందు సమకూరి, ప్రపంచమునకే గొప్ప వినాశము కలుగుసూచనలు కన్పడెను ఏమి జరుగనున్నదోయని ఆందోళన చెందుచున్న సమయమున విదురుడు హస్తినాపురమునకు వచ్చెను

యుధిష్ఠిరుడు అచ్చెరువొందెను గొంతునుండి మాటపెగలదాయెను విదురుని రాకకు మిక్కిలి సంతోషించెను అత్యంత ప్రీతిపాత్రుడైన పినతండ్రిని చూచినంతనే కనులనుండి అశ్రువులు కారజొచ్చెను రాజకుటుంబములోని వారందరు — ధృతరాష్ట్రుడు, గాంధారి, యుయుత్సుడు, సంజయుడు, కృపాచార్యుడు, కుంతి, ద్రౌపది, సుభద్ర, ఉత్తర, కృపి (ద్రోణునిభార్య), పాండవ సోదరులు — విదురునకు స్వాగతమొసంగిరి విదుర ధృతరాష్ట్రుల సమావేశము చాలా సున్నితముగా జరిగెను జీవచ్ఛవముగా మన్న శరీరమునకు ఊపిరి పోసినట్లుగా, విదురుడు లేని లోటు వృద్ధుడైన ధృతరాష్ట్రునికి తీరి, యెంతో శక్తి నిచ్చినది సోదరుడైన విదురుని ప్రేమతో కౌగిలించుకొనెను ప్రారంభములో కలిగిన ఔత్సుక్యము కొంచెము సద్దుమణిగిన తర్వాత, వారందరూ భవనము లోపలి ప్రాంగణములోనికి వెళ్ళిరి విదురుడు భోజనపానాదులు గావించి కొంతసేపు విశ్రమించెను అటు పిమ్మట యుధిష్ఠిరుడు విదురుని కుశల ప్రశ్నలువేసి గడచిన కొంది సంవత్సరములు యెట్లు గడపినదియు వివరింపుమని అడిగెను. ''గడచిన యీ కాలములో మా గురించి తలచేవారా? మీ అభిమానమును మేము యెన్నడూ మరువలేదు మా చిన్నతనములో తల్లిపక్షి తన రెక్కలతో పిల్లలను యెట్లు కాపాడునో ఆ విధముగా మీరు మమ్మలను కాపాడినారు మీరు గమనించకపోయిన ఆనాడు లక్క్షాయింటిలో మేమందరమూ మా తల్లి కుంతీదేవితో సహా దగ్ధమై యుండేవారము గడచిన కొద్ది సంవత్సరములలో మీరెట్లుండిరి? ఏయే తీర్థములను సందర్శించిరో వివరముగా చెప్పండి భగవంతుని రూపము యెల్లప్పుడూ మనస్సులో మెదిలే మీవంటి పరమపావనులనే తీర్థములుగా పరిగణింతురు సామాన్య మానవులచే కలుషితమైన పుణ్యనదులు మీవంటివారు వాటిని సందర్శించుటవలన అవి పునీతమగుచున్నవి భగీరథుడు గంగను భూమికి తెచ్చునపుడు గంగాదేవి 'ఈ స్వర్గము నుండి భూమికి దిగివచ్చినచో నాలో స్నానమాచరించే పాపులు నన్ను కలుషితమొనర్చి వాలోని నిర్మలత్వమును అపహరింతురు. అట్లు జరుగుటకు వీలు లేదు' అని పలికినట్లు నేను వినియున్నాను అందుకు భగీరథుడు 'నిర్మల మనస్కులైన పవిత్రమానవులు నీయందు స్నానము చేయగలరు. వారునిన్ను పునీతను చేయగలరు వారిని తీర్థరూపులందురు' అని జవాబు చెప్పినట్లుగా వినినాడను మీరు చెప్పు విషయములు వినుటకు యెంతో కుతూహల పడుచున్నాము''

గడిచిన సంవత్సరములు తాను యే విధముగా గడపినదియు వివరించెను. తాము సందర్శించిన పవిత్ర ప్రదేశములను వర్ణించి చెప్పను. కాలము మిక్కిలి తొందరగా సంతోషముగా గడచిపోయెను

రాజభవనములో కొన్ని రోజులుండెను ఎక్కువ కాలము అభాగ్యుడైన ధృతరాష్ట్రునితో గడిపెను.

12 ధృతరాష్ట్రుని చరమదశ

హస్తినాపురములో కొన్నిరోజులు ఉండిన తర్వాత, విదురుడు సమయము మించిపోవుచున్నదని, కాలము వృధా చేయుట అనుచితమని నిశ్చయించుకొనెను. తాను వచ్చి చేయవలసిన కార్యము పూర్తికాగా, ఒకరోజు ధృతరాష్ట్రునితో యిట్లనెను ''ప్రియసోదరా! ఆరోజులలో నేను నీకు చెప్పిన సలహాలను అలక్ష్యము చేయలేదు కాని యిప్పుడు నేను చెప్పబోవునది నీవు తప్పక వినవలెను ఈ హస్తినాపురము విడిచిపెట్టి, అరణ్యమునకు వెళ్ళుము. ఈ భోగభాగ్యములను విడిచి, యీ పట్టణమునకు దూరముగా నున్న అరణ్యమున కేగుము.''

ధృతరాష్ట్రుడు తన తమ్మునివైపు తిరిగి యిట్లనెను ''నీవు చెప్పునది నాకర్థమగుటలేదు ఈ వృద్ధాప్యములో అవిటివాడనై, అరణ్యమునకు యేల పోవలెనో తెలుపుము వివరముగా చెప్పుము నీవు యీ విధముగా సూచించుటకు యేదో ఒక కారణము ఉండునని తలంచెదను నన్ను వెళ్ళమని యెందులకు చెప్పుచున్నావు?''

విదురుడు యెంతో సరళమైన స్వరముతో యీ విధముగా నచ్చజెప్పదొడంగెను ''భయంకరమైన కాలుడు మిక్కిలి తొందరగా సమీపించుచున్నాడు కాలుని శక్తిముందు ఏదియు నియమలేదు ఏవో మాటలు చెప్పి కాలుని వెనకకు పంపుట అసాధ్యము. మృత్యువు చేరువలో నున్నది కాలుని చెయ్యి స్పృశించునపుడు, నీకు అత్యంత ప్రీతికరమైన యీ జీవితమును త్యజించవలసి యున్నది ఇక యితర ప్రీతికర వస్తువులను గురించి యేమి చెప్పగలము! సంపదా? బంధువులా? అధికారమా? మృత్యువు సమీపించినపుడు యివన్నీ యేమి చేయగలవు? ఈ సందర్భములో నీకు కొన్ని చేదు నిజములను చెప్పవిమ్ము నావారు అని చెప్పుకోదగ్గవారెరూ నీకు లేరు నీ తండ్రి, సోదరుడు, స్నేహితులు, పుత్రులు అందరూ గతించినారు కాలగర్భములో కలిసిపోయినారు వృద్ధాప్యము చేత నీ శరీరము మిగుల కృశించినది నీవు ఉంటూన్న యీ గృహము కూడ నీదికాదు నీ పుత్రులందరూ భీమునిచేతిలో మరణించినారు ఆ భీముడు పెట్టే అన్ననునే యిప్పుడు నీవు తినుచున్నావు ఇంతటి అవమానకర పరిస్థితుల్లో జీవిస్తున్నావంటే, జీవితముపై నీకు యెంత వ్యామోహమో తెలియుచున్నది ఈ దుర్భర జీవితము నీకు ప్రాపించియున్నది

''లక్ష్యమింటిలో పాండవులను చంపబూనుకున్నావు. ఆహారములో విషము కలిపి భీముని చంపుటకు పిద్దపడినావు వారి భార్యయైన ద్రౌపదిని విందు సభలో అవమానించినావు వారిసంపదము రాజ్యమును అపహరించినావు. ఇవ్వి జరిగినవ్వటికీ, వారు నీకీ జీవితము సమకూర్చినారు ఇట్టి జీవితము వలన యేమి ప్రయోజనము? ఈ జీవితము, యీ భోగభాగ్యములు త్యజించుటకు నీవు యిష్టపడకపోయిననూ, మృత్యువు నిన్ను వరలిపెట్టదు నీకు యిష్టమైనా, అయిష్టమైనా, యీ శరీరము జీర్ణవస్త్రము వలె క్షీణించకమానదు ఈ సత్యమునకు ఒక్క క్షణము ఆలోచించు ధైర్యము తెచ్చుకొనుము సంపదను, బంధుమిత్రులను, పుత్రులను పోగొట్టుకున్న తర్వాత రహస్యముగా అడవికేగి శరీరమును విడచిపెట్టువాడే ధైర్యవంతుడు కా [illegible] మరికొందరకు ఒకరు బోధించుట వలన వైరాగ్యము కలుగును కాని మహోధైర్యముతో వైరాగ్యము నవలంబించి, అరణ్యమునకేగి శేషజీవితమును గడుపు మానవుడే అందరిలో

ఉత్తముడు యౌవనములో ధైర్యముగా నుండుట చాలా సులభము. కాని మృత్యువు సమీపిస్తున్నదని గ్రహించి యెట్టి విచారములేక యీ శరీరమును వదలుటకు సంసిద్ధతను ప్రకటించు మానవుడే నిజమైన ధైర్యవంతుడు. బాధానదృశమైన యీ పురమును మరిచిపొమ్ము లేచి ఉత్తరదిశగా పోయి స్వర్గమార్గమున ప్రయాణించుము''

చాల సేపటివరకు ధృతరాష్ట్రుడు మౌనముగా నుండెను మొట్టమొదటిసారిగా తన జీవితములో ధృతరాష్ట్రుడు, యెట్టి అరమరికలు లేక, విదురుని సలహా పాటించ నిశ్చయించుకొనెను.

రాత్రి రెండవ యామము గడచినది ధృతరాష్ట్రుడు తనపక్కమీద నుండి లేచి, భార్య గాంధారికి తన నిశ్చయమును తెలిపెను ఆ మహాసాధ్వి వివాహము జరిగిన రోజునే, తన భర్త చూడలేని యీ ప్రపంచమును తానుకూడ చూడనని పట్టుబట్టతో కళ్ళకు గంతలను కట్టుకొనెను ధృతరాష్ట్రుడు చెప్పినది విని మారు మాట్లాడక భర్తపక్క విలుచుండెను ఆ వృద్ధదంపతులు రహస్యముగా యెవరికీ తెలియకుండా విదురుడు తోడురాగా రాజ భవనము విడిచి వెళ్ళిరి

13 నారదుడు హస్తినాపురమున కేతెంచుట

ప్రాతఃకాలమునసే యుధిష్ఠిరుడు నిద్రనుండి లేచెను · కాల్యకృత్యములు తీర్చుకుని, ఉదయపూజలు చేసి, యితర నిత్యకర్మలు పూర్తిచేసి, ధృతరాష్ట్రుడు గాంధారి నివసించే వసతివైపు వెళ్ళెను అతని నిత్యకృత్యములలో యిది ఒకటి అక్కడ చిట్టూ పరికించగా ధృతరాష్ట్రుడు, గాంధారి కాళరాలేదు. విదురుడు కూడ కనిపించలేదు అంతటా వెదికెను కానివారి జాడ యెక్కడసూ కానరాలేదు వారి వసతి ముఖద్వారము వద్ద సంజయుడు కూడ తనవలెనే విచారవదనముతో కన్పడెను యుధిష్ఠిరుడు సంజయునడిగెను సంజయుడు ఒక్కమాటయైనను పలుకలేదు సంజయునితో నిట్లు పలికెను ''ఓ సంజయా! వారెక్కడ? మా పెదతండ్రి, పినతండ్రి, పెదతల్లి యెక్కడ నున్నారు? ఎవరిచేతనైన అవమానమొంది, రహస్యముగా యెవరితో చెప్పకుండా వెళ్ళిపోయినారా? లేక, పుత్రశోకము భరించలేక గంగానదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారా? ఏ విషయమునూ తొందరగా చెప్పుము'' కన్నీళ్ళను తుడుచుకుని సంజయుడిట్లు పలికెను. ''నిజముగా యేమి జరిగినదో నాకు తెలియదు వారు యేమి చేయనున్నదీ నాకు తెలియపరచలేదు వారిద్దరునూ విదురుడునూ నన్ను మోసపుచ్చిరి'' ఈ విషాద పరిస్థితిలో మునిగియున్న యుధిష్ఠిరుడు, వీణ మీటుచు వచ్చుచున్న నారదుని చూచెను నారదునికి స్వాగతము పలికి ఉచితరీతిని సత్కరించి యిట్లు పలికెను. ''నేను మరొక ధ్యానలో నున్నట్లు కన్పించినచో క్షమించగోరెదను. నాతండ్రి సోదరులు, నాపెదతల్లి కన్పించకపోవుటచేత మనసు స్థిమితము తప్పియున్నది నన్ను విచారము ఆవరించివది మీరు నన్ను ఓదార్చి, యిట్లు జరుగుటకు అర్థమేమిటో తెలియజెప్పమని వేడుకుంటున్నాను'' అంత నారదుడిట్లు పలికెను ''యుధిష్ఠిరా! నీవు యెవరి గురించి విచారించవలసిన పనిలేదు ఈ ప్రపంచము భగవంతుని అధీనములో నున్నది కొందరు వ్యక్తులను ఒకచేట జేర్చి, వారు కొంతకాలము జీవించి, తిరిగి ఒకరినొకరు విడిచి వెళ్ళునట్లు చేయునది ఆ భగవంతుడే ఎద్దును చూడు దాని యజమాని దాని ముక్కుకు రంధ్రములు చేసి ఆ రంధ్రములగుండా ఒక త్రాడును వేసి, ఆ తర్వాత దాని వీపుపై బరువులను వేసి దానిని లాగుకుని వెళ్ళును యజమాని ముక్కుత్రాడును

యెటులాగితే అటువైపు యెద్దు వడచి, తన వీపుపై యెంత బరువు వేసిన అంత బరువును లాగుకొని పోవును ఈ విషయములో యెద్దుకు మరొక గత్యంతరము లేదు. అదేరీతిగా మానవుడు కొన్ని త్రాళ్లతో కట్టుబడియున్నాడు. వాటినే మానవుడు వర్తించు సూత్రము అందురు అవి యేమనగా: ధర్మము, బ్రహ్మచర్యము, బ్రాహ్మణ్యము. వీటి వనుసరించి తవపై మోపిన బరువు బాధ్యతలను లాగుకొని, భగవంతుని దిశగా పోవును ఏ వ్యక్తికిని తన యిష్టము వచ్చినట్లు సంచరించుటకు స్వేచ్ఛలేదు ఒక బాలుడు ఆటబొమ్మలతో ఆడుకొనునపుడు, కొంతసేపు వాటినొకచోట జేర్చి ఆడుకొనును. మరికొంతసేపటికి తనకు తోచినరీతిగా వాటిని విడదీయును. అదేరీతిగా, భగవంతుడు మానవులను యీ ప్రపంచములో ఒకచోట జేర్చి, తనకు తోచినపుడు వారిని విడదీయును. ప్రతి వ్యక్తి జీవితము యీ సత్యమును విరూపిస్తున్నది మానవశరీరము అశాశ్వతమని నీకు తెలియును ఆత్మ శాశ్వతము ఏ విధముగా చూచినప్పటికీ, అదృశ్యమైన నీ తండ్రి సోదరులు, పెదతల్లి గురించి విచారించుట తగదు వారిని సంరక్షించుటకు నీవు లేకపోవుటచేత వారు విపత్తులయ్యెదరని నీవు తలచవద్దు ఈ భ్రమను విడువుము పంచభూతాత్మకమైన యీ శరీరము కాల, కర్మ, స్వభావములకు కట్టుబడి యున్నది. ఇంకేదియు దానిని సంరక్షింపనూ లేదు, నశింపజేయనూ లేదు

''యుధిష్ఠిరా! జాగ్రత్తగా వినుము భగవంతుడు రూపనామముతో యీ భూమిపై దుష్టశక్తులను నిర్మూలించుటకు అవతరించియున్నాడు. అతని కార్యము పూర్తి అయినది అతడు ఉన్నంతవరకు నీవు యీ భూమిపై ఉండగలవు

''ఇక నీ తండ్రిసోదరులు, పెదతల్లి గురించి వినుము. ధృతరా చేరెను గంగానది యీ భూమికి దిగివచ్చినపుడు, ఏడు పాయలుగా విడిపోయి ప్రవహించెను ఎక్కడ యేడు పాయలుగా విడిపోయెనో ఆ ప్రదేశమునకు సప్తస్రోతస్సు అని పేరు. ఆ పవిత్ర స్రోతస్సు తీరమున, నీ పెదతండ్రి రాబోవు జీవితమునకు సంసిద్ధుడగుచున్నాడు అయిదు రోజుల తర్వాత అతనికి యీ శరీరము నుండి విముక్తి లభించును. అతని శరీరముతోపాటు గాంధారి శరీరము కూడా ఆ ఆశ్రమము నందు దగ్ధమైపోవును ఇది చూచిన తర్వాత నీ పినతండ్రి విదురుడు మరొకపరి పుణ్యతీర్థములు దర్శించి, బదరికాశ్రమము చేరి అక్కడ తన శరీరమును విడిచిపెట్టును

''నేను చెప్పినదంతయు విని, యీ విచారమును త్రోసిపుచ్చుము'' పాండవుల వద్ద సెలవు తీసుకుని నారదుడు వెడలగా, యుధిష్ఠిరుడు నారదుడు పలికిన పలుకులను మననము గావించుకుని, తనను తాను సమురాయించుకొనెను.

14 అర్జునుడు ద్వారక నుండి తిరిగి వచ్చుట

గడచిన కొద్దికాలములో ధిష్ఠిరుని కలవరపరచెను. కొంతవరకు నారదుని బోధలు అతనికి ఊరట కలిగించెను కాని దుశ్శకునములు గోచరించుచునే యుండెను ఎంతటి మహోత్పాతములు సంభవించునో యని తలంచుచూ భయభ్రాంతుడయ్యెను అతనికి విశ్రాంతి లేకుండెను

నారదుని యీ పలుకులు — ''దుష్టశక్తుల నణచుటకు భగవంతుడు మానవరూపంలో అవతరించెను అతడు వచ్చిన పని పూర్తి అయినది. అతడు యీ భూమిపై ఉన్నంతవరకు నీవు ఉండగలవు'' — యుధిష్ఠిరుని మదిలో మెదలెను

నారదుని మాటలు యుధిష్ఠిరునికి మిక్కిలి ఆందోళన కలిగించెను కృష్ణునితో వెళ్ళిన అర్జునుడు తిరిగి యింకను రాలేదు వెళ్ళి చాలా నెలలైనది భీమునితో యుధిష్ఠిరుడు తన మనసులోని ఆవేదనను వెలిబుచ్చెను యుధిష్ఠిరుడిట్లనెను ''భీమా! నాకెందుకో యెక్కువ ఆందోళన కలుగుచున్నది. పూజ్యుడైన నారదమహర్షి కృష్ణభగవానుడు అవతరించిన పని పూర్తి అయినదని, తాను ధరించిన యీ మానవశరీరమును, సఖుడు తన పాత్రపోషణ పూర్తికాగానే తాను ధరించిన వేషమును వదలివేయునట్లు, త్వరలోనే వడలమన్నాడని చెప్పినప్పటి నుండి నాకెంతో కలవరముగా ఉంటున్నది కృష్ణుడు మనలను విడిచి వెళ్ళిపోవునా? మనందరకు సర్వస్వముగా ఉంటూన్న కృష్ణ భగవానుడు మనలనందరినీ విడిచి వెళ్ళునా? ఇది చాలా తొందరలోనే జరుగగలదని నాకెంతో భయముగా ఉన్నది. చెడుమార్పులు యెంత తొందరగా కలుగుచున్నవో చూడు! ప్రజలు రానురాను అధర్మవర్తను లగుచున్నారు మానవులకు తల్లి తండ్రులయెడ, పెద్దలయెడ ప్రేమ, గౌరవాభిమానములు అడుగంటుచున్నవి. మరింత కుత్సిత బుద్ధులంగుచున్నారు కలికాలము ప్రవేశించినదని నాకు తోచుచున్నది కృష్ణుడు తన పవిత్ర పాదములను యీ భూమిపై పెట్టినప్పటి నుండి నేటివరకు కాంచిన యీ వైభవము త్వరలోనే అంతరించనున్నది. భీమా! నాకు మిక్కిలి భయాందోళనలు కలుగుచున్నవి''. ఇంతలో అర్జునుడు ద్వారక నుండి తిరిగి వచ్చెను. నెమ్మదిగా అడుగులు వేయుచూ అన్నగారైన యుధిష్ఠిరుని వైపు నడచెను అర్జునుని కనుల నుండి అశ్రువులు వర్షించుచుండెను ముఖము దించుకుని యుండెను ముఖము కళావిహీనముగా నుండెను అన్న పాదములపై బడి కాళ్ళను గట్టిగా పట్టుకుని లేవకయుండెను యుధిష్ఠిరుడు వణకుచుండెను అతని గుండెలు అసాధారణముగా కొట్టుకొనుచుండెను గద్గద స్వరముతో అర్జునుని లేవనెత్తి యిట్లడిగెను ''అర్జునా! ఏమి జరిగినది? నీకేమి అనారోగ్యము లేదు కద లేక యేదైన మనోవ్యధ నిన్ను వేధిస్తున్నదా? విషయమేమిటో చెప్పుము ద్వారకలో అందరూ కుశలమేనా? మనకు ప్రీతిపాత్రుడైన కృష్ణుని గురించి చెప్పుము'' అర్జునుడు మౌనముగా నుండెను అతని ముఖమందు హృదయములో వలె, ఆనందమంతరించిపోగా, కనులు తుడుచుకొని, చేతులు కట్టుకుని నిలుచుండెను అతని మనస్సు కృష్ణుని గురించి ఆలోచించుచుండగా, అతిగద్గద స్వరముతో ''ప్రభూ! మనము వంచితులమైనాము విధి అతిక్రూరముగా వంచించినది ద్వారలో కృష్ణుడు ఇకలేడు. అంతెందుకు, అసలు ద్వారకయే లేదు'' అని పలికి మూర్ఛపోయి నేలపై పడెను

మూర్ఛనుండి లేరుకుని తెలివివచ్చిన పిదప, అర్జునుడు, తనము కుని, యాదవులం దరూ యేవిధముగా నాశనమైనారో, కృష్ణుని నిర్యాణానంతరము ద్వారకానగరము యెట్లు సముద్రములో మునిగిపోయెనో తెలిపెను

అర్జునుడు పూర్తిగా మూర్ఛనుండి తెలివితెచ్చుకుని, చెప్పిన దుర్భర విషయములను గ్రహించుటకు అక్కడ చేరిన వారందరికీ కొన్ని నిముషములు పట్టెను అటు తర్వాత, ప్రభాసతీర్థములో సంభవించిన దారుణముం గూర్చిన విషయములు ఒక్కటొక్కటే తెలుసుకొనిరి కృష్ణుని గొప్ప వైభవములను గుర్తుకు తెచ్చుకుని వారికి వివరించుచుండగా, అర్జునునికి తన శరీరమంతటా యేదో చెప్పరాని శాంతి పూర్వకమైన అనుభూతి కలిగెను అతని మనస్సు ప్రశాంతముగా నిర్మలముగా నుండి, వైరాగ్యభావము ఆవహించెను భగవంతుని

నిత్యము తలచుచుండుటచేత అతని మనస్సులోని కలవరములు అంతరించెను. చాలా యేండ్లక్రితము రణరంగమందు కృష్ణుడు బ్రహ్మవిద్యను బోధించెను. ఇప్పుడు, యిన్ని సంవత్సరముల తర్వాత, కృష్ణుడు బోధించిన ఆ విషయములు ఒక్కటొక్కటే అర్జునుడు అర్థము చేసుకొనుచుండెను. ద్వంద్వముల ప్రభావము యేవిధముగా జీవుడు, పరమాత్మ వేరను భ్రమ కలిగించి, దుఃఖమునకు దారితీయుచున్నదో గ్రహించెను. ద్వంద్వ భావము కలుగుటకు పంచభూతములతో నిర్మితమైన యీ శరీరము ఒక కారణము. రెండవ కారణము త్రిగుణముల కలయిక. ద్వంద్వ భావమునకు అవిద్య (అసత్యము) ఆధారము. అవిద్య నిర్మూలమై సత్యము గుర్తించినపుడు, ద్వంద్వభావము అదృశ్యమగును.

దారుణమైన కృష్ణుని నిర్యాణ వార్త విన్న యుధిష్ఠిరుడు మూగబోయెను. అతడు ఊహించి భయపడినట్లుగానే ద్వారకలో జరిగిన దారుణ సంఘటనలు, కృష్ణుని నిర్యాణము దుశ్శకునముల ప్రభావము నిర్ధారించినట్లయ్యెను. నారదుడు వచ్చి వెళ్ళినప్పటి నుండి యుధిష్ఠిరునికి మనశ్శాంతి లేకుండెను. ఇప్పుడు అతనికి మనస్సులో యెట్టి వికారములు, ఆందోళనలు లేక నిశ్చల భావము క్రమ్ముకొనెను. తిరిగి నారదుని మాటలు — ''కృష్ణుడున్నంత వరకు మీ భూమిపై నీవు ఉండగలవు'' — జ్ఞప్తికి వచ్చెను. యుధిష్ఠిరుని ఆలోచనలు పరలోకము వైపు మరలెను. కృష్ణుని నిర్యాణ వార్త విన్న తక్షణమే కుంతీదేవి తనువు చాలించి, నిత్యమునూ కృష్ణుని చింతించుట చేత, అతనితో ఐక్యము చెందెను.

యుధిష్ఠిరుడు తన మహా ప్రస్థానమునకు సన్నాహము కానించెను. పరీక్షిత్తునకు పట్టాభిషేకము చేసెను. మధురలో అనిరుద్ధుని కుమారుడైన వజ్రునకు పట్టము గట్టెను. తన సంపదను యుధిష్ఠిరుడు విరివిగా దానము చేసెను. నారచీరలు ధరించి, జడలతో రాజభవనము నుండి నిష్క్రమించెను. ముఖమునందు యెట్టి భావములేక మతిచెడిన వానివలె నుండెను. ఎవరితో మాట్లాడలేదు, చివరకు తన తమ్ములతో గూడ మాట్లాడక యుండెను.

భీమార్జున నకులసహదేవులు, యుధిష్ఠిరు ననుసరించిరి. వారి మనస్సులు భగవంతుని చింతించుచుండగా, ఉత్తరదిశగా నడిచి, యీ భూమిని విడిచి స్వర్గము నలంకరించిరి.

15 గోవు, కుంటివృషభము

పరీక్షిత్తు జన్మించిన తర్వాత ధౌమ్యమహర్షి, కృపాచార్యుడు అతని జాతకచక్రము వేసిరి. పుట్టినబిడ్డకు ఉజ్జ్వలమైన భవిష్యత్తు కలదని వారు యుధిష్ఠిరునకు చెప్పిరి. ''మనువు పుత్రుడైన ఇక్ష్వాకు వలె నుండు'' అని చెప్పిరి. మరియు, ''బ్రాహ్మణులను గౌరవించి సత్కరించుము. శ్రీదశరథ కుమారుడైన శ్రీరాముని వలె సత్యమే మొక్కపురుము పలుకుము. శిబిచక్రవర్తివలె విరివిగా దానధర్మములు చేయుము. దుష్యంతుని కుమారుడైన భరతుని కీర్తి వ్యాపించినట్లు, వటుదీశుల యితని కీర్తి వ్యాపించగలదు. పాండవార్జున కార్తవీర్యార్జునుల వలె విలువిద్యయందు మిక్కిలి ప్రజ్ఞాశాలియగుము. హిమవంతునికున్న విశ్వసనీయత్వము, భూదేవికున్న ఓర్పును నీవు యుండుము. బలిచక్రవర్తికి ఉన్న ధైర్యము, ప్రహ్లాదుని భక్తికలిగియుండుము. అశ్వమేధయాగము జరిపి, వ్యాసపుత్రుడైన శుకమహర్షి వద్ద బ్రహ్మవిద్య నభ్యసించుము. సూర్యచంద్రులు యీ భూమిపై ఉన్నంతవరకు అతనిపేరు చిరస్థాయిగా మండగలదు'' అని చెప్పిరి.

ద్వితీయ స్కంధము

పట్టాభిషిక్తుడైన పరీక్షిత్తు ఋషుల వచనములను ఋజువు చేసెను యుధిష్ఠిరునివలె నేర్పుతో రాజ్యమును పాలించెను ఉత్తర కుమారుని పుత్రికయగు ఇరావతీదేవిని వివాహమాడెను వారి జ్యేష్ఠపుత్రుడు జనమేజయుడు గంగానదీతీరమున అశ్వమేధయాగము నిర్వర్తించెను కలిప్రభావము దినదినము హెచ్చుచుండుట అతనికి విపరీతముగా బాధకలిగించెను కలితో యుద్ధము చేసి అతనిని వాశనము చేసి, తిరిగి యీ భూమిపై తన తాతలు రాజ్యము నేలినప్పటి వైభవమును పునరుద్ధరింప తలచెను

ఒకసారి, సరస్వతీ నదీ తీరమున ఒక ఎద్దు (ధర్మము) ఆవు(భూదేవి)తో సంభాషించుచుండెను ఆవు చిక్కి, తన రూపము కోల్పోయినదానివలె నుండెను. ఆవు కనుల నుండి నీరు కారుచుండెను. ఎద్దు అవిటిగామన్నది. ఒక కాలితో కుంటుచు ఆవువద్దకు వెళ్ళి యిట్లనెను. ''నీవు యెందుకు యేడ్చుచున్నావు? ఏల విచారముగా కన్పించుచున్నావు? నీవు రోగివలె నున్నావు ఇది యేదో మానసిక వ్యధగా నాకు గోచరించుచున్నది ఏదో తీరని బాధ నిన్ను వేధించుచున్నట్లున్నది నీకు అత్యంత ప్రీతిపాత్రులైన వారు గతించగా, వారికొరకు విచారించుచున్నావా? లేక నా మూడు కాళ్ళు కుంటిగా నుండుట జూచి భరించలేక యేడ్చుచున్నావా? క్షత్రియులకు బదులు అధమజాతిలో జన్మి పాలకులు కాగలరని విచారించుచున్నావా? ఇకముందు యజ్ఞయాగములు జరుగవని దేవతలకు హవిస్సులో భాగము లభించదని దుఃఖించుచున్నావా? తల్లీ భూదేవీ! ఇకముందు ఇంద్రుడు వర్షములు కురిపించక పోవుటచేత తేమ యుండదని విచారించుచున్నావా? ధర్మము క్షీణించుచున్నదని విచారమా? ఇకముందు స్త్రీలను పురుషులు రక్షింపలేరని, యువకులు తమ తల్లిదండ్రులను గౌరవించరని భయపడుచున్నావా? సరస్వతీదేవి అపవిత్రులైన బ్రాహ్మణుల యింట్లలో నుండవలసి వచ్చునని, లేక ఉత్తమ జన్మనందిన బ్రాహ్మణులు వారికంటె అధములైన వారికి నీచపు సేవచేయలసి వచ్చునని బాధపడుచున్నావా? లేక భగవంతుని చింతించక, కొరకు పాపకార్యములందు మునిగే మానవుల గురించి శోకించుచున్నావా?

''నీవెందుకు విచారముగా నున్నావో నేనెఱుగుదును. ఇంతవరకు భగవంతుడు నీ తోడనే యుండి నీపై బరువును తొలగించెను అధర్మమును నాశము కావించెను అతడు యీ భూమి నుండి వెడలుటతోడనే ధర్మము కూడ అతని ననుసరించి వెళ్లిపోయెను ఇదియే నీ విచారమునకు తప్పకుండ కారణమై యుండును అందరూ శత్రువుగా పరిగణించే కాలము నీ గతవైభవమును రోచుకున్నది భవిష్యత్తును గురించిన ఆలోచనలే నీ బాధకు కారణమై యుండును. నేను చెప్పినది నిజమేనా?''

అశ్రువులు నిండిన కనులతో ఆవు (భూదేవి) యిట్లనెను ''ఓ ధర్మప్రభువా (ఎద్దు)! నా యీబాధ వెనుక యేమి ఉన్నదో నీకు బాగుగా తెలియును. నీ ప్రశ్నలు నా గాయములను తిరిగి రగిలించినవి. గోపాలుడు (భగవంతుడు) నన్ను విడిచిపోయెను. నేను అతనికై పరితపించుచున్నాను. అతడు వెళ్ళిన తక్షణమే ధర్మము నన్ను విడిచిపోయెను దానితో యింతకాలము నాలో వసించిన ఉదార గుణములు విడిచి పోయెను నీవు యింతవరకు యే ధర్మమునకు ప్రతినిధిగా నిలిచినావో, అవి వెళ్ళిపోవుటతో నిన్ను గురించి విచారించుచున్నాను. సౌందర్యము, మంచితనము, నైర్మల్యము — వీటికి నిలయమైన ఆ భగవంతుడు విడిచివెళ్ళగా, కలి పురుషుని దినదినాభివృద్ధి భయము కల్గించుచున్నది. కృష్ణుని రూపములో భగవంతుడు తన పాదములను నాపై నుంచి నడచెను నన్ను పునీతను కావించుటచేత నేనెంతో సుందరముగా నుంటిని నా అదృష్టమునకు నేను గర్వపడితినని కాబోలు, నన్ను విడిచివెళ్ళి యీ విధముగా శిక్షించెను ఏమి చేయుటకు తోచకున్నది

ఆ విధముగా సంభాషించుచుండగా, యెక్కడి నుండియో ఒక అధమ జాతిలో జన్మించిన వ్యక్తి క్షత్రియ వేషముతో వారికడకు వచ్చెను. తరువరి వారిని వేధింపజొచ్చెను ఒక కర్రను తీసుకుని, ఎద్దుకున్న ఒకే ఒక కాలిని విరగగొట్ట బూనుకొనెను ఇంతలో పరీక్షిత్తు మహారాజు తన రథముపై ఆ ప్రాంతమునకు రాగా యీ దారుణ దృశ్యము అతని కంటబడెను. వెంటనే అతడు ప్రదేశమునకు వచ్చి, ఒక చేతితో ధనస్సు యెత్తి తక్షణమే రెండవ చేతితో అమ్ములపొది నుండి ఒక అమ్మును వెలుపలికి తీసెను దీనముగా మున్న గోవును చూడగా పరీక్షిత్తు కనుల నుండి అశ్రువులు ప్రవహింప మొదలిడెను తీక్షణమైన కంఠముతో ఎద్దును గాయపరచుచున్న వానివైపు తిరిగి యిట్లనెను. ''ఎందుకింత క్రూరముగా ప్రవర్తించుచున్నావు? నా రాజ్యములో యిటువంటి అన్యాయము యేల జరుగుచున్నది? ఒకప్పుడు ధర్మమూర్తి యైన యుధిష్ఠిరుడు పాలించిన యీ భూమిపైనా? నేను మహారాజుగా నుండగా, యింతటి దారుణ కార్యము చేయుటకు నీకెట్లు ధైర్యము వచ్చినది?''

గోవును, యెద్దును సేదదేర్చి వారితో పరీక్షిత్తు యిట్లనెను ''మీరెవరు కానీయండి ఈ పాపాత్ముని వలన వేదనకు గురియైన మీరు యిక స్వేచ్ఛగా నుండగలరు. ఈ దుర్మార్గుని యిప్పుడే చంపెదను. మీకు యిక భయము లేదు. నీ అనిటితనమునకు జాలి కలుగుచున్నది నీ మూడు కాళ్ళను యెవరు విరగగొట్టిరి'' అని యెద్దు వడిగెను

ఎద్దు (ధర్మము) పరీక్షిత్తును చూచి యిట్లనెను ''కురువంశములో జన్మించిన నీవు యిట్లు పలుకుట చాలా ఉచితముగా నున్నది భగవంతుడు యెవరికి శాంతి దూతగను, రథసారధిగను సహాయపడెనో అట్టి ఉత్తమోత్తములకు నీవు వారసుడవు. మా యీ ప్రస్తుత స్థితికి యెవరు బాధ్యులో నిజముగా మాకు తెలియదు. నా చుట్టుమ పరికించి చూచిన, ప్రజలు ధర్మము వివిధ రూపముల గురించి మాట్లాడగా వాకు తెలివి తప్పినట్లుండును వాస్తికులు కొందరు మానవుడే తన దురదృష్టమునకు కారణమందురు ఈ భూమిపై మానవుల జీవితములను నిర్దేశించుటకు భగవంతునకెట్టి శక్తియు లేదనుచుందురు. మానవుల అహంకారమే వారి జీవితమును తీర్చిదిద్దుచున్నది. మరికొందరు అన్నింటికి నవగ్రహముల ప్రభావమే కారణమందురు విధి, గ్రహచారము పర్యాయ పదములని వారి నమ్మకము మరికొందరు కర్మయే ప్రధానమని, అన్నింటికి కర్మయే కారణమని చెప్పుదురు. ఇంకనూ మరికొందరు మంచి చెడులు జరుగుటకు వారివారి స్వభావములే తప్ప యితరమైన దేనియూ కారణము కాదని అందురు కొద్దిమంది, చాలా కొద్దిమంది, భగవంతుడను వాకొకడున్నాడని, అతడు మానవాతీతుడని, అతడే అన్నింటికీ కారణభూతుడని విశ్వసింతురు ఓ రాజా! ఈ అభిప్రాయము లన్నిటినీ చక్కగా యోచించి, యేది యిప్పటి పరిస్థితులకు కారణమో నీకు నీవే నిశ్చయించుకొనుము. వాక్రైతే నిజముగా తెలియదు''.

ఆ మాటలను విని పరీక్షిత్తు ఒక క్షణము యోచించి చిరునవ్వుతో యిట్లనెను. ''అధర్మపరులేకాక, వారి పేరు మచ్చరించువారు గూడ వరకము పాపులురని శాస్త్రములు చెప్పుచున్నవి నిజమైన ధర్మశీలురు పాపాత్ముల పేర్లు తలంచరు. నీవు చెప్పిన మాటలు ధర్మము లోతుపాతులు బాగుగా యెఱిగిన వారు చెప్పినట్లున్నవి. నీ పలుకులు విని యోచించగా నీవు ధర్మమూర్తివి తప్ప వేరొకరు కాదని స్పష్టముగా తెలియుచున్నది.

''తపస్సు, శౌచము, దయ, సత్యము ధర్మమునకు వాలుగు పాదములని చెప్పుదురు. తపస్సు నాశమొందు

టకు మదము కారణము. ఇంద్రియానుభవములు, అహంకారము తరువాతి రెండు పాదములు, అనగా శౌచము, దయ నశించుటకు ముఖ్య కారణములు ఈ కలియుగములో సత్యము ద్వారా ధర్మము నవలంబించ వచ్చునని చెప్పుదురు ఆ ఒక్క పాదముపైనే నీవు యిప్పుడు నిలిచి యున్నావు. ఈ కలి, సత్యమును వధించి దాని స్థానమున తన ఆయుధమైన అసత్యమును ప్రతిష్ఠించుటకు ప్రయత్నించుచున్నాడు. భూమాత యెందుకు విచారించుచున్నదో నాకు తెలియును భగవంతుడు తనపై నడచినపుడు గడచిన స్వర్ణయుగమును, పాపాత్ములు పాలించు రాబోయే కాలముతో సరిపోల్చి విచారించుచున్నది. భయమును విడువండి. నేను కలిని రూపుమాపబోవుచున్నాను''.

ధనువును క్రిందపెట్టి చేతిలో కత్తి తీసుకుని కలిని చంపుటకు పరీక్షిత్తు ఉద్యమించెను.

16 కలి ప్రభావము

తాను ధరించిన వేషము విప్పివైచి, కలి పరీక్షిత్తు మహారాజు పాదములపైబడి క్షమించమని ప్రార్థించెను. అంత పరీక్షిత్తు యిట్లనెను ''నా పాదములపై బడుటచేత నీకెట్టి హానియు చేయనని నీవెఱుగుదువు. అర్జునుని కుటుంబములో జన్మించిన నేను, నా పాదములబడిన వారికి బాధ కలిగించను. కాని నీవు అధర్మమునకు దగ్గర బంధువు అగుటచేత నీవు వా రాజ్యము నుండి దూరముగా వెళ్ళిపొమ్మని ఆజ్ఞాపిస్తున్నాను. వా రాజ్యములో నీవు ఉండతగవు. నీ ఉనికి నేను సహించలేను. ఒకపారి గాని నీవు ఉండుటకు అవకాశమిచ్చినచో నీ సహచరులు — దురాశ, అసత్యము, చౌర్యము, అధర్మము, కుత్సితము, మత్సరము — యింతేల అనవ్యమైన వారందరూ వచ్చి చేరుదురు. మీరెవరూ వా రాజ్యములో ఉండుటకు వీలులేదు''.

భయముతో వణకుచూ కలి యిట్లనెను ''ఓ రాజా! ఈ భూమి అంతయూ నీ పాలనలో మున్నది మరి నేనెక్కడికి పోగలను? మంచివి సృష్టించిన భగవంతుడే దానికి వీడగా చెడును కూడ సృష్టించినాడు భగవంతుడు సృష్టించిన నేను యెక్కడో ఒకచోట ఉండక తప్పదు నేనెక్కడకు వెళ్ళవలెనో సెలవిమ్ము నీ ఆజ్ఞ శిరసావహింతును''.

కలి మాటలను విని, కొంతసేపు యోచించి యిట్లనెను ''నీవు పలికినది నిజమే జనులు భగవంతుని నామము పూర్తిగా విస్మరించిన చోటికి వెళ్ళిపొమ్ము ఎక్కడ జూదము, పానము, ఇంద్రియ సుఖానక్తి, హింస తాండవమాడునో అక్కడికేగుము''

''నువ్వు చెప్పినవన్నియు నున్న ప్రదేశము యెక్కడమున్నదో తెలిపిన నేనక్కడకు వెళ్ళగలను'' అని కలి పలికెను

''బంగారము. బంగారమున్న చోట దురాశ, అసత్యము, అహంకారము, ఇంద్రియ లోలత్వము, ద్వేషము, విద్రాహిత్యము విచ్చలవిడిగా నుండును ఇవి అన్నియు బంగారమున్నచోట తప్పక ఉండును. కాబట్టి నీవక్కడకు పోయి ఉండవచ్చును'' అని పరీక్షిత్తు అనెను

పరీక్షిత్తు సూచించినట్లు, కలి అక్కడ నుండి వెడలిపోయెను అందుకే కామినీ కాంచనములు ప్రబం శత్రువులని, అవి మానవుని నాశము చేయునని బుధులు చెప్పుదురు. కలి చెప్పిన మాటలు బాగా ఆలోచించదగినవి. తనను భగవంతుడు సృష్టించెను కనుక దాని వెనుక ఒక ప్రయోజనముండి తీరవలెను భగవచ్చింతన యెచ్చటెచ్చట ఉండదో ఆయా ప్రదేశములందు కలి సంచరించునట్లు జేసెను భగవంతుడే విస్మృతి పాలైనాడు. విజమే కాని కుంతి ''మాకు యెల్లప్పుడూ కష్టములు ఉండినచో నిన్ను యెల్లప్పుడూ చింతించెదము'' అని కృష్ణునితో పలికినది దీని భావమేమి? లౌకిక సుఖముల ననుభవించుటలో మానవుడు విమగ్నుడై యుంటున్నాడు. జీవితములో విజయము సాధించినచో అది తన ప్రయోజకత్వమని తలచును. అది తన అదృష్టమని భావించడు. కాని కష్టములు యెదురైనపుడు, దుర్భర స్థితిలో నున్నపుడు మనస్సు మెత్తబడును. బాధలు అహంకారమును కరిగించి ద్రవింపజేయును దేవినైనను సాధించినపుడు, అహంకారము తలయెత్తును. అపజయము కలిగినపుడు, అహంకారము వెనుకకు తరలిపోగా, వినయము ప్రకటితమగును ఆవరణ తొలగిపోగా, హృదయ వాసియైన భగవంతుడు జాజ్వల్యమానముగా ప్రకాశించును సంకట పరిస్థితులు ప్రాప్తించునపుడే భగవంతుని తలచుట జరుగును తనను సృష్టించుటలో యేదో ప్రయోజనము ఉండవచ్చునని కలి పలుకుటలో అంతరార్థ వచ్చును. దుష్ట మార్గము నవసరించు మానవులు పూర్తిగా భగవంతుని విస్మరింతురు. అట్టి వారికి కలి సహాయపడును. కాని దీని వెనుకనున్న సత్యము జీవులను రక్షించుట, కష్టములందు తగుల్కొనిన జీవులు వారి మనస్సును భగవంతునిపై మరల్చగా రక్షపడయుదురు ''వెడు మంచికి వీడ''యని కలి చెప్పుటలోని భావము యిదియే అయి ఉండవచ్చును

17 శృంగి శాపము

ఒకరోజు పరీక్షిత్తు మహారాజు వేటకు వెళ్ళెను ఒక లేడిని వేటాడుటలో వెంట తరిమి త్రోవదప్పెను అలసిపోయి ఆకలితో, కొంత దూరములో తొందరగా ఆశ్రమమువైపు వడిచి, అందు ప్రవేశించి యెవరైన ఉన్నారాయని కేకవేసెను ఎవ్వరునూ పలుకకపోవుటతో ఆశ్రమములో యెవరూ లేరని తలంచెను. ఆ ప్రదేశములో నడచుచుండగా ధ్యానములో విమగ్నుడైన ఋషిని కనుగొనెను. అతడు కనులు మూసుకుని యుండెను. అతడు తన ఇంద్రియములను, శ్వాసను అరికట్టి, బాహ్య ప్రపంచముతో సంబంధము లేక యుండెను. అతని తలమీద వెండ్రుకలు జడలుకట్టి యుండెను లేడి చర్మమును ధరించి ధ్యానము చేయుచుండెను పరీక్షిన్మహారాజు ధ్యానములోనున్న ఆ ఋషిని మంచి పేరు యిమ్మని అడిగెను. ఋషి నుండి యెట్టి సహాధానము రాలేదు మరల మరల అడిగెను కాని ఋషి నుండి మౌనమే సమాధానముగా వచ్చెను క్షణికముగా దప్పికచే కలిగిన అలసట, ధ్యానములో విమగ్నుడైన ఋషి విగ్రహమును కూడి పరీక్షిత్తు ఓర్పును కోల్పోవునట్లు చేసినవి మట్టూ పరికించగా చచ్చిపోయిన పాము ఒకటి చేరువలో కానవచ్చెను. మనస్సు వికారము చెందగా, పరిక్షిత్తు తన వింటితో చచ్చిన పామునెత్తి ఋషి మెడలో వైచి, అక్కడ నుండి తరలిపోయెను ఆ ఋషి, శమీక మహర్షి, కదలక మెదలక సమాధియందుండెను

శమీకునకు శృంగియను కుమారుడు గలడు అతని తోటి బాలురు శృంగి వద్దకు వెళ్ళి యిట్లనిరి ''నీవు చాల గొప్పవాడవని గర్వపడుచున్నావు ఇకనుండి నీ గర్వమును దిగమింగుకోవలసియున్నది. ఎందుకనగా

మృత కళేబరమునమ ధరించిన వానికి నీవు పుత్రుడవు''. శృంగి వారినైపు తీక్షణముగా చూడగా, ఆ బాలురు నవ్వుచూ అతని తండ్రి పరిస్థితిని వివరించిరి; పరీక్షిత్తు మహారాజు వచ్చి ఋషి మెడలో చనిపోయిన పామును వేసిన వృత్తాంతము వివేదించిరి. శృంగి తన ఆగ్రహమును నిగ్రహించుకొనలేక యిట్లనెను. ''అహంకార పూరితుడైన రాజు నా తండ్రిని అవమానించెను. అతనిని శిక్షించెదను. ఈరోజు నుండి యేడవ దినమున తక్షకుడనే భయంకర సర్పము కాటువేయగా మరణించును''.

అటు తర్వాత తండ్రి కడకేగి శృంగి గట్టిగా యేడ్చుచుండెను. తన కుమారుని యేడుపు విని శమీక మహర్షి సమాధి నుండి లేచెను. కనులు విప్పి చూడగా తన మెడలో వేసిన చనిపోయిన పాము కనుపించెను దానిని పక్కకు నెట్టివేసి యిట్లనెను. ''కుమారా! ఎందుకేడ్చుచున్నావు? నిన్నెవరైనా బాధించినారా?''

శృంగి జరిగినదంతము తండ్రికి వివరముగా చెప్పి, రాజును తాను శపించినట్లుగూడ చెప్పెను పుత్రుని తొందరపాటునకు శమీకునకు విపరీతమైన కోపము వచ్చెను. శృంగి తన కోపములో, ఉత్తముడైన పరీక్షిత్తు మహారాజును శపించెనని శమీకుడు గ్రహించి యిట్లనెను. ''నీవు యువకుడవు. నిన్ను నీవెట్లు నిగ్రహించుకోవలెనో నీకు తెలియదు. నీవు చాలా దుడుకుగా ప్రవర్తించినావు. ఉత్తమోత్తముడైన ఆ మహారాజును నీవేల శపించితివి? ఆతడు చాలా ధర్మపరుడవి నీవు యెఱుగవా? ఆకలి దప్పికంతో అలమటించి అతని పిలుపునకు నేను మారు పలుకకపోవుట చేత విసిగి యీ చచ్చిన పామును నా మెడలో వేసెను ఇది కుత్రతనపు చేష్టగా పరిగణించవలెను. నీవు దారుణమైన శాపము నిచ్చుటకు యిది తగిన కారణము కాదు.

''ఈ పౌరవ రాజు తల్లి గర్భములో నుండగా భగవంతుడు రక్షించుటచేత విష్ణురతుడని పేరొందెను ఈ ప్రపంచమును కలి ప్రతాపము బారి నుండి రక్షించుటకు అతడే కారణము నీ అనాలోచిత చర్య వలన ఒక ఉత్తమ పుత్రుని యీ భూమి కోల్పోనున్నది నీవు తక్షణమే యిక్కడ నుండి వెళ్ళి ఆత్మ నిగ్రహమలవడు వరకు తపస్సు చేయుము. నీ శాప కారణముగా ఉత్తముడైన ఆ రాజు మరణించును నేను వెళ్ళి కనీసం ఆ మహాజుకు కలుగబోయే దారుణ మరణమును ముందుగా తెలియచెప్పి, అతడు పరలోకమునకేగు సన్నాహము చేయుటకు అవకాశము కల్పించెదను ''

ఇంతలో పరీక్షిత్తు మహారాజు తన రాజ్యమునకు తిరిగి వచ్చెను. అతడు చేసిన తెలివి తక్కువ పనికి విచారించుచుండెను క్షమింపరాని పాప కార్యము చేసితినని గ్రహించెను. ఇట్లు తలపోయుచుండగా, గౌరముఖుడను పేరుగల శమీకుని శిష్యుడు వచ్చి శృంగి శాపమును తెలిపెను

తృతీయ స్కంధము

18 పవిత్ర గంగానదీ తీరము

ధర్మ మార్గమునందు శిక్షణ పొంది, ధర్మపరాయణులైన పాండవులకు వారసుడుగా జన్మించిన పరీక్షిత్తు మహారాజు జగరిన సంఘటనలకు యెక్కువగా విచారించకుండెను. అతనికి లౌకిక విషయములపై ఆసక్తి పోయినది శమీకుని చెడ తాను ప్రవర్తించిన తీరు క్షమించరానిదని గ్రహించి, దానికి మరణమే తగిన శిక్షయని భావించి తన మరణమున కెదురు చూచుచుండెను పరీక్షిత్తు తన కుమారుడైన జనమేజయుని పట్టాభిషిక్తుని జేసి, తాను ధరించిన క్షత్రియ వస్త్రములను వదలి, గంగానదీ తీరమునకు ప్రయాణమయ్యెను అచ్చట మిత్ర కుశ ఘాసములను పరచి దానిపై కూర్చుండెను. అతడు మరణ మాసన్నమగు వరకు భగవచ్చింతన గావించుచూ ప్రాయోపవేశము చేయుటకు నిశ్చయించుకొనెను అతడు యీ జీవితము చాలించుటకు ప్రయత్నములు చేయ మొదలిడెను. అతనికిది ఒక సాహసకార్యముగా గోచరించెను

. గంగా తీరమున మన్న పరీక్షిత్తు వద్దకు అనేకమంది ఋషులు - అత్రి, వసిష్ఠుడు, చ్యవనుడు, శరద్వతుడు, భృగువు, అంగిరసుడు, పరాశరుడు, విశ్వామిత్రుడు, పరశురాముడు, నారదుడు, వ్యాసుడు - వచ్చిరి. వారందరూ ఒకేమారు రావడము చూచి పరీక్షిత్తు ఉప్పొంగిపోయెను అత్యంత ఆనందోత్సాహములతో వారి వాహ్వానించి, సత్కరించి, అత్యంత వినయముతో విన్నవించెను ''నేను యెంతో అదృష్టవంతుడ ననుటకు యెటువంటి సందేహము లేదు నేను పూర్వ జన్మలో యే పుణ్యకార్యములు చేసిన ఫలితముగా తామందరూ ఒకేపెరిగా వచ్చి నాకీ దర్శన భాగ్యము కల్గించినారు? మీరు వచ్చినందుకు ప్రాయోపవేశము గావించుటకు నిశ్చయించుకున్న నన్ను ఆశీర్వదించండి. నన్ను శపించిన ఆ బ్రాహ్మణ బాలుడు నిజముగా నాకెంతో మేలు చేసెను. లేకున్న మీవంటి మహాత్ముల సమక్షములో నేను పరలోకమున కేగుట వీలగునా! నేనీ ప్రపంచము మండి నవ్యసించి త్వరలోనే రామన్న మరణమునకు సిద్ధముగా మున్నాను కాని నాదొక మనవి. నేను మరణించుటకు ముందు యీ యేడు రోజులు భగవంతుని కీర్తనలు చెవులారా వినగోరుచున్నాను ''

పరీక్షి _ వరూ సంతోషించి యిట్లనిరి. ''కృష్ణుడు నిర్యాణము పొందగానే పాండవులం దరూ యీ లోకము విడిచిరి అట్టి మహాపురుషుల వంశములో జన్మించిన నీ విశ్చయము మెచ్చుకోదగినది''.

పరీక్షిత్తు ''నేనొక ప్రశ్న అడగవలెనని కొనుచున్నాను మరణించుటకు సిద్ధముగా మున్నవాడు పాపరహితుడు కావలెనన్న, అతడు అనుసరించవలసిన మార్గము, చేయవలసిన కర్మలు యెట్లుండవలెను?'' అని అడిగెను ఈ ప్రశ్నను విని ఋషులు ఆలోచించుట మొదలిడిరి కొందరు యాగము గురించి, మరికొందరు యోగము గురించి వలికిరి. తపస్సు అత్యుత్తమమైనదని కొందరు చెప్పగా, మరికొందరు సంపదనంతనూ దానము గావించమనిరి ఎవ్వరుమా నిర్ధారణగా యేదియు చెప్పలేకపోయిరి. అన్ని మార్గములు నవ్యముగానే గోచరించెను. అయితే కాలము మించిపోవుచున్నది ఏడు రోజులు మాత్రమే మిగిలియున్నవి. ఈ యేడు రోజులలో ఆచరించదగు మార్గము రాజునకు సమస్య అయ్యెను. ఏడు రోజులు అతి స్వల్పకాలము. ఇదివరకే అనేక దానములు చేసియుండెను తపస్సునకు కాలము తక్కువ యాగమునకు యోగమునకు కూడ సమయము లేదు

ఋషు లీ విధముగా మాట్లాడుచుండగా వ్యాసుని కుమారుడు శుక మహర్షి అచ్చటికి వచ్చెను అత్యంత వైభవముతో స్వర్ణ వర్ణముతో ప్రకాశించుచున్న శుకుడు వారిముందు నిలిచెను ఇది ఒక గొప్ప సన్నివేశము ఋషులందరూ ఏకముగా లేచి నిలబడి శుక మహర్షిని గౌరవించిరి. అతని పాదములపైబడి కన్నులలో నీళ్ళు చిందగా పరీక్షిత్తు యిట్లనెను ''నేను చాలా చాలా అదృష్టవంతుడను. తల్లి గర్భములో నుండగా రక్షించిన ఆ భగవంతుడు నా శ్రేయస్సునే యిప్పటికీ తలపోయుట నా మహద్భాగ్యము లేకున్న, నావంటి పాపాత్ముడున్న ప్రదేశమునకు శుక బ్రహ్మ వచ్చి అనుగ్రహించునా? మీ వంటి ఉత్తమ జీవులు నా వంటి పాపాత్ములున్న ప్రదేశమునకు వచ్చి పావనము గావింపగా, మా వంటి వారు కూడ సాధువుల వలె పరిశుద్ధులై పూజించుట కర్హులగుదురు మీ వంటి మహాత్ములను తలంచినంత మాత్రమువనే ఆ గృహము పావన మగునని చెప్పుదురు ఇక మీరు సందర్శించిన ప్రదేశము గురించి చెప్పవలెనా? నా వద్దకు మీరు వచ్చిరి పాపాత్ముడనైన నా వంటి క్షత్రియుడు నిలిచియున్న యీ ప్రదేశము మీ పవిత్ర పాద స్పర్శచేత పావనమైనది మీరు ఆసీనులై నన్ననుగ్రహింపుడు త్వరలోనే మరణము సంప్రాప్తించనున్న నా పక్కనే శుక బ్రహ్మ ఉండుట నా మహద్భాగ్యము మరణము సమీపిస్తున్న నాకు సరియైన మార్గమేదో తెలియజేయవలసినదని ధైర్యము చేసి అడుగుచున్నాను నారాయణుని పాదములు చేరుటకు నేనేమి చేయవలెనో దయచేసి చెప్పవలెను''

శుకుడు పరీక్షిత్తు నాశీర్వదించెను. శుకుడు ఆసీనుడయ్యెను ఇతర ఋషులు కూడ ఆసీనులైరి. అంతట శుకుడిట్లనెను ''నారాయణుని వైభవమును నీకు వర్ణించి, కీర్తించుటకొరకే నేనిక్కడకు వచ్చితిని ఆ కీర్తనలే వివరగినవి పూజ్యులైన నా తండ్రి భాగవత పురాణమును రచించి దానిని నాకు బోధించెను. ఈ ఏడు రోజులు భగవత్కథను నీకు వివరించి, నీ జీవితములో యీ ఏడు రోజులు మాత్రమే అత్యంత వైభవోపేతమైనవని నీవు గ్రహించునట్లు చేసెదము ఈ కథలు నీకు చాలా మేలు చేయును, నీకే కాక, ఇకముందు యీ భూమిపై పుట్టబోవు మానవులందరకూ మేలు చేకూర్చును.

''సామాన్య మానవుల జీవితము గురించి యోచించుము. వారు అనేక బంధములలో — యింటిపై వ్యామోహము, భార్యా పిల్లలపై అనురాగము, ఆస్తిపాస్తులపై మమకారము — చిక్కుకుని యున్నారు వారికి ఆత్మానుభూతిపొందు నేర్పు తెలియదు. జీవించు కొద్ది కాలములో మానవులు యెన్నో విషయములను తెలుసుకొనవలసి యున్నది కాని మానవుడేమి చేయుచున్నాడు? సగము జీవితము నిద్రయందు గడపును మిగిలిన కాలము బాల్య యౌవనములతో గడచిపోవుచున్నది భౌతిక సుఖానురక్తుడై రావిలన కలిగే బాధకు గురియగుచున్నాడు మృత్యువు పొంచియున్నదను సత్యమును గురించి యెన్నడూ ఆలోచించడు ప్రతిరోజూ తనచుట్టూ మరణించు వారిని చూచుచున్నప్పటికీ, తనకు మృతి సంభవించునని తలంపడు కాలము వేగముగా గతించి, మృత్యు సమీపమునకు చేరువవుచున్నానని గ్రహింపడు ఈ ప్రపంచమనే బంధము నుండి ముక్తికోరు వానికి జీవితాంతమందు భగవంతుని చింతించుట యొక్కటే అతి సులభమైన మార్గము బ్రహ్మత్వమును పొందిన ఋషులు కూడ నారాయణుని కీర్తించి పరమానందము పొందెదరు. గతించిన కాలములో భగవంతుని తలచలేదని విచారించవలసిన పనిలేదు. శ్రద్ధతో కేవలం ఒక ముహూర్తకాలము మాత్రమే భగవంతుని స్మరించి తరించవచ్చును

''ఖట్వాంగుడను రాజు ఉండెను. అతడు తాము జీవించుటకు ఒక ముహూర్త కాలము మాత్రమే మిగిలియున్నదని తెలిసికొనెను అప్పుడతడు దేవతలతో స్వర్గమున నుండెను ఖట్వాంగుడు వెంటనే స్వర్గము విడిచిపెట్టి భూలోకమునకు వచ్చెను ఆ ఒక్క ముహూర్త కాలములో భగవంతుని ధ్యానించి,

నారాయణుని పాదములు చేరెను. ఓ పరీక్షిత్తూ! భగవంతుని చింతించుటయను నీ మంచి కార్యము చేయుటకు నీకు నిండు యేడు రోజులున్నవి భగవంతునిపై నీ మనసు లగ్నమగునట్లు నీకు సహాయపడెదను''.

19 ధారణ

''మృత్యువు సమీపించుచున్నపుడు మృత్యుభయమును విడనాడవలెను త్యాగమను కత్తితో భార్య, పిల్లలు, ఆప్తసాన్నిహితులతోనున్న బంధములను తెగనాడవలెను గృహము విడచి, పుణ్య తీర్థములో స్నానమాచరించి ధ్యానమునకు కూర్చొనవలెను. ధ్యానము సరియు ప్రక్రియను నేను వివరముగా తెలిపెదను

''ప్రాణాయామముతో మనస్సును నిశ్చలముగా ఉంచవలెను 'ఓం' అను యేకాక్షరమును పదే పదే ఉచ్చరించవలెను. మనస్సును నిగ్రహించిన తర్వాత, రథసారథి వలె బుద్ధి కళ్ళెము పట్టుకుని మనస్సును భగవంతుని మనసు గానించు మార్గమున తీసుకువెళ్ళగలదు మనస్సు ఇంద్రియములకు వశము కాకుండ చూడవలెను భగవంతునిపై దృష్టిని కేంద్రీకరించుటకు అష్టాంగయోగమనే ప్రాథమిక యోగ ప్రక్రియ సహాయపడును. ఈ యోగము ఎనిమిది గుణములతో కూడుకుని యున్నది ఈ గుణములన్నీ నీలోని అంతర్భాగములు కావలెను. అవి యేవనగా: అహింస - యితరులకు హాని కలిగించకుండుట; సత్యము - నిజము పలుకుట ; అస్తేయము - యితరులకు చెందిన వాటిని దొంగిలించకుండుట, బ్రహ్మచర్యము - ఇంద్రియములను నిగ్రహించుట, అపరిగ్రహము - యితరుల నుండి వస్తువులను గ్రహింపకుండుట, శౌచము - లోపల బయట నిర్మలముగా నుండుట, తపస్సు - సాధన చేయుట; స్వాధ్యాయము - శాస్త్రములను చదివి వాటిని తెలుసుకొనుట ఈ ఎనిమిది గుణములను ధారణ అందురు, యిది తరువాత చేయు ధ్యానమునకు వాని

''నిశ్చలమైన మనస్సుతో భగవంతుని రూపమును దర్శించవలెను. భగవంతుని రూపమే మనస్సంతా నిండియుండవలెను. ఇది సాధించిన తర్వాత తామస స్వభావము చేత మానవునికి భ్రమ కలుగుట కాని, రాజస వ్యవహారముచేత ప్రపంచిక విషయములపై దృష్టి మరలుట గాని జరుగదు. ప్రాణాయామ మాత్రము క్రమముగా పరిగా కూర్చుని సరియైన పద్ధతిలో ఉచ్ఛ్వాస నిశ్వాసములను నియమించుటలో ఆరితేరి ఇంద్రియాల బంధములను త్రెంచుకున్నచో ధారణచేయు శక్తి గలుగును ధారణ చేయునపుడు భగవంతుని రూపము మనస్సున నిశ్చలముగా నుండవలెను. విరాట్ పురుషుడే తలంచవలెను

''విరాట్ స్వరూపము భూత భవిష్యద్వర్తమానములతో కూడినది ఇదివరకు జరిగినవి, ప్రస్తుతం జరుగుచున్నవి, ముందు జరుగనున్నవి - అన్నియు విరాట్పురుషుని యందే యుండును విరాట్పురుషుడు యేడు పదార్థముల ఆవరణంలో నున్నాడు. వీటిని ఆవరణ లందురు. ఇవి . పృథ్వి - భూమి, అప్పు - జలము, తేజస్సు - అగ్ని, వాయు - గాలి; ఆకాశము - అహంతత్త్వము, మహత్తత్త్వము. విరాట్ పురుషుని పాదముల చర్మమే పాతాళము, పాదములే రసాతలము, కాలి వెనుకభాగము మహాతలము; మోకాళ్లు సుతలము; రెండు తొడలు వితల శీతలములు; వడుము భూతలము.

''ఆకాశము విరాట్పురుషుని కడుపు, తేలికగానుండు గుండె సువర్లోకము; మెడ మహర్లోకము, ముఖము జనలో కోకము, సహస్ర శీర్షములు సత్యలోకము ఇంద్ర పాలితులైన దేవతలు విరాట్పురుషుని చేతులు. నాలుగు దిక్కులు అతని చెవులు. అశ్వినులు ముక్కు రంధ్రములు, అగ్ని అతని నోరు, సూర్యుడు అతని నేత్రములు రాత్రి పగలు అతని కంటి రెప్పలు జలము అతని నోటిలోని ఉపరిభాగము. రుచి అతని నాలుక వేదములు అతని తల; యముడు అతని దంతములు చిరునవ్వు మాయ; కనుచూపు సృష్టి సముద్రము కడుపు, పర్వతములు యెముకలు. వదులు అతని శరీరములోని నరములు, వృక్షము లతని వెంట్రుకలు. కాలము దీర్ఘమైన అడుగు; వాయువు అతని శ్వాస; పెక్కు గుణములు అతని లీలలు. మేఘములు అతని చూపులు, సాయం సమయము అతని వస్త్రములు అతని హృదయము అవ్యక్తము, మనస్సు చంద్రుడు, రుద్రుడు అహంకారము స్వాయంభూమనువు అతని బుద్ధి గంధర్వులు చారణులు సంగీత స్వరములు, అప్సరసలు స్మృతులు ఈ పదజాలముతో వేదములు విరాట్ పురుషుని వర్ణించెను. విరాట్ పురుషుని రూపముపై మనసు లగ్నము చేయవలెను

''ఈ విధముగా మనసును లగ్నము చేయుటలో ఆరితేరిన తర్వాత, భగవద్రూపమును హృదయములో దర్శించవలెను అనంతుడనే సర్పముపై, నారాయణుడు ప్రవ్వళించిన రూపమును కాంచవలెను మనస్సును స్తంభింపజేసి లగ్నము చేయగలిగిన మానవుడు యీ రూపమును చూడగలడు దీనిని సాధించిన తర్వాత అతి సులువుగా ప్రాణము శరీరమును వీడి భగవంతుని చేరగలడు. ధారణ ఆఖరి దశ ముందు భగవత్కథలను వింటూ కాలమంతయూ గడపవలెను నారాయణుని కీర్తనలను వినని మానవుని చెవులు రెండు రంధ్రములు మాత్రమే నారాయణుని వైభవము నుచ్చరింపని నాలుక, వర్షా కాలములో బెక బెకమను కప్ప నాలుక కంటె భిన్నము కాదు నారాయణుని పాదములకు వంచనట్టి తల కేవలము బరువు మాత్రమే చేతులకు సుగంధము పూసి అలంకరణలు చేసినప్పటికీ, అవి నారాయణుని పువ్వులతో పూజింపకున్న, శవము చేతుల వంటివే యగును. నారాయణుని సుందర రూపమును కాంచని కనులు నెమలి పింఛముపై నున్న కనుల వంటివే యగును. పవిత్ర తీర్థములకు ప్రయాణము చేయని పాదములు వృక్షముల వేరుల వంటివే యగును

''పుణ్యాత్ముల పాద ధూళిని తన తలపై ధరించని మానవుడు శవముతో సమానము భగవంతుని కథలు వినగా యెవని శరీరము పులకరించక, కనులు చెమర్చక యుండునో, అట్టివాని హృదయము పాషాణమని యెంచవలెను. ఇట్టి మానవులు దురదృష్టవంతులు. కాని వీరు కూడను జీవితాంత్య కాలములో నారాయణుని కథలు విని చింతించినచో తప్పక తరింపగలరు

''కాబట్టి నీకు భాగవత పురాణమంతయు యీ వారము దినములలో వివరముగా తెల్పెదను నీ మూలముగా మానవజాతి కంతకూ భవిష్యత్తులో మేలు కలుగును''.

శుకుడు తన మనస్సునందు నారాయణుని ఆవాహనచేసి, భాగవత పురాణ కర్త, తన తండ్రియైన వ్యాసునకు నమస్కరించెను. అటు తర్వాత భాగవత పురాణమును చెప్పుట ప్రారంభించెను.

20 ప్రభాసలో దారుణకాండ

దురదృష్టకరమైన ఆ రోజున హస్తినాపురము విడచి విదురుడు భారత వర్షములోని పుణ్యనదులను సందర్శించవలెనని నిశ్చయించుకొనెను. నారాయణుని పాదములే పావనమైన పుణ్య తీర్థములన్నిటి యందు స్నానమాచరించవలెనని తలంచెను. మొరట బృందావనము వెళ్ళి, కృష్ణునికి ప్రీతికరమైన గోవర్ధన పర్వతము వీడలో కొంత కాలముండెను. బాల్యమందు అచ్చట కృష్ణుడు గడిపిన విషయము తలచుకొని విదురుడు కొంత మనశ్శాంతి పొందెను. నారాయణుడే కృష్ణుడుగా అవతరించెనని భీష్ముడు చెప్పిన విషయము జ్ఞప్తికి వచ్చి, గోవర్ధన గిరి అదృశ్యము తలచుకొనగా విదురుని కనుల నుండి నీరు జాలువారెను. బాల్యమునందు ఇప్పుడున్న బరువు బాధ్యతలు లేకుండ, గోవర్ధన పర్వత సానువులందు సంచరించిన బాలకృష్ణుని తలచుకొనెను భగవంతుని అవతారమైనప్పటికీ, మానవులమ రక్షించుటకు వారిలోనొకడుగా సంచరించిన కృష్ణుని తలచుకుని ఆనందించగా, విదురుని ముఖము మందహాసముతో మెరసెను కొన్ని రోజుల తర్వాత బృందావనము మండి ఉత్తర దిక్కుగా ప్రయాణము జేసెను. అనేక తీర్థములు, క్షేత్రములు సందర్శించెను. దీర్ఘ ప్రయాణము చేసి చివరకు కృష్ణునికి ప్రీతికరమైన ప్రభాస తీర్థము చేరెను అక్కడ ఉండగా కౌరవుల వినాశము, యుధిష్ఠిరుడు చక్రవర్తి యగుట వినెను. వైరాగ్యముతో నున్నప్పటికీ, విచారముతో విదురుని హృదయము ద్రవింపగా, సరస్వతీ నదీతీర ప్రాంతమునకు నడచి వెళ్ళెను. అక్కడ నుండి అనేక తీర్థములు సందర్శించి, తిరిగి యమునా నదీ తీరమునకు వచ్చెను అచ్చట కృష్ణుని చెలికాడైన ఉద్ధవుని కలుసుకొనెను.

వారిరువురు కలుసుకుని చాలా కాలమయ్యెను. వారి కనులలో అశ్రువులు చిందగా ఒకరినొకరు గాఢముగా ఆలింగనము చేసుకొనిరి. విదురుడు తనను తాను సముదాయించుకుని యిట్లనెను ''ఆహా నుదినము! చాలా సంవత్సరముల తర్వాత నిన్ను కలుసుకొనుట సంభవించెను. బలరామకృష్ణులు యెట్లున్నారో చెప్పుము? ద్వారకలో అందరూ యెట్లున్నారు? ఇదివరకు వలెనే సాత్యకి భీకరముగా నున్నాడా? ప్రద్యుమ్నుడెట్లున్నాడు? అందరి విషయమూ విపులముగా చెప్పుము ద్వారకలో అందరి క్షేమము తెలిసి చాలా కాలమైనది. నేను తీర్థములు సందర్శించుచున్నాను అవన్నీ తెలుసుకొనవలెనని చాలా ఆత్రముగా మున్నది యుధిష్ఠిరుడు మహారాజైనట్లు వినియున్నాను వా సోదరుడు ధృతరాష్ట్రుని కుమారుడైన దుర్యోధనుడు మన్ను హస్తినాపురము విడిచి వెళ్ళమని చెప్పిన విషయము వినియుందువు అప్పటి నుండి నేనిట్లు ఒక ప్రదేశము నుండి మరొక ప్రదేశమునకు సంచారము చేయుచున్నాను. నారాయణుడే మానవ రూపములో, ధర్మము ప్రతిష్ఠించుటకు, అహంకారపూరితులైన రాజులను అణచివేయుటకు అవతరించెనని గ్రహించినాను వీరు మూడు రకములైన మదములతో విండియున్నారు. అవి : విద్యా మదము, ధన మదము, కుల మదము. ఏ ఒక్కటియైనను మానవుని పతనము గావించును. ఇక మూడు ఒకటిలో మూర్తీభవించినచో, అతడు మదమెక్కి చేయు పాపకార్యములు తీవ్రముగా మండునటకు సందేహముండునా? అట్టి రాజు లనేకమంది యీ లోకమున గలరు వారి నొక్కొక్కరినే భగవంతుడు నిర్మూలించెను. ఈ మహత్తర కార్యము పూర్తిగావించిన తర్వాత బహుశా విశ్రాంతి తీసుకొనుచుండెను కాబోలు. ప్రస్తుతము భగవానుడైన కృష్ణుడు తన నిరామ కాలము నెట్లు గడుపుచుండెను? కృష్ణుడు, యాదవులు యెట్లున్నారు?'' ఉద్ధవుడు ఒక క్షణము మౌనము వహించెను అతని ఆలోచనలు బాల్యము నుండి కృష్ణునితో గడపిన రోజులపైకి మరలెను. ఆ ఒక్క క్షణము ఉద్ధవుడు యీ ప్రపంచముతో సంబంధము లేక యుండెను. గతించిన స్మృతులు జ్ఞప్తికి రాగా అతని కనులు ఆనందముతో

చెమర్చెను తిరిగి యీ ప్రపంచములోనికి వచ్చి, కములు తుడిచికొనుచు యిట్లనెను ''మిత్రమా! నీ ప్రశ్నలు వాకు విచారము కల్గించుచున్నవి నీకెట్లు చెప్పను? కృష్ణుడిక లేడు''.

విదురుడు నిశ్చేష్టుడయ్యెను ఉద్ధవుని పలుకులు సరిగా గ్రహింపలేకుండెను విదురుని పరిస్థితి చూసి ఉద్ధవుడు విచారముతో యిట్లనెను. ''ఇది నిజమే కృష్ణుడు నిర్యాణము చెందెను కృష్ణుని నిర్యాణములో యీ భూమిపైనున్న వైభవమంతయు అంతరించెను కృష్ణుడు నారాయణావతారమని గుర్తించని యాదవుల అజ్ఞానము వాకు విచారము కలిగించినది ఓ విదురా! సముద్రములో చంద్రుడు ప్రతిబింబించినపుడు సముద్రములోని చేపలకు అది చంద్రుడని తెలియదు అది మరియొక చేప అని అని భావించును అదే రీతిగా యాదవులు కృష్ణుని మరొక యాదవుడుగా మాత్రమే గుర్తించిరి. వారందరికంటె గొప్పవాడని, తెలివైనవాడని యాదవులకు తెలుసును అందుచేతనే ''యాదవోత్తము''డని కృష్ణుని పిలుచుచుండిరి అంత మాత్రమే యాదవులందరూ మరణించిరి. నేనొక్కడనే మిగిలియున్నాను''

''అదెట్లు సంభవించెను?'' ఆశ్చర్యముతో విదురుడడిగెను ''ఒక్కసారిగా యాదవులందరూ యెట్లు మరణించిరి? అంతయూ వివరముగా చెప్పుము విని నేను భరించగలను''.

ఉద్ధవుడిట్లు చెప్ప మొదలిడెను ''ఒకప్పుడు కొందరు యాదవ యువకులు ద్వారకానగరమునకు వచ్చిన ఋషులను అగౌరవించి వారికి ఆగ్రహము కలిగించిరి జాంబవతి కుమారుడైన సాంబునికి గర్భముతో నున్న స్త్రీ వేషము వేసి, ఆడబిడ్డ కలుగునా, మగబిడ్డ కలుగునా యని ఋషులను ప్రశ్నించిరి ఋషులు ఆగ్రహావిష్టులై 'ఈమె ముసలమును ప్రసవించును అది యాదవ కులమునంతను సమూలముగా నాశనము చేయు'నని

సాంబుడు ముసలమును ప్రసవించెను, అనగా, సాంబుని స్త్రీ వేషము తీసివేయగా ఒక బరువైన యినుపగుండుగల రోకలిని ఆ యాదవ యువకులు కనుగొనిరి. అది చూచి వారు భయభ్రాంతులై, బలరామకృష్ణుల వద్దకు వెళ్ళి జరిగినదంతయూ వివరించిరి బలరామునికి తీవ్రముగా కోపము వచ్చెను బలరాముడు వారిచేత దానిని పొడి అగునట్లు అరగదీయించి సముద్రములో పారవేయించెను ఆ తర్వాత ఆ విషయము బలరాముడు పూర్తిగా మరచిపోయెను కృష్ణుడు మాత్రము మరువలేదు

''కురుక్షేత్ర సంగ్రామానంతరము, దుర్యోధనుని తల్లి సాధ్వి అయిన గాంధారి కృష్ణుడే ఈ ఘోర యుద్ధమునకు కారణమని తలచి అతనిపై ఆగ్రహము చెందెను 'వెదురు చెట్లు తమయొక్క రాపిడి చేత అడవినంతనూ దగ్ధము గావించునట్లు, అనూయాగ్నిచేత కౌరవవంశము నాశనమైన'దని కృష్ణుడనెను కాని రాజమాత గాంధారి అందుకంగీకరించ లేకపోయెను కృష్ణునితో ఆమె యిట్లనెను 'నీ కుటుంబము కూడ యిదే విధముగా కుటుంబ కలహము వల్లనే నాశనమగును' కృష్ణుడు తలవంచి, చేతులు జోడించి, ఆమె శాపమును తీసుకొని, 'తల్లీ! ఇది వరమే, శాపము కాదు' అనెను.

''కొన్ని సంవత్సరములు గడచెను కులక్షయము సంభవించు రోజు సమీపించినదని కృష్ణుడు తెలుసుకొనెను యాదవులందరినీ ప్రభాస తీర్థమునకు వెళ్ళి అక్కడ కొంతకాలము గడపుడని పంపెను వారందరూ సంతోషముతో వెళ్ళిరి

''ఒకరోజు వారందరూ మద్యము సేవించి మైకముతో నుండిరి ఆ మైకములో వారేమి మాట్లాడునదీ,

వారేమి చేయువరీ వారికే తెలియుటలేదు. ఒకరినొకరు తిట్టుకొనుచూ పోట్లాడుకొనుచుండిరి ఈ పోట్లాట కొంతసేపటికి బాగా విజృంభించి, ఒకరినొకరు చంపుకొనుట మొదలయ్యెను. వారి వద్ద ఆయుధములు లేకపోవుటచేత, అక్కడ సముద్ర తీరమున పెరుగుచున్న పొడుగైన రెల్లు గడ్డిపోచలను ఊడబెరికి వాటితో ఒకరినొకరు కొట్టుకుని చంపుకొనుచుండిరి.

''ఇదివరలో సముద్రములో పారవేసిన ముసలము పొడియే యిప్పుడు పొడుగైన గడ్డిపోచలుగా పెరిగినవి. ఒక్కొక్క గడ్డి పోచ ఒక్కొక్క అస్త్రమై యాదవ, భోజ, అంధక వృష్ణి కులమును సమూలముగా నాశనము గావించెను. ఇదంతయు కొద్ది క్షణములో జరిగెను.

''వారి నుండి కృష్ణుడు దూరముగా వెళ్ళి, ఒక అశ్వత్థ వృక్షము క్రింద కూర్చుండగా నేను చూచితిని కృష్ణునితో నేను కూడ వచ్చెదనని చెప్పగా, వద్దు బదరికాశ్రమము వెళ్ళుమనెను. నేనందు కంగీకరించక యిట్లంటిని. 'కృష్ణా! నీవు లేని యీ లోకములో నేను జీవింపను. దయచేసి నన్ను నీతో గొనిపొమ్ము' ఇంతలో మైత్రేయ మహర్షి అచటికేతెంచెను

''కృష్ణుడు వానివైపు జూచి యిట్లనెను. 'ఉద్ధవా! వా మాట వీవు వివరింపుము నీవు నాతో రాతగదు. నీవు చేయవలసిన కార్యమొకటి యున్నది. వీకు సత్యమును బోధించెదను. బ్రహ్మ విద్యను నీకెఱుక పరతును నీవు లోకములో సంచరించి వద్దు చేరుట యెట్లో తెలియని వారందరికీ, ఈ బ్రహ్మ విద్యను బోధించవలెను'

''నాకు బ్రహ్మ విద్యను బోధించి వద్దు వెళ్ళుమని చెప్పెను నేను వెళ్ళిన తర్వాత కృష్ణుడు, పద్మాసనము వేసి పాదముంమ తన తొడలపై పెట్టి, యోగ సమాధిలో మండెను

''కొంత దూరము మండి ఒక బోయవాడు లేడిపైనున్న యెడమ పాదమును చూచెను గులాబి రంగులో మున్న పాదము, పచ్చని పట్టు వస్త్రమును చూసిన బోయవానికి అది లేడియను భ్రాంతి కలిగెను వెంటనే బాణము విల్లుతీసి ఆ బోయవాడు గురిపెట్టి వదలెను కృష్ణుని పాదములో అది గుచ్చుకొనగా ఆ వెంటనే కృష్ణుడు మరణించెను. అప్పుడు నేను బదరికి వెళ్ళు త్రోవలో నుంటిని''

కనులలో అశ్రువులు ధారగా కారుచుండగా విదురుడు వినుచుండెను ఉద్ధవుని చూచి జాలితో నిండిన స్వరముతో, ''కృష్ణుడు బోధించిన బ్రహ్మ విద్యను నాకు దయచేసి చెప్పుము. నాకు యిప్పుడు యెంతగా అది అవసరమో నీకు తెలియనిది కాదు''.

ఉద్ధవుడు విదురునితో నిట్లనెను. ''మిత్రమా! నీకు బోధించవలసినది నేను కాదు మైత్రేయుడు. నీవు మైత్రేయుని ఆశ్రమమునకు వెళ్ళి, అతని వద్ద బ్రహ్మ విద్యను వేర్వవలసినదని నీతో చెప్పుమని కృష్ణుడు నాకు చెప్పెను. దయచేసి మైత్రేయుని వద్దకు వెళ్ళి అతని వద్ద వేర్చుకొనుము''. విదురునికి వీడ్కోలు చెప్పి, ఉద్ధవుడు ఉత్తరమున మున్న బదరికాశ్రమము దిక్కుగా పయనించెను కో చాలా కాలము క్రిందట తమ్ము చేసిరి.

21 ప్రారంభములో

గంగా నదీతీరమున నున్న మైత్రేయుని ఆశ్రమము వైపుగా విదురుడు ప్రయాణముచేసి, అచటకు చేరెను మైత్రేయ మహర్షికి ప్రణామము అర్పించి, ఉద్ధవునితో జరిగిన సమావేశము గురించి తెలిపి విదురుడిట్లనెను ''భవగంతుడు ఉద్ధవునకు బోధించిన బ్రహ్మ విద్యను మీ వద్ద నేర్చుకొనుటకై వచ్చితిని. మీరు నాకు బోధించగలరని చెప్పెను నేను మీ వద్ద నేర్చుకొనుట కృష్ణుని అభిమతమని ఉద్ధవుడు చెప్పెను''

అంత మైత్రేయుడిట్లనెను ''నీవు వచ్చుట వాకు సంతోషముగా నున్నది నిన్ను వేధించుచున్న సమస్య చెప్పుము నీ సందేహములు తీర్చుటకు ప్రయత్నించెదను''

విదురుడిట్లు సమాధానమిచ్చెను. ''బుధవర్యా! ఈ లోకములో అనేక రకములైన వ్యక్తులతో యిన్ని సంవత్సరములుగా జీవించియున్నాను. సత్పురుషులను కాపురుషులను గూడ యెఱుగుదును ఈ యిరువురిలో అనేక భేదములున్నప్పటికీ, ఒక విషయములో వారిరువురికీ భేదము లేకున్నది మానవులు చేయు కార్యముల వెనుకనున్న కోరిక ఒక్కటే - అది ఆనందము. ఇది నేను గమనించిన విషయము కాని విద్వాంసమేమనగా, వారి చర్యలు ఆనందము నిచ్చుట లేదు, సరికదా దుఃఖమును కూడ నివారించుట లేదు వారి కర్మలు దుఃఖమునే - ఆనందమును కాదు - ఫలముగా అందిస్తున్నవి దీనిని తప్పించు మార్గము వేఱొకటి లేదా? అని నాకు నేనే ప్రశ్నించుకున్నాను అనేక సంవత్సరముల నుండి నన్ను వేధిస్తున్న యీ సమస్యకు యేదైన సమాధానము కందా?

''తాను చేయు కర్మల ఫలితముగా కలిగే దుఃఖమును నివారించుటకు మానవుడేమి చేయవలెను? నా ప్రశ్నకు సమాధానము లభించినదని భావించితిమి భగవత్కథను వినుచూ, భగవంతుని నిత్యము చింతించినచో యీ దుఃఖమును నివారించవచ్చును. భగవంతుని భక్తులైన మీ వంటి ఉత్తమ పురుషులు ఒకే ఒక్క ప్రయోజనముతో జీవించుచున్నారు అది యేమనగా తప్పుదారి తొక్కు మానవాళిని భగవంతునివైపు మరల్చి, భగవంతుని వైభవమును వివరించు కథలు చెప్పి, వారు భక్తిమార్గము ననుసరించునట్లు చేయుట దయచేసి భగవంతుని చేరు మార్గము నాకు బోధించి, నా ద్వారా యావత్ప్రపంచమునకు తెలియజెప్పవలెనని కోరుచున్నాను భగవత్కథ వినుట యెంతో సంతోషదాయకము. వ్యాసమహర్షి మహా
రకూ బోధించెను ఆ కథను వివరించుచు, మానవులు అవలంబించ వలసిన నడవడిని విపులీకరించెను మమకారము దుఃఖమువకు దారితీయునని వ్యాసుడు బోధించెను మరియు అనేక ధర్మ సూక్ష్మములను బోధించెను. కాని యింకను తెలుసుకొనగోరుచున్నాను నారాయణుని కీర్తనములతో తన్మయత్వము చెందవలెనని ఆకాంక్ష. నారాయణుని వివిధ అవతారములకు సంబంధించిన కథలను వివరించి చెప్పవలెను ఏయే కార్యమును భగవంతుడు చేయగా, యీ లోకము మరల మరల పావనమైనదో వాటిని వివరించవలెను.''

మైత్రేయుడు చిరునవ్వుతో ఆమోదపూర్వకముగా యిట్లనెను ''ధర్మమూర్తిగా అవతరించిన నీవంటివారు కాక వేరెవరు యిట్టి ప్రశ్నల నడుగుదురు? నిన్ను చూడగా నాకు ఆనందము కలుగుచున్నది. భగవంతుని కథ సర్వమూ నీకు తెలుపుటకన్న సంతోషింపదగినది వేరేదియులేదు ప్రారంభమునుండి మొదలుపెట్టి చెప్పెదను''

''ఇది గొప్ప ప్రళయావంతరము జరిగినది. భూమి అంతయూ నీటిలో మునిగియుండెను మహాప్రళయము సంభవించిన తర్వాత నారాయణమూర్తి యోగ నిద్రలో నుండెను. ఆదిశేషువిపై పరుండియుండగా, యావత్ప్ర పంచము అతనియందు లీనమై కల్పాంతంలో అగ్ని రగిలియున్నట్లుండెను

''త్రిగుణములు సమవిభక్తముగా నుండుటచేత యెట్టి కార్యము జరుగకుండెను ఆ విధముగా చాలా కాలముండెను. తర్వాత త్రిగుణములు వ్యత్యస్తమై సమత్వము తప్పెను. అంతట నారాయణుని నాభి నుండి సన్నని కాడ వంటిది ఆవిర్భవించెను. ఇది వ్యక్తమైన రజోగుణ స్వరూపము కొంత కాలమునకిది పెరిగి అందునుండి పద్మము వికసించి ప్రకాశించెను. ఆ పద్మమునందు నారాయణుడు ప్రవేశించి బ్రహ్మగా రూపొందెను. తనకు తానుగా పుట్టినట్లు భావించిన బ్రహ్మ వేరుమొన మొదలుగా తెలిసికొని యున్నట్లు తలంచెను. 'కిగా మన్నట్లు గుర్తించి, విశాలమైన కమలంతో చుట్టూ పరికించి చూడగా, తన వాలుగు ముఖములు వాలుగు దిక్కులను చూచుచున్నట్లు గోచరించెను. తన చుట్టూ జలము ఆవరించి యుండుట చూచెను ఇంకేదియు అతనికి కానరాలేదు. సముద్రములో అలలు చేయు శబ్దమును మాత్రము వినెను. క్రిందకు చూడగా తానొక పద్మముపై ఆసీనుడైయున్నట్లు గుర్తించెను. కాని పద్మము యొక్క కాండమునకు మొదలు యెక్కడో చూడలేకుండెను. కాండములో ప్రవేశించి క్రిందకు ప్రయాణము చేసెను అడుగువ యేదియు అతనికి కన రాకుండెను. తిరిగి తన స్థానమునకు చేరుకొనెను. అంతట అతనికొక శబ్దము వినిపించెను. అది ''తప! తప!'' అనుచున్నట్లుండెను. ''తపస్సు చేయుము''. ''తపస్సు చేయగా నీవు అభీష్టించుచున్న దానిని కనగొనగలవు'' ఆ పద్మము నందే యుండి, మారు సంవత్సరములు తపస్సు చేసెను. ఆ మారు సంవత్సరములు ధ్యాన నిమగ్నుడై యుండెను

''అకస్మాత్తుగా అతడు తన మనసులో నారాయణుని రూపము గాంచెను. నారాయణునకు శయ్యగా నున్న ఆదిశేషుడు పద్మ కాండము వలె తెల్లగా నుండెను. అతడే అవగా ఆ నారాయణుడే 'పురుష' డని బ్రహ్మ గ్రహించెను. నారాయణుని చూచిన తక్షణమే బ్రహ్మకు జ్ఞానము కలిగెను. ఆతడేమి చేయవలెనో తెలిసికొనెను. కొత్తగా ప్రపంచమును సృష్టించుటకు పద్మము నుండి దానంసి వచ్చెను. ఎవ్వరును నేర్పకయే అనవడిన పదములతో నారాయణుని పూజించెను. నారాయణుడిట్లు పలికెను 'ప్రపంచమునను అందులో జీవరాసులను సృష్టించు కార్యము నీకు అప్పగించుచున్నాను'. 'అటులనే' అని బ్రహ్మ పలికెను.

''బ్రహ్మ మనస్సు నుండి పలుగురు ఋషుల - మనకుడు, నవంరుడు, నాతమడు, నవత్కుమారుడు - జన్మించిరి. వారితో బ్రహ్మ యిట్లనెను. 'మీరు సృష్టికార్యము చేపట్ట ప్రజోత్పత్తిని గావింపుడు'. వారు నారాయణుని పాదముల చెంత అతనిలో చక్కదనం కానరాదని తంచి సృష్టిని విస్తరింపజేయు కార్యమునకు అంగీకరించకుండిరి. బ్రహ్మకు వారిపై విపరీతముగా కోపము వచ్చెను. కాని నిగ్రహించుకొనెను. అతనిలోని మొకము కోపము పలచి పెట్టినప్పటికీ, అది మరియొక రూపమున బ్రహ్మనుదుటిపై ఆవిర్భవించెను. ఆ కోపపు యెరుపు నీల వర్ణము కలిసిన మన్నులో మండి, పుట్టిన వెంటనే యేడ్వసాగెను. 'నాకొక పేరు, ఉండుటకు స్థానము' యిమ్మని యేడ్చుచుండగా, బ్రహ్మ యిట్లనెను. 'ఏడ్వుమానుము. నీవు జన్మించినది మొదలు యేడ్చుచుండుటచేత నిన్ను రుద్రుడని పిలిచెదము. హృదయము, ఇంద్రియములు, ప్రాణము, ఆకాశము, వాయువు, అగ్ని, జలము, భూమి, మార్కండు, చంద్రుడు, తపస్సు - ఈ ప్రదేశములు నీవి. నీవు యిక్కడ నుండి వెళ్ళి నీ ప్రతి రూపములుగా సృష్టిని జరుపుము'. తరువాత తన శరీరము నుండి పదిమంది పుత్రులను సృష్టించెను. వారు : అత్రి, అంగిరసుడు, పులస్త్యుడు, పులహుడు, క్రతువు, భృగువు, దక్షుడు, మరీచి,

వసిష్ఠుడు, నారదుడు ధర్మము, అధర్మము కూడ బ్రహ్మ నుండి జనించెను. తన హృదయము నుండి కామము, రెప్పల నుండి క్రోధము పుట్టెను. అతని వీడ రూపము చెందగా, అతనికి కర్దముడవి పేరిడెను. ఈ ప్రపంచము అతని మనస్సు నుండి, శరీరము నుండి సృష్టించెను. అతని నాలుగు ముఖముల నుండి నాలుగు వేదములు పుట్టెను. తర్వాత తన శరీరమును రెండు భాగములుగా విభజించెను. ఒకటి పురుష భాగము, రెండవది స్త్రీ భాగము వారికి స్వాయంభువ మనువు, శతరూపియని పేర్లు పెట్టెను. వారికి అయిదుగురు పిల్లలు కలిగిరి ముగ్గురు పుత్రికలు - ఆకూతి, ప్రసూతి, దేవహూతి, ఇద్దరు పుత్రులు - ప్రియవ్రతుడు, ఉత్తానపాదుడు

ఆకూతి రుచి యను ఋషిని వివాహమాడెను. దేవహూతి కర్దముని, ప్రసూతి దక్షుని వివాహమాడెను వారి సంతతి, ఆ సంతతి సంతతి యీ లోకమున విస్తరించెను

22 ఆది వరాహము

స్వాయంభువ మనువు జన్మించిన వెంటనే తన తండ్రిని సమీపించి యిట్లనెను ''నేనేమి చేయవలెనో ఆజ్ఞాపించవలెను మీ ఆజ్ఞను శిరసావహించెదను''. తన కుమారుని పలుకులను విని బ్రహ్మ సంతసించి, సృష్టి కార్యము కొనసాగించమని చెప్పెను. ''తండ్రీ! అట్లే కావించెదను'' అని మనువు జవాబిచ్చెను ''కాని నేను సృష్టించువారు యెచ్చట జీవించవలెనో సూచించవలెను. నేను సృష్టికార్యము చేపట్టుటకు సంసిద్ధుడనై యున్నాను, కాని భూమి ప్రళయమందు నీటిలో అట్టడుగున మునిగిపోయినది భూమిని తిరిగి తెచ్చి స్వస్థానమునందుంచిన, మీరు కోరినట్లు సృష్టి కార్యము కొనసాగించగలము'' అని మనువు పలికెను

బ్రహ్మకు యేమియు తోచకుండెను. తనలో తానిట్లనుకొనెను. ''అట్టడుగున మునిగిపోయిన భూమిని తిరిగి బయటకు తీసుకువచ్చుటెట్లు? సృష్టి కార్యము యెట్లు జరుగగలదు? ఓ నారాయణమూర్తీ సృష్టిచేయమని నీవు నన్నాజ్ఞాపించితివి ఈ సమస్యను నీవే తీర్చవలెను'' మనసులో నారాయణుని తలంచెను నారాయణుని ధ్యానించుచుండగా, ఆకస్మాత్తుగా బ్రహ్మ ముక్కు రంధ్రముల నుండి వేలి గోరు పరిమాణములో నున్న ఒక వరాహము (పంది) ఊడివడెను. అది పుట్టిన తర్వాత తన పరిమాణమును బాగా విస్తరింపజేసెను. ఈ దృశ్యమును తిలకించిన వారందరూ నారాయణుడే, అట్టడుగున నున్న భూమిని వెలుపలికి తెచ్చుటకు, వరాహ రూపమును దాల్చెనని గ్రహించిరి.

వరాహము విపరీతమైన శబ్దము చేయగా దిక్కులన్నియు ప్రతిధ్వనించెను. ఆ శబ్దమును విని అందరూ ఉప్పొంగిపోయిరి. వారందరూ యేక కంఠముతో నారాయణుని కీర్తించిరి.

తన చుట్టూ ఉన్న వాయువును ముక్కుతో ఆఘ్రాణించి, తరువాత సముద్ర జలమును చవి చూచి, అద్భుతమైన ఆ వరాహము సముద్రములోనికి ప్రవేశించెను అకస్మాత్తుగా ఆ వరాహము సముద్రములో ప్రవేశించిన తీరు యెంతో భయంకరముగా నుండెను. ఆ బరువును మోయలేక సముద్రము ఆయాసపడుచున్నట్లుండెను. ఆ సముద్రములో యీది నీటి అట్టడుగు భాగము చేరి అచటనున్న భూమిని కాంచెను. భూమిని

తన దంతములతో పైకి యెత్తి మెల్లమెల్లగా సముద్ర ఉపరి భాగమునకు వచ్చుచుండెను. వరాహము భూమినెత్తి పైకి వచ్చుచుండగా ఒక అసురుడు అడ్డువడుచుండెను. కాని వరాహము అడ్డుపడుచున్న ఆ అసురుని హతమార్చి, తిరిగి మెల్లగా పైకి వచ్చుచుండెను. సనకుడు, అతని సోదరులు, బ్రహ్మ, మరీచి, అతని సోదరులు యెంతో ఆశ్చర్యముతో ఊపిరి బిగబట్టి వేచి చూచుచుండిరి.

వారట్లు ఆశ్చర్యముతో చూచుచుండగా, భూమిని తన దంతములతో నెత్తి పైకెగయుచున్న వరాహము కన్పించెను తన గట్టి దంతములచే భూమికి యేర్పడిన గంతలపై భూమిని దించి యుంచెను. బ్రహ్మ మొదలగు వారు వరాహమును కీర్తించిరి వారిట్లనిరి ''ప్రభువులకు ప్రభువై విన్న యజ్ఞ పురుషుడని అందరూ పూజింతురు నీవు నాలుగు వేదముల స్వరూపము వరాహ రూపము ధరించిన ఓ నారాయణుడా! నీకు చేతులెత్తి నమస్కరింతుము నీ శరీర చర్మము గాయత్రి, యితర ఛందస్సులతో చేసినది నీ నేత్రములే ఆజ్యము నీ నాలుగు పాదములతో చతుర్హోత్రమను కర్మకాండ రూపొందినది నీవు కాంచిన యీ పవిత్ర కార్యమును యెల్లరు చూచుటకు అర్హత లేదు'' ఆ తర్వాత వారు వరాహ శరీరములోని ప్రతి అవయవము యజ్ఞ కార్యమున కెంత ముఖ్యమో నరిపోల్చిరి. ఆ పిమ్మట తిరిగి వారిట్లనిరి ''నీకు మేము కృతజ్ఞులము నీ దంతములతో పైకి యెత్తిన యీ భూమి అతి రమణీయముగా మండెము. ఏనుగు తన తొండముతో నెత్తిన తమ్మి మొగ్గవలె భూదేవి కన్పించెము. సృష్టి కాంచుటకు ఆధారమైన భూమిని తిరిగి యథాస్థానమునకు తెచ్చియుంచిన నీకు మా రవ్యవాదములు తెలుపుచు ప్రణమిల్లుచున్నాము నీకు, నీ పత్నియైన భూమాతకు నమస్కరించున్నాము. జల బిందువులను నీ చుట్టూ ప్రోక్షించుట చేత స్వర్గమునన్ని పావనమైనవి నీ కేశములు విస్తరించిన ప్రదేశములు పవిత్రములై యజ్ఞములు చేయుట కనువుగా మన్నవి. నీ కరుణాపూరిత దృష్టి యెల్లప్పుడూ మాపై మెండుగాక అని ప్రార్థించుచున్నాము''.

వారి మాటలను వింటూ కొంతసేపు అక్కడ ఉండి ఆ తర్వాత వారి యెదుట నుండి వరాహము విస్మయించెను.

విదురుడు అడ్డువడి యిట్లనెను ''ఓ మహర్షీ ఈ పురాణ గాథ వినుచుండగా నా శరీరము గగుర్పొడుచు చుండెను. వరాహము వెలుర్కొన్న ఆ అసురుడెవరు? వరాహ రూపములో నారాయణుడు హిరణ్యాక్షుడనే అసురుని చంపివట్లు వివియున్నాము. బహుశః అతడే యీ అసురుడై యుండవచ్చు. కేవలము ఒక అసురుని చంపుటకే నారయణుడు దిగి వచ్చెనా? ఆ వృత్తాంతమేదో వివరముగా చెప్పుము''.

మైత్రేయుడిట్లనెను. ''హిరణ్యాక్షుని వృత్తాంతము తెలుసుకొనవలెనన్న అనేక సంవత్సరములు వెనకకు వెళ్ళవలసి యున్నది''.

23 దక్ష పుత్రిక దితి

మరీచి కుమారుడు కశ్యప ఋషి అతడు దక్షుని పదుమ్గురు పుత్రికలను వివాహమాడెను. వారిలో దితి ఒకతె.

ఒకరోజు సాయం కాలము దితి తన భర్త వద్ద నిలుచుండెను అప్పుడే కశ్యపుడు అగ్నిలో హవిస్సు వేల్చి సాయం పూజ ముగించెను దితి భర్తతో సంయోగము కొరకు ఉవ్విళ్ళూరుచున్నది. ఆమె భర్తతో అతి మెల్లగా మృదు స్వరముతో యిట్లనెను. ''నాథా! నా శరీరమును కామాగ్ని దహించుచున్నది నా కోరిక తీర్చి నన్ను సంతోషపెట్టుము. మన్మథ బాధ భరించలేనంతగా ఉన్నది'' కశ్యపుడు మాటాడక మౌనముగా మండెను. ''దయచేసి నన్ను కరుణించి నా బాధను తీర్చుము'', అని ఆమె మరల పలికెను. ఆమె అవయవ సౌందర్యమును, ఆమె కనులలో ప్రస్ఫుటముగా గోచరించే కామవాంఛను కశ్యపుడు లెంకించెను ఆమెతో ప్రేమ పూర్వకముగా కశ్యపుడిట్లనెను ''ప్రేయసీ! తప్పక నిన్ను సంతోషపెట్టెదను. పురుషుడు జీవిత సముద్రము దాటుటకు భార్య నావ వంటిది జీవితములోని సుఖ దుఃఖములందు భార్య భర్తకు తోడుగా ఉండును అతనితో ఆమె ధర్మము ననుసరించును అందుకే భార్యను సహధర్మచారిణి యందురు. భర్త హృదయములో జనించి అక్కడ ఆమెకొక గౌరవ స్థానముండుటచేత వివాహిత స్త్రీని 'జయ' అందురు నీవు నా కెంతో ప్రేమ పాత్రురాలవు. కాని యిప్పుడే నీ కోరిక తీర్చమని అడగకుము

''ఇప్పుడిది సంధ్యా సమయము. ఇప్పుడిప్పుడే సూర్యుడు తన తీక్ష్ణ కిరణములను ఉపసంహరించి వెళ్ళిన దిక్కున అస్తమించుచున్నాడు ఇది పవిత్రమైన సమయం దినమంతటిలో యీ సమయం మహాదేవునికి పవిత్రమైనది ఈ సమయములో ప్రమథగణములు వెంటరాగా నెమ్మదిగా వాహ్యాళికి వెడలును ఈ సమయంలో అతడు తన మూడు కనులతో - సూర్యుడు, చంద్రుడు, అగ్ని - లోకము నంతనూ పరీక్షించును నీ తోబుట్టువు సతి భర్తయైన మహాదేవుడు, శ్మశాన భూమిలోని బూడిద కప్పిన శరీరముతో, చల్లటి గాలికెగసే యెర్రని ధూళితో నిండి అటు నిటు రేగుతున్న జడలతో, బంగారు వన్నె శరీరము బూడిదతో తెల్లబడి యుండగా, యీ లోకమును వీక్షించుచుండును. రతి క్రియకు యిది సమయము కాదు మహాదేవుని అగౌరవపరచుట యగును కొంచెము సేపు విరామించుము నిన్ను సంతోషపెట్టెదను. ఇంకక తాళిమి వహింపుము''

కాని ఆమె వినలేదు కామాగ్నికి తాళలేక ఆమె చెప్పు కారణములకు విసిగి వేసారి, క్రోధోద్దీప్తుడైన భర్త కశ్యపుడు, ఆమె పదే పదే కోరుటా బలవంతపెట్టగా, ఆమెలో క్రీడించి సంతోషపెట్టెను కామాగ్ని చల్లారి, తిరిగి నవ్యముగా ఆలోచించునపుడు, కశ్యపుడు నూహించిన ప్రమాదము జ్ఞప్తికి వచ్చి ఆమె యిట్లనెను ''కామాగ్నికి తాళలేక, నీ మాటలను నిర్లక్ష్యమును చేసి పరిసరములను గుర్తించకుంటిని. మహాదేవుని అగౌరవపరిచినావేమోనని భయము కలుగుచున్నది పుట్టబోవు బిడ్డకు మహాదేవుని ఆగ్రహము చేత యెట్టి ఆపద కలుగదని అభయమిమ్ము క్షమించి కరుణించమని మహాదేవుని వేడెదను నేను చేసిన యీ పాపము క్షమార్హమని చెప్పుము మహాదేవుడు నా సోదరి సతికి భర్త తప్పక కరుణించ గలడని భావింతును. ఏమి జరుగునో చెప్పుము నాకు భయముగా నున్నది'' చాలాసేపు కశ్యపుడు మౌనము వహించి యుండెను. చివరకు కనులు దించుకుని నిలుచున్న తన భార్యనైపు తిరిగి యిట్లనెను ''నీవు పాపము చేసితివి నా వద్దకు

వచ్చినపుడు నీ మనస్సు తుచ్ఛవాంఛలతో నిండి యుండెను. నా మాట వినకపోతివి. అంతేకాక, మహాదేవునికి గౌరవము చూపక అవమానించితివి. నీకు కలిగే యిద్దరు పుత్రులు పరమ దుర్మార్గులగుదురు. వారు యీ ముల్లోకములను వేధించుదురు. దేవతలకు వారివలన పెక్కు బాధలు కలుగును. వారు యీ భూమిపై ధర్మమును నశింపజేయుదురు. సత్పురుషులను బాధించి నీ పుత్రులు లోక కంటకులయ్యెదరు. నారాయణుడవతరించి వారి దుష్కృత్యముల నుండి యీ లోకమును రక్షించును''.

ఈ విధముగా జరుగ గలదని దితి తెలుసుకొనెను. కశ్యపుని పాదములపైబడి ఆమె యిట్లనెను. ''నాథా! మిమ్మల్ని ఒక వరమడగవలె ననుకొనుచున్నాను. నా పుత్రులు భగవంతునిచేత మరణించునట్లు చేయుము. అంతేకాని బ్రాహ్మణ శాపము చేత మరణింపకుండునట్లు చేయుము. భగవంతుని చేత మరణించిన వారికి ముక్తి కలుగును. లేకున్న, వారు మరల మరల జన్మించవలసి వచ్చును''.

ఆమె మాటలను విని కశ్యపుడిట్లనెను. ''ఎంతటి పాపమైనను ప్రాయశ్చిత్తము చేత దాని ప్రభావము తగ్గును. జరిగినదానికి నీవు పశ్చాత్తాప పడుచున్నావు. నీ పుత్రుల మరణమునకు నారాయణుడు కారణము కావలెనని కోరుటచేత అతనిని గౌరవించినట్లయ్యెను. మరియు, నన్ను క్షమించమని మహాదేవుని కోరితివి. అందుచేత నీ యిరువురు పుత్రులు నారాయణుని చేత మరణించగలరని అభయమిచ్చుచున్నాను. నీకు సంతోషము గూర్చు మరొక విషయము చెప్పదలచుకున్నాను. నీ మనుమడు నారాయణుని భక్తులలో అగ్రగణ్యుడు కాగలడు. లోకమంతయు అతని భక్తిని కీర్తించును. భగవంతుని నామమును ప్రజలుచ్చరించునంతకాలము, అతని కీర్తి చిరస్థాయిగా నుండును. అగ్నిలో కరగించి మెరుగుపెట్టిన బంగారము మాలిన్యముపోయి యెట్లు ఉండునో, అదే విధముగా మానవుల ప్రాపంచిక వాంఛలు దగ్ధమై నశించి నారాయణుని భక్తుడైన నీ మనుమనివలె నుందురు.

''అతడు ఆదర్శ భక్తుడుగా నెలుగొందును. ఎన్ని ఆటంకములు అంతరాయములు కలిగినను నారాయణునిపై భక్తి విడువక, రాత్రింబవళ్ళు భగవంతుని స్మరించును. పంచభూతములతో యేర్పడిన తన శరీరము ఉన్నంతవరకు అతనికీ భక్తి యుండును. ఆ పిమ్మట అతడు నారాయణునిలో లీనమగును. అతనికెట్టి బంధములు ఉండవు. మంచి స్వభావము కలిగియుండును. ధైర్యమునకు, కరుణకు నిలయముగా నుండును. క్రోధము, ద్వేషము లేక అందరియెడ సమభావము కలిగియుండును. అతనికి శత్రువులెవరూ ఉండరు. చంద్రునివలె చల్లదనము విరజిమ్మి ప్రకాశించును. మంచి నడవడితో అందరి హృదయములకూ ఆనందము కల్గించును. అతనికొరకై భగవంతు డవతరించును. చర్మచక్షువులతో భగవంతుని దర్శించే కొద్దిమందిలో నీ మనుమడు ఒకడు కాగలడు.

తన తెలివితక్కువ తనము చేత తన పుత్రులకు సంప్రాప్తించిన దురదృష్టము నెవరూ తప్పించలేరని దితి గ్రహించెను. ఇక ఆ విషయమై చింతించి ప్రయోజనములేదని తలంచెను. కాకపోతే తనపుత్రులు నారాయణుని చేతిలో తప్ప యింకెవరి చేతిలోనూ మరణించరని ఊరట చెందెను. అంతేకాక ఆమె మనుమడు సత్పురుషుడుగా ప్రఖ్యాతి గాంచగలడని తెలిసి సంతోషించెను. కనులవెంట నీరు రాగా తలదించుకుని భర్తసముఖమునుండి వెళ్ళిపోయెను.

24 ద్వారపాలకులు

దితి గర్భములో పుత్రులు వేగముగా పెరుగుచుండిరి. పాపమామె దేవతలకు, యీ లోకమునకు జరుగబోవు కీడు తలచుకుని భయపడెను. అందుచేత ఆమె పుత్రులను ప్రసవించక తన గర్భమునందే యుంచుకొనెను. నూరు సంవత్సరములు ఆమె గర్భమునందు వారుండిరి. ఇంతలో ఒక అద్భుతము జరిగెను. గర్భములో నున్న వారి కాంతి ప్రజ్వలించగా, దానిముందు లోకము కాంతిహీనమయ్యెను. దేవలోకమునూ, అందలి దేవతలును కూడ కాంతి విహీనముగా గోచరించిరి. వారి వైభవము మాసిపోవుచున్నదను ఆందోళనతో, సృష్టికర్తయైన బ్రహ్మవద్దకు వెళ్ళి, యీ విచిత్రమునకు కారణమేమని యడిగిరి. వారిని చూసి చిరునవ్వు నవ్వి యిట్లనెను. ''మీరు ఆందోళన పడవలసిన అవసరములేదు. కసీనం ప్రస్తుతానికి లేదు! దీనికి కారణము మీకు వివరించెదను.

''ఒకప్పుడు వైకుంఠములో నున్న నారాయణుని పూజించుటకు, నా కుమారులు సనకుడు, సనందుడు, సనాతనుడు, సనత్కుమారుడు వెళ్ళిరి. తొందరగా ఆరు ద్వారములు దాటి యేడవద్వారము సమీపించిరి. ఏడవద్వారము సమీపించి, వైకుంఠము ప్రవేశించబోవు తరుణములో ద్వారపాలకులైన జయ విజయులు ఆ ఋషులను అడ్డగించి, 'మీరు ప్రవేశించుటకు వీలులే'దనిరి. ఒక క్షణము ఋషులు వారిద్దరినీ చూచిరి. అందముగా, చక్కని వస్త్రముల నలంకరించుకున్న వారిరువురూ అహంకారపూరితులై యుండుట ఆ ఋషులు గమనించిరి. ద్వారపాలకుల మాటలను లక్ష్యపెట్టక, ఋషులు యేడవద్వారము దాటి వైకుంఠము ప్రవేశించుటకు ప్రయత్నించిరి. అంత ద్వారపాలకులు తమ చేతులలో నున్న కర్రలనడ్డుపెట్టి 'ప్రవేశించుటకు వీలులే'దనిరి.

''ఋషులకు వినుగుకలిగి కోపము వచ్చెను; క్రోధము కామమునకు తమ్ముడు. జయ విజయులను మాని ఆ ఋషులిట్లనిరి. 'భగవంతుని సన్నిధిలో యింతకాలముగా ఉంటూన్న మీలో యిట్టి దుర్గుణములుండుట ఆశ్చర్యముగా నున్నది. భగవంతుని సన్నిధిలోనే యున్నామను అహంకారము మీకు ఉన్నట్లు గోచరించుచున్నది. వారాయణుని సన్నిధి మీకు లేకుండునట్లుగా శపించుచున్నాము. మీరు కామక్రోధాది దుర్గుణములు తాండవమాడే మానవ లోకములో జన్మించెదరు. నారాయణుని సన్నిధిలో నుండుటచేత లభించిన కన్నుమిన్నుగానక, సత్పురుషులను అగౌరవపరచు స్థితికి దిగజారినారు'.

''తమకు సంభవించనున్న ఘోరదుస్థితిని తలచుకుని, జయ విజయులు సనకసనందాది ఋషుల కాళ్ళమీద పడి క్షమించమని ప్రార్థించిరి. వారి పరిస్థితికి విచారించి ఋషులిట్లనిరి. 'మీరీ శాపమునకు తగుదురని శపించితిమి. అయితే యిప్పుడు దీనిని కొద్దిగా సవరించెదము. మీరెత్తబోవు జన్మలలో యెట్లపుడూ నారాయణుని ద్వేషించుటచేత మీ హృదయములు నారాయణ భావముతో నిండియుండును'. ''జయ విజయులిద్దరూ చెవులు మూసుకుని 'శాంతం పాపం' అని ఆశ్చర్యముతో 'భగవంతుని ద్వేషించుటయా? ద్వేషమా? ఇదియెట్లు సాధ్యము' అని తలచిరి. వారి కన్నుల నుండి అశ్రువులు వర్షించుచుండెను.

''ఆ క్షణములో నారాయణుడచటికి వచ్చెను. ఋషులు అతని పూజించిరి. జయ విజయులిద్దరూ నారాయణుని పాదములను విడువకుండిరి. వారి కన్నీళ్లతో నారాయణుని పాదములు తడిసెను. వారిని లేవనెత్తి, ఋషులవైపు తిరిగి యిట్లనెను. 'మీ గొప్పతనము గుర్తింపక నా సేవకులైన వీరిద్దరు మిమ్ములను అగౌరవపరచిరి.

మీరు వీరికి శాపమిచ్చుట ఉచితముగా నున్నది. మీరు చేసినది నాకు ఆమోదమే సేవకుని దోషములు యజమానికి వర్తించును, కాబట్టి వారి పక్షమున క్షమించమని వేడుకొనుచున్నాను భక్తులంటె ప్రీతిపాత్రులు నాకు మరియొకరు లేరు. అటువంటి భక్తులకు అవమానము జరిగినచో నాకు ఆగ్రహము కలుగును. మీరు శాసించినట్లుగా వారు మానవలోకములో జన్మించి, తర్వాత నావద్దకు తిరిగి రాగలరు'

''నిగ్రహము కోల్పోయి, నారాయణునికి ప్రేమపాత్రులైన జయ విజయులను తొందరపడి శపించినందులకు, ఋషులు సిగ్గుపడి వారి తొందరపాటునకు నారాయణుడు మందలించుచుండెనా యని కల్లోలిత మనస్కులైయుండిరి. వారి ఆలోచనను తెలుసుకుని నారాయణుడిట్లనెను. 'మీరు కలవరపడవద్దు ఇంతవరకూ జరిగిన దంతయూ నాకు సమ్మతమే!' ''నారాయణుని ఆభయ వచనములు విని ఋషులు సంతృప్తులై నారాయణుని పూజించి వెళ్ళిపోయిరి జయ విజయులతో నారాయణుడిట్లనెను 'ఋషుల శాపమును నేను సరిదిద్దగలను, కాని నేనట్లు చేయను బ్రాహ్మణుల శాపము వృధా కారాదు మీరిద్దరూ మానవలోకములో జన్మించక తప్పదు మీకు మూడు జన్మలు కలుగును మొదటి జన్మములో క్రోధము చేత మీకు వినాశముకల్గును. రెండవ జన్మలో కామము చేతను, ఆఖరి జన్మలో మదము చేతను మీరు చేయు కార్యములు కలుషితమై మీకు వినాశము తెచ్చును. కాని మీకు ఒక పోమీ యిచ్చుచున్నాను మీరు నాచేతిలోనే మరణించెదరు చివరకు మీరు తిరిగి నన్ను చేరెదరు. మీరు నాయెడల విశేషమైన ద్వేషముతో వ్యవహరించెదరు. అదియూ ఒక విధమైన యోగమే; భక్తులకన్న మిన్నగా యెల్లపుడూ నన్నే తలంచెదరు. ఈ సంభ్రమ యోగము మీ ప్రత్యేకత మీమూడు జన్మలు ద్వాపరయుగాంతముతో పూర్తి యగుమ'.

''వారి యెదుట నుండి నారాయణు డదృశ్యుడుకాగా, జయ విజయులు భూలోకమున జన్మించబోయిరి ఈ జయ విజయులే దితి గర్భమున నున్నారని, వారి తేజస్సు చేతనే, భూలోక స్వర్గలోకములు కాంతివిహీనమైనవని, వేరే ని బ్రహ్మ తెలిపెను

నూరు సంవత్సరముల తర్వాత దితికి యిద్దరు కవలు పుట్టిరి వారికి హిరణ్యాక్ష హిరణ్యకశిపులని తండ్రి నామకరణము చేసెను వారు జన్మించునపుడు ప్రపంచమునకు సంభవి ించునట్లుగా, అనేక దుశ్శకునములు గోచరించెను.

25 హిరణ్యాక్ష వధ

కవలిద్దరూ పెరిగి మిక్కిలి బలముతో శక్తివంతులుగా రూపొందిరి వారు బ్రహ్మను గురించి ఘోరతపస్సు చేసి సృష్టికర్తను మెప్పించిరి హిరణ్యకశిపుడు మరణము కలుగకూడదని వరమడిగెను మృత్యువునకు తాను అతీతుడను కానని చెప్పి, ఆ వరము యతను బ్రహ్మ తెలిపెను. అంతట రాక్షసరాజు తన వరమును నవరించి, యిట్లు పలికెను ''నన్ను యే దేవుడుగాని మానవుడుగాని చంపకుండునట్లు వరమిమ్ము. నీవు సృష్టించిన యేవస్తువూ నా మరణమునకు కారణము కారాదు. ఎట్టి ఆయుధముచేత నేను మరణించరాదు ఎట్టి జీవపదార్థముచేతగాని జడపదార్థముచేతగాని నాకు మృత్యువు రారాదు. రాత్రియందు గాని, పగటియందుగాని నాకు మరణము కలుగకూడదు. భూమిపైగాని, ఆకాశమందుగాని, యింటిలోగాని,

యింటిబయటగాని వాకు మరణము సంభవించకూడదు'' మరణము కలుగుటకు సాధ్యమైన వాటినన్నింటిని ఊహించి వాటినుండి తనకు మరణము తప్పునట్లు వరమడిగెను ''తథాస్తు'' అని బ్రహ్మ పలికి అంతర్ధానమయ్యెను

ఇరువురు సోదరులలో కేరిరి దేవతలను వారు సులువుగా అణచివేసిరి

ఎల్లపుడూ తన తమ్మునికి సంతోషము కలిగించుటకై, హిరణ్యాక్షుడు మాతన విధానము అన్వేషించుటకై నంసిద్ధుడయ్యెను నారాయణుడు అన్ని లోకములకు ప్రభువని తెలుసుకుని, అతనిని ద్వేషించుట మొదలిడిరి నారాయణుని విర్మూలించినచో లోకములన్నీ వారి హస్తగతమగునని భావించిరి.

వరుణు డధిపతిగా నున్న ఊర్ధ్వలోకములో విభావరి అను పట్టణములో హిరణ్యాక్షుడు ప్రవేశించెను వరుణుని యెదుట నిలిచి అహంకారముతో కొద్దిగా తలవంచి, వ్యంగ్య పూరితమగు వినయముతో, ''ప్రభూ! మీరు అతి బలసంపన్నులుగా ప్రసిద్ధికెక్కిరి. మీతో పోరు సలుపు అవకాశమును నాకు ప్రసాదింపుడు ఇదివరలో మీరు దైత్యులందరినీ జయించి, రాజసూయయాగము జరిపి, యీ ఊర్ధ్వలోకమునకు అధిపతి కాగల్గిరి మీతో పోరు సలిపే గౌరవము నాకు కలిగించండి'' అని పలికి హిరణ్యాక్షుడు వికటాట్టహాసము చేసెను వరుణుడు ఆగ్రహమును నిగ్రహించుకుని వినయము నటించుచూ యిట్లు సమాధానమిచ్చెను ''హిరణ్యాక్ష! నాకు వయసు మీరినది చాలా కాలము క్రిందటనే పోరు సలుపుట విరమించితిని, నాకు పోరు సలుపు కోరికలేదు. నీతో పోరు సలుపుటకు తగినవాడు ఒక్కడే; అతడు పురాతనుడైన నారాయణుడు, అందరికీ ప్రభువు అతనితో నీవు తప్పక పోరు సల్పవలెను'' కొంతసేపు మౌనము వహించి, తిరిగి వరుణుడు, ''పీవంటి దుష్టులను హతమార్చుటకు నారాయణుడు అనేక రూపములు ధరించును నీ అహంకారమును సొగొట్టి, అతడు నిన్ను రణరంగమున కుక్కలకు, నక్కలకు ఆహారముగా విడుచును.

నారాయణుడు తనతో పోరు సలుపుటకు యిచ్చగించునని తెలుసుకుని పరమానందభరితుడయ్యెను వరుణుని చివరి వచనములు విస్మరించెను తన ప్రబల శత్రువును అన్వేషించుచూ ఆ రాక్షసరాజు సంచరించుచుండెను అట్లు సంచరించుచుండగా నారదు డెదురయ్యెను, తొందరలో నున్నట్లుగా నారదు డతి వేగముగా యిట్లు పలికెను. ''హిరణ్యాక్ష! నీవు నారాయణుని వెదకుచున్నావని, అతనితోపోరి సంహరింపనున్నావని విన్నాను ఇది నిజమేనా?''

''నిజమే'' అని హిరణ్యాక్షుడు తిరిగి, ''అవును నిజమే అనేక సంవత్సరములుగా, మీరందరూ పిలిచే ప్రభువులకు ప్రభువైన ఆ నారాయణుని అన్వేషించుచున్నానని లోకములో అందరకూ తెలుసు అతడెక్కడ దాగియున్నాడో యెవరైనను తెలియజెప్పిన వారికి నేను కృతజ్ఞుడనై యుండగలను''

''అయితే నీవు నాకు కృతజ్ఞుడవై యుండగలవు'' అని నారదుడనెను ''అతడెక్కడున్నదీ నాకు తెలుసు అది నీకు చెప్పుటకే తొందర తొందరగా నీ వద్దకు వచ్చితిని ప్రళయానంతరము భూమి యేవిధముగా రసాతలమున మునిగినదో నీకు జ్ఞాపకమున్నదా? భగవంతుడు తిరిగి రసాతలమునుండి భూమిని వెలికి తెచ్చి స్వస్థానములో నుంచుటకై వరాహరూపమును ధరించెను అతడు భూమిని బాహువులందిదుకొని సముద్ర ఉపరితలమునకు వచ్చుచుండవచ్చును నీవు తొందరగా వెళ్ళినచో అతనితో పోరు సలుపగిలవు''. నారదునికి ధన్యవాదములు తెలిపి, పవిత్ర వరాహమున్న వైపుగా హిరణ్యాక్షుడు అతితొందరగా వెళ్ళెను వరాహమువైపు తిరిగి గట్టిగా అరచుచూ హిరణ్యాక్షుడిట్లనెను ''ఓరీ మృగమా! నామాట వినుము నేను చూచుచుండగా

యీ భూమిని దొంగిలించుకొని పారిపోవచ్చునని తెలిసితక్కువగా తలచకుము. రసాతలములో నుండు మాకు బ్రహ్మ యీభూమిని యిచ్చెను. నీవు దానిని తీసుకువెళ్లుటకు వీలులేదు. నీకు భూమిపై యెట్టి హక్కు లేదు. నీవు ఒక దొంగవు. నీవు వరాహరూపము ధరించినటప్పటికీ, వాకు పరమశత్రువైన నారాయణుడవని యెఱుగుదును. నీవు సాధించిన విజయములను వినియున్నాను. ఇంత కాలము మమ్ము మోసగించి నెగ్గుకు రాగలిగినావు. నీ మాయ చేత మమ్మంత హతమార్చినావు. మాలో యెవ్వరితోనూ ముఖాముఖి పోరు సలుపుటకు ధైర్యము లేకపోయినది. అందుకే కాబోలు మాకు శత్రువులైన దేవతలు నిన్ను ప్రభువులకు ప్రభువని గొప్పగా చెప్పుచుందురు. ఇకముందు అట్లు జరుగదు. ఆరోజులు గతించినవి. నీవు నాకు చిక్కితివి నీతో పోరాడకుండా నిన్ను వదిలిపెట్టను. నిన్ను యీరోజే యమునివద్ద క్షేముగా నిలుచున్న నిన్ను తొలగించెదను''

హిరణ్యాక్షుని మాటలు లక్ష్యము చేయక సముద్రము పైకి వచ్చుటకు వరాహము ప్రయత్నించుచుండెను కాని హిరణ్యాక్షుడు వెంబడించుచూ యిట్లనెను ''నీకు సిగ్గులేదు అందుకే నానుండి పారిపోవుటకు ప్రయత్నించుచున్నావు చాలా కాలము నుండి వీకొరకై యెదురు చూచుచుంటిని నిన్ను తేలికగా వదలిపెట్టను. నన్ను తప్పించుకుని పారిపోకుము నీ గురించి వినినప్పటి నుండి నీతో పోరు సలుపుటకు నా భుజములు ఉవ్విళ్లూరుచున్నవి''.

వరాహము సముద్రముపై భూమిని స్థిరముగా నుండునట్లు చేసి, హిరణ్యాక్షునివైపు తిరిగి యిట్లనెను ''నేను మృగము కావటము చేతనే నీ మాటలను విని యూరకున్నాను కుక్కల మొరుగులను జంతువులు మాత్రమే విని యూరకుండును. నీ ప్రగల్భములు విని ధైర్యవంతులెవరు నూరకుండరు, ఊరకుండకూడదు నీవు మృత్యువు చేతిలో విమిడియున్నావు లేకున్న నీకంటె బల సంపన్నులైన వారితో యిట్లు మాట్లాడవు నీవు యిదివరకు చెప్పినట్లుగా, యెవరూ చూడకుండ యీభూమిని రసాతలమునుండి నేను దొంగిలించి తెచ్చుచుండుట నిజమే కాని యిప్పుడు నీవు నన్ను కనుగొన్నావు రాక్షసుల మార్గములో ముల్లుగా ఉంటూన్న నన్ను తొలగించి, వారి పాదములు రక్తము చిందకుండ నివారించుటకు ప్రతిజ్ఞ పట్టితినని తలికినావు నీ అసుర మిత్రుల పాదములు రక్తము చిందుట చూచి నేను సహించలేను. అంతేకాక నీవంటి ధైర్యశాలి తనమాటను వింటెట్టుకొనలేకపోవుటకూడ నేను సహించలేను అందుకే నేను ఆగినాను లేకున్న యింతకుముందే పారిపోయియుందును''

కేవలము ఒక మృగముగానున్న వరాహమును గాంచి యేవగింపు జాగుప్సతో కూడిన దాని స్వరమువిని, హిరణ్యాక్షుడు మండిపడెను. తన గదను యెత్తి వరాహమునైపు వడివడిగా వెళ్ళెను నర్తనమువలె బునకొట్టుచుండెను ఆగ్రహముతో అతని తలగిర్రుమని తిరుగుచుండెను. వరాహమును సమీపించి, తన గదతో గట్టిగా కొట్టెను. ఆ దారిమండి పక్కకు మళ్ళి, ఆ గదాఘాతము నుండి, యముని నుండి యోగివలె తప్పించుకొనెను వరాహము గదనెత్తి హిరణ్యాక్షుని నుదుటిపై కొట్టెను. హిరణ్యుడు కూడ పక్కకు తొంగి గదాఘాతము నుండి తప్పుకొనెను. ఆ విధముగా వారిరువురూ గదా యుద్ధము కొంతసేపు జరుపగా, అందరూ ఊపిరి బిగబట్టుకుని చూచుచుండిరి. హిరణ్యాక్షుడు అతి బలవంతుడు, అతని ప్రత్యర్థి సాక్షాత్తు నారాయణావతారము. వారి గదా యుద్ధమును వీక్షించుటకు బ్రహ్మ ఋషులు రసాతలమున కేతెంచిరి

తన మనస్సునందు నారాయణుని సంకల్పించి, బ్రహ్మయిట్లనెను. ''ప్రభూ! వారి తపస్సునకు మెచ్చి,

వారి పాగడ్తంకు లొంగిన ఒకావొక క్షణములో పాపాత్ములైన యీ సోదరులిద్దరికీ వరములను ప్రసాదించి మువ్వు తెచ్చితిని. నిన్ను ప్రేమించు వారందరిని వేధించుటకు వారు కృతనిశ్చయులైరి వారివలన యీ లోకము బాధపడుచున్నది అతడు చాలా శక్తివంతుడు. ఇక అతనిని హతమార్చుటలో జాగు చేయవద్దు చీకటిపడిన తర్వాత అసురుంశక్తి యినుమడించునని నేను వీకు చెప్పనక్కరలేదు ఈ సమయము అభిజిత్తు, చాలా పవిత్రమైనది ఈ పాపాత్ముని నుండి యీ లోకమును యీ క్షణమే రక్షింపుము''

భగవంతుని చిరునవ్వు యిట్లు చెప్పుచున్నట్లుండెను. ''నేను కాలమును నాకుమారుడైన బ్రహ్మ అభిజిత్తు ముహూర్తము యొక్క పవిత్రతను, రాత్రి అసురుం శక్తి నిజృంభించునని తెలుపుట వింతగా నున్నది. నేను హతమారుదునని తలంచుచున్నాడేమో''

వరాహము తన గదతో హిరణ్యాక్షుని గద్దముపై గట్టిగా కొట్టెను తన గద వడ్డుపెట్టి హిరణ్యాక్షుడు తప్పించుకొనెను అతి తెలివిగా అతను యుద్ధము చేయుచుండెను భగవంతుని గదను పిప్పిజేసి, నిరాయుధుడైన ప్రత్యర్థితో యుద్ధము చేయుట ధర్మముకారని తలచి కాబోలు హిరణ్యాక్షుడు కొంతసేపు వేచి యుండెను

ఇంతలో వరాహము తన చక్రమును తలంచగా, అది తక్షణమే చేతికందెను హిరణ్యాక్షుడు యింకమా గదను ప్రయోగించి యుద్ధము చేయుచూ, తుదకు ఆ గదను వరాహము పైకి విసరగా, వరాహము తన యెడమచేతితో దాని నందుకొనెను వరాహము దానిని తిరిగి యివ్వబోగా దానిని తీసుకొనుటకు హిరణ్యాక్షుడు నిరాకరించెను

అనేక ఆయుధములతో పోరు సలిపి, చివరకు ఒకరితోవొకరు మల్లయుద్ధమునకు తలపడిరి. చివరకు తన బలమైన చేతితో వరాహరూపములో నున్న నారాయణుడు హిరణ్యాక్షుని కొట్టి చంపెను.

26 కర్దముని తపస్సు

బ్రహ్మ తన పుత్రులైన మనువుతోను, కర్దమునితోను, దక్షునితోను ప్రజోత్పత్తిగావించమని చెప్పగా వారందు కంగీకరించిరి కర్దముడు సరస్వతీ నదీతీరమునకు వెళ్ళి అక్కడ అనేక సంవత్సరములు తపస్సు చేసెను అతని భక్తి ప్రపత్తులకు సంతోషించి నారాయణుడు ప్రత్యక్షమై యేమి కావలెనని అడిగెను కర్దముడు నారాయణుని పాదములపైబడి, కీర్తించి యిట్లనెను. ''నేను చాలా అదృష్టవంతుడను నీవు నాకు ప్రత్యక్షమైతివి. నీవే పరబ్రహ్మము నిన్ను చేరుటకు మహాత్ములు తపస్సు చేసెదరు. నిన్ను చూచిన తర్వాత యింకెట్టి కోరికకు అవకాశము లేదు

''అయినప్పటికీ, ప్రజోత్పత్తి కానించమని నాతండ్రి ఆదేశించుటచేత, తప్పనిసరిగా నిన్ను ఒక వర మడుగవలసి యున్నది అందుకు నాకొక అత్యుత్తమ స్త్రీని ప్రసాదించవలెను నావిధులను నిర్వర్తించిన తర్వాత, నా సర్వస్వమును నీకు అర్పించెదను

''నీవు కాలస్వరూపుడవు కాలచక్రము తిరుగుటకు పరబ్రహ్మమగు నీవు కీలకుడవు. అనేక వస్తువులతో

చేసిన యీ చక్రమందు పండ్రెండు మానములనే ఆకులున్నవి. ఇందు మూడువందల అరువది పర్వములు (దివములు) గలవు. చక్రము చట్రము ఆరు ఋతువులతో కూడియున్నది చక్రము అంచున కోట్లకొలది క్షణములనే వల్లు గలవు. చట్రము నాలుగు భాగములు ఒక్కొక్క భాగము మూడు మాసములకు సమానము

''కాలచక్రము యొక్క వేగము అతి భయంకరము. దాని శక్తిముందు యెవ్వరూ నిలువలేరు యావత్ప్రపంచము కాలమునకు కట్టుబడి, కాలముతో దొర్లుచున్నది. ఈ కాలవేగములో మానవులు స్వార్థపరులై తమతమ కోర్కెలను తీర్చుకొనుటలో నిమగ్నులై యున్నారు. వారికి వీగురించిన ఆలోచన లేదు వారి జీవితము వ్యర్థమై తొందరగా ముగియుచున్నది.

''అనేకులవలె నేను కూడ నిన్ను యేదైన ప్రాపంచికమైన వస్తువును ప్రసాదించమని అడుగుచున్నాను కాని నాకు ప్రాపంచిక వస్తువులపై మమకారము లేకుండునట్లు అనుగ్రహింపుము. నాతండ్రి నాకు విధించిన కర్తవ్యమును నిర్మమముగా తగిన వేర్పులో, మీరు ప్రతిపాదించిన ప్రవచనముల కనుగుణముగా నేరవేర్చునట్లు నన్ననుగ్రహింప వేడెదను వాకు యిష్టము వచ్చినపుడు యీ ప్రపంచము వదలి నిన్ను చేరుట సాధ్యమగునట్లు చేయుము ఇదే నేను కోరువరము''

నారాయణుడు భక్తుడైన కర్దమునితో చిరునవ్వు నవ్వి యిట్లనెను ''నీ మనస్సులో యేమున్నదో గ్రహించితిని ఈ కర్మభూమిపై తామరాకు మీద నీటిబొట్టువలె జీవించగోరుచున్నావని నేనెఱుగుదును నీకొక భార్యను అప్పుడే నిర్ణయించి మంచినాను నీ భక్తి నన్ను యెంతో సంతోషపరచినది.

''రెండు దినములో మనుచక్రవర్తి, అతని భార్య శతరూపి నీవద్దకు రాగలరు తమకుమార్తె దేవహూతిని నీకిచ్చి వివాహము చేయుటకు యిక్కడకు వచ్చెదరు. దేవహూతి నీకు ఆదర్శపత్నికాగలదు ఆమె తొమ్మిది మంది పుత్రికలకు తల్లి అగును. ఆమె కుమార్తెలు మరీచి మున్నగు ఋషులను వివాహమాడెదరు ఆ విధముగ నీ తండ్రి నీకు ఆదేశించిన కర్తవ్యమును నిర్వర్తించగలవు. చివర, నీవు నాకు ప్రేమపాత్రుడవగుటచేత, నీకు పుత్రుడుగా జన్మించెదను. అప్పుడు సాంఖ్య యోగమును యీ భూమిపై స్థాపించెదను''

నారాయణుడు అటుపిమ్మట అదృశ్యమయ్యెను. కర్దముడు మనవు రాకకై వేచియుండెను

కర్దముని ఆశ్రమమున కిరువైపుల సరస్వతీనది ప్రవహించుచుండెను ఆశ్రమము పక్కనే ఒక చిన్న సరస్సు నిర్మలమైన తియ్యని నీటితో నిండియుండెను. ఆశ్రమము పువ్వులచెట్లు, ఫలవృక్షములతో నుండగా, పరిమళమైన గాలి యెల్లపుడు వీచుచుండెను పవిత్రమైన ఆ ప్రదేశము నారాయణుని రాకతో మరింత పావనమయ్యెను. కర్దముని భక్తికి సంతోషింపగా, నారాయణుని కనుల నుండి ఆనందాశ్రువులు రాలెను అందుచేత ఆ సరస్సునకు బిందు సరస్సు అనిపేరు కలిగెను

27 దేవహూతి ఆగమనము

స్వాయంభువమనువు, భార్య శతరూపి, కుమార్తె దేవహూతి వెంటరాగా, బిందు సరస్సువైపు తొందరగా ప్రయాణించుచుండెను తనతో విలువైన పట్టుబట్టలు, నగలు తీసుకుని ఆశ్రమమువైపుగా ప్రయాణించెను త్వరలోనే ఆ ప్రదేశమును చేరెను సేవకులు తాము తెచ్చిన వస్తువులను తీసుకునిరాగా, మనువు ఆశ్రములో ప్రవేశించి, కర్దమునివైపు నడచెను కర్దముడు అప్పుడే నిత్యకర్మలను (అగ్నిపూజ) పూర్తిచేసెను. అనేక సంవత్సరములుగా చేసిన తపస్సు ఫలితముగా కర్దమునిలో ఒక విధమైన తేజస్సు ప్రభవించి అది నారాయణ దర్శనముతో, మరింతగా ప్రకాశింపజొచ్చెను. కరుణాపూరిత నేత్రములు మంచి శరీర సౌందర్యము కలిగిన కర్దముని జూచి మనువు సంతోషించెను మనువు కర్దముని పాదములకు నమస్కరించెను

కర్దముడు మనువును ఆశీర్వదించి అతిథులకు చేయు సపర్యలు చేసి, అర్ఘ్యపాద్యాదులను సమర్పించెను మనువు చక్రవర్తియగుట చేత అతనిని తగురీతిగా గౌరవించెను. గౌరవ మర్యాదలను వినయముతో స్వీకరించి, ఋషిపాదముల చెంత కూర్చుండెను

కర్దముడు మనువుతో మధురముగా ప్రసంగించి, అతని రాజ్యములోని ప్రజల క్షేమ సమాచారము అడిగి తెలిసికొనెను తరువాత కర్దముడిట్లనెను ''నీవంటి మహాచక్రవర్తి ఉత్తమవ్యక్తి యీచిన్న ఆశ్రమమునకు విచ్చేయుట నాకు చాలా ఆనందముగా నున్నది మీరాక యీ ఆశ్రమమునకు గౌరవము కల్గించెను మీరు నారాయణుని అంశమగుటచేత నాకు మిక్కిలి గౌరవనీయులు చక్రవర్తి భగవంతుడేయని చెప్పుదురు మరియు అతడే సూర్యుడు, చంద్రుడు, అగ్ని, ఇంద్రుడు, వాయువు, యముడు, ధర్మము, వరుణుడు నారాయణుడు తేజస్సుగలవాడగుటచేత సూర్యుని, ప్రసన్న వదనుడగుటచేత చంద్రుని పోలియుండును, ప్రచండ శక్తిముందు సామాన్యులెవరూ నిలువలేరు కనుక అగ్నితో పోల్చుచున్నారు రాజ్యములో సిరిసంపదలు వర్షించుటచేత ఇంద్రునివలె నున్నట్లు చెప్పుదురు. అందరి మనస్సులోని భావములు తెలుసుకుని యుండుట చేత, సర్వత్ర వ్యాపించే వాయువుగా పరిగణింతురు. దుష్టశక్తులను వాశముగావించుట చేత యముడుగను, సత్పురుషులను రక్షించుటచేత ధర్మమూర్తిగను తలంచుదురు వరుణునివలె రీవి, గొప్పదనము గలిగి యుండి, నారాయణునికి ప్రతినిధిగా యీ భూమిపై చక్రవర్తియేలు చుండును. ఈ కారణములచేత చక్రవర్తిని ఒక దివ్యపురుషునిగా గౌరవించవలెను ఈ ఆశ్రమమునకు వచ్చుటకు మిమ్ములను ప్రేరేపించిన కారణము తెలిపినచో, నా శాయశక్తులా మిమ్ములను సంతోషపెట్టుటకు ప్రయత్నించగలనని వాగ్దానమిచ్చుచున్నాను''

కర్దముని మాటలకు తత్తరపడి, వినయముగా మనువు యిట్లు పలికెను ''తపస్సు, జ్ఞానము, నిస్స్వార్థము, నైరాగ్యము ప్రచారము చేయుటకు బ్రహ్మ ముఖము నుండి నీవు జన్మించినావు. క్షత్రియులమైన మేము భగవంతుని బాహువులనుండి, మీ వంటి ఉత్తమ జీవులను రక్షించి, మీరు నేర్చిన విద్యను ప్రచారము గావించుటలో సహాయపడుటకు, జన్మించితిమి మనము ఒకరినొకరు సంరక్షించుకొందుము నా వరిపాలకు నీవు సంతోషము వెలిబుచ్చగా, నిన్ను సంతోషపెట్టగలుగుట నా మహద్భాగ్యమని భావించుచున్నాను దయాపురుషుడవైన నీవు నామాటలు విని నా కోరిక తీర్చగలవని నమ్ముతున్నాను.

''నాకు అయిదుగురు పిల్లలు. ఉత్తానపాదుడు ప్రియవ్రతుడు నా పుత్రులు. ఆకూతి, ప్రసూతి, దేవహూతి నా పుత్రికలు. నా కుమార్తెదేవహూతి, నారదుని వద్ద నీ గొప్పదనమును విన్నప్పటి నుండి ఆమె హృదయమును

నీకు అంకితము గావించినది. అమె నిన్ను భర్తగా యెంచినది. భగవంతుడైన నారాయణుడు నీ వద్దకు వెళ్ళమని ఆదేశించినాడు. అందుచే నా పుత్రిక దేవహూతిని చేబట్టమని కోరుచున్నాను. ఈమెను స్వీకరించి నన్ను గౌరవింపుము''.

అంత కర్దము డిట్లనెను. ''వివాహము చేసుకొనవలెనని కొంతకాలము నుండి యోచించుచున్నాను. నీ కుమార్తె నన్ను తన భర్తగా యెన్నుకున్నదని తెలుసుకుని, ఆమెను భార్యగా స్వీకరించుటకు సంతోషించుచున్నాను. ఆమె గొప్ప సౌందర్యము, ఆమె ధరించు నగల ప్రకాశమును మరుగుపరచుచున్నది. ఆమెను స్వీకరించుటకు ముందు ఒక విషయము ముందుగా చెప్పవలసియున్నది. ఆమెకు నావంశ సంతానము కలిగి తల్లియగువరకు నేను గృహస్థాశ్రమములో నుండెదను. అటు తర్వాత నేను ఆమెను వదలి నారాయణుని చేరుటకు తపస్సు చేయుటకై వెళ్ళెదను. బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థాశ్రమముల ననుసరించినవారు, తన భార్యను, పిల్లలను, గృహమును విడిచిపెట్టి సన్న్యాసాశ్రమమును తప్పక చేబట్టవలెను. ఇది నా అభిప్రాయము''.

అటుపిమ్మట మనువు, శతరూపి తమ కుమార్తె దేవహూతిని కర్దమునికిచ్చి వివాహము జేసిరి. సుందరమైన ఆ బిందుసరస్సు ప్రాంతములో తమ కుమార్తెను భర్త కర్దముని ఆశ్రమములో వదలి, మనుచక్రవర్తి శతరూపితో తిరిగి ప్రధాన నగరమైన బర్హిష్మతికి చేరుకొనెను. ఆ నగరమతి పవిత్రమైనది. ఇచ్చటనే పవిత్ర వరాహము, భూమిని వెదకుసపుడు, తన శరీరము నుండి వెంద్రుకలను రాల్చెను. ఆ వెంద్రుకల నుండియే కుశతృణములు ఆవిర్భవించెను. ఆ తృణములనే బర్హియనియు, నగరమును బర్హిష్మతియని పిలుచుచుండిరి. అచట బర్హియను గడ్డిని వరచి, ఆదివరాహమను పేరుతో యజ్ఞవేదిక నేర్పాటు చేసి, మనువు ఒక యజ్ఞము సలిపెను. పునీతమైన ఆ ప్రదేశము బ్రహ్మావర్తమని పేరు కాంచెను.

28 ఆదర్శపత్ని

పార్వతి మహాదేవునికి సేవ చేసినట్లుగా కర్దమునికి దేవహూతి ఆదర్శపత్నిగా సేవ చేయుచుండెను. రోజులు, మాసములు, సంవత్సరములు గడచిపోవుచుండెను. ఆమె యెప్పటివలె తన భర్తను సేవించుటయే ఆనందముగా భావించి, సుఖముగా జీవించుచుండెను. ఒకరోజు కర్దముడామెను చూడగా, నిత్యము ఆమె ఆచరించు వ్రతపూజలచేత శుష్కించి, నీరసముగా నున్నట్లు గోచరించెను. ఆమె ముఖములో మొదట ఉన్న కళాకాంతులు తగ్గెను. ఆమె నీలవర్ణపు నేత్రములు అందముగానే యున్నవి, కాని రాత్రులందు విద్రలేకుండటచేత కనులలో వెలుగు తగ్గెను. ఆమె యిదివరకే నగలన్నిటినీ తీసివేసి, సామాన్యమైన ముతక మాలు వస్త్రమును ధరించుచుండెను. పట్టువస్త్రమును ధరించుట చాలా కాలము క్రితమే మానివేసెను.

కర్దము డామెను పిలిచి యిట్లనెను. ''ప్రియపత్నీ! నిన్ను, నీ భక్తిని చూడగా నాకు ఆనందముగా మన్నది. రాకుమార్తెగా జన్మించి భోగభాగ్యములం కలవాటుపడిన నీవు, యిన్ని సంవత్సరములుగా యిక్కడ పేదరికము, కష్టము లనుభవించుచున్నప్పటికీ, నీవు యెన్నడూ విచారముగ లేవు. నిత్యము వ్రతమును ఆచరించుచు, ధ్యానములో నున్న నన్ను సేవించుచుండుటచేత నీకు నారాయణుని అనుగ్రహము కలిగినది. నేను నీకు అంతర్దృష్టి నొసగెదను. నీవు నారాయణుని వైభవము కాంచగంవు. దేవీ! నామాట వినుము. భగవంతుడు

తన కనుబొమ్మలు కొద్దిగా పైకెత్తి, మానవుని మనస్సులోని కోరికను నశింపజేయగలడు భగవంతుడు మనలను మిక్కిలి ప్రేమతో చూచుచుండగా, యిక ప్రాపంచిక సుఖముల ఆవశ్యకత యేల? స్వర్గసౌఖ్యములకు వారసులము. అట్టియెడ ఇంద్రియ సుఖముంకై తాపత్రయ పడనేల? మనమిద్దరము వాటి నతిక్రమించితిమి''

దేవహూతి భర్తతో మాట్లాడునపుడు కనులు దించుకుని యుండెను ఆమె యిట్లనెను. ''నాకు తెలుసును, మీరు పలికినదంతయూ నిజమే యోగమునకున్న శక్తి, మీపై నారాయణునికి గల అనుగ్రహము నేనెఱుగుదును కాని, నాథా! నేను కేవలము స్త్రీని మాత్రమే మాతృమూర్తి కావలెనని ప్రతి స్త్రీకి సహజమైన వాంఛ నా మనస్సు యీకోరికతో నిండియున్నదని మీకు తెలిసియే యుండును, కాని నా నోటివెంట దానిని మీరు పలికించుచున్నారు'' ఆమె వదనములో సిగ్గు ముంచుకొని రాగా భర్త వక్క నిలుచుని యుండెను

కర్దముడు చిరునవ్వు నవ్వి ఆమెతో ''అట్లే కానిమ్ము'' అని పలికెను తన యోగశక్తి చేత కర్దముడు విమానమును సృష్టించెను. ఆ విమానమందు గాలిలో తేలుచుండు భవనము, భవనము చుట్టూ పూలతోటలు, సరస్సులు, భవనమందు రత్నములతో అలంకరించిన స్తంభములు, పట్టుబట్టలు పరచిన ఆసనములను సృష్టించెను. ఆశ్రమ ద్వారము వద్ద యీ విమానము నిలిచి యుండెను. దేవహూతి వానిని చూచుచుండెను. వానిని అనుభవించవలెనను కోరికతో నిండిన ఆమె కనులను కర్దముడు గాంచి యిట్లనెను. ''ప్రియవత్నీ! బిందుసరస్సులో ప్రవేశించుము అందు స్నానమాచరించిన తర్వాత, నాతో యీ విమానములో నీవు యెక్కడికి పోదలచుకున్న నక్కడకు వెళ్లెదము. ఈ సరస్సు నారాయణుని కారుణ్యము కారణంగా రూపొందింది అందరి కోరికలు అది తీర్చగలదు''

నీలికమల దేవహూతి, పూసిన వస్త్రములతో, చిందర వందరగా సంస్కారములేకయున్న కేశములతో, వ్రతములు నాచరించి కృశించియున్న నన్నని శరీరముతో, భర్త ఆదేశము ననుసరించి బిందుసరస్సులో ప్రవేశించెను ఆమె అట్లు చూచుచుండగనే ఒక విచిత్రమైన సంఘటన జరిగెను వందలకొలది అందమైన యువతులు దేవహూతికి స్వాగతము చెప్పిరి వారు ఆమెకు నూనెతో, పన్నీటితో స్నానము చేయించి చక్కని పట్టువస్త్రములను ధరింపజేసిరి ఆమెను ఆభరణములతో అలంకరించగా, సరస్సునుండి బయటకు వచ్చిన పిమ్మట దేవహూతి తనను తాను గుర్తించలేక పోయెను. ఆమెకు వెనుకటి సౌందర్యము, అందము తిరిగిరాగా, కర్దముని తలచుకుని లజ్జచెందెను. ఆమె ఆలోచన కన్న ముందరగనే అచటకు వచ్చి కర్దముడు ఆమె ప్రక్కగా నిలుచుండెను ఆమె అతనిని చూడగా, అతనిలో కూడ విశేషమైన మార్పు గోచరించెను వివాహము జరిగిన రోజున ఉన్నట్లు అతడుండెను గంధర్వునివలె అతిసుందరముగా నుండెను

చిరునవ్వు నవ్వుచూ ఆమె చేయినందుకొని విమానములో గూర్చుండబెట్టెను విమానము యెగిరి ఆకాశములో వాయువేగముతో ప్రయాణించుచుండెను. కొన్ని సంవత్సరములు ఆ దంపతులు విమానములో గడిపిరి. వారు రాత్రింబవళ్ళు అత్యంత సుఖముగా గడుపగా, వారికి కాలమే తెలియకుండెను అసలు యీ ప్రపంచమునే మరచిరి అట్లు నూరు సంవత్సరములు గడచిననూ, వారికి తెలియనే లేదు దేవహూతికి తొమ్మిదిమంది పుత్రికలు కలిగిరి తిరిగి భూమిపైకి వెళ్ళవలసిన సమయము వచ్చినదని కర్దముడు గ్రహించెను

దేవహూతికి కల అంతరించి మెలకువ స్థితిలోనికి వచ్చినట్లయ్యెను. తపస్సు చేయుటకై తన భర్త తనను వీడి వెళ్ళునని ఆమెకు తెలియును వివాహమునకు ముందుగనే అతడా విషయము చెప్పుట ఆమెకు జ్ఞప్తికి వచ్చెను. కర్దముని చెంతకేగి అతి మృదువుగా యిట్లు పలికెను. ''నాథా! నేను తల్లి వయిన పిమ్మట

గృహస్థాశ్రమము విడిచి వెళ్ళుదునని నాతండ్రితో చెప్పిరి మీరు వెళ్ళు నమయము ఆసన్నమైనదని నేనెఱుగుదును కాని, నాధా! మిమ్ము విడిచి నేనెట్లుండగలను? నేనొక అమాయిక వనితను సంసారభయము నుండి యెట్లు బయటపడగలనో నాకు రయచేసి బోధింపుడు నాకు చాలా భయముగా నున్నది నేను ఒంటరిగా జీవించవలసి వచ్చును కుమార్తెకు వివాహము కాగానే వారి వారి భర్తలతో వెళ్ళిపోవుదురు వారి వలన నాకు ఉపశమనము కలుగదు. అందుచేత మరికొంతకాలము మీరు ఉండవలెను. ఎవరికి తెలుసు! నాకు సహాయముగా నుండుటకు బహుశః పుత్రుడు కలుగవచ్చు. అతడు నాకు యీ ప్రపంచిక బంధములనుండి విడివడుటెట్లో బోధింపవచ్చును.

''ఈ పిల్లలు పుట్టక పూర్వము, మీతో గడిపిన యిన్ని దినములో నా కోరికలు ప్రపంచికమైనవిగా నుండెను భౌతిక వ్యామోహములు గల వ్యక్తికి అటువంటి ప్రపంచికమైన కోర్కెలతో నిండిన మరొక వ్యక్తితో అనుబంధమేర్పడినపుడు, అది బంధమునకు దారితీయును. కాని ఆ అనుబంధమే భౌతిక వ్యామోహముల కతీతుడైన వానితో కలిగినపుడు అది మోక్షమునకు దారితీయగలదని చెప్పుదురు నీవు ప్రపంచిక వ్యామోహముల కతీతుడవు. అందుచేత నీయెడల నాప్రేమ మోక్షమునకు దారితీయగలదా? నాగురించి చెప్పుము. నేను నీ ధర్మపత్నిని తాపసులలో ఉత్తముడవైన నీకు భార్యను అయినప్పటికీ నా మనస్సు ప్రపంచిక విషయముల నుండి మరలుట లేదు వానిని నేను అతిక్రమించవలసియుంది నేనుమిక్కిలి దురదృష్టవంతురాలను. భగవంతుని మాయ నమ్ను మోసపుచ్చుచున్నది''.

ఆమె కన్నీళ్ళను తుడిచి, కర్దముడిట్లనెను. ''నిన్ను నీవు చెడ్డగా తలంపకుము. నీవు దురదృష్టవంతులరాలవు కావు, కాకపోగా, నీవు అందరి స్త్రీలకన్న అదృష్టవంతురాలవు. సాక్షాత్తు నారాయణుడే నీకు పుత్రుడుగా జన్మించగలనని నాతో చెప్పెను. నీ గర్భములో నారాయణుని ధరించెదవు మరి యింకే స్త్రీయైన నీకంటె అదృష్టవంతురాలెట్లు కాగలదు. నీవు కన్నీరు కార్చవద్దు ఈ రోజు నుండి తీవ్ర వ్రతముల నాచరించి, భగవంతుని ప్రసవించుటకు సంసిద్ధురాలవు కావలెను రాత్రి పగలు నారాయణుని ప్రార్థింపుము నీ భక్తికి మెచ్చి,నీకు పుత్రుడుగా జన్మించగలడు భవిష్యత్తులో మన ఇద్దరి పేర్లు చిరస్థాయిగా నిలిచియుండునట్లు అతడు అత్యంత గౌరవము చేకూర్చును నీకు బ్రహ్మ విద్యను బోధించి, యీ ప్రపంచముతో నీకున్న బంధమును విచ్ఛిన్నమును చేయును మాయనుండి నీవు తేరుకునే మార్గము నూచించి నీకు మిక్కిలి సహాయపడును నీ ద్వారా, లోకములోని మానవులందరూ అతని బోధ నందుకొనగలరు''.

29 కపిల వాసుదేవుడు

కర్దముడు చెప్పినట్లు దేవహూతి వ్రతముల నాచరించుచుండెను. ప్రతి దినము, రాత్రి పగలు, నారాయణుని పూజించుచుండెను. చాల కాలమిట్లు గడచెను కొంత కాలము తర్వాత నారాయణుడు ఆమె గర్భములో ప్రవేశించి, అరణిలో దాగియున్న అగ్నివలె నుండెను ఇట్లు జరుగగా, స్వర్గములో అందరూ బ్రహ్మానందభరితులైరి. ఆకాశమున మధుర గానము వినవచ్చెను. మేఘములు సంతోషముతో గర్జించెను. గంధర్వులు పరమానందముతో గానము చేయగా, అప్సరసలు తన్మయత్వముతో నాట్యమాడిరి నారాయణునికి తల్లి

కాబోవు భాగ్యశాలిని దేవహూతిపై దేవతలు పుష్పవర్షము కురిపించిరి

ఇరుప్రక్కల సరస్వతీ నది ప్రవహించు ఆశ్రమమునకు, కర్దముని తండ్రి మరియు సృష్టికర్తయైన బ్రహ్మ యేతెంచెను మరీచి, మరికొందరు ఋషులు కూడ బ్రహ్మతో వచ్చిరి నారాయణుడు జన్మించబోవుచున్నట్లు, జన్మించుటకు గల బ్రహ్మ, కర్దమ దే . వి, వారితో యిట్లనెను ''కుమారా! నీవు నాకు అదర్శ పుత్రుడవు నా ఆదేశములను మన్నించినావు నీ తొమ్మిందుగురు పుత్రికలు యీ భూమిపై ప్రజోత్పత్తి గావించెదరు నాతో వచ్చిన యీ ఋషులకు వారివిచ్చి వివాహము జరుపుము నారాయణుడు నీకు పుత్రుడుగా జన్మించెదనని వాగ్దానము చేసి యున్నాడని నేనెఱుగుదును ఇప్పుడు నీ భార్య గర్భములో నారాయణుడు పెరుగుచుండుట కూడ తెలుసును బాలా! అతడు వీకు, నీ ద్వారా యీ లోకమునకు, బ్రహ్మ విద్యను బోధించి, సంసార బాధకు కారణమైన నీ అవిద్యను తొలగించును అతడు సాంఖ్య యోగమును నెలకొల్పి, కపిలుడను పేరుతో లోక ప్రఖ్యాతి పొందును అతని ఉనికి యీ లోకపు గొప్పదనమును యినుమడింపజేయును. మీరు కపిలుని తల్లిదండ్రులుగా చిరస్మరణీయులగుదురు''. బ్రహ్మ వారికి సెలవు నొసగి తిరిగి సత్యలోకమునకు వెళ్ళెను

కర్దముడు తన పుత్రికలను ఋషుల కిచ్చి వివాహము చేసెను కళను మరీచికి, అనసూయను అత్రికి, శ్రద్ధను అంగిరసునికి, హవిర్భువును పులస్త్యునికి యిచ్చి వివాహము చేసెను గతిని పులహునకు, క్రియను క్రతువునకు, ఖ్యాతిని భృగువునకు యిచ్చెను. అరుంధతి వసిష్ఠునికి భార్య కాగా, కడపటి పుత్రిక శాంతి అధర్వునికి పత్ని అయినది. వారు తమ తల్లిదండ్రుల వద్ద సెలవు తీసుకుని, వారి భర్తలతో వెళ్లిపోయిరి ఇప్పుడు ఆ దంపతులిరువురు మాత్రమే ఆశ్రమములో ఉండిరి. జరుగిబోవు గొప్ప సంఘటన తలంచుకొనుట వారికి ఆనందము నిచ్చుచున్నది పుత్రికలు విష్ణ్వంశమించిన తర్వాత యేకాకిగా నున్న దేవహూతిని సమీపించి, కర్దముడు ఆమె గర్భములో మన్న నారాయణునకు ప్రణమిల్లి, యిట్లనెను ''నా పరిమిత బుద్ధితో నీ గొప్పతనమును నేనెట్లు వర్ణించగలను? నీ అపార కరుణను నేను వెల్లడించుటకు మాటలు చాలునా? సంసార బాధలలో చిక్కుకుని జీవితము గడపుచున్న మానవుల యెడ దేవతలు యెంతో దయగలిగి యున్నారు ఎన్నో జన్మల నుండి సంక్రమించిన సంచిత పాప ఫలితముగా, యీ లోకములో జన్మించి బంధములలో చిక్కుకొని యున్నాము అయినప్పటికీ నీవు అట్టి వారిని కనికరించవు మహర్షులు సంవత్సరముల తరబడి సాధనచేసి, భక్తిమార్గము నమసరించుటకు మనసునకు శిక్షణ యిచ్చెదరు ఏకాంత ప్రదేశములో కూర్చుని, అనన్య భక్తితో నీ రూపమును ధ్యానించి, తమ హృదయములో నిలుపుకుని దర్శించుటకు ప్రయత్నించెదరు మరి నీవు చేసినదేమి? నా అహంయికతను, తెలివితక్కువ తనమును విస్మరించి, ఇంద్రియలోలుడ నైనప్పటికీ, నా ఆశ్రమములో నాకు కుమారుడుగా జన్మించుటకు నీవు సంకల్పించినావు నేనేమి చెప్పను? నేనేమి చెప్పగలను? ఒకప్పుడు నాకు పుత్రుడుగా జన్మించగలనని నీవు చెప్పియున్నావు నీ మాట నిలుపుకొనుటకై నీవు వచ్చితివి. భక్తుల యెడ నీకున్న ప్రేమ అపారము.

''నిన్ను, నీ రూపమును కీర్తించుటకు మాటలు చాలవు. ఈ లోకమే నీ గర్భములో ఉండగా, యిప్పుడు నీవు దేవహూతి గర్భములో శిశువుగా నున్నావు నీవు చతుర్భుజుడవని వర్ణింతురు
వాలుగు యోగములుగా నిన్ను చేరుటకు మార్గములు. తమ తపస్సుచేత ద్రష్టలు నిన్ను తెలియగలరు నేను మాత్రము నీ పాదములకు ప్రణమిల్లి పూజించగలను. ఈశ్వరుని నేనెట్లు వర్ణింపగలను? నీవు పురుషుడవు; నీవే మహత్తత్వము, అహంతత్వము; నీవే కాలము, నీవే త్రిగుణములు - సత్వరజస్తమో గుణములు నీవే

విశ్వము, విశ్వ రక్షకుడవు నీవే. ఈ లోకమంతయూ నీలో నున్నది ఓ కపిల వాసుదేవా! ప్రభువులకు ప్రభువైన నీకు నా ప్రణామములు. నిన్నెరిగి యుండుట నన్ను మాయ - సంసారము - నుండి విముక్తుని గావించినది. ఇక సన్న్యాసాశ్రమము స్వీకరించుటకు సిద్ధముగా నున్నాను. మిగిలిన జీవితకాల మంతయూ నిన్నే ధ్యానించి, నిన్ను చేరుకొనుటయే నా జీవిత పరిమావధిగా యెంచెదను''.

దేవహూతి గర్భములో నున్న నారాయణుడిట్లనెను. ''కర్దమా! ఒకప్పుడు, నీకు పుత్రుడుగా జన్మించెదనని మాట యిచ్చితివి. ఆ మాట నిలబెట్టుకొనక యెట్లుండగలము? మానవ శరీరమనే బంధమునుండి విముక్తిని కోరు వారి నిమిత్తమే యీ అవతారమును ధరించుట. మానవులకు నా గురించి సత్యము తెలిపి వారికి సహాయపడవలెనని నా కోరిక. ఈ బ్రహ్మ విద్యను అనేకులు విస్మరించిరి మానవులను రక్షించుటకై దీనిని పునరుద్ధరింప నిశ్చయించితివి నీవు తీసుకున్న నిర్ణయము చక్కగానున్నది నీవు సన్న్యాసాశ్రమము స్వీకరించుటను నేను ఆమోదించుచున్నాను నీవు మోక్షమున కర్హుడవైతివి నీ కోరికలన్నిటినీ నాకు విడిచిపెట్టుము నీవు యీ బంధముల నుండి విముక్తి పొందగలవు. నీ హృదయములో నన్ను నీవు దర్శించగలవు. త్వరలోనే నీవు నన్ను చేరగలవు నీవు వెళ్ళిన తర్వాత, నా తల్లి తనకు సంభవించే ఒంటరి తనమును, యీ ప్రపంచమును తలచుకొని విపరీతముగా భయపడుచున్నది ఆమెకు ఆత్మవిద్యను బోధించి, నన్ను ఆమె చేరుకొనుటకు సహాయము చేయుదను''

కర్దముడు కపిలునకు ప్రదక్షిణముజేసి అడవికేగెను. అడవిలో మౌనముగా అతడు రోజులు గడపుచుండెను బ్రహ్మమును తప్ప యింకేదియు అతడు తలచుట లేదు. అతనిలో మమకార భావము లేవియు లేవు. అతడిప్పుడు కార్యకారణముల కతీతుడు. త్రిగుణములు సమవిభక్తముగా నుండే నిర్గుణ స్థితిని అతడు చేరుకొనెను; అనగా గుణాతీతుడయ్యెను. 'నేను', 'నాది' అను భావములు అతనిలో అంతరించెను. ద్వంద్వముల బాధ అతనికిపుడు లేదు శారీరక బాధలు, మానసికాందోళనలు, అశాంతితో కూడిన బుద్ధి యెన్నడో అతనిని విడచినవి అతని దృష్టి అంతర్ముఖమై నారాయణుని మాత్రమే దర్శించుచుండెను.

కర్దముని మనస్సు ప్రశాంతముగా, నిశ్చలముగా అలల శబ్దమణగియున్న సముద్రమువలె నుండెను అట్టి స్థితిలో, బ్రహ్మ పుత్రుడు, కపిల వాసుదేవుని తండ్రియగు కర్దముడు నారాయణుని పాదములు చేరెను.

30 కపిలుని బోధలు – 1

సన్న్యాసము స్వీకరించి కర్దముడు ఆశ్రమము విడిచి అరణ్యమునకు వెళ్ళిన తర్వాత, బాలకుడైన కపిలుడు, తన తల్లి దేవహూతితో, అత్యంత రమణీయమైన ఆ బిందు సరస్సు తీరమున మున్న ఆశ్రమమునందే యుండెను. ఇట్లు కొన్ని రోజులు గడచెను. దేవహూతి బ్రహ్మ మాటలను జ్ఞప్తికి తెచ్చుకొనెను ''బాలా! నారాయణుడు యీ లోకమునకు బ్రహ్మ విద్యను బోధింపనెంచి నీకు కుమారుడుగా జన్మించుటకు నిశ్చయించుకొనెను. అతడు నీకు బ్రహ్మ విద్యను బోధించి, లోకములో బాధలకు కారణమైన అవిద్యను తొలగించును'' ఏకాకిగా కూర్చునియున్న కుమారుని జూచి, దేవహూతి ఆ బాలుని వద్దకు వెళ్ళి యిట్లనెను ''నీవు నా కుమారుడవు. నీవు నారాయణుడవని కూడ నేనెఱుగుదును. నాకు సహాయము చేయుమని నిన్ను

అడుగుచున్నాను ఈ జీవితమంతయు ఇంద్రియములను తృప్తిపరచుటలో వినిగిపేసారి అలసియున్నాను నావంటి సామాన్య మానవుల మనస్సులోని చీకటిని పారద్రోలుటకు ఉదయించిన సూర్యుడవు నీవు భగవంతునికి మాతృమూర్తినగు అదృష్టము నాకు దక్కినము. నేను తెలుసుకోవలసినది నాకు చెప్పుము పంచభూతాత్మకమైన యీ శరీరములో 'నేను' 'నాది' అను భావములను కలిగించినావు. నీవివలన రాగద్వేషము లవంటి అనేక ఉద్వేగములకు తావు యేర్పడుచున్నది. అవిద్యయనే దుష్టశక్తిని ఆత్మకు అడ్డముగా నీవు, కేవలం నీవు, పెట్టినావు నీవు మాత్రమే దానిని తొలగించి మమ్ము రక్షించగలవు శాంతి మార్గమును నాకు బోధింపుము ముక్తిమార్గమును బోధించి, నీ స్వభావమును వివరింపుము. పురుషుడు, ప్రకృతి నీవేయనియు, వాటివి గురించి నేను తెలుసుకున్నచో జనన మరణములనే బంధములనుండి స్వేచ్ఛగలుగుననియు చెప్పుదురు''

కపిలుని వదనము చిరునవ్వుతో ప్రకాశించగా, ప్రసన్న దృష్టితో తల్లిని చూచి యిట్లనెను. ''నేను నీకు చెప్పదను సంసారము వలన కలిగే సుఖదుఃఖములను పూర్తిగా నశింపజేయుటకు ఒకే ఒక యోగము కలదని నా అభిప్రాయము పూర్వము కొ కొనగోరగా, వారికి నేను బోధించితిని ఆ యోగమును యిప్పుడు నీకు బోధించెదను. నీకు సులభముగా అర్థమగునట్లు చెప్పెదను ఎవరైనను యీ ముక్తిమార్గమును తేలికగా అర్థము చేసుకొనవచ్చును.

''తల్లీ! బంధమునకు, మోక్షమునకు మనస్సే కారణము మనసు త్రిగుణములతో చేరి, ఆ గుణములు సమత్వము తప్పినపుడు, అందులో యేదో యొక గుణము తీవ్రమై దానివలన జనించు ఉద్రేకముల యందు ఆత్మ తగుల్కొని యుండును మనస్సు అంతరాత్మ నుండి దూరమై, ఇంద్రియములకు సంతృప్తి గూర్చు వస్తువులయందు తగులువడి యుండును. ఇంద్రియములకు వస్తు అనుభవమును సమకూర్చును, ఆత్మకు దూర దూరముగా జరిగి మనస్సు సంచరించుచుండును అదే మనస్సును అంతర్ముఖము గావించి, పురుషోత్తముడైన నారాయణునితో అనగా ఈశ్వరునితో చేర్చియున్నపుడు, యింద్రియ లంపటముల నుండి స్వేచ్ఛను పొందును ఈ మార్గమునకు చిత్త సంయమనమని పేరు గమ్యమునకు యిది మొదటి మెట్టు 'నేను', 'నాది' అను భావములు అదృశ్యమైనపుడు, మనస్సు కామక్రోధములనే దుష్టశక్తుల నుండి స్వేచ్ఛ నొంది యుండును అప్పుడు మనస్సు శుద్ధముగా నుండి నన్ను ధ్యానించి చేరుట కర్హమై యుండును అపుడు ప్రపంచిక సుఖ దుఃఖములు మనసును అంటవు. భక్తి జ్ఞాన వైరాగ్యములతో నిండిన మనస్సు బ్రహ్మమును దర్శించగలదు.

''తల్లీ! అన్ని మార్గములలో భక్తిమార్గము అతి సులభమైనది. తప్పక గమ్యమునకు తీసుకు వెళ్ళగలదు. ఇతర మార్గములు, భక్తిమార్గము తీసుకువెళ్ళునంత త్వరగా, మోక్షమునకు తీసుకువెళ్ళలేవు మానవునిలో 'సంగ'మనే గుణము అంతర్లీనముగా ఉన్నదని బుధులు చెప్పుదురు దీనికి నాశము లేదు నిత్యమూ పచ్చగా ఉండి, నాశనము లేని యీ గుణమును విస్మరించుటకు వీలులేదు. అమ్మా! సంగమనునది యెల్లపుడూ ఉండును మోక్షమునకు దీనినొక సాధనముగా వినియోగించు కొనవలెను సంగము అనగా అనుబంధము ఉండవిమ్ము. కాని బాహ్య వస్తువుల నుండి మరల్చుము ఇంతవరకు నీకు ప్రపంచిక వస్తువులపై అనుబంధము కలదు. ప్రపంచిక వస్తువులకు బదులుగా నారాయణునితో అనుబంధము యేర్పరుచుకొనుము అనుబంధము వీడనక్కరలేదు. నారాయణునితో అనుబంధము బాహ్య వస్తువులతోగల అనుబంధమును త్రెంచును ఇది సులభముగా చేయవచ్చును

''ఈ అనుబంధమును అధమమైన వానినుండి ఉత్తమమైన వానినైపు మళ్ళించుట క్రమ క్రమముగా జరుగవలెను ఒక్కసారిగా ఒకదానిని వదలిపెట్టి రెండవదానిని చేబట్టుట సాధ్యము కాదు. అందుకు మనస్సు సహకరించదు అంతిమ ధ్యేయమునకు ముక్త సంగమని పేరు. ఈ మార్గము నమవరించుటకు సాధు సాంగత్యముచే, మనసునకు తగిన శిక్షణ కలుగును సజ్జన సాంగత్యము కలిగిన తర్వాత, మనస్సు వెనుకటి ఆకర్షణలకు లోబడకయుండును. ఇందువలన తరువాత మెట్టు సులభమగును.

''భగవంతునిపై ఆలోచనలకు మనస్సును మళ్ళించుటెట్లు? అనుకున్న దానికన్న తేలికయే. ఇంతకు ముందు అరిషడ్వర్గములైన కామక్రోధాదులు, 'నేను' 'వాది' అను భావములు మనస్సును మలిన మొనర్చి గమ్యము నుండి మరల్చి, ఇంద్రియములకు తృప్తిని గూర్చు వస్తువులపైపు నడిపించునని తెలిపియున్నాను అరిషడ్వర్గములైన కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములనే కల్మషముల బారినుండి స్వేచ్ఛపొందిన మనస్సు సహజముగా భగవంతునిపైపు మరలును

''దీనిని సాధించి, ముక్త సంగులైన తర్వాత, సత్సంగము అనగా సజ్జనుల సాంగత్యముతో కాలము గడపవలెను. నిత్యమూ పచ్చగా ఉండే అనుబంధము సాధువులతో ముడివడి యుండవలెను సాధువు లెవరు? వారి లక్షణము లేమిటి? వారిని గుర్తించుటెట్లు? ఇవి నీకు చెప్పెదను. ఈ భౌతిక శరీరమునకు కలిగే బాధల వలన అనారోగ్యముల వలన సాధువులు తమ మనస్థిమితమును పోగొట్టుకొనరు. అందరి మానవుల యెడ వారు దయగలిగి యుందురు. అన్ని జీవులు వారికి బంధువులే అన్ని జీవులుమా ప్రేమించెదరు అందుచే సహజముగా వారికి శత్రువులుండరు. వారు యెప్పుడూ శాంత స్వభావులు యెట్టి కలవరములు లేక ప్రశాంతతతో నిండియుండును. వారు యెప్పుడునూ ధర్మ మార్గమును విడిచిపెట్టరు వారి ప్రవర్తన దోషరహితము నన్ను గురించియే వారెప్పుడూ తలంచెదరు. వారికి యెటువంటి విధులు, బాధ్యతలు, సంబంధములు లేకుండుటచేత, నాగురించిన కథలు తెలుసుకొనుటలోను వాటిని యితరులకు తెలియజెప్పుటలోను ఆనంద మనుభవించుచుందురు ఈ ప్రాపంచికమైన బాధలు వారిని బాధించవు వీటినుండి స్వేచ్ఛను పొందినటువంటి వారినే 'సాధువు'లందురు. అమ్మా! ఇట్టి సాధువులతో నీ మనస్సు అనుబంధము కలిగి యుండవలెనని ప్రార్థింపుము వారు నీకున్న యితర అనుబంధముల నుండి విముక్తికలిగించుటకు సహాయపడగలరు

''సాధు సాంగత్యము వలన నీకు నన్ను గురించిన కథలతో పరిచయమేర్పడును. ఆ కథలు చెవులకింపుగా నుండుటయే కాక, హృదయమున కాహ్లాదము కలిగించును. ప్రీతికరమైన యీ కథలు వినుటచేత నీకు వాయిందానక్తిని పెంచి, చివరకు ఆనందము చేకూర్చును. అవగా నిత్యమూ నన్ను మాత్రమే చింతించుచూ ఆనందమును పొందెదవు. ఈ ఆనందమే భక్తిగా రూపొందును సత్సంగము శ్రద్ధకు, శ్రద్ధ రతికి, రతి భక్తికి దారితీయును నీలో నా యెడల పెంపొందు భక్తి వలన వెమ్మదిగా క్రమక్రమముగా, తప్పకుండా ఇంద్రియములకు సంతృప్తినిచ్చు వస్తువులపై ఏహ్యభావము కలుగును. ఒకప్పుడు ప్రాపంచిక వస్తువులపైనున్న ఆకర్షణ ఉండదు. ఒకప్పుడనుభవించిన సుఖముల యెడ ఆసక్తి అంతరించును. భగవంతుని యెడ నిశ్చలముగా మనస్సును కేంద్రీకరించుటకు మార్గముల నన్వేషించుటలో ఆసక్తికలుగును. అన్నిటి నుండి స్వేచ్ఛను పొందిన మానవుడు శ్రద్ధగా మోక్షమునకై పాటుపడును. ప్రకృతిపరమైన వాటియందు అభిరుచి లేకుండ, అతని బుద్ధి అప్రమత్తత కలిగి విశితముగా మందును ఇంద్రియములతో అనుబంధమును, ఇంద్రియములకు సంతృప్తి కలిగించు వస్తువులపై వ్యామోహమును నే శరణము. నాకు పూర్తిగా శరణాగతుడైనందు

వలన అతడు నాలో లీనమగును''

దేవహూతి శ్రద్ధగా వినుచుండెను ఆమె తన కుమారుడు చెప్పుచుండగా అడ్డు తగిలి యిట్లనెను ''నేను వేదములను చదువలేదు చదువుకున్న కోవిదులు తెలిసే సత్యమును నేను తెల్సుకొనలేదు మరి నావంటి అమాయిక స్త్రీ భగవంతుని చేరుటెట్లో తెలియజెప్పుము. భగవంతుని చేరుటకు సులభమైన మార్గమేది?''

''భక్తి'' యని కపిలుడనెను ''నీకు భక్తియోగము ఉపయోగపడును ప్రాపంచిక వస్తువులందు తగుల్కొనిన యింద్రియములు, వేదములు నిర్దేశించిన నిత్యవిధులు, కర్మలు చేయుట యందు నిమగ్నమైన మనస్సు, యీ రెండూ కూడను విముక్తిపొందుటకు ఒకే ఒక మార్గము కలదు, అది తనకు తానుగా శ్రద్ధతో మోక్షమును కాంక్షించుట నారాయణుని యందు అనన్య భక్తి పెంపొందించుకొనినపుడు యీ కాంక్ష తీరగలదు ఈ భక్తికర్మబంధములను, ఇంద్రియ బంధములను, శరీరములోని అగ్ని (వైశ్వానరుడు) భుజించిన ఆహారమును దహించినట్లుగా, దగ్ధము చేయును భక్తి వస్తు ప్రపంచము నుండి విముక్తిని కల్గించి, నారాయణునితో ఐక్యమగునట్లు చేయును భక్తిమార్గములో పయనించే యాత్రికులు, ముక్తి అనే గమ్యమును సునాయాసముగా చేరగలరు

''నాకు యెప్పుడూ సేవచేయుచూ, నాతోనే అనుబంధము కలిగియుంటూ, నాకు సంతోషము కలిగించుటకే కర్మలను చేయుచూ, నా కథలనే యెల్లప్పుడూ చెప్పుచుండు సాధువులు మోక్షమును సైతము కోరరు నన్ను గురించిన ఆలోచనలతోనే వారు ఆనందముగా నుండెదరు వారు తమ మనో నేత్రముతో నా రూపము నెప్పుడూ చూచుచుందురు అందుచే, వారడిగిననూ లేకున్ననూ, నేను వారికి ముక్తిని ప్రసాదింతును నా గురించిన ఆలోచనలతో మునిగియుండే వారికి స్వర్గ సౌఖ్యములు కూడ ఆకర్షణీయము కావు అయినప్పటికీ వారికి అట్టి అర్హత యుండుటచేత నేను వారికి ఆ సౌఖ్యములను ప్రసాదించెదను

''నా భక్తులకు యెట్టి వినాశము కలుగదు నాలో లీనము కానున్న భక్తుల యెడ, చక్రము (కాలచక్రము), శక్తిహీనమై యుండును నేను భక్తులకు సర్వస్వమును పుత్రులపై యెట్టి ప్రేమయో నా భక్తులపై నాకట్టి ప్రేమ నేను భక్తులకు మిత్రుడను, గురువును, శ్రేయోభిలాషిని, ప్రియతముడను ఈ లోకమంతయూ నా అధీనములో నుండుటచే నా భక్తులకు యెట్టి భయము ఉండదు నాకు భయపడి గాలి వీచును, సూర్యుడు ప్రకాశించును, పర్జన్యుడు (వరుణుడు) వర్షించును నాచే నియమితుడై అగ్ని దహించును, యముడు అందరినీ కనిపెట్టి యుండును ఇంద్రియములను జయించిన యోగులకు దేనివలనను భయము కలుగదు వారు నన్ను తప్పక చేరెదరు ఇందు సంశయము లేదు.

31 కపిలుని బోధలు – 2

''పురుషుని రహస్యమును, అతడు యీ లోకమునంతయూ యెట్లు వ్యాపించియున్నదీ నీకు నేను చెప్పెదను. దీనిని ఆత్మవిద్యా యోగమందురు సంపూర్ణముగా దీనిని చక్కగా అర్థము చేసికొనినయెడల, నీవు మోక్షమును పొందగలవు ఈ యోగము తెలుసుకొనిన వారి సంశయములన్నీ నివృత్తి కాగలవు నీలో

నున్న ఆత్మయే పురుషుడు అతనికి ఆద్యంతములు లేవు. అతడు స్వయం ప్రకాశుడు. పురుషుడు కాని వస్తువేదియులేదు, పురుషునికి భిన్నమైన దేదియు లేదు. అతడు అంతటా వ్యాపించియున్నాడు. అతడు నిత్యుడు

''ప్రకృతి కారణముగా ఆత్మ ఉపాధులతో చేరియున్నది. పురుషుడు నిత్యుడని యింతకు ముందు తెలిపియున్నాను ఈ బహుళ ప్రపంచము నందంతటా వ్యాపించి యున్నది ఆ పురుషుడే. అతడు త్రిగుణాతీతుడు పురుషునికి సంబంధించిన యీ రెండు విషయములను సమన్వయ పరచుటెట్లు? ఒకటి శుద్ధమైనది. రెండవది బహుళ ప్రపంచము. పురుషుడు గుణములకు, ప్రకృతికి అతీతుడెట్లు కాగలిగెను? ఈ లోకములోని జనన మరణములతో అతనికి ప్రమేయము యెట్లు కలిగెను? జ్ఞానులకు యిది చిత్రవిచిత్రమని గోచరించదు.

''ప్రకృతి యందు రెండు కీలక శక్తులు గలవు ఒకటి ఆవరణ శక్తి, రెండవది విక్షేప శక్తి. త్రిగుణములు సమ విభక్తముగా నున్నప్పుడు దానిని నిర్గుణ స్థితి యందురు అనగా గుణములు లేనట్టి స్థితి. పురుషుని మరొక రూపమే కాలము. కాలము తిరుగుచున్నపుడు, త్రిగుణములలో సమత్వము తప్పిపోవును. ఈ సమత్వము, లేక సమవిభక్తస్థితి తప్పినపుడు, రజో గుణము ప్రకటితమగును దాని తర్వాత మిగిలిన రెండునూ ప్రకటితము కాగలవు.

''ఆ విధముగా గుణములు కార్యమునకు దిగినపుడు, ఆవరణ విక్షేపములు కలుగును ఇప్పుడు పురుషుడు రెండు రూపములు ధరించును. ఒకటి జీవుని రూపము, రెండవది ఈశ్వర రూపము గుణములతో కూడియున్న పురుషుని జీవుడందురు. ఆవరణము, జీవుడు తన సహజ (నిజ) స్వభావమును మరిచిపోవునట్లు చేయును అవిద్య చేత యీ మరపు కలుగుచున్నది సత్యమును తెలుసుకొన లేకుండుటే అవిద్య. అవిద్యతో బాటు విక్షేపము కలుగును విక్షేపము కలవరము లేక ఆందోళనను సృష్టించును. దీనినే మాయ అందురు ఇది అసత్యము సత్యమను భ్రమను కలిగించును అనగా అవిద్యకు, మాయకు ఆవరణ విక్షేపములే కారణము. ఆవరణ విక్షేపముల చేత జీవాత్మ తన నిజ స్వరూపమును విస్మరించుచున్నాడు అశాశ్వతమైన ఉపాధులే తానని భ్రమించి యీ బహుళ ప్రపంచపు ప్రలోభములకు లోనై చిక్కుకునిపోవుచున్నాడు ప్రకృతి యొక్క ఆవరణ విక్షేప శక్తులకు భ్రమింపక, వేరుగా మండునదే పురుషుని రెండవ స్వరూపమైన ఈశ్వరుడు

''ఈ మాయ నుండి విముక్తి పొంది, అనగా జీవుడు ప్రకృతి శక్తులు బంధించలేని స్థితిని చేరుటకు ఒక మార్గము కలదు అదియే భక్తియోగము అమ్మా! ఎల్లప్పుడూ భగవంతునే చింతింపుము భక్తి దానంతటదియే జ్ఞాన వైరాగ్యములను కలిగించును వాటిని నీవు అన్వేషింప నవసరములేదు నారాయణునిపై ప్రేమ పెంపొందినపుడు, యితర వస్తువులపై ప్రేమ లేకుండ జేయును ఆ విధముగా వైరాగ్యమలవడును. భక్తి నారాయణుని పాదములు చేరు మార్గమున తీసుకుపోవును. నారాయణుని సన్నిధికి చేరుటయే జీవిత ఆశ్యముగా యెంచిన భక్తుడు సత్యమును తెలుసుకొన్న వాడగును. అనగా అతని అవిద్య తొలగినదన్నమాట నారాయణుడే సత్యమని, యితరమైనవి అసత్యమని తెలుసుకొనుము అదియే జ్ఞానము

''వివిధ యోగములు బ్రహ్మమును, పురుషుని, ఈశ్వరుని, భగవంతుని చేరుటకు మార్గమును సూచించు చున్నవి. అనగా గమ్యము ఒకటే. పురుషుడు అనగా ఈశ్వరుడు యీ బహుళ ప్రపంచమందు అన్నింటియందు వ్యక్తమగుచున్నాడు. దీనిని గ్రహించిన వాడు బ్రహ్మమే యగును అనగా బ్రహ్మత్వమును గురించి తెలుసు

కొమట కాదు, బ్రహ్మత్వమునే పొందుట. తానే బ్రహ్మమని యెఱుక కలిగియుండుట. జీవుడు, తాను పురుషుడు లేక ఈశ్వరుడనని యెఱుగును. ఇప్పుడు నీకు బోధించిన క్రియా యోగము, యింతకు ముందు వివరముగా బోధించిన భక్తి యోగము, యీ రెండునూ విజముగా ఒక్కటే. ఒకటి, మరియొక దానికన్న వేరు కాదు

''అమ్మా! వివిధ మార్గములను నీకు బోధించితిని. ఏ ఒక్క మార్గమునైనను శ్రద్ధగా ననుసరించినపుడు నీకు తప్పక మోక్షము లభించగలదని పోపీ యిచ్చుచున్నాను''.

32 దేవహూతి మరణము

కపిలుడు వచ్చిన కార్యము పూర్తి అయినది. తన తల్లి ద్వారా యీ లోకములో సాంఖ్యమును ప్రచారము గావించుటకు అతడు జన్మించెను. ఆ పనిని అతడు పూర్తి చేసెను. ఆశ్రమము నుండి నిష్క్రమించుటకు అతడు సంసిద్ధుడయ్యెను. తన తల్లి వద్ద సెలవు తీసుకుని అతడు ఆశ్రమము విడిచి వెళ్ళిపోయెను. కుమారుడు బోధించిన రీతిలో దేవహూతి తన శేష జీవితమును ఆశ్రమములో గడపుచుండెను. బిందు సరస్సులో తరుచుగా స్నానమాడి, కేశములను సంరక్షించుకొనకుండుటచేత, ఆమె నల్లని అందమైన కేశములు జీవముడిగి, అట్టగట్టుకుని, యిటుక రంగుగా మారెను ఆమె చేయు వ్రతములకు దేహము కృశించి నీరసించెను వార చీరలు ధరించి, నారాయణావతారమైన కపిలుడు బోధించిన యోగమును ఆచరించుచుండెను. ఆమె తన నగ్నత్వమును యితరుల కిచ్చివేసెను భర్త కుమారుడు లేని వెలితి ఆమె తెలుసుకొనెను. ఆమె నైరాగ్యము నేర్చినప్పటికీ దానిని ఒక్కసారిగా అనుసరించుట సులభము కాకుండెను ఆమె రాత్రి పగలు తన కుమారుని తలంచుచుండెను. అతడు ఆమెకు తన ఆలోచనను పగలు రాత్రి నారాయణునిపైపు, నిత్యము పారే సెలయేరు ప్రవాహమువలె, ఉండవలెనని చెప్పగా ఆమె అట్లు చేయుచుండెను కపిలుని సుందర వదనమును ఆమె తలచగా, ఆమె మనస్సు క్రమక్రమముగా నిశ్చల స్థితిని చాల్చెను. అప్పుడామె నారాయణుని రూపమును తలంచసాగెను. ఆమె అష్టాంగ యోగము నాచరించగా, ఆమె మనస్సు బ్రహ్మముపై కేంద్రీకరించెను ఆమె చేసిన తపస్సు వలన అవిద్య దగ్ధమైనది. అవిద్యతోబాటు ఆమె బాధలు నశించెను. జాగ్రదవస్థలో స్వప్నమును విస్మరించినట్లు, ఆమె తన శరీరముపై ధ్యాస లేకయుండెను. త్వరలోనే ఆమె బ్రహ్మ స్థితిని చేరుకొనెను.

ఆమె బ్రహ్మ స్థితిని పొందిన ప్రదేశము అతి పవిత్రమైన తీర్థము ఆమె వదలివేసిన శరీరము నదిగా రూపొందెను. తమను తాము శుద్ధిపరచుకొనుటకు దేవతలు యీ నదిని వినియోగించుచుండిరి. ఆ పవిత్ర ప్రదేశమునకు సిద్ధపదమని పేరు ఆ విధముగా మనువు కుమార్తె యైన దేవహూతి, తన పుత్రుడైన కపిల వాసుదేవుని వద్ద బ్రహ్మ విద్య నేర్చినందువల్ల జీవన్ముక్తులందరి కన్న ఉత్తమస్థితిని పొందెను.

ఆశ్రమము విడచి వెళ్ళిన తర్వాత కపిలుడు వాయవ్య దిక్కుగా ప్రయాణము చేసెను. అతడు వెళ్ళిన ప్రదేశములో సిద్ధ చారణ గంధర్వులు అతనికి మ్రొక్కిరి. సాగర ప్రభువు అర్ఘ్య పాద్యములతో కపిలుని పూజించి, అతనికి తన ప్రాంతములో ఒక ప్రశాంత స్థలమును తపస్సు కొనసాగించుటకు యిచ్చెను

చతుర్థ స్కంధము

33 ఆకూతి పుత్రుడు

స్వాయంభువమనువుకు ముగ్గురు కుమార్తెలు, యిద్దరు కుమారులు. ప్రియవ్రతుడు, ఉత్తానపాదుడు కుమారులు, ఆకూతి, దేవహూతి, ప్రసూతి కుమార్తెలు ఆకూతిని రుచి యను ఋషి కిచ్చి మనువు వివాహము చేసెను 'పుత్రికా ధర్మమ'ను పద్ధతి ననుసరించి యీ వివాహము జరిగెను. పుత్రులు లేక, పుత్రికలు మాత్రమే యున్నప్పుడు, యోగ్యుడైన వానికి తన పుత్రిక నొకరి నిచ్చి అతనితో నిట్లనును. ''అన్నదమ్ములు లేని యీ కన్యను నీ కప్పగించుచున్నాను ఈమెకు పుట్టబోవు కుమారుడు నీకు, నాకు కూడ కుమారుడగును''. మనువు , ప్పటికి మరొక పుత్రుని కోరి, యీ పద్ధతిని ఆకూతికి వివాహము జేసెను

రుచి చాల గొప్ప ఋషి. నారాయణుని యందు అత్యంత భక్తి రుచికి — ఆకూతికి ఒక కుమారుడు, ఒక కుమార్తె కలిగిరి నారాయణుడే కుమారుడుగా జన్మించెను యజ్ఞపురుషుడైన నారాయణుడుగా మూర్తీభవించుటచేత యజ్ఞుడని ఆ బాలునికి పేరిడిరి లక్ష్మీదేవిగా అవతరించిన కుమార్తెకు దక్షిణ యని నామమిడిరి

నారాయణుడే తనకు పుత్రుడుగా జన్మించినందుకు సంతసించి, ఆ బాలుని తన యింటికి తీసుకువెళ్ళెను దక్షిణ తల్లిదండ్రుల వద్ద నుండెను ఆ తర్వాత యజ్ఞుడు దక్షిణను శాస్త్ర పద్ధతుల ననుసరించి వివాహమాడెను వారికి పన్నెండుగురు పుత్రులు పుట్టిరి ప్రతి మన్వంతరమందు - ఒక మనువు, దేవతలు, మనుపుత్రులు, సుర గణాధిపతులు, ఋషులు, నారాయణావతారము ఉండవలయును స్వాయంభూమన్వంతరమునందు, అనగా స్వాయంభువమనువు కాలమున, యజ్ఞుని పన్నెండుగురు పుత్రులు సురగణాధిపతులు, మరీచి మున్నగు ఋషులే సప్తర్షులు యజ్ఞుడే నారాయణావతారము అతడే ఇంద్రుడు ప్రియవ్రతుడు, ఉత్తానపాదుడు మనుపుత్రులు స్వాయంభూమన్వంతరమునందు వీరందరూ ప్రజోత్పత్తి గావించిరి

దేవహూతి కర్దమ ప్రజాపతిని వివాహమాడగా వారికి కపిలుడను పుత్రుడు కలిగెను. వారి జ్యేష్ఠ పుత్రికల మరీచి ఋషికి భార్య అయ్యెను వారి పుత్రులలో కశ్యప ఋషి గొప్పవాడు వారి కుమార్తె పూర్ణిమ, ఆమె కుమార్తె దేవకుల్య తర్వాత ఈమెను గంగ యను పేరుతో పిలుచుచుండిరి

కర్దముని తర్వాతి కుమార్తె శ్రద్ధ అంగిరసునకు భార్యయై, బృహస్పతికి తల్లి అయినది వారిర్భువు పులస్త్యునకు పత్నియై, అగస్త్యునకు తల్లి అయినది. మరియొక పుత్రుడు విశ్రవసుడు విశ్రవసుని పుత్రుడు కుబేరుడు విశ్రవసుని మరియొక భార్య కైకసి ఆమె పుత్రులు రావణుడు, కుంభకర్ణుడు, విభీషణుడు, క్రియ క్రతువునకు భార్యయై, 'వాలఖిల్య'లను ఋషులకు తల్లియైనది.

భృగు మహర్షి పత్ని వారికిద్దరు పుత్రులు అందులో ఒకరు మృకండుని తండ్రి మరొక పుత్రుడు ఉశనసుడు ఇతడు 'కవి' యను పేరుతో ప్రఖ్యాతి పొందెను ఇతడే అసురులకు గురువైన శుక్రాచార్యుడు మనువు మూడవ కుమార్తె యైన ప్రసూతిని దక్ష ప్రజాపతి వివాహమాడెను వారికి పదహారుగురు పుత్రికలు వారిలో పదమ్మిదురిని ధర్మునకు, ఒకతెను అగ్నికి, మరొకతెను ప్రీతిస్వానకు, యింకొకామెను మహాదేవునికి యిచ్చి వివాహము చేసెను

34 దత్తాత్రేయుడు

కర్దముని కుమార్తె అనసూయ అత్రి మహర్షికి భార్య అయ్యేను రూక్ష పర్వత సానువులందు అత్రి మహర్షి తపస్సు చేయుచుండెను. ఆ స్థలము చాలా ప్రశాంతముగా నుండెను పర్వతమునకు అన్ని ప్రక్కలను నిర్ఝింధ్యా నది మెల్లగా ప్రవహించుచుండెను నదీ ప్రవాహము వలన కలిగే సంగీత ఝరి, పువ్వుల పరిమళంతో తేనెటీగలు చేసే ఝుమ్మను శబ్దము, ఆశ్రమమంతా వ్యాపించి, అచ్చటి ప్రశాంత వాతావరణమునకు అనువుగా నుండెను అత్రి మహర్షి, ఇంద్రియములను నిగ్రహించి, ప్రాణాయామముతో శ్వాసనరికట్టి, అనేక సంవత్సరములు తపస్సు చేసెను

పుత్రుడు కలుగవలెనని అత్రి మహర్షి ప్రార్థించెను అతని ప్రార్థన యీ విధముగా నుండెను ''ప్రభువులకు ప్రభువైన ఓ భగవంతుడా! అన్ని విధములా నీవలెనే యుండునట్టి కుమారుని నాకు ప్రసాదింపుము''. నూరు సంవత్సరములకు పైబడి చాలా ఘోరముగా తపస్సు చేసెను తపస్సు తీవ్రతకు అతని ముఖములో నుండి వెలువడే అగ్నివంటి ప్రకాశమును చూసి స్వర్గవాసులు భయపడిరి అంత త్రిమూర్తులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరులు అత్రి మహర్షి ఆశ్రమమునకు వచ్చిరి తన ఆశ్రమ ద్వారము వద్ద వారు నిలుచుండుట చూచి, వారు ముగ్గురు ఒకేసారి రావడము తన మహదాగ్యమని యెంచెను అత్రి సంభ్రమముతో లేచి వారిని సాదరముగా ఆహ్వానించి గౌరవించెను ఉద్వేగము చేత అత్రి మహర్షికి నోటివెంట మాటలు వచ్చుట లేదు కొంతసేపటికి తమాయించుకుని వారివైపు చూచెను చిరునవ్వులు చిందే ముఖములతో త్రిమూర్తులు నిలుచుని యుండిరి వారివి పువ్వులతో పూజించి అత్రి యిట్లనెను ''ఈ లోకమున సృష్టి స్థితి లయములు మీ ముగ్గురియందు ఉన్నవి. నేను పలికే పలుకులు నా ఆలోచనలును సరిగా తెలియచెప్పలేకున్నవి నన్ను అనుగ్రహించుటకై మీరు ముగ్గురు ఒకేసారి వచ్చుటకు గల కారణము తెలియజెప్పవలెను మీ ముగ్గురిలో యెవరు గొప్పవారైతే వారిని పోలిన కుమారుడు నాకు కలుగవలెనని ప్రార్థించినాను మీలో యెవరు గొప్ప వారో యెవరు నాకు పుత్రుని ప్రసాదించెదరో తెలుపవలెను మీ ముగ్గురిలో గొప్ప వారెవరు?''

బ్రహ్మ విష్ణు మహేశ్వరులు అత్రి మాటలకు సంతోషించి, నవ్వుచు యిట్లనిరి ''మా ముగ్గురిలో గొప్పవానిని పోలిన కుమారుడు కలుగవలెనని కోరుచున్నావు నీకు నిరాశ కలిగించదలచుకోలేదు అందుకే ముగ్గురము వచ్చితిమి మేము ముగ్గురము కలిసి ప్రభువులకు ప్రభువైన భగవంతుడుగా ఉంటున్నాము బ్రహ్మ విష్ణు మహేశ్వరుల మైన మేము మూడ పరబ్రహ్మాంశలుగా (సృష్టి స్థితి లయ కారకులుగా) ఉంటున్నాము పరబ్రహ్మయే సృష్టి స్థితి లయలకు కారకుడు మేము పరబ్రహ్మ స్వరూపులము మా ముగ్గురిలో ఒకరికి యింకొకరికి భేదము లేదు మా గురించిన సత్యము నీకు తెలియజేయవలెనని మేము ముగ్గురము కలిసి నీ వద్దకు వచ్చితిమి మా ఒక్కొక్కరి అంశతో నీకు ఒక్కొక్క కుమారుడు జన్మించును వారు మువ్వురు లోకములో ప్రఖ్యాతి పొంది నీకు కీర్తి తేగలరు. నీవు సంతోషముగా నుండగింపు'' అత్రికి బ్రహ్మ అంశతో పుట్టిన కుమారుడు చంద్రుడు, విష్ణు అంశతో పుట్టిన కుమారుడు దత్తుడు, మహాదేవుని అంశతో బుట్టిన కుమారుడు దుర్వాసుడు

35 దక్షుని ఆగ్రహము

దక్షుని కుమార్తెలో ఒకతెయైన సతి మహాదేవుని వివాహమాడెను. ఒకప్పుడు, మరీచి మున్నగు ఋషులు బ్రహ్మ నత్రమను యజ్ఞమును జరుపుచుండిరి. గొప్ప గొప్ప ఋషులు, దేవతలు, స్వర్గవాసులు ఆ యజ్ఞము చూచుటకు వచ్చిరి. యజ్ఞము జరుగుచుండగా, దక్ష ప్రజాపతి యజ్ఞశాలలో ప్రవేశించెను అతడు సూర్యుని వలె ప్రకాశించుచుండెను. అతని రాకతో యాగశాల మిక్కిలి తేజస్సుతో వెలుగొందుచుండెను అతని గొప్పదనమును గుర్తించిన ఋషులందరూ ఒకేసారి లేచి నిలబడి దక్షుని గౌరవించిరి ఇద్దరు మాత్రము లేవక యితరులు చూసినట్లు, దక్షునికి యెట్టి గౌరవము చూపలేదు. ఆ యిద్దరిలో ఒకరు బ్రహ్మ, రెండవవారు మహాదేవుడు. దక్షుడు తన తండ్రి యైన బ్రహ్మ వద్దకు వెళ్ళి, పాదములకు ప్రణమిల్లి, పాద ధూళిని తన శిరస్సుపై నుంచుకొనెను. బ్రహ్మ అంగీకారముతో దక్షుడు కూర్చొనెను ఇతర ఋషులవలె, మహాదేవుడు లేచి తనకు గౌరవము చూపకపోవుటచేత ఆగ్రహము చెందెను ఈ అవమానము దక్షుడు భరించలేకుండెను. ఆగ్రహముతోనిండి, చింత నిప్పుల వలె మన్న యెర్రని కన్నులతో దక్షుడిట్లనెను ''బ్రహ్మర్షు లయిన మీరందరూ యిక్కడ సమావేశమైనారు మీ అందరి సమక్షములో మహాదేవుడు నన్ను అవమానపరచెను నా ప్రియ పుత్రిక సతిని యితనికిచ్చి వివాహము చేసితిని అందుమూలముగానైనా అతడు నన్ను గౌరవించవలసి యున్నది నేను అతనికి గురువుతో సమానము. అతనికి ప్రాథమిక మర్యాదలు కూడ తెలిసినట్లు కనబడదు అహంకారముతో ఉబ్బియున్నాడు నేను ప్రవేశించగనే గౌరవపూర్వకముగా నాతో మాట్లాడనుకూడ లేదు ఇటువంటి అమర్యాదకర వ్యక్తికి నా కుమార్తె నిచ్చినందుకు విచారిస్తున్నాను. ఒక అప్రయోజకునకు నా కుమార్తె నిచ్చి చాలా పొరపాటు చేసితిని ఇతనికి ప్రవర్తించవలసిన తీరు తెలియదు, మలినుడు, మర్యాదా దూరుడు, అన్నిటికన్న మిక్కిలి గర్విష్ఠి ఇట్టి దౌర్భాగ్యునకు నా పుత్రిక నిచ్చితిని ఉచ్చరించుట తెలియని వానికి వేదమంత్రం బోధించినట్లున్నది.

''ప్రేత భూత పిశాచములు సంచరించే శ్మశానము యితని నివాస స్థలము జడలు కట్టిన కేశములతో దిగంబరముగా శ్మశానమందు సంచరించును మతి తప్పిన వానివలె కొంచెము సేపు నవ్వును, కొంచెము సేపు యేడ్చును ఉండును శరీరమునకు బూడిదను పూసుకుని, మెడలో పుర్రెలతో కట్టిన దండ ధరించి తిరుగుచుండును.మానవుల యెముకలు యితని ఆభరణములు నిజముగా యితడు 'అశివుడు', కాని 'శివు'డ కో అధమమైన తమస్సులో నిండి, అహంకారముతో ఉబ్బియున్నాడు ఇతని సహచరులు కూడ యితని లక్షణములవారే. నా తండ్రి బ్రహ్మ ఆదేశించుటచేత నా కుమార్తె సతిని యితనికిచ్చి వివాహము చేసితిని అందుకు యిప్పుడు చాలా చింతిస్తున్నాను''

దక్షుడు చేతిలో జలము తీసుకుని, మహాదేవుని శపింపబూని యిట్లనెను ''దైవము లందరిలో అధముడైన యీ మహేశ్వరునకు, ఇంద్ర ఉపేంద్రాది దేవతలకు వలె యజ్ఞ హవిస్సు నందు భాగము లేకుండుగాక''.

మహాదేవుని శపించిన తర్వాత దక్షుడు ఒక క్షణమైనను అక్కడ నిలువక తన యింటి కేగెను మహాదేవునికి అత్యంత భక్తుడైన నందికేశ్వరునకు, దక్షుడు మహాదేవుని యెడల ప్రవర్తించిన తీరునకు ఆగ్రహము కలిగెను

తన దైవమైన మహాదేవునికి తీవ్ర అవమానము జరిగినదని భావించెను నందికేశ్వరుడు లేచి నిలబడి యిట్లనెను ''ఈ దక్షుడు మూర్ఖుడు తాను చాలా గొప్పవాడనని తలంచి, మహాదేవుడు యెవరో మరిచిపోయెను మహాదేవుని నిజ స్వభావము యెరుగని వ్యక్తి నిర్భాగ్యుడు ఇకనుంచి అతడు భగవదనుగ్రహమునకు దూరమగును ఆకలి దప్పులను తీర్చుకునే పశువుకన్న అతడు గొప్పకాదు తెలివితేటలు లేని మేకవంటి వాడు దక్షుడు ఇక నుండి అతని తల మేక తల యగును

''మహాదేవుని దక్షుడు శపించినపుడు మౌనము వహించిన యీ ఋషులు అందరూ యిందుకు బాధపడెదరు దక్షుని అనుయాయులు యికముందు జనన మరణమను సంసార చక్రములో చిక్కుకొందురు వారు తమ నిజ స్వభావము మరిచి, బ్రహ్మమునకు దూరమగుదురు ప్రాపంచిక విషయములందు కోరికలు కలిగి వానిని తీర్చుకొనుటలో నిమగ్నమై యుందురు. నిత్య విధులను నెరవేర్చుటలో కాలము వినియోగించుచు, తపస్సుకు దూరమై నియమము తప్పి సంచరించుదురు పాగడ్తలకు లొంగిన వారి మనస్సులు అజ్ఞానముతో నిండి లోక విషయములందు తగుల్కొని యుందురు. ఆహారమునకై వారు చిచ్చుమెత్తుకొనవలసి వచ్చును. దక్షునకు ప్రోద్బలము నిచ్చిన వారందరికీ నేనిచ్చు శాపమిది.'' అక్కడ సమావేశమైన ఋషులలో ప్రధానుడైన భృగువు నందికేశ్వరుని మాటలకు ఆగ్రహము చెంది యిట్లనెను ''మహాదేవుని అనుయాయులను శపించెదను మహాదేవుని పూజించి అతడు చాలా గొప్పవాడని తలచు వారందరూ పాషండులుగా పేరొందెదరు, అపగా వారు వెనుకొకమాట ముందొకమాట చెప్పువారుగా నుందురు వేదములు ప్రతిపాదించిన కర్మలను చేయుటకు వారు అనర్హులగుదురు వారు వేదములను వ్యతిరేకించెదరు వారు అపరిశుభ్రముగా, మూర్ఖులై యుందురు. మహాదేవుని వలె వారి కేశములు జడలుకట్టి యుండును. వారి ప్రభువు వలె, యెముకలు ఆభరణములుగా ధరించి, శరీరమునకు బూడిద పూసుకొందురు వారు సురాపానము చేయుదురు. వాదుగు ఆశ్రమములకు ఆధారమైన వేదములకు వ్యతిరేకులగుటచేత, సంఘ నీతి నియమములను పాటించక లోకములో సంచరించెదరు వారు నీతి బాహ్యమైన విధానము నవలంబించి పూజించుటచేత లోకములో వారినందరూ అసహ్యించుకొందురు

''వేదముల నవమానించుటయే ధ్యేయముగా కలిగిన ఒక మతమును యేర్పరచెదరు మహాదేవుని పూజించువారు, అనేక సంవత్సరములుగా వేదమును పూజించుచూ, సాధువులేర్పరిచిన మార్గములో సంచరిస్తూ, వేదములు నారాయణుని అంశమని వాటిని గౌరవించే వారికి భిన్నముగా నుండెదరు పాషండులందరూ అధమమైన తమోగుణముతో నిండి యుందురు''

ఇంతవరకు మౌనముగా కూర్చుని యున్న మహాదేవుడు లేచి వీర భద్ర వదనముతో యజ్ఞశాలనుండి తన అనుయాయులతో బయటకు వెడలెను.

నిర్ణీతమైన వేయి సంవత్సరములు పూర్తయిన తర్వాత సత్రయాగము సమాప్తమయ్యెను. యాగ నిర్వాహకులు గంగా యమునల సంగమ ప్రదేశమునకు వెళ్ళి, స్వచ్ఛతను సంతృప్తిని పొందిన మనస్సులతో తిరిగి వారి ఆశ్రమములకేగిరి.

36 కైలాసములో కలహము

బ్రహ్మ సత్ర యాగములో జరిగిన సంఘటన గడచి చాలా సంవత్సరములాయెను ప్రజాపతులందరిలో దక్షుని ప్రప్రథముడుగా యెంచి బ్రహ్మ అతనికి పట్టాభిషేకము చేసెను దీని పర్యవసానముగా యిదివరకు కన్న అహంభావము, గర్వము పెరిగెను మహాదేవునిపై తనకున్న ఏహ్యభావము ప్రకటించుటకు 'బృహస్పతి సవ' మను యజ్ఞమును ప్రారంభించెను బ్రహ్మర్షులు, దేవర్షులు, పితృదేవతలు, దేవతలు యజ్ఞము చూచుటకు వచ్చిరి

తండ్రి జరుపుతున్న యజ్ఞము గురించి మహాదేవుని భార్య సతీదేవి వినియుండెను చక్కగా నలంకరించుకొని అనంత ప్రవాహముగా సాగిపోవుచున్న స్త్రీ పురుషులు యజ్ఞమునకు పోవుచుండుట ఆమె చూచెను ఆమె భర్త వద్దకు వెళ్ళి యిట్లనెను. ''మీ మామగారు, నా తండ్రి, గొప్ప యజ్ఞమును ప్రారంభించెను మనము కూడ పోవుదము దేవతలు, ఋషులు వారి భార్యలతో అక్కడకు వచ్చియున్నారు యాగశాలవైపు ప్రజలింకను వెళ్లుచునే యున్నారు కాబట్టి యింకా సమాప్తి కాలేదని తోచుచున్నది నాథా! నాకు వెళ్ళవలెనని యున్నది నా తల్లిని, అక్క వెళ్లెండ్రను చూచి చాలా కాలమైనది వెళ్ళి యజ్ఞము చూడవలెనని ఆత్రముగా మన్నది.

''మీరు యీ లోకమునకు ప్రభువైయుండి, యీ యజ్ఞము సామాన్యమైనదిగా పరిగణిస్తున్నారు నేనొక స్త్రీని నా తండ్రి జరుపుచున్న యజ్ఞము చూచుటకు నాలో కలిగిన కుతూహలమును నివారించలేక పోవుచున్నాను మీ ముఖమును చూడగా మీ మనోభావ మీ విధముగా మన్నట్లు నాకు గోచరించుచున్నది 'మనలను ఆహ్వానించలేదు' ఆహ్వానించకపోయిననేమి? సత్పురుషులు తమ యజమాని, గురువు, తండ్రి, స్నేహితుల గృహములకు వెళ్ళుటకు ఆహ్వానమునకై వేచి యుండనక్కరలేదు వాయందు దయతంచి, యజ్ఞమును చూడ తహతహపడుతున్న నా కోర్కెమ తీర్చుడు నన్ను అక్కడకు తీసుకువెళ్ళి నాకు సంతోషము కలిగింపరా?''

మహాదేవుడు చిరునవ్వు నవ్వి, దీనవదనముతో తన భార్యవైపు చూచెను ఆత్రముతో నిండిన ఆమె ముఖము చూచి, ఆమె కోరికను తీర్చలేకపోవుచున్నందుకు విచారించుచుండెను ఆ రోజు కఠినముగా పలికిన దక్షుని మాటలు గుర్తుకు వచ్చెను మహాదేవు డామెతో యిట్లనెను. ''ప్రియ పత్నీ, సతీ! ఆహ్వానించక పోయినప్పటికీ, నీ తండ్రి అందరివలె మన్నట్లయితే అతని యింటికి నీవు వెళ్ళవలెనను ఆలోచనను నేను అంతగా పట్టించుకొనవలసిన పనిలేదు. కాని, నీ తండ్రి దక్ష ప్రజాపతి గర్వముతో మదించి యున్నాడు అధికారపు మత్తులో అతడు మనకు తగిన గౌరవమును చూపకపోవచ్చును నీ తండ్రికి అనేక గొప్ప గుణములు విద్య, తపస్సు, సంపద, రూపము, వయస్సు, ఉత్తమ జన్మము - కలవు సత్పురుషులందు యీ గుణములు మంచి ఆభరణములుగా ప్రకాశించును కాని యీ గుణములు నీ తండ్రిలో గర్వమును పెంచెను 'నేను విద్యావంతుడను', 'నేను గొప్ప తపస్విని' అను భావములు అతనిలో గర్వమును పెంచి, నన్ను చూచి ఓర్వలేకున్నట్లు చేయుచున్నవి. గర్వము అనేక రకములు. తపో గర్వము అన్నిటికన్నా అధమమైనది. నీ తండ్రికి యీ తపోగర్వమనే రోగము సంప్రాప్తించినది.

''శత్రువు ప్రయోగించిన బాణముకన్న, దగ్గర బంధువు వలన కలిగే బాధ చాలా తీవ్రమైనది. శత్రు బాణము తెలివి తప్పి పడిపోవునట్లు చేయును అందువలన చాలాసేపటి వరకు ఆ బాధ తెలియదు నీకు తెలియదా?

యెడం పీ తండ్రికి మిక్కిలి ప్రేము అతని సంతానములో అందరికన్న నీపై మిన్నగా ప్రేమ కలదు. ని, నేనన్న యిష్టము లేదు నేను తనమ అవమానపరచినట్లు భావించి, వమ్ను ద్వేషింపసాగెను అందుచేత వ్వ ఆశించుచున్నట్లు నిమ్ను ప్రేమ పూర్వకముగా ఆదరించదు అతని అగ్రహమునకు కారణము బహుశః కు తెలియకపోవమ్ు ఒకప్పుడు అతను యజ్ఞశాలలో ప్రవేశించినపుడు, అందరూ లేచి అతనికి నమస్కారము ిరి నేను అట్లు చేయలేదు ఎందుచేతనో వీకు తెలుసా? ఒక వ్యక్తి లేచి మరొక వ్యక్తికి నమస్కరించినపుడు, 'నివి ప్రత్యుద్గమనము మరియు అభివందనమని అందురు. దీనికొక విశిష్టమైన అర్థము కలదు 'తనలోని ి పురుషునకు నమస్కరించుట' యని జ్ఞానులు చెప్పుదురు చేయు నమస్కారము క్తికి అవగా, అతని శరీరమునకు కాదు, అందరి శరీరములో అంతర్గతముగా నుండే పురుషునకు కాని తండ్రి తనకు నమస్కారముచేసి గౌరవించవలెనని భావించెను నేను అట్లు చేయలేకపోతిని ఒక త్పురుషుడు అహంభావముతో విండిన వ్యక్తిని కలుసుకొన్నపుడు, అతనిలోని ఆత్మ తమ్ను కలుషితమైన నోబుద్ధులు ఆవరించియుండుటచే కన్పింపక యుండును అటువంటప్పుడు సత్పురుషులు వారికి మస్కరించుట జరుగదు.

''చాలా కాలము క్రితము నీ తండ్రి వమ్ను కించపరచుచు మాట్లాడెను అందరిలో నమ్ను చాలా క్రూరముగా వమానించి శపించెమ దేవతలకు అర్పించు యజ్ఞ హవిస్సులో నాకు భాగము లేకుండునట్లు చేసెను అతడు కు తండ్రియే కాని అతడు అతని అనుయాయులు వాకు శత్రువులు వీవు నా భార్యవగుటచేత వారి దృష్టి పై పడుట వాకు సహింపరానిది''.

సతీదేవి మౌనముగా తన భర్త మాటలను వినెను అతడామెను చూచి ఆమెలో విజృంభించు ప్రతీకార గావమును పసిగట్టెను ఆమె మనస్సులో కలిగే ఆలోచనలను అతడు ఊహించగలిగెను కాని అతడు ృఢమనస్కుడై ఆమెతో యిట్లనెను ''నా మాటలు ఉల్లంఘించి నీవు వెళ్ళుటకు నిశ్చయించినచో, నీకు ంభము కలుగబోదని నిశ్చయముగా చెప్పగిలను ఆత్మాభిమానముగల వారికి తమ దగ్గర బంధువుల వమానము పొందినపుడు మరణమే గత్యంతరము నీకు ముందుగానే చెప్పుచున్నాను నిమ్ను అక్కడ యెవ్వరూ సాదరముగా ఆహ్వానింవరు, యెందుకవగా యిప్పుడు నీవు రుద్రుని తనయవుకావు, మహాదేవుని పహాధర్మచారిణివి''

సతి చాలా విచారముగా నుండెను భర్త ఆమెను వెళ్ళవలదనెను. తన యిష్టమునకు వ్యతిరేకముగా ఆమె వెళ్ళినచో తీరని నష్టము కలుగునని తెలిపి ఆమె వెళ్ళకూడదనెను. కాని ఆమె మనస్సు తన ప్రియ ంధువులందరు నున్న యజ్ఞశాల యందే యుండెను. ఏమి చేయుటకు నిశ్చయించుకొనలేక తన గృహములో టు నిటు తిరుగుచుండెను ఏమియు మాట్లాడక, మహాదేవుడు ఆమెను గమనించుచుండెను ఆమెను తన వారి వద్దకు వెళ్ళకుండా భర్త వారించుట చేత ఆమె కన్నులు అశ్రువులంతో నిండియుండెను ఆమె కోరిక తీర్చుట కతడు యిష్టపడకున్నందున, స్త్రీలకు సహజముగా కలిగే కోపముతో అతనిపైపు ఆమె చూచుచుండెను ఆమె కోరిక చాలా స్వల్పమైనది, కాని ఆమె భర్త దానిని తీర్చకుండెను చివరకు ఆమెలోని స్త్రీత్వము గెలిచెను.

భర్తలో అర్ధభాగమైన తాను, భర్తను విడిచి నిష్టూర్వంతో యజ్ఞశాలకు వెళ్ళుటకు నిశ్చయించుకొనెను వెనుకకు తిరిగి చూడక నూటిగా తొందరగా బాణమువలె దూసుకొనిపోయెను. మహాదేవుని సేవకులు ఆమె

వెంట వెడలిరి వారు ఆమెను నందిపై కూర్చుండబెట్టి యజ్ఞశాల వైపుగా తీసుకొని వెళ్ళిరి మహాదేవుడు ఏకాకిగా కూర్చుని విచారమనస్కుడై యుండెను.

37 సతీదేవి ఆత్మత్యాగము

దూరము నుండియే మన్వంతరమైన వేద పఠనమును సతీదేవి వినసాగెను. ఆ స్థలము చేరుకొనగనే ఆమె గొప్ప ఋషులు, దేవతలు, గంధర్వులు, సిద్ధులు, చారణులలో నిండిన యజ్ఞశాలను చూచెను ఆమె గమ్యమును చేరెను యజ్ఞశాల స్వర్గమువలె ప్రకాశించుచుండెను ఆమె అందరివైపు చూచి, తర్వాత తండ్రివైపు చూచెను. దక్షుడు ఆమెను ఆపాదమస్తకము చూచియు ఆమె అక్కడ లేనట్లు నటించెను ఎవ్వరికిని దక్షుని యెదిరించి సతీదేవిని పలుకరించి ఆహ్వానించుటకు ధైర్యము లేకపోయెను ఆమె తల్లి, అక్కచెల్లెండ్రు ఆమెను కౌగలించుకుని తమ సంతోషమును వ్యక్తపరచిరి. ఆమెను వారు ఆట పట్టింపజూచిరి, కాని ఆమె అట్లు జరుగనివ్వలేదు తండ్రి నిర్లక్ష్యమునకు గురియైన సతి యింకెవరిని చూచుటకు యిష్టపడకుండెను

కొంతసేపటికి ఆమె తన భర్తను అవమానించుటకే యీ యజ్ఞము జరుగుచున్నదని, యజ్ఞ హవిస్సులో భాగము తన భర్తకు ఉండదని గ్రహించెను. మహాదేవుడు ఊహించి చెప్పినట్లే అన్నియు జరుగుచుండెను మహాదేవునికి భార్య అగుటచేత ఆమెను వారు నిర్లక్ష్యము చేయుదురని అతడు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చెను. కాని, తన తెలివి తక్కువతనముచేత భర్త మాటలను పెడచెవిని పెట్టెను. ఆమె యిట్లు పరలోకమునకు ముందు చివరసారిగా నిస్పృహతో విచారముతో నిండిన అతని ముఖము జ్ఞప్తికి రాగా, ఆమె కన్నులలో కోపము మెరిసెను. ఆమెకు అమితముగా కలిగిన కోపముచేత వోటివెంట మాటలు స్పష్టముగా పెదవులు దాటి రాకుండెను. క్రోధముతో పెదవులు వణకుచుండెను. కన్నులు యెర్రబడెను. ఆమె శరీరమంతయు పాగలేని నిప్పువలె ఉండెను తండ్రినిచూచి సతీదేవి యిట్లనెను. ''నీవు యెంత తెలివితక్కువవాడవు! ఈ లోకమున సాటిలేని ప్రభువు (మహాదేవుడు)ను నీవు శత్రువుగా పరిగణించుచున్నావు నీవంటి మూర్ఖులే ఆ విధముగా భావించెదరు ప్రజలను అనేక రకములుగా విభజించవచ్చును. మొదటి రకము అధములు. వీరిని 'అసాధువు'లందురు. ఇతరులలోని దోషములనే వీరు చూచెదరు. మంచివి వారి కనులు చూడలేవు. రెండవ తరగతి వారు మధ్యములు. ఇతరులలో మంచివి చెడువూ కూడ వీరు చూడగలరు. మూడవ రకము వారు యితరులలోని మంచి చెడ్డ గుణములను చూచి, సందర్భమును పురస్కరించుకుని విచక్షణతో వ్యవహరించెదరు వారిని సజ్జనులందురు వీరిలో ఉత్తములు యితరులలోని దోషముల వెంచక మంచినే కనుగొని వర్తించెదరు ఉత్తమోత్తమ జీవులు దోషములను కన్నెత్తి చూడరు; అవలు దోషములు వారికి గోచరించవు. ఇతరులలో మంచిని, అది యెంత స్వల్పమైనను, మెచ్చుకుని అభినందింతురు. ఎదుటివారిలో అనేక దోషములున్నను వాటిని విస్మరించెదరు

''నీవు అధమాధముడవు. లేని దోషములు నీకు కల్పించును. ఇతరుల గొప్పదనము గుర్తించలేని నీ వంటి వారు యిట్లుండుటలో అసహజమేమియు లేదు. నా భర్త నిన్ను ఉపేక్షించెను. నీ ప్రవర్తన అతని నేమియు చేయలేదు. కాని నాకు చాలా బాధగా నున్నది. నేను సహించలేకపోవుచున్నాను. నా భర్తను 'శివు' డని పిలిచెదరు

ఆవగా పవిత్రము, స్వచ్ఛము, మంగళకరమైన వాడు. నీవు అశివుడవు కాబట్టి నా భర్తను నీవు ద్వేషించుచున్నావు.

''భక్తుడు, తన దైవమును యెవరైన అవమానించినట్లయితే వారిని దండించునని పెద్దలు చెప్పుదురు అట్లు చేయుటకు వీలుకానిచో, లేక అవమానించిన వారి వెదిరించుటకు తగిన బలము లేకున్నచో, భక్తుడు ఆ స్థలము విడిచి దూరముగాపోయి, కనీసం అవమానకరమైన మాటలను వినకుండా యుండవలెను. దైవద్వేషి అడిన అవమానకరమైన మాటలను విన్న తర్వాత విజమైన భక్తుడు జీవించవలెనని కోరడు. శివద్వేషివైన నీకు కుమార్తెగా జన్మించినందుకు నాపై నాకు అసహ్యము కలుగుచున్నది నీవంటి పాపాత్మునికి కుమార్తెను కావడంచేత నాపై నాకు ద్వేషము కలుగుచున్నది. ఇకముందు నన్ను 'దాక్షాయణి' యని పిలుచుట నాకు యిష్టము లేదు ఇంతవరకు జీవించినది చాలు ఈ శరీరమును వదలిపెట్టెదను ''

ఆ తర్వాత సతీదేవి యింకేమియు మాట్లాడ కూరకుండెను. బంగారు వన్నె దుస్తులను ధరించిన సతి కూర్చుని కనులు మూసుకుని యోగ సమాధిలోనికి వెళ్ళెను అందరూ ఆమెను గమనించుచుండిరి మనో విగ్రహముతో ఆలోచనం నరికట్టి, తనలో ప్రవేశింపమని అగ్నిదేవత వాహ్వానించెను ఎవ్వరూ పెదవి విప్పలేరు ఉన్నట్లుండి ఆమె శరీరము, ఆహూతుడైన అగ్నిలో దగ్ధమై కొద్ది క్షణములలో బూడిద అయ్యెను

38 మహాదేవుని ఆగ్రహము

సతీదేవి తన్ను తాను దహించుకొనగా, ఆమె సేవకులు తమ ప్రభ్వి మరణమునకు ప్రతీకారముగా దక్షుని చంపుటకు బయలుదేరిరి. వారి రాకను కనిపెట్టి భృగు మహర్షి ఒక మంత్రము నుచ్చరించి అగ్నిలో ఘృతము సమర్పించెను ఈ మంత్రము యజ్ఞమున కంతరాయము కలిగించువారిని నాశనము చేయును. అగ్ని నుండి వేయికి మించి 'రిభు' లనే ప్రజలు ఒక్కసారిగా పుట్టిరి. మహాదేవుని సేవకులతో యీ రిభులు పోరాడి, వారిని వెనుకకు తరిమివేసిరి.

ఇంతలో నారదుడు మహాదేవుని వద్దకు వెళ్ళి యజ్ఞశాలలో జరిగినదంతయూ - సతీదేవి దారుణ మరణము, భృగువు మంత్రశక్తివల ప్రమథగణముల ఓటమి - పూసగ్రుచ్చినట్లు చెప్పెను

మహాదేవుడు ఆశ్చర్యపడలేదు ఇటువంటిదేదో జరుగగలదని అతడు యింతకు పూర్వమే ఊహించి యుండెను. అతని విచారము క్రోధముగా మారెను ఆ కోపములో జడలు కట్టిన కేశములో నొకదానిని ఊడదీసి నేలపై విసిరెను. అందుండి అగ్ని రూపము వలెనున్న వీరభద్రుడు జన్మించెను అతడు చూచుటకు చాలా భయంకరముగా నుండెను అతడు భూమికి స్వర్గమునకు గల దూరమును కొలువగలిగినంత పరిమాణములో నుండెను అతనికి వెయ్యి భుజములు; కనులు విప్పులవలె నుండెను. అతని శరీరము మేఘమువలె నల్లగా నుండి, కనుల నుండి అగ్ని చిమ్ముచుండెను మహాదేవునివలె అతని మెడలో పుర్రెల దండ గలదు. అతడు మహాదేవుని పాదములపైబడి యిట్లనెను ''నేనేమి చేయవలెనో ఆజ్ఞాపించరాదా?'' మహాదేవుడు ''వెళ్ళుము దక్షుని యజ్ఞశాలకు వెళ్ళి, దక్షుని చంపి ఆ యజ్ఞశాలను నాశనము చేయుము''

అవి చెప్పెను

మహాదేవుని సేవకులు వెంటరాగా వీరభద్రుడు త్వరితముగా యజ్ఞశాలపైకు వెడలెను. ఒక భయంకరమైన హాహాకారము అతని నుండి బహిర్గతము కాగా, అతడు చేతిలో త్రిశూలము ధరించి పవిత్ర స్థలమును చేరెను ప్రమథ గణములు అతని వెంట నడువగా, వారి పాద ధూళి రేగి బ్రహ్మాండముగా యజ్ఞశాల యందు విస్తరించెను. అది చూచి యజ్ఞశాలలో మున్నవారు యేమి జరుగుచున్నదో తెలియక ఆత్రములో చూచుచుండిరి. ''ఉత్తరదిక్కుగా యేమి జరుగుచున్నది?'' అని ఒకరినొకరు ప్రశ్నించు చుండిరి. ''అప్పుడే చీకటి పడుటకు సమయము ఆసన్నము కాలేదు బహుశః ధూళి మేఘము కావచ్చు. ఎచ్చటనుండి యీ ధూళి వచ్చుచున్నది? గాలి వీచుటలేదే బహుశః గొప్ప ప్రళయము సంభవించనున్నది కాబోలు'' అని వారిలో వారు అనుకొనిరి

దక్షుని భార్య ప్రసూతి యేదో గొప్ప ఆపద సంభవించనున్నదని భయపడెను తన కుమార్తె అవమాన మొంది, ఆ తర్వాత ఆమె శరీరము తన కనుల ముందే దహించుకొనిపోవుట చూచిన ప్రసూతి, యిటువంటి ఆపాంతర పరిస్థితి కలుగగలదని తలపోసెను మహాదేవుని గొప్పతనము ఆమె యెరుగును అట్టి మహాదేవుని యెదిరించినవారు క్షేమముగా యెట్లుండగలరు? కొద్ది క్షణములోనే వీరభద్రుని నాయకత్వములో కోపోద్రిక్తులై యున్న ప్రమథగణములు యజ్ఞశాలను చుట్టుముట్టిరి అల్లకల్లోలము చెలరేగెను. ప్రతివారు పారిపోవుటకు ప్రయత్నించుచుండిరి మణిమంతుడు భృగువును పట్టుకొనెను వీరభద్రుడు తన దీర్ఘమైన బాహువులందు దక్షుని బంధించెను చండికేశ్వరుడు పూషుని, నందికేశ్వరుడు భృగుని తమ బాహువులతో బంధించిరి భృగువు పెదవులపైనున్న మీసమును వీరభద్రుడు లాగివేసెను. సతిని అవమానము చేయుటలో దక్షునికి పురి యెక్కించిన భృగుని కనురెప్పలను ఊడబెరికి, అతని రెండు కన్నులనూ పీకివేసెను బ్రహ్మ నిర్వహించిన యాగములో దక్షుడు మహాదేవుని అవమానించినపుడు, అనుచితమని యించక నవ్విన పూషుని (భాస్కరుని) పళ్ళను, మహాదేవుడు పంపగా వచ్చిన భయంకర వీరభద్రుడు విరగగొట్టెను.

దక్షుని గుండెలపై వీరభద్రుడు కూర్చుండి అతని తలను నరుకుటకు ప్రయత్నించెను. కాని అతడట్లు చేయలేకపోయెను ఏమి చేయుటకు తోచక కొద్దిసేపు అట్లే యుండెను. ఏ ఆయుధము చేతను దక్షుని చంపుటకు సాధ్యము కాకుండెను దక్షుడు యజ్ఞమును జరుపుచుండుటచేత, ఆయుధములేవీ పనిచేయవని వీరభద్రుడు గ్రహించెను అప్పుడేమి చేయవలెనో వీరభద్రునికి తెలియవచ్చెను వీరభద్రుడు తన చేతులను దక్షుని మెడచుట్టూ వేసి, ఉక్కిరి బిక్కిరి చేసెను. దక్షుని తలను శరీరము నుండి వేరుచేసి యజ్ఞాగ్నిలో పడవైచెను యజ్ఞశాలను పూర్తిగా నాశనము చేసి, వీరభద్రుడు ప్రమథగణములతో తిరిగి కైలాసము చేరెను

39 మహాదేవుని క్షమ

యజ్ఞశాల నాశనమైన తర్వాత సజీవులుగా మిగిలిన కొందరు బ్రహ్మకడకేగి, జరిగిన మహాదారుణ వృత్తాంతమును వివరించిరి. మహాదేవుడు లేని ఆ యజ్ఞమునకు బ్రహ్మ, విష్ణువు కూడ రాలేరు. కేవలము మహాదేవుని అవమానించుటకు యీ యజ్ఞమును తలపెట్టుట వారు రాకుండుటకు మరొక కారణము యజ్ఞశాలలో జరిగినదంతయు వినిన బ్రహ్మ వారితో యిట్లనెను ''అతి శక్తివంతుడైన వ్యక్తి ఒక అపచారము

చేసిన, ఆ శక్తిని పురస్కరించుకుని అతని అనుయా ల్గించుట చాలా అనుచితము, గర్వము అది మంచిది కాదు మీరందరూ దక్షుని పక్షము వహించిరి దక్షుడు యజ్ఞమును జరుపుచుండగా, ఆ యజ్ఞము మహాదేవుని అవమానించుటకు తలపెట్టినవరని తెలిసి కూడ మీరు ఆ యజ్ఞమునకు వెళ్ళిరి మీరు మహాదేవుని యెడ అపచారము చేసితిరి కాబట్టి,మీరు చేయగలిగినది మహాదేవుని పాదములం మీద పడి క్షమించమని ప్రార్థించుటకన్న వేరే గత్యంతరము లేదు. మహాదేవునికి తీరని అపచారము జరిగినది అతని భార్య సతీదేవి యెడల దక్షుడు ప్రవర్తించిన తీరు మహాదేవునికి తీవ్ర మనస్తాపము కలిగించినది దక్షుని కారణముగా సతీదేవి మరణించెను మహాదేవుని ఆగ్రహము కొనసాగిన, యీ లోకమే నశించగలదు వెంటనే మహాదేవుని వద్దకు వెళ్ళి అతనిని శాంతింపజేయుడు''.

ఆ తర్వాత బ్రహ్మ మహాదేవుని నివాసమైన కైలాసమునకు వెళ్ళెను అది అత్యంత రమణీయమైన ప్రదేశము అచ్చట నంద అను నది పారుచుండెను కైలాస పర్వతమున కెదురుగా కుబేరుడు పరిపాలించు అలకా నగరముండెను బ్రహ్మతో వచ్చిన దేవతలు అచట నిలబడి సరస్సులో తేలియాడుచున్న సౌగంధిక పద్మములను వీక్షించుచుండిరి నందానది, ఆమె తోబుట్టువు అలకనంద, యిరువురూ కూడ అలకా నగరము నుండి ప్రవహించుచుండిరి

అక్కడ ఒక పెద్ద మర్రిచెట్టు క్రింద తపస్సులో నిమగ్నమైయున్న మహాదేవుని వారు కాంచిరి అతని కుడిచేతిలో పూసందండ కలరు చేతులు జోడించి, దేవతలు వెంటరాగా, బ్రహ్మ మహాదేవుని సమీపించి మృదువుగా మాట్లాడ మొదలిడెను మహాదేవుని కీర్తించుచూ మాట్లాడసాగెను బ్రహ్మ మాటలలో అభ్యర్థన యిమిడి యుండుట అక్కడ ఉన్న దేవతలకు గోచరించెను. మహాదేవుడు యోగము నుండి లేచెను బ్రహ్మ అక్కడ ఉండుట గ్రహించి, లేచి నిలబడి శిరస్సు వంచి బ్రహ్మకు వినయపూర్వకముగా నమస్కరించెను అక్కడ ఉన్నవారు కూడ శిరస్సు వంచి బ్రహ్మకు నమస్కరించిరి వారి నమస్కారములను చిరునవ్వుతో స్వీకరించి, మహాదేవునితో బ్రహ్మ యిట్లనెను ''ఈ లోకమునకు, మనస్సుకు, ఇంద్రియములకు ప్రభువువైన నీవు యీ ప్రజలపై కోపమును విడనాడవలెను అపాయకుల దోషములను మన్నించవలెను ఆగిపోయిన దక్ష యజ్ఞము పరిసమాప్తి యగునట్లు అనుగ్రహింపుము హవిస్సులో నీకు భాగము లేకుండజేసిన యజమానులను క్షమింపుము వికలాంగులైన వారినందరినీ తిరిగి పునరుద్ధరింపుము వారందరినీ క్షమింపుము''

చిరునవ్వుతో మహాదేవుడు అందరితో యిట్లనెను ''యజ్ఞములో పాలుపంచుకున్న అందరిపై నాకు కోపము లేదు కాని దక్షుని శిక్షింపవలసి యుండెను. అతని గర్వమును అహంకారమును నివారించవలసి యుండెను. అతని కారణముగా యితరులు కూడా శిక్షకు గురియైరి మేక తలతో తిరిగి దక్షుడు జీవించవచ్చును నందికేశ్వరుని మాటలు వృథాకావు కదా! దక్షుని మనస్సు పూర్తిగా శాశ్వతమై యున్నది వికలాంగులైన వారందరూ అంగవైకల్యము పోయి తమ నిజ స్వరూపమును పొందగిలరు''

తమతో యజ్ఞశాలకు రావలసినదని బ్రహ్మ మహాదేవుని అడిగెను మహాదేవుడందు కంగీకరించెను మహాదేవుడు చెప్పినట్లు అన్నియు నిజమయ్యెను దీర్ఘ నిద్రనుండి లేచినట్లుగా దక్షుడు లేచి దేవతలకు, బ్రహ్మకు, మహాదేవునికి యెదుట తానున్నట్లు గ్రహించెను మహాదేవుని యెడ ద్వేషముచేత మలినమైన దక్షుని మనస్సు యిప్పుడు ప్రశాంత సరస్సులోని జలమువలె నిర్మలముగా నుండెను దక్షుడు మాట్లాడబోయెను, కాని మాటలు రాకుండెను దుఃఖము ముంచుకు వచ్చెను తన మూలముగా తన ప్రియ పుత్రిక సతీదేవి

మరణించవంసి వచ్చినదని, తండ్రిగా తాను, ఆమె భర్త వైభవమును గాంచలేక గ్రుడ్డి వాడనైతినని, ఆలోచనలు రాగా, దుఃఖము కట్టలు త్రెంచుకొని వచ్చెను. అప్పుడు దక్షుడిట్లనెను. ''నేను నిన్ను అవమానించుటచేత నీవు నన్ను శిక్షించినావని యీ లోకము భావిస్తున్నది. కాని, నిజముగా నీవు నన్ను అనుగ్రహించినావు. నీకు విష్ణువునకు మానవాళిపై అమితమైన ప్రేమ గలదు సర్వమూ తెలుసుననుకునే అమాయక బ్రాహ్మణులను చూచి చిరునవ్వు నవ్వి, వారి తెలివి తక్కువ తనమును లక్ష్యపెట్టక, వారి యెడల దయ కలిగియున్నావు. అటువంటప్పుడు, నా తండ్రి ఆదేశము ప్రకారము నడుచుకొనుచున్న నన్ను నీవు శిక్షించినావని యెవరైనా యెట్లు ఊహించగలరు ఎంతో తెలుసుకొనవలసియున్న నేను యేమీ తెలియని వాడుగా నుండుట చాలా దురదృష్టకరము భ్రాంతిలో నుండుట చేత సత్యమును గమనించలేకపోతిని ఆ భ్రాంతి చేతనే నేను తెలివి తక్కువగా ప్రవర్తించితిని అందరి సమక్షములో, నిన్ను అవమానించినాను అయినప్పటికీ, నా యెడల అపారమైన కృపగలిగి యున్నావు నేను చేసిన వానిని లక్ష్యపెట్టక, నన్ను శుద్ధునొనర్చినావు నాకు పునర్జన్మను ప్రసాదించినావు, దీనిని సద్వినియోగము చేసెదను. నీ పాదముంపైబడి క్షమించమని ప్రార్థించుట కన్న నేను చేయగలిగినది లేదు''.

యజ్ఞము తిరిగి కొనసాగెను నారాయణుడు రాగా త్రిమూర్తులు యజ్ఞమునకు అధ్వర్యము వహించిరి యజ్ఞ పిమ్మట, దక్షుడు త్రిమూర్తులను, దేవతలను, వచ్చిన అతిథులను తగు రీతిగా సత్కరించి గౌరవించెను అటు తర్వాత దేవతలు వారి స్వస్థానములకు వెడలిరి దక్షునిలో యిప్పుడు గర్వము అహంకారము అంతరించి సాధువుగా మారెను

సతీదేవి మాత్రము మరణించెను

40 బాలుని ప్రతిజ్ఞ

మనువు కుమారుడైన ఉత్తానపాదునకు యిద్దరు భార్యలు, సునీతి, సురుచి. సునీతి కుమారుడు ధ్రువుడు, సురుచి ఉత్తానపాద మహారాజునకు సునీతికన్న సురుచియందు ప్రేమ యెక్కువ.

ఒకరోజు తోటలో మహారాజు పుత్రుడు ఉత్తమునితో ఆడుకొనుచుండెను ఆ బాలుని తన ఒడిలో కూర్చుండబెట్టుకుని ఆడించుచుండెను ఇంతలో ధ్రువుడు అక్కడకు వచ్చి, తానుకూడ తండ్రి ఒడిలో కూర్చుండ గోరెను అతడట్లు కూర్చుందుటకు ప్రయత్నించుచుండగా, సురుచి దూరము నుండి చూచి, పరిగెత్తుకొని వచ్చి ధ్రువుని తండ్రి వద్ద నుండి లాగివేసి యిట్లనెను. ''మహారాజునకు నీవు పుత్రుడవు, కాని నీవు నా పుత్రుడవు కావు. అందుచేత నీ తండ్రి ఒడిలో కూర్చుందు అర్హత నీకు లేదు. అసాధ్యమైన దానికొరకు నీవు ప్రయత్నించుచున్నావు. నీ దురదృష్టమును నీవు గ్రహించ లేకున్నట్లున్నది మరొక స్త్రీకి నీవు పుత్రుడవగుట నీ దురదృష్టము ఉత్తముని వలె తండ్రి ఒడిలో కూర్చొను అర్హత పొందుటకు నీవు దీర్ఘ తపస్సు చేయవలెను వచ్చే జన్మలో మరుచికి కుమారుడుగా పుట్టవలెనని భగవంతుని ప్రార్థింపుము''.

ఆమె మాటలను మహారాజు వినుచుండెను. ఆమె యందు మిక్కిలి మోహము గలవాడగుటచేత ఒక్కమాట

కూడ పలుకకుండెను తన నవతి తల్లి పలికిన పరుషాక్షరాలకు ధ్రువుడు బాధపడి, దెబ్బతిన్న సర్పమువలె బుసకొట్టుచూ, మౌనముగా నున్న తండ్రిపై నిందాపూర్వక దృక్కులు బరపెను. అక్కడ నుండి ధ్రువుడు తన తల్లి వద్దకు వెళ్ళెను. ఏమియు మాటాడక యేడ్చుచుండెను తల్లి తన ఒడిలో పెట్టుకుని సముదాయించి, సురుచి బలవంతముగా ధ్రువుని లాగివేయగా చూచిన వారినుండి జరిగిన వృత్తాంతము తెలుసుకొనెను ఏమియు చేయలేక సునీతి యేడ్వసాగెను. విచారములో మునిగి యున్నప్పటికీ ఆమె తన సహజమైన సరళ స్వభావమును వీడలేదు.

ఆమె పుత్రునితో యిట్లనెను. ''కుమారా! ఒక సత్యమును జ్ఞప్తియం దుంచుకొనుము. అది యేమనగా, ఒకరు మరొకరికి పోని తలపెట్టినప్పుడు, తలపెట్టిన వారికి పోని కలుగును. అందుచేత, యెప్పుడూ ఒకరికి పోని తలపెట్టకుము మహారాజుకు నాపై యిష్టము లేదు. సేవకురాలుగానైనా నేను సేవచేయుట అతని కయిష్టము. అటువంటి దౌర్భాగ్యురాలను నీకు తల్లినైనాను, సురుచి పలికినది నిజము. నీవు నాకు పుత్రుడవగుటచేత నీ తండ్రి ఒడిలో కూర్చునే అర్హత లేదు. నీ నవతి తల్లి పలికిన పలుకులకు బాధ కలుగుటచేత నీవు ఆమెపై ఆగ్రహము చెందవద్దు. పైగా, ఆమె చెప్పినట్లు చేయుము బాధితులకు ఆశ్రయుడు, ఉత్తమోత్తముడైన నారాయణుని ప్రార్థింపుము. సర్వ దేవతలకు, బ్రహ్మకు, నీ పితామహుడైన మనువుకు, యితర స్వర్గవాసులకు ఆశ్రయుడైన ఆ భగవంతుని పాదములే శరణ్యమని తలచి ఆశ్రయింపుము. భగవంతునితో మాత్రమే అనుబంధము పెంచుకొనుము. అతని రూపమును కాంచి, నామము నుచ్చరింపుము భగవంతుని ప్రార్థింపుము అతడు నీ విచారమును పోగొట్టగలడు. నిన్ను ఓదార్చుటకు మరొక మార్గమేమియు నాకు కానరాదు''

తన శ్రేయస్సుకై తల్లి చెప్పినది ఆచరించుటకు దృఢముగా నిశ్చయించుకొనెను. తన తండ్రియున్న నగరము వీడిచిపెట్టి, తపస్సు యెట్లు చేయవలెనో తెలియక సంచరించుచుండెను. నారదుడు తన యోగశక్తిచేత ధ్రువుని విషయము తెలుసుకొనెను. బహుశః అతనికి తన పూర్వ జన్మలో భగవంతుని అన్వేషించుచు బాలుడుగా సంచరించిన విషయము గుర్తుకు వచ్చి యుండవచ్చు తనలో తానిట్లనుకొనెను, ''ఈ బాలునికి సహాయపడవలెను ఇతడు క్షత్రియుడు, నవతి తల్లి మాటలు యితనికి బాధను కలిగించెను''. ధ్రువుడు ఉన్నచోట నారదుడు ప్రత్యక్షమై, ఆ బాలుని తలపై చెయ్యివేసి ఆశీర్వదించెను నారదుడా బాలునితో యిట్లనెను ''నీవు పసి బాలుడవు. నీకు అయిదు సంవత్సరములు మాత్రమే. బొమ్మలతో ఆటపాటలందు గడపవలసిన వయస్సు నీది. నీకు జరిగిన అవమానమును, నీ మనస్సుపై దాని ప్రభావమును చింతించుటకు తగిన వయసు నీకు లేదు ఈ లోకములో మంచి చెడూ, మానావమానములు వారి కర్మం ఫలితమేగాని మరియొకటి కాదు. మానవుని భ్రాంతి చేతనే యివి కలుగుచున్నవి. భగవదనుగ్రహము నీకున్నచో, విచారము నీ చాయలకు రాదు. భగవదనుగ్రహమే కావలసినది. అది లేకున్నచో యెన్ని ప్రయత్నములు చేసిననూ అవి ఫలించవు. భగవంతుడు ప్రసాదించు సుఖ దుఃఖములను స్వీకరించుట నీ వంతు.

''నారాయణుని ఆశ్రయించమని నీ తల్లి నీకు చెప్పినది. నీవు తపస్సు చేసి నారాయణుని కనుగొనవలెనని తీర్మానించుకున్నావు. కుమారా! భగవంతుని మెప్పించుట సులభము కాదని నీకు తెలియునా? ఋషులు, యోగులు అనేక సంవత్సరములు తపస్సు చేసినప్పటికీ భగవంతుని చూడలేకుండిరి. ఇందుకు ధారణ అవసరము. త్యాగము, ధైర్యము, ఓర్పు చాలా అవసరము. ఒక జన్మనుండి మరొక జన్మకు యీ తపస్సు చేయవలయును అయినప్పటికీ, యింత చేసివనూ, భగవంతుని కనుగొనుట కష్టము. అందుచేత యీ

ప్రయత్నము విరమింపుము నీ మొండితనము వదలిపెట్టుము. కొంత కాలము తర్వాత చేయవచ్చును నీకు వృద్ధాప్యము వచ్చిన తర్వాత తపస్సు చేయవచ్చును. మానవుడు కొంత సుఖమును, కొంత దుఃఖమును అనుభవించవలెనని భగవంతుడు నిర్దేశించెను ప్రకృతి వ్యాయమునకు యెదురు తిరుగుట సరికాదు జీవితములో సుఖములు అనుభవించుటచేత పుణ్యము తరుగునని, కష్టములు అనుభవించునపుడు పాపము తరుగునని జ్ఞానులు చెప్పుదురు అందుచే, సమదృష్టి కలిగి కష్ట సుఖములకు ప్రభావితము కాక యుండినచో, యీ రెండింటి నుండి విముక్తికలుగును నీకన్న అదృష్టవంతుని చూచినపుడు, అతనిపై అసూయ చెందరాదు అతని యెడ ప్రేమ చూపవలెను మంచి గుణములు లేని వానిని చూచినపుడు, అతనిని అసహ్యించుకుని ద్వేషింపక, జాలిపడవలెను నీతో సమానమైన వానిని చూచినపుడు అతనితో స్నేహముగా నుండవలెను అటువంటి వ్యక్తి యెప్పుడూ విచారముగా నుండడు''

నారదుని మాటలు విని ధ్రువుడిట్లనెను ''మిమ్ములను కలుసుకొనుట నా అదృష్టము సుఖ దుఃఖములను గురించిన రహస్యములను తేటతెల్లముగా వివరించి, యీ రెండింటికి అతీతముగా యెట్లుండవలెనో విశదపరిచిన మిమ్ము కనుగొనుట నా సుకృతము అయినప్పటికీ, శిక్షణలేని క్షత్రియుడ నగుటచేత కాబోలు సురుచి మాటలు బాధ కలిగించి తీవ్రమైన అయిష్టత జనించుట చేత మీరు చెప్పిన మాటలు నాలో లోతుగా నాటుకొనలేదు అవి నన్ను ఆకట్టుకొనవలసి యుండెను కాని అట్లు జరుగలేదు. నా అమాయికత్వమునకు మన్నింపుడు. నేను భగవంతుని చేరు విధమును బోధించవలెను నేను ఉత్తమోత్తమ స్థితిని కోరుచున్నాను దానిని నాకు ప్రసాదించమని భగవంతుని ప్రార్థించెదను దయచేసి బోధింపుడు. మీరు బ్రహ్మకు పుత్రులని, నీవు మీటుతూ, మానవ కళ్యాణమునకై లోకములో సంచారము చేయుదురని వినియున్నాను నన్ను కరుణింపుడు''

బాలుని అమాయికత్వమునకు, అతని మధురమైన మాటలకు ముగ్ధుడై నారదుడు ధ్రువునికి సహాయము చేయ నిశ్చయించుకొనెను నారదుడిట్లనెను. ''నీ తల్లి సూచించిన మార్గము సరియైన మార్గము అది నీ కోరికను తీర్చును. అందరకూ ఆ నారాయణుడే ఆశ్రయుడు అతనిని ప్రార్థింపుము. అతని యందే నీ మనసును లగ్నము చేయుము అతనిని ప్రార్థించిన వారి కోర్కెలను అతడు తీర్చునని అందరూ యెరుగుదురు

''నీ మనసును నారాయణునిపై నిలుపుము నీ ప్రార్థనలను తప్పక వినును. నీ ప్రయత్నములు ఫలించుగాక!

''కుమారా! భగవంతుడు నిత్యము నిలిచియుండు యమునా నదీతీరమునకు వెళ్ళుము మధువనమను పవిత్ర స్థలమును చేరుము. రోజుకు మూడు పర్యాయములు యమునా నదిలో స్నానమాచరించి, ప్రాణాయామము చేయుచూ భగవంతుని రూపమును మనసులో ధ్యానింపుము. అతడు సులభముగా ప్రసన్నుడగును నేను నీకొక మంత్రమును బోధించెదను ఆ మంత్రమును నిత్యము ఉచ్చరించగా, భగవంతుడు నీ సమక్షమునకు వచ్చును. ఆ మంత్రము : ఓం నమో భగవతే వాసుదేవాయ ఈ మంత్రమును పదేపదే ఉచ్చరించినచో భగవంతుడు నీ కోర్కెలను తీర్చును ఇదియే భక్తి యోగము, అన్ని యోగములకన్న సులభమైనది. మరియు నారాయణునికి అత్యంత ప్రీతికరమైనది''

అటు పిమ్మట నారదుడు వివరముగా భగవంతుని రూపమును వర్ణించుచుండగా ధ్రువుడు తన మనస్సునందు ఆ రూప ప్రతిబింబమును స్థిరము చేసుకొనెను. అనంతుడను నర్పముపై పవ్వళించియున్న నారాయణుని రూపములో అతని మనస్సు విడియుండెను. నారాయణుని నాభినుండి పద్మము మొలకెత్తుట

కాని యెట్లు కీర్తించవలెనో తెలియకుండుటచేత కీర్తింపలేకుండెను. అతనికి పదములు దొరకుట లేదు. అందుచే వారాయణుడు, వేదములకు ప్రతిరూపమై మంచువలె తెల్లగామండు శంఖముతో ఆ బాలకుని బుగ్గలు విమిరెను శంఖము బుగ్గలను స్పృశించిన క్షణములో ధ్రువునికి జ్ఞానోదయమయ్యెను. మాటలను నేర్చెను. అతని మాటలు నారాయణుని వైభవమును వర్ణించు ఋషుల మాటలవలె మండెను.

ధ్రువుడిట్లనెను. ''నాలో ప్రవేశించి నాకు మాట్లాడు శక్తినొసగిన నీకు చేతులు జోడించి నమస్కారము చేయుచున్నాను ప్రభూ! నాలో నిద్రించియున్న వాక్శక్తిని మేలుకొలిపినావు. ఇంద్రియములన్నిటియందు వ్యాపించి నీశక్తివే వాటికి ప్రాణము పోయుచున్నావు. ఏకైక నత్యము నీవు మాయను, మహత్తత్వ అహం తత్వములను సృష్టించినది నీవు త్రిగుణములను, ఇంద్రియములకు అధిపతులను సృష్టించినది నీవు. వీనన్నిటిలో నీవు ప్రవేశించి, అరణిలో దాగియున్న అగ్నివలె మందువు నిన్ను గురించిన నత్యము తెలియనివారు యీ మాయ నీకు భిన్నముగా నున్నదని తలచెదరు స్వప్నదృశ్యమును చూచుచున్నవానిని మేల్కొలిపి జాగ్రత్ స్థితిలోనికి తెచ్చినట్లు, బ్రహ్మకు దృష్టినిచ్చి యీ లోకమును చూచునట్లు చేసినావు. నర్వము నీవే అయి ఉండగా, యెవరైనను నిన్నెట్లు విస్మరించగలరు? నిమ్ను పూజించువారికి జననమరణముల నుండి విముక్తి కలిగించెదవు అమాయిక ప్రజలు, తమ ఇంద్రియములను తృప్తిపరచుటకై నిమ్ను కోరికలు కోరుచూ పూజించువారెంత దురదృష్టవంతులు! వారు మాయచేత మోసపోవుచున్నారు. కల్పవృక్షము వలె నీవు అమృతత్వము ప్రసాదించుచుండగా, నశ్వరమైన యీ శరీర మనుభవించే సౌఖ్యముల కొరకు ప్రాకులాడే మానవుడు దురదృష్టవంతుడు కాడా?

''నిమ్ను తలచుచూ, నీగురించి కథలు వినుచూ, నీ భక్తులు చెప్పుకథలు వినుచుండగా ప్రాప్తించే బ్రహ్మానందానుభవము, బ్రహ్మస్థితివి పొందిన ఆనందమునకన్న మిన్న.

''కేవలము శారీరక సౌఖ్యములే సామాన్య మానవుడు, రథములో ప్రయాణించు వ్యక్తిని అకస్మాత్తుగా భూమిమీదకు మృత్యువనే కత్తితో వినరినైచినట్లుగా జీవించుచున్నారు అట్టివానికి బ్రహ్మానంద మెట్లుండునో యెన్నడూ తెలియదు. బ్రహ్మ స్థితిలో కలిగే ఆనందము నిన్ను నిత్యమూ చింతించుటవల్ల కలిగే బ్రహ్మానందమునకు సాటిరాదు. అటువంటపుడు, భౌతిక సుఖములలో ఓలాడుతూ, చెట్టునుండి యెండుటాకులు రాలినట్లు వారి కాలము చెల్లిపోగానే మరణించు మానవులెంత దౌర్భాగ్యులో వేరే చెప్పవలెనా? రాత్రిపగలు నిన్నే చింతించునట్లు దయచేసి నన్ననుగ్రహింపుము నీ భక్తులైన సాధువుల సత్సంగమును నాకు ప్రసాదింపుము. వారి సాంగత్యములో, వీకధలనే వినుచు ఆనందముతో తన్మయత్వము పొందగలను ఆ విధముగా, యెట్టి బాధయులేక, దుఃఖభరితమైన జనన మరణ సముద్రమును దాటగలను.

''నీ భక్తుల సాంగత్యము కలిగిన వ్యక్తి అశాశ్వతమైన యీ శరీరమును తనకు ప్రియమైన వారిని గురించి తలపక, సుఖముగా మండుమ భార్య, పిల్లలు, యిల్లు, సంపద, వీటి ఆకర్షణకు లోబడక యుండును నాకైతే నీ దర్శన భాగ్యమును ప్రసాదించినావు. కాని యీ లోకమువకు కారకుడవైన నీ ఈశ్వర రూపము నాకు అవగాహన అగుటలేదు. దీనినిబట్టి, నా మనస్సునుండి కోరికలు పూర్తిగా తొలగలేదని స్పష్టమగుచున్నది ప్రళయాంతరము యోగసమాధిలో నిద్రిస్తున్న నీ రూపము నేను కాంచుటలేదు ఈ లోకమంతయు నీలోనికి ఉపసంహారమొంది, కాలమునకు మరొకరూపమైన అనంతుడు నీకు శయ్య అయ్యెను నీ నాభి నుండి బ్రహ్మ జన్మించెను ఈ దృశ్యమును ఊహించి నీకు నమస్కరించుచున్నాను

''నీవు పరమాత్మవు నేను యింకనూ జీవాత్మనే నీవు శుద్ధుడవు, జీవుడట్లుకాదు. కోరికంతో మలినుడై యున్నాడు. నీవు జ్ఞానమూర్తివి, జీవుడు అవిద్యతో నిండియున్నాడు. నీవు చైతన్యము, నీవులేవి జీవుడు చైతన్యరహితుడు. నీకు నాశమనునది లేదు. జీవుడు భ్రాంతిచేత సతమతమగుచు యెప్పుడూ మార్పుచెందు చుండును నీవు సనాతనుడవు జీవుడు మరలమరల జన్మించును. నీవు గుణములను శాసింతువు, జీవుడు గుణములకు దానుడు

''నీవు పరబ్రహ్మము, పురుషుడు, యీ లోకమునకు కారకుడవైన నీకు నమస్కారము''.

బాలుడైన భక్తుని చూచి సంతసించి నారాయణుడిట్లనెను. ''నీవు యీ క్షిష్టకార్యమును చేబట్టుటకు కారణము నేనెరుగుదును. నీవుకోరిన దానిని ప్రసాదించెదను. నీకు నేనొక శాశ్వత స్థానమును ఒసంగుచున్నాను.

''నీకు ఒనగబోయే స్థానము చుట్టూ సూర్యచంద్రులు పరిభ్రమించెదరు. ఆ స్థానమునకు నప్తర్షిమండలము, నక్షత్రములు ప్రదక్షిణము చేయును

''నీతండ్రి రాజ్యము వదలివేసిన తర్వాత, నీకు పట్టాభిషేకము చేసి, శాంతి నవ్వేషించుచు వెళ్ళిపోవును. నీవు యెల్లపుడూ నాయందు, భక్తులయందు భక్తి కలిగి యుందువు. నారి సాంగత్యములో నీకు కాలము గడచును ముప్పదివేల సంవత్సరములు నీవు యీ రాజ్యము నేంగలవు. నీవు అనేక యజ్ఞములు చేసి, తిరిగి నన్ను చూడగలవు చివరకు నీవు నన్ను చేరగలవు''

నారాయణుడు అంతర్ధానమయ్యెను. ఏకాకిగా నున్న ధ్రువుడు, జరిగిన సంఘటనయందే జీవించుచూ, పదేపదే తలచుకొనుచుండెను తండ్రిపాలించు నగరమునకు తిరిగి వెళ్ళుటకు ఆ బాలుడు సంకల్పించెను. ఒకవిధముగా అతడు సంతోషించెను, కాని అతని హృదయము జరిగిన సన్నివేశములకు, అంతగా ఉప్పొంగ లేదు. తనలో తానిట్లనుకొనెను ''నేను నారాయణుని చూచితిని. అతడు నన్నాశీర్వదించెను. ఋషులైన ననకననత్యుమారులకు కలుగని ఆనందము నాకు కలిగినది. తెలివితక్కువవాడనై మోక్షము ప్రసాదించమని అడుగనైతిని నా మనస్సు ← నిర్భాగ్యము నారదమహర్షి చెప్పినది వరిగా యున్నది. 'మానావమానములను గ్రహించుటకిది సరియైన వయసుకాదు' అతని మాటలు లక్ష్యపెట్టకుండుట నా తెలివితక్కువతనము మోక్షముకన్న అతి తక్కువైనదానిని భగవంతుడు ప్రసాదించెను. ఈ భూమిపై జీవితమనే బంధమునుండి విముక్తిని కోరవలసినది. కాని నేనట్లు చేయలేదు నాలో అహంకారము పూర్తిగా నిర్మూలము కాలేదు అందుకే నామనస్సు పరిశుద్ధముగ లేకుండెను నేనొక యాచకునివలె ప్రవర్తించుట నాకు సిగ్గుగా నున్నది''

42 ధ్రువతార

నారదుడు ధ్రువునితో మాట్లాడిన తర్వాత ఉత్తానపాదుని రాజభవనమునకేగెను రాజు అతనికి తగురీతి స్వాగతముపలికి గౌరవించి ఉచితాసనముపై కూర్చుండబెట్టిన తర్వాత నారదుడు రాజు నుద్దేశించి యిట్లనెను ''నీవెందుకు విరుత్సాహముగా కనుపించుచున్నావు? నీ రాజ్యమునకేమైన ఆపద సంభవించినదా?'' రాజు ఒక పెద్ద నిట్టూర్పు విడిచి యిట్లనెను ''నేను నిర్దాక్షిణ్యముగా ప్రవర్తించితిని నా భార్యయందు మోహావేశము వలన అయిదు సంవత్సరముల వాకుమారుడు నాదగ్గర నుండి వెళ్ళిపోవునట్లు చేసితిని అతడు అడవిలో తిరుగుచున్నాడు అతనికి ఆకలిదప్పులుండవా? లేతవయస్సులో నున్న ఆ బాలుడు అడవిలో కష్టములతో యెట్లు జీవించగలడు? భయంకరమైన అడవిలో, అడవిమృగములు, నక్కలు తమ పాట్లను బెట్టుకొనును వా ఒడిలో కూర్చొనగోరెను. కాని నా మోహాంధకారము చేత అతనికా అవకాశము విప్పలేదు నా నిర్లక్ష్యమునకు, నా భార్య పరుషవాక్కులకు మిక్కిలి బాధపడి నన్ను వదలి వెళ్ళిపోయినాడు అందుచేత నేను నిరుత్సాహముగా నుండుటలో ఆశ్చర్యమేమున్నది?''

నారదుడు చిరునవ్వు నవ్వి యిట్లనెను. ''నారాయణుని రక్షణలో నున్న నీ కుమారుని గురించి విచారింపవలిలేదు నీ కుమారుడు ఉత్తమోత్తమ వ్యక్తి కాగలడు. ధ్రువుని గొప్పతనము నీకు తెలియదు వానిని బాలుడని తలపోయు నీకు అతని భవిష్యత్తు అసలే తెలియదు దేవతలు సాధించలేనిదానిని నీ కుమారుడు సాధించును నీ బాలుని మూలముగా నీ పేరు చిరస్థాయిగా యీ లోకములో నిలుచును గొప్పవాడైన ధ్రువుని తండ్రిగా ఉత్తానపాదుడను పేరు ప్రసిద్ధినొందును. విచారించవద్దు. ధ్రువుడు త్వరలోనే నీవద్దకు వచ్చును''

అయిదు నెలలు గడచినవి కాలము గడచుచున్నకొలది రాజు ఓర్పు తగ్గుచుండెను ఇంతలో అడవినుండి ధ్రువుడు తిరిగి వచ్చుచున్నా ు , రాజు ధ్రువునికి స్వాగతము చెప్పుటకు వెడలెను. రాజువెంట భార్యలు సునీతి, సురుచి, చిన్నకుమారుడు ఉత్తముడు కూడ ఉండిరి నగరసీమ సమీపించిన ధ్రువుని దూరమునుండి రాజు చూచెను రథము నుండి ఉత్సాహముతో ఉరుకువేసి, కనులవెంట ఆనందాశ్రువులు జాలువారగా, ధ్రువుని గాఢముగా కౌగిలించుకొనెను తండ్రికి, తల్లులకు ధ్రువుడు ప్రణమిల్లెను సురుచి ఆలింగనము చేసికొని, ఉద్వేగమొప్పగా గద్గద స్వరముతో ''దీర్ఘకాలము జీవింతువుగాక'' అని దీవించెను

సంవత్సరములు గడచెను ధ్రువుని రాజుగా పట్టాభిషిక్తుని చేసి, ఉత్తానపాదుడు రాజ్యమువదలి, తపస్సున కరణ్యమునకేగెను అనేక సంవత్సరముల తర్వాత, రాజ్యమును అత్యంత నైపుణ్యముతో పరిపాలించి, అనేక యజ్ఞములు, అశ్వమేధయాగము జరిపిన తర్వాత, ముప్పదివేల సంవత్సరములు పాలించితినని ధ్రువుడు గ్రహించెను. నారాయణుని మాటలు అతని మనసులో నిలిచియున్నవి: ముప్పదివేల సంవత్సరములు రాజ్యమేలిన తర్వాత, నారాయణుని పాదములచెంత నేరదేర్చుకొనవచ్చని చెప్పి ు ్రను

త్వరలో తమ పొందబోయే స్వేచ్ఛను తలచుకుని ధ్రువుడు ఆనందించెను. అతని కుమారునికి పట్టాభిషేకము చేసి, తపస్సు ఆచరించుటకు బదరికాశ్రమము వెళ్ళెను ఆత్మను కప్పియున్న యీ భౌతిక శరీరమును విడచుటకు తొందరపడుచుండెను యోగములో పూర్తిగా, యిదివరలో వలె, నిమగ్నమై తన పరిసరముల నెరుగక యుండెను

ఇంతలో మెరయుచున్న రథ మొకటి అతనివద్ద నిలిచియుండెను. అందుండి నారాయణుని సేవకులైన యిద్దరు దివ్యపురుషులు దిగిరి ధ్రువుడు వారిని గౌరవించగా, వారిట్లుపలికిరి. ''కొన్ని సంవత్సరముల క్రిందట, నీవు అయిదేండ్ల బాలుడుగా నున్నపుడు, నారాయణుని ప్రార్థించగా, స్వర్గములో ఒక ఉత్తమమైన స్థానమును నీకుప్రసాదించెను. నీ చుట్టు సూర్యచంద్రులు, సప్తఋషులు, నక్షత్రములు ప్రదక్షిణములు చేయుదురు అంతేకాక నీ ఉత్తమస్థితిని వారు యెన్నటికీ చేరుకొనలేరు మిగిలిన నక్షత్రములు, గ్రహములు స్వర్గములో ఒకస్థానము నుండి మరొక స్థానమునకు వెళ్ళుచుండును కాని నీవు స్థిరముగా నుండెదవు. కృపతో యీ రథమునెక్కి, నీకు నిర్దేశించిన స్థానమును చేరుకొనుము''.

రథము నధిరోహింపబోవుచుండగా, మృత్యుదేవత ధ్రువుని సమీపించి, వంగి యిట్లనెను ''ఓ ప్రభూ! నన్ననుగ్రహింపుము'' ధ్రువుడు, ''నీకు స్వాగతము'' అని పలికి, మృత్యుదేవత వంచిన శిరముపై తన పాదము నుంచి, రథములో ప్రవేశించెను

43 వేనుడు జన్మించుట

ధ్రువుని కుమారుడు ఉత్కలుడు అతడు గొప్పవేదాంతి చిన్నవయసునందే బ్రహ్మస్థితిని పొందెను అతడు సింహాసనమును, రాజరికపు డాబుదర్పమును లక్ష్యపెట్టకుండెను రాజ్యపాలనములో అతనికి ఆసక్తి లేకుండెను అతని అనాసక్తిని చూచి ప్రజలు అతడొక ఉత్తేజములేని అమాయికుడని యెంచిరి వేషధారణయందు అశ్రద్ధగా నుండుటచేత అతనిని చూచినవారు యెట్టి గౌరవమును చూపకుండిరి చివరకు ప్రకృతులు అతనికి రాజ్యపాలనలో యేమాత్రము నేర్పులేని వాడని భావించిరి అతని తమ్ముడైన వత్సరునికి వారు పట్టము గట్టిరి

వత్సరుని వంశీయులలో అంగుడనే రాజు ఒకడు జన్మించెను. అతడు అశ్వమేధయాగముజేసి రాజర్షిగా పేరుగాంచెను యాగానంతరము దేవతలు వచ్చి యజ్ఞ హవిస్సులో భాగమును తీసుకొనవలసి యుండెను కాని వారిని మంత్రములచే ఆహ్వానించినపుడు వారు రాకుండుటయేగాక తమ భాగమును తీసుకొనకుండిరి. అందరూ ఆశ్చర్యముచెంది, యజమానుడైన రాజును యిట్లడిగిరి ''ఓరాజా! మీరు అగ్నికి సమర్పించిన హవిస్సును దేవతలు స్వీకరింపకుండిరి. ఎట్టి పొరపాటు లేకుండ మేము యజ్ఞమును జరిపినాము. మా యందు యెట్టి దోషములేదు. మరి దేవతలు రాకుండుటకు కారణము తెలియకున్నది''.

రాజునకు చాలా విచారము కలిగెను. అక్కడ చేరియున్నవారి నుద్దేశించి రాజు యిట్లనెను. ''మీరందరూ చాలా తెలివిగలవారు, నా శ్రేయస్సును కోరువారు, నా దోషమేమిటో యెవరైనను చెప్పగలరా? ఈ స్థితిలో చెయ్యరానిదేదైనను చేయుట జరిగెనా? ఇటులెందుకు జరిగెనో నాకు తెలియుటలేదు ఎవరైనను యిట్లు జరుగుటకు కారణము చెప్పగలరా?''

వారిలో బుధులు యిట్లు పలికిరి ''ఓ రాజాధిరాజా! ఈ యాగనిర్వహణలో యెవ్వరూ విన్న నిందింపలేరు దీనికి కారణము మాకు తెలియును నీవు సద్గుణవంతుడవు, సందేహములేదు. కాని నీ

పూర్వజన్మలో పాపరహితుడవుకావు. ఆ కారణముచేత నీకు సంతానము కలుగకుండెను. నీకు మేము ఒక మహాయము చేసెదము పుత్రుని పొందుటకై నీవు మరొక యజ్ఞమును జేయుము నీచే పూజలందిన నారాయణుడు సంతోషించి నీ కోరికను తీర్చును. నారాయణుడే స్వయముగా మెచ్చుకుని నీకు పుత్రప్రాప్తి కలుగువట్లు ఆశీర్వదింపగా, ఆతనితో వచ్చు దేవతలు హవిస్సులో వారి భాగమును స్వీకరింతురు''.

నారాయణుని ప్రార్థించి గౌరవించుటకు మరియొక యజ్ఞము నిర్వహించు బాధ్యతను వారు స్వీకరించిరి. యాగము పరిసమాప్తికానున్న తరుణములో, బంగారు వగలము ధరించి చేతియందు బంగారు కలశముతోనున్న రూపము అగ్నినుండి ఆవిర్భవించెను. ఆ కలశమును రాజునకు అందివ్వగా, అందు దివ్యపాయసమును రాజు కాంచెను అక్కడచేరిన వారు ఆశీర్వదింపగా రాజు ఆ పాయసమును రుచిచూసి, తన భార్య సునీతకు యిచ్చెను.

కొంత కాలమునకు ఒక పుత్రుడు జన్మించెను యాగఫలితముగా జన్మించిన యీ బాలుడు వేనుడు అధర్మమునకు నిలయమయ్యెను బాలుడుగా నున్నపుడే జీవులను బాధించి ఆనందించుచుండెను వయసు వచ్చిన తర్వాత వేటకై అడవి కేగుచుండెను తనకు యిష్టమైనపుడు వేటాడుచు, పోవి కల్గించని పాపుజంతువు లను చంపుచుండెను. అతని క్రూరత్వము చూచి ప్రజలతనికి దూరముగా తొలగుచుండిరి అతడు కనిపించినపుడు ప్రజలు ''క్రూరుడైనరాజు వేనుడు యిటు వచ్చుచున్నాడు'' అని తలచి అతనికి దూరముగా పారిపోయెడివారు. సహచరులతో ఆడుచున్నపుడు యెట్టి సంకోచములేక నిర్దాక్షిణ్యముగా వారిని చంపుచుం డెను

రాజు తన పుత్రుని నుంచి మార్గములో పెట్టుటకు అనేక ప్రయత్నములు చేసెను సామ, దాన, భేద, దండోపాయములను ప్రయోగించెను. కాని ప్రయోజనము లేకపోయెను అతని స్వభావమును మార్చలేకుండెను రాజు చాలా విచారముగా నుండెను తనలో తానిట్లనుకొనెను. ''పిల్లలులేనివారియెడల భగవంతుడు చాలా దయకలిగి యుండును. ఎందుకనగా దుష్టుడైన కుమారుడు చేయు అకృత్యములు లేకుండుటచే వారు నిర్విచారముగా నుందురు. దుష్టుడైన కుమారునికి తండ్రి అయినాడు అపకీర్తికి, ప్రజల ద్వేషమునకు, తీరని మానసిక బాధకు గురియగును. ఒక దుష్టపుత్రునివలన యింటికి, కుటుంబమునకు, దేశమునకు హాని కలుగుటచేత, తెలివిగలవారు పుత్రుడు కావలెనని కోరరు

''కాని నా గురించి నేను ఆలోచించగా, భగవంతుడు నాకు సద్వర్తన కలిగిన పుత్రునికి బదులు యీ దుష్టపుత్రుని యిచ్చి మేలు చేసెనేమోయని తోచుచున్నది ఈ కుమారుని కారణముగా నాకు సంతోషము లేకుండుటచేత యీ జీవితముపై విరక్తి కలుగుచున్నది. ఇట్టి దుర్మార్గుని కన్న పాపమునకు తలయెత్తుకుని సజ్జనులలో సంచరించలేకపోవుచున్నాను. సత్పుత్రుడు కలిగిన తండ్రి యింత తొందరగా సన్యాస మార్గమును స్వీకరించడు నా కుటుంబముతో మరికొంత కాలముండెడి అనుబంధము దుష్టుడైన యీ పుత్రుని కారణముగా యిప్పుడే తెగిపోయెను

రాజు చాలా విచారములో మునిగియుండుటచేత, యెవ్వరునూ అతనితో మాట్లాడలేకుండిరి

ఒకరోజురాత్రి నిద్రరాకుండుటచే పక్కపై అటునిటు పొరలు చుండెను అకస్మాత్తుగా ఒక నిశ్చయమునకు వచ్చెను. నిర్వాగ్యుడైన అంగరాజు తన శయ్యను విడిచి, దానితోపాటు ఇంటివి, ఇల్లాలిని సమస్తమును వదలిపెట్టి

ఆ నగరము నుండి వెళ్లిపోయెను మరి యెన్నడూ అతడు తిరిగి రాలేదు.

రాజ నిర్గమనముతో రాజ్యములోని ప్రజలు దుఃఖితులైరి పుత్రుని దుర్మార్గము రాజు యిట్లు ప్రవర్తించుటకు కారణమని వారు తెలుసుకొనిరి. అంగరాజు శాంతి నన్వేషించుచు వెళ్ళిపోయెను మంత్రులు, తదితరులు ఋషుల వద్దకు వెళ్ళి సలహా యివ్వవలసినదని ఋషుల నడిగిరి. రాజ్యమునకు రాజుండవలెను. అందుచే అయోగ్యుడైనప్పటికీ దుష్టుడైన వేనుని రాజుగా చేయక తప్పదని ఋషులు సలహా యిచ్చిరి.

44 వేనుని రాజ్యపాలనము

రాజ్యములో భయాందోళనలు తాండవించెను ఇంతకు పూర్వమే దుష్టుడుగా పేరుగాంచిన వేసుడు, రాజు అయిన తర్వాత మరింత క్రూరముగా ప్రవర్తించుచుండెను. అధికారము, దానికి తోడు అమితమైన సంపద, యిరెండూ కలిసి అతని అహంభావమును యినుమడింపజేసినవి పెద్దలయెడ గౌరవము లేకపోయెను, సరికదా వీలు కలిగినపుడు వారి నవమానించుచుండెను. మిక్కిలి అహంభావము, క్రూరత్వము, నిర్దాక్షిణ్యము గల రాజుగా ప్రఖ్యాతికెక్కెను ఎచ్చటనూ హోమములు, యాగములు జరుగకూడదని ఆజ్ఞ యొసగెను

బుద్ధిమంతులు కొందరు సమావేశమై యీ అరాజక పరిపాలనము అవుచేయటుకు మార్గములను పరిశీలించిరి రోజురోజుకూ అరాజకము మితిమీరుచుండెను వారు సంధిగ్ధావస్థలో పడిరి ఇప్పటివలె రాజు లేని అరాజక పరిపాలనము కొనసాగించినచో, భరింపజాలరు రాజ్యములో రాజు లేకున్న బందిపోటు దొంగలు దోపిడిదొంగలు దేశములో ప్రవేశించి ప్రజలను బాధపెట్టెదరు రాజ్యములో రాజు ఒకడు ఉండవలసి వచ్చులచేత వేసుడు రాజుగా నియమితుడయ్యెను అతడా పదవికి అనర్హుడని తెలిసియున్నప్పటికీ, పరిస్థితులు దారుణముగా దిగజారునని యెవరూ ఊహించలేదు ప్రతిఒక్కరి భయాందోళనలకు అతడే కారణము. వారిలో ఒకరు, రాజైన వేనుడితో మాట్లాడి, అతనికి కర్తవ్యమును తెలిపినచో బాగుండునేమో యని వారు భావించిరి భ్యత వహించిరి. అందుచేత తిరిగి పరిస్థితివి చక్కబెట్టుట వారి బాధ్యతయని గుర్తించిరి

మంత్రులు ఋషుల వద్దకు వెళ్ళిరి. ఋషులు చేతనైనంత వరకు సహాయము చేయుట కంగీకరించిరి రాజ వద్దకు వెళ్ళి, అతి కష్టముతో వారి ఆగ్రహామును నిగ్రహించుకుని, మృదు వచనములతో నిట్లు పలికిరి ''కుమారా! మేము చెప్పునది జాగ్రత్తగా వినుము నీ జీవితము, నీ సంపద, నీ పేరు ప్రఖ్యాతులు ప్రమాదములో చిక్కుకుని యున్నవి త్రికరణశుద్ధిగా — మనస్సు, వాక్కు, కార్యము ఒకటిగా నుండుట — ధర్మము నాచరించినచో గొప్పతనము చేకూరును నీవు యిప్పుడాచరించుచున్న అధర్మ పరిపాలన నీకుగాని దేశమునకు గాని క్షేమముకారు నీ ప్రజలను రక్షించవలెనుగాని బాధపెట్టరాదు ధర్మమును, భగవంతుని లక్ష్యపెట్టని రాజు నరకము పొందును నీవు యజ్ఞములు చేసి దైవమునకు ప్రీతి కల్గించవలసి యున్నది నీవు చేయుటలేదు సరికదా, చేయబోవు వారిని చేయకుండ ఆపుచేసితివి నీవు తప్పుగా నడచుకొనుచున్నావు మా సలహా పాటించి, నీ విధానములు మార్చుకొనుము ఇప్పటికైనను మించిపోయినది లేదు మా మాటలను విన్నచో నీకు, నీ ప్రజలకు క్షేమము కలుగును దుష్టపరిపాలన విడిచిపెట్టి, అందరికీ మేలు చేయుము'' వారి

విన్నపములను రాజు వేనుడు పెడచెవిని పెట్టెను అతడిట్లనెను. ''వేనుకాదు, మీరు అధర్మమార్గము ననువరించుచున్నారు. మిమ్ములను రక్షించుచున్న నన్ను వదలి, నాకు బదులుగా మరొక దైవమును మీరు పూజించుచున్నారు. దైవమునకు ప్రతిబింబము రాజు, అందుచే రాజును దైవముగా పూజించ వలెను మరియొకరిని కాదు స్వర్గానుందరికీ రాజు శరీరమే గృహము, అందుచేత రాజానైన నన్ను మీరందరూ పూజించవలసియున్నది. నేను నారాయణుడను, అత్యుత్తమ గౌరవము నందుకొనుటకు తగినవాడను ఈ సత్యము తెలియని ప్రజలే వరకమునకు వెళ్ళెదరు, నేను కాదు మీరందరూ భర్తయెడ ప్రేమలేని భార్యలవంటివారు మీరు చెప్పే యజ్ఞపురుషుడెవరు? అతడు రాజు ఇకముందు యజ్ఞములను నన్ను గౌరవించుటకు జరుపవలెను నాకు హోమములు, నా పేరిట ఆహుతి చేయవలెను మీ రాజానైన వన్నుతప్ప యింకెవరినీ పూజించుటకు వీలులేదు''

వేనుని మాటలకు ఋషులు దిగ్భ్రాంతి చెందిరి కొంతసేపు అతని నైపుచూచి, యీ దుర్మార్గుడు రాజుగా నున్నంతవరకు దేశభవిష్యత్తు యెట్లుండునో యని యోచించిరి ఇంతవరకు నిగ్రహించుకున్న వారి ఆగ్రహము, వేనుని మాటలకు, అతడు కురిపించిన అవమానములకు ఒక్కసారిగా బయటికి వచ్చెను వారిలో వారిట్లనుకొనిరి. ''ఇతడు మరణించక తప్పదు

''యజ్ఞేశ్వరుడైన నారాయణునితో సమముగా తనను యెంచుతున్నాడు ఆ విధముగా తన విధిని తానే నిర్ణయించుకున్నాడు తన అహంభావమునకు భగవంతునిచేత యింతకుమునుపే విహితుడైనాడు ప్రజలను రక్షించుటకు యీ వేనుని మనము నాశనము చేయవలెను''

వారు మనస్సులో మృత్యుదేవతను ఆహ్వానింపగా, మృత్యువు వేనుని ప్రాణములను హరించెను తిరిగి చూడక ఋషులు వారి ఆశ్రమములకు వెళ్ళిపోయిరి

45 పృథు మహారాజు

. కొంతకాలము గడచెను. దేశమును పాలించు రాజు లేకపోవుటచేత, ప్రజలను దోచుకొనుటకు యిదియే సమయమని యెంచి బందిపోటు దొంగలు నగరములో ప్రవేశించిరి. ఒకరోజు సరస్వతీ నదీ తీరమున ఋషులు కూర్చుని యుండగా, దూరముగా ధూళిమేఘమును చూచిరి వారు కుతూహలముతో దీనికి కారణమేమై యుండునా అని పరిశోధింపసాగిరి. రాజు లేకుండుటచేత నగరమును దోచుకొని బందిపోటుదొంగలు గుర్రములపై తిరిగి వెళ్ళుటచేత రేగిన ధూళియని వారు కనుగొనిరి రాజ్యములో రాజు లేకపోవుట యెంత కీడును కలిగించునో ఆ ఋషులు గ్రహించిరి ఈ పరిస్థితి కలుగుటకు కొంతవరకు తాము బాధ్యులమని విశ్వసించి, ఆ రాజ్యములోని ప్రజలను యీ దౌర్భాగ్య స్థితి నుండి కాపాడుటకు యేదైన చేయవలసియున్నదని వారు తలంచిరి. ఆ రాజ్యములోని ప్రజలు దుర్మార్గుడైన వేనుని పరిపాలనలోను, ఆ తర్వాత బందిపోటు దొంగలచేతను మిక్కిలి యిక్కట్లకు పాలయిరి.

అంగరాజు భార్య సునీతకు తన కుమారుడైన వేనునిపై విశేషమైన ప్రేమ యుండుటచే అతని భౌతిక

కాయమును దహనపరచుటకు ఆమె అంగీకరించదని ఋషులకు తెలియును ఆమెకున్న మాంత్రిక శక్తులచే తను, ఔషధములచేతను, ఆ మృతదేహమును కాపాడుచుండెను. ఋషులు ఆమెవద్దకు వెళ్ళి, వేనుని మృతశరీరము విమ్మని అడిగిరి. ఋషులు ఆ మృతదేహమందు తొడలను చిలకగా, అందునుండి అనాకారిగా నల్లగా నుండు పురుషుడు ఉద్భవించెను ఆ పురుషుడు వేనునిలోని దుష్టత్వము మూర్తీభవించినట్లుండెను అతనిని నిషాదుడను పేరుతో పిలుచుచుండిరి అతని వంశీయులు నిషాదులుగా పేరొందిరి

ఆ తర్వాత ఋషులు మృతదేహను కుడిభుజమును మొదట చిలికి, పిమ్మట యెడమ భుజముగూడ చిలికిరి. వాని నుండి ఒక పురుషుడు ఒక స్త్రీ జన్మించిరి వారు నారాయణుడు, లక్ష్మీదేవి అవతారములు వారిని ఋషులు పాగడి యిట్లనిరి. ''ఈ పురుషుడు పృథువు అనుపేరుతో, యీ స్త్రీ అర్చిస్సు అను పేరుతో వ్యవహరింతురు వారు భార్యాభర్తలుగా జీవించి, యీలోకములో ప్రఖ్యాతి గాంచెదరు పృథుచక్రవర్తి అత్యంత వైభవముగా రాజ్యము పరిపాలించును''

పృథువు జన్మించి నందుకు సంతోషించి, బ్రహ్మాది దేవతలు యీ గొప్ప సంఘటనను తిలకించుటకు భూమికి దిగివచ్చిరి

పృథువు జన్మించినపుడు, స్వర్గములో మేళ తాళములు మ్రోగెను సిద్ధులు భూమిపై పుష్పవర్షము కురిపించిరి భూమికి దిగివచ్చిన బ్రహ్మ, దేవతలు, దేవర్షులు కొత్తగా పుట్టిన ఆ బాలుని చూచిరి ఆ బాలుని కుడిచేయిని పరీక్షించి, బ్రహ్మ యిట్లనెను. ''ఆహా ఈ బాలుని చేతియందు చక్రము, పాదములందు పద్మచిహ్నములు గలవు ఇతడు నారాయణుని అవతారముగా లోకమును రక్షించుటకు పచ్చెను''

పెరిగి వయసు రాగానే పృథువు పట్టాభిషిక్తుడయ్యెను ప్రతిఒక్కరు పృథుమహారాజుకు కానుకలు తెచ్చిరి నదులు, సముద్రములు, పర్వతములు, వృక్షములు, గోవులు, పశువులు, లేళ్లు కూడ కానుకలు తెచ్చెను ఆకాశము, భూమి, సకల జీవరాసులు కానుకలు తెచ్చెను సింహాసనముపై కూర్చునియున్న పృథువును నదీ జలములచేత అభిషేకించగా, అతని ముఖము ప్రకాశమానముగా నుండెను అతని ప్రక్కనే భార్య అర్చిస్సు, కూర్చొనెను

దేవతలు, ప్రత్యేకమైన వస్తువులను కానుకలుగా సమర్పించిరి ఉత్తరదిక్కునకు అధిపతియైన కుబేరుడు, గంధర్వులు ఒక అందమైన ఆసనమును కానుకగా నిచ్చిరి చంద్రునివలె తెల్లగా నుండు ఛత్రమును వరుణుడు కానుకగా తెచ్చెను వాయువు చామరములను, ధర్ముడు ఒకహారమును కానుకలుగా నిచ్చిరి ఇంద్రుడు కిరీటమును, యముడు సంయమనమను దండమును కానుకగా నిచ్చిరి వేదరక్షితమైన కవచమును బ్రహ్మ కానుకగా నివ్వగా, చదువుల తల్లి సరస్వతి ముత్యాల దండను కానుకగా నొసగెను నారాయణుడు చక్రమును, అతని భార్య లక్ష్మి సంపదను యిచ్చిరి. రుద్రుడు ఖడ్గమును, పార్వతి రక్షణ కవచమును కానుకలుగా నొసంగిరి చంద్రుడు తెల్లని గుర్రములను, త్వష్టరుడు రథమును యిచ్చిరి. అగ్ని ధనుస్సును, సూర్యుడు తన కిరణములవలె ఉండు అమ్ములను యిచ్చిరి. భూమి పాదుకలను యిచ్చెను ఈ పాదుకలు యెక్కడికైనను గొనిపోగలవు స్వర్గవాసులు తమ పూలతోటల నుండి ప్రతిదినము పువ్వులను వంపుచుండిరి. వృత్యసంగీత వాద్యములను దేవతలు కానుకగా నొసంగిరి. మరియు సంకల్పించినంతనే అదృశ్యమగు శక్తిని కూడ ప్రసాదించిరి ఋషులు ఆశీర్వదించిరి సముద్రము శంఖములను రాజునకు సమర్పించెను నదులు, అతడు వెళ్ళునపుడు సులభముగా దాటుటకు మార్గము నిచ్చుచుండెను

సూతవంది మాగధులు పృథువు వైభవమును కీర్తింప మొదలిడిరి పృథుచక్రవర్తి నవ్వి హెచ్చు స్వరముతో పలికెను. వర్షాభ్ర గర్జనమువలె అతని స్వరము అందముగా నుండెను. అట్టి స్వరముతో నిట్లనెను ''మీ మధురమైన మాటలంతో కూడిన పొగడ్తలను చాలింపుడు పరిపాలనలో నేర్పు సంపాదించిన వాడను కాను. మీరు నాపై వర్షించు పొగడ్తలకు అర్హత పొందుటకు నేను కృషిచేయవలసి యున్నది నన్నుకాక, భగవంతుని కీర్తింపుడు నేను ఉత్తమ ప్రభువుగా బుజాలైన తర్వాత మీరు నన్ను మీ యిష్టము వచ్చినట్లు పొగడవచ్చు ఇప్పుడుకాదు మీ పొగడ్తల నందుకొనుటకు అర్హులు అనేకమంది యిక్కడ సమావేశమై యుండగా, నన్ను మీరు లేదు.

''వినయ సంపన్నులైన యే వ్యక్తికూడను, మున్ముందు కలుగబోయే మీరు చెప్పిన గుణములను యిప్పుడు అంగీకరింపలేడు ఎంతో గొప్పతనము, అత్యంత నైపుణ్యము, కీర్తి ప్రఖ్యాతుల నార్జించి యున్నప్పటికీ, వినయముకల్గిన వ్యక్తి తన యెదుట యితరులు తన్ను పొగడుట కంగీకరింపడు మీరు నన్ను అదేపనిగా పొగడుచుండుటచేత నాకు లజ్జగా ఉంటున్నది కాబట్టి మీరు యీ పని మానివేయుడు''

పృథువునకు పట్టము గట్టిన తర్వాత, అతడు లోకరక్షకుడై ప్రఖ్యాతి పొందునని ఋషులు ఆశీర్వదించిరి

46 పృథువు ఆగ్రహము

రాజుగా పట్టాభిషిక్తుడైన పృథువును 'లోకరక్షకు'డని దేవతలు పిలిచిరి ఆ మాటల వెనుకనున్న అర్థమును గుర్తించిన రాజు, ముందు కర్తవ్యము చాలా క్లిష్టమైనదని కనుగొనెను అతడు ప్రజలు కృశించి మిక్కిలి నీరసించి యుండుట చూచెను వారు సరియైన ఆహారము, పోషణ లేక మిక్కిలి బాధలో నుండిరి ఆ ప్రజలు రాజుతో నిట్లనిరి ''ప్రభూ! దయచేసి మాకు ఆహారమును ప్రసాదించండి తొలిరోజులో నున్న అగ్నిచేత చెట్లు దగ్ధమైనట్లు, మేము ఆకలి అనే అగ్నిచేత మెల్లగా దహించుకు పోవుచున్నాము మా ప్రధానాంగములు బాధపడుచుండుట చేత మేము పని చేయలేకపోవుచున్నాము మాకు అన్నము పెట్టండి పూర్వపు రాజు భుజములను ఋషులు చిలకగా, మీరు జన్మించి మమ్ము రక్షించి ఉద్ధరించెదరని వినియున్నాము. ఈ ఆకలి బాధనుండి మమ్ము రక్షించి కాపాడవలెను''.

పృథువు ఒక క్షణము యోచించెను. ఆరోగ్యమును, పోషణను యిచ్చే ధాతువులను భూమి నమిలివేసినదని, అవి తిరిగి మొలకెత్తకుండ చేయుచున్నదని రాజు గ్రహించెను ఈ కారణము చేత భూమిపై ఆగ్రహము చెంది, శిక్షింపవెంచెను. తన విల్లందుకొని ఒక అమ్ములను భూమికి గ్రుచ్చుకొనునట్లు వదలెను భూమాత భయపడి గోవురూపము ధరించి రాజు నుండి పారిపోయెను. లోకమెత్తి పట్టుకున్న కాళ్ళతో ఆ గోవు భూమి అంతటా పరుగిడెను క్రోధముతో కనులు యెర్రబడగా, రాజు గోవును వెంబడించెను. గోవు పర్వత సామువుల క్రిందగా వెళ్ళి, లోయలో ప్రవేశించి, అక్కడ నుండి దట్టమైన అడవిలో చొరబడి రాజునుండి తప్పించుకొనుటకు యత్నించెను కాని రాజు అలుపులేక గోవును వెంబడించుచునే యుండెను ఎక్కడకు వెళ్ళినను, గోవు మెదిరిగి రాజు తనను వెంబడించుట చూచుచుండెను. ఎవరూ తనను రక్షించువారులేరని గోవు తెలిసుకొనెను చివరకు రాజు పాదములపైబడి యిట్లనెను. ''దయచేసి నన్ను రక్షింపుము. నీవు ధర్మప్రభు

వుపు. ఈ విధముగా నావంటి స్త్రీని వేధించుట తగదు. స్త్రీహత్య మహాపాపమని నీకు తెలియుమ. ఆమెలో దోషమున్నప్పటికీ చంపరాదు నేను నీకు యిట్టి హాని చేయకున్నప్పటికీ నన్ను చంపబూనుకున్నావు. వన్ను చంపినట్లయిన, నీ రాజ్యము నెక్కడ ప్రతిష్ఠించుకొనగలవు''.

పృథు విట్లనెను. ''భూమాతా! నీవు తప్పు మార్గములో నున్నావు. అందుకే నిన్ను శిక్షింప బూనుకున్నాను. మానవులు చేయు యజ్ఞములలో హవిస్సులో నీకు భాగము యిచ్చినప్పటికీ, తిరిగి నీవు ఆహారము నిచ్చుటలేదు. నీ విధిని నీవు నిర్వహించకపోవుటచేత నిన్ను శిక్షించవలసి యున్నది గోవు రూపములో గడ్డిని మేయు చున్నప్పటికీ, పాలను పిదుకుట లేదు. నీవు స్వార్థముతో ప్రవర్తించుచున్నావు నా పరిపాలనను నువ్వు ధైర్యముగా విస్మరిస్తున్నావు చాలా కాలము క్రిందట బ్రహ్మ నీకొనగిన ఆరోగ్యదాయులైన మూలికలను నీలో నిముడ్చుకున్నావు. నా ప్రజలు ఆకలితో బాధపడుచున్నారు వారి ఆకలిని తీర్చి సముదాయించవలెను. ఇతరుల శ్రేయస్సు తలంచని వారిని, మొగివారైనా ఆడవారైనా సరే రాజు చంపవలసినదే, అట్లు చంపినమా పాపముగా పరిగణింపరు నాకు ధర్మశాస్త్రము తెలుసును. అందలి రహస్యములను నీవు నాకు బోధించనక్కర లేదు! నిన్ను చంపుటకు వాకెట్టి సంకోచములేదు నిన్ను చంపి నీ మాంసమును ప్రజలకు ఆహారముగా యిచ్చెదను. యోగముచేత తిరిగి నేను రాజ్యమును ప్రతిష్ఠించగలను''

క్రోధముతో విండిన కనుబొమలు, పిడుగువంటి స్వరము, బాణమును యింకా యెత్తి యుంచుటను జూచి భూమాత వణకసాగెను ఆమె యిట్లనెను. ''నీవు ఉత్తమోత్తమ ప్రభువువని యెరుగుదును జీవులకు, జడములకు నిలయముగ నన్ను సృష్టించినావు నీరందరికీ నన్ను తల్లిని జేసినావు నీవే నాపై ఆయుధములు ప్రయోగించిన, యిక నన్ను రక్షించువారెవరు? సముద్రములో అట్టడుగున నేను మునిగి యున్నపుడు, నీవు వచ్చి నన్ను లేవనెత్తి , సముద్రముపైన ప్రతిష్ఠించినావు ఆనాటి ఆదివరాహమే నీవు ఈనాడు మావవరూప ములో నన్ను, నాపిల్లలను రక్షించుటకు వచ్చినావు కాని, నేను చూచువరేమి? నా ప్రభువు, నా స్వామి బాణముతో నన్ను చంపుటకు బెదిరించుచున్నాడు ప్రభువు లీలలు నావంటి సామాన్య వ్యక్తులు అవగాహన చేసుకొనలేరు నాపై కరుణ చూపుము

''నా మొరను జాగ్రత్తగా వినుము. తేనెటీగ అనేక పుష్పములనుండి ఒక్కొక్క బిందువును తెచ్చి తేనెను తయారుచేయును ఇట్లు చేయుటకు ఆ యీగ యెంతో శ్రమ పడును జ్ఞాని సత్యా [illegible] వలువురు వ్యక్తుల నుండి సమకూర్చుకొనును వానిని తాను జీర్ణము చేసుకుని జ్ఞానమును ప్రభవింప జేయును. అటులనే, నా నుండి పొందుటకు, యెంతగానో ప్రయత్నము చేయవలసి యున్నది ఈ లోకము నుండి మంచిని పొందుటకు మానవులకు ఋషులు అనేక విధులను నిర్ణయించిరి అనేక యాగములు, కర్మలు పరలోకప్రాప్తికై యేర్పరచిరి సరియైన మార్గములో నడచి పూర్వులు నిర్ణయించిన విధులు శ్రద్ధతో పాటించిన వారు తప్పక లాభమును పొందగలరు ప్రజలందరూ ధర్మపరులైనపుడు, ఋషులు నిర్దేశించిన వానిని వారు చేయుచుందురు

''కాని కాలక్రమములో నేనుని వంటి పాపాత్ములు నన్ను పాలింపబోడగిరి ఈ భూమిపై పాపము విస్తృతమయ్యెను దొంగలు, దుర్మార్గులైన రాజులు నన్ను వేధింపగా, నన్ను రక్షించువారు లేకపోయిరి. ఆ విధముగా ప్రతిఒక్కరు నన్ను విస్మరించుటచేత, బ్రహ్మ కానుకలుగా యిచ్చిన పలువైన మూలికలు, యితర పోషకపదార్థములు, అనర్థంచేతిలో దుర్వినియోగమగుచున్నవని గ్రహించితిని ప్రజలు యీ ధాతువులను,

మూలికలను యితర పదార్థములను వినియోగించుట కవర్జులవి తంచి, వావివి నేను దిగమ్రింగితివి. నేను వావివి దాచివేసితినని నీవు అనుట సమంజసముగనే యున్నది. ఈ భూతలముపై అవి యిక మొలకెత్తలేవు. ఇక నానుండి ఉత్తమమైన వావివి బయటకు తెచ్చుట నీ చేతిలో మున్నది. నీవు సరియైన ప్రక్రియ చేత నాలోనున్న వావి నన్నింటినీ బయటికి తెప్పించగలవు.

''నేను పాలను పిదుకుటకు నాకొక దూడనిమ్ము. నీవు వరియైన పాత్ర నొకదానిని తెచ్చినచో, అందు పాలను పిదుక వచ్చును. పాలను పిదుకుటకు తగిన వ్యక్తిని చూడుము వా ట చేసినచో వర్షపునీరు నిలుచును, లేకున్న నీరు ప్రవహించిపోయి బీడుభూమిగా నుండును''. భూమాత మాటలను పృథుమహారాజు వినుచుండెను. అతని చేతినుండి అమ్మ, భుజమునుండి అప్రయత్నముగా విల్లు జారి క్రిందపడెను అతని నేత్రములు ఆలోచనా పూరితమయ్యెను. పృథు వామెతో నిట్లుపలికెను ''భూదేవీ! నీవు పలికినది సమంజసముగా నున్నది. నీ నుండి ఎక్కువ లాభమును పొందుట నాకర్తవ్యమై యున్నది మానవుడు కృషి చేయవలెను. విన్న దున్ని, విత్తనములు నాటి, మొక్క అయిన తర్వాత పోషించవలసి యున్నది స్వర్గవాసులు ఆయా ఋతువులలో వర్షములు కురిపించగా, మానవుల కృషికి నీవు తగిన ఫలితము నిచ్చెదవు నీ వినుమను మానవులు విస్మరించిరి విస్మరించినను నీవు లాభమొనగూర్తువని వారు తలంచిరి ''భూదేవి ఓర్పు'' అనే నానుడి చిరకాలముగా వాడుకలో గలదు అట్టి నీ ఓర్పు నశించినదనగా, యీ లోకము పాపభూయిష్ఠమైనదనుట స్పష్టము విచారించవద్దు నేను సరిదిద్దెదను''

47 భూదేవి నుండి పాలుపిండుట

చాలా సేపు తనలో తాను ఆలోచించి, మనువును దూడగాచేసి తాను న్యాయముగా పాలుపిదుకుటకు నిశ్చయించుకొనెను. భూమాతనుండి ఆమెలో దాగియున్న మూలికలు, విలువైన ధాతువులను, తన ప్రజల ఉపయోగార్థము, పిండసాగెను. ప్రతిఒక్కరితో సరియైన దూడ, పిదుకువాడు ఉన్నచో, ఆమె నుండి వారు కోరినదానిని పొందవచ్చునని చెప్పెను

జ్ఞానులు ఆమెనుండి జ్ఞానమును పిదికిరి బృహస్పతిని దూడగజేసి, ఋషులు వేదము లను క్షీరమును పిండసాగిరి. ఈ క్షీరము నుంచుటకు వాక్కు, శ్రవణము, మనస్సులతో జేసిన పాత్రను వినియోగించిరి దేవతలు ఇంద్రుని దూడగా నొవర్చి ఒక బంగారుపాత్రలో ఆమె నుండి సోమరసము (అమృతము), వీర్యము, ఓజస్సు, బలమును పిండిరి. దైత్యులు, దానవులు ప్రహ్లాదుని దూడగాజేసి, ఒక యినుపపాత్రలో సుర, ఆసవములను పిండిరి గంధర్వులు అప్సరసలతో కలిసి, విశ్వావసును దూడగా జేసి పిదుకగా పద్మములతో చేసిన పాత్రయందు సంగీతమను క్షీరము లభించెను. ఆ సంగీతము మధురమైన స్వరములతో కూడి వినుటకెంతో రమ్యముగా నుండెను.

పితృదేవతలు అర్యముని దూడగా చేసి పిదుకగా, కాల్చని మట్టిపాత్రలో గుర్రములకు ఆహారమైన గవ్యము లభించెను. కపిలుని దూడగా జేసి సిద్ధులు భూమినుండి అణిమాది సిద్ధులను గ్రహించిరి విద్యాధరాదులు యథేచ్ఛగా ఆకాశములో విహరించు శక్తిని సంపాదించిరి. కింపురుషులు మయుని దూడగాచేసి, మాయ అనే

క్షీరమును పిదికిరి

యక్ష, రాక్షస, భూతపిశాచములు రుద్రుని దూడగను, పుర్రెను పాత్రగను జేసి, ద్రాక్షరసము రక్తము కలిసిన ద్రవమును పిదికిరి సర్పములు తక్షకుని దూడమజేసి భూమి నుండి విషమును గ్రహించినవి. పుట్టను పాత్రగా జేసినవి. గోవులు యెద్దును దూడగా జేసి, కావలసినంత పచ్చగడ్డిని రాబట్టినవి.

వృక్షములు రావిచెట్టును దూడనుజేసి, ప్రాణాధారమైన రసమును భూమినుండి గ్రహించినవి హిమవంతుని దూడగాజేసి పర్వతములు భూమినుండి శంఖములు, యితర విలువైన వస్తువులను లభింపజేసుకొనెను

భూమాతనుండి ప్రతిఒక్కరూ వారికి కావలసిన వానిని పొందిరి; వారు, వారిలో ఉత్తముని దూడగా నియోగించిరి

భూమాత సమృద్ధిగా అందరకూ యిచ్చిన కానుకకు పృథువు సంతోషించి, ఆమెను తన ప్రియపుత్రికగా స్వీకరించెను. అప్పటినుండి, భూమాత పృథ్వియను పేరు పొందెను.

తన వింటి కొస్తుతో పర్వత శిఖరాగ్రభాగమును పగులగొట్టి, ఆ మట్టితో భూమిలోని బొరియలను పూడ్చి సమతలముగా మండునట్లు చేసెను ప్రజల హృదయములను చూరగొన్న మొట్టమొదటి రాజు పృథువు. అప్పటినుండి దేశమును పరిపాలించు రాజులను 'రజస్' అని పిలుచుచుండెడివారు ప్రజలను రంజింపచేయుటచేత యీపేరు సార్థకమయ్యెను. 'రంజయతి ఇతిరాజ'. పృథువు ఆది రాజు అయ్యెను

సరస్వతి నది ఒకచోట మలుపు తిరిగి యుండుట గమనించవచ్చును. ఈ స్థలము వర్ష వదీ ప్రవాహ మళ్ళి తూర్పు దిక్కుగా ప్రవహించుట ప్రారంభమగును. ఇచ్చట నుండియే దృషద్వతి యను నది సరస్వ కలిసి ప్రవహించును ఈ రెండునదుం వడుమ ఒక ప్రదేశము గందు. దేవతలు ఆ ప్రదేశమును పవిత్రమై భూమిగా పరిగణించి, బ్రహ్మావర్తమనుపేరుతో పిలుచుచుండిరి.

ఆ పవిత్ర స్థలమందు అశ్వమేధ యాగములు జరుపుటకు పృథుమహారాజు నిశ్చయించెను. మహారాజు నిశ్చయము వినిన ప్రజలు ప్రతి ఒక్కరును వంసిన వస్తువులను కానుకలుగా తెచ్చిరి. భూమి గోవు రూపము ధరించి, యజ్ఞశాలలో అవసరమైన వస్తువులనన్నిటిని, పాలు, వెన్న, హవిస్సు, యితర పవిత్ర వస్తువులను, పిదుకసాగెను. నదులు యజ్ఞశాలవరకు ప్రవహించి, ద్రాక్షరసము చెరుకు రసము నందిచ్చెను. వృక్షములు తేనెతో నిండిన ఫలముల నిచ్చెను. సముద్రము విలువైన వజ్రము, కెంపు, నీలి, పచ్చ, మొదలైన రాళ్ళను, పర్వతములు నాలుగు రకములైన భోజన పదార్థములను తెచ్చియిచ్చెను. ఆహూతులందరూ చేతుల నిండుగా కానుకలను తెచ్చి రాజునకు యిచ్చిరి.

నారాయణుడు, బ్రహ్మ, మహాదేవుడు, దిక్పాలకులు, దేవర్షులు, గంధర్వులు, అప్సరసలు యజ్ఞశాలకు

విచ్చేసిరి తొంబది తొమ్మిది యజ్ఞములు పూర్తి అయ్యేను.

మూరు యజ్ఞములు పూర్తిచేసి, 'శతక్రతుడు' గా పేరొంది ఇంద్రపదవిని పొందిన ఇంద్రుడు, తన స్థానమునకు భంగము కలుగునేమోయని ఆందోళన చెందెను. పృథుమహారాజుమ అందరూ శ్లాఘించగా, అతని వైభవమును జూచిన ఇంద్రునకు అసూయ కలిగెను ఒక మానవుడు తనకంటె గొప్పవాడగుట ఇంద్రుడు సహించలేకపోయెను అందుచేత మూరవ యజ్ఞమునకు ఆటంకము కల్గించి పూర్తి కాకుండ చేయుటకు నిశ్చయించుకొనెను

మూరవ యజ్ఞము జరుగుచుండగా, ఇంద్రుడు పాషండుని వేషము ధరించి, యజ్ఞాశ్వమును దొంగిలించెను ఆవేషము ఒక కవచముగ వనికివచ్చెను అందరకూ అతడొక పవిత్రమైన సాధువువలె గోచరించెను. పృథువు కుమారుడు దొంగిలించిన వానిని పట్టుకుని యజ్ఞాశ్వమును రక్షించుటకు సన్నద్ధుడయ్యెను అత్రిమహర్షి రాకుమారునికి యజ్ఞాశ్వముతో మన్న ఇంద్రుని జూపెను యువకుడైన రాకుమారుడు దొంగను వెంబడించెను. దగ్గరకు వెళ్ళుసరికి, కాషాయ వస్త్రమునం ధరించి శరీరమునకు బూడిద పూసుకుని జడలు కట్టియున్న సన్యాసిని కాంచెమ. పారపాటున ఒక సన్యాసిని వెంబడించుచున్నానని తలచి, అతనికెట్టి హానియు కలిగింపకుండెను తిరిగివచ్చిన యువరాజుతో అత్రి యిట్లనెను ''కుమారా! ఈ యజ్ఞాశ్వమును దొంగిలించిన వాడు ఇంద్రుడు అతడు దేవతగా నుండుటకు అనర్హుడు. అతనిని చంపుటయే తగిన శిక్ష ఆ విధముగా చేయుటకు సంకోచింపవద్దు'' మరం రాకుమారుడు, ధైవమున కపచారము గావించు ఇంద్రుని వెంబడించుటకు వెళ్ళెను అశ్వమును వదలి ఇంద్రుడు అదృశ్యమయ్యెను విజయముతో యజ్ఞాశ్వమును తీసుకుని రాకుమారుడు యజ్ఞశాలలో ప్రవేశించెను అతని విజయమునకు సంతోషించి రాకుమారుని 'విజితాశ్వ'డను పేరుతో పిలుచుచుండిరి మరొక పర్యాయము ఇంద్రుడు తన జిత్తులను ప్రయోగింప యత్నించెను అకస్మాత్తుగా యజ్ఞశాలను చీకటి ఆవరించెను ఆ చీకటిని తోడుపాటు చేసుకుని, కట్టుకొయ్యకు బంగారు గొలుసుతో గట్టిన అశ్వమును గొబసుతో సహా దొంగిలించెను అక్కడచేరిన ఆహూతులకు అత్రి ఇంద్రుని చూపెను మరల ఇంద్రుడు సన్యాసివలె వేషము ధరించుటచేత, విజితాశ్వుడు మరొకసారి అతడు పవిత్రుడని తలచి మోసపోయెను. తిరిగి అత్రిచే ప్రేరేపితుడై, తేలికగా మోసపోయినందుకు క్రోధావిష్టుడై, విజితాశ్వుడు తన వాడి బాణమును ఇంద్రునిపై ప్రయోగించెను అశ్వమును వదలి ఇంద్రుడు అదృశ్యమయ్యెను.

ఇంద్రుని నక్కజిత్తులు ప్రజలపై తీవ్రప్రభావమును కలిగించెను అతని వేషము ఆకర్షకముగా నుండి మోసపుచ్చుచుండెను. అందరినీ ఆకట్టుకునే రూపము గలిగి పరమ పవిత్రుడనే భావము అందరికీ కలిగించెను; కాని అట్టి పవిత్రత అతనిలో లేకుండెను అయితే యింద్రుడవలంబించిన యీ పద్ధతుమ ప్రజలు వారి స్వార్థ స్వప్రయోజనములకు అనవరించుచుండిరి. ఆషాఢభూతులు, దొంగసన్యాసులు యీ భూమిపై సంచరింప మొదలిడిరి. విజమైన సన్యాసులకు దొంగ సన్యాసులకు భేదము తెలియకుండెను

పృథువు యిరంతయు జూచి, ఇంద్రునిపై ఆగ్రహము చెందెను. విల్లమ్ములను స్వీకరించెను. అతని కోపమును జూచిన ఋత్విక్కులు బాణమును సంధింపకుండ ఆపుచేసిరి, వారిట్లనిరి ''ఓరాజా! ఇట్లు చేయుట తగదు. నీవు యజ్ఞదీక్షితుడవు. నీవు యింకొకరిని చంపుటకు వీలుకాదు, వేదవిహితమైన కర్మలు శాసించిన తప్ప అట్లు చేయుట సమంజసము కాదు అయితే, మేము శక్తివంతమైన మంత్రములచేత ఇంద్రుని యజ్ఞశాలకు రప్పించి, అతనిని అగ్నికి ఆహుతి చేసెదము''. ''అట్లే జరుగనిండు'' అని పృథువు పలికెను వారు ఆ మంత్రముల మచ్చరింప బోవుచుండగా బ్రహ్మ అడ్డుపడి యిట్లనెను ''మీరు తలపెట్టినది సమజంసము

కాదు. వీరు రప్పించి ఆహుతి చేయనున్న ఇంద్రుడు నారాయణుని అవతారము. అందుచేత అతనిని అవమానింపదగదు ఆకూతి స్వాయంభువమనువుల మనుమడైన యజ్ఞుడు ఆ మన్వంతరమందు ఇంద్రుడుగా నుండెను. నారాయణుడే యజ్ఞుడుగా అవతరించెను ఇంద్రుడు ధరించిన వేషములు యెట్టి తీవ్ర పరిణామములు కల్గించెనో గమనించుడు ఈ పాషండ వేషమును పాపుంకై సృష్టించెను వీటి మూలమున పాపము, మోసము వృద్ధిచెందును. ఈ పాపమును మరింతగా అభివృద్ధి చెందనీయవద్దు నీ సూరవయజ్ఞము పూర్తిగాకుండా నివారించుటకు ఇంద్రుడు తలపెట్టెను, నీవు ఇంద్రునితో సమానమగుదువని అతడు భావించెను ఇంద్రునిపై నీ ఆగ్రహమును విడిచిపెట్టుము మీరిద్దరూ నారాయణుని అవతారములు. మీరు యిద్దరూ స్నేహితులు కాలేరా? యజ్ఞమున కంతరాయము కలిగిన విషయము మరచిపొమ్ము క్రోధము చేత నీమనస్సు కలుషితము కారాదు. క్రోధము మానవునిలోని సమత్వభావమును నశింపజేయును క్రోధమునకు అస్కారము కల్గించినచో భ్రమ భ్రాంతులకు లోనగుదువు. నామాట వినుము

''దేవతలు చాలా మొండివారు. యజ్ఞమున కాటంకము కల్గించుటకు వారు తిరిగి ప్రయత్నించెదరు ఇంద్రుడు వేయు వివిధ వేషములను మానవు అనుసరించుటచేత, ధర్మము పతనము చెందు ప్రమాదము కలదు. ఈ వేషములు ఆషాఢభూతులను ఆకర్షించి, మానవునికి సహజముగా నుండు ధర్మబుద్ధి అంతరించు ప్రమాదమేర్పడును. ఇంద్రుని యెడల కోపమును మరచిపొమ్ము. ఇక, సూరవయజ్ఞ సమాప్తి గురించి విచారింపకుము మేము నీవు యజ్ఞము పూర్తి చేసినట్లుగా పరిగణించి, యజ్ఞప్రసాదమును అందించెదము''

బ్రహ్మ మాటలను పృథువు వినెను. ఇంద్రునిపై కోపము పోయెను తన సంకుచిత బుద్ధికి సిగ్గుపడి, ఇంద్రుడు పృథువు పాదములపైబడి విశాలభావము నలవరచుకొనెను. పృథ్వీపై చక్రవర్తియైన పృథు మహారాజ స్వర్గలోకమునకు రాజైన ఇంద్రుని కౌగిలించుకొనెను.

సంవత్సరములు గడచెను. తనకు వృద్ధాప్యము వచ్చినదని పృథువు తలచెను పుత్రులకు రాజ్యమును వదలి, భార్యతో అడవికేగెను పవిత్ర స్థలములన్నిటిని దర్శించిన కొంతకాలమునకు తన శరీరమును వదలిపెట్టవలసిన సమయము ఆసన్నమైనదని తెలుసుకొనెను. ఒక ఆశ్రమములో సిద్ధపడి, తనకు విముక్తి కలిగించే యోగము నాచరించుచుండెను

తన భర్త శరీరమును వదలిపెట్టగా, అర్చిస్సుకూడ భర్తతో చితాగ్నియందు ప్రవేశించెను.

పృథువు భూమిని పుత్రికగా స్వీకరించుటచేత యీ భూమికి పృథ్వి అనుపేరు కలిగెను.

49 ప్రాచీన బర్హి

పృథుమహారాజు అడవికేగిన తర్వాత అతని కుమారుడు విజితాశ్వుడు రాజ్యము పాలించెను. అతని వలుగురు తమ్ములను నాలుగు దిక్కులకు పంపి వారా ప్రాంతములు పాలించుటకు యేర్పాటు చేసి, రాజ్యమునంతమూ విజితాశ్వుడు పాలించుచుండెను విజితాశ్వునికి నభస్వతి భార్య వారి కుమారుడు హవిర్ధమడు. ఇతడు మిగిలిన పిల్లలవలెగాక భిన్నముగా నుండెను యౌవనమునందే రాజ్యపాలనమునందు

ఆసక్తిలేక,పాలన వ్యవహారములందు చిక్కుకొని యుండుటకు తన అయిష్టతను ప్రకటించెను. ముక్తికై తపస్సు చేయుటకు అతడు అరణ్యమున కేగెను.

హవిర్ధనునకు, రాజ్యము వినర్జించుటకు ముందు హవిర్ధని యమభార్య వంన ఆరుగురు పుత్రులు కలిగిరి. వారిలో జ్యేష్ఠుడు బర్హిష్మదుడు. అతడు సాగరరాజ కుమార్తె శతద్రుతిని వివాహమాడెను. ఆమె అత్యంత సౌందర్యవతి, వారి వివాహ సమయమున, అగ్ని చుట్టూ ప్రదక్షిణము చేయువపుడు ఆమె సౌందర్యమునకు ముగ్ధుడై అగ్నిదేవుడామెను కోరెనని చెప్పుదురు.

శతద్రుతికి పదిమంది కుమారులు కలిగిరి. వీరు ప్రచేతస సోదరులని పేరు గాంచిరి. దైవలీతి, ధర్మశాస్త్రాధ్య యనము, నారాయణుని యందు భక్తితో వారు పెరుగుచుండిరి. ఈ కార్యములను కొనసాగించమని తండ్రి ప్రేరేపించగా, వారు సముద్రములో ప్రవేశించి ఘోర తపస్సు చేయమొదలిడిరి

రాజైన బర్హిష్మదునకు యజ్ఞములు చేయుటయందు విశేషమైన నమ్మకములేదు. యజ్ఞములు చేయుట యందుండే అభిలాషచేత, యెల్లప్పుడూ వాటియందు నిమగ్నుడై, ఒక యజ్ఞము తర్వాత మరొక యజ్ఞము చేయుచుండెను కొంతకాలమునకు అతనికిదొక మూఢనమ్మకమాయెను. ఒక యజ్ఞము పూర్తి అయిన మరుక్షణమే మరొక యజ్ఞము మొదలుపెట్టుచుండెను. ఒకానొక సమయమున యీ భూమి అంతయు యజ్ఞములలో వాడుకొను కుశలతో నిండియుండెను. కుశలు భూమినంతయు ఆక్రమించి, కుశం అగ్రభాగము తూర్పుదిక్కుగా నుండుటచేత, రాజునకు ప్రాచీన బర్హిష్మదుడను పేరు కలిగెను

తన కుమారులందరూ సముద్రములో తపస్సు చేయుచుండగా, బర్హిష్మదుడు యజ్ఞములు చేయుటలో నిమగ్నుడై యుండెను నారద మహర్షి జాలి తలంచి తనలో విచ్ఛేదనకొనెను. ''నష్టమునైన యీరాజు జీవితమంతయు కర్మకాండం యందే వ్యర్థము చేయుచున్నాడు. ఇవి ముక్తికలిగించుటకు సహాయము చేయవు. ఇంతకన్న సులభమైన భక్తిమార్గమును తెలిపి రక్షించెదను''.

నారదుడు బర్హిష్మదుని వద్దకు వెళ్ళెను. నారదుని తగువిధముగా గౌరవించి, ఉన్నతాసనముపై కూర్చుండ బెట్టి, అతని పాదములవద్ద కూర్చుండెను. నారదుడు రాజును దేశ క్షేమమడిగి తెలుసుకుని యిట్లనెను. ''ఓరాజా! నీవు అనేక యజ్ఞములు జరుపుటలో నిమగ్నుడవై యున్నట్లు నాకు గోచరించుచున్నది. కాని యీ కర్మకాండంవలన నీవు మోక్షమును పొందలేవు. ఈ లోకములో మానవులు కోరునవి రెండు: దుఃఖనివృత్తి, సుఖప్రాప్తి కర్మకాండలు చేయుటవలన యీ రెండునూ సమకూరవని జ్ఞానులు చెప్పుదురు. ఈ రెండునూ కాక, వేరే యింకేదైన ప్రయోజనమునకై యీ కర్మకాండంను జరుపుచుంటివా? ఏ ప్రయోజనముకొరకై నిర్విరామముగా యజ్ఞములను జరుపుచుంటివో చెప్పుము''. నారదుని మాటలు విని రాజు యిట్లనెను. ''ప్రభూ! కర్మకాండలో మునిగిన నేను, వేరే ప్రయోజనము గురించి ఆలోచించకుంటిని. ఈ రోజువరకు మోక్షమనునది నామనస్సునందు ప్రవేశించలేదు. మోక్షము లభించుటకు నేనేమి చేయవలెనో దయచేసి నాకు తెలుపగోరెదను ఈ కర్మలయందు నిత్యము నిమగ్నుడవగుట చేత యితర మార్గములు, అనగా యోగములను గురించి నేను తలంపకుంటిని ఒక్క పర్యాయమైనను మోక్షము గురించిన ఆలోచన నాకు కలుగలేదు

''మానవుడు అనేక రకములైన రాగములందు చిక్కుకొని యున్నాడు: భార్యపై , పిల్లలపై అనురాగము, ఇంటిపై మమకారము, సంపద రాజ్యములయందు అపేక్ష. తెలివితక్కువతనము, అజ్ఞానములచేత వరలోక

మును చేరుటకు మార్గములను తెలియలేకున్నాడు. ఈ లోకములోని వ్యవహారములందు తగుల్కొని యుండుటచేత, యీ జీవితము తర్వాత మరొక జీవితము, మరొక లోకము ఉన్నవని, అందుకు ప్రయత్నము సలువవలెనని యెరుగడు ప్రభూ! ఇంతకాలముగా నేనీవిధముగానే యున్నాను. మీ మాటలు విన్న తర్వాత నాకు మోక్షము గురించిన ఆలోచన కలిగినది. ఇంతవరకు కర్మలయందే ఉండుటచేత ఆలోచించుటకు సమయము లేకుండెను. ఇరంతయు మోక్షమునకు దారి చూపజాలదని మీరు చెప్పగా గ్రహించితిని. నేనిప్పుడేమి చేయవలెను? ఈ కర్మబంధము నుండి విముక్తి పొందు మార్గమును నాకు బోధించవలెను. ఇప్పుడున్న మూఢనమ్మకము విడనాడి నన్ను నేను రక్షించుకొనవలెనన్న, నేనేమి చేయవలసి యున్నది? నాకు సహాయము చేయవలెను''.

నారదుడీ విధముగా పలికెను. ''అనేక యజ్ఞములు ఆచరించుట వలన సముద్రపుటొడ్డున ఉండే యినుక రేణువులను లెక్కపెట్టుట లేలికగును. నీవు యింతవరకు సాధించినదేమిటో యెరుగుదువా? నీకు చూపించెద ను''. ప్రాసాదపు పైభాగమునకు నారదుడు రాజును తీసుకువెళ్ళెను. అతని యోగశక్తిచేత రాజు యింతవరకు యజ్ఞముల కర్పించిన గోవులను నారదుడు రప్పించి రాజునకు చూపించెను.

నారదుడు యిట్లనెను. ''చూడుము, యజ్ఞము పేరిట వేలకువేలు గోవులను వధించితివి. నీపై పగ తీర్చుకొనుటకై నీ మరణము కొరకు వేచియున్నవి. చాలా ఆగ్రహముతో ఇనుపకడ్డీల వలె ఉన్న తమ వాడికొమ్ములతో నిన్ను పొడుచుటకు పొంచియున్నవి''

రాజు గోవులను, నారదుని చూచెను ఒక్కపలుకైనను పలుకకుండెను తిరిగి ప్రాసాదము క్రిందకు రాజును తోడ్కొని నారదుడు వచ్చి యిట్లనెను. ''నీకు పురంజనుని వృత్తాంతము వివరించెదను. ఇది యీ పర్వతములంత ప్రాచీనమైనది. జాగ్రత్తగా విని ఆనందించుము. అతిచక్కని కథ అపురూప సుందరునికి, సుందరీమణికి సంబంధించినది కూర్చుని నేను చెప్పునది వినుము''

50 పురంజన వృత్తాంతము

ఒకప్పుడు పురంజనుడను ప్రఖ్యాతిచెందిన రాజు కలడు అతనికి ఒక స్నేహితుడు కలడు ఈ స్నేహితుని చేతలనుగాని, వాటి నాచరించు పద్ధతిగాని యెవ్వరూ తెలుసుకొనలేకుండిరి అందుచేత అతనిని 'అవిజ్ఞాతు' డని పిలుచుచుండిరి అతని ఉనికి యెవ్వరికీ తెలియకుండెను. అతనిని తలచి రమ్మని కోరితే తప్ప అతడు అగుపించెడివాడు కాడు. పురంజనుడు, అవిజ్ఞాతుడు గొప్ప స్నేహితులు వారిద్దరిసీ 'విడరీయరాని' వారుగా లోకులు పరిగణించుచుండిరి వారు యెప్పుడూ కలిసియుండెడివారు ఇట్లు చాలా కాలము జరిగెను

కాలము గడచిన కొలది పురంజనునిలో అశాంతి పెరిగెను అవిజ్ఞాతుడెప్పటివలెనే శాంతిగా నుండెను స్నేహితుడైన అవిజ్ఞాతుడు వారించుచున్నప్పటికీ, పురంజనుడు యింటినీ, స్నేహితుని వదలి యింకొక మాతవ వనితా గృహము నన్వేషించుచుండెను తాము పాలించుటకు తగిన నగరము కొరకు లోకమంతయు గాలించెను చాలాకాలము అట్టి నగరమును వెదకుచు సంచరించుచుండెను చాలా ప్రదేశములు తిరిగెను

కాని అతడు కోరుకున్నది లభించలేదు. చాలా నగరమును చూచి వానిలో నివసించుటకు ప్రయత్నించి, అవి తాము పాలించుటకు యోగ్యముగా లేవని తలంచి చాలా విచారించెను. ఇంకనూ వెదకుచు తిరుగుచుండెను.

ఇట్లు తిరుగుచుండగా హిమాలయ పర్వతము దక్షిణ పార్శ్వమందు ఒక నగరమును కనుగొనెను అది చాలా అందముగా ఉండెను. ఆ నగరమునకు తొమ్మిది ద్వారములు. అనేక స్తంభములు, చుట్టూ బ్రహ్మాండమైన ప్రాకారమును కలవు. నగరముచుట్టూ కందకము, నగరములో అందమైన తోటలు గలవు. నగరములోని గృహములు అత్యంత సుందరముగా నుండెను వానిని బంగారము, వెండి, యినుముతో నిర్మించి, లోపల విలువైన నవరత్నములు పొదిగివారు. ఏడు అంతస్తుల మేడ ఒకటి కలదు. వీధులు విశాలముగను, పాడవుగను ఉండెను. అంగడివీధులు ద్యూతగృహములు పెక్కుగలవు. పట్టు పగడములతో అలంకరించిన స్తంభములు ప్రతితోట కన్పించుచుండెను ఆ నగరము పేరు భోగవతి.

ఆ నగరమును ఆనుకొని స్వర్గతుల్యమైన తోట ఒకటి కలదు. స్వర్గములోనున్న వృక్షములన్నియు అచ్చట గలవు. పక్షులు, తుమ్మెదలు మధురమైన సంగీతము విన్పించుటలో పోటీపడుచుండెను. అచ్చట ఒక సరస్సు గలదు. ఆ సరస్సు మీదుగా చల్లని పిల్లగాయువులు వీచుచుండెను. ఆ వాయువులు అనంతమైన పువ్వుల పరిమళముతో నిండియుండెను. సరస్సు ఒడ్డునున్న వృక్షములు చల్లని నీడ విచ్చుచూ ఆ ప్రదేశమునకు అందము చేకూర్చుచుండెను. మామిడి తోటలో కోకిలలు మధుర గానమును విన్పించుచుండెను. ఆ ప్రదేశ సౌందర్యమునకు తన్మయము చెందుచు పురంజనుడు అచ్చట సంచరించుచుండెను

ఇంతలో అతనికి కనుచూపు మేరలో ఒక అందమైన స్త్రీ కన్పించెను. ఆమె ఒక అప్సరసయని అతడు తలంచెను. ఆమె ఆకారము చాలా ఆకర్షణీయముగా నుండెను. ఆమె కనులు, ముఖము, పెదవులు, పిరుదులు, అందమైన కుచములు మత్తెక్కించునట్లుగా నుండెను. ఆమె నేత్రములు అటు నిటు చూచుచుండెను, సీతాకోకచిలుక రెక్కల వాడించినట్లు, ఆమె కనురెప్పలు ఆడుచుండెను ఆమె అతనివైపు చూచి, తర్వాత అతనికి దూరముగా దృక్కులను మరల్చెను ఆమె చెవులకు ధరించిన కాంచన తాటంకములు చెవిలో రహస్యములు చెప్పగా, ఆమె సిగ్గుపడుచుండెను. నల్లగా నున్న ఆమె నడుము కదలుచుండగా, ఆమె రూపము చూపరుల నాకట్టుకొనుచుండెను.

ఆమెనే చూచుచు, ఆ స్థలములో పురంజనుడు నింబడి అతుకుకొనిపోయెను. ఒక క్షణము తర్వాత తెప్పరిల్లి, ఆమె వెంట నున్న పరిచారకులను కాంచెను. పదిమంది పరిచారకులు, ఒక్కొక్క పరిచారకునకు నూరుమంది సఖులు ఉన్నట్లు అతనికి తోచెను. అయిదు శిరస్సులు కలిగిన నాగుపాము ఒకటి ఆమెను రక్షించుటకా యన్నట్లు, ఆమె ముందు నడచుచుండెను.

ఇతరుల నుండి దృష్టిని మళ్లించి, పురంజనుడు తిరిగి ఆమెనే చూచుచుండెను ఆమె కళ్లతో మాట్లాడు తీరు, విట్టూర్పులు విడిచినపుడు ఆమె కుచములు పైకి క్రిందికి యెగసే తీరు, వాటిని పట్టుపయ్యెదతో కప్పుటకు ప్రయత్నించి విఫలమైన తీరు, బొటన వ్రేలితో నేలపై వ్రాయు చిత్రముల తీరు, యివన్నియు అతని ఉనికి ఆమెకు అయిష్టము కాదని, పైగా ఆమెకు కూడ తనయందు వ్యామోహము కలదని పురంజనుడు గ్రహించెను ఆమె పెదవులపై చిరునవ్వు మెరయగా, అతడామె చేరువకు వెళ్ళెను. ఆమెతో మాట్లాడకున్న యిక బ్రతుకలేనని అతడు నిశ్చయించుకునెను.

అతడామె నిట్లడిగెను ''నీవు యెవరో తెలుసుకొనగోరుచున్నాను నీవు చాలా అందముగా నున్నావు లేడి కనులవలె భయముతో నున్న నీ కనులు నాకు పిచ్చెక్కించుచున్నవి. అవి పద్మ దళములవలె మున్నవి నీవు యెవరి పుత్రికవు? ఎచ్చటనుండి వచ్చితివి? ఏ ప్రదేశమునకు చెందినదానవు? ఈ భూమిపై నున్న అందచందములను తిలకించుటకు స్వర్గము నుండి దిగి వచ్చితివా? ధర్మునకు భార్యనైన శ్రీ వా? లేక మహాదేవుని భార్య, భవాని వా? బహుశః నారాయణుని భార్యయైన లక్ష్మీదేవివి కావచ్చు. నీ అందము అసామాన్యమైనది ఏమిటి ఆలోచించుచున్నావు? నీవు ఆలోచనలో మునిగియుండగా, యీ పద్మము నీ చేతి నుండి క్రిందపడుట గమనించకుంటివి. నీ పాదములు భూమి నంటి యుండుటచే నీవు స్వర్గము నుండి రాలేదని గోచరించుచున్నది నీవు యీ భూమికి చెందిన దానవే అందము చేత నన్ను ఆకట్టుకొనుటకు నీవు వర్తించు తీరు నన్ను బానిసగా చేసినవి. నీ అందమైన నల్లని కనులకు నేను వశుడ నయినాను నీవు నా దానవు కాగలవా? నీ ప్రేమలో పడినాను. నాకు భార్యనై సంతోషపెట్టుము ఈ పరిచారకులు - పదిమంది పురుషులు, వారివెంట నున్న వందం కొంది స్త్రీలు, యెవరో చెప్పుము. నీ ముందు యీ భయంకరమైన పాము యెల్లప్పుడూ ఉండుట యెట్లు సాధ్యమగును? నాకు అంతయూ గందరగోళముగా నున్నది. నీ కనులెత్తి నా వైపు చూడుము''

చిరునవ్వుతో, మాటలు తడబడగా, ఆమె యిట్లనెను ''నేను యెవరో, నన్ను యెవరు సృష్టించిరో నాకు తెలియదు. ఈ నగరమునకు చెందిన దాననని, యిక్కడ నివసించుచున్నానని మాత్రమే నాకు తెలియును ఈ నగరము నెవరు నిర్మించిరో కూడ నాకు తెలియదు

''ప్రభూ! ఈ పురుషులు నా సహచరులు. వారి సహచరులైన యీ వందలాది స్త్రీలు నాకుమా చెలులే. ఈ అయిదు శిరస్సుల పాము నేను నిద్రించునపుడు యీ నగరమును రక్షించుచుండును. ఇది యెల్లపుడూ నాతో నుండును. నీవు నా వద్దకు వచ్చుట నా మహాదాగ్యము. నీవు సౌఖ్యము నన్వేషించుచు యిక్కడకు వచ్చితివి నేను, నా స్నేహితులంతో కలిసి, నీ కోర్కెలను తీర్చగలము. నీవు యీ నగరమునకు ప్రభువుగా నుండవచ్చును. నేను నీకు తోడుగ నీ ప్రక్కనే యుండెదను. నిండుగా మూరు సంవత్సరములు ఆనందనమును గ్రోలుచు నీవు ఉండవచ్చును. నాకు భర్తగా నుండదగిన ఆదర్శ పురుషుడవు. ఇంద్రియ సుఖములయెడ విముఖత కలిగి, యెప్పుడూ మృత్యువునే తలచుచు భవిష్యత్తునే ఆలోచించుచూ ఆందోళన చెందే పురుషులతో నేను యెన్నడూ సుఖముగా ఉండలేను. అట్టి పురుషులు నాకు ప్రియులు కారు. రేపటి గురించి ఆలోచన కాని, మృత్యువనగా భయముగాని నీకు లేవు వర్తమానములో కలిగే సుఖముతో నీవు సంతృప్తి చెందెదవు. స్త్రీ పురుషుల మధ్య ప్రేమను మించిన దేదియు లేదు. ఆ సుఖము మరి దేనివల్లను కలుగదు. నీవు నన్ను కాంక్షించుచున్నావు, నేను నీయందు ప్రేమ కలిగియున్నాను. నాతో వచ్చి యీ భోగవతి నగరములో యితర ఆలోచనలు లేకుండ సంతోషముగా జీవించుము''

51 పురంజనుని సుఖ జీవితము

ఆమె పేరు పురంజని ఆమె పురంజమనితో నవ ద్వారములున్న ఆ నగరములో నివసించుచుండెను. ఆ రాకుమారినే అంతరంగమున నిత్యము నిలుపుకొని ఆనందము ననుభవించుచు ఆమెను ఒక క్షణమైనను విడిచిపెట్టక సుఖముగా గడుపుచుండెను ఆమె యేమి చేసిన తానది చేయుచుండెను ఆమె కోరికలే తన కోరికలుగా నుండెను ఆమె ద్రాక్షరసము సేవించవలెనని కోరినచో తాను కూడ అట్లే కోరుచుండెను ఆమెకు ఆకలియైనపుడే తనకు ఆకలి యయ్యేడిది ఆమె పాట పాడునపుడు తాను ఆ పాటలోని మాట లయ్యేడివాడు ఆమె యేడ్చునపుడు తాను కన్నీరు కార్చేవాడు ఆమె నవ్వినపుడు తానుకూడ నవ్వేవాడు ఆమె పలికిన మాటలనే తాను పలుకుచు, ఆమె వినుచున్నవానినే తాను వినుచుండెడివాడు ఆమె ఆఘ్రాణించు వానినే అతడు ఆఘ్రాణించెడివాడు.ఆమెకు యేది అనవ్యమో, అతడు కూడ దానినే అసహ్యించుకొనెడివాడు సూక్ష్మముగా చెప్పవలెనన్న, ఆమె లేక అతడు లేడు అతని కామె సర్వస్వము

పురంజనునికి కాలము తెలియుటలేదు అతనికి గడచిపోయిన రోజులు కొద్ది క్షణములవలె గోచరించెను వారికి పుట్టిన పిల్లలు పెరుగుచుండిరి కాని అతడిని ఒకబావిసగానే చూచుచుండెను అతడు వృద్ధాప్యము సమీపిస్తున్నదని గ్రహించకుండెను అతనికిప్పుడు వయస్సు 50 సంవత్సరములు ఆమెపై అతని కామము పదింతలు వృద్ధి చెందెను, మరియు పిల్లలపై అనురాగము పెరుగుచుండెను అతని ఆలోచనలు భార్య, పిల్లలపై మమకారముతో నిండియుండెను

సాంప్రదాయము ననుసరించి అతడు యజ్ఞములు, యాగములు జరిపెను కాని ఆమెపైగల ప్రేమ, ఆమె వలన యింకనూ పొందగల సుఖములు, వీనితో అతని మనసు యెప్పుడును నిండియుండెను కాలము అతి త్వరగా గడచిపోవుచున్నదనియ, అతని యౌవనమెప్పుడో అంతరించినదనియు ధ్యాస అతనికి లేకుండెను కామముతో నిండిన వ్యక్తి వృద్ధాప్యమునకు స్వాగతము చెప్పడు, కాని అతనిలో వృద్ధాప్యము ప్రవేశించి యుండెను

చండవేగుడను గంధర్వ నాయకునకు మూడువందల అరువది మంది శక్తిమంతులైన సేవకులు గలరు. వీరిలో ప్రతి ఒక్కరికి అదే సంఖ్యలో సేవికలు గలరు. పురుషులు తెల్లగను, స్త్రీలు నల్లగను యుండిరి. భోగవతి పట్టణముపై చండవేగుడు దండయాత్ర నలిపెను. సేవకులు, సేవికలతో అతడు భోగవతి పట్టణమును ముట్టడించెను ఆ పట్టణము అన్ని ప్రక్కలను చుట్టుముట్టి ధ్వంసము చేయ సంకల్పించుకొనెను. ఆ పట్టణమున అయిదు శిరస్సులు గల ప్రజాగరుడను పాము కాపాడుచుండెను. పట్టణముపై దాడి చేయుచున్న శక్తులను ఆపుటకు ప్రజాగరుడు విఫల ప్రయత్నము చేసెను. ఏడువందల యిరువది మంది బలగమున్న శత్రువుతో ధైర్యముగా పోరాడెను వారి మధ్య పోరాటము మూరు సంవత్సరములు సాగెను ప్రజాగరుడు శత్రుధాటికి తట్టుకొనలేకపోయెను పరిస్థితులు పురంజమనికి చాలా విచారము కలిగించెను. పురంజనుడు నగరమునకు వచ్చి, ఆమెను కామించి ఆమెతో జీవించుట మొదలు పెట్టిన రోజు నుండియే దాడి కొనసాగెను కాని అతడు భార్య పిల్లల యందు అనురాగముతో యెల్లప్పుడూ చింతించుటచేత, చండవేగుని దాడిపట్ల శ్రద్ధ చూపకుండెను. ఇప్పుడు, నెమ్మదిగా, చండవేగుని దాడి గురించిన ఆలోచనలు ప్రవేశిస్తున్నవి. కాని జరుగుచున్న దాడి గురించి ఆలోచించుటకు అతని మనసు ఒప్పకుండెను

కాలమునకు జర యను పుత్రిక గలదు దురదృష్టవశాత్తు ఆమె అవాకారిగా నుండుట చేత, యెవ్వరును ఆమెను చేబట్టుటకు అంగీకరింపకుండిరి ఆమె భర్త కొరకు అన్వేషించుచు చాలా ప్రదేశములు సంచరించెను. ఆమె యెన్ని ప్రయత్నములు చేసినప్పటికీ, అందరూ ఆమెకు దూరముగా తొలగుచుండిరి. ఒకసారి ఆమె నారదుని కలుసుకొని అతడిని ప్రేమించ మొదలుపెట్టెను భార్యగా చేబట్టమని ఆమె నారదుని అడిగెను నారదుని చేత తిరస్కృతయైన ఆమెకు ఆగ్రహము కలిగి, తనదైన గృహము లేక యెల్లపుడూ లోక సంచారిగా మండునట్లు ఆమె నారదుని శపించెను తిరిగి ఆమె భర్తకై అన్వేషించుట కొనసాగించెను ఆమె యవనేశ్వరుడను (కాలయవనుడు) పేరు గల వాని వద్దకు వెళ్ళి తనను భార్యగా స్వీకరించమని కోరెను ఆమెను చూచి జాలిపడి, దయతో అతడిట్లనెను ''నా మాట వినుము. నేను నిస్సంకోచముగా పలికే పలుకులకు నాపై ఆగ్రహింపకుము నీవు అందకత్తెవు కావు అంతేకాక నీవు యెవరికీ మంచి చేయబోవుట లేదు. అందుచేతనే నిన్నెవరూ భార్యగా స్వీకరించుటకు అంగీకరించుట లేదు. కాని నీ పరిస్థితి చూచి నాకు విచారము కలుగుచున్నది. నీవేమి చేయవలెనో నేను చెప్పెదనుగాని నేను నిన్ను అంగీకరించలేను. నీవు అందరినీ అడుగుచున్నంత కాలము, వారికీ వారుగా నిన్ను యెవరూ స్వీకరించరు అందువలన నీకు పదే పదే నిరుత్సాహము కలుగుచుండును కాబట్టి, వారికి తెలియకుండా నీవు వారి నావరించుకొనుము అప్పుడు యీ లోకమంతయూ నీకు బానిస యగును

''నీవు భయపడవద్దు. నేను నీకు అండగా నిలిచెదను. నేను, నా సోదరుడైన ప్రజ్వరుడు, యిరువురము నీకు అండగా నుండెదము ఈ రోజునుండి నీవు నాకు సోదరివి. ఎవ్వరికీ కనుపించకుండ మనము యీ లోకమంతయూ సంచరింతము వారు మనలను గమనించకుండ లక్ష్యపెట్టనపుడు, నీవు ప్రజ్వరునితో కలిసి వారిని పెనవేసుకొనుము మిగిలిన పని నేను కానిచ్చెదను ''

ఆ విధముగా ప్రజా నాశనము సంకల్పించి, వారు ముగ్గురూ సంచరించుచుండిరి వారి సేన పేరు 'భయము'. వారట్లు సంచరించుచూ భోగవతీ పురమునకు వచ్చిరి ఆ పట్టణమును ప్రజాగరుడను పాము రక్షించుట గమనించి, తమ సంకల్పమును నెరవేర్చుటకిది తగిన సమయమని వారు మువ్వురూ భావించిరి.

పురంజనునికి తెలియకుండ జర అతనిలో ప్రవేశించి అతని శరీరమును పూర్తిగా తన వశము లోనికి తెచ్చుకొనెను. పురంజనుడేమియు చేయలేకుండెను. కాలయవనుని సేవకులైన యవనులు అన్నివైపులనుండి పట్టణముపై దాడి జరిపిరి. పురంజనుడు మిక్కిలి బాధతో సతమతమగుచుండెను. జర పురంజనుని పూర్తిగా వశము చేసుకొనెను. మరొకప్రక్క చండవేగుడు పట్టణము నాక్రమించెను ఎవ్వరూ తనను లక్ష్యపెట్టుట లేదని పురంజనుడు గ్రహించెను. అతని పిల్లలు యేమాత్రమూ లక్ష్యపెట్టుట లేదు. తన భార్యపై పురంజనుడు ప్రేమను ప్రదర్శించుటకు ప్రయత్నించునపుడు, ఆమె కోపపు చూపులతో విసరికొట్టు చుండెను. ఇదివరకు వలె ఆమెలో కామమును ప్రేరేపింప లేకుండెను. అతడు కూడ పూర్వము వలె కామక్రీడలు జరుపుటకు తగిన శక్తిలేదని గ్రహించి విచ్ఛిన్నుడాయెను.

పురంజనుడు తనచుట్టూ పరికించి చూచెను. తన కనుముందే పట్టణము ముక్కలు ముక్కలు కాగా, యేమియు చేయలేని విషాద స్థితిలో నుండెను. ప్రజ్వరుడు పురంజనుని సమీపించెను. ప్రజ్వరునితో అతని సేన 'భయము' అనుసరించెను. పురంజనుడు దుస్థితిలో పడెను. నగర రక్షకుడైన ప్రజాగరుడు యిక యేమాత్రము పోరు సలుప లేకుండెను విషపు అంటుకొన్న వృక్షము నుండి తప్పించుకు పారిపోవు పాము

వలె, పురంజనుడు భోగవతి పట్టణము నుండి పారిపోవ జూచెను నిస్పృహతో నిండిన అశ్రువులు అతని కనుల వెంట రాలుచుండెను ప్రజాగరుడు పట్టణము విడిచి వెళ్ళుటకు పురంజనుడు యిష్టపడకుండెను, కాని అతడేమి చేయవలెనో అతనికి తెలియకుండెను అట్లు తీవ్రముగా ఆలోచించుచుండగా, మృత్యువు పురంజనుని తీసుకుపోయెను. అతని మరణములో, భోగవతీ నగరము ముక్కలు ముక్కలై యేమియూ మిగులకుండెను. అతని పేరు మాత్రము విలీనమైపోయెను

52 అవిజ్ఞాతుడు తిరిగి వచ్చుట

పురంజనుడు మరణింపబోవు సమయమందు తన భార్య పురంజని గురించి ఆలోచించుచుండెను ఆ కారణముచేత తరువాత జన్మలో అతడు స్త్రీగా జన్మించెను (యద్భావం తద్భవతి). విదర్భ మహారాజునకు పుత్రికగా పుట్టెను. ఆ రాకుమారి అందముగా పెరుగుచుండెను పాండ్య రాజైన మలయధ్వజుడు విదర్భ రాజపుత్రికను వివాహమాడెను. పాండ్యరాజు నారాయణుని భక్తుడు

కొంత కాలమునకు వారికి ఏడుగురు పుత్రులు కలిగిరి వృద్ధాప్యము వచ్చినంతనే పాండ్య రాజైన మలయధ్వజుడు, పుత్రులకు రాజ్యము నప్పగించి, ఏకాంత ప్రదేశములో శాంతి కొరకు వెడలెను అతని భార్య అతని ననుసరించెను. వెన్నెల చంద్రుని అనుసరించునట్లు, ఆమె పుత్రులను, భోగభాగ్యములను విడిచిపుచ్చెను పాండ్యరాజు అష్టాంగ యోగము ననుసరించి తపస్సు చేసి బ్రహ్మానుభవమును పొంది, భౌతిక శరీరమును విసర్జించెను.

అతని భార్య వైదర్భి అతనికి సేవలు జరుపుచు అతని అవసరములు తీర్చుచుండెను ఆమె నార చీరలు ధరించి వ్రతములు నలుపుట వల్ల శరీరము కృశించి, తల జడలు గట్టి సంస్కారము లేక యుండెను. పొగలేని శుద్ధమైన అగ్నివలె ఆమె భర్త సమక్షములో ప్రకాశించెను.

భర్త మరణించినట్లు తెలుసుకున్న ఆమె బాధపడి తన కన్నీళ్లతో మృతిచెందిన భర్తకు స్నానము గావించెను. ఆమె కట్టెలను ప్రోగుచేసి దానిపై భర్త శరీరము నుంచి చితిపేర్చెను అతనితోబాటు ఆ చితి యందు ఆహుతి యగుటకు ఆమె నిశ్చయించుకొనెను.

ఆమె మిక్కిలి బాధతో విచారించుచూ తన అంతిమ యాత్రకు సన్నద్ధమగుచుండగా, ఒక బ్రాహ్మణుడు వచ్చెను. ఆ బ్రాహ్మణుడు పురంజనుని సహచరుడైన అవిజ్ఞాతుడు, ఆమె ప్రక్కగా ఆ బ్రాహ్మణుడు నిలబడి యిట్లనెను. ''ఒక్క క్షణము నా మాటలను వినుము. నీవు యెవరు? ఎవరి భార్యవు? ఈ చితిపై మన్న వ్యక్తి మరణమునకు చింతించుచున్నావు. ఇతడు యెవరు? నీవు యింతగా విచారించుటకు అతనికి నీకు గల సంబంధము యేమిటో ఒకసారి యోచింపుము.''

వైదర్భి యేడుపు మాని, ఆ బ్రాహ్మణుని వంక ఆశ్చర్యములో చూచెను. బ్రాహ్మణుడిట్లనెను. ''నీవు నన్ను గుర్తు పట్టితివా? చాలా చాలా సంవత్సరముల క్రితం, నీవు భౌతిక వ్యామోహములో చిక్కుకొనక ముందు, నీకు అవిజ్ఞాతుడను పేరుతో కండవి గుర్తున్నదా?'' ఈ మాటలు వినగానే వైదర్భికి జ్ఞప్తి

వచ్చినట్లుగా ఆమె కనులలో తళుకు కన్పించెను బ్రాహ్మణుడు తన సంభాషణనిట్లు కొనసాగించెను. ''మనము యెప్పుడూ కలిసి యుండేవారము మన మెప్పుడూ ఒకరినొకరు విడిచి యుండలేదు అందుకే మనలను 'విడదీయరాని వార'ని అనుచుండెడివారు. మానస సరస్సులో నుండు రెండు హంసలవలె మనముండే వారము. నీవు నాకు అత్యంత ప్రీతి పాత్రుడవు, నేనును నీకు ప్రీతిపాత్రుడుగ నుండెడివాడను .అకస్మాత్తుగా నన్ను విడిచి వెళ్ళిపోయినావు ఇంద్రియ సుఖములకై అశాంతితో నన్ను వదలి వెళ్ళినావు. నవ ద్వారములు గల భోగవతీ నగరమునకు వచ్చితివి ఆ తర్వాత నీవు నన్ను పూర్తిగా మరచితివి కాని నేను యెప్పుడూ నీ శ్రేయస్సునే కోరుచు నిన్ను తలచుచుండెడి వాడను. నేను చాలా కాలము నుండి చేయ సంకల్పించినది నెరవేర్చుటకు సమయ మాసన్నమైనది. తిరిగి నిన్ను కలుసుకుని నిన్ను నాతో తీసుకువెళ్ళుటకు వేచి యున్నాను నీ గురించి చెప్పుటకు నేను వచ్చితిని ఈ వ్యక్తి మరణమునకు విచారించక అతడిని మరచిపొమ్ము. నీవు యిక్కడకు చెందిన దానవు కావు నాతో వచ్చి తిరి ' ఒకక్షణ మాగి బ్రాహ్మణుడు తిరిగి యిట్లనెను. ''నీవు పురంజనివి వివాహమాడిన వాడవుకాదు, పాండ్యరాజైన మలయధ్వజుని భార్యవైన వైదర్భివి అంతకంటే కాదు ఇదంతయూ నీ అజ్ఞానముచేత కల్గిన భ్రాంతి నీ సహజ స్వభావము నీవెరుగకపోవుటయే అజ్ఞానము ''

ఇది వరలో పురంజనుడుగను ప్రస్తుతము వైదర్భిగను ఉప్పట్టి ఆమె ఆ బ్రాహ్మణుని జూచి కొద్ది కొద్దిగా గుర్తించుచున్నట్లుండి, అతడు చెప్పబోవు మాటలకు వేచియుండెను అవిజ్ఞాతుడు మరల యిట్లనెను. ''యావద్విషయము నీకు నేను వివరించెదను. నీవు నేను ఒకటే మన యిద్దరి మధ్య భేదము లేశమాత్రమైనను లేదు. నేను పరమాత్మను, నీవు జీవాత్మవు, మానస సరస్సనే హృదయమందు మనిద్దరము కలిసి నివసించి నాము మనము యెప్పుడూ కలిసి యుందుము మాయ చేత నీవు భోగవతీ నగరములో అయిదు తలల పాము కాపాడు చుండగా పురంజనితో జీవించితివి. భోగవతి అనుసరి యీ మానస శరీరము భోగవతిలోని నవ ద్వారములు, యీ శరీరము యొక్క నవ రంధ్రములు ఇంద్రియ సుఖము లనుభవించు మనస్సే పురంజని నీవు ఇంద్రియ సుఖములతో మునిగినపుడు నీ నిజ స్వభావమును మరచితివి. అవిద్య నిన్ను ఆవరించి మాయలో చిక్కుకుని యుండుట చేత, వాని కారణముగా యేర్పడిన బంధము తప్పని సరి అయ్యెను. ప్రాపంచిక సుఖాభిలాష చేత నీవు మాయలో చిక్కుకుంటివి ఈ సుఖములను కోరుచున్నకొలదీ, యీ సంసార సముద్రములో మరింత లోతుగా దిగిపోయినావు.

నీవు పురంజని భర్తయైన పురంజనుడవు కాదు మలయధ్వజుని భార్యవు కావు ఆత్మకు లింగ భేదము లేదు, అనురాగమనలే లేదు నా ప్రతిబింబమే నీవు అద్దమును మలిన మావరించుటచేత, నీవు యీ శరీరము అని భ్రాంతి చెందినావు ఈ శరీరము అతి సునాయాసముగా చండవేగుని అవగా కాలము చేత ధ్వంసమాయెను. వృద్ధాప్యము (జర), రోగము (ప్రజ్వరుడు) చేత యీ శరీరము నశించును ఇప్పుడు నీవు వాటన్నిటి నుండి విముక్తి పొందినావు నీ గురించిన సత్యమును నీవు మరచినావు ఇకనుండి నీవు నాతో నుండెదవు తిరిగి మనము మానస సరోవరమునకు వెళ్ళి అక్కడ ఒకటిగా తేలియాడెదము''

53 కథలోని అంతరార్థము

పురంజనుని వృత్తాంతము నారదుడు వివరించుచుండగా రాజు ప్రాచీన బర్హిష్మదుడు వినుచుండెను కథ పూర్తయిన తర్వాత నారదుడిట్లనెను. ''ఇది బ్రహ్మ విద్య, భక్తుంకు తెలియకుండ నారాయణుడు వారి వమగ్రహించునట్లు, వీవు యీ కథ ద్వారా సత్యమును గ్రహించునట్లు నేను ప్రయత్నము చేసితిని ఒక కథ ద్వారా యీ బ్రహ్మవిద్య బోధన జరిగెను వీలోని ఆత్మకు నాశనము లేదని వీవు గ్రహించునట్లు తెలియచేయుటకు వా శాయశక్తులా ప్రయత్నించినాను వీవు వీవుగా సత్యమును గుర్తించుటయే నేను కోరినది''

ప్రాచీన బర్హిష్మదు డిట్లనెను ''ముసీంద్రా! మీరు పూర్తిగా వివరించి చెప్ప కోరెదను నా వంటి సామాన్య మానవులు సత్యమును సులభముగా అర్థము చేసికొనలేరు మరొకసారి యీ కథ యొక్క అంతరార్థమును తెలుపవలెను'' నారదుడిట్లనెను ''తప్పక అట్లే చేసెదను బ్రహ్మవిద్యను బోధించు సంకల్పముతోనే నీ వద్దకు వచ్చితివి. వీవు తెలుసుకొనుటకు చూపే కుతూహలము నాకు సంతోషముగా నున్నది జాగ్రత్తగా వినుము. పురంజన పదముతో ప్రారంభించెదను అంతటా వ్యాపించి యుండే పురుషుడు యీ శరీరము ధరించి దానిని చైతన్యవంతము చేయుచున్నాడు చైతన్యవంతమైన యీ శరీరమే పురంజనుడు ఈశరీరమును నివాస స్థలముగా జేసుకొనుటచేత యిది పుర (నగరము) మని పేరొందినది పురములో నుండుటచేత పురంజనుడయ్యెను.

''కాబట్టి యీ శరీరములో నుండు ఆత్మయే పురంజనుడు అతనిలోని దివ్యత్మము కనిపించనిది, కాని యిది యెల్లపుడూ సరియైన మార్గములో పయనించునట్లు సూచించును అదియే అవిజ్ఞాతుడు.

''ప్రళయానంతరము బ్రహ్మము తప్ప యింకేదియు లేదు కేవలము పురుషుడొక్కడే యుండెను పురుషుని లోని మాయచేత యీ లోకము సృష్టి జరిగిన తర్వాత పురుషుడే ప్రకృతిగా మారెను ప్రకృతి నుండి మహత్తత్వము ఆవిర్భవించి అహంతత్వముగా రూపొందెను అటు తర్వాత జీవాత్మ యేర్పడెను.

''జీవాత్మ అశాంతి చెంది, ప్రాపంచిక వస్తువుల అనుభవమును కోరుచుండెను అతడు తొమ్మిది రంధ్రములు (ద్వారములు) ఉన్న మానవ శరీరములో ప్రవేశించెను తొమ్మిది రంధ్రములు యేవనగా రెండు కళ్ళు, రెండు వాసికా రంధ్రములు, రెండు చెవులు, నోరు, రెండు బహిష్కరణ గావించు అవయవములు మనసుతో కూడి యీ శరీరము జ్ఞానేంద్రియముల ద్వారా ప్రాపంచిక వస్తువులను గ్రహించి అనుభవించుచున్నది అనుభవము పొందుటకు మనసు అత్యవసరము ఇప్పుడు నీవు భోగవతీ పురమునకు, యీ శరీరమునకు గల పోలికను అర్థము చేసుకొనగలవు. అన్ని అనుభవములకు నిలయమగు యీ మానవ శరీరము భోగవతీ పురము. పురంజనుడు భౌతిక సుఖము లనుభవించుటకు తోడ్పడిన పురంజని మనస్సు, బుద్ధి అని కూడ అందురు. ఆమెతోమన్న పదిమంది సేవకులు పది ఇంద్రియములు - అయిదు జ్ఞానేంద్రియములు, అయిదు కర్మేంద్రియములు. పురంజని పదిమంది సేవకులకు గల వందల కొలది సేవికలు, యింద్రియములు చేయు అనేక కర్మలు. అయిదు శిరస్సులు గల పాము శరీరములోని ప్రాణము పాము అయిదు తలలు ప్రాణము యొక్క అయిదు రూపములు: ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన వాయువులు జీవాత్మ కన్ను, ముక్కు, నోరు మొదలైన తొమ్మిది పరికరముల ద్వారా భౌతిక ప్రపంచమందలి వస్తువులను గ్రహించి అనుభవించుచు

న్నది. ఈ తొమ్మిది పరికరములు తొమ్మిది ద్వారములు. ఈ తొమ్మిది ద్వారా పురము (శరీరము)లో ప్రవేశించుట, విష్క్రమించుట జరుగును.

''లౌకిక ప్రపంచానందము ననుభవించుటకు మనస్సు నిశ్చయించుకున్నపుడు ఆత్మ మనసుతో కూడి యుండుటచేత దాని ననుసరించక తప్పదు. అందుచేత నేను పురంజని చేసినదెల్ల పురంజనుడు చేసెనని చెప్పినాను. తన వ్యక్తిత్వము కోల్పోయెను, అనగా నిజ స్వభావమును మరచెను.

''భోగవతీ నగరములో పురంజనుడు పురంజనిని కలుసుకున్న తోటయే ఇంద్రియములకు సుఖము కలిగించు వస్తు ప్రపంచము. జీవాత్మ మనసుతో చేరి బుద్ధి ననుసరించి యీ వస్తు ప్రపంచమును ఇంద్రియముల ద్వారా అనుభవించుటచేత అతడు పురంజని ఆలోచనలోనే మునిగి యున్నాడని చెప్పితిని జీవాత్మ సహజ స్వభావమును మాయ ఆవరించి యుండుట చేత యీ లోకములో సుఖ దుఃఖముల ననుభవించుట జరుగుచున్నది

''భోగవతీ నగరములో పురంజనితో మారు నంవత్సరములు జీవించవచ్చునని చెప్పుటలో అర్థము మానవుని ఆయుఃప్రమాణము నూరు నంవత్సరములని తెలియచెప్పుట చండవేగుడు కాలము, కాల చక్రము తిరుగుచునే యుండును. మూడు వందల అరనైమంది గంధర్వులనగా నంవత్సరములోని మూడువందల అరనై రోజులలోని దినములు (పగలు), వెల్లగా నుండే గంధర్వుల సేవికలు రాత్రులు. కాలము శరీరమును ఆవరించి మానవుని జీవితమును, అతడెంతగా పారిపోరాడి దూరముగా నుంచుటకు ప్రయత్నించినప్పటికీ, హరింపజేయును జర యనగా మునలితనము. మునలితనమందు శరీరము క్షీణించును అందుచేతనే జర (మునలితనము)ను యెవరూ ఆహ్వానింపరు. కాబట్టి మృత్యువుతో చేరి యున్నది మృత్యువునకే యవనేశ్వరుడని పేరు శరీరమునకు మనస్సుకు కలిగే రోగములే యవనులు. ప్రజ్వరుడనగా జ్వరము, యిది శరీరములో ప్రవేశించి తొందరగా మరణించునట్లు చేయును.

''శరీరము, మనస్సు అనే ఉపాధులతో చేరిన ఆత్మ 'నేను', 'నాది' అను గుణములను పెంపొందించును ఇవి మనస్సులో ప్రవేశించిన తర్వాత శరీరము, శరీరముతో కూడియున్న జీవాత్మ అనేక సుఖ దుఃఖములకు గురియగును.

''అయితే దీనిని నివారించుట యెట్లు? మానవుడు తన స్వప్నములో అనేక రకములైన అనుభవములను పొందును స్వప్న ప్రపంచములో జీవాత్మ స్వప్నము కాంచు వానితో చేరియుండుటచేత, స్వప్నానుభవములు జీవాత్మకు కలుగుచున్నవి. స్వప్నము నుండి మేల్కొనునంత వరకు, యిది జరుగుచునే యుండును స్వప్నము నుండి లేరుకున్న తర్వాత, స్వప్నమును కాంచిన మానవుడు స్వప్నములో అనుభవించిన దంతయూ అసత్యమని తెలుసుకొనును అనగా స్వప్న యథార్థ స్వరూపమును గ్రహించును. కాని అతడు స్వప్నము నుండి మేల్కొనునంత వరకు, అదంతయు అనగా స్వప్న ప్రపంచము అసత్యమని అతనికి నచ్చచెప్పుటకు యెవ్వరికిని సాధ్యము కాదు. అదే విధముగా, జీవాత్మ శరీరము మనస్సులతో చేరియుండుట ఒక స్వప్నము వంటిది ఎంత తెలివిగల వాదము చేతనైనను అతని సుఖ దుఃఖములు అనిత్యమని చెప్పి నమ్మించుటకు సాధ్యము కాదు తనంతట తానుగా సత్యమును గ్రహించవలెనన్న, స్వప్నము నుండి మేలుకొనవలెను''

54 స్వేచ్ఛా మార్గము

''నారాయణుని యందు భక్తి మాత్రమే మానవుడు సత్యమును తెలుసుకొనుటకు సహాయపడును. అన్నింటికీ కారకుడు నారాయణుడు; బాధితులందరికీ అతడే శరణ్యుడు భగవద్భక్తి వస్తుప్రపంచముపై మనసుకు విముఖత కలిగించి, జీవాత్మ నిజస్వభావము - జీవాత్మ పరమాత్మకు భిన్నము కాదని - యెరుకపరచును. జనన మరణములనే సంసార సాగరమును దాటుటకు రెండే రెండు మార్గములు కలవు. అవి : భగవత్కథలను వినుచుండుట, రాత్రి పగలు భగవంతుని చింతించుట పురంజన వృత్తాంతములో పురంజనుడు తర్వాత జన్మలో విదర్భ రాజపుత్రిగా పుట్టినని చెప్పితివి. ఒక సత్పురుషునికి కుమార్తెగా పుట్టి నారాయణుని భక్తుడైన పాండ్యరాజుకు భార్య కావడం అతని అదృష్టము. వారికి ఒక పుత్రిక ఏడుగురు పుత్రులు కలిగిరి

''పుత్రికపేరు ఆశ, అవగా కోరిక. ఆమెకు నారాయణుని కథలు వినుట యందు మక్కువ ఏడుగురు పుత్రులు - శ్రవణ, కీర్తన, స్మరణ, పాదసేవన, అర్చన, వందన, దాస్యములు. నారాయణుని భక్తులతోడి సాంగత్యము నీవు యీ యేడు విధములుగా భగవంతుని పూజించునట్లు చేయగలరు భగవత్కథలను వినుటకు కోరిక కలిగినపుడు, అనేక విధములుగా అతనిని పూజించవచ్చును. శ్రవణము, అవగా భగవత్కథలను వినుట తరువాత కీర్తన, అనగా భగవంతుని వైభవమును పాడుట లేక కీర్తించుట స్మరణ, అనగా పదే పదే ఆ కథలను మనస్సులో చింతించి మననము చేయుట. పాదసేవన, అనగా నారాయణుని పాదములపైబడి భక్తితో శరణు జొచ్చుట. అర్చన, అవగా పూజించుట. వందన, అవగా ప్రార్థించుట. దాస్య, అనగా సేవ చేయుట ఈ యేడు విధములుగా నారాయణుని యందు భక్తి కలిగి యున్నచో, మనస్సు కర్మ బంధము నుండి విముక్తిపొందును అటు పిమ్మట, జీవాత్మ తన సహజ స్వరూపమును గుర్తించి, పరమాత్మతో ఐక్యమగును ఆ విధముగా పురంజనుడు 'అవిజ్ఞాత' అయ్యెను

''మరొక ఉదాహరణ ద్వారా యీ బ్రహ్మవిద్యా బోధను విపులీకరించెదను ఒక తోటలో లేడి సంచరించుచుండెను ఆలేడికి జతకుదిరి, తోటలో నున్న పచ్చని గడ్డిని చూసి జీవితాంతము సుఖముగా నుండవచ్చునని భావించెను. ఆ తోటలో పెరుగుచున్న పువ్వులు, చల్లని గాలి లేడికి హాయిని కలిగించగా, ఆ లేడి తన ఆనందమును, సంతృప్తికరమైన జీవితమును యెవ్వరూ భంగపరచలేరని తలపోసెను కాని ప్రక్కనే ఆ లేడిని భక్షించుటకు తోడేలు పొంచి కాచుకుని యుండెను. జతగానితో కూడి అందమైన తోటలో తియ్యని గడ్డిని మేయుచూ చక్కగా పీచే చల్లగాలి ననుభవించుచున్న ఆ అమాయకపు లేడి తోడేలును చూడకుండెను వెనుక నుంచి వేటగాడు సంధించే భయంకరమైన అమ్ములను కూడ కానదయ్యెను ఈ భూమిపై మానవుని జీవితము, అజాగ్రత్తగా నున్న దురదృష్టకరమైన లేడివలె నున్నది.

''భౌతిక సుఖములు తోటలో పువ్వుల సుగంధమువలె అనిత్యము. స్త్రీ పురుషులు యీ తోట (ప్రపంచము)లో తాత్కాలిక సుఖముల నన్వేషించుచు సంచరించెదరు. కాలము, తోడేలు వలె, యెల్లప్పుడూ కాచుకొని యుండును. కాని మానవుడు దానిని గమనించడు. వెనుకనే మృత్యువు అనేక వేల రోగములతో వేటగాని అమ్ములవలె నుండును. మృత్యువు ఒక దాని వెనుక ఒకటి వానిని సంధించుచుండును కాని దాని అంతరార్థమును గ్రహించక మానవుడు ఆ హెచ్చరికలను విస్మరించును''

కొంతసేపు ఆగి, నారదుడు తిరిగి యిట్లు పలికెను. ''ఈ కర్మకాండలు నిత్య సత్యమును తెలుసుకొనుటకు సహాయకారి కావని తెలుపుటకే నీకు ఊహాజనితమైన పురంజనుని వృత్తాంతమును వివరించితిని. యజ్ఞములు జరిపి స్వర్గము చేరగలమని భావించు సామాన్య మానవులకన్న నీవు ఉత్తముడవు నీవు జరిపే యీ కర్మలు భౌతిక సుఖముల నందిచ్చును, వాటిలో నీవు తగుల్కొనుటకు ప్రయత్నించరాదు. అంతకన్న ఉత్తమమైన వాని కొరకు నీవు ప్రయత్నించవలెను భగవంతుని సంతోషపరచి, అతనిని చేరుటకు తగిన కర్మలనే నీవు చేయవలెను సాధువులతోడి సాంగత్యము భగవత్కథలను వినుటయందు కుతూహలమును పెంచును ఇంతకుముందు చెప్పిన యీడు మార్గములు ఆచరించినపుడు, చివరిమెట్టు చేరుకొనగలవు. అదియే ఆత్మ సమర్పణము. అహం పూర్తిగా సమర్పించినపుడు మోక్షము లభించును. ఎప్పుడూ భగవంతునే చింతించువానికి వస్తు ప్రపంచము వలన యెట్టి బాధలు కలుగవు సుఖ దుఃఖములకు ఉప్పొంగుట కాని క్రుంగుట కాని జరుగదు. అతనిలో నమబుద్ధి యేర్పడి బ్రహ్మస్థితికి చేరువగా నుండును జీవాత్మ పరమాత్మలు ఒకటి యగును. అనగా ఒక దానితోనొకటి కలిసిపోవును. తర్వాత జనన మరణములుండవు. కాబట్టి యింతవరకు నీవు అవలంబించుచున్న మార్గము విడిచిపెట్టి, జీవిత శేషమును భగవద్ధ్యానమునందు గడుపుము''

అటు తర్వాత చాలాసేపు నిశ్శబ్దము తాండవించెను. రాజు కంటి వెంట అశ్రువులుకారగా యిట్లనెను. ''ప్రభూ! నిజముగా నీవు అసమాన దయా హృదయుడవై నావద్దకు వచ్చి మోక్షమునకు దారితీయు యేకైక మార్గమును చూపించినావు ఈ సత్యము నా గురువులకు బహుశః తెలియకపోయి ఉండవచ్చును లేక యీ సూక్ష్మ సత్యమును నాకు తెలుపుటకు వారు యిష్టపడకపోయి ఉండవచ్చును. మీరు అనుగ్రహించి బోధించిన దానిని శ్రద్ధగా విని అర్థము చేసుకొనుటకు ప్రయత్నించితిని మీ ఆశీస్సులతో యీడు విధములైన భక్తిమార్గముల ద్వారా నారాయణుని పాదములను చేరగలను నన్ను ఆశీర్వదింపుడు''.

రాజునకు జ్ఞానోదయము కలిగినదని నారదుడు సంతసించి, రాజు నాశీర్వదించి తిరిగి పిర్దలోకమునకు వెళ్ళిపోయెను. ప్రాచీన బర్హిష్మదుడు కర్మకాండలను విసర్జించెను రాజ్యము పరిత్యజించెను. రాత్రింబవళ్ళు నారాయణుని పాదములనే మనసునందు చింతించుచూ, చివరకు నారయణుని పాద పద్మముల చెంతకు చేరెను

పంచమ స్కంధము

55 ప్రాచేతస సోదరులు

బర్హిష్మదునకు పదిమంది కుమారులు వారిని ప్రాచేతస సోదరులుగా పిలుచుచుండిరి. తండ్రి వారిని తపస్సుచేసి కుటుంబ సంప్రదాయమును నిలబెట్టవలసినదని ఆదేశించెను. తండ్రి ఆదేశము వసునరించి తపస్సు చేయుటకు అడవి కేగుటకు సన్నద్ధులైరి

వారు పశ్చిమ దిక్కుగా ఒక పెద్ద సరస్సును చూచిరి. అది సముద్రమంత విశాలముగా నుండెను ఎట్టి అలజడులు లేని సాధు పురుషుని ప్రశాంత మనస్సువలె, ఆ సరస్సులో అలలు లేకుండ అందలి నీరు నిర్మలముగా నుండెను. ఆ సరస్సు నందు చేపలు, ఎరుపు, నీలము, తెలుపు వర్ణములు గల పద్మములు తేలుచుండెను. పువ్వుల నుండి తేనెను గ్రహించుచున్న తేనెటీగలు చేయు శబ్దము, నీటి పక్షులు చేయు మధుర గానమునకు ప్రతిధ్వని వలె నుండెను. ఆ సరస్సుపై సువాసనలతో చల్లని వాయువులు అల్లాడించి ప్రాచేతస సోదరులు నిశ్శబ్దముగా అక్కడ నిలుచుండిపోయిరి. వారికి వినిపించు మధుర సంగీతము ఎటువైపునుంచి వచ్చుచున్నదాయని చూచుచుండిరి. ఇంతలో ఆకస్మాత్తుగా, ఆ సరస్సు హృదయముమండి, మహాదేవుడు తన సేవకులతో ఆవిర్భవించెను. అతడు సువర్ణ వర్ణముతో ప్రకాశించుచుండెను. లోక కళ్యాణమునకై ప్రమాదకర గరళము చేత నల్లని మెడ అందముగా కన్పడుచుండెను మహాదేవుని ముఖమందు చిరునవ్వు తాండవించగా, ప్రాచేతస సోదరులు ఒక క్షణము దిగ్భ్రాంతి చెంది, మహాదేవుని పాదములపైబడి పూజించిరి వారి నాశీర్వదించి మహాదేవుడిట్లనెను ''మీరు బర్హిష్మదుని కుమారులని, నారాయణుని భక్తులని నాకు తెలియును. తపస్సు చేయుటకు మీరు అడవికి వచ్చిన కారణము కూడ తెలియును. మీకు సహాయపడుటకు నేను వచ్చితిని మీకు నేను చెప్పు మంత్రము వలన మీరు భగవంతుని మానవ రూపములో చూడగలరు.''

మహాదేవుడు వారికి నారాయణుని రుద్రగీతమును బోధించెను తరువాత వారితో నిట్లనెను. ''మీరు ప్రతిరోజు యీ మంత్రమును నిశ్చల మనస్సుతో ఉచ్చరించినచో, మీరు కోరిన దానిని సాధించగలరు'' తరువాత మహాదేవుడు అదృశ్యమైపోయెను.

ప్రాచేతస సోదరులు ఆ సాగరములో ప్రవేశించి దీర్ఘకాలము తపస్సుచేసిరి. నారాయణుడు వారి భక్తికి మెచ్చి ప్రత్యక్షమై యిట్లనెను.''మీ తపస్సువకు నేను మెచ్చితిని మీకు యేమి కావలెనో కోరుకొనుడు. దానిని మీకు ప్రసాదించెదను మీ కుటుంబ సంప్రదాయమును కొనసాగించమని మీ తండ్రి మిమ్ములను ఆదేశించుట నేనెరుగుదును. మీకు ఒక కుమారుడు కలిగి అతడు ప్రజాపతి యగును అతని కీర్తి లోకమంతయు వ్యాపించి, అతని పేరు చిరస్థాయిగా నిలుచును.

''ఒకప్పుడు కండుడను ఋషి ఘోర తపస్సు చేయుచుండెను. అతని తపస్సుకు అంతరాయము కలిగింప తలపెట్టి, ఇంద్రుడు ప్రమ్లోచ అనే అప్సరసను యీ భూమికి పంపెను. వ్యామోహితుడై

ఆమెతో ఇంద్రియ సుఖములు చాలా కాం మనుభవించెను. వారికొక పుత్రిక కలిగెను. పుత్రికను అడవిలో వదలిబెట్టి ప్రమ్లోచ తిరిగి స్వర్గమునకు వెళ్ళిపోయెను. ఏడ్చుచున్న ఆ పుత్రికను అడవిలోని వృక్షములు చేరదీసెను. ఆ బాలికను చూచి జాలిపడి, చంద్రుడు తన చూపుడు వేలుతో అమృతమును నోటి కందించెను ఆ బాలిక పెరిగి అందమైన స్త్రీగా రూపొందెను ఆమె మీకు భార్యయై ఒక పుత్రుని కనును. అతడు ప్రజాపతి యగును''.

భగవంతుని దర్శనమున ప్రాచేతన సోదరులకు పట్టలేని సంతోషము కలిగెను. తమను తాము నముదాయించుకుని, వారు భగవంతుని పాదములపైబడి కీర్తించిరి. చిరునవ్వుతో వారి పూజల నందుకుని అదృశ్యుడయ్యెను

వారు ఆ సముద్రము నుండి పైకి వచ్చి చూడగా, భూమి యంతయూ వృక్షములు ఆక్రమించియున్నట్లు కనుగొనిరి ఇంకేదియు వారు కానకుండిరి. వారు ఆగ్రహోదేశులై అరణ్యమును దగ్ధము కావింప ప్రయత్నించిరి. ఇంతలో బ్రహ్మ వారి వద్దకు వచ్చి తొందరపడవలదని చెప్పెను

ఆ వృక్షములు తమ పెంపుడు కుమార్తె మరీషను తెచ్చి ప్రాచేతన సోదరుల కప్పగించగా, వారు ఆమెను వివాహమాడిరి. ఆమెకు తార్షియని మరొక పేరు కలదు.

వారికి ఒక పుత్రుడు కలిగెను. అతడే దక్షుడు. ఇదివరలో మహాదేవుని అవమానపరచిన దక్ష ప్రజాపతియే యీ దక్షుడు ఒకప్పుడు మహాదేవుని అగౌరవపరచిన కారణముగా తిరిగి మానవుడుగా పుట్టవలసి వచ్చెను.

దక్షుడు పెరిగి పెద్దవాడయ్యెను అతనికి పట్టాభిషేకము చేసి ప్రాచేతన సోదరులు తపస్సు ఆచరించుటకు రాజ్యము వదలి అడవికేగిరి

మార్గమందు నారదుడు వారి కెదురయ్యెను నారదునితో వినయపూర్వకముగా వారు సంభాషణ సలిపి, మోక్ష మార్గమును బోధించుమని అడిగిరి నారదుడు బోధించి వెళ్ళిన తర్వాత ఆ బోధలను వారు స్మరించిరి. నారాయణుని పాదముల చెంత వారికి చోటు లభించునని అభయమిచ్చిన భగవంతుని పలుకులు వారికి జ్ఞప్తికి వచ్చెను

294.592
100-00
VEN
ACC NO. 20265

వారి మనస్సులు భగవంతుని ధ్యానించుటలో లగ్నము కాగా, కొంది కాలములోనే వారు నారాయణ సన్నిధిని చేరుకొనిరి

ఇంతటితో మైత్రేయ విదురుల సంభాషణ ముగిసెను విదురుడు మైత్రేయుని వద్ద సెలవు తన సోదరుని, యుధిష్ఠిరుని చూచుటకు హస్తినాపురము వైపు ప్రయాణించెను ఈ లోకమ భగవంతుని పాదములను చేరుటకు సన్మార్గము కావలెనని ధృతరాష్ట్రుడు గ్రహించవలెనని విదురుడ ఇచ్చట ఒక ప్రధాన విషయమును గమనించవలసి యున్నది. విదురుని తీర్థయాత్రలను గురించి య ప్రశ్నించినపుడు, ప్రభాస తీర్థములోని దారుణ సంఘటనను విదురుడు చెప్పకుండెను. విదురుని పా అతి కోమలము. ఒకరు బాధపడుట చూచి అతడు సహింపలేకుండెను దారుణమైన కృష్ణుని నిర్యా తెలుపుటకు విదురుని కోమల హృదయము అంగీకరింపకుండెను.

56 ప్రియవ్రతుడు

స్వాయంభువ మనువునకు ముగ్గురు పుత్రికలు యిద్దరు పుత్రులు. పుత్రికలు ఆకూతి, దేవహూతి, ప్రసూతి, పుత్రులు ఉత్తానపాదుడు, ప్రియవ్రతుడు. దేవహూతి కర్దముని భార్య, కపిలుని తల్లి, ఆకూతి రుచి యను ఋషికి భార్య, యజ్ఞునకు తల్లి, ప్రసూతి దక్షుని భార్య, సతీదేవికి తల్లి నారాయణునికి ప్రియభక్తుడైన ధ్రువుని తండ్రి ఉత్తానపాదుడు

ప్రియవ్రతుడు జ్యేష్ఠ కుమారుడు. కాని యౌవనమందే నారదుని బోధలు వినియుండుటచేత రాజ్యమును పరిపాలించుటయందు ఆసక్తి లేకుండెను. సోదరుడు ఉత్తానపాదునకు రాజ్యభారము అప్పగించి, తపస్సు చేయుటకు అడవికేగెను

అనేక సంవత్సరములు ఉత్తానపాదుడు పరిపాలించెను. అతని తర్వాత ధ్రువుడు, అతని వంశీయులు పరిపాలించిరి ప్రాచీన బర్హిష్మదుడు, ప్రాచేతన సోదరులు ధ్రువుని వారసులు, ప్రాచేతస సోదరుల కుమారుడైన దక్షుడు రాజ్యము పరిత్యజించి, తపస్సు చేయుటకై అడవికేగెను. రాజ్యమునందు రాజు లేకపోవుట మనువు చూచెను. రాజు లేని రాజ్యము క్షేమము కాదని యెంచి, తనకు యిష్టము లేకున్నప్పటికీ అడవికేగి ప్రియవ్రతుని తిరిగి వచ్చి రాజ్య భారమును చేబట్టవలసినదని మనువు ప్రతిమాలెను కాని మనువు ప్రయత్నములు ఫలించకుండెను. అందుచేత అతడు తన తండ్రియైన బ్రహ్మకు ప్రియవ్రతుని ఒప్పించు బాధ్యతను అప్పగించెను.

అడవిలో ితో ప్రియవ్రతుడు సంభాషించు చుండగా బ్రహ్మ అక్కడకు వచ్చెను బ్రహ్మ రాకతో ఆ గుహ ప్రకాశమానమయ్యెను ప్రియవ్రతుడు వెంటనే లేచి నిలుచుండెను నారదుడు కూడ అట్లే చేసెను. బ్రహ్మ తన మనమని జూచి చిరునవ్వుతో యిట్లనెను ''కుమారా నేను చెప్పు మాటలను అతి జాగ్రత్తగా వినుము. ఏ భగవంతుని ఆదేశములను మనమందరమూ విధేయులమై అనుసరించవలెనో, ఆ భగవంతుడు రాజుగా నీ విధిని నిర్వర్తించ వలసినదని నిర్దేశించినాడు. భగవంతుని ఆదేశములను మనలో చాలామంది విధేయతతో పాటింతురు ఏ కొనంగిన యీ మానవ శరీరమునకు ఒక ప్రయోజనము కలదు నీవు యీ భూమిపై మానవ జీవితము జీవింపవలసి యున్నది. మనలో ప్రతి ఒక్కరు ఒక ప్రయోజనము కొరకు జన్మించినారు. సృష్టికర్త చేతిలో మనమందరమూ నిస్సహాయులము

''భూమిని దున్నే యెద్దులను గమనించుము. వాటి ముక్కు రంధ్రముల ద్వారా త్రాడు నుంచి రైతు ఆ త్రాడు వటువిటు లాగుచుండగా, ఆ ప్రకారము యెద్దు కదలుచుండును ఆ త్రాడును యిటు లాగిన యెద్దు అట్లు సంచరించవలెను తన యిష్టము వచ్చినట్లు పడమటకు పీలులేదు. అదే విధముగా, భగవంతుడు మనకు యేర్పరచిన జీవిత మార్గముపై పడిపించును మనకు యిష్టము వచ్చిన రీతిని సంచరించుటకు గాని, ప్రపంచానుభవనమును పొందుటకుగాని వీలులేదు. సుఖమునుగాని దుఃఖమునుగాని మనము యెంచుకొన లేము అవి ఒకదాని తర్వాత మరొకటి సంభవింపవచ్చును, లేదా కలసి రావచ్చును, లేక విడివిడిగా రావచ్చును. ఎందుకని మనము ప్రశ్నింపరాదు. సమభావముతో వాటిని మనము సహించవలెను మానవుడు, తనకు నిర్దిష్టమైన కర్మలను జరుపుచూ యీ లోకములో జీవించవలెను. వాటినతడు తృణీకరించుటకు అధికారము లేదు.

''అయినప్పటికీ, వస్తు ప్రపంచముతో అనుబంధము లేక సంచరించినచో పునర్జన్మల నుండి విముక్తుడగును అనగా జీవన్ముక్తుడగును అట్టివాడు యీ మానవ లోకములో భగవంతుడు కోరినంత కాలము సంచరించును. స్వప్న ప్రపంచములోని అనుభవములను, స్వప్నము కరిగినంతనే అవి అసత్యమని యే విధముగా తలచునో, అదే రీతిగా సుఖదుఃఖములను పరిగణించును. అటువంటి మానవునకు, పునర్జన్మకు కారణమైన వాసనలు అంటవు. అతడు చేయు కర్మలు ఫలాపేక్షరహితమగుటచేత, వాసనలను విర్మూలించుకోవలసిన అవశ్యకత కూడ లేదు.

''ఇంద్రియ నిగ్రహము లేని మానవుడు, దారితప్పి అడవిలో సంచరించువాని వలె, నిరంతరము ఒక జన్మనుండి మరొక జన్మకు ప్రయాణము చేయుచుండును కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములను ఆరుగురు శత్రువులు మానవుని నిత్యము వెంటాడుచుండగా, అతని పతనమును వేగిరపరచుటకు మనస్సు ఇంద్రియములు కలిసి యీ ఆరుగురు శత్రువుల ఆజ్ఞలను అతి సులభముగా వెంటనే నిర్వర్తించుచుండును ఆ విధముగా మానవుడు జనన మరణములనే సంసార చక్రములో చిక్కుకొని పోవుచున్నాడు

''ఇంద్రియములను జయించి, తాను పరమాత్మ తప్ప యితరమేదియు కాదని భావించిన మానవుడే యీ మానవలోకములో జీవింపదగిన ఉత్తమ మానవుడు వస్తు ప్రపంచముతో అనుబంధము లేకుండుట చేత అతడు ఆదర్శపురుషుడు, యితర మానవులకు మార్గదర్శకుడు సహాయము నర్థించే యితర మానవులకు యిట్టి ధన్య జీవులు సహాయపడగలరు.

''ఇంద్రియములను జయింపగోరు మానవుడు, సామాన్య మానవుని వలె గృహస్థుడై భార్య పిల్లలతో జీవింపవచ్చును; కాని అరిషడ్వర్గము అను ఆరుగురు శత్రువులను జయించవలెను. ఒకసారి వాటిని అణచిపెట్టినచో, అతడు నిర్భయముగా యీ లోకములో సంచరింపవచ్చును. ఉదాహరణకు ముట్టడికి గురియైన నగరమును తలంచుము. శత్రువులు నగరముపై దాడి చేయుచుండగా, రాజు కోట ఆశ్రయించి నగరమును సంరక్షించును క్లిష్ట పరిస్థితిలో రాజునకు కోట సహాయపడుచున్నది. అదే రీతిగా, మానవుడు నారాయణుని పాదముల నాశ్రయించినచో, అతి సులభముగా ఆరుగురు శత్రువులను తరిమికొట్టి, భగవంతుడు తన ఆనందమునకై యేర్పరచిన యీ లోకములో జీవించి ఆనందింపగలడు. తన జీవిత పరిమాణము ముగిసిన తర్వాత నారాయణునితో చేరిపోవును అనగా జీవాత్మ పరమాత్మలు ఏకమగుదురు

''కుమారా! నేను యివన్నియు చెప్పుట యెందులకనగా, నీవు తిరిగి వచ్చి రాజ్యము చేబట్టి చక్కగా పాలించి ప్రఖ్యాతి గాంచవలెనని. నీవు ధన్యజీవివి. భౌతికానందానుభవములో చిక్కుకుపోగల ప్రమాదము నీకు యెప్పుడూ ఉండబోదు. నీ విధిని నీవు నిర్వర్తించిన తర్వాత తిరిగి యిక్కడకు వచ్చి, శాంతికై అన్వేషణ కొనసాగించవచ్చును. నీవు యిదివరకే శాంతి సాధించినావు అందుకొరకే నిన్ను యీ రాజ్య పాలనా కార్యమును చేబట్టమని కోరుచున్నాను. నా కొరకు నీవు యీ కార్యము చేపట్టవలెను. నిస్స్వార్థముగా యీ రాజ్యము పరిపాలించి, తరతరములుగా జరుగుచున్న యీ సంప్రదాయమును కొనసాగింపుము రాజ్యమునకు తిరిగి రమ్ము''

చేతులు జోడించి బ్రహ్మ చెప్పిన దంతయూ విని యిట్లనెను ''ప్రభూ! మీరు చెప్పినట్లే చేసెదను'' బ్రహ్మ ముఖమునందు సంతోషముతో కూడిన నవ్వు ప్రస్ఫుటమయ్యెను తర్వాత గుహనుండి బ్రహ్మ వెళ్ళిపోయెను. మనువు వచ్చి ప్రియవ్రతుని రాజ్యమునకు గొనిపోయి సింహాసనముపై కూర్చుండబెట్టెను

59 ఋషభుని బోధలు

ఈ లోకములో వైరాగ్యము నవలంబించి యెట్లు జీవించవలెనో ప్రచారము గావించుటకు ఋషభుడు తన పుత్రులను పిలిచి వారికి జీవించు పద్ధతులను బోధించెను. వారితో ఋషభు డిట్లనెను ''కుమారులారా! ఈ మానవశరీరము మనకు ఒక ఉత్తమ ప్రయోజనము కొరకు లభించినది. పశువువలె ప్రపంచానుభవములు పొందుటకు కాదు పరిశుద్ధమైన మనస్సు అత్యవసరము. ఈ జీవితమునకు రెండు ముఖద్వారములు కలవు. ఒకటి : ఉత్తములైన వారికి సేవ జేసి మోక్షము పొందుట. రెండవది : ఇంద్రియముల ద్వారా వస్తు ప్రపంచముతో అనుబంధము పెంచుకొని వాటి నమభవించుట నమబుద్ధిని పెంపొందించుటకు మీరు ప్రయత్నించవలెను లాభనష్టములను ఒకేరీతిగా స్వీకరింపగిల మనస్తత్వమును మీరు అభివృద్ధిగావించు కొనవలెను ఆగ్రహము వదలి మనమును నిగ్రహించవలెను భగవద్భక్తియే జీవితముయొక్క ప్రధాన ధ్యేయముగా నుండవలెను. భార్య, పిల్లలు, సంపద, రాజ్యముతో అనుబంధము పెంచుకొనరాదు. ఈ శరీరమును వివి మాత్రమే మానవుడు కోరుచుండవలెను వెనుకటి జన్మలో చేసిన కొన్ని కర్మల ఫలితముగా, తిరిగి మీరు జన్మించి యీ జీవితమును పొగించవలసి వచ్చెను ఈ లోకములో జన్మించిన మీరు అనేక ప్రలోభములకు గురియగుదురు అందుచేత మీరు తిరిగి జనన, మరణములను సంసార చక్రములో పడకుండ నుండుటకు తగిన కార్యములను చే నుండును ఈ శరీరమున్నంతవరకు, మనస్సు నిత్యసత్యమైన భగవంతుని యందు లగ్నము కానంతవరకు, మానవుడు లౌకిక కర్మలు చేయుటయందు నిమగ్నమై యుండును. అవిద్యచేత, అనగా తన నిజస్వభావమైన ఆత్మను తెలియకుండుటచేత, మానవుడు కర్మబద్ధుడగుచున్నాడు భగవంతుని తలంచనంత కాలము, అతనికి జీవితములో స్వేచ్ఛ లభించదు మానవుడు ఇల్లు, ఇల్లాలు, పిల్లలు, ఇంకను అనేక విధములైన వస్తువులతో అనుబంధమును పెంపొందించుకొనును ఈ వస్తుప్రపంచము అంతయూ, అసత్యమని, ఉత్తమ సత్యము వేరే యున్నదని గుర్తించలేక మానవుడు అనేక అవస్థలకు లోనవుచున్నాడు. తన తెలివితక్కువతనముచేత యీ లౌకికానుబంధముల వలన కలిగే పరిణామము లకు మానవుడు బాధపడుచున్నాడు.

'నేను', 'వారి' అనునవి మానవునికి రెండు ప్రబల శత్రువులు వీటి చేత మానవుని దృష్టి కలుషితమై, హృదయము కరడుగట్టుచున్నది. మానవునికి స్త్రీపై ప్రేమ కలుగుట చేత, కొత్త అనుబంధములు పెంచుకొనుట జరుగుతున్నది. ఇల్లు, భూమి, పిల్లలు, బంధువులు, సంపద, ఈ విధముగ అంతులేకుండ అనేకమైన వానితో అనుబంధము విస్తరించుచుండును. ఈ భూమితో మానవునికి గల బంధము విస్తరించి, మూతన బంధములు యేర్పడి మరింత బలపడుచున్నవి. అటువంటి మానవునికి మోక్షము కలుగు అవకాశములు చాల తక్కువ. ఏ వస్తువులతో అనుబంధము పెంచుకొనెనో వానిని గురించిన సత్యము, అనగా అవి అశాశ్వతమువి తెలుసుకున్న మరుక్షణమున, జ్ఞానము చేత హృదయములోని ముడులు విడిన మరుక్షణమున తన భార్యపై నున్న అనురాగము సడలును. అహంకార మమకారములు వాటంతట అవి సమసిపోవును. కుమారులారా! మీ మనస్సులో భగవంతుని మాత్రమే తలపండి అనుబంధము వదలిపెట్టండి. శీతోష్ణములు, ఆకలిదప్పులు, విచారము, భ్రాంతి మున్నగువాని ప్రభావము మీకు ఉండదు. బ్రహ్మజ్ఞానమును తెలుసుకొనుటయందే మీరు క్రమించవలెను. భగవంతునికి మీరు శరణాగతులు కావలెను. మీరు చేయు కర్మలను భగవంతునికి నివేదించండి. భగవత్కథలను వినుచు, భక్తులతో సాంగత్యము పెంచుకొనండి.

మానవులందరూ భవగంతుని ప్రతిబింబములే, అందుచేత యెవరినీ ద్వేషించరాదు ఇతరుల కష్టములలో పాలుపంచుకొనవలెను క్రోధమును నిగ్రహించుకొనవలెను వీలయినప్పు: డిభగవచ్ఛిం తన చేయుడు, ఒంటరితనము భగవచ్ఛింతనకు అనుకూలమైనది. మీ విధులను చక్కగా నిర్వర్తించండి. వేనినీ అశ్రద్ధ చేయకుడు ఎక్కువగా ఆలోచన చేయుచూ, తక్కువగా మాట్లాడవలెను.

''శిష్యునకు మార్గము చూపుటకు గురువు అత్యవసరము కుమారులకు తండ్రికి మించిన గురువు లేడు పుత్రులను సన్మార్గములో వర్తించునట్లు చేయు బాధ్యత తండ్రిది ప్రజలు సన్మార్గులై చరించునట్లు చేయు బాధ్యత రాజుది మీకు గురువుగా, మీరు నడచుకొనవలసిన తీరును చెప్పుచున్నాము.

''తన శిష్యులు లౌకిక కర్మలందు నిమగ్నమగునపుడు, వారికి స్వేచ్ఛా మార్గము గురువు చూపించవలసి యున్నది జీవితమను క్లిష్టప్రయాణము చాలవరకు సాగించుటచేత, అనుభవపూర్వకముగా జీనితములోని లోతుపాతులను గురువు తెలుసుకొనియుండును గురువునకు తన శిష్యులపై దయ లేక జీనితపు లోతుపాతులమ గురించి హెచ్చరిక చేయకున్నచో, గురువునకు కలిగిన జ్ఞానమువల్ల ప్రయోజనమేమి? ఒక మనిషి మునిగిపోవుచున్నపుడు, యే మానవుడును చూచుచు ఊరుకొనలేడు. గురువు సహాయకుడు, తండ్రి, తల్లి శ్రేయోభిలాషి నేను చెప్పిన విషయములను బాగుగా యోచించండి. ఈ భరతుని తండ్రిగా యెంచి అతని ఆదేశములను మన్నించండి అతడు చాలా గొప్పవాడు నేను సూచించిన ప్రకారము యీలోకములో జీవించండి మోహమను రోగమునకు భక్తి దివ్యౌషధము భక్తి సహాయముతో జనన మరణములను సంసార చక్రమునుండి మీరు రక్ష పడయవలెను''

ఋషభుడు, తనవలెనున్న పుత్రులకు, పై విధముగా బోధనలొసెను. లోకములోని ప్రజలకు నరియైన మార్గము చూపుటకుగాను ఋషభుడు తన పుత్రులకు బోధ చేసెను.

తరువాత భరతుని రాజ్యాభిషిక్తుని గావించెను రాజ్యమును, భార్యను, పిల్లలను, తన సర్వస్వమును పరిత్యజించి, యెన్నడూ మాయకు వశముగాని ఋషభుడు దేశము వదలి వెళ్ళిపోయెను. అతనికి జీవితము నుండి విముక్తి కలుగువరకు దేశమంతటను సంచరించెను.

మానవుడు కోరికలను విడిచిపెట్టినప్పటికీ, లోకము చేత ప్రభావితము కాకున్నప్పటికీ యీ లోకము విడిచి వెళ్ళుటకు సన్నద్ధుడైనప్పటికీ నిర్ణీత సమయము ఆసన్నమయేవరకు జీవించుచుండవలెను ఇది జీవిత ధర్మము కుమ్మరివాడు మట్టి నుండి కుండను మలచునపుడు చక్రము త్రిప్పును కుండను తీసివేసిన తర్వాత కూడా చక్రము తిరుగుచునే యుండును అదేరీతిగా ఒక్కొక్కపుడు పూర్వ జన్మ సంస్కారమునుబట్టి, దేహి దేహమును విడుచుటకు సిద్ధముగా నున్ననూ, ప్రాణము శరీరమును వీడదు. ఋషభునికి అట్లే జరిగినది.

చాలా కాలము సంచరించిన తర్వాత ఋషభుడు అవధూత అయ్యెను. తదుపరి కూటక పర్వత సానువులను చేరెను. అక్కడ ఉండగా, అంతవరకూ ఋషభుడు సంచరించిన అరణ్యము అగ్నిచేత దగ్ధమైనది ఎన్నడూ కర్మలలో చిక్కువడని ఋషభుడు జీవిత బంధమునుండి విముక్తి పొందెను.

60 భరతుడు

ఋషభుని కుమారుడైన భరతుడు చక్కగా రాజ్యమును పాలించెను. అతడు ధర్మపరాయణుడు అతని పరిపాలన ఉత్తమముగా నుండెను. భరతుని అత్యుత్తమ పాలనచేత ప్రఖ్యాతిగాంచిన యీ భూమి భరతవర్షమను పేరు గాంచినది. భరతుడు, తన పూర్వుల సంప్రదాయములను పాటించి, రాజులకు నిర్దిష్టమైన పద్ధతుల ననుసరించెను. అతని పరిపాలనలో యీ భూమిపై ప్రజలు సుఖముగా జీవించిరి. భరతుడు నారాయణుని పరమభక్తుడు అతని హృదయములో నారాయణుని మూర్తి ప్రతిష్ఠితమై యుండెను చాలాకాలము సుఖ సంపదలతో రాజ్యమును పాలించితినని తలచి, రాజ్యమును విభజించి కుమారులకు పంచిపెట్టెను జ్యేష్ఠ కుమారునికి పట్టము గట్టి, భరతుడు సర్వస్వమూ పరిత్యజించి, హరిద్వారములోని పులహ మహర్షి ఆశ్రమమునకు వెళ్ళెను ఆ ఆశ్రమము అతి రమణీయమైన ప్రదేశమున గలదు. చక్రానది ఆశ్రమము చుట్టూ ప్రవహించుచున్నది. ఆ నది, యిప్పటికీ సాలగ్రామములతో నిండియున్నది. వానియందు నారాయణుడు వ్యాపించి యుండుటచేత, వానిని పూజింతురు

ఆ ఆశ్రమమునందు భరతుడు యేకాకిగా నుండి, ప్రతిదినము ఫలపుష్పములతో హృదయము నుండి భక్తి పొంగిపొరలుచుండగా నారాయణుని పూజించుచుండెను. అతడు ప్రాపంచిక సుఖదుఃఖములకు అతీతుడ య్యేను అన్ని అనుబంధములను పరిత్యజించుటచేత అతని హృదయము శాంతితో నిండియుండెను. భగవంతునిపై అత్యంత భక్తివలన కలిగే బ్రహ్మానందస్థితిని అతడు చేరెను నారాయణుని మదిలో తలంచున పుడు, అతని హృదయము ద్రవించి, ఆనంద బాష్పములు కన్నుల నుండి స్రవించుచుండెను. అతని హృదయము ఒక లోతైన సరస్సువలె నున్నది అందు అతని అహంకారము పూర్తిగా మునిగియుండెను. ప్రతిదినము అతడు లేడి చర్మము ధరించి, జడలు కట్టి ధూళితో నిండిన తనువెంట్రుకలతో సంచరించుచూ, ఉదయ సూర్యుని యందుండు నారాయణుని యీ క్రింది విధముగా ఆవాహన చేయుచుండెను ''ఈ లోకమును సృష్టించిన అద్భుతశక్తి, యీ వరించి సృష్టించినట్టి శక్తి, బుద్ధిని ప్రకాశింపజేసి చైతన్యవంతము గావించునట్టి శక్తి సూర్యునికి అమిత తేజస్సును కల్గించుశక్తికి శరణాగతుడను''

నారాయణుని చింతనతో భరతునకు ఆనందముగా రోజులు గడచుచుండెను ఒకసారి మహానదీ తీరమున కూర్చుని ప్రాతర్వందనము చేయు సమయమున, అతడొక దయనీయ దృశ్యమును గాంచెను. నదిలో నీరు త్రాగుటకు ఒక లేడి ఆ తీరమునకు వచ్చెను ఇంతలో అకస్మాత్తుగా సింహగర్జన వినిపించెను దగ్గర నుండి ఆ గర్జన వస్తున్నట్లు తోచెను ఆ గర్జనకు భయపడి, అతి చేరువలోనే సింహము ఉన్నదని తలచి, పాపము ఆ లేడికి యెటుపైపు పరిగెత్తి పోవలెనో తెలియకుండెను. దప్పికతో నున్న ఆ లేడి యింకను నీరుత్రాగుట మొదలిడలేదు విపరీతమైన భయముతో, నిస్సహాయస్థితిలో నున్న ఆ లేడి నదిని ఒక్క ఉదుటులో దాటుటకు ప్రయత్నించెను ఆ లేడికి అకస్మాత్తుగా కలిగిన భయమువలన, ఆమె గర్భములోని శిశువు నదిలో జారిపడెను నది అవతలిపైపుకు చేరిన తల్లిలేడి మిక్కిలి అలసిపోయి నెమ్మదిగాప్రాకుచు ఒక గుహను చేరి, కొద్ది క్షణముల తర్వాత మరణించెను.

ఈ సంఘటనను గమనించుచున్న భరతుని హృదయము, నదిలో జారిపడిన లేడిపిల్ల నీటి ఉపరితలమందు తన్నుకొని బాధపడుచుండుట జాలి జాలితో నిండిపోయెను ఆ లేడిపిల్లను తన చేతులో తీసుకుని

ఆ శ్రమమునకు వెళ్ళెను. ఆ లేడిపిల్లకు పాలుపోసి, చేతులతో విమిరి తల్లివలె సముదాయించెను

రోజులు గడచి, ఆ లేడి పెద్దదయ్యెను. భరతుడు ఆ లేడివి ప్రాణముగా చూచుకొనుచుండెను. ఆ లేడితో అతని అనుబంధము యినుమడించెను రాజ్యము, భార్య, పిల్లలు, సర్వస్వము వదలిపెట్టిన భరతునకు యీ లేడి అత్యంత ప్రీతిపాత్రమయ్యెను. ఆ లేడిని వదలి ఉండలేని స్థితి కలిగెను. తన దృష్టి నుండి ఒక క్షణమైనను ఆ లేడి మరుగుపడుట సహించలేకుండెను. ఆ లేడి వచ్చిక మేయుటకు వెళ్ళినపుడు భరతుడు ఆందోళన చెంది, తనలో తానిట్లనుకొనును. ''పాపము యీ లేడికి, స్నేహితులు, బంధువులు, తల్లి, తండ్రి లేరు. నేను తప్ప యింకెవ్వరును లేరు నేను మాత్రమే ఆ లేడికి ఆశ్రయము అది నన్ను పూర్తిగా నమ్ముకున్నది. నాయందు దానికి గుడ్డి నమ్మకముండుట చేత దాని నమ్మకమును త్రెంచలేను దానిని రక్షింపవలసిన బాధ్యత నాపై నున్నది.''

భరతుడు తన సమయమునంతనూ ఆ లేడికై వినియోగించు చుండెను ఆ లేడితో అరణ్యము నందు సంచరించుచూ, అది అలసిపోయినపుడు, దానిని తన భుజములపై పెట్టుకుని తిరుగుచుండును సాయంకాలము కాగానే, లేడి ఆశ్రమమునకు రాకున్నచో భరతునకు ఆందోళన కలుగుచుండెను తనలో తానిట్లనుకొను చుండెను. ''నా ప్రియమైన లేడిని నేను తిరిగి చూడగలనా? ఏ తోడేలు, లేక యే అడవి మృగమో తిని వేసెనేమో! సూర్యుడస్తమించనున్నాడు ఇంకనూ నా లేడి తిరిగి రాదయ్యెను బహుశః సింహము తినివేసి యుండవచ్చును, లేక పులి తరుముతూ ఉండవచ్చును''. విచారమనస్కుడై అటు నిటు తిరుగుచూ తిరిగి తనలో యిట్లు తలంచును ''ఈ అరణ్యములో లేడిని యేకాకిగా తిరగనిచ్చుట చాలా ప్రమాదకరము. నేను వెళ్ళి వెదకెదను'' ఆ విధముగా తలచి, అరణ్యమంతటా వెదకి, మతి చెడిన వానివలె, ఆ లేడిని ప్రేమతో అనేక పేర్లతో పిలిచి, అది కనుపించిన తర్వాత తన చేతులతో దానిని పట్టుకుని ఆశ్రమమునకు తెచ్చును.

లేడిపై పెరిగిన అనురాగము చేత భరతుడు తన నిత్య విధులను మరచెను భగవంతుని పూజించుట, సమాధిలో నుండి భగవంతుని ధ్యానించుట పూర్తిగా విలిపి వైచెను పూజించుటకు ప్రయత్నించినపుడు, లేడివచ్చి తన కొమ్ములతో మృదువుగా భరతుని తట్టును అప్పుడు భరతుడు ఆ లేడిని తాను నమకూర్చిన కుశపూసములను నోటి కందించును ధ్యానమునకు కూర్చొనినపుడు మదిలో నారాయణుని రూపము రాకుండెను ఆ లేడి చేయు చిలిపి చేష్టలు మనస్సునందు మెదలి, చిరునవ్వు నవ్వుచుండెను. సూక్ష్మముగా చెప్పవలెనన్న, అతడన్నింటినీ మరచెను. లేడి అతనికి సర్వస్వమయ్యెను దానిని తల్లివలె నిమురుచూ, గంటలకొలది మాట్లడుచూ కాలము గడపుచుండెను లోకమును పరిత్యజించిన భరతుడు యిట్టి పరిస్థితిలో నుండుట మిగుల దుస్థితి

రోజులు గడవగా, యెవరినీ లక్ష్యపెట్టని మృత్యువు, జంఝూనిల వేగముతో, ఎలుక యుండే తొర్రలోపము ప్రవేశించినట్లు, భరతుని సమీపించెను మరణించనున్న భరతుడు తన దృష్టిని లేడిపై నిలిపెను. అతడు కడసారిగా పెంపుడు లేడిని గురించి ఆలోచించుచు కన్నుమూసెను

61 లేడిగా జన్మించిన భరతుడు

భరతుడు తిరిగి జన్మించెను. చనిపోవునపుడు భరతుని ఆలోచనలు లేడిపైనున్నవి తుది శ్వాస విడచునపుడు నిశ్శబ్దముగా లేడిని పిలుచుచుండుటచేత, భరతుడు లేడిగా జన్మించెను. కాని ఒక విధముగా అదృష్టవంతుడు పూర్వజన్మ స్మృతి కలిగియుండుట లేడిగా జన్మించిన భరతుని ప్రత్యేకత తన్ను గురించి తాను జాలిపడి యిట్లనుకొనెను ''నా ప్రస్తుత పరిస్థితి యెంత దయనీయమైనది అన్ని అనుబంధములను వదలివేసితిని అరణ్యమునే యిల్లు అనుకుని, నారాయణుని ఆలోచనతో మనస్సు నింపి, భగవంతుని కథలనే శ్రద్ధతో వెచ్చుకునేవాడను నా హృదయములో నారాయణునికి తప్ప యింకొకరికి స్థానము లేకుండెను నారాయణుని పాద పద్మములయందే నా మనస్సు నిలిచియుండెను అటువంటి ప్రశాంత సరస్సులో అలజడి చెలరేగెను లేడి యందు అనురాగము పెంపొందెను ఆ అనురాగము బలవత్తరమై, నేను సర్వమూ, నారాయణుని కూడ, మరచునట్లు చేసినది. నేను అంతవరకు అనుసరించుచున్న మార్గమును విడిచి చాలా దూరమేగితిని ఆ కారణముచేత బ్రహ్మ స్థితిని పొందుటకు బదులు లేడిగా జన్మించితిని ప్రాపంచిక వస్తువులతో అనురాగ అనుబంధములు అంతటి బలమైన శక్తి గలవి ఈ జన్మమునందు భగవద్భక్తులతో సాంగత్య మేర్పరచుకుని, కర్మ ఫలమును పూర్తిగా నివృత్తి చేసుకొనుటకు ప్రయత్నించెదను తిరిగి నా మనస్సు ఉన్నతమైన వాటియందు లగ్నము కాగలదు భగవంతుని తలంచుచూ, అతని కీర్తనలను వినుచూ, అతని వైభవమును వర్ణించు మాటలను, కథలను వినుచో, యీ జన్మ బంధము నుండి విముక్తుడను కాగలను''

లేడి రూపములో భరతుడు, ఋషులు సమావేశమైయున్న సాల గ్రామమను స్థలమునైపు ప్రయాణించెను ఆశ్రమమునందున్న గడ్డిని మేయుచూ, నదిలోని నీరు త్రాగుచూ జీవించుచుండెను ఈ జీవితము యెప్పుడు ముగియునా అని బాధపడుచూ, విముక్తిని కల్గించు మరణమునకు వేచియుండెను చివరకు మరణించి, జంతువైన లేడి రూపము నుండి స్వేచ్ఛను పొందెను.

62 జడ భరతుడు

అంగిరస వంశములో ఒక బ్రాహ్మణుడుండెను అతడు చాలా మంచివాడు బ్రాహ్మణులకు విధివిహితమైన ధర్మ [illegible]ాడు అతనికి మొదటి భార్యయందు తొమ్మిందుగురు పుత్రులు, రెండవ భార్యయందు ఒక పుత్రుడు ఒక పుత్రిక కలిగిరి రెండవ భార్యకు కలిగిన పుత్రుడు మరల భరతుడు, అతడు తిరిగి జన్మించవలసి వచ్చెను

భరతుడు [illegible] ఋషభునకు కుమారుడుగా జన్మించెను. అందుచే నారాయణుడే స్వయముగా తన పుత్రునకు మముక్షువు అనుసరించదగు ధర్మములను బోధించెను మోక్షమును కోరువాడు ముముక్షువు. భరతునకు ఆత్మ విద్య యందు ప్రవేశము కలిగెను సమాధిగా దానినతడు సాధించెను కాని ప్రారబ్ధ కర్మముచేత లేడిగా జన్మించి, తరువాత తిరిగి మరొక జన్మనెత్తవలసి వచ్చెను విధిని దాటి మోక్ష మార్గము నవసరించుట లేలిక కాదు యోగులు ఉత్తములై యింట జన్మించెదరని చెప్పుదురు, భరతుడు

ఆ ఉత్తమ బ్రాహ్మణునికి కుమారుడుగా జన్మించెను

పూర్వ జన్మలో భగవంతుని అనుగ్రహమునకు దూరమగుటచేత తనయందు తనకే ఏహ్య భావము కలిగి, యెటువంటి మాతన అనుబంధమును యేర్పరుచుకొనుటకు యిష్టపడకుండెను. కుటుంబములో యెవరి తోనూ కలియక అందరకూ దూరముగా నుండెను ఇతడు తండ్రికి ఒక సమస్య అయ్యెను పాపము తండ్రి గాయత్రీ మంత్రము నుపదేశించుటకు ప్రయత్నించెను తండ్రి అనేక మానములు ప్రయత్నించినప్పటికీ, ఆ పుత్రునిలో యెట్టి ప్రతిస్పందన కన్పించకుండెను. భరతుడు ఉద్దేశ్య పూర్వకముగా గాయత్రి మంత్రమును తప్పుగా ఉచ్చరించి అపస్వరముతో చదువుచుండెను. ఏదియు వేర్పుటకును తన విముఖతను చూపుచుం డెను భరతుని ప్రవర్తన క్రమముగా అతడొక మూగ-చెవిటి వాడను భావమును అందరిలో కలిగించెను అతనిని మూర్ఖుడని పిలుచుచుండిరి ఇతరులు తననెట్లు పిలిచినను భరతుడు చలించెడివాడు కాడు

భరతునకు పూర్వజన్మల స్మృతి కలదు ఈ భూమిపై విముక్తిని పొందుట యందే ఎతని ధ్యాస. అందుచేత దున్నపోతు మీద వాన కురిసినట్లు, యితరులు తన గురించి వెలిబుచ్చే అభిప్రాయములు అతనినిగాని, అతని ప్రవర్తనము గాని మార్చలేకుండెను భరతుని తండ్రి లౌకిక కర్మలందు, లౌకిక బంధముందు నిమగ్నమై యుండి, తన కుమారుడైన భరతుని ఉత్తము బ్రాహ్మణుడుగా తీర్చిదిద్దలేక వాడు కొంత కాలము తర్వాత అతడు మరణించెను. అతని రెండవ భార్య తన పుత్రుడైన భరతుని, కుమార్తెను,నవతి సోదరులకు వారి తల్లికి అప్పజెప్పెను ఆమె భర్త చితియందు ప్రవేశించి భర్త ననుసరించెను

తండ్రి మరణించిన తర్వాత భరతుని సోదరులు, భరతుని యెడల తమకెట్టి బాధ్యతయు లేదని భావించి అతనికేమియు చేయకుండిరి వారు నవతి సోదరుడైన భరతుని హింసించుచుండెడివారు భరతుడు యే విధముగను తన అసంతృప్తిని వెలిబుచ్చెడివాడు కాడు ోసించెడివాడు అతనినొక మామూలు కూలివాడుగా పరిగణించి, అతని బ్రాహ్మణ జన్మను కించపరచెడివారు కాని భరతుడు దానిని లక్ష్యపెట్టకుండెను. సూర్యాస్తమయము వరకు శ్రమించి, వారు యిచ్చిన ఆహారమునకు సంతృప్తి చెందెడివాడు ఒకొక్కపుడు వారిచ్చెడి ఆహారము సాతబడిన పిండియో, కాక పాట్టుతో కూడిన గింజలో, అవన్నియు భరతునికి ఒకే విధముగా నుండెను అతడు భగవంతుని గురించియే చింతించుచూ, తన సోదరులిచ్చిన నీచ కార్యములను చేయుచూ కాలమును గడపుచుండెను

ఒక దొంగల నాయకుడుండెను అతనికి సంతానము లేకుండెను కాళీమాతకు నరబలి యిచ్చినచో పుత్రుడు కలుగునని కొందరతనికి చెప్పిరి అందుచేత అతడు తన సేవకులను నలు దిక్కులకు పంపి నరబలికి తగిన మానవుని తీసుకొని రమ్మని పంపెను ఆ సేవకులు పగిలంతయు వెదికిరి కాని ఫలితము లేకపోయెను రాత్రి కాలాంచెను. వారా చుట్టు ప్రక్కల సంచరించుచుండిరి వారు ఆకస్మాత్తుగా కొంత దూరములో ఒక యెత్తు దిబ్బపై నిలుచునియున్న మానవుని చూచిరి ఎత్తు దిబ్బపై భరతుడు నిలుచుని, లేళ్లు, యితర అడవి జంతువులు రాత్రియందు పాలమును ధ్వంసము చేయకుండ రక్షించుచుండెను దొంగల నాయకుని సేవకులు దగ్గరకు వచ్చి భరతుని జూచిరి. భరతునికి శారీరక సౌఖ్యములపై దృష్టి లేకుండెను పర్వము-యెండ, చలి-వేడి అతనికి సమానమే అతడు తన శరీరమును కూడ సరిగా కప్పుకొనక యుండెను అతడు కటిక నేలపైన పరుండుట చేత అతని శరీరము ధూళి ధూసరితమై యుండెను అతని తల జడలు కట్టి యుండెను మట్టిమూసిన ఆణిముత్యమువలె అతడు ఉండెను అతని పవిత్రమైన జందెము సర్పగా మాసిపోయెను.

పలు సంవత్సరములుగా బయట కఠోర జీవితమున కలవాటుపడిన భరతుని శరీరము బలిష్ఠమై శక్తివంతమై యుండెను. భరతుని జూచి దొంగల నాయకుని సేవకులు, అతడు బలి యిచ్చుటకు సరిపోయిన వాడని భావించిరి. ధూళితో నిండియున్నప్పటికీ, అతని శరీరమునందు యెట్టి మచ్చగాని, దెబ్బగాని, గీతగాని లేక యుండెను. ఆ సేవకులు జాప్యము చేయక వెంటనే నిర్ణయించుకొనిరి. భరతుని వారు త్రాళ్ళతో బంధించి వారితో తీసుకొనిపోయిరి. బంధించునపుడు భరతుడు యెట్టి అభ్యంతరము తెలుపకుండుట వారి నాశ్చర్యపర చెను. భరతుని వారు మందిరమునకు తీసుకువెళ్ళిరి. అతనికి పవిత్ర జలముతో స్నానము చేయించి, బలి కాబోవు వారు ధరించు వస్త్రములను అతనిచేత ధరింపజేసిరి.

అతని శరీరమంతటా గంధము పూసి, నుదుటిపై యెర్ర సిందూరపు బొట్టు పెట్టిరి. అతనికి భోజనము పెట్టి, తర్వాత కాళీమాత విగ్రహము ముందర అతని నుంచిరి. విపరీతముగా శబ్దము చేయు డప్పుల వాద్యము ప్రారంభించిరి.

భరతుడు విశ్శబ్దముగా కూర్చుని తనకేమియూ పట్టనట్లుండెను. పూజారి మంత్రములు నుచ్చరించి, భరతుని వధించుటకు ఖడ్గము నెత్తెను.

బలియగుటకు సిద్ధముగా నున్న ఆ బ్రాహ్మణుని ముఖము నుండి వెలువడు తేజస్సును జూచి కాళీమాత భరించలేకపోయెను. భరతునిలోని బ్రాహ్మణ వర్చస్సు ప్రకాశించగా, దేవి చూచి భరించలేక వెలుపలికి వచ్చెను. ఒక గొప్ప క్రూర కార్యము జరుగబోవుచున్నదని దేవి గమనించెను. పాపమొక అమాయక బ్రాహ్మణుడు యెటువంటి నిరసన మాపక, పరమ దుర్మార్గులైన ఆ దొంగల ముఠాచేత బలియగుటకు సిద్ధముగా నుండెను. మరియు ఆ నీచ కార్యము దేవి కొరకు జరుగుచున్నది. స్వర్గము నుండి ఆమె సేవకులు దిగి, ఆమె గమనించుచుండగా, ఆ దొంగల ముఠాలో ప్రతి ఒక్కరిని సంహరించి వారి రక్తమును కడుపునిండుగా త్రాగిరి.

భరతుని ఆశీర్వదించి దేవి అదృశ్యమయ్యెను. అతడు కూడా అచ్చట నుండి వెళ్ళిపోయెను.

63 పల్లకి మోసిన భరతుడు

ఒకానొకప్పుడు రాహుగణుడను రాజు ఇక్షుమతీ నదీ తీరమున ప్రయాణించుచుండెను. అతడు సింధు సౌవీర దేశములకు ప్రభువు. అతడు పల్లకిలో వెళ్ళుచుండెను. పల్లకి మోయుచున్న బోయలు చురుకు చునిసి. తమతోబాటు పల్లకి మోసినచో వారి బరువు కొంత తగ్గునని భావించిరి. వారు చుట్టును కలియజూడగా, వారి కనులు అచ్చట నిలుచుని యున్న భరతునిపై బడెను. భరతుడు వృద్ధకాయుడు. అతడు బలముగా మోటుగా నుండుట జూచి, బోయవాండ్రు అతడు పల్లకి మోయుటకు తగినవాడని భావించిరి. వారు వెంటనే భరతుని పిలిచి తమకు సహాయము చేయమని ఆదేశించిరి. మూర్ఖవిపరె కనబడుచున్న భరతుడు ఒక్క మాటయైనను పలుకక ఊరకుండెను. క్షత్రియుడున్న పల్లకిని బ్రాహ్మణుడు మోయుట నీచ కార్యమైనప్పటికీ, భరతుడు అభ్యంతరము తెలుపకుండెను. మిగిలిన బోయీలతోబాటు భరతుడు కూడ పల్లకి నెత్తెను. మార్గములో అడుగు వేయుటకు ముందు క్రిములు, కీటకములు మొదలైనవి లేకుండునట్లుగా పరీక్షించి చూచి,

అవి లేవని దృఢపడిన తర్వాత అడుగు వేసెడివాడు. ఈ కారణముగా మిగిలిన బోయీల గమన వేగము తప్పి, పల్లకీ సమత్వము తప్పి ఒక ప్రక్కకు వాలుచుండెను. ఇది చూచి రాజు మిక్కిలి కోపోద్దీపుడై యిట్లనెను. ''పల్లకీ ఒక ప్రక్కకు వాలుటకు కారణమేమి? మీ పని మీరు నవ్యముగా నిర్వర్తించలేకున్నారా?'' రాజు సేవకులైన బోయీలు యిట్లు సమాధానమిచ్చిరి ''ప్రభూ! ఇది మా తప్పుకాదు, మాతో చేరిన యీ కొత్త బోయవాడు మాతో సరిగా అడుగులు వేయకుండుట చేత, యీ అసౌకర్యము తమకు కలుగుచున్నది'' రాజు ఆ క్రొత్త బోయీని మీద నుంచి క్రిందివరకు జూచెను

వ్యంగ్య పూరిత స్వరముతో రాజు యిట్లనెను. ''నీవు పేరవానివలె దయనీయముగా గోచరించుచున్నావు ఇంత దూరము యీ బరువంతయూ నీవే మోయుచున్నట్లున్నావు పాపం అలసిపోయి, సన్నగా శుష్కించి పోయినావు నీ కండరములు ముడుతలు పడి, యితర బోయీలకు వలె దృఢముగా లేవు నీవు యీ పనికి చాలా ముసలివాడవు'' భరతుడు మౌనముగా నుండెను రాజునకు తిరిగి జవాబు యివ్వక భరతుడు మౌనముగా పల్లకిని తన భుజమునకెత్తుకొనెను తిరిగి వారు కదలి వెళ్ళుచుండిరి కొన్ని అడుగులు వేసి కొంత దూరము వెళ్ళిన తర్వాత తిరిగి యిదివరకు వలె జరిగెను ఈసారి రాజునకు పట్టరాని ఆగ్రహము వచ్చి యిట్లనెను ''ఓరీ మూర్ఖుడా! నీవు చేయుచున్న పనిని గురించి యోచించుచున్నావా? నీవు నడ పీనుగ వలె ప్రవర్తించుచున్నావు నా ఆదేశములను లక్ష్యపెట్టక, నీవు అవిధేయముగా వర్తించుచున్నావు నీకు బుద్ధి కలుగుటకు, ఇక యెన్నడూ మరువలేనట్టి గుణపారమును నీకు చెప్పెదను నీ అహంభావమునకు తగిన విధముగా శిక్షించెదను''

రాజునకు తను రాజుననే గర్వము ప్రబలముగా నుండెను యిజమానిగా తన సేవకులను తానేమైనను చేయవచ్చునని తలచెను రజస్తమో గుణముల ప్రభావము తీవ్రముగా నుండుటచేత, అతనిలో గర్వము, అహంభావము మితిమీరెను తాను అధికుడనని, యితరులు తనకంటె చాలా అల్పులని తలంచుచుండెను సారువులు, దైవ ప్రేమగం వారి సాంగత్య మతని కెన్నడును కలుగిలేదు కలిగియున్నచో వారు రాజునకు కొంత జ్ఞానబోధ చేసి యుండెడివారు కనీసము భూమి మీద ప్రాకు పురుగులకు కూడ యెట్టి అపకారము తలపెట్టని బ్రాహ్మణుడైన భరతునితో మూర్ఖుడైన రాజు అహంకారముతో అతి క్రూరముగా మాట్లాడెను

భరతుడు చాలాసేపు మౌనముగా రాజును చూచెను అతని పెదవుల చివర కొద్దిపాటి చిరునవ్వు మెరసెను ఎట్టి ద్వేషము చూపక నెమ్మదైన స్వరముతో భరతుడిట్లనెను'' నీ పల్లకిని నేను సరిగా మోయుటలేదను కారణముచేత నీవు ఆగ్రహోన్మత్తుడవయినావు నేను చాలాసేపు బరువు మోసి అలసిపోయినానని వ్యంగ్యముగా మాట్లాడినావు ఈ బరువుచేత నేను యేమాత్రము అలయ లేదని నీ భావము ఒక విధముగా నీవు చెప్పినది సత్యమే కాని నన్ను గాయపరచలేనని వ్యంగ్యపూరితముగా మాట అది నాకెట్టి బాధను కలిగించవు ఎందుకో నీకు చెప్పనా? నా యీ శరీరము సత్యమని యీ బరువును యింతవరకూ మోయుచున్న శరీరము కూడ సత్యమని నీవు అభిప్రాయపడుచున్నావు ఇది సత్యమైనచో నీ మాటలు నాకు బాధ కల్గించెడివి కాని యీ రెండును సత్యమని నమ్మిటయెట్లు? ఈ శరీరరము సత్యమని గాని, బరువును మోయుచున్న యీ శరీరము సత్యమని గాని నేను ఋజువు చేయలేను అట్టి పరిస్థితులలో, అసత్యమైన యీ శరీరమును గాయపరచుట సాధ్యమా? నాలోని నిజమైన 'నేను'నకు నా శరీరముతో యెట్టి సంబంధమును లేదు ఈ శరీరమునకు కలుగు అవమానాదులు యే విధముగను 'నన్ను' అంటవు నేను బరువును చాలా దూరము మోయుటచేత అలసిపోయినానని పలికినావు నన్ను అవమానపరచు ఉద్దేశ్యముతో యిట్లు మాట్లాడినావని

నాకు తెలుసును కాని అవమానము స్వీకరించుటకు నేనెంచుకొనలేదు కారణమేమనగా ప్రయాణించవలసిన దూరము, యీ ప్రయాణమునకొక ప్రయోజనము సత్యమైయుండి, యీ రెండింటితో యేమైన సంబంధము 'నాకు' ఉండినచో, అప్పుడు నీ మాటల వలన నాకు బాధ కలిగెడిది కాని యీ రెండునూ సత్యములని కావి, వాటితో నాకు సంబంధమున్నదనిగాని నాకు నమ్మకము లేదు అందుచేత నీ మాటల వలన నాకెట్టి బాధ కలుగలేదు నేను బలహీనముగా శుష్కించి యున్నానని పలికినావు ఇవి అర్థములేని మాటలు ఎందుకనగా 'నేమ'నకు రూపము లేదు రూపము లేని దానికి లావు-సన్నము, పెద్ద-చిన్న అను గుణములు అన్వయించవు. ఈ పదములు ఆత్మ నివసించే గృహమైన శరీరమును వర్ణించుటకు సరిపోవును, ఆత్మకు కాదు లావు-సన్నములు, శరీర మానసిక రోగములు, ఆకలిదప్పులు, భయము, దెబ్బలాటలు, కోరికలు, ముసలితనము, నిద్ర, కామము, ఆశ, దుఃఖము, యివన్నియు తాను శరీరమని భావించు వారిని బాధించుము కాని నిజమైన సత్యమును గుర్తించిన నన్ను యివేవియూ బాధించవు. ఈ శరీరపు జీవితకాలము చాలా తక్కువ, పరిమితము; 'నేను' అనంతము, నిత్యము నేను నడిచే శవమునని నీవు పలికినావు నేనేకాదు, నీవు, అందరు మానవులు, జంతువులు కూడ సంచరించు శవములే ఓ రాజా! డి యున్నట్లు తలంచకుము మారుచున్న వస్తువులన్నియు జనన మరణములు పొందుచున్నవి ప్రతి క్షణము చావు పుట్టుకలు జరుగుచున్నవి ఏతావతా, సంపద, సంపదను కల్గియుండుట నిత్య ్న శిక్షించెదనని నీవు చేసిన బెదిరింపులు పార్యమగుట కవకాశమున్నది. కాని అట్లు జరుగదు రాజు, సేవకుడు వేర్వేరను భేద బుద్ధి ద్వైత భావము వలన కలుగుచున్నది ఇంకే యితరమైన కారణము నాకు గోచరించుటలేదు ఒకరు అధికుడు యింకొకరు అతనికన్న అల్పుడు అనునది లేదు ఈ విషయము నీవు గ్రహించినట్లు లేదు నే నిప్పుడేమి చేయవలెనో చెప్పుము 'నన్ను' నేను తెలునుకున్నాను. నేనొక తెలివి తక్కువవాడుగా, యెట్టి భావములు లేని చెవిటి వాడుగా, మూర్ఖుని వలె గోచరించవచ్చు కాని, నిజముగా, ప్రాపంచికమైన వస్తువు లేవియూ 'నన్ను' అంటవు అటువంటప్పుడు, వీటన్నిటికీ దూరముగా నున్న 'నన్ను', నీ శిక్ష యే విధముగా బాధించగలదు? ఇది బాగుగా మెత్తగా మన్న పిండిని పిండి చేసినట్లుండును ఇది నా ప్రవర్తనపై యెట్టి ప్రభావము లేక యుండును''

భరతుడు తిరిగి పల్లకిని తన భుజముపై కెత్తుటకు ప్రయత్నించెను.

64 భరతుడు బ్రహ్మవిద్య బోధించుట

భరతుని మాటలను విన్న తర్వాత రాహుగణుని గర్వము, అహంభావము పూర్తిగా తొలగిపోయెను అతడు భరతుని పాదముల మీద పడి, కమలవెంట నీరు కారుచుండగా, సిగ్గుపడి గద్గద స్వరముతో యిట్లనెను ''నా గర్వము నీవు అణచివేసినావు నా అనుచిత ప్రవర్తనకు నన్ను క్షమించి, నాకొక వరము ప్రసాదించవలెను దయచేసి, నీవు యెవరో తెలియజెప్పి నన్ను అనుగ్రహించవలెను నేను సింధు సౌవీర దేశములకు రాజును నన్ను రాహుగణుడను పేరుతో పిలిచెదరు నేను ఉత్తముడైన కపిలుని వద్దకు వెళ్ళి అతని పాదముల చెంత కూర్చుని బ్రహ్మ విద్యను నేర్చుకొనుటకు వెళ్ళుచున్నాను. కాని నీవే కపిలుడుగా నా వద్దకు స్వయంగా నన్ను రక్షించుటకు వచ్చినట్లున్నది. నేను పూర్వజన్మలో యే సుకృతములు చేయుట వలన యీ

మహద్భాగ్యము నాకు సంప్రాప్తించెనో కదా! దయచేసి నాకు బ్రహ్మ విద్యను తెలిపి సత్యము తెలుసుకొనుట్లు చేయగోరెదను''

నేర్పుటకు ఆసక్తి కలిగిన రాజును చూసి జాలిపడి, భరతుడిట్లనెను ''నేను నీకు సహాయపడెదను నీవు మోక్ష మార్గమును కనుగొనెదవు నేను బోధించునపుడు జాగ్రత్తగా శ్రద్ధతో వినుము''.

. దగ్గరలో యెత్తైన ఒక రాతి పలకపై భరతుడు కూర్చుండెను అతని పాదములచెంత రాజు వినమ్రుడై కూర్చుండెను. భరతుడు బ్రహ్మ విద్యను బోధించుట మొదలిడెను. భరతుడిట్లు చెప్పదొడగెను.

''మానవుని మనస్సే సంసారమను బురదలో కూరుకొని పోవుటకు గాని, సంసారము నుండి స్వేచ్ఛను పొందుటకు గాని, కారణమగుచున్నది మనస్సును నిగ్రహించవలసి యున్నది సత్త్వరజస్తమో గుణములతో కలుషితమైన మనస్సు భౌతిక ప్రపంచములో సంచరించును. మంచి చెడు కర్మలను చేయుచూ, మరల మరల జనన మరణములను సంసార చక్రములో చిక్కుకొనును మనస్సులో ఆవిర్భవించే కోరికలు స్వభావమును బట్టి, ఉత్తమ గతి వైపు లేక అధమ గతి వైపు తరలుట జరుగును సుఖ దుఃఖములు మానవ జీవితములో సంభవించు చుండును వీనికి అంతు లేదు వస్తు ప్రపంచముతో మనస్సుకు అనుబంధము ఉన్నంత వరకు, మనస్సు స్వయముగా ప్రకాశించలేదు

''ఒక చిన్న దీపము ఉదాహరణగా తీసుకొనుము ఆ దీపమునకొక వత్తి, ఆ వత్తి నేతితో తడియుచున్నది ఆ వత్తి నుండుచున్నంత వేపు, దీపము రంగు నెయ్యి గుణము ననుసరించి యుండును ఆ దీపము నుండి వచ్చు పొగ వాసన, కాంతి వర్ణము నెయ్యి గుణముపై ఆధారపడి యుండును దీపపు సెమ్మెలో నెయ్యి పూర్తిగా అయిపోయిన తర్వాత కొంతసేపు వత్తి తనకు తానే మండుచుండును అప్పుడు దాని వెలుగు, వర్ణము స్వతస్సిద్ధమైనదిగా మండును క్రమేపి అది శూన్యమగును మనస్సు కూడ అట్లే గుణములతో చేరియున్నంత వరకు, ఆ గుణముల వర్ణము కలిగి వాటి కనుగుణముగా వర్తించును గుణములు మనస్సు నుండి నిష్క్రమించిన తర్వాత, శూన్యస్థితిని చేరుకొనును వాయువు ఆకాశము అంతటా వ్యాపించి యున్నట్లుగా, భగవంతుడు యీ లోకమంతటా నిండి యున్నాడు జీవుడు అనుబంధము త్రెంచుకుని, అరిషడ్వర్గమును జయించి, జ్ఞానమను దీపము ప్రకాశింపజేసినపుడు, జీవునకు సంపూర్ణ స్వేచ్ఛ కలుగును అంతవరకు, జీవుడు మరల మరల యీ లోకములో జన్మించుచు బాధలకు గురియగును

''ఇంద్రియములను అరిషడ్వర్గమును జయించవలెనన్న, మనస్సును నిగ్రహించవలెను మనస్సును భగవంతుని పాదములపై మరల్చి, వానిని ఆశ్రయించినచో, సంసారమనే అరణ్యములో పడుదుమను భయము ఉండదు. ఒకసారి జీవుడు కర్మమార్గ మనుసరించినచో, అందలి లోతుపాతులలో చిక్కుకొనును జనన మరణములు ఒక అరణ్యము. మాయ వలన అనేక భ్రాంతుల చేత జీవుడు అరణ్యములో తిరుగాడుచున్నాడు త్రిగుణములు జీవుని చేత మంచి చెడు కర్మలను చేయించుచున్నది ఆయా కర్మలను బట్టి పాపము, పుణ్యము సముపార్జించుచున్నాడు జీవుని ధ్యేయము సుఖ ప్రాప్తి ఈ సుఖాన్వేషణలో సంసారమను అడవిలో పడుచున్నాడు అరిషడ్వర్గము ఆరుగురు దొంగలవలె జీవునికి తెలియకుండ ప్రవేశించి, అతని జ్ఞానమును దోచుకొనుచున్నది ఈ ఆర్గురు శత్రువులు, యిల్లాలు, యిల్లు, పిల్లలు, ధనము, సంపద, అధికారము మున్నగు వానితో అనుబంధము పెంచుకొనునట్లు చేయును ఆ విధముగా మాయలో పడి బయటకు వచ్చు మార్గము తెలియక నిస్సహాయస్థితిలో జీవుడు ఉంటున్నాడు

''ఇట్లు జీవుడు గృహస్థాశ్రమములో స్థిరపడుచున్నాడు. ఇది చాలా విచారకరమైన పరిస్థితి.

''ఈ భూమి చూచుటకు నున్నగా, చెట్లు చేమలను పెరికి పారవేసినట్లు గోచరించును, కాని విజముగా గొడ్డుపోలేదు భూమిలో పాతిన గింజలు కొంది కాలములోవే మొలకలెత్తును ఇట్లు పదే పదే జరుగును అయితే ఆ గింజలను కాల్చినపుడు అవి తిరిగి మొలకలెత్తుట జరుగదు. గృహస్థాశ్రమము ఒక కర్పూరపు పెట్టె వంటిది కొన్ని రోజులకు కర్పూరము హరించిపోయి, పెట్టె ఖాళీగా నుండును కాని కర్పూరపు వాసన మాత్రము పెట్టెను విడిచిపోదు. పెట్టె పెట్టెగా ఉన్నంత కాలము వాసన దానిని విడిచిపెట్టదు, పెట్టె సంపూర్ణముగా నాశనమగువరకు, వాసన దానిలో ఒక భాగముగా నుండును. గృహస్థాశ్రమములో ఉన్నంతవరకు నీకు మోక్షము కలుగదు కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములనే అరిషడ్వర్గము, ఇంద్రియములు, ఇంద్రియముల యజమాని అయిన మనస్సు, యివన్నీ మోక్ష మార్గమునకు దూరముగా తీసుకుపోవును.

''ఈ భూమిపై జీవితమును గురించి యోచించుము. ఈ జీవితములో బాధ, కష్టము, సుఖము, విచారము, ప్రేమ, ద్వేషము, భయము, భ్రమ, వెర్రితనము, దురాశ, అసూయ, ఆకలి, దప్పిక, మానసిక శారీరిక బాధలు, చావు పుట్టుకలు ఉన్నవి

''మానవునికి భగవంతుని గురించి ఆలోచించుటకు సమయము లేదు. ఈ లోకమును పరిత్యజించిన సాధువులతో సాంగత్యమును కోరడు ఇన్ని దోషములున్నప్పటికీ, మానవుడు యెదుగుటకు అవకాశము లేకపోలేదు మనస్సును విగ్రహించి, కళ్లెములాగి మనస్సు నరికట్టు వేర్పు సంపాదించి, ఆరుగురు అంతశ్శత్రువు లను జయించి, భగవంతునివైపు మనస్సును మరల్చినచో, జనన మరణ సంసార చక్రము నుండి విముక్తి పొందగలడు

''ఈ జ్ఞానము కేవలము తపస్సుచేత లభించదు మతపరమైన కర్మలను గావించుటచేతకాని, వేలకొలది మానవులకు అన్నదానము చేయుట వలనకాని, గృహస్థులకు దానములు చేయుటచేతగాని, నిర్విరామముగా వేదమంత్రములను పఠించుటచేతగాని, దేవతలను పూజించుటచేతగాని కలుగదు సాధు సత్పురుషుల పాదములపైబడి వారి పాదధూళిని స్వీకరించి, గురువునకు పూర్తిగా శరణు జొచ్చినచో, మానవుడు మోక్షమును సాధించగలడు మోక్షమును కోరు మానవుడు జీవితకాలమంతయు భగవద్భక్తుల సాంగత్యముతో గడపవలెను. అప్పుడు మాయ అనే బంధమును యెట్లు త్రెంచుకొనవలెనో తెలియగలదు. భగవత్కథలు, కీర్తనలు మానవుని ఆధ్యాత్మిక సంపదను, శరీరములోని అంతశ్శత్రువులైన కామ క్రోధ లోభ మోహమద మాత్సర్యములు బారిమండి కాపాడును అటు తర్వాత కొద్ది కాలమునకే అతడు అహంకారమును వీడును మనసు అతని అధీనములో నుండును ఇక మిగిలినది లేలిక.

''ఓరాజా! సర్వమూ పరిత్యజించుట నేర్చుకొనుము అన్ని జీవుల యెడల కరుణ కలిగి యుండుము అన్ని వస్తువులతో నీకున్న అనుబంధము త్రెంచుకొనుము. నిర్మలమైన, స్వచ్ఛమైన మనస్సుతో యీ సంసార సాగరము దాటి అవతలి గట్టు సురక్షితముగా చేరుకొని మరల తిరిగి రావన్న నా మాట నమ్ముము''

రాజాగణుడు భరతునికి సాష్టాంగ నమస్కారము చేసి యిట్లనెను ''ప్రభూ! మానవజన్మ జీవునకు భగవంతుడొసగిన గొప్పవరము దివ్యపురుషులయెడ వాకు యెట్టి అసూయ లేదు. ప్రతి మానవునకూ, దేవతలకు కూడ, మీవంటి ఉత్తమ జీవుల పరిచయము కలుగుట దుర్లభము ఏగెను.

ఒక ముహూర్తకాలములో మీ సాంగత్యము వలన నా అజ్ఞానము తొలగిపోయెను. గర్వము, అహంకారము నుండి విముక్తుడనైతిని. భగవంతుని శరణు జొచ్చుటయే మానవుని యేకైక విధి యని మీరు నాకు బోధించితిరి పదేపదే శిరస్సు వంచి నమస్కారము చేయుచున్నాను. ఇంకే విధముగాను నా కృతజ్ఞతను తెలుపుకొనలేను''

భరతు డతని నాశీర్వదించి, భగవంతుడిచ్చిన యీ శరీరములో ప్రాణముండువంతవరకు, భూమిపై సంచారము గావించుటకు వెళ్ళిపోయెను.

షష్ఠ స్కంధము

65 అజామీళుని మరణము

ప్రపంచిక వస్తువులయందు, భౌతిక సుఖములందు మునిగి, నిత్యమూ ప్రపంచిక సుఖాన్వేషణలో నుండే మానవుని మనస్సు అజ్ఞానముతో నిండి, నిత్యనత్యమును గ్రహింపక యుండును అట్టి మానవునకు జనన మరణములనే సంసార చక్రము నిరంతరమూ ఉండును. జ్ఞానము చేతనే అజ్ఞానమను తెరను తొలగించవచ్చును భౌతిక ప్రపంచముతో అనుబంధము త్రెంచుటకు నియమము అనగా అధ్యాత్మిక నియమము అత్యవసరము. పరిశుద్ధమైన సంపూర్ణ ఆహారమును భుజించు మానవుని యెట్టి రోగములు బాధించవు అదే రీతిగా ఆధ్యాత్మికాహారమును భుజించే మానవుడెన్నడూ బాధలకు గురికాడు. నియమ నిష్ఠలే ఆధ్యాత్మికాహారము. మనోనిగ్రహ మనవరము బ్రహ్మముపై మనసు లగ్నముచేసి ధారణ చేయుట, భౌతిక సుఖములనుండి ఇంద్రి ఇంద్రియలోలత్వమువ ను జయించుట, విస్మృ ర్థము, నిత్యము సత్యము వలుకుట, అంతర్బహిశ్శౌచము, అన్ని జీవులందు కరుణ కలిగి యుండుట, యితరుల వస్తువులను పరిగ్రహించకుండుట, యితరులిచ్చే కానుకలను స్వీకరింపకుండుట - యివన్నియు మనస్సులో మున్న అజ్ఞానమును నిర్మూలించుటకు దోహదము చేయును కట్టెలందు ఉన్న అగ్నిచేత అరణ్యము దగ్ధమగు రీతిగా మానవుని అజ్ఞానము దగ్ధమగును. మోక్షమును పొందు శక్తిమానవుని యందేకందు మానవుడు స్వయం కృషి చేత దానిని సాధించగలడు

కొందరు సంపూర్ణ శరణాగతి చేత భగవంతుని చేరగలిగిరి సూర్యుని వేడిచేత మంచు కరిగినట్లు, వారి పై భగవంతునికి తనను తాను అర్పించుకున్న మానవుడు, యితరులకన్న ఉన్నత స్థితిలో నుండును భక్తిమార్గము అన్నింటికన్న ఉత్తమమైనది, ఇది నిశ్చయముగా గమ్యమును చేర్చును భగవద్భక్తికి తపస్సు, జపము సాటిరావు భగవంతుని పాదములపై మనసును స్థిరపరచుకొన్న మానవుని దరికి స్వప్నము నందైనను పాపము, మృత్యువు చేరలేవు ఈ భక్తియోగము మిక్కిలి శక్తివంతమైనది.

నారాయణుని యందు భక్తికి గల శక్తిని తెలుపు పురాణగాథ ఒకటి గలదు

కన్యాకుబ్జమను దేశములో అజామీళుడనే బ్రాహ్మణుడు నివసించుచుండెను అతడు బ్రాహ్మణుడుగా పుట్టినప్పటికీ, దుష్ట మార్గములో పడి మంచిని పూర్తిగా విడిచిపెట్టెను అధమ జాతి స్త్రీతో అతడు సుఖించుచుండెడివాడు. ఒకప్పుడు అందరియెడల కరుణా స్వభావముతో నుండిన అజామీళుడు క్రూరుడుగా మండెను జూదరిగా, మో లిగి యుండెను. ఇతరుల సంపదను దోచుకొనుచు జీవితము పాపకార్యములందే గడపుచుండెను. న్యాయముగా అతని క్షింపకుండెను. అందుచేత అందరు అతనిని యేవగించుకొనుచుండిరి.

కాలము గడువగా అతడు మునలిపాడయ్యెను అధమజాతి స్త్రీ యందు పదిమంది పుత్రులు కలిగిరి. వారిలో ఆఖరివానిపేరు నారాయణ తల్లిదండ్రులకు అతడు మిక్కిలి ప్రీతిపాత్రుడు ఆ బాలునితోనే అజామీళుడు కాలమంతయు వెళ్ళబుచ్చుచుండెను. ఆ బాలునియందుండు అమిత ప్రేమచేత అజామీళుడు

యింకే విషయము ఆలోచించకుండెను భుజించునపుడు తానొక్కడే భుజింపకుండెను పుత్రుని పిలిచి, ''నారాయణా! నువ్వుకూడ వచ్చి నేను భోజనము చేయకమునుపే నీవుచెయ్యి'', అదే విధముగా తాను యేదైనా త్రాగేముందు దానిని కుమారునికిచ్చి, ''నారాయణా! ముందు నీవు త్రాగు'' అనుచుండెను.

ఈ విధముగా అజామీళుడు ఆ స్త్రీతోను పిల్లలతోను కాలము గడుపుచూ, తనకు మృత్యువు సమీపించుచున్నదనే విషయము గ్రహించకుండెను. మృత్యువు దగ్గరపడగా, అతని ఆలోచనలు చేతలు ఆఖరి కుమారునిపైనే యుండి, అతనిని పేరుపెట్టి ప్రతిక్షణమును పిలుచుచుండెడివాడు. ఇంతలో యమదూతలు అజామీళుని కడకు వచ్చిరి. వారిని దూరము నుండి అజామీళుడు చూచెను. వాకిటిముందు ఆడుకుంటున్న కుమారుని జూచి, ''నారాయణా! నావద్దకు రా నారాయణా!'' అని వలికి ప్రాణము విడిచెను.

అజామీళుడు, ఆఖరి శ్వాసలో ''నారాయణా! నావద్దకురా'' అన్న మాటలను నారాయణుని సేవకులు విని తక్షణము అక్కడకు వచ్చిరి వారు, యమదూతలు ఆ బ్రాహ్మణుని శరీరము నుండి జీవుని యీడ్చుట జూచి అడ్డుపడిరి యమదూతలు నారాయణుని సేవకులపై ఆగ్రహము చెంది యిట్లనిరి ''యమదూతలమైన మమ్ము మా విధిని నిర్వర్తించకుండా అడ్డుపడుటకు సాహసించిన మీరెవరో తెలుపవలెను? మీరెక్కడి నుండి వచ్చినారు? మీరు యెవరికి చెందినవారు? మీరు దివ్యపురుషులా లేక దేవతలా? మమ్ములను యేల అడ్డగించెదరు?'' నారాయణుని సేవకులు యమదూతలను జూచి నవ్వి యిట్లనిరి. ''మీరు అన్నట్లుగా యమధర్మరాజు సేవకులైనచో, ధర్మము గూర్చి వివరింపుడు ధర్మబద్ధముగా ప్రజలను శిక్షించు విధానము తెలుపుడు ఎట్టి మానవులకు శిక్షపడవలెను? ఎట్టి కార్యములు శిక్షార్హములు? శిక్ష మానవులకేనా, లేక జంతువులకు కూడ మున్నదా? మాకు తెలుసుకొనగ నీవివరించి చెప్పవలెను''.

యమదూత లిట్లనిరి ''వేదములు నిర్దేశించినదే ధర్మము ధర్మమే నారాయణుని శ్వాసయని చెప్పవచ్చును. వేదానుసారము కానిదంతయు అధర్మము. భగవంతుడే ధర్మము ఎవరికి విధించిన ధర్మమును వారనుసరించనిచో, యముడు వారిని శిక్షించును మానవుడు తన కర్మలకు తగినట్లు జీవించును. కర్మలు చేయక యెట్టివారును ఉండరు వారు చేయు కర్మలను బట్టి, అనగా సత్కర్మలు దుష్కర్మలు, శిక్షగాని, ప్రతిఫలముగాని లభించును భవిష్యత్తులో కలుగబోవు జన్మ, మానవుడు యీ జన్మలో చేయు కర్మలను బట్టి నిర్ణీతమగుచున్నది, పూర్వ జన్మలో చేసిన కర్మల ననుసరించి ప్రస్తుత జన్మ నిర్ణయమైనది. వసంత ఋతువులోని యీ క్షణము అనేక వసంతముల కొనసాగింపు, యివి వచ్చి పోవుచుండును. రాబోయే వసంతమునకు, యీ వసంతములో విత్తనములు పడును. సంయమని పేరుగల నగరంలో నివసించే యముడు, మానవులు యీ జన్మలో చేసిన కర్మల ననుసరించి, రాబోవు జన్మను నిర్ణయించును

''మానవుడు, అజ్ఞానము చేత, యీ శరీరము అశాశ్వతమని గమనించుటలేదు అజ్ఞానము చేత బుద్ధి కలుషితమై, యీ శరీరమే తానని యీ జన్మమాత్రమే గలదని భావించుచున్నాడు. పూర్వజన్మ గురించిగాని, రాబోవు జన్మగురించి గాని అతడు తలంచుటలేదు స్వప్నములో నున్న మానవుడు, మెలకువస్థితిలోని తన శరీరమును గురించి యెరుగడు అనేక స్వప్నములలో అతడు ధరించిన శరీరములను గూడ యెరుగడు తనకు తానుగా పట్టుపురుగు పట్టుదారము చుట్టుకొన్నట్లు మానవుడు తన ఆత్మకు కర్మలు చుట్టుకొని, బంధితుడనవే భ్రమలో పడుతున్నాడు అందునుంచి బయటపడలేక పోతున్నాడు ఈ బంధము నుంచి స్వేచ్ఛను పొందుటకు తనయందే శక్తిగలదని గ్రహించునంతవరకు, మానవుడు కర్మలకు బద్ధుడు

''అజామీళుని గురించి చెప్పెదము. ఒకప్పుడితడు చాలా మంచివాడు, సద్బ్రాహ్మణుడు, ధర్మపరుడు. బాగా చదువుకుని మంచి నడవడి గలిగి ధర్మమార్గమునందే సంచరించెను

''ఒకనాడు, భగవంతుని పూజకొరకు, తన తండ్రిచేయుమన్నట్లే, ఫలములు, పుష్పములు, కుశలను. తీసుకు వచ్చుటకు అడవికి వెళ్ళెను అడవిలో ఒక త్రాగుబోతు అధమజాతి స్త్రీతో సంగమించుట చూచెను. ఆ దృశ్యము చూచినంతనే, శారీరక యింద్రియ సౌఖ్యములు, వాటివలన కలిగే ఆనందము గురించి ఆలోచించుట మొదలిడెను. ఆమెతో తాను కూడ సంభోగించి, త్రాగుబోతు పొందిన ఆనందమును అతని ముఖమందుగాంచి, తాను కూడ అట్టి ఆనందమును పొందవలెనని తలంచెను.

''అజామీళుడు తన బుద్ధిని, నిగ్రహశక్తిని వినియోగించుటకు ప్రయత్నించెను కాని ప్రయోజనము లేకపోయెను శరీర సౌఖ్యమునకు బానిస అయ్యెను. కొన్ని క్షణములలో తాను అంతవరకూ నేర్చిన జ్ఞానమునూ, పాటించిన నియమ నిష్ఠలనూ మరచిపోయెను ధర్మమార్గమును తప్పెను ఆ స్త్రీకి బానిసయై, ఆమె తన సర్వస్వమను మోహములో పడెను. ఆమె అశలను కోర్కెలను తీర్చుటకు, జూదము, దొంగతనము చేయ మొదలిడెను. సూక్ష్మముగా చెప్పవలెనన్న, అన్ని పాపకార్యములు అతనికి సహజమయ్యెను. తల్లిని, శాస్త్రవిధిగా వివాహమాడిన భార్యను విడిచి, యీ అధమజాతి స్త్రీతో జీవించుచూ పాపకార్యములు చేయుచుండెను ఇతడు పాపి. అందుచేత శిక్షార్హుడు''.

యమకింకరుల మాటలు నారాయణుని సేవకులు విని యిట్లనిరి. ''ఈతని గురించి మీరు చెప్పినదంతయూ సత్యమే అతడు పాపాత్ముడనుటలో సందేహములేదు. కాని అతని ప్రాణము శరీరమును విడుచు సమయములో, ''నారాయణా! నావద్దకురా'' అని గట్టిగా అనెను

''అదియే అతడిని మిమ్ములనుండి రక్షించెను. గొంతెత్తి పిలిచిన వారిని భగవంతుడెన్నడూ ఉపేక్షించడు. అట్టివారిని తన భక్తులుగా పరిగణించి వారి పాపములను కడిగివేయును భగవంతుని దృష్టిలో అతడు పాపాత్ముడు కాడు, అందుచేత యమసామ్రాజ్యములో అతనికి స్థానములేదు. బహుశః మీరు, అతడు భగవంతుమద్దేశించి 'నారాయణ' అని అనలేదు, ఆ పేరుతో అతని కుమారుని పిలిచెనని అనవచ్చు. ఆ విషయము మాకు తెలియును. అయినప్పటికీ భగవంతుని నామమునకు అంతటి మహత్తర శక్తి కలదు ఆ శక్తినవ యథాలాపముగా నామము నుచ్చరించినప్పటికీ, భగవంతుడు వారిని రక్షించును. బలమైన ఔషధ మును తెలియక సేవించినప్పటికీ, దాని శక్తినవ రోగియొక్క రోగము శమించును. అదే తీరున, అజామీళుడు, ''నారాయణా! ఇక్కడకు''రా అని అనుటవలన యమ శిక్షనుండి రక్షితుడయ్యెను.

''మనిషి దొంగకావచ్చు, త్రాగుబోతుకావచ్చు. స్నేహితుని మోసగించవచ్చు, బ్రహ్మ హత్య గావించవచ్చు. గురుపత్నిగమనము చేయవచ్చు, రాజును, స్త్రీని, తండ్రిని, గోవులను హత్యచేయవచ్చు, లేక పీటన్నింటి కన్న మించిన యింకే పాపమునైన చేసియుండవచ్చు. కాని భగవంతుని నామమును ఉచ్చరించినచో, అట్టివారు అన్ని పాపములనుండి రక్షణ పొందురురు భగవంతుని పేరుతో కుమారుని పిలిచినను, భగవంతుని నామమును యథాలాపముగా లేక వేళాకోళముగా ఉచ్చరించినను, కేవలం ఆనందము కొరకు పాడేపాటలో ఒక పదముగా భగవంతుని నామము ఉన్నను, భగవంతుని వేడినా నామమును ఉచ్చరించినను, యీ పరిస్థితులన్నిటియందు భగవన్నా భగవంతుడు కరుణాపూరితుడై ఆ మానవుని రక్షించును ఒక మనిషి ఆకస్మాత్తుగా జారి మెట్లమండి పడిపోయినప్పుడుగాని, లేక పాము కరచినప్పుడుగాని,

లేక రోగముతో బాధపడుచున్నప్పుడుగాని, అంతరంగము నుండి అలవాటుగా భగవంతుని పిలిచినచో అతడు తప్పక రక్ష పొందును. మహర్షులు, పాపములను పరిహరించుకొనుటకు అనేక మార్గములు సూచించిరి. ఒక్కొక్కపాపమును ఒక్కొక్క విధముగా పరిహరించుకొనవలెను. ఇట్లు జరిగినప్పటికీ ఆ వ్యక్తి తిరిగి పాపము చేయడని నమ్మకము లేదు. ఇవి రోగమును తాత్కాలికముగా నివారించునట్టి ఔషధములు. ఈ పద్ధతులు హృదయము నుండి పాపములను సమూలముగా నాశనము చేయలేవు. కాని నారాయణుని పాదములకు శరణాగతులైన వారి పాపములు సంపూర్ణముగా తొలగిపోవును.

''చీకటి అంతటా వ్యాపించినపుడు ఒక చిన్న దీపము ఆ చీకటిని పోగొట్టుటకు చాలదా? ఆ దీపము పెమ్మెయందు సరియైన మానెను వేసి దీపము వెలుగునట్లు చేసినచో, ఆ ప్రదేశమును చీకటి ఆవరించదు. భగవన్నామము భగవంతునిపై మనస్సు కుదుర్చును. దీని పర్యవసానముగా పాపపు చింతలు మనస్సు నుండి తొలగిపోవును. అతనిలోని వాసనలు వాటంతటవి సమసిపోయి, తిరిగి పాప కార్యములను చేయకుండును. ఈ అజామీళునికి భగవన్నామము శక్తి తెలియదు. అందుచేత బహుశః నామము ప్రభావమతనికి ఉండదని మీరవవచ్చు. అది సరికాదు. ప్రమాదవశాత్తు నిప్పురవ్వ కట్టెకు తగిలినప్పటికీ, అది పూర్తిగా దగ్ధమగును. అదే విధముగా అజామీళుని పాపములన్నియు దగ్ధమయ్యెను మా మాటల యందు మీకు నమ్మకము కుదరకున్న, మీ యజమాని యమధర్మరాజును మా మాటలు సత్యమగునో కాదో అడిగి తెలుసుకొనుడు''.

66 యముని వివరణ

యమదూతలు అజామీళుని విడిచిపెట్టి తమ యజమాని వద్దకు వెళ్ళిరి. వారి అనుభవమును యజమానికి పూర్తిగా వివేదించిరి అజామీళుని తీసుకువచ్చుటకు వెళ్ళగా నారాయణుని సేవకులు యే విధముగా అడ్డుపడిరో వివరించిరి ఆ సేవకులతో జరిగిన సంభాషణ పూసగ్రుచ్చినట్లు చెప్పిరి. యమదూతలిట్లనిరి. ''ప్రభూ! ఇది వరకెన్నడును యిట్లు జరుగలేదు. మీరు ధర్మప్రభువులు. ఇంతవరకు మీరు విధించిన శిక్షనుండి యెవ్వరూ తప్పించుకొనలేదు. ఈవాడు నలుగురు విచిత్ర వ్యక్తులు మీ అధికారమున కడ్డుపడిరి. మేము అజామీళుని పట్టుకొనగా, వారు యమపాశము నుండి అజామీళుని విడిపించిరి. ప్రాణము విడుచుటకుముందు 'నారాయణ' అనెను. తక్షణమే వారు అజామీళుని చెంతకు వచ్చిరి. మా విధిని నిర్వర్తింపకుండ జేసిరి. భగవన్నామము గొప్పతనము వారు వివరించి, దానిని మీరు పూర్తిగా విశదపరచగలరని చెప్పిరి. అదెట్లో మాకు తెలియచెప్పవలెను వారు అధికారపూర్వకముగా చెప్పుటచేత వారి మాటలను మన్నించవలసి వచ్చెను. యమపాశము నుండి పాపాత్ములను రక్షించు యీ వింతశక్తి యేమిటో?''

యమదూతలు ఊహించిన దానికి వ్యతిరేకముగా యముడు చిరునవ్వు నవ్వి సంతోషముతో అతి సరళముగా యిట్లనెను ''మానవుల జీవితములపై నాకు విశేషమైన అధికారమున్నది. వారిని శిక్షించు అధికారము కలదు. అంతవరకు మీరు తంచివది సత్యము. కాని, వారిపై మరొకరు గలరు. వారిని నేను గౌరవించి మన్నించవలెను. అతడే నారాయణుడు మీరు వస్త్రమును చూచితిరా? అది నిలువుగా అడ్డుగా దారములు వేయగా నేర్పడినది అదే విధముగా యీ లోకమను వస్త్రము భగవంతుడు నేసెను. అతడే యీ లోక

సృష్టిస్థితిలయలకు కారకుడు.

''ముక్కుకు కట్టిన త్రాళ్ళను యిటునటు లాగి యెద్దును తోలినట్లు, యీ లోకము నంచలి జీవులు వేరముంనే త్రాళ్ళతో నడచుచున్నవి. మనము, ఇంద్రుడు, వరుణుడు, వాయువు, సూర్యుడు, అష్టదిక్పాలకులు, బ్రహ్మ, అగ్ని — వేమేం దేవతలందరూ కూడ నారాయణుని వైభవమును గ్రహించలేకున్నారు. అతని మాయను అంతకన్న తెలియలేకున్నారు. మానవునకు జ్ఞానేంద్రియములు — కళ్లు, ముక్కు, చెవులు, నోరు, చర్మము — కలవు. వస్తు ప్రపంచమును జ్ఞానేంద్రియముల ద్వారా అనుభవించుటకు, అతనిలో వేరొక వస్తువు కలదు, దాని చేతనే జ్ఞానేంద్రియములు పనిచేయగలుగుచున్నవి మానవుని హృదయములో నున్న యీ వస్తువును ద్రష్ట అనగా చూచువాడు, అందురు అతనిలో నున్న యీ వస్తువు స్వభావమును మానవు డెఱుగలేడు. మాయ మానవుని ఆవరించి యుండుట చేత, అతని బుద్ధి కలుషితమై, అతనిలో రాగియున్న ఆత్మను గుర్తించలేక పోవుచున్నాడు

''భగవంతుడు నిర్ణయించిన న్యాయమును చాలా కొద్దిమంది కో నేవొకడను.
ఇతరులు · బ్రహ్మ, నారదుడు, సనత్కుమారుడు, కపిలుడు, మనువు, ప్రహ్లాదుడు, జనకుడు, బలి, వ్యాసుని కుమారుడు శుకబ్రహ్మ.

''భగవన్నామమును పదేపదే పలుకుటమ భక్తి యోగమందురు భగవంతుని చేరుటకిది సులభమైన మార్గము. ఇదియే మానవు డాచరించదగు అత్యుత్తమ ధర్మము. అజామీళుడు ఒకసారి భగవన్నామము నుచ్చరించినందుకు పాపవిముక్తుడై, నా నుండి రక్షితుడయ్యెనుకదా! నిత్యమూ భగవంతుని స్మరించుట వలన పాపములు నాశమగుట మాత్రమే కాదు, ముక్తి మోక్షముకలిగి కర్మబంధముం నుండి విముక్తిని పొందును భగవద్భక్తులను సులభముగా గుర్తింపవచ్చు వారు సమబుద్ధి కలిగి యుందురు ద్వంద్వములచేత బాధనొందరు. వారు ప్రశాంత మనస్కులై యుందురు. భగవన్నామమనే కవచము వారిని రక్షించుచుండును.

''మీరెప్పుడును అట్టివారి దగ్గరకు పోగూడదు. ప్రపంచ సుఖములందు మునిగి, యితర ఆలోచనలు లేవట్టి వారి వద్దకే మీరు వెళ్ళవలెను. వారు భార్య, పిల్లలు, యిల్లు, సంపద, సుఖ సంతోషములపై ప్రేమ యను మాయలో పడుచుందురు. భగవంతుని నామమును ఒక్కసారైనా ఉచ్చరించని వారిని, భగవత్కథలను ఒక పర్యాయమైనను వినని వారిని నా దగ్గరకు తీసుకు రండు. భగవన్నామము సకల పాపములను కడిగివేయునని మీరు బాగుగా గుర్తుపెట్టుకొనవలెను. జపతపములు, వ్రతములు మొదలైన వాని వలన భగవదనుగ్రహము యెక్కువగా కలుగదు. నారాయణుని భక్తులకు నా నుండి యెట్టి శిక్ష ఉండదని మీరు గుర్తుంచుకొనుడు''.

ఇంతలో అజామీళుడు, మృత్యు పాశము నుండి తనమ రక్షించిన వారి పాదములపై బడెను. అతడు మాట్లాడబోవునంతలో, వారు అదృశ్యమైపోయిరి. నారాయణుని సేవకులకు యమదూతలకు జరిగిన సంభాషణను అజామీళుడు పూర్తిగా విని యుండెను.

ఇంత వరకు గడిపిన జీవితమును తలచుకుని అజామీళుడు విచారముతో నుండెను తనలో తానిట్లనుకొనెమ. ''నేను చాలా పాపాత్ముడను. దేవా సౌఖ్యముల ప్రలోభములకు లొబడై అధమ స్థితికి దిగజారితిని సత్పురుషులందరూ నా ప్రవర్తనను విరసించి ద్వేషింతురు. నా భార్యను, తల్లిదండ్రులను వదలిపెట్టితిని వారిని చివరవరకు పోషించి గౌరవించవలసి యుండెను.

''నేను మిక్కిలి పాపాత్ముడ నన్నది నిజమే, కాని భగవంతుని సేవకులను చూచు భాగ్యము కల్గినది. పూర్వ జన్మలో నేను కొన్ని సత్కార్యములు చేసియుండవచ్చు, లేకున్న' యిట్లు జరుగుట అసంభవము. ఈ పాపాత్ముని వోరు భగవన్నామము పలుకుటయూ జరుగదు. అహో ఆ పవిత్ర నామమువకు అతి పాపాత్ముడనైన నాకు యెంతటి అంతరమో కదా? నాకు మరొక అవకాశము కలిగినది. నా పాపములన్నియు ప్రక్షాలితములైనవని భగవంతుడే అభయమిచ్చినాడు. ఇక నూతన జీవితమును జీవించెదను. నాకు నూతన జీవితము ప్రసాదించినాడు. దీనిని సద్వినియోగ పరచెదను. అజ్ఞానము పరికార్చెదను. కర్మ బంధముల నుండి విముక్తికి ప్రయత్నించెదను అందరి మానవులతో స్నేహపూర్వకముగా మెలగెదను. మనశ్శాంతి కలిగియుండి, పాపభూయిష్ఠమైన యీ లోకమునుండి స్వేచ్ఛను పొందుటకు శాయశక్తులా ప్రయత్నించెదను''.

మరణ కాలము ఉత్తములైన నారాయణ సేవకుల సాంగత్యము చేత అజామీళుడు నన్యసించుట కువక్రమించెను. నారాయణునికి అత్యంత భక్తుడయ్యెను. అతని కెట్టి అనుబంధములు లేవు. గంగా తీరము చేరి భగవంతుని ధ్యానించెను అతని శ్రద్ధాసక్తులు అతి తొందరలోనే అతనికి యీ శరీరము నుండి విముక్తిని కలిగించినవి. ఇది వరకు చూచిన నారాయణుని సేవకులను గాంచి, వారికి నమస్కరించెను. ప్రాణము నిష్క్రమించిన తర్వాత అతని శరీరము గంగాతీరమున పడియుండెను. అజామీళుడు భగవంతునిలో ఐక్యమయ్యెను.

67 దక్షుని వంశీయులు

ప్రచేతస సోదరుల కుమారుడైన దక్షుడు అశిక్ని వివాహమాడెను వారికి ఆరువది మంది పుత్రికలు కల్గిరి ఆమవ్వంతరమందు వీరిచే మానవాభివృద్ధి జరిగెను వారిలో పదిమందిని ధర్మునకు, పద ముగ్గురుని కశ్యప ప్రజాపతికి, యిరవై యేడుగురిని చంద్రునకు యిచ్చి వివాహము చేసెను భూత, అంగిరస, కృశాశ్వులకు చెరి యిద్దరిని, తార్ష్యునకు పలుగురిని యిచ్చి దక్షుడు వివాహము చేసెను కశ్యపునికి మరియొక పేరు తార్ష్యుడని కొందరు చెప్పుదురు నంది దక్షుని వారసులలో ఒకడు దక్షుని కుమార్తెలలో ఒకరి పుత్రులు విశ్వేదేవులు. మరుద్వతి కుమారులు మరుద్వనుడు, జయంతుడు. జయంతునకే ఉపేంద్రుడని మరియొక పేరు. ఉపేంద్రునియందు వాసుదేవుని అంశ గలదు. దక్షుని కుమార్తెలలో ఒకరైన సంకల్పకు ఒక కుమారుడు కలడు. అతని పేరు కూడ సంకల్పుడు అతని పుత్రుని పేరు కాముడు. దక్షుని కుమార్తె వసువుకు అష్ట వసువులు కలిగిరి. వారు : ద్రోణ, ప్రాణ, ధ్రువ, అర్క, దోష, వసు, విభావసు, అగ్ని

అష్ట వసువులలో ఒకడైన వసువు భార్య అంగీరసి. వారి పుత్రుడు విశ్వకర్మ. ఇతడు దేవతా మందిరములు నిర్మించు నేర్పు గలవాడు విశ్వకర్మ కుమారుడు చక్షుషుడు ఇతడు, తర్వాత మన్వంతరమందు మనువు అయ్యెను

భూతుని భార్య సరూపకు కోట్ల కొంది రుద్రులు జన్మించిరి వీరిలో పదునొకండ్రు రుద్రులు ప్రఖ్యాతి గాంచిరి వారు రైవత, అజ, భవ, భీమ, వామ, ఉగ్ర, వృషాకపి, అజైకపతి, అహిర్బుధ్న్య, బహురూప,మహా తార్ష్యుని భార్యలు వినత, కద్రువ, పతంగి, యామిని. పతంగి పక్షులకు, యామిని క్రిమికీటకములకు తల్లులైరి వినతకు ఇద్దరు పుత్రులు, వారిద్దరు ప్రఖ్యాతి పొందిరి ఒకడు సూర్యుని రథసారథి యైన అరుణుడు

రెండవవాడు నారాయణునికి వాహనమైన గరుడుడు కద్రువకు సర్పములు - శేష, వాసుకి, తక్షక, కర్కోటకాదులు జన్మించిరి.

చంద్రుని భార్యలు తారలు ఇరువది యేడు తారలలో చిత్ర, కృత్తిక, రోహిణి ప్రధానమైనవారు

కశ్యపుని భార్యలు అదితి, దితి, ధను, కన్య, అరిష్ట సురస, ఇల, ముని, క్రోధవశ, తామ్ర, సురభి, సరమ, తిమి సముద్రములోని జంతువులకు తిమి తల్లి అయ్యెను. వీనిలో ప్రధానమైనది తిమింగలము క్రూర మృగములు, తదితర జంతువులు సరమకు జన్మించెను. సరమకు జన్మించిన ఒక శునకము పేరు సారమేయుడు.

సురభికి ఆవులు గేదెలు జన్మించెను. తామ్రకు డేగలు, గ్రద్దలు మున్నగు వారు కలిగిరి. మునికి స్వర్గములోని అప్సరసలు కలిగిరి. క్రోధవశ విషపూరితమైన కోరలు గలిగిన సర్పములకు తల్లి అయ్యెను ఇలకు వృక్షములు పుట్టెను. అరిష్టకు గంధర్వులు పుట్టిరి. మెత్తని పాదములు గల జంతువులు కన్యకు పుట్టెను

ధనుకు అరువది మంది పుత్రులు కలిగిరి. వారిలో శంబరుడు, హయగ్రీవుడు, విభావసుడు, వృషపర్వుడు, స్వర్భానుడు, వైశ్వానుడు, మువ్వగువారు కలరు స్వర్భానుని కుమార్తెయైన సుప్రభను నాముచి పెండ్లాడెను వృషపర్వుని కుమార్తె శర్మిష్ఠ ఆమె పులోమునికి కుమారుడైన యయాతికి భార్య అయ్యెను. ధను మరొక కుమారుడైన వైశ్వానరునకు నలుగురు అందమైన కుమార్తెలు కలిగిరి. వారు ఉపదానవి, హయశిర, పులోమ, కాలక. ఉపదానవి హిరణ్యాక్షుని వివాహమాడెను. ఆమె చెల్లెలు హయశిరను క్రతువు పెండ్లాడెను కశ్యప ప్రజాపతి పులోమ కలకలను వివాహమాడెను వీరిద్దరి పుత్రులు గొప్ప యుద్ధవీరులు వారు కాలకేయ, వివాతకవచు లను భీకర రాక్షసులుగా పేరు పొందిరి తరువాత కాలములో అర్జునుడు వారిని జయించెను ధను కుమారుడు విప్రసిద్ధి, హిరణ్యకశిపుని కుమార్తె సింహికను వివాహమాడెను వారికి మార్గురు పుత్రులు వారిలో జ్యేష్ఠులు రాహు కేతువులు. వీరు నవగ్రహములలో స్థానమును పొందిరి

దక్షుని కుమార్తె అదితి చాలా ధన్యురాలు భ అవతరించినపుడు అదితిని తల్లిగా యించుకొ ని మరియొక పేరు. అదితి కుమారులు వివస్వంతుడు, అర్యముడు, పూషుడు, త్వష్ట సవితృడు, భగుడు, ధాత, విధాత, వరుణుడు, మిత్రుడు, శక్రుడు, ఉరుక్రముడు

శ్రద్ధాదేవ, మను, యము, యమి వివస్వంతునకు కలిగిరి వివస్వంతుని భార్య సంధ్య ఆడ గుర్రము రూపుదాల్చి లక్ష్మి దేవతలకు తల్లి అయ్యెను

వివస్వంతుని మరొక భార్య ఛాయ ఆమెకు శనైశ్చరుడు, మనువైన సవర్ణి కుమార్తె తపతి కలిగిరి అర్యముని భార్య మాత్రిక. ఆమె సంతానము మానవులుగా ఉండునట్లు బ్రహ్మ నిర్దేశించెను

పూషణునకు సంతానము లేకపోయెను మహాదేవుని రక్షుడు అవహానించినపుడు నవ్విన వారిలో పూషణుడు కిండు. తరువాత అతని దంతములు రిరిగెను. అందుచే అతడు నమిలేకపోవుట చేత ద్రవ పదార్థములను మాత్రమే గ్రహించుచుండెను త్వష్ట రచనను, ఆమె సోదరిని వివాహమాడెను. వారి కుమారులు విశ్వరూపుడు, సన్నివేశుడు దేవతలను వారి గురువు పదవి పెట్టినపుడు, వారు విశ్వరూపుని గురువుగా ఉండమని ప్రార్థించిరి

పరీక్షిత్తు అద్భుతపడి యిట్లనెను. ''ఆహా! ఎంత అద్భుతముగా నున్నది! దేవతలను ఆ గురువు యెందుకు వదలిపెట్టినో చెప్పవలెను? బహుశః వారు తమ గురువునకు తీరని అపచారము గావించి ఆగ్రహము కల్గించి యుండవచ్చు. లేకున్న బృహస్పతి యెన్నడూ ఇంద్రునిపై గాని అతని ప్రజలపై గాని క్రోపము వహించలేదు. నాలో కలిగిన యీ కుతూహలమును మీరు తీర్చవలెను.''

శుకబ్రహ్మ, పరీక్షిత్తు కుతూహలమునకు చిరునవ్వు నవ్వి యిట్లనెను.''అది పెద్ద గాథ. ఆ గాథను మీకు చెప్పుట నాకు చాలా సంతోషము''.

68 వృత్రాసురుని జననము

స్వర్గ లోకములకు ప్రభువగుటచేత ఇంద్రునికి గర్వము పెచ్చెను.ఒకప్పుడు శచీదేవితో కూడి సింహాసన ముపై కూర్చుండెను. స్వర్గ లోకములోని ఇంద్రుని సేవకులందరూ ఇంద్రుని చుట్టూ జేరి యుండగా, గంధర్వులు అతని కీర్తిని శ్లాఘించుచుండిరి. తమ నృత్య కౌశలమును అప్సరసలు ఇంద్రుని సభలో ప్రదర్శించుచుండగా, గంధర్వ కిన్నరులు గానము చేయగా, ఇంద్రుడత్యంత వైభవముతో ప్రకాశించుచుండెను. సప్తర్షులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశాదిత్యులు, అశ్వినీ దేవతలు, అష్టదిక్పాలకులు ఇంద్రుని వైభవమును కొనియాడుచుండిరి.

దేవతలకు గురువైన బృహస్పతి ఇంద్రుని సభకు వచ్చెను. అహంభావ పూరితుడైన ఇంద్రుడు సింహాసనము నుండి లేచి గురువగు బృహస్పతిని గౌరవించకుండెను. ఈ అవమానమును బృహస్పతి సహించలేకపోయెను. ఏమియు మాట్లాడక, గర్వముగా సింహాసనముపై కూర్చున్న ఇంద్రుని చాలాసేపు తేరిపార జూచి, వెను దిరిగి అక్కడనుండి వెళ్ళిపోయెను. అక్కడ నుండి వెళ్ళిన బృహస్పతి యింటికి చేరుకొనెను. తన గురువు వెళ్ళిన తర్వాత, ఇంద్రుడు తాను చేసిన అపరాధ మెంతటి తీవ్రమైనదో గ్రహించెను. తనను తానిట్లు విందించుకొనెను. ''గర్వము చేత నా కులగురువును అవమానపరచితిని. తక్షణమే వెళ్ళి అతని పాదములపై పడెదను. క్షమాపణ వేడుకొందును''. ఇంద్రుడు అతి తొందరగా బృహస్పతి గృహము సమీపించెను. కాని బృహస్పతి, ఇంద్రుని ఆలోచనలు ముందుగనే గ్రహించినవాడై, అదృశ్యుడయ్యెను. అందుచేత ఇంద్రుడు బృహస్పతిని కనుగొన లేకపోయెను. ఇంద్రుని కేమి చేయుటకు పాలుపోకుండెను.

ఇంద్రుని గురువు బృహస్పతి కనుపించకుండుటచేత, ఇంద్రుడు నిస్సహాయుడయ్యెనను వార్తలుదిక్కులా వ్యాపించెను. ఇంద్రునకు గురువు లేకుండుట కనిపెట్టి, యిదే అదనని తలచి రాక్షసులు తమ గురువైన శుక్రుని సలహాపై స్వర్గలోక ప్రభువైన ఇంద్రునిపై యుద్ధము ప్రకటించిరి. దేవతలు చిత్తుగా ఓడిపోయిరి. అసురుల ఆయుధములకన్న పరపీడ్యుతి దేవతల నెక్కువగా బాధించెను. వారు బ్రహ్మ కడకేతెంచి తమ దుస్థితిని నివేదించిరి. వారేమి చేయవలెనో సలహా యివ్వమని బ్రహ్మను కోరిరి.

దేవతలపై, ముఖ్యముగా ఇంద్రునిపై జాలిపడి బ్రహ్మ యిట్లనెను. ''ఇంద్రుడా! గర్వముచేత నీవు గొప్పవాడైన బృహస్పతిని అవమానించినావు. ఇట్లు జరుగుట చాలా దురదృష్టకరము. నేనొక సలహా

యిచ్చెదము. త్వష్టుని కుమారుడైన విశ్వరూపుని వద్దకు యిప్పుడే వెళ్ళుము. అతడు నీకు సహాయము చేయగలడు. అతడు చాలా గొప్పవాడు, నీకు సహాయము చేయుటకు తగినవాడు. దేవతలకు గురువుగా మండుటకు వీ వతనిని అంగీకరించునట్లు చేయవలెను. అత డసురుడగుట చేత అతని సానుభూతి అసురులపై మండగలదు. ఆ విషయము నీవు విస్మరించి, అతనిని గురువుగా ఉండవలసినదిగా కోరవలెను. అతడు సహాయము చేయగలడు''.

దేవతలు విశ్వరూపుని వద్దకు వెళ్ళి అతని పాదములపై పడగా, ఇంద్రుడతనితో యిట్లనెను. ''మేము నీ వద్దకు యాచకులుగా వచ్చితిమి. నీకు మేము ధర్మ సూక్ష్మములు చెప్పుటకు రాలేదు. కాని వేదములను బోధించు గురువు వేరములు మూర్తీభవించిన వాడవి నీకు గుర్తుచేయుచున్నాము. ప్రజాపతి ప్రతిబింబము తండ్రి, భూమి యొక్క ప్రతిబింబము తల్లి. సోదరుడు ఇంద్రుని ప్రతిబింబము, కరుణకు ప్రతిబింబము సోదరి. ఆహ్వానించని అతిథి ధర్మదేవత, ఆహ్వానించిన అతిథి అగ్నికి ప్రతిరూపము. అన్ని జీవులూ భగవత్స్వరూపములు. అందుచేత మమ్ములను నీతో సరిసమానముగా యెంచవలెను. నీవు మాకు గురువునై మాకు జయము కలుగునట్లు చేయవలెను. నా కంటె వయస్సులో నీవు చిన్నవాడవు. కాని నేనడిగిన వరము నీవు ప్రసాదించ నున్నావు కాబట్టి నీ పాదములకు ప్రణమిల్లుచున్నాము. నీవు మాకు గురువగుటచేత వయస్సుతో నిమిత్తము లేక నీకు నమస్కరించుచున్నాము. మా కోరికను మన్నించి మాలో ఒకరుగా మండవలసినదిగా ప్రార్థించుచున్నాము''.

వారిని చూచి విశ్వరూపుడు చిరునవ్వుతో యిట్లనెను. ''గురు పదవి వాకు యోగ్యమైనది కాదు. గురుత్వము వహించినచో, ఋషుల బ్రహ్మ తేజస్సు కలుషిత మగునని జ్ఞానులు చెప్పుదురు. కాని మీరు క్లిష్ట పరిస్థితుల్లో మండి నా సహాయము కోరుచున్నారు. కష్టములో నున్న ఎరిని ఆదుకొనుట ధర్మము. అందుచేత మీ కోరికను మన్నించెదము. ఈ గురు పదవిని చేబట్టి నన్ను త్యాగము చేయవలసినదని మీరు కోరుట చేత నేమ సంధిగ్ధములో పడినాను. అయినప్పటికీ మీ కోరికను కాదనలేను. మీకు గురువుగా నుండుట వాకు సమ్మతమే''.

విశ్వరూపుడు వారికి గురువయ్యెను. అతనికి అనేక కళలందు పరిచయముండుటచేత, వారు పాగొట్టుకున్న దానిని తిరిగి వారు పొందువట్లు చేసెను. అతి శక్తివంతమైన నారాయణ కవచమును అతడు ఇంద్రునకు తొడిగెను. మరియు దేవతలకు ప్రభువైన ఇంద్రునకు 'ఓం నమో నారాయణాయ' అను పవిత్ర మంత్రమును ఉపదేశించెను. ఈ మంత్రము ప్రతి అవయవము, మనస్సు, కర్మ నారాయణ చింతతో నిండియుండునట్లు చేసి, కీడు కలుగకుండ కవచమువలె రక్షించును. 'ఓం నమో నారాయణాయ' అని పదే పదే ఉచ్చరించుటయే యీ కవచము యొక్క రహస్యము. ఈ కవచమును తొడిగి ఇంద్రుడు అసురులతో యుద్ధము చేసి జయము పొందెను. ఒకప్పుడు విశ్వరూపుడు గురుత్వము వహించగా ఒక యజ్ఞమును జరిపెను. దేవతలకు ప్రభువైన ఇంద్రునికి గురువుగా, విశ్వరూపుడు యజ్ఞ హవిస్సును దేవతలు స్వీకరించుటకు ఆయా దేవతలను ''ఇంద్రాయ ఇదం'', ''వరుణాయ ఇదం'' అని ఆవాహన చేయవలసి వచ్చెను.

విశ్వరూపుడు అమరజాతికి చెందిన వాడగుటచేత, సహజముగా అసురుల యెడ పక్షపాత వైఖరి గలవాడై, విచిత్రమైన తంత్రము ప్రయోగించి, యజ్ఞహవిస్సు అసురులకు చేరునట్లుగా మంత్రముల నుచ్చరించి ఆవాహన చేసెను. ఇంద్రుడు తమ గురువు మోసగించుచున్నాడని కనిపెట్టెను. ముందుగానే యిటువంటిది జరుగగలదని

బ్రహ్మ ఇంద్రుని పెచ్చరించి, దానిని సహించవలెనని చెప్పెను. కాని ఇంద్రుడు, గురువు మోసము చూసి సహించలేకపోయెను తన ఖడ్గమును తీసుకుని విశ్వరూపుని మూడు తలలు నరికివేసెను. మూడింటిలో 'సోమపీత' మను దానిని మొట్టమొదట నరికివేసెను. ఆ తలతో సోమరసమును త్రాగుచుండుట చేత ఆ తలకు 'సోమపీత' మను పేరు కల్గెను. ఈ తల శరీరము నుండి విడివడగానే కపింజల అనే పక్షిగా రూపొందెను రెండవది సురను త్రాగుటచే 'సురపీత' మను పేరు పడిన తల కళావింగమను పేరుగల పక్షిగా మారెను మూడవ తల అన్నము తినుటచేత 'అన్నాదం' అను పేరు పడిన తిత్తిరి పక్షి అయ్యెను.

బ్రాహ్మణుని తలలు నరుకుట చేత ఇంద్రుడు బ్రహ్మహత్యా పాతకమునకు గురి అయ్యెను. ఒక ఏడాది ఇంద్రుడు బాధపడవలసి వచ్చెను సంవత్సరము తర్వాత భూమిని, వనితలను, వృక్షములను తన యొక్క బ్రాహ్మణ హత్యా పాపమును పంచుకుని, తనకు పాప విముక్తిని కల్గించమని ఇంద్రుడు కోరెను దానికి ఫలితముగా వారి కనేక వరముల నొసంగెను. వాటి వలన క్రమేపి బ్రహ్మహత్యా పాప ప్రభావము వారిపై అంతరించునట్లు చేసెను.

తన కుమారుని చంపినందుకు త్వష్టనకు ఇంద్రునిపై ఆగ్రహము కలిగెను త్వష్టుడు ఒక హోమ కార్యము జరిపి యిట్లు ఆవాహన చేసెను. ''ఓ ఇంద్రశత్రూ! లెమ్ము బయిటకు వచ్చి తొందరగా నీ శత్రువును వధింపుము''. హోమ కార్యము పూర్తి అయిన వెంటనే ఆ హోమాగ్ని నుండి ఒక భయంకర రూపము వెలువడెను అతడు వల్లగా లావుగా నల్లని మేఘముల గుంపువలె కన్పట్టెను అతని జుట్టు, కనులు రాగి వర్ణములో నుండెను మిట్ట మధ్యాహ్నపు సూర్యుని వేడిమివలె అవి తీవ్రముగా నుండెను అతని చేతిలో ఒక త్రిశూలము గలదు అతనిని చూచినవారు భయపడి అక్కడ నుండి పారిపోయిరి అతని రూపము, స్వరము, అరుపు చాలా భయంకరముగా నుండెను. అతని పేరు వృత్రుడు

69 ఇంద్రునకు వజ్రాయుధము లభించుట

వృ[illegible] యకత్వము వహించి దేవతలపై దండెత్తెను అతని మహత్తర శక్తిముందు దేవతలు నిలువలేకపోయిరి దేనివలననూ వృత్రుని అణచుటకు సాధ్యము కాకుండెను దేవతల అస్త్రము లన్నియు నిష్ఫలమయ్యెను. త్వష్టుని కుమారుడైన వృత్రుడు, దేవతల అస్త్రములను మ్రింగివేయుచుండెను దేవతల అస్త్రములు తనలో నుండుటచేత వృత్రుడు మరింతగా ప్రకాశించుచుండెను.

భయముతో నిలువలేక దేవతలు పారిపోయిరి ఆదిపురుషుడైన నారాయణుని వద్దకు దేవతలు వెళ్ళిరి నారాయణుడు వారికి దర్శనమిచ్చి యిట్లనెను ''మీరు నిర్భయముగా నుండుడు నేను మీకొక పద్ధతి సూచించెదను అది వృత్రుని నాశనము చేయగలదు మీరు దధీచి మహర్షి వద్దకు వెళ్ళవలెను. ఆ మహర్షి అశ్వినీ దేవతలకు బ్రహ్మ విద్యను బోధించెను దానికి ప్రతిఫలముగా అశ్వినీ కుమారులు అతనికి అమృతత్వము ప్రసాదించిరి. మీరు దధీచి వద్దకు వెళ్ళి, అతని బలమైన అత్యంత శక్తితో కూడిన ఎముకలను యివ్వమనిసినదని కోరవలెను. త్వష్టునకు అజేయమైన కవచమును ప్రసాదించినవాడు దధీచి అతడు తన కుమారునకు దానివివ్వగా, శి[illegible] కిచ్చెను అతడు దానిని ఇంద్రుని కిచ్చెను నీరు అశ్వినీ దేవతలను

లోడుగా తీసుకువెళ్ళి, వారి సహాయముతో మీరు దధీచి మహర్షి శరీరమును కోరినచో అతడు తప్పక శరీరమును మీ కొరకు త్యాగము చేయును ఆ శరీరములోని ఎముకలను భయంకరమైన ఆయుధముగా తీర్చిదిద్ద వలసినదిగా విశ్వకర్మను కోరవలెను. అప్పుడది వజ్రాయుధమగును. నా సహాయ సంపత్తులు తోడుకాగా, ఆ వజ్రాయుధముచేత వృత్రుడు అంతమొందును. ఆ ఆయుధముచేత అతని తల తెగి మరణించిన వెంటనే మీ వెనుకటి ఔన్నత్యము, అస్త్రములు తిరిగి మీకు లభించగలవు''.

దేవతలు దధీచి మహర్షి వద్దకు వెళ్ళి, అతని యెదుట సిగ్గుతో తలవంచుకుని నిలబడిరి అతని పాదములపైబడి, ఇంద్రుడు సంకోచించుచు, తగ్గు స్వరముతో తనకొక సహాయము చేయవలసినదని అర్థించెను మునిమహర్షి మౌనముగా చిరునవ్వు నవ్వుచూ ఇంద్రుడు కోరు అభ్యర్థనకై వేచి చూచుచుండెను. ఇంద్రుడు దధీచి శరీరము నందలి యెముకలు కావలెనని కోరును, తన కోరికకు కారణమును వివరించెను

దధీచి చిరునవ్వుతో వారి అభ్యర్థన పట్ల నిరసన తెల్పుచు యిట్లనెను. ''దేవతలారా! మరణము యెంతో వైరాగ్యము పొందిన వారికి కూడ ఆమోద యోగ్యము కాదు. మీకు మతిపోయినట్లున్నది. భగవంతుడే వచ్చి అడిగినచూ, యే మానవుడూ తన ప్రాణమును త్యజించుటకు యిష్టపడడు నాకు మరణించవలెనని లేదు. నాకు అమృతత్వము లభించినది ఆ భాగ్యమును మీకొరకు నేనెందుకు పోగొట్టుకొనవలెను నేను మరణించుటకు యిష్టపడను, యీ శరీరమును త్యజించలేను ''

దేవత లిట్లనిరి ''ప్రభూ! మీరు చాలా గొప్పవారు. కష్టములో నున్న వారిపై మీ ప్రేమ, కరుణ అపారము. అటువంటి మీరు యీ విధముగా మాట్లాడుట యెట్లు తగును? ఏ మానవుడైనచూ, తన బాధను నివారించుకొనుటకు తగిన శక్తి సంపదలను కలిగియున్నచో, ఇతరుల సహాయమును యెన్నడూ కోరడు కావి యిప్పుడు మేము కష్ట పరిస్థితిలో ఉన్నాము దీనిని నివారించుటకు మేము యేమియు చేయలేని స్థితిలో నున్నాము. మేము కోరిన కోరిక యెంత పీనమైనదో గ్రహించి కూడా, యీ సహాయమును మీ నుండి కోరవలసి వచ్చెను మేము రక్ష పడయుటకు యిరొక్కటే మార్గము దయచేసి మీరు దీనిని మాకు ప్రసాదించవలెను''.

దధీచి యిట్లనెను. ''మీ వారనను త్రోసిపుచ్చుటకు వీలులేని విధముగా నన్ను యిరకాటములో పెట్టినారు కష్టములో మున్న వానికి సహాయపడలేని మానవుడు ఉన్నత లోకములకు వెళ్ళలేడు మీ కొరకు నేను మరణించ నిశ్చయించుకున్నాను కరుణ కలిగిన మానవుడు, యితరుల కష్టములు తనవిగా భావించి పరిగణించును ఈ విషయము తెలిసికూడా, కష్టములో మున్నవారికి సహాయపడక వారికి కష్టముల నుండి విముక్తి కలిగించని మానవునకూ వృక్షమునకూ భేదము లేదు మీ దుస్థితి నుండి కాపాడుటకు సహాయము చేసెదను మీరు ఆందోళన చెందవలసిన అవసరము లేదు నా శరీరమును పరిత్యజించిన, అది మీకు వినియోగపడునని నారాయణుడే స్వయముగా చెప్పెను ''

దధీచి మహర్షి బ్రహ్మముపై మనస్సు లగ్నము చేసి సమాధిలోనికి వెళ్ళెను దేవతలు కోరిన తన శరీరమును పరిత్యజించెను. అతని శరీరములోని బలమైన ఎముకలను తీసుకొని వెళ్ళి విశ్వకర్మకు యిచ్చిరి.

విశ్వకర్మ ఆ ఎముకలతో పిడుగువంటి అతి భయంకరమైన ఆయుధమును రూపొందించెను. అది లోకములో వజ్రాయుధమని పేరు గాంచెను

70 ఇంద్ర వృత్రాసురుల యుద్ధము

తనకు యిష్టమైన ఐరావతము నధిరోహించి, ఇంద్రుడు వృత్రాసురునిపై యుద్ధమునకు సిద్ధపడెము. ఇంద్రుని నాయకత్వములో దేవతలందరూ వృత్రాసురుడు తన సేనతో విలియున్న ప్రదేశమున చేరుకొనిరి నర్మదా నదీ తీరమున ఇంద్రునికి వృత్రాసురునికి మధ్య భయంకర పోరాటము సాగెను. అసురులందరూ వృత్రాసురుని వైపు చేరిరి. వారిలో నముచి, శంబర, హయగ్రీవ, పులోమ, వృషపర్వ, హేతి, ప్రహేతి, హాలి, మహాలి, మున్నగువారు ప్రధానులు ఇంద్రుని పక్షమున ఏకాదశ రుద్రులు, అష్ట వసువులు, ద్వాదశాదిత్యులు, అశ్వినీ దేవతలిద్దరు, నలుగురు పితృ దేవతలు, నలుబది తొమ్మండ్రు అగ్నులు, వలుబది తొమ్మండ్రు మరుత్తులు, వదుగురు నిశ్వేదేవతలు, యింకా మరెందరో గలరు.

యుద్ధము చాలా భీకరముగా నుండెను. అసురుల అస్త్రములు యిప్పుడు దేవతల నేమియు చేయలేకపోయెను. అల్ప మనస్కులాడు మాటలకు ధీరులైన సజ్జనులు చలించనట్లు దేవతలు స్థిరముగా నిలిచి పోరాడిరి దేవతలు పైచేయిగా నుండిరి అసురులు యుద్ధభూమి విడిచి పరుగెత్తి పారిపోవుచుండిరి అసురులలో ధైర్యము నడలుట జూచి వృత్రాసురుడు ఆగ్రహావిష్టుడయ్యెను అతడు స్వరము హెచ్చించి యిట్లనెను.

''మీరందరూ నేను చెప్పునది వినండి. మరణమునెవరూ తప్పించుకొనలేరు ఒకసారి జన్మించిన మీరందరూ మరణించుట తథ్యము. మరణము అనేక విధములుగా సంభవించుమ ప్రతి ఒక్కరినీ, యేదో ఒక విధముగా వంటప్పుడు, ఎప్పుడో ఒకనాడు మరణించవలసి యున్నపుడు, మీరు ఆగి మరణము గురించి ఒకసారి యోచించుట సమంజసము కాదా? మరణము అనివార్యమైనపుడు, యీ భూమిపై జీవితము ముగిసిన పిమ్మట ఆ మరణము వల్ల పేరు ప్రఖ్యాతులు పొంది స్వర్గము వలంకరించ గలిగినపుడు, మరణము కోరుట శ్రేయస్కరము కాదా? యోగములో యీ భౌతిక కాయమును విడనాడుట, యుద్ధ భూమిలో వెనుతిరుగక పోరాడుట, యీ రెండునూ కోరుకొన దగినవి. ఇవి అందరికీ సాధ్యము కాదు చాల కొద్ది మందికే యిది సాధ్యమగును అందుచేత మీరు మరణమునకు భయపడవలదు జీవితమున కంతము యెట్లును తప్పదు''

అసురు లతని మాటలను వినకుండిరి అప్పుడు దేవతలవైపు తిరిగి వృత్రాసురుడు కోపముతో యిట్లనెను. ''పారిపోవుచున్న యీ అసురులను వేధించి యేమి ప్రయోజనము? మీ దగ్గర నుండి భయముతో పారిపోవుచున్న వారికి బాధ కల్గించుట మీకు గౌరవప్రదము కాదు. మీకు ధైర్యమున్నచో నా యెదుట నిలిచి నాతో యుద్ధము చేయుడు''

వృత్రుడు పెట్టిన కేకకు దేవతల గుండెలు భయముతో అదిరెను. తన శూలమునెత్తి యేకాకిగా వృత్రుడు దేవ సేనలో ప్రవేశించి, వారిని నాశనము చేయ మొదలిడెను. ఇంద్రుడు వృత్రునిపైకి ఒక పెద్ద గదము విసరగా, వృత్రుడు యెడమ చేతితో పట్టుకుని, అటు యిటు దాని మోపి ఇంద్రుని ఐరావతముపైకి విసిరెను ఆ గదా ఘాతమునకు ఐరావతమునకు కొద్దిగా దెబ్బ తగులగా, ఆ యేనుగు కొన్ని అడుగులు వెనుకకు మరలెను విరోధి కష్ట పరిస్థితిని గమనించి, వృత్రుడు మరల గదము ప్రయోగించకుండెను ఇంద్రుడు తిరిగి వృత్రునిపై

డాడి సలుపుట గాంచి, వృత్రుడు నవ్వి ఇంద్రునితో యిట్లనెను. ''నీవంటి పాపాత్మునితో యుద్ధము చేయుట నా అదృష్టము. నాకు సోదరుడు, నీకు గురువు అయిన ఒక బ్రాహ్మణుని హత్య గావించినావు. అతడు నీ మంచినే తలపెట్టినాడు. ఈ భూమును నీ హృదయములోనికి పోనిచ్చి, నా చనిపోయిన సోదరుని ఋణము తీర్చుకొందును. నీ వజ్రాయుధమును నాపై నీవెందుకు ప్రయోగించుటలేదు? నేనన్న నీకు భయమా? లేక ఆ ఆయుధము పనిచేయదని సంశయమా? నారాయణుని పనుపుపై ఒక మహాపురుషుడు తన శరీరము నుండి తీర్చిదిద్దినది యీ వజ్రాయుధము. దానికి శక్తి దధీచి వలన కలిగి, నారాయణునిచే పవిత్రమైనది. నాపై వజ్రాయుధమును ప్రయోగింపుము. భగవంతుడున్నచోట జయము తథ్యము. నా వరకు నేను భగవంతుని తలచి, నా ఆలోచనలు భగవంతుని చింతనలో నిండియుండునట్లు చేయుదును. నేను చనిపోయినచో యీ పాపభూయిష్ఠమైన శరీరమును వదలిపెట్టుదును. అందుకు నేను విచారించను. నాపై వజ్రాయుధము ప్రయోగించుము. ఒక పాపాత్మునికి చేసిన నిన్నపము ఫలించునట్లు, యీ వజ్రాయుధము నాపై పనిచేయదని నీకు భయమా? నీవు పినరిన గద నిష్ఫలమైనట్లే యీ వజ్రాయుధము గూడ నిష్ఫలమగునని తలచుచుంటివా? ఆందోళన చెందకుము. నారాయణుని ఆశీర్వాదమొందిన యీ వజ్రాయుధము నిష్ఫలముకాదు. నీవు తప్పక నన్ను వధించెదువు''.

అనుకొనని యీ సంఘటనకు ఇంద్రుడు నిరుత్తరుడై నిలుచుండెను. ఇటువంటి మాటలను యెవ్వరును శత్రువునుండి వినబోరు. దేవతల సేన అంతయు నిశ్శబ్దముగా వృత్రుని మాటలను వినుచుండెను. వృత్రాసురుడు తిరిగి యిట్లు కొనసాగించెను.

''నావరకు నేను మనస్సును నారాయణుని పాదములపై లగ్నము చేసియున్నాను. నేను చనిపోయినట్లయితే యీ శరీరమనే బంధము నుండి విముక్తి కలుగును. తపస్సు చేసి యోగులు పొందు స్థితిని నేను పొందెదను. భగవంతుడు, తాను ప్రేమించిన భక్తులకు యీ సుల్లోకములలో సంపద కొనగడు. ఎందుచేతనో తెలుసా? సంపద ద్వేషమునకు, భయమునకు, మానసిక బాధకు, అహంభావమునకు, శత్రుత్వమునకు, విచారమునకు, నిస్త్రాణకు కారణమని భగవంతునికి తెలియును. ఇంద్రా! పీటన్నింటి నుండి భగవంతుడు స్వేచ్ఛను ప్రసాదించుటేగాక యింకను ఆశీర్వదించును. దీనిని నమ్ముము. భగవంతుని అనుగ్రహ వరములను అనుభవించవలెనే కాని వర్ణించుటకు వీలుకాదు. ధనవంతుడు దీని నెన్నడూ తెలియలేడు''.

అకస్మాత్తుగా వృత్రునకు యుద్ధభూమి దాని పరిసరముల గురించిన ఆలోచనలు మరుగయ్యెను. అతని మనస్సు నారాయణునిపై నుండగా నిట్లనెను. ''ఓ ప్రభూ! నీ సేవకులకు సేవకునిగా నన్ను గొనిపొమ్ము. నీ గుణములనే నా మనస్సు ఆలోచించునట్లు చేయుము. నా కంఠము నుండి నీ గొప్ప తనమును కీర్తించు స్వరములనే రానిమ్ము. ఈ శరీరము నీకు ప్రీతికరమైన పనులనే చేయునట్లు అనుగ్రహింపుము. నాకు నీవే కావలయును. ప్రభూ! నాకు బ్రహ్మస్థితిపై గాని ధ్రువ స్థితిపైగాని కోరికలేదు. ఈ భూమిపై చక్రవర్తి కావలెనని గాని, పరలోకమును పాలించవలెననిగాని కోరిక లేదు. నాకు మోక్షముగాని, యోగశక్తిగాని వలదు. పిల్లపిట్ట తల్లిపిట్ట కొరకు, దూడ తల్లియైన ఆవు కొరకు, తనను విడచి చాలా దూరముగా తెలియని దేశములకేగిన భర్తకొరకు ప్రేమతో భార్య, యెట్లు పరితపించునో, నేనును నీకొరకై అట్లే తపించుచున్నాను. పునర్జన్మయను నుడిగుండములో చిక్కుకుని యున్నాను. అందునుండి నాకు విముక్తిని ప్రసాదించుము. నీ భక్తుల యెడ నాకు ప్రేమ పెంపొందింప జేయుము. ఆ విధముగా నేను తప్పక నీకు ప్రియమైనవాడ నగుదును. నీవు కల్పించిన మాయచేత నేను యీ శరీరమునకు, భార్యకు, బిడ్డలకు, ఇంటికి, 'నాది' అని భ్రమించే యితర

వస్తువులకు కట్టుబడిపోయినాను. దయచేసి యీ మాయను తొలగించి, యీ వస్తు ప్రపంచముతో బంధమును త్రెంచుకొనుటకు సహాయము చేయుము''.

71 వృత్రాసురుని వధ

వృత్రుడు యుద్ధమునకు సన్నద్ధుడయ్యెను. త్రిశూలమునెత్తి ఇంద్రునిపైకి వరుగిడి యిట్లు అరచెను. ''ఇంద్రా! నీవు మరణించుటకు సిద్ధము కమ్ము''. త్రిశూలమును త్రిప్పి అతి వేగముగా ఇంద్రునిపైకి విసరెను మండుచున్న గ్రహము ఆకాశములో సంచరించుచున్నట్లు గోచరించెను ఇంద్రుడు తన వజ్రాయుధము చేత త్రిశూలము ధరించిన వృత్రుని బాహువును నరికివేసెను. ఆ బాహువును ముక్కలు ముక్కలుగా జేసెను. తన బాహువును నరికివేయుటచే వృత్రునికి విపరీతమైన బాధ కలిగెను ఆ బాధ వలన కోపముతో పిచ్చివాడయ్యెను. వృత్రుడు రెండవ చేతితో ఇనుప గుదియ పట్టుకుని ఇంద్రుని సమీపించెను ఇంద్రుని చేతిలో వజ్రాయుధ ముండెను. వృత్రుడు ఇనుప గుదియతో ఇంద్రుని, ఐరావతమును బలముగా కొట్టెను ఐరావతము తొండమునకు బలముగా తగులగా, వృత్రుడు కొట్టిన దాటికి ఇంద్రుని కుడి చేతి నుండి వజ్రాయుధము జారి క్రింద పడెను. శత్రువు సముఖములో క్రిందకు వంగి వజ్రాయుధమును తీసుకొనుట సిగ్గుమాలిన పని యని ఇంద్రుడు తలచి తీసుకొనకుండెను అది గమనించి వృత్రుడు ఇంద్రునితో యిట్లనెను ''ఇంద్రా! ఎందుకు సంకోచించుచున్నావు? ఆలోచించుటకుగాని, జరిగిపోయిన దానికి విచారించుటకుగాని యిది సమయము కాదు వజ్రాయుధము తీసుకుని, దానితో నీ శత్రువునైన నన్ను చంపుము

''జయాపజయములు మానవుని జీవితములో ప్రతినిత్యము కలుగుచుండును ఎల్లప్పుడూ ఒకడే విజయము పొందుట జరుగదు. ఈ లోకములో జరుగు సంఘటనలు వానిని నిర్దేశించుట భగవంతుని అధీనములో నున్నవి. పామర సామాన్య ప్రజలు అజ్ఞానముచేత సత్యమును తెలియక, యీ జీవిత పరమావధి శరీర రక్షణమేనని భావించెదరు ఇంద్రా, యీ సత్యము గుర్తు పెట్టుకొనుము ఈ ఒక్క లోకమే కాదు, సమస్త లోకములు ఒక అద్వితీయ శక్తికి లోబడి యున్నవి. ఇది చాలామందికి తెలిసిన వాటికన్న అతీతమైనది. కర్రమండి మావవ, జంతు రూపములుగా తీర్చిదిద్దిన బొమ్మలను బొమ్మలాటలో చిత్రవిచిత్రముగా ఆడించుట నీవు యెన్నడూ చూడలేదా? దారముతోలాగి వాటి యజమాని ఆడించగా అవి కదులుట లేదా? వాటంతట అవి కదలుటకు శక్తి కలదా? అదే విధముగా, మనమందరమూ భగవంతుడు ఆడించినట్లు ఆడుచున్నాము. ఈ లోకమును జీవులతో పోషించిన భగవంతుడే తిరిగి అదే జీవులతో యీ లోకమును నాశనము చేయుచున్నాడు. భగవంతుని చేతిలో మనమందరము పరికరములము. ఎట్టి కోరికలు లేని మానవుడు కూడ జయము పొందిన తర్వాత అతని ప్రవర్తన మరొక విధముగా నుండును. అతడు యీ జీవితము, వైభవము, ఖ్యాతి, సంపదలతో అనుబంధము పెంచుకొనుట ప్రారంభించును. అందుచేతనే సమబుద్ధి కలిగి యుండవలెనని శాస్త్రములు చెప్పుచుండును. జయాపజయములు, ఖ్యాతి అపఖ్యాతి, సుఖ దుఃఖములు, జీవన్మరణములు యెదురైన వాడు మానవుడు పొంగిపోరాదు, క్రుంగిపోరాదు. సత్వరజస్తమో గుణములు ప్రకృతి స్వభావము, వీనితో ఆత్మకు యెట్టి సంబంధము లేదు ఆత్మను తెలుసుకొని బ్రహ్మస్థితిని చేరిన మానవుని యీ ద్వంద్వము లేమియు చేయలేవు. సన్ను చూడుము. నా ఆయుధము నీ చేతిలో విరిగిపోయినది, నా భుజమును నీవు

నరికితివి. మన యిద్దరి మధ్య జరుగుచున్న యీ యుద్ధమను ఆటలో యెవరో ఒకరి జీవితము నాశము కాగందు. ఎవరు గెలుచునదీ నిశ్చయముగా చెప్పుటకు వీలుకాదు ఇది ఒక జూదము వంటిది. ఫలితమును భగవంతునికి వదలిపెట్టి, మన శక్తిసామర్థ్యముల మేరకు మనము విధిని కానిచ్చెదము. ఇంద్రా, రమ్ము పోరును కొనసాగింపుము''

ఇంద్రునికి శత్రువైన వృత్రునిపై విపరీతమైన గొరవాభిమానములు కలిగెను. వృత్రుని తెలివి, ఉదార బుద్ధి, వేదాంత జ్ఞానము చూచి ఇంద్రుడు యిట్లనెను. ''నీ గొప్పతనమునకు నేను అచ్చెరువందుచున్నాను. నీ మనస్సు యీ ప్రపంచిక వస్తువులన్నిటి కన్న చాలా ఉత్తమమైనది నీవు సిద్ధ పురుషుడవు. అందరికి భ్రాంతిని కల్గించు మాయకు నీవు అతీతుడవు. నీలో అసుర లక్షణములు లేవు అసురుడవైన నీవు రజోగుణముతో నిండియుండవలెను కాని నీలో అట్టి గుణము లేకుండుట విశేషము. నీవు శుద్ధ సాత్వికుడవు నీ మనస్సు భగవంతుని యందు నుస్థిరమై యున్నది. నీ గొప్పతనమునకు నా జోహారులు''.

ఆ తర్వాత వారిద్దరూ ధర్మ యుద్ధము గావించిరి. వృత్రుడు భయంకరమైన ఇనుప మేకును ఇంద్రునిపై విసరగా, అది ఇంద్రుని వజ్రాయుధము చేత ముక్కలు ముక్కలయ్యెను. వృత్రుని రెండవ భుజము కూడ ఇంద్రుడు నరికివైచెను వృత్రుడు తన నోరుని విప్పి విశాలమొనర్చెను అది భూమి నుండి ఆకాశమునకున్నంత విశాలముగా నుండెను. వృత్రుడు ఇంద్రుని, అతని యేనుగును మ్రింగివేసెను. ఇది జరిగిన తర్వాత దేవతలలో కలకలము చెలరేగెను వృత్రుడు ఇంద్రుని మ్రింగినప్పటికీ అతడు నారాయణ కవచము ధరించి యుండుటచేత చావకుండ రక్షణ పొందెను. ఇంద్రుడు తన వజ్రాయుధముతో వృత్రుని శరీరము లోపలి భాగములను తెగనరికి, తనకెట్టి హాని కలుగకుండ వెలుపలికి వచ్చెను పైకి వచ్చిన ఇంద్రుడు తన వజ్రాయుధముతో వృత్రుని శిరస్సు ఖండించెను ఈ దృశ్యము నందరూ చూచుచుండగా, వృత్రుని ప్రాణము శరీరము నుండి తేజో రూపములో బయటకు వచ్చి నారాయణుని పాదముల వద్ద అదృశ్యమయ్యెను

72 బ్రహ్మ హత్యా పాపము

వృత్రుడు మరణించిన తర్వాత, యీ లోకమందు, స్వర్గలోకమందు ప్రతి ఒక్కరూ నిర్భయముగా సంతోషముగా నుండిరి. కాని ఇంద్రునకు అట్లుకాదు అంతకు పూర్వము వృత్రుడు దేవతలను వేధించుచున్న పుడు, వారు వృత్రుని హతము గావింపుమని ఇంద్రుని వేడుకొనిరి కాని ఇంద్రునికి యిష్టము లేకుండెను. బ్రహ్మహత్యా పాపము కలుగునని అతడు భయపడెను ఇంద్రుడిట్లనెను ''ఇదివరలో విశ్వరూపుని చంపినపుడు బ్రహ్మహత్యా పాపము నాకు చుట్టుకుని ఒక సంవత్సరము వరకు వదలకుండెను భూమి, వృక్షములు, స్త్రీలు దయతో నా పాపములో పాలు పంచుకుని నన్ను పాప విముక్తుని చేసిరి. హోమాగ్ని నుండి పుట్టిన వృత్రుని నేను హతమార్చినచో, తిరిగి నన్ను యీ పాపము చుట్టుకొనినపుడు, వాతో పాలు పంచుకుని రక్షించు వారెవ్వరు?''

ఋషులు ఇంద్రునితో యిట్లనిరి. ''భయపడకుము. నీవు చేయబోవు అశ్వమేధ యాగమునకు మేము అధ్వర్యము వహించెదము. ఆ యజ్ఞము నిన్ను యీ పాపమునుండి విముక్తుని గావించును'' ఇంద్రుడు

సందేహముగా మూచుట గాంచి ఋషులు తిరిగి యిట్లనిరి. ''అశ్వమేధ యాగమునందు భగవంతుడైన నారాయణుడు పూజలొందును. అతడు మానవుని అన్ని పాపములను పరిహరించును. అతని నామమును కీర్తించుటచేత మహాపాతకములైన బ్రహ్మహత్య, గోహత్య, పితృహత్య, మాతృహత్య, గురుహత్యం మండి మానవుడు విముక్తుడగును. అటువంటపుడు, లోక కళ్యాణమునకై యీ వృత్రుని సంహరించుట వలన ఆ పాపము నిన్ను చుట్టుకొనదు''.

ఋషులు చెప్పిన విషయములు ఇంద్రునికి నమ్మకము కల్గించగా, అతడు వృత్రుని సంహరించెను. వృత్రుని వధానంతరము బ్రహ్మహత్యా పాపము ఇంద్రుని వెంబడించెను. ఇంద్రుడొక్కడే దీనివలన బాధపడుచుండెను. ఇతరులెవ్వరూ అతని బాధలో పాలుపంచుకొనలేరు ఈ భూమి అంతయు ఇంద్రుడు పరుగెత్తి, చివరకు మానస సరస్సునందు ప్రవేశించెను. వెయ్యి సంవత్సరముల వరకు ఆ సరస్సులోని పద్మ కాండము నాశ్రయించి అందు వసించుచుండెను. ఈ సమయమందు జరిగిన యజ్ఞములలో తన భాగమైన హవిస్సును గ్రహించక యుండెను మానస సరస్సును లక్ష్మీదేవి రక్షించుచుండుట చేత బ్రహ్మహత్యా పాపము అతని దరికి రాలేకపోయెను ఆ పద్మ కాండమునందు ఆశ్రయము పొంది యున్నప్పుడు నిత్యమూ యీ పాపము నుండి విముక్తి పొందు మార్గములను గురించి ఆలోచించుచుండెను. తపస్సు తప్ప మరొక మార్గము లేదని నిశ్చయించుకొనెను.

వేయి సంవత్సరములు తపస్సు చేయుట చేత ఇంద్రుడు బ్రహ్మహత్యా పాపము నుండి విముక్తిపొంది, తిరిగి బ్రహ్మ ఆహ్వానింపగా స్వర్గము చేరుకొనెను. తర్వాత ఇంద్రుడు అశ్వమేధ యాగము నిర్వర్తించెను

ఇంద్రుడు స్వర్గమున లేని సమయమందు, నహుషుడు తాత్కాలికముగా ఇంద్ర పదవిని చేబట్టి స్వర్గమును పాలించెను

73 చిత్రకేతు మహారాజు

పరీక్షిత్తు అడ్డుపడి శుకబ్రహ్మతో యిట్లనెను. ''ప్రభూ! వృత్రుని రాక్షస జన్మము గురించి చెప్పుచుండిరి. దేవతలతో యుద్ధము చేయునపుడు అతని క్రూరకృత్యములను గూడ తెలిపిరి కాని వృత్రుడు ఆడినమాటలు నారాయణుని గొప్పభక్తుని మాటలవలె నున్నవి ఈ భయంకర రాక్షసుడు నారాయణుని భక్తుడగుట యెట్లు సాధ్యమయ్యెను? ఇది నాకు బోధపడక గందరగోళముగా నున్నది. దీనిని మరికొంత విశదముగా తెలుపవలెను. వృత్రునికి భగవంతుని యెడల ఉన్నటువంటి భక్తి, సాత్త్విక గుణములు కల్గిన దేవతలకు, ఋషులకు గూడ లేదని తోచుచున్నది ఈ లోకములో సముద్రతీరమున నున్న యిసుక రేణువుల కన్న యెక్కువ మంది జీవులు ఉన్నారు వారిలో అతికొద్దిమంది మాత్రము ధర్మమార్గ మనుసరింతురు. ఈ కొద్దిమందిలో చాల తక్కువ మంది మోక్షము జీవిత ధ్యేయమని తలచెదరు. మోక్షమును ఆపేక్షించువారిలో వెయ్యికి ఒక్కరు ధ్యానము త్రెంచుకొనగలుగుచున్నారు అట్టి జీవులలో కోటికొక్కరు నారాయణుని పాదములు చేరగలుగుచున్నారు అటువంటి వందర్భములో, దేవతలను బాధించి అనేక పాపకృత్యములు గావించిన ఒసరుడైన వృత్రునకు నారాయణునిపై అంతటి భక్తి యెట్లు కలిగెను? చివరకు అతని ప్రాణము

నారాయణుని పాదములచెల్లు చేరగలైను? ఇది చాలా విచిత్రముగా గోచరించుచున్నది. దీనిని విశదముగా తెలుపవలెను''

పరీక్షిత్తు నందర్భోచితముగా వేసిన ప్రశ్నకు శుకబ్రహ్మ సంతసించి యిట్లనెను ''నీ ప్రశ్న ఉచితమైనది పుత్రానురాగపు అధ్యాత్మిక తత్త్వము వెనుక ఒక గాధ కలదు. నీకు ఆ గాధను వివరించుటకన్న సంతోషకరమైనది మరియొకటి లేదు శూరసేన దేశమందు చిత్రకేతు మహారాజు గలడు అతడు యీ లోకమును ధర్మయుతముగా పాలించెను అతడు చాలా మంచివాడు కాని ఒకే ఒక సంఘటన ఆ మహారాజు సుఖసంతోషములను కూలద్రోసెను. అతనికి అనేకమంది భార్యలున్నప్పటికీ సంతానము లేకుండెను అతనికి సర్వము ఉన్నప్పటికీ పుత్రుడు లేకుండుటచే అతడు విచారముగ నుండెను.

''ఈ భూమిపై సంచారము చేయుచున్న అంగిరస మహర్షి ఆ దేశమునకు వచ్చుట తటస్థించెను. చిత్రకేతు మహారాజు అంగిరస మహర్షిని వినయపూర్వకముగా ఆహ్వానించి తగిన గౌరవ మర్యాదలు చేసెను. రాజు సద్గుణములకు సంతోషించి మహర్షి యిట్లనెను ''విశేషమైన మర్యాదను చూపి ప్రవర్తించు రాజును దర్శించుట చాలా సంతోషమైన విషయము నీవు సత్పురుషుడవు, పెద్దలను గౌరవించుచున్నావు. సాధారణముగా మానవులు వేనికొరకు పరితపింతురో అవన్నియు నీకున్నవి నీకు లభించిన అదృష్టమునకు నీవు పూర్తిగా అర్హుడవు. కాని, నీవు విచారముతో మున్నట్లు కన్పడుచున్నావు నీ ముఖమందు విచారము స్పష్టముగా గోచరించుచున్నది నీ విచారమునకు కారణమేమిటో తెల్పుము?''

రాజు తన దురదృష్టమునకు కారణమును వివరించి యిట్లనెను ''నీవు గొప్ప దివ్యదృష్టివు నాలో ప్రవేశించి నా సంతోషమును హరించి దొలిచివేయుచున్న యీ పురుగును ఊహించగలరు! అయినప్పటికీ, మీరు అడిగితిరి కాబట్టి చెప్పుచున్నాను నాకు అందమైన భార్యలు గలరు, వారందరూ మంచివారు నాకు సర్వస్వమూ ఉన్నప్పటికీ, పుత్రునికి తండ్రికాలేని చింత నిగిలిపోయెను ఇతర వస్తువులు యెన్ని ఉన్నప్పటికీ అవి నాకు సంతోషము నిచ్చుటలేదు ఆకలిగానున్న వానికి పువ్వులు, గంధము యిచ్చినచో అతని ఆకలి తీరదు. ఆహారముతోనే ఆకలి తీరగలదు మీరు వాయందు దయ తలచినచ్చిన, నాకు సహాయము చేసి, పుత్రులు లేని వారికి కలిగే నరకము నుండి రక్షింపవలెను తప్పక నాపై దయ చూపుడు.''

బ్రహ్మ కుమారుడైన [illegible] పిలిచి, ఒక దివ్య పదార్థమును త్వష్టుని ఆధిపత్యములో తయారుచేసి రాజునకిచ్చి, దానిని జ్యేష్ఠభార్యకు యిమ్మని చెప్పెను. రాజు జ్యేష్ఠభార్యను పిలిచి, యిరువురు పరిశుద్ధులై మహర్షికి నమస్కరించిరి తర్వాత రాజు ఆ పదార్థమును మహర్షి ఆజ్ఞాపించినట్లుగా తన భార్యకు యిచ్చెను ఆమె దానిని సేవించిన తర్వాత, మహర్షి వారి దగ్గరనుండి నిష్క్రమించి తన సంచారమును కొనసాగించెను తరువాత కొంతకాలమునకు ఆ రాజునకు పుత్రుడు కలిగెను రాజ్యములో అందరూ యెంతో ఆనందించిరి

74 రాకుమారుని మృతి

రాజు ఆనందమునకు అవధులు లేకుండెను పుత్రునిపై విశేషమైన అనుబంధము కలుగగా, ఆ బాలునితోనే యెక్కువ కాలము గడుపుచుండెను. రాజునకు ఆ బాలుని తల్లి యెక్కువ ప్రేమపాత్రురాలు కాగా, మిగిలిన భార్యలు రాజు తమ్ము అలక్ష్యము చేయుచున్నాడని భావించిరి. ఇప్పుడు తమ్ము దాసీల కన్న చులకనగా చూచుచున్నట్లు వారు తలచిరి. రాకుమారుడు పుట్టకమునుపు తమ్ము చూచుటకు రాజు వచ్చుచుండెను, యిప్పుడు వచ్చుట పూర్తిగా మానివేసెను. అంతేగాక, వారికి రాకుమారుని తల్లి, అనగా జ్యేష్ఠభార్యపై అసూయకలిగెను ఆమెకు మాత్రమే మాతృత్వము దానివలన కలిగే ఆనందము లభించినది ఇతర భార్యలకు యీ అదృష్టము లేకపోవుటచేత వారికి రాజు జ్యేష్ఠభార్యపై అసూయ పెరిగెను ఈ అసూయచేత వారు వివేకమును కోల్పోయి, విపరీత చర్యకు విశ్వయించుకొనిరి. ఒకరోజు ఆ శిశువుకు విషము పెట్టిరి

రాజు జ్యేష్ఠభార్య పుత్రుని పరుండబెట్టి, తాను లేచివెళ్ళెను. పుత్రుని చూచి నిద్రపోవుచున్నాడని ఆమె తలచెను. ఆమె నిత్యకృత్యములను గావించు కొనుచుండెను కొంతసేపయిన తర్వాత, తన పుత్రుడు చాలాసేపు నిద్రపోయినాడని తలచి, సేవకురాలిని పుత్రుని లేపి తీసుకురమ్మని పంపెను. ఆ సేవకురాలు వెళ్ళి చూడగా శిశువు మరణించి యుండెను ఆ దృశ్యము చూచి ఆమె బిగ్గరగా కేకపెట్టగా, శిశువుతల్లి యేమి జరిగెనో యని హుటాహుటి వచ్చెను. ఒక క్షణములో రాకుమారుడు మరణించెనన్న వార్తనలుదిశలా ప్రాకెను మహారాణి మూర్ఛపోయెను రాజు ఆమె అంతఃపురమును చేరెను మరణించిన పుత్రుని చూడగానే రాజు తనలోని వివేకము నశించెనని తలచెను మతిచెడిన వారివలె ఆ రాజదంపతులు చేయు రోదనముతో రాజ భవనములో శోకము తాండవించెను దేశమంతయూ శూన్యము నిండినట్లయ్యెను.

వారివద్దకు పుత్రుని ప్రసాదించిన అంగిరస మహర్షి నారదునితో వచ్చెను. వారు రాజును సమీపించి, విచారగ్రస్తుడైన రాజునకు జ్ఞాన బోధచేయు మాటలతో విట్లు పలికిరి. ''ఓ రాజా! నీవు నీ కుమారుని మరణమునకు శోకించుచున్నావు కాని నీవు చక్కగా యోచించినట్లయితే నీవు శోకించుట చాలా తెలివితక్కువ పని యని గ్రహించగలవు నీవు అంతగా విచారించుటకు అతనికి నీకు యేమి సంబంధము? నీకు అతనితో గల బంధుత్వమేమి? నీవు తండ్రివని, అతడు నీ కుమారుడని భావించుచున్నావు ఒక క్షణమాలోచింపుము నీ పూర్వజన్మమున, అతని పూర్వ జన్మమున, నీ రాబోవు జన్మమున, అతని రాబోవు జన్మమున, యిప్పుడు మీయిద్దరికి ఉన్న సంబంధము గలదా? మీమీ పూర్వజన్మలలో యీ సంబధము గలదా? ఇప్పుడు నీకు కుమారుడైన యితడు రాబోవు జన్మలో నీకు పుత్రుడుగా కలుగబోడు అతడు నీకొక స్నేహితుడు, శత్రువు, లేక పూర్తిగా అపరిచితుడు కావచ్చు ఈ తండ్రి పుత్రుల సంబంధము స్థిరమైనది కాదు వది వేగముగా ప్రవహించునపుడు, యిసుకరేణువులు కొంతదూరము ప్రవాహముతో ప్రయాణము చేయును. అటు తర్వాత అవి మరి యెన్నటికీ కలియక విడిపోవును అదే విధముగా, కాల ప్రవాహములో, నీవు, నీ పుత్రుడు కొంతకాలము కలిసి ప్రయాణించినారు ఇప్పుడు మీరు విడిపోవు సమయము ఆసన్నమయ్యెను. మరొక చెట్టు విత్తనముల నుండి చెట్టు పుట్టినట్లు యీ లోకమున శిశువులు పుట్టుచున్నారు ఎవ్వరికీ ఆ శిశువులపై అధికారము లేదు. దేని గురించియు విచారించవలసిన పనిలేదు. మాయ చేత భ్రాంతి చెంది, నీవు తండ్రివని యితడు పుత్రుడని తలచి రోదించుచున్నావు ఈ భ్రాంతిని వదిలి పెట్టుము

''నీవు, నేను, నకల జీవులు, జడపదార్థములు యీ భూమిపై జన్మించి కొంతకాలము మాత్రమే ఉందును. మరణము తర్వాత తిరిగి ఒకరినొకరు కలియబోరు. ఈ భూమి మన మందరము కలిసి నివసించుటకు ఒక తాత్కాలిక గృహము. అందుచేత నీవెందుకు విచారించెదవు? భగవంతుడు, సృష్టించి, పోషించి, లయము చేయును. ఇది ప్రకృతి న్యాయము

''తండ్రిగా పేర్కొను 'దేహి' శరీరమువలన, తల్లిగా పేర్కొను 'దేహి' శరీరమునుండి పుత్రుడని పేర్కొను 'దేహి' శరీరము ఉద్భవించుచున్నది. విత్తనము నుండి చెట్టు పుట్టుట యెంత సహజమో, ఇదియూ అంతే. 'పుట్టుట గిట్టుట కొరకే' అను న్యాయము ననుసరించి, శరీరములు వశించును ఇది ప్రకృతి న్యాయము. కాని, దేహి అవగా ఆత్మ యెన్నడూ నశించదు. కాబట్టి నశించనటువంటి దాని గురించి మరణించినట్లు భావించి విచారించనవసరము లేదు. ఆత్మ సహజ స్వభావమును తెలియకుండుటచేత, శరీరము ఆత్మ వేర్వేరు కారమనట్లు తోచును. ఈ అవిద్యను విడిచిపెట్టినంతనే నీ విచారము నమసిపోవును ఈ బాధలు, నష్టములు కేవలము అసత్యములని తలంచి ధైర్యము తెచ్చుకొని లెమ్ము. నీవు యిందుకై బాధపడుట అనవసరము''.

చిత్రకేతు మహారాజు మహర్షి మాటలను విని, చేతులతో కన్నీరు తుడుచుకుని యిట్లనెను. ''నన్ను యింతగా నముదాయించి, విచారమును మానమని చెప్పు మీరెవ్వరు? మీ వంటి ఉత్తమ జీవులు లోకమంతా వంచరించి, భ్రాంతిలో మున్న నా వంటి సామాన్య మానవులు అనుబంధము వల్ల కలిగే దుఃఖముతో మతి చెడివపుడు, సత్యము బోధించి ధైర్యము కలిగించుదురు. అజ్ఞాన సముద్రములో కొట్టుమిట్టాడుతున్న నావంటి అభాగ్యజీవులకు మీరు ప్రభువులు దయచేసి, చీకటిలో నిండిన నాహృదయములో జ్ఞానజ్యోతి వెలిగించి, నాకు ఆనందమును ప్రసాదింపుడు''.

అంగిరసుడిట్లనెను ''ఓ రాజా! నేను అంగిరస మహర్షిని ఒకప్పుడు నీవు కోరగా, నీకు పుత్రుని ప్రసాదించినాము ఇతడు బ్రహ్మ కుమారుడు నారదుడు, నాకు సోదరుడు నీ పుత్రుని పోగొట్టుకున్న దుఃఖములో ఉండుటచేత నీవు నన్ను గుర్తింపకుంటివి. నిన్ను రక్షించుటకు మేము వచ్చితిమి భగవంతుని యెడల భక్తిగల నీవు విచారించుట తగదు. ఇంతకు పూర్వము నేను నీవద్దకు వచ్చినపుడు బ్రహ్మవిద్యను బోధించి యుండవలసినది. కాని అప్పటికి నీవు పరిపక్వత చెందలేదని గ్రహించినాను అప్పుడు నీవు యింకా భగవంతుని మాయలో చిక్కుకుని యున్నావు పుత్రుడు కావలెననే ప్రపంచికమైన కోరిక నీలో బలముగా నుండెను. అందుచే నీకు పుత్రుని ప్రసాదించితిని. ఇప్పుడు పుత్రుని కోల్పోయిన తండ్రిపడే వ్యధను నీవు అనుభవిస్తున్నావు

''ఓ రాజా! భార్య, ఇల్లు, సంపద, కీర్తి, భోగ్యవస్తువులు, రాజరికము, సేవకులు, బంధువులు - యివన్నీ బాధ, విచారము, భ్రాంతి, భయము, దుఃఖమునకు కారణములు ఒక క్షణమాలోచించు. నీవు యెప్పుడైన యీ సౌధమునై కెక్కి, మేఘములు ఒకదానినొకటి వెంటాడుట చూచితివా? ఒక్కొక్కప్పుడు, అవి పెద్దనగరములో సేవలుగను, పొడవైన గోపురములు గల భవనములుగను కన్పించుట గమనించితివా? నీ ఊహలో యెన్నడైనా శూన్యము నుండి ఒక మహానగరము ఆవిర్భవించినట్లు గమనించితివా? భ్రాంతులు యీ మేము నగరమును గంధర్వనగరి అందురు. ఇది ఊహాశక్తిచేత రూపొందిన నగరము

''నీవెప్పుడు స్వప్నము గాంచలేదా? స్వప్నములో నీవు అందు ఒక పాత్రవని తలంచలేదా? స్వప్నము ముగిసి మెలకువస్థితికి వచ్చిన తర్వాత, స్వప్నములోని అనుభవములు అసత్యమని, మెలకువస్థితిలోని

అనుభవములు నత్యమని భావించెదవు చల్లని గాలి వీచుటతోనే గంధర్వనగరి చెదరిపోయి అది అంతయు అనత్యమని, అటువంటి నగరము లేదని గ్రహించెదవు. నీవెన్నడూ యిట్లు తలంచలేదా? ఈ లోకములోని అనుభవములు కూడ అట్టివే

''ఈ రాజ్యము, సంపద, భార్యలు, యెవరి మరణమునకు విచారించుచున్నావో ఆ పుత్రుడు, యివన్నియు స్వప్నములో కాంచు వస్తువుల వంటివి అని నిజముగా లేవు. మెలకువస్థితిలో నీవు స్వప్న లోకములోని అనుభవములు అనత్యమునని గ్రహించినట్లే, బ్రహ్మస్థితిని చేరినపుడు యీలోకములోని అనుభవములు కూడ స్వప్నలోకములోని అనుభవములవలె అనత్యమని గ్రహించగలవు. ఈ స్వప్నము నుండి తెలివితెచ్చుకుని లెమ్ము. ఈ లోకములో యేదియు సత్యము నిత్యము కారని తెలుసుకొనినచో, నీవు యీ విచారమునుండి తేరుకొనగలవు''

అటుపిమ్మట నారదుడిట్లనెను ''నీకు ఉపనిషత్తులలో నొక మంత్రమును బోధించెదను. ఒకవారము రోజులు నీవు ఆ మంత్రము మచ్చరించిన తర్వాత ఆదిశేషుని చూడగలవు అప్పుడు నీవు ధ్వైతభావము వీడి, ఉత్తమజీవులు పొందిన నర్గతివి పొందగలవు''

నారదుడు తన యోగశక్తిచేత అక్కడి వారందరూ చనిపోయిన రాకుమారుని చూచునట్లు చేసెను. నారదుడతనితో యిట్లనెను ''నీకు అభివందనము. మరణించిన రాకుమారుని ఆత్మవునీవు. నీ బంధుజనమును పరికింపుము నీ తల్లి, తండ్రి, యితరులు మవ్వువారిని విడిచివెళ్ళినందుకు విచారిస్తున్నారు నీవు వదలిపెట్టిన యీ శరీరములోనికి తిరిగి ప్రవేశింపుము నీ తండ్రి నీకు యిచ్చుటకు సిద్ధముగా నున్న యీసంపదను, రాజ్యమును అంగీకరింపుము. ఈ సింహాసనముపై కూర్చుని అందరికీ ఆనందము చేకూర్చుము''.

రాకుమారుని ఆత్మ యిట్లు పలికెను. ''దివ్యమైన ఆత్మ కర్మలలో చిక్కుకొనుటవలన, యీ లోకములో మానవుడుగా, పక్షిగా, లేక మృగముగా జన్మించును. ఆ విధముగా చూచినట్లయితే, యీలోకములో జన్మించిన ప్రతిఒక్కరూ, యెప్పుడో ఒకప్పుడు మరొకరికి పుత్రుడుగానో, తండ్రిగానో, తల్లిగానో, స్నేహితుడుగానో, బంధువుగానో, లేక శత్రువుగానో ఉండియుందురు బంగారము, యితర వస్తువులను అమ్ముట- కొనుటచేత నిత్యము ఒకరి చేతులనుండి మరొకరి చేతులలోనికి మారుచున్నది. అదే రీతిగా, ఆత్మ ఒక శరీరమునుండి మరొక శరీరమునకు, ఒక తండ్రి నుండి మరొకనికి మారుచున్నది. ఈ బంధుత్వము అనిత్యము, అనత్యము. ఈ బంధుత్వము ఉన్నంతవరకు మమకారముండును. కాని ఆత్మకు, శరీరములో ఉంటూన్నప్పటికీ, యీ భ్రాంతి ఉండదు సంబంధము వలననే బాధ జనించుచున్నది. ఇది ఒక బంగారపు కడ్డి వంటిది

''ఉదాహరణకు ఒక బంగారు కడ్డిని తీసుకొనుము. ఈరోజు అది ఒక లోహ పెట్టెలో నున్నది. నిన్నటి దినము అది బంగారువస్తువులు చేయు కంపాలి ఇనుపపెట్టెలో నుండెను. కొన్ని సంవత్సరముల తర్వాత మహారాజు కోశాగారములో నుండును ప్రతిఒక్కరూ బంగారు కడ్డి తమ పెట్టెలో నున్నదందురు అది లోహ పెట్టెకావచ్చును, కంపాలి ఇనుపపెట్టె కావచ్చును, లేక రాజు కోశాగారము కావచ్చును కాని వారు, బంగారు కడ్డికి పెట్టెతోగాని, దాని స్వామితోగాని అనుబంధములేదని గ్రహించలేరు. అదే విధముగా ఆత్మకు యెటువంటి అనుబంధములులేవు. అందుచే బాధకావి, సుఖముగాని ఉండదు. అందుచేతనే శరీరములో నున్న ఆత్మ, శరీరము విడిచిన తర్వాత విచారించదు''. ఆ విధముగా రాకుమారుని ఆత్మపలికి, వారందరి నుండి అదృశ్యమయ్యెను.

ఈ దృశ్యమును చూచి అచ్చెరువొంది, మరణించిన రాకుమారుని మాటలు వినగా, వారి దుఃఖము తొలగిపోయి, నిర్వికారముగ నుండిరి. వారికిగల గొలుసుల బంధము త్రెగుటచేత యెటువంటి బాధయు లేకుండెను ఆ తర్వాత రాకుమారుని మృతదేహమునకు అంత్యక్రియలు జరిపిరి. నవతితల్లులు తమ అకృత్యమునకు పశ్చాత్తాప పడి, పాపవిముక్తికి వ్రతములు చేపట్టిరి.

అంగిరస, నారద మహర్షులు పలికిన పలుకులకు చిత్రకేతు మహారాజు మనస్సు, ప్రశాంత సరస్సువలె, నిశ్చలముగా నుండెను. బురదతోడిండిన సరస్సును విడిచి యేనుగు వెళ్ళినట్లు, రాజు దేశము విడిచి లోకసంచారమునకు వెడలెను.

సప్తమ స్కంధము

75 బ్రహ్మవిద్య

చిత్రకేతు మహారాజు యమునా నదీ తీరమును చేరెను. పవిత్ర నదీ జలములో స్నానమాచరించి ధ్యానమున కుపక్రమించెను అంగిరస నారద మహర్షులు అతని మనసులో మెదలగా, మానసికముగా వారి నావాహన చేసి, మనస్సునందే వారికి నమస్కారములు చేసెను. వెంటనే నారదుడు, అంగిరసునితో ప్రత్యక్షమయ్యెను. ఇది వరలో మంత్రము నుపదేశించెదనని మాట యిచ్చిన ప్రకారము రాజున కామంత్రము నుపదేశించిరి ఆ మంత్రము, రాజు ఆదిశేషుని చేరుటకు సహాయపడునని చెప్పి, రాజును మహర్షిద్వయమూ ఆశీర్వదించి వెళ్ళిపోయిరి.

చిత్రకేతు ఆ మంత్రమును యేడు దినములు, యేడు రాత్రులు నిర్విరామముగా నుచ్చరించెను అతడు కేవలము జలము మాత్రమే ఆహారముగా గ్రహించుచుండెను. ఏడవరోజు రాత్రి అతడు విద్యాధరుడయ్యెను అతని మనస్సు నిర్మలముగా ప్రకాశవంతముగా నుండెను మరికొద్ది రోజులకే భగవంతుని మరొక రూపమైన ఆదిశేషుని చేరెను రాజు పాగడ్తలకు సంతసించి, ఆదిశేషు డిట్లనెను ''నీ భక్తినాకు సంతోషము కలిగించెను. నా వద్ద జ్ఞానము పొందుటకు వెళ్ళమని నారద, అంగిరసులు నీతో చెప్పియున్నారు నీకు బ్రహ్మవిద్యను బోధించి, నీ మనసు నుండి మాయ అనే తెరను తొలగించి నిర్మలము గావించెదను.

''ఈ ప్రపంచమంతయు నే నావరించియున్నాను. నేను ద్రష్టను, దృష్టమును. దర్శన విధానము నేను నేను ద్రష్టను, దృష్టమును, యీ రెండింటికి భేదము లేదు చూచువాని యందును, అతడు చూచు వస్తువు నందును నేను ప్రవేశించి ఉంటున్నాను. ఒకప్రక్క వస్తు ప్రపంచము కలదు; మరొక ప్రక్క యీ వస్తు ప్రపంచము నుభవించు మానవుడు కలడు నిజముగా యీ రెండును ఒకటే. నేనే యీ రెండు రూపములు ధరించుచున్నాను కాని యీ రెండింటికీ భేదము లేకపోవుట సత్యము నేను రెండింటియందు వ్యాపించి యున్నాను. స్వప్నము, స్వప్నము ననుభవించు వానిని ఉపమానముగా తీసుకుని మరికొంత విపులముగా చెప్పెదను.

''మానవుడు నిద్రపోవుచున్నపుడు స్వప్నమందు అనేక వృక్షములు, పర్వతములు, యితర వస్తువులతో కూడిన లోకమును చూచును ఈ స్వప్నలోకమును సృష్టించినది నిద్రించుచున్న మానవుడు, అతని మనస్సు నందు మాత్రమే యీ లోకము కలదు. అతను లేక స్వప్నలోకము లేదు. మరియు, స్వప్నమునందు తాను మెలకువ కలిగియున్నట్లు, లేక స్వప్న ప్రపంచములో ఒకచోట, తాను నిద్రించి యున్న స్థలము కాక, ఉన్నట్లు కంగనును కోసల దేశములో నిద్రించుచున్న వ్యక్తిగాంధార దేశములో యేదో జరుగుచున్నట్లు కనును గనును ఇవన్నియు కలలు గనేవారి సామాన్య అనుభవములు నీ దృష్టిని కొద్దిగా మళ్ళించి, ఆత్మయే కలను గనుచున్నవాడుగా పరిగణించినట్లయితే, యీ లోకమంతయు సామాన్య మానవుడు చూచుదానికి భిన్నముగా నుండును. బ్రహ్మస్థితిని పొందినవానికి, యీ లోకము స్వప్నతుల్యమగును. ఈ లోకమంతయు స్వప్నమును గనుచున్న ఆత్మ సృష్టించుకొన్నది; ఇది నిద్రలో మానవుని మనస్సు సృష్టించు స్వప్న లోకములవలె నుండును ఆత్మ, తాను గనుచున్న స్వప్నము నుండి మేలుకొన్నంతనే, అనగా జ్ఞానోదయము కలిగినదని గ్రహించినం

తనే, యీ వస్తు ప్రపంచమంతయూ మాయ యని గ్రహించును

''మానవుడు మూడు అవస్థలను పొందుచున్నాడు. జాగ్రదవస్థ, స్వప్నావస్థ, నిద్రావస్థ ఇవి ఒకదాని తర్వాత ఒకటి ప్రతి ఒక్కరికీ కలుగుచుండును. జాగ్రదవస్థలో స్వప్న లోకముండదు స్వప్నములో నున్నవుడు జాగ్రత్ లోక ముండదు. నిద్రావస్థలో జాగ్రత్ లోకముగాని, స్వప్నలోకము గాని యుండవు. కాని యీ మూడు అవస్థలందు ప్రత్యేకముగా ఒకటి ఉంటున్నది అది 'నేను మెలకువలో నున్నాను', 'నేను నిద్రించుచూ స్వప్నము గాంచుచున్నాను', 'నేను గాఢ నిద్రలో నున్నాను', అని అంటున్నది. అదియే ఆత్మ, నీలో, నాలో ఉన్నది 'నేను' అందరిలో ఉన్నాను ఈ సత్యమును గ్రహించివట్లయితే సుఖ దుఃఖములకు, యితర ద్వంద్వానుభూతులకుగావి తావు లేదు. ఎందుకనగా అప్పుడు యీ బహుళ ప్రపంచము అదృశ్యమగును. అప్పుడు నీకు సమదృష్టి యేర్పడి అన్నీ ఒకే విధముగా గోచరించును వృక్షము-గడ్డిపోచ, పర్వతము-యినుక రేణువు; ఇవన్నియు ఒకటేయని, ఆత్మ వ్యక్త రూపములని తలచెదవు రెండుమూ ఒకటేయని గ్రహించుట వలన నాలోగల భేదములు కనుపింపవు అన్నింటిలో నేను వ్యాపించి యున్నట్లు గ్రహించగలిగిన స్థితినే బ్రహ్మస్థితి యందురు

''ఈ సత్యము తెలియనంతవరకు జీవుడు యీ వస్తు ప్రపంచములో కొట్టు మిట్టాడుచుండును సత్యమును యెఱుగ కుండుట చేత, ద్వంద్వములకు లోబడి బాధల ననుభవించును అందుచే ద్వైని పెంపొందించుటకు యత్నించవలెను. దీనివలన అన్నింటియందు సమదృష్టి కలుగును బ్రహ్మవిద్య యందు ఆరితేరిన వారికి అన్నియూ ఒకే విధముగా గోచరించును

''జ్ఞానవంతులు మొదట వైరాగ్యము నలవరచుకొనవలెను ఇది స్వేచ్ఛను అనగా బ్రహ్మస్థితిని పొందుటకు మొదటి మెట్టు

''మానవులు లోకములో సుఖప్రాప్తికి, దుఃఖ నివృత్తికి తీవ్రముగా ప్రయత్నించెదరు వారు చేయు కర్మలన్నిటికీ యిదే ధ్యేయము. కాని, చిత్రమేమనగా వారు ఆశించినది లభ్యమగుట లేదు వారికి సుఖప్రాప్తిగాని, దుఃఖ నివృత్తిగాని కలుగుట లేదు మానవుడు తీవ్రముగా ప్రయత్నము చేసి పొందవలసినది ఒకే ఒక్కటి: అది మూడు అవస్థలందు ఉండువది. ఓ రాజా! ఈ సత్యమే 'నేను' అని గ్రహింపుము. వాయుందే మానవుని మనస్సు లగ్నము కావలెను. నన్ను ధ్యానించుము.

''నేమ యింతవరకు బోధించిన దానిని చక్కగా తెలిసికొనినచో, నీవు నన్ను చేరుకుని నాలో ఐక్యము కాగలవు''.

అటుపిమ్మట ఆదిశేషుడు అదృశ్యమయ్యెను. రాజు వర్ణింప సాధ్యముకాని శాంతిని పొందెను ఇంకెపుడూ తనకు విహారము కలుగదని గ్రహించి మిక్కిలి ఆనందించెను ఆకాశములో యెగురగలిగే రథమునెక్కి చిత్రకేతుడు ప్రయాణము చేసెను అనేక వేల సంవత్సరములు అతడట్లు నిర్విచారముగా యెట్టి బంధములు లేక సంచరించెను భగవంతుని కీర్తించుచూ కాలమును వెళ్ళబుచ్చెను

76 సతీదేవి శాపము

ఒకప్పుడు మహాదేవుని నివాసమైన కైలాస పర్వతము మీదుగా ప్రయాణించుచుండగా, చిత్రకేతుడు మహాదేవుని ప్రకాశవంతమైన రూపమును చూచెను. నారాయణుడు తనకు ప్రసాదించిన రథము మండి, చిత్రకేతుడు కైలాస పర్వతమును, అందు ప్రమథగణములు మహాదేవుని చుట్టూ చేరియుండగా చూచెను. మహాదేవుడు ఋషులందరి మధ్య కూర్చుండెను. అతని ఒడిలో సతీదేవి కూర్చుని యుండెను. ఒక చేతితో మహాదేవుడామె నాలింగనము చేయుచుండెను ఇది చూచి చిత్రకేతుడు విరగబడి, వారందరికీ వినబడునంత గట్టిగా నవ్వెను చిత్రకేతుడు యిట్లనెను. ''మహాదేవుడిట్లు చేయుట చాల ఆశ్చర్యముగా నున్నది అతడు యీ లోకమునకు ప్రభువని అందురు అతడు అందరకూ గురువుగా ప్రసిద్ధివొందెను. అతడు ఋషుల సమావేశమునకు అధ్యక్షత వహించుచుండెను మరి నేను చూచునదేమి? బాహాటముగా అందరి సమక్షములో, తన భార్యతో రతికేళి జరుపుచుండెను సన్యాసి వస్త్రములు ధరించి, జడలు కట్టిన వెంట్రుకలతో, పవిత్ర శాస్త్ర గ్రంథములు నెరిగియూ, యీ మహాదేవుడు, అజ్ఞాని కుసంస్కారుడైన సామాన్య మానవునివలె, అందరిలో తన భార్యతో రతికేళి జరుపుచున్నాడు ఎందుచేత? అజ్ఞానులు కూడను సిగ్గు విడచి యిట్లు ప్రవర్తింపరు రహస్యముగా భార్యతో రతి సలిపెదరు మరి యీ దృశ్యము నెట్లు అర్థము చేసుకొనవలెను?''

ఈ మాటలను మహాదేవుడు విని ఊరకుండెను. అతడు నవ్వుచు మౌనముగా నుండుట జూచి, యితరులుకూడ అట్లే మౌనము వహించిరి ఎవ్వరూ ఒక్కమాట కూడ పలుకకుండిరి. కాని సతీదేవి రాజు మాటలను విని సహించలేకపోయెను తనకు గల ఇంద్రియ నిగ్రహము యితరులకు లేదని గర్వముతోనున్నాడని సతీదేవి తలచి, అతని కొక గుణపాఠము నేర్పి అతని గర్వము నణచవలెనని భావించెను. ఆమె కనులు క్రోధముతో యెర్రబడగా యిట్లనెను ''ఈ మనిషి చాలా గొప్పవాడనుకుని మనవంటి 'సిగ్గులేని' వారలకు ప్రవర్తనా నియమావళిని బోధించుట కర్హుడ ననుకొనుచున్నాడు.

''బ్రహ్మ, బ్రహ్మ పుత్రులైన భృగు నారదుల సందేశమును వినినవారు, తదితరులు యిక్కడ చేరియున్నారు వీరికెవరికీ ప్రవర్తన తీరు తెలియదనియూ, తనకొక్కనికే తెలుసుననుకొనుచున్నాడు ఇప్పుడే కళ్లు తెరిచిన యీ రాజు, వీరంతా మూర్ఖులని, నా భర్త మహాదేవుడు గౌరవమునకు అనర్హుడని భావించుచున్నాడు ఈ రాజు గర్వము నణచవలసిన సమయము వచ్చినది; ఇతనిని శిక్షింపక తప్పదు ఇతడు నారాయణుని పాదముల దరిదాపులలో నుండుటకేమాత్రము అర్హత లేదు అందుచేత, ఓ చిత్రకేతూ! నీ అహంకారమునకు శిక్షగా, నీవు అసుర జాతిలో జన్మించవలసినదిగా శపించుచున్నామ''.

చిత్రకేతు మహారాజు రథము దిగి, వినయపూర్వకముగా సతీదేవికి ప్రణమిల్లెను అతడిట్లనెను ''జగజ్జననీ! ఈ రెండు చేతులు జోడించి నీ శాపము స్వీకరించెదను. మానవుడు, యిదివరలో తాను చేసిన కర్మలకు ఫలితమును భగవంతుడు నిర్ణయించును మానవుడనే జంతువు మాయచేత భ్రాంతిలో చిక్కుపడి, యీ సంసార వలయములో గిరగిర తిరుగుచూ, బయటపడు మార్గము తెలియక, ఒక దాని వెంట ఒకటి వచ్చే సుఖ దుఃఖముల ననుభవించుచుండును ఈ ద్వంద్వములతో ఆత్మకు యెట్టి సంబంధము లేదు ఇతరులెవరూ వీటిని కలిగించలేరు అనంత ప్రవాహముగా భ్రాంతితో నిండిన యీ లోకములో, శాపమునకు, వరమునకు ఒక స్థానమున్నదా? స్వర్గమేది? నరకమేది? సుఖమేది? దుఃఖమేది? పరమాత్మ, మాయచేత జీవులను

సృష్టించుము అతడే వారికి బంధమును, బంధ విముక్తిని యేర్పరచును. కాని పరమాత్మ పీటి కతీతముగా నుండుము. అతనికి ఒకరిపై రాగము మరియొకరిపై ద్వేషము లేవు. అతనికి బంధువులుగాని, స్నేహితులుగాని లేరు. అతని కన్నియు ఒకే విధముగా గోచరించును. అతనిలో ద్వంద్వములు లేవు. తల్లీ! నీవు నాకు శాపమిచ్చివందుకు నీపై నాకు కోపము లేదు. శాపమును ఉపసంహరించమని గాని, మార్చమని గాని అడుగను. నా మాటలు కష్టము కల్గించినచో నన్ను మన్నించవలెను''.

వారిద్దరకూ నమస్కరించి, చిత్రకేతుడు, రథమునెక్కి ముఖముపై చిరునవ్వు చిందగా అక్కడ నుండి వెళ్ళిపోయెను

మహాదేవుడు చిరునవ్వుతో రాజును గమనించుచుండెను అతడు సతీదేవివైపు తిరిగి యిట్లనెను. ''నారాయణుని భక్తుల గొప్పదనమును చూచితివా? వారిని యేదియు కలుషితము గావించలేదు నారాయణుని భక్తులకు స్వర్గము, నరకము, శాపము, వరము, అన్నియూ సమానమే. వారు యెట్టి ఉద్రేకములకు లోనుకాకుండ, యెక్కడ ఉన్నప్పటికీ శాంతముగా నుండెదరు వారికి అన్నియు ఒక్క రీతిగనే గోచరించును అతడు బ్రహ్మవిద్యలో నిష్ణాతుడు ద్వంద్వముం కతీతుడు. అతని ముఖములోని ప్రశాంతతను చూడుము అట్టి వానికి దారుణమైన శాపము నిచ్చితివి''. సతీదేవి కోపము అణగారగా, ఆమె చిత్రకేతుని, అతని ప్రశాంత వదనమును గాంచెను చిత్రకేతువకు తిరిగి శపించగల శక్తియుండినప్పటికీ, అతడు ఆమెను శపింపకుండెను ఆమె శాపమును ప్రశాంత వదనముతో స్వీకరించెను.

ఆ చిత్రకేతుడు, సతీదేవి శాప కారణముగా, వృత్రుడుగా జన్మించెను

77 మరుత్తుల జననము

నారాయణుని సహాయ సంపత్తులతో ఇంద్రుడు అసురులను సంహరించునపుడు, దితికి విచారమును కోపమును వచ్చెను తోబుట్టువులను చంపిన, ఇంద్రియలోలుడు, క్రూరుడు, పాపాత్ముడు అయిన ఇంద్రుడు మరణించవలెనని ఆమె నిశ్చయించుకొని, యిట్లనెను ''ఈ ఇంద్రుడొక మూర్ఖుడు తన ప్రాణమును సంరక్షించుకొనుటకు ధర్మ సూత్రములను విస్మరించెను రాజు కావచ్చు, పాలకుడు కావచ్చు, దేవత కావచ్చు. అందరి శరీరము ఒకటి కాదా? మరణించిన రెండు మూడు రోజుల తర్వాత యీ శరీరము గ్రద్దలకు, నక్కలకు, పురుగులకు విందగును. శరీరమును రక్షించిన, పిడికెడు మాత్రము బూడిద మిగులును అటువంటపుడు, యీ శరీర రక్షణము కొరకు పాపములు చేయుట మూర్ఖత్వము, స్వార్థము కాదా? ఈ ఇంద్రుని చంపుటకు నేనొక పుత్రుని బడయుదును ''

దితి తన భర్త కశ్యపునకు తన కోరికను తెలిపి అది నెరవేరునట్లు సహాయపడవలసినదిగా అర్థించెను. ఆమె భర్తనుండి వాగ్దానము పొందుటకు ఒక కుతంత్రమును ప్రయోగించెను. ఆమె భర్తకు చాల రోజులు అతడు మెచ్చుకునే టంతగా సపర్యలు గావించెను కశ్యపుడు సంతసించి యిట్లనెను. ''నీవు చేసిన సపర్యలు నాకెంతో సంతోషము కల్గించినవి. నీవు యేమి కోరిన దాని నొసగుదును. నన్ను అడుగుము''. అప్పుడామె

తనకొక పుత్రుడు కావలెనని, అతడు ఇంద్రుని సంహరించవలెనని కోరెను. ఆమె యిట్టి అపవిత్రమైన కోరిక కోరినందుకు కశ్యపుడు చాల చింతించెను. అవాలోచితముగా చేసిన వాగ్దానమునకు అతడు పరితపించెను కాని మాట వింబెట్టుకొనదలచి అతడిట్లనెను ''నేను ఒక వ్రతము చేయు మంత్రములను నీకు బోధించెదను. ఒక సంవత్సర కాలము నీవు ఆ వ్రత నియమములను శ్రద్ధగా పాటించవలెను. ఇది చాల కఠినమైనది. నీవు తుచ తప్పకుండా నా సూచనలను అనుసరించవలెను. నీవు అట్లు చేసినచో, సంవత్సరము తర్వాత నీ ప్రార్థనలకు సమాధానముగా ఒక పుత్రుడు కలుగగలడు''. ఆ తర్వాత పుంసవనమనే వ్రతమును కశ్యపుడు దితికి బోధించెను.

దితి తన గర్భములో కశ్యప కుమారుడు పెరుగుచుండగా, భర్త ఉపదేశించిన వ్రతమును విష్ణులో ఆచరించుచుండెను ఇట్లుండగా ఇంద్రుడు దితి ఆగ్రహమును తెలుసుకొనెను ఆమె ఆచరించు వ్రతమును, ఆమెకు పుట్టబోయే కొడుకు తనను సంహరించునని ఇంద్రుడు తెలుసుకొనెను ఇంద్రుడు దితి వద్దకు వచ్చి ఆమెకు సేవచేయు భారమును వహించెను. ప్రతిరోజూ అతడు పుష్పములు, ఫలములు, సమిధలు, కుశగుచ్ఛములు ఆమె చేయు వ్రతము కొరకు తెచ్చుచుండెను. ఆమె అవసరములకు పరిశుద్ధమైన జలమును తెచ్చుచుండెను. ఆమెను నిత్యము గమనించుచు ఆమె తోడనే ఉండజొచ్చెను అతని సేవాభక్తిని దితి మెచ్చుకొనెను. స్త్రీ సహజమైన వాత్సల్య గుణము కలదగుటచేత, అతని సేవాభక్తిలో దాగియున్న కుయుక్తిని ఆమె పసిగట్టలేకపోయెను. ఆమె విశ్రాంతి పొందుచు వ్రత నియమనిష్ఠలను ఉల్లంఘించు తరుణము కొరకు ఇంద్రుడు వేచి చూచుచుండెను వేటగాడు యెరకొరకు వేచియున్నట్లుగా నుండెను అత డెంతగా ప్రయత్నించినప్పటికీ, ఆమె ఒక క్షణము కూడా విశ్రాంతి తీసుకొనకుండెను. కశ్యపుని సూచనలను ఆమె అతి శ్రద్ధగా పాటించుచూ యెట్టి పొరపాటును చేయకుండెను అయినప్పటికీ ఇంద్రుడు తన ప్రయత్నము విరమించలేదు.

చిట్టచివరకు ఇంద్రుని ఓర్పు ఫలించెను ఒకరోజు, ఆమె వ్రత నియమనిష్ఠలకు బాగా అలసి యుండెను. పైగా ఆమె ప్రసవించు దినములు దగ్గరకు వచ్చినవి. అనఘట చేత, ఆమె స్నానమాచరించక, ఆచమనము చేయక ఒకనాటి సాయంత్రము నిద్రపోయెను ఇది భగవంతుడు తన కొసగిన మహదవకాశమని ఇంద్రుడు తలంచెను తన యోగశక్తిచేత ఆమె గర్భములో ప్రవేశించెను. బంగారు వర్ణములో రూపమేర్పరచుకొనుచున్న శిశువుమ చూసెను. తన వజ్రాయుధముచే ఆ శిశువుని యేడు ముక్కలు చేసెను ఆ విధముగా ముక్కలైన శిశువులు రోదింప మొదలిడిరి అతడు 'మా రుద' అనగా యేడవవద్దు అని పలికెను. ఒక్కొక్క ముక్కను తిరిగి యేడు ముక్కలు చేసెను. అట్లు ముక్కలైన శిశువులు చేతులు జోడించి యిట్లనిరి. ''ఇంద్రా! మేము నీకు సోదరులము. నీవెందుకిట్లు చేయుచున్నావు?'' ఇంద్రుడు వారికిట్లు సమాధానమిచ్చెను. ''మీరు భయపడవలదు మీరు నాకు సోదరులుగా ఉండుటకొరకే యిట్లు చేసితిని. మీరు నాతో దేవగణములో మరుత్తులను పేరుతో నుండగలరు''

దితి నిద్రనుండి లేచి తాను కుమారులను ప్రసవించినట్లు గ్రహించెను వారు అగ్నివలె ప్రకాశించుచు ఇంద్రుని ప్రక్కనే యుండిరి. ఆమె వారినైపు, ఇంద్రునినైపు తిలకించి చూచెను. ఆమె యిట్లనెను. ''ఇంద్రా! ఈ కఠినమైన వ్రతమును నిన్ను చంపు కుమారుని గనుటకు ఆచరించుచున్నాను. నలుబది తొమ్మిది పుత్రులెట్లు కలిగిరి? అబద్ధము లాడి నన్ను మోసపుచ్చకు. నీవు సత్యము పలుకగలిగినచో వారు చెప్పుము''. ఇంద్రుడామెతో నిట్లనెను. ''అమ్మా! నీవు నన్ను క్షమింప వేడెదను. నీ ఆగ్రహము నుండి నన్ను నేను

రక్షించుకొనుటకై, నీ గర్భములో ప్రవేశించి పుట్టబోవు శిశువును నాశనము చేయుటకు ప్రయత్నించితిని. కాని నా వజ్రాయుధముతో ఆ శిశువును ముక్కలు చేసినప్పటికీ అది చావకుండెను. ఈ ఘోరము చేసినందుకు నన్ను మన్నించి క్షమించవలెను. నీ పాదములకు నమస్కరింతును. ఇది చాలా క్రూర కృత్యమని నేనెఱుగుదును, కాని అమ్మా! జీవించవలెనన్న కోరిక ప్రతివారి హృదయమునందూ ఉండును. అదియే నేనిట్లు చేయుటకు కారణము. నీ పుత్రులందరూ జీవించి యున్నారు. నేను వారిని సంహరించలేకపోతిని''.

ఇంద్రునిపై దితి ఆగ్రహము యిగిరిపోయెను. ద్వేషము కూడ మటుమాయమయ్యెను. ఆమె యిట్లనెను. ''విధి వక్రించుట చేత కఠినమైన వ్రతము వాచరించుటలో ఒక క్షణ కాలము మైమరచి నిద్రించి, వ్రత నియమము నుల్లంఘించితిని. ప్రతిరోజూ అతి జాగ్రత్తగా వర్తించే నేను, యీ రోజు తప్పు చేసితిని. ఇది నా అజాగ్రత్త కారు. నారాయణుని మాయచేతనే యిట్లు జరిగినది. నా శిశువుకు తండ్రి అమృతత్వము ప్రసాదించుటచేత, నీ వజ్రాయుధము శక్తిలేనిదయ్యెను. నీవు కోరుకున్న దానిని నీవు సాధించినావు. నా శిశువు మరణించకుండుట నా అదృష్టము''

కొన్ని క్షణములు దితి మౌనముగా నుండెను. ఇంద్రుడు తలవంచుకుని, వణకుచున్న చేతులు జోడించి వినబడియుండెను. ఒక సాధుస్త్రీ యొక్క శాపము మృత్యువుకన్న తీవ్రమైనది. ఆమె ఆగ్రహమెంత తీవ్రమైనదో ఇంద్రునకు తెలియకుండెను.

దితి తనను తాను నముదాయించుకొనెను. క్రోధము, ద్వేషము ఆమె నుండి నిష్క్రమించగా, ఆమె యిట్లనెను. ''భగవదిచ్ఛను యెవరూ దాటలేరు. నా యీ పుత్రులను నీతో తీసుకువెళ్ళుము, వారు నీకు సహచరులుగా నుందురు. వారు అసుర జాతిలో జన్మించినప్పటికీ, నీ వలెనే వారందరివి దేవతలుగా పరిగణింతురు''.

78 యుధిష్ఠిరుని సందేహము

యుగములలో మూడవదైన ద్వాపరమందు, పాండవాగ్రజుడైన యుధిష్ఠిరుడు రాజసూయయాగము జరిపెను. యాగము పూర్తియైన పిమ్మట పాండవులు, అతిథులలో కెల్ల మిక్కిలి శ్రేష్ఠుడైన శ్రీకృష్ణుని, పూజించిరి. ఇందుకు చేది రాజైన శిశుపాలుడు మండిపడెను. శిశుపాలుడు కృష్ణుని నిందించుచు మాట్లాడెను. అతని నిందాఘాతము నరికట్టుటకు, కృష్ణుడతనిని సంహరింపవలసి వచ్చెను. మరణించిన తర్వాత శిశుపాలుని శరీరము నుండి వెడలిన ప్రాణము శ్రీకృష్ణుని పాదములపై సూటిగా వెళ్ళి అక్కడ అదృశ్యమయ్యెను. కొద్దిమంది మాత్రమే ఈ దృశ్యము చూడగలిగిరి. శిశుపాలుని శరీరము నుండి వెడలిన వెలుగు శ్రీకృష్ణుని పాదముం దిక్కుగా వయనించి, అతని పాద పద్మముల చెంత మోక్షము పొందెను. దీనిని చూసిన కొద్దిమందిలో ఒకడైన యుధిష్ఠిరుడు వెంటనే నారదుని యిట్లడిగెను. ''మహాప్రభూ! శిశుపాలుడు భగవంతునిలో ఐక్యమగుట చాలా చిత్రముగా నున్నది.

''భగవంతునికి భక్తులుగా నున్నవారు, భగవంతుని పాదముల ధ్యాన తప్ప అన్యచింత లేనివారు కూడా సులభముగా భగవంతుని చేరలేకపోవుచున్నారు. కాని యీ శిశుపాలుడు, కృష్ణుని ద్వేషించు పాపాత్ముడు,

యెప్పుడూ కృష్ణుని నిందించే శిశుపాలుడు కృష్ణునిచే నిహతుడై, కృష్ణుని పవిత్ర పాదముల చెంత చోటు చేసుకోగలిగినాడు. నుడిగాలిలోని ఘంటవలె నా మనస్సున్నది శ్రీకృష్ణుని నిరంతరము నిందించు శిశుపాలుడు వరకమునకు వెళ్ళక, భగవంతుని పాదముల చెంత ఆశ్రయము నెట్లు పొందగలిగెనో వివరించి చెప్పగోరెదను''. నారదుడిట్లు సమాధానమిచ్చెను. ''యుధిష్ఠిరా! నీ ప్రశ్న సముచితమైనది. కృష్ణుని నిందించువాడు యెందుకు శిక్ష పొందలేదని నీవు తెలుసుకొన గోరుచున్నావు. బహుశః నీవిప్పుడు చెప్పబోవునది నీకు తెలియకపోవచ్చు.

''మానవమానములు, నిందాస్తుతులు యీ శరీరముతో కూడినవి. మానవ శరీరములోనున్న వ్యక్తికి యిట్టి భావములు కలుగుచుండును. హృదయములో 'నేను', 'నాది' అను భావములు స్థిరపడినపుడు, అహంకారము చేత స్తుతించినపుడు పొంగుట, నిందించినపుడు క్రుంగుట జరుగును. ఈ అహంకారమే యితరులు హానిచేసినపుడు శిక్షించవలెనని, ఉపకారము చేసినపుడు ప్రతిఫల మొసగవలెనని తలంచును కాని భగవంతుడు వీటి కతీతుడు నీ వనుకునే యీ అపనిందలు భగవంతుని యేమాత్రము బాధించవు. నిందించిన వారిని శిక్షించుటలో కుతూహలము కూడ చూపడు అటులనే తనను పొగడువారిని స్వర్గమునకు పంపించుటయూ జరుగదు భక్తి సూత్రములు, భగవంతుని చేరు మార్గము అపారాణమైనవి, ఆకర్షకమైనవి. దీనిని నీకు విశదపరచెదను.

''నిత్య ద్వేషము, నిత్యభక్తి, నిత్యానురాగము, లేక నిత్యము భగవంతునిపై అపేక్ష ఇవన్నియూ భగవంతుని దృష్టిలో ఒక్కటే, వారిని భగవంతుడు రక్షించును. భగవంతుని చేరు అనేక మార్గములలో యివికొన్ని. భగవంతుని నిరంతరమూ తలచుటే అంతిమ ధ్యేయము. భక్తి, భయము, అనురాగము, కోరిక, ద్వేషము, యివన్నీ భగవంతుని చేరుటకు మార్గములు రెక్కలు పురుగు మట్టి పురుగును కన్నము ఉన్న గూటిలో నుంచి దానిని కుట్టుచుండునని నీకు తెలిసిన విషయమే. రెక్కల పురుగు తనను కుట్టునన్న భయముతో మట్టిపురుగు నిత్యము రెక్కల పురుగునే తలంచుటచేత, కొన్ని రోజులకు మట్టిపురుగు రెక్కల పురుగుగా రూపొంది గూడును ఛేదించుకుని బయటకు వచ్చును. అదే విధముగా నిత్యము భగవంతుని ద్వేషించుట చేత, అతని రూపము మనమలో స్థిరపడును. ఆ విధముగా వారి పాపములు తొలగి మనస్సు పరిశుద్ధమై నారాయణుని పాదములు చేరుకొందురు. భగవద్ద్వేషము ఒక రకమైన సంభ్రమ యోగము, యిది భగవంతుని చేరుటకు దగ్గర మార్గము. భక్తుడు నారాయణుని చేరుటకు దీర్ఘకాలము పట్టగా, భగవద్ద్వేషి తక్కువ కాలములో భగవత్సారములమ చేరుట విశేషము! భక్తులెవే, కోరిక, ద్వేషము, భయము, రాగము కూడ భగవంతుని చేరుట కనువైన మార్గములు

''కృష్ణునిపై కాంక్షతో గోపికలు రాత్రింబగళ్ళు తలచుచుండిరి. వారు ముక్తి పొందెదరు. మేము భక్తితో నిరంతరము భగవంతుని తలంచుటచేత మాయా ప్రపంచము నుండి స్వేచ్ఛను కనుగొనినాము కృష్ణుడన్న కంసునకు భయము. ఆ భయము చేత రాత్రి పగలూ కృష్ణుని తప్ప యింకెవరినీ తలంపకుండెను అతడు కృష్ణునిచే హతుడై అతని పాదముల చెంత చోటు చేసుకొనెను. కృష్ణునకు యాదవులందరూ బంధువర్గములోని వారగుటచేత, వారు ప్రేమతో కృష్ణుని తలంచుచుండిరి. వారి సమయ మానస్నమైపుడు ముక్తిని పొందుదురు. నీవు, నీ సోదరులు కృష్ణునిపై విపరీతమైన అనురాగము కలిగియుండుటచేత కృష్ణుని యెల్లప్పుడూ చింతించుచున్నారు మీకు కృష్ణుని పాదముల యెడ స్థానము తప్పక లభించగలదు గమ్యము ప్రధానము కాని, దానిని చేరు మార్గములు కాదు మానవుని తలంపులు భగవంతునిపై స్థిరముగా కుదిరినచో అతడు తప్పక ముక్తి పొందగలడు శిశుపాలుడు ప్రత్యేకమైన వరమును పొందియున్నాడు. భగవంతునిపై ద్వేషము కలిగి అతనిచే

నిహతుడైన తర్వాత తిన్నగా భగవంతుని నివాసమైన వైకుంఠము చేరునట్లుగా వరమును బడసియున్నాడు. పురాణ కాలములో నారాయణుని ద్వారపాలకులైన జయ విజయులు, సనకసనందనాది ఋషులచేత భూమి మీద జన్మించునట్లు శాపము పొందినపుడు, వారికి జన్మ బంధముల నుండి విముక్తికలిగించెదనని నారాయణుడు అభయమిచ్చినాడు. వారు భూమిపై జన్మించి నారాయణునిపై విపరీతమైన ద్వేషము కలిగి యెల్లపుడూ నారాయణునే చింతించుటచేత, స్వేచ్ఛ లభించునని వారికి నారాయణుడు చెప్పెను.

''వారు కృతయుగమునందు హిరణ్యాక్ష, హిరణ్యకశిపులుగాను, త్రేతాయుగములో రావణ కుంభకర్ణులు గాను, ద్వాపరమందు శిశుపాల దంతవక్త్రులుగాను మూడుసార్లు యీ భూమిపై జన్మించిరి. ఇప్పుడు శిశుపాలుడుగా మూడవ జన్మ అంతమొందుటచేత, చాల కాలము క్రిందట యెచ్చటి నుండి బహిష్కృతుడ య్యేవో తిరిగి ఆ వైకుంఠమును చేరుకొనెను. త్వరలోనే దంతవక్త్రుడు అతని ననుసరించగలడు''.

యుధిష్ఠిరుడిట్లనెను. ''వారి గురించి మరికొంత విపులముగా చెప్పవలెను. వారిద్దరి గాధ లలో కుతూహలము రేకెత్తించుచున్నది''.

నారదుడిట్లు చెప్పెను. హిరణ్యాక్ష హిరణ్యకశిపులు దితి పుత్రులు. సముద్రము నుండి భూమిని వెలికి తీసుకువచ్చినపుడు వరాహావతారము దాల్చిన నారాయణుడు హిరణ్యాక్షుని సంహరించెను. హిరణ్యాక్షుడు నారాయణునితో పోరాడి అతనిచేత నేలగూలెను''.

79 హిరణ్యకశిపుడు

నారాయణుడు వరాహ రూపములో తన సోదరుని సంహరించుట చూచిన హిరణ్యకశిపునకు తీవ్రమైన కోప విచారములు కలిగెను. అతని కనులు యెర్రబడెను, వణకుచున్న పెదవులను పళ్ల మధ్య అదిమిపెట్టెను. త్రిశూలమును చేత ధరించి అతడిట్లనెను. ''స్నేహితులారా! నా సోదరునకు సంభవించిన ఘోరమైన మృతి మీరందరూ యెఱుగుదురు. మనకు బద్ధశత్రువైన నారాయణుని చేత అతడు నేలగూలెను. ఇది నేను సహించలేను. ఈ త్రిశూలమును నారాయణుని హృదయములో గ్రుచ్చి, ఆ రక్తముతో చనిపోయిన నా సోదరునికి శాంతిని చేకూర్తును. అప్పుడే నన్ను నిలువునా దహించుచున్న యీ బాధ నమసిపోగలదు. నారాయణుడు మరణించగానే, అతని భక్తులు, చెట్టుకు చుట్టుకున్న లతలు చెట్టు సమూలంగా పెరికివేసిన పిదప యెండిపోయినట్లు, వారికి వారే మరణించి రాలిపోవుదురు. ఇప్పుడు మీరు నేను చెప్పినట్లు చేయవలెను. బ్రాహ్మణ క్షత్రియులతో నిండిన యీ భూమి మీద తపస్సు, యజ్ఞము, ధ్యానము చేయువారందరినీ నాశనము చేయండి. ధర్మమునకు నిలయుడైన నారాయణుడు, యెక్కడ యజ్ఞ యాగములు జరుగునో, యెక్కడ బ్రాహ్మణులు చేరి తమ నిత్య విధులను ఆచరించుదురో, యెచ్చట దేవతలు ఉందురో, అక్కడ ఉండునని చెప్పుదురు. ఎక్కడెక్కడ బ్రాహ్మణులు, గోవులు, నున్నారో, వైదిక కర్మలు వేద విహితముగా జరుగునో అక్కడకు వెళ్ళి వాని వన్నింటినీ నాశనము గావింపుడు. అన్నింటినీ దగ్ధము చేయుడు. ప్రతి ఒక్కరినీ చంపివేయుడు. పవిత్ర వృక్షములను పెరికి పారవేయుడు. నారాయణునికి నిలువ నీడ లేకుండ మీరు చేయగల్గినరంతా చేయవలెను''.

ప్రభువు ఆజ్ఞానుసారము అసురులు ప్రతి ఒక్కరివి వేధింప దొడగిరి నగరములు, గ్రామములు, గోశాలలు, పూల తోటలు, ఋషులు నివసించు ఆశ్రమములు, భూములు, గృహములు, సర్వస్వమూ వారిచే ధ్వంసమయ్యెను గుసగుసలు, బిల్లెములు మున్నగు పరికరములతో గోపురములను, దేవాలయములను, నగర ప్రాకారములను, భవనములను కూల్చి నేలమట్టము చేసిరి. వంతెనలను, రహదారి మార్గములను పగులగొట్టిరి నారాయణునకు పవిత్రమైన మామిడి మొదలగు ఫల వృక్షములను వరికి నేల గూల్చిరి నారాయణునకు పేద ప్రజలు ప్రీతి పాత్రులగుటచేత, వారి గుడిసెలను తగులబెట్టిరి.

అసురులచే బాధలు పడుచున్న దేవతలు స్వర్గమును వదలిపెట్టి యీ భూమి మీద మారు వేషములతో సంచరించుచుండిరి. హిరణ్యాక్షుని మరణమునకు పరితపించుచున్న బంధువులను హిరణ్యకశిపుడు ఓదార్చుచుండెను వారితో అతడిట్లనెను ''ఒక గొప్ప వీరుని మరణమునకు విచారించుట సరియైనది కాదు. యుద్ధములో మరణమును వీరులు కోరెదరు. పురాతన కర్మ ఫలితముగా యిద్దరు జన్మనెత్తిరి వారి కర్మ వనుసరించి యీ జన్మలో వారికి యెడబాటు సంభవించినది కలియుట, కొంతకాలము కలిసి జీవించుట ఒక ఉత్సవములో కలుసుకొనుట వంటిది. మరణించని వాని ్నరని చెప్పగలను ఆత్మ నిత్యము, శుద్ధము, అనశ్వరము ఇది శరీరములో నివసించునప్పటికీ, దానికి భిన్నమైనది. శరీరమును ధరించు ఆత్మ మానవ గుణములు కలిగియుండును శరీరము మరణించగానే ఆ వ్యక్తి మరణించినట్లు భావించెదరు. కాని అది సరికాదు సుఖదుఃఖములు, యితర ద్వంద్వానుభూతులు రక్త మాంసములతో నిండిన యీ శరీరమునకు సంబంధించినవి కాని, ఆత్మకు సంబంధించినవి కావు నదీ తీరమున నున్న చెట్ల నీడను నది జలములో మీరు కాంచ లేదా? నదిలో నీరు కదులుచున్నపుడు, చెట్ల నీడ కదలుచున్నట్లు గోచరించును కాని చెట్లు, వాని నీడలు స్థిరమైనవి వానికి కదలిక లేదు గిరగిర తిరిగే మానవునకు ప్రపంచమంతయూ తిరుగుచున్నట్లు కన్పించును కాని అట్లు జరుగుట లేదు అదే విధముగా, యీ శరీరము కప్పియున్న ఆత్మ మానవులకు కలుగు భావోద్వేగములను అనుభవించుచున్నదని తలచెదము కాని అది సత్యము కాదు స్వేచ్ఛగా నున్న ఆత్మ, శరీరమందు కట్టుపడిన ఆత్మ వేర్వేరుగా గోచరించును కట్టుపడిన ఆత్మ శరీరముతో కూడి యుండుటచేత, మానవులకు కలిగే సామాన్య అనుభవములు - విడిపోవుట, కలియుట, జన్మించుట, మరణించుట, మనస్తాపము, దుఃఖము, మున్నగునవి - ఆత్మ అనుభవించుచున్నట్లు భావించెదము కాని బుద్ధి ఉపయోగించి తెలుసుకొనినచో అట్లు గాదని స్పష్టమగును. శరీరమునకు భిన్నముగా నున్న ఆత్మకు మానవుని భావములతో గాని, అనుభవములతోగాని సంబంధము లేదు మీ విచారమును వదలిపెట్టి, మనము చేయు కార్యము గురించి యోచింపుడు నా సోదరుని మరణమునకు ప్రతీకారముగా నారాయణుని నాశనము చేయు మార్గములను కనుగొనెదను''

80 హిరణ్యకశిపునకు వరప్రసాదము

హిరణ్యకశిపునకొక కోరిక యుండెను. అతడు అజేయుడుగను, మరణము లేకుండగను ఉండవలెనని తలచెను ఈ ముల్లోకములకు ఏకైక ప్రభువుగా నుండవలెనని అతని కోరిక తన కోరిక నెరవేరుటకు తపస్సు చేయ నిశ్చయించుకొనెను తీవ్రముగా తపస్సు చేసి, తపశ్శక్తిచేత బ్రహ్మదేవుని మెప్పించి అతనిచే వరములను పొందవచ్చునని భావించెను మందర పర్వతమునకేగి, అనేక సంవత్సరములు ఏకాగ్రతతో తీవ్రముగా తపస్సు

చేసెను అతడు తీవ్రమైన తపస్సు చేయుచున్నపుడు, దేవతలు మారువేషములు తీసివేసి తిరిగి స్వర్గము చేరుకొనిరి రోజులు గడిచిన కొలది హిరణ్యకశిపుని తపస్సు తీవ్రత పెచ్చెను ఆ తీవ్రత వలన అతడు మిట్ట మధ్యాహ్నపు సూర్యుని వలె ప్రకాశించు చుండెను. అతని శిరస్సున గల ప్రతి జట ముడి అగ్ని వెళ్ళగక్కు చున్నట్లుండెను లోకమంతయు తపస్సు తీవ్రతకు వేడెక్కి భస్మమగునాయని అనిపించెను. సముద్రములు, వరదలు అల్లకల్లోలముగా మండెను. భూమి కంపించెను పర్వతముల మండి మంటలు వెడలుచుండెను. నక్షత్రములు రాలుచుండెను. దిక్కులు మండిపోవుచుండెను హిరణ్యకశిపుని తపస్సు అంత తీవ్రముగా మండెమ

ఎప్పటి వలెనే దేవతలు బ్రహ్మ కడకు వెళ్ళి యిట్లనిరి ''దేవా! మీరు మీ భక్తుని వద్దకు వెళ్ళగోరెదము. అతని కోరికలు తీర్చు సమయము యేతెంచినది. అతని తీవ్ర తపస్సుచేత జనించిన వేడిని మేము భరించలేకున్నాము అతని కోరికలు మీకు తెలియనివి కావు. అయినప్పటికీ మీకొక హెచ్చరికను చేయదలచితిమి. హిరణ్యకశిపుడు, 'తపశ్శక్తి చేత బ్రహ్మ ఒకప్పుడు యీ లోకమును, దేవతలందరి నివాసములకన్న అత్యుత్తమమైన సత్యలోకమును తన నివాసము కొరకు సృష్టించెను నేను తీవ్ర ప్రయత్నము చేసినచో, నేను కూడ బ్రహ్మ కాగలను అప్పుడు నేను సత్య లోకమును నా నివాసముగా చేసుకొనగలను. అప్పుడు నేనొక మాతవ ప్రపంచమును సృష్టించి న్యాయ చట్టము లన్నిటినీ మార్చివేయుదును ఇంత కాలముగా వాడుకలో ఉన్న న్యాయములన్నింటినీ మార్చివేయుదును, వేయేల వాటిని సంపూర్ణముగా నిర్మూలించెదను. ఇంతవరకు యేది పాపమని పరిగణించుచున్నారో [illegible] అసురులందరూ దేవతలగుదురు నేను బ్రహ్మ నైపుడు దేవ [illegible] . అని పలికి యున్నాడట అందుకొరకే హిరణ్యకశిపుడు యింత తీవ్రముగా తపస్సు చేయుచున్నాడు దేవా! మీరు అతని వద్దకు వెళ్ళి వరము లిచ్చునపుడు యీ విషయములు జ్ఞప్తియందుంచుకొనవలెమ''

బ్రహ్మ వారి మాటలు విని, హిరణ్యకశిపుడు తపస్సు చేయుచున్న గుహకు వెళ్ళెను మొదట హిరణ్యకశిపుని చూడలేకపోయెను అతని చుట్టూ చెట్లు, పుట్టలు పెరిగిపోయెను బ్రహ్మ అతనిని సమీపించి యిట్లనెను ''కుమారా! నీ తీవ్ర తపస్సుకు మెచ్చితిని. ఇంతకు ముందెవ్వరూ యింతటి భక్తితో, యేకాగ్రతతో తపస్సు ఆచరించి యుండలేదు. నాకు చాల సంతోషముగా నున్నది నీకు కావలసినది నన్ను అడుగుము. దానిని నీకు ప్రసాదించెదము''

హిరణ్యకశిపుని భక్తికి బ్రహ్మ ఆనందముతో తన్మయత్వము చెందెను. ఆ తన్మయత్వములో దేవతలు చేసిన హెచ్చరికలను మరచిపోయెను హిరణ్యకశిపుడు బ్రహ్మ పాదములకు ప్రణమిల్లగా తన కమండలములో జలము చేతిలోనికి తీసుకుని అతని శిరస్సుపై జల్లెను వెంటనే రాక్షస రాజు, అంత్యము చేత పోగొట్టుకున్న పూర్వపు బలమును, స్వచ్ఛతను, సౌందర్యమును, తిరిగి పొందెను కరిగించిన బంగారము వలె అతడు మెరయు చుండెను అతని కండ్లలో అశ్రువులు చిమ్మగా, గద్గద స్వరముతో యిట్లనెను బ్రహ్మను చూచుటతోనే సంతోషము ముంచుకు వచ్చెను. అతడు బ్రహ్మను పొగడి, యిట్లు పలికెను ''మీరు నాకొక వరమును ప్రసాదించవలెను. ఒకే ఒక్క వరము. నాకు అనేక కోరికలు ఉండెను కాని మిమ్ములను చూచిన తక్షణమే, నేనడగకుండనే అవి అన్నియు మీరు వాటిని ప్రసాదించినట్లు తెలుసుకున్నాను నేను కోరు ఒకే ఒక్క వరము · నాకు అమరత్వము, అవగా మరణము లేకుండ అనుగ్రహించవలెను''.

బ్రహ్మ యిట్లనెను ''కుమారా! అమరుడను కాని నేను, నీకు అమరత్వమును ప్రసాదించలేను కాని, వేని వలన మరణము కలుగకుండ నివారించ వచ్చునో వాటిని కోరుకొనుము, నేను వాటిని నీకు ప్రసాదించగలను నేను అంతకన్న యేమియు చేయలేను''.

హిరణ్యకశిపుడిట్లనెను. ''అట్లయినచో మీరు సృష్టించిన వేవియూ నా మరణమునకు కారణము కారాదు ఏ ఒక్కదాని చేతనూ నేను మరణింపకూడదు. ఆయుధములచేత నేను మరణించరాదు ఇంటి లెలుపల గాని లోపలగాని నాకు మరణము సంభవించకూడదు. రాత్రి యందు గాని పగటి యందు గాని నేను మరణించరాదు, భూమిపై గాని, ఆకాశమందుగాని వాకు మరణము కలుగరాదు. నాకు మానవుని చేత గాని మృగము చేతకాని మరణము కలుగకూడదు ప్రాణమున్న జీవుల చేత గాని జడ పదార్థముల చేతగాని నేను చావ కూడదు. దేవతలు, అసురులు, సర్పములు నన్ను నాశనము గావించుటకు శక్తి లేక యుండవలెను ఈ వరమును నాకు ప్రసాదింపుడు మరియు నేను యీ ప్రపంచమునకు ఏకచ్ఛత్రాధిపతిగా నుండగలనని వాగ్దానము చేయవలెను. అంతేకాక తరగని విశేష సంపదను అనుగ్రహించవలెను''.

బ్రహ్మ హిరణ్యకశిపునకు వరములను ప్రసాదించి, మందర పర్వతము నుండి అదృశ్యమయ్యెను

హిరణ్యకశిపుడు దండయాత్రకు బయలుదేరెను. బ్రహ్మ అనుగ్రహించిన వరముల ప్రకారము, అతడు ముల్లోకములను, దిక్పాలకులను జయించెను. ఇంద్రుడు, వరుణుడు, కుబేరుడు, యముడు అతనికి సామంతులైరి స్వర్గమున కేగి ఇంద్ర భవనము నాక్రమించెను ఇంద్రుని సేవకులందరూ యిప్పుడు హిరణ్యకశిపునకు సేవ చేయుచుండిరి. ఇంద్రునికి, యితర దేవతలకు చెందవలసిన హవిస్సు హిరణ్యకశిపునకు లభించుచున్నది దున్నకపోయినప్పటికి భూమి పంటను యివ్వవలసి వచ్చెను. సప్త సముద్రములు, వాటిలో నిక్షిప్తముగా మున్న మణులను హిరణ్యకశిపున కిచ్చివేసెను

అయినప్పటికీ హిరణ్యకశిపునకు సంతోషము లేకుండెను. అతడు నారాయణుని ద్వేషించుచుండెను అడవిలో అగ్ని రగులుకున్నట్లు యీ ద్వేషము అతని లోలోపల రగులుకొనుచుండెను. ఇట్లు సంవత్సరములు గడిచిపోయెను. రాక్షసరాజు అత్యాచారములు భరించలేనంతగా నుండెను.

ప్రజలు తమ హృదయ కుహరములలో భగవంతుని ప్రార్థించుచుండిరి కాని బయట హిరణ్యకశిపుని యెడల భక్తి విధేయతలు ప్రదర్శించుచుండిరి గత్యంతరము లేక దేవతలు నారాయణుని వద్దకు వెళ్ళి రాక్షసరాజు అకృత్యముల నుండి విముక్తి కలిగించమని ప్రార్థించిరి.

భగవంతుడు వారిని సముదాయించి యిట్లనెను. ''భయము లేదు. నాకు వరలి పెట్టుడు. మీరు అనుభవించుచున్న బాధలు నాకు తెలియును. హిరణ్యకశిపుని క్రూరత్వము మితిమీరి సహింపరానిదిగా ఉంటున్నది. అతడొక ఉత్తమ పుత్రునికి తండ్రికాగలడు. పాపాత్ముడైన హిరణ్యకశిపుడు, ప్రేమ, స్నేహశీలత, వాకు ప్రియమైన యితర సద్గుణములతో మూర్తీభవించిన తన పుత్రుని మిక్కిలిగా బాధించునపుడు, నేను ప్రత్యక్షమగుదును. అతనికి బ్రహ్మ అనేక వరములు యిచ్చినప్పటికీ, నేను హిరణ్యకశిపుని నాశనము చేయుదును. దేవతలను ద్వేషించువాడు, వేదములను, బ్రాహ్మణులను, గోవులను, ఋషులను, ధర్మమును, నన్ను అవమానించువాడు, నా చేతిలో నాశన మొందునని మీరు యెఱుగరా? అయితే తగిన సమయము రావలెను. భయపడవలదు. అతని కుమారుడు హిరణ్యకశిపుని మరణమునకు కారకుడగును. నేను అతనిని

వధింతును''.

నారాయణుని అభయ వచనములకు దేవతలు సంతృప్తిపొంది అక్కడ నుండి నిష్క్రమించిరి. హిరణ్యకశిపుని మరణము త్వరలోనే సంభవించి వారి బాధలు అంతమగునను ఆలోచనతో, యెట్లో కొంత కాలము యీ బాధలు సహించవచ్చునని తలంచి, ఆ సమయము కొరకు వేచి చూచుచుండిరి. వారిలో తిరిగి ఆశ చిగురించగా, మంచి రోజులకై యెదురు చూచుచుండిరి.

81 ప్రహ్లాదుడు

వలుగురు పుత్రులకు హిరణ్యకశిపుడు తండ్రి అయ్యెను. వారు : సంహ్రాదుడు, అనుహ్రాదుడు, హ్రాదుడు, ప్రహ్లాదుడు. ఆఖరి వాడైన ప్రహ్లాదుడు దేవతా గుణములు కలిగి యుండెను. పెద్దల యెడ గౌరవము, బ్రాహ్మణుల యందు ప్రేమను చూపుచుండెను. అతని ప్రవర్తన దోషరహితముగా నుండెను. అతడు నియమములను పాటించుచు సత్యమునే పలుకుచుండెను. ఇంద్రియ విగ్రహము కలిగియుండెను. అన్ని ప్రాణులను ప్రేమించుచుండెను. మంచి హృదయము కలవాడై యుండెను. బాధలో నున్నవారికి స్నేహితుడుగా వారికి ఊరట చేకూర్చుచుండెను. జ్ఞానులకు సేవకునివలె సేవ చేయుచుండెను. దుఃఖములో నున్నవారిని, తండ్రి పిల్ల వానిని సముదాయించినట్లు, సముదాయించుచుండెను. సమాన వయస్కులతో సోదరునివలె మెలగుచుండెను. అతనిలో అహంకారము లేదు, హృదయము వినయముతో నిండియుండెను. ఎప్పుడు నమత్వ భావముతో నుండెను. ఒక మాటలో చెప్పవలెనన్న, రాక్షస రాజైన హిరణ్యకశిపునకు తగిన పుత్రుడు కాడు.

అసురులకు గురువైన శుక్రాచార్యునకు ఇద్దరు కుమారులు గలరు. వారు : చండ, అమార్కులు. హిరణ్యకశిపుడు, చండామార్కులను ప్రహ్లాదునికి అసుర పద్ధతి కనుగుణముగా ప్రవర్తనా నియమావళిని బోధించుటకు నియమించెను. అప్పుడు ప్రహ్లాదుని వయస్సు అయిదు సంవత్సరములు. ప్రహ్లాదునితోబాటు యితర అసుర బాలురు గూడ యీ గురువుల వద్ద శిష్యులుగా నుండిరి. ప్రహ్లాదుడు వారు చెప్పు పాఠములను, గురువులను సంతృప్తి పరచుటకు చదువుచుండెను. కాని తన హృదయము వాటి నంగీకరింపకుండెను.

ఒకరోజు హిరణ్యకశిపుడు పుత్రుడైన ప్రహ్లాదుని తన తొడపై కూర్చుండ బెట్టుకుని యిట్లనెను. ''కుమారా! కొంత కాలముగా గురువుల వద్ద నీవు పాఠములు నేర్చుచున్నావు. ఈ లోకములో అత్యుత్తమమైనదేదో చెప్పుము?'' ప్రహ్లాదుడిట్లు జవాబిచ్చెను. ''తండ్రీ! ప్రజలు దుఃఖములో చిక్కుకుని యుండుట నేను గమనించినాను. 'నేను', 'నాది' అనే రెండింటి వలన కలిగే భ్రాంతి యిందుకు కారణమని నేను భావిస్తున్నాను. ఇట్టి అసత్యమైన భ్రాంతి వారి బాధకు కారణమగుచున్నది. ఈ తప్పుడు మార్గము నవలంబించుటచేత ఆత్మ అధోగతి పాలగుట తథ్యము. నా దృష్టిలో యీ లోకమందు అత్యుత్తమమైనది గృహమును, తనది అనుకున్న వాటి నన్నింటినీ విడచి, యెండిపోయిన నూతిని విడిచిపుచ్చినట్లు, అరణ్యమున కేగి, నారాయణుని పాదములను ఆశ్రయించుట''.

ఒక క్షణ కాలము హిరణ్యకశిపునకు నోట మాట రాకుండెను. తన అయిదేండ్ల కుమారుని నోటి నుండి యిట్టి మాటలు వచ్చునని అతడెన్నడూ తలంచలేదు అతనికి ఆగ్రహము కలుగబోయెను. కాని కోపము నిగ్రహించుకుని నవ్వెను.

తనలో తానిట్లనుకొనెను. ''నా కుమారుడు యింకను పసివాడు. ఇతరులు చెప్పిన దానిని మాత్రమే వల్లెవేయును. నారాయణుని ప్రేమించు వారు పలుకు మాటనే అతడు చెప్పును. ఇది వారందరికీ యిష్టమైన వి ని భక్తులను తప్పక చూచి యుండవచ్చును. ఈ అర్థము లేని మాటలు పలికి వీరుకు నా కుమారుని విందించరాదు''

హిరణ్యకశిపుడు గురువులైన చండామార్కులను పిలిచి, వారితో నిట్లు పలికెను ''నారాయణ భక్తులు, నారదుని వంటి భక్తులెవరూ నా కుమారుని చేరువకు రాకుండ కనిపెట్టవలెను మీ దృష్టి నుండి తప్పి వెళ్ళకుండ చూడవలెను మీ గృహములోనే ఉండి, మీ వద్దనే నేర్చుకొనునట్లు చూడుడు'' భగవద్భక్తులు సామాన్య పౌరులవలె సంచరించుచూ, వారి ప్రభావమును తన పుత్రునిపై కల్గించు చున్నారని హిరణ్యకశిపుడు నిశ్చయముగా తలపోసెను గురువుల యింటిలో ప్రహ్లాదుని ఉంచుట వలన, నారాయణ భక్తుల చేత 'కలుషితము' కాకుండ రక్షణొందునని భావించెను.

గురువుల యింట, ప్రహ్లాదుడు శుక్రాచార్యుని యిద్దరు పుత్రుల మధ్య నుండెను మృదు వచనముంతో సరళముగా వారు యిట్లడిగిరి ''రాకుమారా! ఇతరుల వలె గాక నీ మనస్సు మరొక విధముగా యేల ఉంటున్నది? నీవు యితర అసుర బాలురవలె లేవు. విజము చెప్పుము. ఈ ఆలోచనలు నీ స్వంతమైనవా, లేక యితరు లెవరైనా యీ ఆలోచనలు నీలో కల్గించినారా? అట్లయిన, అతడెవరు? భయము లేకుండ చెప్పుము. నిన్ను మేము శిక్షించము''

ప్రహ్లాదుడిట్లు సమాధానమిచ్చెను ''నాకు యిట్టి ఉత్తమ భావములను ప్రసాదించిన ఆ భగవంతునికి నమస్కారము. గురువర్యులారా! నా మాటలను విని వాటిని జాగ్రత్తగా పరిశీలింపుడు మానవులు అజ్ఞానము చేత 'నేను', 'నాది' అను భేదములతో చింతింతురు. కాని నిజముగా అటువంటిదేదియూ లేదు. నా ఆలోచనలు యితరుల ఆలోచనలు వేర్వేరని భ్రాంతి కలుగుచుండును భగవంతుడు మానవుని అనుగ్రహింప నిశ్చయించు కున్నపుడు, అతనిలోని ద్వంద్వ భావములు విర్మూలమగును ఈ ద్వంద్వ భావములే మానవుని విచక్షణా శక్తిని హరించుచున్నవి ఈ ద్వంద్వములే అసత్యమైన దుఃఖ ప్రపంచములో మానవుని పడవేయుచున్నవి. అజ్ఞానులు భగవంతుడు వేరు, మానవుడు వేరని తలచెదరు. గొప్ప వేదాంతులు సైతము అజ్ఞానమను యెడారి యిసుకలో తిరుగాడుచున్నారు. ఈ ద్వంద్వముల కతీతుడైన భగవంతుడే నాకిట్టి ఆలోచనలు కలిగించెను. వేరెవరూ కాదు అయస్కాంతము యినుప ముక్కను ఆకర్షించినట్లు, నా మనస్సు, తనకు తానుగా, నారాయణుని ఆకర్షణకు లోనైనది. నా ఆలోచనలు విరంతరము నారాయణుని చుట్టూ తిరుగుచున్నవి నారాయణుని నిరంతరమూ తలచు భాగ్యము కలుగుటకు, యింతకు ముందు జన్మలో నేను యేమి సుకృతములు గావించితినో నేనెఱుగను''

గురువులు సభావము కోల్పోయిరి. వారిలో ఒకరిట్లనెను. ''గురువుల యెడ అగౌరవముగా ప్రవర్తించు యీ బాలుని శిక్షించుటకు ఒక కర్రను తీసుకురండు. ఇతడు మాకు అవమానము అగౌరవము తెచ్చిపెట్టగలడు ఇతని చెడు మనస్సు, అగ్ని అరణ్యమును దహించునట్లు, కుటుంబము నంతనూ దగ్ధము చేయగలదు

శిక్ష ద్వారా మాత్రమే యితడిని సరియైన మార్గమునకు తీసుకు రాగలము. మంచి గంధము చెట్లున్న అరణ్యములో యీ బాలుడు వేరొక వృక్షమువలె నున్నాడు. నారాయణుడు గొడ్డలితో యీ అరణ్యమున నశింపజేయుటకు, యీ బాలుని గొడ్డలివి పట్టుకునే కర్రగా ఉపయోగించుచున్నాడు''. శిక్షించెదమని బెదరించి, చండామార్కులు, ప్రహ్లాదునకు రాక్షస కుమారునికి బోధింపరగిన వాటిని బోధించుటకు ప్రయత్నించిరి.

కొంత కాలము గడచెను. ప్రహ్లాదునిలో శిక్ష భయమును తగినంతగా కలిగించి, వారు బోధించిన దంతయు అతడు నేర్చెనని వారు భావించిరి. ఆ బాలుని యిప్పుడు హిరణ్యకశిపుని వద్దకు తీసుకువెళ్ళి, తాము బోధించినది తెలుపవచ్చునని తలంచిరి. ఒకరోజు వారు ప్రహ్లాదుని హిరణ్యకశిపుని వద్దకు తీసుకువెళ్ళిరి. ప్రహ్లాదుడు తండ్రి పాదములకు ప్రణమిల్లి ఆపాద ధూళిని శిరస్సుపై వేసుకొనెను కనుల వెంట ఆనందాశ్రువులు రాలగా, హిరణ్యకశిపుడు కుమారుని తన తొడపై కూర్చుండబెట్టుకొని యిట్లనెను ''నీ గురువుల వద్ద నీవు చాల నేర్చితివి నీవు నేర్చుకున్న దానిలో కొంత చెప్పి వాకు ఆహ్లాదము కలిగింపుము''

82 ప్రహ్లాదుడు నేర్చిన పాఠములు

ప్రహ్లాదుని నేత్రములు నూర్రివంతము లయ్యెను. తండ్రివైపు కనులెత్తి చూచి సరళ స్వరముతో నిట్లనెను. ''తండ్రీ! నాకు సహాయపడే రెండు ముఖ్య పాఠములను నేర్చితిని''

''అవి యేమిటి నాయనా!'' తండ్రి ప్రేమతో అడిగెను

''అవి శ్రవణము, అనగా వినుట; కీర్తనము అనగా గానము చేయుట; స్మరణము అనగా ధ్యానించుట, పాదసేవనము అనగా పాదములు సేవించుట; అర్చనము అనగా పాగడుట; వందనము అనగా పూజించుట; దాస్యము అనగా సేవచేయుట, సఖ్యము అనగా స్నేహము కలిగియుండుట, ఆత్మ నివేదనము అనగా పూర్తిగా శరణాగతుడగుట''.

''చాలా బాగున్నది, చాలా బాగున్నది'' అని హిరణ్యకశిపుడనెను. ''వీటిలో యే ఒక్క విధముచేత నైనను నన్ను సేవించినచో, నేను అమితముగా సంతోషించెదను. నీవు పాఠములను చక్కగా నేర్చితివి''.

తన సంతృప్తిని వెలిబుచ్చు నేత్రములను గురువులపై ప్రసరించెను గురువులు కూడ సంతోషము, సంతృప్తి కలిగి యుండిరి. ప్రేమ పూరిత నేత్రములతో కుమారుని గాంచి అతనిని మృదువుగా నిమిరెను.

''తండ్రీ! ఇవి నారాయణుని ఆరాధించు మార్గములు. సర్వత్రా వ్యాపించియున్న నారాయణుని, యీ రెండు మార్గములలో యే మార్గము చేతనైనను చేరవచ్చును ఈ పాఠమును నేర్వగల్గుట నా అదృష్టము''. అని ప్రహ్లాదుడు పలికెను.

ప్రహ్లాదుడు విశ్వబ్రమగా కూర్చుండెను ఒక క్షణము తండ్రి కూడ మౌనముగా నుండెను హిరణ్యకశిపుడు ఆగ్రహముతో మండిపడి చింత నిప్పుల వంటి తన కనులను తిప్పుచు కుమారులవైపు ప్రసరించి యిట్లనెను

''నేను వినుచున్నదేమి? ఈ పాఠమును బోధింపుమనియా నేను మిమ్ములను అడిగినది? మీరు నా కుమారుని సర్వనాశనము చేయుచున్నారు. మీరు నా యెడల విశ్వాసము లేనివారని తెలుసుకున్నాను మీరు శత్రుపక్షము చేరి, నా కుమారునికి పనికిమాలినవి బోధించుచున్నారు మీచేత నేను మోసపోయినాను'' గురువులు తమ నిర్దోషిత్వమును తెల్పి హిరణ్యకశిపునికి వచ్చెప్పుటకు అనేక విధములుగా ప్రయత్నించిరి. వారిట్లనిరి. ''ఓ ప్రభూ! ఇది మేము చెప్పినది కాదు మమ్ములను నమ్మండి ఇవి మేము యీ బాలునికి బోధించలేదు మాకు తెలిసినంతవరకు యింకెవరూ కూడ యిది బోధించలేదు అతనికి సహజముగానే అబ్బినవి మీ ఆగ్రహమును నిగ్రహించుకొనుడు అతని అవిధేయతను మాకు అంటగట్టవద్దు. మేము నిర్దోషులము''.

వారి చిత్తశుద్ధికి హిరణ్యకశిపుడు కొద్దిగా మెత్తబడి, పుత్రునివైపు తిరిగి యిట్లనెను ''కుమారా! ఇటుచూడు. అర్థము లేని యీ పాఠమును గురువులు నీకు బోధించలేదని చెప్పుచున్నారు. వన్ను, నిమ్ను సర్వనాశనము గావించే యీ పాఠములు నీ కెవరు బోధించిరో చెప్పుము?'' తండ్రి ఆగ్రహమువకు చెక్కు చెదరక, ప్రహ్లాదుడు తండ్రివైపు స్థిర దృక్కులను బరపి యిట్లనెను ''భగవంతుని గొప్పదనమును నీవంటి వారు తెలుసుకొనలేరు ఈ వస్తు ప్రపంచములో నిమగ్నమై, ఇంద్రియానుభవములే సర్వస్వమూ అని తలచి, దానివలన కలిగే ఆనందము క్షణికమని తెలిసి కూడ అట్టి ఆనందము కొరకు పాటుపడువారు గుడ్డి వారిని గుడ్డి వారనుసరించి నట్లుందురు. వేదములు నిర్దేశించిన కర్మకాండలను నీవు జరుపురువు. వాటిని జరుపమని చెప్పువారు కూడ నీ వలెనే సత్యము నెఱుగని అజ్ఞానులు. ఈ జీవితము యొక్క అంతిమ ధ్యేయము ఇంద్రియ సుఖముల నుభవించి నీచమైన దురాశతో జీవించుటే యని నీవు భావించవచ్చు నీ పరిస్థితి చాల దయనీయమైనది.

''నైరాగ్యము పొందిన మహాపురుషుల పాద ధూళిని నీవు స్వీకరించనంతవరకు, నిత్య సత్యమైన నారాయణుని పాదముల యందు నీ మనస్సు స్థిరపడలేదు ఈ లోకమును ఛేదించి దానికి దూరమైనపుడే నీ మనస్సును భగవంతునిపై లగ్నము చేయగలవు భగవంతునిపై అనురాగము స్వతస్సిద్ధముగా కలుగవలెను. గురువుల బోధ చేతకాని, సజ్జన సాంగత్యముచేతగాని యిట్టి మనోభావము కలుగదు లౌకిక ప్రపంచముపై వ్యామోహము నడలనంతవరకు, నేను నేర్పిన పాఠములను నీవు తెలుసుకొనలేవు ''

చాలసేపటి వరకు హిరణ్యకశిపునకు మాట రాకుండెను. అతని కోపము తీవ్రమగుటచేత మాటలు నోటివెంట వచ్చుట లేదు. కుమారుని తన ఒడిలో నుండి బలముగా త్రోసివేసెను. సేవకులను పిలిచి యిట్లనెను ''ఈ పాపాత్ముని నా యెదుట నుండి దూరముగా తీసుకుపొండి. అతడిని చంపవలెను తన వారిపై వీనికి అభిమానము లేదు. నా యెదుటనే, నాకు బద్ధశత్రువు, నా సోదరుని హతమార్చిన నారాయణుని పొగడే ధైర్యము వీనికున్నది. ఇతడు నారాయణుని కీర్తించి గానము చేయుచున్నాడు. ఆ 'భగవంతుడ'ను వానిపై వీనికున్న అపార ప్రేమ చూచినచో, వీడు నాకు ప్రబల శత్రువే కాని పుత్రుడు కాడని తోచుచున్నది. అయిదేళ్ళ వయసు నుండే తన తండ్రిని పరిత్యజించెను. వీనివలన వాకేమియు మంచి జరుగబోదు. ఏ కుమారుడైనము యీ విధముగా తన తండ్రి యెడల ప్రవర్తించినపుడు, భయంకర రోగమును వదిలించుకున్నట్లు ఆ కుమారుని వదిలించుకొనవలెను శరీరములో ఒక భాగము శరీరమునకంతకూ బాధ కలిగించునపుడు, ఆ భాగమును తీసివేయుటే సమంజసము అప్పుడే శరీరము రక్షణొందును. ఇతడు నా పుత్రుడని మీరు భావింతురు. కాని ఇతడు నాకు శత్రువు ఇతడు ఒక ఋషి హృదయములో పెరిగే కోరికవలె నున్నాడు. దీనిని నాశనము చేయకున్నట్లయితే, యిది వసించుచున్న గృహమే నాశనము కాగలదు. సాధ్యమైనంత త్వరలోనే యీ బాలుని హతమార్చవలెను''

రాజు హిరణ్యకశిపుని సమక్షములో అతని అనుయాయులు భయంకరమైన త్రిశూలములు, పాడుగైన కర్రలతో ఆ బాలుని బాధింప మొదలిడిరి. ప్రహ్లాదుడు నిశ్చలముగా నిలిచి యుండెను అతని మనస్సు భగవంతునిపై లగ్నమై యున్నది ఇంతలో ఒక విచిత్రము గోచరించెను ఆ ఆయుధములు బాలునికి యెట్టి గాయము కల్గింపక విరర్థకము లయ్యెను భగవదనుగ్రహము లేని మానవ ప్రయత్నములు విఫలమైనట్లుండెను ఈ దృశ్యము చూచి ఆశ్చర్యపడి, హిరణ్యకశిపుడు తన సేవకులు చేయు కార్యమును ఆపివేయమని చెప్పి యిట్లనెను ''ఇతర మార్గములను ప్రయోగించి చూచెదము''

ఆ బాలుని చంపుటకు అనేక విధములుగా ప్రయత్నించి విఫలుడయ్యెను ప్రహ్లాదుని నేలపై పరుండబెట్టి అతనిని అడవి యేనుగులచే త్రొక్కించెను ఆ ఏనుగులు ప్రహ్లాదుని త్రొక్కివేయగా అతడు మరణించునని రాజు తలచెను కాని ప్రహ్లాదుడు చావకుండెను పాములతో నిండిన గోతిలో ప్రహ్లాదుని బడద్రోయించిన వాటి కాటునకు బాలుడు మరణించునని భావించెను. కాని బాలుని కేమియు జరుగకుండెను ఎత్తైన పర్వతము నుండి ప్రహ్లాదుని క్రిందకు త్రోయించెను కాని ప్రహ్లాదుడు యెట్టి గాయము లేకుండ లేచి వచ్చెను ఒక గొయ్యి త్రవ్వి అందు ప్రహ్లాదుని త్రోసి ఆ గొయ్యి పూడ్పించెను అయినను ప్రహ్లాదుడు చావలేదు అతనికి విషము పెట్టిరి అతని శరీరమునకు విష్ణు అంటించిరి కాని ప్రహ్లాదునకు మరణము కలుగలేదు చిన్న వానిని అయిదేళ్ళ కుమారుని చంపలేకపోయినందుకు రాజు దిక్కుతోచని వాడయ్యెను

గురువులు, ఆలోచనలో మునిగియున్న రాజును సమీపించి, యిట్లనిరి ''కొంత కాలము తర్వాత యీ బాలుని సరిదిద్దవచ్చును మాతో తీసుకువెళ్ళి తిరిగి ప్రయత్నించెదము ఇతర అసుర బాలురను కూడ జేర్చి, వారితో ఆట పాటలందు కుతూహలము కలుగునట్లు ప్రయత్నించెదము''

బాలునిలో మార్పు రాగలదేమోనను ఆశతో రాజు, ప్రహ్లాదుని గురువులతో వారి యింటికి పంపెను

83 ప్రహ్లాదుడు నారాయణు నెఱిగిన తీరు

చండామార్కులు ప్రహ్లాదునకు, యీ లోకములో మనస్సును ప్రలోభపరచి, ఆకర్షించు విషయముల గూర్చి బోధించిరి. వారు ధర్మార్థ కామముల గూర్చి బోధింపగా, ప్రహ్లాదుని మనస్సు మోక్షముపై నుండెను. ప్రహ్లాదుని శరీరము మాత్రమే గురువుల యింట నుండెను. అతని మనస్సు యెక్కడో దూరముగా నుండెను.

ఒకసారి గురువులు ప్రహ్లాదుని ఒంటరిగా గృహమున విడచి బయటకు వెడలిరి ఇతర బాలురు ఆడుకొనుచుండిరి. తండ్రిచేత విపరీత బాధలకు గురియగుచున్న ప్రహ్లాదుని యందు ఆ బాలురకు అమితమైన అభిమానము గురువులు కూడ ప్రహ్లాదునికి అనేక యిబ్బందులు కల్గించుటచేత, ఆ బాలురకు ప్రహ్లాదునిపై ప్రేమ మరింతగా పెరిగెను ప్రహ్లాదుడు తోటి బాలురతో మాట్లాడుచుండెను. ద్వేషము దానివలన ఉత్పన్నమయే గుణములచేత వయసు పెరిగిన కొద్ది మనస్సు కలుషితమగును అట్లు కలుషితము కాని మనస్సులతో ఆ తేత బాలురు ప్రహ్లాదుని మాటలకు ఆకర్షితులైరి. ఆ బాలురతో ప్రహ్లాదుడిట్లనెను ''మీరందరు నేను చెప్పునది వినండి మనకు యీ శరీరము, అద్భుతమైన మనస్సును ప్రసాదితమైనవి వానిని నిరర్థకము

గావించుట నేరము ఒక ప్రయోజనము కొరకు అవి మనకు లభించినవి మనస్సు భగవంతుని యందు లగ్నము చేయవలెను ఈ శరీరమును భగవంతుని పూజించుటకు వినియోగించవలెను. వంశ పారంపర్యముగా వచ్చుచున్న అసుర గుణములను విడిచిపెట్టి, సద్గుణములను, అనగా ప్రతి ఒక్కరినీ ప్రేమించి ద్వేషించకుండుట, అన్ని జీవులయందు కరుణ కలిగియుండుట, అలవరచుకొనవలెను. అప్పుడు భగవంతుడు సులభముగా ప్రసన్నుడగును అతి తేలికగా భగవంతుని మీరు చేరవచ్చును. అతనినే తలవండి అతని కీర్తనలను గానము చేయండి మనము సులభముగా భగవంతుని చేరుకొనగలము''.

''నీకెట్లు తెలియును?'' అని ఆ బాలురడిగిరి. ''ఇది సత్యమని నీవుదృఢముగా చెప్పుచున్నావు ఇవి నీకెట్లు తెలియునో మాకు వివరించి చెప్పుము''

''నారాయణుని భక్తుడైన నారద మహర్షి నాకు బోధించెను'' అని ప్రహ్లాదుడనెను

ఆ బాలురకు అయోమయముగా నుండెను వారిట్లనిరి ''పుట్టినది మొదలు మన మందరము కలిసి తిరుగుచున్నాము ఈ గురువులను తప్ప యితర గురువుల నెరుగము నీవు నారదుని యెప్పుడు కలుసుకొని యిన్ని విషయములు నేర్చితివి?''

ప్రహ్లాదుడు నవ్వుచు యిట్లనెను ''చాల కాలము క్రిందట నా తండ్రి మందర పర్వతమున తపస్సు చేయుట కేగినపుడు, ఆ పర్వతమందు నా తండ్రి మరణించునని భావించి, దేవతలు దండెత్తి వచ్చి అసురులతో యీ రాజ్యమందు యుద్ధము చేసిరి వారి ధాటికి తట్టుకొనలేక అసురులు చెల్లాచెదురుగా పారిపోయిరి. దేవతలు నా తండ్రి నివసించు భవనము ప్రవేశించి దానిని కొల్లగొట్టిరి ఇంద్రుడు నా తల్లిని పట్టుకునెను ఆమె యేడ్చుచు బ్రతిమాలుకొనగా, ఇంద్రుడు ఆమె మాటలను లక్ష్యపెట్టకుండెను. ఇంతలో అనుకొనకుండ నారదుడక్కడకు వచ్చి ఇంద్రుని చూచి యిట్లనెను. ''ఇంద్రా! ఈమెను చెరబెట్టుట నీవంటి వానికి తగనిది ఇదియా దేవతలు పాటించు ధర్మము? సిగ్గు సిగ్గు ఆమెను తక్షణమే వదిలిపెట్టుము''

ఇంద్రుడిట్లనెను ''నారద మునీంద్రా! నీకు యిది అర్థము కాదు. చెడు తలంపుతో నేనామెను చెరబట్టలేదు ఆమె గర్భములో ఒక అసురుడు పెరుగుచున్నాడు ఆ శిశువు యిప్పుడే అగ్నివలె ప్రకాశించుచున్నాడు ఆ శిశువు జన్మించు వరకు ఆమెను నా వద్ద ఉంచెదను. శిశువు జన్మించిన తర్వాత, ఆ అసురుడు దేవతలను వేధించునుగావ అతడిని సంహరించి, ఆమెను వదలిపెట్టుదును''. అది విని నారదుడిట్లనెను ''నీవు పొరబడుచున్నావు పుట్టబోవు శిశువు మిమ్ములను వేధించడు. దేవతల కష్టములకు ఆ శిశువు కారణము కాబోడు పైగా ఆ శిశువు నారాయణుని భక్తుడై, తన తండ్రి అకృత్యముల నుంచి దేవతలకు విముక్తి కలిగించి ఆనందము చేకూర్చును''

''ఇంద్రుడు నారద మహర్షి మాటలను విశ్వసించెను నా తల్లిని వదలిపెట్టి ఇంద్రుడు వెళ్ళిపోయెను నా తల్లిని నారదుడు తన ఆశ్రమమునకు తీసుకు వెళ్ళెను ఆమెను సముదాయించి యిట్లనెను ''నీ శిశువు జన్మించు వరకు నా ఆశ్రమములో ఉండవచ్చును. నీ భర్త తపస్సు పూర్తిచేసి అప్పటికి తిరిగి వచ్చును నీవు యిక్కడ సుఖముగా నుండగలవు''. నా తల్లి నారదుని ఆశ్రమములో ఉండి అతడికి సేవ చేయుచుండెను. వన్ను మనస్సులో పెట్టుకుని, నారదుడు ప్రతి దినము నా తల్లికి, సులభముగా భగవంతుని చేరు భక్తియోగమును బోధించుచుండెను ఆమెతో జ్ఞానావధూలు, నిత్య నత్యము, యీ శరీరములో నున్న ఆత్మ పరమాత్మ లేక

పరబ్రహ్మ స్వరూపము అను విషయములు ముచ్చటించు చుండెను. ఆమె వాటి నన్నిటినీ వినెను. కాని ఆమె మనస్సులో అవి యెక్కువ కాలము నిలువ లేదు కాని, నేను వాటిని విని, మరచిపోలేదు''

ప్రహ్లా విన్న విషయములను విపులముగా వివరించెను. ఆ బాలురకు సహజముగా భక్తి మార్గము నచ్చెను. ఇంతలో తిరిగి యింటికి వచ్చిన గురువులు ఆ బాలురు ప్రహ్లాదునితోబాటు సామూహికముగా నారాయణుని కీర్తించుచూ గానము చేయుట చూచిరి. గురువులు, ఆ బాలురు చేయుచున్న దానిని ఆపివేసి, మామూలుగా పాఠములు బోధించుట ప్రారంభించిరి కాని వారు చెప్పునది ఆ బాలుర చెవికెక్కుట లేదని వారు గ్రహించి విస్మయము చెందిరి ప్రహ్లాదుడు ఆ బాలుర నందరనూ తన ధోరణి కనుగుణముగా మార్చివేసెను.

ఏమి చేయుటకు పాలుపోక, గురువులు హిరణ్యకశిపుని వద్దకు వెళ్ళి, తమ యింటి వద్ద జరిగినదంతయూ చెప్పిరి. రాజు క్రోధోద్దీప్తుడయ్యెను పరిస్థితులు మితిమీరినవని నిశ్చయించుకొనెను తన చిన్న కుమారుడు చేయుచున్న దానిని యిక యే మాత్రమూ క్షమించరాదని తలచెను మొట్టమొదట యేవో అర్థము కాని మాటలు ఆడుచున్నాడని తలపోసెను. కాని యిటీవల, పూర్తిగా తెలిసియుండి ప్లాడ నియు, తన ఆలోచనా పద్ధతిని జీవిత విధానమును విమర్శించే ధైర్యము ప్రదర్శించుచున్నాడని గ్రహించెను వాటిని విడిచిపెట్టమని ప్రహ్లాదుడు తండ్రిని కోరెను ప్రహ్లాదుని చంపించుటకు తన అనుచరులను నియోగిం పగా, వారా కార్యమును సక్రమముగా నిర్వర్తించలేకపోయిరి. విచిత్రములు జరిగి ఆ బాలుడు సురక్షితుడుగా నుండెనను వార్తలు రాజునకు చేరెను. వధ్యుడు పసి బాలుడగుటచేత, వారు దయతలంచి, చంపుటకు మనసొప్పక యూరకుండిరని రాజు భావించెను.

హిరణ్యకశిపుడు, పుత్రుడైన ప్రహ్లాదుని తన చేతులతోనే చంపుటకు నిశ్చయించుకొనెను పుత్రునిపై అతనికున్న ప్రేమ చాల కాలము క్రిందటనే హరించిపోయెను ప్రహ్లాదుడు నారాయణ భక్తుడగుటచేత అతనిపై ప్రేమ అంతరించి ద్వేషము ప్రబలెను కుమారుని చంపుటకు దృఢ నిశ్చయుడై, గట్టిగా యిట్లరచెను ''ఈ క్షణమే వా కుమారుని యిక్కడకు తీసుకుని రండు. వాని మొండితనమును నేను అణచెదను''

84 అంతిమ ఘట్టము

హిరణ్యకశిపుడు పిలువవంపగా ప్రహ్లాదుడు వచ్చి తండ్రికి ప్రణమిల్లి పాదధూళి శిరస్సుపై మించుకొని, చేతులు జోడించి తండ్రి కెదురుగా నిలుచుండెను. హిరణ్యకశిపుడు కఠినముగా పుత్రునితో నిట్లనెను. ''నీవు మూర్ఖుడవు, పరమ మూర్ఖుడవు. నా వంటి గొప్ప మహారాజునకు పుత్రుడనైన నీవు, నాతో తలపడి పోరుటకు ధైర్యము లేని ఆ భగవంతుని మహా గొప్పగా పొగడుచున్నావు. ఇంత కాలము నిన్ను, నీ మొండితనమును సహించినాను. కాని నీవు ఒక చీడ పురుగువలె తయారైనావు. నీవు యీ కుటుంబమును సర్వనాశనము చేయగలవు. నిన్ను, నా మాటలను నీవు గౌరవించుటలేదు. నా సహనము హద్దు మీరితిని ఇప్పుడే నిన్ను యముని వద్దకు పంపెదను. నిర్దయుగా నుండుము''.

ఆ మాటలు తన మర్దేశించి కావళ్ళుగా, ప్రశాంతముగా యెట్టి కలవరము లేక ప్రహ్లాదుడు నిలిచి యుండెను.

ఎట్టి విచారమును లేక శాంతము నిండిన ప్రహ్లాదుని ముఖమును గాంచిన హిరణ్యకశిపునకు అగ్నిలో ఆజ్యము పోసినట్లుండెను అతని భయంకర దృక్కులను వినయముగా విలిచియున్న ప్రహ్లాదునిపై ప్రసరింపజేసి యిట్లనెను ''నీ వంగనాది వేషములు, దొంగ వినయములు కట్టిపెట్టు నా ప్రబల శత్రువైన నారాయణుని ఆరాధించి పాగడుచు నన్ను వేధించుచున్నావు నేను వద్దని చెప్పుచున్నను నీవు యిట్లు చేయుట కెంత ధైర్యము? నా రాజ్యములో ఆ నారాయణుని పేరు ఉచ్చరించుటకు నీ కెంత ధైర్యము? నిన్ను చంపుటకు నిశ్చయించినామ''

ప్రహ్లాదుని నేత్రములు తండ్రి నేత్రములను కలిసినవి. ప్రహ్లాదుని కనులలో శాంతము ఉట్టిపడగా, హిరణ్యకశిపుని కనులు యెర్రనై మండుచున్నవి. ప్రహ్లాదుని కనులలో జాలి, విచారము గూడు కట్టుకొనగా, యిట్లనెను ''తండ్రీ! నేను దుష్టుడనని మీ భావము కాని, నిజముగా నేను దుష్టుడను కాను మీకు సహాయము చేయవలెనని మాత్రమే నా కోరిక ఇప్పటికైనను మించిపోయినది లేదు నా మాట వినినచో మీరు రక్ష పడయగలరు నారాయణుడు అత్యుత్తమ దైవము, మహా శక్తిమంతుడు దేవతలందరికన్న గొప్పవాడు, సృష్టికర్త యగు బ్రహ్మ కన్న గొప్పవాడు, అన్ని శక్తుల కంటె శక్తిమంతుడు. ఇంద్రియములకు, మనస్సుకు, బుద్ధికి చైతన్యమును కలిగించి ప్రకాశింపజేయు వా డతడే. ఈ ప్రపంచమునకు అతడే సృష్టికర్త, అతడే పోషణకర్త, అతడే లయకర్త. నీకన్న అతడు గొప్ప శక్తిమంతుడని అంగీకరించుము నారాయణుడు నీకు శత్రువు కాడు నీ మనస్సే నీకు శత్రువు అది తప్పు మార్గముల వెంట తీసుకొని వెళ్ళును. నీకు శత్రువైన మనస్సును నిగ్రహించి అదుపులో నుంచవలసి యున్నది, నారాయణుని కాదు

''అదుపు తప్పి నిగ్రహము లేని మనస్సును మించిన శత్రువు మరొకటి లేదు దయచేసి మనసు నదుపులో మంచుకొనుడు. నమబుద్ధిని మనసులో పెంచుకొనుడు మీ మనస్సు నుండి రాగద్వేషములను దుష్టగుణము లను తొలగింపుడు అదియే భగవంతునికి అత్యంత ప్రీతికరమైనది మీరు పది దిక్కులను జయించితి నమచున్నారు. ఎంత అసత్యము! మీలో యిమిడియున్న ఆర్గురు భయంకర శత్రువులు - కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములు జయింపలేకుంటిరి ఈ ఆరుగురు శత్రువులను జయించిన వానికి, మనస్సును అదుపులో నుంచిన వానికి, ఇంద్రియములను నిగ్రహించిన వానికి, అందరిలోను ఉన్న ఆత్మ ఒకటేయని తెలుసుకున్న వానికి, శత్రువు ఉండగలడా? తండ్రీ! మీకు మీరే శత్రువు. మిమ్ము మీరు జయించవలెను''.

హిరణ్యకశిపుడు మండిపడెను. క్రోధముతో నిండిన కనులను కుమారునివైపు త్రిప్పి యిట్లనెను ''నీ తండ్రికి నీవు ధర్మబోధ చేయునంతటి వాడవైనావు నిజముగా నీ తండ్రిని గురువుగా యెంచి, దేవునివలె గౌరవించవలసినది నరే, ఆ విషయము వదలిపెట్టు, వా కంటె గొప్ప వాడైన 'భగవంతుడు' ఉన్నాడనుచు న్నావు. అతడెవరో, యెక్కడనున్నాడో నాకు చెప్పుము''

''అతడు నారాయణుడు. తండ్రీ! అతడు సర్వత్ర ఉన్నాడు''. అని ప్రహ్లాదుడు జవాబిచ్చి నిర్భయముగా నుండెను. అతని స్వరములోగాని ప్రవర్తనలోగాని భయము లేకుండెను. ప్రశాంత దృక్కులతో నిండిన మోముతో ఆ బాలుడు నిలిచి యుండెను. హిరణ్యకశిపుడు, తన పుత్రుడు మాట్లాడునపుడు యెట్టి గౌరవమును ప్రదర్శించెనో కనిపెట్టెను. ప్రహ్లాదుని మాటలు తండ్రి చెవుల కింపుగా లేకుండుటచే, సంతోషపెట్టుటకు బదులు కోపమును ద్విగుణీకృతము చేసెను ''సర్వత్రా?'' హిరణ్యకశిపుడడిగెను అతని యెర్రని కనులు ఆ సభా ప్రాంగణములోని ఒక స్తంభమునై నిలిచెను ప్రహ్లాదుని వైపు అసహ్యముగా చూసి ''ఈ స్తంభమందు

ఉన్నాడా?'' అనెను.

ఆ స్తంభమునకు ప్రహ్లాదుడు ప్రణమిల్లి యిట్లనెను. ''అవును ఉన్నాడు ఈ స్తంభము లోపం నేము చూడగలుగుచున్నాను''

హిరణ్యకశిపుడు స్తంభము చుట్టు ఒకసారి, క్రిందకు పైకి ఒకసారి చూచి యేమియు గాంచక, అతడిట్లనెను. ఇప్పుడు నిన్ను చంపబోవుచున్నాను. నీవు చెప్పే ఆ నారాయణుడు యీ స్తంభము నుండి వచ్చి, నా చేతుం మండి నిన్ను రక్షించునేమో చూచెదను''. హిరణ్యకశిపుడు పెద్దగా అరచి, చేతిలో కత్తి తీసుకొని సింహాసనము మండి క్రిందకు ఉరికెను. బంగైవ తన మోచేతితో ఆ స్తంభమును గుద్దెను.

85 నృసింహావతారము

ఇంతలో భయంకరమైన శబ్దము వినిపించెను. పిడుగు పడిన శబ్దము వలె నుండెను. ఆ శబ్దమునకు యీ లోకమంతయు కంపించెను. కాని హిరణ్యకశిపుడు భయపడలేదు అదే పనిగా ఆ స్తంభము వైపు చూచుచుం డెను. అతడట్లు చూచుచుండగనే ఆ స్తంభము రెండుగా చీలి అందు నుండి భగవంతుడావిర్భవించెను.

భగవంతుడు అతి భయంకరమైన రూపమును ధరించెను. కరిగించిన బంగారము వలె మెరయుచు అతడచట నిలుచుండెను బంగారు మచ్చలుగల కనులతో హిణ్యకశిపునివైపు చూచెను సింహము ముఖము వందు కళ్ళువలె అవి ప్రకాశించుచుండెను. గుహ వలె నున్న నోటిలో రక్త వర్ణములో నున్న పెద్ద నాలుకను ఆడించుచుండెను ఆ నాలుక రక్తములో ముంచిన కత్తివలె నుండెను. ఆ సింహము యొక్కవ జూలుతో మండెను. విశాలమైన వక్షముతో సింహము వలె నవ్వని నడుము కలిగి యుండెను నడుము క్రింది భాగము మానవ రూపములో నున్నది. చూచిన ప్రతి ఒక్కరు భయముతో వణికిపోయిరి కాని హిరణ్యకశిపుడు దెదరక యుండెను అదే వివిగ ఆ వింత ఆకారమును చూచుచు తనలో తానిట్లనుకొనెను. ''ఏమిది చాలా వింతగా కన్పడుచున్నది! ఇది మానవుడు కాదు, జంతువు కాదు''

అకస్మాత్తుగా అతని మనస్సు గతములోనికి వెళ్ళెను మందర పర్వత సానువులపై బ్రహ్మ యెదురుగా నిలిచి, బ్రహ్మను ఆడిగిన వరమును జ్ఞప్తికి తెచ్చుకొనెను మరణము లేకుండునట్లు వరమడుగగా, అది తనకు సాధ్యము కాదని బ్రహ్మ చెప్పెను అప్పుడు బ్రహ్మ నిట్లడిగెను ''నీవు సృష్టించిన దేదియు నా మరణమునకు కారణము కారాదు. నీవు సృష్టించిన వస్తువు లేవియు నన్ను చంపకూడదు '' హిరణ్యకశిపుడు వర్తమానములో నికి వచ్చెను వింతగా నిలిచియున్న ఆకారము బ్రహ్మ సృష్టించినది కాదు ఇది అతని మరణమునకు కారణమగునా?

ఈ ఆలోచనను విడిలించుకొని, చేత ఆయుధము ధరించి భగవంతుని వేగముగా సమీపించెను ఒక క్షణకాలము నృసింహుని నుండి వెలువడుచున్న బ్రహ్మాండమైన వెలుగులో హిరణ్యకశిపుడు కన్పించకుండెను హిరణ్యకశిపుడు తన గదతో భగవంతుని కొట్టెను సర్పమును గరుడుడు పట్టుకున్నట్లు, హిరణ్యకశిపుని తన చేతుంతో యెత్తెను. అతని పట్టుమండి తప్పించుకుని తిరిగి తన గదతో హిరణ్యకశిపుడు నృసింహుని

కొన్నాను భగవ [illegible] బాహువులతో హిరణ్యకశిపుని యీడ్చుకొని వెళ్ళి ద్వార బంధము వద్ద ఆగెను నృసింహుడు ద్వార బంధముపై కూర్చుని తన ఒడిలో అసుర రాజు నుంచెను

హిరణ్యకశిపుడు నిస్సహాయముగా చుట్టూ పరికించి చూచెను ఆకాశము నల్లబడుచున్నది. అది పగలూ కాదు, రాత్రియూ కాదు తనలో తాను నవ్వుకొని యిక తన జీవితము సమాప్తి కానున్నదని తలచెను అది పగలూ రాత్రియు కాని సమయము, ద్వార బంధము నందుండుటచేత యింటి వెలుపలనూ కాదు, యింటి లోపలనూ కాదు ఒక మృగము బాహువులలో చిక్కుకొనెను; దానిని మృగమనుటకు వీలుకాదు, మానవుడనుటకు వీలుకాదు భగవంతుడు తన ఒడిలో పెట్టుకొనెను అతడడిగిన వరములలో ఒకటి · తాను భూమిపైన గాని, ఆకాశమున గాని మరణించ కూడదు. ఒక విచిత్రమైన స్పష్టతతో తన మాటలు తిరిగి మంచు బిందువులో వచ్చిన బయలు ప్రతిబింబించినట్లు, తన స్మరణకు వచ్చుచున్నవి అయినప్పటికీ అతడు భయపడలేదు అతడు పోరాడుటకు ప్రయత్నించెను కాని నృసింహుని [illegible] డెను తన చూపులను కుమారునిపై ప్రసరింపజేసెను ఆ చూపులు 'బహుశః నీవు చెప్పినదే నరియైనది' అన్నట్లుండెను అతని కంటె బలవంతుడు, శక్తిమంతుడు మరొకడు కలడని మొరటిసారిగా అతనికి స్మరించెను

తన ఒడిలో నున్న హిరణ్యకశిపుని నృసింహుడు తన గోళ్ళతోను పళ్ళతోను చీల్చి, శరీరములోని భాగములను బయటకు లాగెను. ఆ దృశ్యము చాల భయంకరముగా నుండెను. హిరణ్యకశిపుని శరీరములోని ప్రేవులను బయటకు లాగి వాటిని మెడలో హారముగా ధరించిన నృసింహుడు భయంకరమైన ఉగ్రరూపము దాల్చెను

నృసింహుని క్రోధమునకు యీ లోకము మిక్కిలి భయకంపితమయ్యెను, సముద్రము అల్లకల్లోలమయ్యెను భయముతో భూమి కంపించెను నృసింహుడు వెలుగులన్నిటినీ తనలో లీనము గావించుకొనుటచేత ఆకాశము, స్వర్గము శోభను గోల్పోయెను మేఘములు అటు యిటు చెదరిపోగా, గ్రహములు గ్రహణము పట్టినట్లుండెను. ఊర్ధ్వ లోకములో ఉత్పాతము సంభవించునట్లుగా సముద్రము అల్లకల్లోలముగా నుండెను దిక్కులను రక్షించుచున్న ఏనుగులు, నృసింహుని అరుపునకు భయపడెను. అతని మహోత్తర శక్తికి తాళలేక భూమి బ్రద్దలగునా యన్నట్లుండెను.

చనిపోయిన హిరణ్యకశిపుని లాగుకొనుచూ వెళ్ళి, నృసింహుడు సింహాసనముపై కూర్చుండెను అతని దగ్గరకు వెళ్ళుటకు యెవరికీ ధైర్యము లేకుండెను. అతని ఉగ్ర రూపమునకు భయపడి యెవరికీ - దేవతలుగాని, బ్రహ్మగాని, లక్ష్మీదేవిగాని పలకరించుటకు ధైర్యము లేకపోయెను

దూరముగా నిలబడి బ్రహ్మ నృసింహుని స్తుతించెను. దేవతలు, బ్రహ్మ, మహాదేవుడు యిట్లనిరి ''భగవంతుని లీలలు అతి చిత్రములు. ప్రతి సంఘటనకు కారకుడవు నీవు. తొలుత సనకాదులకు ఆగ్రహమును కల్పించినది నీవు. నీ భక్తులైన జయ విజయులు యీ పాప లోకములో జన్మించుటకు కారణము నీవు. నేమ భ్రాంతిలో హిరణ్యకశిపుడడిగిన వరములన్నీ యొసగునట్లు చేసినది నీవు ఈ అసురుని గృహమందు నీ భక్తులలో ఉత్తమోత్తముడు జన్మించెను అదియూ నీ సంకల్ప ప్రకారమే జరిగెను. తండ్రి కొడుకును చంపు ప్రయత్నములు చేయగా, నీ భక్తుని రక్షించుటకు నీవు యీ కార్యమును చేబట్టి యీ దుర్మార్గుని నాశనము చేసితివి. నీ చర్యం వెనుక నున్న ప్రయోజనమును యెవరు ఊహించగలరు? సవినయముగా మేము

వీకు నమస్కరించుచున్నాము''

నృసింహుడు క్రోధము మూర్తీభవించినట్లుండెను. దేవతలు, బ్రహ్మ నారాయణుని కడకు వెళ్ళి, హిరణ్యకశిపుని దుర్మార్గము నణచి యీ లోకమును రక్షింపుమని వేడినపుడు, నారాయణుడిట్లనెను ''అతని కుమారుడు, నాకు భక్తుడు అయిన ప్రహ్లాదుని బాధించునపుడు, ఆ బాలుడు శత్రుత్వము, క్రూరత్వము వలన కలుషితము కాక, యెప్పుడూ నమబుద్ధితో, ప్రశాంతతతో బాధలవన్నిటినీ నా యందు గం భక్తిచేత నహించును. అప్పుడు నేను అవతరించి, యీ హిరణ్యకశిపుని, నీవు వరమునను ప్రసాదించినప్పటికీ నాశనము చేయుదును''.

ఒక సామాన్య మానవుడు తనకు పరమ భక్తుడైన వానిని బాధించుట చేత ఆగ్రహోద్రిక్తుడై భగవంతుడు నృసింహ రూపము దాల్చెను. హిరణ్యకశిపుని చంపిన చాలసేపటి వరకు నృసింహుని కోపము తగ్గకుండెను. అతని భీకర రూపమునకు వెఱచి, బ్రహ్మాది దేవతలు నృసింహుని సమీపమునకు వెళ్ళలేకుండిరి. దూరము నుండి భగవంతుని స్తుతించుచుండిరి.

వారు లక్ష్మీదేవిని సమీపించి యిట్లనిరి ''అమ్మా! నీ భర్త కోపమును నీవు మాత్రమే శమింపజేయగలవు భూమ్యాకాశములు అతని క్రోధమునకు దద్దరిల్లుచున్నవి అతని జూలు అటునిటు ఆడగా మేఘములు చెల్లా చెదరగుచున్నవి అతని అత్యంత ప్రకాశ వైభవముచేత గ్రహములు గ్రహణము పట్టినట్లు తమ శోభను కోల్పోయినవి. అతని ఉచ్ఛ్వాస నిశ్వాసముల వలన సముద్రములు అల్లకల్లోలమైనవి. అష్టదిక్కులందు ఉన్నటువంటి యేనుగులు, తమను మెరుపులు పిడుగులు తాకినట్లు భయముతో వణకుచున్నవి. అందుమూలముగా భూమి కంపించుచున్నది. భగవంతుని వేడి శ్వాసను భరించలేక స్వర్గములు దూరముగా పోవుచున్నవి. భూమి కంపించుటచేత పర్వతములు కదలు ప్రమాదమును సూచించుచున్నవి భగవంతుడు శమింపకుండినచో, యీలోకము, స్వర్గము అంతమొందగలవు''.

లక్ష్మీదేవి ఒకపరి తన భర్త ముఖమును చూచెను. ఆమె ముఖము భయముతో వివర్ణము కాగా యిట్లనెను. ''ఇప్పుడతడు ఉన్న స్థితిలో సమీపించుటకు నాకు ధైర్యము చాలదు. ఇది వరకెన్నడు నేనిట్లు చూడలేదు. నాకు చాల భయముగా మన్నది''

86 ప్రహ్లాదుడు నృసింహుని స్తుతించుట

హిరణ్యకశిపుని సింహాసనమునై ఆసీనుడైన నృసింహునికి దూరము నుండి వచ్చుచున్న పాగడ్తలు వినిపించుచుండెను. బ్రహ్మ ప్రహ్లాదుని సమీపించి యిట్లనెను. ''కుమారా! నారాయణ భక్తుడవైన నీపై గల ప్రేమతో భగవంతుడు యీ నృసింహ రూపము దాల్చి నీ తండ్రిని వధించెను. నీవు యిపుడు నృసింహుని శాంతింపజేయవలెను. ఆగ్రహోద్రిక్తుడైన నృసింహుని సమీపమునకు మేమెవరమూ వెళ్ళలేము. నీవు మాత్రమే అతని ఆగ్రహము నుండి యీ లోకమును రక్షింపగలవు''.

ఒక్కమాట అయినను వలుకక, తన ప్రేమైక స్వరూపుని గాంచిన ఆనందవముతో కనుల నుంచి అశ్రువులు కారుచుండగా, ప్రహ్లాదుడు నృసింహుని పాదములకు ప్రణమిల్లి తన ఆనందాశ్రువులతో అతని పాదములు కడిగెను. ప్రహ్లాదుని జూచి, నృసింహుడు దయాపూరితమైన తన దృక్కుంభ ఆ అమాయక బాలునిపై విలిపెను.

బాలుని లేవనెత్తి తన చేతిని అతని శిరస్సుపై మంచెను. భగవంతుని హస్త స్పర్శతో ప్రహ్లాదునికి శరీరమంతయు గగుర్పొడిచిన ట్లయ్యెను అతని పాపములన్నియు నసిసిపోయి, ఆ క్షణమందు బ్రహ్మమును గురించిన సత్యము గోచరించెను తమ్ము మొగ్గవలె ప్రహ్లాదుని చేతులు జోడించి యుండగా, అతని కనుల నుండి అశ్రువులు అవిరామముగా వచ్చుచుండెను వృక్షమువలె స్థిరముగా నిలిచి గద్గదస్వరముతో వణకుచు భగవంతుని వైభవము కీర్తించుట మొదలిడెను. ''ప్రభూ! బ్రహ్మాది దేవతలకు అందుబాటులో లేవు, సంవత్సరముల తరబడి ధ్యానము చేయు ఋషులకు మీ దర్శనము లభించుటలేదు; సత్పురుషులకు, జ్ఞానులకు కూడ మీ దర్శనము దుర్లభమగుచున్నది వీరందరికీ లభించని మీ దర్శనము, అధమమైన రాక్షసజాతిలో జన్మించిన నాకు కల్గుట యెంతటి భాగ్యమో? మీకు వాయందున్న అనంతమైన ప్రేమచేత నాకు ప్రత్యక్షమైతివి. నేను చాల అదృష్టవంతుడను పన్నెండు గుణములు మీకు ప్రీతికరమైనవని కోవిదులందురు ఉత్తమ కుటుంబములో జన్మించుట, సంపద, రూపసౌందర్యము, తపస్సు, పాండిత్యము, నేర్పరితనము, వైభవము, కీర్తి, బలము, ధైర్యము, ప్రయత్నము, బుద్ధి వీటన్నింటి కన్న గొప్పదైన అష్టాంగయోగము నూటిగా మీ దగ్గరకు చేర్చునని చెప్పురుగు కాని, నాకు, యీ ప్రపంచమునకు భక్తి, అనగా మీపై ప్రేమ యుండిన చాలునని నిరూపించినావు. ఇతరమైనవన్నియు మిమ్ము చేరుటకు ప్రతిబంధకములని కూడ స్పష్టపరచినావు అష్టాంగయోగము భక్తి కంటెను అల్పమైనదని నా నమ్మకము లేకున్న, కేవలము ఒక గజము మీ దయ నెట్లు పొందగలిగెను?

''భగవంతుడు భక్తివలన సంతోషించునని యెరుగుదును అందమైన శరీరము, సౌందర్యవతియైన భార్య, మేరు పర్వతమంత సంపద, మాట చమత్కారము — భక్తిలేకున్న వీని వలన యేమి ప్రయోజనము? భక్తి తప్ప యింకేదియు మీకు సంతోషము నివ్వలేదు''

''ప్రభూ! ఇక్కడచేరిన బ్రహ్మాది దేవతలందరూ పరమభక్తులు వారు మీకు ప్రియులు. అసురులమైన మేము నిన్ను పూజించుచున్నప్పటికీ, దేవతల భక్తి యింతకన్న యెన్నోరెట్లు గొప్పది అట్టివారు కూడ మిమ్ము చూచి భయపడుచున్నారు ఈ వృసింహావతారములో యీ లోకము నాశీర్వదింపవలసి యున్నది. ఈ లోకమందు వైభవమును యినుపడింపజేసి, ప్రతి ఒక్కరూ సుఖముగా నుండుటకొరకే మీరు యీ లోకములో అవతరించినారు. స్వామీ! ఈ ఆగ్రహమును విడిచిపెట్టుడు. మీకు క్రోధము తెప్పించిన అసురుడు మరణించినాడు. ఇతరుల శ్రేయస్సు కొరకై ప్రనమ్మలు కావలెనని కోరుచున్నాను నేమ మిమ్ము జూచిగాని, మీ క్రోధమున జూచిగాని, మీ రూపమును జూచిగాని భయపడుటలేదు కాని సంసారమనే సముద్రము వాకు భయమును కలిగించుచున్నది. మీ తోనే ఉండగోరు వారికి సంసారము భయంకరమైనది, భరింపరానిది నా తండ్రి సేవకులు నా చేతులు కట్టి ప్రవహించు నీటిలో నన్ను పారవేసినట్లు, స్వయంకృతమైన కర్మలచేత కట్టుబడి నేను యీ సంసార సముద్రములో పడబోవుచున్నాను. మీ దర్శనమైన వెంటనే కర్మబంధములన్నియు ధ్వంసమై, త్వరలోనే మిమ్ము చేరుకొనవలెనని ప్రార్థించుచున్నాను''.

వృసింహుడు కోపము విడనాడి, బాలుని తన ఒడిలో కూర్చుండబెట్టుకొని యిట్లనెను ''కుమారా! నీపై నాకు మక్కువ యెక్కువ అసురులలో నీవు గొప్పవాడవు, ఉత్తముడవు నీవు కోరు వరములను ప్రసాదించదల చుకున్నాను నన్నడుగుము. మానవుల కోర్కెలన్నిటిని తీర్చుటకు నేనున్నాను నీకు యేది ముఖ్యమో దాని వడుగుము. నేను తీర్చెదను''.

ప్రహ్లాదుడు ప్రాపంచిక వస్తువుల యెడ లాలసుడగుటకు వరముల వొసగెదనని భగవంతుడు చెప్పెను. కాని ప్రహ్లాదుడు భగవంతుడిచ్చు వరములపై సుముఖత కనపరచలేదు ముఖముపై హాసము చిందగా మధురవచనములతో ఆ బాలుడిట్లనెను ''ప్రభూ! నన్ను మైమరపించి మోసపుచ్చవద్దు నేను కోరునది మీతో ఉండుట. వేను అసురుడను ఇంద్రియానుభవముల వాంఛించుట అసుర స్వభావము దీనిని గుర్తించి, అట్టి ప్రాపంచిక సౌఖ్యములను యెరగా చూపి యీ సంసార సముద్రములో నాకు నేనుగా పడునట్లు చేయుచున్నారు ప్రభూ! నాకు వద్దు. వేను మీ దర్శనము పొందినాను. వేను యెప్పుడూ మిమ్ములను ప్రేమించుచున్నానని యెరుగుదురు ఈ ఇంద్రియముల సమూహమూ, అవి ఆపేక్షించు భోగములు నాకు ప్రియము కావు. బహుశః నా భక్తిని పరీక్షించుటకే యీ ప్రలోభమును కల్పించుచున్నారను కొనుచున్నాను. భక్తికి ప్రతిఫలముగా వరమును కోరువారు భక్తులు కాజాలరు, వర్తకులగుదురు ఎట్టి కోరికలు లేని భక్తుడను భక్తుల నుండి భక్తిని తప్ప యింకేదియు ఆశింపని మీరు నాకు ప్రభువు అట్టి సందర్భములో కోరికలు కోరుటకు వానిని ప్రసాదించుటకు ఆస్కారమెక్కడ?

''అయినప్పటికీ మీ ఆజ్ఞ నుల్లంఘించి అవమానపరచుట నాకిష్టము కాదు. నాకొకవరము ప్రసాదించవలెను మీరూపము నా హృదయములో యెల్లపుడూ స్థిరముగా మండవలెను. మీ రూపమున్నచోట ప్రాపంచికమైన కోరికలకు తావుండదు. నాయీ హృదయములో మీయందు ప్రేమ స్థిరముగా నున్నచో, ఇంద్రియములు, మనస్సు, శ్వాస, శరీరము, ధర్మము, ధైర్యము, బుద్ధి, లజ్జ, సంపద, కీర్తి, సత్యము కూడ ఆ ప్రదేశము వదలి భక్తికే రద్దము కాగలవు. భక్తిసుస్థిరముగా నున్నచో పీడను అహంకారము పీడనంతనే దానితో చేరియున్న ఇతర గుణము లన్నియూ అదృశ్యమగును హృదయమందు కోరికలను విడనాడినవారు భగవంతునివలె సంపన్నులగుదురు.

''నమాతవ పురుషుడు, పరబ్రహ్మ నృసింహుడు అయిన నీకు నా నమస్కారము''.

నృసింహుడు పూర్తిగా శాంతించిన పిదప, యింతవరకు దూరముగా నున్న అందరూ చేరువకు వచ్చి ఆతనిని కీర్తించిరి లక్ష్మీదేవి వచ్చి నృసింహుని ప్రక్కనే కూర్చున్న పిదప అతడు లక్ష్మీ- నృసింహుడయ్యెను. అతడిట్లనెను. ''కుమారా! ఈ కల్పాంతము వరకు నీవు జీవించెదవు భోగభాగ్యములందు తగుల్కొనక, నీవు సర్వసౌఖ్యములు యీ లోకములో పొందెదవు. చివరకు యీ కర్మబంధము నుండి విముక్తి పొంది నీవు నన్ను చేరెదవు''. ప్రహ్లాదుడు వినయముతో శిరస్సు వంచి యిట్లనెను. ''ప్రభూ! నా తండ్రిపై అనుగ్రహము చూపవలెను. ఆజ్ఞావముచే మీ వైభవమును గుర్తించక, జీవితమంతయు మిమ్ములను ద్వేషించెను. అతడు నాయెడల ప్రవర్తించిన తీరు మీకు ఆగ్రహము తెప్పించెను. క్షమించరావి భగవద్భక్త విందన అనే పాపము నుండి నా తండ్రిని కాపాడి క్షమింపవలెను''.

''అట్లే జరుగుగాక'' అవి నృసింహుడనెను. చిరువవ్వుతో మరల యిట్లు చెప్పెను ''నీవు హిరణ్యుని వంశములో జనించుట చేత అతడేకాక, అతని పూర్వులు యిరువది తరములవరకు పరిశుద్ధులైరి. నీ తండ్రి పితృలోకము చేరెను. నీవు అతని అంత్యవిధులను నిర్వహింపుము నీ వారసులందరూ కూడ నాకు ప్రీతిపాత్రులగుదురని తెలుపుకొనుము''. అటు తర్వాత నృసింహుడు బ్రహ్మతో యిట్లనెను. ''ఇకనుండి అమరులకు నీవు ఆలోచితముగా వరములు ప్రసాదించుట తగదు. అది పాములకు అమృతము పోసిన ట్లుండును''.

తర్వాత నృసింహుడు అదృశ్యమయ్యెను ప్రహ్లాదుడు బ్రహ్మాది దేవతలను గౌరవించిన పిదప, వారందరూ తమ తమ గృహములకేగిరి ఇంతకాలముగా వారు అనుభవించిన బాధలు నమసిపోవుటతో వారందరూ సంతోషించిరి నారదుడు యుధిష్ఠిరునితో చెప్పుచున్న వృత్తాంతము కొనసాగించుచూ యిట్లనెమ ''ఆ విధముగా దితి పుత్రులు నారాయణునిచే నిహతులైరి. ద్వేషముతో వారు యెల్లపుడూ నారాయణునే చింతించుచుండిరి సనకాదుల శాపము చేత విష్ణు ద్వారపాలకులైన జయ విజయులు తిరిగి రావణ కుంభకర్ణులుగా జన్మించిరి నారాయణుడు రాముడుగా జన్మించి వారిని సంహరించెను. శిశుపాల దంతవక్త్రులుగా వారు మూడవసారి జన్మించిరి. శిశుపాలుడుగా జన్మించిన జయుడు ఇప్పుడే నారాయణుని పాదములు చేరెను త్వరలోనే విజయుడు అనుసరించగలడు

''యుధిష్ఠిరా! వీరిద్దరి మొదటి జన్మలో క్రోధము, మదము ప్రధానముగా నుండుట నీవు గుర్తించి యుండవచ్చు రెండవసారి రావణుడుగా జన్మించినపుడు, కామము ప్రధానమైన దుర్లక్షణముగా నుండెను ఈ జన్మయందు వారిద్దరిలో మత్సరము యెక్కువగా నుండెను

''ప్రహ్లాదుని వృత్తాంతమును, భగవంతుడు భక్తుని అనుగ్రహించుట వినిన వారు తిరిగి యీ లోకమున జన్మించరు'' అని పలికి నారదుడు ముగించెను

ఒక క్షణము యుధిష్ఠిరుడు మౌనముగా నుండి యిట్లనెను ''భగవంతుని ప్రత్యక్షముగా కాంచగల్గిన ఆ అసురబాలుడు ప్రహ్లాదుడు మిక్కిలి అదృష్టవంతుడు'' నారదుడు జాలిగా నవ్వి యిట్లనెను. ''యుధిష్ఠిరా! నీవు అందరికన్నా అదృష్టవంతుడవని గ్రహించలేదా? అది యెట్లో వివరించెదను

''ప్రహ్లాదుడు, అతని గురువైన నేను నీ అంతటి అదృష్టవంతులము కాము నీ పూర్వులైన పురూరవుడు, వసిష్ఠుని వంటి మహా గొప్ప ఋషులు, సృష్టికర్తయైన బ్రహ్మ కూడా నీ వంటి అదృష్టవంతులుకారు. అనేక సంవత్సరములు ఉపనిషత్తులు మొదలైన శాస్త్ర గ్రంథములు చదివి, బ్రహ్మము కొరకు అన్వేషించిరి ఉపనిషత్తుల సారమైన బ్రహ్మము, యిప్పుడు మానవ రూపములో, నీవు అడుగక పోయినప్పటికీ, వీతోనే ఉంటున్నాడు ఉపనిషత్తులన్నింటినీ ఒకచోట చేర్చిన వాని కున్న పవిత్రత, పరిశుద్ధత నీ గృహమున గలదు పరబ్రహ్మము ప్రహ్లాదుని గృహములో నివసించి యుండలేదు ఋషులు అతని గృహమునకేగి బ్రహ్మమును దర్శించలేదు. ఇప్పుడు జరుగుతున్నది నీవు యెరుగుదువా?

''ఋషులు వైకుంఠములో బ్రహ్మమును అన్వేషించు చున్నారు, సూర్యలోకములో, క్షీరసాగరములో, శ్వేతద్వీపములో వెదకుచున్నారు అక్కడెక్కడను గావక, అంతటా వెదకుచున్నారు. అతడు (బ్రహ్మము) మానవ రూపములో దాగి నీ కొరకు అంతటా తిరుగుచున్నాడు. ఇప్పుడు చెప్పము, యితరులు అదృష్టవంతులా? లేక నీవా? కృష్ణుడుగా అవతరించిన పరబ్రహ్మము నీతో కలిసి ఉంటున్నాడు నీ కతడు మేనబావ నీవు అతనికి ప్రీతిపాత్రుడవు అతడు నీ శ్రేయోభిలాషి. నీ నుండి అతడేమియూ ఆశించుట లేదు అతడు నీ మేనమామ కుమారుడు. 'అతడు నా ప్రాణము' అని యెంతో ప్రేమతో నీవు అనేకసార్లు అన్నావు ఇదంతయూ సత్యము. ఒకొక్కపుడు నీకు గురువువలె, మరొకపుడు బంధువువలె నీ కొరకు శ్రమించుచున్నాడు ఈ ఇంద్రప్రస్థమును నిర్మించినపుడు, నీ సోదరులతో జరాసంధుని కోటలో ప్రవేశించి అతడు హతమారునట్లు చేసి, నీవు రాజసూయాగము చేయునట్లు కృషి చేసిన విషయము జ్ఞప్తిలేదా? కొన్ని సమయములలో అతడు నీకు సంహారు, మరొక సమయములో బావ, నీ కంటె వయసులో చిన్నవాడగుటచే

అతడు నీకు ప్రణామము చేయు చుండెను. మునులు అంతటా అన్వేషించి, యెక్కడను గానక, యీ భూమికి వచ్చిరి వారు మధుర, బృందావనము వెళ్ళిరి. తర్వాత ద్వారకకు వెళ్ళి, చివరకు నీ యింటికి నీతో సామాన్యమానవునివలె నివసించుచున్న కృష్ణుని వద్దకు వచ్చిరి అతని స్వభావమును ఒక్కొక్కపుడు బ్రహ్మ మహేశ్వరులు కూడ తెలుసుకొనలేరు. ఋషులు మౌనముగా భక్తితో నన్యసించి పూజింతురు అయినప్పటికీ వారు అతడిని పొందలేకున్నారు. భగవంతుని గూర్చి వారికి తెలుసును. కాని వారు అతడిని చూడలేదు. ఆ బ్రహ్మమే యీ కృష్ణుడు. అతడు యీ భూమిపై సంచరించుట యెంతో అదృష్టము నీతో, నీ సోదరులతో అతడు నివసించుచుండుట మీ భాగ్యము''.

అష్టమ స్కంధము

87 గజేంద్రుని వృత్తాంతము

త్రికూట మనుకొండ ఒకటి కలదు. పాల సముద్రము చుట్టు ఆవరించి అతి రమణీయముగా నుండుటచే ఆ కొండ ప్రాముఖ్యము వహించెను. ఆ కొండపై పెరుగు లతలు వెండి బంగారములవలె తళతళ మెరయుచుండెను. ఆ ప్రకాశము దిక్కులందు ప్రసరించగా, నాలుగు దిక్కులు ప్రకాశించుచుండెను. అది నూరు యోజనములు విస్తీర్ణము కలిగి యుండెను. శంఖములు, విలువైన రాళ్ళు అచట నిశేషముగా నుండెను. ఎత్తునుంచి చూచువారికి నల్లగా నున్న భూమి, తెల్లని పాల సముద్రము, లతలు, వృక్షములు, పాదలతో ఆకుపచ్చగా నున్న కొండ వెండితో పొదిగిన పచ్చ రాయివలె గోచరించుచుండెను. ఆ కొండ చాల అందముగా నుండెను. అచట అడవి మృగములు కలవు. పక్షుల గూళ్ళ నుండి వచ్చు మధుర సంగీత ధ్వని, గుహాలలో నుండి వినవచ్చే పులులు సింహముల అరుపులతో కలిసిపోవుచుండెను. అచ్చట వీచు వాయువు పరిమళ పుష్పముల సువాసనతో నిండియుండుటచే దివ్యపురుషులు ఆ ప్రదేశమునకు వచ్చి విహరించుచుండిరి. దివ్యపురుషుల కది యొక ఆటస్థలము. సిద్ధ చారణ గంధర్వులు తరచు అక్కడకు వచ్చి, అచ్చటి గుహలందు లోయలందు సంచారము చేయుచుండిరి. ఆ ప్రదేశమందలి పెద్దపెద్ద రాళ్ళతో యిమిడియున్న విలువైన మణులతో అవి మెరయు చుండెను.

ఆ కొండపై రుతుమనువనే తోటకలదు. అందు మందార, పారిజాత, పాటల, అశోక, చంపక చూత మనే పుష్ప వృక్షములు; మామిడి మొదలగు ఫలవృక్షములు గలవు. పాడవైన దేవదారు, సాలవృక్షములు ఆకాశము నంటుచున్నట్లుండెను. ఆ తోట వరుణునకు చెందినది. ఆ కొండమీద అందమైన సరస్సుకూడ కలదు. అది చాల పెద్దది. అందు నీలి, తెలుపు, యెర్రని పద్మములు తేలుచుండెను. వాటియందున్న మకరందమును గ్రోలుటకు, ఆ పద్మముల చుట్టూ చేరిన తుమ్మెదలు చేయు ఝుమ్మను శబ్దము అన్ని వేళలందు వినిపించుచుండెను. నిర్మలముగా ఉన్న ఆ సరస్సులో పైన సంచరించు కొంగలు, హంసలు, లోపల నుండే చేపలు, తాబేళ్ళు స్పష్టముగా అగుపించుచుండెను. సరస్సు ఒడ్డు నందు మల్లె, కుంద, జాజి, పున్నాగ, కురవక మాధవీలతలు విరబూచి యుండెను. ఆ పుష్పవాసనలమత్తు మైమరపించు చుండెను.

ఆ కొండ యందు ఒక ఏనుగు తన పరివారముతో నివసించుచుండెను. తన యిష్టము వచ్చినపుడు ఆ ఏనుగు సంచరించుచుండెను. సంచరించునపుడు పరివారమంతయు ఆ యేనుగుతో సంచరించుచుండెను. వెదురు గడలను, చెరకుగడలలో లేతవానిని పెరికి తినుట వానికి ఆటగా నుండెను. ఆ అడవిలో అవి యిష్టము వచ్చినట్లు సంచరించుచుండెను. మదించిన ఆ యేనుగు నిలిచిన చోటునుండి, పులులు, సింహములు, అడవిపందులు, యెర్రులు దూరముగా పారిపోవుచుండెడివి.

ఒక వేసవికాలమందు ఆ యేనుగు తన సహచరులతో చాల దూరము నడిచి నడిచి అలసిపోయెను. మిక్కిలి దప్పికతోనున్న ఆ యేనుగు దూరమునుండి సరస్సు నుండి వచ్చు సుహాసనలను ఆఘ్రాణించి, ఆ సరస్సు దిక్కుగా వేగముగా చనెను. వెంటనే తన పరివారము కూడ సరస్సును చేరి అందు ప్రవేశించెను. ఆ

సరస్సునందు స్నానము చేయగా అవి యెంతో హాయి వనుభవించి, మధురమైన సరోవర జలము త్రాగి దప్పికను తీర్చుకొనెను దప్పిక తీరిన తర్వాత వాటికి సరస్సు నుండి బయటకు రావలెవనిపించలేదు. చాలసేపు స్వచ్ఛమైన సరోవరములో ఆడి ఆడి, తదువరి దానిని బురదగా చేసెను గజరాజము తన తొండముతో సరస్సులో నీటిని చిన్నయేనుగులపై, ఆడ యేనుగుల పీపులపై జల్లుచుండెను సంసారసుఖములలో మునిగిన మానవుడు కాల ప్రవాహమును గుర్తించని విధముగా ఆ గజరాజు కాలము గతించుట గుర్తింపకుండెను. ఆ సరస్సు అడుగున దాగియున్న ప్రమాదములను మరచి, సంసారి సంసారబంధములో చిక్కుకొని పోయినట్లు, సరస్సునందు యితర యేనుగులతో ఆడుచూ ఉల్లాసముగా గడపుచుండెను

విధి ప్రేరణచే ఆ సరస్సునందే చాలకాలముగా నివసించుచున్న ఒక మొసలి, గజము కాలును తన బలమైన కోరతో పట్టుకొనెను హఠాత్తుగా కలిగిన యీ బాధకు ఏనుగు తన శరీరము నంతనూ విదల్చి, మొసలి పట్టునుండి తప్పించుకొనుటకు ప్రయత్నించెను కాని సాధ్యము కాకపోయెను ఎంతగా ప్రయత్నించినప్పటికి మొసలి పట్టునుండి తప్పించుకొనుట అసాధ్యమయ్యెను మిగిలిన యేనుగులు సహాయపడుటకు ప్రయత్నించి విఫలమైనవి ఆ ఏనుగు బలమైన దైనప్పటికీ మకరము పట్టు అంతకన్న బలముగా నుండుటచే, ఆ పట్టునుండి విడిపించుకొనలేకుండెను కరిమకరుల మధ్య పోరు కొన్ని సంవత్సరములు సాగినది అడవిలో చక్రవర్తివలె సంచరించు గజరాజునకు సరస్సు అనే సామ్రాజ్యానికి రాజుగా ఉంటూన్న మొసలికి మధ్య జరుగుచున్న తీవ్రపోరాటము దేవతలకు కూడ ఆశ్చర్యము కలిగించెను క్రమక్రమముగా ఏనుగు బలము హరించి పోవుచుండెను. మొసలి పట్టు మరింత బలపడుచుండెను తన బలము సన్నగిల్లుటచే ఓడిపోవుట తథ్యమని, త్వరలోనే ప్రాణములు పోవునని ఆ యేనుగు గ్రహించెను ఆ క్షణములో ఏ వగాహన చేసుకొనెను బాగా ఆలోచించిన పిదప తనలో తానిట్లనుకొనెను ''నేను యిప్పుడు పెద్ద యిక్కట్టులో పడినాను నామీద ఆధారపడిన యీ యితర యేనుగులు యీ కష్ట పరిస్థితి నుండి నన్ను తప్పించలేవు నాకు వాటిల్లిన యీ వినాశకర పరిస్థితిని తప్పించి, యెవ్వరూ సహాయము చేయలేరు కాని, యింకను ఒక ఆశ మిగిలియున్నది బ్రహ్మాది దేవతలకు సైతము ఆశ్రయుడైన ఆ భగవంతుని శరణు జొచ్చెదను అతడు నన్ను యీ భయంకరమైన మొసలి బారి నుండి తప్పక రక్షించగలడు. భగవంతుడు నాకు అండగా మన్నచో, మృత్యువు అతనికి భయపడి నన్ను వదలి పారిపోవును భగవంతుని ప్రార్థించెదను''

తన మనస్సును ఆలోచనలను కూడగట్టుకుని, వాటిని నారాయణునిపై విలిపి యిట్లు స్తుతించి గానము చేసెను. ''దేవతలకు ప్రభువైన మహాప్రభూ! నీకు నా నమస్కారము. నీవు సనాతన పురుషుడవు, యీ ప్రకృతిని సృష్టించిన పురుషుడవు మానవుల మేధస్సును వికసింపజేసి ప్రకాశము నిచ్చువాడవు నీవు ఈ లోకమంతయు నీవలన యేర్పడినది నీవు లేక యీలోకము లేదు. నీ నుండి ఆవిర్భవించినది యీలోకము. దీనిని సృష్టించిన నీవు, తిరిగి నీలో లయము చేసుకొందువు అన్ని వెలుగులకు మూలము నీవు

''ప్రళయానంతరము నీవు తమస్సు, అనగా చీకటి సముద్రము అంచున నిలబడి, తిరిగి సృష్టిని ప్రారంభించి దానికి క్రొత్తగా జీవము కల్పించుచున్నావు ఈ విధముగా అనంతమైన కాలచక్రము కొనసాగుచున్నది. ఈ లోకమున్నింటికీ మూలకారణము నీవు. నీ దర్శనముకొరకు మహర్షులు వేలకొలది సంవత్సరములు ధ్యానములో నిమగ్నులై యుందురు. నీకు జనన మరణములు లేవు నీకు రూపనామములు, గుణములు లేవు. అయినప్పటికీ, నీ మాయచేత, నీకు, రూపనామములు సృష్టించి వానికి కొన్ని గుణములు ఆరోపించుచున్నారు లోకకళ్యాణము కొరకు నీవు రూపము ధరించుట చూచినారు నీ నిరాకార తత్త్వమును విస్మరింతురు.

నీవు ఇంద్రియములకు, మనస్సుకు, భావోద్వేగములకు, బుద్ధికి అతీతుడవు. నీవు సామాన్యుల అవగాహనకు అతీతుడవైనప్పటికీ, కొందరు మహాపురుషులు నిన్ను గ్రహించి నీలో ఐక్యము కాగల్గిరి.

''ఇంద్రియముల కార్యకలాపములకు, వాని వాని ప్రత్యేక చర్యలను కాంచు నీవు ద్రష్టవు. ప్రతి ఒక్కదానికీ నీవు కారకుడవు. కాని, నీకు యేదీ కారణము కాదు. ఏలనగా నీవు సనాతనుడవు, నిత్యుడవు, అనాదివి, నీకు పరిమితులు లేవు, అనంతుడవు.

''నీవు గుణాతీతుడవు, అవి నిన్ను అంటవు. కాని గుణదోషములచేత మాయకు వశమైనవారు నీ సత్యస్వరూపము వెరుగజాలరు. సూర్యునినుండి అగ్నినుండి వెలువడే ప్రకాశము కొంతసేపు ఉండి తిరిగి యెచ్చటి నుండి వచ్చెనో, దానియందు అదృశ్యమగును. అదే విధముగా నీ వైభవము నీ నుండియే వెలువడుచున్నది. ఈ గుణములు, మనస్సు, బుద్ధి, ఇంద్రియములు, శరీరము - యివన్నియు నీ నుండి జనించి, తిరిగి నీలో లయమగుచున్నవి. వానికి ప్రత్యేకమైన ఉనికిలేదు. నీవు గుణాతీతుడుగా ప్రసిద్ధిగాంచినప్పటికీ, నావంటి అభాగ్యజీవులయెడ నీవు కరుణామూర్తివని అందరును యెరుగుదురు. నీకు పూర్తిగా శరణాగతులైన వారు నిశ్చయముగా అవిద్య నుండి వెలువడి, నిత్యసత్యమైన నీ దర్శనము పొందగలరు.

''నా యీ జన్మ లోపలనూ వెలుపలనూ అవిద్యతో నిండియున్నది. ఈ గజాకారము వలనను మనస్సు వలనను నా కెట్టి ప్రయోజనమును లేదు. నాకు జీవించవలెనను కోరిక లేదు. కాలముచే నాశనము పొందని మోక్షమును కోరెదను. పుణ్యకార్యములకు ప్రతిఫలముగా కొంతకాలము స్వర్గములో నుండవచ్చును. ఆ పుణ్యము హరించిపోయి నంతనే తిరిగి యీ పాప ప్రపంచమున పడవలెను. దీనికి భిన్నమైన మోక్షమును కోరుచున్నాను. నా అవిద్య అణగిపోవలెనని నా ఆకాంక్ష. నేను ముముక్షువును. నీవు లోకకారకుడవు, సర్వవ్యాపివి. నీవు సృష్టించిన వానికి భిన్నముగా ఉంటూ, అంతిమ సత్యమువై యున్న నీకు నా ప్రణామములు. జ్ఞానాగ్నిచేత కర్మబంధములను దగ్ధము గావించుకొనిన యోగులు తమ హృదయములో నిన్ను దర్శించెదరు. 'నేను', 'నాది' అనుభావములతో వివేకశక్తివి కోల్పోయిన నావంటి మూర్ఖులు నీ గొప్పదనమును గుర్తించలేరు. నీవు అనంతశక్తిస్వరూపుడవు, నీవు నిత్యసత్యము, నీవు ఆత్మజ్యోతివి. నీకివే నా జోహారులు''.

బ్రహ్మాది దేవతలందరూ గజేంద్రము పలికిన పలుకులను వినుచుండిరి. ఆ గజేంద్రము ఆదిపురుషుని స్తుతించుటచేత, అవి యేవియు తమలో యే ఒక్కరికీ వర్తించవని గ్రహించిరి. గజేంద్రము పరిస్థితికి నారాయణుడు చలించి, హరి రూపములో సరస్సు తీరమున గజేంద్రునకు ప్రత్యక్షమయ్యెను.

గరుడునిపై నారాయణుడు వచ్చి చేరెను. అతని చేతిలో సుదర్శన చక్రము మెరసెను. నారాయణుని చూచిన గజేంద్రము, పద్మమును తొండముతోపట్టి తొండమును పైకెత్తి యిట్లనెను. ''ఓ ప్రభూ! నారాయణా! నీకు నా నమస్కారము''. ఆ గజేంద్రము పరిస్థితిని చూచి నారాయణుడు కరుణాభరితుడయ్యెను. అతడు తన సుదర్శన చక్రముతో మొసలిని సంహరించి, ఆ గజేంద్రుని సరస్సునుండి బయటకు లాగెను. చనిపోయిన మొసలి ఓరు తెరచుకుని గజేంద్రుని కాలినంటుకొని యుండెను.

స్వర్గవాసులు యీ దృశ్యమును ఆశ్చర్యముతో గాంచుచుండిరి. వారు నారాయణుని చుట్టూ చేరిరి. మొసలితోపోరి అలసిపోయిన గజేంద్రము తొండమునెత్తి అట్లే యుండెను. అమితప్రేమతో శ్రీహరి గజేంద్రుడొసగిన పద్మమును స్వీకరించగా, ఆ గజరాజము మిక్కిలి సంతోషించెను.

88 మోక్షము

వారట్లు చూచుచుండగా చనిపోయిన మొసలి శరీరమునుండి ఒక దివ్యపురుషుడు ప్రత్యక్షమయ్యెను. అతడు హూహూ అను గంధర్వుడు. అతడు భగవంతుని పాదములకు ప్రణమిల్లి, గాంధర్వ పద్ధతిలో కీర్తించి గానము చేసెను. అతడు యిన్ని సంవత్సరములుగా మొసలి రూపము ధరించి, చివరకు నారాయణుని చేతులలో విముక్తిని పొందుటకు కారణము అక్కడ చేరిన వారు తెలుసుకొనిరి.

చాల సంవత్సరములకు పూర్వము, యీ గంధర్వుడు తన భార్యలతో యిదే సరస్సునందు స్నానమాడుచుండెను. అదే సమయములో మహర్షి దేవలుడు సరస్సులో ప్రవేశించెను. జలక్రీడలో మునిగియున్న గంధర్వుడు నీటి అడుగునకుపోయి, నీటిలో నిల్చుని ధ్యానము చేయుచున్న దేవలుని కాలిబొటన వ్రేలును లాగెను. తాను చేసినది యెంత తీవ్ర అపచారమో ఆ గంధర్వుడు గ్రహించకుండెను. దేవలుడు, తన ధ్యానమునకు అంతరాయము కల్గుటచేత మండిపడి, గంధర్వుని ఇట్లు శపించెను. ''నీవు యీ జలక్రీడలలో అమితముగా ఆనందించుచుండుటచేత, నీవు మొసలివై యీ సరస్సు నందే జీవించెదవు''. తన అపచారమును గుర్తించిన గంధర్వుడు శాపమును ఉపసంహరించవలసినదని ప్రతిమాలెను. అతని భార్యలు కూడ ఋషి ఆగ్రహమును ఉపశమింపజేయుటకు ప్రయత్నించిరి. దేవలుడు కొంతవరకు శాంతించి యిట్లనెను. ''నీవు యీ సరస్సునందు కొంతకాలము జీవించెదవు. గజేంద్రము తన సహచరులతో యీ సరస్సులో ప్రవేశించును. నీవు దాని కాలును గట్టిగా పట్టుకుని విడిచిపెట్టక యుండవలెను. ఆ గజేంద్రము భగవంతుని ప్రార్థింపగా, అతడు శ్రీహరి రూపములో ప్రత్యక్షమై, తన సుదర్శన చక్రముచే నిన్ను వధించి, నీకు మొసలి రూపము నుండి విముక్తి కలిగించును.

గంధర్వుడు భగవంతునికి ప్రదక్షిణము చేసి, భగవత్కీర్తనలను గానము చేయుచూ వెడలిపోయెను.

పరీక్షిత్తున కిదంతయు అయోమయముగా నుండుట అతని ముఖమున శుకబ్రహ్మ గుర్తించెను. అతడు ప్రశ్నించక ముసుపే శుకబ్రహ్మ యిట్లనెను. ''నీ ఆలోచనలను నేను తెలుసుకున్నాను. పరమ యోగులు కూడ పలుకలేని పలుకులను, కేవలము ఒక జంతువు యెట్లు పలికెనా యని నీవు ఆశ్చర్యపడుచున్నావు. ఆ గజేంద్రమునకు పురుషుని గురించిన సత్యము యెట్లు తెలిసెను అని గదా నీ సందేహము? అది నీకు చెప్పెదను.

''దక్షిణ పాండ్యదేశమును ఒకప్పుడు ఇంద్రద్యుమ్నుడను రాజు పరిపాలించెను. అతడు ధర్మవర్తనుడు. అతడు నారాయణుని భక్తుడు. ఒకప్పుడు ఆ రాజు మలయ పర్వత పానువులలో మౌనముగా భగవంతుని ధ్యానించుచుండెను. అచ్చట నదిలో స్నానము చేసిన రాజు, ఆలోచనలను, మనస్సును, శ్వాసను నిగ్రహించి, భగవంతుని రూపమును ధ్యానించుచూ ప్రార్థించునపుడు మౌనవ్రతమును పాటించెను. ఆ పర్వతమునై వసించుచున్న అగస్త్యమహర్షి ఆ ప్రదేశమునకు వచ్చుట తటస్థించెను. అతని శిష్యులు అగస్త్యమహర్షి చుట్టూ చేరిరి. ధ్యానమందు నిమగ్నుడైన రాజు బాహ్య ప్రపంచ జ్ఞానమును కోల్పోవుటచేత, అగస్త్యమహర్షిని గాంచక సాంప్రదాయము మనసరించి చేయు గౌరవమర్యాదలను అగస్త్యమహర్షికి చేయకుండెను. బ్రాహ్మణుడైన అగస్త్యమహర్షి శిష్యులతో వచ్చి యుండగా రాజు వారి ఉనికిని గమనించకుండెను.

''రాజు ప్రవర్తన అగస్త్యునకు సహింపరాని దయ్యెను. అతడిట్లనెను, 'ధ్యానములో విలీనియున్న రాజు తమస్సు మూర్తీభవించినట్లు ఉన్నాడు. తమస్సుకు సంకేతమైన ఏనుగుగా యీ రాజు జన్మించగలడు'. అట్లు శాపమొసగి అగస్త్యమహర్షి శిష్యులతో ఆ ప్రదేశమునుండి వెడలిపోయెను. ఇంద్రద్యుమ్న మహారాజు ఋషి శాపమునకు ఆగ్రహించక, శాంతముగా దానిని స్వీకరించెను అది భగవంతుని ఆజ్ఞగా భావించి, దానిని వినయముతో గ్రహించెను అతడు ఏనుగుగా జన్మించి త్రికూట పర్వతముపై నున్న అరణ్యములో సంచరించుచుండెను అతని జంతు జీవితములో ఒక విశేషము గలదు. అతని ఆలోచనలు, మనస్సు భగవంతునిపై భక్తితో విండియుండుటచేత, పూర్వజన్మ స్మృతులు కలిగియుండెను అందుచేత, అతడు క్లిష్టపరిస్థితుల నెదుర్కొనినపుడు, భగవంతుని ప్రార్థించెను. సాధారణ జంతువుల కిది సాధ్యము కాదు

''ఇంద్రద్యుమ్నుడు యిపుడు శాపవిముక్తు డగుటేగాక, సంసార బంధము నుండి విముక్తిపొంది మోక్షము నందెను. భగవంతుని స్పర్శ కలిగిన వెంటనే అతని గజరూపము పోయెను అతడిపుడు నారాయణుని సేవకులలో ఒకడయ్యెను అతనికి నారాయణునితో సారూప్యము కలిగెను గరుడునిపై నారాయణుని ప్రక్కనే స్థానము పొందిన ఇంద్రద్యుమ్న మహారాజు యీ మానవలోకమును విడిచిపోయెను గరుడుడు ఆకాశముపై కెగిరి, త్రికూట పర్వతముపై రుతుమనువను తోటలోనున్న సరస్సు తీరమునసున్న వారందరకూ అదృశ్యుడయ్యెను''

89 అమృత మథనము

ఒకప్పుడు దేవదానవుల మధ్య యుద్ధము సంభవించెను అసురుల తీవ్రఘాటికి దేవతలు నిలువలేకపోయిరి. యుద్ధములో మరణించిన అనేకమంది దేవతలను పునరుజ్జీవించునట్లు చేయలేకపోయిరి. ఇంద్రవరుణాదులు సమావేశమై యీ తీవ్ర పరిస్థితిని అంతమొందించుటకు మార్గముల నన్వేషించగా, వారికేదియు తోచుకుండెను. సృష్టికర్తయైన బ్రహ్మ దగ్గరకు వెళ్ళుటకు వారు నిశ్చయించుకొనిరి. వారు బ్రహ్మ దగ్గరకు వెళ్ళగా, నారాయణుని వద్దకు వెళ్ళి ప్రార్థించుట తప్ప యింకొక మార్గము లేదని బ్రహ్మ సూచించెను. నారాయణుడు తమ కష్టములు గట్టెక్కుటకు సహాయపడునని బ్రహ్మ చెప్పెను.

అంతట వారు నారాయణుని వద్దకేగిరి బ్రహ్మ నారాయణుని ప్రార్థించి, దేవతలపై దయకలిగి వారి కష్టములను తీర్చుమని వేడెను. వారి ప్రార్థనలను విని నారాయణుడు ప్రత్యక్షమైన వారితో యిట్లనెను ''మీరు కోరుదానిని పొందించగలరు. మొట్టమొదట మీరు అసురులతో సంధి చేసుకొనవలెను మనము తిరిగి నవ్వర్ధులమగుటకు కొంత వ్యవధి కావలెను. మీ ప్రయత్నములు సఫలమగునంతవరకు, అసురులతో సంధియే ఉచితమైన రాజనీతి మార్గము.

''ఒక ఉన్నతాశయమును పొందుటకు చేయు ప్రయత్నములు, మార్గములు సాధ్యమైనంతవరకు శాంతిదాయకముగా మండవలెను. మీరు మరణము లేకుండ రక్షనొందుటకు కావలసిన అమృతమును పొందవలెను. ఇది నేను మీకు యిచ్చుసూచన. ఆ అమృతముతో మరణించిన వారిని తిరిగి పునరుజ్జీవింప చేయవచ్చును అమృతము యెట్లు లభింపగలదు? అని మీ తరువాత ప్రశ్న.

''మందర పర్వతమును కవ్వముగా, వాసుకి యనే సర్పమును త్రాడుగా నియోగించి పాల సముద్రమును మథించవలెను సముద్రమును మథించుటకు అసురుల బలమైన బాహువులు అత్యవసరము మీకు మీరు దీనిని చేయజాలరు ఈ సాగర మథనములో నేను కూడా పాత్ర వహించెదను సాగరము నుండి అమృతము లభించువరకు మీరు కృషి సలుపవలెను ఆ అమృతము వల్ల పూర్తి లాభమును మీరు మాత్రమే పొందునట్లు, అసురులకు లేకుండునట్లు వేసు చూచుకొందును కాని మీకు నేనొక హెచ్చరిక చేయదలచుకున్నాను ఏ విషయములోన మీరు అసురులకు అడ్డు చెప్పవద్దు వారి సూచనల నన్నిటిని ఆమోదించునట్లు మీరు నటించవలెను. మరొక హెచ్చరిక సాగరమును మథించగా మొట్టమొదట లభించునది కాలకూటవిషము దానివి చూచి మీరు భయపడవద్దు. అటు తర్వాత అనేక వస్తువులు, లభించగలవు చిట్టచివర అమృతము లభించును ఆ వస్తువులను రాక్షసులు కోరెదరని తలంచి, మీరు ముందుగా సంగ్రహించుటగాని, వాటిని కోరుటగాని చేయరాదు మీ ధ్యేయము అమృతమును పొందుట, ఇతరమైనవన్నియు అప్రధానములు మీరు వెళ్ళి బలిచక్రవర్తిత్ సంధి చేసుకొని మీ కార్యమును ప్రారంభింపుడు'' భగవంతుడు అదృశ్యము కాగా, బ్రహ్మాది దేవతలు వారి వారి గృహముల కేగిరి

బలిచక్రవర్తి ప్రహ్లాదుని కుమారుడైన విరోచనుని కుమారుడు ఇంద్రుని నాయకత్వములో దేవతలు బలిచక్రవర్తి ప్రాసాదమునకు వెళ్ళిరి చక్రవర్తి సేవకులు, దేవతలను చూచి, వారిపై దాడి జరుపుటకు సిద్ధపడిరి కాని బలి అన్నటకు వచ్చి, సేవకులను దుడుకుగా ప్రవర్తించవలదని ఆదేశించెను ఇంద్రుని సకల మర్యాదలతో బలిచక్రవర్తి తన సభకు ఆహ్వానించెను. గౌరవనీయుడైన అతిథిని సంతోషపెట్టుటకు తానేమి చేయవలెనో చెప్పుమని బలి అడిగెను. నారాయణుని మాటలు జ్ఞప్తికి తెచ్చుకుని ఇంద్రుడు అతి సరళముగా పలికెను ఇంద్రుని నైఖరి మిక్కిలి నేర్పుతోను, మాటలు యెదుటివారిని ఒప్పించునట్లుగను ఉన్నవి సాగరమథనము గురించి ఇంద్రుడు బలితో చర్చించెను ఇంద్రుడిట్లనెను. ''ఇంతవరకు మనకు తెలియని విషయ మొకటి గలదు మనలో మనము కీచులాడక స్నేహపూర్వకముగా కొంతకాలము సంచరించుదము కనీనము సాగరమథన కార్యము పూర్తియగునంత వరకు మవము మిత్రులుగా నుందము. మీరు యీ కార్యములో సహకరించగలరని నే నాశిస్తున్నాను. ఈ కార్యము చాల క్లిష్టమైనది కాని దీనివలన కలుగు విశేష ఫలితము దృష్ట్యా యీ కార్యము చేబట్టదగినదని నా అభిప్రాయము'' బలిచక్రవర్తి ఆమోదము తెలుపగా, అతని సహచరులైన శంబరుడు, అరిష్టనేమి, త్రిపురులు కూడ మెచ్చుకొనిరి వారు తమ మధ్య మున్న శత్రుత్వమును తాత్కాలికముగా విస్మరించుటకు నిశ్చయించుకొనిరి. అందరు కలిసికట్టుగా అమృతమును సాధించుటకు ప్రయత్నింప నిశ్చయించుకొనిరి.

ప్రతి ఒక్కరూ ఉత్సాహముతో నుండిరి. అసురులు తమ బలమైన బాహువులతో భూమినుండి మందర పర్వతమును పెకలించగా, దేవతలు, అసురులు కలిసి, దానిని సముద్రతీరమునకు తీసుకువెళ్ళిరి. ఆ పర్వతము అతి బరువుగా మండుటచే, మార్గమువందు అది క్రిందజారిపడినది. అనేకమంది దేవతలు, అసురులు దాని క్రిందపడి అణగిపోయిరి. ఈ దారుణ సంఘటన మండి వారు తేరుకొనునంతలో నారాయణుడు వారికి ప్రత్యక్షమయ్యెను ఆ పర్వతము పతడు యెత్తి సముద్రతీరమున చేరవేసెను. ఇంతకు ముమ్మే దేవతలు వాసుకికి నచ్చజెప్పి, సాగరమథనమందు మందరపర్వతమును చుట్టి, త్రాడుగా నుండి అసురులకు సేవజేయ లనివరని కోరిరి. అమృతములో కొంత భాగము వీయగలమని మాట యిచ్చిరి.

90 సాగరమథనము : కూర్మావతారము

దేవదానవులు సాగరమును మథించుట ప్రారంభించిరి. శ్రీమన్నారాయణుడు అక్కడనే యుండెను. అతడు వానుకి తలవైపునకు వెళ్ళి వానుకి శిరస్సును తన చేతులతో అదిమిపట్టెను. దేవతలు నారయణు ననుసరించి, వానుకి శిరస్సుపై చేతులను వైచిరి. ఇది చూచిన అసురులకు ఆగ్రహము వచ్చెను. దేవతలు భగవంతుని నాయకత్వమున వానుకి శిరస్సు పట్టుకొనుటచేత తమ నవమానించినట్లుగా భావించిరి. వానుకి తోకను పట్టుకొనుట వారి గౌరవమునకు భంగకరమని అసురులు భావించిరి. తమను తాము ఉన్నతులుగా భావించిన అసురులు యిట్లనిరి. ''మేము పవిత్రమైన వేద శాస్త్రములను నేర్చియున్నాము. ఉత్తమ జన్మల నొందిన మేము బహు దొడ్డ కార్యములు సలిపి లోక ప్రఖ్యాతి పొందియున్నాము. దేవతలైన మీరు యీ సర్పము తలను పట్టుకొని యుండగా, మేము ఆ సర్పము తోకను పట్టుకొనుట మిక్కిలి అవమానకరము. ఈ మథన కార్యములో యిక మేము సహాయపడుటకు నిరాకరించుచున్నాము''.

అసురులు అట్లే స్థిరముగా కదలక నిల్చుండిరి. భగవంతుడు వారివైపు మధురహాసముతో వీక్షించి, వారికి తలను వదలి పెట్టి తోకను పట్టుకొనుటకు వెళ్ళెను. దేవతలు భగవంతుని ననుసరించిరి.

ప్రప్రథమముగా యేర్పడిన అభిప్రాయభేదము సమసిపోయినంతనే, తమ మాట నెగ్గినందుకు అసురులు యెంతగానో సంతోషించిరి. ఆ సంతోషములో అత్యంత ఉత్సాహముతో భగవంతుని నాయకత్వమున నున్న దేవతలతో సాగరమును మథింపజొచ్చిరి.

శక్తిమంతమైన అనేక బాహువులు యీ మథన కార్యమునందు నిమగ్నమై యున్నప్పటికీ, విశేషమైన బరువుచేత మందర పర్వతము సముద్రములో కూరుకుపోయెను. అనుకొనని యీ దారుణ సంఘటనకు దేవ దానవులలో నిరుత్సాహము కలిగెను. మథన కార్యము ప్రారంభించినపుడు నిశ్శ్రేశ్వరుని పూజించక ఉపేక్షించుటచేత, యిటువంటిదేదో జరుగగిలదని నారాయణు డూహించెను. నారాయణుడు సముద్రములో నీటి అడుగునకు వెళ్ళి ఘనమైన కూర్మ (తాబేలు) రూపము ధరించి, తన వీపుపై మందర పర్వతమును మోసెను. మందర పర్వతము తిరిగి పైకి లేచుట చూచి దేవ దానవులు హర్షములో గంతులు వేయసాగిరి. మందర పర్వతము క్రిందికి యెట్లు పోయెనో, తిరిగి అది పైకి యెట్లు లేచెనో అది కొద్దిమంది మాత్రమే యెరుగుదురు. నారాయణుడు మందర పర్వత శిఖరమునకు వెళ్ళి తన సహస్ర బాహువులతో ఆ పర్వతమును స్థిరముగా, తిన్నగా నుండునట్లు సరిచేసెను. అతడు దేవదానవుల హృదయములలో ప్రవేశించి వారికి ఉత్సాహమును కలిగించెను. మథించుచున్న దేవ దానవుల ఉత్సాహమునకు భగవంతుడు కారకుడు; వానుకి సర్పములోని అవిద్య, అలసత్వములకు కారకుడు భగవంతుడు. మందర పర్వతముపై నున్నది సహస్ర బాహువులు కలిగిన నారాయణుడు, పర్వతము క్రింద నున్నది ఘనమైన కూర్మము (నారాయణుని అవతారము). అసుర స్వభావము, దైవిక స్వభావము, మందర పర్వతము యొక్క స్థిర స్వభావము — అన్నియు ఆ నారాయణుడే. అతడు ఇచ్చటా, అచ్చటా, అంతటా వ్యాపించి యున్నాడు.

మథనము సాగుచుండెను. క్రమక్రమముగా తీవ్రత హెచ్చుచుండెను. ఇరుప్రక్కల నుండి అతిశక్తివంతముగా లాగుటచేత, వానుకి భరించలేకుండెను. సర్పము నోటి నుండి అగ్ని, విషవాయువులు చిమ్మెను. తలను పట్టుకున్న అసురులకు యిది బాధాకరమయ్యెను. కాని వారు యేమియు చేయలేకపోయిరి.

ఆ విషాయువులు పలవ అందరకూ శ్వాస ఆడక యిబ్బంది కలుగుట చూచిన నారాయణునకు జాలి కలిగెను అవంత కరుణాసముద్రుడైన నారాయణుడు, వాతావరణము చల్లబడునట్లుగా వర్ష మేఘములఁ వాదేశించెను వర్షమువడి, సముద్రము నుండి వీచు శీతల వాయువులు వాతావరణమును చల్లబరచినవి తిరిగి మథనము కొనసాగెను

అమృతము లభించు సూచన లేదియు కన్పించుటలేదు మధించుచున్న దేవదానవులకు మరింత ఉత్సాహము కల్గించుటకు భగవంతుడు వారితో చేరి మధించుచుండెను వల్లని వర్షమేఘము బంగారు పట్టువలువ కప్పుకొన్నట్లుగా అతడు నిల్చువి యుండెను. నారాయణుడు వారితో కలిసి మధించునపుడు, అతని చెవులకు చేవ ఆకారములో నున్న తాటంకములు కనిపించుచూ మెరుగువుచూ, మెరుపు తీగవలె మెరయుచుండెను అలసటలో తలమీది వెండ్రుకలు ముఖముపై పడునపుడు, వాటిని తిరిగి తం ఆడించి వెనుకకు నెట్టు చుండెను. అతని కంఠములో నున్న హారము అటు యిటు ఊగుచుండెను అలసట చేత అతని కళ్ళు యెరుపెక్కెను ఈలోకమువకు ఆశ్రయమైన అతని బాహువులు, మధించుట తప్ప యింక యితర కార్యమేదియూ లేనట్లు క్రిందకూ మీదకూ ఊగుచుండెను అతనిని పకిరించిన వారికి అత్యద్భుతముగా, సముద్రతీరమున మరియొక పర్వతము తేజస్సుతో ప్రకాశించుచున్నట్లు గోచరించెను

సముద్రములోని నీరు, మథించుటకు ప్రయోగించిన ఓషధుల రసముతో నిండి, పాంపలె తెల్లగా నుండెను అమృతము లభించు జాడలు కన్పించకుండెను నిరాశ పొందుచున్న దేవదానవుల నుత్సాహపరచుటకు భగవంతుడు మథము కొనసాగించుచుండెను

మథనము కొనసాగుచుండెను సముద్రములోని చేపలు, తిమింగిలములు మున్నగునవి నిర్దాక్షిణ్యముగా అటు యిటు చెల్లాచెదరై పోవుచుండెను. సాగర మథనము కొనసాగుచునే యుండెను

91 కాలకూటము

వారట్లు మథనము గావించుచుండగా, సముద్ర ఉపరితలముపై యేదో హైకెగియుచున్నట్లు గోచరించెను. వారు దానిని పూర్తిగా గాంచక మునుపే, వారికి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి అయ్యేమ. అది హాలాహల మను భయంకర విషము నారాయణు డిదివరకే దేవతలను యీ విషయమున హెచ్చరించి యుండెను కాని వారు ఊహించిన దానికంటె యీ హాలాహలమను విషము భయంకరముగా నుండెను ఆ విషము అంతటా ప్రసరించెను ఆ విషము తీవ్రతకు వాతావరణమంతయు కలుషితమయ్యెను ఎవ్వరుమా దాని తీవ్రతను భరించలేకుండిరి. వాసుకిని పట్టుకున్న దేవదానవులు, ఆ సర్పమును వదలిపెట్టి అతివేగముతో దూరముగా పారిపోయిరి. కాని ఆ విషాయువులు వారి నమసరించెను. దేవతలు మహాదేవుని పాదములపైబడి అతనిని ప్రార్థించి యిట్లనిరి. ''మహాదేవా! నీవు సర్వ దేవతలకు దైవము లోక రక్షకుడవు ఈ విషము మాకు భయభ్రాంతులను కల్గించుచున్నది. మమ్ములను రక్షించవలెను'' తనను వేడుకొనుచున్న దేవతలను జూచి మహాదేవుడు కరుణాభరితుడయ్యెను.

తన భార్యవైపు జూచి అతడిట్లనెను ''సముద్రము నుండి ఆవిర్భవించిన యీ భయంకర కాలకూట విషము బారినుండి రక్షింపమని నన్ను ప్రార్థించుచున్న యీ దేవదానవులను చూడుము నన్ను విశ్వసించిన వారిని రక్షించుట నా ప్రథమ కర్తవ్యము కాబట్టి నేను యీ విషమును మ్రింగి, నన్ను ప్రార్థించుచున్న వీరిని రక్షించెదను'' లోకమాత చిరునవ్వుతో తన ఆమోదమును తెలిపెను మహాదేవుడు కాలకూట విషమును తన చేతిలో తీసుకుని మ్రింగెను ఆ విషము మహాదేవుని కంఠములో ప్రవేశించి, అప్పటి నుండి అచ్చటనే యుండెను అందుమూలముగా అతని తెల్లని కంఠము నీల వర్ణము దాల్చెను. అయితే నీలవర్ణము దాల్చిన కంఠము అతని సౌందర్యము నినుమడింపజేసెను. ఒక నల్లని మణిని కంఠమున ధరించి నట్లుండెను సత్పురుషులు బాధలను తాము స్వీకరించి, వారికి బాధా విపత్తి గావింతురు ఈ విధముగా చూపులు భగవంతుని చర్యలను అనుకరించినచో, యీ లోకమును సృష్టించిన ఆదిపురుషుడైన ఆ నారాయణుడికి యింతకన్న ప్రీతికరమైనది వేరొకటి ఉండదు.

కాలకూట విషమును మ్రింగినపుడు, ఒకే ఒక్క చుక్క మహాదేవుని చేతి నుండి జారి నేలపై పడెను దానిని సర్పములు, వృశ్చికములు, యితర విషకీటకములు, కొన్ని లతలు గ్రహించెను ఈ విషమును గ్రహించిన లతలను విష వృక్షములుగా పరిగణించుటచే, వానిని తేనెటీగలు, పక్షులు, జంతుపులు పరిహరించెను

92 లక్ష్మీదేవి ఆవిర్భవించుట

మహాదేవుడు కాలకూట విషమును స్వీకరించిన తర్వాత, దేవదానవులు తిరిగి సాగరమథనము సాగించిరి అట్లు చేయుచుండగా కామధేనువను గోవు సముద్రము నుండి ఆవిర్భవించెను వేదశాస్త్రములు, వైదిక కర్మలందు నిమగ్నమైన ఋషులు, హవిస్సును సమకూర్చుకొనుటకు (గోవుపాలు, వెన్న నుండి దీనిని చేయుదురు) యీ గోవు తోడుపడునని తలంచిరి యజ్ఞములలో హవిస్సును అగ్నిదేవుకి నిరంతరముగా సమర్పించెదరు

అటు తర్వాత కుసుమ పుష్పమువలె నున్న తెల్లని గుర్రము — ఉచ్చైశ్శ్రవము — ఆవిర్భవించెను. ఈ గుర్రమును బలిచక్రవర్తి కోరెను నారాయణుని సలహామేరకు ఇంద్రుడు జ్ఞప్తికి తెచ్చుకుని ఆ గుర్రమును బలిచక్రవర్తికి వదలిపెట్టెను అటు పిమ్మట ఆ సాగరము నుండి మహాదేవుని నివాసమైన కైలాసముతో సరి సమానమైన, బ్రహ్మాండమైన తెల్లని ఏనుగు ఆవిర్భవించెను దానికి ఐరావతమనే ఆ యేనుగును ఇంద్రుడు గైకొనెను తర్వాత అతి సుందరమైన, పద్మము రంగులో నున్న కౌస్తుభ మణి లభించెను దానిని ఆభరణముగా ధరించెదనని నారాయణుడు స్వీకరించెను. పిమ్మట పారిజాత వృక్షము, ఆ వృక్షముతోబాటు అందమైన అనేకమంది వనితలు వచ్చిరి. ఆ వనితలు అందమైన వస్త్రములు ధరించిరి వారు కంఠము నందు బంగారు హారములు, చే ధరించి యుండిరి వారి నడక తీరు అత్యంత రమణీయముగా నుండెను హావభావములు దేవతలకు ప్రీతి కలిగించెను వారు అప్సరసలు వారిని, పారిజాత వృక్షమును ఇంద్రుడు చేబట్టెను అసురులకు వీనిపై ఆసక్తి లేకుండుటచే, దేవతలు వానిని తీసుకొనిరి

మెరుపుచేత సుధామమను కొండ ప్రకాశించినట్లు, సముద్రము నుండి అతి లావణ్యమైన లక్ష్మి రూపము

ఆవిర్భవించెను దేవదానవులందరూ ఆమెను కోరిరి ఆమెనుండి వారు దృక్కులను మరల్చలేకపోయిరి ఆమె ఆసీమరాంగుటకు సింహాసనము తెచ్చుటకై ఇంద్రుడు త్వరత్వరగా వెళ్ళెను నదులు రూపము ధరించి బంగారు పాత్రలో ఆమె కొరకు జలము తీసుకువచ్చెను భూమాత లక్ష్మీదేవి అభ్యంగనమునకు కావలసిన పవిత్ర మూలికలను తెచ్చెను గోవులు పాలను పిదికెను వసంతుడు, చైత్రవైశాఖములందు మాత్రమే పుష్పించు పుష్పములను తెచ్చెను ఋషులు ఆమె చేత పవిత్ర స్నానము నాచరింపజేయగా, గంధర్వులు ఆమెను కీర్తించుచు గానముచేసిరి గంధర్వ వనితలు ఆమె యెదుట నాట్యము చేయగా, మేఘములు సంగీతమును వర్షించెను. దిక్కులను గాచుచున్న దిగ్గజములనే యేనుగులు తమ తొండములతో నీరు తెచ్చి ఆమె నభిషేకించెను సముద్రుడు ఆమె ధరించుటకు పట్టు వస్త్రములను తెచ్చెను వైజయంతి యను హారమును వరుణుడు తీసుకువచ్చెను ఆ హారమును తుమ్మెదలు చుట్టుముట్టెను విశ్వకర్మ అద్భుతముగా పొదిగిన మణులను తెచ్చెను సరస్వతీదేవి ముత్యాంహారమును యిచ్చెను బ్రహ్మ పద్మమును, నాగలోకవాసులు చెవుల తాటంకములను తెచ్చి యిచ్చిరి లక్ష్మీదేవి చేతిలో పద్మములతో కూర్చిన హారమును పట్టుకుని పెదవులపై సిగ్గుతో కూడిన హాసము చిందగా, వారందరి మధ్య సంచరించెను

తన భర్తను యెన్నుకొనుటకు చుట్టూ పరికించి చూచెను యక్షులు, గంధర్వులు, సిద్ధులు, చారణులు, దేవతలు అచ్చట నుండిరి అసురులందరు అచ్చట నుండిరి కాని వారిలో నెవరినీ ఆమె అంగీకరించలేదు అటమన్న ముఖమను గాంచి ''వారు తపస్సంపన్నులయినప్పటికీ, ఆగ్రహమును జయించలేదు. బృహస్పతి, ... న్నులయినమా, వారికి వైరాగ్యము గురించి తెలియదు. చంద్రుడు యువకుడు, సౌందర్యవంతుడు కాని అతడు కామ తృష్ణను జయింపలేకుండెను ఇంద్రుడు స్వర్గమునకు అధిపతి అయినప్పటికి, కోరికలను జయించలేకుండెను ప్రతిఒక్కరిలో యేదో ఒక లోపము స్పష్టముగా కానవచ్చుచుండెను నారాయణుడు తప్ప, యితరులెవరూ దోషరహితులు కారు అతడు సర్వసంపూర్ణుడు అందుచే అతడు నన్ను కోరడు'' త్రిగుణములైన సత్త్వరజస్తమో గుణముల కతీతుడు, అందరివలె యెట్టి ప్రలోభములకు లోనుగానివాడు, వీచే వాయువులకు తచ్చిబ్బు చెందక ప్రశాంత సరస్సువలె మన్న నారాయణుని ఆమె గాంచెను ఆమె నారాయణుని వద్దకు నడచి, ఆమె చేతిలోని పద్మహారమును అతని మెడలో వైచి, ప్రక్కనే నిలుచుండెను భగవంతు డామెను స్వీకరించి, తన వక్షస్థలముపై నుంచెను. ఆ పవిత్ర దంపతులు పీడుగుతో కూడిన మెరుపువలె అత్యంత వైభవముతో ప్రకాశించిరి

పాగర మధనము తిరిగి కొనసాగెను ఇంతలో పద్మములవంటి నేత్రములు కల్గిన ఒక అందమైన యువతి ఆవిర్భవించెను. ఆమె పేరు వారుణి, చాల ఆనందము కల్గించునది, బాగా చుట్టు నిచ్చే ద్రవము అసురులు ఆమెను తీసుకొనిరి

93 అమృతము లభించుట

మధనము పొగుచుండెను సముద్రము నుండి ఒక దివ్యరూపము ఉన్నట్లుండి ఆవిర్భవించెను అతడు వర్ణగా పొడవైన బలము కలిగిన బాహువులతో నుండెను ఆ యువకుని మెడలో ఒక హారము గలదు అతని

వక్షస్థలము చాల విశాలముగను, శక్తిమంతమైనదిగా గోచరించెను విలువైన మణులతో పొదిగిన బంగారు ఆభరణములు అతడు ధరించియుండెను. పసుపు పచ్చని వస్త్రము ధరించిన ఆ యువకుని మణులను ధరించిన చేతులు ఒక బంగారు పాత్రను పట్టుకొని యుండెను. అతడు నారాయణుని అవతారమైన ధన్వంతరి దేవదానవులు తన కార్యము సమాప్తమైనదని గ్రహించిరి బంగారు పాత్రయందు పవిత్రమైన అమృతముండెను అసురులు వానుకిని వదలిపెట్టి త్వరత్వరగా ధన్వంతరి వద్దకు వచ్చిరి అతని చేతుల నుండి ఆ పాత్రను అసురులు లాగికొని అక్కడ నుండి పారిపోయిరి. అనుకొనని యీ సంఘటనను చూచి దేవతలు నిశ్చేష్టులైరి వారు నారాయణుని పాదములపై పడగా, అతడు చిరునవ్వు నవ్వి యిట్లనెను ''అమృతము మీ కొక్కరికే దక్కునని యిదివరకే చెప్పినాను మీ చింతలను వాకు వదలిపెట్టుడు'' అసురుల వింత చర్యలను అతడు గమనించుచుండెను

అమృతమును యెవరు మొదట రుచి చూడవలెనను విషయముపై అసురులలో తీవ్ర వాదోపవాదములు సాగెను. వారిలో ధర్మశీలురైన అసురులు కొందరు యిట్లనిరి ''ఈ మధనము ఒక యజ్ఞము వలె సాగినది దేవతలతో కలిసి మనము యీ కార్యమును నిర్వహించితిమి అమృతములో వారి భాగము వారి కిచ్చుట సమంజసము'' కాని బంగారు పాత్రను చుట్టుముట్టిన అసురులెవరును యీ మాటలను వినిపించుకొనలేదు కొద్దిసేపట్లో సముద్ర తీరమునకు దూరముగాపోయి, అమృతమును మొదట యెవరు రుచి చూడవలెనను విషయముపై వాదించుకొనుచుండిరి

ఒక్కసారిగా విశ్వబ్రహ్మవరించెను శాంతిపరకూ కొనసాగిన తీవ్ర వాగ్వాదన ఒక్కసారిగా స్తంభించిపోయెను అందరి కన్నులు యెదుట పచ్చుచున్న వ్యక్తిపై పడెను ఆ వ్యక్తి ఒక స్త్రీ ఆమె అత్యంత సౌందర్యముతో నున్నది ఇదివర కెన్నడును అంతటి సౌందర్యవతిని వారు చూచి యుండలేదు ఆమె ముఖములోని ఆకర్షణ, సౌందర్యము, యిదివరకెన్నడునూ చూడవిది ఆమె నేత్రముల వంటి నేత్రములను వారింతకు ముందు చూచియుండలేదు ఆమె నేత్రములు, చిక్కని నీలిరంగు పద్మములవలె నుండెను ఆమె లావణ్యము అవయవ సౌందర్యము తీర్చిదిద్దినట్లుండెను ఆ అసురులు ఆమె నుండి దృక్కులను మరల్చుకొనలేకపోయిరి

వారు ఆమెను సమీపించి, చుట్టును మూగి ప్రశ్నల వర్షము కురిపించిరి

''నీవు యెవరో మాకు చెప్పవలెను నీ నేత్రములు పద్మముల కంటె అందముగా నున్నవి నీ చిరునవ్వు మమ్ములను ముగ్ధులను చేయుచున్నది నీవు యేది అడిగిన అది చేయుటకు సిద్ధము మేము కశ్యపుని పుత్రులము, అసురులము ఈ బంగారు పాత్రలోని అమృతము కొరకు మేము పోట్లాడుకొనుచుంటిమి దీనిని నీవు తీసుకొనుము ఎవరు దీనిని ముందుగా రుచి చూడవలెనను నిర్ణయము నీకు వదలిపెట్టుచున్నాము బయట నుండి వచ్చిన నీవు నిష్పక్షపాతముగా నుండగిలవు. నీకు తోచిన విధముగా యీ అమృతము పంచిపెట్టుము''

దేవతలకు లాభము చేకూర్చుటకై నారాయణుడు మోహిని అవతారము ధరించెను. ఆమె చిరునవ్వు వారికి మిక్కిలి హర్షదాయకముగా నుండగా, వారితో ఆమె యిట్లనెను. ''కశ్యప పుత్రులారా! మీకు అపరిచితురాలనైన నన్నెకము కుదిరెను? నేను స్త్రీని, నా చూపులు నున్నట్లు తోచుచున్నది పురుషులలో కాము ప్రవృత్తిని కల్గించే స్త్రీలను నమ్మకూడదని బుద్ధిమంతు లెరుగుదురని జ్ఞానులు చెప్పుదురు ఆ విధముగా నమ్మిన లోడేలును నమ్మిన పంటిది''

దానిని యెట్లు యెదుర్కొనవలెనో వారికి తెలియకుండెను భక్త సంరక్షణమే ప్రధమ కర్తవ్యముగా యెంచు శ్రీమన్నారాయణుడు అచట అవతరించెను అతని సమక్షములో బలి చక్రవర్తి మాయ ఆయుధములు నిష్ప్రయోజనము అయ్యెను భగవంతుని గూర్చిన చింత మాయను పారద్రోలగలదు అటువంటపుడు భగవంతుని సమక్షములో మాయ యెట్లు నిలువగలదు? మెలకువ కల్గినంతనే స్వప్న లోకము కరగిపోయినట్లు మాయ పటాపంచలగును

కాని బలి వెనుదిరుగకుండెను. అనేక ఆయుధములతో నారాయణునిపై దాడి చేసెను బలి అనుయాయుడైన కాలనేమి ఒక పిడుగైన ఆయుధమును నారాయణునిపై విసరగా, దానిని పట్టుకుని తిరిగి కాలనేమిపైకు విసరెను ఆ తీవ్రతకు కాలనేమి మృతి చెందెను. భగవంతుని సుదర్శన చక్రముచే మాలి, సుమాలి హతులైరి

ఇంద్రుడు బలి చక్రవర్తిని ద్వంద్వ యుద్ధమున కాహ్వానించెను. అతడిట్లనెను ''ఓరి మూర్ఖుడా! మాంత్రికుని వలె మాయ పన్నాగములు అవలంబించినావు నీ శక్తులు యెంత నిష్ప్రయోజనములో గాంచలేవా? ఇదిగో చూడుము ఈ వజ్రాయుధముతో నీ తలను వేయి ముక్కలు చేయుదుము. నీ మరణమునకు సిద్ధపడుము''

బలి ఇంద్రుని చూచి విరునవ్వు నవ్వి మంద్ర స్వరముతో యిట్లనెను. ''యుద్ధము చేయుటకు పూనుకొనిన వారు, కాలప్రేరితులై తమ కర్మఫలానుసారియైన, ఒక ప్రత్యేకమైన కార్యాచరణ పద్ధతి నవలంబించెదరు జరుగబోవు దానిని విర్ణయించుట వారి చేతులలో లేదు. అట్టివారికి విజయముగాని, పరాజయముగాని సంభవించుట తప్పదు. అట్లు జరుగుటయే న్యాయము అట్లు జరిగినపుడు యిది కాల నిర్ణయమని జ్ఞానవంతులు భావించి, సమదృష్టితో, అవగా సంతోషించుటగాని విచారించుటగాని లేక యుందురు అటువంటి జ్ఞాన సంపద నీకు సంప్రాప్తించలేదని తెలియును. విజయము, కీర్తిని అనుభవించు దేహమును ఆత్మయని పొరపాటుగా భావించు నీకు నిరంతర విచారము, అపంత్పప్తి తప్పవు మూర్ఖుడవైన నీవు, నీ పరుష వాక్కులతో బాధింపగలవని తలపోయుచున్నావు. కాని ఆ మాటలను మేము లక్ష్యపెట్టుటలేదు వానిని నీచాతి నీచముగా పరిగణించెదము''.

బలి చక్రవర్తి నిష్ఠుర వాక్కులకు ఇంద్రుని క్రోధము అవధులను దాటెను అవి సత్యములగుటచేత ప్రతి ఒక్కమాట ఇంద్రునికి బాధను కల్గించి అతని కోపమును ద్విగుణీకృతపరచెను ఇంద్రుడు వజ్రాయుధమును బలిపై ప్రయోగింపగా, బలి వేంపై బడెను. బలి స్నేహితులు వచ్చి ఆ ప్రదేశము నుండి బలిని తీసుకుపోయిరి. కొన్ని క్షణముల తర్వాత తిరిగి వచ్చి ద్వంద్వ యుద్ధము కొనసాగించెను వారిరువురి మధ్య తీవ్రముగా జరుగుచున్నపోరు ఒక క్షణమైనను సడలక సాగుచుండెను.

నముచి మహాశక్తిమంతుడైన రాక్షసుడు. అతడు శక్తిమంతమగు అస్త్రములను ప్రయోగించి ఇంద్రునిపై దాడిచేసెను. వారు చాల కాలము పోరాడిరి నముచి అమయాయులు చాలమంది మరణించగా, వారిరువురి మధ్య జరుగుచున్న పోరాటము తీవ్రరూపము దాల్చెను ఇంద్రుడు వజ్రాయుధమును నముచిపై విసరెను. అది శత్రువు చర్మపు పై పొరను కూడ అంటకుండుట జూచి ఇంద్రుడు నిశ్చేష్టుడయ్యెను. వృత్రాసురుని సంహరించిన వజ్రాయుధము నముచికి యెటువంటి హాని కలిగించక తిరిగి వెనుకకు వచ్చెను. ఇంద్రుడు ఆలోచనలో మునిగెను. దధీచి యెముకలతో విశ్వకర్మ మలచిన యీ వజ్రాయుధము, వృత్రాసురుని ప్రాణములను హరించిన యీ వజ్రాయుధము, పర్వత పంక్తుల రెక్కలను త్రుంచివేసిన యీ వజ్రాయుధము

యిప్పుడు శక్తిని కోల్పోయెను. ఇది యెట్లు జరిగెను? ఎక్కడ నుండియో అశరీరవాణి స్వరము విన్పించెను అది యిట్లున్నది ''నముచి అనే అసురుడు ఒక వరమును పొంది యున్నాడు ఆ వరము వలన అతడు యెండిన వస్తువులచేత గాని, తడిసిన వస్తువులంచేతగాని మరణములేక యుండును ఈ వరమును బ్రహ్మ ప్రసాదించెను దీనిని ఉల్లంఘించు మార్గము నొకదానిని వీవు కనుగొనవలసి యున్నది'' ఇంద్రుడు కొంచెముసేపు ఆలోచనలో పడెను అతని కనులు సముద్రతీరమున వచ్చు అలలపై నిలిచెను. అలల నుండి ఉత్పన్నమయే నురుగును చూడగా అతనికొక ఆలోచన స్ఫురించెను ఇందు తనకు వినియోగించు ఆయుధము కలదని భావించెను ''సముద్రము అలల నుండి వచ్చు నురుగు యెండినది, తడిసినది కాదు. అందుచే యిది ప్రస్తుత ప్రయోజనము కుపకరించును''. అని ఇంద్రుడు తలచెను. చేతినిండుగా నురుగును తీసుకుని నముచి ముఖముపై విసరెను వెంటనే నముచి నేల గూలెను.

ఇంద్రుడు సాధించిన యీ ఘనకార్యమునకు స్వర్గమునుండి పుష్పవర్షము గురిసెను.

దేవదానవ సంగ్రామము కొనసాగునా యనిపించెను ఇంతలో బ్రహ్మ పుత్రుడు నారదుడు అచటికి వచ్చి, వారితో యిట్లనెను ''మీరు అమృతము కోరిరి నారాయణుని ఆశ్రయించిన మీరు అతని అనుగ్రహముచేత అమృతము పొందిరి. నారాయణుని సతీమణి లక్ష్మీదేవి మీ పక్షమున నున్నది ఈ యుద్ధము విరమించి మీ నివాసములనకు వెళ్ళిరండు'' దేవతలు అందుకంగీకరించిరి. అయితే అసురులు కూడ అంగీకరించవలసి యున్నది ప్రస్తుతము అదృష్టము వారిపక్షమున లేదని తెలుసుకొనిరి. తలలు వ్రేలవైచుకొని, వారి వారి గృహములకేగిరి

95 బలిచక్రవర్తి

బలిచక్రవర్తి సంపదను, కీర్తిని ఇంద్రుని మూలముగా పోగొట్టుకొనెను విశాల హృదయుడగు యుద్ధములో పరాజయము కలిగినందుకు విచారించకుండెను. తన జీవితమునకు భృగుమహర్షి కారకులు బలి ఉత్తమ జీవి తనకొరకై అతడు విచారించుటలేదు. ప్రస్తుత దుఃస్థితికి తన నిందించుకుని కాలము వ్యర్థము గావించలేదు

అతని గురువైన శుక్రాచార్యుని వద్దకు వెళ్ళి శరణుజొచ్చెను. బలి శుక్రునితో యిట్లనెను ''ప్రభూ మీరు నాకు గురువులు, రక్షకులు మీరు యేది చెప్పిన అది చేయుటకు సిద్ధముగా నున్నాను. నేమ వాడను నన్ను మీ యిచ్ఛవచ్చినట్లు నియోగించుకొనవచ్చును క్లిష్టపరిస్థితులలో సహాయము కోరివచ్చి శిష్యుని యే గురువు వదిలిపెట్టడని వే నెరుగుదును''

బలి హృదయములో మున్న కోరికను శుక్రాచార్యుడు కనిపెట్టెను. స్వర్గమును జయించవలెనన్నదే అతని కోరిక దానిని ముందుగా ఊహించిన శుక్రాచార్యుడు బలికి మహాభిషేకము చేసి యిట్లనెను. ''నీ కొరకు మేము ఒక యజ్ఞము జరిపెదము అది నీ కోరికను తీర్చగలదు'' బలిచక్రవర్తిని శక్తిమంతుని జేసి ఇంద్రుని ఓడించి స్వర్గమును జయించునట్లు చేయుటకు శుక్రాచార్యుడు నిశ్చయించుకొనెను బలి విశ్వజిత్తు అను యజ్ఞమును జరుపుటకు అన్ని సన్నాహములు జేసెను. పవిత్ర హవిస్సుతో అగ్నిని పూజించి, మంత్రోచ్చార

ధ్వనులు గానించిరి. ఇది చాలసేపు కొనసాగెను. హోమగుండము నుండి ఎర్రగా ప్రకాశించే బంగారు రథమొకటి ఆవిర్భవించెను. నుర్రములు ఇంద్రుని గుర్రముల వలెనున్నవి. రథమునకు సింహముతో నలంకరించిన జెండాకట్టి యుండెను. రథములోపల ధనుస్సు అంచులు బంగారముతో తీర్చిదిద్దియున్నవి. దానితో బాటు యెప్పుడూ నిండుగా నుండే అమ్ములపాది, దివ్యకవచము కూడ గలవు. హోమగుండము నుండి రథము ఆవిర్భవించిన తర్వాత బ్రహ్మ బలివద్దకు వచ్చి — యెన్నడూ వాడనటువంటి పుష్పహారము నొకదానిని తెచ్చి యిచ్చెను. గురువు శుక్రాచార్యుడు బలికి ఒక శంఖము నిచ్చెను. ఈ మహాకార్యము జరుగుటకు కారకులైన వారందరికీ బలి ప్రదక్షిణము చేసి నమస్కరించెను.

బలిచక్రవర్తికి చెడు దినములు అంతము కాగా ఇదివరకు పలె అతడు నిబ్బరముగా నుండెను. సూతనముగా సంక్రమించిన శక్తిచేత, యింతకు పూర్వము కన్న యిప్పుడు అతనిలో కళాకాంతులు పెరిగి వైభవము యినుమడించెను. పెద్దసైన్యము నమకూర్చుకుని ఇంద్రుని నగరము వైపు వెడలెను. దివ్యకవచమును ధరించి అమ్ములపాదిని భుజమునకు తగిలించి, బంగారపు అంచులతో నున్న ధనుస్సును చేతబట్టి, బంగారు రథము నం దాసీనుడయ్యెను. అతని శక్తిమంతమైన బాహువులకు ధరించిన బంగారు భుజకీర్తులు తళతళ మెరయు చుండగా, చెవులకు ధరించిన వచ్చలతో పొదిగిన కుండలములు ప్రకాశించుచూ, బలిచక్రవర్తి 'ఆహవనీయు'మును అగ్నివలె గోచరించెను. అతని ననుసరించిన సేనలు, చూచినవారి హృదయములో భయమును కల్గించెను.

తన వెంట సేన రాగా, బంగారు రథమున ఆసీనుడైన బలి ఇంద్రుని అమరావతీ నగరమునకు ప్రయాణించెను.

అమరావతి అత్యంత సుందరమైన నగరముగా పేరు గాంచెను. స్వర్గాధిపతియైన ఇంద్రుని సుఖసంతోషము లకు అది నిలయము. స్వర్గవాసులకు సుఖసంతోషములను కల్గించు అందమైన వస్తువులన్నియు అచ్చట కలవు. అచట అనేక తోటలు ఫలపుష్పలతా వృక్షములతో నిండియుండెను. అమ్మెరలు, పక్షులు చేయు సంగీతము యెల్లపుడూ వినవచ్చుచుండెను.

నగరము చుట్టూ లోతైన కందకము గలదు. నగరము లోపల నున్న కోట దానిని రక్షించుచున్నది. బంగారు వెండి అంచులతో మెరయుచున్న గృహద్వారములు నగరమునకు శోభను కూర్చుచున్నవి. అమరావతి నగర నిర్మాణమునకు విశ్వకర్మ ప్రత్యేకమైన శ్రద్ధ వహించి దానిని అందముగా తీర్చిదిద్దెను. ఆ నగరమందు యెట్టి దోషములను లేవు. వీధులు వెడల్పుగా పరిశుద్ధముగా నుండెను. అచట నివసించు స్త్రీల కొప్పులనుండి జారిపడిన పువ్వులు ఆ వీధులందు గోచరించుచుండెను. అచట ముసలితనమనే పదమునకు తావు లేదు. అసహ్యకరమైన దేదియు కానరాదు. సంగీతము, సువాసనలు, అందము, ఒకటేల అన్నియు అతి దివ్యముగా నుండి, మావవుని మనస్సు ఊహించ గలిగినవన్నియు ఆ అమరావతి నగరమున లభ్యమగుచుం డెను.

ఇంద్రుని, అతని సేనను ఓడించి అమరావతి నగరమును జయించవలెనను తలంపుతో బలిచక్రవర్తి ఆ నగరముపైకు వెళ్ళెను. అమరావతీపుర ద్వారములు సమీపించినంతనే, బలి శంఖమును గట్టిగా ఊదెను. ఇంద్రుడు బలిని చూచెను. అతని బంగారు రథమును, దివ్యకవచమును, ధనస్సును, అమ్ములపాదిని గాంచెను. అతని వెంటనున్న పెద్ద సైన్యమును కూడ ఇంద్రుడు చూచెను. బలితో యుద్ధము చేసినచో కలుగు పరిణామమెట్లుండునో ఇంద్రుడు తొందరగానే ఊహించగలిగెను. త్వరగా గురువైన బృహస్పతి కడకేగి యిట్లనెను. ''గురుదేవా! మన పురాతన శత్రువు తిరిగి యుద్ధమునకు సిద్ధపడినాడు. అతనిని యిప్పుడు

ఓడించుట సాధ్యముకాదని తోచుచున్నది. అతడు అంత శక్తిమంతుడెట్లయ్యెను? అతడెట్లు అజేయుడయ్యెను? అతడు శారీరికముగా, నీతి పద్ధతిని, అధ్యాత్మికముగా మహాశక్తిమంతుడు. అగ్నివలె ప్రకాశించు అతనికి ప్రకాశమెట్లు కలిగెను? వాకు యిదంతయు చిత్రముగా నున్నది''.

బృహస్పతి యిట్లనెను. ''అతని గురువు మూలముగా బలి మహాశక్తిమంతుడయ్యెను. ఒకప్పుడు దిగజారుచున్న అతని శక్తిసామర్థ్యములను, శుక్రాచార్యుడు యినుపడింపజేసెను. నిజముగా యోచించిన, బలి ధాటికి నారాయణుడు తప్ప యింకెవ్వరు నిలువలేరు. నీవు యిప్పుడు వివేకముతో విశ్లేషణ సలిపి తగిన చర్యలు తీసుకోవలెను. ప్రస్తుతము నీవు బలిని ప్రతిఘటించుట వట్టి మూర్ఖత్వము. అది నిష్ప్రయోజనమగును. కాలము నీకు ప్రతికూలముగా నున్నది. ఇప్పుడు నీవు, యితరదేవతలు అమరావతి నగరము విడిచి వెళ్ళుటయే ఉత్తమమైనది. మీరు విడిచి వెళ్ళిన తర్వాత యీ నగరమును బలి స్వాధీనము చేసుకొనును. కొంది కాలములో, యే గురువు (శుక్రుడు) కారణముగా బలి మహాశక్తిమంతుడయ్యెనో, ఆ గురువు ఆగ్రహమునకు గురియై తన శక్తిసామర్థ్యములను కోల్పోవును. ప్రస్తుత పరిస్థితులలో, మీరందరూ యీ నగరము విడిచి పారిపోవుటయే శ్రేయస్కరము''.

ఇంద్రుడు తీరని దెబ్బతిన్నవానివలె గోచరించెను. ''అమరావతిని వదలి పారిపోవుటయా! అత్యంత ప్రియమైన యీ నగరమును వా శత్రువు చేతులో యెట్లు వదలగలను? కాదు, నేను యుద్ధము చేసెదను. ఏమి జరిగిననూ సరే. మేము శక్తి హీనులము కాము, మేము దేవతలము. బలి కేవలము ఒక అసురుడు. నేను అమరావతిని విడిచిపెట్టను''.

అమరావతిని వదలిపెట్టుటయే శ్రేయస్కరమని బృహస్పతి ఇంద్రునకు నచ్చజెప్పెను. లేకున్న దేవతలకు అనవసరముగా తీవ్రకష్టములు కామాంధులైన అసురులచే కలుగగలవని చెప్పెను. చివరకు ఇంద్రుడు గురువు మంచో ననుసరించి, యితర దేవతలతో కలిసి అమరావతి నగరము విడిచి పారిపోయెను.

యుద్ధము చేయవలసిన అవసరము లేకుండ, అమరావతి నగరము స్వాధీనమైనదని బలి తలపోసెను. దేవతల అధైర్యమును చూచి యేవగింపుతో నవ్వెను. బలి అమరావతి నగరమున స్థిరపడి, స్వర్గమున యాలోకము నేలుచుండెను. ముల్లోకములకు అతడు ప్రభువయ్యెను. ఇంక జయించవలసినదేదియు అతనికి లేకుండెను. అశ్వమేధయాగము జరుపమని గురువు శుక్రాచార్యుడు బలితో చెప్పెను. బలి చక్రవర్తి నూరు అశ్వమేధయాగములను జరిపెను. చంద్రుని వెన్నెల ప్రసరించినట్లు, బలిచక్రవర్తి కీర్తి లోకమంతటా వ్యాపించెను. అతని మంచితనము, ఔదార్యము, అనేకమైన యితర సద్గుణములు లోకములో అందరకూ తెలిసెను.

96 వామనావతారము

ఇంద్రుని, అతని సోదరులను బలి సునాయాసముగా జయించుటచేత, ఇంద్రునితల్లి అదితి, విచారముతో నుండెను. ఒకప్పుడు కశ్యపుడు, ఆశ్రమము విడచినెళ్ళి చాలకాలము తీవ్రతపస్సు చేసి సమాధిలో నుండెను. తపస్సు సమాప్తమైన తర్వాత తిరిగి ఆశ్రమమునకు వచ్చెను. తిరిగి వచ్చిన భర్తకు అదితి తగిన మర్యాదలు చేసి అతని ప్రక్క మౌనముగా నిలుచుండెను. అతడు వాడిపోయిన ఆమె ముఖమును గాంచెను. అతడామె

నిట్లడిగెను. ''నీ ఆందోళనకు కారణమేమిటి? నీవు సంతోషముగా లేకుండుట గమనించినాను. నీకు యేమైన ఉపద్రవము సంభవించెనా? లేక యీ లోకమున కేదైన కీడు వాటిల్లెనా? మానవులు అధర్మపరులైతిరా? అవాలోచితముగా వచ్చిన అతిథుల నవమాన పరచగా వారు నీ ఆతిథ్యము స్వీకరించక వెళ్లిపోయినారా? ఏమి జరిగినది? కుమారులందరూ క్షేమమేగదా? నిన్ను చూడగా యేదో తీరని బాధతో నతమతమగుచున్నట్లు ఉన్నావు. అది యేమిటో నాకు చెప్పుము''.

అదితి యింతవరకు దించియున్న కమలను పైకెత్తెను. ఆమెకండ్లు అశ్రువులతో నిండి యుండెను. ఆమె భర్తతో యిట్లనెను. ''నాథా! నీవు భయపడినంత ప్రమాదమేమియూ జరుగలేదు. ఈ ఆశ్రమమునకు యెట్టికీడు వాటిల్లలేదు. నా మట్టుకు నేను యెట్టి అధర్మకార్యమును చేయలేదు. నా పిల్లలకు గల్గిన దుస్థితి నన్ను తీవ్రముగా బాధించుచున్నది. బలిచక్రవర్తి నా కుమారులకు బాధ కలిగించెను. అసురులు దేవతలను అమరావతీ నగరము నుండి తరిమివేసి వారి కీర్తిని, ధనసంపదలను దోచుకొనిరి. నన్ను, నా పుత్రుల యందు కరుణ చూపి, యీ ఉపద్రవము నుండి బయటపడుటకు సహాయము చేయవలెను''.

కశ్యప ప్రజాపతి మందహాసము చేయుచూ సరళముగా ఆమెతో నిట్లనెను. ''భగవంతుని మాయ అతి విచిత్రమైనది. ఈ లోకమంతయు అనురాగ బద్ధమై యున్నది. అదియే అత్యద్భుతమైన విష్ణుమాయ. లేకున్న, పంచభూతములతో యేర్పడిన యీ శరీరమునకు, ప్రకృతికి భిన్నమైన ఆత్మకు యేమి సంబంధము? ఎవరు యెవరికి భర్త, యెవరు యెవరికి పుత్రుడు? మాయ చేతనే 'నేను', 'నాది' అని తలంచుట జరుగుచున్నది. నేను తల్లిని, వీరు నాపుత్రులు. వారు విచారముగా నుండుటచేత నేను విచారముగా నున్నాను''. ఒక క్షణమాగి, తిరిగి ఆమెను చూచి యిట్లనెను. ''అందరి హృదయములలో నివసించు నారాయణుని పూజించుట ఒక్కటే నీవు యిప్పుడు చేయవలసినది. అతనిని భక్తితో ప్రేమించి పూజించు వారలను కరుణించి, వారి కోర్కెలను తీర్చును. అతనిని ప్రార్థించి పూజింపుము''. ఆమె కశ్యపునితో యిట్లనెను. ''నేను స్త్రీని. భగవంతుని పూజించు విధానములు నాకు తెలియవు. అనేకులు మహాపురుషులు భగవంతునికి ప్రీతి కలిగించుటకు సంవత్సరముల తరబడి తపస్సు చేయుచున్నారు. నేనొక స్త్రీని. ఆ విధముగా నేనెట్లు చేయగలను? అమాయకులైన నావంటివారు భగవంతుని అనుగ్రహము పొందుటకు సులభమైన మార్గము నొకదానిని సూచించుము''.

కశ్యపుడిట్లు చెప్పెను. ''పయోవ్రతమనునది ఒకటి గలదు. ఒకప్పుడు బ్రహ్మ నాకీ వ్రతమును జెప్పెను. ఫాల్గుణమాస శుక్లపక్షమున పాడ్యమి మొదలు ద్వాదశి వరకు పండ్రెండు దినములు, పగలు రాత్రి నారాయణుని పూజించవలెను. పాలు మాత్రమే నీవు ఆహారముగా తీసుకొనవలెను. ద్వాదశాక్షరమైన యీ మంత్రము — ఓం నమో భగవతే వాసుదేవాయ — నుచ్చరించుచూ పూజించవలెను. భక్తిశ్రద్ధలతో నీవు యీ వ్రతమును ఆచరించిన, భగవంతుడు నీ కోర్కెను తప్పక తీర్చగలడు''.

అదితి పయోవ్రతము నాచరించెను. ఆమె మనస్సు స్థిరముగా నుండి ఇంద్రియములు అదుపులో నుండెను. ఆమె ఆలోచనలను భగవత్పాదములపై కేంద్రీకరించెను. పండ్రెండు రోజుల తర్వాత నారాయణుడు ఆమెకు ప్రత్యక్షమయ్యెను. ఆమెలేచి నిలుచుండెను. పదేపదే నారాయణుని పాదములకు ఆమె ప్రణమిల్లి, చేతులు జోడించి నిలబడి యుండగా ఆమె కమల నుండి కన్నీరు ధారగా కారుచుండెను. ఒక్కమాటయైననూ మాట్లాడలేక పోయెను. కొంతసేపయిన తర్వాత తడబడిన అస్పష్టమైన మాటలు ఆమె పెదవుల నుండి

వచ్చుచుండెను. ''నిన్నెట్లు కీర్తించవలెనో, నీ గుణముల నెట్లు వర్ణించవలెనో నాకు తెలియదు. నేను అమాయకురాలిని. నాకు చదువుగాని, నీ గొప్పతనము గ్రహించు తెలివి తేటలుగాని లేవు. నీవు దయామయుడవు, కరుణామయుడవు. ఇంతమాత్రమే నాకు తెలుసును. ప్రభూ! నేను నీ బానిసను. నేను బాధతో సతమతమగుచున్నాను. నన్ను కరుణింపుడు''.

పద్మములవంటి నేత్రములతో తన ప్రసన్న దృక్కులను ఆమెపై బరపి నారాయణుడిట్లనెను. ''దేవమాతా! నీ బాధను నేను అర్థము చేసుకొనగలను. నీ పుత్రులు అసురుల దయాదాక్షిణ్యములపై ఆధారపడి యున్నారు. నీ పుత్రులు తిరిగి పూర్వపు ఔన్నత్యమును పొందగా చూడవలెనని నీవు కోరుచున్నావు. అది నాకు తెలుసును. ఇది కొద్దిరోజుల తర్వాత సమసిపోవును. అంతవరకు నీవు వేచి యుండవలెను. అందుకు యింకా సమయము రాలేదు. ప్రస్తుతము బలి తారాబలము ఉచ్చస్థితిలో నున్నది. ఇందుకు కారణము శుక్రాచార్యుడు అతని శిష్యులు బలికి గురువులు అగుట. శుక్రుని గొప్పదనము చేత, అతని శిష్యుడైన బలికి యెట్టి ఆపదయు కలుగబోదు.

''అయినప్పటికీ నీవు చేసిన వ్రతము నాకు సంతోషము కల్గించినది. నీవు కోరు వరమును నేను ప్రసాదించెదను. నేను నీకు కుమారుడుగా జన్మించి, నీ పుత్రులకు సహాయము చేసెదను. నా జన్మ దేవరహస్యమగుట చేత యీ విషయమును నీవు యెవ్వరికీ తెలుపకూడదు''. అటు తర్వాత నారాయణుడు అదృశ్యుడయ్యెను. కశ్యపుడు, తన యోగశక్తిచేత జరుగబోవు దానిని తెలుసుకొనెను. అతని భార్య సంతోషముగా నుండుటచేత, అతడు కూడ సంతోషధరితుడయ్యెను.

అదితికి ఒక కుమారుడు జన్మించెను. పుట్టిన శిశువును చూచిన అదితికి, అతడు నారాయణ రూపములో నున్నట్లు గోచరించెను. ఇదివరకు ప్రత్యక్షమై మాట యిచ్చిన ప్రకారము, తానే ఆమెకు కుమారుడుగా జన్మించినట్లు రూఢి పరచుటకా యున్నట్లు ఆ బాలుడు నారాయణ రూపము ధరించెను. కొన్ని క్షణముల తర్వాత సాధారణ శిశువు రూపము ధరించి, ముల్లోకములకు ఆనందము చేకూర్చెను. దేవతలందరు చాల సంతోషించిరి. భగవంతుడు యీ భూమిపై అడుగుపెట్టుట వలన భూదేవి వింతకాంతులతో విలసిల్లుచుండెను. సరస్సులలోని నీరు నిర్మలముగా నుండెను. ఆకాశము అద్భుతమైన నీలి రంగుతో ప్రకాశించెను. అన్ని ఋతువులు ఒకేసారి ప్రవేశించెను. అన్ని ఋతువులలో పుష్పించే పుష్పములు విరబూసి, పరిమళ వాయువులతో వాతావరణము ఆహ్లాదకరముగా నుండెను.

అది భాద్రపదమాస శుక్లపక్ష ద్వాదశి. అభిజిత్తు నక్షత్రమున ఆ బాలుడు జన్మించెను. తర్వాత రోజులలో భాద్రపదమాస శుక్లపక్ష ద్వాదశి విజయ ద్వాదశిగా ప్రసిద్ధికెక్కెను.

ఆ శిశువు పెరిగి బాలుడుగా యెదిగెను. కాని అతడు పొట్టిగా వామనుడై నుండెను. అతనికి తగిన వయస్సులో ఉపనయనము జరిగెను. గాయత్రి మంత్రమును సూర్యు డుపదేశించెను. దేవగురువు బృహస్పతి పవిత్రమైన యజ్ఞోపవీతము నివ్వగా, తండ్రి కశ్యపుడు మౌంజిని యిచ్చెను. భూదేవి కృష్ణాజినము (లేడి చర్మము) నిచ్చెను, చంద్రుడు బ్రహ్మ దండము నిచ్చెను. తల్లి అదితి కౌపీనమును, దేవలోకవాసులు ఛత్రమును యిచ్చిరి. వేదములను తనలో యిముడ్చుకున్న బ్రహ్మ కమండలము నివ్వగా, సప్తర్షులు కుశఘనముల నిచ్చిరి. సరస్వతి అక్షమాలను యిచ్చెను. కుబేరుడు భిక్షాపాత్రను యిచ్చెను. మహాదేవుని సతి పార్వతి, అన్నపూర్ణగా ఆ బాలునికి మొట్టమొదటి భిక్షను ప్రసాదించెను. వామనుని మరొకపేరు ఉపేంద్రుడు.

97 బలిచక్రవర్తి యజ్ఞము

పవిత్రభూమియైన భృగుకచ్ఛపై అసుర చక్రవర్తి బలి, శుక్రాచార్యుడు భృగువంశీయుల పర్యవేక్షణలో అశ్వమేధయాగము జరుపుచుండెను. యాగమును చూచుటకు వామనుడు వెళ్ళ నిశ్చయించుకొనెను. పవిత్ర నర్మదావది ఉత్తర తీరమున భృగుకచ్ఛ యున్నది.

యాగము సాగుచుండెను. ఇంతలో ఒక గొప్ప వెలుగు యెక్కడి నుండియో వచ్చుచున్నట్లుండెను. అక్కడ చేరిన వారు చుట్టూ పరికించి చూడగా, దివ్యమైన ఆ వెలుగు తమవైపుగా వచ్చుచున్నట్లుండెను. అది చూచి వారు తమలో తాము యిట్లు మాట్లాడుకొనిరి. ''ఉదయించు సూర్యుడు యీ భూమిపై పడని మన దిక్కుగా వచ్చుచున్నట్లు గోచరించుచున్నది''. వారందరు యెదురుగా వచ్చుచున్న పొట్టి బ్రాహ్మణ బాలుని జూచిరి. ఆ బాలుని ఒక చేతిలో కమండలము, రెండవ చేతిలో ఛత్రము నున్నవి. ''సూర్యుడు యీ పొట్టి బాలుని రూపము ధరించి యీ యాగమును తిలకించుటకు వచ్చుచున్నాడా? అగ్నిదేవుడు ఆశీర్వదించుటకు వచ్చుచున్నాడా? లేక బ్రహ్మపుత్రుడైన సనత్కుమారుడు, ఈ యాగశాలను పునీతము గావించుటకు స్వయముగా వచ్చెనా?'' అని వారు తలపోసిరి.

ఆ బాలుడు యెవరైనదీ వారట్లు ఊహించుచుండగా, వామనుడు యజ్ఞశాలలో ప్రవేశించెను. ఆ బాలుని జానెడు పశ్చలము మౌంజితో కప్పబడి యుండెను. ఆ వక్షస్థలముపై నున్న యజ్ఞోపవీతము మెరపు తీగవలె ప్రకాశించుచుండెను. ఆకర్షణీయ మైన జటముడి తలపై అందముగా కానవచ్చుండెను. ఒకచేతి యందు కమండలమును, మరొక చేతితో ఛత్రమును ధరించి, ఆ పొట్టి బ్రాహ్మణ బాలుడు అక్కడ నిలుచుండెను. అక్కడ చేరిన వారందరు ఒక్కసారిగా లేచి నిలబడిరి. ఆ బాలుని వైభవము అంత గొప్పగా నుండెను. బలి ఆ బాలుని చెంతకు వచ్చి, అతని పాదములకు ప్రణమిల్లి, ఉత్తమాసనముపై కూర్చుండబెట్టి గౌరవించెను. ఆ బాలుని చిరుపాదములను పవిత్ర జలముతో కడిగి, ఆ జలమును తన శిరస్సుపై జల్లుకొనెను. బలి ఆ బాలునితో యిట్లనెను. ''కుమారా! నీకు స్వాగతము. నీవెవరో నాకు తెలియదు. కాని నన్ను, యీ యజ్ఞశాలను ఆశీర్వదించుటకు వచ్చినావని మాత్రము యెరుగుదును. బ్రహ్మర్షుల తపస్సంతయు మూర్తీభవించినట్లు నీవు నాకు గోచరించుచున్నావు. నీ రాక చేత నేను, నా పూర్వులు తరించిరి. నీ దర్శనము చేత నా జీవితము పరిశుద్ధమయ్యెను. నీ పాదములను ప్రక్షాళన చేసి ఆ జలమును నా శిరస్సుపై జల్లుకొనుటవలన నా పాపములన్నియు తుడుచుకొనిపోయి, నేను జరుపుచున్న యీ అశ్వమేధ యాగము ఫలించెను. ప్రభూ! నేను నీకేమి చేయగలనో సెలవియ్యవలెను. నీవంటి ఉత్తమ జీవులు భక్తులు కోరు వరములను అనుగ్రహించెదరు. ఇది బ్రాహ్మణుల ప్రత్యేకత, దానిని నెరవేర్చుట మహార్ఘ్యము. తనకు కావలసినది కోరుచు బ్రాహ్మణుడు అనుగ్రహించుచున్నాడు. ఆ కోరికను ప్రసాదించుచూ క్షత్రియుడు అనుగ్రహ పాత్రుడగుచున్నాడు. నీకు యేది కావలెనో కోరుకొనుము. నీకు యీ భూమి కావలెనా? లేక బంగారమా? లేక గృహములా? నీకు అందమైన పరివారికలను యిత్తువా, లేక ఏనుగులు, గుర్రములు, ఆవులు కావలెనా? నన్ను ఆజ్ఞాపించి, నేమ యిచ్చు దానమును స్వీకరించి నన్ను గౌరవింపవలెను''.

పొట్టి బ్రాహ్మణ బాలుడు నవ్వి మధురముగా బలితో నిట్లు పలికెను. ''నీవు వినయపూరితముగా, ఉదార

స్వభావముతో, ధర్మబద్ధముగా పలుకుట యెంతో సమంజసముగా నున్నది. నీవు అట్లు పలుకుటలో ఆశ్చర్యము యెంత మాత్రము లేదు. గొప్పవారైన శుక్రాచార్యులు, భృగువు నీకు గురువులు. నీ పూర్వులలో పితామహుడైన ప్రహ్లాదుడు గొప్ప భక్తుడు. నీ తండ్రి విరోచనుడు గొప్ప దాతగా ప్రసిద్ధిగాంచెను. నీ కుటుంబములో యాచించిన వారి కోర్కెలను తిరస్కరించిన వారెవరూ జన్మించి యుండలేదు. భిక్షకై వచ్చిన వారిని యింతవరకు యెవరూ నిరాకరించలేదు. ఇచ్చిన మాటను నిలబెట్టుకొనక ఉపసంహరించుకున్న సంఘటనలు కూడను లేవు. నీ పూర్వులలో ఒకడైన హిరణ్యాక్షునకు ఒకే ఒక ఆయుధము ఉండెను. అది గద, దానితో ముల్లోకములను అతడు జయించెను. అయినప్పటికీ అతనితో సరిసమానముగా పోరగల శక్తిమంతులు లభ్యముకాలేదని విచారించుచుండెడివాడు. నారాయణుడు వరాహరూపము ధరించినపుడు, హిరణ్యాక్షుడు అతనితో యుద్ధమునకు తలపడెను. రసాతలము నుండి భూమిని పైకి తెచ్చుచుండగా, హిరణ్యాక్షు డడ్డగించెను. వరాహునితో పోరాడి, అతనిచే హిరణ్యాక్షుడు సంహరింపబడెను. కాని ఆ భగవంతునకు యిది సంతోషమును కలిగించలేదు. హిరణ్యాక్షుని శక్తిని అతడెప్పుడూ తలంచుచూ, తాను విజయుడనని భావింపకుండెను. ఆ తర్వాత యేమి జరిగెను?

''తన సోదరుడు వినాశుడయ్యెనని తెలిసిన హిరణ్యకశిపుడు నారాయణుని చంపుటకు వైకుంఠమునకు వెళ్ళెను. త్రిశూలమును చేతిలో యెత్తిన హిరణ్యకశిపుని చూచి, నారాయణుడు తనలో తానిట్లనుకొనెను. 'నేను యెక్కడకు వెళ్ళిన అక్కడకు నన్ను యీ హిరణ్యకశిపుడు వెంబడించును. మరియు నేను నివసించు ప్రదేశముల నన్నింటినీ ధ్వంసము గావించును. అతని దృష్టి, మనస్సు, ఆలోచనలు బాహ్య ప్రపంచము నందుండుటచేత, నేను అతనిలో ప్రవేశించితిని. ఆ విధముగా అతను శ్వాస పీల్చునపుడు, భగవంతుడు అణువులో అణువుగా మారి, అతనిలో ప్రవేశించెను. భగవంతుని పై ప్రేమ కన్న ద్వేషము మిక్కుటముగా నుండెను. ప్రతిక్షణము భగవంతుని ద్వేషించుచూ చింతించుట చేత చివరకు భగవంతుని చేతులలో మృతి చెందెను.

''ఇక నీ తండ్రి విరోచనునికి సాటియైన దానశీలురు గలరా? ఒకప్పుడు దేవతలు బ్రాహ్మణ రూపము ధరించి యాచకులుగా వచ్చిరి. వారు దేవతలని తెలిసినప్పటికీ, వారు కోరగా తన ప్రాణమునే ధారపోసెను. అతడు తన జీవితములో యెవరు యేది అడిగినమా నిరాకరింపకూడదను సూత్రము పాటించెను. అటువంటి ఉత్తను కుటుంబములో జన్మించిన నీవు ధర్మబద్ధుడవుగా నుండుటలో ఆశ్చర్యమేమున్నది? తప్పక విన్న నేను వరమడిగెదను. నీవు దానిని ప్రసాదించగలవని నేనెరుగుదుము. నాకు మూడడుగులు భూమి మాత్రమే కావలెను; నా పాదములతో కొలిచెదను''.

వామనుని మాటలు వినిన బలి అచ్చెరువొంది ఒక క్షణకాలము మాట్లాడలేక పోయెను. తరువాత వికసించిన నవ్వు మోముతో యిట్లనెను. ''నీవు నిజముగా అమాయిక బాలుడివి. నీవు పలికిన జ్ఞానదాయకమైన పలుకులు జ్ఞానులకు మిక్కిలి సంతోషము చేకూర్చును. అయినప్పటికీ నీవు యింకా పసి బాలుడుగా నుండుట నాకు కొంత భయమును కలిగించుచున్నది. ఏది మంచిదో నీకు తెలియక పోవుట వలన నీ ప్రవర్తన కూడ అమాయిక బాలుర ప్రవర్తించు తీరులో నున్నది. ఏది నీకు మంచిదో, లాభదాయకమో తెలియని అజ్ఞానివలె మన్నావు. నన్ను చూడుము. నేను యీ ముల్లోకములంకూ ప్రభువును. నీ మాటల నేర్పుతో నాకు ఆనందము కలిగించితివి. ద్వీపములు, బంగారురాసులు అడుగక, కేవలము మూడు అడుగుల భూమిని, అదియూ నీ చిరుపాదములతో కొలిచే మూడే మూడు పాదముల భూమిని కోరుచున్నావు! నేను నీకు యిచ్చిన తర్వాత, యికముందెప్పుడు

యింకేదియు నీవు కోరవలసిన అవసరముండదు. నీ మాటను మార్చుకుని యింకా యెక్కువ భూమిని తీసుకొని జీవితమంతయు సుఖముగా నుండుము. నీవు అడుగుటయే తడవుగా నేనిచ్చెదను''.

వామనుడిట్లనెను. ''ని ఔదార్యమును నేను మెచ్చుకొనుచున్నాను. ఓ రాజా! కోరికను జయించని మానవుడు, లోకములోని సకల వస్తువులు యిచ్చిననూ అతనికి సంతృప్తి యుండదు. మూడు అడుగులతో తృప్తిపడని మానవుడు, సప్తద్వీపములు, అందలి సంపద అతనికి ధారపోసిననూ తృప్తిచెందడు. సప్తద్వీపములను పాలించు ప్రభువులు 'నాకు యిది చాలును' అను స్థితిని చేరుకొనలేరని అందురు. తనకు లభించిన దానితో సంతృప్తి పడువాడే నిజముగా సుఖము ననుభవించును. చంచల మనస్కులు యెప్పుడూ అసంతృప్తితో దుఃఖముతో బాధపడుదురు. అసంతృప్తియే మానవుని దుఃఖమునకు కారణము. సంతృప్తి పొందిన మానవుని ముఖము రోజు రోజుకూ వికసించి, విముక్తి పొందుటకు అర్హత కలిగియుండును. నీవు దానశీలురలో అగ్రగణ్యుడవు. నీవు దాన పాత్రమ్రాట్టువి. కాబట్టి నేను కోరిన నా పాదములతో కొలిచే మూడడుగుల భూమిని నీవు ప్రసాదించ గోరెదను''.

తిరిగి బలి నవ్వెను. నవ్వుము యథాలాపముగా యిట్లనెను. ''అటులనే కానిమ్ము. నీ చిరు పాదములతో కొలిచిన మూడడుగుల భూమిని ప్రసాదించెదను''. వామనరూపములో నున్న భగవంతుని చిరు పాదపద్మము లను బలి వీక్షించెను.

పెదవులపై నవ్వు లాస్యము చేయుచుండగా, జలముతో నిండిన పాత్రను తీసుకుని, అందులో కొన్ని బిందువులను పద్మములవంటి ఆ బాలుని చేతిలోపైి, ''నీవు కోరిన దానిని నేను నీకిచ్చుచున్నాను'' అని బలి పలికెను.

98 శుక్రుని అభ్యంతరము

గురువు శుక్రాచార్యుడు అడ్డుపడెను. మాట్లాడక బలి తన కనులను పైకెత్తి ప్రశ్నార్థకముగా చూచెను. శుక్రుడు జ్ఞానులలో కెల్ల జ్ఞాని. అతడు 'కవి'యను పేరుతో ప్రసిద్ధిపొందెను. ఇంద్రుని గురువు బృహస్పతి కన్న తెలివికలవాడని కొందరు అందురు. శుక్రునకు దైత్యులపై మక్కువ, బలి అతని ప్రియశిష్యుడు. అతడు బలి మోసపోవుట సహింపకుండెను. రాజును దయతో జూచి యిట్లనెను. ''కుమారా! నీవు యేమి చేయుచున్నావో నీకు తెలియదు. ఈ చిన్నారి బ్రాహ్మణ బాలుడు అమాయకుడని, తనకేది మంచియో, లాభదాయకమో తెలియని పసివాడని నీవు భ్రమపడుచున్నావు. కాని ఆ బాలుడు సాక్షాత్తు నారాయణుడు. దేవతలకు ఉపకారము చేయనెంచి, అదితి కశ్యపులకు జన్మించెను. నీ హృదయము వెన్నవంటిది. ఈ బాలునికి దుడుకుగా వరమును ప్రసాదించెదనని మాట నిచ్చియున్నావు. ఆ వరము తేలికైనది కాదు. అది నిన్ను, అసురజాతిని నాశనము చేయునని నాకు తెలుసును. ఇది అన్యాయముతో కూడి యున్నది. నీవు యీ అన్యాయమునకు లోబడి బాధపడకూడదని నా తలంపు.

''నీ ముందర నిలిచియున్న నారాయణుడు, నీవు యీ సంపద నంతయూ పోగొట్టుకొనవట్లు చేయనున్నాడు. నీ సర్వస్వమునూ కోల్పోయెదవు. నీ అధికారము, వైభవము దేవతలు, నారాయణునివి

సహాయముతో చేజిక్కించుకొందురు నీవు వట్టి తెలివితక్కువ వాడవు. నీ సర్వస్వము పోగొట్టుకున్న తర్వాత, నీవెక్కడ జీవించెదవు? నీకు నిలబడుటకు కావలసిన స్థలము కూడ యుండదు. ఈ పసిబాలుడు, తన చిరు పాద పద్మములో కొలుచు మూడడుగుల భూమిని కోరినాడు భగవంతుని ఒక్క పాదము యీ భూమి నంతయూ కొలుచునని నీకు తెలియదా? రెండవసారి తన పాదముతో దేవలోకమును కొలుచును. మూడవసారి పాదము నెక్కడ మోపును? తన పాదమును నీ తలపై మోపి పాతాళమునకు అణగద్రొక్కునని నీవు గ్రహించలేవా? ఈ కోర్కెను నీవు తీర్చలేకపోవుట సమంజసముగానే యుండును. నీ ఆందోళనకు కారణము నేనెరుగుదుము ఇచ్చిన మాటను ఉపసంహరించుకొనుట ధర్మవిరుద్ధమని నీవు తలంచి బాధపడుచున్నావు. ఋగ్వేదములో ఈ విషయమున విపులమైన చర్చ యున్నది. దానిని నీకు విశదపరచి తెల్పెదను.

'' 'నేను యిచ్చెదను' అని పలుకుట సత్యము పలుకుట యగును అట్లు పలికిన తర్వాత 'నేను యివ్వను' అని పలికినచో అది అసత్యము పలికినట్లగును సత్యము పుష్పము వంటిది మాట ఆ వృక్షము యిచ్చు పండు వంటిది సత్యము పలుకువారు సత్పురుషులుగా ప్రసిద్ధిగాంచెదరు అట్టివారు, అందమైన పుష్పములను తియ్యని ఫలములను యిచ్చు వృక్షములవంటి వారు

''అసత్యము మాటలు వెనుక నున్న వేరులను పెల్లగించును. పెల్లగిలిన వృక్షము వేరులు, సామాన్య మానవులు తమ సహజమైన కనులతో చూడగలిగే వేరులు, యెండిపోయి త్వరలోనే నేలగూలును అదే రీతిగా అసత్యము పలుకు మానవుడు ఆత్మ విహీనుడై, త్వరలోనే శరీరమును గోల్పోవును. అందుచేత సూనవుడు అసత్యము పలుకరాదు. కాని, కొన్ని సమయములందు అసత్యము పలుకుట నిషిద్ధము కాదు వరము ప్రసాదించెదనని మాట యిచ్చినవుడు, ఆ వరము ప్రసాదించుటచేత తన శరీరమునకు హాని యేర్పడునవుడు, తన మాటను ఉపసంహరించుకుని వరమును యివ్వ నిరాకరించ వచ్చును. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో అసత్యము పలుకుట నిషిద్ధము కాదు భార్య తన మాట వినునట్లు చేయుటకు, పరిహాసమాడునపుడు, వివాహ సమయములో పెండ్లి కుమార్తె లేక పెండ్లి కుమారుని గుణములను వర్ణించునపుడు, ప్రాణమునకు ముప్పు సంభవించినపుడు, గోవులకు బ్రాహ్మణులకు మంచి చేయునపుడు, అపాయములో నున్న వారిని రక్షించునపుడు అసత్యము పలుకవచ్చునని ఋగ్వేదమందు కలదు. నీవు యిచ్చిన వరముచేత వినాశము తప్పదని గ్రహించినపుడు యిచ్చిన మాటను ఉపసంహరించుకొనుటలో యెట్టి దోషము లేదు. నిమ్న యెట్టి పాపము అంటదు. ఇప్పుడు నీవు యిచ్చిన వరమును ఉపసంహరించుకొనుటయే శ్రేయస్కరము''.

గురువు పలికిన పలుకులను బలి శ్రద్ధతో వినియుండెను చాలసేపు నిశ్శబ్దముగా నుండి బలి యిట్లనెను. ''ప్రసాదించిన వరము తనకే ముప్పు కల్గించునపుడు, యిచ్చిన మాటను ఉపసంహరించుకుని వరమును నిరాకరించుటలో అసమంజసమేమియు లేదని చెప్పిన మీ వారము సముచితముగా నున్నదని నమ్ముచున్నాను. కాని, గురువర్యా! నవ్వొకసారి పరికింపుడు భౌతికమైన రక్షణయే ప్రధానమని భావించు సామాన్య మానవుల వంటి వాడను కాను నేను విరోచనుని కుమారుడను, ప్రహ్లాదునికి మనుమడను అట్టి ఉత్తమ వంశములో జన్మించిన నేను, మీరు చెప్పినట్లుగా నేనెట్లు ఆచరించగలను. అటువంటి ఆలోచనను ఒక క్షణమైనను రానీయదగునా? అది సిగ్గుచేటు కాదా? మీ పలుపాను పాటించినచో, తన సంపదను విడనాడుట కిష్టపడని సామాన్య మానవులవలె ప్రవర్తించినట్లగును అసత్యము పలుకుట కన్న నికృష్టమైనది లేదని పదే పదే చెప్పుదురు ఇది తప్ప యింక ఎటువంటి ఘోర పాపము నైనను భరింతును. ఒక బ్రాహ్మణుని మోసగించుట వలన తీరని ప్రమాదము సంభవించగలదు నరకము, దారిద్ర్యము, దుఃఖము, పరపీడ్యతి, మరణము, వీటి వలన

యింకేదియు నీవు కోరవలసిన అవసరముండదు. నీ మాటలను మార్చుకుని యింకా యెక్కువ భూమిని తీసుకొని జీవితమంతయు సుఖముగా నుండుము. నీవు అడుగుటయే తడవుగా నేనిచ్చెదను''.

వామనుడిట్లనెను. ''ని ఔదార్యమును నేను మెచ్చుకొనుచున్నాను. ఓ రాజా! కోరికను జయించని మానవుడు, లోకములోని సకల వస్తువులు యిచ్చిననూ అతనికి సంతృప్తి యుండదు. మూడు అడుగులతో తృప్తిపడని మానవుడు, సప్తద్వీపములు, అందలి సంపద అతనికి ధారపోసిననూ తృప్తిచెందడు. సప్తద్వీపములను పాలించు ప్రభువులు 'నాకు యిది చాలును' అను స్థితిని చేరుకొనలేదని అందురు. తనకు లభించిన దానితో సంతృప్తి పడువాడే విజముగా సుఖము ననుభవించును. చంచల మనస్కులు యెప్పుడూ అసంతృప్తితో దుఃఖముతో బాధపడుదురు. అసంతృప్తియే మానవుని దుఃఖమునకు కారణము. సంతృప్తి పొందిన మానవుని ముఖము రోజు రోజుకూ వికసించి, విముక్తి పొందుటకు అర్హత కలిగియుండును. నీవు దానశీలురలో అగ్రగణ్యుడవు. నీవు దాన సామ్రాట్టువి. కాబట్టి నేను కోరిన నా పాదముంతో కొలిచే మూడడుగుల భూమిని నీవు ప్రసాదించ గోరెదమ''.

తిరిగి బలి నవ్వెను. నవ్వుచు యథాలాపముగా యిట్లనెను. ''అటులనే కానిమ్ము. నీ చిరు పాదములతో కొలిచిన మూడడుగుల భూమిని ప్రసాదించెదను''. వామనరూపములో నున్న భగవంతుని చిరు పాదపద్మములను బలి వీక్షించెను.

పెదవులపై నవ్వు లాస్యము చేయుచుండగా, జలముతో నిండిన పాత్రను తీసుకుని, అందులో కొన్ని బిందువులను పద్మములవంటి ఆ బాలుని చేతిలోనైవి, ''నీవు కోరిన దానిని నేను నీకిచ్చుచున్నాను'' అని బలి పలికెను.

98 శుక్రుని అభ్యంతరము

గురువు శుక్రాచార్యుడు అడ్డుపడెను. మాట్లాడక బలి తన కనులను పైకెత్తి ప్రశ్నార్థకముగా చూచెను. శుక్రుడు జ్ఞానులో కెల్ల జ్ఞాని. అతడు 'కవి'యను పేరుతో ప్రసిద్ధిపొందెను. ఇంద్రుని గురువు బృహస్పతి కన్న తెలివికలవాడని కొందరు అందురు. శుక్రునకు దైత్యులపై మక్కువ, బలి అతని ప్రియశిష్యుడు. అతడు బలి మోసపోవుట సహింపకుండెను. రాజును దయతోజూచి యిట్లనెను. ''కుమారా! నీవు యేమి చేయుచున్నావో నీకు తెలియదు. ఈ చిన్నారి బ్రాహ్మణ బాలుడు అమాయకుడని, తనకేది మంచియో, లాభదాయకమో తెలియని పసివాడని నీవు భ్రమపడుచున్నావు. కాని ఆ బాలుడు సాక్షాత్తు నారాయణుడు. దేవతలకు ఉపకారము చేయవెంచి, అదితి కశ్యపులకు జన్మించెను. నీ హృదయము వెన్నవంటిది. ఈ బాలునికి దుడుకుగా వరమును ప్రసాదించెదవని మాట నిచ్చియున్నావు. ఆ వరము తేలికైనది కాదు. అది నిన్ను, అసురజాతిని నాశనము చేయునని నాకు తెలుసును. ఇది అన్యాయముతో కూడి యున్నది. నీవు యీ అన్యాయమునకు లోబడి బాధపడకూడదని నా తలంపు.

''నీ ముందర నిలిచియున్న వారాయణుడు, నీవు యీ సంపద సంతయూ పోగొట్టుకొనునట్లు చేయనున్నాడు. నీ సర్వస్వమునూ కోల్పోయెదవు. నీ అధికారము, వైభవము దేవతలు, వారాయణుని

99 మూడడుగుల భూమి

దానము యిమ్మని స్వీకరించుట జరిగెను. బలి కన్నులెత్తి వామనుని చూచెను. అతడట్లు చూచుచుండగనే పొట్టి బ్రాహ్మణ బాలుడు క్రమముగా పెరిగి బృహద్రూపము వహించెను. నారాయణుని విశ్వరూపమును గాంచుచున్న బలి కండ్ల నుండి ఆనందాశ్రువులు కారుచుండెను. విరాట్ పురుష రూపము దర్శించు మహద్భాగ్యము బలికి కలిగెను. పంచ మహాభూతములు, త్రిగుణములు, ఇంద్రియములు, చిత్తము, జీవులతో కూడిన యీ విశ్వమును చూచెను. భగవంతుని పాదముల వద్ద రసాతలమును, పాదముల చర్మమందు భూమిని, చూచెను. అతని మోకాళ్ళు పర్వతములు, పక్షులు; తొడలు వాయువులకు నిలయములు. బలి ప్రజాపతులను, అసురులను గాంచెను. భగవంతుని నాభి ఆకాశముగను, ఉదరమందు సప్త సముద్రములను చూచెను. వక్ష స్థలమున నక్షత్రములు ఒకచోట చేరి అందమైన హారమువలె నుండెను. విరాట్ పురుషుని హృదయమందు ధర్మము ప్రతిష్ఠితమై యుండుట బలి కనుగొనెను. వక్షముపై 'ఋత' అనగా ధర్మముతో కూడిన మధుర వచనములు ఉండెను. అచ్చటనే సత్యము కలదు. అతని మనస్సునందు చంద్రుడు, విశాల వక్షస్థలముపై పద్మమును చేతిలో ధరించిన లక్ష్మీదేవి యుండిరి. అతని గళమందు సామవేదము, పవిత్ర మంత్రములు, వివిధములైన స్వరములు నుండెను. భుజములందు ఇంద్రుని నాయకత్వములోని దేవతలు గలరు. అతని చెవులు దిక్కులు, శిరస్సు స్వర్గము. నేత్రములందు సూర్యుడు, నోటి యందు అగ్ని యుండిరి. వాలుక యందు వరుణుడు, గొంతులో వేదములు నుండెను. కనుబొమలందు విధి, కనురెప్పలు యెత్తినపుడు ఏహ్యా భావముతో కూడిన నవ్వును తిలకించెను. మరుటి యందు రాత్రి, పగలు, క్రోధమును; అడుగు పెదవి యందు ఆశను బలి వీక్షించెను. అతని స్పర్శయే కామము; అవయములు సొంపు యజ్ఞము, నీడ మృత్యువు; నవ్వు మాయ. అతడి వెండ్రుకలే వృక్షములు, అతలు, పాదలు; నరములు నదులు. అతని బుద్ధి బ్రహ్మ. అతని శరీరము చరాచర వస్తువులు, దేవగణములు, ఋషులు, వేయేల అన్నింటికీ నిలయము.

బలి వద్ద నున్న అసుర సేవకులు భయాశ్చర్యముతో శుక్రాచార్యుడు ఊహించి చెప్పినట్లుగా జరుగుచున్న దని గ్రహించిరి. భగవంతుని విరాట్ రూపము, తేజస్సు చూచి భరించలేక మూర్ఛపోయిరి. మూర్ఛ నుండి తేరుకుని లేచిన తర్వాత, విరాట్ పురుషుని రూపముగాక నారాయణుని రూపము గాంచిరి. అతని సేవకులందరూ వైకుంఠము నుండి వచ్చిరి. భగవంతుని ఆయుధము లన్నియు నుండెను. వైభవోపేతమైన సుదర్శన చక్రము, శార్ఙమను ధనస్సు, పాంచజన్యముగా పేరుగాంచిన శంఖము, కౌమోదకి యను గదను ధరించి యుండెను. అతని సేవకులు, భగవంతునికి ప్రీతిపాత్రులైన సునందుని నాయకత్వములో నుండిరి.

భగవంతుడు కిరీటము ధరించి యుండెను. అందలి మణులు అత్యంత కాంతితో ప్రకాశించుచుండెను. అమోఘమైన బాహువులు భుజకీర్తులను ధరించెను. మకర కుండలములు తల ఆడించునపుడు అందముగా ఊగుచుండెను. కౌస్తుభమణి ధరించగా, వక్షముపై నున్న శ్రీవత్సమను చిహ్నము సొబగు ద్విగుణీకృతమ య్యెను. అతడు ధరించిన బంగారు వన్నెలోనున్న వచ్చని వస్త్రము గాలికి రెప రెపలాడుచుండెను. అతని ముఖమున అందమైన నవ్వు తాండవించెను.

భగవంతుని బృహద్రూపము స్వర్గమును సమీపించెను. నారాయణుడు ఒక అడుగుతో బలికి చెందిన ఈ భూమి నాక్రమించెను. అతని ఆకారము ఆకాశమంతయు నిండి, విశాల బాహువులు అన్ని దిక్కులకూ ప్రసరించెను. రెండవ అడుగునకు స్వర్గములో కొంత భాగము మాత్రమే కనుపించుచుండెను. తన పాదమునెత్తి

మహర్లోకము చేరి, అచట నుండి జనలోకము, సత్యలోకము, ధ్రువలోకములను చేరెను. సత్యలోకము నందుండే బ్రహ్మ అమితోత్సాహముతో భగవంతుని పాదము వద్దకు వెళ్ళెను. పాదము గోళ్ళు చంద్రుని వెన్నెల వలె ప్రకాశించుచూ, సత్యలోక సౌందర్యమును యినుమడింపజేసెను. బ్రహ్మకు తోడుగా మరీచి మున్నగు ఋషులు, సనకసనందాదులు, యోగులు, వేదములు, వాటి శాఖలు వచ్చి, వారందరూ భగవంతుని పాదమును పూజించిరి. బ్రహ్మ, కమండలములోని నీటితో నారాయణుని పాదము నభిషేకించెను. నారాయణుని పాదములచే పునీతమైన ఆ నీరు ప్రవహించి మందాకినీ నదిగా ప్రసిద్ధికెక్కెను. ఆ నది ప్రవహించిన ప్రదేశములు శుద్ధియై పవిత్రములయ్యెను. మందాకిని భూమి మీదకు వచ్చిన తర్వాత గంగానదిగా ప్రసిద్ధిగాంచెను.

భగవంతుడు భూమిని, స్వర్గమును కొలిచెను. తిరిగి వామన రూపముతో నవ్వుచూ నిలబడెను. అసురులు, తమ యజమాని బలి సంపదనూ రాజ్యమునూ పోగొట్టుకొనుట గాంచిరి. వారు వామనునితో యుద్ధము చేయ నిశ్చయించుకొనిరి. వారు వామనుని ఓడించి, తిరిగి బలిని సింహాసనముపై కూర్చుండబెట్టవచ్చునని తలంచిరి. వారు తమ ఆయుధములను చేతబట్టి వామనుని రూపములో నున్న నారాయణునిపై కెగబడిరి. అంతకు ముందే అక్కడ నున్న నారాయణుని సేవకులు అసురులతో యుద్ధము చేయుటకు సిద్ధపడిరి. దీనినంతయూ గమనించిన బలి చక్రవర్తి తన సేవకులపై ఆగ్రహించెను. వారితో బలి యిట్లనెను. ''నా మాటలు విని యుద్ధము చేయు ఆలోచనను విరమింపుడు. కాలము మనకు అనుకూలము కాదు. అన్నింటిలో కాలము అతి ప్రధానమైనది. భగవంతుడు కాల స్వరూపుడు. అతని యిచ్ఛ ప్రకారమే సుఖ దుఃఖములు కలుగుచుండును. భగవంతుని ముందు మానవుడు నిస్సహాయుడు. ఒక సమయములో ఈ కాలము మన కనుకూలముగా నుండి, దేవతలకు అనుకూలముగా లేకుండెను. అప్పుడు మనము శక్తిమంతులము, వారు చాల బాధలకు లోనైరి. కాలమిపుడు పరిస్థితులను తారుమారు చేసెను. పెద్ద సేన కాని, మంత్రములుగాని, తపస్సుగాని కాల ప్రవాహమును అరికట్టలేవు. మనకు తిరిగి అదృష్ట కాలము వచ్చు వరకు వేచి యుండవలెను. అంతవరకు తెలివిగా నిగ్రహము కలిగి యుండవలెను. యుద్ధము చేయవద్దు, దాని వలన ప్రయోజనముండదు''.

భగవంతుని ప్రక్కనే గరుడుడు నిల్చుని యుండెను. యజమానివైపు ఒకసారి చూసి, వరుణ పాశముతో బలిని బంధించెను. ఇది జరిగినపుడు అన్నివైపుల నుండి హాహాకార ధ్వనులు వినవచ్చెను.

బలి తనలో తాను నవ్వుకొనెను. ఇట్లు యెందుకు జరిగెనో అతడు గ్రహించెను. 'నేను' 'నాది' అను రెండు మహా పాపములను తన హృదయము నుండి పారద్రోలుటకు నారాయణుడు ఉద్దేశించెనని బలి విశ్వసించెను. 'నాదైన యీ భూమి సంతయు నీ కొసంగెదను' అని పలికినపుడు, భగవంతుడు తనలో తాను నవ్వుకుని, అందులకు శిక్షింప నిశ్చయించుకొనెను. వామనుని వైపు బలి చూచెను. అతనిలో ప్రేమ, అనుగ్రహము గాంచి, తాను ఊహించినది సరికాదని తలంచెను. తనను అనుగ్రహించుటకే భగవంతుడు వచ్చెను. వరమడిగి తన సర్వస్వమునూ తీసుకుని, 'నాది' అను పాపమును కడిగివేసెను. శరణాగతి ద్వారా 'నేను' అను భావము విడనాడవచ్చునని లోకమునకు తెలియజెప్పుటకే, గరుడుని యీ వరుణ పాశముతో నన్ను బంధింపుమని భగవంతుడు చెప్పి యుండవచ్చును. భగవంతుని దయాగుణము బలి కమల వెంట నీళ్ళు వచ్చునట్లు చేసెను. గరుడుడు వరుణ పాశముతో బంధించునపుడు, వినయముగా శిరస్సు వంచెను.

100 బలి మాట నిలబెట్టుకొనుట

బంధితుడైన బలి వంక నారాయణుడు చూచెను సత్యమును విడవాడకుండుటచే బలి సర్వస్వమును పోగొట్టుకొనెను నారాయణు డిట్లనెను. ''నీవు అసురులకు చక్రవర్తివి. నా పాదముంతో కొలిచే మూడడుగుం భూమిని యిచ్చుటకు మాట నిచ్చితివి. రెండడుగులను కొలిచి ఆక్రమించి, వాటిని నేను స్వంతము గావించుకొనుట నీవు చూసి యున్నావు. ఇంకొక అడుగు మిగిలి యున్నది. నా పాదము నెక్కడ నుంచుమందువు? చెప్పుము. మాట తప్పి, అసత్యము పలికినచో దానికి యెట్టి శిక్ష నొందవలెనో నీవు యెరుగుదువు నిన్ను పాతాళ లోకమునకు అణగద్రొక్కి వలసివచ్చును. నీ గురువు యిదివరకే యీ విషయము నీకు చెప్పియున్నాడు''.

వామనుని మాటలు వినిన బలి బాధ చెందనూ లేదు, భయపడనూలేదు. బలి నవ్వుచూ యిట్లనెను. ''ప్రభూ! నా మాటలు అసత్యము కావని తలంతును నీ మూడవ అడుగునకు యింకనూ స్థలమున్నది నీ పాదమును నా తలపై పెట్టి నన్ననుగ్రహింపుము నాకు వరక మనిన భయము లేదు, గాని పాపాత్ముడ ననిపించుకొనుటకు భయముగా మున్నది. ఈ వరుణ పాశ బంధముల వలన నాకు భయము లేదు. దారిద్ర్యము, నిత్య దుఃఖము కూడ నాకు భయావహములు కావు. శిక్షితునకు, శిక్షించువాడు తల్లి, తండ్రి, సోదరుడు లేక శ్రేయోభిలాషివలె అత్యంత ప్రీతిపాత్రుడైనప్పుడు, అది నిజముగా అనుగ్రహమని యెంచెదను. లోక దృష్టిలో నా గర్వమునకు అహంకారమునకు నీవు శిక్ష విధించవలసి యున్నది. కాని నీవు నిజముగా నన్ను ఆశీర్వదించి అనుగ్రహించినావు. నీవు నా అంతర్నేత్రము - జ్ఞాన చక్షువు - తెరిచినావు రాక్షసులకు నీవు స్నేహితుడవేకాని శత్రువువు కాదు

''నా పితామహుడైన ప్రహ్లాదుడు నీకు మిక్కిలి ప్రేమ పాత్రుడు. అతడు తన తండ్రిచే విశేషముగా బాధలకు గురియైనపుడు, నీవూరకున్నావు. ఈ భౌతిక శరీరము పొందుచున్న బాధ నిజముగా ఒక లెక్కలోనిది కాదని అతనికి బాగుగా తెలియును ఈ శరీరము, సంపద, బంధువులు, స్నేహితులు, జ్ఞానమునకు ఆపద వాటిల్లినపుడు యెందుకూ కొరగానివని అతడెరుగును. అతడీ విషయములను ఒక క్షణమైనను యోచింపక, యెల్లకాలము నిన్ను, నీ పాద పద్మములనే చింతించుచుండెను. నేను కూడ అట్లే చేయుచున్నాను శ్రీ, అనగా సంపద మూలముగానే మానవుని గర్వము, అహంకారము కలుగుచున్నవి మనిషి గుడ్డివాడై, మరణముతో యీ శరీరము అంతమగుచున్నదనే సత్యమును విస్మరిస్తున్నాడు. ప్రభూ! ఇప్పుడు నీవు నాకేమి చేయుమన్నావు? నేను యీ సంపదకు దూరమగునట్లు చేసి, త్వరలోనే నిన్ను చేరుటకు అవకాశము కలిగించి అనుగ్రహించినావు. నేను చాల అదృష్టవంతుడను''.

ఆ క్షణములో, బలి పితామహుడైన ప్రహ్లాదుడు అచటకు వచ్చెను. అతడు నారాయణునికి పరమ భక్తుడగుటచే, బలి ప్రణామము చేయగోరెను. కాని వరుణపాశముచేత బద్ధుడగుట వలన అట్లు చేయలేకపో యెను. అశ్రువులతోనే స్వాగతము పలికి మానసికముగా పూజించెను. ప్రహ్లాదుడు నూటిగా వామనుని చెంతకు వెళ్ళి ప్రణమిల్లెను. తన అశ్రువులతో భగవంతుని పాదములకు అభిషేకము చేసెను బ్రహ్మ నారాయణుని వద్దకు వచ్చి యిట్లనెను. ''ఇంక యే మాత్రము వింధ్యావళికి దుఃఖము కలిగించవద్దు. ఈ పాశ బంధము నుండి బలిని విడిపించుము. అతడు తన సర్వస్వమును యిచ్చివేసెను. నిత్యము నిన్నే చింతించువారు, కేవలము పత్ర పుష్ప తోయములతో మాత్రమే నిన్ను పూజించుచున్నప్పటికీ, నీకు చాల దగ్గరగా నుందురని

చెప్పి యుండలేదా? బలి సర్వస్వమును నీకు అర్పించి, సంపూర్ణ శరణాగతుడయ్యెను. అతనికి నీవు ఉచిత ఫలము నందియ్యవలెను''.

నారాయణు డిట్లు పలికెను. ''ఒక వ్యక్తి నాశనము గావించుటకు, అతనికి యీ లోకములో విశేషమైన సంపదను, అధికారమును ప్రసాదించెదను. అతడు వాని యందు తగుల్కొని, తన విజ స్వభావమును విస్మరించును. నేను యెవరినైనా మాయ నుండి రక్షించదలచుకున్నపుడు, వారి సంపదను తీసుకొందును. దోషములన్నిటిని పరిహరింపగా, అతడు నాలో లీనమగును. ఒకసారి నాచే రక్షితుడైన భక్తుడు నాశనము పొందడు.

''బలి యెన్నడూ మాట తప్పి సంచరించలేదు. అతడు మాయను జయించెను. అతడు సంపదను, అధికారమును, చక్రవర్తి పదవిని పోగొట్టుకుని మిక్కిలి వ్యధ నొందెను. వరుణ పాశముచే బద్ధుడైన బలిని చూచి అతని శత్రువులు నవ్వుచున్నారు. బంధువులందరూ అతనిని విడిచి వెళ్ళిపోయిరి. గురువు శపించెను. అయినప్పటికీ, అతడు ధర్మ పథమును విడువకుండుట మెచ్చుకోదగినది. నేను మాయ మాటలు పలుకగా, అతని గురువు వేదముల నుండి యెన్నో సత్యములను పలికి, అనత్యమును సత్యముగా యెంచవచ్చునని నమ్మింప ప్రయత్నించెను. కాని బలి వానిని వినకుండెను. దేవతలు అనూయచెందు స్థితిని బలి చేరుకొనెను. నా అనుగ్రహము పొందిన బలి, సావర్ణి మన్వంతరమందు ఇంద్రుడుగా నుండగలడు. అంతవరకు, నాకు ప్రియమైన సుతల మందు బలి యుండగలడు. నేను నీతోనే యుండి రక్షించుచుందును. ఎల్లపుడూ నీ చెంతనే యుండెదను. నీలోని అసుర గుణములు త్వరలోనే అంతరించి, సావర్ణిమన్వంతరమందు ఇంద్రుడుగా ప్రసిద్ధి గాంచెదవు''.

బలికి విశేషమైన ఆనందము కలిగి నోట మాట రాకుండెను. అతని కనులు యేకధారగా వర్షించుచుండెను. మాటలు గొంతులోనే ఉండిపోయి, కన్నీరుతో నిండుటచే బయటకు రాకుండెను. కొంతసేపయిన తర్వాత తనను తాను సముదాయించుకుని, యిట్లనెను. ''ప్రభూ! నా వద్దకు వచ్చి దానమడిగితివి. దాన మొసగుటలో పూర్తిగా నిమగ్నుడనైయున్న నేను నీకు సరిగా నమస్కరించ వలెనని కూడ తోచలేదు. నీకు పాద నమస్కారము చేయుటకు ప్రయత్నము మాత్రము చేసితిని. వా యీ కొద్దిపాటి ప్రయత్నమునకే నీవు అనంతమైన అనుగ్రహమును ప్రసాదించివావు. నీ పవిత్ర పాదమును, అధికార సంపదలతో గుడ్డివాడైన యీ దుష్ట బలి శిరస్సుపై మోపినావు. నీకు నాయందు గల దయను యెట్లు కీర్తింపను?''

వరుణ పాశ బంధము నుండి బలి విడుపు పొందెను. బ్రహ్మ విష్ణు రుద్రులకు బలి ప్రదక్షిణము చేసెను. అనంతరము బలి సుతల లోకము ప్రవేశించెను. ప్రహ్లాదుడు భగవంతునితో యిట్లు పలికెను. ''స్వర్గవాసులు నీ ఆశీస్సులకై నీకు ప్రణమిల్లుచువ్నారు. నేను, నా మనుమడు దేవతలము కాము. కేవలము అసురులము. జన్మ చేత దేవతలకన్న తక్కువవారము. అయినప్పటికీ, నీకు మా యందు ప్రేమ యెక్కువ, అది యెంత యెక్కువనగా వారి కన్న మేము గొప్ప అదృష్టవంతులము. ప్రభూ! నా మనుమనిపై నీవు కురిపించిన అనుగ్రహమునకు నేను నీకెట్లు ధన్యవాదములు తెలుపగలను? నీవు అతనిని ఇంద్రుని జేసితివి. తనను తాను మరచే ప్రమాదము సంభవించినపుడు, నీకు నీవుగా వచ్చి, అతని సంపదను హరించి అనుగ్రహించినావు. సుతల లోకములో బలికి రక్షకుడుగా నుండగలనని వాగ్దానము చేసినావు. నీ అనుగ్రహము పొందుటకు మేము చేసిన పుణ్యమేమో నాకు తెలియదు''.

వామనుడు దయాపూర్వకముగా నవ్వి ప్రహ్లాదునితో యిట్లనెను. ''ప్రహ్లాదా! సుతల లోకము ప్రవేశించి, నీ మనుమనితో నుండుము. నేను మీతోనే యెల్లపుడును ఉండెదను. చేతిలో గదను ధరించి మీ గృహమును వరిరక్షించెదను''.

దేవతలందరకూ నమస్కరించి, ప్రహ్లాదుడు సుతల లోకము ప్రవేశించెను భగవదాజ్ఞానుసారము బలి ప్రారంభించిన యజ్ఞమును శుక్రాచార్యుడు సంపూర్తి గావించెను.

101 మత్స్యావతారము

మత్స్యావతారమును నవివరముగా తెలుపమని పరీక్షిత్తు శుక బ్రహ్మను అడిగెను.

శుకు డిట్లనెను. ''గోవులకు, బ్రాహ్మణులకు, దేవతలకు, సత్పురుషులకు హాని కలుగు ప్రమాదము యేర్పడినపుడు, ధర్మము, వేదములు లేక లోకమే నాశనమగునపుడు వానిని రక్షించుటకు భగవంతుడు యీ భూమిపై అవతరించును. ఇంతకు పూర్వ కల్పాంతమున బ్రహ్మ దీర్ఘ నిద్రలో నుండగా, యీ లోకము నీటిలో మునిగిపోయెను. బ్రహ్మ నిద్రించుచున్నపుడు, హయగ్రీవుడను అసురుడు వేదములను దొంగిలించెను వేదముతోబాటు ఆ అసురుడు నీటి అడుగునకు బోయెను మహా ప్రళయము నైమిత్తికము. ఆ ప్రళయమునకు పర్యవసానమే యీ లోకము నీటి అడుగునకు బోవుట

''ఆ సమయమందు సత్యవ్రతుడను రాజు యీ లోకమును పాలించుచుండెను. అతడు సాధు పురుషుడు, నారాయణునకు పరమభక్తుడు ప్రళయానంతరము లోకమును తిరిగి సృష్టించిన తర్వాత సత్యవ్రతుడు, ద్వాదశాదిత్యంలో ఒకడైన వివస్వతునకు కుమారుడుగా జన్మించెను అప్పటి మన్వంతరము వైవస్వత మన్వంతరమని పేరొందెను వివస్వతుని కుమారుడు శ్రాద్ధదేవుడు

ఒకరోజు సత్యవ్రతుడు ఉదయమున కృతమాలా నదీ తీరమున నిత్యకృత్యములను జరుపుచుండెను. పితృదేవతలకు అర్ఘ్యమిచ్చుటకై దోసిటిలో జలము తీసుకొనగా అందు ఒక చిరు చేపను అతడు కనుగొనెను. వెంటనే ఆ చిరు చేపను నీటిలో వదలిపెట్టెను. ఆ చిరు చేప మానవ స్వరములో విట్లనెను. ''ఓ రాజా! నాపై దయజూపుము నేను అతి చిన్న చేపను పెద్ద చేపల వంన నాకు భయము; అవి నన్ను తినివేయగలవు. ఈ నీటి మండి నన్ను తీసుకొనిపోయి రక్షింపుము'' ఆ చేప మాట్లాడిన పలుకులకు అతని హృదయము ద్రవించెను ఆ చిరు చేపను చేతులతో తీసి తన కమండలములో నైని గృహమున కేగెను.

''ఒక రాత్రి గడిచెను. మరునాటి ఉదయము ఆ చేప యిట్లనెను. ''ఈ పాత్రలో తగినంతగా నాకు స్థలము లేదు. వెడల్పైన మరొక పెద్ద పాత్రలో యుంచిన యెడల నేను సంచరించుటకు వీలుగా నుండును''. వేరొక పెద్ద పాత్రలో నీరు పోసి అందు యీ చేప మంచెను. ఒక గంటలో ఆ చేప పాత్రను మించి యెదిగెను. సత్యవ్రతుడు దానినొక సరస్సులో నైచెను. తిరిగి అచ్చే జరిగెను. తాను సంచరించుటకు స్థలము చాలుట లేదని ఆ చేప మొరపెట్టెను. ఆ రాజు ఒకదానికంటె పెద్దదైన మరొ సరోవరములో నైచెను, ఆ చేప పెరుగుచు మొరపెట్టుట జరుగుచుండెను. ఆఖరుకు ఆ చేపను సముద్రములో పడవైచెను. ఆ చేప రాజుతో యిట్లనెను

''ఈ సముద్ర మందున్న తిమింగిలములు నన్ను తప్పక తినివేయును. నన్ను యిక్కడ కెందుకు తీసుకువచ్చితివి?''

సత్యవ్రతుడు చిన్నగా నవ్వి యిట్లనెను. ''నీవు చాల విచిత్రమైన చేపవు. నీవు ఒక గంట కాలములో నూరు మైళ్ళ పొడవున్న నరస్సుకంటె పెరిగినావు. ఇదివర కెన్నడును నేను యిటువంటి దానిని చూడలేదు. నీవు సాధారణమైన చేపవు కావు. నీవెవరో నే నెరుగుదును. నీవు సాక్షాత్తు నారాయణుని రూపము. అయితే యే ప్రయోజనము కొరకై నీవు యీ రూపము దాల్చితివో నేనెరుగను. దేవాదిదేవా! నీకు నా నమస్కారము. అన్ని జీవులకు నీవు ఆశ్రయుడవు. నా వంటి అసహాయులను రక్షించుట కొరకే నీవు ఒక రూపము ధరింతువు. నీవు నాకు వ్యక్తముగుటచేత, యీ రూపము వెందుకు ధరించితివో దయచేసి నాకు చెప్పవలెను''. మత్స్య రూపములోనున్న భగవంతుడు సత్యవ్రతునితో నిట్లనెను. ''నీవు చెప్పినది సరియైనది. ఒక ప్రయోజనము కొరకు యీ రూపము ధరించినాను. ఏడు దినముల లోగా యీ ముల్లోకములు నీటిలో మునిగిపోవును. మహాప్రళయము సంభవించనున్నది. పూర్తిగా నీటిలో మునిగిన తర్వాత నీవైపుగా వచ్చు పడవనొక దానిని చూడగలవు. అప్రమత్తతో నుండి దాని రాకను గమనించవలెను. దానిని చూచిన వెంటనే నీవు ఆ పడవలో ప్రవేశించవలెను. ఓషధులను, విత్తనములను ప్రోగుచేసి, సప్తర్షులు వెంటరాగా వారితో పడవ నెక్కవలెను. నీ చుట్టును చిమ్మ చీకటిగా నుండును. కాని ఋషుల నుండి ఆవిర్భవించే తేజస్సు వెలుగునిచ్చి నీకు సహాయపడగలదు. అల్లకల్లోలముగా నున్న సముద్రమందు పెద్ద పెద్ద అలలు పడవ నటు నిటు వినురుగా ఊపుచుండును. నీవు భయపడవద్దు. నేను నీటిలో నుందును. నన్ను నీవు చూచినపుడు, వాసుకి సర్పమును త్రాడుగా జేసుకుని నా కొమ్ము నొకదానిని యీ పడవకు కట్టివేయుము. ఈ సముద్రమందు తనివితీర ఆటలాడుదును. ఇట్లు బ్రహ్మకు ఒక రాత్రి అగువరకు జరుగగలదు. నీవు నాతో నుండగలవు''.

''ఆ చేప అదృశ్యమయ్యెను''.

''భూమిపై కుశఘాసమును పరచి కూర్చుని సత్యవ్రతుడు, ఆ యేడు దినములు నారాయణుని నిర్విరామముగా ధ్యానించుచుండెను. ఏడవ రోజు నల్లని మేఘములు ఆకాశమును కప్పి, యేకధారగా వర్షము కురిసెను. శీఘ్రముగా భూమి అదృశ్యమగుచుండెను. దూరముగా తనవైపు త్వరత్వరగా వచ్చుచున్న పడవను కాంచెను. ఇంతకు పూర్వము సూచించినట్లుగా, ఓషధులు, వివిధ వృక్షముల విత్తనములతో పడవలో ప్రవేశించెను. సప్తర్షులు తన్ననుసరించిరి. భగవన్నామములను వారు ఉచ్చరించుచుండిరి. వారిట్లనిరి. 'ఓ రాజా! భయపడకుము. భగవన్నామముతో యీ ప్రమాదకర ప్రయాణము చేయగలము'.

''బంగారు వన్నెలో బృహద్రూపముతో నున్న మత్స్యమును గాంచి, భగవంతుని కీర్తించుట మొదలిడిరి. అది చేరువకు వచ్చెను. ఇది వరలో సూచించిన ప్రకారము, ఆ మత్స్యము కొమ్ము నొకదానిని పడవకు గట్టిగా కట్టివేసెను. అరంకు పడవ వినురుగా అటు నిటు ఊగుచుండెను. అయితే పడవలో వారెవరూ, నారాయణుని అండలో మున్నామను ధైర్యముతో భీతి చెందలేదు.

''భగవంతునికి నమస్కరించి రాజు యిట్లనెను. 'ప్రభూ! అజ్ఞాన ప్రపంచములో పడియున్న మానవులు, నీ అనుగ్రహము చేత ముక్తి పొందగలుగుచున్నారు. చీకటిలో నున్న వారికి వెలుగు చూపి సహాయము చేయుచున్నావు. మాకు ఆత్మవిద్యను బోధింపవలయును. దాని వలన మేము నీలోని వారమనే జ్ఞానమును పొందగలము. దాని రహస్యము బోధించవలెను. తన్నావరించిన మాయ సత్యమని భావించి, అహంకార

మమకారములతో గుడ్డిగా సంచరించు మానవులు యెట్లు నీటి నతిక్రమించగలుగుదురో నాకు బోధించవలెను ఈ మాయ అనే తెరను ఛేదించి, నిన్ను దర్శించగలుగునట్లు మాకు సహాయపడవలెను'.

''అపార కరుణా సముద్రుడైన భగవంతుడు, సత్యవ్రతునికి బ్రహ్మవిద్య బోధించుటకు నిశ్చయించెను. జ్ఞాన భక్తి కర్మ యోగములను బోధించెను.

''సముద్రమందు లీలలు జరుపుచున్నపుడు, మత్స్యావతారములో నున్న నారాయణుడు హయగ్రీవుడను అసురునితో యుద్ధము చేసి వేదములను తెచ్చి ప్రళయాంతమున బ్రహ్మకు అప్పగించెను.

''సత్యవ్రతుడు వివస్వతునికి జన్మించి, శ్రాద్ధ దేవుడను పేరుతో వైవస్వత మన్వంతరమున మనువుగా వ్యవహరించెను''

నవమ స్కంధము

102 మార్కండేయుడు

శుకుడు పరీక్షిత్తువకు చెప్పిన భాగవతమును ఉగ్రశ్రవుడు జ్ఞప్తికి తెచ్చుకొన్నప్పుడు, శౌనకుడు పాఠాత్తుగా మార్కండేయుని గురించి తెలుసుకొనవలెనని కోరిక గలిగి, ఉగ్రశ్రవుని మధ్యలో ఆపి యిట్లనెను. ''ప్రభూ! నన్నొక సందేహము వేధించుచున్నది. మహాప్రళయము సంభవించినపుడు, యీ లోకమంతయు నీటిలో మునిగిపోగా, మృకండుని కుమారుడైన మార్కండేయుడు, అమృతత్వము వొంది యుండుటచేత యెట్టి బాధను అనుభవించలేదని కొందరు చెప్పగా వింటి యున్నాము. ఇది యెట్లు సాధ్యమో అనిపించుచున్నది. నాకు తెలిసినంత వరకు మార్కండేయుడు మా గోత్రములో అనగా భార్గవ గోత్రములో జన్మించినాడని మాత్రము తెలియును. పుట్టినప్పటి నుండి అతనిని మన మెరుగుదుము. ఇంతవరకు మనము ప్రళయమును చూడలేదు. అటువంటపుడు ప్రళయములో మార్కండేయున కెట్టి పోని జరుగలేదను కథకు ఆధారమేమి? మరియు నముద్రజలముపై మర్రి ఆకు నందు భగవంతుడు శిశువు రూపములో నుండగా అతడు చూచినట్లు, పద్మముల వంటి అతని చేతులు, పద్మము వంటి పాదము బొటన వ్రేలును పట్టుకుని నెరవుల వద్ద పెట్టుకున్నట్లు, సంతృప్తితో అతని ముఖము ప్రకాశవంతమైనట్లు కూడ వినియున్నాము. చిత్రాతి చిత్రమైన యీ వృత్తాంతమును దయచేసి మాకు విశదీకరింపవలెను''.

ఉగ్రశ్రవుడు (సూతుడు) యిట్లనెను. ''నీ ప్రశ్న సముచితముగా నవ్యముగా నున్నది. అంతేకాక నాకు, యీ ప్రపంచమునకు నారాయణుని కథ వివరించుటకు తెలుసుకొనుటకు అవకాశమేర్పడుచున్నది. ఈ కలియుగము నందు ప్రధాన లక్షణములైన మాయ, అజ్ఞానము మానవుని మనస్సు నుండి పారద్రోలు శక్తి యీ మార్కండేయ వృత్తాంతమునకు గలదు.

''మార్కండేయునికి తండ్రి మృకండుడు పవిత్ర యజ్ఞోపవీతము ధరింపజేసి గాయత్రి మంత్రము నుపదేశించెను. యువకుడైన మార్కండేయుడు వేద వేదాంగములలో ప్రావీణ్యము సంపాదించవలెనని దృఢముగా సంకల్పించుకొనెను. వానిని నిర్విరామముగా అధ్యయనము చేసి, స్వాధ్యాయమను తపస్సు నాచరించుటలో పరిపూర్ణుడయ్యెను. అతడు నైష్ఠిక బ్రహ్మచారి. అతడు నారవస్త్రములు ధరించియుండెను. తల మీద వెంట్రుకలు జడలు కట్టెను. అతని ప్రశాంత వదనము యోగులకు కూడ యీర్ష్య కలుగునట్లుండెను. అతని చేతియందు కమండలము ఉండెను. మొంజి, లేడి చర్మము అతని ప్రకాశము వినుమడింపజేయుచుండెను. ఎల్లపుడును చేతిలో జపమాల యుండగా అతని పెదవులు భగవన్నామము నుచ్చరించుచుండెను. ఉదయము, సాయంకాలము నిశ్శబ్దముగా భిక్ష పాత్రను తీసుకుని బయటికి వెళ్ళి, తిరిగి గురువుకు భిక్ష తీసుకొని వచ్చుచుండెను. గురువు తనకు యేమైన యిచ్చినచో భుజించెడివాడు, లేకున్న పస్తుండెడివాడు. భగవంతునికి చేయు పూజా విధానముల యెడ ఉన్న గాఢభక్తిచే అతడు మృత్యుంజయుడయ్యెను. బ్రహ్మకు, భృగువునకు, మహాదేవునకు, దక్షునకు, దేవతలకు, పితృదేవతలకు, అందరకూ అది యొక అద్భుతముగా తోచెను. గొప్ప యోగి యైన మార్కండేయుని మనస్సులో యెట్టి అల్లకల్లోలములు లేవు. అతి ప్రశాంతమైన

సరస్సువలె నుండెడిది నారాయణుని గురించిన ఆలోచనలే అతని మనస్సు నందు ఉండెడివి

''అతని సుస్థిర తపశ్శక్తికై ఇంద్రునికి సందేహము గలిగెను ఇంద్రుడు మార్కండేయుని తపస్సు భంగము గావించవలచెను. ఆ యోగి మనస్సు నల్లకల్లోలము గావించుటకు తన పరివారమును పంపెను గంధర్వులు గానము చేసిరి అప్సరసలు నాట్యమాడిరి ప్రణయదేవతయైన మన్మథుడు వారికి నాయకత్వము వహించెను వసంతుడు, మలయానిలుడు అతనికి సహాయకులుగా నుండిరి మలయానిలుడు ప్రణయ భావములు రేకెత్తించు చల్లని వాయువులను బరపుచుండెను. హిమాచలమునకు ఉత్తరదిక్కున పుష్పభద్రయను నదీ తీరమున 'చిత్ర'యను పేరుగల గుట్ట యొకటి ఉండెను. అచట మార్కండేయుడు ఆశ్రమము నిర్మించుకొనెను అది పవిత్రస్థలము. ఆశ్రమము సమీపములోని సరస్సు తీరము, భగవంతు వర్చించుట కర్హమైన పువ్వులను పుష్పించు వృక్షములు, పాదలు, లతలతో నిండియుండెను. ఆశ్రమము, పరిసర ప్రాంతములందు ప్రశాంతత వ్యాపించి యుండెను ఆ ప్రదేశమున వాయువు కామునితో కూడి ప్రవేశించి, జలపాతము నుండి జలము తెచ్చి చుట్టుము జల్లెను. తుమ్మెదలు ఝుమ్మని ఝంకారముతో, మత్తెక్కిన వానివలె, గానము చేయుచుండెను. కోయిలలు ప్రణయ గీతములను విన్పించుచుండెను. నెమళ్లు విచ్చలవిడిగా నాట్యము చేయుచుండెను. పక్షులు వాతావరణమందలి మత్తును గ్రహించినట్లుండెను వసంతుడు ఆ స్థలమున ప్రవేశించి, వృక్షముల పచ్చని ఆకులు, రెమ్మలు, పుష్పముల వెనుక దాగి పిచ్చి యెక్కించునట్లుగా పుష్పపరిమళమును వ్యాపింపజేసెను మన్మథుడు, గాయకులతో నాట్యకత్తెలతో అచటికి వచ్చి దాడి చేయుటకు పన్నాగము పన్నెను

''మార్కండేయుడు యోగ సమాధికి నన్నద్ధుడై యుండెను. అతడప్పుడే అగ్ని పూజలు ముగించి కనులు మూసుకుని యుండెను అగ్ని మూర్తీభవించి ఆసీనుడైనట్లు గోచరించెను

''అతని సమక్షములో అప్సరసలు నాట్యము చేయుచుండిరి చెరకు విల్లును మన్మథుడు యెత్తి, అయిదు అమ్ములను వింట సంధించెను ఇంద్రుని కతిప్రియమైన అప్సరస పుంజకస్థల ఋషిని కవ్వించుటకు పచ్చెను. మార్కండేయుడు కనులు తెరచుట చూచి, యిదే తగిన సమయమని యెంచి మన్మథుడు బాణములు ప్రయోగిం ను అయితే భగవదనుగ్రహము లేని మానవ ప్రయత్నములు విఫలమైనట్లు, మన్మథ బాణముల న్నియు ని యోజనము లయ్యెను మార్కండేయుని తీవ్రతపము వేడికి విలువలేక, నిద్రించుచున్న త్రాచును కదిపి పారి యిన బాలురవలె, దూరముగా పారిపోయిరి. అతడు స్తిమితము గోల్పోక, వారిని శపింపక యుండెను అతనిలోని గొప్ప సుగుణమిది

''మన్మథుడు అతని పరివారము ముఖములు వ్రేలవేసుకుని తిరిగి వచ్చుట జూచిన ఇంద్రుడు జరిగిన విషయము గ్రహించి, అదెట్లు జరిగెనాయని ఆశ్చర్యపడెను.

''తన స్వాధ్యాయ సంయమములతో నంపన్నుడైన మార్కండేయునికి నారాయణుడు, పర వారాయణ రూపముతో ప్రత్యక్షమయ్యెను. ఒకరు నల్లగాను, మరొకరు తెల్లగాను నుండిరి. వారి నే
వికసించిన పద్మ పత్రములవలె నుండెను. ఒక్కొక్కరికి నాలుగు భుజము లుండెను వారు లేడి చర్మము, నార దుస్తులు ధరించి యుండిరి. మెడలో యజ్ఞోపవీతము, చేతి వ్రేళ్ళయందు పవిత్రమైన దర్భలు కలిగి యుండిరి చేతులందు కమండలము, జపమాల, బ్రహ్మదండము నుండెను తన పూర్వులందరూ చేసిన తపస్సులు ఫలితము కూడగట్టుకుని రూపము ధరించెనా యని మార్కండేయుడు భావించెను అత్యంత ఉత్సాహముతో లేచి నిలబడి, వారి పాదములపై బడెను. కనులు అశ్రువులతో నిండి యుండుటచే వారిని

సరిగా చూడలేకుండెను. అతడు చేతులు జోడించి, తడబడుచున్న పదములతో వారికి స్వాగతము పలికెను. వారికి అర్ఘ్యపాద్యముల నిచ్చి అసీనులను జేసెను. వారిని పుష్పములతో పూజించెను. తనను తాను సముదాయించుకున్న పిదప, వారిని కీర్తించెను. అతడిట్లు పలికెను. '(ప్రభూ! ఈ లోకము నంతనూ వ్యాపించి యున్నావు. నీవు బ్రహ్మవు, మహేశ్వరుడవు. వాలో నున్న ఆత్మవు నీవు. నీవు వాక్కునకు, మనస్సునకు ఇంద్రియములకు ప్రభుడవు. మానవులు ఇంద్రియము లాడించునట్లు ఆడునట్లుగా చేయుచున్నావు. ఈ బొమ్మలాట నుండి తిరిగి వారిని నీవే రక్షించుచున్నావు. లోక కళ్యాణము కొరకై నీవు యీ ద్వంద్వ రూపములు ధరించుచున్నావు. సాలెపురుగు తన నుండి ఉత్పన్నమైన పదార్థముతో గూడు కట్టుకుని, తిరిగి ఆ గూడును తానే విప్పివేసి దానిని మ్రింగినట్లు, యీ లోకమును సృష్టించి తిరిగి నీలో లయము గావించుకొనుచున్నావు.

'' 'నీ పాదముల చెంత ఆశ్రయము పొందిన వానికి కర్మ తన నంటి పెట్టుకుని యుండునన్న భయముండదు. గుణములు, కాల ప్రభావము అతని కుండవు., నేనెప్పుడును నిన్నే తలంచుమందును. అందుకు నీవిపుడు ప్రత్యక్షమై వన్ననుగ్రహించినావు. నీ పాద స్పర్శకు మించినది వేరొకటి లేదు. నీ దర్శన భాగ్యము కలిగిన మానవునకు శిథిలమయే శరీరముపై మమకారము యెట్లు ఉండగలదు? ఈ శరీరము అనిత్యము, అసత్యము, నిష్ప్రయోజనమైనది, ఆత్మను మనస్సు గ్రహింపకుండ మరుగుపరచును. ఈ లోకమందు సృష్టి స్థితి లయలు నీ మాయవలన కలుగుచున్నవి; త్రిగుణములచే, మానవుని అజ్ఞానముచే నీమాయ యినుమడించుచున్నది. నీవు సర్వజ్ఞుడవు, నిత్యుడవు, ఆది పురుషుడవు. నీకు నా నమస్కారము. నీవు యీ లోకమంతయు వ్యాపించి యున్నావు. నిన్ను అరికట్టు వస్తువేదియు లేదు. అన్నింటికీ ప్రభువునైన నీకు నా ప్రణామములు. ఇంద్రియ ప్రలోభములు మానవునికి భ్రాంతి కల్గించి వివేచనా శక్తిని నశింపజేయును. ఇంద్రియములందు, శ్వాసయందు, హృదయమందు నీ ఉనికిని గ్రహించలేకున్నాడు. నీ మాయచేత అజ్ఞానమను సముద్రములో యీదులాడుచున్నాడు. సృష్టికర్తయైన బ్రహ్మ కూడ, నీవు వేదములు బోధించి సత్యమును తెలియజెప్పునంతవరకు, అవిద్యలో నుండెనని చెప్పుదురు. దేవాదిదేవుడవైన నీకు నా నమోవాకములు'.

''నర నారాయణులు అతని పూజలను చిరునవ్వుతో స్వీకరించిరి. వారిట్లు పలికిరి. 'నీ సంయమము, తపశ్శక్తి స్వాధ్యాయము, నిశ్చలభక్తి నిన్ను సిద్ధపురుషుని గావించెను. మాకు మిక్కిలి సంతోషము కలిగెను. నీవు కోరు వరమును మేము ప్రసాదించగలము'.

''మార్కండేయు డిట్లనెను. 'మిమ్ము దర్శించిన తర్వాత, యే మానవునకైనను యితర విషయములపై కోరిక యుండునా? అయినప్పటికీ భగవదాజ్ఞ ఉల్లంఘించుట మర్యాద కాదు. అందుచే నేనొక వరమడిగెదను, మానవుని మనస్సులో అజ్ఞానమునకు కారణమైన మాయను గురించి తెలియగోరుచున్నాను. దయచేసి తెలుపవలెను'.

'' 'అట్లే కానిమ్ము. భగవంతుని మాయ నీకు వ్యక్తము కాగలదు' అని పలికి నర నారాయణులు బదరికాశ్రమమునకు వెళ్ళిపోయిరి''.

103 మార్కండేయుడు చూచిన దృశ్యము

''పుష్పభద్రా నదీ తీరమున 'చిత్ర' అను గుట్టపై నిర్మించుకొనిన ఆశ్రమములో మార్కండేయుడు ప్రార్థనతో, ధ్యానముతో కాలము గడపుచుండెను. వర నారాయణులుగా ప్రత్యక్షమై తన్ననుగ్రహించిన ఆ సుదివమును పదేపదే తలచుకొనుచుండెను అతడు అన్నింటి యందు భగవంతునే చూచుచుండెను భగవంతుడు తప్ప యింకేదియు అతనికి గోచరించుట లేదు. ఒక్కొక్కపుడు అతని ఆలోచనలన్నియు భగవంతుని యందు నిమగ్నమై యుండి, నిత్యమూ జరుపు పూజా విధులను మరచుచుండెను.

''ఒకరోజు అకస్మాత్తుగా పెద్దగాలి వీచ వారంభించెను. అది ఒక భీకరమైన తుఫానుగా చెలరేగి కుండపోతగా వర్షింపసాగెను. పిడుగులతో ఆ గుట్ట దద్దరిల్లుచుండెను. మెరపులతో ఆ ప్రదేశము ఉండి ఉండి వెలుగుతో నిండుచుండెను. అసాధారణమైన వర్షము కురియుచుండెను. వర్షధారలు అదే పనిగా పడుచుండెను. నాలుగు సముద్రములు నిండి, పొంగి పొరలి ఒకటి అగునట్లు ఉండెను. నీటితో నిండి భూమి కన్పింపకుండెను. తిమింగలములు, పెద్ద జలచరములు, మొసళ్ళు మాత్రమే కన్పించుచుండెను. సుడిగుండములు యేర్పడి, వాటి పరిధిలోనికి వచ్చిన వానిని కబళించుచుండెము. వర్షము, సముద్రముల హోరు, యింకేదియు వినిపించనంత తీవ్రముగా నుండెను

''అట్లు చూచుచుండగనే, భూమి అదృశ్యమగుట మార్కండేయుడు చూచి భయవిహ్వలుడయ్యెను. అతి త్వరలోనే యెత్తైన గుట్టలు, పర్వతములు నీటిలో మునిగిపోవుట జూచెను ఆకాశమునకు, భూమికి మధ్య నుండు గీత, భూమి అదృశ్యమగుటచేత, కనుపించకుండెను. మిగిలిన రెండు లోకములు, దేవతలు, నక్షత్రములు కూడ జలమయము లగుట జూచెను అతడు దిక్కు తెలియక, గమ్యము లేక ఆ నీటిపై తేలుచున్నట్లు కనుగొనెను. ఆకలి దప్పికలతో సతమతమగుచుండెను. పెద్దచేపలు, తిమింగిలములు, యితర జలచరములు చాల భయంకరముగా నుండెను. చుట్టూ చీకటి ఆవరించెను విసరినైచిన కొయ్య మాదిరిగా ఆ నీటిలో ఒంటరిగా భయమావహింపగా తేలుచుండెను ఒకసారి సుడిగుండములో చిక్కుకుని తిరిగి యది దూరముగా విసరినైచినపుడు, ఒక పెద్ద అల వచ్చి మరొక చోటుకు తీసుకుపోయెను తాను నిర్జించిన భయములన్నీ ఒక్కసారిగా కలుగుచున్నట్లు తోచెను. అనారోగ్యముతో బాధపడుచు విచారించుచుండెను. భయభ్రాంతులకు లోనయినట్లు తలచెను మరణము కలుగునేమో యను ఆలోచన రాగా, ఆ ఆలోచనకు భయకంపితుడయ్యెను ఒకప్పుడు మృత్యువును జయించితినన్న విషయము అతనికి తెలుసు! అయిననూ, యిప్పుడు తాను నిజముగా మరణించ నున్నాడని తలంచి భీతి చెందెను. ఆ విధముగా అతడు భయము, బాధ ముంచుకురాగా, అలలే అటు నిటు చెదరిపడుచుండెను

''ఆ విధముగా నీటిలో తేలుచున్న మార్కండేయుడు దూరముగా నున్న ఒక అశ్వత్థవృక్షమును చూచెను అశ్వత్థవృక్షము పెద్దదిగను, దాని కొమ్మలకున్న ఆకులు కొత్తగా ఆకుపచ్చని రంగుతో నున్నట్లు అతడు చూచెను. ఆ చెట్టులో ఒక కొమ్మ తాను నిలిచియున్న ప్రదేశమునైపు వాలియున్నట్లు గమనించెను. ఆ కొమ్మలోని అశ్వత్థ పత్రమునై అతడొక విచిత్ర దృశ్యమును గాంచెను

''అశ్వత్థ పత్రము మీద ఒక శిశువు నిద్రించుచుండుట అతడు చూచెను ఆ శిశువు నుండి వెలువడు కాంతి చుట్టుము ఆవరించియున్న చీకటిని పారద్రోలుచున్నదా యను నట్లుండెను సీమణి వర్ణములో ఆ

శిశువు ఉండెను. పద్మమువలె శిశువు ముఖము సుందరముగా నుండెను. మెడ శంఖము వలె అతి చక్కగా నుండెను. వక్షము విశాలముగా నుండి, నాసిక సానపట్టినట్లుండెను. వంకరలు తిరిగిన తల వెండ్రుకలు ముఖము మీద పడుచూ, ఉచ్ఛ్వాసమునకు కదలుచు ఆడుచున్నట్లుండెను. ఆలిచిప్పలవలె నున్న ఆ శిశువు చెవులు దానిమ్మ పుష్పములను ధరించెను. ఆ శిశువు చిరు పెదవులపై దరహాసము గోచరించెను. చిన్నారి చేతులతో పద్మము మొగ్గవలె నున్న పాదము బొటకన వ్రేలును పట్టుకుని లాగి పెదవులతో చప్పరించుచూ అమితానంద ములో మునిగి యుండెను.

''అత్యంత సుందరముగా నున్న ఆ శిశువు నుండి మార్కండేయుడు తన కండ్లను మరల్చలేకపోయెను. ఆ శిశువును చూచినంతనే, మార్కండేయ మహర్షి అంతవరకు తాను పొందిన అలసటను మరచిపోయెను. మరింత వెడల్పు చేసుకున్న కన్నులతో ఆ శిశువు నట్టి చూచుచు ముని తిమ్మయిత్వము చెందెను. ఈ శిశువు యెవరా యని తలచెను. మరింత దగ్గరగా వెళ్ళి శిశువును చూచెను. శిశువు దగ్గరకు వెళ్ళగా ఆ శిశువు శ్వాస తనను లాగుచున్నట్లు అనిపించెను. మార్కండేయుడు, దోమ ప్రవేశించినట్లుగా, శిశువు ఉచ్ఛ్వాసతో శిశువు శరీరము నందు ప్రవేశించెను.

''శిశువు శరీరము లోపల మార్కండేయుడు, వర్షము రాకముందున్న ప్రపంచమును గాంచెను. ఆ దృశ్యము చూచిన మార్కండేయుడు అచ్చెరువందెను. అతడు భూమినంతయు జూచెను. స్వర్గమును, నక్షత్రములతో నిండిన ఆకాశమును గాంచెను. పర్వతములు, ద్వీపములు, దేవతలు నాలుగు దిక్కులను రక్షించుట జూచెను. అమరులను జూచెను. అడవులు, నగరములు, ఆశ్రమములు, అన్నిటినీ జూచెను. హిమవత్పర్వతము, పుష్పభద్రా నదీతీరము, చిత్రగిరిపై తన ఆశ్రమమునూ కనుగొనెను. ఇంతలో శిశువు నిశ్వాసముతో మార్కండేయుడు బయటకు వెడలి వచ్చెను. తిరిగి మార్కండేయుడు సముద్రముపై తేలుచుండెను. ఇంకను ఆ శిశువును చూచుచు, శిశువుచే ఆకృష్టుడై యీదుకొని దగ్గరకు చేరి, శిశువును ఆలింగనము చేయదలచెను. అంతలో ఆ శిశువు అక్కడ నుండి అదృశ్యమయ్యెను. అశ్వత్థ వృక్షము, సముద్రము, సీటి అలలు అన్నియు అదృశ్యమయ్యెను. తిరిగి తన ఆశ్రమములో నేలపై తానున్నట్లు మార్కండేయుడు కనుగొనెను.

''ఈ విచిత్ర అనుభవమును పొందిన మార్కండేయుడు, నారాయణుని యందు మనసు లగ్నము చేసి సమాధిలో నున్నట్లుండెను.

''పార్వతీ పరమేశ్వరులు ప్రమథ గణములతో ఆకాశమునందు సంచరించుచుండిరి. పార్వతి మార్కండే యుని జూచి, భర్తతో ముసిని ఆశీర్వదించి అనుగ్రహించమని జెప్పెను. వారు భూమికి దిగి వచ్చి మార్కండేయునికి ప్రత్యక్షమైరి. మార్కండేయుడు అత్యంత ఉత్సాహముతో వారికి స్వాగతము చెప్పి గౌరవ మర్యాదలు పలికెను. ఫల పుష్ప హారతులతో పూజించి, ప్రణమిల్లి ప్రార్థించెను. అంత పరమేశ్వరుడు (మహాదేవుడు) మార్కండేయునితో యిట్లనెను. 'నీకు నారాయణునందున్న భక్తికే సిద్ధిని పొందితివి. నీవు అతనిచే వరమును పొంది, విష్ణుమాయను తెలుసుకునే ప్రత్యేకత సాధించినావు. నీవు చిరంజీవివై పురాణవర్యు డుగా పేరు గాంచెదవు. నీవు చెప్పు భగవత్కథలను విని యీ లోకములోని ప్రజలు తరింతురు'.

''పార్వతీ పరమేశ్వరులు ప్రమథ గణములతో తిరిగి ఆకాశమున కెగసిపోయిరి. మార్కండేయుడు, తనకు గలిగిన విచిత్ర అనుభవమును — మహా ప్రళయము, అందు అశ్వత్థ వృక్షపు ఆకులో శిశువుమ గాంచుట — వదే వదే చింతించుచుండెను''.

104 సుకన్య

ప్రళయము తర్వాత భగవంతుడు తప్ప యింకేదియు మిగులలేదు. నారాయణుని నాభి నుండి పద్మము, పద్మము నుండి బ్రహ్మ ఆవిర్భవించెను. బ్రహ్మ మానసపుత్రుడు మరీచి మహర్షి. దాక్షాయణి అతని భార్య వారి కుమారుడు కశ్యపుడు. కశ్యపుని భార్య అదితి వారి పుత్రుడు సూర్యుడు. సూర్యుని కుమారుడు శ్రాద్ధదేవుడు. పూర్వ కల్పములో అతడు సత్యవ్రతుడు. ఈ కల్పములో వివస్వతునికి కుమారుడుగా బుట్టి, మనువుగా వ్యవహరించుటచే వైవస్వత మనువుగా ప్రసిద్ధి పొందెను శ్రాద్ధదేవుని కుమారుడు ఇక్ష్వాకుడు వైవస్వతుని వంశము సూర్య వంశమని పేరొందెను ఆ తర్వాత ఇక్ష్వాకుడు రాజ్యమేలి పేరుగాంచుటచే ఇక్ష్వాకు వంశమని పేరు బడసెను

మను పుత్రులలో ఒకడు శర్యాతి అతడు చాల ధర్మశీలుడు. అతని పుత్రిక సుకన్య ఆమె అందమైనది పద్మముల వంటి నేత్రములు గలది ఆమెకు యుక్తవయస్సు వచ్చినప్పటికీ, తండ్రి ఆమె యింకను పసిబాలిక యని తలంచుచుండెను. తండ్రికి ఆమెపై అమితప్రేమ అమాయకురాలైన ఆమె అందరికీ ప్రేమ పాత్రురాలయ్యెను

ఒకసారి రాజు తన పరివారముతో అడవికి వెళ్ళినపుడు, సుకన్య కూడ తండ్రి నమసరించి వెళ్ళెను. వారు చ్యవన మహర్షి ఆశ్రమమునకు వచ్చిరి చ్యవనుడు చాల కాలము ధ్యానములో మునిగి యుండెను. తపస్సు ప్రారంభించి అనేక సంవత్సరములు గడచి యుండుటచే అతని చుట్టును మట్టి పుట్టలు కట్టుటచే, అతడు కనుపించక యుండెను. రాకుమారి సుకన్య అచట సంచరించుచూ, మహర్షి చుట్టుమున్న పుట్టను వింతగా చూడసాగెను పుట్ట దగ్గరగా వెళ్ళి చూడగా, ఒక కన్నము నుండి మిణుగురు పురుగు వలె మెరయుచున్న రెండు మెరపు బిందువులను గాంచెను పసితనపు చేష్టలను విడవాడని సుకన్య ఒక దర్భపుల్లను తీసుకుని ఆ కన్నములో పెట్టి మెరయుచున్న బిందువులకు తగులునట్లు గుచ్చెను ఆ రెండును మహర్షి నేత్రములు; సుకన్య వానిని గుచ్చి ఋషికి బాధ కలిగించెను ఆ ఋషి ఆగ్రహము చెంది, రాజు సేనా పరివారము స్తంభించిపోవునట్లు చేసెను ఈ దారుణ పరిణామమునకు కారణమేమిటో రాజు ఊహించలేకపోయెను ప్రతిఒక్కరిని పిలిచి మహర్షి నెవరైనను అవమానించిరేమోయని అడిగెను సుకన్య సంకోచించుచు తండ్రిని సమీపించి, జరిగిన దంతయూ తెలిపెను జరిగిన దారుణము విని రాజు భయకంపితుడై ఋషి వద్దకు వచ్చెను అనాలోచితముగా తన కుమార్తె చేసిన పాప కార్యమునకు తనను, తన కుమార్తెను క్షమించమని రాజు ఋషిని ప్రార్థించెను తన కుమార్తెను మహర్షికిచ్చి వివాహము చేసెదనని పలికి, ఋషిని సమాధానపరచెను

సుకన్యా చ్యవనుల వివాహము జరిగిన తర్వాత, ఆమె ఋషి ఆశ్రమమునకు వెళ్ళిపోయెను. ఆమె అనాలోచితముగా చేసిన చర్యకు రాజు సేనా పరివారము స్తంభించిన ఆ క్షణములో ఆమెలో పసితనము పోయి ప్రౌఢత్వము ప్రవేశించెను. దేవవాతి కర్దముని సేవించినట్లు, ఆమె చ్యవన మహర్షిని సేవించుచుండెను

ఒకసారి అశ్వినీ దేవతలు చ్యవనుని ఆశ్రమమునకు వచ్చిరి సుకన్య సేవలకు ఋషి సంతోషించి, ఆమెను సంతోషపరుప తలచెను అందుచే ఋషి అశ్వినీ కుమారులకు గౌరవ మర్యాదలు చేసి, వారి నొక వరము కోరెను వారితో ఋషి యిట్లు పలికెను ''మీరు దివ్య భిషక్కులు మీరు వైద్యులగుటచే, దేవతలు మీకు

యజ్ఞములలో సోమభాగమును యిచ్చుటలేదు. మిమ్ము తక్కువ జాతి దేవతలుగా పరిగణించుచున్నారు. మీరు నన్ను అందమైన, ఆకర్షణీయమైన యువకునిగా జేసినచో, అందుకు ప్రతి ఫలముగా మీకు సోమములో భాగము వచ్చునట్లు చేసెదను''.

అశ్వినీ కుమారులు, తమ ప్రతిష్ఠ పెరుగునని తలంచి, సంతోషించి, ఋషికి యౌవనము ప్రసాదించుట కంగీకరించిరి మంత్రములు నుచ్చరించిన తర్వాత, తాము ఔషధములను ప్రయోగించిన ఒక చెరువులో ప్రవేశించమని అశ్వినీ కుమారులు ఋషిని ఆదేశించిరి. ఆ ప్రకారము ఋషి ప్రవేశించెను. ఒక క్షణము తర్వాత, ఆ చెరువు నుండి ముగ్గురు యువకులు బయటికి వచ్చిరి. వారు ముగ్గురు పద్మములతో కట్టిన హారములు ధరించి యుండిరి వారి చెవులకు మణులతో పొదిగిన కుండలములు కలవు అందమైన వస్త్రు వస్త్రములను వారు ధరించి యుండిరి. సతీమణియైన సుకన్య వారు ముగ్గురిలో చూచి, వారిలో తన భర్త యెవరో తెలుసుకొనలేకపోయెను. ఆమె అశ్వినీ కుమారులకు ప్రణమిల్లి యిట్లనెను ''నా పాతివ్రత్యమును నేను కాపాడుకొనునట్లు చేసి నన్ను కరుణింపుడు. ముగ్గురు యెడముగా నిలుచుండుడు. నా భర్తను నేను కనుగొనెదను''. వారు ఆమెను కరుణించి చ్యవనుని ఆమె గుర్తించునట్లు చేసి, ఋషికి దూరముగా నిలుచుండిరి అశ్వినీ కుమారులు ఋషి దంపతుల వద్ద నెలవు తీసుకుని తిరిగి స్వర్గము చేరిరి.

ఇంతలో సుకన్య తండ్రి శర్యాతి, యజ్ఞము చేయ సంకల్పించి చ్యవనునితో సంప్రదించుటకై ఆశ్రమమునకు వచ్చెను ఆశ్రమములో ప్రవేశించిన శర్యాతి, తన కుమార్తె దేవతలను పోలిన అందమైన యువకునితో నుండుట జూచెను ఇది చూచి రాజు దిగ్భ్రాంతుడయ్యెను సుకన్య పట్టరాని సంతోషముతో తండ్రిని సమీపించి అతని పాదములకు ప్రణమిల్లెను కాని అతడామెను ఆశీర్వదించక ముఖము త్రిప్పుకొనెను. తండ్రి ముభావముగా నుండుటకు కారణము ఆమె ఊహించలేకపోయెను. క్రోధముతో నున్న తండ్రిని చూచి, ఆమె అమాయికముగా యిట్లడిగెను ''తండ్రీ! నీవెందుకు కోపముగా నున్నావు? నన్ను చూచి నీవు ఆనందపడి నెందుటకు కారణమేమి? చాల దినముల తర్వాత నిన్ను నేను చూడగల్గుచున్నాను. కాని, నీవు నాయందు నముఖత చూపకుండుటచే నాకు బాధగా నున్నది. ఒకప్పుడు నాపై నీ కమితమైన ప్రేమ యుండెను. కాని యిప్పుడు అట్లు కాదు. నీకు నేనేమి అపచారము చేసితిని? దయనేసి నాకు చెప్పవలెను!'' శర్యాతి ఆమెను చూచి యిట్లనెను. ''నాయెదుట నిలుచుని యీ ప్రశ్న అడుగుటకు నీకెంత ధైర్యము? నీవు నాకు పుత్రికగా నుండు అర్హతలేదు. గొప్ప మన వంశములో జన్మించిన నీవు 'అసతి'గా యెట్లు మారితివి? చ్యవన మహర్షి నీచేత మోసగింపబడినారు. అతడు నిన్ను శపింపకుండుట నాకు ఆశ్చర్యముగా నున్నది. నీవెట్లు సిగ్గులేక యుంటివన్నావు? ఈ యువకునితో వ్యభిచరించుమా, నన్ను ఆశీర్వదించమని యెట్లు అడుగుచున్నావు. ఇక నుండి నీవు నా కుమార్తెవు కావు. నీ ముఖమును చూడదలచుకోలేదు''. అతడు తిరిగి వెళ్ళిపోవమండెను.

ఇంతలో వెనుక నుండి నవ్వులు వెండి గంటలు మ్రోగినట్లు వినిపించగా, వెళ్ళిపోమన్న ఆమె తండ్రి ఒక క్షణమాగెను .వెనుకకు తిరిగి కుమార్తెను జూచి ఆశ్చర్యపోయెను. యువకుడైన ఆమె భర్త చ్యవనుడు కూడ ఆమెతో కలిసి నవ్వుచుండెను. ఆ దంపతు లిరువురూ శర్యాతి కడకు వచ్చిరి. ఆతనితో సుకన్య యిట్లనెను ''తండ్రీ! నేనెట్టి పాపము చేయలేదు. ఈ యువకుడు నీ అల్లుడు, చ్యవన మహర్షి తప్ప వేరొకరెవరూ కాదు''

వారు జరిగిన దంతయు వివరించి, తమ అదృష్ట భాగ్యమునకు అశ్వినీ దేవతలు యెట్లు కారకులైరో

ఆ వృత్తాంతమంతయూ తెలిపిరి.

చ్యవనుడు శర్యాతికి సోమ యజ్ఞము జరిపి, యజ్ఞము జరుగుచుండగా సోమమును అశ్వినీ దేవతలకు సమర్పించెను. ఇది చూసిన దేవతలు అసంతృప్తులు కాగా, ఇంద్రుడు అచటకు వచ్చెను. ఇంద్రుడు మండిపడి చ్యవనుని నాశనము చేయుటకు తన వజ్రాయుధమును ప్రయోగింపబూనెను. అయితే చ్యవనుని తపశ్శక్తి ఇంద్రుని భుజమును స్తంభింపజేసెను. స్వర్గాధిపతియైన ఇంద్రుడు తన భుజమును కదల్చలేకపోయెను; అతని చేతిలో నున్న వజ్రాయుధము జడముగా మారెను. అనవసరముగా స్వార్థముతో వ్యవహారించుచున్నానని ఇంద్రుడు గ్రహించి, దేవతలతో బాటు అశ్వినీ కుమారులు కూడ సోమములో భాగము తీసుకొనుటకు అంగీకరించెను. అప్పటి నుండి అశ్వినీ దేవతలకు సోమము లభించుచుండెను.

105 నాభాగుడు

ఇక్ష్వాకు వంశములో నభగుడు గొప్ప మహారాజు. అతని పుత్రుడు నాభాగుడు. యువకుడైన నాభాగునకు చదువుయందు మిక్కిలి ఆసక్తి యుండుటచేత కాలమంతయూ గురువు వద్దనే గడపుచుండెను. కొంత కాలమునకు నభగుని ఆస్తి విభాగము జరిగినపుడు, నాభాగుని పూర్తిగా విస్మరించి అతని సోదరులు తండ్రి ఆస్తిని తమలో తాము పంచుకొనిరి. గురువు యింటి నుండి తిరిగి వచ్చిన నాభాగుడు తన సోదరుల కడకేగి యిట్లడిగెను. ''మన తండ్రి ఆస్తిలో నా భాగమేది?'' అతని సోదరులు, ''నీవు చాల కాలము గురువు యింట నుండుటచేత, నీ విషయము పూర్తిగా మరిచినాము. తిరిగి అంతయూ విభజించుటకు సమయము మించిపోయినది. కాని మన తండ్రిగారిని యింతవరకూ పంచుకొనలేదు. అందుచేత తండ్రివి నీ భాగముగా తీసుకు వెళ్ళవచ్చును. నీతో తీసుకువెళ్ళి అతడిని సంరక్షింపుము'' అని జవాబిచ్చిరి.

నాభాగుడు తండ్రి వద్దకు వెళ్ళి తన సోదరులు చెప్పిన దంతయూ వివరించెను. తండ్రి నాభాగునితో యిట్లనెను. ''కుమారా! నీ సోదరులు దురాశాపరులై నిన్ను మోసపుచ్చిరి. నేను ఆస్తివలె నీవు జీవించుటకు వినియోగపడలేను. అయినప్పటికీ, యీ విధముగా జరుగుటచేత, నీకు సహాయము చేయుటకు యేదో నొక మార్గము కనుగొందును''. మునలి తండ్రి కొంతసేపు యోచించి యిట్లనెను. ''నీవు జీవించుటకు నేను నీకు యే విధముగా సహాయపడగలనో నాకు తెలియును. నీవు ఆస్తి సంపాదించగలుగు మార్గము నాకు తెలుసు. ఇక్కడకు దగ్గరలో అంగిరసులు ''అభిస్వ'', ''ప్రిస్ట్ర'' అను యజ్ఞములు జరుపుచున్నారు. ఆ యజ్ఞములను మొదలుపెట్టిన ఆరు దినములలో పూర్తిచేయవలసి యున్నది. అంగిరసులు జ్ఞానవంతులు, అధ్యయనపరులు అయినప్పటికీ, కీలకమైన మంత్రము నొకదానిని వారు జ్ఞప్తియందుంచుకొన లేకున్నారు. ఆ మంత్రము నుచ్చరింపకున్నచో యజ్ఞము సంపూర్ణము కానేరదు. నేను నీకు రెండు మంత్రములు బోధించెదను. నీవు యజ్ఞశాలకు వెళ్ళి అక్కడ ఉండి యీ రెండు మంత్రములను పఠింపుము. యజ్ఞము పూర్తియై సఫలమగుటచేత వారు స్వర్గమున కేగుదురు. అందుకు కృతజ్ఞతగా, యజ్ఞశాలలోని విలువైన వస్తువులను నీకు ప్రసాదించెదరు. ఆ విధముగా లభించిన సంపదతో నీవు సుఖముగా జీవించగలవు''.

నాభాగుడు తండ్రి చెప్పినట్లు చేసెను. మునలి తండ్రి ఆశించినట్లుగా అంగిరసులు యజ్ఞశాలలోని సంపదను

నాభాగునికిచ్చి వేసిరి. యజ్ఞశాలలోని ద్రవ్య పదార్థములను ప్రోగుచేయుచుండగా, ఉత్తర దిక్కునుండి తనవైపుగా ఒక నల్లని మనిషి వచ్చుచుండుట నాభాగుడు గమనించెను. అతడు దగ్గరకు వచ్చి, ''ఈ సంపద అంతయూ నాది. ఇందులో నీకు హక్కులేదు'' అనెను.

నాభాగుడు, అంగిరసులు తనను మెచ్చుకుని కృతజ్ఞతతో యీ సంపదము తనకు ఒసగిరని విన్నవించెను. కాని ప్రయోజనము లేకపోయెను. చివరకు నాభాగుడిట్లనెను. ''ఈ సమస్యను మూడవ వ్యక్తి పరిష్కరించ వలెను''. ''అటులనే జరుగనిమ్ము'' అని నల్లని మనిషి రూపములో నున్న రుద్రుడనెను. ''నీ తండ్రి వద్దకు వెళ్ళి జరిగినదంతయు చెప్పుము. అతని నిర్ణయమునకు నేను కట్టుబడి యుందును''.

నభగుడు, తన పుత్రుడు చెప్పినదంతయూ విని, ''కుమారా! చాల కాలము క్రిందట దక్షుడు యజ్ఞము జరిపినపుడు, యజ్ఞశాలలోని సంపద అంతయూ రుద్రునకు చెందునని ఋషులు పలికిరి. ఇప్పుడు వచ్చి యీ సంపదను కోరుచున్నవాడు తప్పక రుద్రుడే కాగలడు. అతనికి అన్ని హక్కులు ఉన్నవి. అతడు దైవము కూడ. అతని హక్కును కాదనుటకు వీలులేదు''. నాభాగుడు తిరిగి యజ్ఞశాలకు వెళ్ళి రుద్రునితో యిట్లనెను. ''ఈ సంపద అంతయు నీదేనని, నాకు హక్కులేదని నా తండ్రి తెలిపెను. నా అజ్ఞానమునకు క్షమించి నన్ను ఆశీర్వదింపుడు''. నాభాగుడు రుద్రుని పాదములకు ప్రణమిల్లెను. నాభాగుని వినయమును రుద్రుడు మెచ్చుకుని యిట్లనెను. ''నీవు చాల విజాయితీ పరుడవు. పెద్దలయందు నీకున్న గౌరవము మెచ్చుకోదగినది. నీ ప్రవర్తన నాకు చాల ఆనందము కల్గించినది. నీకు నేను బ్రహ్మవిద్యను బోధించెదను. నీ అత్యుత్తమ ధర్మమునకు ప్రతిఫలముగా యీ సంపదనంతయూ బహూకరించుచున్నాను.

ఆ కాలమందు నాభాగుడు ఒక గొప్ప వేదాంతి అయ్యెను.

106 అంబరీషుడు

నాభాగుని కుమారుడు అంబరీషుడు. అతడు యీ భూలోకమున కంతకూ చక్రవర్తియై అమితమైన సంపరతో యుండెను. అంతేకాక అతడు చాల జ్ఞానవంతుడు. ఈ ప్రపంచములోని వస్తువులన్నియు అశాశ్వతమనియు, అవి మానవుల వివేకమును కొల్లగొట్టునవియు అతడెరుగును. అందుచేత అతడు యిదంతయు స్వప్నతుల్యముగా భావించుచుండెను. అతడు మహారాజుగా సకల రాజభోగములు అనుభవించుచూ జీవించుచుండెను. కాని యిదంతయూ అశాశ్వతమని, చిరకాలము ఉండదని యెరిగి యుండెను. ప్రాపంచిక విషయములలో చిక్కుకొనక జీవించుచుండెను. నాభాగునికి తగిన పుత్రుడు అంబరీషుడు; ఎల్లప్పుడూ అతని మనస్సు బ్రహ్మవిద్యయందు లగ్నమై యుండెడిది. అతనికి నారాయణునిపై విశేషమైన భక్తియుండుటచేత, యీ భౌతిక ప్రపంచమును దాని ఆకర్షణలను ఒక మట్టిముద్ద మాత్రమేయని గుర్తించుట తేలికయ్యెను. అతడు పరమ భాగవతుడు. నారాయణుని పాదపద్మములే అతని మనసున యెప్పుడూ మెలగుచుండెను. అతని నోటినుండి నారాయణ కీర్తనలే వినవచ్చుచుండెను. భగవంతుని మందిరములో సేవలు చేయుటయందు తన చేతులను వినియోగించుచుండెను. భగవత్కథలను వినుటకు అతని చెవులు ఆత్రముగా యెదురు చూచుచుండెడిది. అతని కన్నులు దేవాలయములో భగవంతుని ప్రతిమలను గాంచి ఆనందించుచుం

డెడివి. అతని పాదములు పవిత్రస్థలములకు వెళ్ళుటకు ఉత్సాహపడుచుండెడివి.

నారాయణ భక్తుడైన అంబరీషమహారాజు యీ భూమిని కడు సమర్థముగా పరిపాలించుచుండెను. వసిష్ఠుడు, అసితుడు, గౌతముడు తోడువడగా సరస్వతీ నదీ తీరమున అశ్వమేధయాగము చేసెను ఎటువంటి బంధములకు, అనురాగములకు కట్టుబడక యీలోకములో జీవించుచుండెను. నారాయణుడు మెచ్చుకుని, తన సుదర్శన చక్రమును అంబరీషునకు ప్రసాదించెను. ఆ చక్రము అంబరీషుని, అతని రాజ్యమును రక్షించుచుండెను. ఇట్లు కాలము గడచుచుండెను

ఒకనాడు ద్వాదశీవ్రత మహాత్మ్యమును గురించి అంబరీషుడు వినియుండెను. అతడు భార్యా సమేతుడై ఒక సంవత్సరకాలము యీ వ్రతము నాచరించెను. వ్రతము ముగిసే ముందు కార్తీకమాసమున చివరి మూడురోజులు ఉపవాసము చేసెను. తర్వాత నదిలో పవిత్రస్నానము చేసెను పిమ్మట మధువనమునకేగి అచట నారాయణుని పూజించెను బ్రాహ్మణులకు గోసువర్ణ దానములు చేసి, తన గృహమునకు వచ్చి భార్యప్రక్కన కూర్చుని ఉపవాస విరమణకు సిద్ధపడెను

ఆ సమయములో దుర్వాస మహర్షి అక్కడకు వచ్చెను అంబరీషుడు లేచి వచ్చి, దుర్వాస మహర్షికి తగిన ఆసనమేర్పరచి, అర్ఘ్యపాద్య ఆచమనములతో గౌరవించెను దుర్వాసునకు సాష్టాంగ ప్రణామముచేసి, తన ఆతిథ్యము స్వీకరించి, భోజనము చేయవలసినదని ప్రార్థించెను. రాజు వినయమునకు దుర్వాస మహర్షి సంతసించి యిట్లనెను ''నీ ఆతిథ్యము తప్పక స్వీకరించెదను ముందుగా నదికి వెళ్ళి ఉదయ సంధ్య పూర్తిగావించుకుని వచ్చెదను''.

దుర్వాసుడు నదిలో స్నానమాచరించునపుడు అఘమర్షణ సూత్రమను మంత్రమును పఠించుచుండెను ఇట్లుండగా ద్వాదశి ఘడియలు పూర్తికావచ్చుటచేత రాజు చిక్కు పరిస్థితిలో పడెను. అతని ద్వాదశీ వ్రతము సఫలమగుటకు ద్వాదశి ఘడియలు అంతమగులోపుగ 'పారణ' (అనగా ద్వాదశీ భోజనము) చేయవలసియున్నది ద్వాదశీ భోజనము తప్పనిసరి సూత్రమే కాదు, అట్లు చేయకున్నచో మిక్కిలి పాపము రాజు బ్రాహ్మణుల సలహా కోరగా, వారు తులసి తీర్థము పుచ్చుకున్నచో పాపము అంటదని సలహా యిచ్చిరి వారు చెప్పినట్లు తులసి తీర్థము తీసుకుని, దుర్వాస మహర్షి రాకకై యెదురు చూచుచుండెను

తిరిగి వచ్చిన దుర్వాసుని రాజు సాదరముగ ఆహ్వానించెను దుర్వాసుడు తన మనోవేత్రముతో జరిగిన విషయము కనుగొనెను రాజు, అతిథి వచ్చువరకు వేచియుండక 'పారణ' పూర్తిచేసి అతిథి సమావించెనని దుర్వాసుడు ఆగ్రహావిష్టుడయ్యెను క్రోధముతో దుర్వాసుని శరీరమంతయూ కంపించెను కన్నులు యెర్రనయ్యెను రాజుతో యిట్లనెను ''నీవు అధికార సంపదలతో మదించి యున్నావు నీకు అతిథిని గౌరవించుట తెలియదు అహంభావముతో మిడిసి పడుచున్నావు అతిథి సమావించినందుకు యిప్పుడే నీకు గుణపాఠము చెప్పి శిక్షించెదను'' జడలుకట్టిన తల నుండి ఒక వెంట్రుక లాగి దానికి జీవముపోసి, అతనికి 'కృత్యు'డని పేరిడెను కృత్యుడు కత్తిని ధరించి అంబరీషుని వడివడిగా సమీపించెను. అంబరీషుడు చెక్కుచెదరక విలిచియుండెను

ఇంతలో సుదర్శన చక్రము ప్రత్యక్షమై దుర్వాసుడు సృష్టించిన కృత్యుని దగ్ధము చేసెను ఇది చూచి దుర్వాసు డచ్చెరువొందెను సుదర్శన చక్రము అంతటితో ఆగలేదు దుర్వాసుని వెంటాడెను. దాని నుండి

తప్పించుకొనుటకు దుర్వాసుడు పరుగిడెను. సుదర్శన చక్రము దుర్వాసుని వెంటాడుచునే యుండెను. అడవికి పరుగెత్తగా, అరణ్యములోని అగ్నివలె సుదర్శన చక్రము దుర్వాసుని వెంబడించెను. మేరు పర్వతమున ఒక గుహలోనికి దుర్వాసుడు ప్రవేశించెను. తిరిగి చక్రము అచట యెదురయ్యెను. తర్వాత స్వర్గమున యింద్రుని వద్దకేగెను. సుదర్శన చక్రము దుర్వాసుని తరుముకొని వచ్చుచుండెను. ఆ తర్వాత సృష్టికర్త బ్రహ్మకడకేగి యిట్లనెను. ''రక్షించు! రక్షించు! నారాయణుని ఆయుధమైన యీ సుదర్శన చక్రము నుండి నన్ను రక్షించి కాపాడుము''. బ్రహ్మ యిట్లనెను. ''నేను భగవంతుని సేవకుడను. నిస్సహాయుడను. నీకు, నారాయణుని ఆయుధమునకు మధ్య జోక్యము చేసుకొనలేను''. ఆ తర్వాత మహాదేవుని వద్దకు వెళ్ళి రక్షింపుమని దుర్వాసుడు వేడగా, నారాయణుని వద్దకు వెళ్ళి అతని పాదములపై బడి ప్రార్థించుమని మహాదేవుడు చెప్పెను. అక్కడ నుండి దుర్వాసుడు వైకుంఠమున కేగెను. అచట నారాయణుడు లక్ష్మీసమేతుడై యుండుట దుర్వాసుడు జూచెను. వారి పాదములపైబడి యిట్లనెను. ''దయచేసి నన్ను రక్షింపుము. నీ సుదర్శన చక్రము నుండి నన్ను విడిపింపుము. ఆ చక్రము నుండి వెలువడే వేడి తీవ్రతకు నేను తట్టుకొనలేకున్నాను. నేను దగ్ధము కాబోవుచున్నాను, నీవు మాత్రమే నన్ను రక్షింపగలవు''. ''ఇదెట్లు జరిగెను?'' అని నారాయణు డడిగెను. ''ఈ విధముగా నా సుదర్శన చక్రము నిన్నెందులకు వెంబడించుచున్నది? అంతయు వివరముగా చెప్పుము''. సిగ్గుతో కుంచించుకు పోయిన ముఖముతో మాటలు తడబడుచుండగా, జరిగినదం తయూ దుర్వాసుడు వివరించి యిట్లనెను. ''నీ భక్తుని నేను బాధించితిని. అందుకు శిక్షగా యీ సుదర్శన చక్రము నన్ను వెంటాడుచున్నది. దయచేసి నన్ను రక్షింపుము. దేవాదిదేవుడవైన నీకు అసాధ్యమేదియు లేదు. నా ప్రవర్తనకు నేను పశ్చాత్తాపడుచున్నాను. నన్ను రక్షింపుము''.

నారాయణుడు చిరునవ్వుతో యిట్లనెను. ''ఓ దుర్వాసా! బ్రహ్మరుద్రులవలె నేను కూడ నిస్సహాయుడనని నీవు తెలుసుకొనలేవా? నీకు నాగురించి పూర్తిగా తెలియదు. నాకు పూర్తి స్వేచ్ఛ లేదు. నా యిష్టము వచ్చినట్లు చేయుచున్నట్లుగా గోచరించవచ్చును. కాని మొట్టమొదట నేను నా భక్తుల ఆధీనములో నున్నాను. నా సర్వస్వమూ వారిదే. వారు సర్వస్వమూ త్యజించి నాకు శరణాగతులైనారు. వారు అన్నిటినీ — భార్య, పిల్లలు, యిల్లు, బంధువులు — వదలిపెట్టిరి. వారికి యిహలోకముపైగాని పరలోకముపైగాని ఆలోచనలేదు. వారికి స్వర్గము ఆకర్షణీయముకాదు. నా అనుగ్రహమునే వారు కోరుచుందురు. అందుకు ప్రతిఫలముగా యెట్టి పరిస్థితులందు కూడ వారిని వదలివేయనని ప్రతిజ్ఞ తీసుకున్నాను. వారికి వాయందుగల భక్తియే నా మనస్సులో మొట్టమొదట మెదలును. తమ ప్రేమచేత వారు నన్ను జయించిరి, వారి ప్రేమశక్తి ముందు నేను శక్తిహీనుడను. 'నాది' యని ప్రత్యేకముగా నాకేదియులేదు. వారి సంతోషమే నా సంతోషము, వారి రుణమే నా రుణము. నేను 'భక్తపరాధీనుడ'నని ప్రసిద్ధి కెక్కియున్నాను. నాకు భక్తులపై యున్న మక్కువకంటె, నాపై నాకుగాని, నా భార్య లక్ష్మియందుగాని యెక్కువ మక్కువలేదు. అటువంటి పరిస్థితులలో వారితో యథాలాపముగా నేనెట్లు వ్యవహరించగలను? నా భక్తులను అవమానించిన, నన్నవమానించినట్లే యగును. ఉత్తమవనితలు తమ ప్రేమచేత భర్తల నెట్లు బానిసలుగా జేసుకొందురో, అటులనే భక్తులకు నేను బానినను.

''నీవు కూడ నాకు భక్తుడవే. అయితే యీ చక్రమును నేను ఉపసంహరింపజాలను. నిన్ను నీవు రక్షించుకొనుటకు యేమి చేయవలెనో నీకు చెప్పెదను. నీకు ఒకే ఒక మార్గము గలదు. తిరిగి భూలోకమునకు వెళ్ళి, నీ బాధకు గురియైన నా భక్తుడు అంబరీషుని పాదములపై బడి వేడుకొనుము. బహుశః నాభాగుని

పుత్రుడైన అంబరీషుడు నిన్ను క్షమించినపుడు, యీ సుదర్శన చక్రము వెనుకకు మరల గందు. నీ కొరకు అతడు యీ చక్రమును ఉపసంహరించగండు. ఆ విధముగా నీకు రక్షణ కలుగును''. ముఖము ప్రేలవేసుకుని దుర్వాసుడు అంబరీషుని ద్వారము ప్రవేశించెను. అంబరీషుని పాదములను తన రెండు చేతులతో పట్టుకొనెను. పరిణామమునకు అంబరీషుడు తల్లిబ్బయ్యెను. అతడు భగవంతుని ప్రార్థించి, సుదర్శన చక్రము ఉపసంహారము నొందునట్లు చేసెను. ''ఓ సుదర్శనా! నీకు నా ప్రణామములు. నీవు అగ్ని, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు. నీవు లోకమంతయూ వ్యాపించియున్నావు కరుణాసముద్రుడైన నారాయణునికి యిష్టమైన ఆయుధము నీవు. నీ శక్తి వైభవము ముందు, అస్త్రములన్నియు శక్తిహీనములు. నీ పాదములకు నమస్కరించుచున్నాను ఈ దుర్వాసుని క్షమించమని కోరుచున్నాను. నీవు దుష్టులను, దుష్టశక్తులను నిర్మూలించెదవు నీ క్రోధమును యీ పేద బ్రాహ్మణునిపై ప్రసరింపజేయకుము''

అంబరీషుని ప్రార్థనలకు సంతుష్టుడైసుదర్శనుడు శాంతించెను దుర్వాసుని వెంటాడుట మానెను. మనస్సు మారిన దుర్వాసుడు రాజుతో యిట్లనెను. ''నీవు చాల ఉదారపురుషుడవు. అకారణముగా నిన్ను బాధించిన నాతో సరళముగా ప్రవర్తించుట చాల గొప్ప విషయము. నారాయణ భక్తుల గొప్పదనము గ్రహించినాను. తమ భక్తితో నారాయణుని ఆకట్టుకున్న భక్తులకు అసాధ్యమేదియు లేదు మనసులో యెల్లప్పుడూ భగవంతుని రూపమును చింతించు నీ వంటి భక్తులు గంగానదివలె పవిత్రులు, పరిశుద్ధులు. నీవు నన్ను చాల దయతో జూచినావు నేను పలికిన పరుష వాక్యములను విస్మరించి నన్ను రక్షించినావు''.

దుర్వాసుని వంటి మహర్షి అంబరీషుని పాదములపై బడగా, ఆ ఇరకాటపు పరిస్థితి నుండి దుర్వాసుని తప్పించుటకు రాజు ప్రయత్నించెను తనకు తగిన గౌరవము చూపలేదని అంబరీషునిపై కోపగించిన దుర్వాసుడు చివరకు తనను తాను రక్షించుకొనుటకు అంబరీషుని పాదములపై పడవలసి వచ్చెను. నన్నివేశము యిరువురకు యిబ్బందిగా నుండెను, యెట్లో ఆ క్షణము గడచిపోయెను.

దుర్వాసుడు ముల్లోకములు తిరిగి అంబరీషుని వద్దకు వచ్చునరికి ఒక సంవత్సరకాలము గడచెను ఆ సంవత్సర కాలమంతయు రాజు ఒక మెతుకైనను భుజింపలేదు. తన దుడుకు ప్రవర్తనకు పరిణామములు యెంత తీవ్రముగా నుండునోయని యూహించి, దుర్వాసుడు రాజును భోజనము చేయవంసినదని పదేపదే కోరెను. అయితే అతిథిని మొదట గౌరవింపవలెనని రాజు ఉద్దేశ్యము. అది గ్రహించి సంతుష్ట మనస్కుడై హృదయములో ఆవందముప్పొంగగా, అంబరీషుని ఆతిథ్యము స్వీకరించుటకు దుర్వాస మహర్షి అంగీకరించెను. దుర్వాస మహర్షి భుజించి సంతుష్టుడైన పిదప అంబరీష మహారాజు భుజించెను.

దుర్వాసుడిట్లనెను ''నారాయణ భక్తుడనైన నీతో పరిచయము గలిగి నేను అనుగ్రహము పొందినాను. ఈ సంఘటన మన యిద్దరి చరిత్రలు చిరకాలము యీ లోకములో విలిచిపోవునట్లు జేయగలదు'' అతడు రాజు వద్ద సెలవు తీసుకుని వెడలిపోయెను అంబరీషునకు జరిగిన దంతయూ ఒక స్వప్నము వలె తోచెను. దుర్వాసుని రాక, అతని ఆగ్రహము, సుదర్శన చక్రము అతనిని వెంబడించుట, చివరకు పశ్చాత్తాపపడుట — యీ విచిత్రములన్నియు అంబరీషుడు తలచుకొని, తనలో నిట్లనుకొనెను ''ఇదంతయు భగవంతుని లీల. దీని వెనుక మన్న ప్రయోజనము యెవరూ యెరుగలేరు కదా?''

107 కాకుత్స్థులు

ఇక్ష్వాకు వంశీయులలో ఒకడైన పురంజయుడు, ఇంద్రవాహనుడుగా పేరుపొందెను దేవతలకు అసురులకు యుద్ధము సంభవించినపుడు, యెప్పటివలెనే ఇంద్రుడు భూలోకమును పాలించు రాజులలో నొకని సహాయము కోరెను సూర్య (ఇక్ష్వాకు) వంశములో జన్మించిన పురంజయుని సహాయ మర్థింపగా అతడిట్లనెను ''నేనొక నియతిపై ఏ తరపున యుద్ధము చేసెదను యుద్ధము చేయువపుడు నీవు నాకు వాహనముగా నుండవలెను. ఇంద్రునికిది నచ్చలేదు. స్వర్గాధిపతి ఒక మానవునికి వాహనముగా నుండుట అవమానకరమని తలచెను. ఇంద్రుని ఆలోచనలు కనిపెట్టిన నారాయణుడు, పురంజయుని సహాయముతో యుద్ధములో నెగ్గు అవకాశము ఉండుటచేత, యీ నియమమున కంగీకరించమని ఇంద్రునికి నచ్చజెప్పెను భగవంతుని సలహాపై పురంజయునికి వాహనముగా నుండుటకు ఇంద్రుడు అంగీకరించెను ఇంద్రుడు ఎద్దు రూపము ధరించగా, ఈ యెద్దు మూపుపై పురంజయుడు కూర్చుండెను అతడు గొప్పవీరుడు పైగా నారాయణుని
వాడి బాణములతో అసురులను హతమార్చి వారిని నరకమునకు పంపెను అతి వైభవముగా అసురులతో పోరాడగా, వారు నగరము విడిచిపెట్టి పారిపోయిరి రాజు వారి సంపదనంతయూ తీసుకుని ఇంద్రుని కిచ్చెను ఆ విధముగా అతనికి ఇంద్రవాహనుడనే పేరు కలిగెను కాని ఆ తర్వాత కాకుత్స్థుడను పేరుతో ప్రసిద్ధి పొందెను అతని వంశములోని తరవాతి రాజులందరూ కాకుత్స్థులని పేరుపొందిరి దశరథ తనయుడైన శ్రీరాముడు కూడ యీ పేరుతోనే ప్రసిద్ధుడు

★ ★ ★

ఇక్ష్వాకు వంశములో యువనాశ్వుడను రాజు జన్మించెను అతనికి సంతానము లేకుండెను జీవితముపై రోతపుట్టి, తన నూర్గురు భార్యలతో అరణ్యమున కేగెను అరణ్యములో నివసించుచున్న మహర్షులు అతనియందు దయతలచి, ఇంద్రుని అనుగ్రహమును పొందుటకై యజ్ఞము చేయ సంకల్పించిరి

యజ్ఞము సమాప్తికాగా, ఒక కుండను నీటితో నింపి ఆ జలమును పవిత్రము గానించుమని దేవతల నాహ్వాన చేసిరి. యజ్ఞశాలలో ఒక పవిత్ర స్థలమున ఆ జలము నుంచిరి ఆ జలము రాజు భార్యల కుద్దేశించినది

అర్ధరాత్రి యువనాశ్వునకు తెలివి వచ్చి లేచెను అతనికి అమితముగా దాహము వేసెను అతడు యజ్ఞశాలలో అందరూ నిద్రించుచుండుట జూచెను అతని యెదుటనే యున్న కుండలోని నీటి ప్రత్యేక గుణములు యేమిటో అతడు యెరుగడు. ఆ కుండలోని నీరు త్రాగి, తిరిగి నిద్రకుపక్రమించెను మరునాటి ఉదయము లేచి ఋషులు ఆ కుండ శూన్యముగా నుండుట జూచి, ప్రతి ఒక్కరినీ, ''ఈ కుండలోని నీరు యెవరు త్రాగిరి?'' అని అడిగిరి రాత్రి విపరీతముగా దాహము వేయుటచే ఆ నీరును త్రాగితినని రాజు చెప్పెను ఏమి చేయవలెనో యెవరికినీ తెలియకుండెను. ఏమి జరుగునో కూడ వారికి తెలియకుండెను

కొన్ని నెలలు గడచెను యువనాశ్వుని కడుపు కుడిభాగము శిశువుతో పెద్దగా నయ్యెను అతని కడుపు ఛేదించగా ఒక కుమారుడు పుట్టెను. పుట్టిన వెంటనే ఆ శిశువు ఆకలితో గట్టిగా యేడ్చుచుండెను యువనాశ్వునికి సంతానము కొరకై ఇంద్రుని అనుగ్రహము పొందుటకు యజ్ఞము చేయుటచేత, ఇంద్రుడు అక్కడకు వచ్చెను ఇంద్రుడు తన కుడిచేతి చూపుడువ్రేలును శిశువు నోటిలో పెట్టెను ఇంద్రుని చేతి నుండి స్రవించిన అమృతమును ఆ శిశువు గ్రోలెను

ఋషులు తపః ప్రభావమువలన యువనాశ్వునకు మరణము కలుగలేదు ఆ తర్వాత అతడు తపస్సు చేసి ముక్తి పొందెను.

ఆ శిశువుకు మాంధాత యని పేరు పెట్టిరి అతడు గొప్ప చక్రవర్తియై యీ భూమిపై పరిపాలించెను కృతయుగమున అతడు గొప్ప ఆభరమణమని ప్రజలు కొనియాడిరి

★ ★ ★

ఆ వంశములో తరువాత సత్యవ్రతుడు రాజయ్యెను. అతని కుమారుడు త్రిశంకుడు త్రిశంకు మహారాజు మానవ శరీరములో స్వర్గము వెళ్ళగోరెను అతని యీ విచిత్రమైన కోరికను అంగీకరించక, వసిష్ఠుడు అతని పుత్రులు యజ్ఞము చేయుటకు నిరాకరించి, అతనిని చండాలుడగునట్లు శపించిరి విశ్వామిత్రుడు, అతనిని స్వర్గమునకు పంపుటకు యజ్ఞము చేయ వంగీకరించెను. విశ్వామిత్రుడు యజ్ఞము చేయగా, త్రిశంకు స్వర్గమునకు అధిరోహించెను. చండాలుని దృక్కులు కలిగి మానవ రూపములో నున్న త్రిశంకుడు స్వర్గమునకు వచ్చుట దేవతలకు, ఇంద్రునకు యిష్టము లేకుండెను. అందుచే వారు త్రిశంకుని క్రిందకు త్రోసివేసిరి. త్రిశంకుని ఆవేదనము వినిన విశ్వామిత్రుడు కోపగించి, త్రిశంకువి ఆకాశము మధ్యలో ఆపివేసి, ప్రత్యేకమైన త్రిశంకు స్వర్గమును సృష్టించెను అతడు మూతనముగా మరొక బ్రహ్మను సృష్టించునంతలో దేవతలు వచ్చి విశ్వామిత్రుని సముదాయించిరి తనకు విశ్వామిత్రుడు ప్రత్యేకముగా సృష్టించిన స్వర్గములో త్రిశంకుడు జీవించుచుండెను

★ ★ ★

త్రిశంకుని కుమారుడు హరిశ్చంద్రుడు అతనికి పుత్రులు లేరు అతడు సముద్రమున కధిపతియైన వరుణుని ప్రార్థించి యిట్లనెను. ''నేను కోరునది ఒక పుత్రుడు పున్నామ నరకము నుండి రక్షించుటకు నాకు పుత్రుడు కావలెను. నాకు పుత్రుడు కలుగగానే, యజ్ఞము జేసి నా పుత్రుని నీకు సమర్పించెదను'' కొంత కాలమునకు ఒక పుత్రుడు కలిగెను అతని పేరు రోహితుడు వరుణుడు హరిశ్చంద్రుని సమీపించి యిట్లనెను ''పుత్రుడు కలుగగానే యజ్ఞము జేసి పుత్రుని సమర్పించెదనని మాట యిచ్చినావు'' హరిశ్చంద్రుడిట్లు జవాబిచ్చెను ''కొత్తగా పుట్టిన శిశువు శుద్ధిగా నుండడు పది రోజుల తర్వాత శిశువునకు శుద్ధి కలుగును ఆ తర్వాత నీకు సమర్పించెదను''

పదిరోజుల తర్వాత వరుణుడు తిరిగి వచ్చి హరిశ్చంద్రుని శిశువు నిమ్మని కోరెను అంత రాజు యిట్లనెను ''యజ్ఞ పశువుకు పళ్లు ఉండవలెను అందుచేత యీ శిశువుకు పళ్ళు వచ్చునంతవరకు వేచి యుండుము'' పళ్ళు వచ్చిన తర్వాత వరుణుడు రాగా, రాజు బాలునికి పాల పళ్లు రాలవలెనని, ఆ తర్వాత అవి తిరిగి వచ్చిన తర్వాత యిచ్చెదనని యేదో ఒక మిష పెట్టి వరుణుని పంపుచుండెను ఇట్లు కొంతకాలము జరిగెను రాజునకు పుత్రునిపై గారాబము పెంపొందగా, యేదో ఒక మిషతో వరుణుని పంపించి వేయుచుండెను. ఒకసారి, ''నా కుమారుడు కవచము ధరించవీ, కవచము ధరించిన క్షత్రియుడే శుద్ధమైనవాడు'' అని వరుణునితో పలికెను

ఈ లోపుగా పెరిగి పెద్దవాడగుచున్న రోహితుడు తనకు జరుగబోవు ముప్పును తెలుసుకొనెను ఈ ముప్పు నుండి తప్పించుకొనుటకు ధనువు తీసుకుని అరణ్యమునకు పారిపోవలెనని తలంచెను అసత్యవాది యైన రాజును వరుణుడు శిక్షింపనెంచి, అతడు జలోదర వ్యాధితో బాధపడునట్లు చేసెను ఆ విషయము వినిన రోహితుడు, తన తండ్రిని రక్షించుటకై యింటికి వెళ్ళుటకు నిశ్చయించెను ఇంద్రుడతనిని ఆపి,

పుణ్య నదులను సందర్శించమని చెప్పెను. అయిదేండ్లు గడచిన తర్వాత రోహితుడు తన తండ్రి వద్దకు రాజ్యమునకు వెళ్ళుటకు నిశ్చయించెను.

మార్గము నందు రోహితుడు ఒక బ్రాహ్మణుని కలుసుకొనెను. ఆ బ్రాహ్మణుని ముగ్గురు కుమారులలో ఒకనిని వరుణునకు సమర్పించుటకు రోహితుడు కొనెను, అతని పేరు శునశ్శేపుడు, జలోదర రోగముతో బాధపడుచున్న హరిశ్చంద్రుడు నరమేధ యాగము జరిపెను. ఈ యాగమందు పశుబలికి బదులుగా నరబలి యివ్వవలసి యుండెను. హోతయైన విశ్వామిత్రుడు వరుణ జప మంత్రములను శునశ్శేపునకు బోధించెను. దీనికి వరుణుడు చాల సంతోషించి మెచ్చుకొనెను. యాగము సంతృప్తికరముగా సమాప్తి యైనందుకు ఇంద్రుడు మెచ్చి, హరిశ్చంద్రునకు బంగారు రథమును ప్రసాదించెను, వరుణుడు శునశ్శేపుని మెచ్చుకుని, అతడు చిరకాలము జీవించునట్లు ఆశీర్వదించెను. విశ్వామిత్రుడు శునశ్శేపుని దత్త పుత్రునిగా స్వీకరించెను. యాగము సంతృప్తికరముగా ముగిసెను. దేవతలు హరిశ్చందుని యాగమును మెచ్చి ఆశీర్వదించిరి. హరిశ్చంద్రుడు తన పుత్రుని కోల్పోవలేదు. అనేక సంవత్సరములుగా హరిశ్చంద్రుని బాధించుచున్న రోగము కూడ శాంతించెను.

త్రిశంకుని యెడల విశేషమైన అభిమానముగల విశ్వామిత్రుడు హరిశ్చంద్రునకు బ్రహ్మవిద్య బోధించు బాధ్యత స్వీకరించెను.

★ ★ ★

ఆ వంశమునందే జన్మించిన మరియొక రాజు ఖట్వాంగుడు. అతడు గొప్ప వీరుడు. ఒక పర్యాయము దేవతలను అసురులు వేధించుచున్నపుడు, దేవతలు ఖట్వాంగ మహారాజు సహాయము కోరిరి. ఖట్వాంగుడు ఇంద్రునికి సహాయముగా వెళ్ళి అసురులను అణచి వేసెను. అతడు చేసిన సహాయమునకు దేవతలు మెచ్చుకుని, వర మడుగవలసినదని కోరిరి. ఖట్వాంగు డిట్లు పలికెను. ''నా జీవితములో యింకెన్ని సంవత్సరములు మిగిలి యున్నవో దయచేసి చెప్పవలెను''. దేవతలు ఒకరినొకరు పరికించి సంకోచముతో నిట్లనిరి. ''ఇది దేవ రహస్యము. నీవు అడిగిన వరము ప్రసాదించెదమని మాట యిచ్చి యుండుటచేత నీకు మేము చెప్పెదము. ఇంకా ఒక ముహూర్త కాలము మిగిలియున్నది''. (ముహూర్త కాలము నుహారు యిరువది నిమిషములకు సమానము).

ఖట్వాంగునకు విచారము కలుగలేదు. త్వరలో భూలోకమునకు వచ్చి, ధ్యానమునకు కూర్చుండెను. అతడు భగవంతుని ధ్యానించుచుండెను. భగవంతుని ప్రార్థించు మాటలు అతడు పలుకుచుండెను. అతడిట్లనెను. ''ఈ లోకములో నాకేదియు ప్రియము కాదు. నా జీవితములో యెన్నడూ అధర్మముగా వర్తించలేదు. నేను యెల్లపుడూ నిన్ను తప్ప అన్యుల నెవరినీ తలంచలేదు. దేవతలు స్వర్గమును ప్రసాదింతుమని ప్రలోభపెట్టిరి. కాని నాకు స్వర్గముపైగాని, స్వర్గ సౌఖ్యములపైగాని మక్కువ లేదు. నీ స్వరూపమును, మాయలో చిక్కుకున్న దేవతలు యెరుగరు. మనస్సు, ఇంద్రియములు సృష్టించే యీ మాయా లోకమును వదిలి, నీ పాదపద్మముల యందు ఆశ్రయము పొందగోరుచున్నాను''. ఆ విధముగా ప్రార్థించుచున్న ఖట్వాంగుడు యీ భౌతిక కాయమును వీడి నారాయణునిలో లీనమయ్యెను.

108 సగరుని కుమారులు

ఇక్ష్వాకు వంశములో బాహుకుడను రాజు జన్మించెను శత్రువులు అతని రాజ్యమును బలవంతముగా తీసుకొనగా, అతడు భార్యలతో అరణ్యము కేగెను అరణ్యములో ఆ రాజు మరణించెను దుఃఖములో మునిగిన భార్య శోకము పట్టలేక భర్త చితిపై ప్రవేశించుటకు సిద్ధపడెను ఆమె గర్భవతిగా నుండుటచే, ఆశ్రమములోని ఋషులు ఆమెను నివారించిరి

ఆ రాజు యితర భార్యలకు యీ వార్త కంటగింపుగా నుండెను వారు మొదటి నుండి ఆమె అదృష్టమునకు అసూయ చెందుచుండిరి కాబోవు మహారాజుకు ఆమె తల్లియగుట వారి కిష్టము లేకుండెను అందుచే వారు ఆహారములో విషము కలిపి, ఆమెకు యెంతో ప్రేమతో పెట్టిరి కాని వారు ఊహించినట్లు ఆమెకుగాని, గర్భములోని శిశువుకు గాని యెట్టి కీడును జరుగలేదు పుట్టిన తర్వాత శిశువును తల్లి సేవించిన విషము (గరము) కప్పి యుండెను అందుచే ఆ శిశువుకు 'సగరు'డని పేరు పెట్టిరి

సగరుడు చాల ప్రఖ్యాతి పొంది, తర్వాత చక్రవర్తి అయ్యెను అతడు అశ్వమేధ యాగము చేయ సంకల్పించెను యాగమందు బలి యిచ్చు అశ్వమును బయటకు విడిచిపెట్టిరి
ఇంద్రుడు అశ్వమును దొంగిలించెను రాజు తన అరువది వేలమంది పుత్రులను అశ్వమును వెదకి తీసుకు రమ్మని పంపెను అతని పుత్రులందరూ మహా శూరులు వారికి అహంభావము కూడ యెక్కువ అశ్వమును వెదకుటకై వారు బయలుదేరిరి

వారు లోకమంతయు వెదకిరి అశ్వము వారికి దొరకలేదు శక్తిమంతమైన భుజబలముతో వారు భూమిని త్రవ్వి పాతాళ లోకము ప్రవేశించిరి ఈశాన్య దిక్కున ప్రయాణించుచుండగా వారు ఒక గుహ చూచిరి ఆ గుహ యందు ఒక ఋషి సమాధి యందు ఉండెను ఆ ప్రక్కనే గుర్రము నిర్విచారముగా గడ్డి మేయుచుండెను

''ఆ దొంగను చూడు!'' అని గర్వోన్నతులైన రాకుమారులవిరి గుర్రము దొంగిలించి, యేమియు తెలియని నంగనాచి వలె కనులు మూసుకుని కూర్చునియున్నాడు ఇతనిని చంపి వేయుడము'' అని తిలపోసి అరువది వేలమంది రాకుమారులు ఆయుధములు ధరించి సమాధిలో నున్న ఋషిని సమీపించిరి

ఆ ఋషి కపిలుడు అతడు కనులు తెరచెను అతని ఆగ్రహ దృష్టి వారిపై పడగా వారందరూ భస్మమై బూడిదగా మారిరి

సత్త్వ గుణము మూర్తీభవించిన వాడు కపిలుడు అతనిలో తమోగుణమునకు తావులేదు అందుచే, కపిలుని ఆగ్రహమునకు వారు భస్మమైనారనుట బహుశః సరికాకపోవచ్చును తమోగుణము అధికమైనది ఋషులు సహజముగా అధ్యాత్మిక శక్తిసంపన్నులు అంతేకాక, సంసారమను ఊబిలో చిక్కుకున్న మానవులకు, దీనినెట్లు సులభముగా దాటవచ్చునో బోధించినవాడు కపిలుడు ఇది నాపగా చేసుకున్నచో భయంకరమైన యీ సంసారమనే సముద్రమును దాట వీలగును. అట్టి మహాత్మునకు శత్రువు గాని, స్నేహితుడు గాని ఉండడు మరి సగరుని పుత్రులు ఆ విధముగా యెందుకు భస్మము గావింపబడినారు? ఒక మహాత్ముని కించపరుచుటచేత వారు స్మృతి చెందిరి వారి వివేక శక్తిని ఇంద్రుడు హరించి వేసెను

సగరునికి యిద్దరు భార్యలు. మరణించిన అరువది వేలమంది పుత్రుల తల్లి సుమతి. రెండవ భార్య పేరు కేశిని. ఆమె కుమారుడు అసమంజసుడు. అసమంజసుని కుమారుడు అంశుమంతుడు. ఇతనికి పితామహుడైన సగరునిపై అమితమైన భక్తి గౌరవములు కలవు.

అసమంజసుడు ఒక విచిత్రమైన వ్యక్తి. పూర్వ జన్మలో అతడొక యోగి. దురదృష్టవశాత్తు అతడు అనురాగము పెంచుకొని సంగుడయ్యెను. దాని ఫలితముగా అతడు మహారాజునకు పుత్రుడుగా జన్మించెను. అతనికి పూర్వ జన్మ స్మృతి యుండెను. ఈ జన్మలో అతడు క్రూరుడుగా నటించి, బంధముల నుండి తనను తాను రక్షించుకొనుచుండెను. చిన్నతనము నందే అతని చర్యలు అమానుషముగా గోచరించుచుండెను. అందరినీ అసంతృప్తులను గావించుచూ, రాగబంధము నుండి తప్పించుకొనుచుండెను. చిన్న పిల్లలను పట్టుకుని సరయూ నదిలో వారిని త్రోసివేయుచూ నవ్వుచు చప్పట్లు చరుచుచుండుట జూచి, నగర పౌరులు భయభ్రాంతులైరి. అతని అమానుష చర్యలు భరింప శక్యము కాకుండెను.

అతని అమానుష చర్యలకు అంతులేకుండుటచేత, అతనిని శిక్షించవలసినదని రాజుకు పౌరులు మొరపెట్టు కొనిరి. చట్టము ననుసరించి, అసమంజసుని, రాజు దేశము నుండి బహిష్కరించెను. అరణ్యమునకు పోవుటకు ముందు, అంతకు ముందు సరయూ నదిలోనికి విసిరివేసిన పిల్లలను తిరిగి పువరుజ్జీవింప జేసెను. ఇది చూచి అచ్చెరువందిన ప్రజలు మూర్ఖాడునంత లోపలనే, అతడు అడవికి వెళ్ళిపోయెను. అచ్చట తపస్సు చేసి మోక్షము పొందెను. సత్పురుషుడైన కుమారుని పోగొట్టుకున్నందుకు సగర మహారాజు మిక్కిలి విచారించెను. ఆ కారణము చేత సగరుడు, ఇక్ష్వాకు వంశములో మిగిలిన అంశుమంతునిపై విశేషమైన ప్రేమను వర్షించుచుం డెను.

109 అంశుమంతుడు

అశ్వమేధ యాగము పూర్తికావచ్చి యున్నందున, సగర చక్రవర్తి మనుమడైన అంశుమంతుని తన అరువది వేల మంది పుత్రులను, అశ్వమును వెదకుటకై పంపించెను. అశ్వమును పట్టి తెచ్చుటకు సగర పుత్రులు వెళ్ళి చాల సంవత్సరములయ్యెను. వారు తిరిగి రాకుండుటచేత సగర చక్రవర్తికి ఆందోళన యెక్కువయ్యెను. అంశుమంతుడు తన పెదతండ్రులను వెదకుటకు బయలుదేరెను. వారు వెళ్ళిన మార్గమునే పాదముల గుర్తులను బట్టి అంశుమంతుడు కూడ వెళ్ళెను. వారు భూమిని త్రవ్వి వెళ్ళిన బిలములో ప్రవేశించి, అంశుమంతుడు ప్రయాణము చేయగా చేయగా చివరకు గుహను చేరెను. అక్కడ గుర్రము కట్టివేయబడి యుండుట అతడు చూచెను. తన పెదతండ్రులు చూచినట్లుగనే కపిలుడు సమాధిలో నుండుట కనుగొనెను. కపిల మహర్షి ప్రక్కగా బూడిద రాసిగా పడియుండుట జూచి యిది యేమైయిందునా యని అంశుమంతుడు తలపోసెను.

కపిల వాసుదేవుని సమీపించి, అంశుమంతుడు నమస్కరించెను. వినయము, భక్తిప్రపత్తులతో అంశుమంతు డిట్లనెను. ''ప్రభూ! సృష్టికర్తయైన బ్రహ్మ కూడను నిన్ను సంపూర్ణముగా తెలిసికొనలేడు. అటువంటప్పుడు సాధారణ మానవులమైన మేము త్రిగుణములు, మనస్సు, బుద్ధితో కూడిన మాయలో చిక్కుకుని యుండగా

నిన్ను తెలుసుకొనుట యెట్లు సాధ్యము? మేము ఆవరణచే (మాయ) కప్పబడి యుండుటచేత నీ వంటి దివ్య పురుషుల నుండి వెలువడే వెలుగును చూడలేని అంధులుగా మంటున్నాము వస్తు చూడగలుగుమన్నాము ఇంద్రియములు గ్రహించు వస్తువులనే చూచుచున్నాము మాలో నిబిడీకృతమై యున్న ఆత్మ వైభవమును తెలియలేకున్నాము. అవస్థాత్రయము - జాగ్రత్, స్వప్న, సుషుప్తి - నెరుగుదుము కాని యీ మూడింటిని దాటి వెళ్ళలేకున్నాము. అజ్ఞానినైన నా వంటి మానవుడు నీ వైభవమును యెట్లు తెలుసుకొనగలడు? కాని నాకు తెలిసినది యింత మాత్రమే. ఈ లోకమున కాశ్రయుడవు, త్రిగుణాతీతుడవు, కార్య కారణముల కతీతుడవు, నిత్య సత్యమైన పరమాత్మ తత్వమును మానవులకు బోధించుట కవతరించిన వాడవు. నీకు నా నమస్కారము నీవు సనాతనుడవు, యెట్టి మార్పును పొందని వాడవు; దేవాదిదేవుడవు నిన్ను దర్శించు మహద్భాగ్యము లభించినది నీ దర్శనముచేత సంకల్పములచే ప్రేరణనొ చేయు కర్మ బంధములనే మాయ నుండి విముక్తి లభించినది నీకు నా ప్రణామములు ''

కనుల నుండి అశ్రువులు స్రవించుచుండగా, అంశుమంతుడు కపిలుని పాదములపై బడెను రాకుమారుని వినయమునకు భక్తికి సంతోషించి, కపిలు డిట్లనెను. ''కుమారా! నీ పితామహుడైన సగరునికి చెందిన యీ అశ్వమును తీసుకువెళ్ళుము నేను యోగ నిద్రలో నున్నపుడు, ఇంద్రుడు యీ అశ్వమును యిచ్చట వదలి వెళ్ళెను నీ పెద తండ్రులు అహంభావముచేత దగ్ధమైనారు వారి ఆత్మలు పవిత్ర మందాకినీ (గంగ) జలముతో తుద్ధియై పితృలోకము చేరగలవు

అంశుమంతుడు కపిలునికి ప్రదక్షిణము గావించి, సాష్టాంగ నమస్కారము చేసెను అశ్వమును తీసుకుని నగరమున కేగెను. నగరుడు యాగము పూర్తిగావించెను తన అరువదివేల పుత్రుల దురదృష్టమునకు విచారించి, నగర చక్రవర్తి అంశుమంతునికి పట్టము గట్టెను తరువాత అరణ్యమునకేగి శాంతి మోక్షములకై తపస్సు చేయ నారంభించెను.

అంశుమంతుడు గంగను మెప్పించి, ఆమె భూమికి వచ్చునట్లు చేయుటకు తపస్సు చేసెను. కాని అతడు కోరిన దానిని సాధించలేకపోయెను వృద్ధాప్యము సమీపించగా కొంత కాలమునకు మరణించెను అతని కుమారుడు దిలీప మహారాజు కూడ గంగను మెప్పించలేకపోయెను ఆ పని అసంపూర్తిగా నిలిచిపోయెను తరువాత అతడు కూడ మరణించెను

110 గంగా – భాగీరథి

దిలీపుని కుమారుడు భగీరథుడు రాజ్యమును మంత్రులకు వదలిపెట్టి, భూమికి గంగను తెచ్చి తన పూర్వులకు పితృలోక ప్రాప్తి కలిగించుటకు దృఢనిశ్చయుడయ్యెను. అతడు చాల కాలము మిక్కిలి శ్రద్ధాభక్తులతో తపస్సు చేయగా, గంగాదేవి అతని తపస్సుకు మెచ్చి ప్రత్యక్షమయ్యెను చేతులు జోడించి నమస్కరించి ఆమెతో యిట్లనెను ''దేవీ! గంగా! మందాకినీ! నీవు భగవంతుని పాదముల నుండి జన్మించినావు వామనుడు మూడడుగుల భూమి బలి చక్రవర్తిని కోరినపుడు బలి ప్రసాదించగా వామనుడు విశ్వరూపము ధరించెను ఒక పాదము స్వర్గ లోకమును వ్యాపించగా, సత్య లోకములోని బ్రహ్మ ఋషి నమేతంగా, తన

కమండలములోని జలముతో ఆ పాదము నభిషేకించెను. అట్లు నభిషేకించిన జలము మందాకినిగా రూపొంది నది నీకు 'విష్ణుపది' అను పేరు గూడ గలదు. నన్ను, నా కుటుంబమును కరుణించుము''.

మందాకిని చిరునవ్వు నవ్వి, వరము కోరుకొమ్మనెను. కపిలుడు చెప్పిన మాటలు పలికి యిట్లనెను. ''తల్లీ! నా పూర్వులకు పితృలోకమును ప్రసాదింపుము. మూడు తరములుగా వారికి పితృలోక ప్రాప్తి కలుగకుండెను''

గంగ (మందాకిని) యిట్లనెను. ''భగీరథా! నేమ స్వర్గము నుండి వచ్చి భూమిపై ప్రవహించునపుడు నా వేగమెట్లుండునో నీవు గ్రహించలేకున్నావు. నా వేగము నరికట్టు శక్తిమంతు లెవరున్నారు? నా వేగము నరికట్టకున్నచో, ప్రవాహ తీవ్రతకు పాతాళము, వరకు పోయెదను. నీ తపస్సంతయూ వ్యర్థమగును. అదియుగాక, యీ స్వర్గమును వదలిపెట్టి, పాపభూయిష్ఠమైన భూమికి నేను యేల రావలయునో తెలియకున్నది. ప్రజలు ఆ జలములో స్నానమాచరించగా, వారి పాపములచేత నేను కలుషితము కాగలను. నేమ వారి పాపములను గ్రహించవలసి యుండును నేనెట్లు శుద్ధియగుదును? నన్నెవరు శుద్ధిచేయగలరు?''

భగీరథుడు వినయముతో నిట్లనెను. ''నీవు భయపడుచున్న పాపము పెద్ద సమస్య కాదు. కర్మ బంధముల నుండి ముక్తిపొందిన మహాపురుషులు, భగవచ్చింతన తప్ప అన్య చింత నెరుగని మహాత్ములు, తమ మనస్సులో నారాయణుని ప్రతిష్ఠించుకున్న పుణ్యాత్ములు, వీలో స్నానము చేసినపుడు నీవు శుద్ధికాగలవని జ్ఞానవంతులు చెప్పగా వినియున్నాను. అవి తీర్థ రూపములుగా యేర్పడి నిన్ను శుద్ధి గావించగలవు. ఆ పుణ్య పురుషులు పాపము హరించు శక్తి గలవారగుటచే వారివి పాపము అంటరు. ఇక రెండవది, నీ వేగము నరికట్టు సమస్య యున్నది. మహాదేవుని అనుగ్రహము చేతనే యిది సాధ్యము కాగలదు. నేమ మహాదేవుని ప్రార్థించెదను. తల్లీ! మహాదేవుడు తన శిరస్సుపై నిన్ను పెట్టుకుని నీ వేగము నరికట్టుట కంగీకరించినచో, నా పూర్వులను శుద్ధిచేసి పితృలోక ప్రాప్తి లభ్యమగునట్లు చేయగలవా?''

''తప్పక చేసెదను. నా మాట నమ్ము'' అని గంగ పలికెను

భగీరథుడు తిరిగి మహాదేవుని మెప్పించుటకు తపస్సు ప్రారంభించెను భక్తులకు తొందరగా ప్రసన్నుడై వారు కోరిన వరములను ప్రసాదించునని పేరు వడసిన మహాదేవుడు, భగీరథుని తపస్సుకు మెచ్చి ప్రత్యక్షమై యేమి కావలెనని యడిగెను మహాదేవుని కీర్తించి భగీరథుడు యిట్లు విన్నవించుకొనెను. ''మహాదేవా! కపిలుని ఆగ్రహమునకు గురియైన నా పూర్వులు యెట్లు భస్మమైతిరో వీవు యెరుగుదువు. కపిల మహర్షి నా పితామహునితో మందాకినీ జలముతో వారు. శుద్ధి కాగలరని చెప్పెను అనేక సంవత్సరములు ఆమెను ప్రార్థించగా, ఆమె భూమికి వచ్చుట కంగీకరించెను. కాని ఆమె అతి వేగముగ యీ భూమికి వచ్చునపుడు ఆ వేగమును భరించు శక్తి యీ భూమికి లేకుండుట ఆటంకముగా నున్నది అందుకే నేను మిమ్ములను ప్రార్థించుచున్నాను. ఆమె యీ భూమికి దిగి వచ్చునపుడు, ఆమెను మీ శిరస్సున ధరించి ఆమె వేగము నరికట్టవలెను మహాదేవుడు సంతోషముతో 'సరే' అనెను.

మందాకిని స్వర్గము నుండి అతి వేగముతో క్రిందికి వచ్చుచుండెను. ఈ దృశ్యమును స్వర్గవాసులు ఆశ్చర్యముతో తిలకించుచుండిరి. మహాదేవుడు త్రిశూలమును రెండు చేతులతో మెనక పట్టుకుని, తల కొద్దిగా పైకెత్తి నిలుచుండెను అతని వక్షము ముందుకు యెగసెను. అతని భుజములపై నున్న సర్పములు అటు

నిటు కదలుచుండెను బంగారు వన్నెతో మెరయుచున్న అతని శరీరమున, అతని కంఠమున నీల వర్ణపు మచ్చ ప్రకాశించుచుండెను అతని పెదవులపై చిరునవ్వు కదలాడగా, లోకమంతయూ గంగానది దిగి వచ్చుట అత్యంతాశ్చర్యముతో తిలకించెను కన్నులు వెడల్పు చేసుకుని, చేతులు జోడించి భగీరథుడు చూచుచుండెను. అతని గుండె వేగముగా కొట్టుకొనుచుండెను. తన పూర్వీకులు పితృలోకప్రాప్తి కలుగబోవుచున్నందుకు సంతోషించెను

తన శక్తిని గ్రహించిన గంగ కొద్దిగా గర్వము చెందెను ఆమె అతి వేగముగా దిగుచుండెను. మహాదేవుడు, జడలు కట్టియున్న తన శిరస్సుపై ఆమెను స్వీకరించెను. ఇంతలో ఒక విచిత్రము జరిగెను! అతి వేగముగా హోరు మను శబ్దముతో దిగి వచ్చుచున్న గంగ కన్పించకుండెను మహాదేవుని జడలలో చిక్కుకుపోయెను మహాదేవుని జడలలో చిక్కుకున్న గంగ బయట పడుటకు ప్రయత్నించి విఫలురాయ్యెను.

భగీరథుడు చూచి వాపోవుచూ యిట్లనెను ''ఓ భగవంతుడా! ఇంతలో యేమి జరిగెను? నా తపస్సు అంతా వృధాయేనా? నన్ను కరుణించి, గంగామాతను విడుపుము'' అదే చిరునవ్వు పెదవులపై కదలాడగా, మహాదేవుడు తన శిరస్సుపై నున్న ఒక వెంట్రుక ద్వారా గంగ కొద్ది కొద్దిగా జారిపడునట్లు చేసెను. మందాకిని గర్వము భంగము కాగా, జరిగిన దానికి విచారించి సరిదిద్దుకొనెను ఒకొక్క బొట్టుగా మందాకిని భూమిపై పడెను అట్లు పడిన గంగా బిందువులు సరస్సుగా యేర్పడి, 'బిందు సరస్సు' అవియు, 'సప్తప్రోతస్స'నియు పేరొందెను

గంగ యేడు పాయలుగా చీలిపోయెను మూడు తూర్పు దిక్కువైపు, మూడు పశ్చిమ దిక్కువైపు ప్రవహించెను ఏడవ పాయ భగీరథుని రథము నమనరించి కపిలుని గుహవైపుగా ప్రవహించెను.

భూమిని గంగ స్పృశించిన ప్రదేశములన్నియు పునీతమయ్యెను భగీరథుని రథము వెండి వలె మెరయుచు కొద్ది కొద్దిగా పడుచున్న గంగా బిందువులు, తండ్రిని పుత్రిక అనుసరించునట్లు, అనుసరించెను. త్వరలోనే కపిలుని గుహా సమీపించెను సగరుని అరువదివేల పుత్రులు భస్మముగా మారిన ఆ భస్మరాశిని గంగ తాకి వారిని పునీతులను జేసెను అంతట వారు పితృలోకము చేరిరి.

స్వర్గమందు మందాకినిగా పేరొందియున్న ఆ నది, భూలోకమున గంగ యను పేరుతో ప్రసిద్ధి చెందెను. ఈ లోకమునకు భగీరథుడు గంగను తెచ్చుటచే, గంగను భగీరథుని పుత్రికగా పరిగణించి భాగీరథి యను పేరుతో వ్యవహారించుచున్నారు

111 సౌదాస మహారాజు

భగీరథుని వంశములో జన్మించినవాడు సౌదాసుడు అతడు సుదాసుని పుత్రుడు సూర్యవంశపు రాజులంద రివలె సౌదాసుడు ధర్మపరాయణుడు మరియు దైవభక్తి కలవాడు. ఒకసారి అతడు వేటకు వెళ్ళెను వేటాడుచుండగా అతనికొక రాక్షసుడు కెదురయ్యెను. ఆ రాక్షసుని సంహరించి, తిరిగి నగరమునకు వచ్చెను ఆ రాక్షసునకొక సోదరుడు కలడని, రాక్షసుని సంహరించి నందుకు అతని సోదరుడు తనపై పగబట్టెనని

రాజునకు తెలియదు రాక్షసుని వచ్చి, కపట మార్గమున రాజ సౌధములో ప్రవేశించెను వంటవాని వేషము ధరించి వంట గదిలో నుండెను.

ఒకసారి రాజు తన కుల గురువైన వసిష్ఠునికి విందు చేయదలచి ఆహ్వానించెను. వంటవాడుగా నున్న రాక్షసుని సోదరుడు నరమాంసమును వండి వసిష్ఠునకు వడ్డించెను తనకు వడ్డించిన పదార్థము భుజింప యోగ్యము కానిదని వసిష్ఠుడు గ్రహించెను వసిష్ఠుడు రాజుపై ఆగ్రహము చెంది యిట్లు శపించెను ''నీవు రాక్షసుడవై నాకు వడ్డించిన యీ ఆహారమును భుజించగలవు''

ముక్కోపులైన అందరి బ్రాహ్మణులవలె, వసిష్ఠుడు జరిగిన విషయమును నిదానముగా యోచించిన మీదట, రాజు అమాయకుడనియు, అది ఒక రాక్షసుని వన్నాగమనియు తెలుసుకొనెను వసిష్ఠుడు శాపమును మార్చుటకు అంగీకరించెను రాజు రాక్షసుడుగా పన్నెండు సంవత్సరములు మాత్రమే యుండునట్లు శాపమును మార్చెను కాని రాజు తనకు అకారణముగా శాపమిచ్చినందుకు వసిష్ఠునిపై ఆగ్రహము కలిగెను అతడు ధర్మపరాయణుడు తిరిగి వసిష్ఠ మహర్షిని శపించు నుద్దేశముతో చేతిలో జలము తీసుకొనెను ఇంతలో దైవఘీతి, సద్గుణములు కలిగిన రాజు భార్య మదయంతి తన భర్త చేయునది అనుచితమని గ్రహించెను ఆమె భర్తను త్వరగా సమీపించి, ''ఇట్లు చేయవలదు. బ్రాహ్మణులను, ఋషులను గౌరవించ వలసియున్నది అతడు అన్యాయముగా శాపము నిచ్చినప్పటికీ, కులగురువుపై ఆగ్రహించుట పాడికాదు. ఇది నీకు, నీ వారసులకు శ్రేయస్కరము కాదు'' భార్య మాటల యందు రాజుకు నమ్మకము కుదిరెను కోపమునకు తావు నివ్వకుండ యుండవలసినదని గ్రహించెను చేతిలోని నీటిని తన కాళ్ళపై వేసుకొనెను అతని పాదములు చీకటి రాత్రివలె నల్లగా మారెను. దాని కారణంగా అతనికి 'కల్మాషపాదు'డను పేరు కలిగెను

రాజు రాక్షసుడై అరణ్యములో కాలము గడుపుచుండెను ఒకసారి అరణ్యములో బ్రాహ్మణ దంపతులను అతడు చూచెను. సహజమైన రాక్షస ప్రవృత్తిచేత ఆ బ్రాహ్మణుని పట్టుకుని తినుటకు సిద్ధపడెను అతని భార్య తన భర్తను వదలివేయమని రాక్షస రూపములో నున్న రాజును వేడుకొనెను ఆమె యిట్లనెను ''నీవు గొప్ప వీరుడవు, క్షత్రియుడవు, ధర్మపరాయణుడవు నిజముగా నీవు రాక్షసుడవు కావు. ఇక్ష్వాకు వంశములో మణి వంటి వాడవు. నీవు మహారథుడవు నీ భార్య మదయంతి మహాసాధ్వి దయచేసి నీ నిజస్వభావమును జ్ఞప్తికి తెచ్చుకుని నా భర్తను వదలిపెట్టి నమ్ము చంపుము''

కాని రాక్షసుడుగా మారిన రాజు వినకుండెను. శాపగ్రస్తుడైన సౌదాసుని మనస్సు అసుర భావములతో నిండియుండుటచేత, అతడా బ్రాహ్మణుని చంపి తినివేసెను ఆ బ్రాహ్మణుని భార్య ఆవేదనతో ఆగ్రహము చెంది యిట్లనెను భార్యాభర్తలను విడదీసిన నిన్ను శపించుచున్నాను ''నీ భార్యను పొందు సమయములో నీవు మరణించగలవు'' ఆమె భర్తను దహనము చేసి, ఆ చితిలో తాను కూడ ప్రవేశించెను

పండ్రెండు సంవత్సరములు పూర్తి అయిన తర్వాత రాక్షస రూపము పోయి, స్వస్వరూపము కలిగెను అతడు రాజ్యమునకు తిరిగి వచ్చెను అతడు అత్యంత ప్రేమతో భార్యను సమీపించగా, బ్రాహ్మణుని భార్య యిచ్చిన శాపమును ఆమె భర్తకు గుర్తు చేసెను అందుచే అతడామెకు దూరముగా మండవలసి వచ్చెను ఆ కాలము నాటి సంప్రదాయము నమనరించి కుల గురువైన వసిష్ఠుడు మదయంతిని స్వీకరించి రాజునకు పుత్రుని ప్రసాదించెను మదయంతి గర్భమున శిశువు యేడు సంవత్సరము లుండెను చివరకు ఒక రాతితో వసిష్ఠుడు మదయంతి గర్భము నుండి ఆ శిశువును బయటకు లాగెను అందుచేత ఆ శిశువుకు 'అస్మకు'డని

పేరిడిరి. అతడు చక్కగా పరిపాలించుచు తన పూర్వుల యశస్సును యినుమడింపజేసెను. సూర్య వంశపు రాజులలో ఒకడైన ఖట్వాంగుడు, సౌదాసుని తరువాతి తరములోని వాడు. అతని మరియొక పేరు విశ్వసహుడు.

112 శ్రీరాముడు

ఖట్వాంగుని కుమారుడు దీర్ఘబాహుడు. రఘు మహారాజు యితనికుమారుడు. రఘు మహారాజు కుమారుడు అజుడు. అజుని కుమారుడు దశరథుడు. రావణుని దుశ్చర్యల నుండి దేవతలను రక్షించుటకు, భగవంతుడు యీ భూమిపై అవతరించుట కంగీకరించెను. దశరథునికి పుత్రుడుగా జన్మించెను. ఈ లోకమును పాపముల నుండి విముక్తి గావించుటకు, రాము లక్ష్మణ భరత శత్రుఘ్నులుగా నాలుగు రూపములు ధరించి భగవంతుడు అవతరించెను. రాముని కథను పెక్కుమారులు వినియుందువు. భార్య సీతతో, తమ్ముడు లక్ష్మణునితో కలిసి రాముడు దండకారణ్యములో సంచరించెను. తండ్రి వనుపున వారు అరణ్యవాసము చేసిరి. రాముని అతి సుకుమారముగా తండ్రి దశరథుడు పెంచెను. భార్య సీత అతని మెత్తని పాదములు స్పృశించగా అవి యెరుపెక్కి వాడిన పద్మముపలె నుండెడివి. అటువంటి రాముని సుకుమార కోమల పాదములు అరణ్యమున, తండ్రి ప్రతిజ్ఞకు భంగము కలుగకుండుటకై తిరుగజొచ్చెను.

శ్రీరాముడు పదునారు సంవత్సరముల వయస్సులో నున్నపుడు, విశ్వామిత్రుడు దశరథుని వద్దకు వచ్చి యిట్లనెను. ''సిద్ధాశ్రమమున నేనొక గొప్ప యజ్ఞము చేయబోవుచున్నాను. మారీచ సుబాహులను రాక్షసులు ఆ ప్రదేశమును కలుషమొనర్చి యజ్ఞమునకు భంగము గావించుచున్నారు. నీ కుమారుడైన శ్రీరాముని నాతో తీసుకువెళ్ళుటకు వచ్చినాను. అతడు రాక్షసులను హతమార్చును. శ్రీరాముని నాతో పంపుము''.

పుత్ర వాత్సల్యముచేత దశరథుడు శ్రీరాముని పంపుటకు యిష్టపడకుండెను. వసిష్ఠుడు దశరథునకు పుత్రవ్యామోహము తగదనియూ, విశ్వామిత్రునికి ఆగ్రహము కలుగనీయి వలదనియూ నచ్చచెప్పెను. రామలక్ష్మణులు విశ్వామిత్రునితో అరణ్యమున కేగిరి. వారు సిద్ధాశ్రమమును చేరిరి. యజ్ఞము జరుగుచున్న పుడు రాక్షసులు ఆకాశములో కనుపించిరి. శ్రీరాముడు సుబాహుని సంహరించి, మారీచుని సముద్ర తీరమునకు త్రోసివైచెను. యజ్ఞము సంపూర్తి అయ్యెను. విశ్వామిత్రుడు రామ లక్ష్మణులను మిథిలా నగరమునకు తీసుకువెళ్ళెను. జనకుడు విదేహ రాజ్యమును పాలించుచుండెను. మిథిల విదేహ రాజ్యమునకు ప్రధాన నగరము. అతని వద్ద శివ ధనుస్సు గిలదు. స్వయంవరమున, శ్రీరాముడు శివ ధనస్సును విరిచి, జనకుని కుమార్తె సీతను పరిణయమాడెను. సీత శ్రీరామునికి అన్ని విధములను - అందము, వయస్సు, ఉత్తమ గుణములు, పాతివ్రత్యము - తగియున్నది.

సీతను తీసుకుని అయోధ్యకు వెళ్ళుచుండగా, మార్గమందు పరశురాము డెదురయ్యెను. ఈ భూమిపై యిరువది యొక్క పర్యాయములు అతి ఘోరముగా క్షత్రియుల వంశమునంతా విర్మూలించెను. రాముడు పరశురాముని ధాటికి తట్టుకుని, అతనికి గర్వ భంగము జేసెను.

దశరథుడు కైకేయి కిచ్చిన వరముల కారణముగా, పదునాలుగేండ్లు దండకారణ్యములో వనవాసము

చేయవలసినదని శ్రీరాము నాజ్ఞాపించెను. పెద్దం యెడ విధేయత కలిగిన శ్రీరాముడు, యెట్టి విచారము లేక, పరమ యోగులు శరీరము త్యజించునట్లు, రాజ్యమును, సంపదను, బంధువులను, అత్యంత ప్రియమైన అయోధ్యా నగరమును విడిచిపెట్టి అరణ్యమున కేగెను. సీత, లక్ష్మణుడు శ్రీరాముని అనుసరించిరి.

అరణ్యములో నుండగా, రావణానురుని సోదరి శూర్పణఖ శ్రీరాముని జూచి అతనిపై మోహము పెంచుకొనెను. ఆమెకు కలిగిన పాప చింతలకు కురూపిని జేసి శిక్షించెను. ఆమె ఖర, దూషణ, త్రిశిరులను పిలిచి రాముని శిక్షింపమని కోరెను. రావణుడు జన స్థానములో వీరిని తనకు ప్రతినిధులుగా నుంచెను. అరణ్యములో నున్న ఋషుల యెడ వీరు క్రూరముగా ప్రవర్తించుచుండిరి. ఈ ముగ్గురు రాక్షసులను, వారి సేనను యెదుర్కొని శ్రీరాముడు తన కోదండముతో వారి నందరినీ సంహరించెను.

రావణుడు సీత సౌందర్యము గూర్చి వినియుండెను. జన స్థానములోని తన ప్రతినిధులు సైన్య సమేతముగా రామునిచే గూలిరని తెలుసుకొనెను. తన సోదరి శూర్పణఖను కురూపి గానించినందుకు, రాక్షసులను హతమార్చినందుకు ప్రతీకారము చేయ నిశ్చయించెను. రావణుడు సీతా వ్యామోహములో పడి ఆమెను తీసుకుపోవ నెంచెను. మారీచుని ప్రోత్సహించి బంగారు లేడి రూపము ధరించునట్లు చేసెను. ఆశ్రమము ముందర విహరించుచున్న బంగారు లేడి అందమును చూచి, సీత ఆ లేడిని పట్టి తెమ్మని భర్తను కోరెను. ఎన్నడూ యేమియు కోరని సీతకు, ఆ బంగారు లేడిని తెచ్చి బహూకరించవలెనని సంకల్పించి శ్రీరాముడు ఆ లేడిని వెంబడించెను. కొంత దూరము వెంబడించిన తర్వాత, ఒక రాక్షసుడు లేడి రూపము ధరించినట్లు శ్రీరాముడు గ్రహించెను. వెంటనే ఆ లేడిపై బాణము ప్రయోగించెను. దక్షునిపై రుద్రునికి కల్గిన ఆగ్రహముపలె 'హిస్స'ను శబ్దము చేయుచు, లేడి రూపములో నున్న మారీచుని పధించెను. ఆశ్రమములో శ్రీరాముడు లేని సమయము చూచి, రావణుడు ప్రవేశించి సీత నెత్తుకుని పోయెను.

రామలక్ష్మణులు సీతను వెదకులకై అరణ్యమంతయు సంచరించిరి. దారిలో వారికి దశరథుని స్నేహితుడైన జటాయువు యెదురయ్యెను. రావణునితో పోరి జటాయువు మరణించుటకు సిద్ధముగా నుండెను. శ్రీరాముడు జటాయువుకు అంత్యక్రియలు నలిపి, తిరిగి సీత వన్వేషించుచూ లక్ష్మణునితో అరణ్యమంతయూ వెదకెను. దుఃఖములో మున్న శ్రీరాముని కొంతవరకు లక్ష్మణుడు సముదాయించెను. సీతా వియోగ దుఃఖము శ్రీరాముడు భరించలేకుండెను. విచారములో నున్న శ్రీరాముడు లక్ష్మణునితో యిట్లు పలికెను. ''లక్ష్మణా! స్త్రీపై అనురాగము పెంచుకున్న పురుషుని స్థితి యీ విధముగా నుండును. సీత లేని వెలితి దుర్భరముగా నున్నది''.

రామలక్ష్మణులు సీతకై అన్వేషించుచుండిరి. ఇంతలో కబంధుడనే రాక్షసుడు, తన విశాలమైన బాహువులతో వారిని పట్టుకొన జూచెను. కాని చివరకు వారిచేత మరణించెను. ఆ తర్వాత వారు ఋష్యమూక పర్వతము చేరి, అచ్చట వానరరాజు సుగ్రీవునితో చెలిమి చేసుకొనిరి. సుగ్రీవుని సోదరుడైన వాలిని జంపి సుగ్రీవుని పట్టాభిషిక్తుని జేసిన తర్వాత, సుగ్రీవుడు అతని వానర సైన్యమును తోడ్కొని, రామలక్ష్మణులు దక్షిణ సముద్రతీరము చేరిరి. సాగర రాజు తనకు ద్రోవను యివ్వగిలడని మూడు రాత్రులు శ్రీరాముడు వేచి చూచెను. సముద్రము దాటి లంకలో ప్రవేశించుటకు సాగరరాజు వీలు కల్పించకుండుటచే, శ్రీరాముడు ఆగ్రహము చెందెను. సముద్రమును దగ్ధము గావించెదనని రాముడు బెదరించెను. అప్పుడు సాగరరాజు వచ్చి క్షమించుమని ప్రార్థించెను. శ్రీరామునితో అతడిట్లనెను. ''ఉత్తమ దైవమైన నీవు నాపై ఆగ్రహించితివి. వా అజ్ఞానమునకు క్షమించి సున్నించవలెను. నాపై యీ వానరులచేత సేతువును నిర్మించుము. అది తేలునట్లు చేయగలనని

మాట యిచ్చుచున్నాను''. వానరులు సేతువు నిర్మించగా, వారితో కలిసి రామలక్ష్మణులు లంకలో ప్రవేశించిరి. ఇంతకు పూర్వము సీతను వెదకుటకై వచ్చిన హనుమంతుడు లంకను దగ్ధము గావించెను. ఏమగుల గుంపు వర్ణములతో నిండిన సరస్సును చెల్లాచెదరు గావించినట్లు, వానర సైన్యము అందమైన లంకలోని అనంఖ్యక మైన పూల తోటలను, భవనములను, కోశములను, పశుల గూళ్ళను, ఆటస్థలములను చిందర వందర జేయుచుండెను.

తన నగరములో వానర సైన్యము ప్రవేశించి భీభత్సము కల్గించినందుకు శ్రీరామునిపై రావణుడు మండిపడెను. శత్రువులతో పోరుటకు కుంభ, నికుంభ, ధ్రూమ్రాక్ష, దుర్ముఖ, సురాంతక, నరాంతకులను రావణుడు పంపెను. ఆ తర్వాత రావణుని కుమారుడు సర్వసేనాని యైన ఇంద్రజిత్తు, ప్రహస్తుడు, అతికాయుడు, అకంపనుడు, సోదరుడు కుంభకర్ణుడు, వారిపై యుద్ధమునకు వచ్చిరి. వారందరూ రామలక్ష్మణులచే హతులైరి. సుగ్రీవుడు, హనుమంతుడు, నీలుడు, అంగదుడు, జాంబవంతుడు, యితర వానర ప్రముఖులు రామలక్ష్మణులకు సహాయపడిరి. చివరకు శ్రీరాముని చంపుటకు రావణుడు రణరంగములో ప్రవేశించెను. రామరావణ యుద్ధమును స్వర్గవాసులు తిలకించుచుండిరి. రావణుడు తన రథము నెక్కి రణరంగమున ప్రవేశించినపుడు స్వర్గాధిపతి ఇంద్రుడు తన రథమును మాతాలి సారథ్యములో శ్రీరామునకు పంపెను.

మరపురాని రామరావణ యుద్ధములో చివరకు శ్రీరాముడు ప్రయోగించిన బ్రహ్మాస్త్రముచేత రావణుడు హతుడయ్యెను.

విభీషణుడు, సోదరుడైన రావణునకు, మరణించిన యితర బంధువులకు అంత్యక్రియలు జరిపెను. శ్రీరాముడు విభీషణునకు పట్టము గట్టి, కల్పాంతము వరకు సుఖముగా జీవించునట్లు వరము ప్రసాదించెను. ఆ తర్వాత శ్రీరాముడు సీతను తీసుకుని, లక్ష్మణుడు, సుగ్రీవుడు, హనుమంతుడు, విభీషణుడు అనుసరించగా లంకా పట్టణము వదలి వెళ్ళెను.

శ్రీరాముడు సీతాసమేతముగా అయోధ్యకు యేతెంచెను. వారి రాకకై భరతుడు వేచి చూచుచుండెను. భరతుడు కూడ, అరణ్యములో శ్రీరాముని వలె, పట్టు వస్త్రములు ధరించక నార వస్త్రములు ధరించి సాధు వేషములో నుండుచు వచ్చెను. అన్నగారివలె తాను కూడ నేలపై పవ్వళించుచుండెను. భరతుని తల జడలు కట్టి యుండెను. అయోధ్యా నగరము పొలిమేరలలో నున్న నంది గ్రామములో నివసించుచు, శ్రీరాముని ప్రతినిధిగా అయోధ్యను పాలించుచుండెను. సింహాసనముపై శ్రీరాముని పాదుకలను అతనికి చిహ్నముగా మంచెను.

శ్రీరాముడు తిరిగి వచ్చుచున్నాడన్న వార్తవిని భరతుడు, పాదుకలను శిరస్సుపై ధరించి, నంది గ్రామము విడిచి త్వరగా వెళ్ళి రామ లక్ష్మణులను కలుసుకొనెను. పాదుకలను క్రిందపెట్టి, అశ్రువులు నిండిన నేత్రములతో రాముని పాదములకు నమస్కరించెను. శ్రీరాముని తిరిగి అయోధ్యకు ఆహ్వానించుచూ వైదిక బ్రాహ్మణులు వేద మంత్రములను పఠించుచుండగా, రాముడు భరతుని కౌగిలించుకొనెను.

శ్రీరాముడు, సోదరులతో, నగర పౌరులు వెంటరాగా అయోధ్యలో ప్రవేశించెను. నగర మంతయు ఆనంద కోలాహలముతో నిండియుండెను. శ్రీరాముడు అభ్యంగనము చేసి, పట్టాభిషిక్తుడయ్యెను.

అనేక యాగములు జరిపి, రాజ్యమును సమర్థముగా పాలించెను.

ఒకసారి ఒక పౌరుడు శ్రీరాముని భార్య గురించి చులకనగా మాట్లాడుట వినియుండెను. ఆ పౌరుడు రాము నవహ్యించుకుని యిట్లనెను. ''మరొకరి గృహములో నుండిన భార్యను తన యింటికి తిరిగి రానివ్వరాదు. భార్య యందు మోహము కలిగిన రాముడు సీతను రానిచ్చెను. నేనయితే అట్లు చేసెడి వాడను కాను''. ఇది విన్న రాముడు భార్యను వదలివేయుటకు నిశ్చయించుకొనెను. శ్రీరాముడు తన పౌరులకు ప్రీతి గలుగువట్లు వర్తించుటయే మహారాజుగా తన ప్రథమ కర్తవ్యమని యెంచెను. అప్పుడు సీత గర్భవతిగా నుండెను. ఆమె వాల్మీకి ఆశ్రమము చేరి, అచ్చట యిద్దరు పుత్రులను ప్రసవించెను. వారు కుశలవులు.

పుత్రులను వాల్మీకి సంరక్షణలో వదలి, ఆమె భూమి యందు ప్రవేశించెను. ఇది విని శ్రీరాముడు దుఃఖములో మునిగెను. పాలకుడుగా తనవియైన ప్రత్యేక భావములు ఉండకూడదని అతడు నిశ్చయించెను. అతడు పదునొకండు వేల సంవత్సరములు యీ భూమిపై వరిపాలించి, తిరిగి నిజ స్థానమైన వైకుంఠము ప్రవేశించెను.

113 చంద్రవంశము

నారాయణుని నాభి నుండి సృష్టికర్త బ్రహ్మ ఉద్భవించెను. బ్రహ్మ కుమారుడు అత్రి మహర్షి. ఒకసారి అత్రి మహర్షి ఆనంద బాష్పములు రాల్చగా, ఆ బాష్పముల నుండి ఒక పుత్రుడు జన్మించెను. అతని పేరు సోముడు. అతడు అమృత పుత్రుడు. సృష్టికర్త బ్రహ్మ సోముని ఓషధులకు, నక్షత్రములకు అధిపతిగా నియమించెను. ముల్లోకములను జయించి సోముడు రాజసూయ యాగము చేసెను. అతడు అత్యంత సుందరముగను ఆకర్షణీయముగను ఉండుటచే అతనిని చూచిన వారందరూ ప్రేమించుచుండిరి.

కొంత కాలమునకు అతనిలో గర్వము, అహంభావము పెరిగెను. పర్యవసానముగా అతని ధర్మపరాయణత క్షీణించ దొడగెను. దేవతల గురువైన బృహస్పతికి తార యను అందమైన భార్య కలదు. సోముడు ఆమెను బలవంతముగా తీసుకుపోయెను. అతడు అతి సుందరముగా ఆకర్షణీయముగా నుండుటచే తార అతని ప్రేమను వారించకుండెను. బృహస్పతికి భార్యపై విపరీతమైన మక్కువ. తన భార్యను యిచ్చివేయుమని బృహస్పతి పదే పదే అడిగినప్పటికి, సోముడు నిరాకరించెను.

దీని కారణముగా స్వర్గములో యుద్ధము మొదలయ్యెను. మొదటి నుండి బృహస్పతిపై సద్భావము లేని అసుర గురువు శుక్రాచార్యుడు, యిదే అదను అని తలచి సోముని పక్షము వహించెను. అతనితోబాటు అసురులందరూ సోముని పక్షము వహించిరి. మహాదేవుడు, అంగిరసుని పుత్రుడైన బృహస్పతి పక్షము వహించెను. మహాదేవునికి అంగిరసునిపై చాల గౌరవము కలదు. అంగిరసుని తన గురువుగా పరిగణించెడివాడు. దీనికొక కారణము గలదు. దక్షుడు యజ్ఞము చేయుచున్నపుడు, దక్షుని కుమార్తె మహాదేవుని భార్య అయిన సతీదేవి శరీరమును విడనాడినపుడు, మహాదేవుడు తనను తాను మరచేటంత దుఃఖములో మునిగి యుండెను. అప్పుడు నారాయణుడు మహాదేవుని సముదాయించి, అతని సహజ స్వభావము గుర్తుచేయులకు అంగిరసుని పంపెను. అంగిరసుడు ఆ విధముగా జేసి దుఃఖములో మునిగిన మహాదేవుని రక్షించినందులకు, అతనిపై మహాదేవునకు విశేషమైన గౌరవము కలదు.

ఇంద్రుడు, యితర దేవతలు తమ గురువైన బృహస్పతి పక్షము వహించిరి. యుద్ధము తీవ్రముగా సాగుచుండెను. ఇరుపక్షముల వారు, సోముని అహంభావము కారణముగా, నశింపనున్నట్లు గోచరించెను. ఇది చూసి బ్రహ్మ జోక్యము చేసుకొనుటకు నిశ్చయించెను. మనుమడైన సోముని వద్దకు వెళ్ళి తీవ్రముగా మందలించి, తారను తీసుకువచ్చి బృహస్పతికి అప్పజెప్పెను.

ఆమె గర్భవతిగా నుండుట బృహస్పతి కనుగొనెను. అతని కామెపై విశేషమైన ప్రేమ యుండుటచే, ఆమె తప్పిదమునకు ఆగ్రహించకుండెను. అతడామెతో విట్లనెను, ''నీ గర్భములో శిశువు పెరుగుచున్నాడు. ఎవరి శిశువో నాకు తెలియదు. నీ గర్భము నుండి శిశువును ప్రసరింపుము. నేను అప్పుడు తండ్రి నగుదును. నీవు స్త్రీ వగుటచేత నిన్ను శపించను. భయపడకుము''. శిశువు జన్మించెను. పుట్టిన మగ శిశువు చాల అందముగా నుండెను. బృహస్పతికి ఆ శిశువుపై అనురాగ మెక్కువయ్యెను. సోమునకు కూడ ఆ శిశువుపై అనురాగ ముండెను. సోముడు, తన శిశువని బృహస్పతితో వాగ్వాదము పెట్టుకొని శిశువును తన కిమ్మని కోరెను. దేవతలు, ఋషులు తారను ప్రశ్నించిరి. కాని సిగ్గు అవమానము ముంచుకురాగా, ఆమె బదులు చెప్పకుండెను. కొత్తగా పుట్టిన శిశువు మాట్లాడ మొదలుపెట్టి యిట్లనెను. ''నీవు యేల బదులు చెప్పవు? నీ భర్త యెడల అవిధేయతతో ప్రవర్తించితివి. నా గురించిన సత్యమును అతడు తెలుసుకొనదలచినపుడు నీవు మాట్లాడకుంటివి. నేనెవరో చెప్పుము''. ఆమెను ప్రక్కకు తీసుకువెళ్ళి రహస్యముగా ఆమె నుండి సత్యము తెలుసుకొనుటకు బ్రహ్మ ప్రయత్నించెను. ఆమెను పదే పదే అడుగగా, చివరకు నెమ్మదిగా తడబడుతూ, సోముడు (చంద్రుడు) శిశువు తండ్రియని చెప్పెను. ఆ శిశువును చంద్రుడు తీసుకువెళ్ళెను. కొత్తగా పుట్టిన శిశువు సత్యమును తెలుసుకొన గోరినందులకు బ్రహ్మ అతని ధర్మ పరిత్యాగమున కచ్చెరువందెను. ఆ శిశువు మహాజ్ఞాని యని యెంచి బ్రహ్మ ఆ శిశువుకు 'బుధు'డని నామకరణము గావించెను. బుధుడనగా తెలుసుకొనువాడు లేక జ్ఞానవంతుడు.

సూర్య వంశమునకు మూలపురుషుడు, వైవస్వతుని పుత్రుడు అయిన శ్రాద్ధదేవునకు చాల కాలము వరకు సంతానము లేకుండెను. అతడు గురువైన వసిష్ఠుని యజ్ఞము చేసి మైత్రావరుణులను ప్రార్థించవలసినదని కోరెను. అతని భార్య పుత్రికను బడయగోరెను. యజ్ఞము గావించుచున్నపుడు, తన కోరిక ఫలించునట్లు చేయమని ఆమె హోతను కోరెను. ఆమె కోరినట్లుగా హోత యజ్ఞము జరిపించెను. ఆమెకు పుత్రిక జన్మించెను. రాజునకు యిది నిరాశ కలిగించెను. అతడు వసిష్ఠుని యిరెట్లు జరిగెనని ప్రశ్నించెను. వసిష్ఠుడు, మహారాణి కోరికపై హోత మంత్రములను మార్చి, ఆమెకు పుత్రిక జన్మించునట్లు చేసెనని చెప్పెను. ఆమెకు పుట్టిన బిడ్డ పేరు 'ఇళ'. పుట్టిన బిడ్డను బిడ్డడుగా తన తపశ్శక్తిచేత మార్చవచ్చునని, వసిష్ఠుడు రాజునకు తెలిపెను. వసిష్ఠుని తపశ్శక్తిచేత ఆ బాలిక బాలుడుగా మారెను. రాకుమారునికి సుద్యుమ్నుడని పేరు పెట్టిరి.

ఒక పర్యాయము రాకుమారుడు వేటకై ఉత్తర దిక్కుగా వెళ్ళెను. మేరు పర్వత పంక్తులందు ఒక వెచ్చని వృక్షముల పాదలో సుద్యుమ్నుడు తన అనుయాయులతో ప్రవేశించెను. ప్రవేశించిన వెంటనే అతడు స్త్రీగా మారెను. అతని అనుయాయులకు, గుర్రమునకు కూడ యట్లే జరిగెను. ఇట్లు జరుగుటకు మహాదేవుని శాపమే కారణము.

ఒకప్పుడు మహాదేవుని పూజించుటకు ఋషులు అరణ్యమునకు వచ్చిరి. మహాదేవుడు ఆ అరణ్యములో వసించుచుండెను. ఎప్పటివలెనే, పార్వతి మహాదేవునితో అరణ్యము నందుండెను. మహాదేవుని చూడవలెనను

ఆశ్రమముతో ముందుగా తెలియబరచకుండ, పార్వతీ పరమేశ్వరులు ఉండు ప్రదేశమున ప్రవేశించిరి. పార్వతి మహాదేవుని ఒడిలో వివస్త్రయై కూర్చుండెను. ఋషులు ప్రవేశించుట చూచి, ఆమె సిగ్గుతో అక్కడ పడియున్న వస్త్రమును కప్పుకుని లేచి వెళ్ళిపోయెను. ఋషులు ఇరకాటపు పరిస్థితిలో పడి, అక్కడ నుండి వారు నర నారాయణుల ఆశ్రమమునకు వెళ్ళిరి.

తన భార్యను సముదాయించుటకు మహాదేవుడు యిట్లు శపించెను. ''ఈ అరణ్యములో ప్రవేశించు వారు స్త్రీలుగా మారెదరు''. ఆ శాపము చేత పురుషులెవరూ ఆ అరణ్యములో ప్రవేశించకుండిరి. వసిష్ఠుడు, రాకుమారునికి సహాయము చేయవలసినదని మహాదేవుని ప్రార్థించెను. అప్పుడు, మహాదేవుడు, ఆ రాకుమారుడు ఒక నెల పురుషుడుగను, తరువాత నెల స్త్రీగను, తిరిగి ఒక నెల పురుషుడుగను యిట్లు తన కుమారునకు రాజ్యము నిచ్చివేసి అడవికి వెళ్ళి తపమాచరించువరకు జీవించగలడని చెప్పెను.

సుద్యుమ్నుడు అరణ్యములో స్త్రీ రూపముతో సంచరించుచున్నపుడు, సోముని పుత్రుడైన బుధుడు ఆమె అందమునకు మెచ్చి ప్రేమలో పడెను. ఆ సమయమున సుద్యుమ్నుడు ఇళగా నుండెను. ఇళా బుధులకు ఒక పుత్రుడు కలిగెను. ఆ కుమారునకు పురూరవుడని పేరు పెట్టిరి. చంద్రవంశములో అతడు మొట్టమొదటి మహారాజు.

114 పురూరవుడు

పురూరవునకు తండ్రి వివేకము, పితామహుడైన సోముని సౌందర్యము సంక్రమించెను. సుద్యుమ్నుడు రాజ్యమును పురూరవునకు అప్పగించి అరణ్యమునకు వెళ్ళగా, పురూరవుడు చక్కగా రాజ్య పరిపాలనము చేయుచుండెను. పురూరవుని కీర్తి వాలుగు దిక్కులను వ్యాపించెను.

ఒకసారి ఇంద్రుని సభలో నారదుడు, పురూరవుని సౌందర్యమును, ఔదార్యమును, ధర్మపరాయణతను కొనియాడెను. రాజులకు ఉండవలసిన గొప్ప సద్గుణము లన్నియూ పురూరవునిలో కలవని పలికెను. నారదుడు పురూరవుని గుణములను శ్లాఘించగా, నాట్యసుందరి ఊర్వశి నారదుని మాటలను విని పురూరవునిపై మమత పెంచుకొనెను. పురూరవునిపై ప్రేమతో భూలోకమునకు వచ్చెను. ఆమె పురూరవుని వద్దకు వెళ్ళి అతని సౌందర్యమునకు దిగ్భ్రాంతి చెందెను. పురూరవుడు ఊర్వశి సౌందర్యమును గ్రోలుచుండెను. అతి సరళముగా అతడామెతో యిట్లనెను. ''దయచేసి కూర్చొని, నీకు సంతోషము చేకూర్చుటకు నేనేమి చేయవలెనో చెప్పుము''. ఆమె మౌనముగా విలిచి యుండెను. ఆమె నేత్రములు యెన్నో విషయములు తెలుపుచున్నట్లుండెను. ఆమె రాజుపై బరపిన దరహాసముతో కూడిన దృక్కులను చూచి, తనపై ఆమెకు అపేక్ష కలదని పురూరవుడు భావించి యిట్లనెను. ''నీ అందమునకు నేను ముగ్ధుడనైతిని నీవు నా భార్యవు కాగలవా?''

ఊర్వశి యిట్లు జవాబిచ్చెను. ''నీవంటి అపురూప సౌందర్యవంతుడు నా యెదుట నిలిచి నన్ను భార్యగా స్వీకరించ దలచినచో, నేమి కాదనగలనా? ఈ భూలోకములోగాని, స్వర్గలోకములోగాని నీ సౌందర్యమునకు ముగ్ధులుగాని స్త్రీలు ఉండరని నా అభిప్రాయము. నా మనస్సు, నేత్రములు నీ పరమైనవి. నా హృదయము ప్రేమతో ఉప్పొంగగా నీకడకు వచ్చితిని. కాని నన్ను భార్యగా పొందుటకు నీవు రెండు షరతులను పాటించవలసి

యున్నది''.

రాజు యిట్లనెను. ''ఆజ్ఞాపించు, ప్రేమ సుందరీ! నీవు యేది చెప్పినను చేయుటకు సిద్ధముగా నున్నాను''. ఆమె యిట్లనెను. ''ఇవి నా పెంపుడు మేకలు. వాటిని రక్షించవలెను. వాటికి యెటువంటి హానియు కలుగదని నీవు మాట యివ్వవలెను. రెండవ నిబంధన: సంగమించునపుడు తప్ప నిన్ను వివస్త్రునిగా నేనెన్నడూ నిన్ను చూడకూడదు. నేను నెయ్యి తప్ప యింకేదియు భుజించను''.

రాజు ఆమె నిబంధనలన్నిటినీ అంగీకరించెను. వారు భార్యాభర్తలైరి. చాల కాలము వారు యీ భూలోకము నందు, స్వర్గలోకమునందు, వనములందు నంచరించి ఆనందముగా కాలము గడుపుచుండిరి. కుబేరుని చైత్ర వనములో వారు తరచు కాలము గడపుచుండెడివారు.

ఊర్వశి లేని స్వర్గము విధ్వంసముగా నున్నట్లు ఇంద్రునకు గోచరించెను. ఆమెను తిరిగి స్వర్గమునకు రప్పించుటకు అతడు నిశ్చయించుకొనెను. ఒకరోజు పురూరవుడు ఊర్వశి గాఢముగా నిద్రించు సమయ మున, ఇంద్రుడు పంపగా గంధర్వులు వచ్చి మేకలను అపహరించిరి. వాటిని తోలుకుని గంధర్వులు వెళ్ళుచున్నపుడు అవి అరచిన అరుపులకు వారికి తెలివి వచ్చెను. ఊర్వశి మతిచెడిన దానివలె నుండెను. విచారములో నున్న ఊర్వశి పురూరవుని మేల్కొలిపి, అతనిని పరుషముగా నిందించెను. ఆమె అతనితో యిట్లనెను. ''నీవు గొప్ప వీరుడవని తలంచి నేను తెలివి తక్కువ దానినైతిని. నా పెంపుడు మేకలను రక్షించగలవని నమ్మినాను. వానిని యిప్పుడు అపహరించినారు. నీలో మగతనమే లేదు. వెలుగు ఉండినప్పుడే నీవు మగతనము ప్రదర్శింతువు. రాత్రి ఆడువారివలె నిద్రపోవుచు బయటకు వెళ్ళుటకు ధైర్యములేని పిరికిపందవు. నా మేకలను రక్షింపలేకపోతివి. నన్ను మోసగించినావు''.

ఆమె పరుష వాక్కులను విన్న రాజు మంచము నుండి ఉరికి, కత్తి తీసుకుని దొంగలను పట్టుకొనుటకు బయటకు వెళ్ళెను. అతని శరీరముపై వస్త్రములు లేవు. అదే సమయములో, ఇంద్రుని మాయోపాయముచేత ఆకాశమున ప్రకాశవంతమైన మెరుపొకటి మెరసెను. గంధర్వులు మేకలను వదలిపెట్టి అదృశ్యమైరి. వివస్త్రుడైన రాజును చూచిన ఊర్వశి కూడా అదృశ్యురాలయ్యెను. తిరిగి వచ్చిన రాజు ఆమె లేకుండుట కనుగొనెను.

ఊర్వశి లేని జీవితము పురూరవునకు దుర్భరముగా నుండెను. భూలోకమంతయు ఆమెను వెదకుచు తిరుగజొచ్చెను. సరస్వతీ నదీ తీరమునకు వెళ్ళగా, అక్కడ ఊర్వశి సఖుల నైదుగురిని అతడు చూచెను. ఆమెకు అతని సందేశ మీ విధముగా నుండెను. ''ప్రియా! నన్ను విడిచి వెళ్ళకుము. నన్ను క్రూరముగా హింసింపకుము. నాతోనే యుండుము. నీ కొరకైయీ విధముగా తిరుగుచుంటిని. ఒకప్పుడు నిన్ను ప్రేమించిన నా యీ శరీరము శిథిలము కానున్నది గ్రద్దలు, తోడేళ్ళు నా శరీరమును తినగలవు''

ఊర్వశి సమాధానము యీ విధముగా నుండెను. ''అబద్ధము లాడకుము. తోడేళ్లు నిన్ను తిని యుండనవసరము లేదు. ఆడువారిని నమ్మరాదని నీవు యింకను గ్రహించలేదా? వారికి దేనిపైనమగాని, యెవరి యందుగాని శాశ్వతమైన ప్రేమ యుండదు. వారి హృదయములు తోడేళ్ళ వంటివి. వారు కరుణారహితులు, క్రూరులు, హృదయము లేని వారు, ఓర్పు లేనివారు, వారి కోర్కెలను తీర్చుకొనులలో బహు మొండివారు. వారిని నమ్మిన ప్రియుని, భర్తను, సోదరుని, యెవరినైనను, యేదో ఒక నెపము మీద చంపుటకు వెనుకాడరు. అది వేరే విషయము, అదంతయు వదలిపెట్టుము. ఈ సంపత్సరాంతమున నీవు

నన్ను కలుసుకుని ఒక రాత్రి గడపగలవు. అప్పుడు నీకు పుత్రుడు సమకూరును''.

ఆమెను తిరిగి కలుసుకొనబోతున్నానని, ఆమె శిశువుతో మన్నరని, ఆ శిశువు తన సింహాసనమునకు వారసుడగునని తెలుసుకుని ఉత్సాహముతో గంతులు వేసెను. ఆమె చెప్పినట్లుగనే, ఒకరోజు రాత్రి ఆమె పురూరవునితో గడిపెను. ఆమె వెళ్ళిపోవు సమయము రాగానే, అతనికి విచారముగ నుండెను. ఊర్వశి యిట్లు చెప్పెను. ''గంధర్వులను ప్రార్థింపుము. వారు మనలను యేకము గావింతురు''.

పురూరవుడు గంధర్వులను ప్రార్థించెను. అతనికి ఒక అగ్ని పాత్రను యిచ్చి యిట్లు పలికిరి. ''ఈ అగ్ని పాత్రతో మేము చెప్పినట్లు మంత్ర విధులను గావింపుము. నీవు తిరిగి ఊర్వశిని చేరగలవు''.

అతడు చెట్టుక్రింద ఆ పాత్రను పూజ్చి, ఆ రాత్రి అంతయు ఆమెను గురించి ఆలోచించుచుండెను. ఆ రాత్రి స్వప్నములో మూడు వేదములను గాంచెను. ఉదయమున తాను పాత్రను పూజ్చి పెట్టియున్న ప్రదేశమునకు వెళ్ళెను. గంధర్వులు చెప్పినట్లుగా అతడు అరణులను తీసుకుని ఒక దానితో నొకటి రాపిడి చేసెను. అట్లు రాపిడి చేయగా అగ్ని ఉద్భవించెను. అగ్ని మూడు రూపములు ధరించెను. ఈ మూడును మూడు వేదములకు ప్రతినిధులు. అవి: గార్హపత్యము, ఆహవనీయము, దక్షిణాగ్ని.

అగ్ని సాక్షిగా అతడు నారాయణుని పూజించి, తన కోరికను ప్రసాదింపుమని ప్రార్థించెను.

పురూరవుని కోరిక సిద్ధించెను. అతడు గంధర్వుల నివాస స్థలము చేరి ఊర్వశిని తిరిగి పొందెను.

115 పరశురాముడు

పురూరవుని కుటుంబములో గాధియను మహారాజు జన్మించెను. అతని పుత్రిక సత్యవతి. రుచీకుడను బ్రాహ్మణుడు గాధి మహారాజు వద్దకు వచ్చి, సత్యవతిని తనకిచ్చి వివాహము చేయమని కోరెను. రాజు రుచీకునితో నిట్లనెను. ''నీవు నా కుమార్తెను వివాహమాడవలెనన్న, ఒక వెయ్యి అశ్వములను నాకు కానుకగా నియ్యవలెను; ఆ అశ్వములు చంద్రునివలె పాలతెలుపు శరీరము, నల్లని చెవులను కలిగి యుండవలెను. నా కుమార్తెపై నీకు యెనలేని ప్రేమ యున్నచో యీ కన్యాశుల్కమును నీవు యివ్వగలవు. ఈ విధముగా శుల్కము తీసుకొనుట మాకు ఆచారము కాదు. కాని నా పుత్రికపై నీకు యెంతవరకు ప్రేమ ఉన్నదో తెలుసుకొనగోరి యీ శుల్కము నడుగుచున్నాను''. రుచీకుడు సాగరరాజైన వరుణుని కడకేగి తనకు సహాయము చేయవలసిన దని ప్రార్థించెను. రుచీకుడు వేయి అశ్వములతో తిరిగి వచ్చి వాటిని గాధిరాజు కొసగి, సత్యవతిని తనకిచ్చి వివాహము చేయుమనెను. గాధిరాజు సంతుష్టుడై, తన కుమార్తెకు తగిన వరుడు లభించెనని తలచి ఆమెను రుచీకునికిచ్చి వివాహము చేసెను.

గాధి రాజునకు పుత్రులు లేకుండిరి. రుచీకునకు కూడ పుత్రుడు కలుగలేదు. గాధి భార్య, సత్యవతి యిద్దరూ తమకు సంతానము కలుగునట్లు సహాయపడవలెనని రుచీకుని కోరగా, అతడందులకంగీకరించెను.

వారికొరకు, మంత్రములచే పునీతమైన జలమును రెండు మట్టి పాత్రలలో నుంచెను. ఒకటి రాజు భార్య

కొరకు. ఆ పాత్రలోని జలము త్రాగిన స్త్రీకి క్షత్రియ గుణములు కలిగిన పుత్రుడు కలుగునట్లు రుచీకుడు మంత్రించెను. తన భార్య కొరకు రెండవ పాత్రలోని జలమును బ్రాహ్మణ గుణములు కలిగిన పుత్రుడు జన్మించునట్లు మంత్రించెను ఆ రెండు పాత్రలను ఆశ్రమములో నుంచి, రుచీకుడు ప్రాతఃస్సంధ్యావందన విధులు వెరవేర్చుటకు నదీ తీరమునకు వెళ్ళెను

ఆ ఇరువురు స్త్రీలు ఆశ్రమములో తన కొరకై యుంచిన రెండు పాత్రలను చూచిరి. గాధి రాజు భార్య, రుచీకుడు తన భార్య యెడల సహజముగా పక్షపాతముతో నుండగలడని అనుమానించెను. సత్యవతి కుద్దేశించిన పాత్ర జలము, తన కుద్దేశించిన దానికన్న మెరుగుగా నుండగలదని తలపోసెను. తన పుత్రుడు, మనుమని కన్న ఉత్తముడుగా నుండవలెనని తలంచెను. అందుచేత ఆమె కుమార్తెతో యీ పాత్రలను తారుమారు చేసినను యెటువంటి హాని జరుగబోదని, రెండును కూడ పుత్రులను ప్రసాదించుటకేయని చెప్పెను. సరళ స్వభావురాలైన సత్యవతి అట్లే కానిమ్మని పలికెను రుచీకుడు తిరిగి వచ్చేలోపల వారా పాత్రలలోని జలమును త్రాగిరి ఆ తర్వాత సత్యవతి తన భర్తతో తల్లి సలహాపై ఆ పాత్రలను తారుమారు చేసినట్లు చెప్పెను తల్లీ కుమార్తెల తెలివితక్కువ తనమునకు అతడు కోపగించెను

''నాతో చెప్పకుండ మీరిద్దరూ యీ విధముగా యెందుకు చేసిరి?'' అని రుచీకుడు పలికెను. ''మీరిద్దరూ పుత్రులు కావలెనని కోరగా ఆమెకు క్షత్రియ గుణములుకల బాలుడు జన్మించునట్లును, నీకు బ్రాహ్మణ గుణములుకల పుత్రుడు జన్మించునట్లును నేను ఆ రెండు పాత్రలలోని జలమును మంత్రించితిని అది యిప్పుడు తారుమారైనది నీకు కలుగబోయే తమ్ముడు సాధు పురుషుడుగను, నీ కుమారుడు వీరుడైన క్షత్రియుడుగను ఉందురు'' ఈ విషయము సత్యవతిని కలవరపరచెను ఆమె భర్త పాదములపైబడి యేదో ఒక విధముగా తిరిగి మార్చమని కోరెను. రుచీకు డిట్లనెను. ''నేను ఒటి మాత్రము చేయగలను ఒక తరము తర్వాత జరుగునట్లు చేయగలను నీ పుత్రుడు సరళ స్వభావము కలిగియుండును, కాని నీ మనుమడు క్షత్రియ గుణములు కలవాడై యుండును''

సత్యవతికి కుమారుడు పుట్టెను అతని పేరు జమదగ్ని అతడు సాధుత్వము మూర్తీభవించినట్లుండెను తల్లివలె అతి సరళముగా, ఆప్యాయముగా నుండెను సత్యవతి మరణించినపుడు, ఆమె కౌశికి నదిగా రూపొందెను ఆ నది లోకమునంతను పునీతము గావించునదిగా ప్రసిద్ధికెక్కెను

జమదగ్ని రేణుకను వివాహమాడెను వారికి అయిదుగురు పుత్రులు కలిగిరి. వారు — వసుమనుడు, వసువు, వసుషేణుడు, రుమణ్వంతుడు, రాముడు వీరిలోడైన రాముడు క్షత్రియ గుణములు కలిగి యుండెను కాని అతడు తరువాత కాలములో క్షత్రియ ద్వేషిగా పేరుగాంచెను అతడు, పాపపూరితమైన హైహయ రాజుల నుండి యీ లోకమును రక్షించుటకు, భగవంతుని అవతారముగా వెలసెనని చెప్పుచుందురు భార్గవ రాములో రాజస తామస గుణము అధికముగా నుండెను తనకు గౌరవము చూపక అవమానించిన వారిని, అదెంత స్వల్పమైనను, తీవ్రముగా శిక్షించుచుండెను సహజముగా అతడు క్షత్రియుడు కాని పుట్టుకచే బ్రాహ్మణుడగుటచేత, బ్రాహ్మణులను గౌరవించని క్షత్రియులను శిక్షించుచుండెను

116 కార్తవీర్యుడు

హైహయ దేశము రాజు కార్తవీర్యార్జునుడు. అతడు నారాయణుని అంశమైన దత్తాత్రేయుని కొలిచెను. అతనికి వేయి బాహువులు. అతని నెవరూ జయింపలేకుండిరి. అతడు చాల శక్తిమంతుడు. లోకములో మిక్కిలి బలపరాక్రమములు కలవాడని ప్రసిద్ధిగాంచెను. ఈ గుణములు అతనిలో అహంభావమును పెంచెను. ఒకసారి అతడు నర్మదా నదిలో భార్యలతోగూడి స్నానము చేయుచుండెను. అతడు తన వేయి బాహువుల శక్తితో నదీ ప్రవాహము నరికట్టి స్తంభింపజేసెను. నదికి అవతలిగట్టున రావణుడు గుడారములో నుండగా నదీజలము చేత ఆ గుడారము తడిసెను. దీనికి కారణభూతుడు హైహయ రాజైన కార్తవీర్యార్జునుడని తెలుసుకొని, రావణుడు సహింపలేకపోయెను. రావణుడు కార్తవీర్యార్జుని సమీపించి అతడి నవమానించుటకు ప్రయత్నించెను. కాని కార్తవీర్యార్జునుడు రావణుని తన భార్యల సమక్షములో పట్టుకుని నవ్వులపాలు జేసెను. రావణుని బందీగా చేసి మాహిష్మతీ నగరములో కొంతకాలముంచి, తీవ్రముగా అవమానించిన పిదప విడిచిపుచ్చెను.

ఒకసారి కార్తవీర్యుడు అరణ్యములో వేటాడుచు సంచరించుచుండెను. అట్లు సంచరించుచున్న కార్తవీర్యుడు కాకతాళీయముగా జమదగ్ని ఆశ్రమము ప్రవేశించెను. తన ఆశ్రమమందున్న గోవు కామధేనువు సహాయముతో కార్తవీర్యార్జునుని అతని పరివారమును జమదగ్ని ఆదరించి వారిని సంతుష్టిపరచెను. కామధేనువు శక్తిసంపదలకు కార్తవీర్యుడు ముగ్ధుడయ్యెను. అటువంటి కామధేనువును పొందిన జమదగ్నిపై అసూయ కలిగెను. అతడు ఆశ్రమము విడిచి వెళ్ళునపుడు తన పరిచారకులను కామధేనువును దొంగిలించి నగరమునకు తరలించుకు రమ్మని చెప్పెను. అతని ఆజ్ఞను శిరసావహించి, దీనముగా అంబాయని అరచుచున్న కామధేనువును మాహిష్మతి నగరమునకు తరలించుకు పోయిరి. ఇంతలో ఆశ్రమమునకు తిరిగి వచ్చిన భార్గవరాముడు కామధేనువును అపహరించిన విషయము తెలుసుకొనెను. క్రర దెబ్బతిన్న త్రాచుపాము వలె బుస్సుమని యెగసెను. అతడు తన గండ్రగొడ్డలిని, విల్లు, అమ్ములను తీసుకుని మాహిష్మతి నగరముపైకి వెళ్ళెను.

నగరము సమీపించుచున్న కార్తవీర్యుడు, భార్గవరాముడు తనను వెంబడించుట జూచెను. ఇదివరలో అతడు భార్గవరాముని చూచియుండలేదు. లేడి చర్మము ధరించిన బ్రాహ్మణునివలె భార్గవరాముడు ప్రకాశించుచుండెను. అంతవరకు మాత్రమే బ్రాహ్మణుని పోలికలు. కాని యీ బ్రాహ్మణుడు విల్లు, అమ్ములు ధరించి యుండెను. పైగా భుజముపై గండ్రగొడ్డలి కలదు. ప్రళయకాలమందు ప్రకాశించు తీక్షణమైన సూర్యునివలె మండెను. తనతో యుద్ధము చేయుటకు భార్గవరాముడు వచ్చెనని కార్తవీర్యుడు తంచి, పదిహేడు అక్షౌహిణుల సైన్యమును పంపెను.

ఏకాకిగా కార్తవీర్యార్జుని సైన్యమును భార్గవరాముడు హతము గావించెను. సైన్యమంతయు నాశనమగుట జూచి, కార్తవీర్యుడు రణరంగములో ప్రవేశించెను. అతని అయిదువందల బాహువులలో అయిదువందల ధనుస్సులుండెను. మిగిలిన అయిదువందల బాహువులు అమ్ములను ధనుస్సుల నుండి విడిచి పెట్టుచుండెను. కాని భార్గవరాముడు ఆ బాణములమ త్రుంచివేసెను. అంతట కార్తవీర్యుడు రాళ్ళను వృక్షములను విసరగా, అతని బాహువులను తన గండ్రగొడ్డలితో నరికివేసెను. ఒక క్షణము తర్వాత కార్తవీర్యుని శిరస్సును నరికివేసెను. కార్తవీర్యుని పదివేలమంది పుత్రులు తమ తండ్రి మరణమునకు దిగ్భ్రాంతులై భయముతో ఆ ప్రదేశము విడిచి పారిపోయిరి.

భార్గవరాముడు కామధేనువును దూడను తీసుకుని ఆశ్రమమునకు తిరిగి వచ్చెను. జమదగ్ని యుద్ధ విశేషములను, కార్తవీర్యుని మరణమును వివి యుండెను. కొంతసేపు మౌనము వహించి తర్వాత యిట్లనెను. వత్సా, రామా! క్షత్రియుని చంపుట మహాపాపము. నీ కోపమే నీ లోపము. క్షమ వహించి యుండవలెను. ఈ క్షమాగుణము వలననే బ్రాహ్మణులను యితరులు గౌరవింతురు. క్షమాగుణము వలన వారి ముఖములు తేజోవంతములై యుంటున్నవి. బ్రాహ్మణులు భగవంతునికి ప్రీతిపాత్రులగుటకు వారి ఓర్పు కారణము. కార్తవీర్యుడు ఉత్తమ క్షత్రియుడు. అతడు నీచే హతుడైనాడు. ఈ పాపము బ్రహ్మ హత్యా పాపముకన్న గొప్పది. పుణ్యనదీ తీరములను సందర్శించుటవలన యీ పాపము పరిహారము కాగలదు. ఒక సంవత్సర కాలము తీర్థములన్నిటినీ సందర్శించి తిరిగి రమ్ము''. ''అట్లే చేయుదును'' అని భార్గవరాముడు పలికి పుణ్య నదీ తీర్థములను సందర్శించుటకు వెడలెను.

సంవత్సరము తర్వాత భార్గవరాముడు పుణ్య తీర్థయాత్రలు ముగించుకుని తిరిగి వచ్చెను. అతని రాకకు తల్లిదండ్రులెంతో సంతోషించిరి. ఒకసారి జమదగ్ని భార్య రేణుక, మంచినీరు కొనితెచ్చుటకు ప్రతిదినము వలె ఆ దినము కూడ నదీతీరమునకు వెళ్ళెను. అచట చిత్రసేనుడను గంధర్వుడు అప్సరసలతో కూడి జలక్రీడ సల్పుచుండెను. రేణుక ఆ గంధర్వుని చూచి తనలో యిట్లు తలపోసెను. ''ఆహా! ఎంతటి సౌందర్యవంతుడితడు''. ఆరోజు ఆమె ప్రతిదినముకన్న మరికొంతకాలము నది ఒడ్డున గడపెను. ఆమె తిరిగి ఆశ్రమమునకు వచ్చునరికి హోమమొనర్చు సమయము దాటెను. ఆలస్యముగా వచ్చినందుకు తన భర్త ఆగ్రహించగలడని, సంకోచముతో ఆమె ఆశ్రమములో ప్రవేశించెను. మంచినీటి పాత్రను అతని పాదముల వద్ద నుంచి ఆమె చేతులు జోడించి నిలుచుండెను. జమదగ్ని మహర్షి తన జ్ఞాన నేత్రముతో ఆమె ఆలస్యమునకు కారణము గ్రహించెను. కొద్ది విముషములే అయినప్పటికీ, ఆమెకు మానసికముగా పాపపు తలంపులు కల్గినందుకు జమదగ్ని ఆగ్రహించెను. ఒక పరపురుషుడు తన భర్తకన్న సౌందర్యవంతుడనే ఆలోచన కలుగుట పాపము. అతడు తన పుత్రులను పిలిచి వారితో యిట్లనెను. ''ఈమె పాపము చేసినది. తక్షణమే ఆమెను సంహరింపుడు''. పుత్రులు సంకోచించిరి. ఆగ్రహముతో ఆజ్ఞాపించిన తండ్రి మాటలను విని, తమ తల్లిని సంహరించుటకు వారు సంకోచించిరి. అపుడు జమదగ్ని తన కనిష్ఠ పుత్రుడైన భార్గవరాముని పిలిచి, ''నీ తల్లిని, సోదరులను సంహరింపుము. ఇది నా ఆజ్ఞ'' అని పలికెను. అతడు ఒక క్షణమైనను సంకోచింపక, తండ్రి ఆజ్ఞ మేరకు తల్లిని సోదరులను సంహరించెను. జమదగ్ని సంతోషించి భార్గవరాముని మెచ్చుకొని యిట్లనెను. ''కుమారా! నా ఆజ్ఞను నీవు తక్షణమే నెరవేర్చినందుకు నిన్ను మెచ్చుకొనుచున్నాను. నీవు యేదైన వరము నడుగుము. నేను నీకు ప్రసాదించెదను''.

భార్గవ (పరశు) రాముడు తండ్రి పాదములపైబడి యిట్లనెను. ''తండ్రీ! నా తల్లి సోదరులు తిరిగి సజీవులు కావలెనని నా కోరిక. అంతేకాక, వారికి జరిగిన విషయము స్మృతి యందుండ కూడదు''. తండ్రి జమదగ్నికి భార్యపై, యితర పుత్రులపై కలిగిన ఆగ్రహము అదృశ్యమయ్యెను. అతని చివరి కుమారుడు కోరిన వరమును ఆనందముతో ప్రసాదించెను. వారు నిద్ర నుండి లేచినట్లు లేచిరి. జరిగిన దేమియు వారికి తెలియకుండెను.

ఇట్లుండగా, తమ తండ్రిని సంహరించిన పరశురామునిపై కార్తవీర్యార్జునుని పుత్రులు ద్వేషము పెంచుకొనుచుండిరి. ఒకసారి పరశురాముడు తన సోదరులతో అడవికి వెళ్ళినపుడు, కార్తవీర్యుని కుమారులు జమదగ్ని ఆశ్రమమునకు వచ్చిరి. ముసలివారైన రేణుకా జమదగ్నులు మాత్రమే యింట నుండుట గమనించి, వారు యిదే తగిన సమయమని తలపోసిరి. జమదగ్ని అగ్నిహోత్రము ముందు కూర్చుని యుండగా, రేణుక

భర్తకు సహాయపడుచుండెను. కార్తవీర్యుని కుమారులు కత్తులు దూసి వేగముగా జమదగ్నిని సమీపించిరి. వారేమి చేయనున్నారో రేణుక గ్రహించెను. ఆమె, తన భర్తను సంహరింపవందని కార్తవీర్యుని కుమారులను వేడుకొనెను. కాని వారు వినకుండిరి. భగవంతుని ధ్యానించుచున్న జమదగ్ని తలమ వారు నరికివేసిరి. వారు తలచిన కార్యము సమాప్తి అయిన తక్షణమే అక్కడ నుండి వారు పారిపోయిరి.

రేణుక ''రామా! రామా!'' యని గట్టిగా అరచెను. ఆమె ఆర్తనాదము దూరము నుండి వినిన పరశురాముడు పరుగువరుగున ఆశ్రమమునకు తిరిగి వచ్చి జరిగిన ఘోరమును కనులార చూచెను. మరణించిన తండ్రినొక సారి వీక్షించెను, సర్వస్వము తన సోదరులకు వదలిపెట్టి, గండ్రగొడ్డలిని చేతబట్టుకుని వడివడిగా ఆశ్రమము నుండి వెళ్ళెను. ఆ క్షణములో అతడు క్షత్రియులనందరినీ సంహరింప నిశ్చయించుకొనెను. అతడు మెరపు వేగముతో మాహిష్మతీ నగరము చేరెను. కార్తవీర్యుని పుత్రుల సందరినీ అతి సులభముగా సంహరించెను. పరశురాముని ప్రతీకార తీక్షణతకు వారేమియు చేయలేక నిస్సహాయులైరి. వారి తలలను నరికివేసి వాటిని గుట్టగా ప్రోగుచేసెను. నగరమంతయు ధ్వంసమై రక్తము కాలువలు కట్టి ప్రవహించెను.

పరశురాముని ఆగ్రహము ఉపశమించలేదు. అతడు లోకమంతయు సంచరించెను. క్షత్రియులను సంహరించుటయే అతని ధ్యేయము. లోకమంతయు యిరువది యొక్క పర్యాయములు సంచరించి, క్షత్రియుల సందరినీ సంహరించి, వారి రక్తముతో అయిదు సరస్సులు నిండునట్లు చేసెను. ఆ అయిదు సరస్సులు శమంత పంచకమను పేరు పొందెను. శమంత పంచకము వద్ద తన తండ్రికి అంత్యక్రియలు జరిపెను. పరశురాముడొక్కడే తన తండ్రికి జలమునకు బదులుగా రక్తముతో తర్పణము వదలి అంత్యక్రియలు జరిపెను.

అనేక క్షత్రియులను సంహరించిన పాపమును కడిగి వేసుకొనుటకు పరశురాముడు యజ్ఞములు జరిపెను. పాపభూయిష్ఠులైన హైహయ రాజుల నుండి లోకమును రక్షించుటకు భగవంతుడు పరశురాముడుగా అవతరించెనని చెప్పుదురు. తరువాత మన్వంతరములో సప్తర్షులలో పరశురాము డొకడని చెప్పుదురు.

117 కౌశికునకు వసిష్ఠుని ఆతిథ్యము

పురూరవునకు ఆరుగురు పుత్రులు, వారిలో జ్యేష్ఠుడు అయువు. అతని వారసులలో నహుషుడు, అతని పుత్రుడు యయాతి, తర్వాత పూరు చక్రవర్తి. ఈ వంశము వారందరు పౌరవులుగా ప్రసిద్ధికెక్కిరి.

పురూరవుని కనిష్ఠపుత్రుడు విజయుడు. విజయుని కుమారుడు భీముడు. కాంచనుడు భీముని కుమారుడు. కాంచనుని కుమారుడు జహ్నువు. గంగానది భగీరథుని వెంట వెళ్ళుచున్నపుడు, జహ్నువు గంగానదిని త్రాగివేసెను. జహ్నువు కుమారుడు పురు. బలుకుడు పురుని పుత్రుడు. బలకుని పుత్రుడు అజకుడు. కుశుడు అజకుని కుమారుడు. కుశునకు నలుగురు కుమారులు, వీరిలో కనిష్ఠుడు కుశనాభుడు. సత్యవతి తండ్రియైన గాధి, కుశనాభుని పుత్రుడు. గాధి కుమారుడు కౌశికుడు, అతడే విశ్వామిత్రుడుగా ప్రసిద్ధికెక్కెను.

కౌశికుడు పేరుపొందిన మహారాజు. అతడు చక్కగా పరిపాలించెను. అందుచే ఉత్తముడైన రాజుగా ప్రసిద్ధిగాంచెను.

ఒక పర్యాయము పెద్ద బలగముతో అతడు అరణ్యమున కేగెను. అతడు అనేక ప్రదేశములకు వెళ్ళుచుండెను. తన రాజ్యములోని అనేక నగరములను సందర్శించెను. ప్రయాణము చేయునపుడు, అందమైన నదులను, కొండలను, ఆశ్రమములను తిలకించుచుండెను. అట్టి ఆశ్రమములో బ్రహ్మ పుత్రుడైన వసిష్ఠుని ఆశ్రమ మొకటి గలదు. దూరము నుండి కౌశికుడు ఆశ్రమములోని అందమైన పుష్ప వృక్షములను, పాదపములను, లతలను గాంచెను. ఆశ్రమము ప్రక్క నుండి పారుచున్న సెలయేటిని కూడ అతడు చూచెను. లేళ్లు, యితర సాధు జంతువులు సంచరించుట రాజు గమనించెను. అచ్చట సిద్ధులు, చారణులు, గంధర్వులు, కిన్నరులు కూడ సంచరించుట చూచి కౌశికు డాశ్చర్యము చెందెను. అచ్చటి వృక్షములందున్న పక్షుల గూళ్ళ నుండి వచ్చు మధుర సంగీత నినాదములతో ఆశ్రమము ప్రతిధ్వనించుచుండెను. ఆ ఆశ్రమునందే కాక, దాని పరిసరములలో కూడ ప్రశాంతత కానవచ్చుచుండెను. ఆశ్రమము దగ్గరకు సమీపించగా, రాజు అనేకులు ఋషులు తపస్సు చేయుచుండుట జూచెను. ధ్యానములో నున్న ఋషులకు బాహ్య ప్రపంచ జ్ఞానము లేకుండెను. అతడు వినియున్న బ్రహ్మ లోకము స్వర్గమునందుకాక, యీ వసిష్ఠుని ఆశ్రమునందే యున్నట్లు గోచరించెను.

ఆశ్రమములోని ఋషులను సందర్శించి వారికి నమస్కరించుట ఆనాటి మహారాజుల సంప్రదాయము. ఋషులు కూడ రాజులకు ఆశ్రమములో స్వాగత సత్కారములు జరుపుట ఆచారము. రాజులు నారాయణుని ప్రతినిధులని ఆనాడు భావించెడివారు. కౌశికుడు వసిష్ఠుని ఆశ్రమములో ప్రవేశించి, వసిష్ఠ మహర్షికి సాష్టాంగ ప్రణామములు జేసెను. వసిష్ఠుడు చాల సంతోషించి, ఆనందోత్సాహములతో రాజు నాహ్వానించెను. మహారాజున కుచితమైన ఆసనము దెప్పించి దానిపై అతనిని గూర్చుండబెట్టెను. తర్వాత రాజునకు ఫలములు, మంచినీరు సమర్పించెను. రాజు అత్యంత వినయముతో వాటిని స్వీకరించగా కొద్దిసేపు వారిద్దరు సంభాషించిరి. లోకరీతిలో వసిష్ఠుడు అడుగవలసిన విషయముల నడిగి తెలిసికొనెను. వసిష్ఠు డిట్లనెను. ''మీరు క్షేమమని తలచెదను. మీ ధర్మ పరిపాలనలో పౌరులందరూ సుఖశాంతులతో జీవించుచున్నారని భావించెదను. సేవక పరివారము విధేయులై తమ సేవలను జరుపుచున్నారని తలంతును. శత్రువులందరూ అణగిమణగి యున్నారు కదా? సేనలు బలపరాక్రమ సహితములై యున్నవా? కోశాగారమునకు ధన లోపము లేరుగదా? కుటుంబ ములో అందరూ కుశలమేనా?'' కౌశికుడు అన్ని ప్రశ్నలకు సరియైన సమాధానములు తెలిపి, ఋషిని కుశల ప్రశ్నలు వేసెను. క్రూరమృగముల వలన యెట్టి హాని కలుగకుండ, ఋషుల తపస్సు నిర్విఘ్నముగా సాగుచున్నదా యని యడిగి తెలుసుకొనెను.

వసిష్ఠుడు, కౌశికుడు పరస్పర గౌరవ భావముతో చాలసేపు అనేక విషయములపై ముచ్చటించిరి. అట్లు చాలసేపు వారు యిరువురు సంభాషించిన తర్వాత వసిష్ఠు డిట్లనెను. ''నా ఆతిథ్యము స్వీకరించవలసినదని కోరుతున్నాను. నా ఆశ్రమమునకు సేనా సమేతముగా వచ్చి పావనము గావించుట చాల అరుదు. నీకు విందుచేసి ఆనందము చేకూర్చవలెనని నా అభీష్టము. నీవు సత్పురుషుడవు, ధర్మప్రభుడవు. నిన్ను సత్కరించుట నాకు సంతోషము''.

వసిష్ఠుని ఆదరాభిమానములకు కౌశికుడు మిక్కిలి సంతోషించెను. అత్యంత వినయముతో కౌశికుడిట్లనెను. ''ఆదరపూర్వకమైన పలుకులే నాకు విందు. పాలు ఫలములు యిది వరకే యిచ్చి యున్నావు. నీ దర్శనము చేత యీ జన్మ పరిశుద్ధమైనది. ఇంతకన్నను సంతృప్తి కలిగించున దింకేమి గలదు? నిన్ను దైవముగా మేము గౌరవించవలసియున్నది, నీవు నన్ను గౌరవించి సత్కరించవలెనమటి ఉచితముగా లేదు. నేను సెలవు తీసుకుని ప్రయాణము కొనసాగించెదను''. తన బలగమున కంతకూ విందు చేయుట వసిష్ఠునకు యిబ్బంది కల్గించునని

భావించి, నేర్పుగా వెళ్ళవలెనని లేచెను. కాని వసిష్ఠుడు యిందు కంగీకరించకుండెను. తన యిందు గౌరవమర్యాదలను కౌశికుడు అతని బలగము స్వీకరించవలసినదని వసిష్ఠుడు పదేపదే కోరెను చివరకు కౌశికుడు వసిష్ఠుని ఆతిథ్యము నంగీకరించి యిట్లనెను. ''ఋషీశ్వర్యా! అటులనే కానిండు, మాకు ఆతిథ్య మొనగుటకు మీరు చూపు ఆసక్తి మేము తప్పించుకొనలేని పరిస్థితిని కల్పించినది. ఇది మీ సద్గుణమునకు నిదర్శనము''. వారిరువురూ నవ్వుచు ఆశ్రమము బయటకు వెళ్ళిరి వసిష్ఠుడు, ''సురభీ! శబలీ! వెంటనే ఇక్కడకు రమ్ము'' అని కేకవేసెను.

వసిష్ఠుడు యెవరిని పిలుచుచుండెనా యని కౌశికుడు ఆశ్చర్యముతో చూచుచుండెను. అతడిట్లు ఆలోచించుచుండగనే, అందమైన ఆవు వచ్చి వసిష్ఠుని ముందు నిలబడి యిట్లనెను. ''తండ్రీ! నన్ను పిలిచితిరా?'' అందమైన ఆ ఆవును కౌశికుడు చూచెను ఆ ధేనువు అందమైన ఆకారము, నలుపు తెలుపు కలిసిన మూపు కలిగి యుండెను. ఆ గోవు నేత్రములందు సాధుత్వము ఉట్టిపడుచుండెను. వసిష్ఠుడు గోవుతో యిట్లనెను. ''శబలీ! నా మాటలు వినుము. ఇతడీ దేశమునకు రాజు పేరు కౌశికుడు.
యిక్కడకు విచ్చేసెను. అతనికి అతని బలగమునకు విందుచేసి ఆనందము కల్గించవలెనని తలచితిని. నమస్త పదార్థములతో ఘనముగా విందు యేర్పాటు చేయవలెను. ఎటువంటి లోపము ఉండరాదు. వారు సంతుష్టులై వెళ్ళవలెను. తొందరగా అన్నియు సిద్ధము గావింపుము''.

శబల కామధేనువు. క్షీరసాగరమును దేవదానవులు అమృతము కొరకు మథించినపుడు ఉద్భవించిన దివ్యధేనువు అది వసిష్ఠునకు లభించెను.

కామధేనువు రాజునకు అతని బలగమునకు పదార్థములను సృష్టించి గొప్ప విందుకు కావలసిన యేర్పాటులు గావించెను అన్ని రకములైన భోజ్యపదార్థములను, పానీయములను అందరకు ప్రీతి కలిగించునట్లుగా సమకూర్చెను. అన్ని పదార్థములు సమృద్ధిగా నుండెను వాటిని అందరకూ ఆదరాభిమానముంతో వడ్డించగా, వారందరూ కడుపునిండుగా భుజించి సంతుష్టులైరి. కౌశికుడు ఆనందానంద భరితుడై, తన మంత్రులు, సేవాపరులతో వసిష్ఠునకు కృతజ్ఞతా పూర్వక నమస్కారము చేసెను తర్వాత కౌశికుడిట్లనెను ''ఋషీశ్వర్యా! నా జీవితములో యింతవరకు యిటువంటి రుచికరమైన పదార్థములను భుజింపలేదు. నిన్నొక కోరిక కోరుచున్నాను ఈ కామధేనువు శబల యొక్క విశేషమైన శక్తిసామర్థ్యములకు నేను ముగ్ధుడనైనాను. ఇటువంటి ధేనువు దేశమును పాలించు రాజు అధీనములో నుండవలెను. ఆమె వలన అందరకూ లాభము చేకూరును ఆ గోవును నాకిమ్ము. అందుకు ప్రతిఫలముగా నీకు నూరువేల గోవులు విచ్చెదను. ఈ గోవు ఒక మణి వంటిది. విలువైన మణులు రాజునకు చెందినవి. నాకు ఆ గోవు కావలెను. దయచేసి దానిని నాకిమ్ము''.

కౌశికుని మాటలకు వసిష్ఠుడు నిశ్చేష్టుడయ్యెను. తనను తాను సముదాయించుకుని, అతి సరళముగా యిట్లు పలికెను. ''ఎవరేది యడిగినను నేను సాధారణముగా నిరాకరించను కావి శబల విషయము వేరు నూరువేల గోవులే కాదు, ఒక కోటి గోవులిచ్చినను, శబలను నేను విడనాడలేను. నీవు బంగారు వెండి రాసులను యిచ్చెద ననవచ్చు కాని వాటివలన నాకు ప్రయోజనము లేదు నేను శబలను యివ్వజాలను. ఇది తిరుగులేనిది''

కౌశికుడు స్తంభించినట్లు నిలుచుండెను. చెమ్మగిల్లిన కండ్లతో వసిష్ఠుడు మరల యిట్లనెను ''ఓరాజా! శబల వాదేహములో ఒక భాగము దానిని విడిచి యుండలేను కీర్తికెక్కిన మానవుడు కీర్తిని వదలియుండుట

యెంత దుష్కరమో యిదియూ నట్లే. శబళ ప్రసాదించు దానములచేతనే, నేను వైదిక విధులను నిర్వర్తించగలు గుచున్నాను. అందుచే శబళను నీకు యివ్వజాలను''.

కౌశికుడు వదలిపెట్టలేదు. ''బంగారము పట్టు వస్త్రములతో అలంకరించిన వేయి గజములను నీకు యిచ్చెదను. ఎనిమిదివందల అశ్వములను రథములతో నొసంగెదను. నీవు కోరినట్లయిన, అంతకన్న యెక్కువగా నీకు యివ్వగలను. ఒక కోటి కపిల ధేనువులను నీకిచ్చెదను. ఈ కామధేనువును నాకిమ్ము. నీవు కోరినచో, లెక్కకు మించిన బంగారము, వజ్రవైడూర్యములు నీకిత్తును'' అని పలికెను.

అతి విచారముతో వసిష్ఠుడు స్థిరమైన స్వరముతో నిట్లనెను. ''నా సర్వ సంపద యీ కామధేనువు. ఇది నా సర్వస్వము, నా ప్రాణము. నా తపస్సు అంతయు ఆమెతోనే యున్నది. ఇక యీ విషయముపై చర్చించుట యెందులకు? నేను యీ ధేనువును యెన్నటికీ విడిచి యుండలేను. నీవు నాకు విశేషమైన సంపద వొసంగుట అనవసరము. నీవు యిచ్చు వస్తువుల వలన నాకెట్టి ప్రయోజనమును లేదు. నాకు ఉన్న శబళ చాలును. ఆమె నాది. ఎప్పటికీ ఆమె నాది''.

118 కౌశికుని నిరుత్సాహము

కౌశికుడు సహజముగా క్షత్రియుడగుటచే ఆగ్రహము వెందెను. ఇదివరకెన్నడూ తాను కోరినది లభించకుండుట జరుగలేదు. అతని మనస్సు యిప్పుడు కామధేనువుపై నున్నది. అతడు ఆగ్రహముతో ఆశ్రమము నుండి వెళ్ళెను. అతడు తన సేవకులను బలవంతముగా ఆ గోవును తీసుకువెళ్ళమని ఆజ్ఞాపించెను. గోశాలనుండి కౌశికుని సేవకులు కామధేనువును తరలించుకొని వెళ్ళిరి. కామధేనువు తనలో తానిట్లు తలపోసెను. ''ఉదారుడైన వసిష్ఠుడు నన్నేల వదలివేసెను? నేనేమి తప్పుచేసితినని నాకీ శిక్ష విధించెను? రాజు సేవకులు నన్ను తీసుకుపోవుచుండగా తండ్రి వసిష్ఠుడు యేమియు చేయక ఊరకుండెను''. ఆమె విచారించుచుండగా కనుల నుండి యేకధారగా అశ్రువులు వర్షించుచుండెను. ఆమె విట్టూర్పులు వినిపించుచుండెను. తిరిగి తనలో నిట్లనుకొనెను. ''నేను తండ్రివద్దకు వెళ్ళి, రాజు సేవకులు సన్నిట్లు యెందుకవమానించునట్లు చేసితివని అడిగెదను''. అకస్మాత్తుగా రాజు సేవకుల నుండి తప్పించుకుని వాయువేగముతో పరుగెత్తెను. వసిష్ఠుని సమీపించి, అతని పాదములపైబడి యిట్లనెను. ''తండ్రీ! నన్నేల నీవు వదలిపెట్టితివి? నీవు చూచుచుండగనే, రాజు సేవకులు నన్ను యీడ్చుకొని వెళ్ళిరి. దీనికి నీవు యేల అంగీకరించితివి?'' వసిష్ఠుడిట్లనెను. ''పుత్రీ! నీ వేమియు తప్పుచేయలేదు. నిన్ను నేను శిక్షించుటలేదు. నేను నిన్నెపుడూ విడిచి పెట్టను. ఈ రాజు అతి శక్తిమంతుడు. బలవంతముగా నిన్ను తీసుకువెళ్ళెను. ఈ అక్షౌహిణీ సైన్యము రాజుకు చెందినది, అందుచే అతని నెవరూ జయింపలేరని తలచుచున్నాడు. అందుచేతనే బలవంతముగా నిన్ను తీసుకురమ్మని తన సేవకుల నాజ్ఞాపించెను''

శబళ యిట్లనెను. ''కాని, ఓ మహర్షీ! ఒక బ్రాహ్మణుని ముందు రాజు శక్తియేపాటిది? క్షత్రియబలముకన్న బ్రహ్మబలము గొప్పది. అన్ని లోకములలో నీ గొప్పదనము సాటిలేనిది. కౌశికుడు గొప్ప క్షత్రియుడు, అతి శక్తిమంతుడు. సందేహములేదు. తండ్రీ! నీ అనుగ్రహ బలము చేత అబలనైన నేను కూడ అతని కన్న

శక్తిమంతురాలనని విరూపించెదను. అందుం కంగీకరింపుము అతని అహంభావమును, గర్వమును అణచి శిక్షించెదను''. కామధేనువు వగర్చుచూ శ్వాసను విడుచుచుండుట వసిష్ఠుడు గమనించి, చాల కోపముతో మన్నదని గ్రహించెను. శబళ నేత్రములు యెరుపెక్కెను, కోపముమ మూచించుచు తోకనెత్తెను వసిష్ఠుడు చిరునవ్వుతో వీపు నిమిరి యిట్లనెను. ''నరే, నీకు వా అంగీకారము తెలుపుచున్నాము. ఒక క్షణములో, రాజ సైన్యము నెదుర్కొనగల్గిన సైన్యము సృష్టింపుము''

శబళ తన శరీరమును కుదిపెను వెంటనే పెద్ద సేనా నివహము ప్రత్యక్షమయ్యెను. వందంకొంది వీరులు ప్రత్యక్షమై కౌశికుని సైన్యముతో పోరాడుటకు సన్నద్ధులైరి. ఒక ధేనువు సృష్టించిన సేన చేతులలో తన సైన్యము ఓడిపోవుట చూచి, కౌశికుడు ఆగ్రహోవిష్టుడయ్యెను. అతని నేత్రములు యెరుపెక్కెను అతడు యుద్ధమందు ప్రవేశించి శబళ సృష్టించిన సైన్యముతో పోరాడెను. రాజ ధైర్యసాహాములను, అతడు తాను సృష్టించిన సైన్యమును నాశనము చేయుటను చూచి, శబళ తిరిగి సైన్యమును, సేనాధిపతులను సృష్టించెను సైన్యము తరిగినపుడు, తిరిగి సైన్యమును శబళ సృష్టించుచుండెను కౌశికుని పుత్రులు యుద్ధమందు ప్రవేశించి కౌశికునితోబాటు పోరాటము సలిపి, చివరకు వారు వసిష్ఠుని కూడ యెదుర్కొనిరి వసిష్ఠుపార్శ్వి, తన హుంకారముతో కౌశికుని పుత్రుల నందరినీ దగ్ధము గావించెను కౌశికుని పుత్రులందరూ బూడిదగా మారి గుట్టగా ప్రోగుపడి యుండిరి

రాజ హృదయము బ్రద్దలయ్యెను అతని సేనయంతయూ నాశనమయ్యెను. పుత్రులందరూ మరణించిరి. కోరలు తీసివేసిన సర్పమువలె, రెక్కలు తెగిన పక్షివలె అతడుండెను అతని గర్వము అణగిపోయెను. అస్తమించు సూర్యుని వలె కౌశికుని వదనము వివర్ణమై యుండెను

తలదించుకుని, మౌనముగా కౌశికుడు వసిష్ఠుని ఆశ్రమముపీడి, తన రాజ్యమునకు వెడలెను

119 కౌశికుని తపస్సు

కౌశికుని అగ్రహము సమసిపోలేదు వసిష్ఠ ఆశ్రమములో 'కామధేనువు శబళ సృష్టించిన సేనాబలము' చేతిలో తాను, తన కుమారులు, సైన్యము చిత్తుగా ఓడిపోవుట వలన కలిగిన అవమానము కౌశికుని మనస్సును వేధించుచుండెను. అతనికి జీవితముపై విసుగు విరక్తికలుగగా, మిగిలిన ఒకే ఒక్క కుమారునకు రాజ్యభారము అప్పగించి చూచుకొమ్మనెను. కౌశికుడు అడవికేగి కిన్నరులు వసించు హిమవత్పర్వత పంక్తులో అనేక సంవత్సరములు గొప్ప తపస్సు చేసెను అతని తపస్సునకు మహాదేవుడు మెచ్చి, ప్రత్యక్షమై యిట్లడిగెను. ''నీవెందుకీ తపస్సు నాచరించుచున్నావు? నీకేమి కావలెను? నీవు కోరిన దానిని నేను ప్రసాదించెదను''

కౌశికుడు మహాదేవునకు సాష్టాంగ ప్రణామము జేసి కీర్తించి, యిట్లుపలికెను. ''ప్రభూ! మీరు నా తపస్సును మెచ్చుకున్నచో నేమ విలువిద్యలో ప్రవీణుడనగువట్లు వరమొసంగుడు దివ్యాస్త్రములను ప్రయోగించుటలో ప్రావీణ్యము కలుగునట్లు వరము ప్రసాదింపుడు రయచేసి వీనిని నాకు ప్రసాదించవలెను'' శంకరుడిట్లనెను ''వీనిని నీకు ప్రసాదించుచున్నాను ఇక శాంతముగా జీవింపుము'' కౌశికుడు తిరిగి తన రాజ్యమునకేగెను తన స్వాభిమానము, ఆత్మగౌరవము పునరుద్భవమైనట్లు అతడు భావించెను దానితోబాటు మరల గర్వము

అతనిలో చోటు చేసుకొనెను. ఇప్పుడది పదింతలు పెరిగెను. కౌశికుడు తనలో తానిట్లు తలంచెను. ''వసిష్ఠుడిక చనిపోయినట్లే! దివ్యాస్త్రముల ధాటికి అతడెట్లు తట్టుకొనగలడు? వసిష్ఠుని నాశనము చేసి కామధేనువును నా రాజ్యమునకు తీసుకు వచ్చెదను''.

కౌశికుడు వసిష్ఠుని ఆశ్రమమునకు వెళ్ళి, ముందుగా హెచ్చరించకుండగనే, దివ్యాస్త్రములను ఒకదాని వెనుక నొకటి ప్రయోగించు చుండెను. ఆశ్రమములోని పశువులు, పెంపుడు జంతువులు మిక్కిలి భయముతో పరుగెత్తసాగెను. ఆశ్రమములో నివసించుచున్న వసిష్ఠుని శిష్యులు, అకస్మాత్తుగా వచ్చుచున్న అస్త్రముల ధాటికి తట్టుకొనలేక మిక్కిలి భయముతో ఆశ్రమము విడిచి పారిపోయిరి. ఆశ్రమము దాని పరిసరములు విధ్వంసముగా బోసిపోయినట్లుండెను. ఆ ప్రదేశమందలి మట్టి లవణ మిళితమై యెందుకును పనికిరానిదిగా మారెను. ఆశ్రమమునందు నిశ్శబ్దము తాండవించుచుండెను. వసిష్ఠుని ఆగ్రహము ప్రకోపించెను. వసిష్ఠుడు తనలో నిట్లు తలపోసెను. ''నిష్కారణముగా యీ రాజు మరల మరల మన్ను వేధించుచున్నాడు. సూర్యుడు మంచును కరగించునట్లు, నేనీ రాజును సర్వనాశనము గావించెదను''.

వసిష్ఠుడు బయటకువచ్చి కౌశికునితో యిట్లనెను. ''ప్రశాంతమైన యీ ఆశ్రమమును నీవు నాశనము జేసితివి. నీపై నాకు ఆగ్రహము కలుగుచున్నది. నీకు ఉచితానుచితములు కూడ తెలియనట్లు గోచరించుచున్నది. చూడగా, నీవొక మూర్ఖునివలె నున్నావు. నిన్ను సంహరించెదను''.

వసిష్ఠుడు దండమును పైకెత్తెను. అది అగ్నివలె ప్రకాశించుచున్నది. పెగలేకనే, యుగాంతమున దహించునట్లుండెను. మృత్యుదేవత యమువి దండమువలె నుండెను.

తనకు దివ్యాస్త్రములు గలవన్న ధైర్యముతో కౌశికుడు వసిష్ఠుని మాటలకు భయపడక లెక్కచేయకుండెను. అతడు అగ్ని అధిదేవతయైన ఆగ్నేయాస్త్రమును ప్రయోగించెను. వసిష్ఠుడు తన దండమును కౌశికునిపై విసరి యిట్లనెను. ''నీ దివ్యాస్త్రములతో నన్నెదిరించుటకు వచ్చినావన్నమాట. నీ శక్తి యెంతటిదో చూచెదను. నీ యెదుటనే నేను నిలుచుందును. నీవేమి చేయగలవో విరూపింపుము. నీ క్షత్రియబలము గొప్పదో, లేక నా బ్రహ్మబలము గొప్పదో చూచెదముగాక! మూర్ఖుడా! నీవు క్షత్రియులకే కళంకము. బ్రాహ్మణుని దివ్యశక్తులు యెంతటి గొప్పవో నీవు యిప్పుడు చూడగంవు''.

కౌశికుడు ప్రయోగించిన ఆగ్నేయాస్త్రము వడివడిగా వసిష్ఠునివైపు వచ్చుచుండెను. వసిష్ఠుని ముందు నున్న బ్రహ్మదండమును స్పృశించగనే, నీటిచే అగ్ని ఆరిపోయినట్లు, ఆ అస్త్రము ఆరిపోయెను. ఆ తరువాత కౌశికుడు వరుసగా వరుణ, రుద్ర, ఇంద్ర, పాశుపత, ఐషీకాస్త్రములను ప్రయోగించెను. అవి అన్నియు బ్రహ్మదండము ముందు నిష్ప్రయోజనమయ్యెను. అవి నిష్ప్రయోజనమగుట జూచిన కౌశికుని కనుబొమ్మలందు కోపము, నిస్పృహ స్పష్టముగా గోచరించుచుండెను. అయినప్పటికీ కౌశికుడు పరిత్యజించక, గాంధర్వ, జృంభణ, స్వాపనాస్త్రములను ప్రయోగించెను. అవియూ నిష్ప్రయోజనము లయ్యెను. చివరకు వృత్రుని చంపిన ఇంద్రుని వజ్రాస్త్రము ప్రయోగింపగా అదియు నిష్ఫలమయ్యెను. తరువాత కౌశికుడు, కాలపాశము, బలిని బంధించిన వరుణపాశము, బ్రహ్మపాశములను విడిచెను. అటు పిమ్మట చక్రమును, అనేక దారుణాస్త్రములను ప్రయోగించెను. కాని వీనిలో యే ఒక్కటియూ బ్రహ్మదండమును దాటి వసిష్ఠునికి హాని కలిగింపలేకుండెను.

స్వర్గములో దేవతలందరూ నమాచేశమై యీ దృశ్యమును గాంచుచుండిరి. ముల్లోకములందు బ్రహ్మ బలము మిగిలిన శక్తులకన్న మిన్నగా నుండుట వారు తిలకించుచుండిరి. మిక్కిలి విరుత్సాహపడిన రాజు, చివరకు బ్రహ్మాస్త్రమును ప్రయోగించగా, అందరూ ఆత్రములో యేమగునోయని చూచుచుండిరి. కాని అంతకుముందు ప్రయోగించిన అస్త్రములు, పాశములు, వజ్రములవలె యిది కూడ బ్రహ్మదండము ముందు నిష్ప్రభమయ్యెను. వసిష్ఠుడు అగ్నివలె అత్యంత తేజస్సుతో ప్రకాశించుచుండెను. ఆతని శరీరములో ప్రతి అణువు వేడిసెగలు గ్రక్కుచున్నట్లుండెను. పాగలేని నిప్పువలె బ్రహ్మదండము ప్రకాశించుచుండెను. స్వర్గములోని ఋషులు, యితరులు, యేకగ్రీవముగా విట్లు ప్రకటించిరి. ''వీశక్తి మహాగొప్పది. ఏ వైభవము యీ అస్త్రముల ధాటిని తట్టుకొనగలిగెను. గొప్ప మహారాజైన కౌశికుడు పరాజితుడయ్యెను. ఏ ఆగ్రహము నుపశమింపజేసి, యీ లోకమును శాంతింపజేయుము''.

వసిష్ఠుడు శాంతించెను. బ్రహ్మదండము కూడను చల్లబడెను.

కౌశికుడు తన విల్లు అమ్ములను క్రిందపెట్టి దీర్ఘ నిశ్వాసముతో యిట్లు తలంచెను. ''ఆహా! ఎందుకీ క్షత్రియ బలము! బ్రహ్మబలమే బలము, యెంచతగినది. కేవలము ఒక బ్రహ్మదండముచేత యీ వసిష్ఠుడు నాకు మహాదేవుడు ప్రసాదించిన యస్త్రములన్నియు నిరుపయోగమగునట్లు గావించినాడు. నేను కూడ అట్టి బలము సంపాదించుటకు తపస్సు చేసెదను. తపస్సు చేసి బ్రహ్మత్వమును పొందెదను''.

కౌశికుని హృదయములో అనేక భావములు చెలరేగెను. వసిష్ఠుని చేతిలో పొందిన అపజయమునకు హృదయములో కసిగా నుండెను. అతని వేడినిట్టూర్పులు కర్రవ్రేటువడిన పాము బుసవలె మండెను. వసిష్ఠునిపై అతని ద్వేషము తీవ్రముగా పెరిగెను. ఈ భావములన్నియు, హృదయములో చెలరేగుచుండగా, రహీరిక్కుగా కౌశికుడు ప్రయాణము చేసి, తీవ్రముగా తపస్సు చేయమొదలుపెట్టెను. బ్రహ్మర్షి కావలెనని అతని కోరిక. అనేక సంవత్సరములు గడిచెను అతడింకనూ తపస్సు చేయుచుండెను.

వేయి సంవత్సరములు గడచిన తర్వాత బ్రహ్మ ప్రత్యక్షమై యిట్లనెను. ''కౌశికా! నీ తీవ్ర తపస్సుకు, యేకాగ్రతకు స్వర్గములో అందరూ మెచ్చుకొనిరి. అపార్థమైన దానిని నీవు సాధించితివి. ఇక నుంచి నీవు రాజర్షి కౌశికుడవు''. ఇట్లు పలికి బ్రహ్మ తిరిగి సత్యలోకమున కేగెను.

కౌశికునకు తగినంతగా సంతోషము కలుగలేదు. పైగా అతడు చాల విచారముగా నుండెను. విస్మయ విరాశ తీవ్రమయ్యెను. అతడు లోకమును కోరగా పిడికెడు యినుక అభ్యమైనట్లుగా, తలపోసెను. ''ఇన్నివేల సంవత్సరములు తపస్సు చేయగా, రాజర్షిగా మాత్రమే అర్హత సంపాదించ గలిగినామ. బహుశః తగినంత తీవ్రముగా తపస్సు చేసి యుండకపోవచ్చును. నేను మరల ప్రయత్నించెదను''.

తిరిగి కౌశికుడు భయంకరమైన తపస్సు చేయమొదలిడెను.

120 త్రిశంకు మహారాజు

సూర్యవంశములోని రాజులలో త్రిశంకు మహారాజ గొప్పవాడు, ధర్మపరాయణుడు, సద్గుణవంతుడు. అకస్మాత్తుగా రాజునకు ఒక విచిత్రమైన కోరిక కలిగెను. మానవ శరీరముతో స్వర్గమునకు వెళ్ళవలెనని అతని కోరిక. తన కోరిక నేరవేరుటకు యజ్ఞము జరుపమని గురువైన వసిష్ఠుని త్రిశంకు మహారాజ ప్రార్థించెను. వసిష్ఠుడు యిందు కంగీకరింపక యిట్లు పలికెను. ''నీవు కోరునది అపవిత్రమైనది, అస్వాభావికమైనది. నీవు యీ మానవ శరీరముతో స్వర్గమునకు వెళ్ళుటకు నేనెట్టి సహాయము చేయలేను''.

త్రిశంకుడు పూర్తిగా నిరాశ చెందెను. అతడు సింహాసనము త్యజించి, దక్షిణ దిక్కుగా ప్రయాణించెను. అతడు వసిష్ఠుని కుమారులను కలుసుకుని, తన కోరికను వారికి దెలిపి, అది నెరవేరునట్లు చేయమని కోరెను. వారు నూర్గురు అనేక సంవత్సరములు తపస్సు చేసియుండిరి.

వసిష్ఠుని పుత్రుల తపశ్శక్తి చాల గొప్పది. త్రిశంకు మహారాజు వారిని సమీపించి గౌరవ పురస్సరముగా నమస్కారము చేసి చేతులు జోడించి యిట్లనెను. ''నేను మిమ్ము శరణు వేడుచున్నాను. నేను మహారాజును. మీ తండ్రి వసిష్ఠుడు నాకు గురువు. ఈ శరీరముతో నేను స్వర్గమున కేగునట్లు మీరు యాగము చేయవలసినదని ప్రార్థించుచున్నాను. వసిష్ఠుడు యిట్లు చేయుటకు నిరాకరించి, యింకెవరి సహాయమునైన పొందమని చెప్పెను. గురుపుత్రులైన మీరు తప్ప నాకింకెవరును లేరు. అందుచే మీ సహాయము నర్థించుచున్నాను. మీరు తపశ్శక్తి సంపన్నులు. నాకు సహాయము చేయవలసినదని ప్రార్థించుచున్నాను. మీ పూర్వులందరూ ఇక్ష్వాకువంశములోని వారికి గురువులు. మీరు మాకు దైవ సమానులు. నా ప్రార్థన మన్నించి సహాయము చేయవలెను.

వసిష్ఠుని పుత్రులు రాజుపై ఆగ్రహము చెంది యిట్లనిరి. ''నీవు మూర్ఖుడవు, పాపాత్ముడవు. ఇట్లు చేయుట అధర్మమని మా తండ్రి నిరాకరించగా, మమ్ములను యాగము జరిపి, నీ కోరిక నెరవేరునట్లు చేయుమని అడుగుట కెంత ధైర్యము?

''వసిష్ఠుడు నీకు కులగురువు, ఇక్ష్వాకుల పాలన ప్రారంభమైనప్పటి నుండి ఆ వంశములోని రాజులందరకూ మా తండ్రి హిత ముపదేశించు చున్నాడు. అతడు నీ కోరికను మన్నించకుండెను. మా తండ్రికి అనంగీకారమైన దానిని మమ్ములను చేయమని నీవెట్లు అడుగుచుంటివి? నీ యీ కోరిక చాల కుత్సితపు చేష్టగా నున్నది. నీ నగరమువకు తిరిగివెళ్ళి రాజ్యపాలనము కొనసాగించుము. నీ కోరికను తీర్చుటకై మా తండ్రి కవమానము కలిగించలేము''. వారి సమాధానము రాజునకు నిరాశ కలిగించెను. అతడు వారితో యిట్లనెను. ''గురువైన వసిష్ఠుడు, అతని కుమారులైన మీరు నా కోరిక నెరవేర్చకుండిన నేనేమి చేయగలను? ఒకే ఒక మార్గము గోచరించుచున్నది. నా కోరిక తీర్చగలుగు మరొక గురువు కొరకు అన్వేషించెదను''. వసిష్ఠుని పుత్రులు ఆగ్రహావిష్టులైరి. వారికి, వారి తండ్రికి జరిగిన అవమానము సహింపలేకుండిరి. వారు త్రిశంకుని యిట్లు శపించిరి. ''నీవు గురుద్రోహివి. ఈక్షణము నుండి నీవు చండాలుడ వగుదువు''. వారట్లు శపించి, తమ ఆశ్రమమునకు వెళ్ళిపోయిరి.

రాజు విచారముతో తిరిగి తన నగరమునకు వచ్చెను. అతని హృదయములో తీరని బాధ, నిరాశ చోటు చేసుకొనెను. ఆ రాత్రి గడచిన తర్వాత అతడు చండాలుడైనట్లు కనుగొనెను. మంచి బంగారు వన్నెతో

నున్న అతని శరీరము నల్లగా మారెను. బట్టలన్నియూ వల్లబడెను అతని మెడలో నున్న అడవి పువ్వులు, ధరించిన బంగారు అభరణములు మొరటు యినుప వస్తువులుగా మారెను నగరములో అతనిని చూచి గుర్తు పట్టలేక, ప్రజలు అనహ్యించుకొనిరి. తానెవరో వివరించి నప్పటికీ అతని మంత్రులు కూడ అతనిని నమ్మలేకపోయిరి. అతని ఆకారము చూచి అవహేళన చేసి, ప్రజలు అతనిని నగరమునుండి బహిష్కరించిరి త్రిశంకు డొక ఋణమాలోచించి తనకు తప్పక సహాయపడువ్యక్తి ఒకరు గలరని నిశ్చయించుకొనెను కౌశికుని తీవ్ర తపస్సు గురించి త్రిశంకుడు విని యుండెను. అతడు తన తపశ్శక్తిచే రాజర్షి అయ్యెనని కూడ తెలుసుకొనెను కౌశికుడు తపస్సు చేయుచున్న ప్రదేశమునకు త్రిశంకుడు వడివడిగా చేరుకొనెను

121 త్రిశంకు స్వర్గము

కౌశికుడు ధ్యానములో నిమగ్నుడై యుండెను. అతని ధ్యానమునకు అంతరాయము కలిగింపక త్రిశంకుడు ప్రక్కనే నిలుచుని యుండెను. చేరువలో యెవరో నిలుచున్నట్లు గ్రహించి, కౌశికుడు కనులు తెరచి చూచెను దూరముగా అనాకారిగా వల్లగా నున్న ఛండాలుడొకడు నిలుచుని యుండుట గాంచెను ఆ ఛండాలుని నేత్రములు, వదనము అతి దీనముగా నుండుట జూచి, అతడు తీవ్రముగా యేదో బాధపడుచున్నాడని గ్రహించెను కౌశికుని హృదయము సానుభూతితో నిండెను ఛండాలుని దగ్గరకు పిలిచి యిట్లడిగెను. ''అయోధ్య రాజైన త్రిశంకువని యెరుగుదును నీకేమి సహాయము కావలెను. నీవు వీరుడవు గొప్పరాజువు. నేనేమి చేయవలెనో చెప్పుము? ఈ చండాల రూపము యేరో శాపఫలితమని తలచెదను నీ బాధ నివారించుటకు నేనేమి చేయవలెనో చెప్పుము''

ఆదరపూర్వకముగా పలికిన కౌశికుని పలుకులు వినిన రాజు హృదయము కృతజ్ఞతతో నిండి, కనులు మెమర్చెను చేతులు జోడించి త్రిశంకు డిట్లనెను ''నా గురువైన వసిష్ఠుడు, అతని పుత్రులు నా కోరికను విరాకరించిరి. ఈ శరీరముతో స్వర్గమునకు వెళ్ళవలెనను నా కోరికను వారు తిరస్కరించిరి నేను నూరు యజ్ఞములు జరిపితిని నా యీ ప్రత్యేకమైన కోరిక నెరవేరుటకు అవి చాలవని తలంతును. నేనెన్నడును అబద్ధము లాడలేదు. ఇక ముందు కూడ అబద్ధము లాడను నేను ప్రజలను మిక్కిలి అభిమానముతో చూచుకొని, పాలించితిని. క్షత్రియ ధర్మమును విడనాడి నేనెన్నడును చరించలేదు పెద్దలందరకు నేమి ప్రీతి కల్గించెడివాడను నేను ధర్మబద్ధముగా యెల్లపుడును వ్యవహరించితిని. ఇవి యేవియూ నా చిన్నకోరికను తీర్చలేకుండుటచే, అవియన్నియు నిరర్థకమనియూ, విధి ఒక్కటే అత్యంత శక్తిమంతమైనదనియు, మానవ ప్రయత్నములు వ్యర్థమనియూ భావించుచుంటిని. సమస్తమును విధి వశమునందే యున్నది అందరు చివరకు విధినే ఆశ్రయించవలసి యున్నది ఈ మానవ శరీరముతో స్వర్గమునకు వెళ్ళవలెనను నా కోరికను నెరవేర్చి సహాయ పడగలరేమోయని అర్థించుటకు వచ్చితిని. నా కోరికను తెలిపి సహాయ పర్థించుటకు నాకు యింకెవ్వరును లేరు నాకు సహాయము చేసి, మానవ ప్రయత్నములు విధి వశమున కతీతమైనవని, ఆది అతిశక్తిమంతమైనవని లోకమునకు నిరూపించవలసిన నిర్ణయమును మీకు వదలివేయుచున్నాను''

రాజు దుర్గతికి కౌశికుని హృదయము ద్రవించి, అభిమాన ముప్పొంగెను అతడు సరళ స్వరముతో నిట్లనెను

''ఓరాజా! నీవు నా వద్ద యీ ఆశ్రమములో ఉండవచ్చును నీ ధర్మగుణములు యీ లోకమునకు విదితమే నీకు తప్పక సహాయము చేసెదను. నీకేమియు భయము లేదు ఋషులందరను సమావేశపరచి నీ కొరకై యజ్ఞము చేయుటకు నాకు సహాయము చేయవలసినదని కోరెదను. నీ గురుపుత్రుల శాపఫలితముగా ఏర్పడిన యీ చండాల రూపముతో నీవు స్వర్గమునకు వెళ్ళువట్లు చేసెదను. నీవు నావద్దకు వచ్చి ఆశ్రయము కోరినావు నీవు రిక్తహస్తములతో వెళ్ళరాదు నీవు కోరినది నేను చేసెదను''

యజ్ఞము జరుపుట కవసరమైన వస్తువులను సమకూర్చుటకు కౌశికుడు తన పుత్రులను నియోగించెను. తన శిష్యులను పిలిచి వారితో నిట్లనెను ''మీరు వెళ్ళి ఋషులందరను ఆహ్వానింపుడు. ఇది నా ప్రార్థనయని విన్నవింపుడు వారు ఆశ్రమములతో తరలి రానిండు''. ఋషులను ఆహ్వానించుటకు నలుదిక్కులకూ వెళ్ళిరి ఋషులందరును కౌశికుని ఆశ్రమమునకు వచ్చిరి వసిష్ఠుడు, అతని పుత్రులు తప్ప అందరును విచ్చేసిరి. వసిష్ఠుని పుత్రులాడిన మాటలను కౌశికునకు శిష్యులు నివేదించిరి వసిష్ఠుని పుత్రులిట్లనిరి ''ఈ యజ్ఞము హాస్యాస్పదముగా నున్నది ఒక చండాలుని కొరకు, ఒక క్షత్రియుడు యజ్ఞము జరుపుట చాల చిత్రాతి చిత్రము ఈ యజ్ఞములో భాగము పంచుకొనేవారి తీరు యెట్లుండునో గమనించవలసి యున్నది! దేవతల వర్ధించునపుడు వారు యెట్లు క్షత్రియుని (బ్రాహ్మణేతరుని) చేతినుండి హవిస్సును గ్రహించగలరు! ఒక చండాలుడు స్పృశింపగా, క్షత్రియుడు సమర్పించిన దానిని వారెట్లు భుజింతురు?'' వారి మాటలకు కౌశికుడు మండిపడి, వారు, నిషాదులగువట్లు శపించెను

తన కోరికపై వచ్చిన ఋషులతో కౌశికు డిట్లనెను ''ఈ త్రిశంకు మహారాజు ఇక్ష్వాకు వంశమునకు చెందినవాడు అత్యుత్తమ ప్రభువు ముల్లోకములందు ధర్మ ప్రభువుగా ప్రసిద్ధికెక్కెను ఈ శరీరముతో స్వర్గమునకు వెళ్ళవలెనని అతని కోరిక అతని కోరిక నెరవేరుటకు సహాయము చేసెదనని మాట యిచ్చినాను ఈ ప్రయత్నములో మీరందరు నాకు సహాయము చేయవలెనని కోరుచున్నాను''

కౌశికుని అభ్యర్థన వినిన ఋషులు తమలో తాము యిట్లను కొనసాగిరి ''ఈ కౌశికునకు ముక్కుపై కోపము, అతని ఆగ్రహము ప్రమాదకరము మనమతనికి సహాయపడకుండిన అతడు మనపై ఆగ్రహించుట తథ్యము ఆగ్రహములో అతడేమి చేయునో మనము ఊహించలేము. వసిష్ఠుని పుత్రులు అతని ఆగ్రహమునకు యెట్లు గురియైరో మనము కనులార గాంచినాము అందుచే అతడు చేయు యజ్ఞమునకు సహాయపడుటయే శ్రేయస్కరము''

కౌశికుడు యజ్ఞమునకు యాజకుడుగా నుండెను ఋషులందరూ తగిన సహాయము చేయుటకు నిశ్చయించుకొనిరి యజ్ఞము యథావిధిగా కొనసాగెను. చివరలో హవిస్సులో భాగము స్వీకరించుటకు దేవతలను ఒక్కొక్కరినే కౌశికుడు ఆహ్వానించెను కాని యే ఒక్కరునూ రాకుండిరి. దేవతలు యజ్ఞమును బహిష్కరించుట స్పష్టమయ్యెను ఈ అవమానమునకు కౌశికుడు ఆగ్రహము చెందెను. కాని తనను తాను శమింపజేసుకుని, క్రోధమును వెళ్ళగ్రక్కు నేత్రములతో శరీరమంతయు కంపించుచుండగా, అగ్నిలో ఘృతమును వేయు గరిటెను పైకెత్తి పట్టుకుని ఉచ్చైస్వరముతో నిట్లనెను. ''నా తపశ్శక్తిని చూడుడు ఈ రాజును యిదే శరీరముతో స్వర్గముపైకి లేవనెత్తెదను'' కౌశికుడు త్రిశంకు వైపు తిరిగి, ''ఓ రాజా! నిన్ను నేను ఆజ్ఞాపించుచున్నాను నీవు గాలిలో పైకి లేచి సశరీరముగా స్వర్గమును చేరెదవు. నేను చేసిన తపస్సుకు ఫలితమేదైన నుండిన, అది నిన్ను స్వర్గమునకు లేవనెత్తి తీసుకుపోవలెను. త్రిశంకూ! లెమ్ము పైకి లేచి

స్వర్గమును చేరుము''.

ప్రతి ఒక్కరూ ఊపిరి బిగబట్టి యేమి జరుగునో యని గమనించుచుండిరి ఒక్కసారిగా త్రిశంకు భూమి నుండి లేచి గాలిలో పైపైకి వెళ్ళుచుండెను. చేతులు జోడించి, కౌశికునకు నమస్కరించి గాలిలో పైకి వెళ్ళెను అందరూ చూచుచుండగనే ఆకాశమున అతడు అదృశ్యుడయ్యెను.

త్రిశంకు దివిధముగా స్వర్గమునకు వచ్చుట ఇంద్రుని కిష్టము లేకుండెను ఇంద్రుడిట్లనెను ''త్రిశంకూ! నీవు తిరిగి భూలోకమునకు వెళ్ళుము. గురు పుత్రులచే శపింపబడిన నీవు యీ స్వర్గములో నుండుట కనర్హుడవు నిన్ను మాలో ఒకడుగా స్వీకరించుటకు మేము సంసిద్ధులుగా లేము'' త్రిశంకుని స్వర్గము నుండి త్రోసివేసెను అతడు భూమిపైకి దిగుచూ, యిలుగెత్తి కౌశికుని పిలిచి యిట్లనెను ''ప్రభూ! వారు నన్ను త్రోసివేయగా జారిపడుచున్నాను నన్ను రక్షింపుడు!''

' విచారము కలిగెను దేవతలు అసూయతో, స్వార్థముతో యిట్లు వర్తించగలరన్న ఆలోచనను కౌశికుడు భరించలేకుండెను. అతడు ''నీవు అక్కడే నిలువుము'' అని గట్టిగా అరచెను

క్రిందకు పడబోవుచున్న త్రిశంకు మధ్యలో ఆగిపోయెను. అచట నున్న ఋషులందరి సమక్షములో, సృష్టికర్త బ్రహ్మవలె త్రిశంకు స్వర్గమును సృష్టించెను. దక్షిణ దిక్కున సప్తర్షి మండలమును, నక్షత్రములను సృష్టించెను. తరువాత అతడిట్లనెను ''నేను మరొక ఇంద్రుని సృష్టించెదను ఆ ఇంద్రుని ముందు యిప్పుడున్న ఇంద్రుడు దిగదుడుపుగా నుండును''. కౌశికుడు తన కార్యమును మొదలుపెట్టెను త్రిశంకు స్వర్గములో ప్రత్యేకముగా వేర్వేరు దేవతలను సృష్టించవలెనని అతని అభిమతము

స్వర్గములో పెద్ద కల్లోలము చెలరేగెను. దేవతలు, ఋషులు అత్యంత వినయముతో కౌశికుని సమీపించి యిట్లనిరి ''కౌశికా! మేము చెప్పునది సావధానముగా వినుము గురు శాపము పొందినవారు స్వర్గములో నుండుట కనర్హులని చెప్పుదురు. అందుచే మేము త్రిశంకుని స్వర్గము నుండి త్రోసివేయవలసి వచ్చెను అంతేగాని, నీ గొప్ప తపస్సును కించపరచుటకు గాదు'' వారి వలుకులను విని కౌశికుడిట్లనెను. ''మీరు త్రిశంకునిపై అసూయ చెంది ఆ విధముగా ప్రవర్తించినారు అతనిని తిరిగి భూలోకమునకు రానివ్వను. అతడు చాల ధర్మపరాయణుడు గురు శాపమునకుగాని, మీరు యిప్పుడు అతని యెడల ప్రవర్తించిన తీరునకుగాని అతడు అర్హుడు కాడు''. అంతట దేవతలు యిట్లనిరి ''అట్లయినచో మేము మా మాటలను ఉపసంహరించుకొనుచున్నాము. నీవు చెప్పినది మేము అంగీకరించుచున్నాము''

కౌశికుడిట్లనెను ''నేను త్రిశంకున కిచ్చిన మాటను ఉపసంహరించుకొనను అతనిని సశరీరముగా స్వర్గమునకు పంపెదనని మాట యిచ్చితిని. నేను అతని కొరకు సృష్టించిన స్వర్గము శాశ్వ
నేను సృష్టించిన సప్తర్షి మండలము, నక్షత్రములు మొదలైనవన్నియు శాశ్వతముగా నుండగలవు ఇంద్రుడు రావచ్చు, పోవచ్చు కాని నేను సృష్టించిన త్రిశంకు స్వర్గము చిరకాలము ఉండగలదు''

ఇంద్రాది దేవతలు వినయముగా యిందులకు అంగీకరించిరి ఇంద్రు డిట్లనెను ''అట్లే కానిమ్ము నీవు సృష్టించిన దేవతలు, ఋషులు, నక్షత్రములు, నీ గొప్పదనమును యీ లోకమున చాటుటకు నిదర్శనముగా నుండగలరు త్రిశంకుడు, తన కొరకై నిర్మించిన స్వర్గమును ఇంద్రుని వలె పరిపాలించగలడు నక్షత్రము

లన్నియూ వాని పరిధిలో సంచరించగలవు. అతని పేరు ప్రతిష్ఠలు చిరకాలము నిలిచి యుండగలవు''. దేవతలు పలికిన పలుకులు కౌశికుని సంతోషపరచెను. త్రిశంకుడు సుఖముగా నుండెను. ఋషులందరు వారి వారి ఆశ్రమములకు, దేవతలు తమ నివాసములకు వెళ్ళిరి.

కౌశికుడు యేకాకిగా నుండెను. అతని తపస్సంపద అంతయూ కరగిపోయెను. అతడు సర్వస్వమును త్రిశంకు మహారాజు కొరకు ధారపోసెను. అయినను క్లిష్ట పరిస్థితులలో నున్న త్రిశంకును ఆదుకొని నహాయపడినందుకు సంతోషము కలిగెను.

122 శునశ్శేపుడు

త్రిశంకుని గాధ జరిగిన తర్వాత కౌశికుడు తనలో తానిట్లు భావించెను. ''దక్షిణ దిశలో నేను గావించిన తపస్సునకు అంతరాయము కలిగి అంతయు వ్యయమైపోయెను. పశ్చిమ దిశగా వెళ్ళి మరల తపస్సు ప్రారంభించెదను మానవుల కంట పడని ప్రదేశమందు ఒక సరోవర తీరమున ఆశ్రమము నేర్పరుచుకుని అచ్చట తపస్సు చేసెదను''. కౌశికమను సరస్సు ఒడ్డున పుష్కర క్షేత్రమను పుణ్యస్థలములో అతడు తిరిగి తపస్సు ప్రారంభించెను

త్రిశంకునకు హరిశ్చంద్రుడను కుమారుడు గలడని యింతకు ముందు మరొక సందర్భములో తెలియచ్చి నది. వరుణ ప్రసాదముచేత హరిశ్చంద్రునకొక కుమారుడు గలిగెను. పుట్టిన వెంటనే ఆ పుత్రుని వరుణ దేవునకు ప్రసాదించగలనని హరిశ్చంద్రుడు మాట యిచ్చెను. అయితే పుత్రునిపై అభిమానము మెండుగా నుండుటచే యేదో ఒక మిషపై వరుణదేవుని కివ్వకుండెను. వరునగా ఒకరాని తర్వాత మరొక కారణము చెప్పుచు నరమేధ యాగమును మాట యిచ్చిన ప్రకారము నలుపక యెగవేయుచుండెను. హరిశ్చంద్రుని పుత్రుడు రోహితుడు పెరిగి పెద్దవాడయ్యెను అతడు తన తండ్రి వరుణదేవుని కిచ్చిన వాగ్దానమును తెలుసుకొనెను అతడు అరణ్యమునకు వెళ్ళి తనకు సంభవింప బోవు ఉపద్రవము నుండి తప్పించుకొన జూచెను. అనేక సంవత్సరములు అడవిలో సంచరించెను. హరిశ్చంద్రుడు వరుణున కిచ్చిన వాగ్దానము నిలుపుకొననందుకు, రాజును శిక్షింపనెంచి, అతడు మహోదర వ్యాధితో బాధపడునట్లు చేసెను తన తండ్రి తీవ్రమైన వ్యాధితో బాధపడుచున్నాడని తెలుసుకుని, తండ్రిని రక్షింపనెంచి తిరిగి రాజ్యమునకు బోవ తలపెట్టెను ఇంద్రుడతని నడ్డగించి తీర్థయాత్రలకు బంపెను అతడు తిరిగి వచ్చినపుడెల్లను ఇంద్రుడు అడ్డుపడి మరల తీర్థయాత్రలను కొనసాగించమని పంపుచుండెను. ఇట్లు అయిదు సంవత్సరములు గడచెను చివరకు రాజ్యమునకు బోయి తండ్రిని రక్షించుటకు రోహితుడు నిశ్చయించుకొనెను.

రోహితుడు రాజ్యమునకు తిరిగి వచ్చుచుండగా మార్గమందు అజగర్తుడను బ్రాహ్మణుని కలుసుకొనెను. ఆ బ్రాహ్మణుడు భార్యతో, ముగ్గురు పుత్రులతో ప్రయాణము సలుపుచుండెను. తనకు బదులుగా వేరొకరు నరమేధమునకు లభించినచో, తన తండ్రికి ఆరోగ్యము చేకూరగలదనియు, మృత్యు ముఖము నుండి తాను తప్పించుకొనవచ్చుననియూ రోహితుడు భావించెను బ్రాహ్మణుని, అతని పుత్రులను చూచిన తర్వాత రోహితుని కిట్టి ఆలోచన కలిగెను. మరొక యువకుని వరుణదేవునకు సమర్పించినచో, తన రాజ

కుటుంబమునకు అనాంతర పరిస్థితి తప్పిపోగలదని తలంచెను. రోహితుడు బ్రాహ్మణునకు నమస్కరించెను. రోహితుడు యేదో చెప్ప నువ్వాడని గ్రహించి బ్రాహ్మణుడు మౌనముగా నుండెను. రోహితుడిట్లనెను. ''బ్రాహ్మణోత్తమా! నీకు మారువేల గోవులను యిచ్చెదను. అందుకు ప్రతిఫలముగా నీ కుమారులలో నొకరిని నాకివ్వగలవా?'' బ్రాహ్మణుడు వింతయైన యీ కోరికను విని ఆశ్చర్యము చెంది, వివరము అడిగి తెలుసుకొనెను. రోహితుడు, తన కుటుంబము యెదుర్కొంటున్న క్లిష్ట సమస్యను వివరించెను. రోహితుడు మరల యిట్లనెను. ''నా తండ్రికి నేనొక్కడనే పుత్రుడను. నేను మరణించినచో మా వంశము అంతరించగలదు. నా తండ్రి అనారోగ్యముతో బాధపడుచున్నాడు. నీ పుత్రులలో ఒకరిని యిచ్చినచో యిద్దరి జీవితములు రక్షించినట్లగుము. మరియు దేశమునకు సేవచేసిన కీర్తి కూడ నీకు దక్కగలదు. నీ పుత్రులలో నొకని నాకివ్వగలవా?''

అజగర్తు డిట్లనెను. ''నా జ్యేష్ఠ పుత్రుని యీయజాలను. అతనిపై నాకు అత్యంత ప్రీతి. అతడు లేనిదే నేను జీవించలేను''. బ్రాహ్మణుని భార్య యిటుంనెను. ''జ్యేష్ఠ పుత్రుడు తన కత్యంత ప్రీతిపాత్రుడగుటచే అతని నివ్వలేనని నా భర్త భార్గవుడు చెప్పెను. ఈ కనిష్ఠ పుత్రునిపై నాకు విపరీతమైన ప్రేమాభిమానములు గలవు. అతని యెడబాటు నేమ భరించలేను. జ్యేష్ఠపుత్రునిపై తండ్రికి, కనిష్ఠపుత్రునిపై తల్లికి ప్రేమ యుండుట లోక సహజము''.

బ్రాహ్మణుని రెండవ పుత్రుని పేరు శునశ్శేపుడు. అతడు అతి సరళముగా కొద్దిపాటి విచార స్వరముతో యిట్లనెను. ''ఓ రాకుమారుడా! నా మాట వినుము. నా అన్నగారు తండ్రికి, తమ్ముడు తల్లికి ప్రీతిపాత్రులు. కాబట్టి నా తల్లిదండ్రులు నన్ను నీకిచ్చిరని భావించవచ్చును. నన్ను నీతో తీసుకువెళ్ళుము''. రాకుమారుడు మాట ప్రకారము గోవులను బ్రాహ్మణున కిచ్చి, అతని పుత్రుని సంతోషముగా తనతో తీసుకు వెళ్ళెను.

రోహితుడు, శునశ్శేపుడు పవిత్ర పుష్కర స్థలము చేరుసరికి నడి మధ్యాహ్నము కాజొచ్చెను. అచట బ్రాహ్మణ బాలుడైన శునశ్శేపుడు కౌశికుడు తపస్సు చేయుచుండుట గమనించెను. ఆ బాలుడు ఆకలిదప్పిక లతో అలమటించుచుండెను. పైగా తనపై తల్లిదండ్రులకు ప్రేమాభిమానములు లేవని తెలుసుకుని నిరుత్సాహముతో నుండెను. తేకున్న, గోవులను తీసుకుని తనకు మరణము సంభవించునని తెలిసికూడ, రాకుమారునకు అమ్మజాతురా? కౌశికుడు భార్గవ కుటుంబమునకు దూరపు బంధువని తెలుసుకుని, ఆ బంధుత్వమును వినియోగించుకొనవలెనని భావించెను. వెంటనే ఉన్నపాటున కౌశికుని వద్దకు వెళ్ళి అతని ఒడిలో పడి యేడ్వసాగెను. సమాధిలో నున్న కౌశికుడు తెలివి తెచ్చుకుని ఆగంతకుని చూచెను. ఒక బాలుడు విచార వదనముతో తన హృదయములోని ఆవేదనను తెలుపుచు యేడ్చుచుండెను. ఆ బాలుడిట్లనెను. ''నాకు తల్లియు, తండ్రియు లేరు. నా కెవరు బంధువులు లేరు. నీవు తప్ప నాకింకెవరూ లేరు. నా ప్రాణము కాపాడుము. నీవు చాల శక్తిమంతుడవని, ఉదారుడవని, కరుణామయుడవని, యితరులు విచారముతో నుండుట చూచి సహించలేవని చెప్పగా విన్నాను. నిన్ను నేను చూచి నీ సహాయ మర్థించుటకై వచ్చితిని''. ఆ బాలుని విచారమునకు కారణమడుగగా, అతడు కౌశికునకు జరిగిన విషయము విపులముగా తెలిపెను. అది వినిన కౌశికుని హృదయము ప్రేమతో నిండిపోయెను. శునశ్శేపుడు తిరిగి యిట్లనెను. ''ప్రభూ! రాజు చేయు యజ్ఞము కొరకు నా తండ్రి నన్ను అమ్మివేసెను. కావి యజ్ఞమునకు ఆటంకము కలుగుట నాకు యిష్టము లేదు, నా ప్రాణములు విడుచుటకు కూడ నాకు యిష్టము లేదు. ఈ రెండును నెరవేరునట్లు నీవు మాత్రమే చేయగలవు. నేను దీర్ఘకాలము జీవించి, తపస్సు చేసి ఆ తర్వాత స్వర్గము చేరవలెనని నా అభిమతము. అనాథుడనైన

వానంటి అభాగ్యుం పాలిటి రక్షకుడవు నీవు''.

విచారించుచున్న బాలునితో కౌశికుడు మృదువైన మాటలతో రక్షించెదనని మాట యిచ్చి ఓదార్చెను. తరువాత కౌశికుడు తన పుత్రులను పిలిచి యిట్లనెను. ''పుత్రులు పున్నామ నరకము నుండి రక్షించి, తాము పితృలోకము చేరుటకు నహాయపడెదరను తలంపుతో తల్లిదండ్రులు పుత్రులను కోరెదరు. మీ జన్మలము మీరు సార్థకము గావించెదరో లేదో నేను చూచెదను ఈ బాలుడు రక్షింపమని నన్ను కోరుము నా దగ్గరకు వచ్చెను మీరందరు శాస్త్రములు చక్కగా అధ్యయనము చేసినారు, తపస్సు చేసి శక్తిని సంపాదించినారు. నేను ఆశించినట్లుగా మీరు వడుకొనవలెను మీలో ఒకరు హరిశ్చంద్రుడు జరుపు నరమేధ యాగమునకు యజ్ఞపశువు కావలెను ఆ విధముగా నేనీ బాలుని రక్షించి యజ్ఞము జయప్రదముగా సమాప్తి యగునట్లు గావించెదను. ఆ విధముగా మీరు చేసెదరా?''

కౌశికుని పుత్రులలో మధుచ్ఛందుడు మరికొందరు యిది ఒక వేశాకోశముగా పరిగణించి నవ్వుచు తండ్రితో యిట్లనిరి. ''తండ్రీ! ఎవరో ఒక బాలుడు వచ్చి తన హృదయావేదనను తెలుపగా, నీ పుత్రులలో ఒకరిని బలి చేయుటకు నీ హృదయమెట్లు అంగీకరించెను? శునక మాంసమును భుజించుట యే విధముగా అసాధ్యమో, నీ యాదేశమును మేము పాటించుట అంతటి అసాధ్యము''. కౌశికుని ఆగ్రహము అతని ముఖమందు ప్రస్ఫుటముగా గోచరించుచుండెను. అతడు తన పుత్రులతో నిట్లనెను. ''మీ ప్రవర్తన, మాటల తీరు చూడగా యీ జీవితమునకు అనర్హులని తోచుచున్నది. మీరు వాకు పుత్రులుగా నుండదగరు తండ్రి ఆదేశమును పాటించని వారు, గౌరవింపదగరు వసిష్ఠుని కుమారుల వలె మీరు కూడ నిషాదులై శునక మాంసమును భుజించుచూ వేయు సంవత్సరములు జీవించుడు''

కౌశికుడు తన పుత్రులను శపించిన తర్వాత శునశ్శేపుని యేదో విధముగా రక్షించెదనని అభయ మొసంగెను అతడిట్లనెను ''నీవు రోహితునితో వెళ్ళుము. నిన్ను బలి స్తంభమునకు కట్టి మెడలో యెర్రని పూలదండలు వేసి శరీరమునకు యెర్రని గంధము పూసెదరు. పవిత్ర మంత్రములతో మంత్రించిన త్రాళ్ళతో నిన్ను యూప స్తంభమునకు కట్టెదరు నేను నీకు రెండు మంత్ర శ్లోకములను బోధించెదను వాటిని నీ మనస్సులో మననము చేసుకొనుము. యజ్ఞము జరుగునపుడు నీవు ఆ మంత్ర శ్లోకములను పఠించుచుండుము అపుడు యజ్ఞము విజయవంతముగా సమాప్తి అయినట్లు భావించవచ్చును''.

శునశ్శేపుడు అతిశ్రద్ధతో మంత్ర శ్లోకములు నేర్చుకొనెను తరువాత విశ్రమించుచున్న రోహితుని వద్దకు వెళ్ళి యిట్లనెను ''తొందరగా మనము నగరము చేరుదము. యజ్ఞము జరుగు స్థలమునకు నన్ను తీసుకొని వెళ్ళుము. నేను సంసిద్ధుడనై యున్నాను''.

శునశ్శేపుడు తనంత తానుగా ఉత్సాహము చూపించుట చూచి రోహితుడు సంతోషించెను. వారిద్దరూ రోగముతో బాధపడుచున్న హరిశ్చంద్రుని వద్దకు వెళ్ళిరి అనుకూలముగా మారిన పరిస్థితులకు హరిశ్చంద్రుడు చాల సంతోషించెను మహోదర వ్యాధితో బాధపడుచున్నప్పటికీ, యజ్ఞశాలకు వెళ్ళి యజ్ఞమును ప్రారంభించెను. కౌశికుడచ్చటకు వచ్చెను. రాజు, కౌశికుని యజ్ఞహోతగా నియమించెను జమదగ్ని అధ్వర్యుడుగను, వసిష్ఠుడు బ్రహ్మగను, అయాస్యుడు ఉద్గాతగను వ్యవహరించిరి

హరిశ్చంద్రుడు శునశ్శేపుని యూపమునకు గట్టెను. ఆ బాలుని వారు బలి చేయుటకు సంసిద్ధులగుచుం

డగా, ఆ బాలుడు పసితనపు తత్తరపాటుతో కౌశికుడు తనకు నేర్పిన మంత్రములను గట్టిగా నుచ్చరించుట మొదలుపెట్టెను. యజ్ఞశాల అంతయు నిశ్శబ్దముగా నుండెను. మొరట ఆశ్చర్యముతోను, తర్వాత ఇంద్రవరుణాది దేవతలను కీర్తించు ఉత్తమ మంత్రములు వినిపించుటచేత యజ్ఞశాల అంతయు గంభీర నిశ్శబ్దమావరించెను. ఇంద్రుడు, వరుణుడు మెచ్చుకొనిరి. వారు ప్రత్యక్షమై శునశ్శేపుడు చిరకాలము జీవించునట్లు వరము ప్రసాదించిరి. హరిశ్చంద్రుని తప్పిదమును క్షమించి, అతని జలోదర రోగమును నివారింపజేసిరి. పుత్రునిపై విశేషమైన మమకారమును పెంచుకొనుట వలన కలిగిన అనుభవములు రాజునకు గుణపాఠము నేర్పగా, అతడు కౌశికుని వద్ద బ్రహ్మవిద్య నేర్పవలెనని తలంచెను. కౌశికుడు చాల సంతోషముతో అంగీకరించెను. ఆ తర్వాత హరిశ్చంద్రుడు పూర్తిగా మారిపోయెను.

కౌశికుడు శునశ్శేపుని దత్త పుత్రునిగా స్వీకరించెను. తన పుత్రులైన మధుచ్ఛందాదులను పేరు పేరున పిలిచి వారితో శునశ్శేపుని తమ అగ్రజునిగా పరిగణించవలెనని చెప్పెను. ''భృగు వంశమునకు చెందినవాడు. అతడిప్పుడు మీలో ఒకడు'' అని కౌశికుడు తన కుమారులతో చెప్పెను. తమ తండ్రి శునశ్శేపుని దత్తపుత్రునిగా స్వీకరించుట పెద్ద కుమారులకు యిష్టము లేకుండెను. వారి ప్రవర్తనకు తండ్రి ఆగ్రహము చెంది నీచ జాతిలో జన్మించునట్లు శపించెను. ఏబదిమంది పుత్రులు శాపగ్రస్తులైరి. మిగిలిన ఏబదిమంది పుత్రులు, మధుచ్ఛందునితో సహా తండ్రి పాదములపైబడి యిట్లనిరి. ''మీ ఆదేశమును శిరసావహించెదము. శునశ్శేపుని అగ్రసోదరులుగా స్వీకరించులకు మేము సిద్ధమే''

తండ్రి సంతోషించి వారితో నిట్లనెను. ''మీరు చాల ఉత్తములు. మీ ప్రవర్తనకు మెచ్చుకొనుచున్నాను. శునశ్శేపునితో సహా మీరందరూ కౌశికులుగా వ్యవహరింతురు. లోకములో మన కుటుంబము వారు కౌశిక గోత్రోద్భవులుగా ప్రసిద్ధి పొందెదరు''.

కౌశికుడు మరొక వేయి సంవత్సరములు తపస్సు చేసెను. ఆ తర్వాత బ్రహ్మ ప్రత్యక్షమై యిట్లనెను. ''నీ తపస్సుకు అచ్చెరువొంది మెచ్చితిమి. నీకు 'ఋషి' పదమును ప్రదానము చేయుట మాకు సంతోషదాయకము''.

కౌశికునకు సంతృప్తి కలుగలేదు. 'ఋషి' బ్రహ్మర్షి కన్న తక్కువ స్థాయి యని అతడెరుగును. అతడు 'బ్రహ్మర్షి' కాదలచి మరింత ఘోరముగా తపస్సు చేయ మొదలిడెను.

123 కౌశికుని తప్పిదము

కౌశికుని తీవ్ర తపస్సుకు దేవతలు ఆందోళన చెందుచుండిరి. ఇంద్రుడు తన ఇంద్ర పదవికి భంగము కలుగునేమో యని భయపడెను. కౌశికుని తపమునకు భంగము కలిగింపనెంచి, మేనక యను అప్సరసను పిలిపించెను. ఇంద్రుడు మేనకతో యిట్లనెను. ''అప్సరస లందరిలో నీవు ఉత్తమురాలవు. నీవు నాకొక సహాయము చేయవలసి యున్నది. నీవేమి చేయవలెనో నీకు చెప్పెదను. కౌశికుడు తీవ్రమైన తపస్సు ఆచరించుచున్నాడు. అతడు మిట్ట మధ్యాహ్నపు సూర్యునివలె ప్రకాశించుచున్నాడు. అతడింత వరకు చేసిన తపస్సు చాల భయంకరమైనది. అతని తపస్సు విజయవంతమైనచో నా యింద్ర పదవికి ముప్పు వాటిల్లగలదు.

నీవు అతడు తపస్సు చేయుచున్న ప్రదేశమునకు వెళ్లుము. అతడు ఇంద్రియములను నిగ్రహించి, ఏకాగ్రతతో ధ్యానములో నిమగ్నుడై యున్నాడు. నీ అందముతో, హావ భావములు ప్రదర్శించి, పురుషులందరకు నున్న దౌర్బల్యము మూతగా తీసుకుని, అతడు నీ వ్యామోహములోపడి, తపస్సు విరమించునట్లు జేయుము అప్పుడు నిన్ను నేను మెచ్చుకొందును''

మేనక వెళ్ళుటకు భయపడి యిట్లనెను. ''దేవా! అతడు చాల శక్తిమంతుడనియూ, కోపిష్టి యనియూ వివియున్నాను తపశ్శక్తి, ఆగ్రహము, యీ రెండును కలిసిన పర్యవసాన మెట్లుండునో ఊహించవచ్చు! నేను యీ రెండింటిని యెట్లు తట్టుకొనగలను? నీవే అతనికి భయపడుచున్నావు, అటువంటిది నేను యే విధముగా అతని దగ్గరకు వెళ్ళగలను? అతడు వసిష్ఠ పుత్రులను శపించెను అతడు క్షత్రియుడైనప్పటికీ, స్వశక్తిచేత బ్రాహ్మణుడయ్యెను. బ్రహ్మవలె త్రిశంకు స్వర్గము సృష్టించెను అంతటి మహాతపస్వి తప్పకుండ ఇంద్రియముల కతీతుడై యుండును నేనెట్లు ధైర్యము చేసి అతని వద్దకు వెళ్ళగిలను? అతడు నన్ను శపించిన నా గతి యేమి కావలయును? అతడు నన్ను శపించకుండునని నీవు అభయ మొసగినచో నీవు చెప్పినట్లు నేను చేయగలను. నాతో వసంతుని మన్మథుని పంపుము. మందానిలమును కూడ చూతో వచ్చునట్లు చేయుము అనురాగ భోగముల కనుకూల పరిస్థితులు కల్పించినచో, నేను అతనిని కవ్వించుటకు ప్రయత్నించెదను''

మేనక భూలోకమునకు వెళ్ళి కౌశికుడు తపస్సు చేయుచున్న పరిసర ప్రాంతములో, తగిన సమయము కొరకు వేచి యుండెను. కౌశికుడు ధ్యానము నుండి లేచి అటు నిటు తిరుగుచుండెను ఇదే తగిన సమయమని తలంచి, మేనక విశ్వామిత్రుడు సంచరించుచున్న ప్రాంతమునకు వెళ్ళెను ఆమె ఊహా వమ్ము కాలేదు.

ఆమె అతడు సంచరించుచున్న ప్రాంతములో నడయాడుచుండుట జూచెను ఆమె అందమునకు హావభావములకు ముగ్ధుడై ఆమెకు వశమయ్యెను

ఇట్లు అయిదు సంవత్సరములు గడచెను. మరొక అయిదు సంవత్సరములు గిడచెను. ఒకరోజు అతడు స్వప్నము నుండి మేల్కాంచినట్లు లేచెను పది వేలవైన సంవత్సరములు వ్యర్థమయ్యెనని అతడు గ్రహించెను అతని తపస్సుకు భంగము కలిగెను అంతవరకు సమకూర్చుకొనిన తపశ్శక్తిని చాలవరకు కోల్పోయెను అతనికి విచారము, తనపై తనకు ఆగ్రహము కలిగెను. తర్వాత అతడు యిది దేవతల పన్నాగమనియు, యెవరైనను తీవ్రముగా తపస్సు చేసిన అందుకు ఆటంకమును కల్గింతురనియు గ్రహించెను. ఇట్టి పరిస్థితిలో నున్న కౌశికుని చూచిన మేనకకు చేతులలో బిడ్డ యుండగా, భయము ఆవహించెను అతని ఆగ్రహము తనపై ప్రసరించునేమోయని ఆమె భయపడెను ఆమె చేతులు జోడించి నిలుచుండెను ఆమె కనుల నుండి కన్నీరు కనురెప్పలపై నిలిచి యుండెను. కాని ఆమెపై కౌశికున కాగ్రహము లేకుండెను అతడామెతో తిరిగి తపస్సు కొనసాగించబోవుచున్నానని చెప్పెను

అతడు కౌశికీ నదీ తీరమునకు వెళ్ళెను అతని సోదరి సత్యవతియే కౌశికి అతడు భయంకర తపస్సు చేయుచుండెను చాల కాలము తర్వాత, దేవతలు బ్రహ్మ అతని తపస్సుకు మెచ్చిరి. బ్రహ్మ దేవతలతో కౌశికునకు ప్రత్యక్షమై యిట్లు పలికెను. ''కౌశికా! నీవు యిప్పుడు 'మహర్షి'వైనావు. చాల తీవ్రమైన తపస్సు ఆచరించినావు. నీవు ఋషులలో కెల్ల అత్యుత్తముడవు'' బ్రహ్మ వచనములు కౌశికునకు, సంతృప్తినిగాని, అనంతృప్తినిగాని కలిగించలేదు కౌశికుడిట్లనెను. ''నాతపశ్శక్తి చేత 'మహర్షి' వదని నందుకున్నాను కాని,

మహాత్మా! నేను యింద్రియములను జయించితినా? దయచేసి తెలుపుడు''. బ్రహ్మ యిట్లనెను. ''బహుశః జయించ లేదమకొందును. నీవు యింకను సంపూర్ణమైన జితేంద్రియుడవు కావు''. కౌశికుడు వదనము దించుకొనెను. బ్రహ్మ యిట్లనెను. ''నీవు అదికూడను సాధించుటకు ప్రయత్నించవలెను''.

అటు తర్వాత కొన్ని సంవత్సరములు అతిక్లిష్టమైన రీతిని కౌశికుడు తపస్సు చేసెను. అతడు చేతులు పైకెత్తి ఆహారము లేక తపస్సు గావించెను. గాలి మాత్రమే అతని ఆహారము. నడి వేసవి కాలములో పంచాగ్నుల మధ్య నిలుచుండి, శీతకాలములో జలము మధ్య నింబడి తపస్సు చేసెను. అతని తపస్సు తీవ్రతరమయ్యెను. మరల ఇంద్రుడు అతని తపస్సుకు భంగము చేయనెంచి అప్సరస రంభను పిలిపించెను. అతడామెతో యిట్లనెను. ''ఇది వరకు మేనక చేసినట్లుగా, నీవు కౌశికుని నీ వశము గావించుకొనుము''. రంభ మిక్కిలి భయపడి ఇంద్రునితో యిట్లనెను. ''దేవా! నాకు వెళ్ళుటకు ధైర్యము చాలకున్నది. అతని ఆగ్రహము భరించరానిది''. ఇంద్రుడామెకు యిట్టి ప్రమాదము కలుగబోదని అభయ మొసంగెను. ఇది వరకు మేనక వెళ్ళినట్లే రంభ భూలోకమునకు వెళ్ళెను. ఇంద్రుడు, స్వయముగా తానే వచ్చి రంభకు సహాయముగా నుండగలనని చెప్పెను. కౌశికుడు తపస్సు చేయుచున్న ప్రదేశములోని వృక్షముపై కోయిలలు మధురముగా కూయుచుండెను. ఇంద్రుడు, మన్మథుడు అదే వృక్షముపై కూర్చుండిరి. రంభ, కౌశికుడు తపస్సు చేయు ప్రదేశము కేతెంచెను.

కౌశికుడు తీవ్ర ధ్యానములో నిమగ్నమై యుండగా కోయిల కూతలు అంతరాయము కలిగించుచుండెను. వసంత ఋతువులో పుష్పించు పువ్వుల గుబాళింపులు అతని నాసికను సోకెను. అతడు కళ్ళు తెరచెను. ఎదురుగా అందమైన రంభ నిలిచి యుండెను. కౌశికుడు యిది ఇంద్రుని పన్నాగమని తెలుసుకొనెను, లేకున్న వసంత ఋతువు రావంసిన దానికన్న ముందుగా యెట్లు వచ్చెనని తలంచెను. అంతేకాక అందమైన సుకుమార స్త్రీ యీ అరణ్యము లోనికి, వేరొకరు తీసుకురానిచో, యెట్లు రాగలదు? వెంటనే ఆగ్రహముతో రంభను శపించెను. ''ఇంద్రుని పనుపుపై నీవు యిక్కడకు వచ్చి నీ హావభావ విలాసములతో నన్ను వశపరచుకోవలెననుకున్నావు. వా తపశ్శక్తిని హరింపజేయ జూచితివి. నీవు శిలగా మారి వేయి సంవత్సరములు యీ భూలోకములో నుండగలవు''. ఆమెను శపించిన తక్షణమే తన తొందరపాటుకు పశ్చాత్తాపము చెందెను. ''బ్రహ్మ చెప్పినది సత్యమే. నేను జితేంద్రియుడను కాను. ఆగ్రహమును నిగ్రహించుకొనలేకున్నాను. ఇంద్రియములను జయించనంత వరకు ఆత్మకు ప్రశాంతత చేకూరదు. ఇప్పటి నుండి ఆగ్రహము చెందక, ఒక్కమాట యైనను పలుకక యుండెదను. అన్ని భావములను బహిష్కరించి, మరల తపస్సు చేసెదను. అప్పుడే నేను చేసిన తపస్సుకు తగిన ప్రతిఫలము లభ్యము కాగలదు''.

124 బ్రహ్మర్షి విశ్వామిత్రుడు

కౌశికుడు ఉత్తర దిశ నుండి తూర్పుదిశగా వెళ్ళి అక్కడ తిరిగి తపస్సు ప్రారంభించెను. ఒక వేయి సంవత్సరములు అతడు మౌనముగా ఘోర తపస్సు ఆచరించెను. అతని తపోగ్నికి యీ లోకము, స్వర్గలోకము అట్టుడికి నట్టుడికి పోయెను. కౌశికుడు పుణ్యవలె సన్నగా నయ్యెను. అనేక అవాంతరములను అతిక్రమించెను, తన మనస్సు నుండి క్రోధమును సంపూర్ణముగా విడనాడెను.

ఒకరోజు ఉపవాసము విరమించి అన్నము వండుకొనెను. అతడు తినబోవుచుండగా, ఇంద్రుడు ఒక బ్రాహ్మణుని వేషములో వచ్చి అన్నము పెట్టమని యాచించెను. ఒక్క మాపైవను పలుకక, తాను వండుకొనిన అన్నమును ఆ బ్రాహ్మణునికి పెట్టి, తిరిగి తపస్సు ప్రారంభించెను. అతడు మరింత తీవ్రముగా తపస్సు చేయనారంభించెను. అతడు పీల్చు శ్వాసను కూడ నిగ్రహించి దొడగెను. అతడిప్పుడు గాలిని పీల్చక చాలసేపు ఉండగలుగుచుండెను. అతని శిరస్సు నుండి పొగ వచ్చుట మొదలిడెను. అతని తపస్సు వేడిమికి లోకము క్షోభించుచుండెను. ఇంద్రాది దేవతలు బ్రహ్మ వద్దకు వెళ్ళి యిట్లనిరి. ''కౌశికుడు తన తపస్సు చేత అత్యంత తేజస్సుతో ప్రకాశించుచున్నాడు. ఇంత కాలముగ అతడు అభిషించిన దానిని నీవు ప్రసాదింపకున్నచో, అతని తపస్సు వేడిమికి ముల్లోకములు నాశనము కాగంవు. తపస్సు చేత అతని తేజస్సు సూర్యుని అగ్నిని మించి యున్నది. అతని ప్రకాశము ముందు అగ్ని, సూర్యుడు తమ ప్రకాశమును గోల్పోయినట్లు గోచరించుచున్నారు. సముద్రములో అలలు ఉద్ధృతముగా నున్నవి. పర్వతముల నుండి అగ్ని చిమ్ముచున్నది. భూమి వణకుచున్నది. ఆకాశములో పెనుతుఫాను చెలరేగుచున్నది. కౌశికుడు కాలాంతాగ్ని వలె మన్నాడు. ఈ తీవ్ర పరిస్థితి నుండి లోకమును రక్షించవలసిన బాధ్యత నీపై నున్నది''.

బ్రహ్మ త్వరగా కౌశికుని వద్దకు వచ్చి యిట్లనెను. ''బ్రహ్మర్షీ! నీకు స్వాగతము. నీ తపస్సు మమ్ములను మెప్పించినది. నీ అపూర్వమైన సాధన చేత బ్రహ్మర్షి పదవికి అర్హుడవైతివి. నీకు అభ్యుదయమగు గాక!''

కౌశికుని వదనమందు సంతోషము మెరసెను. బ్రహ్మకు సాష్టాంగ ప్రణామము గావించి యిట్లు పలికెను. ''నీవు నాకు ప్రసాదించినది సత్యమే యగుచో, నేను బ్రహ్మర్షినయినచో, మీ అనుగ్రహముచే నేను దీర్ఘకాలము జీవించినచో, వేదములు నన్ను బ్రహ్మర్షిగా గుర్తించునట్లు చేయుము. నాకొక కోరిక యున్నది. నీ కుమారుడైన వసిష్ఠుడు నన్ను బ్రహ్మర్షిగా గుర్తించవలెను''. వారు వసిష్ఠుని పిలువనంపగా అతడు వచ్చి, ప్రేమాభిమానముతో చిరునవ్వు నవ్వి కౌశికునితో యిట్లనెను. ''నీవు చాల గొప్పవాడవు. బ్రహ్మర్షివి. అందుకు సందేహము లేదు''. కౌశికుడు వసిష్ఠుని గౌరవించి నత్కరించెను. కౌశికుడు తన యిష్టము వచ్చిన ప్రదేశమునకు వెళ్ళుటకు పూర్తి స్వేచ్ఛ కలిగియుండెను. లోకములో యితరులకు మంచి చేయవలెనను తలంపు అతని మనస్సులో నుండెను. అందుచేత అతనికి 'విశ్వామిత్ర' నామధేయము సార్థకమయ్యెను.

125 నహుషుడు

పురూరవునకు ఆయువను పుత్రుడు కలడు. ఆయువునకు నలుగురు పుత్రులు. వారిలో నహుషుడు ప్రధానమైనవాడు. అతడు చాల ఉత్తముడు. రాజ్యమును చక్కగా పాలించుచుండెను. అతడు అన్ని దిక్కులందున్న రాజులను జయించి విశేషమైన సంపదను గడించెను. అతడనేక యజ్ఞములు చేసి ఇంద్రపదవి కర్హుడయ్యెను. ఒకప్పుడు, బ్రహ్మ హత్యాపాతకముచే ఇంద్రుడు బాధపడుచున్నప్పుడు, అతడు తాత్కాలికముగా మరుగున నుండవలసి వచ్చెను. ఆ సమయమున దేవతలు నహుషుని ఇంద్రుడుగా వ్యవహరించమని కోరిరి. ఇంద్రుడు బ్రహ్మహత్యాపాపము నుండి విముక్తిపొందునంతవరకు నహుషుడు ఇంద్ర పదవి చేబట్టుటకు అంగీకరించెను. తన పుత్రుడైన యయాతిని రాజుగా నియమించి, నహుషుడు స్వర్గములో ఇంద్ర పదవి నధిరోహించెను.

కొంత కాలమునకు నహుషునిలో అహంభావము పెరిగెను. అతడార్జించిన సంపద, లోకముపై తనకు కల్గిన అధికారము, అనేక యజ్ఞములను జరిపితినను భావము, దేవతలు వచ్చి తన్ను యింద్రుడుగా నుండమని కోరుట — యివన్నియు కూడి అతనిలో గర్వమును, అహంకారమును పెంపొందించెను. నహుషుడు గొప్ప మహారాజు, కాని అధికారము అతనిలో మదమును గర్వమును యినుమడింపజేసెను.

ఇంద్రునకొక ప్రత్యేకత గలదు. అతని పల్లకిని సప్తర్షులు మోసెడివారు. రాజ కార్యములపై నహుషుడు బయటకు పల్లకిలో వెళ్ళునపుడు ఋషులు ఆ పల్లకి మోసెడివారు. ఇది నహుషునకు యెంతయో సంతోషము కల్గించెను రాను రాను ఋషులు తనకు బానిసలను భ్రమలో నహుషుడుండెను. అధికార మదములో మున్న నహుషుడు, ఋషులు ఇంద్రపదవి యందున్న గౌరవముచేత అట్లు చేయుచున్నారని తలపక భూలోకములో మండి వచ్చిన తనకు సేవకులుగా నున్నారని తలచుచుండెను.

దురదృష్టవశాత్తు అతని మదిలో మరియొక భావము తలయెత్తెను. ఇంద్రపదవి వేలుచుండుటచే శచీదేవిని తన భార్యగా స్వీకరించవచ్చునని తలచెను. ఆమె నివాసమునకు వెళ్ళుటకు నిశ్చయించుకుని పల్లకిని తెప్పించెను ఋషులు పల్లకీ మోసుకొని రాగా, నహుషుడందు కూర్చుండెను ఆమె సౌధమునకు తొందరగా వెళ్ళవలెనని మనసు తొందర జేయుచుండెను. పల్లకిని తొందరగా ఋషులు తీసుకువెళ్ళుట లేదని భావించెను ప్రేమ జాడ్యములో పడినవాని మనస్సు ప్రయాణించు వేగముతో గాలి కూడ ప్రయాణించలేదు గదా! ఓర్వ కోల్పోయిన నహుషుడు ఋషులతో వేగముగా వెళ్ళమని చెప్పుచూ 'సర్ప — సర్ప' యనెను. అగస్త్య మహర్షి అతని మనస్సులో మెదలు విషయము గ్రహించి, అతని అహంకారమును సహించలేక పల్లకి క్రిందకు దించెను అగస్త్యుడు నహుషునితో యిట్లనెను. ''ఓరి మూర్ఖుడా! నీవేమి మాట్లాడుచున్నావో, యేమి చేయుచున్నావో నీవెరుగవు. నీ అహంకారము సహింపరానిదయ్యెను. దీనిని నివారించుటకు ఒకే మార్గము కలదు. నీవు 'సర్ప—సర్ప' అని యున్నావు అట్లే అగుగాక. అయితే సర్పమువలె ఆహారము కొరకు తిరుగలేక, కొండచిలువ మాదిరి ఆహారము నీవద్దకు వచ్చువరకు పడియుండగలవు. ద్వైతవనమను అరణ్యములో వేయి సంవత్సరములు ఆ విధముగా నుండగలవు''

శాపము పొందిన వెంటనే నహుషుని గర్వము మటుమాయమయ్యెను. అతి వినయముతో అతడిట్లనెను ''మిమ్ము అవమానించిన నన్ను శపించుట ఉచితముగా నున్నది. ఇంతకన్న కఠినమైన శిక్షకు అర్హుడను. కరుణా హృదయులైన మీరు తక్కువ శిక్షను విధించినారు నన్ను కరుణించి, నేను భూలోకములో యెంత కాలము ఉండవలెనో, శాపమెట్లు విముక్తి కాగలదో సెలవీయవలెను. మీ వంటి మహాత్ములు యిటువంటి శాపములు నిచ్చి, మీవంటి వారిలో కలుగకూడని దుష్ట భావములను నివారింతురు అయితే విషమునకు విరుగుడు ఉన్నట్లు, శాప కారణము అంతరించినంతనే శాపమునకు విరుగుడు తప్పక యుండగలదు''.

నహుషుని స్థితి జూసి అగస్త్యుడు విచారించెను. ఉత్తముల ఆగ్రహము క్షణకాలమే యుండును, నహుషునితో అగస్త్య డిట్లనెను. ''శాపము ఉపసంహరించుటకు వీలులేదు. ద్వాపర యుగములో కొండచిలువ రూపము వదలి స్వర్గమునకు తిరిగి రాగలవు నీ వంశములో యుధిష్ఠిరుడనే గొప్ప వ్యక్తి జన్మించును అతడు ధర్మమూర్తిగా వినిపిల్లను అతడు నిన్ను శాపవిముక్తుని గావించును. అతని సోదరుని నీవు పట్టుకొనగా అతడు నీ వద్దకు వచ్చి తన సోదరుని విడిచి పుచ్చమని కోరును. నీవు యుధిష్ఠిరుని ధర్మమును గురించి అడుగు ప్రశ్నలకు అతడు సరియగు సమాధానములు చెప్పగలడు అప్పుడు నీకు కొండచిలువ రూపము

పోయి, తిరిగి యీ స్వర్గమునకు రాగలవు''

పండ్రెండేడులు అరణ్యవాసములో పాండవులు ద్వైతవనమున వెళ్ళుచుండగా, అగస్త్యుడు చెప్పినట్లు జరిగెను ఆ విధముగా నహుషునకు శాపవిముక్తి కలిగెను.

126 వాగ్వాదము

వృషపర్వుడు అసురులను పాలించుచుండెను. అతని గురువు శుక్రాచార్యుడు. శుక్రాచార్యునికి కుమార్తె దేవయానిపై మిక్కిలి ప్రేమ వృషపర్వుని కుమార్తె శర్మిష్ఠ. దేవయాని శర్మిష్ఠ మంచి చెలికత్తెలు

ఒకరోజు దేవయాని, శర్మిష్ఠ స్నేహితురాండ్రతో జలకమాడుటకు నదీ తీరమునకేగిరి. వారు వస్త్రములను నది గట్టుపై నుంచి, నీటిలో జలకము లాడుచుండగా, మహాదేవుడు వృషభము నెక్కి తన సేవకులతో ఆకాశమున సంచరించుచుండుట జూచిరి పార్వతి మహాదేవుని ప్రక్కనే యుండెను. నదిలో జలకమాడుచున్న స్త్రీలందరూ సిగ్గుపడి, వడివడిగా నది ఒడ్డుకు వెళ్ళి వస్త్రములు ధరించిరి వారు నదిలో జలకమాడుచున్న పుడు చల్లగా వీచుచున్న గాలికి నది గట్టున పెట్టిన వస్త్రములు యెగిరి కలసిపోయెను తొందరలో వారు చేతికందిన వస్త్రములను తీసుకుని ధరించిరి. ధరించిన తర్వాత శర్మిష్ఠ దేవయాని వస్త్రములను ధరించినట్లు తెలుసుకొనెను. అక్కడ మిగిలియున్న రాకుమార్తె శర్మిష్ఠ వస్త్రములను దేవయాని ధరించవలసి వచ్చెను.

అంతవరకు శర్మిష్ఠపై ప్రేమాభిమానములు గల దేవయానికి అకస్మాత్తుగా కోపము ముంచుకు వచ్చెను శర్మిష్ఠ ప్రయత్న పూర్వకముగా చేయకున్నప్పటికీ, అట్లు చేసినదని దేవయాని తలంచి, శర్మిష్ఠతో నిట్లనెను ''నీవు అసుర స్త్రీవి నాకన్న అధము రాలవు. నేను బ్రాహ్మణ పుత్రికను నా రుస్తులను నీవు ధరించుటచే అవి కలుషితమైనవి నీకు మర్యాద తెలియదు'' రాకుమార్తె శర్మిష్ఠ సహజముగా అసుర స్వభావము గలదగుటచే, దేవయాని అవమానకరమైన మాటలను విని సహించలేకపోయెను. ఆమె కోపముతో యిట్లనెను ''నీ గురించి నీవు గొప్పగా భావించకు, నీవు ఒక ముష్టివాని కుమార్తెవు నా తండ్రి కడకు వచ్చి నీ తండ్రి పడిగాపులు పడియుండును. ఎల్లపుడూ నా తండ్రిని పొగడుచుండును యజమాని కొరకు వేచి లాభము పొందుటకు, నా తండ్రికేది ప్రీతిని చేకూర్చునో దానిని చేయుటకు సిద్ధపడును. నీవు అతని పుత్రికవు నీ తండ్రి శుక్రుడు నా తండ్రి యిచ్చు దానధర్మములపై ఆధారపడి యున్నాడు నీ కోపమునకు ద్వేషమునకు లక్ష్యమైట్లు వారెవరూ యిక్కడలేరు! నా వంటి రాకుమార్తెతో నీవు పరుషముగా మాట్లాడుట చూడగా, ఆయుధము లేని మనిషి ఆయుధము కలవానితో తలపడిన రీతిగా నున్నది. నీవన్న నాకు లక్ష్యములేదు. ముష్టి అడుగుకొను నీవు నాతో యీ విధముగా మాట్లాడుట కెంత ధైర్యము'' శర్మిష్ఠకు కోపము ముంచుకు వచ్చి, ఆమె దేవయానిని గొట్టెను. ఆమె వస్త్రములను పట్టిలాగి, చేరువలోనే వాడుకలో లేని నూతిలోకి త్రోసివేసి, శర్మిష్ఠ తిరిగి నగరము చేరుకొనెను ''ఈ ముష్టి బ్రాహ్మణ స్త్రీ యిక చచ్చినట్లే'' యని శర్మిష్ఠ తనలో తానుకొనెను ఇంటివద్ద జరిగిన విషయము ఆమె యెవరికీ చెప్పకుండెను.

127 దేవయానిని రక్షించినరాజు

పురూరవ వంశములో జన్మించి ప్రఖ్యాతి పొందిన మహారాజు యయాతి. అతడు నహుషుని కుమారుడు. ఇంద్రుడు బ్రహ్మహత్యా పాపముతో ఇంద్రపదవిని తాత్కాలికముగా త్యజించినపుడు, నహుషుడు దేవతల కోరికపై ఇంద్రపదవిని చేబట్టి రాజ్యమును పుత్రుడైన యయాతికి అప్పగించెను. పురూరవునకు ఆయువను కుమారుడు గలడు. ఆయువు కుమారుడు నహుషుడు.

అందరి రాజుల వలె యయాతికి కూడ వేట యనగా ప్రీతి. అతడు వేటకై అరణ్యమునకు వచ్చెను. అతని అశ్వము అరణ్యములో చాల దూరము తీసుకుపోయెను. అతనికి అలసటచే దప్పిక కలిగెను. అతడు దూరములో నున్న నూతిని చూచి, అశ్వము వదలించగా అది బావి వద్దకు యయాతిని జేర్చెను. అతడు వంగి బావిలో చూడగా అందు నీరు లేకపోవుటచే వాడుకలో లేదని గ్రహించెను. అతడు విసుగుచెంది వెళ్ళబోవు సమయములో అతనికి దగ్గరలో నుండి వచ్చుచున్న మూలుగు వినిపించెను. ఆ మూలుగు బావిలో నుండి వచ్చుచున్నట్లు అతడు తెలుసుకొనెను. అతడు బావిలోకి వంగి చూడగా ఒక స్త్రీ కన్పించెను. ఆమె చాల అందముగా ప్రకాశించుచున్నట్లు అతనికి కన్పించెను. అతడు ఇరకాటపు పరిస్థితిలో చిక్కుకునెను. ఆమెకు సహాయ మత్యవసరమని గ్రహించెను. అతడు సరళముగా కరుణాపూరిత స్వరముతో యిట్లనెను. ''నీవెవరు? ఇక్కడ నుంచి సహాయము వర్ధించుచున్న నీ అందమైన చేతులను గాంచుచున్నాను. నీ చేతి వ్రేళ్ళ గోరులు రాగి వలె యెర్రగా నున్నవి. నీవొక యువతివని తలంతును. విన్ను బాధించునదేమి? ఎందుకు నీ నిట్టూర్పులు క్రోధము, విచారముతో నున్నవి? ఎండిపోయి గడ్డితో నిండిన యీ బావిలో నీవు యెట్లు పడినావు? నీవు యెవరి కుమార్తెవు? అగమ్య గోచరముగా నున్న యీ పరిస్థితిని వివరించి చెప్పుము''.

దేవయాని యిట్లనెను. ''అసురులకు దేవతలకు జరిగిన యుద్ధములో అసురులు గెలుచుచుండిరని నీవు వినియుందువు. మరణించిన అసురులను వారి గురువు శుక్రాచార్యుడు పునరుజ్జీవింప జేయుచుండెను. నేను ఆ శుక్రాచార్యుని కుమార్తెను. నీవు నాకు తెలియని పర పురుషుడవు. మూడగా యువకుని వలె అందముగా, శక్తిమంతుని వలె గోచరించుచున్నావు. నీవెవరు? ఎందుల కిచ్చటకు వచ్చితివి''.

యయాతి మహారాజు యిట్లనెను. ''నేను నహుష చక్రవర్తి కుమారుడను. నా పేరు యయాతి. చంద్ర వంశమునకు చెందిన వాడను. వేటాడగా అలసిపోయి దాహము తీర్చుకొనుటకు వచ్చితిని. బావిలో నీటి కొరకు రాగా నిన్ను చూచుట తటస్థించెను.

దేవయాని, తాను వివస్త్రనని చెప్పెను. ఆమె పరిస్థితికి రాజు విచారించి, తన యొడలిపై నున్న వస్త్రమును తీసి ఆమెకు అందునట్లు బావిలోనికి విసరెను. ఆమె ఆ వస్త్రమును ధరించి యిట్లనెను. ''ఇదిగో, నీవు వర్ణించినట్టి నా కుడిచేయు రాగి రంగు గోరులతో నున్నది. నీవు సత్పురుషుని వలె గోచరించుచున్నావు. నన్ను రక్షించుటకు విధి నిన్ను తీసుకువచ్చినట్లున్నది. నన్ను పైకి లాగి రక్షింపుము''. రాజు ఆమె కుడిచేతిని పట్టుకుని పైకి లాగెను. ఆమెను బావి నుండి బయటకు లాగి భూమిపై గూర్చుండబెట్టి యిట్లనెను. ''నీవు యిపుడు సురక్షితవుగా నున్నావు. విన్నహాయముగా మరణింతునన్న భయము యిక లేదు. నీవు త్వరగా గృహము చేరుకొనగలవు''. దేవయాని కరించుండెను. అతనివైపు చూచి ఆమె యిట్లనెను. ''నేను వెళ్ళు ప్రదేశ మింకేదియు లేదు. నేను నీతో వచ్చెదను''.

ఆమె మాటలకు యయాతి ఆశ్చర్యపడెను. అతడామెతో యిట్లు పలికెను. ''ఇంతకు ముందు నీవు శుక్రాచార్యుని కుమార్తెవని చెప్పితివి. ఇప్పుడు నీవు వెళ్ళదగు ప్రదేశము లేదనుచున్నావు. నాకు యేమియూ బోధపడుటలేదు''.

''నీకు బోధపడుట లేదా?'' నవ్వుచు దేవయాని అడిగెను. ''నేను నీకు వివరించెదను. నేను అవివాహితను. నీవు నా కుడిచేతిని పట్టి లాగినావు. అందుచేత నీవు నాకు భర్తవైనావు. కాబట్టి నన్ను నీతో తీసుకువెళ్ళుట ఉచితము''.

యయాతి యిట్లు జవాబిచ్చెను. ''అది అసంభవము. నేను మహారాజును. క్షత్రియుడను. నీవు ఒక బ్రాహ్మణుని కుమార్తెవు. క్షత్రియుడు అగ్ర కులములో జన్మించిన వారిని పరిణయమాడుట అధర్మము''. .

దేవయాని అతని మాటలను వినకుండెను. ఆమె యిట్లనెను. ''నిన్ను భర్తగా యెంచుకున్నాను. నీవు నన్నిపుడు నిరాకరించవచ్చు. కాని నా తండ్రి నిన్ను పిలువ నంపినపుడు, నీవు వచ్చి నన్ను చూడగలవు''. యయాతి ఆమెకు నీడ్కోలు చెప్పి తన నగరమున కేగెను.

128 దేవయాని పగ

దేవయాని ఒక చెట్టు క్రింద కూర్చుని యేడ్చుచుండెను. ఈ లోపుగా దేవయాని యింటికి రాకున్నందున శుక్రాచార్యుడు తన కుమార్తెను గురించి ఆందోళన పడుచుండెను. అప్పటికి సాయంకాలమయ్యెను. అతడు ఇక వేచి యుండలేకపోయెను. దేవయానిని వెదకి రమ్మని శుక్రాచార్యుడు సేవకురాలిని పంపెను. దేవయాని స్నేహితురాండ్రందరి యిళ్ళకూ వెళ్ళెను. కాని ఆమె జాడ తెలియలేదు. చివరకు వారందరు జలకమాడుటకు వెళ్ళిన నది వద్దకు వెళ్ళెను. అచ్చట ఒక చెట్టు క్రింద విచారించుచున్న దేవయానిని చూచెను. దేవయానిని సమీపించి ఆమె యిట్లడిగెను. ''ఏమి జరిగినది? ఎందుకేడ్చుచున్నావు? నీ కొరకు నీ తండ్రి ఆందోళన పడుచున్నాడు''. దేవయాని ఆమెతో శర్మిష్ఠకూ తనకూ జరిగిన వివాదమును తెలిపి యిట్లనెను. ''చుర్లికా! నీవు వెళ్ళి నా తండ్రితో యిదంతయు చెప్పుము. ఆ రాక్షసి తండ్రి వృషపర్వుని నగరములో నేను కాలుబెట్టనని కూడ చెప్పుము''. ఆ సేవకురాలు తొందరగా శుక్రాచార్యుని వద్దకు వెళ్ళి జరిగిన విషయము పూసగ్రుచ్చినట్లు నివేదించెను. ఆమె సవాజధోరణిలో జరిగిన దానికి కొంత కల్పనచేసి చెప్పుచు యిట్లనెను. ''ప్రభూ! దేవయాని అరణ్యములో నున్నది. ఆమె చచ్చిపడి యున్నది. రాజు కుమార్తె శర్మిష్ఠ ఆమెను చంపినేపెను''.

మతి చెడిన వానివలె శుక్రాచార్యుడు బయలుకు వచ్చెను. దేవయాని మరణమునకు చింతించుచూ అరణ్యమునకు పరుగెత్తెను. ఆమె బ్రతికి యున్నట్లు కనుగొనెను. ఆమె ఒక చెట్టు నానుకొని యుండెను. తండ్రిని చూచిన దేవయాని బావురుమని విలపించెను. ఆమెను దగ్గరకు తీసుకుని మిక్కిలి ఆదరాభిమానముతో యిట్లనెను. ''ఇది వరలో నేను చేసిన యేదో ఒక పాపమునకు యీనాడీ విధముగా బాధపడుచున్నాను'' దేవయాని ఓర్పు కోల్పోయి యిట్లనెను. ''పాపమో, గీపమో, అది వేరే విషయము. అది అంత ముఖ్యమైనది కాదు. తండ్రీ! నా మాట వినుము. వృషపర్వుని కూతురు పలికిన అవమానపు మాటలు నేను మరువలేకున్నాను.

''తండ్రీ! నీవు మహారాజుకు స్తుతిపాఠకుడవనియు, అతనిని పొగడుట తప్ప వేరేమియు చేయని వాడవనియు ఆమె అన్నది. నేను ఒక స్తుతిపాఠకుని పుత్రికనని, నీవొక ముష్టివాడవని, రాజు యిచ్చు దాన ధర్మములు స్వీకరింపుట తప్ప తిరిగి నీవేమియు చేయుటలేదని చాల యీసడింపుగా మాట్లాడెను. ఆమె యీ విధముగా మాట్లాడునపుడు ఆమెలో కొట్టవచ్చినట్లు కన్పించిన అహంకారము, క్రోధము నేను మరువలేను. ఈ విధముగా నన్ను నూటిపోటి మాటలని మాతి వద్దకు యీడ్చుకు వెళ్ళి నన్ను మాతిలోనికి త్రోసివేసి తాను వెళ్ళిపోయెను. తండ్రీ! నాకు సమాధానము చెప్పుము. నేను స్తుతిపాఠకుని కుమార్తెనా? ఒక ముష్టివాని పుత్రికనా?''

శుక్రాచార్యుడు అశ్రువులు కార్చుచు ప్రేమ పూర్వకముగా దేవయానితో నిట్లనెను. ''కుమారీ! నీవు ముష్టివాని కుమార్తెవు కావు. ముల్లోకములందు నీ తండ్రిని కీర్తించుచుందురు. అంతేగాని నీ తండ్రి యెవరినీ పొగడడు, లోకముతో అందరు రాజులు, వృషపర్వుడు, ఇంద్రుడు, యయాతి, మున్నగువారు జ్ఞానమే నా సంపదయని, లోకములో అందరికన్న నేమ సంపన్నుడనని యెరుగుదురు''.

దేవయాని యిట్లనెను. ''అట్లయిన్చో, శర్మిష్ఠ పలికిన పలుకులకు నేను ఆమెను క్షమించలేదు. గౌరవములేని ప్రదేశమందుండుటకు నా కిష్టము లేదు. నేను నగరములో ప్రవేశించను''. తండ్రి ఆమెకు యెంతగానో నచ్చజెప్ప జూచెను. క్రోధము తగిరని, ఉదారముగా నుండవలెనని తెలియజెప్ప ప్రయత్నించెను. కాని ఆమె వినకుండెను.

శుక్రునికి కుమార్తెయే సర్వస్వము. అతడు మరుచటి రోజు ఉదయము వృషపర్వుని చద్దకేగి ముందురోజు జరిగిన దుస్సంఘటనను వివరించి ఇట్లనెను. ''నా కుమార్తె సంతోషము తప్ప వాకు నేరే కోరిక లేదు. ఆమె వెళ్ళుచోటునకే నేను కూడ వెళ్ళెదను. ఆమె లేక నేను జీవించలేను''. వృషపర్వుడు శుక్రాచార్యుని వెంటబెట్టుకుని త్వరగా అరణ్యము చేరి దేవయానిని సముదాయించుటకు ప్రయత్నించెను. ఆమె పాదములపై బడి వృషపర్వు డిట్లనెను. ''నా సంపద, కీర్తి, శక్తి నీ తండ్రి అనుగ్రహముచే కల్గినని. అతడు నన్ను పిడిచి పెట్టి వెళ్లినచో నేను ఆత్మహత్య చేసుకొనవలసి యుండును. నాకు వేరు మార్గము లేదు. దయచేసి అతడు నా వద్ద ఉండునట్లు కరుణించుము. నీవు యేది ఆజ్ఞాపించిన అది చేయుటకు సిద్ధముగా నున్నాను''. దేవయాని కొంతసేపు యోచించి యిట్లనెను. ''నీ కుమార్తె, మరొక చేయి సుంది పేపికంతో కలసి నాకు బానిసగా నుండవలెను. నేను వెళ్ళుచోటుకు వారు నాతో బానిసలుగా వచ్చి యుండవలెను. నాకు యెవరో ఒకరితో వివాహము జరిగి వెళ్ళునపుడు నీ కుమార్తె నాతో బానిసగా అనుసరించవలెను''.

వృషపర్వుడు తన పేపికంలో ఒకరిని పంపి కుమార్తెను రప్పించెను. బ్రాహ్మణ పుత్రిక దేవయాని పిలిపించిన షరతుంన్నిటినీ రాకుమారి శర్మిష్ఠకు తెలియజేసెను. ఆమె అయిష్టతను సూచించు ఒక్క పలుకైనను పలుకలేదు. ఆమె పరిచారకు లందరినీ కూడగట్టుకుని మౌనముగా తండ్రి సమక్షమునకు వచ్చెను. ఆమె దేవయానిని సమీపించి సరళముగా నిట్లనెను. ''నేను బానిసను. ఈ పరిచారికలందరు నాతో వచ్చిరి. నీవు వెళ్ళు ప్రదేశమునకు నిన్ను అనుసరించి రాగిలము''.

దేవయాని ఆమెను చూచి యేవగింపు స్వరముతో యిట్లడిగెను. ''సాగిర్వలందుకునే వాని కుమార్తె ఒక స్తుతిపాఠకుని కుమార్తెకు బానిసగా యెట్లు రాగిలదు? ఇది సంభవమా?''

శర్మిష్ఠ అదే స్వరముతో సరళముగా యిట్లు జవాబిచ్చెను. ''తనవారు క్లిష్ట పరిస్థితులలో నుండి విచారించునపుడు, వారి బాధలు, విచారము తనుసిపోవుటకు ప్రయత్నించుట వారి కర్తవ్యము. పురాణ కాలములో యిట్లు చేయుట ధర్మమని చెప్పియున్నారు. ఈ ధర్మము ప్రతి మానవునికి వర్తించగలదు. ఈ ధర్మము ననుసరించుట రాజుకు అతని పిల్లలకు అత్యంత ప్రధానము. నా మూలముగా నా తండ్రికి ప్రజలకు యిక్కట్లు కలుగుట నాకిష్టము లేదు. కాబట్టి నేను నీకు బానిసగా నుండి విధేయురాలనై నీవు యెచ్చటకు వెళ్ళినను అనుసరించి వచ్చెదను.

దేవయాని తండ్రితో యిట్లనెను. ''తండ్రీ! నాకు సంతృప్తి కలిగినది. ఇక మనము నగరమునకు వెళ్ళుదము''.

ఎవరి ఆలోచనలలో వారుండిరి. వారందరు నగరము ప్రవేశించిరి. దేవయాని పంతము నెగ్గెను. ఆమె తన పంతము నెగ్గించుకున్నందుకు శుక్రుడు సంతోషించెను. వృషపర్వుడు మాత్రము విచారముగా నుండెను. రాజునకు గురువు అతి ప్రధానమైనవాడు. గురువైన శుక్రుడు విడిచి వెళ్ళినందుకు రాజు మనసు కొంత ఊరట జెందెను. శర్మిష్ఠమనస్సులోని ఆలోచనలు యెవరికిని అంతుబట్టనివి. ఆమె కనులు దించుకుని యున్నప్పటికి, ఆమె ముఖమందు ప్రశాంతత గోచరించుచుండెను. తండ్రి యెడల ఆమెకుగల విశేషమైన ప్రేమ చేత, ఆమె యేది చేయుటకైనను సంసిద్ధురాలయ్యెను.

129 యయాతి దేవయానిని వివాహమాడుట

అనేక దినములు గడచెను. ఒకరోజు, శర్మిష్ఠాది పరిచారికలతో గూడి అరణ్యమునకు వెళ్ళెను. వారు తమ శత్రుత్వమును మరచిపోయినట్లు గోచరించెను. అరణ్యములో వారు ఆడుచూ, పాడుచూ, నాట్యము చేయుచు గడపిరి.

ఆ అరణ్యమునకు మరల హస్తినాపుర రాజు యయాతి వచ్చెను. దూరము నుండి స్త్రీ సమూహమును జూచెను. తరువాత వారికి దగ్గరగా వచ్చెను. వారిలో యిద్దరు అందముగా నుండుట అతడు గమనించెను. వారిని నిదానముగా చూచిన తర్వాత, ఆ యిద్దరిలో నొకరిని తానిరివరకు చూచినట్లు గ్రహించెను. ఆమె, తాను మూతి నుండి రక్షించిన బ్రాహ్మణ వనిత. అనాటి సంఘటన గుర్తుకు వచ్చి తనలోతాను నవ్వుకొనెను. ఆనా డామె కుడిచేయి పట్టుకుని లాగుటచేత, తనను భార్యగా స్వీకరించమనెను. ఆమె నిజముగా అందమైనదే. కాని రెండవ ఆమె కూడ ఈమె అందమునకు సరితూగగలదు!

దేవయాని మణిఖచితాసనముపై గూర్చుండుట యయాతి గుర్తించెను. అందముగా నున్న రెండవ ఆమె శరీరముపై ఆభరణములు లేకుండుట అతడు గమనించెను. ఆమె దేవయాని పాదముల వద్ద కూర్చుని పాదముల నొత్తుచుండెను. ఆమె యెవరో తెలుసుకొనుటకు కుతూహలుడై, పూర్వ పరిచయముమ పురస్కరించుకొని దేవయానిని సమీపించి ఆమెతో సంభాషించెను. అతడు అపరిచితునివలె నటించెను. అతడిట్లనెను. ''వేయి మంది వనితల మధ్య మీరిద్దరూ యితరులపై పెత్తనము చలాయించుచున్నట్లు గోచరించుచున్నది. నాలో కుతూహలము రేగెను. మీరెవరో తెలుసుకొనవచ్చునా?'' దేవయాని యిట్లు బదులు చెప్పెను. ''నేను

చెప్పెదను, జాగ్రత్తగా వినము. అసుర గురువు శుక్రాచార్యునకు ఒక కుమార్తె గలదు. వేము అతని కుమార్తెను. ఈమె నాకు పరిచారకురాలు, నాకు బానిస. ఈమె నేనెక్కడ యుండిన అక్కడ ఉండును. అసుర రాజ వృషపర్వుని కూతురు యీమె''.

యయాతి అప్రయత్నముగా యిట్లనెను. ''ఆహా! ఏమి యీమె సౌందర్యము! స్వర్గములోని అప్సరసలుగాని, గంధర్వ కిన్నర వనితలుగాని యీమె అందమునకు సాటి రారు. ఇక మానవులలో యిటువంటి అందకత్తెను చూడలేదు. పద్మములవంటి ఆమె నేత్రములు లక్ష్మీదేవి నేత్రములు వలె విశాలముగా నున్నవి. ఆమె సౌందర్యము సంపూర్ణమైనది. రాజ భవనములో మండవలసిన యీ రాకుమార్తె యేదో ముని శాపమునకో, దేవతల శాపమునకో తప్పక గురి అయి ఉండవచ్చును. లేకపోయిన, ఆమె నీకు బానిసగా మండుటెట్లు సంభవము?'' దేవయాని, అతడు శర్మిష్ఠ అందమును పొగడుచు పలికిన మాటలు వినెను. అవి యామె కిష్టము లేకుండెను. ఆమె యిట్లనెను. ''ఈ లోకములో అన్నియు విధి వసుసరించి జరుగును. ఇది కూడను విధికృతమే యని తలచి ఆ విషయముపై ఆలోచనను విరమింపుము. నీవెవరో దయచేసి చెప్పుము. నీవు మహారాజువలె దుస్తులు ధరించినావు. చూడగా చక్కగ చదువుకున్న వానివలె గోచరించుచున్నావు. నీ పేరేమి? నీవెక్కడ నుంచి వచ్చితివి? నీవెవరి కుమారుడవు? దేనికొరకు నీవిక్కడకు వచ్చితివి?''

దేవయాని అహంభావముతో అడిగిన ప్రశ్నలకు తవలో తాను నవ్వుకుని, ఆమె తలంపులకు అనుగుణంగా నటించి ప్రదర్శించవలెనని తలచెను. అతడిట్లు పలికెను. ''నేను విద్యార్థిగా నున్నపుడు వేదశాస్త్రములు అధ్యయనము చేసితిని. నేను ఒక రాజును, ఒక చక్రవర్తి కుమారుడను. నేను చంద్రవంశములో ప్రసిద్ధిపొందిన యయాతి మహారాజును''. దేవయాని యిట్లడిగెను. ''ఏదైన ప్రత్యేక కార్యముపై యీ అరణ్యమునకు వచ్చితివా? శత్రువు నెవరినైనా జయించుటకు వచ్చితివా, లేక వేటయం దానక్తి నిస్సీ అరణ్యమునకు తీసుకువచ్చెనా?'' యయాతి యిట్లు సమాధాన మిచ్చెను. ''నీ ఊహ సరియైనది. నేను వేటకై వచ్చితిని. నాకు దాహము కలుగుటచే నీ పరిచారికా బృందమును సమీపించితిని. దప్పిక తీర్చుకొని వేద తేరుటకు నీ వద్దకు వచ్చితిని. నన్ను గురించి సంపూర్ణముగా తెలుసుకున్నావు. నేనేమి చేయవలెనో చెప్పుము''.

దేవయాని యిట్లనెను. ''నిన్ను నా భర్తగా యెంచుకున్నాను. నన్ను నీ భార్యగా స్వీకరించుట కంగీకరిపుము''. యయాతి నేత్రములు శర్మిష్ఠ అందమును గ్రోలుచుండెను. శర్మిష్ఠ తన భార్య కావలెనని యయాతి తలంచెను. దేవయాని సూచనకు అతడు నిశ్శేష్టుడై యిట్లనెను. ''నేను నిన్ను వివాహమాడుట ఉచితము కాదు. నేను క్షత్రియుడను. నీవు బ్రాహ్మణ వనితవు, ఉత్తముడుగా పేరు గాంచిన శుక్రాచార్యుని పుత్రికవు. అవివాహితవైన నీతో నేనిట్లు సంభాషించుట నీ తండ్రి అంగీకరింపక పోవచ్చునని నా భయము. ఏ పురుషుడును, మరొకరి భార్యమగాని, కుమారుని భార్యనుగాని, ఉత్తమ కులమునకు చెందిన స్త్రీనిగాని, స్వగోత్ర సంభవమైన స్త్రీనిగాని, సోదరినిగాని, పేద స్త్రీ, లేక రోగముతో బాధపడుచున్న స్త్రీనిగాని నమీపించుట అనుచితమని జ్ఞానులందురు. అందుచే నీ మాటలను నేను స్వీకరించలేను''.

దేవయాని ఓర్పును కోల్పోయి యిట్లు పలికెను. ''నాకును శాస్త్ర జ్ఞానము కలదు. బ్రాహ్మణులు క్షత్రియ కన్యలను వివాహమాడిన సందర్భములు నేనెరుగుదును. క్షత్రియులు బ్రాహ్మణ కన్యలను వివాహమాడిన సందర్భము లనేకము కలవు. ఈ రెండు సమూరుగా ఒకటియే. ఈ రెండు వర్ణముల మధ్య యెక్కువగా తర తమ భేదము లేదు. నీవు నహుషుని కుమారుడవు, అవగా నీవు ఒక ఋషి కుమారుడవు. నీ భార్యగా

నన్ను గైకొనుము''.

వారిద్దరు యిట్లు మాట్లాడుకొనుచు మిగిలిన వారికి దూరముగా సంచరించుచుండిరి. దేవయాని మరల యిట్లనెను. ''నేను నూతిలో నిస్సహాయస్థితిలో నున్నపుడు నీవు వచ్చి నా కుడిచేయి పట్టుకుని బయటకు లాగితివి. నీవు పట్టిన నా కుడిచేతిని యే బ్రాహ్మణ యువకుడు ముందుకు వచ్చి చేబట్టగలడు? ఆవాడే నీవు నా భర్తవని నా నిశ్చయమును తెలిపియున్నాను''.

యయాతి మరొక కారణము చూపుటకు ప్రయత్నించి యిట్లనెను. ''బ్రాహ్మణుని ఆగ్రహశక్తియెంతటిదో నీకు తెలియనట్లు తోచుచున్నది. క్రుద్ధనర్సము విషముగాని, వాడి ఆయుధములచే కలుగుబాధగాని, మంటలు చుట్టుముట్టినపుడు కలిగే విస్సహాయ స్థితిగాని, బ్రాహ్మణుని ఆగ్రహోశముచేత కలిగే ప్రహారమునకు సాటి రావు''.

''క్రోధావిష్టుడైన బ్రాహ్మణుడెవరు?'' ప్రేమలో పడిన దేవయాని ఆక్రోశించెను. ''నీ మాటలు నాకర్థ మగుటలేదు''.

యయాతి యిట్లనెను. ''పాము తనకు హాని తలపెట్టినపుడు మాత్రమే యెదుటివారిని కరచును. ఆయుధమును ప్రయోగించినపుడే అది యెదుటివారికి బాధ కలిగించును. కాని బ్రాహ్మణుని ఆగ్రహము వ్యక్తిని, అతని రాజ్యమును, సేనా బలమును సంపూర్ణముగా నాశనము గావించును. నిన్ను వివాహమాడగలనని మాట నీయజాలను. ఎందుకనగా నీ తండ్రి నన్ను నా తరువాతి తరము వారిని కూడ శపించలగడు. నీ తండ్రి స్వయముగా నిన్ను నాకిచ్చి వివాహము చేసిన తప్ప నేను నీ ప్రేమ నంగీకరించలేను''. ఈ మాటలు విన్న దేవయాని వదనము సంతోషముతో వికసించెను. ఆమె యిట్లనెను. ''నీవు ఆ వియసమై భయపడవలసిన వని లేదు. కొంచెముసేపు ఆగుము. నా తండ్రిని కలుసుకొనుము''. ఆమె పరిచారికను పిలిచి ''వెంటనే వెళ్ళి మా తండ్రిని పిలుచుకుని రమ్ము'' అని చెప్పి పంపెను.

వెంటనే శుక్రాచార్యుడు వచ్చెను. మిక్కిలి తేజస్సుతో ప్రకాశించుచున్న శుక్రాచార్యుని చూచివంతనే యయాతి శుక్రుని పాదములపైబడి అతని పాద ధూళిని శిరస్సు నందుంచుకుని యిట్లనెను. ''నేను నహుషుని కుమారుడను. నా పేరు యయాతి''.

దేవయాని తండ్రి వదనమందు వింత భ్రుక్కులను చూచి యిట్లనెను. ''తండ్రీ! నీకు జ్ఞాపక మున్నదా? ఆరోజు నేను నూతిలో పడినపుడు ఆ రోజంతయు నీవు నా కొరకు వెదికినావు. నీవు నేనొక చెట్టు క్రింద కూర్చుండగా చూచినావు. అపుడు, ఒక ఉదారపురుషుడు వచ్చి నన్ను బయటకు లాగి రక్షించినాడని చెప్పినాను. జ్ఞప్తియున్నదా? ఈతడే ఆ ఉదార పురుషుడు. ఇతడు నా కుడిచేయి పట్టుకుని నూతి అట్టడుగు నుండి బయటకు లాగెను.

''ఇది వరకెవరును నా కుడిచేయిని పట్టుకొనలేదు. నన్ను యితనికిచ్చి వివాహము చేయమని కోరుతున్నాను. నా భర్తగా యితనిని యెంచుకున్నాను''.

శుక్రుడు సంతోషించినట్లు కన్పించుటకు ప్రయత్నించెను. అతడిట్లనెను. ''అతడు క్షత్రియుడు. నీవు బ్రాహ్మణ స్త్రీవి. మీరిద్దరు వేరు కులములకు చెందినవారు. బ్రాహ్మణ క్షత్రియ ధర్మములు వేరు. ఇది

నాకు ఆందోళన కలిగించుచున్నది. కావి, కుమారీ! నీవు అతనిని భర్తగా యెంచుకున్నావు. నీ కోరికను వెరవేర్చెదను''.

శుక్రుడు యయాతివైపు తిరిగి యిట్లనెను. ''ఆమె నిన్ను వరించినది. ఆమెను నీవు రాణిగా స్వీకరించవచ్చును. ఆమెను నీకు కన్యాదానము చేయుట నా కంగీకారమే. నాపుత్రికను చేబట్టుము''.

యయాతి యిట్లనెను. ''ఓ భార్గవా! నీవు చాల ఉత్తముడవు. కాని నాకు సంకోచము కలుగుచున్నది. ఈ విధముగా వివాహమాడుట అధర్మమని తోచుచున్నది. జాతి సంకరము మహాపాపము. ఇట్టి పాపము చేయుట నా కిష్టములేదు. అందుచేతనే నేను సంకోచించుచున్నాను''. యయాతి పలుకులు శుక్రునికి ప్రీతికలిగించెను. అతడిట్లనెను. ''ఈ వివాహము వలన నీకెట్టి పాపము కలుగదు. దేవయానిని భార్యగా స్వీకరించు. నీపై ఆమెకు యెనలేని ప్రేమ గలదు. ఆమె నిన్ను సుఖపెట్టగలదు''

అపురూపమైన దూరదృష్టితో శుక్రుడు రహస్యముగా యయాతితో నిట్లు పలికెను. ''నా కుమార్తెతో నున్న యువతి శర్మిష్ఠ. ఆమె వృషపర్వుని కుమార్తె. ఎట్టి పరిస్థితులలోను నీవు ఆమెను ప్రేమించుటగాని, ఆమె గురించి ఆలోచించుట గాని చేయ తగదు. దేవయానిని తీసుకువెళ్ళి ఆమెను సుఖపెట్టుము''. ''ఆమెను సుఖపెట్టుటకు ప్రయత్నించెదను'' అని యయాతి బదులు చెప్పెను.

దేవయాని—యయాతి వివాహము శాస్త్రోక్తమైన విధులతో జరిగెను. యయాతి దేవయానిని తన రాజ్యమునకు తీసుకువెళ్ళెను. ఆమెతో శర్మిష్ఠ, మిగిలిన వేయి మంది పరిచారికలు కూడ వెళ్ళిరి.

130 శర్మిష్ఠ

యయాతి దేవయానిని అంతఃపురమునకు తీసుకువెళ్ళెను. ఆమె అచట సుఖముగా నుండెను. ఆమెతో వచ్చిన శర్మిష్ఠ అశోకవనములో నిర్మించిన చిన్న గృహములో నివసించుచుండెను. అశోకవనము రాజ సౌధమున కానుకొని యుండెను. దేవయాని యిదివరకు నిర్ధించిన షరతుల ప్రకారము వేయిమంది పరిచారికలు కూడ వచ్చిరి. యయాతి దేవయానితో సుఖముగా కాలము గడపుచుండెను. కొంతకాలమునకు వారికొక పుత్రుడు కలిగెను.

ఒకరోజు శర్మిష్ఠ అశోకవనములో సంచరించుచుండెను. ఆమె హృదయమంతయు విచారముతో నిండి యుండెను. ఆమె తన విధికి వగచుచుండెను. తనను దేవయానితో పోల్చి చూచుకొనెను; దేవయానికి అందమైన భర్త, ముద్దులు గొలిపే కొడుకు నుండిరి. దేవయాని స్త్రీత్వము సఫలమయ్యెను. శర్మిష్ఠ యింకను కన్యగానే మిగిలిపోయెను. చిన్నతనములో చేసిన చేష్టలకు పర్యవసానముగా యిట్లు జరిగెను కదాయని ఆమె తలపోయుచుండెను. జరిగిన దానిని తలచుకుని లాభము లేదు, కాని ఆరోజు యెందుంకో ఆమె మిక్కిలి విచారముగా నుండెను. అశోకవనములో ఒక చెట్టు నాసుకుని ఆమె నిలిచియుండెను. ఆమెలో ఆలోచనలు విచ్చలవిడిగా వెల్లి విరియుచుండెను. ఆ చెట్టు బాగుగా వికసించి యుండెను. చెట్టు కొమ్మలకు నారింజ పూవులు మొగ్గలు గుత్తులు గుత్తులుగా క్రమ్ముకొని యుండెను. ఆమె చెట్టు నాసుకుని నిలబడి చేతులతో కొమ్మలను

తాకుచుండెను.

యయాతి అశోక వనమునకు కాకతాళీయముగా వచ్చెను. అతడు, శర్మిష్ఠ చెట్టు నానుకుని యుండుట జూచెను. చాలసేపు అతడట్లే నిలిచి యుండి ఆమెను చూచుచుండెను. ఇంత అందమైన యువతిని అతడిదివర కెన్నడును చూడలేదు. చాల కాలము క్రితము దేవయానితో వివాహము జరుగక మునుపు, ఆమె యందు ప్రేమ కలిగి యుండెను. అతడు భార్య దేవయానితో సుఖించుచుండెను. కాని అతని హృదయము శర్మిష్ఠకు అంకితమైనది. శుక్రాచార్యుడు హెచ్చరిక చేయుటబట్టిగాని, లేకున్నచో యెన్నడో ఆమెను వివాహమాడి యుండెడివాడు. అతడు చాల ధర్మపరాయణుడు. చేసిన వాగ్దానమును భంగపరచుట అతని కిష్టము లేకుండెను. బ్రాహ్మణుని ఆగ్రహమునకు గురికాగనేమోనమ భయము కూడ కలదు. ఈ కారణముచేత శర్మిష్ఠపై ప్రేమ గురించి యెన్నడును ఆలోచించలేదు. ఈరోజు ఆమెను ఒంటరిగా చూచుట తటస్థించెను. ఆమె అందము అతనిని ముగ్ధుని చేయుచుండెను. అతడు కదిలక స్తంభించినట్లు అచ్చటనే నిలుచుండెను.

శర్మిష్ఠ ప్రక్కకు తిరిగెను. కొద్ది దూరములో రాజు నిలబడి యుండుట ఆమె జూచెను. కొలది క్షణములుగా ఆమె అతనిపై ప్రేమను పెంచుకొనెను. ఆరోజు అరణ్యములో దేవయాని పాదము లొత్తుచున్నప్పుడు అతడు వచ్చినప్పటి నుండి ఆమెకు అతనిపై ప్రేమ కలిగెను. అతని చూపులను బట్టి అతనికి తనపై ప్రేమ కలదని ఆమె గ్రహించెను. కాని దేవయాని అతనిని భర్తగా యెంచుకొనెను. మూడు దంపతులతో తాను యీ రాజ్యమునకు వచ్చెను. ప్రతిదినము రాజును చూచుచు — అతని గురించిన ఆలోచనలతో సతమత మగుచు బాధపడుచుండెను.

ఆమె అతనిని చూచి, చేతులు జోడించి నమస్కరించెను. ఇద్దరు అట్లే కొంతసేపు నిలుచుండిరి. తరువాత ఆమె యిట్లనెను. ''నీవు మహారాజువు, దైవమువలె, నీపై ఆధారపడినవారి ప్రార్థనలను విని వాటిని ప్రసాదించుచున్నావు. నాకొక సహాయము చేయుగోరుచున్నాను''.

''ఏమిటి నీ కోరిక?'' అనునట్లుగా రాజు కనురెప్పలను పైకెత్తెను. ఆమె యిట్లనెను. ''నన్ను నీ భార్యగా నైకొనుము''.

యయాతి యిట్లనెను. ''నీవెవరో నేనెరుగుదును. నీవు వృషపర్వుని కుమార్తెవు. నా భార్యతో పరిచారికగా వచ్చినావు. నిన్ను చూచినప్పటి నుండి నేను మరువలేకున్నాను. నీవు చాల అందమైన దానవు. నీకు సాటియైన వారు లేరు. కాని శుక్రాచార్యుడు నీపై యెట్టి ఆలోచనలు పెట్టుకొనవలదని నన్ను హెచ్చరించెను. అతనికి వాగ్దానము చేసియుండుటచే యింతవరకు నీకు నేను దూరముగా ఉంటున్నాను.

శర్మిష్ఠ నవ్వి యిట్లనెను. ''శాస్త్రములతో మిక్కిలి పరిచయమున్న నీ వంటి వారికి అయిదు సందర్భములలో అసత్యము లాడవచ్చునన్న విషయము తెలియదా? పరస్పరము ఒక స్త్రీ ఒక పురుషుడు ప్రేమించుకున్నప్పుడు పురుషుడు అసత్యము పలుకవచ్చునని, అని వేళాకోళముగా మాత్రమే యెంచవలెనని అందురు. పురుషుడు స్త్రీని చేబట్టునపుడు అసత్యము లాడుట అధర్మము కాదు. అవి అసత్యములుగా పరిగణింపరు. వివాహ సమయమందు అసత్యములాడుట అనుచితము కాదు. ప్రాణమువకు ముప్పు సంభవించినపుడు, ప్రాణ రక్షణ కొరకు అసత్యమాడుట దోషము కాదు. సంపద గోల్పోవుచున్నపుడు అసత్యము లాడవచ్చును. ఈ సందర్భముగా అసత్యము పలికిన అది అధర్మ మనిపించుకొనదు.

''ప్రభూ! నీ భార్యకు నేను బానినను. ఆమెకు చెందినది మీకు కూడ చెందును ఆ విధముగా మీకు నేను యిది వరకే చెంది యున్నాను కాబట్టి నన్ను స్వీకరింపుడు. ప్రతిరోజు నగర వీధులో 'ఎవరేది కోరినను నేను దానిని ప్రసాదింతును' అని ప్రకటించుచున్నారు. అది అనత్యమును ప్రకటించుటకాదు గదా'' రాజు చిరునవ్వు నవ్వి అంగీకారము సూచించెను క్షత్రియులకు వర్తించు గాంధర్వ పద్ధతిలో వారు భార్యాభర్తలైరి.

కొంతకాలమునకు వారికొక కుమారుడు జన్మించెను శర్మిష్ఠతో రాజు సుఖముగా గడపుచుండెను. అతడు తనలో తానిట్లు తలంచెను. ''రాజ్యమునకు సంపద యెట్లో, మోడువారుచున్న మొక్కలకు వర్షపు నీరు యెట్లో, దేవతలకు అమృతము యెట్లో, యీమె నాకట్లున్నది. ఈ శర్మిష్ఠ అందాలరాశి, నా సుఖము కొరకే జన్మించినట్లున్నది''.

శర్మిష్ఠకు కుమారుడు జన్మించెనని వినిన దేవయానికి, ఆమె భర్త యెవరై యుందురాయను కుతూహలము జనించెను ఆమె ఊహించుటకు ప్రయత్నించెను చివరకు ఉండబట్టలేక, శర్మిష్ఠ వద్దకు వెళ్ళి నూటిగా ఆమె నడిగెను. ''ఏమిటి నీవు చేసినది? కామమువకు బానినవై మావ మర్యాదలను మరచినావా? ఎవరు నిన్ను చేబట్టి తల్లిని గావించినారు? ఇటువంటి సిగ్గుమాలిన పని నీవెట్లు చేసితివి?'' రాకుమారి శర్మిష్ఠ యిట్లనెను ''అదృష్టవశాత్తు ఒక ఋషి వచ్చుట తటస్థించెను నేను అవివాహిత కన్యనని నీకు తెలుసు. అది పాపము. వివాహము కాని స్త్రీ, సంతానములేని స్త్రీ జీవితము వ్యర్థమని శాస్త్రములు చెప్పుచున్నవి. తరువాత జన్మలో కూడ వారి జీవితము వ్యర్థమేయగును. అందుచేత నేనతనిని నాకు పాప విముక్తి కలిగించమని కోరినాను. అదీ జరిగిన సత్యము నన్ను పురికొల్పినది పాప భయము కాని, కామవాంఛ కాదు

''అట్లయినచో నీవు చేసినది చాల సముచితముగావే యున్నది'' అని రాణి దేవయాని పలికెను. ''ఇందులో తప్పేమియూ లేదు. ఆ ఋషి యెవరో చెప్పుము అతని పేరేమి? గోత్రమేమి?

''సూర్యుని తేజస్సుతో సమానమైన తేజస్సు గలవాడు'' అని రాకుమారి పలికెను ''అతని శక్తి సౌశీల్యము నన్ను ముగ్ధుని గావించెను అతని పేరు గోత్రము అడుగలేకపోతిని''

ఆమె సమాధానము దేవయానికి సంతృప్తి కల్గించకుండెను కాని దేవయాని ఆ విషయమై యెక్కువగా ఆలోచించలేదు. ఆమె అంతఃపురమునకు వెళ్ళిపోయెను. శర్మిష్ఠ గండము గడిచినట్లు భావించి నిట్టూర్చెను.

దేవయానికి యిద్దరు పుత్రులు కలిగిరి వారు — యదు, తుర్వసులు తండ్రివలె వారు అతి సౌందర్యముగా నుండిరి రాజభవనములో అందరకును వారు ముద్దుల బాలురైరి

దేవయాని మద్యపానమున కలవాటుపడెను ఏకముల్ భర్తను పరుషాక్షరాంతో దూషించుచుండెను తరుచుగా ఆమె యేడ్చుచుండెను. ఒక్కొక్కపుడు గానము, నాట్యము చేయుచుండెను. ఒట్లు తెలియని స్థితిలో ఆమె యిట్లనుచుండెను. ''నిర్జనమైన యీ అరణ్యమునకు నీవెందుకు వచ్చితివి? రాజ వేషము ధరించి యేల నా వద్దకు వచ్చెదవు? నీవు బ్రాహ్మణుడవు, కాని రాజ వస్త్రాలంకారములను ధరించితివి నా భర్త యయాతి పురుములందరిలో శ్రేష్ఠుడు. అతడు నిన్ను చూచినచో ఆగ్రహించును వెంటనే యిక్కడినుండి వెళ్ళిపో''.

తన సమక్షము నుండి రాజు వెళ్ళిపోవునట్లు ఆమె చరించుచుండెను ఆమెను తిరిగి పూర్వపు దేవయాని

వలె చేయుటకు ప్రయత్నించెను. కాని అతని ప్రయత్నములు విఫలమయ్యేను. ఆమె మైకములో నున్నపుడు కనిపెట్టి జాగ్రత్తగా చూచుటకు పాత పరిచారికలను నియమించెను. ఆమె ప్రస్తుత పరిస్థితిని తన స్వార్థము కొరకు వినియోగించదలచెను. ఆమె మద్యము యెక్కువగా సేవించునట్లు ప్రోత్సహించుచుండెను. ఆమెకు కావలిగా నికలాంగులైన పరిచారికలను యేర్పరచెను. ఆమె బాగుగా మైకములో నున్నపుడు, అక్కడ నుండి తప్పించుకుని, అశోకవనము వెళ్ళి, తన ప్రియమైన శర్మిష్ఠతో గడపుచుండెను.

ఇట్లు చాలకాలము దేవయానికి తెలియకుండ గడచెను. శర్మిష్ఠకు ముగ్గురు కుమారులు కలిగిరి. వారు — ద్రుహ్యుడు, అనువు, పూరువు అనువారు.

ఒకరోజు దేవయాని రాజుతో అశోకవనమునకు వెళ్ళెను. అక్కడ ఆ ముగ్గురు బాలురు ఆడుకొనుచుండగా ఆమె చూచెను. వారి అందమున కచ్చెరువంది, రాజుతో ఆమె యిట్లనెను. ''నాథా! వారెంత అందముగా నున్నారో చూడుము! వారెవరై యుందురు? స్వర్గలోకము నుండి వచ్చినట్లు కన్పించుచున్నారు. వారి అందము అసమానమైనది. గమనించి చూడగా, వారిలో నీ పోలికలు కానవచ్చుచున్నని''.

అతని వద్ద నుండి యెట్టి సమాధానము లేకపోవుటచే, ఆమె ఆ బాలురను సమీపించి, వారితో నున్న పరిచారికను 'యెవరు వీరు' అను కుతూహలము తెలుపు దృక్కులతో చూచెను. ఆ పరిచారిక వచ్చి యిట్లనెను. ''బాలకులారా! ఈమె మీరెవరో తెలుసుకొన గోరుచున్నది. ఆమెకు చెప్పండి''. ఆటలాడుచున్న ఆ బాలురు దేవయానిని చూచి యిట్లనిరి ''మా తండ్రి ఒక ఋషి, అతడు రెండు కులములకు చెందినవాడని మా తల్లి చెప్పెను. మా తల్లి శర్మిష్ఠ''.

దేవయాని తనను తాను సముదాయించుకుని యిట్లడిగెను. ''నీ తండ్రిపేరేమి? అతడే గోత్రమునకు చెందినవాడు? అతడెక్కడ ఉండునో తెలియునా?'' వారు దేవయానివైపు చూచి, దూరముగా నిలుచుని యున్న యయాతిని చూపుడు వ్రేలుతో చూపిస్తూ ''అతడే మా తండ్రి'' యని పలికిరి.

131 దేవయాని ఆగ్రహము, శుక్రశాపము

దేవయాని ఆ బాలురను తనతో తీసుకువెళ్ళి రాజు ముందు నిలబెట్టెను. యయాతి, దేవయానికి అప్రియము కలిగించుటకు భయపడి, ఆ బాలురవైపు చూడకుండెను. ఈ సిధమైన తండ్రి నైఖరిని ఆ బాలురు యిరివరలో చూడనందున, వారు తమ తల్లిపద్దకు వెళ్ళి యేడ్వసాగిరి. వారు తల్లితో యిట్లనిరి. ''అమ్మా! నాన్నగారి ప్రవర్తన యీరోజు నిష్ఠూరముగా నున్నది. మమ్ములను పలుకరించి మాట్లాడలేదు'' శర్మిష్ఠ బయటకు వచ్చి దూరముగా నున్న రాజును చూచెను. అతనితో మహారాణి దేవయాని ఉండుట ఆమె చూచెను.

దేవయాని అంతయూ గమనించుచుండెను. ఆమె కిప్పుడు అంతయు బోధపడెను. ఆమె రాజువైపు మరల చూచెను. అతడు మౌనముగా నిలిచి యుండెను. అతడు తలదించుకుని సిగ్గుతో కుంచించుకుపోయెను.

దేవయాని శర్మిష్ఠ వద్దకు వెళ్ళి ఆమె చేతిని మొరటుగా తన చేతితో లాగి యిట్లనెను. ''చాల కాలము క్రిందట నీ పుత్రుని తండ్రి యెవరని అడిగినపుడు ఒక ఋషి అని చెప్పి నన్ను మోసగించినావు. ఆ 'ఋషి'

యీ రాజేయని యీనాడు నేను గ్రహించినాను. నీవు నా బానిసవు. నీకై నీవు స్వేచ్ఛగా వర్తించుటకు హక్కు లేదు. నీవు నన్ను అడిగి యున్నట్లైన నీకు మంచి భర్తను తెచ్చియుండుదానను. నా యెడల నీకు భయము లేదు. నీ ప్రవర్తన నరిగా అసుర ప్రవర్తనవలె మన్నది''. శర్మిష్ఠ సరళ స్వరముతో యిట్లనెను. ''నేను ఋషి అని చెప్పుటలో అసత్యము లేదు. అతడు రాజర్షియని లోకములో అందరకూ తెలియును. నా ప్రవర్తన నియమ నిబంధనం పరిధిలోనే యున్నది. నీవు నీ భర్తను యించుకున్నట్లే, నీ బానినగా నేను కూడ అట్లే చేసితిని. నీవు అతనికి చెందినావు కాబట్టి, నీ బానినవైన నేను కూడ అతనికి చెందినదానవే. నీవు నా తండ్రి గురు కుమార్తెవు. నా తండ్రి నీ తండ్రిని గౌరవించినట్లే నేను నిన్ను గౌరవించుచున్నాను. నీ భర్త నీ నుండి గౌరవము నాశించినట్లే నానుండి కూడ ఆశించును. వివాహము మూలముగా నీ వతని దానవైనావు. నీ బానినవైన నేను కూడ అతనిదానవైనాను. నీతో నేను యిక్కడికి వచ్చినప్పటి నుండి, అతడు నాకు యిట్లు, బట్టలు, సర్వమూ సమకూర్చెను. అలువంటప్పుడు అతడు నన్ను చేబట్టి యీ బాలురకు తల్లిగా చేయుటలో తప్పేమి కలదు?''

దేవయాని ఆగ్రహమును భరించలేకుండెను. ఆమె పెదవులు వణకుచుండెను. కన్నులు యెర్రబడెను. ఒకప్పటి ఆమె స్నేహితురాలి భుజములను పట్టి ఊపి యిట్లనెను. ''నీతో నేనిక చూట్లాడరలచుకోలేదు''. మౌనముగా నిలిచియున్న రాజువైపు తిరిగి దేవయాని యిట్లనెను. ''ఓ రాజా! బానినయైన యీ శర్మిష్ఠతో నీవు తనివితీర సుఖించవచ్చును. నీవు నాకు అప్రియముగా వర్తించుటచే యింకొక క్షణమైనను యిక్కడ నీతో నేనుండలేను''.

దేవయాని మంటలు గ్రక్కుచున్న అగ్నివలె నుండెను. ఆమె ఆభరణము లన్నిటిని లీసివేసి రాజ ముందు నేలపై విసిరెను. ఆమె, రాజువైపు శర్మిష్ఠవైపు దగ్ధము గావించు చూపులను బరసెను. వడివడిగా అక్కడ నుండి వెళ్ళిపోయెను. రాజ ఆమెకు, ఆమె ఆగ్రహమునకు భయపడి ఆమె నెంట పరుగెత్తి ఆమె చేతిని దీసుకుని ఓదార్చుటకు ప్రయత్నించెను. కాని ఆమె వినకుండెను. రాజ మాటల కామె సమాధానము చెప్పక అశోకవనము విడిచి వెళ్ళెను. రథమును దెప్పించి శీఘ్రముగా తన తండ్రి గృహమును చేరెను. శుక్రుడు ఒక్కడే యుండెను. ఆమె నుడిగాలి వలె వచ్చి తండ్రి పాదములపై బడెను. శుక్రుడు ఎగాదిగి జూచి, ఆమె తల యెత్తి, మిక్కిలి విచారముతో నిండిన ఆమె ముఖమును గాంచెను. కళ్ళు దించుకుని నెమ్మరిగా నచ్చుచున్న రాజను శుక్రుడు యెదురుగ గమనించెను. అతడు కూడ శుక్రుని పాదములపై బడెను. శుక్రునకీ సాటకము అవగతము కాలేదు. యయాతి పలుకక మునుపే దేవయాని మాట్లాడెను. ఆమె మాటలు అతి తొందరగా వచ్చుచుండెను. ఆమె మాటలను బట్టి ఆమెలో పేరుకుపోయిన క్రోధము స్పష్టముగా గోచరించుచుండెను. ఆమె తండ్రితో జరిగినదంతయూ తెలిపి, రాజ తన నేవిధముగా మోసగించెనో విపరించెను. ''అధర్మము ధర్మమును జయించినది'' అని దేవయాని పలికెను. ''వృషపర్వుని కూతురు శర్మిష్ఠ నన్ను అతిక్రమించెను. ఆమెకు ముగ్గురు పుత్రులు, నాకు యిద్దరే పుత్రులు. ధర్మపరాయణుడని పేరు పొందిన రాజ నిజముగా నీతిలేనివాడు. అతనికి హృదయము లేదు. నా నమ్మకమును వమ్ముగానించెను'',

పుత్రిక దేవయానిపై యెనలేని ప్రేమగల శుక్రుడు ఆమె చెప్పినది విన్న తర్వాత క్రోధపూరిత నేత్రములంతో యయాతిని జూచెను. రాజ ముఖమును తిలకించిన శుక్రుడు, తన కుమార్తె చెప్పినది సత్యమేయిని నిశ్చయించెను. శుక్రుడు మండిపడెను. వివాహ సందర్భములో ప్రత్యేకముగా శర్మిష్ఠను గురించిన ఆలోచనలు తిగనని హెచ్చరించి నప్పటికిని రాజ వినకుండెనని శుక్రుడు భావించెను. అతని కుమార్తె మిక్కిలి విచారముతో నుండుట

చూచి, తండ్రిగా ఆమె యందు విశేషమైన ప్రీతి గనుపడగుటచే, అతడు రాజుతో నిట్లనెను.

''యయాతీ! ధర్మ శాస్త్రములతో బాగుగా పరిచయ మున్నప్పటికిని, కామాంధ ప్రకోపించుటచేత నీతి నియమముల నుల్లంఘించితివి. నా కుమార్తెకు తీరని దుఃఖము కలిగించుటచేత నిన్ను శపించుచున్నాను. లౌకిక సుఖముల వెంట పరుగెత్తువారు మునలితనము ననహ్వించుకొందురు. అట్టి మునలితనము నిన్ను ఆవహించగలదు''

శుక్రుని భీకర శాపమునకు యయాతి మూగబోయెను. రాజర్షి యయాతిలో ఒక దోషము కలదు. అదియే కామాంధ ఈ శాపమువలన జీవితమంతయు చీకటి అయినట్లయ్యెను చేతులు జోడించి, కనులవెంట అశ్రువులు కారుచుండగా యయాతి యిట్లు పలికెను ''దేవా! నేను చెప్పనరి మీరు వినకుండగనే శాపమొనగితిరి వృషపర్వుని కుమార్తె శర్మిష్ఠ తన్ను స్వీకరించమని ప్రార్థించుటచేను లేకున్న ఆమె జీవితము వ్యర్థమగునని ఆమె తలంచెను నేను నేర్చిన ధర్మ సూత్రములు యిట్లు తెలుపుచున్నవి 'స్త్రీ తనంతట తామగా ఒక పురుషుని చేబట్టమని కోరినపుడు ఆమె కోరికను తీర్చవలసియున్నది. లేకున్న ఆ పురుషునికి శిశుహత్యా పాపము కలుగును అట్టి పరిస్థితిలో ఆ పురుషుడు మరొక విధముగా ప్రవర్తించినచో అది పరిస్థితుల ప్రభావము కాని, అతని యిచ్ఛకాదు. అదియుగాక, నా జీవితములో యెవరేది అడిగినను దానిని ప్రసాదించెదనని ప్రకటించినాను ఆమె తన కోరిక తెలిపి నన్ను ప్రసాదించమని అర్థించెను అధర్మపరుడనని అనిపించుకొనుట యిష్టములేక ఆమెను స్వీకరించితిని''

శుక్రు డిట్లనెను ''నీవు తప్పు చేసితివనియే నేను భావించెదను చేసిన వాగ్దానము నుల్లంఘించినవాడవు నీవు కట్టుకున్న భార్య యెడల ఉచితముగా ప్రవర్తించలేదు నీకు వృద్ధాప్యము త్వరలోనే సంభవించును''

అతడట్లు పలుకుచుండగనే, యయాతి అవయవములు శుష్కించి ముడతలు పడుచున్నట్లు కనుగొనెను. తన బలమైన, శక్తిమంతములైన అందమైన బాహువులను చూచుకొనగా, అవి మిక్కిలి సన్నబడి ఒక్కసారిగా ముడుతలేర్పడి, చర్మము మాత్రమే కప్పియున్నట్లుండెను. తన స్వరూపము తనకే భయము కలిగించెను అతడు చాల దుఃఖించి యిట్లనెను. ''ఆచార్యా! నాకింకను అనేక కోరికలు మిగిలి యుండెను దయచేసి నాకీ మునలితనము పోవునట్లు చేయుము వన్ను కరుణింపుము నేను యింకనూ అనేక సంవత్సరములు జీవించవలసియున్నది అందు నీ కుమార్తెను అనేక రీతులుగా సుఖపెట్టగలను కావి నీవు నాకీ వృద్ధాప్యమును అంటగట్టినావు నీవు మాత్రమే నాకు సహాయము చేయగలవు'' శుక్రుడు యిట్లు పలికెను ''బ్రాహ్మణుడిచ్చిన శాపమునకు తిరుగులేదు. నేను యేదైన పలికినచో అది జరిగి తీరును నేనెప్పుడును అసత్యము పలుకలేదు. నరే, శాపమును కొంతవరకు మార్చగలను ఎవరైనా యువకుడు నీ వృద్ధాప్యమును గ్రహించిన యెడల, అతని యౌవనము నీవు యెరువు తెచ్చుకొనవచ్చును నీకు జీవితములో పూర్తి సంతృప్తి కలిగి, కోరికన్నియు తీరిన మీదట, నీకు యౌవనము యెరువు యిచ్చిన వ్యక్తికి తిరిగి యౌవనము కలుగును''

132 యయాతి పుత్రులు

యయాతికి చీకటిలో గుడ్డి దీపము వెలుగు విచ్చినట్లు, ఆశాకిరణము గోచరించెను. అతడిట్లనెను. ''శాపము మార్చినందుకు మీకు నా కృతజ్ఞత. నా అయిదుగురు పుత్రులను అడిగెదను. నా కొరకు యెవరు సర్వసౌఖ్యములు త్యజించునో, అతడు వా తర్వాత చక్రవర్తి కాగలడు. అతడు చేసిన త్యాగమునకు అతని కీర్తి లోకములో చిరస్థాయిగా నిలిచిపోగలదు. అతనికి విశేషమైన పుణ్యము కలుగును''.

శుక్రుని వద్ద యయాతి సెలవు తీసుకొనెను. శుక్రుని ఆగ్రహము అణగారెను. అతడిట్లనెను. ''నీ దారిన నీవు వెళ్ళుము. నీ కొరకు యౌవనము త్యాగము చేయు కుమారుడు నీ తర్వాత రాజు కాగలడు. అతడు కీర్తి ప్రతిష్ఠలు గడించును. అతడు దీర్ఘకాలము జీవించును. అతని కనేక మంది పుత్రులు కలుగుదురు''.

విలపించుచు, వృద్ధాప్యము చేత మెల్లగా నడచుచూ యయాతి నగరము ప్రవేశించెను. ప్రవేశించిన వెంటనే జ్యేష్ఠ కుమారుడు యదువును పిలిపించెను. యదువు దేవయాని కుమారుడు. అతడు వచ్చి తండ్రియెదుట నిలుచుండెను. అతనికి జరిగిన దేమియు తెలియలేదు. తన తండ్రికి అకస్మాత్తుగా కలిగిన వృద్ధాప్యమునకు, విచారమునకు కారణమేమై యుండునా యని ఆశ్చర్యముతో చింతించుచు మౌనముగా నిలబడి యుండెను.

రాజు యిట్లు పలికెను. ''చూడు కుమారా! నాకు అకస్మాత్తుగా వృద్ధాప్యము ప్రాప్తించెను. నా అవయముల పటుత్వము తగ్గెను. నేను కదలలేక పోవుచున్నాను. నీ మాతామహుడైన శుక్రాచార్యుని శాపముచే యిట్లు జరిగెను. నాకు పెక్కు తీరని కోరికలు మిగిలి యున్నవి. నీవు నా కుమారుడవు. నాకు సహాయపడగలవు. నీ యౌవనము నాకిచ్చి నా వృద్ధాప్యము నీవు స్వీకరించినచో, ఒక వేయి సంవత్సరములు కోరికలు తీర్చుకుని, నీ యౌవనము తిరిగి నీకిచ్చివేయగలను''.

యదువు కొంచెముసేపు యోచించి యిట్లనెను. ''తండ్రీ! ముసలితనము యెవ్వరికీ ఆమోదయోగ్యము కాదు. ముఖ్యముగా యువకునకు అసలే వీలుకాదు. నిండు జీవితమంతయూ ముందుండగా వృద్ధాప్యము నెవరు వరింతురు? తెల్లబడిన వెంట్రుకలు, శుష్కించిన శరీరము, వంగిన నడుముతో దైనందిన కృత్యముల నెట్లు నెరవేర్చగలను? రాచ కార్యములనెట్లు నిర్వహించగలను? నీవు నాపై రుద్దనున్న యీ ముసలితనము నాకు వద్దు. వృద్ధాప్యము యెవరు కూడ ఆహ్వానించరు''.

యయాతి పుత్రునికి నచ్చచెప్పజూచెను. ''వృద్ధాప్యము కొంతకాలము మాత్రమే యుండగలదు. ఆ తర్వాత నీకు మరల యౌవనము కలిగి అనేక సంవత్సరములు సుఖముగా నుండగలవు''.

యయాతి పుత్రులందరిలో యదువు సర్వస్వమును త్యజించి భగవంతుని ధ్యానము చేయుచు కాలము గడపవలెనని తలచుచుండెను. వైరాగ్యమునకు అనురాగము పెంచుకొనకుండుట అతి ముఖ్యము. కొంతకాలము ప్రాపంచిక సౌఖ్యము అనుభవించిన పిదప వైరాగ్యమును సాధించవచ్చును. యౌవనమందు సౌఖ్యము అనుభవించిన తర్వాత వైరాగ్యమునకు సిద్ధపడవలెనని యదువు సంకల్పము. తండ్రి తనకివ్వనున్న వృద్ధాప్యము అతి తొందరలోనే రాగలదని తలంచెను. అందుల కతడు సిద్ధముగా లేకుండెను. అసహజమైన యీ వృద్ధాప్యము తన ఆశయము నెరవేరులకు ఆటంకమగునని భావించెను.

సహజముగా సంప్రాప్తించు వృద్ధాప్యము, వైరాగ్య భావమును, పరలోక చింతను, భగవంతునిపై భక్తిని కలిగించును. తండ్రి తనకివ్వనున్న వృద్ధాప్యము ఒక బ్రాహ్మణుని శాపఫలితము. అది తన ఆశయము నెరవేరుటకు ప్రతిబంధకము కాగలదని తలచెను. యదువు వృద్ధాప్యమును తిరస్కరించుటకు మరొక కారణము గలదు. అతడు తనలో తానిట్లు తలంచెను. ''నా తండ్రి యౌవనము కోరుట ఉత్తమ ఆశయము కొరకు కాదు; నా తల్లితో సుఖించుట కొరకు యౌవనము కోరుచున్నాడు. నా యౌనవము నతని కిచ్చినచో, ఆ యౌవనముతో నా తల్లిని సుఖపెట్టును. దీనివలన నేను నా తల్లికి ఘోర అపచారము చేసినట్లగును. ఈ పాపము నేను చేయలేను. నా తండ్రికి అప్రియము కలిగించుటకన్న వేరు మార్గము లేదు. నేను వృద్ధాప్యము విరాకరించుటకు వెనుక నున్న కారణములను విశదీకరించి చెప్పజాలను''.

యదువు విచారముగ నుండెను. కాని మనస్సు పూర్తుకొనకుండెను. అతడిట్లనెను, ''అకస్మాత్తుగా సంభవించు వృద్ధాప్యము నాకు వద్దు. క్రమేణ సంక్రమించు వృద్ధాప్యము చేతనే వైరాగ్య మలవడును. నా యౌనవము నేను వదలుకొనలేను. తండ్రీ! నన్ను క్షమింపుడు''.

యయాతికి పుత్రునిపై ఆగ్రహము కలిగి యిట్లనెను. ''నీవు నాకు జన్మించితివి. నీ ఉనికికి కారణము నేను. అయినప్పటికిని, నేనడిగిన దానిని నీవు కారనుచున్నావు. నీకు యీ రాజ్యము సంక్రమింపదు. నీవు పాలితుడవే కాని పాలకుడవు కాలేవు''.

యదువు సమాధానము చెప్పక యూరకుండెను. తండ్రికి నమస్కరించి అక్కడ నుండి వెళ్ళిపోయెను.

ఆ తర్వాత దేవయాని రెండన కుమారుడు తుర్వసుని పిలిపించెను. యదువుతో చెప్పినట్లుగనే, యయాతి చెప్పెను. తన వృద్ధాప్యము స్వీకరించి అతని యౌనవము విచ్చినచో, తాను సుఖించి, వేయి సంవత్సరముల తర్వాత తిరిగి అతని యౌవనము విచ్చి వేయుదునని చెప్పెను. కాని అతడందు కంగీకరించక, ''తండ్రీ! నా బలము, అందమును హరించే వృద్ధాప్యము వాకు వద్దు. వృద్ధాప్యము వలన సౌఖ్యానుభవము పొందలేను. మరియు బుద్ధిని మందిగింపజేయును. అంతేకాక ప్రాణమును కూడ తీయగలదు. నాకు వృద్ధాప్యము వద్దు''.

యయాతి ఆగ్రహము యినుమడించెను. అతడిట్లనెను. ''నాకు ప్రీతికరమైన దానిని చేయుటకు అయిష్టతను చూపుచున్నావు. నా తర్వాత నీవు రాజ కాజాలవు. నీవు మ్లేచ్ఛులకు రాజుగా నుందువు. వారు నీతి విజాయితీ, మర్యాద తెలియని వారుగా నుందురు. సంకుచిత స్వభావులు. లోకులు వారిని యేవగించుకుందురు. అటువంటి మూర్ఖులకు నీవు మూర్ఖుడనైన రాజుగా నుందువు''.

ఆ తర్వాత శర్మిష్ఠ పుత్రులను పిలిపించెను. ద్రుహ్యుడు, అనువు దేవయాని పుత్రుల వలె వృద్ధాప్యము తీసుకొనుటకు నిరాకరించిరి. వారు కూడ తన తర్వాత రాజ్యము నేలుట కనర్హులని యయాతి పలికెను. వృద్ధాప్యము తలచుకొనగా కలిగిన భయము చేత వారు రాజరికము పోయినను బాధ లేదనుకొనిరి. అందుచే, రాజు వారికి యెంతగా నచ్చజెప్ప జూచినను వారు లక్ష్యపెట్టకుండిరి.

యయాతి కిప్పుడు ఆశలన్నియు సుపూరుగా అంతరించి, వృద్ధాప్యము తప్పదన్నట్లు తోచెను. కనిష్ఠ పుత్రుడు పూరుని రావించి, అతనిని మిగిలిన పుత్రులను అడిగినట్లే యడిగెను.

పూరు డిట్లనెను. ''తండ్రీ! మీ ఆజ్ఞను శిరసావహించెదను. పెద్దల ఆజ్ఞలను విధేయతతో ఆచరించుటయే

కర్తవ్యమని నేను నేర్చుకుంటిని. అట్టివారు అనుగ్రహపాత్రులై దీర్ఘకాలము జీవింతురని ఉన్నత లోకములు చేరుటకు అదే మార్గమని తెలుసుకున్నాను. మీ వృద్ధాప్యమును సంతోషముగా స్వీకరించి, నా యౌవనమును మీ కిచ్చెదను. తండ్రీ! నా ప్రాణములను కోరినమ వానిని మీకు యివ్వగలను. నా యౌవనము మీరు స్వీకరించి సుఖముగా జీవించుడు. మీరు ఆనంద మనుభవించి, వృద్ధాప్యము చేపట్టునంతవరకు నేను మీ వృద్ధాప్యమును ధరించి యుందును.

పుత్రుడైన పూరుని మాటలను వినిన యయాతికి అమితోత్సాహము గలిగెను. అతడిట్లనెను. ''నా తర్వాత నీవు రాజువు కాగలవు. నీ రాజ్యములో ప్రజలు సుఖసంతోషములతో తులతూగెదరు. నీవు దైవభీతితో ధర్మబద్ధముగా పాలించెదవు''.

133 అసంతృప్తి

పూరుడు యయాతి వృద్ధాప్యమును, యయాతి పూరుని యౌవనమును స్వీకరించిరి. యియాతి తాను తలంచినట్లు సుఖముగా కాలము గడుపుచూ, రాచకార్యములను అలక్ష్యము చేయుక, నిర్వర్తించుచుండెను. దేవయాని యిప్పుడు బాగుగ పరిణతి చెందెను. ఆమె అగ్రహామును వీడెను. ఆమె యియాతి ప్రేమను చూరగొనుచుండగా, అతడామెను సహస్ర విధములుగా సుఖపెట్టుచుండెను.

ఇట్లు వేయి సంవత్సరములు గడచెను. యౌవన కాలము అంతరించు సమయము సన్నిహించినదని యయాతి గ్రహించెను. కాని యౌవనము ప్రసాదించిన సుఖ సంతోషముల యెడ తనకు పూర్తిగా తనిని తీరలేదని తెలుసుకొనెను. ఈ విషయమై అతడు దేవయానితో ముచ్చటించెను. అతడామెతో యిట్లనెను. ''దేవీ! ఆనాడు నీ కుడిచేయి పట్టుకుని, నూతి నుండి బయిటకు లాగినప్పటి నుండి నేటివరకు నా ఆలోచనలు నీ పైనే యుండెను. నీవు, నీపై ప్రేమ, నీతో నేననుభవించిన సుఖము --- యీ ఆలోచనలు తప్ప వేరు ఆలోచనలు లేవు. ఇతర విషయములు గురించి ఆలోచించవలసిన సమయము వచ్చినది. మనము ఒకరిపై నొకరికిగల ప్రేమతో కట్టుబడి మాయలో చిక్కుకుని యింతకాలము గడపినాము. ఈ జీవితము తర్వాత యేమిటని యెన్నడు ఆలోచించలేదు; ఆత్మవిద్యను అలక్ష్యము చేసితిని. ఈ జీవితములో నేను ఒక ముఖ్యమైన పాఠమును నేర్చితిని. ధనధాన్యములు, గోవులు, స్త్రీ సౌఖ్యము మనిషికి తృప్తిని కలిగించలేవు. మానవుని హృదయములో కోరికలు జనించుచున్నంత కాలము, అవి తీరుచున్నప్పటికిని, అతడు 'ఇక చాలును' అని యెప్పటికీ అనలేడు''.

''అనుభవించుట ద్వారా కామవాంఛ అణగారదు. అగ్నిలో నెయ్యి వేయగా, యెగసి మరింత నిజ్వంభించు విధముగా, కోరికలను తీర్చుచున్నకొలది మరల మరల అవి అనంతముగా పుట్టుచునే యుండును. కోరికలను త్యజించుట అతిక్లిష్టమైనది. వయసు ముదిరినను కోరికలు తరగవు. దుఃఖ సముద్రములో మునుగక, ఆనందము పొందవలెనన్న కోరికలను త్యజించవలెను. ఇంద్రియములు చాల శక్తిమంతమైనవని చెప్పుదురు. జ్ఞానులు కూడ ఇంద్రియముల శక్తికి లొంగి పాపకూపములో పడుచుందురని చెప్పుదురు. అందుచేతనే సోదరితో, పుత్రికతో ఒకే ఆసనముపై కూర్చొనరాదని జ్ఞానులందురు. క్షణకాలములో సుడిగాలిని చేయు శక్తి ఇంద్రియములకు

కలదు.

''వేయి సంవత్సరములుగా వేను కోరికల వెంట పరుగిడుచుంటివి. నాకు యింకను తృప్తి తీరలేదు కాబట్టి, యీ కోరికను పూర్తిగ విడనాడుటకు ప్రయత్నించి చూచెదను శాశ్వతమైన బ్రహ్మముపై నా హృదయమును కేంద్రీకరించెదను. ద్వంద్వములను మరచి, 'నాది' 'నేను' అమభావములు విడనాడి, అరణ్యములో లేడివలె, సంచరించెదను

''ఇంద్రియములకు సుఖమును కలిగించు వస్తువులు అనిత్యమవి మానవుడు గ్రహించవలసి యున్నది. ప్రాపంచిక వస్తువులు పంపార కూపములోనికి లాగును. కాబట్టి మనస్సును భౌతిక విషయముల నుండి ఉపసంహరించి, నిత్యము, శాశ్వతము అయిన బ్రహ్మముపై లగ్నము చేయవలెను''

యయాతి కుమారుడైన పూరుని వద్దకు వెళ్ళి అతని యౌవనము తిరిగి యిచ్చి వేసెను. శాంతివిండిన మనస్సుతో, ఒకప్పుడు శాపముగా భావించిన వృద్ధాప్యమును స్వీకరించెను మనస్సు పరిశుద్ధమగుటచే వృద్ధాప్యమును తనకు తానుగా యెట్టి సంకోచములేక పొందెను. అతనిలో యిప్పుడెట్టి కోరికలు లేవు మిగిలిన పుత్రులపై కోపము కూడ లేకుండెను. పూరుని చక్రవర్తిగా జేసెను. యదువు దక్షిణదిశను, ద్రుహ్యుడు వాయవ్య దిశను, తుర్వసుడు పశ్చిమదిశను, అనువు ఉత్తరదిశను పాలించునట్లు యయాతి నియమించెను

యయాతి అరణ్యమునకు వెళ్ళి అచట సంచరించుచుండెను కోరికల నుండి స్వేచ్ఛ పొందిన యయాతి, రెక్కలు వచ్చిన పక్షి గూడు విడచి యెగిరిపోయినట్లుగా, విహరించుచుండెను

కొంతకాలమునకు యయాతి చరమదశ చేరుకొనెను. దేవయాని కూడ అతడు చూపిన మార్గము మనసరించి, భగవంతునిపై మనసు లగ్నము చేసి, యీ శరీరమును విడచెను

134 దుష్యంతుడు

చంద్రవంశపు రాజులలో పూరు చక్రవర్తి మహాప్రసిద్ధి చెందెను. కురు మహారాజు యిదే వంశములోని వాడు. వీరితరము, తరువాత తరములో వీరి వంశీయులు పౌరవులనియు, కౌరవులనియు గణుతికెక్కిరి.

పౌరవ వంశములో జన్మించిన ఒకరాజు వలికుడు అతని కుమారుడు దుష్యంతుడు వలికునకు మరికొందరు పుత్రులు గలరు. దుష్యంతుడు జ్యేష్ఠుడగుటచే అతడు చక్రవర్తిగా పట్టాభిషిక్తుడయ్యెను అతడు వాలుగు దిక్కులందున్న రాజులను జయించి, యీ లోకమును యెదురు లేని మహారాజుగా పాలించెను అతడు చాల ఉదాత్తుడు అతనిపాలనలో ప్రజలు భోగభాగ్యములతో తులతూగిరి ప్రజలు ఆకలి యనేమియో యెరుగరు అతని రాజ్యములో 'దొంగ' అను పదమునకు తావు లేకుండెను. ప్రజలకు అనారోగ్యమనేమో తెలియదు ఆయా ఋతువులందు వర్షములు బాగుగా వర్షించి పంటలు పుష్కలముగా పండుచుండెను. రాజ్యమందు సమృద్ధిగా పాలిచ్చు గోవులు విరివిగా నుండెను ప్రతి ఒక్కరికిని సమృద్ధిగా ఆహారము లభ్యమగుచుండెను. అందరును సుఖసంతోషములతో విలసిల్లు చుండిరి.

రాజు ప్రజలందరి ప్రేమను చూరగొనుచుండెను. అతడు గొప్ప వీరుడు. విలువిద్యయందు, గదాయుద్ధము నందు సాటిలేని మేటిగా పేరు గాంచెను

అతనికి విష్ణువునకున్న బలము గలదు. సూర్యుని తేజస్సు గలదు, సాగరమునకున్న ఉదాత్తత, భూమికి యున్న ఓర్పు అతనిలోని విశేష గుణములు. సూక్ష్మముగా చెప్పవలెనన్న, అతని రాజ్యములో అందరును సుఖముగా జీవించుచుండిరి.

ఒకసారి నగరము వానుకువి యున్న గ్రామములో కొద్ది గందరగోళము చెలరేగెను. క్రూరమృగములు గ్రామములో ప్రవేశించి గోవులకు హాని కల్గించుచున్న వార్తలు దుష్యంత మహారాజునకు అందెను. ఆ వెంటనే అతడు అరణ్యమునకు ప్రయాణమయ్యెను. సేనా బలము తోడురాగా రీవిగా వేటకు బయలుదేరెను. అతడు ప్రయాణించుచున్నపుడు మార్గమున కిరువైపుల చేరిన ప్రజలు తమలో తాము యిట్లనుకొనసాగిరి. ''ఈతడే దుష్యంతుడు పెద్దపులి కున్నంత శక్తి గలవాడు యుద్ధములో అతనిని జయించగలవారు లేరందురు. అతని బలశౌర్యములు చూచి అందరూ నివ్వెర పడెదరు'' వారి మాటలు చెవిని పడగా, దుష్యంతుడు చిరునవ్వు నవ్వుచు అరణ్యమునకు సాగిపోయెను.

అతడు తోటలు దాటెమ నగరపు పొలిమేరలలో నున్న పొదలను కూడ దాటి వెళ్ళుచుండెను అరణ్యములో ప్రవేశించి, చాల సేపు పులులను సింహములను ఎలుగుబంట్లను అడవి దున్నలను వేటాడుచూ కాలము గడిపెను అతనికి మార్గములో ఏనుగుల గుంపులు, లేళ్లమందలు యెదురయ్యెను.

అందులో ఒక లేడి అందముగా కనిపించెను. ఆ లేడిపై బాణము ప్రయోగింపదలచెను. రాజు ఉద్దేశ్యమును కనిపెట్టిన లేడి, తనకు రానున్న ప్రమాదము తలచుకొని, సన్నని కాళ్ళతో సాధ్యమైనంత వేగముగా పారిపోయెను. రాజు రథమునెక్కి ఆ లేడి ననుసరించి వెళ్ళెను అట్లు యెంతసేపు అయినదీ అతనికి తెలియకుండెను ఇంతలో అతడు అలసిపోయి, దాహము వేయుచున్నట్లు భావించెను అతడు లేడిని యింకను వెంబడించుచుండెను. ఆ లేడి మరొక అరణ్యము ప్రవేశించెను

దుష్యంతుడు కూడ ఆ అరణ్యములో ప్రవేశించెను. అచ్చటి వాతావరణము చాల ఆహ్లాదముగా నుండుట అతనికి ఆశ్చర్యము గొలిపెమ అచ్చట మనస్సుకు శాంతి దొరకుచున్నట్లుండెను ప్రశాంతత ఆ పరిసరమంతా వ్యాపించి యున్నట్లు కనుగొనెను చల్లటిగాలి వీచగా ఫలపుష్పములతో నిండిన వృక్షముల కొమ్మలు ఊగుచూ ఆహ్వానించుచున్నట్లు యుండెను. వృక్షముల నీడతో ఆ ప్రదేశము చీకటిగా యుండెను. పక్షులు చేయు మంజుల నాదము మధురముగా వినిపించుచుండెను తుమ్మెదలు పువ్వుల గుత్తులపై వ్రాలి ఝుమ్మను శబ్దము చేయుచుండెను మత్తెక్కించుచున్న పుష్పపరిమళములు ఇంద్రియములకు హాయి కలిగించుచుండెను. ఉండి ఉండి వీచు చల్లని గాలికి వృక్షముల నుండి పుష్పములు నేలపై రాలి తివాసి పరచినట్లు అందముగా నుండెను.

ఆ ప్రదేశము యొక్క రామణీయకత దుష్యంతునకు అద్భుతముగా కనిపించెను ఆ అరణ్యము అంచున ఒక చిన్న సెలయేరు అతివేగముగా ప్రవహించుచుండుట జూచెను. ఇన్ని సంవత్సరములుగా వేటకు వచ్చుచున్నప్పటికిని యీ అందమైన ప్రదేశమును యెట్లు చూడకుంటివా యని ఆశ్చర్యపడెను దగ్గరలోనే ఋషి ఆశ్రమములను కొన్నిటిని అతడు జూచెను ప్రవహించుచున్న నది మాలిని అని అతడు గుర్తించెను. తల్లి పిల్లలను ఆలింగనము చేసుకొనునట్లు, యీ నది ఆశ్రమములను ఆలింగనము చేసుకున్నట్లు యుండెను.

కణ్వమహర్షి ఆశ్రమము మాలినీ నదీ తీరమున నున్నదని దుష్యంతు డెరుగును. అందుచే, అతడు ఆశ్రమమునకు వెళ్ళకుండ ఋషిని పలుకరించకుండిన అమర్యాదగా నుండునని భావించెను. తన సేనాబలమును అక్కడనే యుండుమని దుష్యంతుడు చెప్పి వారితో యిట్లనెను. ''ముందు ఆశ్రమములున్నవి. ఇది దాటి మీరు ముందుకు పోరాదు. నేను తిరిగి వచ్చువరకు మీరిక్కడనే యుండుడు. నేను ఋషికి నమస్కారము చేసి తిరిగి వచ్చెదను''. రాజ వస్త్రములును, ఆభరణములను తీసివేసి, సామాన్య వస్త్రములు ధరించి ఆశ్రమముపైపు వెళ్ళెను. అతడు బ్రాహ్మణ పురోహితునితో కలసి, ప్రశాంతతతో అందముతో నిండియున్న ఆ మార్గమున నడిచి ఆశ్రమమును చేరుకొనెను.

135 శకుంతల

ఆ రమణీయ ప్రశాంత వాతావరణమందు దుష్యంతుడు రాచకార్యములను పూర్తిగా మరచి, మహర్షి సందర్శనము చేసి పాదధూళి తీసుకొనవలెనను తలంపుతో నిమగ్నుడై యుండెను.

దుష్యంతుడు అతి వినమ్రతతో ఆశ్రమములో ప్రవేశించెను. ఆశ్రమములో యెవరూ లేకుండుట అతని కాశ్చర్యము కలిగించెను. ఆశ్రమము శూన్యముగా వదలిపెట్టిన గృహమువలె నుండెను. అతడు చుట్టును పరికించి చూచెను. ఎవ్వరును కనుపించలేదు. కొంచెముసేపు అటులనే నిలిచియుండి, తర్వాత బిగ్గరగా ''ఎవరైన నున్నారా?'' అని అడిగెను. అతని స్వరము ప్రతిధ్వనించగా, కొంతదూరమున కూడ అతనిమాటలు వినిపించెను. అతని ప్రశ్నకు జవాబు రాశించుచుండగా, ఆశ్రమము లోపలినుంచి ఒక అందమైన యువతి తొందరగా వచ్చుట గాంచెను. ఆమె తొందరగా కదలుచుండుట జూచిన దుష్యంతుడు ఆకాశమందు నల్లని మబ్బులలో మెరుపును గాంచినట్లు భావించెను.

ఆమె అందములో 'శ్రీ' వలె నుండెను. ఆమె నల్లని నేత్రములందు కుతూహలము గోచరించెను. ఆమె రాజును చూసి నిశ్చేష్టురాలయ్యెను. అందమైన పురుషుడు తన యెదుట నిలిచియుండుట జూచెను. విశాలమైన వక్షస్థలము, పద్మ దళముల వలె విశాలముగా మున్న అతని నయనములు ఆకర్షణీయముగా నుండెను. అతని మెడ సింహము మెడ వలె నుండెను; పొడవైన అతని బాహువులు శక్తిమంతమైనవి. దుష్యంతునకు ఆ యువతి అవయవములు చక్కగా సమకూర్చినట్లుండెను. ఆమె చంద్రుని వలె యింపుగా నుండెను. వసంతుడు స్త్రీ రూపము దాల్చెనా యనునట్లు ఉన్నదామె; ఆమె అందము అంత స్వచ్ఛముగా నుండెను. ఒకరి నొకరు చూచుకొనుచు అట్లే చాలసేపు నిలిచి యుండిరి. ఆమె తొందరగా లోనికి వెళ్ళెను. వెంటనే అర్ఘ్య పాద్యములతో తిరిగి వచ్చి అతనికి సమర్పించి యిట్లనెను. ''ఈ ఆశ్రమమునకు వచ్చిన నీకు స్వాగతము''. దుష్యంతుని కూర్చొనబెట్టి ఆశ్రమ ఆతిథ్యము స్వీకరించమని కోరెను. ఆ తర్వాత ఆమె కొంత తడవు మౌనముగా నుండెను. అతడామెనే చూచుచుండుట గమనించి, సిగ్గుతో యిట్లడిగెను. ''నీకు ఆనందము చేకూర్చుటకు నేనేమి చేయగలను? ఈ ఆశ్రమమునకు వచ్చుటకు కారణమేమైన యుండునో అడుగవచ్చునా? నీవెవరో తెలుసుకొనవచ్చునా? ఎక్కడ నుండి వచ్చినావు?''

దుష్యంతుడిట్లనెను. ''రాజర్షి ఎలికుని కుమారుడను. నన్ను దుష్యంతుడందురు. నేను కణ్వ మహర్షిని సందర్శించుటకు వచ్చితిని. అతడిక్కడ లేపట్లు ఉన్నారి. అతడెక్కడకు వెళ్ళెనో చెప్పగలవా?'' ఆ యువతి

యిట్లనెను. ''పండ్లు యేరి తెచ్చుటకు కొద్దిసేపు క్రిందటనే ఆశ్రమము విడచి వెళ్ళెను. కొంచెముసేపు వేచి యుండినచో నా తండ్రి రాగలడు. అప్పుడు నీవు కలుసుకొనవచ్చును''.

ఆమె మాట్లాడుచున్నపుడు రాజు మౌనముగా కూర్చుండెను. ఆమె అందమునకు అతడు ముగ్ధుడయ్యెను. ఆశ్రమమునకు వెలుగునిచ్చు దీపమువలె ఆమె యున్నదని తలంచెను. యౌవనము అందము మిళితమై ఆమెలో వ్యక్తమైన గంభీరతను అతడిదివర కెన్నడును చూచి యుండలేదు. అటు పిమ్మట రాజు యిట్లడిగెను, ''నీవు యెవరు? ఎవరికి చెందిన దానవు? లోకమును త్యజించిన వారితో నిండియుండు ఆశ్రమములో నీ వంటి యువతిని చూడగంనని నేను ఊహించలేదు. నీవు చాల అందమైన దానవు. నిన్ను చూచిన క్షణము నుండి నీ అందమే నా మనస్సు నందు మెదలుచుండెను. సావకాశముగా నా మాటలు వినుము. ప్రఖ్యాతి గాంచిన పూరు వంశములో జన్మించిన రాజును నేను. నేను దుష్యంతుడను. నీవు అందకత్తెవు. నాకు నీపై ప్రేమ అంకురించినది. ధర్మపరాయణుడు వంశములో జన్మించిన నాకు దురాలోచనలు కలుగజాలవు. నాలో పాపచింత యేమియూ లేదు. బహుశః ఋషి కుమార్తెయైన బ్రాహ్మణ కన్య ప్రేమలో పడలేదనుకుంటాను! నీవు బ్రాహ్మణ కన్యవు కావని నీపై నా ప్రేమ సరియైనదేనని వివగోరుచున్నాను. నీపై కలిగిన ప్రేమతో నేను దహించుకొని పోవుచున్నాను, నన్ను, నా ప్రేమను నీవు స్వీకరించవలెను''.

ఒక క్షణము ఆ యువతి యేమియు మాట్లాడక యూరకుండెను. ఆమె పెదవులందు సన్నని చిరునవ్వు మెదలసాగెను. వారటులనే ఆశ్రమములో కొంతసేపు కూరుచుండిరి. ఆ తర్వాత ఆమె అతి మృదువుగా యిట్లు పలుకసాగెను. ''నేను కణ్వ మహర్షి కుమార్తెను. అతడు మహా తపస్వి, స్థిరచిత్తుడు. ధర్మ సూత్రములు బాగుగా యెరిగినవాడు. అతని కీర్తి లోకమంతయు వ్యాపించెను. కణ్వుడు నాకు తండ్రి, గురువు, అతని అనుమతి లేనిదే యేది చేయుటకు నాకు స్వేచ్ఛ లేదు. నీవు నన్ను సూటిగా అడుగుట యుచితముగా లేదు. నా తండ్రి నడుగుము. నా యిష్టము వచ్చునట్లు చేయుటకు నాకు స్వేచ్ఛ లేదు''. దుష్యంతుడిట్లు పలికెను. ''నీ తండ్రి కీర్తి లోకమంతటను వ్యాపించినదని నీవు చెప్పినది సరియైనదే. అతని గొప్పదనమును నేనెరుగుదును. అతడు అవివాహితుడని కూడ నేనెరుగుదును. అతడు బ్రహ్మచర్యము తర్వాత, గృహస్థాశ్రమము స్వీకరించకుండ, తిన్నగా సన్యాసాశ్రమము స్వీకరించినాడు. ఈ సత్యము లోక విదితమే. మరి నీవు అతనికి పుత్రిక వెట్లు అయితివి? ఇది అసంభవము. నా మనస్సులో యీ సందేహము కలుగుచున్నది. నా సందేహమును తీర్చుము. ఇదెట్లు జరిగెను?''

ఆమె మరల చిన్నగా నవ్వెను. రాజును చూచి తిరిగి తలదించుకుని నేలపై దృక్కులను బరపుచుండెను. సూటిగా రాజును చూడలేక మృదు స్వరముతో నిట్లనెను. ''నీవు చెప్పినది సరియైనది. నేను కణ్వ మహర్షి దత్తపుత్రికను''. అని పలికి కొంతసేపు ఆగెను. ఆమె సిగ్గి చెప్పబోవు దానిని వినుటకు కుతూహలముతో రాజు మాట్లాడక యుండెను. ఆమె తిరిగి కొనసాగించెను. ''ఒకసారి నా తండ్రి వద్దకు ఒక ఋషి వచ్చెను. నేను తన కుమార్తెనని ఆ ఋషితో నా తండ్రి చెప్పెను. నీ విప్పుడడిగినట్లుగానే ఆ ఋషి యిదెట్లు సంభవమని నా తండ్రి నడిగెను. నా గురించి ఆ ఋషితో నా తండ్రి చెప్పగా విని, సత్యమును తెలుసుకున్నాను. నా తండ్రి యిట్లు చెప్పెను:

''ఒకప్పుడు నా మిత్రుడు విశ్వామిత్రుడు తపస్సు చేసి ముల్లోకములను గడగడలాడించెను. అతని తపశ్శక్తి తన పదవికి భంగము కలిగించగలదని ఇంద్రుడు భావించి, విశ్వామిత్రుని తపస్సును భంగము గావింప

విశ్వయించుకొనెను. అప్సరస మేనకను పిలిచి, తన అందచందములతో విశ్వామిత్రుని కవ్వించి తపస్సు భంగము చేయవలసినదని ఇంద్రుడు చెప్పెను. విశ్వామిత్రుడు ఆగ్రహోవేశాలియని తెలుసుకున్న మేనక విశ్వామిత్రుని దగ్గరకు వెళ్ళుటకు సంకోచించెను కాని ఇంద్రుడామెకు అభయమొసగి ఆమెను విశ్వామిత్రుని వద్దకు పంపెను. ఆమెను మన్మథుడు, వసంతుడు, మలయమారుతము అనుసరించిరి.

''మేనక వచ్చిన వవిని సాధించెను. మేనకా విశ్వామిత్రులకు ఒక కుమార్తె కలిగెను మేనక పుత్రికను తీసుకుని విశ్వామిత్రుని సమీపించగా, అతడు తన తపస్సుకు భంగము కలిగెనని తంచి, మేనకను గాని ఆ శిశువునుగాని చూడకుండెను మేనక శిశువు బాధ్యత వహించుట కిష్టపడక, అరణ్యమున మాలినీ నదీ తరమున ఆ శిశువును వదలి, స్వర్గమునకు తిరిగి వెళ్ళిపోయెను

''ఆ అరణ్యమున సింహములు, క్రూర మృగములు విరివిగా సంచరించుచుండెను. గడ్డిపై శిశువు పరుండి యున్నది. వృక్షముంపై నున్న శకుంత పక్షులు ఆ శిశువుపై దయదలచి, సూర్యుని వేడి, చలి గాలి శిశువుకు సోకకుండునట్లుగా చుట్టూ చేరి, సంరక్షించుచుండెను.

''నేను ఉదయమున నదిలో స్నానము చేసి సూర్యస్తవ మొనర్చుటకు వెళ్ళితిని ఆ అరణ్యములో పక్షుల రక్షణలో, యేకాకిగా నున్న శిశువును చూచితిని. శకుంత పక్షులు నన్ను చూచి యిట్లనెను. 'ఓ మహర్షీ! ఈ శిశువు నీ మిత్రుడైన విశ్వామిత్రుని పుత్రిక. తపోభంగము కలిగినందుకు తనపై తనకే ఆగ్రహము కలిగి, తిరిగి తపస్సు ప్రారంభించుటకు కౌశికీ నది తీరమునకు వెళ్ళెను. అతని తపస్సుకు మేనక అంతరాయము కల్గించి భగ్నము చేసెను మేనక శిశువు బాధ్యతను చేబట్టక యిక్కడ వదలిపెట్టి స్వర్గమునకు వెళ్ళిపోయెను. నీవు దయార్ద్ర హృదయుడవు. నీవు యీ శిశువును యింటికి తీసుకువెళ్ళి పెంచవలెను' ఆ పక్షులు నరిగా చెప్పినవి. సహజముగా నేను కరుణామయుడను అరణ్యములో గడ్డిపై నున్న ఆ శిశువును శకుంత పక్షులు రక్షించుచుండుట చూచి నా హృదయము ద్రవించినది. ఆ శిశువును నా చేతులోనికి తీసుకుని ఆశ్రమమునకు వచ్చితిని శకుంత పక్షులచే రక్షింపబడిన ఆ శిశువుకు 'శకుంతల' యని పేరు పెట్టితిని. ఆ విధముగా ఆమె నా కుమార్తె అయినది. ఆమె కూడ నన్ను తండ్రిగా పరిగణించుచున్నది''

''ఇదీ నా తండ్రి ఆ ఋషికి చెప్పిన కథ'' అని శకుంతల పలికెను ''కాబట్టి నేను విశ్వామిత్ర మహర్షికి, అప్సరస మేనకకు జన్మించితిని కాని నా మట్టుకు యీ కణ్వ మహర్షియే నా తండ్రి అతడు చెప్పినట్లే నేను చేయుదును''

136 దుష్యంతుడు శకుంతలను వివాహమాడుట

దుష్యంతుడు తన నిర్ణయము నరియైనదని తెలుసుకుని సంతోషించెను ఆమె క్షత్రియ కన్య యగుటచే రాణిగా మండదగునని భావించెను అతడు నవ్వుచూ ఆమెతో నిట్లనెను. ''నీవు ఒక క్షత్రియుని కుమార్తెవని తెలుసుకున్నాను ఆది నాకు చాల సంతోషము. నీవు నా భార్యవగుటకు యిక యెటువంటి అభ్యంతరము లేదు నీవు యేది అడిగిన నది చేయుటకు సిద్ధముగా నున్నాను నీవు నాకు కావలెను నీవు లేక నేను జీవించలేను నీవు కోరినచో నా రాజ్యమంతయూ నీ కిచ్చివేసెదను నీ తండ్రి వచ్చునంత వరకు నేను నేని

యుండలేను. నేను క్షత్రియుడను, గాంధర్వ పద్ధతిలో నిన్ను నేను వివాహమాడవచ్చును. ఈ వివాహమునకు ప్రేమ పురోహితుడుగా యుండుటచే యీ గాంధర్వ పద్ధతి అత్యుత్తమమైనది'' శకుంతల యిట్లనెను ''త్వరలోనే నా తండ్రి అరణ్యము నుండి రాగలడు. రయచేసి అయన కొరకు వేచి యుండుము. నా తండ్రి నాకు దైవము. అతడు నన్ను యెవరి కిచ్చిన వారిని నేను భర్తగా స్వీకరించెదను. లోకములో స్త్రీకి స్వేచ్ఛ లేదను విషయము నీకు తెలియదా? చిన్నతనములో తండ్రి, ప్రాయమందు భర్త, వృద్ధాప్యములో పుత్రుడు స్త్రీకి రక్షకులు. స్త్రీకి యెన్నడూ తన యిష్టము వచ్చినట్లు చేయుటకు స్వేచ్ఛలేదు నా తండ్రిని విన్నరించి నీ ప్రేమను అంగీకరించలేను''. ''అట్లు అనకుము'' అని దుష్యంతుడనెను. ''నీ తండ్రి నీపై ఆగ్రహించునని నీవు సంకోచించ వలేదు. అతనికి ఆగ్రహమే కలుగదు. కణ్వుడు అత్యంత కరుణామయుడు. నీ భర్తను నీవు యెంచుకున్నందుకు అతడు విచారించడు నన్ను యివ్వడు చేబట్టుటకు అంగీకరించినందువల్ల నీ తండ్రిని అవమానించినట్లు నీవు భావింపతగదు''.

''బ్రాహ్మణుల ఆగ్రహము ఆయుధముంకన్న ప్రమాదకరమైనది. సాధారణ ఆయుధములు శరీరమును మాత్రమే బాధించగలవు. అగ్ని వేడిచేత దహించును, సూర్యుడు తన కిరణములచేత, రాజు బల్లెముచేత బ్రాహ్మణుడు తన ఆగ్రహముచేత యెరుటి వారిని దహించుదురు. ఋషి కోపము ఇంద్రుని వజ్రాయుధమువలె సర్వ నాశనము చేయగలదు''.

దుష్యంతుడు ఆమె నాలోచించనీయక యిట్లనెను. ''నాకు ఋషి కరుణా స్వభావము పూర్తిగా తెలియును. నీవు అతనికి భయపడ నవసరము లేదు నీవు నాకు భార్యవు కమ్ము నీ గురించిన ఆలోచనలు, నీ అందము నన్ను పూర్తిగా ఆవహించెను. నీకొక విషయము చెప్పెదను ఆత్మయే ఏకైక బంధువు, ఆత్మయే ఏకైక మిత్రుడు, ఆత్మయే తల్లి తండ్రి, సర్వస్వము ధర్మము నతిక్రమించక, నీ ఆత్మ అనుమతితో నా భార్యవు కమ్ము గాంధర్వ విధిచే నన్ను వివాహమాడుము. నా దానివి కమ్ము'' అతని తొందరపాటు శకుంతలకు భీతి కలిగించెను. అతని ప్రేమ ఆమెను మెప్పించెను. అయినప్పటికిని, ఆమెకు తనయందుగాని అతని యందుగాని స్థిరమైన భావము కుదురలేదు ఆమె యిట్లనెను. ''నీవు చెప్పినట్లు నీవు సూచించిన మార్గము సరియైనదగుచో, నా ఆత్మ అనుమతితో నీకు భార్యనగుట సముచితమైనచో నేను నీ ప్రేమ నంగీకరింతును. కాని నీవు ప్రమాణ పూర్వకముగా నాకు ఒక మాట యియ్యవలెను. మనకు జన్మించు పుత్రుని నీ తర్వాత చక్రవర్తిగా పట్టాభిషిక్తుని చేయవలెను. ఆ విధముగా నీవు వాగ్దానము చేసినచో నిన్ను వివాహమాడెదను''.

ఆమె యేది కోరిన అది చేయగలనని దుష్యంతుడు వాగ్దానము చేసెను శకుంతల తర్వాత యిట్లనెను. ''శాస్త్ర రీత్యా జరిగే వివాహమునే పెద్దలు అంగీకరింతురని చెప్పగా విన్నాను. అట్టి వివాహము వల్ల కూడిన దంపతులను గౌరవముతో చూచెదరు పుట్టబోవు పుత్రుని దృష్ట్యా యిది అత్యంత ముఖ్యము నాకు గాని నాకు పుట్టబోవు పుత్రునకు గాని యెటువంటి అవనిందయు కలుగరాదు అందుచే నీతో వివాహము సరియైన పద్ధతిలో జరుగవలెను. ఇచ్చట ఆశ్రమములో అవసరమైన వస్తువులన్నియు గంవు యజ్ఞశాలలో వివాహము జరుపుటకు కావలసిన వస్తువులన్నియు నున్నవి పాత్రలు, దర్భాసనము, బియ్యము యిచట గంవు కలుగబోవు పుత్రుని వైభవము వివాహము యొక్క పవిత్రతపై ఆధారపడి యుండును. ఇచట నున్న బ్రాహ్మణులు అజ్య, పవిత్రజాగ్నుంతో వివాహము జరుపగలరు ఈ ఆర్భాట మంతయు నీకు యిష్టము లేదని నేనెరుగుదును. కాని ధర్మబద్ధముగా యీ వివాహము జరుగవలెనని కోరుచున్నందుకు నన్ను క్షమించవలెను''

ఆమె చెప్పిన దానికి దుష్యంతు డంగీకరించెను. దుష్యంతునితో ఆశ్రమమునకు వచ్చిన బ్రాహ్మణ పురోహితుని పిలిచి యిట్లనెను. ''ఈ రాకుమారివి నేను వివాహమాడుచున్నాను. సరియైన పద్ధతిలో వివాహము జరుపుటకు అన్ని సన్నాహములను చేయుము. నాకు కలుగబోవు కుమారునకు యిట్టి దోషము అంటరాదు చాల క్షుప్రముగా సరియైన పద్ధతిలో జరుగనిమ్ము''.

బ్రాహ్మణ పురోహితుడు చాల సంతోషముగా వివాహము జరుపు బాధ్యత స్వీకరించెను. వివాహమునకు రాజ సంసిద్ధుడయ్యెను. దుష్యంతుడు శకుంతలను భార్యగా స్వీకరించెను. శకుంతలా దుష్యంతులు భార్యాభర్త లైరి. ఆమెతో కొంతసేపు అతడు గడిపెను. ఇంతలో తిరిగి వెళ్ళుటకు సమయ మాసన్నమైనదని అతడు లేచెను. అతడామెతో నిట్లనెను. ''నేను నగరమునకు వెళ్ళిన వెంటనే గజములు, అశ్వములను సేనతో పంపెదను బంధు సముదాయమును పల్లకితో నిన్ను తోడుకుని వచ్చుటకు పంపించెదను. నీకు పరిచారికలుందురు. వేనివుడు తొందరగా వెళ్ళవలెను. నేను కూడ వారితో వచ్చి నిన్ను నాతో తీసుకువెళ్ళెదను. నీవు రాణిగా నగరమందు నీ గృహములో ప్రవేశించుటకు నేను వచ్చి తీసుకువెళ్ళెదను. కొద్ది కాలము మాత్రమే యీ యెడబాటు. తొందరలోనే వచ్చి నిన్ను తీసుకు వెళ్ళగలనని మాట యిచ్చుచున్నాను''

ఆమెను పదే పదే దగ్గరకు తీసుకుని ఆలింగనము చేసుకొనెను ఆమె చేతిని తన చేతిలోనికి తీసుకుని త్వరలోనే రాగలనని చెప్పెను. అతని నవ్వు ముఖము వెళ్ళనిమ్మని అడుగుచున్నట్లు ఉండెను.

అశ్రువులు నిండిన కనులతో అతనికి ప్రదక్షిణము చేసి అతని పాదములకు నమస్కరించెను. ఆమెను లేవనెత్తి సముదాయించి అతడామెతో యిట్లనెను. ''దేవీ! విచారించకుము కొద్ది రోజులు మాత్రమే మనకీ యెడబాటు. నేను త్వరలోనే వచ్చెదను. నేను యింతవరకు సంపాదించిన పుణ్యము మీద ఒట్టుపెట్టి త్వరలోనే రాగలనని మాట యిచ్చుచున్నాను''.

అతడట్లు పలుకుచుండగా, అతని మనో నేత్రములో కణ్వుడు వచ్చు దృశ్యమును తలకించెను ''కణ్వుడు తపస్సంపన్నుడైన ఋషి. నేను చేసిన యీ కార్యము విని అతనికి నాపై యెట్టి అభిప్రాయము కలుగునో గదా! నేను యిక్కడకు వచ్చి అతని అంగీకారము ఆశీస్సులు పొందకనే అతని కుమార్తెమ వివాహమాడితిని ఏమి జరుగునో!'' శకుంతలను విడిచి నగరమునకు తిరిగి వెళ్ళుచున్నపుడు దుష్యంతుని మదిలో యిట్టి ఆలోచనలు చెలరేగి కలవరపరచెను

137 శకుంతల ఒప్పుకొనుట

దుష్యంతుడు వెళ్ళిన తర్వాత కణ్వుడు తిరిగి వచ్చెను. హుమూలుగా తండ్రి ఆశ్రమమునకు వచ్చినపుడు యెదురు వెళ్ళు శకుంతల ఆరోజు అట్లు వెళ్ళకుండెను ఆమెను సిగ్గు ముంచివేసెను. తన నిర్ణయమును అతడు నిరాకరించునేమోయని భయపడెను నెమ్మదిగా అడుగులో అడుగు వేయుచు తండ్రి వద్దకు వచ్చెను. అతని చేతుల నుండి ఫలములతో నిండిన బుట్టను తీసుకుని, అతడు కూర్చొనుటకు ఆసనమును తెచ్చెను. అతడు పాదములను కడుగుకొనుటకు నీళ్ళు తెచ్చి యిచ్చెను అతని పాదములను కడుగుచున్నపుడు, భయము సిగ్గు ముంచుకురాగా ఒక్క మాటైనను మాట్లాడకుండెను. ఆమె యేదో తప్పుచేసినట్లు భావించి

తండ్రి తన చర్యను గర్హించునని తలపొనెను ఆమె నిస్సహాయ స్థితిలో యిరుకుకొన్నట్లు తలంచెను తప్పుచేసినట్లు భావించి మూగిపోయినట్లుండెను

కణ్వుడు ఆశ్చర్యముతో ఆమెను చూచి యిట్లనెను. ''కుమారీ! నీవు సిగ్గుతో ప్రవర్తించుట మొదటిసారిగా చూచుచున్నాను. నీవు యీరోజు యెందుకో అదొకలాగున నున్నావు. నీలో వచ్చిన యీ మార్పు అనూహ్యముగా నున్నది నీలోని యీ మార్పుకు కారణమేమో నాకు చెప్పుము'' అప్పటికిని ఆమె మౌనముగనే యుండెను పండ్లు ఒలుచుటలో నిమగ్నమై యుండెను అతడు పండ్లను భుజించి, తాను యేర్పరిచిన ఆసనమందు అతడు విశ్రాంతి తీసుకొనుచుండగా, శకుంతల నెమ్మదిగా మాట్లాడజొచ్చెను. భర్త దుష్యంతుని తలచుకుని, అతడి గురించి తండ్రితో చెప్పవలెనని ఆమెకు తెలియుచు సిగ్గుచేత ఆమె వదనము యెర్రనయ్యెను. కనుల వెంట నీళ్ళు వచ్చువట్లుండుటచే గొంతు గద్గదమయ్యెను ఆమె ధైర్యము తెచ్చుకొనెను తండ్రి పాదములొత్తుచు, ఆమె యిట్లనెను. ''తండ్రీ! నీవు బయటకు వెళ్ళినపుడు ఎలికుని కుమారుడు దుష్యంతుడు యీ ఆశ్రమమునకు వచ్చెను. విధి అతని నిక్కడకు రప్పించెనని తలచెదను అతడిని చూచిన క్షణము నుండి అతనినే భర్తగా యెన్నుకుంటిని. తండ్రీ! అతడు నన్ను స్వీకరించెను నీ పాదములకు నమస్కరించుచున్నాను, నాపై ఆగ్రహించవద్దు నీ తపశ్శక్తిచేత అంతర్నేత్రము ద్వారా సర్వము తెలుసుకొనగలవు ఏమి జరిగినదియు వివరముగా నీకు నేను చెప్పవలసిన పని లేదు అప్రయత్నముగా జరిగిన మా వివాహమును నీవు నమ్మతించి దయ చూపమని వేడుచున్నాను అతడు బలవంతము చేయుటచే నేను లొంగిపోయినామ''.

కనులు మూసుకుని ఋషి కొంతసేపు మౌనముగా కూర్చుండెను. తన అంతర్నేత్రముతో జరిగిన రంతయు తెలుసుకొనెను అతి తొందరగా జరిగిన వారి వివాహములో యెట్టి దోషము లేదని తలంచెను అతడు నవ్వుచు కుమార్తెతో యిట్లనెను ''లేదు, నాకు నీపై కోపము లేదు నేనిక్కడ లేనపుడు యేమి జరిగినదియు తెలుసుకున్నాను నన్ను పరిగణనలోనికి తీసుకొనక, పురూరవ కుటుంబములోని దుష్యంత మహారాజు, నా కుమార్తెవైన నీవు యీ పవిత్ర వివాహ బంధముచే భార్యాభర్తలైనారు నేను కోపగింతునని మీరు తలచుట సహజమే కాని నాకు కోపము లేదు నీ గురించి గాని, నీ భర్త గురించి గాని నీవు భయపడ వసరము లేదు నీవు ఒక ఉత్తముని భర్తగా యెంచుకున్నావు గాంధర్వ పద్ధతిలో వివాహ ముచితముగానే యున్నది క్షత్రియులలో యీ పద్ధతి సర్వసామాన్యము పుట్టబోవు శిశువు శ్రేయస్సు దృష్ట్యా శాస్త్ర విధిగా వివాహము జరుగవలెనను నీ నిర్ణయము చాల సముచితముగా నున్నది నీవొక ఉదాత్త పుత్రునికి తల్లివి కాగలవు

''దుష్యంతుడు ధర్మ ప్రభువు. అతని నీతి నిజాయితీ లోకములో ప్రసిద్ధి కెక్కినవి అతడు పురుషులలోకెల్ల ఉత్తముడు అట్టి ఉత్తముడు నిన్ను భార్యగా స్వీకరించెను ఈ భూ ప్రపంచము పంతనూ పరిపాలించు మహారాజుకు నీవు తల్లివి కాగలవు. అతడు చక్రవర్తి కాగలడు. నీవు దుష్యంతుని యెంచుకున్నందుకు నాకు చాల సంతోషముగా నున్నది నీవు నా వద్దకు వచ్చి చాల సంవత్సరములైనది నీకు తగిన వరుని చూడవలెనను ఆలోచనలు నా మనస్సులో మెదలుచుండెను. నీవు నా సమస్యను తీర్చివేసినావు నాకు చాల ఆనందము కలిగించినావు. నా ఆనందమును ప్రకటించుటకు నీవు యే వరము నడిగిననూ ప్రసాదించుటకు సిద్ధముగా నున్నాను''

శకుంతల యిప్పుడు గట్టిగా యేడ్చెను. ''తండ్రీ! నేను నిన్ను వరమడుగ వలెనా? నీవు అన్నియు నాకు

యిచ్చితివి. అయినప్పటికీ నీవు ఆదేశించుటచేత నేనొకటి కోరుచున్నాను. నా భర్త దుష్యంతుని యెడల నీవు దయ గలిగి యుండవలెను. వాకు యింకేమియు అక్కరలేదు''.

కణ్వుడు సంతోషముతో ఆమె కోరికను ప్రసాదించి, అభిమానపూర్వకముగా తలపై చేయివేసి నిమిరెను. అతడిట్లనెను. ''ఈరోజు నుండి నీవు నగరములోని పద్ధతులను, పౌరవ చక్రవర్తి మహారాణిగా నుండదగు రీతులను నేర్వవలెను''. ఆమెను శుద్ధిపరచవలెనను ఆలోచన మనస్సులో మెదలగా, అతడామెను మృదువుగా స్పృశించెను. తండ్రి చేతి స్పర్శ కలుగగనే, దోషము చేసితినన్న తలంపులు ఆమె మనస్సు నుండి అదృశ్యమై, సంతోషముగా నుండెను. తండ్రి తన చర్యను క్షమించెనని తెలుసుకుని ఆమె నిర్విచారముగా నుండెను.

138 శకుంతల వేచియుండుట

కొన్ని రోజుల తర్వాత తాను గర్భము ధరించి యున్నట్లు శకుంతల గ్రహించెను. ఆమెకు చాల సంతోషము కలిగెను. ఆమె గర్భములో శిశువు పెరుగుచుండెను. అదే సమయములో ఆమెలో ఆందోళన కూడ పెరుగుచుండెను. రాజు, తిరిగి వచ్చి తనను నగరమునకు తీసుకువెళ్ళగిలనని చెప్పెను. మొదట కొన్ని రోజులు జరిగిన ఆలస్యము గురించి యెక్కువగా ఆలోచించకుండెను. కాని వారములు గడచెను. అతని వద్ద నుండి యెట్టి సమాచారము కూడ లేదు. ఆమె యిట్లనుకొనెను. ''రాచ కార్యములతో అతడు తీరిక లేక నన్ను గురించి తలంచుటకు సమయము చిక్కకపోయి యుండును. మరికొన్ని రోజులు ఓర్పుతో వేచి చూచెదను''.

ఆమె మరి కొంతకాలము వేచి చూచెను. కాని అతడు రాలేదు. ఆమె కిపుడు విచారము కలుగజొచ్చెను. ఆమెకు యే విషయముపైగాని శ్రద్ధ లేకుండెను. ఆహారము తీసుకొనకుండెను. రాత్రి పగలు ఆమె నిద్ర, ఆహారము మాని రాజును, తన పరిస్థితిని తలచుకొనుచుండెను. ఆమెలో ఉండి ఉండి యేదో ఆశ చిగురించగా, యిట్లు తనలో తా ననుకొనెను. ''నేడో, రేపో, లేక యెల్లుండిగాని అతడు మాట యిచ్చినట్లు నేనతో తప్పక రాగిలడు. అతడు గొప్ప ధర్మ ప్రభువు. అతడు పౌరవ వంశీయుడు. నన్ను వదలిపెట్టడు''. ఆమె రోజులు లెక్కపెట్టుచుండెను. రోజులు, వారములు, మాసములు గడచుచుండెను.

మూడు సంవత్సరములు గడచెను. ఆమె యిప్పుడు ఒక బాలునికి తల్లి. జన్మించుటకు ముందు ఆమె గర్భములో శిశువు మూడు సంవత్సరము లుండెను. అతడు చాల అందముగా నుండెను. అతడు జన్మించినపుడు పుష్ప వర్షము కురిసెను, దివ్యగానము వినిపించెను. మున్ముందు చంద్ర వంశపు రాజులందరిలో గొప్ప చక్రవర్తి కాగిలడనుటకు నిదర్శనముగా యీ సూచనలు గోచరించెను. ఇంద్రుడు శకుంతల వద్దకు వచ్చి యిట్లనెను. 'శకుంతలా! నీ కుమారుడు యీ లోకమున కంతకూ చక్రవర్తి కాగిలడు. అతని బలమునకు, అందమునకు, వైభవమునకు, శక్తికి యెవరూ సాటిరారు. అతడు అశ్వమేధ రాజసూయ యాగములు పలు పర్యాయములు చేయగలడు. నీ కుమారుడు పౌరవ రాజు లందరిలో అత్యుత్తముడు కాగిలడు''.

సూతనముగా జన్మించిన శిశువు భవిష్యత్తును విని కణ్వాశ్రమములోని వారందరూ యెంతో సంతోషించిరి. ఆ ఆశ్రమములోని శకుంతల, యీ భూమి సంతనూ పరిపాలించు చక్రవర్తికి తల్లి కాగిలదను ఆలోచన,

ఆశ్రమవాసులందరికీ యెగిరి గంతు వేయునంత సంతోషము కలిగెను. వారు అతి సామాన్యజీవులు. వారి అవసరములు కోరికలు బహు తక్కువ. వారందరును ఆమెను తమ పుత్రికగా యెంచి సంతోషించిరి. నూతన శిశువుకు శాస్త్రరీత్యా జరుపవలసిన విధులన్నిటిని కణ్వ మహర్షి జరిపెను.

శిశువు తొందరగా పెరుగుచుండెను. మల్లెమొగ్గల వంటి తెల్లని పళ్ళు వచ్చెను. పెదవుల నుండి వచ్చీరాని మాటలు వినేవారికి ఆనందము కలిగించుచుండెను. ఆ శిశువు కొక విచిత్రమైన అలవాటు గలదు. తప్పటడుగులు వేయుచూ నడిచే ఆ బాలుడు సింహము లుండే గుహాలలోనికి ప్రవేశించి, ఆడ సింహము ప్రక్క పరుండే సింహపు పిల్లలను పట్టుకుని లాగి పరుగెత్తుచూ ఆడుచుండెడివాడు. తల్లి సింహము కోపముతో భయపెట్టినసూ ఆ బాలునకు భయముండెడిది కాదు. తన చిన్నారి బాహువులతో సింహములతో పోరాడి భయపెట్టుచుండెడివాడు. ఆశ్రమవాసులకు యిది విచిత్రముగా నుండెడిది. అతడు పెరిగి పెద్దవాడగుచున్న కొలది అతనిలో భయమనునది లేకుండెను. ఆ విధముగా శకుంతల కుమారుడు పెరుగుచుండెను.

ఆ బాలునకు ఆరు సంవత్సరములు వచ్చుసరికి వేటలో ఆరితేరిన వాడయ్యెను. ఆశ్రమము నంటియున్న అరణ్యములో నున్న పులులు, సింహములు, ఎలుగుబంట్లు, తోడేళ్ళు, అడవిదున్నలు, అడవి పందులతో పోరాడుట ఆ బాలునకు అతి సంతోషముగా నుండెడిది. అతని శక్తి సామర్థ్యములు చూచి, ఆ బాలుని మాతామహుడైన కణ్వ మహర్షి 'సర్వదమను'డని ఆ బాలుని పిలుచుచుండెను.

నగరమునకు తిరిగి వచ్చిన దుష్యంతుడు మొదట శకుంతల గురించి ఆలోచించుచుండెను. కాని అతడు కణ్వ మహర్షికి భయపడెను. కణ్వ మహర్షికి యెదురుపడుటకు, అతడాగ్రహించునేమోనని తలచి, తిరిగి అరణ్యమునకేగి ఆమెను తీసుకువచ్చుటకు సంకోచించి జాగు చేసెను. కాలము గడచిన కొలది, అతనికి పేచ్చెక్కించిన ఆ ఋణములు క్రమముగా మరుగై , మరికొన్ని రోజులకు పూర్తిగా అతని మనస్సు నుండి తొలగిపోయెను.

139 శకుంతల ఆశ్రమము విడిచి వెళ్ళుట

కాలము గడచుచున్నకొలది, కుమార్తె జీవితము వ్యర్థమగుచున్నదని కణ్వుడు భావించెను. ఆమె యెప్పుడును యేదో ఆలోచించుచున్నట్లుండెను. పూర్వము వలె ఆమె యిప్పుడు ఆడుచు, పాడుచు పోయిగా ఉంటూ తండ్రికి ఆనందమును కలిగించుటలేదు. ఆమె కన్నులు లోతుకు పోయెను. అత్యల్పముగ మాట్లాడుచుండెను. ఆమె కుంచించి యుండుటచే సంతోషముగా నుండుటలేదని కణ్వుడు గ్రహించెను. బాలునకు పండ్రెండు సంవత్సరములు వచ్చెను. ఆశ్రమములోని అందరు చాలరవలె అతడుకూడ వేద శాస్త్రములు నేర్చుకొనెను. ఆమెను, ఆమె కుమారుని నగరములోని రాజ వర్గకు పంపుటకు సమయ మాసన్నమైనదని కణ్వుడు నిశ్చయించెను. బాలుని యువరాజుగా పట్టాభిషిక్తుని చేయుటకు తగిన వయస్సు వచ్చినదని కూడ కణ్వుడు తలచెను.

కణ్వుడు శకుంతలను పిలచి తన ప్రక్క కూర్చుండబెట్టుకొనెను. ఆమె తలను అతడు నిమురగా, ఆమెకు దుఃఖము ముంచుకు వచ్చెను. ఆమెను సముదాయించి యిట్లనెను. "నీ హృదయములోని విచారము

వేనెరుగురును. నా మాట వినుము, పుత్రీ! భర్త వద్దనే స్త్రీకి స్థానము భర్తకు సేవ చేయుచూ అతనిని సంతృప్తి పెట్టుట ద్వారా స్త్రీ మోక్షము పొందగలదు. ఇంతకాలము అతడు నిన్ను పిలిపించునని వేచియున్నావు. అతడట్లు చేయకుండుటచేత నీవే అతని దగ్గరకు వెళ్ళుట అతి ముఖ్యము. నీవు చాల కాలము అతడు వచ్చునని వేచియుంటివి.

''పౌరవ రాజు దుష్యంతుడు వచ్చు సూచనలు లేకుండుటచే అతని వద్దకు నిన్ను పంపుటకు నిశ్చయించినాను. అతని అంత్యమునకు నీవు అతనిపై అయిష్టత పెంచుకొనరాదు. కుమారుని చూచి రాజు సంతోషించగలడు. నీ కుమారుడు యువరాజుగా పట్టాభిషిక్తుడగును అది నీకు సంతోషము నిచ్చును''.

కణ్వుడు అగ్ని శకుంతలవైపు చూచెను. ఆమెకు తీవ్రమైన మనోవ్యధ కలిగించిన రాజు వద్దకు వెళ్ళుటకు సుముఖముగా లేదని కణ్వుడు గ్రహించెను. ఆమె యేదో చెప్పబోవుచుండగా కణ్వుడు చెయ్యి అడ్డము పెట్టి యిట్లనెను. ''కుమారీ! వద్దు. నా మాట కాదనకుము. నీ భర్త వద్దకు నీవు వెళ్ళవలెనని నా అభిమతము వివాహితయైన స్త్రీ తండ్రి యింట యెక్కువ కాలము ఉండుట సమంజసము కాదు. కుమార్తె సుఖముగా పోయిగా నుండుటకు తండ్రిగా నా విధిని నిర్వర్తించుచున్నాను''. ఆమె మౌనముగా నుండెను తల్లి కుమారుల ప్రయాణమునకు కణ్వుడు అన్ని సన్నాహములు చేసెను. ఆమె ప్రయాణించు రోజు వచ్చినది

కణ్వుడు ఆమెను తండ్రి ప్రేమతో ఆలింగనము చేసుకుని, మనుమని తన ఒడిలోనికి తీసుకునెను. ఆ బాలుని శిరస్సు నాఘ్రాణించి యిట్లనెను ''కుమారా, సర్వదమనా! పౌరవ వంశములో అనేకులు గొప్ప రాజులు కలరు. మనలను పరిపాలించుచున్న రాజు అట్టి ఉత్తమ వంశమునకు చెందినవాడు అతని పేరు దుష్యంతుడు నీ తల్లి ఆ మహారాజునకు రాణి. నీవు ఆ రాజు వారసుడవు నీవు నీ తల్లితో ఆ రాజు వద్దకు వెళ్ళుచున్నావు. వెళ్ళి నీ తండ్రికి నమస్కరించుము యువరాజుగా నీకు పట్టము గట్టెదరు రాజును గౌరవించవలెను కొంత కాలము తర్వాత నీవు యీ భూమిని మహోదాత్తులైన నీ పూర్వుల వలె పరిపాలించుము. నీవు మహారాజనై సింహాసనముపై కూర్చున్నపుడు నవ్వొకపారి తలచుకొనుము''. కణ్వుని నేత్రములు అశ్రువులతో నిండెను.

బాలుడు కణ్వుని పాదములపైబడి యిట్లనెను ''నీవు నాకు తండ్రివి తల్లివి కూడ నాకు మరొక తండ్రి వద్దు. నాకు నీవే కావలయును. ఈ లోకమందు పరలోకమందు కూడ నిన్ను నేను సేవించుటచేత పుణ్యము సమకూరును. వాకింకేమియు వద్దు నా తల్లి వెళ్ళదలచినచో తన భర్త దగ్గరకు వెళ్ళవచ్చును నేను మాత్రము నీ పాదముల చెంతనే జీవిత మంతయు గడపెదను. బహుశః యీ అడవిలోని క్రూర మృగములతో నా క్లేశములు చూచి నీవు ఆగ్రహము చెంది నన్ను శిక్షించుటకై యిక్కడి నుండి పంపివేయుచున్నావని తలచెదను. తండ్రీ! నేను ఆ మృగములను బాధించక, నీ పాదముల వద్ద కూర్చుని శ్రద్ధతో శాస్త్రములను అధ్యయనము చేసెదను. నా మాట నమ్ముము. దయచేసి నన్ను మాత్రము యిక్కడ నుండి పంపించి వేయవద్దు''. కణ్వుని కాళ్ళు గట్టిగా పట్టుకుని వదలక కణ్వుని హృదయము బ్రద్దలగునట్లు ఆ బాలుడు యేడ్చుచుండెను. శకుంతల కూడ విచారించుచుండెను ఆమెకు తండ్రిపై యెనలేని ప్రేమ. ఆమె పుత్రుని మాటలు మరింతగా ఆమెకు విచారము కలిగించెను విచారించుచున్న తల్లితో ఆమె పుత్రుడిట్లనెను ''తండ్రి మాటలు విని నీవెందుకు యేడ్చుచున్నావు? నీ భర్తపై ప్రేమతో వెళ్ళదలచుకున్నచో నీవు వెళ్ళవచ్చు. నేను యిక్కడనే తండ్రివద్ద యుండెదను''

ఆ బాలుని మాటలు ఆమెకు మరింత బాధ కలిగించగా, ఆమె యిట్లనెను. ''ఒక మనిషి చేయు పాప కార్యమునకు అనేకులు బాధపడుదురు. నేరము చేసిన వ్యక్తి యెట్లో పరిణామముల నుండి తప్పించుకుని బయటపడును, కాని యితరులు అందుకు బాధపడెదరు. నా విషయములో అదే జరిగినది. చివరకు బాధపడుచున్న దానను నేను. కుమారా! నాకు వెళ్ళవలెనని యున్నదని భావించకుము. నేను కోరునది ఒక్కటే. ఈ తండ్రి పాదములచెంత చోటునే కోరుచున్నాను. ఇంకేమియు నాకక్కరలేదు. పడిపోయిన తన వలె ఆమె కణ్వుని పాదములపై పడగా, అత డామెను లేవనెత్తి సముదాయించెను. ఆమె కన్నీళ్లు తుడిచి కూర్చొనబెట్టెను. తర్వాత అతి సరళమైన మాటలతో ఆమె మొండి నిశ్చయమును మానుమని కణ్వుడు నచ్చజెప్పెను. బాలుడు కణ్వుని మాటలను వినుచుండెను. కణ్వు డిట్లనెను. ''శకుంతలా! నా మాట వినుము. నీ శ్రేయస్సు కోరి చెప్పుచున్నాను. ఈ ఆశ్రమములో నీవు పుష్పమువలె పెరిగినావు. ఈ ఆశ్రమము నాగరిక ప్రపంచమునకు దూరముగా నున్నది. సాధారణముగా కన్యలకు చెప్పు ధర్మ సూత్రములు నీకు చెప్పులేదనుకుంటాను. నీ అమాయిక స్థితికి, నీకు తల్లి లేకపోవుట నా బ్రహ్మచర్యాశ్రమము రెండును కారణములైనవి. పతివ్రతకు భర్త ప్రక్క తప్ప వేరొకచోట స్థానము లేదు. తన సర్వస్వమూ భర్తయేయని తలంచు స్త్రీని పతివ్రత యందురు. పతివ్రతల కెల్లపుడు స్వర్గ ద్వారములు తెరచి యుండును. దేవతలందరు పతివ్రతలను మెచ్చుకొందురు. భర్తయే సర్వస్వమని తలంచు పతివ్రతలకిది గొప్ప కానుక. నీకు, నీ కుమారునికి ఉజ్జ్వల భవిష్యత్తు గలదు. నీ కుమారుని భవిష్యత్తు కొరకైనను, నీ కోసము కాకపోయినను, నీవు దుష్యంతుని వద్దకు వెళ్ళవలెను''.

ముడుతలుపడిన తన చేతులతో కణ్వుడు మనుమని శిరస్సు నిమురుచు యిట్లనెను. ''నీవు నా మనుమడవు. చంద్రవంశపు రాజైన పలికునకు కూడ మనుమడవు. నీవు నీ విధి నిర్వర్తించవలెను. ఆ నిధముగా నీ తల్లి తన విధిని తప్పక నిర్వర్తించగలదు. ఆమె భర్తను ప్రేమించెను. తమ్ను ప్రేమించిన పురుషుని యే స్త్రీ కూడ మరువలేదు. కాని ఆమె అతని వద్దకు వెళ్ళుటకు యిష్టపడుటలేదు. నీవు పొరపుడవు, భవిష్యత్తులో యీ భూమికి రాజు కానున్నావు. నీ తల్లిని తీసుకుని నీ తండ్రి వద్దకు ధైర్యముగా వెళ్ళుము. నీకు అక్కడ నచ్చకపోయినచో, నీవు నా దగ్గరకు తిరిగి రావచ్చును. నీవిక్కడకు యెప్పుడైనను రావచ్చును.

తల్లి, కుమారుడు మాట్లాడలేదు. కణ్వుడు శిష్యులను పిలిచి వారితో యిట్లనెను. ''ఈ శకుంతలను తీసుకువెళ్ళి ఆమె భర్తకు అప్పగించి రండు. నే నామెను పంపుట నాకు యిష్టముండి కాదు. కాని స్త్రీకి భర్త ప్రక్కనే స్థానము. ఎక్కువ కాలము తండ్రి వద్దనే యుండుట శ్రేయస్కరము కాదు. లోకులు ఆమెను గురించి అన్యధా తలచెదరు''.

తిరిగి ఆశ్రమమునకు రావచ్చునను ఆశతో బాలుడు ప్రయాణమునకు అభ్యంతరము చెప్పలేదు. అతడిట్లనెను. ''అమ్మా! ఆలస్యము చేయకు. రాజు వద్దకు వెళ్ళుదము''.

తాతగారైన కణ్వుని పాదములకు నమస్కరించి ఆశీస్సులు పొందెను. తండ్రికి ప్రదక్షిణము గావించి శకుంతల సాష్టాంగ ప్రణామము జేసెను. ఆమె కనులు వర్షించుచుండెను. చేతులు జోడించి ఆమె యిట్లనెను. ''ఇంత కాలము నీవు నన్ను పెంచి పెద్ద దానిని చేసినావు. అజ్ఞానముచేత లేక నిర్లక్ష్యముచేత అనేకసార్లు నీతో పరుషముగా మాట్లాడి యుండవచ్చు. ఒకొక్కపుడు నీ మాట లెక్కచేయక అగౌరవముగా ప్రవర్తించి యుండవచ్చు. చేయకూడని పనులు నేను చేసి యుండవచ్చు. కాని నీవు వాటిని సహించి నన్ను క్షమించవలెను''.

కణ్వుని నేత్రముం నుండి అశ్రువులు ధారగా కారుచుండెను. అతడు మాట్లాడలేకపోయెను. హృదయము విచారముతో బరువెక్కెను. తన ప్రియమైన పుత్రికతో యెడబాటు వలన కల్గిన విచారమును యెట్లో దిగమ్రింగి, శిష్యులతో యిట్లనెను ''ఈమె నా వద్ద మిక్కిలి గారాబముగా పెరిగిన సంగతి మీకందరకూ తెలిసినదే ఆమె అరణ్యములో జన్మించి, యింతవరకు అరణ్యములోనే జీవించెను. ఒకు లోకము తెలియదు అనలే విచారముగా మన్న యీమెను అతి జాగ్రత్తగా కాపాడుడు. మహారాజుకు అప్పగించి మీరు తిరిగి రండు''.

కణ్వుడు మరల వారితో యిట్లనెను. ''నా యీ సందేశమును మహారాజుకు తెలియజేయుడు. 'అనేక సంవత్సరముల క్రితము నా ఆశ్రమమునకు వచ్చి వివాహమాడిన యీ శకుంతల నీ పుత్రునికి తల్లి అయ్యెను నా ఆశీస్సులతో వారిని నీ వద్దకు పంపుచున్నాను. వారిని స్వీకరించి సుఖముగా నుండుము' '' శకుంతల, ఆమె కుమారుడు కణ్వుని వద్ద సెలవు తీసుకుని మెల్లగా అయిష్టతతో ఆశ్రమము విడిచి నూతన జీవిత మార్గమున నడువసాగిరి అనేక సంవత్సరములుగా అలవాటుపడిన ఆ వాతావరణమును విడిచి వెళ్ళుట ఆమెకు చాల విచారము కలిగించెను తండ్రి విడిచిన కన్నీళ్ల తడి యింకనూ ఆమె తలపై నిలిచియుండెను

140 తల్లి, కుమారుడు

అంచెలంచెలుగా ప్రయాణము చేసి, చివరకు ప్రతిష్ఠానపుర ద్వారమును సమీపించిరి. ఈ నగరమందే పూర్వము పురూరవుడు ఊర్వశితో జీవించెను పురూరవుడు దుష్యంతునికి పూర్వుడు నగర ద్వారము చేరి వారు రాజ భవనము ఇంద్ర భవనము వలె, నగరము మధ్యగా నున్నదని కనుగొనిరి. ఆ భవనము ముందర ప్రాంగణములో రాజును చూడగోరువారికి దుష్యంతుడు దర్శన మీయగలడని వారు తెలుసుకొనిరి ద్వారము వద్ద ప్రజలు కొత్తగా నగరమునకు వచ్చిన శకుంతలను, ఆమె తోడివారలను వింతగా చూచుచుండిరి శకుంతలతో వచ్చిన కణ్వుని శిష్యులను, వారు ధరించిన నార వస్త్రములను, వారి జటాజూటములను ఆశ్చర్యముతో చూచుచూ, ప్రజలు వారిలో వారు వ్యాఖ్యానించు కొనుచుండిరి. కణ్వుని శిష్యుల కిది నచ్చలేదు.

హఠాత్తుగా వారు ఆగి యిట్లనిరి. ''శకుంతలా! గురువుగారు కోరినట్లుగా నీ భర్త పాలించు నగరమునకు తీసుకువచ్చితిమి మేము ఆశ్రమమునకు తిరిగి వెళ్ళెదము''. శకుంతలకు కొత్త ప్రదేశము, పరిసరములు భయము కలిగించెను. ఆమె యేదో పోగొట్టుకున్నట్లు భావించెను. అదియును గాక, ఆమె రాజును చూచి చాల సంవత్సరము లయ్యెను. అడవామె యెడల యెట్లు ప్రవర్తించునో యని భయముగా నుండెను ఆమె శిష్యులతో యిట్లనెను ''నాతో రాజభవనము వరకు వచ్చి, రాజు మమ్ము చూచిన తర్వాత మీరు వెళ్ళవచ్చును''.

వారు తల అడ్డముగా త్రిప్పి యిట్లనిరి ''అట్లు చేయుటకు వీలుకాదు. నగర ద్వారము వరకు నిన్ను క్షేమముగా తీసుకు వచ్చితిమి నీవు సునాయాసముగా రాజ భవనమును చేరుకొనవచ్చు. మాకు యీ నగరముతోగాని, నగరవాసులతోగాని పనిలేదు. అన్ని బంధములను త్యజించిన మా వంటి వారికి, యీ నగరముతోగాని, నాగరక పద్ధతులతోగాని ప్రమేయము లేదు మేము తిరిగి వెళ్ళగోరుచున్నాము''. శకుంతల కన్నులు అశ్రువులతో నిండెను. వారు ఆమెను సముదాయించి యిట్లనిరి. ''నీకేమియు భయము లేదు

నీకు అంతయు సవ్యముగా మండగలదు. వచ్చుచున్నపుడు మార్గములో అన్నియు మంచి శకునములు యెదురైనవి నీ కుమారుడు తప్పక పట్టాభిషిక్తు డగును. నీవు గురువుగారి ఆశీస్సులు పొందినావు ఆయన మాటలు యెన్నడూ వృధా కాలేదు''. వారు నగరము నుండి వెనుతిరిగి తొందరగా నడువసాగిరి. వారు కనుమరుగగు వరకు కుమారుని చేయి పట్టుకుని శకుంతల వారినే చూచుచుండెను వారు వెళ్ళుటతో ఆమెకు ఆశ్రమముతో నున్న ఆఖరి సంబంధము తెగిపోయెను.

శకుంతల విగ్రహమువలె విల్చియుండి యేదో ఆలోచనలో మునిగి యుండగా, ఆమె కుమారుడు తిరిగి ఆమెను యీ లోకములోనికి తీసుకువచ్చెను. అతడామె చేయి పట్టుకొనగా ఆమె మెల్లగా నడచుచుండెను ఆమె మనస్సు తండ్రి గురించి, ఆశ్రమ జీవితము గురించిన ఆలోచనతో నిండియుండెను ఆమె సంకోచించుచు చాల మెల్లగా నడచుచుండెను. ఆమె చూపులు దెబ్బతిన్న లేడి చూపులవలె నుండెను. అతడామె చెయ్యిని స్థిరముగా పట్టుకుని ఆమెను నడిపించుచు రాజభవనము వైపుగా నడచెను మబ్బులను తాకుటకు పోటీపడుచున్నట్లు గోచరించుచున్న యెత్తైన అందమైన భవనములు చూచి ఆ బాలుడు ముగ్ధుడయ్యెను ఉత్సాహముతో ఆ బాలుని కనులు ప్రకాశించుచుండెను. ఆమె మాత్రము నిరుత్సాహముతో రాజభవనమువైపు నడచుచుండెను.

వీధిలోని ప్రజలు సినారముతో నున్న ఆమె సౌందర్యమును, ప్రక్కనే సింహమువలె నడచుచున్న బాలుని జూచి ఆశ్చర్యపడిరి వారు తల్లి కుమారులయి యుందురని భావించిరి కొందరిట్లు తలపోసిరి ''స్వర్గపురాణి శచీదేవి కుమారుడు జయంతునితో నడచుచున్నట్లుగా వీరిద్దరు మన్నారు''. మరి కొంద రీవిధముగా భావించిరి ''ఆహా! ఏమి యామె సౌందర్యము! సాక్షాత్తు లక్ష్మీదేవి యీ నగరమునకు వచ్చి నడుచుచున్నదా యనునట్లున్నది కాని ఆమె చేతియందు యెర్రని పద్మము లేకుండుటచేత లక్ష్మీదేవి కాదని నిశ్చయముగా చెప్పవచ్చు''.

శకుంతల కుమారునితో మృదువుగా మాట్లాడుట జూచిన ప్రజలు యిట్లనుకొనిరి ''ఈమె మరొక లోకమునుండి వచ్చినట్లున్నది ఇటవంటి వారిని యిది వరకెన్నడను చూడలేదు ఆ యువకుని చూడు! అతని నడక సింహము నడచినంత హుందాగా నున్నది అతని మెడ, వక్షము సింహము వక్షమువలె శక్తిమంతమైనవిగా నున్నవి! ఆహా! అతని అవయవ సౌష్ఠవము యెంత పొందికగా నున్నదో గదా! ఆ ఎర్రని పాదము లెంత అందముగా నున్నవి! అడుగు వేయునపుడు అవి యెంత స్థిరముగా భూమిపై పడుచున్నవో చూడుము. మహారాజు నడచుచున్నట్లున్నది'' మరొక రీవిధముగా అనెను ''నీవు మహారాజు అనగానే, అతని ముఖము ఆకారము చూడగా యేదో స్ఫురించుచున్నది. ఇంతెందుకు, మన మహారాజు దుష్యంతుని వలె నున్నాడు! ఎవరి కుమారుడో? అతనితో మాటలాడవలెనున్న ఆమె మాటలు కోకిల స్వరము వలె నున్నవి ఆమె స్వరము అతి మధురము. ఆమె ముఖము చంద్రబింబమువలె నున్నది ఆమె నవ్వినపుడు చల్లెమొగ్గలు విచ్చెనా యనునట్లున్నది. ఆమె పద్మదళము వర్ణములో నున్నది. చూచినవారికి ఆమె నయనములు పాడవుగా పద్మదళములవలె విశాలముగా నున్నట్లు తోచును. కరగించిన బంగారము వలె ఆమె మేను ప్రకాశించుచున్నది ఆమె యెవరో స్వర్గము నుండి దారి తప్పి యిటు వచ్చినట్లున్నది ఆమె యీ భూలోకమునకు చెందినది కాదు'' ఆ విధముగా ప్రజలు తల్లీ కుమారులను చూచి తలపోయుచుండిరి

లెక్కచేయక శకుంతల రాజభవనము వైపు నడచుచుండెను కొందరు వారిని అనుసరించిరి ఇంతలో శకుంతల రాజభవన ద్వారము చేరుకొనెను

ఆమె శరీరములో ప్రతి అవయవము వణకుచుండెను. ఆమె కిప్పుడేమి చేయవలెనో తెలియలేదు. ఆమె స్తంభించినట్లు నిలుచుండెను. ఒక చేతితో గుండె పట్టుకుని చూడగా గుండె కొట్టుకొనుట ఆగినట్లు అనిపించెను. రెండవ చేతితో కుమారుని చేయి పట్టుకొనినట్లు గ్రహించి, నిబ్బరముగా ముందుటకు నిశ్చయించుకొనెను. తన కుమారుని కొరకు, మున్ముందు రాజ్యము నేలు తన పుత్రుని కొరకు నిబ్బరముగా నుండదలచెను. తన తండ్రి ఆ విధముగా పలుకుటచే అది సత్యము కాగలదని ఆమె తలంచెను. రాజును పలకరించుటకు ఆమెకు ధైర్యము అత్యవసరము. ఆమె సభా మందిరముపైపు నడచెను. అచట రాజా ప్రజలకు దర్శనమిచ్చి వారి సాధక బాధకములను విని పరిష్కారము చేయునని ఆమె తెలుసుకొనెను.

రాజును యే విధముగా సంబోధించవలెనో, అతనితో యేమి చెప్పవలెనో యని సరియైన వాక్యములను తన మనస్సులో సమకూర్చుకుని మననము చేసుకొనుచుండెను. దుష్యంతుని తలచుకొనగా ఆమెకు సిగ్గు ముంచుకు వచ్చెను. ఆమె తనలో తానిట్లనుకొనెను. ''అతని ముందు నిలిచి నేనేమి మాట్లాడుదును? నేనతనిని 'నాథా' యని పిలువనా? లేక 'మహారాజా' యని సంబోధించనా?'' ఇట్లు ఆలోచించుచుండగనే ఆమె సభా మందిరము చేరుకొనెను.

సూర్యుని వలె ప్రకాశించుచున్న కుమారునితో శకుంతల సభా మందిరములో ప్రవేశించెను.

141 దుష్యంతుని నిరాదరణ

దూరము నుండి శకుంతల తలయెత్తి ఆమెకు ప్రియమైన భర్తను గాంచెను. అతడు సింహాసనముపై కూర్చుని యుండెను. అతడు ఇంద్రుని వలె ఆమెకు గోచరించెను. అతనిని చూచి చాల కాలము అయినందున, ఆమె రెప్పవాల్చక అతడి ముఖమునే మోచుచుండెను. అతనిని చూడగలిగినందుకు ఆమెకు చాల సంతోషము కలిగెను. ఆమె తలదించుకుని సింహాసనముపైపు నడచి వెళ్ళెను. అతనికి వినయముగా నమస్కారము చేసి, పుత్రుని సింహాసనము ముందుకు నెట్టి యిట్ల పలికెను. ''కుమారా! నీ తండ్రివైన రాజుకు నమస్కారము చేయుము'' తర్వాత ఆమె మౌనముగా నిల్చుండెను. సిగ్గుచేత ఆమె మరి మాట్లాడలేకపోయెను. ఒక స్తంభము నానుకుని ఆమె యట్లే నిలుచుండి మధ్య మధ్య తలయెత్తి రాజును చూచుచుండెను, ఉత్సాహముతో ఆమె కనులు ప్రకాశించుచుండగా, తనను తాను అదుపులో నుంచుకొనలేకపోయెను.

నర్వదమనుడు రాజుకు నమస్కరించి, తల్లి ప్రక్కనే నిలుచుండెను. ఆ బాలుని కన్నులు కుతూహలముతో ప్రశ్నించుచున్నట్లు ఉత్సాహమును వ్యక్తము చేయుచుండెను. ''ఇతడా నా తండ్రి!'' అని తనలో తాననుకొనెను. ''అతడు చాల ఉదాత్త పురుషునివలె నున్నాడు. నేను కూడ అతనివలెనే యుందును''. అతడు తల్లివైపు చూడగా ఆమె చిరునవ్వు నవ్వెను.

ఇంతలో వారెవరో, తన వద్దకెందుకు వచ్చిరో రాజునకు తెలియలేదు. ఆమె ''రాజైన నీ తండ్రికి నమస్కరించు'' అని పలికిన మాటలు అతని నాలోచింపజేసెను. ఆమె ఆ విధముగా మాట్లాడుట అనుచితమని భావించెను. తన భావములను వెలిబుచ్చక, గంభీర వదనముతో యిట్లనెను. ''నేను నీకేమి చేయగలను? నీ కుమారునితో నా వద్దకు యేల వచ్చితివి? నీకేమి కావలెనో అడుగుము. సరియైనదేదో అది చేసెదెను''

శకుంతల స్వరము అతి మృదువుగా మెల్లగా నుండుటచే రాజు సరిగా వినలేకపోయెను. ఆమె యిట్లనెను. ''మహారాజువకు ప్రీతి కలిగినచో నేను తప్పక పలికెదను. ఈ బాలుడు నీ వలన నాకు జన్మించెను. నీవు నాకొసగిన వాగ్దానమును - యీ బాలుని యువరాజును చేసెదవని - నెరవేర్చుమని అడుగుటకై వచ్చితిని. నీవు కణ్వుని ఆశ్రమమునకు వచ్చి నన్ను భార్యగా స్వీకరించిన విషయము నీకు గుర్తుచేయ నవసరములేదు. ప్రభూ! ఆరోజు జ్ఞప్తికి తెచ్చుకొని యీ బాలుని నీ కుమారుడుగాను, నన్ను నీ భార్యగాను గైకొనుము. నీతో మా యెడబాటు అనేక సంవత్సరములైపరి''.

అనేకమందితో ప్రేమ కలాపములు సలిపిన దుష్యంతుడు, శకుంతలను ఆమె యందలి ప్రేమమ మరచిపోయి చాల కాలమయ్యెను. ఆమెతో ప్రేమ అతని జీవితములో క్షణకాలము మాత్రమే యుండెను. కాల గమనములో ఆమెపై ప్రేమ యెన్నడో మాసిపోయెను. ఆమె మృదువుగా తడబడుచు చూట్లాడిన మాటలు విన్న తర్వాత అతనికి కొద్దికొద్దిగా ఆనాటి సంఘటన జ్ఞప్తికి వచ్చెను. కొంతసేపటికి అంతయూ స్మరణకు వచ్చెను. కాని అతడు అంగీకరించుటకు యిష్టపడకుండెను. అతడిట్లనెను. ''నాకు అటువంటి దేమియు జ్ఞాపకము లేదు. నిన్ను నే నిదివరకెన్నడును చూచినట్లు లేదు. నీవు నాకు అపరిచితురాలవు. నిన్ను నేను భార్యగా స్వీకరించుట, యీ బాలుడు నా పుత్రుడగుట అసంభవము''. అతడు కొంతసేపు ఆగి, ఆమె యేమి మాట్లాడునో యని వేచి చూచెను. ఆమె మాట రాక నిశ్చేష్టురాలయ్యెను. రాజు మరల యిట్లనెను. ''నీ కథను నేను నమ్మజాలను. నా మండి యేరో లాభము పొంద నెంచి, వివాహమను నెపముతో నీవు యీ సాహసమునకు పూనుకున్నట్లున్నది. నీతో నాకెట్టి సంబంధము లేదు. నీవు నెళ్ళవచ్చును. నీకు తోచినట్లు నీవు చేయవచ్చును''.

అతని మాటలు ఆమె చెవులకు విషతుల్యముగా నుండెను. ఆమె స్తంభించి నిలుచుండెను. ఆమె తల తిరిగి పడిపోవునేమో యని భావించెను. ఆమె అటువంటి మాటలను వినగలవని ఊహించకుండుటచే, ఆమె హృదయమునకు తీరని ఆఘాతము కలిగెను. కాని ఆమె నిగ్రహించుకొనెను. నిటారుగ నిలుచున్న ఆమె హృదయములో నిస్సహాకు బదులుగా ఆగ్రహము అలలవలె ఉప్పొంగుచుండెను. ఆమె పెదవులు ఆవేశముతో వణకుచుండెను. ఇంతవరకు మృదువైన ఆమె నేత్రములు ఆగ్రహముతో ప్రకాశవంతమయ్యెను. ఆమె వాడి చూపులు రాజును దహించుచున్నట్లుండెను. దీర్ఘముగా అతనివైపు చూపు సారించి ఆమె యిట్లనెను. ''నీకు జ్ఞాపకమున్నది. నీకు సర్వమును జ్ఞాపకమున్నదని నాకు తెలియును. కాని అనాగరకుని వలె ప్రవర్తించుచు జ్ఞాపకము లేదనుచున్నావు. నీ హృదయములో మన్న అంతరాత్మకు తెలియును. నీ అంతరాత్మ పలుకుము. అది నీకు అంతయు తెలియజెప్పగలదు. నీవు సత్యము పలుకుటలేదు. ఓ రాజా! నీవు తెలిసి అసత్యమాడుచున్నావు. నీవు శాస్త్ర గ్రంథములు చదివినవాడవు. అసత్యము చెప్పి నీ ఆత్మను నువ్వు మోసగించుచున్నట్లు గ్రహించలేవా? ధర్మము సరళ స్వభావులను, ఉత్తములను రక్షించును, నీవు ధర్మమును అతిక్రమించుచున్నావు. నీవు మహారాజువు, అసత్యము పలుకుచున్నావు.

''మానవుడు రహస్యముగా పాపము చేసి, తనలో తానిట్లు తలంచును. 'నేను చేసినది యితరులు యెరుగరు, వారు తెలుసుకొనలేరు. అందుచేత నాకు భయమేలేదు'. కాని అతడు చేసిన పాపము దేవతలకు తెలుసు, భూతములకు తెలుసు; సూర్య చంద్రులకు అగ్ని వాయువులకు తెలియును; స్వర్గ భూలోకములకు తెలుసును; ధర్మప్రభువు యమునికి తెలియును, రాత్రి పగలు, ఉదయ సాయం సంధ్యలకు తెలుసు; పాపాత్మని ప్రవర్తన ధర్మమునకు తెలుసు. వైవస్వతుడైన యముడు, అతని పాపమును తప్పక శిక్షించగలడు.

''క్షేత్రజ్ఞుడు అనగా అంతరాత్మ - మానవులు చేయు కార్యము లన్నింటికి సాక్షి. అంతరాత్మకు తెలియనిది లేదు.

''తనను తాను అవగా ఆత్మను వంచించుకొను మానవుడు దైవానుగ్రహము పొందలేడు. ఓ రాజా! నా మాటలను వినుము. మరొకపారి నీకు అనాటి సంఘటన జ్ఞప్తికి తెచ్చుటకు ప్రయత్నించెదను.

''నీవు కణ్వ మహర్షి ఆశ్రమమునకు నీకై నీవు వచ్చి నన్ను చేబట్టినావు. న్యాయముగా నేను నీ ధర్మపత్నిని. ధర్మపరాయణురాలైన పతివ్రతను, యిప్పుడు నీవు చేసినట్లు, నలుగురిలో అవమానించుట సమంజసము కాదు. నేను కోరుకున్నచో యీ భవనమును నేలకూల్చగలను. నీ తల వెయ్యి ప్రక్కలు చేయగలను. భర్త పాపాత్ముడైనప్పటికిని స్త్రీ భర్తను ప్రేమించును. అందుచేత నా ఆగ్రహమును నీపై గాని, నీ రాజ్యముపై గాని ప్రసరింపజేయదలంచుకోలేదు.

''ఒక పుత్రునికి తండ్రి యగుట చాల గొప్ప విషయమని చెప్పుదురు. నీ పుత్రుని తీసుకు వచ్చినాను. ఇతడెంత గొప్పవాడో, యితని చూపులు యెంత ఉదాత్తముగా నున్నవో లోకమునకు తెలియును. ఇటువంటి పుత్రుని నిరాకరించు మూర్ఖపు తండ్రి యుండునా? తండ్రి రూపము పుత్రుని యందు ప్రతిబింబించునని జ్ఞానులు చెప్పుదురు. నీ పుత్రునిలో నీ రూపమును చూడగలవు. పుత్రుడు పున్నామ నరకము నుండి రక్షించును. కాని నీ పుత్రుని నీవు అంగీకరించకున్నావు. ఇది చాల చోద్యముగా నున్నది.

''చాల కాలము క్రిందట జరిగిన విషయము మరొక పర్యాయము నీకు జ్ఞప్తికి తెచ్చుటకు ప్రయత్నించెదను. నీవు అరణ్యమునకు వచ్చి ఒక లేడిని వేటాడగా, అది మరొక అరణ్యమందు ప్రవేశించెను. నీవును అందు ప్రవేశించి, అలసిపోయి మాలినీ నదీ తీరమున నున్న కణ్వాశ్రమమునకు వచ్చినావు. ఆశ్రమములో నీవు నన్ను కలసినావు. నేను ఒంటరిగా నుంటిని. నా తండ్రి బయటకు వెళ్ళెను. అతిథిగా నిన్ను గౌరవించి సత్కరించితిని. నీవెవరో నీవు తెలుసుకొనగోరితివి. నేను అప్సరస మేనకకు, మహర్షి విశ్వామిత్రునికి కుమార్తెనని తెలిపితిని. నీవు సరళమైన, మృదు వచనములతో నాతో సంభాషించితివి. అవి తేనెలొలుకు పలుకుల వలె నుండెను. కాని అవి అసత్యములు. నీవు ఆశ్రమములో నన్ను చేబట్టినావు. నీవు గాంధర్వ పద్ధతిలో నన్ను వివాహము చేసుకొనగంటని పలికినావు. తెలివి తక్కువగా నేను నిన్ను నమ్మినాను. నీ మాటలను విశ్వసించి నీ ప్రేమను అంగీకరించినాను. ఇంత జరిగిన తర్వాత కూడ నీకు జ్ఞాపకము లేదనుట ఆశ్చర్యము! పౌరవ చక్రవర్తి యీ విధముగా అసత్యమాడి తనకు చెందిన వారిని నిరాకరించుట అనుచితము. నీవు యీ లోకమునకు ప్రభుడవు. నీవు నాకు భర్తవు. నన్ను, నీ పుత్రుని నిరాకరించుట తగదు. నేను యెప్పుడును దురదృష్టవంతురాలనే. నేను పుట్టిన వెంటనే నా తండ్రి నన్ను నిరాకరించెను. నా తల్లికి నేను అక్కరలేకపోతిని. నన్ను అరణ్యములో వదలి ఆమె వెళ్ళిపోయెను. పక్షులు నన్ను కరుణించి రక్షించెను. ఆ తర్వాత కణ్వ మహర్షి నన్ను పెంచి పెద్ద జేసెను. అతని రక్షణలో నేను పెరిగితిని. తరువాత నా జీవితములో నీవు ప్రవేశించితివి. నా జీవితము నాశనము చేసి, నీవు చేసిన పనులను అంగీకరించకుండుటకు నిశ్చయించుకున్నావు. నేను నా తండ్రి ఆశ్రమమునకు వెళ్ళిపోయెదను. నీవు నన్ను చేపట్టనక్కరలేదు. కాని నీ పుత్రుని అంగీకరించుటకు నిరాకరించవద్దు, అతడు నీ పుత్రుడు అతనిని యువరాజును చేయుము''.

దుష్యంతుడు ఓర్పును కోల్పోయి చాల పరుషముగా యిట్లు పలికెను. ''నాకు నీ పలన పుత్రుడెవడును కలిగినట్లు నాకు తెలియదు. ఆడవారు అసత్యము లాడుటలో అగ్రగణ్యులు. నీవు అతి తెలివిగా కల్పించి

చెప్పిన కథను నేను నమ్మగిలవని యెట్లు భావించినావు? నీవు సిగ్గువిడిచి యిక్కడకు వచ్చి బాహాటముగా యే స్త్రీ పలుకలేని విషయములు నీవు చెప్పినావు. నీవొక క్రూర తాపసివి. నీవు యిక్కడ నుంచి పొమ్ము ఘోర తపస్సు చేసిన విశ్వామిత్రుడెక్కడ? మేనక యెక్కడ? వారిద్దరి కుమార్తెనని చెప్పుటకు నీకెంత ధైర్యము! నీవు యీ విధముగా మాట్లాడ తగదు.

''బలముగా యేపుగా పెరిగిన ఒక బాలుని తీసుకువచ్చి నా కుమారుడని చెప్పగా నేనెట్లు నమ్మగిలను. నీవు నీతి నియమములు లేని అధమజాతి స్త్రీ వని భావించెదము. నీవు ఉత్తమ వనితలతో చేరియుండుటకు అవకాశంలేదు నీకు ధనము కావలసినచో కోశాధ్యక్షుడు నీకు బంగారము, నగలు యివ్వగలడు మరొకచోటికి వెళ్ళి నీ నాటకము ప్రదర్శింపుము. ఇక్కడ నుండి వెళ్ళిపొమ్ము. నీ ముఖము మరొకసారి చూపించకుము''.

ఆమెలో సహనము నశించెను. ఆమె విచారమే ఆమెకు ధైర్యము కలిగించెను. తల్లిగా ఆమె తన పుత్రుని హక్కుం కొరకు పోరాడ దలచెను ఏహ్య భావముతో రాజును చూచి ఆమె యిట్లనెను. ''నన్ను ఘోరముగా నిందించుచు నీవు మాట్లాడుట చాల వింతగా నున్నది నాలో యిన్ని పాపములు నీవు కనుగొనుట ఉచితమని తలచినావు కాని నీవు చేసిన మేరు పర్వతమంత పాపము ముందు నా పాపము ఆవగింజంత మాత్రమే కాని నీవు తెలిసి కూడ నీ పాపమును పరిగణించకున్నావు. నేను ఒక మహర్షికి అప్సరకు జన్మించితిని కాని నీవు ఒక సామాన్య మానవుడవు. అంతేకాక పాపాత్ముడవు. నేను ఆకాశములో విహరించగలను నీవు యీ భూమిపై మాత్రమే సంచరించగలవు. నేను మేరు పర్వతమంత మహోన్నతమైన దానను. నీవు ఆవగింజపాటి కూడ చేయవు. నీ పూర్వులలో ఒకరైన ఆయువు, అప్సరస ఊర్వశికి, పురూరవునికి కుమారుడు నీ పుత్రుని తల్లి కూడ ఒక అప్సరస కుమార్తె. ఇంతవరకు యెవరు కూడ ఈ సంతతి సంఘమునకు చావ్యాలని తలచలేదు.

''వేదాధ్యయనమునకన్న, పవిత్ర తీర్థ స్నానము కన్న సత్యము పలుకుట మిన్నయని నీకు తెలియదా? సత్యమునకు మించిన ధర్మము లేదు, అసత్యమునకు మించిన అధర్మము లేదు. బ్రహ్మమే సత్యము అధర్మమును కొనసాగించును నీ అంతరాత్మను అనగా బ్రహ్మమును అవమానించకుము. నీవు గుర్తించకపోయి నప్పటికిని నా కుమారుడు యీ లోకమును యేలగలడని చెప్పుచున్నాను అతడు జన్మించినపుడు స్వర్గాధిపతి ఇంద్రుడిట్లనెను· ''శకుంతలా! నీ కుమారుడు చక్రవర్తి యగును'' ఇంద్రుని మాటలు వృధా కావు. కాని యిప్పుడు, నీవు కణ్వాశ్రమమునకు వచ్చినట్లు చూచిన సాక్షులు లేకుండుటచేత నేను నా తండ్రి వద్దకు వెళ్ళుచున్నాను''

శకుంతల వెనుకకు తిరిగి వెళ్ళుచుండెను. ఆమె ఆగ్రహము, శిరోజముల నుండి పాగవచ్చుచున్నట్లు గోచరించెను అతి కష్టముపై ఆమె ఆగ్రహము నిగ్రహించుకుని, కుమారుని చేయి పట్టుకుని ఆ భవనము నుండి, నగరము నుండి వెళ్ళుటకు నిశ్చయించుకొని నడచుచుండెను

142 పశ్చాత్తప్తుడైన రాజు

ఆ సభా ప్రాంగణములో అందరును ఆశ్చర్యముతో ఆ దృశ్యమును గమనించుచుండిరి. గునగుసలు కూడ వినిపించనంత నిశ్శబ్దముగా నుండెను. చూచువారికి యీ నాటకము రక్తికాయకముగా నుండెను శకుంతల

భవన ద్వారము దాటి బయటకు వెళ్ళెను. కాని సభ నుంచి యెవ్వరును కదలలేదు. ఇంతలో అకస్మాత్తుగా ఆకాశము నుండి యేవో మాటలు వినిపించెను. అవి యిట్లుండెను. ''దుష్యంతా! ఈమె నీకు భార్య, ఆ బాలుడు నిజముగా నీ పుత్రుడు. శకుంతల పలికిన ధంతయూ సత్యమే. ఆమెను భార్యగా గౌరవించి, ఆ బాలుని పుత్రునిగా చేరదీయవలసిన బాధ్యత నీపై నున్నది. నీ ప్రాణము వలె నీ కుమారుని చూచుకుని అతనికి రక్షణ కలిగింపుము. అతడు నీకన్న గొప్ప చక్రవర్తి కాగలడు. ఇప్పటికే చాల బాధ ననుభవించిన శకుంతలను అవమానించకుము''.

ఆకాశములో దేవతలు సమావేశమైరి. ప్రజలకు వారు స్పష్టముగా గోచరించుచుండిరి. వారిట్లనిరి. ''నీ పుత్రుని స్వీకరించి, అతడు నీ వారసుడని ప్రకటించుము. శకుంతల చెప్పిన దంతయు సత్యమే. నీ తర్వాత నీ కుమారుని రాజు చేసెదనని ఆమెకు వాగ్దాన మొసగినావు. స్త్రీ ఆగ్రహము కుటుంబము నంతను నాశనము చేయగలదు. తొందరగా వెళ్ళి ఉత్తమురాలైన నీ భార్యను సముదాయించుము. నీ కుమారుని 'భరతు'డని పిలువుము. ఎందుకనగా మేము నిన్ను ఆ బాలుని చేరదీసి రక్షించమని కోరుచున్నాము (భరయసగా గౌరవము, రక్షణ,). నీ కుమారుని మూలముగా నీ కుటుంబము భరత కుటుంబమని, యీ లోకము 'భారతావని' యని పేరు గాంచును.

దేవతలు, శకుంతలా భరతులపై పుష్ప వర్షము కురిపించిరి. దుష్యంతుడు సింహాసనము దిగి దేవతలను పూజించెను. తర్వాత సభా మందిరములలో వారందరి నుద్దేశించి యిట్లు పలికెను. ''మీరు దేవతలు, ఋషులు పలికిన మాటలు వినియున్నారు. నేను అసత్యమాడలేదు. ఈ బాలుడు నా కుమారుడేనని నాకు తెలియును. నా ప్రియ భార్య కూడ నాకు జ్ఞాపక మున్నది. కాని నేను, ఆమెను ఆమె కుమారుని కేవలము ఆమె మాటలపై నాధారపడి స్వీకరించ దలచలేదు. నా పుత్రుని తల్లిదండ్రుల పవిత్రత గురించి యెవరికీ యెట్టి సందేహము నుండరాదని తలచితిని. మీరందరు కూడ శకుంతల న్యాయముగా నా ధర్మపత్ని యని తెలుసుకొనవలెనని భావించినాను. లోకులు వేలు చూపి, 'పౌరవరాజు దుష్యంతుడు యెవరో స్త్రీ వచ్చి భార్యనని చెప్పగా ఆమెను అంతఃపురము లోనికి తీసుకువెళ్ళినాడు. ఆమె అందముగా ఉండుటచే, రాజు ఆమె చెప్పినది నిజమగునో కాదో తెలుసుకొనలేదు' అని నిందింపుట నా కిష్టము లేకుండెను. నాకు గాని, నా భార్య పుత్రులకు గాని, యెటువంటి కళంకము ఉండరాదని యిట్లు చేసితిని. నాబాలుని నా రాణి క్షమించగలదని ఆశించుచున్నాను. ఆమె శ్రేయస్సు కోరి ఆమెకు లాభము చేకూర్చుటకే నేనిట్లు పలికితిని''.

దుష్యంతుడు నడచివెళ్ళి, ఆ బాలుని సర్వదమనుని చేయి పట్టుకుని తన గుండెల దగ్గరకు చేర్చుకుని గాఢముగా కౌగిలించుకొనెను. సంప్రదాయానుసారముగా బాలుని నుదుటి నాఘ్రాణించెను. తరువాత నెమ్మదిగా తడబడుచున్న అడుగులతో శకుంతల వద్దకు వెళ్ళి ఆమెను సమాధానపరచెను. అతడిట్లనెను. ''ప్రేయసీ! నిన్ను నేను కలిసి భార్యగా స్వీకరించిన విషయ మిక్కడి ప్రజలకు తెలియదు. నిన్ను ప్రశ్నించకుండ నీవు నా భార్యవని ఋజువు చేయకుండ స్వీకరించినచో వారు నమ్మి యుండెడివారు కారు. లోకులు యితరుల గురించిన చెడును తేలికగా విశ్వసించెదరు. ముఖ్యముగా స్త్రీల విషయములో, ఉన్నత పదవుల నలంకరించిన వారి విషయములో యిది సత్యము. ఆ కారణముచేతనే నేను నీతో పరుషముగా మాట్లాడితిని. నా మాటలను, ప్రవర్తనను నీవు క్షమించవలెను. భర్తలు నిజముగా తప్పు చేసినప్పటికిని పతివ్రతలు వారిని క్షమించెదరు. నీవు యీ విషయము మరువగిలవని తలంచెదను''

దుష్యంతుడు శకుంతల చేయి పట్టుకుని అంతఃపురమునకు తీసుకువెళ్ళెను. అతడు తన తల్లి వద్దకు ఆమెను తీసుకువెళ్ళి యిట్లనెను. ''అమ్మా! నీ కోడలిని, మనుమని చూడుము''. ఆమె ఆశ్చర్యపూరిత నేత్రములు ప్రశ్నించుచున్నట్లుండెను. ''అమ్మా! నా భార్య, మేనకా విశ్వామిత్రుల కుమార్తె. ఆమె కణ్వమహర్షి పెంపకములో పెరిగెను. ఇప్పుడు నీకు కోడలైనది''. శకుంతల ఆమె పాదములకు నమస్కరించెను. ఆమె శకుంతలను లేవనెత్తి కౌగిలించుకొనెను. ఆమె శకుంతలతో యిట్లనెను. ''నీవు చాల అందముగా నున్నావు. ఈ లోకమునకు చక్రవర్తికాగల నీ కుమారునకు తల్లివగుట నీ మహద్భాగ్యము. అతడు లోకమంన్నిటినీ జయించగలడు. ఈ నూతన వాతావరణములో నీవు సుఖముగ నుండి నా కుమారుని సుఖపెట్టుము''.

శకుంతలను మహారాణిగా ప్రకటించి, కుమారుని యువరాజుగా పట్టాభిషిక్తుని చేయుటకు ముహూర్తము నిశ్చయించమని రాజు పురోహితులను ఆదేశించెను. ఆ బాలునికి లాంఛనముగా భరతుడని పేరిడి, యువరాజుగా పట్టాభిషేకము చేసిరి. రాజ్యములో ప్రజలందరు ఆనందోత్సాహములను ప్రదర్శించిరి. దుష్యంతుడు నూరు సంవత్సరములు పాలించెను.

143 రంతిదేవుడు

భరతుని వంశములో రంతిదేవుడను రాకుమారుడు జన్మించెను. అతని ఖ్యాతి ముల్లోకములకు వ్యాపించెను. అతడు ఉత్తమ దానశీలుడని యిప్పటికిని ప్రజలు గుర్తు పెట్టుకొనినారు.

ఆకాశము నుండి వర్షము పడునంత తేలికగా అతనికి విశేషమైన సంపద ఒనగూడెను. తన సంపదను ధారాళముగా దానము చేయుచుండెడివాడు. కొంత కాలమునకు సంపద యంతయు దానధర్మములకు వినియోగమై, యేమియు మిగలకుండెను. అతడు ఆకలితో నున్నప్పటికిని యితరుల కిచ్చుట మానలేదు.

అతడు పేదవాడయ్యెను. నలుబది యెనిమిది రోజులు కటిక దారిద్ర్యముతో బాధ పడెను. అతడు భుజించుట కేమియు లేకుండెను. అతని భార్య పిల్లలు కూడ ఆకలితో అలమటించుచుండిరి. నలబది తొమ్మిదవరోజు, అతడెట్లో కొంచెము పాలతో వండిన అన్నము, నెయ్యి, గోధుమరొట్టెలు, మంచినీరు సంపాదించెను. అనుష్ఠానము లన్నియు పూర్తి గావించుకుని, భుజించుటకు కూర్చొనెను. ఇంతలో ఒక బ్రాహ్మణుడు వచ్చి అన్నము పెట్టమని యడిగెను. రంతిదేవుడు తనలో తానిట్లనుకొనెను. ''నారాయణుడు సర్వత్ర యున్నాడు. బహుశః అతడే యీ రూపములో వచ్చి అన్నము పెట్టమని అడుగుచున్నాడు''. అతడా బ్రాహ్మణునకు తాను అతి ముఖ్యమని తలంచిన, అన్నమును, పాలను ఆ బ్రాహ్మణునకు పెట్టెను. బ్రాహ్మణుడు సంతృప్తిచెంది వెళ్ళిపోయెను. రంతిదేవుడు ఆనందముతో మరల భోజనమున కుపక్రమించెను. మిగిలిన దానిలో కొంత భార్యకు, పిల్లలకు పెట్టెను. తాను తినబోవునంతలో ఒక అధమజాతివాడు వచ్చి భోజనము పెట్టమని అడిగెను. బ్రహ్మము సర్వవ్యాపియని గ్రహించి, రంతిదేవుడు తనకు మిగిలిన ఆహారమును ఆ అధమజాతి వానికిచ్చివేసెను. అతడు వెళ్ళిన తర్వాత ఒక ముష్టివాడు వచ్చెను. అతనితో నాలుగు కుక్కలుండెను. రంతిదేవుడు, యింట మిగిలిన ఆహారమంతయు వానికిచ్చి, అతనికి అతనితో వచ్చిన కుక్కలకు తృప్తి కల్గించితినని సంతోషించెను. ఇక త్రాగుటకు నీరు మాత్రమే మిగిలెను.

తనకు ఆ జలము సరిపోవునని యెంచి త్రాగుటకు సిద్ధపడుచుండగా ఒక చండాలుడు (అస్పృశ్యుడు) వచ్చి మంచినీరు యిమ్మని అడిగెను. ఆ చండాలుని చూచిన రంతిదేవుని హృదయము కరుణతో నిండెను. అతడిట్లనెను. ''నాకు సంపద అక్కరలేదు, నాకు స్వర్గమును అక్కరలేదు ఇతరుల బాధను నేను గ్రహించి, వారిని బాధా విముక్తులను చేయుటే నేను కోరునది నేను యీ పేదవానికి మంచినీరు యిచ్చి అతనికి మూతనముగా ప్రాణము పోసినట్లు భావించితిని నా ఆకలి, దాహము, అలసట, నీరసము, విచారము, బాధ అన్నియు నన్ను విడిచి వెళ్ళెను వాటితో బాటు నాకు గల భ్రాంతులు, అనురాగ బంధములు అన్నియు వీడినవి''. తనకు మిగిలిన ఆ మంచినీటిని చండాలునకిచ్చెను. వచ్చిన అతిథులు తమ విజన్వరూపమును ప్రకటించిరి వారు బ్రహ్మాది దేవతలు రంతిదేవుని వారు మెచ్చుకొనిరి. రంతిదేవుడు వారిని పూజించెను. వారివేమియు అతడు కోరలేదు అతని మనస్సు నారాయణుని యందు ఉన్నది నారాయణుని గూర్చి స్మరించుచుండగనే, త్రిగుణములతో కూడిన మాయ అనే ఆవరణము, కలకరిగి పోయినట్లుగా, అంతరించెను. రంతిదేవుడు పరమాత్మతో ఐక్యమయ్యెను.

. . . . . .

చంద్రవంశములోని రాజులలో ప్రసిద్ధుడైన కురుమహారాజు సోదరుడు రంతిదేవుడు. అతడు భరత వంశములోని వాడు అతని రాజ్యములో ప్రజలు సుఖించుచుండిరి కురుజాంగల మందు కురువు తపస్సు చేసెను ఆ ప్రదేశము పునీతమై కురుక్షేత్రముగా ప్రసిద్ధికెక్కెను

. . . . . .

దివోదాసుడు చంద్రవంశపు రాజులలో ఒకడు. అతని నూర్గురు కుమారులలో కనిష్ఠుడు పృష్టుడు. పృష్టుని కుమారుడు ద్రుపదుడు ద్రుపదుని కుటుంబములో ఉపరిచరవసువు అను రాజు కలడు అతని కుమారుడు బృహద్రథుడు ప్రఖ్యాతిచెందిన జరాసంధుని తండ్రిగా బృహద్రథుడు చిరస్మరణీయుడైనాడు బృహద్రథుని సోదరులలో ఒకడు చేది దేశమునకు రాజు

ప్రతీపుడు కౌరవుల పూర్వులలో ఒకడు ప్రతీపునకు ముగ్గురు కుమారులు — దేవాపి, శంతనుడు, బాహ్లికుడు. దేవాపికి రాజ్యమందు యిష్టములేక యౌవనమందే తపస్సు చేయుటకు అడవికి వెళ్ళెను.

శంతనుడు రాజయ్యెను అతని రాజ్యములో అనావృష్టి కలిగెను పన్నెండు సంవత్సరములు రాజ్యములో వర్షములు లేకుండెను దీనికి అతడు కారణములు తెలుసుకొనదలచెను. కొందరిట్లనిరి. ''నీ సోదరునికి చెందవలసిన రాజ్యమును నీవు పాలించుటచే, 'పరివేత్త'వై పాపము కట్టుకొంటివి. ఈ రాజ్యమును నీ సోదరునకిచ్చివేయుము'' వారి హితమును శంతనుడు అనుసరించెను కాని, అంతకుమునుపే దేవాపి, వేదము లనుమతించని పాషండ సాంప్రదాయమును స్వీకరించెను దేవాపి రాజ్యము నేలుట కనర్హుడని నిశ్చయించి, ఇంద్రుడు యెండిపోయిన భూములపై మేఘములు వర్షించునట్లు చేసెను. దేవాపి యోగిగా రూపొంది, కాంపి అను గ్రామములో నివసించుచుండెను కలికాలములో చంద్రవంశము అవతరించిన అనంతరము, తర్వాత మన్వంతరమున అనగా కృతయుగమున అతడు తిరిగి పునరుద్ధరించును

శంతనుని మరియొక సోదరుడైన బాహ్లికుని కుమారుడు సోమదత్తుడు. సోమదత్తుని కుమారుడు భూరి. భూరి కుమారుడు భూరిశ్రవసుడు. భూరి మరియొక కుమారుని పేరు శలుడు

144 గంగ, వసువులు

ఒకప్పుడు మహాభిషుడను గొప్ప రాజు కండు. అతడు ఇంద్రుని ఆస్థానమునకు వెళ్ళగా, ఇంద్రుడతనికి ఆర్ధాసనము యిచ్చెను ఇట్టి గౌరవము బహుకొద్దిమంది రాజులకు మాత్రమే కలిగెను.

ఆస్థానమునకు వచ్చిన రాజపై గంగ దృష్టి పడెను. ఆమె వెంటనే తన దృక్కులను మరల్చుకొనెను. ఇంద్రుడు యిది గమనించి యిట్లనెను. ''నీవు దేవతవైనప్పటికిని యీ రాజు నీ కనులకు ప్రీతి కలిగించెను. ఈ రాజుకు తరువాత జన్మలో నీవు భూలోకమున పుట్టి భార్యవగుదువు''.

నిరుత్సాహముతో గంగాదేవి వడమచుండగా, భూలోకమున జన్మింప శాపమొందిన అష్టవసువులు ఆమె కెదురేగి నమస్కరించి, ఒకరినొకరు తమ దురదృష్టములను తెలుపుకొనిరి అంతట వసువులు గంగాదేవితో యిట్లనిరి. ''అమ్మా మందాకినీ! మాకొక సహాయము చేయుము మేము నీకు పుత్రులుగా జన్మించెదము కాని మానవుల మధ్య జీవించుట మాకు యిష్టము లేదు అందుచేత, మమ్ములను పుట్టిన వెంటనే వరిలో పడవేయుము ఈ విధముగా మా శాపము పరిసమాప్తమగును మానవలోకములో జీవించుట తప్పును'' గంగాదేవి అట్లు చేయుట కంగీకరించెను

ఆమె నాగ్దానమును నిలబెట్టుకొనెను. కాని అష్టవసువులలో అల్పరితనము, దుష్టచింతనలు గల ఒక వసువు మాత్రము, నదిలో పడద్రోయుటచే జీవితము ముగించక, యీ మానవలోకములో దేవవ్రతుడుగా జీవించెను.

మహాభిషుడు శంతనుడుగా జన్మించెను. అతడు గంగాదేవిని వివాహమాడెను వారికి పుట్టిన యేడుగురు కుమారులను నదిలో పడవేసెను. ఎనిమిదవ పుత్రుని నదిలో పడవేయు సమయములో, అతడు ఆమెను వారించెను. అందుచే ఆమె పుత్రుని తీసుకొని భర్తను విడిచి వెళ్ళిపోయెను ఆ బాలుడు దివ్యగురువుల అండదండలలో పెరిగిన తర్వాత, తిరిగి శంతనునకు ఆమె అప్పగించెను అతడే దేవవ్రతుడు. ఆ తర్వాత శంతనుడు సత్యవతి యను అందమైన యువతిని ప్రేమించెను ఆమె ఒక జాలరివాని కుమార్తె ఆమెకు కలిగిన కుమారుడు చక్రవర్తి కావలెనని ఆ జాలరి కోరెను.

దేవవ్రతునికి రాజ్యము చెందవలసి యుండుటచే, శంతనుడు జాలరివాని కోరికను అంగీకరించకుండెను దేవవ్రతునికీ విషయము తెలిసెను. తండ్రికి తెలియకుండ, దేవవ్రతుడు జాలరి వాని వద్దకు వెళ్ళి అతని కుమార్తె సత్యవతిని తీసుకువచ్చి శంతనునకు వివాహము గావించెను దేవవ్రతుడు వివాహము చేసుకొనని, సత్యవతికి కలిగిన కుమారుడు తన తండ్రి శంతనుని తర్వాత రాజు కాగలడని ప్రతిజ్ఞబూనెను తీవ్రమైన అతని ప్రతిజ్ఞకు మెచ్చి లోకులు 'భీష్ముడని పిలుచుచుండిరి.

సత్యవతికి చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడని యిద్దరు పుత్రులు కలిగిరి ఇద్దరును చిన్నతనమునందే మరణించిరి. గంధర్వులతో యుద్ధము చేయుచు చిత్రాంగదుడు మరణించెను విచిత్రవీర్యుడు రోగమువల్ల మరణించెను. అతడు మరణించుటకు ముందు కాశీరాజు కుమార్తెలైన అంబిక, అంబాలికలను వివాహమాడెను అతడు మరణించుటకి సంతానము లేకుండెను. అందుచే చంద్రవంశము అంతరించునని అందరకును భయము కలిగెను

శంతనునితో వివాహమునకు పూర్వము పరాశరమహర్షి వలన సత్యవతికి వ్యాసుడు జన్మించెను. విచిత్రవీర్యుడు మరణించిన తర్వాత అతని తల్లి సత్యవతి వ్యాసుని పిలిపించి, విచిత్రవీర్యుని భార్యలను స్వీకరించమని చెప్పెను. వ్యాసుడు ఆమె కోరినట్లు చేసెను. వ్యాసునకు ముగ్గురు పుత్రులు కలిగిరి. ధృతరాష్ట్రుడు, పాండురాజు, విదురుడు. విదురుడు ఒక దాసికి జన్మించెను. అందుచేత అతడు క్షత్రియుడుకాడు.

ధృతరాష్ట్రుడు గాంధార రాజపుత్రి గాంధారిని వివాహమాడెను. వారికి నూర్గురు పుత్రులు కల్గిరి. దుశ్శలయను పుత్రిక కూడ కలిగెను. పుత్రులలో జ్యేష్ఠుడు దుర్యోధనుడు.

పాండురాజు భార్యలు కుంతి, మాద్రి. అయితే శాపకారణము చేత వారియందు సంతానము బడయలేకుండెను. చిన్నతనమునందు వేర్చిన దివ్యమంత్రముల నుచ్చరించి యముని, వాయువును, ఇంద్రుని ఆహ్వానించగా, వారివలన వరుసగా యుధిష్ఠిర, భీమ, అర్జునులను పుత్రులు కుంతిదేనికి కలిగిరి. అదే మంత్రము చేత అశ్వినీదేవతలను ఆహ్వానించగా, మాద్రికి నకుల సహదేవులు జన్మించిరి.

ఈ అయిదుగురు ద్రుపదరాజ కుమార్తె ద్రౌపదిని వివాహమాడిరి. భీముడు హిడింబిని కూడ వివాహమాడెను. వారి కుమారుడు ఘటోత్కచుడు. అర్జునుడు ఉలూపియను నాగకన్యను వివాహమాడెను. వారికి ఐరావంతుడను పుత్రుడు కలిగెను. అర్జునుని మరియొక భార్య మణిపురి రాజపుత్రియైన చిత్రాంగద. ఆమె కుమారుడు బభ్రువాహనుడు. ఇతడు పుత్రికాసుతుడు, అనగా మణిపురి రాజునకు పుత్రులు లేకుండుటచే ఆ రాజ్యమునకు వారసుడయ్యెను. అర్జునుడు సుభద్రను వివాహమాడెను. ఆమె కుమారుడు అభిమన్యుడు. ''అభిమన్యుడు ఉత్తరను వివాహమాడెను. నీవు వారికి కుమారుడుగా జన్మించినావు'' అని శుకుడు పరీక్షిత్తుతో చెప్పెను. ''యాదవుడైన కృష్ణుని అనుగ్రహముచేత నీవు అశ్వత్థాము అస్త్రముబారి నుండి రక్షణ పొందినావు''.

145 యాదవ వంశము

యయాతికి అయిదుగురు పుత్రులు — యదు, ద్రుహ్యు, తుర్వసు, అను, పూరుననువారు. పూరువు తండ్రికి ప్రియమైన వాడగుటచే రాజ్యము అతని కప్పగించెను. పూరు వంశములోనివాడు శంతనుడు, కౌరవులకు పాండవులకు ప్రపితామహుడు.

యయాతి పెద్ద కుమారుడు యదువుకు రాజ్యపాలనమందు ఆసక్తి లేకుండెను. అతడు చిన్న రాజ్యము నొకదానిని పాలించవలసి వచ్చెను. అతని వంశములో ఒకడు వీతిహోత్రుడు. అతని కుమారుడు మధుడు. మధునికి నూర్గురు పుత్రులు. వారిలో జ్యేష్ఠుడు వృష్ణి. వారి సంతతి మాధవులని, వృష్ణులని పేరొందిరి. వారి వంశములో దశార్హుడు తరువాతివాడు. అందుచే యాదవకులము వారు దాశార్హులని కూడ పేరు గాంచిరి. యాదవులలో ఒకడైన సాత్వతునకు యేడుగురు పుత్రులు: భజమానుడు, భజి, దివ్యుడు, వృష్ణి దేవావృధుడు, అంధకుడు, మహాభోజుడు. వీరు అంధక, వృష్ణి భోజ రాజ్యములకు మూలపురుషులు.

వృష్ణికి యిద్దరు కుమారులు. వీరిలో ఒకడైన యుధజిత్తునకు శిని, అనమిత్రుడు అను యిద్దరు పుత్రులు కలిగిరి. శిని కుమారుడు సత్యకుడు. సత్యకుని కుమారుడు యుయుధానుడు. కాని యితనిని సాత్యకి యను

పేరుతో పిలిచెడివారు. అనమిత్రుని కుమారుడు నిర్మనుడు. నిర్మనునికి యిద్దరు పుత్రులు: నత్రాజిత్తు, ప్రసేనుడు.

యాదవులలో ఒకడైన అంధకుని సంతతిలో వాడు ఆహుకుడు. ఇతనికి దేవకుడు, ఉగ్రసేనుడు యని యిద్దరు పుత్రులు. దేవకునకు దేవకియను కుమార్తె గలదు. ఆమె వివాహము వసుదేవునితో జరిగెను.

శూరుడు దేవమీఢుని కుమారుడు. శూరుని పదిమంది పుత్రులలో జ్యేష్ఠుడు వసుదేవుడు. వసుదేవుడు జన్మించినపుడు స్వర్గములో మధుర గానము వినిపించెను. డోలు, నవ్వాయి మొదలగు వాయిద్యములు మ్రోగెను. సాక్షాత్తు నారాయణుడు మానవరూపము ధరించి వసుదేవునికి పుత్రుడుగా జన్మించునని సూచించునట్లుగా అనేక దుందుభులు స్వర్గమున మ్రోగెను. అందుచేత వసుదేవుడు 'ఆనకదుందుభి'గా ప్రసిద్ధికెక్కెను. శినికి స్వయంభోజుడను కుమారుడొకడు కలడు. స్వయంభోజుని కుమారుడు హృదికుడు. శతధను, దేవబాహు, కృతవర్మ అను ముప్పురు హృదికుని కుమారులు. వసుదేవునికి అయిదుగురు అక్కచెల్లెండ్రు కలరు : పృథ, శ్రుతదేవ, శ్రుతకీర్తి శ్రుతశ్రవస్స, రాజాధిదేవి. కుంతిభోజుడు శూరునకు స్నేహితుడు. కుంతిభోజునకు సంతానము లేకుండెను. అందుచే శూరుడు తన కుమార్తె పృథను కుంతిభోజునకు దత్తత యిచ్చెను. అప్పటి నుండి ఆమె కుంతీదేవి యని పేరొందెను. ఆమె పాండవుల తల్లి.

కరూష దేశపురాజు వృద్ధశర్మ శ్రుతదేవను వివాహమాడెను. శ్రుతదేవ కుమారుడు దంతవక్త్రుడు. నారాయణుని ద్వారపాలకుడైన జయునికిది మూడవ జన్మ. ఇంతకుముందు హిరణ్యకశిపుడుగా, రావణుడుగా జన్మించెను.

శ్రుతకీర్తి కేకయరాజును వివాహమాడెను. వారికి అయిదుగురు పుత్రులు జన్మించిరి. వారు కేకయ సోదరులుగా ప్రసిద్ధికెక్కిరి. కురుక్షేత్ర సంగ్రామములో ఉత్సాహముగా పాల్గొనిరి. అవంతిరాజు జయసేనుడు రాజాధిదేవిని పరిణయమాడెను. వారి పుత్రులు విందుడు, అనువిందుడు కూడ కురుక్షేత్ర యుద్ధములో ప్రముఖ పాత్ర వహించిరి. రాజాధిదేవి కుమార్తె మిత్రవిందను శ్రీకృష్ణుడు వివాహమాడెను.

చేది దేశాధిపతి దామఘోషుని శ్రుతశ్రవస్స వివాహమాడెను. ఆమె కుమారుడు శిశుపాలుడు. నారాయణుని ద్వారపాలకుడు విజయుడు మూడవ జన్మలో శిశుపాలుడుగా జన్మించెను. ఇంతకు ముందు రెండు జన్మలలో అతడు హిరణ్యాక్ష, కుంభకర్ణులుగా జన్మించెను.

వసుదేవునికి యేడుగురు భార్యలు: పౌరవి, రోహిణి, భద్ర, మదిర, రోచన, ఇళ, దేవకి.

రోహిణి కుమారులు: గద, సారణ, బలరామాదులు. దేవకికి ఎనిమిది మంది సంతానము కలిగెను. వారిలో ఆరుగురిని కంసుడు చంపివేసెను. ఏడవవాడు బలరాముడు. మొదట దేవకి గర్భములో యేర్పడిన బలరాముడు తరువాత విష్ణుమాయచే రోహిణి గర్భమున ప్రవేశించెను. నారాయణుడు దేవకీ వసుదేవులకు అష్టమ పుత్రుడుగా జన్మించెను.

ఈ భూమిపై ధర్మము క్షీణించినపుడు, అధర్మము ప్రబలినపుడు భగవంతుడు మానవరూపములో అవతరించుటకు నిశ్చయించుకొనును. అధికార మదాంధులైన రాజులు, మానవ రూపములో నున్న అసుర లక్షణములను కలిగిన రాజుల నుండి యీ లోకమును రక్షించుటకు భగవంతుడు యాదవ కులములో

జన్మించెను అధర్మ ప్రభువులు యీ భూమిపై చేయు అకృత్యములచేత వారిని విర్మూలించి, వారి రక్తముతో యీ భూమిని పునీతము గావింపదలచి భగవంతు డవతరించెను ఇందుకొరకు భగవంతుడు, బలరామునితో (అనంతుని అంశము) వృష్ణి వంశములో అవతరించెను అతడాచరించిన కార్యములను యెవ్వరును, యెన్నటికిని మరువలేరు కృష్ణావతారము అవతారము లన్నింటిలోను మహోగొప్పది. ఇది పూర్ణావతారము.

కలియుగములో లోకమంతయు పాపభూయిష్ఠమైనపుడు, వసుదేవుని కుమారుడుగా జన్మించిన భగవంతుని కీర్తి ప్రతిష్ఠలు అజ్ఞానము, దుఃఖము, బాధ మున్నగువాని నుండి విముక్తి కలిగించును శ్రీకృష్ణుని అద్భుత చర్యలను ఒక్కసారి వినిన, మానవుల కర్మబంధనలు మటుమాయమగును. పవిత్ర తీర్థములలో ఆచమనము చేయునంత పరిశుద్ధమైనవి అతడు భోజ, వృష్ణి, అంధక, మధు, శూరసేన, దశార్హులకు ప్రియుడు పాండవులకు అత్యుత్తమ ప్రియుడు

అతని రూప మతి సుందరము అతని చూపులు దయాపూరితములు అతని పవ్వు అందరినీ ఆకట్టుకొనును అతని మాటలు అతి గంభీరములు అతని శక్తి సర్వపరిపూర్ణము ఈ అవతారముతో భగవంతుడు లోకులను ముగ్ధులను చేసెను మకరకుండలములను చెవులకు ధరించెను అతని పవ్వులో తన అందమైన ముఖమును చూచువారి కనులను ఆకట్టుకొనుచుండెను. అతడనేక వైభవోపేత కార్యములు చేసి లోకుల మెప్పు పొందెను అతడు తన పూర్వజ రూపముతో జన్మించెను శంఖము, చక్రము, నాలుగు భుజములతో దేవకికి దర్శనమిచ్చి తన మాట నిలబెట్టుకొనెను కొద్ది క్షణముల తర్వాత మానవ శిశురూపము దాల్చెను

అతడు గోకులములో పెరిగెను. అనేకమంది అసురులను సంహరించి గొప్ప గొప్ప కార్యములు సాధించెను ఈ భూమిపై నూట యిరువదియైదు సంవత్సరములుండి, తిరిగి వైకుంఠము చేరెను మానవ శ్రేయస్సుకై అతడీ భూమిపై వైభవోపేతమైన జీవితము గడిపెను

146 అధర్మము ప్రబలుట

శుక మహర్షి చెప్పుట ఆపివేసెను. అతడు భగవదవతార గాధను చెప్పుట కొనసాగించునని పరీక్షిత్తు వేచిచూచుచుండెను కాని శుక మహర్షి ధ్యానములో లీనమయ్యెను. దేవకీ వసుదేవుల గురించి చెప్పుచున్నపుడు మహర్షి మనస్సు నారాయణుని పాదములపై నిలిచెను. ఆ నారాయణుడే రూప నామములు ధరించి యీ లోకమును అధర్మము నుండి విముక్తి గావించుటకు యీ భూమిపై అవతరించెనను ఆలోచనలు అతని మనస్సున నిండి యుండెను శుకుడు తన మనోనేత్రముతో భగవంతుడు గావించిన అనేక అద్భుత కార్యములను గాంచుచుండెను కనుల నుండి అశ్రువులు కారుచుండగా, అతడు మాట్లాడలేకపోయెను కొన్ని క్షణముల తర్వాత కనులు తెరచెను.

పరీక్షిత్తు యిట్లు పలికెను ''మునీంద్రా! ఇంతవరకు మీరు సూర్య చంద్రవంశపు రాజుల గాథలు వివరించినారు యాదవకులమును భగవంతుడు తన తరువాతి అవతారమునకు యెన్నుకున్నట్లు చెప్పినారు. శ్రీకృష్ణావతారము సంపూర్ణావతారమని, అనంతుడే బలరాముడుగా అవతరించెనని కూడ తెలియచెప్పినారు వారు యీ లోకములో జీవించిన కాలములో జరిగిన అనేక సంఘటనలను వివరముగా చెప్పగోరుచున్నాను.

''కోరికలకు అతీతులైన వీవంటివారు ప్రతిదినము, నిత్యమును శ్రీకృష్ణుని కీర్తింతురు భగవంతుని కీర్తనలను వినగా మానవుడు జనన మరణములనే భయంకర రోగము నుండి విముక్తి పొందగలడు గోహత్య వంటి మహాపాపములను చేసిన వారు కూడ భగవత్కథలను వినినంతనే పాప విముక్తులగుదురు ముక్తుడు, మముక్షువు, విషయి — యీ ముగ్గురు ముందుగానో, వెనుకగానో మోక్షమందుట తథ్యము మముక్షువు మోక్షమును కోరును, అనగా తొందరగా యీ లోకములోని బంధముల నుండి విముక్తినభిలషించును అతని ప్రయత్నములకు ఫలితము చేకూరును సంసార కూపములో చిక్కుకున్న విషయ లోలురు కూడ, శ్రీకృష్ణ గాథను శ్రద్ధగా వినుటకు ప్రయత్నించినచో మోక్షము నందుకొనగలరు ఈ కారణములతోబాటు నేను శ్రీకృష్ణావతార కథలను వినుటకు పురికొల్పిన గొప్ప కారణము మరి యొకటి కలదు కురుక్షేత్ర సంగ్రామ సమయములో, కురుక్షేత్ర సంగ్రామమను నదిని మా తాత ముత్తాతలు క్షేమముగా దాటుటకు శ్రీకృష్ణుడు నావగా ఉపకరించెను ఆ నదికి భీష్ముడు, ద్రోణుడు రెండు గట్ల వలె నుండిరి జయద్రథుని నాయకత్వములోని విశేషమైన సేనాబలము ఆ నదిలోని జలము, కృపాచార్యుడు నాశము గావించు నదీ ప్రవాహవేగము కర్ణుడు, పాండవులను ముంచుటకు లేచిన పెద్ద అలవంటివాడు శల్యుడు నది అడుగున నుండు భయంకర జలచరము, అతనికి అశ్వత్థామ వికర్ణులు తోడ్పడిరి దుర్యోధనుడు నదిలోని సుడిగుండము అట్టి నదిని పాండవులు శ్రీకృష్ణుని సహాయముచేత దాటగలిగిరి విస్పృహయనే సముద్రమును దాటి వారు క్షేమముగా తీరము చేరునట్లు శ్రీకృష్ణుడు సహాయపడెను

''మరియు, అశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మాస్త్రము, కౌరవ పాండవ వంశమునకు అంకురమువుగా మిగిలిన నన్ను నాశనము చేయనున్న తరుణములో శ్రీకృష్ణుడు తన చక్రమును ప్రయోగించి నన్ను రక్షించినాడు. ఇది నీవు చెప్పగా విని జ్ఞప్తియందుంచుకున్నాను. శ్రీకృష్ణుడు అన్ని జీవులందు వ్యాపించి, అంతర్యామిగా

వారికి మోక్షము ప్రసాదించుచున్నాడు. ఆ శ్రీకృష్ణ భగవానుడే బాహ్య ప్రపంచములో వ్యాపించి, కాంరూపము ధరించి, యీ లోకమును దానితో బాటు మాయను సృష్టించుచున్నాడు. మునీంద్రా! అతడు మానవ రూపము నెందుకు ధరించినాడు? అతడెందుకు దేవకికి జన్మించి, యశోదచేత పెరిగినాడు? అతడు బాల్యమున, యౌవనమున, ఆ తరువాత కాలమున యెట్లు వర్తించి సంచరించెను? అతడు మేనమామ నెందుకు సంహరించెను? ఇంత ఘోర పాపము నతడెందుకు చేయవలసి వచ్చెను? అన్ని విషయములు వివరముగా చెప్పగోరెదను శ్రీకృష్ణ గాథామృతమును తలచుకొనగా నాకు ఆకలి దప్పికలు కలుగుటలేదు వాకు ఆ గాధ వివరించి నన్ను తరింపజేయుడు''

వ్యాసుని కుమారుడైన శుకమహర్షి పరీక్షిత్తు భక్తితత్పరతను మెచ్చుకుని, అతడు అడిగిన సముచిత ప్రశ్నలకు సంతోషించి, చిరునవ్వుతో యిట్లు చెప్పెను. ''నీ మనస్సు సరియైన మార్గములో నున్నది. అట్లు గాకున్నచో, శ్రీకృష్ణుని గాధలను వినుటయందు నీకింత ఆసక్తి యుండెడిది కాదు. శ్రీకృష్ణుని గాథలను విమటచేత, వానిని చెప్పవారు కూడా పరిశుద్ధులగుదురు అనగా వినువారు చెప్పువారుకూడ ఆ కథామృతమును గ్రోలి పునీతులగుదురు అవి భగవంతుని పాదముల నుండి ప్రవహించు గంగాజలము వలె పరిశుద్ధము గావించును. నారాయణుడు యీ పాప భూమిపై జన్మించుటకు కారణమైన సంఘటనల నన్నింటిని నీకు వివరముగా చెప్పెదను సావధానముగా వినుము

''ఒకప్పుడు భూమాత, పాపాత్ము లనేకులు జన్మించుటచే ఆ బాధను భరించలేకపోయెను. ఆమె గోరూపము దాల్చి, సృష్టికర్తయైన బ్రహ్మ వద్దకు వెళ్ళి కనుల వెంట నీరు వచ్చుచుండగా అతని యెదుట నిలబడి యుండెను , ఆమె అధర్మము ప్రబలి పెచ్చుపెరిగి పోవుచుండుటచే తాను భరించలేకున్నానని, రాజులు పెక్కు పాప కార్యములు చేసి తమ్ను పాప భూయిష్ఠము గావించుచున్నారని బ్రహ్మదేవునకు నివేదించెను. బ్రహ్మ ఆమె మాటలు విని యిట్లనెను ''నీకు సహాయము చేయగలవాడు ఆ నారాయణుడు తప్ప యింకెవరును లేరు'' మహాదేవుడు, దేవతలు తన్ననుసరించగా బ్రహ్మ క్షీరసముద్ర తీరమునకు వెళ్ళి నిలిచియుండెను నిశ్చలముగా వెలుగుచున్న జ్యోతివలె అతని మనస్సు స్థిరముగా, దేవతల రక్షకుడు, దేవాదిదేవుడైన నారాయణునిపై లగ్నమయ్యెను బ్రహ్మ పురుష సూక్తముతో నారాయణుని మౌనముగా స్తుతింప మొదలిడెను

''తన మనసులో నారాయణుని స్వరము విని, అతనితో వచ్చిన మహాదేవుడు దేవతలతో యిట్లనెను నారాయణుని స్వరమును వినుడు, భూమాతను దహించుచున్న జ్వరము వతడెరుగును అతడు రూప నామములు ధరించుటకు నిశ్చయించుకొనెను భూమాత కష్టములు తీరునంతవరకు అతడీ భూమిపై జీవించును ఆ సమయమున మీరందరు భూమిపై జన్మించవలెనని వాంఛించుచున్నాడు మీరందరు యాదవ కుటుంబములో జన్మించగలరు భగవంతుడు దేవకీ వసుదేవులకు జన్మించును ఆదిశేషుడు, నారాయణుని సోదరుడుగా జన్మించును ఎవరి శక్తివేత యీ లోకమంతయు భ్రాంతిలో మునిగియుండునో ఆ విష్ణుమాయ కూడ నారాయణుని ఆదేశము ప్రకారము జన్మించగలదు స్వర్గవాసులందరు యీ భూమిపై జన్మించెదరు. నారాయణుడు జన్మించి అధర్మమును సంపూర్ణముగా నిర్మూలించును పాపుల నుండి పాపముల నుండి యీ భూమి విముక్తిచెంది పరిశుద్ధము కాగలదు''

భూమాతకు ఊరట కలిగెను దేవతలు యీ లోకమునకు బాధ నివృత్తి యగునని అత్యంత సంతోషాత్సాహా

ములతో వారి వారి గృహముల కేగిరి.

147 ఆకాశవాణి

యాదవులకు ప్రభువు శూరుడు. యాదవులు యయాతి కుమారుడైన యదు సంతతివారు. అతని రాజ్యము రెండు భాగములుగా విభాగమాయెను. ఒకటి మధుర, రెండవది శూరసేవము ఉగ్రసేనుడు, దేవకుడు సోదరులు. ఉగ్రసేనుడు మధురను పాలించుచుండెను అతని కుమారుడు కంసుడు దేవకుని కుమార్తె దేవకి.

దేవకీ వసుదేవుల వివాహము నిశ్చయమయ్యెను వసుదేవుడు శూరుని కుమారుడు కంసునికి సొంత చెల్లెలు లేకపోవుటచే, దేవకిపై యెక్కువ అభిమానము కలిగియుండెను దేవకీ వసుదేవుల వివాహానంతరము, వసుదేవుడు దేవకిని తన గృహమునకు తీసుకువెళ్ళుటకు సన్నాహములు చేసెను సూతవ దంపతులు రత్నఖచితమైన రథములో నాసీనులైరి వారి వెంట నూరు బంగారు రథములు ఊరేగింపుగా వెళ్ళుటకు సిద్ధమాయెను. దేవకుడు, కుమార్తె వివాహ కట్నముగా నాలుగువందల యేనుగులను, పదిహేనువేల గుర్రములను, రెండువందల మంది అందమైన పరిచారికలను, మూటయెవిమిదివేల రథములను వసుదేవునకు యిచ్చెను.

దేవకీ వసుదేవులు రథము నారోహించగా మంగళ వాద్యములు మ్రోగెను కంసుడు రథము వద్దకు వచ్చి, రథసారథిని దిగమని చెప్పి, తానే స్వయముగా రథ సారథ్యము వహించెను సోదరి దేవకిపైగల అభిమానమునకు చిహ్నముగా కంసుడిట్లు చేసెను.

మెల్లగా కొరడాతో గుర్రమును నదలించగనే, ఊరేగింపు ప్రారంభమయ్యెను ఇంతలో అకస్మాత్తుగా ఆకాశము నుండి ఒక స్వరము వినిపించెను మంగళవాద్యములు ఆగిపోయెను అందరి కనులు ఆ స్వరము యెక్కడ నుండి వచ్చుచున్నదోయని అన్ని ప్రక్కలను చూచుచుండెను ఆ స్వరము యిట్లుండెను ''ఓరీ మూర్ఖుడా!'' ఆ స్వరము కంసుని ఉద్దేశించి యున్నట్లు అందరికినీ స్పష్టమయ్యెను అందరి దృష్టి ఆకట్టుకొనుటకా యనునట్లు ఆ స్వరము కొద్ది క్షణములు ఆగి, తిరిగి యిట్లు కొనసాగెను ''ఓరీ మూర్ఖుడా! భర్తతో యేగుచున్న నీ సోదరి నీ మరణమునకు కారకురాలు కాగలదు ఆమెకు జన్మించు యెనిమిదవ కుమారుడు నిన్ను సంహరించును''

వెంటనే మెరుపువలె కంసుడు రథము నుండి క్రిందకు ఉరికెను ఒక చేతితో తన సోదరి జుత్తు పట్టుకుని, రెండవ చేతితో ఒర నుండి కత్తిని దూసెను కంసుడు, సోదరి దేవకితో, ''నన్ను చంపబోవుటానికి నీవు తల్లిని కాగంవన్నమాట ఇదెట్లు జరుగగలదో చూచెదను. ఈ క్షణమే విన్ను యమలోకమునకు పంపెదను ఆ తర్వాత వాకెట్టి భయము ఉండదు'' సూర్య కిరణమువలె ప్రకాశించుచున్న కత్తి నెత్తి సోదరిని చంపబోయెను

వసుదేవుడు కంసుని కుడిచేయి పట్టుకుని, కంసుని సమాధాన పరచుటకు ప్రయత్నించెను ''కంసా! నీవు శూరసేనుని కుటుంబములో జన్మించినావు. అది చాల ఉన్నత కుటుంబము నీవు ఉదార హృదయుడవు. ఒక స్త్రీని వధించి అపఖ్యాతి పాలగుదువా? అందును నీ సోదరివి? నీవు తెలివిగలవాడవు. మనిషి పుట్టుకతోనే

వారి మరణము కూడ పుట్టుచున్నదని వీవంటి తెలివైనవారు యెరుగురురు. జన్మించిన ప్రతి మనిషి మరణించుట నిశ్చయము. అది యెప్పుడైననూ జరుగవచ్చు అది నేడు కావచ్చును, నూరు సంవత్సరముల తర్వాత కావచ్చును. ఆత్మ మరొక శరీరములో ప్రవేశించి యీ శరీరము విడిచిపెట్టును. మార్గముపై వడచు మావవుడు ఒక అడుగు తర్వాత మరొక అడుగు వేయునట్లు, ఆత్మ ఒక శరీరము తర్వాత మరొక శరీరమును ధరించును ఇది అవంతముగా కొనసాగును. గడ్డిపై నడిచే పురుగు ప్రాకుతూ మరొక గడ్డిపోచను పట్టుకుని అంతకు ముందు పట్టుకున్న దానిని వదలిపెట్టును. మావవుని జనన మరణములు కలిసియుండును వాటిని వేరుచేయుట అసాధ్యము. జన్మించు ప్రతి మానవుడు మరణించుట సత్యము. మరణము తధ్యము. కాకున్న కాలవ్యవధి మాత్రమే మారునది. దేహికి అవగా ఆత్మకు, మరణము లేదు. దేహి, యీ జన్మలో చేసిన కర్మలను పురస్కరించుకువి తరువాత జన్మలో తగిన రూపనామములను ధరించును అనగా కర్మఫలితములను బట్టి రూపనామము లేర్పడును. దేహి యీ శరీరము విడచునపుడు, తరువాత జన్మలో యెట్టి జీవితమో నిర్ణయమై యుండును. రెండు జన్మల మధ్య అవస్థయే మరణము

''సాధారణ మావవుడు నిత్య జీవితములో చూచునవి అతని మనస్సులో నాటుకొనును ఉదాహరణకు తాను చూచిన రాజు, లేక ఇంద్రుని కథలుగాని దేవతల కథలుగాని అతనిలో ముద్రవేయును. అట్టి ఆలోచనలు నిండిన మనస్సుతో అతడు నిద్ర కుక్రమించినపుడు, అవియే అతనికి స్వప్నమున కన్పించును. అతడు సృష్టించుకున్న స్వప్న ప్రపంచములో అతడే రాజుగను, ఇంద్రుడుగమ వ్యవహరించును స్వప్నములో మన్నంత వరకు అతనికి మెలకువ జ్ఞానము ఉండదు అనగా తాను సాధారణ మానవుడననే జ్ఞానము ఉండదు. మెలకువ స్థితిలోని అనుభవముల ప్రభావము స్వప్న ప్రపంచములో యెట్లుండునో, అదే విధముగా ఒక జీవితములో చేసిన కర్మలు తరువాత జన్మలోని జీవిత నరళని నిర్ణయించును. స్వప్న ప్రపంచములో నున్నపుడు మెలకువ జ్ఞానము లేనట్లుగా, దేహికి మరు జన్మలో పూర్వ జన్మ స్మృతులుండవు. భ్రాంతి చేత జీవితములో తన ప్రస్తుత స్థితిని, అనగా సాధువు, పాపాత్ముడు, రాజు, పేద యివి విధి నిర్ణయించినవని తలంచునేగాని, పూర్వ జన్మలో తాను చేసిన కర్మల ఫలితముగా యీ జన్మ రూపొందినదని గుర్తించడు నిశ్చలమైన వెలుగు ఒక నీటి పాత్రలో ప్రతిబింబించినపుడు, అది కదలుచున్నట్లు గోచరించును. కాని ఆ అనిశ్చలత పాత్రలోని నీరు కదలుచుండుటచేత యేర్పడినదేగాని, వెలుగు గుణము కాదు అదే విధముగా శరీర మనోబుద్ధులకు కట్టుబడిన ఆత్మ తన ప్రత్యేకమైన ఉనికిని గ్రహించలేదు అజ్ఞానము చేత శరీర మనోబుద్ధులనే ఉపాధులతో చేరిన ఆత్మ భౌతిక ప్రపంచములో భ్రాంతులకు లోనై సుఖ దుఃఖముల నుభవించుచున్నది.

''అందుచేత ఒక ఆత్మ యింకొక ఆత్మను బాధించునని, చంపునని తలచుట అవివేకము ఎవరో నిన్ను బాధించగలరను భ్రాంతిలో పడి వారిని చంపబూనుకొనుట సమంజసము కాదు

''నీవు రాకుమారుడవైన కంసుడవు. నీవు ఉత్తమ వంశములో జన్మించినవాడవు. మరియు నీ సోదరిపై అమితమైన అభిమానము గలవాడవు. ఒక్కసారిగా ఆమెపై నీకు గల అభిమానము యెట్లు అంతరించెను? నీ యేకైక సోదరి, మరియు పెండ్లికూతురు. ఆమెను వధించుటకు నీ హృదయమెట్లు అంగీకరించెను? నాతో ఆమెకు వివాహమై కొద్ది గంటలు మాత్రమే గడచెను ఆమె నీకు కొన్ని ఋణముల క్రితము వరకు ప్రియమైన సోదరి. ఆమె యిప్పుడు భయములో విలువెల్ల వణకుచున్నది ఆమె కనుల నుండి అశ్రువులు యేకధారగా కారుచున్నవి ఈ అమాయక స్త్రీని వధించుట తగదు కంసా! కత్తిని దించుము ఇట్లు చేయుట నీ వంటి వానికి తగదు''

కాని కంసుడు వినకుండెను. తన సోదరి బ్రతికియుండుట తనకు ప్రమాదమని తలచి ఆమెను చంప నిశ్చయించుకొనెను తన మాటలు విస్రంభనమని వసుదేవుడు గ్రహించెను తన భార్య బ్రతికి యుండుటకు తొందరగా యేదో యొకటి ఆలోచించి చేయవలసి యున్నదని భావించెను అతడు తనలో తానిట్లనుకొనెను:

''తెలినైనవారు యేదో యొక విధముగా అవాంతర పరిస్థితిని తొలగించుటకు ప్రయత్నించెదరు ప్రయత్నములు ఫలించక, సంహారము తప్పనపుడు, విచారించవలసిన పని లేదు ఏదో యొక ఉపాయ మాలోచించి ఆమె నీ గండము నుండి తప్పించవలెను. ఆమె పుత్రులను కనున కిచ్చివేసెదనని చెప్పెదను. నా కింకను పుత్రులు పుట్టలేదు. వారు పుట్టులోపున యేమి జరుగగలదో వేచి చూచెదను కనీసము వారు పుట్టువరకు ఆమె బ్రతికి యుండగలదు ఏమో యెవరి కెరుక! పుత్రులు పుట్టక మునుపే కంసుడు మరణించవచ్చును అతడు బ్రతికి యున్నప్పటికిని, నా పుత్రులలో ఒకరిచేత అతడు చావవచ్చును. స్వర్గము నుండి వినవచ్చిన భవిష్యవాణి వృథాకాదు. అరణ్యములో అగ్ని చెలరేగిన, ఒకటి రెండు వృక్షములు బహుశః మిగలవచ్చును ఇది విధి నిర్ణయము అదే విధముగా యీ ప్రమాదము నుండి విధి వశము చేత దేవకి బ్రతికి బయటపడవచ్చును పుత్రులు పుట్టిన వెంటనే కంసుని కిచ్చెదని వాగ్దానముచేసి, కంసుని సమాధానపరచెదను ఇందులో తప్పేమియు లేదు''

మనసులోని తీవ్ర విచారమును పైకి కనబడనీయక, శాంతముగా వసుదేవు డిట్లనెను ''కంసా! దేవకి నిన్ను సంహరించునని ఆకాశవాణి పలుకలేదు. ఆమె పుత్రులు వలన మాత్రమే నీకు ప్రమాదము వారు పుట్టిన వెంటనే వారిని నీకిచ్చెదనని వాగ్దానము చేయుచున్నాను ఈ నూతన వధువును నన్ను వదలిపెట్టుము'' కంసుడొక క్షణమాలోచించి వసుదేవుని సూచన బాగున్నదని భావించెను అతడు కత్తిని దించి, ''పరే, అట్లేకానీ'' అని పలికెను.

148 సంకర్షణుడు

దేవకీ వసుదేవులు వారికి యేర్పరచిన సౌధములో ప్రవేశించి అచ్చట నివసించుచుండిరి. కొంతకాలమునకు వారికొక పుత్రుడు కలిగెను వసుదేవుడు ఆ శిశువునకు కీర్తిమానుడని పేరుపెట్టెను హృదయములో దుఃఖమును దిగమింగుకుని, వసుదేవుడు శిశువును తీసుకువెళ్ళి కంసుని కప్పగించి తాను యిచ్చిన వాగ్దానమున నింలెట్టుకొనెను ఉత్తములైన సాధుపురుషులకు భరింపరాని దనెడి దేదియు నుండదు సమబుద్ధితో విశ్వాసమైన మనస్సుతో జరుగబోవు సంఘటనలను స్వీకరించవలెనని, మంచి చెడులను యెదురు చూడరాదని విజ్ఞులకు తెలియును అనుబంధము పెట్టుకొనక నైరాగ్యముతో కర్మలు చేయువారికి యిది గొప్పది, యిది చిన్నది అను భేదభావము ఉండదు భగవంతుని చరణములపై స్థిరముగా మనస్సు నిల్పినవారికి యేదియు అసాధ్యము కాదు వసుదేవుడు సమచిత్తము, జ్ఞానము కలవాడగుటచే ఆ శిశువును తీసుకువెళ్ళి కంసుని పాదములందుంచుట సాధ్యమయ్యెను అతడు కంసితో యిట్లనెను ''ఈ శిశువు నా కుమారుడు. జన్మించిన వెంటనే శిశువును నీకు యిచ్చెదనని వాగ్దానము చేసితిని''.

వసుదేవుడు తన మాటను నిలుపుకున్న తీరుమ చూచి కంసుడు సంతోషించి మెచ్చుకొనెను. కంసుడు నవ్వుచు శిశువును తీసుకుని తిరిగి వసుదేవుని చేతులలో పెట్టుచు యిట్లనెను. ''ఈ శిశువును నీవు తీసుకుపొమ్ము. నేను యీ శిశువును సంహరింపను. నీ అష్టమ పుత్రుడు నా మరణమునకు కారకుడని గదా ఆకాశవాణి పలికెను! ఈ శిశువు నీ జ్యేష్ఠపుత్రుడు. ఇతనివలన నాకు భయము లేదు''.

వసుదేవుడు శిశువును తీసుకుని తన గృహమునకేగెను. కాని తన బావమరిది మనసు వెరిగున్నవాడగుటచే, అతని మాటల యందుగాని చేతలయందు గాని వసుదేవునికి విశ్వాసము లేకుండెను.

నారదుడు కంసుని వద్దకు వచ్చెను. నారదుడు కంసునితో అనేక విషయములు ముచ్చటించెను. అందు గోకులములోని గోపాలురు, నందుడు, యాదవుల భార్యలు, వారి బంధుబలగము — వీరందరూ దేవతలనియు నారాయణుని ఆదేశముపై యీ భూలోకమున మానవులుగా జన్మించిరనియు వారు అసురులందరనూ నిర్మూలించుటకొరకే జన్మించినారనియు నారదుడు తెలిపెను. ఈ విషయము విని కంసుడు తెల్లబోయెను. అగ్నిలో ఆజ్యము పోసినట్లు నారదుడు మరియు యీ విధముగా పలికెను. ''దేవకి పుత్రుల విషయము నీవు యేమరి యుండుట తగదు. అదృశ్యవాణి ఆమె యెనిమిదవ పుత్రుడు నిన్ను సంహరించునని చెప్పుటచే, యీ మొదటి శిశువుమ విడిచివుచ్చినావు. కొద్దిగా ఆలోచించుము. ఎమినిదవ పుత్రుడన అర్థమేమి? ఎనిమిది అంకెనుండి వెనుకకు లెక్కపెట్టిన మొదటివాడు అష్టమ పుత్రుడగును. నీవు రెండవ అంకెనుండి లెక్కపెట్టిన మొదటివాడు అష్టమ పుత్రుడగును, మూడవ అంకెనుండి లెక్కపెట్టిన రెండవ శిశువు అష్టమ పుత్రుడగును. అదే విధముగా మిగిలిన వారు కూడ అష్టమ పుత్రుంగురురు. ఇంతటి ముఖ్య విషయముపై నీవు శ్రద్ధ వహింపకుండుట తెలివైన పనికాదు''. కంసుని మనస్సులో సందేహ బీజము నాటి, తన అలవాటు ప్రకారము నారాయణ కీర్తనలు గానము చేయుచు నారదుడు వెళ్ళిపోయెను.

దేవకికి పుట్టిన శిశువు నారాయణుడేనని తనను సంహరించుటకే జన్మించెనని కంసుడు గట్టిగా విశ్వసించెను. ఆ వెంటనే కంసుడు వసుదేవుని గృహమునకు వెళ్ళి, తల్లి చేతుల నుండి బిడ్డను లాగి ఆ శిశువును చంపివేసెను. అదే విధముగా పుట్టిన ప్రతి శిశువును కంసుడు వధించెను. ఈ లోకములో తన ప్రాణమును సంరక్షించుకొనవలెనను దురాశతో యితరుల ప్రాణములను తీయుటకు వెనకాడరు గదా? ఎదుటివారు తండ్రి, తల్లి, సోదరులు, స్నేహితులు, లేక యెవరైనను వారి ప్రాణములు తీయుటకు సంకోచించరు గదా? కంసుడు అటువంటి వ్యక్తి. కంసుడు నారదుడు చెప్పిన విషయము — పూర్వజన్మలో తాను కాలనేమి యను పేరుతో గొప్ప అసురుడుగా జన్మించి, నారాయణునిచేత నిహతుడైనట్లు — జ్ఞప్తియందుంచుకొనెను. అందుచే దేవకి కుమారుడు, తగిన ముందు జాగ్రత్తలు తీసుకొనకుండిన, తనను తప్పక హతమార్చునని కంసుడు దృఢముగా విశ్వసించెను. కంసుడు యాదవులపై ద్వేషము పెంచుకుని వారిని వేధించుచుండెను. ఉగ్రసేనుడు యదు, భోజ, అంధక రాజ్యములను పాలించుచుండెను. తన తండ్రిని అణచి కారాగారములో నుంచుటకు కంసుడు సంకోచించకుండెను. అప్పటి నుండి కంసుడు నిరంకుశముగా రాజ్యము సంతటిని యేలుచుండెను.

మగధరాజైన జరాసంధుడు తన పుత్రికలను కంసునకిచ్చి వివాహము చేసెను. అందుచేత అతి శక్తిమంతులైన రాజుల సహాయసంపత్తులు కంసునకుండెను. అట్టి ప్రముఖులలో కొందరు: జరాసంధుడు, ప్రలంబుడు, బకుడు, చాణూరుడు, తృణావర్తుడు, అఘాసురుడు, ముష్టికుడు అరిష్టుడు, ద్వివిధుడు, పూతన (యామె స్త్రీ), కేశి, ధేనుకుడు. జరాసంధుడు తప్ప మిగిలిన వారందరూ అసురులు. వీరు కాక అనేకులు రాజులు

కంసునితో స్నేహపూర్వకముగా నుండిరి. కంసుడు వేధించిన యాదవులు కురు, పాంచాల, కేకయ, సాళ్వ, విదర్భ, నిషధ, విదేహ, కోసల రాజ్యములలో ఆశ్రయము పొందిరి. కొంతమంది యాదవులు కంసుని రాజ్యములోనే యుండి అతనికి అనుకూలముగా వర్తించుటే రాజకీయముగా తెలివైన పనియని భావించిరి. దేవకి మొదటి ఆరుగురు పుత్రులు పుట్టిన వెంటనే కంసుని చేత మరణించిరి. దేవకి యేడవ గర్భము ధరించెను. ఆదిశేషుడు దేవకి గర్భములో ప్రవేశించెను. అతనిని గర్భమందు ధరించిన తల్లి దేవకికి ఆనందమును దుఃఖమును ప్రాప్తించునట్లు చేసెను.

ఈ లోకములో అధర్మమున కంతము కలిగించుటకు సమయము ఆసన్నమైనదని నారాయణుడు నిశ్చయించుకొనెను అతడు యోగమాయను పిలిచి యిట్లు ఆదేశించెను ''దేవీ! గోపాలురను పాలించు నందుడున్న గోకులమునకు నీవు తక్షణమే వెళ్ళుము. అచ్చట వసుదేవుని భార్య రోహిణి కలదు. కంసునికి భయపడి వసుదేవుని యితర భార్యలు బయటకు రాకుండ లోపలనే యుండిరి. నా ఆదేశముపై నా అంశమైన ఆదిశేషుడు దేవకి గర్భమున ప్రవేశించెను. నీవు వెళ్ళి దేవకి గర్భము నుండి ఆ శిశువును తీసి రోహిణి గర్భమున ప్రవేశపెట్టుము. తరువాత దేవకి గర్భమున నేను జన్మించెదను. అదే సమయములో నీవు యశోదానందులకు జన్మించెదవు. ఈ గొప్ప సంఘటన చేత భవిష్యత్తులో నీవు ఈశ్వరిగా సంతానము లేని వారికి సంతానమొసగి, వారి కోర్కెలను తీర్చి ప్రసిద్ధి పొందెదవు. పురుషులు నిన్ను ధూప, దీప, నైవేద్యములతో పూజించెదరు నీకు దేవాలయములు నిర్మించి, అనేక పేర్లతో — దుర్గ, భద్రకాళి, విజయ, వైష్ణవి, కుముద, చండిక, కృష్ణ, కన్నిక, మాయ, నారాయణి, ఈశాని, శారద, అంబిక — నిన్ను కొలిచెదరు.

''దేవకి గర్భము నుండి రోహిణి గర్భమునకు మారిన శిశువు సంకర్షణుడను పేరు దాల్చును. మరియు లోకములో వందరినీ ఆకర్షించుటచే 'రాము'డనియు, చాల శక్తిమంతుడగుటచే 'బలు'డనియు కూడ పిలుతురు

యోగమాయ నారాయణుని వద్ద సెలవు తీసుకుని యీ భూలోకమునకు దిగి వచ్చెను. దేవకికి మైకము కమ్మెను. ఆమె గర్భము నుండి శిశువును మార్చుట ఆమెకు తెలియకనే జరిగిపోయెను. మరునాటి రోజు ప్రజలు, జన్మించక ముందే శిశువు గతించెనని తలపోసిరి. కంసుడు కూడ యీ విషయము వినియుండెను. సంకర్షణుడు రోహిణి గర్భములో పెరుగుచుండెను

149 శ్రీకృష్ణ జననము

పరమాత్మ, అందరికీ ఆశ్రయుడు అయిన నారాయణుడు వసుదేవుని మనస్సులో ప్రవేశించెను. వసుదేవుని వదనమందు ప్రకాశవంతమైన తేజస్సును చూచి ప్రజలు అచ్చెరువందిరి. అతని మనస్సు నారాయణునకు నివాసమగుటచే మిట్టమధ్యాహ్నపు సూర్యుని వలె వసుదేవుడు ప్రకాశించుచుండెను.

మూర్తీభవించిన మంగళస్వరూపము, యీలోక వైభవ సంపదం సారము, పరమాత్మ, ప్రతి జీవియందు, జడపదార్థములందు ఆత్మగ నుండు నారాయణుడు దేవకి గర్భములో ప్రవేశించెను. దేవతలకు దేవుడైన నారాయణునికి తల్లి కాగలగు మహాభాగ్యము దేవకికి కలిగెను. చంద్రు డుదయించబోవు తూర్పు దిశవలె

ఆమె అందముగా గోచరించెను. ఆమె రూపము తేజస్సుతో విండెను. కావి ఆమె కంసుడు చెరనుంచుటచే లోకులు వానిని చూడలేకుండిరి. మట్టిపాత్రలో నుంచిన దీపపు జ్యోతిని కాంచలేనట్లు, లోకులు ఆమె తేజస్సును వైభవమును కాంచలేకుండిరి. ఇతరులకు విద్యను గరపక, తాను మాత్రమే విద్వాంసుడనని భావించు పండితుని మనస్సులో చిక్కుపడిన చదువుల సరస్వతివలె, దేవకి తేజో వైభవములు చెరలో చిక్కువడి యుండెను.

ఆమె అద్వితీయమైన ప్రకాశముతో నున్నట్లు కంసుడు తెలుసుకొనెను. ఆమె గర్భమున నారాయణుని ధరించి యుండుటచే, ఆమె నివసించుచున్న గృహము ఒక విచిత్రమైన వెలుగుతో ప్రకాశించుచుండెను. ఆమె పెదవులందు అందమైన చిరునవ్వు కంసుడు చూచి తనలో తానిట్లనుకొనెను. ''దేవకి యింతకు ముందెన్న డును యిట్లు లేదు. పుట్టబోవు శిశువు ఆమె యింత శోభాయమానముగా నుండుటకు కారణమని నాకు తోచుచున్నది. నారాయణుడే ఆమెకు జన్మించనున్నట్లున్నది. అందుకే ఆమె యింత అందముగ అగుపించుచు న్నదని తోచుచున్నది. నేను తగిన జాగ్రత్తలను తీసుకొనవలసి యున్నది. లేకున్న అతడు (నారాయణుడు) చెప్పినట్లు జేయగలడు! మరణించుట నాకిష్టము లేదు. ఆమె నిప్పుడు సంహరించగలను. కావి ఆమె స్త్రీ, మరియు నాకు సోదరి, గర్భము ధరించియున్నది. ఇంతవరకు నేను చేసిన ప్రతి శిశుహత్య క్షమించరాని నేరమే. ఈమె నిప్పుడు నేను సంహరించినచో లోకము నన్ను విందించును. నా కీర్తిని, సంపదను, ఆయుస్సును యీ పాపము హరించును. ఘోరకృత్యములు సలుపుచు జీవించు వ్యక్తి నడపీనుగుతో సమానము కదా? ప్రతికి యుండగా ప్రజలు అతనిని శపింతురు. మరణించిన తర్వాత అతడు 'అంధతమస్సు' అను నరకమున కేగును''.

కంసుడు సోదరిని సంహరించు ఆలోచన విరమించెను. శిశువు జన్మించువరకు వేచియుండుటకు నిశ్చయించుకొనెను. పుట్టబోయే శిశువును గురించియే అత డాలోచించుచుండెను. ఆ ఆలోచనలు తప్ప యితర ఆలోచనలు అతనికి కలుగకుండెను. ఆసనముపై కూర్చొనుటకు ముందు అకస్మాత్తుగా ఆ ఆసనముపై శిశువును చూచినట్లు భ్రమ చెందుచుండెను. తనకు తాను యిట్లు చెప్పుకొనుచుండెను. ''ఆసనముపై నున్న శిశువుపై నేను కూర్చొనబోతిని! ఎంత ఘోరము!'' అట్లే పరుండబోవునపుడు పరుపుపై శిశువును చూచినట్లు భ్రమ చెందును. వెంటనే దూరముగా జరిగి నిలుచుండును. చూపు క్రిందకు దించినపుడు పాదములవద్ద శిశువున్నట్లు ఉలికిపడుచుండును. భోజనము చేయుటకు కూర్చొనినచో కంచములో ఆహారమునకు బదులు శిశువును గాంచును. విసుగుతో లేచిపోయి, దూరముగా నడచివెళ్ళును. ప్రతి కదలిక యందు శిశువు తనకు యెదురు వచ్చుచుండెనని కంసుడు తలపోసెను. కంసునికి యీ లోకమంతయు నారాయణుడు కేవల మొక శిశు రూపములో సర్వత్ర వ్యాపించియున్నట్లు తోచెను.

సమయము దగ్గర పడుచుండెను. బ్రహ్మ, ఈశ్వరుడు, దేవతలు దేవకి సమక్షమునకు వెళ్ళి చేతులు జోడించి భగవంతుని స్తుతించిరి. వారిట్లనిరి. ''దేవా! నీకు మా ప్రణామములు. మమ్ములను రక్షించుటకు అనేక సందర్భములలో అనేక రూపములు దాల్చితివి. నీవు మత్స్య, కూర్మ, వరాహ, నృసింహ, వామన, పరశురామ, రామ, హయగ్రీవ, యజ్ఞ, కపిల అవతారములు ధరించితివి. అనేకమైన యితర రూపములు కూడ నీవు ధరించినావు. ఈ భూమి నీ సహాయము కోరుచున్నది. ఈ లోకమును దుష్టుల బారి నుండి రక్షింపుము. మేము నీకు నమ్రులమై నమస్కరించుచున్నాము''.

తరువాత వారు దేవకితో యిట్లనిరి. ''నీవు సాక్షాత్తు నారాయణునికి తల్లివి కానున్నావు. నీవు మహా భాగ్యశాలివి. నీకు యిదివరకే ఆదిశేషుడు జన్మించెను. ఇపుడు నీకు పుట్టబోవు శిశువు లోకరక్షకుడు కాగలడు.

వీవు కంసుని గురించి భయము చెంద నవసరము లేదు. అతనికి తుది దినములు సమీపించినవి''. ఆమెను సమాధానపరచి ఆమెలో ఉత్సాహమును కలిగించిన తర్వాత బ్రహ్మాది దేవతలు విష్ణుమించిరి.

శుభ సమయము యేతెంచెను. ఆరు ఋతువుల అందము ఆ సమయమున మేళవించెను. గ్రహములు నక్షత్రములు వాటి స్థానముల నుండి లోకమునకు శాంతిని ఆనందమును అందించెను వాలుగు దిక్కులు నిర్మలముగా నుండెను. రోహిణి నక్షత్రము ప్రవేశించెను. ఈ నక్షత్రము ప్రజాపతి అధీనములో గలదు ఆకాశము నిర్మలముగా నక్షత్రములతో ప్రకాశించుచుండెను వదీ జలములు స్వచ్ఛముగా తీయగా నుండెను సరస్సులన్నియు పద్మములతో ఉత్పల పుష్పములతో నిండియుండెను. వృక్షములు పుష్పములతో అలంకరించి నట్లుండెను. చల్లగా వీచు వాయువులు కుసుమ సువాసనలను వెదజల్లుచుండెను బ్రాహ్మణులు రగిల్చిన అగ్నిహోత్రము పాగలేక మండుచుండెను. శాంతి, ప్రశాంతత యీ భూమి అంతట వ్యాపించెను. మానవుల మనస్సులు హాయిగా నుండెను. కంసు డొక్కడు మాత్రమే అశాంతితో నుండెను స్వర్గమున దివ్యదుందుభులు మ్రోగెను. కిన్నెర గంధర్వులు గానము చేయుచుండిరి. సిద్ధ చారణులు స్తోత్రమంత్రములు పఠించుచుండిరి. అప్సరసలు ఆనందముతో నాట్యము చేయుచుండిరి. దేవతలు, ఋషులు, పుష్పవర్షము కురిపించిరి. సముద్ర ఘోషవలె ఆకాశమందు మబ్బుల నుండి ఉరుముల శబ్దము వినిపించెను అది అర్ధరాత్రి సమయము ఆ ముహూర్తము అభిజిత్తు. వసుదేవుని భార్య దేవకికి, అందరి హృదయములలో వసించే నారాయణుడు జన్మించెను

తూర్పు దిక్కున చంద్రుడు ప్రకాశములో ఉదయించినట్లు, నారాయణుడు దేవకి గర్భము నుండి ఉదయించెను.

150 శ్రీకృష్ణుని గోకులమునకు గొనిపోవుట

వసుదేవుడు పుట్టిన శిశువును చూచి ఆశ్చర్యముతో అచ్చెరువొందెను ఆ శిశువు సామాన్యమైన శిశువు కాదు. నారాయణుడే సహజ స్వరూపములో నుండెను వసుదేవునకు తన చేతులలో మున్న శిశువు నారాయణుడుగా నగుపించెను. అతడు పద్మముల వంటి నేత్రములను, చతుర్భుజములును, వాలుగు చేతులలో శంఖ చక్ర గదా పద్మములు నుండుట జూచెను ఆ శిశువు వక్షస్థలముపై శ్రీవత్సమను పుట్టుమచ్చను వసుదేవుడు గాంచెను. శిశువు మెడయందు కౌస్తుభమణి ప్రకాశించుచుండెను. పీతాంబరము ధరించియుండెను నల్లని మేఘమువలె నున్న ఆ శిశువు తన కిరీట కాంతులను పరిసరములకు ప్రసరింపచేసెను. మకర కుండలములు శోభను చేకూర్చుచుండెను. వసుదేవుడు వైభవోపేతమైన ఆ రూపమును రెప్పవాల్చక చూచుచుండెను. అతని కమలు శిశువు సౌందర్యమును గ్రోలుచున్నట్లుండెను ఇంతలో వసుదేవుడు ఆ పుట్టిన శిశువుకు తాను తండ్రినని తలచి, క్షత్రియుడగుటచే సంప్రదాయము నమసరించి చేయవలసిన విధులను జరుపవలెనని తలపోసెను పవిత్ర నదీజలములో స్నానము చేసి, వేయిమంది బ్రాహ్మణులను పూజించి, వేయి గోవులను దానమిచ్చెను. ఇదంతయు మానసికముగా చేసెను; తగిన సమయములో యిట్లు చేసెదనని తన మనస్సులోనే వాగ్దానము చేసెను

వసుదేవుడు శిశువును భూమిపై పరుండబెట్టెను. చేతులు జోడించి వినయముతో పరమపురుషు నిట్లు ప్రార్థించెను. ''అనంత దయాస్వరూపుడవైన నీవు యీ పేద భూమిపై మా యిద్దరకు మానవ రూపములో జన్మించితివి. ఉద్వేగము చేత నెరవులు రాటి మాటలు రచ్చోటలేదు. ఇకమీద నేనెంత మాత్రము దురదృష్టవంతుడను కాను. మావలులందరిలో నేను గొప్ప అదృష్టవంతుడను. నా భార్య సాక్షాత్తు భగవంతునికి మాతృమూర్తి కాగలిగినది. మాయందు నీకున్న కృపకు ధన్యవాదములు''.

ఆ తర్వాత దేవకి యిట్లనెను. ''నీవొక్కడవే సర్వమూ అయింపజేయగలవు. నీవు మాయందు దయదలచి, యీ కంసుని నిరంకుశత్వము నంతము చేయుము. కంసుడు నిన్ను యీ రూపములో చూచునట్లు చేయకుము; యీ రూపము దర్శించుటకు పరమయోగులు అనేక సంవత్సరములు తపస్సు చేయుదురు; చాల కొద్దిమందికి మాత్రమే యీ రూపమును గాంచు అదృష్టము లభించెను. నీ యీ దివ్యరూపము నావంటి సామాన్యుల నేత్రములు చూచుటకు కాదు. వైభవోపేతమైన యీ రూపమును దాచివేయుము. నీ జన్మము ఒక విధముగా నన్ను విచారగ్రస్తను చేయుచున్నది. ఇతర తల్లులవలె నిన్ను నా వద్దనే యుంచుకొనలేను. ప్రభూ! ఇన్ని సంవత్సరములుగా నాకు కలిగిన పుత్రులను కంసు డేవిధముగా సంహరించెనో నీకు తెలుసును. ఇప్పుడు కూడ నీవు జన్మించిన వార్త అతని కంది యుండవచ్చును. కుడిచేతియందు కత్తిని చేపట్టి అతడు వెంటనే యిక్కడకు వచ్చుచుండవచ్చును. అతడు నిన్ను యీ రూపములో చూడకుండుగాక. ఈ రూపమును చూచుట కతడు అనర్హుడు''. అంత భగవంతుడు దేవకితో నిట్లనెను. ''దేవకీ! నీవు స్వచ్ఛమైన స్త్రీవి. ఇంతకు ముందు జన్మలో నీవు స్వాయంభువమను సంతతిలో పృశ్నియను పేరుతో జన్మించితివి. ఈ వసుదేవుడు వెనుక జన్మలో 'సుతపుడు' అను పేరుతో వెలసెను. ప్రజాపతి ఆదేశించగా మీరిరువురూ పుత్రోత్పత్తి గావించి, ఆ తర్వాత అతి దీర్ఘ తపస్సు చేసిరి. నీ మనస్సు కేవలము నాయందు మాత్రమే లగ్నమైయుండెను. పన్నెండు వేల సంవత్సరములు నీ తపస్సు కొనసాగెను. నీ భక్తికి మెచ్చి యిదే రూపములో నీకు దర్శన మిచ్చినాను. వరమడుగమని మీకు చెప్పితిని. ఆ క్షణములో మీరు మాయచేత భ్రమలో పడిరి. అంత తీవ్ర తపస్సు ఆచరించిన తర్వాత బంధ విముక్తి అనగా మోక్షమును కోరియుండవలసినది. కాని మీరు నేను పుత్రుడుగా జన్మించవలెనని కోరిరి. ఆ తర్వాత మీరు భౌతికానందములో మునిగి యుండగా కొంత కాలమునకు మీకు నేను జన్మించితిని. నన్ను పృశ్నిగర్భుడను పేరుతో పిలిచెడివారు. సద్గుణములచేత నేను ప్రసిద్ధి పొందినాను. ఆ తర్వాత మీరు అదితి కశ్యపులుగా జన్మించి ఖ్యాతి పొందిరి. తిరిగి నేను మీకు పుత్రుడుగా జన్మించి ఉపేంద్రుడను పేరుతో పెరిగి, బలి యజ్ఞము నాపి వామనుడుగా పేరు గాంచితిని. ఇప్పుడు మీకు మూడవసారి జన్మించినాను. నారాయణుడు మీకు మరల మరల పుత్రుడుగా జన్మింతునని యిచ్చిన మాటను బుజువు పరచుటకే నేనీ రూపము ధరించితిని. నా నిజస్వరూపము చూడకుండినచో, యీ ప్రపంచపు మాయలో పడి మోక్షమును పొందక యుందురు. ఇప్పుడు నేను మీ కుమారుడనని తలచినప్పటికిని, నేను పరబ్రహ్మమునని గ్రహింపుడు. ఈ జన్మ తరువాత మీకు మోక్షము లభించును. అది నిశ్చయము''.

దేవకీ వసుదేవులు దివ్యమంగళ రూపములో నున్న ఆ శిశువును చూచుచుండగనే, ఆ రూపము అదృశ్యమై సాధారణ మానవ రూపము ధరించెను. మాతనముగా జన్మించిన శిశువును తీసుకువెళ్ళి గోకులములో నందుని యింట విడిచి రావలసినదని వసుదేవుని ఆదేశించెను. తిరిగి వచ్చునపుడు నందుని భార్య యశోద ప్రసవించిన శిశువును తీసుకురావలసిదని గూడ వసుదేవునికి ఆదేశము. దేవకీ వసుదేవులు యీ కార్యమునెట్లు చేయవలెనో యని యోచించుచుండిరి. ఎందుకనగా కారాగార ద్వారము లన్నియు మూసియున్నవి. మరియు ప్రతి

ద్వారము వద్ద ద్వారపాలకులున్నారు దేవకికి శిశువు జన్మించునని తెలిసినప్పటి నుండి కంసుడు కారాగార మందలి ద్వారపాలకులను రెట్టింపుచేసెను

వసుదేవుడు శిశువును ఒక వెదురు బుట్టలో పెట్టి దానిపై తన యుత్తరీయము గప్పెను బుట్టను చేతితో పట్టుకుని యేమిచేయుటకు తోచక నిస్సహాయముగా తాళము వేసిన ద్వారము వంక చూచుచుండెను

ఇంతలో అతడొక విచిత్రము గాంచెను. తాళములు తమకు తామె వీడ్వడి ద్వారములు తెరుచుకొనెను. దేవకీ వసుదేవులు యీ అద్భుతము చూచి ఆశ్చర్యము చెందిరి. వసుదేవుడు ద్వారము వద్దకు నడచి వెళ్ళెను. ద్వార పాలకులు గాఢముగా నిద్రించుచుండుట జూచెను. సునాయాసముగా వసుదేవుడు బుట్టను తలపై పెట్టుకుని నడిచివెళ్ళి యమునా నదీతీరము చేరెను ఆకాశమంతయు నల్లని మేఘములతో దట్టముగా నుండెను కుంభవృష్టిగా వర్షము కురియుచుండెను పొంగుచున్న నదిని యెట్లు దాటవలెనా యని వసుదేవుడు తలంచుచుండెను. భగవంతునిపై భారము వేసి బుట్టను తలపై పెట్టుకుని నదిని దాటుట కుద్యమించెను అతనికి తెలియకుండ, ఆదిశేషుడు అతని ననుసరించెను. తన వేయి పడగలతో వర్షము నుండి శిశువును రక్షించుచుండెను కుండపోతగా కురియుచున్న వర్షము వలన యమునా నది పొంగుచుండెను. కాని శ్రీరామచంద్రుడు సముద్రమును దాటి లంకను చేరుటకు సముద్రుడు సహాయపడినట్లుగా, ధారా వర్షమునకు కారకుడైన ఇంద్రుడు స్వయముగా, వసుదేవుడు నదిని దాటుటకు వీలుగా, మార్గము కల్పించెను.

భగవంతుని ఆదేశము మేరకు గోకులము చేరుకొనెను తిన్నగా నందుని గృహమునకు వెళ్ళి నందుని భార్య యశోద గదిలోనికి ప్రవేశించెను ఆమె ప్రక్కనే శిశువు పరుండి యుండుట వసుదేవుడు చూచెను తాను బుట్టలో తెచ్చిన శిశువును యశోద ప్రక్కన పరుండబెట్టి, యశోద వద్దనున్న శిశువును తీసుకుని బుట్టలో పెట్టెను ఆ శిశువు బాలిక గోకుమంతయు గాఢ నిద్రలో నుండెను

వసుదేవుడు తిరిగి మధుర వచ్చి కారాగారములో ప్రవేశించెను. తాను తీసుకువచ్చిన బాలికను దేవకి ప్రక్కన పరుండబెట్టెను కారాగారము తలుపులు మరల తమకుతాము మూసుకొని యుండుట కనుగొనెను. సంకెళ్ళను తన చేతులకు తగిలించుకొనెను కంసుని రాకకై వారు యెదురు చూచుచుండిరి.

151 విష్ణుమాయ

నూతనముగా జన్మించిన శిశువు రోదనముతో రాజసౌధములో అందరు నిద్ర నుండి లేచిరి ద్వారము వద్ద నున్న కావలివారు పరుగెత్తుకుని వెళ్ళి కంసునితో యిట్లనిరి. ''ప్రభూ! దేవకీదేవి శిశువును ప్రసవించెను మీకు యీ వార్త తెలుపుటకై వెంటనే వచ్చితిమి''

కంసుడు పరుపుపై పరుండి నిద్రించుటకు ప్రయత్నించుచుండెను. అతడు చాల రోజుల నుండి సరిగా నిద్రపోవుటలేదు, నిద్రాదేవి అతడివి యెన్నడో వదలిపెట్టెను. దేవకికి శిశువు జన్మించెనని వినినప్పటి నుండి అది అష్టమ శిశువు అగుటచేత కంసునికి శాంతి లేకుండెను తన సోదరి చుట్టూ ఒక విచిత్రమైన ప్రకాశమును చూచినప్పటి నుండి, ఆమెకు కలుగబోవు శిశువు తన మృత్యువుకు కారణమగునని తెలుసుకొనెను. అప్పటి

నుండి అతనికి నిద్ర లేకుండెను. శిశువు జన్మించినదని విని నంతనే కత్తి తీసుకుని వడివడిగా దేవకి వసుదేవులున్న కారాగారమునకు వెళ్ళెను

కంసుని రాకను దేవకి చూచెను మృత్యుదేవత తనవైపుగా వచ్చుచున్నట్లు ఆమె భావించెను. కంసుని ముఖము అతి భయంకరముగా నుండెను ఆమె సోదరుని పాదములపైబడి యిట్లనెను ''అన్నా! దయచేసి యీ శిశువును చంపక వదలిపెట్టుము. నాకు పుట్టిన యీ శిశువు బాలిక యగుటచేత విడిచిపెట్టుము. నాకు యిది వరకు పుట్టిన పుత్రుల నందరినీ నీకు యిచ్చితిని వారిని చంపివేసినావు కాని యీ శిశువు బాలిక ఒక అమాయిక బాలిక నిన్నేమి చేయగలదు? నిన్ను భయభ్రాంతుని గావించిన ఆకాశవాణి పలుకులు యీ బాలిక వలన నెరవేరవని నా దృఢ నమ్మకము ఆమెను విడిచిపెట్టుము. స్త్రీ హత్య మహాపాపము. అట్టి నేరము చేయవద్దు ఒకప్పుడు నేను నీకు అత్యంత ప్రియ సోదరిని ఆ ప్రేమను పురస్కరించుకుని నిన్ను నేను అభ్యర్థిస్తున్నాను ఈ శిశువును నాకిమ్ము'' దేవకి శిశువును గుండెలకు గట్టిగా హత్తుకుని యుండెను. ఆమె కనుల నుండి కారు నీటితో ఆ శిశువు స్నానము చేయుచున్నట్లుగా నుండెను

దేవకి ప్రార్థనలు చెవిటి వాని ముందు శంఖమూదినట్లయ్యెను కంసుడు ఆవేశ పూరితుడయ్యెను మృత్యు భయము అతనిని మృగముగా చేసెను తన సోదరి మృదుహస్తముల నుండి శిశువును బలాత్కారముగా లాగెను. శిశువు లేత కాళ్ళను ఒక చేతితో పట్టుకుని అక్కడ ఉన్న రాతికి గట్టిగా కొట్టుటకు ప్రయత్నించెను

ఆ శిశువు (విష్ణుమాయ) అతని చేతి పట్టును తప్పించుకుని ఆకాశమున కెగిరిపోయెను. సంభ్రమాశ్చర్యము లతో అందరును పైకి చూచుచుండిరి అందరును ఆకాశములో దేవి రూపము గాంచిరి. ఆమె యెనిమిది చేతులు వివిధములైన ఆయుధములను ధరించి యుండెను. ఆమె మెడలో పువ్వుల దండను ధరించెను ఆమె మెడలో, భుజములపై, పాదములందు ధరించిన మణులు ప్రకాశించుచుండెను ఆమె విల్లు, త్రిశూలము, అమ్ములు, కత్తి, శంఖము, చక్రము, గద పట్టుకుని యుండెను ఆమె చుట్టును సిద్ధచారణ గంధర్వ కిన్నరులు, అప్సరసలు చేరి పూజించుచుండిరి. ఆకాశము నుండి దేవి కంసునితో యిట్లు పలికెను ''ఓరీ మూర్ఖుడా! నన్ను చంపుటకు నీవు ప్రయత్నించుట యెంత తెలివి తక్కువ! నన్ను చంపి నీవు యేమి సాధించగలవు? నీ పురాతన శత్రువు, నిన్ను చంపుటకు శిశువుగా జన్మించి యున్నాడు అమాయిక ప్రజలను అకారణముగా చంపకుము'' ఆమె అదృశ్యము కాగా భూమి అంతయు చీకటియయ్యెను.

విష్ణుమాయ పలుకులు, జరిగిన విచిత్ర సంఘటన కంసునిపై అపూర్వ ప్రభావము కలిగించెను. దేవకీ వసుదేవులపై కక్ష వహించినందుకు తనపై తనకు అసహ్యము కలిగెను పశ్చాత్తాపముతో కంసుడు స్వయముగా తన చేతులతో దేవకీ వసుదేవుల చేతులకు కాళ్ళకు కట్టిన గొలుసులను విప్పివేసి, వారితో యిట్లనెను ''సోదరీ! వసుదేవా! ఇంతవరకూ మీ యెడల నేను క్రూరముగా ప్రవర్తించినందుకు నేను చాల విచారించుచున్నాను నా స్వార్థ ప్రేమ నన్ను రాక్షసుడుగా మార్చి మీ పుత్రులను చంపునట్లు చేసినది. నా హృదయములో కరుణ, ప్రేమ అంతరించెను భవిష్యత్తు నూహించుటకే నాకు భయముగా నున్నది నేను మరణించిన తర్వాత ప్రత్యేకమైన నరకము నా కొరకు యెదురు చూచుచుండ వచ్చును నేను శిశుహత్యా పాతకుడను''

కొంతసేపు మాట్లడక యూరకుండి తిరిగి కంసుడిట్లనెను. ''మానవులు తమ స్వార్థ ప్రయోజనము కొరకు అనత్యము పలుకుదురని నేనెరుగుదును కాని యింతవరకు దేవతలు అసత్యము లాడగలరని నే నెరుగను. ఆకాశవాణి పలుకులు సత్యమని భావించి నా సోదరి పుత్రులమ చంపినాను. దేవకీ! నన్ను క్షమింపుము

గతించిన నీ బిడ్డల కొరకు విచారించకుము. ఈ భౌతిక శరీరము అశాశ్వతము. ఇది ఒక మట్టి పాత్రవంటిది. మట్టిపాత్ర పగులగానే రూపము కోల్పోవును. అదే విధముగా యీ శరీరము మరణము తర్వాత శిధిలమై రూపము పోగొట్టుకొనును. కాని యీ శరీరములోని ఆత్మ పాత్రలోని గాలివలె యెన్నటికిని నశించకుండును. ఇక్కడ విచారించుటకు తావులేదు. జ్ఞానులు జనన మరణములను సంసార చక్రమునకు విచారింపరు. బ్రహ్మము సత్యమని తెలియని అజ్ఞానులు అహంకారముచేత భ్రాంతి చెందుదురు. అట్టి అజ్ఞానులు ఆత్మయు శరీరము ఒకటే యని భావింతురు. ఈ భూమిపై అజ్ఞానులు వివాహము చేసుకుని సంతానము పెంపొందించుకొని సుఖదుఃఖమయమైన సంసార జీవితము గడపుచుందురు. పుత్రులు కలిగినపుడు సంతోషించుచు, మరణించిన పుడు దుఃఖించుచు జీవించెదరు. మాయలో చిక్కుకుని యున్నంతవరకు సత్యమును తెలియక విచారములో మునిగి జీవించుచుందురు.

''కాని మీరిద్దరును అట్లు కాదు. ఈ భూమిపై పుట్టు ప్రతి జీవి పూర్వ జన్మలో చేసిన కర్మ ఫలితముగా జన్మించుచున్నాడని మీరెరుగుదురు. అజ్ఞానులు అజ్ఞానముచేత యెవరో చంపుటచేత వారు చనిపోయిరని తలంచెదరు. అది సరియైనది కాదని మీకు బాగుగా తెలియును. కాబట్టి మీవంటి ఉత్తమ జ్ఞానులు ఉదార బుద్ధితో పాపాత్ముడైన యీ కంసుని క్షమింపవలెను''. కనుల వెంట అశ్రువులు కారుచుండగా కంసుడు చెరలోనున్న దేవకీ వసుదేవుల కాళ్ళపైబడి వారి చేతులను తన చేతిలోనికి ఆప్యాయముగా తీసుకొనెను.

ఉదార స్వభావులైన దేవకీ వసుదేవులు, కంసుడు నిజముగా పశ్చాత్తాపము చెంది విచారించుచున్నాడని భావించిరి. అతనిని లేపనెత్తి, అతని అక్రమ కృత్యములను యెన్నడో మరిచినామని చెప్పిరి. దేవకి నవ్వుచు కంసునితో యిట్లనెను. ''అన్నా! నీవన్నది సత్యము. అజ్ఞానులు, ఆత్మ సత్యము నెరుగని వారు మాత్రమే యెడబాటుకు దుఃఖించెదరు. నత్యానత్య విచక్షణ జ్ఞానము కలుగనంతవరకు విచారము, దుఃఖము, భయము, ద్వేషము, దురాశ, లోభము, అహంకారము మున్నగు దుర్గుణములు మానవుల హృదయములందు విండియుండును. ఈ దుర్గుణములు వారి వివేక శక్తిని హరించి గుడ్డివారిని జేయును. ఒక వ్యక్తి మరొకరిని ద్వేషించినచో, తన్ను తాను ద్వేషించినట్లే యగును. ఏలయనగా ద్వేషమునకు గురియైన వానియందు ద్వేషించువానియందు నున్న ఆత్మ ఒక్కటే. ఈ సత్యము గుర్తించిన వారు దుఃఖ ప్రపంచమున తగుల్కొనరు''

దేవకీ వసుదేవుల ఔదార్యము క్షమాగుణము కనుగొనిన కంసుడు తాను యెంత అల్పుడైనదియు గ్రహించి, వారి వద్ద సెలవు తీసుకుని తేలికయైన హృదయముతో తన సౌధమునకు తిరిగి వచ్చెను.

152 కంసుని ప్రచారము

నల్లని మేఘములతో దట్టముగా మున్న ఆకాశమందు సూర్యుని గాంచుట సాధ్యముకాదు. మధ్యమధ్యలో మబ్బులు కొద్దిగా వీడినప్పుడు సూర్యరశ్మిని గాంచవచ్చును. కాని తిరిగి మబ్బులు ఆవరించి చీకటి వ్యాపించిన తర్వాత, సూర్యరశ్మి ఒక జ్ఞాపకముగా మిగిలి త్వరలో అంతరించును. కంసుని తీరు అదే విధముగా నుండెను. ఉత్తములైన, నారాయణుడు తల్లిదండ్రులుగా నెంచుకున్న, దేవకీ వసుదేవుల సమక్షములో నున్నపుడు, కంసునికి వారి సద్గుణములంటి జీవిత సత్యమును తెలుసుకొనినట్లు భావించెను. మరియు జీవితము

అశాశ్వతమనియు, అన్ని జీవులలో ప్రకాశించు ఆత్మ ఒకటే యనియు కూడ గ్రహించెను.

వారి సమక్షము నుండి వెళ్ళిన కంసుని మనస్సు ఆకాశము మేఘావృతమైనట్లు, చీకటితో నిండి యుండెను మరుచటి రోజు మంత్రులను పిలిపించి, కారాగారములో జరిగిన విచిత్ర సంఘటనలను, విష్ణుమాయ పలుకులను వారికి వివరించెను

దైవద్వేషులు, అజ్ఞానులు, మూఢులు, గర్వోన్నతులు అయిన మంత్రులు ఆవేశముతో తీవ్రముగా వ్యాఖ్యానించిరి వారు అనేక సూచనలు చేసిరి. వారిట్లనిరి. ''ఎచ్చటనో రహస్యముగా శిశువును దాచి వేసిరమట స్పష్టము. బహుశః మధురా నగరము వెలుపల దాచి యుంచవచ్చు. గ్రామ శివారులలో గోపాలకులు జీవించు ప్రదేశములో దాచి యుండవచ్చును సంవత్సరములోపు శిశువులందరినీ హతము చేసినచో యీ సమస్య తీరగలదు దేవతలు నీకెట్టి ప్రమాదము కల్పించలేరు నీ చేతులలో వారు పలుమార్లు అపజయము పొందిరి నీ పేరు వినినంతనే గడగడ వణకి పారిపోవుదురు నీకు బద్ధ శత్రువైన నారాయణుడు నిన్నేమి చేయగలడు? అతడెప్పుడును దాగుకొని యుండును. ఎదురుగా వచ్చి ముఖాముఖి యుద్ధము చేయుటకు సంకోచించును. మహాదేవుడు నగము మగవాడు అతడు విన్నేమి చేయగలడు? వీరిద్దరికంటె బ్రహ్మదేవుడు అల్పుడు. నీ శక్తి ముందు ఇంద్రుని శక్తి మిక్కిలి తక్కువ యని నీకు తెలియును.

''అయినప్పటికిని మనము తగిన జాగ్రత్తలు తీసుకొనుట సమంజసము. లేతగా నున్నపుడే శత్రువులనే వేరులను పెరికివేయవలెను శరీరములో రోగము చోటు చేసుకున్నపుడు, అది యెట్లు సంక్రమించెనో దాని స్వభావమేమియో తెలుసుకుని దానిని నివారించుటకు తక్షణ చర్యలు తీసుకోవలెను మనము దానిని ఉపేక్షించినచో అది క్రమముగా పెరిగి శరీరింద్రియములను నశింపజేయును దానిని నిగ్రహించి అదుపులో నుంచకుండిన, కళ్లెములేని గుర్రము రథమును యిష్టము వచ్చినట్లు లాగిన విధముగా నుండగలదు.

''నారాయణుడు దేవతలకు ఆశ్రయుడు. స్వర్గమను వృక్షమునకు వేరు వంటి వాడు సనాతన ధర్మము యెచ్చట విలసిల్లునో అచ్చట అతడుండునని చెప్పుదురు ఈ సనాతన ధర్మము, వేద మంత్రపఠనము, గోపూజ, బ్రాహ్మణులు గావించు తపస్సు, యజ్ఞ యాగములు అను పునాదులపై నిలిచి యున్నది ప్రభూ! నారాయణుని నశింపజేయుటకు అత్యుత్తమమైన మార్గమేమనగా వేద ప్రచారము గావించు బ్రాహ్మణులను, తపస్సు చేయు ఋషులను, ఆశ్రమములోని నిత్యాగ్నిహోత్రమునకు అవసరమైన వెన్న, నెయ్యి నిచ్చు గోవులను సంహరించుట

''నారాయణుని వివిధ రూపములు గోబ్రాహ్మణ వేదములు, తపస్సు, సత్యవ్రతము, ఆత్మనిగ్రహము, ఇంద్రియ నిగ్రహము, ధ్యాన మననములు, కరుణ, ఓర్పు యాగము అని చెప్పుదురు. దేవతలు, మహాదేవుడు, ఇంద్రుడు నారాయణునకు ప్రియమైనవారు అతడు అసుర ద్వేషి. ఇది వరకు మేము నీకు చెప్పినట్లు దేవతలు, తదితరులు నీకు యెట్టి హాని చేయలేరు. నారాయణుని వలన మాత్రమే మనకు ముప్పు''.

మృత్యువను త్రాటిని మెడకు తగిలించుకుని అది పువ్వుల దండయని భ్రమించినట్లు, కంసుడు జన్మతః కలిగిన సద్గుణములను పూర్తిగా మరచిపోయెను. కంసుడు తన మంత్రులే శ్రేయోభిలాషులు, స్నేహితులు అని భావించుటచేత, వారు చెప్పిన వానిని మెచ్చుకొనెను. తక్షణమే అసురులను వాలుగు దిక్కులకు బంపి, బ్రాహ్మణులను వేధించి, యజ్ఞశాలలను ధ్వంసము చేయమని ఆజ్ఞాపించెను మృత్యువు త్వరలోనే సమీపించుచు

వ్వదని యెరుగక, అనురులు తమ కప్పగించిన కార్యమును సంతోషముతో నిర్వర్తించుచుండిరి. ఆయుః ప్రమాణము తగ్గిపోవుటకు, సంపదము గోల్పోవుటకు, కీర్తి ప్రతిష్ఠలను, భార్యా సుతులను పోగొట్టుకొనుటకు, నత్పురుషులకు హాని కలిగించుటకు మించిన శక్తిమంతమైనది వేరొకటి గలదా? దుష్ట కార్యములను నలుపుట కుత్సాహపడు దుష్టులకు యెవ్వరును సహాయపడలేరు.

153 భూలోక స్వర్గము

గోకులములో యశోదకు విష్ణుమాయ జన్మించినపుడు అందరును గాఢ నిద్రలో నుండిరి. వారికి యశోద ప్రసవించినదని మాత్రమే తెలియును. కాని ఆ శిశువు మగశిశువో, ఆడశిశువో తెలియలేదు. వసుదేవుడు వచ్చి శిశువులను మార్చిడి చేసి వెళ్ళిన తర్వాత గోకులవాసులు నిద్రనుండి లేచిరి వెంటనే నందునికి పుత్రుడు జన్మించెనను వార్త ప్రాకిపోయెను. గోకుల వాసులందరును శిశువును చూచుటకు నందుని యింటికి వచ్చిరి ఆచ్చట లోకాధిపతియైన నారాయణుడు తల్లి యశోద ప్రక్కన శిశువుగా పరుండియుండెను. యశోద చేతులో ఆ బిడ్డడు చిన్నగా నన్నగా నీలి కమలము వలె గోచరించెను. నందునకు బ్రహ్మానందము కలిగెను. అతనికి చంద్రునివంటి అందముగల పుత్రుడు కలిగెను. నందుడు బ్రాహ్మణులను పిలిపించి, దుష్టశక్తులను పారద్రోలుటకు వారిచే పవిత్ర మంత్రములను పరింపజేసి, వారికి విరివిగా దానము లొనగెను ఆ తర్వాత పుణ్యాహవాచనము, జాతకర్మ మొదలగు సంస్కారములను నూతముగా పుట్టిన బాలునికి యథావిధిగా జరిపించెను.

భూమి కాలమునే పునీతమగును; మానవ శరీరము పవిత్ర తీర్థములో స్నానమాచరించుటచే పావనమగును, మసి పట్టిన పాత్రలు చింతపండుతో శుద్ధము కాగలవు; తల్లి గర్భము నుండి వెలువడిన శిశువు జాతకర్మచే శుద్ధిపొందును; యాగములు చేయుటచే బ్రాహ్మణులు పవిత్రులగుదురు; దానము చేయుటచే సంపద సద్వినియోగ మగును, తపస్సు చేత ఇంద్రియ నిగ్రహము సాధ్యమగును; సంతృప్తి వలన మనస్సు నిశ్చలముగా మండును; ఆత్మవిద్య చేత ఆత్మ ప్రకాశించును.

గోకుల మంతయు పండుగ జరుపుకొనుచున్నట్లు ఉండెను. వారు రాజకుమారుడు పుట్టినంత ఆనంద ముతో నుండిరి ప్రతి గృహము అలంకృతమై యుండెను వీధులలో వన్నీరు జల్లిరి స్త్రీలు అందమైన రంగుల దుస్తులు ధరించిరి గోపికలు, గోపాలురు వీధులలో ఆనందముతో నాట్యమాడుచుండిరి. స్త్రీలు గంధపు వీరు గల వెండి పళ్ళెములను శిశువు యెదుట ముమ్మారు త్రిప్పి యిట్లనిరి. ''కలకాలము జీవించుగాక! ఎట్టి అరిష్టములు కలుగకుండు గాక!''

రోహిణికి కూడ కుమారుడు కలిగెను. ఆమె యశోదకు సోదరి కంసుని నిరంకుశము నుండి తప్పించుకొను టకు రోహిణి గోకులములో దాగియుండెను. కంసుడు యాదవులను, వారి భార్యలను బాధించుచుండెను. అక్క చెల్లెండ్రిద్దరూ వారి బాలురతో రాణులవలె గోకులమున గోపికల సమక్షములో ప్రకాశించుచుండిరి. రోహిణి కుమారుడు తెల్లగాను, యశోద కుమారుడు నల్లగాను ఉండిరి

154 పూతన

కంసుని రాజ్యములో నందుడు ఒక సామంతుడు. సామంతులందరు ప్రతి సంవత్సరము రాజుకు కప్పము చెల్లించుట విధి కప్పము చెల్లించవలసిన సమయము రాగా నందుడు మధురకేగెను. నందుడు మధుర వచ్చెనని తెలిసి వసుదేవుడు అతనిని చూచుటకు వచ్చెను వారిద్దరు అన్యోన్య స్నేహితులు. ఆప్యాయముగా ఒకరినొకరు కౌగిలించుకుని పరస్పరము కుశల మడిగి తెలుసుకొనిరి. ఆ తర్వాత వసుదేవుడు నందునితో యిట్లనెను. ''నీకు కుమారుడు కలిగెనని వినియున్నాను. నీవు చాల అదృష్టవంతుడవు. నీవంటి అదృష్టశాలివి చూచుట నా మహద్భాగ్యము. నీవు నాకు చాల ఆప్తమిత్రుడవు. కాని మనము కలుసుకొనుట చాల అరుదు. ఈ లోకములో ఒకరినొకరు ప్రేమించుకొనువారు, కలిసి ఒకచోట నుండ గోరువారు కోరు కోరిక చాల అరుదుగా నెరవేరును. మనము నదిలో నీటిపై తేలు చెక్క బల్లల వంటి వారము. కొంత కాలము ఒకరి నొకరు కలుసుకుని, ఆనందముగా గడపి, తిరిగి విడిపోయి యెవరి త్రోవన వారు వెళ్ళుదుము గోకులములో ప్రజలందరును నిన్ను మెచ్చుకొందురని విని చాల సంతోషించినాను మన యిద్దరి శరీరములు వేరు కాని ఆత్మ ఒక్కటే. కాబట్టి నీ పుత్రుడు నా పుత్రుడే యగును! నా పుత్రుడు క్షేమముగా నున్నాడు కదా!''

నందునికి అశ్రువులు రాగా యిట్లు పలికెను. ''నీవు చాల దురదృష్టవంతుడవు. నీ పుత్రులందరూ కంసునిచేత మృతినొందిరి చివర పుట్టిన కుమార్తె కూడ నిన్ను వదలి ఆకసమున యెగిరిపోయెవని విన్నాను. అదృష్టము గాని దురదృష్టముగాని మానవుల జీవితమును నడిపించును విధి చేత మనము శక్తిహీనులము. దౌర్భాగ్యము నిన్ను యింతవరకు వెంటాడుచున్నది. ఎవరు చెప్పగలరు, కాలము మారవచ్చు! ఏది యేమైనప్పటికిని అదృష్టముపై ఆశలు పెంచుకొనక జీవించువారే నిజముగా ఆత్మ సత్యమును తెలిసినవారని చెప్పవచ్చును అట్టివారు క్రుంగక పొంగక చలించకుందురు''.

వసుదేవుడు తగురీతిగా యిట్లు సమాధాన మిచ్చెను. ''మిత్రుడా! నీవు మధురలో యెక్కువ కాలము ఉండవద్దు నీవు రాజుకు కప్పము చెల్లించితివి. గోకులములో కొన్ని దుశ్శకునములు కన్పట్టుచున్నవి. నీవు తొందరగా నీ భార్యా, పుత్రుల వద్దకు వెళ్ళుట మంచిది''

ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్న తర్వాత, నందుడు ఎడ్లబండిలో గోకులమునకు ప్రయాణమయ్యెను వసుదేవుడు గోకులములో దుశ్శకునములు గోచరించుచున్నవని చెప్పినప్పటి నుండి నందుని మనస్సు వికలముగా నుండెను ఏవో ప్రమాదకర సూచనలు కన్పడుటచేతనే వసుదేవుడు ఆ విధముగా పలికెనని నందుడు దృఢముగా విశ్వసించెను. నారాయణుని ప్రార్థించుచు నందుడు ఎడ్లబండిలో గోకులమునకు ప్రయాణము సాగించెను

తన మంత్రులు యిచ్చిన సలహాను పాటించవలసిన సమయము వచ్చినదని కంసుడు భావించెను. దేశములో కొత్తగా జన్మించిన శిశువుల నందరినీ చంపుటకు నిశ్చయించుకొనెను. దీనిని సాధించుటకు అనేక మార్గములను యోచించి, చివరకు అతని ఆజ్ఞను నెరవేర్చుటకై తగిన వ్యక్తిని యెన్నుకొనెను

కంసుని దుస్సహచరులలో ఒకని భార్య పూతన ఆమె అతి క్రూరమైన అసుర వనిత కంసుడు ఆమెను పిలిపించి, యేమి చేయవలెనో వివరముగా ఆమెకు తెలిపెను ఎట్టి అభ్యంతరము తెలుపక, ఆమె కంసుని ఆజ్ఞను నెరవేర్చుట కంగీకరించెను.

అప్పటి నుండి ఆమె నగరములందు, పల్లెలందు సామాన్యులు నివసించు ప్రాంతములలో యిష్టము వచ్చినట్లు సంచరించుచుండెను. నారాయణుని కీర్తనలు వినిపించని ప్రదేశములలో అసురులు తమ శక్తిని ప్రదర్శించుటరమ వది సత్యము గదా? అటువంటపుడు, పూతన గోకులములో మానవ రూపములో నున్న భగవంతునికి హాని యెట్లు చేయగలదు?

తన యిచ్చవచ్చిన రీతిగా సంచరించుచున్న పూతన, ఒకనాడు ఆకాశమున వయనించుచు క్రింద గోకులము జూచెను ఇంతవరకు గోకుంమును చూడకుండుటచే అక్కడకు వెళ్ళుటకు నిశ్చయించుకొనెను తనకున్న మాయా శక్తివేత అందమైన స్త్రీ రూపము ధరించి పవిత్ర గోకులమునకు వెళ్ళెను. చుట్టును పరికించి, ఒక పెద్ద గృహమును చూచెను. ఆ గృహమునకు అనేకులు వచ్చుచు పోవుచు నుండుట పూతన గమనించెను పూతన ఆ గృహములో ప్రవేశించెను అది నందుని గృహము ఆమె కొప్పు బిగించి కట్టి అందు మల్లెపూల రండను ధరించెను. ఆమె వెడల్పైన పిరుదులు, అందమైన వక్షోజములు అందరినీ ఆకర్షించెను ఆమె సౌందర్యము అందరకును ఆకర్షణీయముగా నుండెను ఆమె శిరో చముగా నుండి, చర్మవి గాలికి ఆమె వెండ్రుకలు యెగిరి ముఖమున పడుచు, మరింత అందముగా గోచరించుచుండెను. ఆమె మాటి మాటికి నవ్వుచుండెను ఆమె చేతియందు ఒక పద్మము గలదు ఆమె సాక్షాత్తు లక్ష్మీదేవియని గోపికలు భావించిరి మారువేషములో నున్న పూతన అంత అందముగా నుండెను అమాయికులైన గోపికల మనస్సులను ఆమె ఆకట్టుకొనెను.

ఆమె నందుని గృహము వాకిలి సమీపించెను. అచ్చట మానవ రూపములో భగవంతుడుండెను అతడు తన వైభవమును మరుగపరచి, బూడిద కప్పిన బొగ్గువలె నల్లగా కన్పట్టుచుండెను ఉయ్యాలలో పరున్న బాలుని పూతన చూచెను. ఆమె వాకిట్లో ప్రవేశించగనే, ఉయ్యాలలోని బాలుడు కనులు మూసుకొనెను. బహుశః తన దృష్టి ఆమెపై ప్రసరించిన ఆమె అనుగ్రహింపబడునని తలచెనేమో! కార్యమునకు అంతరాయము కలుగును దుష్టశిక్షణ, శిష్టరక్షణ యను కార్యము నిర్వహించుటకే భగవంతుడవతరించెను గదా!

పూతన చుట్టుప్రక్కల యెవరైన నున్నారేమోనని చూచెను ఆ సమయమున అక్కడ యెవరును లేకుండుట జూచి, ఆమె ఊయెలలో నున్న బాలుని యెత్తి చేతులోనికి తీసుకుని క్రింద కూర్చుని తన ఒడిలో పెట్టుకొనెను నిద్రపోవుచున్న నాగుబాముమ త్రాడని భావించి మెడలో వేసుకొనుట యెంత తెలివి తక్కువతనమో పూతన చర్య కూడ ఆ విధముగా నుండెను ఆమె అట్లు కూర్చుండెను. దాసీలు, యితర స్త్రీలు అటు యిటు తిరిగుచుండిరి గాని, ఒక అపరిచిత స్త్రీ తన ఒడిలో బాలుని పెట్టుకుని కూర్చొనుట వారు శ్రద్ధగా గమనించకుండిరి ఆమె ఆకర్షణకు, సౌందర్యమునకు ముగ్ధులై ఆమె చర్యలకు యెట్టి ప్రాముఖ్యము యివ్వకుండిరి.

పూతన నెమ్మదిగా రవిక ముడివిప్పి విషపూరితమైన పాంతో నిండిన తన స్తనములను బాలుని పెదవుల కందించెను బాలుని రూపములో నున్న భవగంతుడు తన చిన్నారి చేతులతో ఆమె స్తనమును పట్టుకుని వోటితో తనివితీరా పీల్చుచుండెను కొన్ని క్షణముల తర్వాత తన ప్రాణమునే ఆ బాలుడు పీల్చుచున్నట్లు ఆమె గ్రహించెను. ఆమెకు విపరీతమైన బాధ కలిగెను ఆ బాలుడు స్తనమును పట్టుకుని, పీల్చుచున్నపుడు ఆమెలోని వరనరము తీవ్రమైన బాధకు లోనయ్యెను. ఆ బాధకు తట్టుకొనలేక ఆమె పెద్దగా కేకవేసెను.

ఆమె వచ్చిన పనిని మరిచిపోయెను. ''వదలిపెట్టు! వదలిపెట్టు'' అని అదే పనిగా అరచును, తన స్తనమును బాలుని నోటి నుండి విడిపించుకొనుటకు ప్రయత్నించెను కాని ఫలితము లేకపోయెను. ఆ బాధకు తట్టుకొనలేక ఆమె భీకరమైన శబ్దముతో అరచెను. ఆ అరుపునకు భూమి, ఆకాశము, గ్రహములు దద్దరిల్లెను. బాధతో ఆమె పెట్టిన కేక అంత గట్టిగా నుండెను ప్రజలు యెక్కడనో పిడుగు పడినదని భావించిరి చివరిసారిగా పూతన గట్టిగా కేక పెట్టి ప్రాణములు విడిచెను

ఆమె అందమైన రూపము అదృశ్యమయ్యెను. చచ్చిపడియున్న ఆమె శరీరము, ఇంద్రుని వజ్రాయుధముచే మరణించిన వృత్రుని వలె గోచరించెను. ఆమె నేలపై కూలివపుడు చుట్టుప్రక్కల ఆరు క్రోసుల దూరము వరకు మున్న చెట్లు అన్నియు కూలెను. ఆమె కేకకు అదిరిపడి శబ్దము వచ్చిన దిక్కుగా ప్రజలు వచ్చి పర్వతము వలె పడియున్న పూతన మృత దేహమును చూచిరి వారు ఆశ్చర్యముతో చూచుచుండిరి. అకస్మాత్తుగా ఆమె విపుల స్తనములపై ఆడుకొనుచున్న నందుని కుమారుని గాంచిరి వారు తొందరగా వచ్చి ఆ బాలుని అక్కడ నుండి దూరముగా తీసుకుపోయిరి యశోదయు, రోహిణియు బాలునికి దిష్టితీసి, కీడు కలుగకుండ బాలుని రక్షించుటకు అనేక సంప్రదాయ విధులను నెరవేర్చిరి ప్రజలు పూతన మృత దేహము చుట్టును నిలుచుండిరి. యశోద తొందరగా బాలుని లోపలికి తీసుకువెళ్ళి పాలిచ్చి నిద్రపుచ్చెను

అదే సమయమున నందుడు మధుర నుండి తిరిగి వచ్చెను. ఆ దృశ్యము చూచి అతడు తెల్లబోయెను. అచ్చట చేరిన వారితో నందు డిట్లనెను ''నిజముగా నా స్నేహితుడు వసుదేవునకు దివ్యజ్ఞానము కలదు. లేకున్న అతనికి యిక్కడ ప్రమాదము జరుగనున్నదని యెట్లు తెలియును? గోకులములో దుశ్శకునములు కానవచ్చుచున్నవని నన్ను తొందరగా వెళ్ళమని పంపెను''

పూతన మృత దేహమును కదలించుటకు గోపాలురకు చాల వ్యవధి పట్టెను పెద్ద పెద్ద వ్రేనులను రంపముతో కోసినట్లు, ఆమె శరీరమును కోసి ప్రోగుపెట్టి నిప్పంటించిరి చితి కంటించిన అగ్నిహోత్రము వెలుగునకు ఆకాశమంతయు ప్రకాశింపజొచ్చెను ఆమె దేహము మండుచున్నపుడు, చుట్టు చేరిన ప్రజలు ఒక అపూర్వమైన దానిని గాంచి అచ్చెరువొందిరి. ఆమె శరీరము మండుచున్నపుడు మంచి గంధపు సువాసన, దివ్య సుగంధమును ఆవిర్భవించెను. ఎవరును దీనికి కారణము తెలుసుకుని వివరించలేకపోయిరి

పూతన యను రాక్షసి భగవంతునిచే జచ్చెను ఆమె స్తనము నతడు పీల్చినపుడు ఆమెలోని పాపము నంతను అతడు పీల్చివేసెను. ఆమె భగవంతుని స్పృశించుటచేత పునీతురాలయ్యెను భగవంతుడు కూడ తన పెదవులతో ఆమెను స్పృశించెను పూతన అదృష్టవంతురాలు విషము నిచ్చిన స్త్రీకి భగవదనుగ్రహము లభింపగా, పాలు పరమాన్నము సమర్పించి పూజించు వారి మాట యిక చెప్పవలెనా? నిజముగా ఆ బాలునికి పాలు కుడువబోయే యశోద, గోపికలు, గోకులములోని గోవులు మిక్కిలి అదృష్టవంతులు వారు తిరిగి జన్మ లేని మోక్షమును పొందిరి

గోపాలురకు ఆ ప్రదేశమంతా వ్యాపించిన దివ్య సువాసనలకు, దహనమగుచున్న పూతన మృత దేహమునకు గల సంబంధము అవగాహన కాలేదు ఆ సువాసన యెక్కడి నుండి వచ్చెనా యని ఆశ్చర్యము చెందుచు తమ తమ గృహముల కేగిరి.

ఒక అందమైన యువతి వచ్చి అందరినీ యెట్లు మోసగించెనో వివరముగా నందునికి తెలిపిరి. ఆమె

రాక్షసి యని యెవరును ఊహించలేకపోయిరి. నారాయణుని అనుగ్రహముచే బాలుడు సురక్షితముగా నుండెనియు, యిది వారందరి అదృష్టమనియు భయంకరమైన ముప్పు తప్పినదనియు అందరును భావించిరి. ఈ విషయమును గురించి రాత్రి ప్రొద్దుపోవు వరకు ముచ్చటించి నిద్ర కుపక్రమించిరి. కాని ఆ బాలుడెట్లు భయంకర రాక్షసి పూతన మండి తప్పించుకొనెనో వారికి అంతుబట్టలేదు. బాలుని రక్షించి వందుకు వారు మరొకసారి నారాయణునికి ధన్యవాదములు అర్పించుచు మనస్సులోనే నమస్కరించిరి.

ఫలశ్రుతి

పూతన మోక్షమను యీ కథను యెవరు శ్రద్ధాభక్తులతో వందురో వారు శ్రీకృష్ణ భగవానుని అనుగ్రహము నకు పాత్రులగుదురు. అట్టివారి మనసు యెల్లపుడూ శ్రీకృష్ణుని యందే లగ్నమై యుండును. వారు శ్రీకృష్ణుని యెడల అచంచల భక్తి కలిగి యుందురు.

పరీక్షిత్తు మహారాజు యిట్లనెను, "ప్రభూ! నారాయణుని అనేక అవతార గాథలు నాకు వివరించి చెప్పినారు. మత్స్యావతారము అత్యద్భుతమైనది. మిగిలిన అవతారములు కూడ అట్లే యున్నవి భగవంతుడు యీ అవతారములు దాల్చుటకు వెనుక మున్న ప్రయోజనము నాకు మిక్కిలి ఔత్సుక్యము కలిగించుచున్నది. మరియు ఆ గాథలను నా చెవులు విని మనస్సునకు అమందానందము చేకూర్చుచున్నవి. కాని యీ కృష్ణావతారము అన్ని అవతారములకన్న ఉత్కృష్టమైనదని నా అభిప్రాయము. కృష్ణావతార గాథలను వినుటచేత మనసులో మున్న విరాశా నిస్పృహలు మటుమాయమగునని చెప్పుదురు. అంతేకాక మానవులకు అశాంతిని కలిగించు కోరికలు కూడ అంతరించునని విజ్ఞులందురు దురాలోచనలు దూరమై మనసు పరిశుద్ధ మగును. మనసు భగవంతుని చింతించును, నారాయణ భక్తుల సత్సాంగత్యమును కోరుచుండును. నా జీవితములో మిగిలిన యీ కొద్ది రోజులు గోకులములో కృష్ణుడు గావించిన అద్భుత చర్యలు, వాటిని ప్రత్యక్షముగా చూచి అనుభవించి తన్మయత్వము చెందిన అదృష్టవంతుల గాథలు వివరించి నాకు అనంతమైన ఆనందము చేకూర్చునని కోరుచున్నాను"

శుక బ్రహ్మ శ్రీకృష్ణుని లీలలను వివరించ మొదలుపెట్టెను.

155 శకటాసురుడు, తృణావర్తుడు

యశోదానందుల చిన్నారి పుత్రుడు క్రమముగా పెరుగుచుండెను. ఆ బాలుని కిపుడు మూడు మాసములు. బోర్లపడుట నేర్చెను. బోర్లపడి బోసి నవ్వులు నవ్వుచు మండెడి పుత్రుని చూసిన యశోద ఆనందము వర్ణనాతీతము. ఆ రోజు కృష్ణుని జన్మ నక్షత్రమగుటచే యశోద వేడుక చేయ నిశ్చయించెను. ఆమె గోకులములో మున్న వారందరినీ ఆహ్వానించెను పురుషులు స్త్రీలు గుంపులు గుంపులుగా యమునా నదీ తీరమునకు వెళ్ళిరి బ్రాహ్మ ంచుచుండగా, స్త్రీ పురుషులు నృత్య గాన వినోదములలో

మునిగి యుండగా బాలునికి అభ్యంగన స్నానము చేయించిరి. వచ్చిన వారందరికిని విరివిగా కట్నములు, కానుకలు ఒసగిరి.

యశోద తన పుత్రుడు అలసిపోయి నిద్రపోవనున్నాడని భావించెను. ఒక బండి క్రిందివైపు కట్టిన ఊయెలలో యశోద బాలుని పండుకొనబెట్టెను.

యశోద సహచరులంతో ముచ్చటలాడుచు బాలుడు నిద్ర నుండి లేచిన సంగతి గమనించకుండెను. బాలుడు గట్టిగా యేడ్చినప్పటికిని యెవరును పట్టించుకొనలేదు. అతనికి కోపము వచ్చి, వృక్ష లతల కన్న లేతనైన తన చిన్నారి కాళ్ళతో ఆ బండిని తన్నెను. పెద్దగా శబ్దము వినిన అక్కడ వారందరును ఆ బండి దూరముగా విసరివేసినట్లు పడియుండుట జూచి ఆశ్చర్యపోయిరి. ఆ బండిలోనుంచిన గిన్నెలు పాత్రలు చెల్లాచెదురుగా పడి ముక్కలయ్యెను. చక్రము బండి నుండి విడిపోయెను. బండి ఒక ప్రక్కకు ఒరిగిపోయెను. ఏమి జరిగెనో యెవరికిని తెలియలేదు.

కొందరు చిన్న పిల్లలు కృష్ణుడు కాలితో తన్నగా అట్లు జరిగినవి చెప్పిరి. మూడు మానముల బాలుడు కాలితో తన్నిన బండి దూరముగా పోయి పడుట యెట్లు సాధ్యమో యెవరికిని అర్థము కాలేదు. వారట్లు ఆలోచించుచుండగా, యశోద కృష్ణుని తన చేతులలోనికి తీసుకుని తన ముద్దుల కృష్ణునికి యెట్టి కీడు జరుగనందుకు భగవంతుని కభివందనములు మనసులోనే చెప్పెను.

కంసుని అనుయాయులలో శకటాసురుడు ఉన్నట్లు యెవరికిని తెలియదు. అతడు గోకులము వచ్చి బండి చక్రములో ప్రవేశించి బండిని దూరముగా తీసుకుపోయి తరువాత బాలుని చంపవచ్చునని ఉద్దేశించెను. శకటాసురుని వన్నాగము కనిపెట్టిన భగవంతుడు తన పవిత్ర పాదముంతో ఒక తన్ను తన్ని ఆ అసురుని చంపెను. కాని అక్కడ ఉన్న వారికెవరికీ యేమి జరిగెనో తెలియకుండెను.

ఒకసారి యశోద పుత్రుని స్నానము చేయించి తన ఒడిలో పెట్టుకుని వాకిట కూర్చుండెను. అకస్మాత్తుగా తన పుత్రుడు మిక్కిలి బరువుగా మన్నట్లు ఆమెకు తోచెను. అటులెందుకు జరిగెనో ఆమెకు తెలియలేదు. బహుశః తన ఊహయని తలంచి ఆ విషయము మరిచిపోవులకు ప్రయత్నించెను. కాని బాలుని బరువు క్రమముగా పెరుగుచుండెను. ఆమె ఆ బరువు భరించలేక పుత్రుని నేలపై నుంచెను. బాలుడు నిద్రపోవుచుండుట జూచి, గృహ కృత్యములు నిర్వర్తించులకు లోని కేగెను.

కంసుని అనుయాయులలో మరియొకడు యశోద పుత్రుని చంపులకు గోకులము వచ్చెను. అతని పేరు తృణావర్తుడు. పూతన మరణించినప్పటి నుండి తమ రాజుకు ప్రమాదము, గోకులములో అందరకూ ముద్దుల మూటయైన నల్లని బాలుని వలన, కలుగగలదను నిశ్చయమునకు వచ్చిరి.

తృణావర్తుడు సుడిగాలి రూపము ధరించెను. గోకులములోని వారందరును ఒక్కసారిగా యీ సుడిగాలి తీవ్రతకు లోనయిరి. ప్రచండ వేగముతో వీచు గాలికి ధూళి చెంరేగుటచేత యేదియు కన్పించకుండెను. వారు కనులు మూసుకుని దేనినైనను ఊతగా పట్టుకొనవలసి వచ్చెను. లేకున్న గాలి వేగమునకు తట్టుకొవలేకుండిరి. అష్ట దిక్కులందు సుడిగాలి శబ్దము ప్రతిధ్వనించుచుండెను. అంతటా చీకటి అలముకొనెను. ప్రజలు భయముతో అటు నిటు పరుగెత్తుచుండిరి. ఉన్నట్లుండి సుడిగాలి తీవ్రత తగ్గిపోయెను. అందరును కనులు

తెరవగలిగిరి. బాలుని తీసుకువచ్చుటకు యశోద వాకిటికి వచ్చెను. కాని ఆమెకు బాలుడు కనుపించలేదు. ఆమె అందరినీ పిలువగా, వారందరను బాలునికై వెదకిరి. కాని వారికెక్కడను గోచరించలేదు. రాళ్ళు రప్పలు, ధూళి ఆకాశము నుండి ఉండి ఉండి పడుచుండెను. వారు కళ్ళు తెరచుచూ మూయుచూ అట్లే బాలునికై వెదకసాగిరి. కాని వారికి బాలుడు కనుపించకుండెను. తమ ముద్దుల బాలుడు కన్పించకుండుటచేత గోకులమంతయు విచారములో మునిగెను.

ఇంతలో తృణావర్తుడు బాలుని దూరముగా ఆకాశముపైకి యెగురవేసుకుపోయెను. బాగా యెత్తునకు తీసుకువెళ్ళి అంత యెత్తు నుంచి నేలపై విసరి కొట్టవలెనని తృణావర్తుని ఉద్దేశ్యము. కాని బాలుడు మిక్కిలి బరువెక్కెను. తృణావర్తుడు పైకి యెత్తలేనంత బరువయ్యెను. అతడు బాలుని క్రిందకు వదలిపెట్ట ప్రయత్నించి విఫలుడయ్యెను. బాలుడు తన చిట్టి చేతులతో తృణావర్తుని మెడ పట్టుకునెను. తృణావర్తునికి ఊపిరాడకుండెను. ఒక పెద్ద రాయి మెడకు తగిలించినట్లు ఉండెను. అతి కష్టముతో ఉండి ఉండి ఊపిరి పీల్చగల్గెను. కొంతసేపటికి పూర్తిగా ఊపిరి ఆగిపోయెను. తృణావర్తుడు మరణించెను. నుడిగాలి తీవ్రత అంతరించుటతోడనే గోకులములోని ప్రజలు ఒక పెద్ద అసుర రూపము క్రింద పడుట జూచిరి. అతని చేతులలో బాలుడు గలడు. మరణించిన ఆ అసురుని వక్షమున కంటుకుని యున్న బాలుని తెచ్చి వారు యశోదకు అప్పగించిరి. ఏమి జరిగెనో యెవరికిని తెలియకుండెను. అసురుని చేతుల నుండి బాలుడు చావు యెట్లు తప్పించుకొనెనో యే ఒక్కరికిని అర్థము కాలేదు. తిరిగి బాలుడు దొరికెనను ఆనందములో బాలుడే అసురుని చంపినాడన్న విషయము వారి దృష్టికి రాకుండెను. ప్రజలు వారిలో వారిట్లనుకొనిరి. ''ఒకరికి కీడు తలపెట్టువారు నశింతురు. వారి దుష్ట స్వభావముచేతనే వారు మరణించెదరు''. వారిలో మరొక డిట్లనెను. ''నారాయణుడు మనందను దయతో జూచుట మనందరి అదృష్టము. లేకున్న యీ బాలుడు తిరిగి జీవించునా?'' వేరొకరు యిట్లనెను. ''నందుడు యెన్నియో సత్కార్యములు చేసెను. ఎన్నియో దాన ధర్మములు చేసెను. అతడు మంచివాడగుట చేతనే భగవంతుడు అతనిపై దయకలిగి యుండెను''.

ఒకరోజు యశోద పుత్రునికి పాలిచ్చుచుండెను. కడుపునిండ పాలు త్రాగి ఆ బాలుడు ఆమెతో కొంతసేపు ఆడుచుండెను. అంతలో అతడు నిద్రపోవుచున్నట్లుండెను. యశోద చిరునవ్వుతో పుత్రుని చూచుచుండెను. అతడు ఆవలించినపుడు ఆ చిన్నారి నోరు గుండ్రని పుష్పము వలె నుండెను. విప్పిన నోరు చూచుచున్న యశోద అద్భుతము గాంచి ఆశ్చర్యపోయెను. ఆ బాలుని నోటియందు యశోద యీ లోకమునంతనూ జూచెను. ఆమెకు ఆకాశము, ముల్లోకములు, నక్షత్రరాసులు, సూర్య చంద్రులు, అగ్ని, వాయువు, అష్ట దిక్పాలకులు కానవచ్చెను. మరియు సముద్రములు, ద్వీపములును కానవచ్చెను. అంతేకాక పర్వతములు, అరణ్యములు, జంతువులు, వేయేల సమస్త సృష్టిని ఆమె జూచెను.

ఆమెకు వణుకు పుట్టెను. ఈ విచిత్రమును జూచి ఆమె అచ్చెరువందుచుండెను. ఆమె అట్లు ఆలోచించుచుండగనే భగవంతుని మాయ ఆమెను గప్పెను. ఆ విషయము నామె అంతటితో మరచిపోయెను.

156 నామకరణము

తన పుత్రులకు సాంప్రదాయానుగుణముగా షోడశ కర్మలు యథావిధిగా జరుగవలెనని వసుదేవుడు తలచి, తమ కుటుంబ పురోహితుడు గర్గుని పిలిపించెను. గోకులములో పెరుగుచున్న తన పుత్రుల గురించి తెలిపి, అక్కడకు అనుకొనకుండ వెళ్ళినట్లు వెళ్ళమని చెప్పి అక్కడ వారికి నామకరణాది కర్మలను, క్షత్రియ బాలురకు చేయు పద్ధతిలో జరిపింపమని కోరెను.

గర్గుడు గోకులము వచ్చెను. నందుడు ఆనందోత్సాహములతో అత్యంత వినయముగా గర్గుని ఆహ్వానించెను. నందుడు ప్రణామము చేసి అర్ఘ్యపాద్యాదులతో సత్కరించి, ఉచితాసనముపై గర్గుని కూర్చుండబెట్టి యిట్లనెను. ''బ్రాహ్మణోత్తమా! తమ రాక నాకెంత ఆనందము చేకూర్చినో చెప్పతరమా? మీ వంటి మహాత్ములు ఆశ్రమము విడిచి మా వంటి సామాన్యుల గృహములకు వచ్చుట తప్పక మా శ్రేయస్సు కొరకే యని భావించెదను. నేను దైనందిన సంసార జీవితములో చిక్కుకొని సమయము చిక్కక పవిత్ర స్థలములు దర్శించకుంటిని. తీర్థయాత్రలు, పుణ్యక్షేత్రములు సందర్శించని అధముడను. అటువంటి నన్ను మీరు అనుగ్రహించి దర్శన భాగ్యము కలిగించినారు. ఇంద్రియములు గ్రహింపజాలని జ్యోతిషమను శాస్త్రములో మీరు ప్రజ్ఞావంతులని యెరుగుదును. ఈ శాస్త్రము మానవులకు జ్ఞానము బోధింపగలదని వినియున్నాను. నాకు లభించిన యీ సదవకాశమును వినియోగించుటలో మీ అనుగ్రహము కోరెదను. నాకు యిద్దరు పుత్రులు కలరు. మీరు అనుగ్రహించి ఆశీర్వదించి ఆ బాలురకు నామకరణాది కర్మలు జరిపించగోరుచున్నాను''.

గర్గుడిట్లనెను. ''నందా! నేను యాదవ కుటుంబమునకు పురోహితుడను. ఈ లోకములో నేను ప్రఖ్యాతి గడించుటచే ప్రజలు నా కార్యములను శ్రద్ధతో పాటింతురు. నీవు చెప్పిన కర్మలను నేను జరిపినచో కంసునికి ఈ విషయము తెలియగలదు. అతడు యాదవ కుటుంబ పురోహితుడు యెందుకు యీ కార్యము చేసెనని ఊహించి, వెంటనే నీ కుమారుడు దేవకి కుమారుడనే నిశ్చయమునకు రాగలడు. దేవకికి అష్టమ శిశువుగా బాలిక జన్మించెనని కంసుడెరుగును. ఆ బాలిక అతని చేతుల నుండి ఆకాశములోకెగిరి, కంసుని చంపు బాలుడు వేరే మరొకచోట జన్మించి పెరుగుచున్నాడని చెప్పిన విషయము మీరు విని యుందురు. నీకు వసుదేవునికి మధ్యనున్న స్నేహము అతని నాలోచింపజేయును. వీనికన్నిటికి తోడు, యీ నామకరణము నేను జరిపించితిసని కంసుడు వినినచో, అతడు నీకు, నీ కుమారులకు పెక్కు కష్టములు కలిగించును''.

నందుడిట్లనెను. ''నీవు భయపడుచున్న దానిని వివారించవచ్చు. ఈ గోకులములో నా స్వగృహములో మూడవ కంటికి తెలియకుండ రహస్యముగా నామకరణము జరిపింపుము. దగ్గర బంధువులకు కూడ తెలియనివ్వను. విందు వేడుకలు, ఆర్భాటము లేక క్లుప్తముగా జరుగునట్లు యేర్పాట్లు చేసెదను. కాని నీవు యీ బాలురకు నామకరణము చేయవలెనని నా అభిమతము''.

ఆ విధముగా తాను పచ్చిన పనిని నెరవేర్చుటకు గర్గు డంగీకరించెను. ఈ కార్యము కొరకే ప్రత్యేకముగా గర్గుడు గోకులమునకు ప్రయాణముచేసి వచ్చెను.

గర్గు డిట్లనెను. ''రోహిణి కుమారుడు తన అందముచే అందరినీ ఆకట్టుకొనును. పెరిగి పెద్దవాడైన తర్వాత తన అత్యుత్తమ గుణములచేత అందరినీ రమింపజేయును. అందుచే అతనికి 'రామ' యను నామము పెట్టెదను. మరియు అతడు శక్తిమంతుడగుటచేత 'బల' యను పేరు కూడ తగి యుండును. సంకర్షణుడను

పేరు కూడ సరిపోవును.

''నీ రెండవ పుత్రుడు నల్లని వర్ణములో నుండుటచే అతనికి 'కృష్ణు'డను నామము సరిపోవును. పూర్వ జన్మలో అతడు వసుదేవుని కుమారుడు. అందుచే 'వాసుదేవు'డను పేరు కూడ సరిపోవును. కాని యీ నామముతో పిలువవద్దు. దానిని రహస్యముగానే యుండనిమ్ము. అనేక గుణములు కల ఆ బాలుడు అనేక నామములతో ప్రసిద్ధుడగునని జ్ఞానులందురు. వాకు అవి తెలియును. కాని లోకులకు తెలియదు. నీకు, యీ గోకుల వాసులకు ఆనందము చేకూర్చు యీ బాలుడు మీకందరకును గొప్ప అదృష్టము తెచ్చిపెట్టును. అతని మూలముగా మీ కష్టములన్నియు తొలగును. ఇంతకు పూర్వము జన్మలలో ఒక జన్మ యందు, రాజ్యమునకు రాజు లేకుండెను. దాని మూలముగా దొంగలచే, నాస్తికులచే దేశములో అరాజకము ప్రబలెను. నీ యీ పుత్రుడు అప్పుడు రాజుగా జన్మించి, దేశములో అరాజకము అంతరించి ప్రజలు సుఖించునట్లు జేసెను. (అది పృథు అవతారమునకు సంబంధించినది. వేనుడు ప్రజలను హింసించెను. వేదములను వేదాంగములను రక్షించువారిని వేధించెను. అతని కాలములో నాస్తికత్వము ప్రబలెను. వేనుని మరణము తర్వాత కూడ దొంగతనము మొదలగు అధర్మములు ప్రజ్వరిల్లెను. నారాయణుడు పృథు చక్రవర్తిగా జన్మించి యీ భూమిని అధర్మము అరాజకము నుండి రక్షించెను).

''నీ పుత్రుని, యీ కృష్ణుని ప్రేమించువారు శత్రువులచేత యెట్టి బాధలకు లోనుగారు. నారాయణునిపై భక్తిగల అసురులు, అసుర జన్మ యెత్తినప్పటికిని, యే విధముగా రక్షితులైరో అదే విధముగా నీ పుత్రునిపై ప్రేమాభిమానములు గలవారు రక్షితులగుదురు. కాబట్టి నీ పుత్రుని యెడల మిక్కిలి శ్రద్ధ వహించుము. అతడు మున్ముందు యెన్నియో గొప్ప కార్యములు అందరి శ్రేయస్సుకై చేయనున్నాడు''

అందరినీ ఆశీర్వదించి, వారి వద్ద సెలవు తీసుకుని గర్గుడు గోకులము విడచి వెళ్ళెను. గోకులములో జరిగిన విషయములు, బాలుర యోగక్షేమము దేవకీ వసుదేవులకు గర్గుడు వివరించి చెప్పెను.

బలరామ కృష్ణులు శుక్లపక్షపు చంద్రుని వలె పెరుగుచుండిరి. వారిప్పుడు నేలపై ప్రాకుచుండిరి. వారు ప్రాకుచున్నపుడు వారి కాళ్ళకున్న వెండి మువ్వలు మధుర సంగీతము వలె శబ్దము చేయుచుండెను. మరికొద్ది రోజులకు, వారు తడబడము వడచుచుండుట జూచిన వారి తల్లులకు అత్యంతానందము కలుగుచుండెను. మధ్య మధ్యలో పడిపోగా దెబ్బ తగిలినట్లుగా యేడ్చుచుండిరి.

ఆ బాలురు వీధులలో సంచరించుచు ఒంటి విండ మట్టి పూసుకుని, యింట్లోనికి వచ్చి కళ్ళు పెద్దవి చేసుకుని, తమ తల్లులు చివాట్లు పెట్టుదురేమోనని భయపడుచున్నట్లు వాకిట నిలుచుందురు. మన్ను ధూళితో నున్న ఆ బాలురను, తమ పట్టు చీరలు మురికి యగునని తలంచక, ఆప్యాయతతో దగ్గరకు తీసుకుని రోహిణీ యశోదలు హత్తుకుని ఆనందించెడివారు. తమ తల్లులు కోపగించుటలేదని తెలుసుకున్న ఆ బాలురు నవ్వుచున్నపుడు, అపుడపుడే యేర్పడుచున్న తెల్లని వలువరున అందముగా, ఆకాశములో చంద్రవంక వలె, గోచరించుచుండెడిది. గోపికలు తమ నిత్యకృత్యములను మరచి, వందుని యింట యీ బాలురు చేయు చిలిపి చేష్టలకు ఆనందించుచు కాలము గడుపుచుండిరి.

బలరామ కృష్ణులు పెరిగి యిల్లూ వాకిలి అంతటా పరుగెత్తుచుండిరి. గోకులములోని యితర బాలురతో కలిసి వారు ఆటలాడుట మొదలుపెట్టిరి. ఇంటి పట్టున నుండక గంటల కొలది వారు బయట ఆట పాటలతో

కాలము గడుపుచుండగా, రోహిణీ యశోదలకు ఆందోళన కలుగుచుండెను. వారి బాల్యము ఆ విధముగా గడచుచుండెను.

157 కృష్ణుని చిలిపి చేష్టలు

కృష్ణునికి పెంకితనము చేయు వయస్సు వచ్చెను! గోపికలను ఆట పట్టించుట కృష్ణునికి నరదా. గోపికల యిండ్లలో కృష్ణుని అల్లరి చేష్టల గురించి తరుచుగా యశోదకు మొరలు వచ్చుచుండెను ప్రతి దినము యశోదకు అనేక గోపికలు మొరపెట్టుకొనుచుండిరి ఈ మొర లాలించుట యశోదకు నిత్యకృత్యముగా మారెను.

ఒక గోపిక యశోదతో విన్నవించెను ''నీ కుమారుని ఆగడములు నేను మాటలతో వర్ణించ లేనంతగా పెచ్చు పెరిగిపోయెను. ఒకరోజు నేను పాలు పిదుకుటకు ఆవు దగ్గరకు వెళ్ళితిని. ఏమైనదో తెలుసా? నీ తనయుడు దూడను వదలిపెట్టినాడు. ఆ దూడ పాలన్నిటినీ త్రాగివేసెను. మాకు ఒక చుక్కకూడ మిగులలేదు. ప్రక్కనే నిలుచున్న కృష్ణుని కనరగా నమ్మచూపి వవ్వుచుండెను''. మరియొక గోపిక యిట్లనెను. ''దొంగతనము చేయుటలో నీ కుమారుడు చాల నేర్పరి. నా యింటిలోనికి వచ్చి పెరుగు, వెన్న వందలాది మార్గములలో దొంగిలించును. తాను కొంత తిని, మిగిలినది చెట్టుపైనున్న కోతులకు పెట్టును వెన్న, పెరుగు నుంచిన కుండలను పగులగొట్టును నీ వాని అల్లరి మితిమీరి యున్నది''.

వేరే మరొక గోపిక యశోదతో నిట్లు మొరపెట్టుకొనెను. ''మేము యింటి పనులు చేసుకొనుచున్నాము. అహో రాత్రములు వెన్న యుంచిన పాత్రకు కాపలా యుండలేము కదా! అందుచేత చీకటి గదిలో ఒక మూల వెన్న యుంచిన పాత్రను దాచినాము. చీకటి గది యని నీ కుమారునికి తెల్కలేదు. నీ పుత్రుడు ధరించిన మణులు దీపము వలె ప్రకాశించగా ఆ చీకటి గదిలో జొరబడి వెన్న పాత్రను కనుగొని వెన్న వంతయూ దొంగిలించెడివాడే! మేము సమయమునకు వచ్చుటచే నరిపోయినది''.

ఇంకొక గోపిక యిట్లనెను. ''కృష్ణునికి అందకుండ యెత్తు ప్రదేశమున దాచియుంచినచో అతడు మరొక కిటుకు ప్రయోగించును ఇంటి కప్పుకు వెన్న యుంచిన కుండ త్రాటితో వ్రేలాడ గట్టి యుండుట జూచి, దాని క్రింద ముక్కాలి పీట నైచి దానిపై మరొక బాలుని వంగుమని చెప్పి ఆ బాలునిపై తానెక్కి కుండకు కన్నము చేసి వెన్న, పెరుగు దొంగిలించును. నేను అటువచ్చి చూచినపుడు 'కృష్ణా! యీ రోజు నువ్వు వాకు దొరికిపోయినావు. నా యింట్లో దొంగతనము చేయుచున్నావు' అని నేను గట్టిగా మాట్లాడినపుడు కృష్ణుడు అతి నిబ్బరముగా నా ముఖములో ముఖము పెట్టి 'ఈ యింటి యజమానిని నేను నీవే దొంగవు' అనును''.

మరియొక గోపిక మొర యిట్లుండెను. ''నేను అప్పుడే యిల్లు కడిగి శుభ్రము చేసితిని. కృష్ణుడు వచ్చి వెన్న యిమ్మని యడిగెను. నేను యివ్వకపోవుటతో నాపై కృష్ణునికి కోపము వచ్చెను. నేను వేరు పనులలో మున్నపుడు, బయట నుండి చెత్తా చెదారము, మురికి నీరు తెచ్చి యిల్లంతయు వెరజల్లెను''.

గోపికలు తల్లితో మొరపెట్టుకొనుచున్నపుడు తల్లి ప్రక్కనే కృష్ణుడు నిలిచి యుండెను ఒక గోపిక,

కృష్ణుని ముఖములో అతని చూపులు చూసి, ''చూడండి! ఎంత నంగనాచివలె ముఖము పెట్టినాడో! పాపం అందరి పిల్లలలోకి యేమియు నెరుగని అమాయకుని వలె నిలిచి యున్నాడు. యశోదా! నీ ముద్దుల కొడుకు అల్లరి చేష్టలు మితిమీరి మేము భరించలేనంతగా ఉంటున్నవి. వీవు కృష్ణుని శిక్షించు''. యశోద కోపముతో కృష్ణునివైపు చూచెను. కాని కన్నీరు నిండిన ఆ కృష్ణుని కనులను, భయముతో వణకుచున్నట్లు గోచరించుచున్న అతని పెదవులను, కలుగబోవు బాధను భరించలేనట్లు దగ్గర జేర్చిన కనురెప్పలను జూచిన యశోద కృష్ణుని మందలింప లేకపోయెను. గోపికలు కూడ కోపము మరచి కృష్ణుని అందమైన ముఖమును అమాయకపు కమ్మలను, చిన్న చిరునవ్వును, అల్లరి చేష్టలను తలచుకొనుచు వారి యిండ్లకు వెళ్ళిరి.

158 యశోద చూచిన దృశ్యము

ఒకరోజు యశోద యింటి ముంగిట పిల్లలందరుమ ఆడుకొనుచుండిరి. యశోద యింటి పనులతో తీరిక లేక యుండెను. ఇంతలో బలరాముడు యశోద వద్దకు వచ్చి ''అమ్మా! అమ్మా! కృష్ణుడు గుప్పెడు మన్ను తినుచున్నాడు'' అనెను. యశోద బలరామునివైపు వమ్మలేనట్లు చూచెను. కాని బలరాముని వెంట నున్న పిల్లలు నిజమేనన్నట్లు తలలూపుచు నిట్లనిరి. ''ఔనమ్మా! కృష్ణుడు మన్ను తినుట మేము కనులార చూచినాము''. యశోద వెంటనే కృష్ణుని వద్దకు వెళ్ళి ఎడమ చేతితో కృష్ణుని పట్టుకుని, కొట్టుటకా యనునట్లు కుడిచేతిని పైకెత్తి యిట్లనెను. ''నీ అల్లరికి అంతులేదా? నీవు మన్ను యెందుకు తిన్నావు? ఈ రోజు నీకు దెబ్బలు తప్పవు''.

కృష్ణుడు తల అడ్డముగా ఊపి యిట్లనెను. ''అసలు నేను మన్ను తినలేదు. నేను యెన్నడును మన్ను తినను. నాకు మన్ను అనగా పరమ అసహ్యము. అటువంటి అసహ్యమైన దానిని నేను అసలు తినలే తినను''. యశోద ''మరి యీ బాలురందరూ నీవు మన్ను తినుట చూచినారు. నీ అన్న బలరాముడు నువ్వు మన్ను తినుట చూచితినని చెప్పినాడు'' అని పలికెను.

''అమ్మా! వారందరును అబద్ధము లాడుచున్నారు. వారు నిజము చెబుతున్నారో లేదో పరీక్షించి చూడుము. నా నోరు చూడుము. మట్టి యొక్కడనైన కన్పించుచున్నదా?'' అని కృష్ణుడనెను.

''ఏదీ నీ నోరు చూడనీ'' అని యశోద పలుకగా, పరమ దైవమైన నారాయణుడు మానవశిశువువలె నర రూపము దాల్చి అవతరించిన కృష్ణుడు, తల్లి చూచుటకు తన నోరు విప్పెను. ఆమె తన పుత్రుడు నోరు విప్పగా చూచి, తాను చూచిన దృశ్యమునకు భ్రాంతి చెందెను!

ఆ బాలుని నోటి లోపల యశోద యీ లోకము నంతనూ గాంచెను. అందు చరాచరములన్నియు గలవు. ఆమె స్వర్గ లోకమును, అష్ట దిక్కులను, పర్వతములను, ద్వీపములను, సప్త సముద్రములను గాంచెను. సప్త ద్వీపములను వాని నావరించి యున్న సముద్రమును తిలకించెను. ఆమె వాయుదేవుని, దేవతలకు నివాసమైన స్వర్గలోకమును; చంద్రుని, నక్షత్రములను; పంచమహాభూతములైన పృథివ్యాప్తేజో వాయు రాకాశములను జూచెను. ఇంద్రియముల కధిపతులను, చైతన్యముతో ప్రకాశించుచున్న ఇంద్రియములను జూచెను. మరియు ఆమె మనస్సును, మహత్తత్త్వమును, తన్మాత్రలను, సత్వ రజస్తమోగుణములను చూచెను. ప్రకృతియందు

త్రిగుణముల సమత్వమెట్లుండునో ఆమె కనులారా జూచెను.

పరమాత్మ జీవాత్మ కలిసియున్నపుడు త్రిగుణముల సమత్వము చెదరక యుండును. జీవాత్మ ఉపాధులతో చేరి పరమాత్మకు దూరమైనపుడు, త్రిగుణముల సమత్వము తప్పును. కాల ప్రభావముచేత యిట్లు జరుగును. కాలము సమీపించినపుడు జీవాత్మ స్వభావముచేత ఆత్మ భౌతిక ప్రపంచముతో అనుబంధ మేర్పరచుకొనును. విశ్వము ఆవిర్భవించుటకు త్రిగుణముల సమత్వము తప్పుటయే కారణము. యశోద దీనినంతను, అనగా త్రిగుణముల సమత్వము యెట్లు తప్పి విశ్వ సృష్టి జరుగుచున్నదో గాంచెను. చాల అద్భుత దృశ్యము! ఆమె గోకులమును, అందు తాను కుమారుని వోరు విప్పి చూచుచుండుటను తిలకించెను.

ఆమె తన చుట్టును పరికించి చూచి యెవ్వరు లేరని గ్రహించి తనలో తానిట్లనుకొనెను. ''ఇది స్వప్నమా!'' ఆమె పదే పదే తనకు తాను ''కాదు. ఇది స్వప్నము కాదు. నేను మేలుకుని యున్నాను. ఇది తప్పక నారాయణుని మాయ అయి ఉండవచ్చును. అట్లయినచో ప్రతి ఒక్కరును దీనిని చూచి యుండవచ్చును. ఇది అద్దములో కనిపించు ప్రతిబింబము వంటి ప్రతి బింబమా? కాని యీ దృశ్యమున నా పుత్రుడు కృష్ణుడు కూడ నాకెట్లు కన్పించుచున్నాడు? ప్రతిబింబములో ప్రతిబింబింపజేయు అద్దమును జూచుట సాధ్యము కాదే. మరియు యీ దృశ్యములో అద్దమును యెట్లు చూడగల్గుచున్నాను? మరి, యేదైన వింతశక్తినా కుమారునకున్నదా?'' అని ఆశ్చర్యముతో యశోద యోచించుచుండెను. ఆమె యిట్లు తలచెను. ''మనోవాక్కాయ కర్మలకు అతీతమైన స్థితి మహోన్నతి. అదియే యీ లోకమున కాధారము, మూలము. ఆ స్థితియే యీ లోకము, అన్ని లోకములు చైతన్య వంతమై ప్రకాశించుటకు కారణమగుచున్నది. అదియే జీవుల చైతన్యమునకు, కార్య కారణములకు మూలము. ఈ లోక మావిర్భవించుటకు అదియే మూల కారణము. దానికి నా వందనములు. భగవంతుడు తన మాయచేత నాకొక వ్యక్తిత్వము కల్పించి నేను యశోదను నాకొక భర్త నందుడు, యితడు నా కుమారుడు, గోకులమునకు నేను రాణిని, గోకులములోని ప్రజలకు ఆప్తురాలను అని భావించునట్లు చేయుచున్నాడు. నన్ను కమ్మిన మాయ నాకిప్పుడు స్పష్టముగా గోచరించుచున్నది. ఈ మాయకు కారకుడైన భగవంతునికి నా నమస్కారము''.

ఈ స్థితిలో నున్న తల్లిని జూచి కృష్ణుడు తన విష్ణుమాయచేత ఆమెలో పుత్ర వాత్సల్యము తిరిగి రేకెత్తించగా యశోద వెంటనే యింతవరకు పొందిన అనుభవము, ఆడిన మాటలు, బ్రహ్మము గురించి తెలుసుకున్న సత్యము, అన్నిటినీ మరచిపోయెను. మైకము నుండి తెలివి వచ్చినట్లు లేచి తిరిగి యీ మాయా ప్రపంచములో పడెను. ఏమి జరిగెనో కూడ ఆమెకు గుర్తు లేకుండెను. ఇదంతయూ ఒక స్వప్నము వలె భావించి మరచిపోయెను.

శుద్ధ సత్యమైన పరమాత్మను బుగ్యజుస్సామ వేద రీతులలో యజ్ఞ యాగాదులు చేయువారు 'ఇంద్రు'డని, ఉపనిషత్తులు (వేదాంత శాస్త్రము) 'బ్రహ్మ' మని, సాంఖ్యులు 'పురుషు'డని, యోగులు 'పరమాత్మ' యని పిలిచెదరు. ఆ పరమాత్మయే యశోద కుమారుడు, అల్లరి కృష్ణుడు. అతని చిలిపి అల్లరి చేష్టలకు ఆమె మాటిమాటికి రండించవలసి వచ్చుచుండెను! ఎన్నియో దొంగతనము లంటగట్టుటచే కృష్ణుడు దొంగ కృష్ణుడయ్యెను!

శ్రద్ధగా వినుచున్న పరీక్షిత్తు మహారాజు యిట్లనెను. ''యశోదానందులు యెంత పుణ్యాత్ములో గదా! పరమాత్మకు తల్లిదండ్రులు కాగల మహాభాగ్యము వారికి లభించెను. దేవకీ వసుదేవులకు ఆ అదృష్టము

కలుగలేదు. బ్రహ్మాది దేవతలు భగవంతుని స్తుతింతురు, కాని యశోదా నందుల అదృష్టము వారికి లేదు. భగవంతుని యశోదా నందులు పూర్తిగా దక్కించుకొనిరి. పితృత్వ నారాయణునకు పాలిచ్చు భాగ్యమును పొందిన యశోద యెంతటి అదృష్టవంతురాలు! వారి కీగౌరవము నారాయణుడెట్లు కలుగజేసెనో వింత కుతూహలముగా నున్నది. దయచేసి వివరింపుడు''

శుకు డిట్లు చెప్పెను. ''ద్రోణుడను వసువు, అతని భార్య ధర, నారాయణు డీభూమిపై అవతరించు కాలమున జన్మించవలసినదని బ్రహ్మదేవు డాదేశించెను. వారు బ్రహ్మను ఒక వరమడిగిరి. 'మేము భూలోకమున జన్మించి భూలోక వాసుల గుణ గణములు కలిగి యుందుము. కాని మాకు నారాయణునిపై అనన్య భక్తి కలిగియుండునట్లు వరము ప్రసాదించుము. దుఃఖ భూయిష్ఠమైన భూలోక జీవితము నతిక్రమించుటకు అదొక్కటే మార్గము''.

'' 'అట్లే జరుగును' అని బ్రహ్మ పలికెను. ఆ విధముగా ద్రోణుడు నందుడుగాను, ధర యశోదగాను జన్మించిరి''.

159 యశోద కృష్ణుని కట్టివేయుట

గోకులములో ఒక రోజు యశోద పరిచారికలు వేరు పనులలో తీరిక లేక యుండిరి అందుచేత ఆమె స్వయముగా పెరుగు చిలికి వెన్న చేయుటకు నిశ్చయించుకొనెను ఆమె దధి పాత్రను తెచ్చి చిలుకుట ప్రారంభించెను. ఆమె చిలుకు చుండగా కృష్ణుడచటకు వచ్చెను. అత డాకలితో నుండుటచే యేదైన తినుట కిమ్మనెను. అతడు అందముగా నున్న తల్లిని చూచెను. ఎల్లపుడును యితరులు చేయు పనిని తానే స్వయముగా యిరోజు చేయుటచేత, అలసాటు లేనందున, యశోద అలసియున్నట్లు గోచరించుచుండెను. వర్షబిందువులు పడిన వర్మమువలె ఆమె ముఖము కన్పించుచుండెను చిలుకు చున్నపుడు చేతి గాజులు గలగల శబ్దము చేయుచుండెను. వదులుగా నున్న ఆమె జుట్టులో ధరించిన మాలతీ పుష్పమాల జారి పడిపోవుచున్నట్లుండెను. ఆమె చెవులకున్న తాటంకములు అటు నిటు ఊగుచుండెను చేతుల భుజముల కదలికకు, ఆమె కట్టిన పట్టుచీర రెపరెపలాడుచుండెను. కృష్ణుడు ఆమెకు దగ్గరగా వెళ్ళి కవ్వమును పట్టుకొని ''ఇకచాలు. నాకు ఆకలిగా నున్నది ఏదైన తినుటకు పెట్టు'' అమనట్లు ముఖము పెట్టెను

యశోద నవ్వి కృష్ణుని తన చేతులోనికి తీసుకుని కూర్చుని ఒళ్ళో పెట్టుకుని పాలిచ్చుచుండెను

పాలిచ్చుచుండగా, పొయ్యిపై కాగుచున్న పాలు పొంగిన వానన తగిలెను. అంత యశోద కృష్ణుని నేలపై కూర్చుండబెట్టి వంట యింటిలోనికి వెళ్ళెను. ఆకలి పూర్తిగా తీరకనే తల్లి తనను వదలి వెళ్ళినందుకు కృష్ణునకు కోపము వచ్చెను పెదవులను వళ్ళ మధ్య బిగించి, కవ్వమును చేతిలోనికి తీసుకుని పెరుగు కుండను గట్టిగా కొట్టెను. కుండ పగిలెను అందుండి పెద్ద వెన్న ముద్దను తీసుకొనెను. దొంగ కన్నీరు తెచ్చుకుని, వాకిటికి వెళ్ళి ఒక మూల దాగి వెన్న తినుచుండెను.

యశోద పొంగిన పాలను దించి, తిరిగి మజ్జిగ చిలుకు పనిని కొనసాగించుటకు వచ్చెను. పగిలిపోయిన

కుండను జూచెను. మజ్జిగ, వెన్న వేఱపాలై అన్ని ప్రక్కలకు ప్రాకెను. కృష్ణుడు మాత్రము యెక్కడను కన్పించకుండెను. కృష్ణుని తుంటరి తనమునకు తనలోతాను నవ్వుకుని కృష్ణుని వెదకసాగెను. ఒక రోటిపై కూర్చుని వెన్న తినుచు, చుట్టును చేరిన కోతులకు కూడ కొంత వెన్న పెట్టుచుండెను. వెనకవైపు మండి యశోద కృష్ణుని సమీపించెను. ఆమె చేతిలో ఒక చిన్న బెత్తముండెను. ఆమె బెత్తముతో తనకు దగ్గరగా వచ్చుచున్నదని గ్రహించి, పొందబోవు శిక్షకు భయపడుచున్నట్లు, పారిపోవ ప్రయత్నించెను. అతనిని పట్టుకొనుటకు యశోద అతని వెంట పరుగెత్తు చుండెను. యోగులకు అందని ఆ పరమాత్ముడు, మనుకు గ్రాహ్యముకాని ఆ పరమ పురుషుడు చిన్ని కృష్ణుడుగా యశోదకు చిక్కకుండ పరుగెత్తుచుండెను. యశోద కృష్ణుని పట్టుకుని, కొట్టి, యికముందు అల్లరి చేయకుండ త్రాడుతో కట్టివేయవలెనని ప్రయత్నించెను.

ఆమెను పరుగెత్తించి ఆడిన ఆట మూలముగా, ఆమె అలసిపోయినదని కృష్ణుడు గ్రహించెను. ఆమె ధరించిన దుస్తులు చిందర వందర అయ్యెను. ముఖము చెమటతో తడిసెను. విశాల వక్షోజములు, వెడల్పైన పిరుదులతో ఆమె పరుగెత్తలేకపోయెను ఆమె తలరేగి జుట్టు పదులు పదులుగా నయ్యెను మాంతి పుష్పములు నేలమీద చిందర వందరగా పడెను ఆమె స్థితికి జాలిపడి కృష్ణుడు చివరకు తనకు తానే ఆమెకు పట్టుబడిపోయినట్లు నటించెను

ఎడమ చేతితో గట్టిగా కృష్ణుని పట్టుకుని చివాట్లు పెట్టుచుండెను. కృష్ణుడు యేడ్చుచుండెను. కన్నులు కన్నీటితో నిండెను. తన చిట్టి చేతులతో కనులు నులుముకొనగా, కనులకు పెట్టిన కాటిక కన్నీటి తడికి ముఖమంతయు చెదరెను అప్పుడు అతని వదనము మరింత మనోహరముగ గోచరించుచుండెను. తల్లి చూపులను తప్పించుకుని అటు నిటు చూచుచుండెను. తన చేతితో గట్టిగా పట్టుకుని యశోద యిట్లనెను. ''నీ అల్లరి నేను భరించలేకున్నాను నిన్ను అదిమిపెట్టి యుంచుట అసాధ్యముగా నున్నది మాటలతో చెప్పగా నీవు వినుట లేదు నిన్ను తీవ్రముగా దండించవలసి యున్నది. నీ కోతి చేష్టలకు అంతులేకున్నది. వెన్న అంతయు దొంగిలించి, యేమియు తప్పు చేయనట్లుగా రోటిపై కూర్చుని వెన్న తినుచున్నావు. కొంచెము ఆగు, చూడు నిన్ను యీ కర్రతో కొట్టెదను''.

కృష్ణుడు మిక్కిలి భయపడుచున్నట్లు దీన వదనముతో తల్లిని చూచుచు ఆమెను గట్టిగా పట్టుకునెను. యశోదకు కుమారునిపై అమిత ప్రేమ చేతులలోనికి తీసుకుని గుండెలకు గాఢముగా హత్తుకొనవలెనని తలచెను కాని మరల కఠినముగా వ్యవహరించినట్లు గోచరించవలెనని యిట్లనెను. ''నరే! నిన్ను నేను కొట్టను. నువ్వు యింతవరకు రాజువలె సింహాసనముపై కూర్చున్న ఆ రోటికి నిన్ను త్రాడుతో కట్టెదను ఇక నువ్వు యెట్లు అల్లరి చేసెదవో చూసెదను'' యశోద ఒక త్రాడును తెచ్చి కృష్ణుని రోటికి కట్టుటకు ప్రయత్నించెను. నిత్య సత్యమైన బ్రహ్మమును కట్ట తరమా! లోపల బయట అంతటను నిండియున్న బ్రహ్మమును బంధింప శక్యమా? ఊర్ధ్వ అధో లోకములందు బ్రహ్మము నిండియున్నది. ఈ విశ్వమే బ్రహ్మము. సజీవమైనవి, జడమైనవి అన్నియు ఆ బ్రహ్మమే! మానవ రక్షణకై మానవ రూపము ధరించినాడు. అట్టి వానిని యశోద ఒక చిన్న త్రాడుతో బంధింప జూచెను!!! కృష్ణుని రాతికి దగ్గరగా బంధింపనెంచెను కాని త్రాడు కురుచయయ్యెను మరొక త్రాడు తెచ్చి దానికి ముడివేసి పెద్దది చేసి కృష్ణుని కట్టుటకు మరల ప్రయత్నించెను. తిరిగి ఆ త్రాడు చాలదయ్యెను ఇంకొక త్రాడు తెచ్చి యింతకు ముందున్న త్రాడుకు ముడివేసి రాయికి కృష్ణుని గట్టుటకు ప్రయత్నించగా అదియు చాలకుండెను కొన్ని అంగుళములు కురుచయయ్యెను. ఆమె యేమి జరుగుచున్నదో, యేల ఇట్లు జరుగుచున్నదో యోచించకుండెను. ఆమె అట్లు వరునగా యింట

నున్న త్రాడు నంతనూ తెచ్చి ముడివేసినప్పటికిని చాలకుండెను. ఇంతలో ఆమె చుట్టును గోకులములోని జనులు చేరిరి. గోపికలు ఆమె అనహాయ స్థితిని జూచి ఆనందించుచుండిరి. తల్లి ముఖము చూచి ఆమె మిక్కిలి అలసిపోయినదని గ్రహించి కృష్ణుడు విచారించి రాయికి కట్టుబడుటకు అనువు కల్పించెను. ఈ లోకమంతయు అతని అధీనములో నున్నది. అట్టి పరమాత్ముని యశోద ఒక త్రాడుతో రాతికి గట్టగలిగినది పరమాత్మ భక్తి అనే మాత్రముతో కట్టుబడగలుగునని తెలియుటలేదా? బ్రహ్మ, మహాదేవుడు, లక్ష్మి చేయలేని దానిని యశోద సాధించెను. ఆమె కన్న అదృష్టవంతులెవరు? అమాయక గోపిక యశోద తన చేతులతో కృష్ణుని రోటికి కట్టి బంధించెను.

పెద్ద విట్టూర్పు విడిచి యశోద గృహకృత్యములు కొనసాగించుటకు యింట్లోనికి వెళ్ళి యిట్లనుకొనెను. ''నిన్ను త్రాడుతో బంధించితిని. ఇక నాకు నిశ్చింతగా నుండును''.

160 రెండు వృక్షములు

గూటముపై కూర్చున్న కృష్ణునకు కొంతసేపయిన తర్వాత విసుగు పుట్టెను. కొంతసేపు అచ్చట మున్న కోతుంతో ఆడెను. ఆ తర్వాత అది కూడ విసుగు కలిగించెను. అటుపిమ్మట నేలపై ప్రాకుచుండెను. ప్రాకినపుడు తన్ను కట్టిన గూటము కూడ వెనుక వచ్చుచుండెను. అట్లు నాలుగువైపుల తిరిగి తిరిగి యింటి ముందు వాకిలి చేరుకొనెను. కొంతమంది బాలురు దూరముగా ఆడుకొనుచుండిరి. చుట్టుప్రక్కల మరింకెవ్వరును లేరు. అక్కడ రెండు వృక్షములు కవలవలె పెరుగుచుండుట కృష్ణుడు చూచెను. అవి అర్జున వృక్షములు.

కొంతసేపయిన తర్వాత కృష్ణుడు ఆ రెండు వృక్షముల మధ్యగా వెళ్ళెను. తన్ను కట్టివేసిన స్థలము దాటగా, త్రాడుతో గూటమునకు ముడివేయుట చేత గూటము కదలకుండెను. కాని కృష్ణుడు తనతో గూటము నీడ్చుకుని వెనుకకు చూడక ప్రాకుచు వెళ్ళు చుండెను.

ఇంతలో పెద్ద శబ్దమయ్యెను. కృష్ణుడు యీడ్చుకు వెళ్ళిన గూటము చేత ఆ రెండు వృక్షములు పెద్ద శబ్దము చేయుచు నేలపై పడెను. పడిపోయిన ఆ రెండు వృక్షముల నుండి వెలుగు లావిర్భవించెను. ఆ రెండును కృష్ణుని పాదములపైబడి యిట్లనెను. ''మేము గొప్ప అదృష్టవంతులము. నీ పవిత్ర పాదములు మమ్ములను తాకుటచేత నారదుడు మాకిచ్చిన శాపము అంతరించినది. తిరిగి ఉత్తర దిశనున్న మా స్వగృహమునకు వెళ్ళుటకు పునీతులమైతిమి. మా తండ్రి కుబేరుని వద్దకు వెళ్ళెదము''. ఆ తర్వాత వారు అదృశ్యులైరి.

పరీక్షిత్తునకు కుతూహలము కలిగెను. అతడు శుకునితో యిట్లనెను. ''దేవా! ఈ కుబేర పుత్రుల వృత్తాంతమేమిటో తెలియజెప్పుడు. నారదుడు వారి నెందుకు శపించెను?''

శుకుడిట్లనెను. ''ఆ కథ చెప్పెదను. ఉత్తర దిశకు రక్షకుడు, ధనాధిపతి అయిన కుబేరునకు నలకూబర, మణిగ్రీవులను యిరువురు పుత్రులు కలరు. వారు యువకులు, సౌందర్యవంతులు, పైగా ధనవంతులు. ఈ కారణములచే వారికి సహజముగా అహంభావము యెక్కువగా నుండెనని వేరుగ చెప్పనవసరము లేదు. ఒకసారి కైలాసపర్వతము దిగువ ప్రవహించుచున్న పవిత్ర గంగా తీరమున యీ యువకులిద్దరును వారి భార్యలతో

క్రీడించుచుండిరి. వారు వారుణియను మద్యమును అధికముగా సేవించుటచేత బాహ్య ప్రపంచ జ్ఞానము పూర్తిగా కోల్పోయిరి. మదించిన యేనుగులవలె వారు ఆ నదిలో జలక్రీడలాడుచుండిరి.

''నారద మహర్షి ఆ మార్గమున వెళ్ళుట తటస్థించెను. నారదుడు వారిని చూచెను. కాని వారు, నారదుని చూచినప్పటికిని, మద్యపాన ప్రభావము చేత నారదుని లక్ష్యపెట్టకుండిరి. ఋషిని గౌరవించవలెనను విషయము వారు పూర్తిగా విస్మరించిరి. అంతేకాక, ఒక మహాఋషి యెదుట తాము అసభ్యముగా ప్రవర్తించుచున్నామను జ్ఞానము కూడ లేక యుండిరి. వారి భార్యలు వడివడిగా గట్టుకు చేరుకుని అచ్చట వదలిన దుస్తులను ధరించిరి. తరువాత వారు నారదునికి నమస్కరించిరి. కాని ఆ అన్నదమ్ములిద్దరును నారదుని ఉపేక్షించిరి. నారదుడు వారి అహంభావమను రోగమును నివారింపదలచెను. అంతేకాక కృష్ణుడు రక్షించు వంతటి అదృష్టము వారికి కలుగునట్లు చేసెను. నారదుడు యిట్లు పలికెను. ''మానవులు అనేక విధములైన మదముతో చరించెదరు. ఉత్తమజన్మ పొందిన రాకుమారులు, విద్వాంసులు కొందరు అహంభావము కలిగి యుందురు. అహంభావమునకు రజోగుణము ప్రధాన కారణము. కాని మరియొక విధమైన మదము అన్నిటికన్న అధమమైనది. అది ధనమదము. ధన సంపద విరివిగా నున్న మానవులు వనితా లోలురై జూదము మద్యపానము మొదలగు దురభ్యాసములకు లోనై యుక్తాయుక్త విచక్షణ గోల్పోయి అసభ్యముగా చరింతురు. అట్టి మానవులు ఆత్మ నిగ్రహము పోగొట్టుకుని దయారహితముగా సంచరించెదరు. వారు యీ శరీరము శాశ్వతమను భ్రమలో నుండెదరు. శారీరక వాంఛలు తీర్చుకొనుటకు యెదుటివారిని చంపుటకైనను సంకోచింపరు. భూమిని పరిపాలించు మహారాజా, దాని ప్రక్క ముష్టి అడుగుకొనెడి పేద, యిద్దరును సమానమే. మృత్యువు యిద్దరినీ సమానముగా చూచును. ఇద్దరును పిడికెడు భస్మముగా మారుదురు. కావి అహంభావి యీ విషయము గ్రహించలేడు. ముమ్మందు తనకు జరుగనున్న దుస్థితి తలంపక, చంపుటకు సిద్ధమగును. ఈ శరీరము అన్నము ప్రసాదించువానికి చెందును. రూపుదిద్దిన తల్లిదండ్రులకు చెందును. చివరకు పురుగులు, కుక్కలు, పక్కలు యీ శరీరమును తినివేయును. మూఢులు మాత్రమే యీ శరీరము శాశ్వతమని విశ్వసింతురు. వారికి దేహమువకు దేహములో నుండు దేహికి భేదము తెలియదు. అహంకార పూరితులైన వారి మనను కలుషితముగా నుండును. బీదరికమే వారి అహంకారమను రోగమును కుదుర్చును. పేదవారు మాత్రమే అన్ని జీవులు సమానమని గ్రహించెదరు. కటికనేలపై పరుండు పేదలు, అన్నములేక నీరసించిన ముఖముతో నున్న బీదవారు యితర జీవులకు యెట్టి హానియు కలుగకూడదని అభిలషింతురు. అదే విధముగ కష్టములనేమో తెలియని మానవులు కరుణ యనగా నేమో తెలియలేరు.

''అహంకారములేని మానవుడు, విద్యామదము ధనమదము కులమదము అను మూడు మదములు లేని మానవుడు, చాల అరుదు. పేదవారు మాత్రమే యీ మూడు మదములు లేక యుందురు. దుర్భర జీవితమే వారి తపస్సు. ఆ తపస్సు వారిని శాశ్వతమైన ఉత్తమ లోకములకు అనగా మనము జీవించు లోకములకు భిన్నమైనవి, తీనుకు వెళ్ళును. పేదవారికి నిత్యమును తిండి కొరత యుండును. శరీరము కృశించగా, యెప్పుడును ఆకలి తీర్చుకొనుటకై ఆహారము కొరకు పరితపించుచుందురు. అట్టివారికి ఇంద్రియములు అర్థములేనివి. ఆకలిగా నున్నవారి ఇంద్రియములు అణగి యుండును. వారికి తోటి మానవులనుగాని, యితర జీవులను గాని గాయపరచు ఆలోచనలే రావు. అన్ని జీవులను సమభావముతో చూచు సాధువులు సహజముగా పేదవారికి దగ్గరగా నుందురు. సాధుసాంగత్యము చేత పేదవారు భౌతిక వాంఛలు లేక యుందురు. అన్ని పరిస్థితులందు సమ భావముతో నుండు సాధువులకు, నారాయణ చింత తప్ప యితర చింతలు లేని సాధువులకు,

గర్వముతో మదించినవారితో అవసరము కలుగదు

''మీరిరువురును వారుణియను మద్యము సేవించివారు ధనమదముతో మీరు విచక్షణా జ్ఞానము కోల్పోయినారు. మీకు ఇంద్రియ విగ్రహము లేదు. వావంటి సాధు పురుషుల యెడల ప్రవర్తించవలసిన తీరు తెన్నులు కవీన మర్యాదలు కూడ మీకు తెలియవు. మీరు కుబేరుని పుత్రులు మీరు తామసముతో అవిధేయులై ప్రవర్తించుటచేత భూమిపై కవల వృక్షములై జన్మించెదరు. మీరు పూర్వ జన్మ స్మృతి కలిగయుందురు. శాపవిమోచనమునకై మీరు తపశ్చర్యలాడుచు వేచి యుందురు.

''మీరు జన్మించు కాలమందే నారాయణుడు జన్మించును. అతడు మీ భూలోక బద్ధ జీవితము నుండి విముక్తి కలిగించును. అతడు మీ అపాంభావమును కూడ నివారించును'' నారదుడు వారిని శపించి తన దారిన తాను వెళ్ళిపోయెను కుబేరుని పుత్రులిద్దరును గోకులములో కవల వృక్షములుగా జన్మించి పెరుగుచుండిరి ఆ యిరువురు సోదరుల శాపవిమోచన సమయము ఆసన్నమైనదని కృష్ణుడు నిశ్చయించి, వాని మధ్యగా వెళ్ళి అవి నేలపై పడునట్లు చేసెను

ఆ వృక్షములు రెండు నేలపై ఒరిగినపుడు పెద్ద శబ్దమయ్యెను ఆ శబ్దము విని గోకులములోని ప్రజలు, యశోద యేమి జరిగినోయని చూచుటకు వచ్చిరి. తన కుమారుడు ఆ వృక్షముల క్రిందపడి నలిగిపోనందుకు యశోద భగవంతునికి వమస్కరించి, గూటమునకు కట్టినందుకు తనలోతాను మిక్కిలి విచారించెను. ఆమె తొందర తొందరగా గూటమునకు కట్టిన ముడులు విప్పివేసెను కర్మబంధములనే ముడులు విప్పి మోక్షమార్గమున తీసుకువెళ్ళు సమర్థుడు తన కుమారుడని ఆమె తెలిసికొనలేక పోయెను అక్కడ చేరిన వారందరును ఆ వృక్షములెట్లు కూలెనా, బాలుడు (కృష్ణుడు) యెట్లు మృత్యువు నుండి తప్పించుకొనెనా యని ఆశ్చర్యపోవుచుండగా, అక్కడ ఆడుకొనుచున్న కొందరు పిల్లలు యిట్లనిరి. ''కృష్ణుడు ప్రాకుచుండగా గూటము కూడ అతనితో వెనుక కదిలి వెళ్ళుచుండెను ఆ రెండు వృక్షముల మధ్యగా అతడు వెళ్ళినంతనే అవి నేల గూలెను వెలుగువలె గోచరించు ఇద్దరు పురుషులు కృష్ణునితో మాట్లాడగా మేము చూచినాము. కృష్ణుడు కూడ వారితో మాట్లాడెను ఆ తరువాత పొరుగాలిలో లేచి ఆకాశమున పక్షులవలె యెగిరి వెళ్ళిపోయిరి'' ఆ పిల్లల మాటలు యెవ్వరును నమ్మలేదు ప్రజలు వారిలో వారిట్లనుకొనిరి ''ఇది చాల అసంభవము. చిన్నవాడైన కృష్ణుడు రెండు వృక్షములను ఒకేసారి యెట్లు నేలకూల్చగలడు? వృక్షములు నేల గూలుట, కృష్ణుడు అటు ప్రక్కగా వచ్చుట యించుమించు ఒకేసారి జరుగుటచేత, ఆ పిల్లలు కృష్ణుడే వృక్షములను నేలగూల్చెనని భావించిరి. ఇక వెలుగుచున్న యిద్దరు వ్యక్తులను చూచుట — యిది కేవలము పిల్లలకు సహజముగా నుండు ఊహాశక్తి మాత్రమే ఈ విచిత్ర దృశ్యము తాము చెప్పెడి కథ నమ్ముటకు తోడ్పడునని వారు తలచి యుండవచ్చు''. ఆ విధముగా యక్ష రాజ కుమారులైన నలకూబర మణిగ్రీవుల శాపవిమోచనము పరిపూర్తి యయ్యెను

161 గోకులములో కృష్ణుడు

గోపిక లందరకును కృష్ణుడన్న చెప్పలేని అభిమానము కృష్ణుడు ఓజంతయు గోపికల యిండ్ల యందే గడుపుచుండెడివాడు. వారు అడిగినపుడు నాట్యము చేసెడివాడు. వారు చప్పట్లు చరవగా గిరగిర తిరుచుండె

డివాడు అట్లు తిరుగునపుడు జుట్టు యెగురుట, మెడలో హారములు ఊగి గుండెలపై పడుట జూచి ఆనందముతో వారు ఆ బాలుని హత్తుకుని ముద్దాడేవారు. అతడు నవ్వుచు పాడుచు వారి కానందము చేకూర్చెడివాడు. అంతలో ఒక గోపిక యిట్లనెను. ''కృష్ణా! వెళ్ళి ఆ మజ్జిగకుండ, కవ్వము తీసుకురా'' కృష్ణుడు అత్యుత్సాహముతో వారు చెప్పినట్లు వెళ్ళి ఆ వస్తువులను చేతులతో గట్టిగా పట్టుకుని అవి భారముగా నున్నట్లు శ్రమకోర్చి తెచ్చుచున్నట్లు చూపరులకు గోచరించెడివాడు వాటిని క్రిందపెట్టి అలసట తీరినట్లు కంది యెర్రగానున్న చేతులు తేలికగా జాడించెడివాడు.

బలరామకృష్ణు లిద్దరును గంటల కొద్ది మట్టిలో బయట ఆడుచు, తమ తల్లులు భోజనమునకు రమ్మని పిలుచుచున్నప్పటికిని వినకుండెడివారు ఒకరోజు రోహిణి కృష్ణుని, బలరాముని యిట్లు కేకవేసి పిలిచెను ''చూడండి! మీవంటి వీండా యెంత మన్ను ఉన్నదో! చాల సేపటి నుండి మట్టిలో ఆడుచున్నారు ఇక లోపలికి రండి రామా! ఈరోజు నీ జన్మ నక్షత్రము మీరు పవిత్ర స్నానము చేయండి మీ తండ్రి యీనాటికి తగిన వైదిక విధులను జరుపదలచినారు మిగిలిన బాలురను చూడుడు. ఎంత చక్కగా అలంకరించుకుని యున్నారో! మీరిద్దరు హాత్రమే యింకను మురికిగా నున్నారు'' వారిద్దరూ రోహిణి మాటలు లక్ష్యపెట్టకుండిరి. ఆమె యశోదతో విట్లనెను ''చెల్లెమ్మా! నీవు మాత్రమే వారిని లోపలికి రప్పించి స్నానమాచరించునట్లు చేయగలవు నేను ప్రయత్నించినాను కాని వారు నా మాట వినుటలేదు'' యశోద బయటకు వచ్చి యిట్లనెను ''కృష్ణా! ఓ కృష్ణా! పద్మపత్రనేత్రా, ప్రియపుత్రా! ఇక ఆట చాలించండి. చాలసేపటి నుండి ఆడుచుండుటవల్ల మీరిద్దరు బాగుగా అలసిపోయినారు మీకు తెలియదుగాని మీరు చాల ఆకలితో నున్నారు. లోపలికి రండి రామా, ముద్దులరామా! నీవును, తమ్ముడును లోపలికి వచ్చి స్నానము చేసి భోజనము చేయండి మీ తండ్రి మీ యిద్దరి కొరకు యెదురు చూచుచున్నారు ఆలస్యము చేయక రండి'' ఆమె బలరామకృష్ణులతో ఆడుచున్న మిగిలిన బాలుర నుద్దేశించి బృహస్వరముతో నిట్లనెను ''చూడండి అబ్బాయిలూ! ఇక మీ యిళ్ళకు మీరు వెళ్ళండి అప్పుడే వీ రిద్దరును నామాట విందురు'' బలరామకృష్ణులు అందరి పిల్లలవలె అతి సెంకిగా వ్యవహరించుచుండిరి ఎవరికిని వారి దివ్యత్వము తెలియకుండునటుల యెంతో జాగ్రత్త తీసుకునెడివారు. గోకుల ప్రజలు అమాయకులు పాపము వారు బలరామకృష్ణులు యిరువురును అనంత, నారాయణ అవతార మూర్తులని తెలియని అహాయకులు వారు సహజముగ అందరి పిల్లలు వ్యవహరించినట్లే వ్యవహరించుటవల్ల సత్యము ఆ గోకులవాసులు యెన్నటికిని గ్రహించలేకుండిరి

యశోద, తన పుత్రుడెవరో యెరిగి యున్నచో, ఆమె యీ భారము వహించలేక యుండెడిది అందుచేత తన దివ్య స్వరూపమును ఒక క్షణకాలము ఆమెకు ప్రసన్నము చేసినప్పటికిని తిరిగి ఆమె మాయలో పడి నర్వము మరచునట్లు చేసెను

వారికి కృష్ణుడు ఆనందము చేకూర్చు బాలుడు తన చిలిపిచేష్టలతో అందరి అభిమానము, ప్రేమ మూరగొనెను

కృష్ణుడు అందరిని ఆకర్షించెడివాడు కారణము తెలియకయే అందరును కృష్ణుని అమితముగా ప్రేమించుచుండిరి. గోకులములో గోపికలు, గోపాలురు కృష్ణుని ప్రేమించునట్లు, నారాయణు వింకెవ్వరును ప్రేమించలేదు అతడు నిర్వహించుచున్న పాత్ర అతనికి ఆనందము కల్గించుచుండెను అతడు హాయిగా యెవ్వరును తన రహస్యము నెరుగకుండునటుల వర్తించుచుండెను బలరాముడు అనంతుని అవతారమగుటచేత అతనికి

మాత్రము కృష్ణుని రహస్యము తెలియును తన దివ్యత్వము ప్రకటించక దాచి యుంచుటయే అతని ప్రధాన కర్తవ్యము. దానినతడు మిక్కిలి వేర్పుతో నిర్వహించుచుండెను అనురుంమ చంపుటచేత యీ బాలుడు యెవరైయుండునా అవి ప్రజలు యోచించుచుండిరి. ప్రతి ఒక్కరు కృష్ణుడు క్షేమముగా బ్రతికి బయట పడినందుకు నారాయణునికి ధన్యవాదములు తెలిపిరి. వారికి ఆ సంఘటనలో కృష్ణుని పాత్ర యేమిటో తెలియకుండెను. కృష్ణుడు తన దివ్యత్వము ప్రకటము కాకుండునట్లు మిక్కిలి వేర్పుతో చరించుచుండెను. తన దివ్యత్వమును కప్పిన తెరను కొద్దిమంది మాత్రమే యెరుగుదురు.

162 ఆరణ్యక ఫలములు

ఒకరోజు కృష్ణుడు యింటి ముందు వాకిలిలో ఆడుకొనుచుండగా, ''ఫలములు! జంబూఫలములు!'' అను కేక వినపడెను. కృష్ణుడు వీధి గుమ్మము వద్దకు పరుగెత్తి వెళ్ళెను. ఒక విషేద స్త్రీ పండ్ల బుట్టను తల మీద పెట్టుకుని యుండుట కృష్ణుడు చూచెను. కృష్ణుడామెను పిలిచి యిట్లనెను ''నాకు కొన్ని పండ్లు యిమ్ము. ఈ పండ్లు నాకు చాల యిష్టము'' చిన్నారి కృష్ణుడు తడబడుచు పలికిన పలుకులకు ఆమె నవ్వి యిట్లనెను. ''తప్పకుండ నీకు యీ పళ్ళు యిచ్చెదను కాని వాటి వెల యివ్వవలెను''

ఆశ్చర్యముతో ''వెలయా'' అని అడిగెను ''వెల అనగానేమి?''

''నేను నీకు పళ్ళు యిచ్చినందుకు నీవు దానికి ప్రతిఫలముగా యేదైన నివ్వవలెను'' అని ఆమె పలికెను

''సరే'' అని కృష్ణుడనెను ''నేను నీకు గింజలు యిచ్చెదను మరి పండ్ల నిచ్చెదవా?''

''గింజలు తీసుకురమ్ము. నేను నీకు పండ్ల నిచ్చెదను'' కృష్ణుడు లోనికి పరుగెత్తెను ఆమె తల మీద నుండి బుట్టను దించి నేలపై పెట్టెను కృష్ణుడు సామాను గదిలోనికి వెళ్ళి, పద్మకుట్మలము వంటి తన దోసిటితో బియ్యపు గింజలు తీసుకుని వచ్చెను. అతడు పరుగెత్తి వచ్చుచున్నపుడు సామాను గది నుంచి వీధి ద్వారమువరకు గింజలు రాలుచుండెను తన దోసిలిని ఆమెకు చూపి యిట్లనెను ''చూడు! నేను నీకు గింజలు తెచ్చితిని నాకు యీ పండ్లను యిమ్ము'' ఆమె రిక్తముగా మున్న కృష్ణుని అందమైన గుబురైన గడ్డంలో మున్న నాజూకు చేతులను చూచెను ఆమె బియ్యపు గింజలు లోపలి నుండి ద్వారమువరకు పడియుండుట చూచెను ఆమె కృష్ణుని రెండు చేతుల నిండుగా తన బుట్టలోని పండ్లను యించి యిచ్చెను

బుద్ధికి గ్రాహ్యముకాని పరమాత్మ, ఆరణ్యకములు అనగా ఉపనిషత్తులు గూడ వర్ణింపలేని ఆ పరమాత్మ, కొన్ని అరణ్యకఫలములను గోరుట యెంత చిత్రము! భగవంతుని లీలలలో యిది యొకటి ఈ కథను వినువారు భగవంతుని చేరుటకు ఆరణ్యకముల (వేదాంతము) ఆవశ్యకత లేదు

విషేద స్త్రీ యింటికి వెళ్ళిపోయి చూచుకొనగా తన బుట్ట బరువుగా నున్నట్లు ఆమెకు తోచెను. ఆమె బుట్టను దించి లోపల చూచెను. విలువైన మణులతో బుట్ట నిండియున్నట్లు ఆమె కనుగొనెను ఆమె కూర్చొని ఆశ్చర్యపడుచుండెను ఇది యెట్లు సంభవించెనో ఆమెకు అవగాహన కాలేదు

163 గోకులము నుండి బృందావనము

ఒకరోజు నందుని యాధిపత్యమున గోపాలురందరూ నవ వేశమైరి. తరచుగా కృష్ణునికి ఆపదలు కలుగుచుండుట గురించి వారు చర్చించిరి. కృష్ణుని క్షేమము వారందరి ధ్యేయముగా నుండెను. గోపాలురందరిలో వృద్ధుడైన ఉపనందుడు మొట్ట మొదట యిట్లు పలికెను. ''ఈ గోకులము విడిచి పెట్టి సురక్షితమైన మరొక ప్రదేశమునకు తరలి వెళ్ళుట శ్రేయస్కరమని నా అభిప్రాయము. ఈ ప్రదేశము కృష్ణునికి క్షేమకరము కాదు అనేక ఉత్పాతములు కలుగుచున్నవి ఇది మంచిది కాదు మున్ముందు యీ బాలునికి మరికొన్ని కష్టములు ఆపదలు కలుగునని తోచుచున్నది ఇప్పటికే నాలుగు పర్యాయములు తీవ్రమైన ఆపదల నుండి తప్పించుకొనెను పూతన యను రాక్షసి మొదట యీ బాలుని చంపుటకు సంకల్పించెను తరువాత బండి క్రిందపడి నలిగిపోవుట తప్పెను. తరువాత సుడిగాలి నుండి ప్రమాదము తప్పెను ఇప్పుడు యీ కవల వృక్షముల నుండి నారాయణుని అనుగ్రహమునే ఆపద తప్పెను. అదృష్టవశముచేత యింతవరకు గోకులము దుష్టశక్తుల ప్రభావమునకు లోనుకాలేదు అది సంభవింపక మునుపే మనము యీ గోకులము విడిచి వెళ్ళుట మంచిది పిల్లలను రక్షించుట మన ప్రథమ కర్తవ్యము

''గోవర్ధన పర్వతమునకు దిగువ బృందావనమను ప్రదేశము కలదని విని యున్నాను పేరును బట్టి మన గోసంపద కా పర్వతము రక్షకాగలదని తోచుచున్నది. పర్వతము చుట్టు మున్న అడవిలో మన గోవులకు సరిపడునంత పచ్చగడ్డి యున్నదని వింటిని గోవులకు సుష్టుగా ఆహారము లభించును. మన గోపాలురు, గోపికలు సుఖ సంతోషములతో జీవించగలరని నా గట్టి నమ్మకము నా యీ సూచన అందరకును అంగీకారమైనచో, మరొక క్షణమైనను వ్యర్థము గావించవద్దు''

గో నందుని సూచన నామోదించిరి. వెంటనే గోకుల వాసులందరును, ఊరేగింపుగా, తమతమ సామాగ్రితో బండ్లపై గోకులము నుండి బృందావనమునకు ప్రయాణమైరి ఒక బండి వెనుక మరొకటి వెమ్మదిగా పాకిపోవుచుండెను స్త్రీలు, పిల్లలు, వృద్ధులు బండ్లలో యెక్కి కూర్చొనగా, యువకులు తమ విండ్లను, డప్పుడమారుంను చేత బట్టి బండ్ల వెనుక నడువసాగిరి. బండ్లకు ముందు గోవులు మందలు మందలుగా గోపాలకుల రక్షణలో నడువసాగెను

దుష్టశక్తుల బారి పడకుండ యుండుటకు బ్రాహ్మణులు వేదమంత్రములు నుచ్చరించుచు వారి ననుసరించి వెళ్ళిరి స్త్రీలు తిరునాళ్ళకు వెళ్ళుచున్నట్లు భావించి ఆనందించుచుండిరి స్త్రీలందరును వారికి యిష్టమైన పట్టుచీరలను ధరించిరి మెడలో హారములు, తలలో పూలు ధరించిన గోపికాస్త్రీలు కృష్ణుని చిలిపి చేష్టలను వర్ణించు పాటలను పాడుకొనుచు వెళ్ళిరి. ఒక బండిలో రోహిణి, యశోద, బలరామకృష్ణులు కూర్చుండిరి. మిగిలిన వారితో కలిసి ఆడుచు పాడుచు నడువవలెనని యుండెను కాని అట్లు చేయుటకు వీలు లేకపోయెను. ఆ పిల్లలు యిద్దరును తమతోపాటు ఉండుట ఆ తల్లులకు చెప్పలేని ఆనందోత్సాహములు కలిగించెను

ప్రయాణము చివరకు వచ్చెను బృందావనము చేరుకొనిరి బలరామకృష్ణులు బండి నుండి క్రిందకు దూకి గంతిరి. గొప్పగానున్న గోవర్ధన పర్వత సౌందర్యమును వారు రెప్పవేయక చూచుచుండిరి పర్వతము

దిగువనున్న అరణ్యము, ప్రక్కనే పారుచున్న యమునానది అత్యంత శోభాయమానముగా గోచరించెను. బలరామకృష్ణుల దృక్కులంచే ఆ ప్రదేశము పావనమయ్యెను.

పిల్లలకు బృందావనములో జీవితము చాల ఉత్సాహముగా మండెను బలరామకృ ,డు గోపాలురతో కలిసి బయటకు వెళ్ళుచుండిరి. బలరామకృష్ణులు గోవులను తోలుకొని యితర గోపాలుర వలె బయటకు వెళ్ళుచుండిరి. పగలంతయు, గోవులు మేయుచున్నపుడు, బలరామకృష్ణులు యితర గోపబాలురతో ఆడుచుండెడివారు. సాయంకాలము యింటికి వచ్చిన తర్వాత ఆ రోజు జరిగిన ముచ్చట్లను తలుచుకుని ఆనందించెడివారు. ప్రతిరోజు గోవులను తోలుకొని వెళ్ళుటకు ముందు ఆటకు కావలసిన వస్తువులను ప్రోగుచేసి తమతో తీసుకు వెళ్ళెడివారు ఇట్లు దాటి తమ తల్లుల దృష్టి మరుగైన తర్వాత, యిక వారు అదుపు లేకుండ సంచరించెడివారు. కృష్ణుడు వేణువు ఊదెడివాడు. ఒక్కొక్కపుడు వండ్ల చెట్లపై రాళ్ళు విసిరి పండ్లపండని మారేడు పండ్లు రాలగా వాటిని తినుచు ఆనందించెడివారు బలరామకృష్ణులు తమ కాలి గజ్జెలు మధుర సంగీతమువలె ఘల్లుఘల్లు మనుచుండగా, వారు చెట్లను తప్పుచు ఆ ప్రదేశమంతయు పరుగెత్తి మిగిలిన బాలురతో ఆడుచుండెడివారు. దుప్పట్లను శరీరమంతటను కప్పుకుని, యెద్దులు, గోవులవలె వేషము ధరించి ఒకరినొకరు భయపెట్టుచు ఉల్లాసముగా కాలము గడిపెడివారు. ఒక్కొక్కపుడు అరణ్యములోని పశువులవలె కూతపెట్టుచు, ఒకరినొకరు కదుపుల్ల నవ్వించుచుండెడివారు. నిశ్చింతగా అట్లు సంచరించ గలుగుట పిల్లల అదృష్టము కదా!

164 వత్సుడు, బకుడు

ఒకరోజు బలరామకృష్ణులు గోవులను తోలుకొని బయటకు వెళ్ళిరి అవి గడ్డిమేయుచుండెను వారు గోవులను కాయుచుండగా, కంసుడు పంపిన అసురుడొకడు యమునా నదీతీరమువకు వచ్చెను. అసురు డాబాలురను చంప నిశ్చయించుకుని, దూడరూపము దాల్చి, అచట నున్న దూడల మందలో కలసిపోయి తిరుగుచుండెను కృష్ణుడిది కనుగొనెను రహస్యముగా యీ సంగతి బలరామునికి చెప్పెను ఏమియు జరగనట్లు, యేమియు తెలియని వారివలె వారిరువురును నటించి సంచరించుచుండిరి. నెమ్మదిగా యధాలాప ముగా కృష్ణుడు దూడరూపములో నున్న అసురుని సమీపించెను తాను దూడ రూపము ధరించిన విషయము కృష్ణునికి తెలుసునని అసురు డెరుగకుండెను.

కృష్ణుడు ఆ దూడ వెనుక కాళ్ళను రెండింటిని పట్టుకుని గిరగిర త్రిప్పెను అట్లు తిప్పినేలపై బడవేయగా, దూడ రూపముపోయి అసురుడు నేలకూలి మరణించెను అతడు నేలపై పడునపుడు అక్కడనున్న ఫలవృక్షములకు అతని శరీరము గట్టిగా తగులగా, ఆ వృక్షములకున్న పండ్లు నేలపై చెల్లాచెదురుగా పడెను కృష్ణుని చెంతనే యున్న యితరబాలురు కృష్ణుని చర్యను ఆశ్చర్యముతో చూచుచుండిరి స్వర్గము నుండి కృష్ణునిపై పుష్పవర్షము కురిసెను కృష్ణుని చర్యలకు దేవతలు మిక్కిలి సంతోషించిరి అత్యనాయాసముగా మరొక అసురుడు మరణించెనని వారు హాయిగా ఊపిరి పీల్చిరి

లోకమును సంరక్షించు భగవదవతారములైన బలరామకృష్ణులు బృందావనములో సామాన్య గోపాలకులవలె

గోపులను సంరక్షించుచు చరించుచుండిరి

గడ్డిని మేసిన దూడలమ నీరు త్రాగించుటకై వారిరువురును దూడలను తోలుకువి యమునా నదీతీరమునకు వెళ్ళిరి వారు కూడ కడుపునిండుగా యమునా నదీ జలము త్రాగిరి చుట్టును పరికించి చూడగా ఆ నదీ తీరమున ఒక విచిత్రమైన జీవిని వారు చూచిరి అది ఒక భయంకరమైన పక్షివలె వారికి గోచరించెను ఇంద్రుడు వజ్రాయుధముతో ఒక పర్వతమును కొంత నరికివేయగా మిగిలిన దానంత పెద్దదిగా యుండెను ఆ విచిత్రజీవి అది ఒక పెద్ద కొంగయని వారిరువురును గ్రహించిరి. బకుడను అసురుడు కృష్ణుని చంపుటకు వేచి చూచుచుండెను శరీరము, ముఖము నేలపైకి వంగియున్న ఆ విచిత్రజీవిని చూచుటకు బాలురందరను దగ్గరకు వచ్చిరి వారట్లు చూచుచుండగనే, ఆ విచిత్రజీవి కొంగముక్కువలె నున్న నోటిని వెడల్చుచేసి కృష్ణుని మ్రింగివేసెను

అకస్మాత్తుగా జరిగిన సంఘటనకు యేమి చేయుటకును యెవరికిని యేమియు తోచలేదు కొంగవలె నున్న ఒక భయంకర పక్షి కృష్ణుని మ్రింగివేయుట చూచి ఆ బాలురందరును దిగ్భ్రాంతి చెందిరి ఇట్లుండగా, బకునికి తన పాడవైన మెడలో అగ్నిగోళమొకటి కదలుచున్నట్లు, దావివలన తీరని బాధ కలుగుచున్నట్లు తోచెను ఆ బాధను బకుడు భరించలేక, అంతకుముందు మ్రింగిన కృష్ణుని బయటకు కక్కెను ఇనుప సూదులవలె నున్న తన వాడియైన ముక్కుతో కృష్ణుని పొడుచుటకు బకుడు పడివడిగా వచ్చుచుండెను

తన దగ్గరకు వచ్చువరకు కృష్ణుడు వేచి యుండెను. దగ్గరకు వచ్చినంతనే కృష్ణుడు, బకుడు తెరచిన ముక్కు పైభాగమును క్రింది భాగమును పట్టుకుని తోటిబాలురు ఆశ్చర్యముతో చూచుచుండగా, రెండుగా చీల్చివేసెను బృందావనములోని కృష్ణుని సాహస కృత్యమునకు పుష్పవర్షము గురిసెను దివ్య సంగీతము వినిపించెను. బలరాముడు యితర బాలురు కృష్ణుని కౌగలించుకొనిరి బకుడు మ్రింగివేయుట చేత కృష్ణుడు చనిపోవునేమో యను ఆలోచన ఆ బాలురకు కలుగక మునుపే, కృష్ణుడు బయట పడి బకుని సంహరించెను. చివరకు చూడగా ఆ విచిత్రజీవి కొంగకాదనియు, ఒక భయంకర అసురుడనియు నిర్ధారణ యయ్యెను.

అందరూ తమతమ యిండ్లకు తిరిగి వచ్చి, ప్రతిఒక్కరికీ కృష్ణుడొనర్చిన అద్భుత కార్యము వర్ణించిరి. నందుడు, యితర పెద్దలు, బాలురను రక్షించినందుకు భగవంతునికి ధన్యవాదములు తెలిపిరి వారిలో వారిట్లనుకొనిరి ''ఆహా! ఎన్ని పర్యాయములు యీ బాలుడు మృత్యువు నుండి తప్పించుకొనెనో గదా! విచిత్రమేమనగా, మనందరి అదృష్టము కొలది, చంపవచ్చినవారే చనిపోవుట జరుగుచున్నది ఇంతకు మునుపే వారు అనేక పాపములు చేసియుండవచ్చును కృష్ణుని చంపు సంకల్పముతో కృష్ణుని సమీపింపగా, దీపమును మ్రింగు సుద్దేశముతో సమీపించెడి రెక్కల పురుగులు నశించినట్లుగా, వారు నశించుచున్నారు'' నందుడు తనలో తానిట్లనుకొనెను ''గర్గుడు చెప్పినది సత్యము. నా కుమారుడు చిరకాలము జీవించి, లోకములో తన ధైర్యసాహసములకు యశస్సు కీర్తి పొందును''

165 అఘాసురుడు

ఒకరోజు కృష్ణుడు అరణ్యములో ఆనందముగా గడపవలెనని యెంచి, తోటిబాలురను పిలిచి యిట్లనెను. ''చూడండి, నేను వేణువు, యితర వాద్యములు తెచ్చెదను మీకు కావలసిన వానిని మీరు తీసుకొని రండు. రేపు మనమందరము అరణ్యములో ఆనందముగా ఆడుచు పాడుచు గడుపుదము''. బాలురందరు విని యెగిరి గంతులు వేసిరి వారి మనస్సులో ఉత్సాహ ముప్పొంగుచుండెను ఆవు దూడలను తోలుకువెళ్ళే వెపముతో వెళ్ళి రోజంతయు ఆనందముగా గడపవలెనని వారందరును తలపోసిరి

ఉదయమునే అందరును యిల్లు విడిచి వెళ్ళిరి. కృష్ణుడు తన వేణు వాద్యములను తీసుకుని వారికి నాయకుడుగా ముందు వెళ్ళుచుండెను అతడు తన వెనుక యితర బాలురతో ఆవురూడలతో నడచుచుం డెను వారి చేతులలో దూడలను అరలించుటకు చిన్న చిన్న కర్రలుండెను కొందరి చేతులలో వేణువులు, యితర వాయిద్యములు మండెను గవ్వలు, పూసలతో కట్టిన దండలు అందరి మెడల యందుండెను. అరణ్యములోని పువ్వులు, ఆకులతో దండలు కట్టి ధరించిరి నదీ తీరమున విరివిగా లభ్యమగు ఆలిచిప్పల భస్మము ముఖమునకు పూసుకొనిరి. ఒకరినొకరు హాస్యము లాడుచు, ఒకరినొకరు ఆటపట్టించుచు, నవ్వుచు ఆటపాటలలో మునిగి యుండిరి కృష్ణుడు అందరిని మించిపోయెను అందరిని ఆటపట్టించుటలో అగ్రగామి అయ్యెను ఎప్పటికప్పుడు కొత్తకొత్త ఆటలతో కృష్ణుడు అందరికిని ఉత్సాహోవందములను కల్గించుచుండెను

అందరికంటె ముందుగా చాల దూరము వెళ్ళి తన్ను పట్టుకొనుమని వారిని కవ్వించగా, వారు కృష్ణుని పట్టుకొనులకు ఆ ప్రదేశమంతయు పరుగులెత్తిరి ఆ తరువాత కొంతసేపటికి కృష్ణుడు తనకు తానే వారికి పట్టుబడిపోవును అంతట ఆ బాలురు ''కృష్ణుడు పట్టుబడె''నని గట్టిగా కేకలువేసి చప్పట్లు చరచిరి ఆట్లు కొంతసేపు ఆడి అలసిపోయిన తర్వాత, అరణ్యములో వివసించు జంతువులు చేయు శబ్దములు చేయుచు కొంతసేపు గడిపిరి కొందరు కోయిలవలె కూయసాగిరి మరికొందరు తుమ్మెదల వలె ఝుమ్మను శబ్దము చేయసాగిరి కొందరు చప్పట్లు చరుచుచు, ఆకాశములో విహరించు పక్షుల నీడ ననుసరించి పరుగెత్తుచుండిరి. మరికొందరు నది ఒడ్డున చేవలకై కొంగ వేచి యున్నట్లు కూర్చుండిరి కొందరు నెమలివలె నాట్యము చేయగా, మరికొందరు బాలురు కోతులవలె చెట్లకొమ్మలను పట్టుకుని ఊగులాడుచుండిరి. వీరిని చూచి కోతులు అదొక విధముగా ముఖమును పెట్టుట జూచి, బాలురు కూడ ఆ కోతుల భంగిమలను అభినయించు చుండిరి. అంతలో కృష్ణుడు నదిలో దూకుట జూచి, బాలురందరును నదిలో దూకి యీతగొట్టుట మొదలిడిరి

ఆ గోపబాలుర అదృష్టమే అదృష్టము భగవంతుడు వారితో రో గడుపుట కన్న మించిన అదృష్టము యింకేమి గలదు? వేలకువేలు సంవత్సరములు ఇంద్రియ నిగ్రహముతో తపోధ్యానములు సలిపినను పరమాత్ముని పాదధూళి లభించుట దుర్లభము అనేక జన్మలు పరిశుద్ధమైన జీవితము గడిపినను పరమాత్మ దర్శన భాగ్యము కొద్ది మందికే కలుగును కేవలము జ్ఞానధనులు మాత్రమే దర్శించగలుగు పరమాత్మ, పరమభక్తులకు సేవకుడుగా నుండుటకు వెమదీయని పరమాత్మ, కృష్ణుడుగా యమునానదీ తీరపు యిసుక దిబ్బలలో అమాయకులు, అజ్ఞానులు అయిన బృందావనములోని గోపబాలురతో ఆడుచు పాడుచు చరించుట కన్న విచిత్రమింకేది గలదు! బృందావనము, అందు వివసించు ప్రజలు మహాభాగ్యవంతులు. వారికి

రాత్రి పగలు కృష్ణునితో కలిసి జీవించు సదవకాశము లభించినది ఆ గోపబాలురు కృష్ణునితో అట్లు అనేక విధముల ఆటలు ఆడుచుండగా, ఒక అసురుడు వారిని సమీపించెను. అతనిపేరు అఘాసురుడు పేరుకు తగినట్లుగా అతనిలో దుష్టత్వము మూర్తీభవించెను. కృష్ణుని సంహరించుటకై ఆ రాక్షసుని కంసుడు పంపెను. స్వర్గములో దేవతలు కృష్ణుని చిలిపి చేష్టలు ఆనందింప గలిగినట్లుగా, ఆ రాక్షసునకు యెట్లు ఆనందించవలెనో తెలియకుండెను. దేవతలు కృష్ణుని దర్శించుటచేత అమృతము లభించిన ఆనందము కన్న యెక్కువగా ఆనందించుచుండిరి

అఘాసురుడు పూతనకు బకునకు సోదరుడు. అతని స్వామి కంసుని ఆజ్ఞను శిరసావహించుటలో ఆత్రముమ చూపుటయేగాక, తన సోదరిని, సోదరుని కృష్ణుడు హతమార్చినందుకు పగతీర్చుకొనవలెనని ఉవ్విళ్ళూరుచుండెను. బలరామకృష్ణులను చూచి అఘాసురుడు తనలో తానిట్లనుకొనెను. ''నా సోదరిని, సోదరుని చంపివది యీ చిన్న బాలుడన్నహూట నా బాధను తీర్చుకొనుటకు వీరిద్దరిని సర్వనాశనము చేసి, వా మనస్సులోని ముల్లును, నా స్వామివి బాధించుచున్న ముల్లును ఒకేసారి పెరికి వేయుదును ఈ బాలుని మరణమే నా అనుంగు సోదరులకు నేనొసంగు తర్పణము ఈ బాలురిద్దరును మరణించినచో, బృందావనములో వీరి చుట్టును నడచు జీవితము స్తంభించి శూన్యమగును నేను తొందరగా వీరి అంతము చూడవలెను''.

ఆ గోపాలుర మార్గమునకు అడ్డముగా అఘాసురుడు నిలుచుండెను. అతడొక పెద్ద సర్పరూపము దాల్చెను దాని పొడవు నాలుగు క్రోసులు. ఒక పెద్ద పర్వతము వలె నుండెను. నోరు తెరచి వేచి చూచుచుండెను. ఆ సర్పము క్రింది దవడ నేలపై ఆని యుండెను. పై దవడ ఆకాశమును ముట్టు చున్నట్లుండెను. అతని నోరు ఒక పెద్ద గుహవలె మండెను కోరలు గుహలోని యెత్తు పల్లముల మాదిరిగా నుండెను నోటి మధ్యలో యెర్రని నాలుక గండు. అతడి శ్వాస వేడిగా నుండుటచే, వాతావరణమంతయు మండుచున్నట్లుండెను ఈ గోపబాలురు సి యని తలంచునట్లుగా అసురుడు తన శరీరమును రూపొందించుకొనెను. ఆ బాలురలో కొందరు, ''చూడు! ఈ గుహా నోరు తెరచుకున్న సర్పము మాదిరి యున్నట్లు ఊహించవచ్చు!'' అని పలికిరి

ఆ ఉపమానమును మరికొందరు విశ్లేషించిరి. అందులో ఒక బాలుడు, ''ఇదిగో యిది నిజముగా ఒక సర్పము నోరు తెరచుకుని మనలను మ్రింగివేయుటకు వేచి యున్నట్లున్నది గుహా పై భాగమున సూర్యకిరణముల వెలుగు ప్రసరించగా, సర్పము పై దవడ మాదిరిగా యున్నది కదా! నేలపై బడిన గుహా పై భాగము నీడ మన ఊహను మరింత బలపరచుచున్నది ఆ చిన్న చిన్న యెత్తు పల్లములను చూడగా సర్పము కోరలవలె అగుపించుచున్నది. గుహా మధ్యలో ఎత్తుగా నున్న యీ మార్గము వంతెన మాదిరిగా మున్నది చూడగా సర్పము జాపిన యెర్రని నాలుకవలె మున్నది చుట్టును చీకటిగా నుండుటచేత, సర్పము నోరు వలె గోచరించుచున్నది. మిట్ట మధ్యాహ్నపు యెండ చేత చుట్టును వేడిగా నున్నగాలి, వేడియైన సర్పపు విషపూరిత శ్వాసవలె నున్నది''

వారిలో ఒక గోపబాలుడు యిట్లనెను ''మనము యీ గుహలోనికి వెళ్ళినట్లు తలంచురము. ఇది సర్పముగా మారి మనలను మ్రింగివేయునా? తరువాత యేమి జరుగును?'' మరొకడు, ''ఏమియు జరుగదు మన కృష్ణుడు దానిని చంపివేయును ఆ రోజు కొంగను చంపినట్లే చంప' 'నిలేదు లోపలికి

వెళ్ళుదము. ఇదీ ఒక సాహస కృత్యము కాగలదు''.

ఒకరి తర్వాత మరొకరు గుహవలె నున్న నోటిలోనికి ప్రవేశించిరి. అది ఒక పెద్ద సర్పమనియు, ఆ భయంకర సర్పము నోటిలో ప్రవేశించిన చావు తప్పదనియు కృష్ణుడెరుగును. అతడు మౌనముగా నిలిచి యుండి, తోటి బాలురందరు దూడలతో తమ సాహస కృత్యములను ప్రదర్శించుటకై గుహలోని కేగువరకును వేచి గమనించుచుండెను. కృష్ణుడు ఒక్కడే అందు ప్రవేశించక మిగిలియుండెను. సర్పము నోరు తెరచుకొని యుండెను. కృష్ణుడు ప్రవేశించువరకు నోరు తెరచుకుని అఘాసురుడు వేచి యుండెను. లేకున్న పగ సాధించుటకు వీలుకాదు, తన స్వామి కార్యము కూడ ఫలింపదు.

కృష్ణుడు తనతో వచ్చిన గోపబాలురందరి విధి ప్రాత పూర్తిగా నెరిగి యుండెను. వారు గుహలో ప్రవేశించునపుడు యిట్లు తలపోసిరి. ''ఇది సర్పము అయినచో కృష్ణుడు దానిని తప్పక చంపితీరును. మనకేమియు ఆపదలేదు. నురక్షితముగా మండెదము''. కృష్ణుడు తనలో తాను నవ్వుకుని అఘాసురునికి ఆఖరి ఘడియలు సమీపించెనని తలచి, గుహవలె నున్న సర్పము నోటిలో ప్రవేశించెను. కృష్ణుడు ప్రవేశించిన వెంటనే సర్పము నోరు మూయుట చూచి, కృష్ణుని దివ్యత్వము తెలిసిన దేవతలు కూడ ఆందోళనతో కేకవైచి యేమి జరుగునోయని వేచి చూచుచుండిరి. కృష్ణుడు సర్పము గొంతు చేరిన తర్వాత, తన శరీరమును క్రమక్రమముగా పెద్దది చేయజొచ్చెను. అఘాసురుడు ఉమ్మివేసి కృష్ణుని బయటకు వెట్టుటకు ప్రయత్నించి, తన్ను తాను సంరక్షించుకొనదలచి విఫలుడయ్యెను. నెమ్మదిగా క్రమేపి అఘాసురునికి ఊపిరాడకుండెను. అఘాసురుడేమియు చేయలేకుండెను. మిక్కిలి బాధతో తోక నాడించుచుండెను. గొంతులోని బాధ భరించరాని దయ్యెను. చివరకు ఒక పెద్ద నిశ్వాస విడిచెను. తీవ్రమైన ఆ గాలిపోటునకు తల పగిలి ముక్కలయ్యెను.

అఘాసురుడు చనిపోయిన వెంటనే ప్రేమపూరితమైన దృక్కులతో తోటి బాలురను చూచెను. విషపూరిత మైన సర్పశక్తికి వారు మూర్ఛపోయి నేలపై పడియుండిరి. కృష్ణుని దృక్కులు ప్రసరించిన వెంటనే వారు లేచి బయటకు వేగముగా వెళ్ళిపోయిరి. అందరును బయటకు వెళ్ళిన తర్వాత చిట్టచివర కృష్ణుడు బయటకు వచ్చెను. గుహ ప్రవేశ ద్వారము అనగా సర్పము యొక్క నోరు వద్ద ఒక వెలుగు గోచరించెను. నాలుగు దిక్కులు దేదీప్యమానముగా ప్రకాశించుచుండెను. అందరును చూచుచుండగా ఆ వెలుగు కృష్ణుని పాదములందు ప్రవేశించెను. ఇదంతయూ గమనించుచున్న దేవతలు కృష్ణునిపై పుష్ప వర్షము కురిపించిరి. స్వర్గవాసులు సంతోషముతో నృత్యగానములు చేసిరి. గానము విని బ్రహ్మ తన నివాసము నుండి యేమి జరిగెనోయని తెలుసుకొనుటకు బయటకు వచ్చెను. చిన్నబాలుడైన కృష్ణుడు యింతటి అద్భుత కార్యము నెట్లు గావించెనా యని ఆశ్చర్యపడెను.

కృష్ణుని స్పర్శచేత మరణించిన అఘాసురుడు సకల పాపముల నుండి విముక్తుడై, భగవంతుని పాదములను చేరు అర్హత పొందెను. ఇట్లు జరుగుటలో వింతయేమి? భగవంతుని రూపము మనస్సులో స్థిరముగా నున్నచో, అట్టివారు ముక్తి నొందుట తథ్యము. అటువంటపుడు, సర్పరూపము దాల్చిన అఘాసురుని నోటి యందు కృష్ణుడు తనకు తానే ప్రవేశించి, తన పవిత్ర పాదములతో స్పృశించెను. అందుచే దుష్టత్వము మూర్తీభవించిపప్పటికిని అఘాసురునికి మోక్షము లభించుటలో ఆశ్చర్యమేమి గలదు?

166 బ్రహ్మదేవుని సంశయము

ఇది జరిగినప్పుడు గోప బాలురందరును సుమారు అయిదు సంవత్సరముల వయసులో నుండిరి. వారు తమ తమ యిండ్లకు వెళ్ళి తల్లిదండ్రులతో కృష్ణుడు వారినెట్లు రక్షించినదియు వివరించి చెప్పిరి. కాని ఒక సంవత్సరము తర్వాత మాత్రమే వారీ విషయము చెప్పిరి. అనగా అప్పటికి వారందరుకును ఆరు సంవత్సరముల వయస్సు.

పరీక్షిత్తు మహారాజు ఉత్సాహభరితమైన యీ కథను విని మౌనముగా కూర్చుండెను. ఒక క్షణకాలము తర్వాత అతడిట్లనెను. ''స్వామీ! నా సందేహము తీర్చవలెను. ఒక సంవత్సరము తర్వాత ఆ బాలురు వారి తల్లిదండ్రులకీ విషయమును వివరించినారని మీరు చెప్పినారు. ఇది యెట్లు సాధ్యము. బాలురకు సహజమైన ఉత్సాహముతో, కృష్ణుడు యీ విషయము గురించి మాట్లాడవద్దని ఒకవేళ చెప్పినప్పటికీ లక్ష్యము చేయక, వారు చెప్పురురు కదా! అటువంటపుడు ఉత్తేజకరమైన యీ సంఘటనను ఒక సంవత్సరము వరకు ఆ బాలురు ప్రస్తావించకుండుటకు కారణమేమై యుండును. కృష్ణుడు వారిచేత యేదైన రహస్య ప్రతిజ్ఞ చేయించెనా? లేకున్న యిది అసంభవము. నాకేమియు బోధపడుటలేదు. నా యీ సంశయమును నివృత్తి చేయగోరెదను''.

శుకుడు పరీక్షిత్తు సంశయమును విని మెచ్చుకొనెను. వారు సంవత్సరకాలము వరకు యేల వేచి యుండిరని రాజు అడిగిన ప్రశ్నవిని, శుకుడు ఆలోచనలోపడి, కొంత విరామము తర్వాత సమాధానము చెప్పెను. భగవంతుని అద్భుత చర్యలను చెప్పునపుడు అతడు తన్మయుడై తన్ను తాను మరచి, కృష్ణుని లీలలతో మనస్సు నిండి శూన్యదృక్కులు ప్రసరించుచుండును. తిరిగి బాహ్యస్మృతి కలిగి కథ కొనసాగించుటకు కొంత సమయము పట్టుచుండెడిది. శుకుడు పరీక్షిత్తుతో నిట్లనెను. ''నీ ప్రశ్న సముచితముగా నున్నది. నీవు యీ ప్రశ్నవేయుట చేత దానికి సంబంధించిన గాథ నీకు తెలుపుటకు నేను యెంతగానో ఆనందిస్తున్నాను. ఎన్నిసారులు వినినప్పటికిని భగవంతుని కథలు వినువారికి వివరించువారికి కూడ సంతోషము చేకూర్చును. కాముకులు స్త్రీలను గురించి వినుటకు యెంత సంతోషము వ్యక్తపరతురో, భగవద్భక్తులకు భగవత్కథలు అంతకంటె పెక్కురెట్లు ఆనందము కలిగించును. ఇప్పుడు నీకు బృందావనములోని గోపాలురు గోపికలు ఒక సంవత్సరము వరకు వారి పుత్రులు తమకు అఘాసురుని మరణ వృత్తాంతమును యెందుకు వివరించలేకపోయిరో చెప్పెదను.

''అరణ్యములో ఆ బాలురు ఆడుచు పాడుచు దూడలతో అఘాసురుడు ఉన్నటువంటి ప్రదేశమునకు వచ్చిరి. అఘాసురుని సంహరించిన తర్వాత కృష్ణుడు వారి ఆలోచనలను జరిగిన అద్భుత సంఘటన నుండి మళ్ళింపదలచెను. వారు దీనికి యెక్కువ ప్రాముఖ్యత నివ్వకూడదని కృష్ణుడట్లు చేసెను. వారు ఆ విషయము మరిచిపోవునట్లు చేసెను. అన్ని అవతారములందు ముఖ్యముగా కృష్ణావతారమందు, భగవంతుడు సామాన్య మానవుడనే భ్రమ కలిగించుటకు సాధ్యమైనంతవరకు ప్రయత్నించెను. కాని అడపా దడపా మాయతెర తొలగి దివ్యత్వము ప్రకటమగుచుండెను. తన మాయచేత ప్రజలు యిట్టి విషయములు మరచిపోవునట్లు చేయుచుండెను. మానవుల జ్ఞాపకశక్తి కొద్దికాలమే. ఆ క్షణములో యీ అద్భుత కార్యము వారందరి ముఖములందు ప్రస్ఫుటముగా గోచరించుచుండెను. కాని కాలము, అద్భుతలీలలు గావించి, దివ్యత్వము ప్రకటించిన మానవుని మరచిపోవునట్లు చేయును. వారు ''కృష్ణుడు చాల అద్భుత వ్యక్తి'' అని మాత్రమే అందురు. కృష్ణుడు గూడ

యిట్లు జరుగవలెనని తలచెను.

''కృష్ణుడు అల్లరి బాలురనందరిని తోడ్కొని యమునా నదీ తీరమున యిసుక దిబ్బలవద్దకు వెళ్ళెను. కృష్ణుడు వారితో యిట్లనెను. ''మిత్రులారా! ఇంతకాలము మనము ఆడుచుపాడుచు ఆకలి మరచిపోయినాము. నాకు చాల ఆకలిగా ఉన్నది. నేను కాలు యెత్తి ఒక్క అడుగైనా వేయలేను. నది ఒడ్డువైపు చూడుడు. ఇసుక స్వచ్ఛముగా పాలవలె తెల్లగా మృదువుగా మన్నది. చెట్లనీడ వలన మిట్ట మధ్యాహ్నపు యెండ తీవ్రత తెలియుటలేదు. పుష్పముల చుట్టును తుమ్మెదలు చేయుచున్న ఝంకారము, పక్షుల రెక్కల కదలికచే కలుగు శబ్దములు, మధుర సంగీతమును వినిపించుచున్న నదీ ప్రవాహము, యివన్నీ కలిసి యెంతో హాయిని చేకూర్చుచున్నవి. ఇక్కడ నుంచి కదలుటకు నా మనస్సంగీకరించకున్నది. ఇసుక తిన్నెలపై కూర్చుని మనము భోజనము కానిచ్చెదము. దూడలు గడ్డిమేసి నదిలో నీరు త్రాగి రాగలవు. ఈ లోపుగా మనము భుజించెదము''. కృష్ణుని సూచనలను యెవ్వరూ యెన్నడూ కాదనలేదు. ''అట్లే'' యని బాలురు చప్పట్లు చరిచిరి. అఘాసురుని మరణ విషయము వారి మనస్సుల నుండి తొలగిపోయెను. ఇప్పుడు వారి ఆలోచన లన్నియు భోజనముపై నున్నవి.

''ఆ బాలురు అందరును వలయాకారములో కూర్చొనిరి. వారి మధ్య కృష్ణుడు కూర్చొనెను. వారు భోజనము చేయుట మొదలు పెట్టిరి. బాలురందరును తమ తల్లులు కట్టియిచ్చిన పాట్లములను విప్పిరి. కొందరి పాట్లములు తామరాకునందు, మరికొందరి పాట్లములు అరటియాకునందు కట్టియుండెను. కొందరు తమ ఆహారమును మట్టి పాత్రలలోను, మరికొందరు రాతిచిప్పలలోను తెచ్చుకొనిరి. వారందరు కేరింతలతో నవ్వుచు ఆనందముగా భుజించుచుండిరి.

''ప్రతి యజ్ఞము నందు హవిస్సును స్వీకరించు పరమాత్మ, యెవరికి సమస్తమును అర్పించుచున్నారో, యెవని యందు సర్వస్వమును దాగియున్నదో, అట్టి పరమాత్మ చిన్న బాలుని రూపములో ఇతర బాలుర మధ్య కూర్చుని, తాను తెచ్చుకొనిన అన్నపు పాట్లము విప్పి భుజించుచుండెను. కృష్ణుడు తమ మధ్య సంచరించుచుండగా యిన్ని సంవత్సరములుగా తమ జీవితముల కుత్తేజము పడసిన గోకులవాసులు యెంత ధన్యులో కదా!

''కృష్ణుడు తన నడుముకు కట్టిన పీతాంబరపు మడతలో వేణువును దోపెను. దూడలను తోలుటకు తెచ్చిన కఱను చంక క్రింద బెట్టెను. కృష్ణుడు మిగిలిన బాలురందరి మధ్య కూర్చుని హాస్యోక్తులతో వారిని కడుపుబ్బ నవ్వించుచుండెను. ప్రతి ఒక్కరును కృష్ణుడు తన యందే శ్రద్ధ వహించవలెనని ఉవ్విళ్ళూరుటచేత, కృష్ణుడు అందరివంక ఒకేసారి దృష్టి సారించి ఒకొక్కరినే ప్రత్యేకించి చూచినట్లు చూచుచుండెను. ఎడమ చేతితో పెరుగు అన్నమును, వ్రేళ్ళమధ్య ఊరగాయలను పట్టుకొని భుజించుచుండెను. అందమైన యీ దృశ్యమును జూచి దేవతలు గోపబాలుర అదృష్టమునకు అసూయపడజొచ్చిరి.

''వారట్లు హాస్యోక్తులతో ముచ్చట లాడుకొనుచుండగా, దగ్గరలో గడ్డిమేయుచున్న ఆవుదూడలు వారిని విడిచి దూరముగా అరణ్యములోనికి వెళ్ళెను. ఇంతలో ఒక గోపబాలుడు దగ్గరలో ఆవుదూడలు కనుపించకపోవుట జూచి గట్టిగా యిట్లు కేకపెట్టెను. ''ఆవుదూడలేమైనవి? కృష్ణా! గొప్ప ఘోరము జరిగెను. ఆవుదూడలు అరణ్యములోనికి వెళ్ళినవి. తప్పకుండ క్రూరమృగములు వానిని చంపి తినివేయగలవు. మన పెద్దవారికి యేమి సమాధానము చెప్పగలము?''

''మిగిలిన బాలురు కూడ విషాదముతో నుండగా, కృష్ణుడు వారితో యిట్లనెను. 'మీరేమియు ఆందోళన చెందవద్దు. నేను వెళ్ళి అవి యెక్కడనున్నవో, యేమి చేయుచున్నవో చూచి వచ్చెదను. మీరు భోజనము పూర్తిచేయుడు. నేను ఆవుదూడలను తోలుకు వచ్చెదను'. బాలురందరూ ఒక్కసారిగా ''అది చాల బాగున్నది. కృష్ణుడు ఉండగా అన్నీ సర్దుకొనును. మనము ఆందోళన చెందనవసరము లేదు''. కృష్ణుడు నవ్వి అడవిలోనికి వెళ్ళెను.

''ఎడమచేతిలో పెరుగు అన్నము పట్టుకుని, ఆ పర్వత ప్రదేశము, గుహలు, గోవర్ధన పర్వత సానువులు అంతటను సంచరించెను. కాని ఆవుదూడల జాడ కనుగొనలేకపోయెను. వెదకినందువల్ల ప్రయోజనము కనుపించక పోవుటచేత, కృష్ణుడు యమునా నదీతీరమున తోడిబాలురను వదలి వెళ్ళిన ప్రదేశమునకు తిరిగి వచ్చెను. ఆ ప్రదేశము నిర్జనముగా నుండెను. తోడిబాలురు ఒక్కరును కృష్ణునకు కన్పించలేదు.

''కృష్ణుడు ఒక క్షణము యోచించగా యేమి జరిగెనో గ్రహించెను. కృష్ణుడు అఘాసురుని చంపినపుడు స్వర్గములో దేవతలు వేడుకచేసిరి. ఆ వేడుకలో జరిగిన సంగీత నృత్యములను సృష్టికర్త బ్రహ్మ విని, తన నివాసము నుండి బయటకు వచ్చి, దేవతలు వేడుక జరుపుటకు కారణము తెలునుకుని, బాలుని శక్తి సామర్థ్యములకు అచ్చెరువొందెను. ఆ బాలుని శక్తి సామర్థ్యములు మరికొంత పరీక్షించుటకు బ్రహ్మ నిశ్చయించుకొనెను. బ్రహ్మదేవుడు ఆవుదూడలను దొంగిలించి ఒక గుహలో దాచివేసెను. కృష్ణుడు లేని సమయమున, ఆ గోపబాలురు నిద్రపోవునట్లు చేసి, వారందరిని కూడ దూడల నుంచిన గుహలో దాచివేసెను.

''కృష్ణుడు తనలో తానవ్వుకుని యిట్లు తలపోసెను. 'ఇది బ్రహ్మదేవుని ఆటయన్న మాట. అందుకు సరిసమానమైన ఆట నేను కూడ ఆడెదను'.

''పరమదేవతా స్వరూపుడైన పరమాత్మ, సృష్టి యందంతటనూ వ్యాపించి, సర్వజీవులందు జీవాత్మగా వసించు పరమాత్మ, అనగా ఆ నారాయణుడు, బ్రహ్మదేవునికి యీ లీలలు గానించుచున్నది నారాయణుడేగాని కేవల మొక బాలుడు కాదని తెలియజెప్పుటకు నిశ్చయించుకొనెను''.

167 సంవత్సరకాలము సత్యము మరుగుపరచి యుంచుట

కృష్ణుడు ఒక్కడే ఆవుదూడల రూపములు, గోప బాలుర రూపములు కూడ ధరించెను. తానే దూడల మెడలోని త్రాడుగను, బాలుర చేతులలోని కర్రలుగిను మారెను. ఆహారమును తెచ్చుకొను పాత్రలు తానయ్యెను. ఆ బాలురు ధరించు వస్త్రములు, చినిగిపోయిన పంచగానీ, పట్టుపంచగానీ, లేక రంగు ఉత్తరీయము గాని, తానే అయ్యెను. ఒకటేం, సర్వమూ తానయ్యెను. ఆ బాలుర రూపములేకాక, వారి స్వభావములు — వారి వారి ప్రత్యేక గుణములు, చేష్టలు — కూడ తాను వహించెను. చీకటి పడుటతో, బాలుర రూపములో నున్న కృష్ణుడు బృందావనము చేరుకొనెను. కృష్ణుడు వందలాది కృష్ణులై వివిధ రకములయిన దుస్తులను ధరించి యుండెను.

ప్రతి ఒక్క గోపబాలుడు తన దూడంతో యింట ప్రవేశించెను. వారి తల్లులు ఆ బాలురను తమ గుండెలకు

పాత్తుకొనిరి కృష్ణుడు తన యింటికి వెళ్ళెను. యశోద కృష్ణుని ముద్దాడెను ఇట్లు మరుచటి రోజు, ఆ మరుచటి రోజు, అట్లే ప్రతి దినము జరిగిపోవుచుండెను. కొన్ని కొన్ని విషయములలో స్వల్పమైన మార్పులు గోచరించుచుండెను. ఉదాహరణకు, తల్లిగోవులు యింటికి వచ్చి తమ దూడలను మరింత ప్రేమతో నిమిరి పాకుచుండెను. మామూలుకన్నా యెక్కువ పాలము యిచ్చుచుండెను తల్లిదండ్రులు వారి వారి పుత్రులతో యెప్పటివలెనే వ్యవహరించుచుండిరి, కాని స్వల్పభేదము కానవచ్చుచుండెను. వారి ఆప్యాయత, ప్రేమలలో యేదో చెప్పరాని మాధుర్యము గోచరించుచుండెను. ఇది ప్రతి ఒక్కరిలోనూ కన్పట్టుచుండెను. తల్లులు, తమ పుత్రులయందు కూడ కృష్ణునిపై చూపు ప్రేమాభిమానములను చూపుచుండిరి అందరిలోనూ యిట్టి భావములు అంతరాంతమున యిమిడి యుండెను. వారికి కారణము తెలియదు. తెలుసుకొనుటకు వారు ప్రయత్నించను లేదు.

ఇట్లు ఒక సంవత్సరము గడిచెను. సంవత్సరము పూర్తి యగుటకు నాలుగైదు రోజుల ముందు ఒకనాడు కృష్ణుడు, బలరాముడు, గోపబాలురు, ఆవు దూడలతో కలిసి మిగిలిన సరంజామా తీసుకుని అడవిలోనికి వెళ్ళిరి. గోవర్ధన పర్వతము దిగువ ఆపురూడలు మేయుచుండగా, పర్వతముపై నున్న తల్లిగోవులు వానిని చూచెను. ఆకలివి మరిచిపోయి గోపాలురు అదలించు చున్నప్పటికిని లక్ష్యపెట్టక ఆ తల్లిగోవులు పరుగు పరుగున తమ దూడలు ఉన్నచోటికి వచ్చి, వానికి పాలతో నిండిన తమ పొదుగులను కుడిపి పాలిచ్చు చుండెను.

గోపాలురు తమ అదలింపులు నిష్ఫలమయ్యెనని తలంచి పర్వతము దిగువకు వచ్చి తల్లి గోవులను తిరిగి తోలుకు వెళ్ళుటకు సంకల్పించిరి అవసరమయినచో వాటివి తిట్టి కొట్టుటకు సిద్ధపడిరి వారు కొండ దిగువకు వచ్చి వారి పుత్రులు బలరామకృష్ణులతో నుండుట జూచిరి పుత్రులను చూచినంతనే వారి హృదయములు ప్రేమతో నిండి పొంగిపొరలు చుండెను. ఆ ప్రేమలో వారి అలసటను, ఆగ్రహమును పూర్తిగా మరచిరి వారి పుత్రులను అదుముకుని కౌగిలించుకొనగా, వారి అలసట అంతయు మాయమయ్యెను. పుత్రులను విడిచి వెళ్ళునపుడు వారి కన్నులు అశ్రువులతో నిండెను ఆవులను విడిచి వారు అయిష్టముగా కదలి వెళ్ళిరి

బలరాముడు విలిచియుండి, గోవులు, గోపాలురు ప్రదర్శించుచున్న అసామాన్య ప్రేమను గమనించుచుం డెను అతనికి ఆశ్చర్యము కలిగెను దూరముగా నిలిచి యోచించుచుండెను అతడు కూడ గోప బాలుర యెడ ప్రేమతో ఆకృష్టుడగు చున్నట్లు భావించెను. ప్రేమతో కూడిన యిట్టి ఆకర్షణ యింతవరకు కృష్ణుని యందు మాత్రమే గలదు. ఈ భావము కలుగుటతోడనే ఆశ్చర్యపడి తనలో తానిట్లనుకొనెను ''ఇది దేవతల మాయ అగునా? లేక మానవుల భ్రమయేనా? లేక అసురుల మాయ కాగలదా? కాదు. ఎన్నటికిని కాజాలదు. నేను కూడ యీ ప్రేమలో చిక్కుకున్నాను దేవతలుగాని, అసురులుగాని నా మనసుపై యిట్టి ప్రభావము చూపలేరు ఇది కృష్ణుడు మాత్రమే అలవరుచుకొన్న ఆకర్షణ ఇంకెవరును యిట్లు ప్రేమతో ఆకర్షించలేరు'' కృష్ణుని వద్దకు వెళ్ళి యిట్లనెను. ''కొంతసేపటి వరకు యిది దేవతలు లేక అసురుల చర్య యని, లేక మంత్రశక్తులు కలిగిన మానవుల కార్యమని తలచినాను కాని ఇది నీ వల్లనే, నీ శక్తి సామర్థ్యముల చేతనే యీ చిత్రాతి సంఘటనలు జరుగుచున్నవని గ్రహించినాను. కృష్ణా! యిదంతయు యెందులకు? నాకు చెప్పుము వారందరు యెచ్చట నున్నారు? ఇంకను యెంతకాలము యీ ఆట కొనసాగగలదు?''

కృష్ణుడు వెనుకటి వృత్తాంతమును వివరించెను. వారట్లు మాట్లాడుకొనుచుండగా, దీనికి ముఖ్యకారకుడైన బ్రహ్మ యేమి జరుగుచున్నదో చూచుటకు వచ్చెను. ఇంతలో అతనికి సిగ్గుపడవలసిన అనుభవము కలిగెను. ఇంకను అతడందు నుంచి తేరుకొనకుండెను.

168 బ్రహ్మదేవుని విచారము

ఆవుదూడలను గోపబాలురను అపహరించి గుహలో దాచివేసిన పిమ్మట బ్రహ్మ తన స్వస్థానమైన సత్యలోకమునకు వెళ్ళెను ద్వారపాలకులు బ్రహ్మను చూచి లోపల ప్రవేశించుటకు అనుమతి నిరాకరించిరి వారి అవిధేయతకు ఆశ్చర్యము చెంది బ్రహ్మ యిట్లనెను. ''ఏమిటి యీ ఆట? నేను బ్రహ్మను నా స్వగృహములో నేను ప్రవేశించుచున్నాను. నా సేవకులైన మీరిరువురూ నన్నడ్డగింతురా? ఇది పరాచికము కానిచో నాకు ఆగ్రహము వచ్చెడిది'' ద్వారపాలకులు నవ్వి యిట్లనిరి ''ఇంతకు ముందెన్నడూ నిన్ను మేము చూచి యుండలేదు. నీవు ప్రవేశించుట తగదు నీవు మా ప్రభువు వేషము ధరించితివి. కాని నీవు మా ప్రభువు కావని మాకు తెలియును. మా ప్రభువు లోపలనే యున్నాడు'' ''లోపలనున్నాడా?. ఇది నేను నమ్మను'' అని బ్రహ్మ గట్టిగా అరచెను. ''సరే. మమ్ములను నమ్మకున్నచో నీకు నీవే చూడగలవు'' అని నవ్వుచు ఆ ద్వారపాలకులు బ్రహ్మ ఒక నన్నని రంధ్రము ద్వారా సకు అంగీకరించిరి.

దేవతలు ఋషుల మధ్య తనవలెనే యున్న మరొక వ్యక్తి ఉన్నతాననముపై కూర్చుని యుండుట బ్రహ్మ జూచెను సరస్వతి వీణ వాయించుచుండెను మందిరములో వీణానాదము తప్ప యింకే శబ్దము వినిపించక నిశ్శబ్దముగా మండెను.

జరిగిన అవమానము తట్టుకొనలేక బ్రహ్మ బృందావనములో యేమి జరుగుచున్నదో చూచుటకు వెళ్ళెను కృష్ణుని చర్యను కన్నులార చూచెను ప్రతిరోజు యథావిధిగా కృష్ణుడు, బలరాముడు, యితర గోపాలురు తమ ఆవు దూడలతో వెళ్ళుట గమనించెను. కనులు నులుముకుని బ్రహ్మ తనలో తానిట్లనుకొనెను. ''గోప బాలురు, ఆవుదూడలతో గుహలో నిద్రపోవుచున్నారు. మరివారు యిక్కడ కృష్ణునితో యెట్లుండిరి?'' ఒకవేళ గుహలో అవియుండుట జూచి కృష్ణుడు వాటిని విడిపించెనేమో యని తలచి గుహ వద్దకు వెళ్ళెను. కాని అవి గుహలో దీర్ఘ నిద్రలో నుండెను ఇది యెట్లు సంభవమా యని బ్రహ్మ తీవ్రముగా ఆలోచించినప్పటికిని అంతుపట్టకుండెను భగవంతుని మాయచేత బ్రహ్మ మనస్సు అయోమయముగా నుండెను అవిద్యయను చీకటిలో చిక్కుకొనెను. సూర్యుని ప్రకాశము ముందు మెరుగుడు పురుగు ప్రకాశమువలె, యీ విచిత్రమును అర్థము చేసుకొనుటకు బ్రహ్మ చేసిన ప్రయత్నములన్నియు వ్యర్థమయ్యెను

బ్రహ్మ తెలివితక్కువ తనము జూచి కృష్ణుడు జాలిపడెను ప్రతి ఆవుదూడ, ప్రతి ఒక్క బాలుడు నల్లని మేఘ వర్ణములో పసుపుపచ్చని పీతాంబరము ధరించి, చతుర్భుజములు గలిగి నాలుగు చేతులందు శంఖ చక్ర గదా పద్మములు ఉన్నట్లుగా బ్రహ్మకు జూపట్టెను. భక్తుల శ్రేయస్సుకై విరాకారుడైన భగవంతుడు సాకారుడుగా అవతరించుట బ్రహ్మ జూచెను తన కండ్లముందు అనేక నారాయణ రూపములు గాంచుచున్న బ్రహ్మ శిలవలె స్తంభించి విలుచుని యుండెను బ్రహ్మకు తన అహంభావమును గుర్తుచేయవలసిన సమయము

ఆసన్నమైనదని కృష్ణుడు తలచి తగిన గుణపాఠము చెప్పుటకు నిశ్చయించుకొనెను. నారాయణుడు ధరించిన రూడల, బాలుర రూపములు అదృశ్యమై, ఆవురూడలు, గోపబాలురు వాని వాని స్థానమును పొందుట బ్రహ్మ ప్రత్యక్షముగా తిలకించెను. బ్రహ్మ తన అజ్ఞానమునకు సిగ్గుపడి, కృష్ణుని పాదములపైబడి క్షమించుమని ప్రార్థించెను. భగవంతుని సహజ స్వభావమును తెలియక, అజ్ఞానముతో తెలివితక్కువగా ప్రవర్తించినందుకు మన్నించుమని బ్రహ్మ పదేపదే వేడుకొనెను. ఆ తర్వాత శ్రీకృష్ణుని చుట్టును మూడుసార్లు ప్రదక్షిణము చేసెను. తనకంటె ఉన్నతులైన వారిని యీ విధముగా గౌరవించుట సనాతన సంప్రదాయము. గర్వము అణగిన బ్రహ్మ తిరిగి సత్యలోకమునకు వెళ్ళెను.

బ్రహ్మ వదలిపెట్టిన ఆవురూడలను తీసుకుని కృష్ణుడు తనతోటి బాలురను వదలిపెట్టిన ప్రదేశమునకు వెళ్ళెను. వారందరు కృష్ణునికై వేచియుండిరి. వారు కృష్ణునితో యిట్లనిరి. ''కృష్ణా! ఈ రూడలను అతితొందరగా పట్టి తెచ్చితివే! మేమింకా ఒక ముద్దయైననూ భుజించలేదు. నీవు తొందరగా వచ్చితివి. తొందరగా రమ్ము. భోజనము పూర్తిచేసి మరల ఆటలాడుదము''. కృష్ణుడు అందరినీ ఆకర్షించే చిరునవ్వు నవ్వి, తన యెడమ చేతిలో మిగిలియున్న పెరుగు అన్నము తిమటు పూర్తి గావించెను.

దారిలో నున్న పువ్వులను త్రెంపి వాటిని దండగా కట్టి తన అందమైన మెడలో వైచికొనెను. నెమలికుండే రెక్కనొకదానిని ఊడదీసి దానిని జుట్టులో తురిమెను. ముఖమునకు తెల్లని ముత్యపు చిప్పపొడిని రుద్ది వేణువు మూదుచూ, తోటి బాలురు సన్నాయి డోలు వాయించుచుండగా, కృష్ణుడు బృందావనము ప్రవేశించెను.

బాలురు తమ తమ యిండ్లకేగి, తల్లిదండ్రులతో కృష్ణుడు తమను యెట్లు పాము కోరల నుండి రక్షించెనో, పామును యెట్లు చంపెనో, తామందరూ చచ్చిన పాము కడుపునుండి బయటకెట్లు వచ్చిరో వివరించి చెప్పిరి.

169 బలరాముడు ధేనుకుని చంపుట

కృష్ణుని వయస్సు ఆరు సంవత్సరములు. తోటి బాలురుకు కూడ అదే వయస్సు. ఆవులు గడ్డిమేయుటకై తోలుకొని వెళ్ళదగిన వయస్సు వచ్చెను. కృష్ణుడు అడుగుపెట్టిన ప్రదేశమంతయు పునీతమయ్యెను. బృందావనములో గోవులను గడ్డి మేయుటకై తోలుకొని వెళ్ళుట వారి నిత్యకృత్యమయ్యెను. వేణువు మూదుటలో ప్రజ్ఞాశాలి అయ్యెను. తన స్నేహితులను, ఆవులను చేరదీసి, భోజనమైన పిదప, వేణుగానముతో వారి నోలలాడించు చుండెను.

ఒకరోజు బలరాముడు కృష్ణుడు ప్రతిరోజువలె వారి బలగముతో అరణ్యములో ప్రవేశించిరి. పుష్పములు ప్రతిచోట కానవచ్చుచుండెను. లేళ్ళు అటునిటు పరుగెత్తుచుండెను. పక్షుల సంగీతము, తుమ్మెదల ఝుంకారము చెవుల కింపుగా నుండెను. నదిలో నీరు నెమ్మదిగా ప్రవహించుచుండెను. అక్కడి వాతావరణము, మహాపురుషుల మనస్సువలె, అత్యంత ప్రశాంతతతో నిండియుండెను. కృష్ణుడు బలరాముని పిలిచి యిట్లనెను. ''అన్నా! ఈ అరణ్యము చూడుము. పుష్పములతో నిండిన యీ చెట్లను చూడుము. పువ్వులతో నిండిన కొమ్మల బరువుకు వంగి భూమిని తాకుచున్నట్లున్నది. అవి నీ పాదములపైబడి పూర్వజన్మలో చేసిన పాపములకు యీ జన్మలో చెట్లుగా పుట్టి పాప విముక్తి గావించుమని కోరుచున్నట్లు ఉన్నది. తుమ్మెదలు

నిన్ను స్తుతించుచున్నట్లున్నది. ఈ లోకమును పాప రహితము గావించుటకు అవతరించినావని వానికి తెలిసినట్లున్నది ఈ అరణ్యములో ఋషులు కానవచ్చుటలేదు. బహుశః వారు యీ చెట్లలోనో, పక్షులలోనో, తుమ్మెదలలోనో దాగి యుండవచ్చును. ఆ నెమలి ఆనందముగా యెట్లు నృత్యము చేయుచున్నదో! దాని తోక యెంత అందముగా నున్నదో గదా! ఆ లేళ్ళ మందలు భయపడుచున్న కన్యల వలె కదలుచు పరుగెత్తుచున్నవి. కోకిలలు నిన్ను స్తుతించుచు గానము చేయుచున్నవి. నీ పాదములు యీ ప్రదేశము నందు సంచరించుటచే బృందావనము నిజముగా పావనమైనది''. బలరాముడు నవ్వుచు కృష్ణుడు చెప్పిన వానిని స్వీకరించెను. కృష్ణ డీవిధముగ ఆవేశముతో ప్రేమపూరితమైన భావముతో పలుకుట బహు అరుదు. మిగిలిన బాలురతో కలిసి వారు ఆవులను మేపుటకు అరణ్యములోనికి వెళ్ళిరి. కృష్ణుడు పదే పదే అన్న బలరాముని చూచి చిరునవ్వు నవ్వుచుండెను

కృష్ణుడు ఉల్లాసముతో సంచరించుచుండెను నెమళ్ళతో కలిసి నృత్యము చేయుచుండెను. లేళ్లతో పరుగుత్తుచుండెను తుమ్మెదలతో సరిసమానముగా ఝంకారము చేయుచుండెను ఆవులు దూరముగాపోయి మేయుచుండెను. మేఘ గర్జనతో అతడు గోవులను పేరు పేరున పిలువగా అవి అటు నిటు పరుగెత్తుచు యెప్పటివలె చరించుచుండెను.

బలరాముడు అలసిపోయెను కృష్ణుడు తన ఒడిలో బలరాముని పరుండబెట్టుకుని కాళ్ళు ఒత్తసాగెను.

శ్రీధామ, సుబాం, స్తోక కృష్ణ అను మువ్వురు కృష్ణునికి అత్యంత ప్రియమైన స్నేహితులు వారు కృష్ణుని వద్దకు వచ్చి యిట్లనిరి, ''చూడు కృష్ణా! దగ్గరలోనే అందమైన తాటి తోపు గలదు మంచి పండిన ఫలములు గలవు కొన్ని నేలపై రాలినవి. మరికొన్ని చెట్లకు వ్రేలాడుచున్నవి. అవి చాల రుచికరమైనవి కాని ఆ తోటను ధేనుకాసురుడనే రాక్షసుడు అచట వసించుచు కావలి కాయుచుండుటచే మనకు ఆ ఫలములు లభ్యము కావు. నీవు, బలరాముడు శక్తిమంతులు. మీరు ఆ రాక్షసుని చంపగలరు. కాని ఒక చెచ్చరిక. ధేనుకుడు ఒక్కడే అచట ఉండుటలేదు అతని బంధు బలగము అనుయాయులు కూడ కలరు. వారు కూడ ధేనుకుని వలె అతి భయంకరమైనవారు. ధేనుకుడు నరమాంసమును భక్షించుటచే ఆ తోపులోనికి వెళ్ళుట కెవరికీ ధైర్యము చాలదు

''కాని ఆ పండిన పండ్ల సువాసనలు వాటిని తినవలెనని నోరూరించుచున్నవి ఆ పండ్లను రుచి చూడవలెనని యున్నది. మీరిద్దరు మాత్రమే మా కోరికను తీర్చగలరు. ఆ పండ్లను మాకు తెచ్చి యివ్వగలరా?''

వారు కోరిన ఆ చిన్న కోరికకు బలరామకృష్ణులు నవ్వుకొనిరి వెంటనే వారు తాటి తోపు దిక్కుగా, ఆనందముతో గంతులు వేయుచున్న యితర బాలురు వెంటరాగా, వెళ్ళిరి

తాటి తోపులో ప్రవేశించగనే బలరాముడు పండ్లను తెచ్చు కార్యములో నిమగ్నమయ్యెను తన బంధువైన, శక్తిమంతమైన బాహువులతో ఒక్కొక్క చెట్టును కుదుపగా, పండ్లు నేలపై రాలెను నేల యంతయు పండ్లతో పరచిన తివాసివలె గోచరించుచుండెను గోప బాలురందరూ వడివడిగా పండ్ల నేరుకొనుచుండిరి బలరాముడు చెట్లను కుదిపిన శబ్దము విని, ఆడ గాడిద రూపములో నున్న ధేనుకాసురుడు తొందరగా ఆ ప్రదేశమునకు వచ్చెను అతడు వేసిన అడుగులకు భూమి దద్దరిల్లెను

ధేనుకుడు వడివడిగా బలరాముని సమీపించి భయంకరమైన కేక పెట్టి బలరాముని గుండెలపై తన్ని చుట్టూ పరుగెత్తుచుండెను మరల మరల బలరాముని వద్దకు వచ్చి వెనుక కాళ్ళ నెత్తి తన్ని చంపుటకు ప్రయత్నించెను బలరాముడు రాక్షసుని వెనక రెండు కాళ్ళను పట్టుకొనెను అట్లు పట్టుకుని మీదకెత్తి గిరగిర త్రిప్పి చెట్ల మీదకు విసరెను ధేనుకుడు చచ్చి నేలపై పడెను. అతనితోపాటు చెట్లు కూడ నేల కొరిగెను. ఒక చెట్టు పక్క దానిపై పడగా, అది దాని పక్కనున్న దానిపై పడి, యిట్లు అన్నీ పెమగాలికి ఊగిపడినట్లుగా పడెను

ఆదిశేషుడు లోకమంతటను వ్యాపించియుండెను ఒక చిన్న వస్త్రము దూదిపోగు దారముతో నేయబడినట్లు, యీ లోకమంతయు నారాయణుని వేరొక అంశమైన ఆదిశేషునితో నిండియున్నది అట్టితరి, బలరాముని చర్య యెవరికైనను ఆశ్చర్యము గొలుపునా?

ధేనుకుని అనుయాయులు బంధు బలగము తమ యజమాని ఒక చిన్న బాలుని చేతిలో మృతినొందుట చూచి, పగ తీర్చుకొనుటకై బలరామకృష్ణులపై కెగబడిరి బలరామకృష్ణులు కదలక నిలుచున్న చోటనే యుండి, ఒక్కొక్క రాక్షసుడు దగ్గరకు సమీపించగా వాని కాళ్ళు పట్టుకుని గిర గిర త్రిప్పి చెట్ల మీదకు విసరివేయుచుండిరి.

చెట్లకు పండి ద్రిప్పోయిన అసురుల కళేబరములు వ్రేలాడుచుండెను బలరామకృష్ణుల సాహస చర్యలను దేవతలు మెచ్చుకొనిరి

సాయంకాలము గోవ బాలురు బలరామకృష్ణులతో కలసి బృందావనమునకు తిరిగి వచ్చిరి వచ్చిన వెంటనే తల్లులందరును కృష్ణుని - యెర్రమట్టితో శరీరము జుట్టు యెర్రగా అందముగా నున్న కృష్ణుని, తలలో నెమలి ఈకను తురిమి అందముగా గోచరించుచున్న కృష్ణుని, అడవి పువ్వులతో కట్టిన వనమాల అనే హారమును మెడలో ధరించిన కృష్ణుని, యెల్లపుడూ పెదవులందు చిరునవ్వు చిందు కృష్ణుని - చూచుటకు వచ్చిరి ప్రతి సాయంకాలమును అందమైన కృష్ణుని దర్శించుటకు గోపాలురు, గోపికలు వేచి చూచుచుందురు.

170 విషపూరితమైన సరస్సు

ప్రతిదినము వలెనే ఆ దినమును కృష్ణుడు తోటి బాలురతో ఆవులను తోలుకుని యమునా తీరమువకు వెళ్ళెను. ఆ రోజు బలరాముడు వారితో వెళ్ళలేదు వారికి యిష్టమైన ప్రదేశములో కూర్చుని ఆడుచు, నవ్వుచు మాట్లాడుకొనుచుండిరి. ఎండ చాల తీవ్రముగ నుండెను. గోవులు తమకు తాము యిష్టము వచ్చినట్లు సంచరించుచుండెను కొంతమంది బాలురు యమున వైపుగా వెళ్ళిరి. వారు మిక్కిలి దప్పికతో నుండుటచే, యే ప్రదేశమున త్రాగునుండిరో యోచించలేదు

యమునా నదీ తీర సమీపములో 'మధు' అను సరస్సు ఒకటి గలదు ఆ సరస్సులో కాళీయుడను భయంకర సర్పము నివసించుచుండెను ఆ సర్పము మధు సరస్సులోని నీటిని విషపూరితము గావించెను ఆ సరస్సులోని నీరును త్రాగినవారు జీవించజాలరు అందులోని నీరు అంతగా విషపూరితమయ్యెను. దప్పిక తీర్చుకొను ఆత్రములో ఆ గోప బాలురు మధు సరస్సులోని నీరు విషపూరిత మయ్యెనను పొచ్చరికను

మరచిపోయి, ఆ నీటిని కడుపునిండుగా త్రాగిరి. గోవులు కూడ అట్లే దాహము తీర్చుకొనెను. తక్షణమే వారు తెలివి తప్పి చచ్చి పడిపోయిరి. ఆ నరస్సులోని విషము తీవ్రతకు, అచ్చట నుండి వీచు గాలివి, సైన యెగిరే పక్షులు పీల్చి క్రిందపడి చనిపోవుచుండెడివి.

కొంతసేపటికి కృష్ణుడు దాహము తీర్చుకొనుటకు వెళ్ళిన బాలురు, గోవులు తిరిగి రాకుండుట గమనించెను. వెంటనే కృష్ణుడు లేచెను. మిగిలిన బాలురు కూడ లేచిరి. అంతకు ముందు వెళ్ళిన బాలుర అడుగుజాడలం వనసరించి ఆ మార్గమునే వీరు కూడ వెళ్ళసాగిరి. అట్లు వారు యమునా నదివైపుగా వెళ్ళిరి. దాహము తీర్చుకొనుటకై వారు ఆ మార్గమున వెళ్ళుటలో ఆశ్చర్యము లేదు. కాని కొద్దిగా మార్గము తప్పియుండెను కొన్ని క్షణములు వెడకిన తర్వాత, న్నుపాతపడి చచ్చిపోయినట్లు పడియున్న కొందరు బాలురను కృష్ణుడు చూచెను గోవులు కూడ చచ్చి పడియున్నట్లు తెలివిలేక పడియుండెను.

కృష్ణుని ఆగ్రహమునకు అవధులు లేకుండెను. మధు నరస్సును జూచెను. వీంవర్లపు యమునా జలము మధు నరస్సులోనికి ప్రవహించి, అనేక సంవత్సరములుగా కాళీయుడు నిత్యమూ విడిచిపుచ్చే విషవాయువుచేత, నల్లగా మారెను. ఆ జలము వేడిగా నురుగువలె నుండెను. ఆ బాధాకర దృశ్యమును వారు చూచుట విలుచుండిరి. ఇంతలో తోటి బాలురు ఆ దృశ్యమును చూచి కలిగిన బాధతో యేడ్చుచున్న శబ్దము వినిపించెను ''ఆహా! ఏమి యీ దుస్సంఘటన! మన స్నేహితులు, చెలికాండ్రు చనిపోయిరి. మన గోవులు కూడ చచ్చిపడియున్నవి! ఆలోచించక, యీ కాళీయుని మడుగులోని నీటిని త్రాగి యుండ్రురు. వారు లేకుండ మనము యిండ్లకు యెట్లు వెళ్ళగలము? వారు లేకుండ మనమెట్లు జీవించగలము? ఇప్పుడేమి చేయుదము?'' వారట్లు విచారముతో నిస్పృహతో యేడ్చుచుండిరి. వారి కమల నుండి అశ్రువులు ఏకధారగా వర్షించుచుండెను

కృష్ణుడు నిలిచి యుండి చుట్టును పరికించి చూచెను. మధు నరస్సు ఒడ్డున కొన్ని వృక్షములు మాత్రమే యున్నవి. ఆ నరస్సులోని విషవాయువు వలన వృక్షములు చాల కాలము క్రితమే యెండి చచ్చిపోయినవి. ఎండిపోయి మ్రోడువారిన చెట్లను చూచిన వారికి విచారము కలుగును. ఒకప్పుడు మంచి శక్తి బలము ఉండి యిప్పడవి నడలిపోయిన మానవులవలె నున్నవి

వాటిలో మిక్కిలి పాడవుగా నున్న కదంబ వృక్షము నొకదానిని కృష్ణుడు చూచెను. ఆ వృక్షమునకు మాత్రమే కొమ్మలు విషవాయువు ప్రభావము పడక మిగిలియున్నవి. దీనికొక కథ గలదు. ఒకప్పుడు గరుడుడు అమృత కలశమును, తన సోదరులను మెప్పించి తల్లిని బంధ విముక్తి గావించుటకై యీ భూమి మీదకు తెచ్చినపుడు కొంతసేపు యీ కదంబ వృక్షముపై విశ్రమించెను. ఆ కారణముచేత కాళీయుని విష ప్రభావము యీ వృక్షముపై పడక యుండెను. దృఢముగా నున్న ఆ కదంబ వృక్షముపైకి కృష్ణుడు యెక్కెను. తోటి బాలురందరూ ఆశ్చర్యముతో చూచుచుండిరి. కృష్ణుడేమి చేయదలచెనో వారికి తెలియదు. కృష్ణుని చేతి సంజ్ఞలు వారికిట్లు చెప్పుచున్నట్లుండెను. ''భయపడక అక్కడే ఉండుడు. నేమ యీ సమస్యను పరిష్కరించెదము. మీరందరను అక్కడే నిలిచి యుండి గమనించుడు''.

వారట్లు చూచుచుండగనే కృష్ణుడు వారివైపు ఒకపారి చూచి చెట్టు చివరకు యెక్కెను. ఆ బాలురందరూ ఒక విచిత్ర దృశ్యమును గాంచుచుండిరి కృష్ణుని చిన్ని పాదములు చెట్టును స్పృశించిన ప్రతిచోటను చిగురించుట ప్రారంభించెను కొద్దిసేపటికి ఆ కదంబ వృక్షము ఆకుపచ్చని ఆకులు, తియ్యని కడిమి పూల

వానవలతో కళకళ లాడుచుండెను. ఆ బాలురు ఆశ్చర్యముతో కనులు మరింత పెద్దవి చేసుకుని చూచుచుండగ కృష్ణుడు ఆ వృక్షముపై నుండి గెంతెను. ఆ వృక్షము చివర కొమ్మను ఊతగా చేసుకుని మధు సరస్సులోనికి దూకెను.

ఇదంతయు గమనించుచున్న బాలురు భయభ్రాంతులైరి. కొద్ది నిమిషములో కృష్ణుడు మరణించునని వారు తలచిరి. కొందరు బాలురు వందుని యింటికి వెళ్ళి జరిగిన దంతయు వివరించి చెప్పిరి లోపలి గదిలో మున్న యశోద బయటకు చచ్చి, ''గోవులు, కొందరు బాలురు కాళీయుని మడుగులోని నీటిని త్రాగి ఒడ్డున చచ్చిపడియున్నారు. అది చూచి కృష్ణుడు ఆ మడుగులోనికి దుమికెను. అతడు చనిపోవను న్నాడు! కృష్ణుడు చనిపోవనున్నాడు'' అని ఆ బాలురు చెప్పుచున్న విషయము వినెను

యశోద వెంటనే మూర్ఛపోయెను. ఆమెను కొందరు సేవ చేయుచుండిరి నందుని పరిస్థితి కూడ జాలిని పుట్టించుచుండెను వారి జీవనజ్యోతి అంతరించెను. ఇక జీవించుట యెందుకు? అని వారు వగర్చుచు యేడ్చుచుండిరి. ఈ దుర్భర వార్త బృందావన మంతయు వ్యాపించెను. ప్రతి గృహము విచారముతో నిండెను. ఎవ్వరును కూడ తమ పుత్రుడు, తమ గోవులు మరణించెనని ఆలోచించకుండిరి వారి విచారమంతయు కృష్ణుని కేమి ఆపద వాటిల్లునో యని మాత్రమే. భయంకర కాళీయ సర్పము చేతిలో కృష్ణుడు చిక్కెనని వారు దుఃఖించుచుండిరి

అందరును యమునా నదీ తీరమునకు పరుగెత్తిరి. పెద్దవాడైన అన్న బలరాముని రక్షణ లేకుండ కృష్ణుని ఆవాడు బయటకు వెళ్ళనివ్వక ఆపి యుండవలసిదని వారందరును తలచిరి. అనేక లీలలు జరిపినప్పటికిని, వారికించుమ కృష్ణుని గురించి తెలియలేదు. సాక్షాత్తు నారాయణుడే యని వారు తెలియలేకుండిరి! వారి దృష్టిలో కృష్ణుడు అందరిని ఆకర్షించు బాలుడు, అతనికి సంభవించిన అనేక ఆపదలు నారాయణుని అనుగ్రహముచేతను, తల్లిదండ్రుల అదృష్టము చేతను తొలగినవి వారు భావించుచుండిరి బలరాముడు లేకుండుటచే యేమి జరిగెనో చూడుడు! ఏమి జరిగెనో!

బలరాముడు అంతయూ వినుచు తనలో తాను నవ్వుకొనెను కృష్ణుడెవరో, తానెవరో బలరామునకు తెలియును ఈ దేవ రహస్యము - కృష్ణుడు, తాను కూడ యే ప్రయోజనము కొరకై జన్మించిరో - బలరాముడు వారికి చెప్పలేకుండెను.

ఒక మాటయైనను మాట్లాడక బలరాముడు కూడ బృందావనవాసులతో కలసి యమునా నదీ తీరమువకు వెళ్ళి కాళీయుని మడుగు ఒడ్డున నిలిచి యుండెను

171 కాళీయుడు

ఇట్లుండగా వదుము బిగించి మడుగులో కృష్ణుడు దుమికెను అతని రెండు చేతులును కాళీయుని మృత్యువు కప్పగించుటకు పిలుచుచున్నట్లుండెను కృష్ణుడు దూకిన వెంటనే ఆ సరస్సుకు చైతన్యము వచ్చినట్లయ్యెను. ప్రశాంతముగా మున్న సరస్సులో ఉద్భవమైన అలలు చెరగెను ఎత్తున లేచిన ఆ సరస్సులోని నీరు కృష్ణుని

రూకనీయక అడ్డుపడుచుండెను. వారిని ధైర్యవచనములతో సేద దీర్చుచుండెను. వారు బలరాముని మాటలు నమ్మలేకుండిరి కాళీయుని కోరలకు చిక్కిన వారిగతి యేమగునో వారికి తెలియును

వందుడు మూర్ఛనుండి లేచి, సరస్సులో దూకి ఆత్మహత్య చేసుకొనుటకు ప్రయత్నించెను. వారినందరిని ఆ సరస్సుకు దూరముగా నుంచుట బలరామునికి చాల కష్టమయ్యెను.

కొంతసేపు యీ విధముగా - కాళీయుని కోరంలో తాను చిక్కుకున్నట్లు, మృత్యువు వాత పడబోవుచున్నట్లు - కృష్ణుడు జరుగనిచ్చెను. కాళీయుడు కూడ కృష్ణునికి అంతిమ ఘడియలు సమీపించెనని భావించెను. ఒక్కసారిగా యేదో చెప్పరాని జరుగుబోవుచున్నదని కాళీయుడు తలచెను. ఏదో పెద్ద బరువు తనను క్రిందకు అణగ ద్రొక్కుచున్నట్లు తోచెను. ఎవరో తనను ముక్కలు ముక్కలుగా చేధించుచున్న భావము కలిగెను. కృష్ణుడు తన శరీరమును పెంచుచుండుట, అతనిని పట్టుకొని యుండుట అసాధ్యమగుచుండుట కాళీయుడు గాంచెను. కాళీయుడు తన పట్టును మరింత బిగించుటకు ప్రయత్నించి విఫలుడయ్యెను కృష్ణుడు కాళీయుని పట్టునుండి సులభముగా తప్పించుకొనెను. ఈ దృశ్యము చూచినవారు తిరిగి జీవితము చిగురించినట్లుగా భావించిరి నిస్పృహతో నున్నవారిలో యిప్పుడు కుతూహలము రేకెత్తెను. ఆశ్చర్యముతో యేమి జరుగునో యని వారందరును చూచుచుండిరి. కాళీయుని పట్టునుండి తప్పించుకున్న కృష్ణుని చూచిన

వేఱలు ప్రకాశించుచున్నట్లు గోచరించెను ''తొందరగా రా! తొందరగా రా! కృష్ణా!'' అని వారు యేక కంఠముతో కేక పెట్టిరి ''ఒడ్డుకు రా! నిన్ను మేము బయటకు లాగెదము ఈ రాక్షసుని గుప్పిట నుండి తప్పించుకుని బ్రతుకగలవు మరల పట్టుకొమ్మ లోపున రమ్ము'' అని ఒడ్డు నుండి వారు అరచుచుండిరి. వారిని జూచి కృష్ణుడు చిరునవ్వు నవ్వి, చేతులతో చేయు సంజ్ఞలు యిట్లు చెప్పుచున్నట్లుండెను. ''అక్కడే విలిచి యుండి గమనించి చూడుడు. చాల లీలలు చూడగలరు''

కాళీయుని అగ్రహము అవధులు దాటెను తన అయిదు పడగలను పూర్తిగా విప్పి, సముద్రపు హోరువలె హిస్సను శబ్దము చేయుచు, అన్ని కోరలతో ఒకేమారు కరచు నుద్దేశ్యముతో కృష్ణుని మీద బడెను తన తోకతో తన్ని కృష్ణుని చరచుటకు అనేక ప్రయత్నములు చేసెను. కృష్ణుడు ప్రతిసారియు తప్పించుకొనెను. కృష్ణుడు యిటట అటట అంతటను చరించుచుండెను భయంకర కాళీయుడు తన పడగలతో కృష్ణుని వెంబడించుచుండెను తన కోరలతో కరచుటకు సిద్ధపడిన తరుణములో కృష్ణుడు తప్పించుకొనుచుండెను. ఈ విధముగా కొంతసేపు కృష్ణుడు కాళీయునితో ఆటలాడెను ఒక క్షణము అయిదుపడగలు నిశ్చలముగా నుండెను. కండ్లు అగ్నిని వెళ్ళగ్రక్కుచున్నట్లుండెను నాలుకలు విషము గ్రక్కుచుండెను కాళీయుని యెర్రని నేత్రములందు ద్వేషము తప్ప యింకేదియు కానవచ్చుటలేదు తన క్రోధముతో ఆ బాలుని దహించుటకు సిద్ధముగా నున్నట్లు గోచరించుచుండెను తనను ధిక్కరించి ధైర్యముతో ఆటలాడుచున్న కృష్ణునికి గుణపాఠము చెప్పి శిక్షించవలెనని కాళీయుడు తలచెను.

172 కాళీయ మర్దనము

కృష్ణుడు ఆకాశము పైకెగసి మరల కాళీయుని శిరస్సుపైకి గెంతెను. ఈ దృశ్యము అందరిలో విపరీతమైన సంచలనము కలిగించెను. సరిగా కాళీయుని శిరస్సులపై కృష్ణుడు తాండవించుచుండెను. కాళీయు డేమియు చేయలేకుండెను. కృష్ణుని పాదముల క్రిందనున్న కాళీయుడు తప్పించుకొనుటకు యెంతగానో ప్రయత్నిం చెను. కాళీయుని ఒక శిరస్సుపై కృష్ణుడు విలుచుని యున్నపుడు మిగిలిన నాలుగు శిరస్సులందున్న కోరలతో కృష్ణుని కరచుటకు ప్రయత్నించెను. వెంటనే కృష్ణుని పాదములు మరొక శిరస్సుపైకి, అటు తర్వాత మరొక శిరస్సుపైకి, యిట్లు ఒక శిరస్సు నుండి మరొక శిరస్సుపైకి కృష్ణుడు గెంతుచుండెను. కొంతసేపయిన తర్వాత కృష్ణుడు కాళీయుని శిరస్సులపై నృత్యము చేయనారంభించెను. సరస్సులోని నీరు అలలుగా లేచి ఒడ్డును తాకుచూ తీయని సంగీతము వలె శబ్దము గావించుచుండెను. అలలు చేయు శబ్దము కృష్ణుని నాట్యమునకు లయ వేయుచున్నట్లుండెను. కృష్ణుని పాదములు ఉల్లాసముతో గెంతులు వేయుచు ఘల్లు ఘల్లుమని శబ్దము చేయుచుండెను. కాళీయుని శిరస్సుపై నున్న మణులు నాట్యము చేయుచున్న కృష్ణుని పాదములను ప్రకాశవంతము జేయుచున్నవి. క్రమముగా కృష్ణుడు చేయుచున్న నాట్యము స్థాయి నందుకొని పెరుగుచుం డెను. కృష్ణుని నాట్యము అంతమగు సూచనలేవియు కానరాకుండెను.

కాళీయుడు తోకతో చరిచిన చరుపులు క్రమముగా తగ్గజొచ్చెను. కాళీయుడు మిక్కిలి అలసిపోవుచుండెను. అలసట స్పష్టముగా గోచరించుచుండెను. ఇంతవరకు విషమును గ్రక్కుచున్న కాళీయుడు యివుడు రక్తము కక్కుచుండెను. కృష్ణుడు కాళీయునిపై చేయుచున్న నాట్య వైభవమును స్వర్గవాసులు చూచి మిక్కిలి ఆనందించిరి. సరస్సు ఒడ్డున నించియున్న బృందావనవాసులు కృష్ణుని నాట్యమున కనుగుణముగా తాళము వేయుచు చప్పట్లు చరచుచుండిరి. వారికిపుడు కృష్ణుని కేమగునో యను భయము పోయెను. కాళీయుడు ఒక్కొక్క శిరస్సును పైకెత్తినపుడు కృష్ణుడు ఆ శిరస్సుపైకెక్కి నాట్యము చేయుచు దాని సణచుచుండెను. ఇట్లు కొంతసేపు కొనసాగెను.

తన తలపై నాట్యము చేసి తన ననుగ్రహించుచున్నదెవరో కాళీయుడు గ్రహించెను. మనస్సులో నారాయణునకు నమస్కారము చేసెను. కృష్ణుడు దయతో కరుణించకున్నచో తన భర్త కాళీయుడు మరణించునని కాళీయుని భార్యలు తెలుసుకొనిరి. వారు సరస్సు ఉపరితలమునకు వచ్చి కృష్ణుని పూజించిరి. తమ భర్త ప్రాణములను కాపాడుమని కృష్ణుని ప్రార్థించిరి. కాళీయుని భార్యలు, పిల్లలు చేతులు జోడించి ప్రార్థించుట కృష్ణుడు చూచెను. వారిట్లనిరి. ''నీవు దేవతలకు కూడ దైవము. మా భర్తను నీవు శిక్షించుట సముచితముగా నున్నది. ఆ విషయము నిన్ను మేము ప్రశ్నించుటలేదు. దుష్టులను అణచుటయే నీ అవతార లక్ష్యము. అది నీవిపుడు గావించితివి. నీవు మమ్ము శిక్షించితివి. మా దృష్టిలో యిది శిక్ష కాదు. నీ దివ్యానుగ్రహ భాగ్యము ప్రసాదించితివి. తప్పుచేసిన వారిని శిక్షించుటలో పరమార్థము తన అనుగ్రహముచే వారిని పాప విముక్తులను గావించుటయని మేమెరుగుదుము. ఇంతకు ముందు జన్మలలో గావించిన పాపకృత్యముల కారణముగా యీ భయంకర సర్ప రూపములను మేము దాల్చవలసివచ్చెను. కాని కాళీయుడు పూర్వ జన్మలో యేదో పుణ్యము చేసి యుండవచ్చు. లేకుండినచో తన శిరస్సుపై నీ పాద పద్మములు నాట్యమాడు అదృష్టము కలుగువా? శ్రీ మహాలక్ష్మి కూడ యెన్నో పూజలు తపస్సు, నీ పాద ధూళిని స్పృశించుటకు చేయుచున్నది! అటువంటపుడు, అదుగకనే కాళీయునకు యీ మహాభాగ్యము - నీ పవిత్ర పాద స్పర్శ - కలిగెను. ఇంతకన్న

అదృష్టవంతులు వేరెవరైన కలరా? నీ పాద స్పర్శ లభించిన తర్వాత స్వర్గ సౌఖ్యము కాని, బ్రహ్మానందముగాని ఇంద్రపదవి కాని యెవరును అభిలషించరు. మా భర్తకు నీ పాద స్పర్శానందము కలిగినది హృదయ పూర్వకముగా మేము నీకు నమస్కరించుచున్నాము.

''మాకు నీ దర్శనము లభించెను. మాకు యెట్టి కోరికలు లేవు. ఈ కాళీయుని వదలిపెట్టుమని ప్రార్థించుచున్నాము. నీవు కరుణా సముద్రుడవు. క్షమా హృదయుడవు. అందులో ఒక బిందువును మేము కోరుచున్నాము కాళీయుని క్షమించి ప్రాణము ప్రసాదింపుము. నీ నిజ స్వభావమును తెలియని అజ్ఞాని యీ కాళీయుడు అందుకే ఆ విధముగా ప్రవర్తించెను. మాకు యీ వరము ప్రసాదింపుము. కాళీయుడు జీవించి మమ్ము సుఖపెట్టనిమ్ము''.

కాళీయుడు అలసిపోయెను అతని అయిదు తలలు క్రిందకు వంగి యుండెను అహంకారము మచ్చుకైనను లేదు. కృష్ణుడు కాళీయుని శిరస్సు నుండి క్రిందకు గెంతెను అతి కష్టముతో కాళీయుడు ఊపిరి పీల్చుచుండెను చేతులు జోడించి కాళీయు డిట్లనెను ''ప్రభూ! 'నేను' అను అహంభావమును వదలి పెట్టుట యెవరికైను చాల కష్టము. ఈ అహంకారమే జీవులందరి వినాశనమునకు మూల కారణము అహంకారమను రోగము నన్ను పట్టుకొన్నది నీవు యీ రోగమును నివారించితివి నాలోని దుష్టత్వమే యీ సర్ప రూపముగా మూర్తీభవించినది దాని కనుగుణముగా నేను వర్తించినాను. అజ్ఞానమను నిద్ర నుండి లేచినాను నీవెవరో నేను తెలుసుకున్నాను నాకటి జీవితమునకు నేను యెన్నడును తిరిగివెళ్ళను''

కృష్ణు డిట్లనెను. ''కాళీయా! నిన్ను క్షమించినాను. కాని నీవు యిక్కడ యెంత మాత్రము ఉండరాదు. సముద్రములోనికి వెళ్ళి నీ బంధువులతో జీవించుము నదులు, వాటి యందలి నీరు మానవుల కొరకు యేర్పరచినవి. వారి జీవితము యీ నదీ జలముపై ఆధారపడియున్నది దానిని నీవు విషపూరితము చేయుట తగదు. ఈ కాళీయ మర్దనమను కథను వినిన వారికి యెన్నడును సర్పము లన్నచో భయము కలుగదు నీవు యెక్కడి నుండి వచ్చితివో అక్కడకు వెళ్ళుము''

మౌనముగా నిలుచున్న కాళీయుని జూచి కృష్ణుడు చిరునవ్వు నవ్వి యిట్లనెను ''నీవు దేని కొరకు ఆందోళన చెందుచున్నావో వాకు తెలుసును రమణక ద్వీపములో గరుడుడు ఉండుటచే నీవు భయపడుచున్నావు కాని యికముందు గరుడుడు నిన్ను వేధించబోడవి అభయ మొసంగుచున్నాను నేను నీ శిరస్సులపై నాట్యమాడినపుడు నా పాదపు గుర్తులు నీ శిరస్సులపై పడినవి ఆ గుర్తులను చూసి గరుడుడు నిన్ను వదలిపెట్టును''

కాళీయుడు కృష్ణుని పువ్వులతోను, మణులతోను, వీలి కమలములతోను పూజించెను తరువాత కాళీయుడు భార్య, సుత సమేతముగా కృష్ణునికి సాష్టాంగ ప్రణామము సలిపి, రమణక ద్వీపమునకు తరలి వెళ్ళెను. విషపూరితమైన యమునా వది యిపుడు కలుష రహితమయ్యేను

భగవంతుని పాద చిహ్నములను శిరస్సుపై ధరించిన కాళీయుడు సరస్సు వదలి నెమ్మదిగా ప్రాకుచు వెళ్ళెను. మధు సరస్సులోని నీరు పరిశుద్ధమై మధురముగా మారెను గోపాలురు, గోపికలు, గ్రహణము విడిచిన చంద్రుని వలె, సరస్సు నుండి బయటకు వచ్చిన కృష్ణుని చూచి, బ్రహ్మానందము పొందిరి యశోద, రోహిణి, నందుడు, తదితరులు కృష్ణుని వద్దకు వెళ్ళి కౌగలించుకొన రంచిరి కాని వారికి కలిగిన

ఆనందోద్వేగముచేత, చలనము లేవి వారివలె, అక్కడనే విలుచుండిపోయిరి. వెమ్మరిగా బలరాముడు కదలివెళ్ళి కృష్ణుని గాఢముగా కౌగిలించుకొనెను. వారి పెదవులందు మెదలిన పోవరేఖల అర్థము వారివురుకు మాత్రమే తెలియును.

బృందావన మందలి పెద్దలు, యశోదా నందులు, మాయా ప్రభావము తిరిగి వారిని ముంచుకొనగా, యిట్లు తలపోయసాగిరి. ''కాళీయుని విషము నుండి ఆ భగవంతుడే కృష్ణుని రక్షించెను. బ్రాహ్మణులకు, పేదలకు దాన ధర్మములు విరివిగా చేయవలసి యున్నది దుష్టశక్తుల నుండి కృష్ణుని రక్షించవలసి యున్నది''. కాళీయుని శిరస్సులపై నాట్యమాడి తన దివ్యత్వమును ప్రకటించివచ్చినటికిని, వారీ విధముగా తలపోసిరి మాయ ప్రభావము అంత గొప్పది. కృష్ణుని సంకల్పము చేతనే అమాయకులైన బృందావనవాసులు యీ మాయా ప్రభావమునకు లోనగుచుండిరి. యశోద కృష్ణుని తన ఒడిలో కూర్చుండ పెట్టుకుని, బృందావనవాసుల అదృష్టమునకు, తన ప్రియపుత్రుడు ప్రతికి బయటపడినందుకు సంతోషించి ఆనందబాష్పములు రాల్చెను. వారందరును నారాయణునికి ధన్యవాదములు తెలిపి నమస్కరించిరి. అంతవరకు పడియున్న గోవులు, గోపబాలురు దీర్ఘ నిద్ర నుండి లేచినట్లు లేచిరి. ఆ రాత్రి యెవరును తమ గృహములకు వెళ్ళక, యమునా నది ఒడ్డున ముచ్చట లాడుకొనుచు గడిపిరి.

173 రమణక ద్వీపములో యుద్ధము

శుకుడు చెప్పుచుండగా పరీక్షిత్తు అడ్డుపడి యిట్లనెను. ''మునీంద్రా! నాలో కుతూహలము రేగెను రమణక ద్వీపములో కాళీయున ధ్య ద్వేషమెందులకు? కాళీయునకు గరుడుడన్నచో భయమేల? దీనికి కారణము దయచేసి వివరించి చెప్పగోరెదను''

శుకుని చిరునవ్వు ''నీ కుతూహలమున కంతులేదు'' అవి అనుచున్నట్లు యున్నది తర్వాత శుకుడిట్లనెను ''ప్రజలు సర్పము కాటునకు భయపడెదరు. వారు అనేక విధములుగా సర్పము కాటును తప్పించుకొనుటకు ప్రయత్నించెదరు. కాబట్టి ప్రజలు ప్రతి అమావాస్య దినమున బలి యొసగి సర్పములకు ప్రీతి కలిగింతురు. ఈ బలి ఆహారమును అశ్వత్థ వృక్షము క్రింద వదలిపెట్టుదురు. సర్పములు ఆహారమును స్వీకరించి, ప్రజలకు హాని కలిగించక వదలిపెట్టుచుండును.

''ప్రజలు సర్పమును జూచి భయపడునట్లే, సర్పములు గరుడుని జూచి భయపడును. అందుచే సర్పములు గరుడునికి ప్రీతి కలిగించుటకు తమ బలి ఆహారములో కొంత భాగము అదే అమావాస్య రోజున గరుడునికి వదలిపెట్టును. కద్రువ పుత్రుడైన కాళీయుడు యువకుడు, అహంకార పూరితుడు. అతనిలోని విషము అహంకారముచేత, యితర సర్పముల కన్న, మరింత విషపూరితమయ్యెను. గరుడునికి ఆహారము నిమ్మట పిరికిపందల లక్షణమని యెంచి, సాంప్రదాయము ధిక్కరించి ఆ భాగము కూడ తానే తినివేసెను.

''తనకు చెందవలసిన భాగము కాళీయుడు తినివేయుట అవమానకరమని గరుడుడు భావించి వహించలేకపోయెను. గరుడుడు కాళీయుని వద్దకు వెళ్ళి తన విశాలమైన రెక్కలను పరచెను కద్రువ పుత్రులకు తనకు గల శత్రుత్వము అతని మనస్సులో మెదలెను. తన తల్లి దాసిగా కద్రువ వద్ద అమె దుష్టపుత్రుల వద్ద పనిచేసిన

రోజులు క్షణక్షణికి వచ్చెను. తన ఆగ్రహము వెళ్ళగ్రక్కుటకు అవకాశము దొరకెనని యెంచి గరుడుడు క్రోధావేశముతో కాళీయునిపై కెగసెను.

''యువకుడైన కాళీయుడు ధైర్యముగా నిలిచెను. తన అయిదు శిరస్సుల నుండి విషము పైకి గ్రక్కుచు, విర్రయముగా గరుడుని కెదురు నిలిచెను. తన విషమయమైన కోరలతో గరుడుని మాటిమాటికి కరుచుచుండెను. నారాయణునికి వాహనము, నారాయణుని ప్రియభక్తుడు అయిన గరుడుడు, కాళీయుని వినురుపాటు సహించక తన కుడి రెక్కతో కాళీయుని క్రింద పడద్రోసెను. గరుడుని రెక్కలు బంగారు వర్ణములో నుండుటచే గరుడునికి 'సువర్ణు'డను పేరు కలిగెను. క్రింద పడద్రోయుట వలన కలిగిన బాధకు కాళీయుడు తాళలేకపోయెను. అచ్చట నుండి తొందరగా కదలిపోయి, యమునా తీరము వైపుకు వెళ్ళెను. ఆ తీరమున నున్న చిన్న సరస్సులో నివాస మేర్పరచుకొనెను. మధు సరస్సులో ప్రవేశించుటకు గరుడుడు సాహసించలేక పోయెను''. శుకుడు ఆగి చిరునవ్వుతో యిట్లనెను. ''దీనికొక కారణము కలదు నీకు చెప్పెదను వినుము''.

ఒకప్పుడు ఆ సరస్సు నందు పెక్కు చేపలు జీవించుచుండెను. ఒకసారి గ్రద్ద ఆ సరస్సు పరిసరములలో యెగురుచు ఒడ్డున నున్న ఒక చేపను చూచి తినివేయుటకు దానిపై లంఘించెను. సమీపములోనే సౌభరి యను ఋషి నిలిచియుండెను. చేపను గ్రద్ద పట్టుకుని తినివేయకుండ ఆ ఋషి అడ్డువడెను. అతడు గ్రద్దను మందలించెను, కాని ఆ ఋషి మందలింపులను గ్రద్ద లక్ష్యపెట్టక ఒక చేపను తినివేసెను. చనిపోయిన తల్లి చేపను గానక ఆ చేప పిల్లలు దీన స్థితిలో నుండుట ఋషి జాగ్రత్తగా గమనించుచుండెను. అతనికి అమితమైన ఆగ్రహము కలిగెను. అతడు అన్ని పక్షులను యీ విధముగా శపించెను ''నేటి నుండి యే పక్షియైనను, గరుడునితో సహా, యీ సరస్సులో ప్రవేశించి చేపలను స్పృశించినచో, దాని తల వేయి వ్రక్కలగును''

''సౌభరి ఋషి శాప విషయము కాళీయుడు తెలుసుకొనెను. మధు సరస్సుకు గరుడుడు రాలేడను ధైర్యముతో కాళీయుడు అచట నివాస మేర్పరచుకొనెను''.

యమునా నది ఒడ్డున అర్ధరాత్రి కాజొచ్చెను. ఆ రోజు జరిగిన సంఘటనలకు అందరు బాగా అలసిపోయి దీర్ఘ నిద్రలో పడిరి. ఇంతలో అకస్మాత్తుగా అగ్ని అరణ్యమును దహించుచుండెను. అది వేసవి కాలము. అగ్ని బాగుగా ప్రజ్వరిల్లి, నిద్రించుచున్న గోపాలు రందరనూ చుట్టుముట్టెను వేడికి నిద్ర నుండి లేచి తమను చుట్టుముట్టిన అగ్ని, గడ్డిని, చెట్లను దహించుచుండుట జూచిరి. వెంటనే వారు కృష్ణుని వైపు జూచి యిట్లనిరి ''కృష్ణా! నీవే మా అందరి రక్షకుడవు. నీవు రక్షించి, యీ మంటల నుండి మేము బయటపడి జీవించునట్లు చేయవలెను. నీవు తప్ప మమ్ములను ఆదుకొను వారలెవరును లేరు. దయ దలచి యేదో ఒకటి వెంటనే చేయుము''. కృష్ణుడు వారి ఆర్తనాదము విని, సహజముగా ప్రేమ స్వరూపుడగుటచే, ఒకప్పుడు మహాదేవుడు హాలాహలము మ్రింగి దేవతలను రక్షించినట్లుగా, ఆ అరణ్యాగ్నిని దిగమ్రింగి బృందావనవాసులందరను రక్షించెన

174 ప్రలంబుడు

వేసవి కాలము ప్రారంభమయ్యెను అది వేసవి కాలమయినప్పటికిని బలరామకృష్ణులున్న బృందావనములో యెప్పుడును వసంతమే పర్వతము నుండి క్రింద పడుచున్న జంపాతము హోరు తీయని సంగీతమువలె నున్నది. ఆ సంగీతమున కనుగుణముగా మంద్రస్థాయిలో పురుగులు చేయు గునగున ధ్వనులు మైకము కల్గించుచుండెను వృక్షములన్నియు గుబాళించు పుష్పములను దాల్చియుండెను. నదులు, సరస్సులు విచ్చిన యెరుపు, నీలి, తెల్లని పద్మములతో నిండియుండెను. ఆకాశము భూమిపైకి దిగి వచ్చెనా యనునట్లున్నది. ఆ నీటిపై నుండి వచ్చు గాలి పువ్వుల సువాసనను తీసుకువచ్చుచుండెను వేం వచ్చటి గడ్డి వధన చల్లగా ఆహ్లాదకరముగా నుండెను తీవ్రమైన సూర్యుని వేడి ప్రభావము అక్కడ లేకుండెను. నిత్యము ఊరుచున్న జలముచేత నేల యెప్పుడును తేమగా నుండెను లేళ్లు, పశువులు, కోయిలలు గానము చేయుచుండగా వెమళ్ళు పురివిప్పి నాట్యము నలువుచుండెను.

తన స్నేహితులతో కృష్ణుడు తరచుగా యీ అరణ్యమునకు వెళ్ళుచుండెను. ఒక చేతిలో వేణువు మరొక చేతిలో ఆవు దూడం నదిలించుటకు చిన్న కొరడా యుండెడివి. దినమంతయును వారు ఆడుచు, పాడుచు, నాట్యము చేయుచు గడపు చుండెడివారు అనేక విధములైన ఆట పాటలలో మునిగి యున్న వారికి కాలము తెలిసెడిది కాదు ప్రతి దినమును తమ తమ యిళ్ళకు ఆలస్యముగా చేరుకొనువారు కృష్ణుని స్నేహితులు ఆడే వివిధములైన ఆటలు - దాగుడు మూతలాట, కప్పగంతులాట, కుస్తీపట్లు, యింకా అనేక రకములైనవి - చూచి దేవతలు వారిపై అసూయ చెందెడివారు.

గొప్ప తపస్సంపన్నులకు, సాధువులకు అభ్యముకాని పరమాత్మ, కృష్ణుని రూపములో దినమంతయు గోప బాలురతోడనే యుండుట వారి మహాదృష్టము.

ప్రలంబుడను అసురుడొకడు గలడు అతడు కంసుని పనుపున కృష్ణుని చంపుటకు వచ్చెను. ప్రలంబుడు అరణ్యములోనికి ప్రవేశించిన వెంటనే కృష్ణునికీ విషయము తెలిసెను అతడు గోప బాలుని రూపము ధరించి మిగిలిన గోప బాలురతో కూడి ఆడుచుండెను. బలరామకృష్ణులు తప్ప యితరులెవరును గుర్తించకుండిరి. వారితో గోప బాలుని వేషములో నున్న ప్రలంబుని కృష్ణుడు ఆడనిచ్చెను

వారు రెండు జట్లుగా చీలి ఒక విధమైన ఆట ఆడుచుండిరి నేడు కూడ కొద్ది షరుతులతో అట్టి ఆటను ఆడుచుందురు. ఆ ఆటలో ఓడిపోయిన జట్టు గెలిచిన జట్టును మోసుకుని తీసుకు వెళ్ళవలెను ఒక జట్టుకు బలరాముడు నాయకత్వము వహించగా రెండవ జట్టుకు కృష్ణుడు నాయకత్వము వహించెను కృష్ణుని జట్టు ఓడిపోవుటచేత గెలిచిన జట్టులో ప్రతి ఒక్కరిని వారు మోసుకు వెళ్ళవలసి వచ్చెను అట్లు వారు పుండరీకమను పెద్ద అశ్వత్థ వృక్షము చేరుకొనిరి కృష్ణుడు శ్రీధాముడను బాలుని మోసుకు వెళ్ళుచుండెను బాలుని రూపములో నున్న ప్రలంబుడు బలరాముని మోసుకు వెళ్ళుచుండెను.

కొంత దూరము వెళ్ళిన తర్వాత, బలరామునితో వరుగెత్తి పారిపోవుటకు యిదే సమయమని ప్రలంబుడు తలంచెను ఎవరును తమ్ను చూచుట లేదని గ్రహించి, బలరాముని చంపు నుద్దేశ్యముతో తొందరగా మిగిలిన వారి నుండి కదలి వెళ్ళెను

తన వీపుపై నున్న బలరామునితో కొంత దూరము వడచి ప్రలంబుడు తన సహజమైన అసుర రూపము దాల్చెను.

వీపుపై బలరాముడు ఉండగా, అతడొక నల్లని మేఘమువలె గోచరించుచుండెను. నడిరాత్రి మబ్బు పూర్ణిమా చంద్రుని అంచును తగిలి యున్నట్లుగా ఆ అసురుని ఘన శరీరము వీపుపై బలరాము డుండెను. ప్రలంబుడు తన శరీరమును పెంచుట జూచి బలరాముడు ఆశ్చర్యము చెందెను. బలరాముడు చేయి గట్టిగా ముడిచి తన పిడికిలితో ప్రలంబుని గట్టిగా కొట్టెను. అది ఇంద్రుని వజ్రాయుధపు దెబ్బవలె నుండెను. ఆ దెబ్బకు ప్రలంబుని తల గిర్రుమని తిరిగెను. తరువాత మరొక క్షణమునకు తల చితికిపోయెను. ప్రలంబుని విశాలమైన నోటి నుండి రక్తము కారుచుండగా, పర్వతము కూలినట్లు నేలపై కూలెను. ఇంతలో ఆ ప్రదేశమునకు ఇతర బాలురు వచ్చి, బలరాముని కొగిలించుకుని యిట్లనిరి. ''అద్భుతశాత్రు యీ అసురుని నీవు చంపగలిగినావు''. దేవతలు బలరామునిపై పుష్ప వర్షము కురిపించిరి. ఆ తరువాత బాలురందరను బృందావనమునకు తిరిగి వచ్చిరి. దారిలో వారు బలరాముని బలమును మెచ్చుకొనుచు అసురుని చంపిన తీరును గురించి ముచ్చటించుచు యెవరి గృహములకు వారు వెళ్ళిరి.

175 అరణ్య దహనము

ఒకసారి, బాలురందరుమ యెప్పటివలెనే ఆటపాటలందు మునిగి యుండగా, ఆవులు, దూడలు దారితప్పి దూరముగా పోయినవని వారు గ్రహించిరి. అవి కనుపించకపోవుటచే వారికి ఆందోళన, భయము పెరిగెను. ఇంతలో ఆవులు వచ్చని గడ్డియున్న కొత్త ప్రదేశమునకు చనెను. కొంత దూరముగా మన్న స్థలములో పచ్చగడ్డి సమృద్ధిగా నుండుటచే గోవులు అచటకు వెళ్ళెను. కాని అచట గడ్డి యిదివరకు ఆవులు మేయు ప్రదేశములోని గడ్డికన్న కొంచెము భిన్నముగా నుండెను. అవి గడ్డి మేయుచుండుగా, అరణ్యాగ్ని చెట్లను గడ్డిని దహించి వేయుచున్నట్లు కనుగొని, పెద్దగా 'అంబా' యని అరచెను. వారి చుట్టును మంటలు చుట్టుముట్టెను. అవి మంటలు దాటి బయటకు రాలేకపోయెను.

ఈలోపుగా గోపబాలురు ఆవులను వెదకుచు అటు నిటు సంచరించుచుండిరి. వాటి పాదపు గుర్తులను, మేసిన గడ్డి గుర్తులను బట్టి ఆవుల జాడ తెలుసుకొనుటకు ప్రయత్నించిరి. కాని వారు గోవులను కనుగొనలేకపోయిరి. ఆ గోవుల నొక్కొక్క దానిని కృష్ణుడు పేరు పేరున గళమెత్తి పిలుచుచుండెను. ఆవులు ఆ స్వరము విని సమాధానముగా తిరిగి 'అంబా' యని అరచెను. ఆ గోవుల స్వరములో బాధ, ఒక విధమైన విట్టూర్పు మిళితమై యుండెను.

ఇంతలో మంటలు బాగుగా వ్యాపించెను. ఎత్తైన మంటలు ఆకాశము నంటుచున్నట్లుండెను. వాతావరణ మంతయు వేడిగా నుండెను. మంటలు బాలురను కూడ చుట్టుముట్టెను. వారు భయభ్రాంతులై గట్టిగా అరచిరి. ''కృష్ణా! కృష్ణా! తొందరగా వచ్చి రక్షించు. రామా! మాకు సహాయపడుము. మీరిద్దరూ మమ్ము, యీ దూడలను రక్షించగలరు. ఇదివరకు పెక్కుమార్లు రక్షించినారు. ఈ అగ్ని అన్నింటినీ దహించివేయుచున్నది. మీరు ఆలస్యము చేసినచో మేము యీ అగ్నికి ఆహుతి అయ్యెదము. కృష్ణా! మమ్ము యీ ఆపద